Numerology Super Guide

మీ పుట్టిన తేది అద్భుత రహస్యాలు

mohan PUBLICATIONS

"మాస్టర్ ఆఫ్ న్యూమరాలజీ"
సాయి గణపతిరెడ్డి

NUMEROLOGY SUPER GUIDE

ప్రతిఒక్కరికి న్యూమరాలజీ

డేట్‌ఆఫ్ బర్త్ సీక్రెట్స్

DATE OF BIRTH SECRETS

మీ పుట్టినతేదీ అద్భుత రహస్యాలు

డేటాఫ్ బర్త్, జన్మరాశి, ఆధారసంఖ్య, నేమ్‌కరెక్షన్
అద్భుత రహస్యాలు ! మీరు అదృష్టం, కీర్తి, సంతోషం,
విజయాలుపొందే ఎన్నో మార్గాలు ! .....

తెలుగులో తొలిసారిగా ప్రతినెలలో విడివిడిగా 1-31 తేదీలలో పుట్టిన వారి స్పెషల్ ఫలితాలు కేవలం ఈ పుస్తకంలో మాత్రమే!

మాష్టర్ ఆఫ్ న్యూమరాలజీ

సాయి గణపతి రెడ్డి

Best Numerologist Award Winner

న్యూమరాలజీపై తెలుగులో
సమగ్ర పరిశోధనా పుస్తకం !!

ప్రకాశకులు :

ఫోన్ : 246 2565

మోహన్ పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదురుగా
కోటగుమ్మం, రాజమండ్రి - 533 101

కాపీరైట్

2015

వెల: 270-00

Free e-Books at : WWW.MOHANPUBLICATIONS.COM

ప్రతిఒక్కరికి న్యూమరాలజీ
డేట్‌ఆఫ్ బర్త్ సీక్రెట్స్
DATE OF BIRTH SECRETS

మీ పుట్టినతేదీ అద్భుత రహస్యాలు

డేటాఫ్ బర్త్, జన్మరాశి,ఆధారసంఖ్య, నేమ్‌కరక్షన్ అద్భుత రహస్యాలు !
మీరు అదృష్టం,కీర్తి, సంతోషం, విజయాలు పొందే ఎన్నో మార్గాలు !
తెలుగులో తొలిసారిగా జన్మరాశితో కూడిన పుట్టిన తేదీ సంఖ్యల
స్పెషల్ ఫలితాలు !!

NUMEROLOGY SUPER GUIDE

తెలుగులో తొలిసారిగా ప్రతినెలలో విడివిడిగా 1-31 తేదీలలో
పుట్టినవారి స్పెషల్ ఫలితాలు కేవలం ఈ పుస్తకంలో మాత్రమే!

రచన :

సాయిగణపతిరెడ్డి, ఎమ్.ఏ.,

Master of Numerology, Star Astrologer, Naming expert, Gem Therapist, Palmist, Vasthu Pandit, Numerology Teacher

'ఉత్తమ సంఖ్యాశాస్త్రవేత్త' అవార్డ్ గ్రహీత, కాశీ, అన్నపూర్ణ అన్నక్షేత్ర ట్రస్ట్, వారణాసి జీవితకాల సభ్యులు
బ్రహ్మ విష్ణు మహేశ్వర సంఖ్యా జ్యోతిష కేంద్రం
సంఖ్యాశాస్త్ర బోధనా విద్యాలయం

4-154, అజంతాపార్క్, ఆర్.ఆర్. వెంకటాపురం పోస్టు
విశాఖపట్నం - 530 029
సెల్ నెం. 9705170361, 9705172341

ఫోన్ : 0883 - 246 2565
మోహన్ పబ్లికేషన్స్
అజంతా హోటల్ ఎదురుగా
కోటగుమ్మం, రాజమండ్రి - 533 101

MOHANPUBLICATIONS.COM
నుండి
ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్స్‌లో
mohan PUBLICATIONS
ఆధ్యాత్మిక గ్రంధనిలయం
అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకోండి
మీకు కావలసిన ముఖ్య
మైన స్తోత్రాలు ఉచితంగా
డౌన్‌లోడ్ చేసుకోండి

పెళ్లికాని యువతీ యువకులు, కాలేజీ స్టూడెంట్లు, వారి తల్లిదండ్రులు
విపరీతంగా ఆదరించిన ప్రముఖ సంఖ్యాశాస్త్రవేత్త సాయిగణపతిరెడ్డి
వ్రాసిన తొలి న్యూమరాలజీ సూపర్ హిట్ పుస్తకం !



**ఉగాది - 2006లో మోహన్ పబ్లికేషన్స్, రాజమండ్రి ద్వారా విడుదలై
ఆంధ్రప్రదేశ్‌లో సంచనలం రేపి విపరీతంగా అమ్ముడై, పలుమార్లు
పునర్ముద్రణ పొందిన ఉత్తమ జ్యోతిష పుస్తకం !**

న్యూమరాలజీ శాస్త్ర సమగ్ర వివరణ, సులభమైన ఆసక్తికరమై నెరేషన్, పుస్తక విక్రేతలే స్వయంగా పుస్తకం చదివి, మెచ్చుకొని, పాఠకులకు రెకమెండ్ చేయడంతో విపరీతంగా అమ్ముడైన సూపర్ డూపర్ హిట్ పుస్తకం !

ఉగాది 2012 లో మెహన్ పబ్లికేషన్స్, రాజమండ్రి ద్వారా విడుదలై ఆంధ్రప్రదేశ్‌లోనే కాక, ఇతర రాష్ట్రాల్లో కూడా సంచలనం సృష్టించిన అపురూప రీసెర్స్ జ్యోతిష పుస్తకం !

సంఖ్యా శాస్త్రం ఆధారంగా 'నేమ్‌కరక్షన్' పై తొలి పరిశోధనా పుస్తకం ! నేమ్ కరక్షన్ విజ్ఞానాన్ని సరళంగా, విపులంగా పాఠకులకు అందించబడటంతో విపరీతంగా అమ్ముడైన సెన్సేషనల్ సూపర్‌హిట్ పుస్తకం ! ఇందులో గ్రహాల గురించి వ్రాసిన సైంటిఫిక్ విజ్ఞానం గురించి ఎన్నో ప్రశంసలు!



ఉగాది 2014 లో మెహన్ పబ్లికేషన్స్, రాజమండ్రి ద్వారా విడుదలై ఆంధ్రప్రదేశ్ అంతటా హ్యాట్రిక్ సాధించిన అద్భుత జ్యోతిష గ్రంథం !

పునరంకితం

నాకీ భౌతిక దేహం ప్రసాదించిన
మాతా పితరులు కీ.శే. చింతా సుబ్బిరెడ్డి, సరస్వతమ్మగార్లకు,
నాకింత జ్యోతిష విజ్ఞానం ప్రసాదించి
నన్నొక జ్యోతిష్కుడిగా నిలబెట్టిన గురు ద్వైవాలు
గురు దత్తాత్రేయ, శ్రీపాదవల్లభ, షిర్డి సాయినాథులవారికి,
వేదవ్యాసులవారి నోటినుండి వెలువడిన మహాభారత కావ్యాన్ని
కాలవేగంతో మూడురోజుల్లో వ్రాసి, ముగించి, అత్యంత దయతో
తన 'పేరు'తో నాకిచ్చిన ప్రథమదైవం గణపతికి,
నా అంతరాత్మ, శ్రీకృష్ణ పరమాత్మ దివ్య అవతారం
పండరినాథుడు,రుక్మిణీ సమేత ప్రసన్న పాండురంగస్వామి
దివ్యపాదసన్నిధికి, ఈ యావత్తు సృష్టిని నడిపిస్తున్న నవగ్రహ
దేవ్యక్షకు, సృష్టి, స్థితి, లయకారకులు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు,
అత్యంత మహిమాన్విత సరస్వతి, లక్ష్మి, పార్వతి, అమ్మవార్లకు,
నాకు చేయూత, నాకు అన్నివిధాలా ఆసరా, అనుక్షణం
నా బాగోగుల్ని చూసుకునే ప్రియతమ అర్ధాంగి యశోదకు,
నా అసంఖ్యాక జ్యోతిష విద్యార్థులకు, నానుండి న్యూమరాలజీ
విద్యనేర్చుకుంటున్న స్టూడెంట్స్ అందరికీ, పేరు పేరునా,
వినమ్రతతో, భక్తితో హృదయ సమర్పణతో....
ఈ 'చతుర్థ' సంఖ్యాశాస్త్ర పుస్తక కుసుమం,
పునరంకితం, సమర్పితం !!

కృతజ్ఞతాభి వందనములు

నా పలు న్యూమరాలజీ ధారావాహిక రచనలు ఎంతో అభిమానంతో, ప్రేమతో తమ తమ విశిష్ఠ పత్రికల్లో ప్రచురించిన 'విశాఖ సమాచారమ్' అధినేత సూరంపూడి వీరభద్రరావు, 'విధివిలాసం' అధినేత, చింతా ప్రభాకరరావు, 'ముంబయిఒన్' ఆధినేత డా॥ ఎ. మంజులారెడ్డిగార్లకు.

2006 నుండి ప్రారంభమైన పరిచయ భాగ్యంతో, ఎంతో అభిమానంతో నా రచనల్ని ప్రోత్సహిస్తూ, ప్రచురిస్తూ వాత్సల్య పరిమళాలు కురిపిస్తున్న మోహన్ పబ్లికేషన్స్, రాజమండ్రి అధినేత ఆకుల రామచంద్రరావు, లోకేష్‌గార్లకు...

ఆంధ్రుల తొలి సంవత్సరాది ఉగాది ప్రతీసారీ నన్నెందుకో ఆశీర్వదిస్తున్నట్టు, ఉగాది -2011లో 'మా టివి' ఛానల్ వారి ప్రతిష్ఠాత్మక ప్రోగ్రాం "Its my Show" లో ప్రముఖ సినీ నటుడు ప్రకాష్‌రాజ్ ఏంకరింగ్‌లో ఎపిసోడ్ విజేత కావడం, ఆ మహానటుడి నుండి 'న్యూమరాలజీ లిజెండ్' అన్న ప్రశంసల్ని అందుకోవడం, మానవత్వ సోదరుడు ప్రకాష్‌రాజ్‌కు, ఉగాది 2012లో 'ఉత్తమ సంఖ్యాశాస్త్రవేత్త,' అవార్డ్ గౌరవ రాష్ట్రమంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు, సహస్రావధాని, పండితులు, బ్రహ్మశ్రీ మాడుగుల ఫణిశర్మ అమృతహస్తాలమీదుగా స్వీకరించడం, ఉగాది 2013లో సత్యమూర్తి ఛారిటబుల్ ట్రస్ట్, విశాఖపట్నం వారి అవార్డు అందుకోవడం, ఆయా అమృత మూర్తులకు, గ్లోబల్ పీస్ ఫౌండేషన్, హైద్రాబాద్ వారి సంఖ్యాశాస్త్రం ద్వారా సమాజసేవ చేస్తున్నందుకు విశేష గ్లోబల్ పీస్ అవార్డ్ విజేత కావడం.

2009 శ్రావణమాసంలో జెమిని టివి వారి జనరంజక షో 'జాణవులే-నెరజాణవులే' ప్రముఖ ఏంకర్ ఉదయభానుతో శ్రీమతి యశోదతో కలసి పాల్గొని, ఆ ఎపిసోడ్ విజేత కావడం, ఇలా, నన్ను వెన్నుతట్టి, ప్రోత్సహించిన, ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికీ, పేరు పేరునా కృతజ్ఞతాభివందనాలు !

సాయిగణపతిరెడ్డి
రచయిత



శ్రీ గణపతి అష్టకమ్

శుక్లాంబరధరం, విష్ణుం, శశివర్ణం, చతుర్భుజం ।
ప్రసన్న వదనం ధ్యాయేత్, సర్వవిఘ్నోపశాంతయే ॥
అగజానన పద్మార్కం, గజానన మహర్నిశం
అనేకదంతం, భక్తానాం ఏకదంత ముపాస్మహే ॥
వక్రతుండ మహాకాయ, కోటిసూర్య సమప్రభ ।
నిర్విఘ్నం కురుమే దేవా, సర్వకార్యేషు సర్వదా ॥

ఏకదంతం మహాకాయం తప్తకాంచన సన్నిభమ్
లంబోదరం విశాలాక్షం వందేహం గణనాయకమ్ **1**
మౌంజీకృష్ణాజినధరం నాగయజ్ఞోపవీతినమ్
బాలేందు శకలం మౌళౌ వందేహం గణనాయకమ్ **2**
చిత్రరత్న విచిత్రాంగం చిత్రమాలా విభూషితమ్
కామరూపధరం దేవం వందేహం గణనాయకమ్ **3**
గజవక్త్రం సురశ్రేష్ఠం కర్ణచామర భూషితమ్
పాశాంకుశధరం దేవం వందేఽహం గణనాయకమ్ **4**
మూషికోత్తమ మారూహ్య దేవాసుర మహాహవే
యోద్ధుకామం మహావీర్యం వందేహం గణనాయకమ్ **5**
యక్షకిన్నర గంధర్వ సిద్ధ విద్యాధరై స్సదా
స్తూయమానం మహాబాహూం వందేహం గణనాయకమ్ **6**
అంబికా హృదయానందం మాతృభిః పరివేష్టితమ్
భక్తప్రియం మదోన్మత్తం వందేహం గణనాయకమ్ **7**
సర్వవిఘ్నహరం దేవం సర్వవిఘ్న వివర్జితమ్
సర్వసిద్ధి ప్రదాతారం వందేఽహం గణనాయకమ్ **8**
గణాష్టకమిదం పుణ్యం యఃపఠేత్ సతతం నరః
సిద్ధ్యంతి సర్వకార్యాణి విద్యావాన్ ధనవాన్ భవేత్ ॥ **9**

'బ్రహ్మ విష్ణు శివ' విశిష్ఠ గురు అవతారం

సద్గురు దత్తాత్రేయ ప్రార్థన

రాగం : సారంగ
రచన : సంత్‌కేశవదాస్, త్రితాళం

సద్గురు దత్తాత్రేయ జయజయ
శ్రీపాద, నరసింహ సరస్వతి జయజయ
1. కృష్ణాతీరనివాసి జయజయ
విష్ణు, బ్రహ్మ, శివ స్వరూప
ఓం ద్రాం, ఓం గురు, దత్త జయ జయ
ఓం గురు, ఓం గురు, దత్త జయ జయ ॥
2. ఓంకారా గురు, దత్త జయ జయ
శాంతాకార, ప్రశాంత జయ జయ
శేషభూషణ దత్త జయ జయ
శేషశయనా దత్త జయ జయ ॥
3. భాసుర వేషా దత్త జయ జయ
అత్రి, అనసూయ తనయా దత్త జయ జయ
సాయి స్వరూపా దత్త జయ జయ
కేశవదాసనుత దత్త జయ జయ ॥

గురుధ్యానం :-

ఓం ద్రాం దత్తాత్రేయా నమః
బ్రహ్మ గురు, విష్ణు గురు, రుద్ర గురు పాహిమాం
సత్య గురు, నిత్యగురు, దత్తగురు రక్షమాం
దిగంబరా, దిగంబరా, శ్రీపాదవల్లభ దిగంబరా
ఔదుంబరా, ఔదుంబరా నృసింహ సరస్వతి ఔదుంబరా ॥

(మనిషి జన్మ ఎత్తింది కేవలం మోక్షప్రాప్తికే అన్నారు జగద్గురు ఆదిశంకరాచార్య. భగవంతుడ్ని చేరుకోవాలంటే సద్గురువు ఒక్కడే శరణ్యం. త్రిమూర్తుల అంశతో జన్మించిన దత్తాత్రేయులవారు అందుకు వైదిక మార్గం. పిఠాపురంలో ఆయన శ్రీపాద వల్లభులుగా అవతరించడం ఆంధ్రదేశం చేసుకున్న పుణ్యం. ఉభయ సంధ్యల్లో పై స్తోత్ర పాఠం చెయ్యడంవల్ల గురుకృప కలిగి కష్టాలు తొలగుతాయి.)

అత్యంత మహిమాన్విత **ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రాలు**

1. సోమనాథ జ్యోతిర్లింగ ప్రార్థన

సౌరాష్ట్రదేశే విశదేతి రమ్యే
జ్యోతిర్మయం చంద్ర కళావతంసం
భక్తి ప్రదానాయ కృపావతీర్ణం
తం సోమనాథం శరణం ప్రపద్యే ॥

భావం : స్వచ్ఛమైన, అతిరమ్యమైన సౌరాష్ట్రదేశంలో జీవులందు భక్తి కలిగించ డానికి దయతో అవతరించిన, జ్ఞాన జ్యోతితో ప్రకాశిస్తూ, చంద్రకళలవంటి అందమైన రూపంగల సోమనాథుని శరణు వేడుతున్నాను.

2. మల్లికార్జున జ్యోతిర్లింగ ప్రార్థన

శ్రీశైల సంగే విభుదాతి సంగే తులాద్రి తుంగేసి ముదావసంతం
తమర్జునం మల్లిక పూర్వమేకం నమామి సంసార సముద్రసేతుమ్॥

భావం : శ్రీశైలంలో దేవతలంతరూ కలసిఉన్నచోట తులాద్రి శిఖరంపై సంతో షంగా నివసిస్తున్న వాడూ, సంసారమనే సముద్రానికి సారథివంటి వాడూ, అయిన మల్లిఖార్జునుడికి నమస్కరిస్తున్నాను.

3. మహాకాళేశ్వర జ్యోతిర్లింగ ప్రార్థన

అవంతికాయాం విహితావతారం ముక్తి ప్రదానాయ చ సజ్జనానాం
అకాల మృత్యోః పరిరక్షణార్థం వందే మహాకాల మహాసురేశమ్ ॥

భావం : అకాల మృత్యువు నుండి రక్షించి సజ్జనులకు ముక్తినివ్వడానికి అవంతీ నగరం (ఉజ్జయిని) లో అవతరించిన మహాకాలుడను పేరుగల దేవదేవుడికి నమస్క రిస్తున్నాను.

4. ఓంకారేశ్వర, అమరేశ్వర జ్యోతిర్లింగ ప్రార్థన

కావేరికా నర్మదయోః పవిత్రే సమాగమే సజ్జన తారణాయ
సదైవ మాంధాతృపురే వసంతం ఓంకారమీశం శివమేక మీడే॥

భావం : కావేరీ, నర్మదా నదులు సంగమించు ప్రాంతంలో మాంధాత అనే మహారాజు నిర్మించిన పట్టణంలో సజ్జనుల్ని తరింపజేయడానికై నివసించి ఉన్న ఓంకారేశ్వర, అమరేశ్వర నామధేయుడైన శివుని ప్రశంసిస్తాను.

5. వైద్యనాథ జ్యోతిర్లింగ ప్రార్థన

పూర్వోత్తరే ప్రజ్వలికా నిధానే సదా వసంతం గిరిజా సమేతం
సురాసుర రాధిత పాదపద్మం శ్రీవైద్యనాథం తమహం నమామి॥

భావం : తూర్పు ఉత్తరాల మధ్య ఈశాన్యం దిక్కులో 'ప్రజ్వల్య'అనేచోట ఎల్లప్పుడూ పార్వతి దేవితో నివసిస్తూ దేవతలు, రాక్షసులచే పూజింపబడు పాదపద్మ ములు గల శ్రీ వైద్యనాథుడికి నమస్కరిస్తున్నాను.

6. భీమశంకర జ్యోతిర్లింగ ప్రార్థన

యం ఢాకిని శాకినీకా సమాజైః నిషేవ్యమాణం పిశితాశనైశ్చ
సదైవ భీమాది పద ప్రసిద్ధం తం శంకరం భక్తహితం నమామి॥

భావం : మాంసాహారంతినే ఢాకినీ, శాకినీ సమూహాలతో సేవింపబడుతూ, భీముడు (లేక భయంకరుడు) అనేపేరుతో ప్రసిద్ధుడై భక్తులకు శుభం కలిగించు శంకరుడికి నమస్కరిస్తున్నాను.

7. రామేశ్వర జ్యోతిర్లింగ ప్రార్థన

సంతామ్రపర్ణీ జలరాశి యోగే నిబద్ధ్యసేతుం విశిఖైర సంఖ్యైః
శ్రీరామచంద్రేణ సమర్పితం తమ్ రామేశ్వరాఖ్యం నియతం నమామి॥

భావం : ఏ నదిలో నీటిబిందువులు ముత్యపు చిప్పలో పడగానే ముత్యాలుగా మారతాయో, తనలో స్నానం చేసిన పాపాత్ముడికి ముక్తిని ప్రసాదిస్తుందో, ఆ తామ్రపర్ణీ నది సముద్రంలో కలిసేచోట అనేక బాణాలతో వారధి (సేతువు) ను నిర్మించిన శ్రీరామచంద్రుడిచే ప్రతిష్టింపబడి, రామేశ్వరుడని పిలవబడుతున్న పరమేశ్వరుడికి నిత్యం నమస్కరిస్తున్నాను.

8. నాగేశ్వర జ్యోతిర్లింగ ప్రార్థన

యామ్యే సదంగే, నగరేతి రమ్యే విభూషితాంగం వివిధైశ్చభోగై
సద్భక్తిముక్తి ప్రథమీశమేకం శ్రీనాధనాగం శరణం ప్రపద్యే

భావం : దక్షిణ దిక్కున ఉన్న అతి రమ్యమైన నగరంలో అనేక పడగలతో అలంకరింపబడిన శరీరం కలిగి మంచి భక్తిముక్తిని ఇచ్చే నాగ నాధుడ్ని శరణు పొందుతున్నాను.

9. విశ్వేశ్వర జ్యోతిర్లింగ ప్రార్థన

సానంద మానందవనే వసంతం ఆనందకదం హతపాప బృందమ్
వారణాసీనాథ మనాథనాథ శ్రీ విశ్వనాధం శరణం ప్రపద్యే ॥

భావం : ఆనందంతో కూడినవాడు, ఆనందవనం అనే పేరుగల వారణాశి (కాశీ) పురంలో నివసించేవాడు, ఆనందానికి నిలయుడు, పాపపుసమూహాన్ని పోగొట్టే వాడు. అనాధజీవులకు నాథుడైనవాడైన శ్రీ విశ్వనాధుడ్ని శరణుపొందుతున్నాను.

10. త్ర్యంబకేశ్వర జ్యోతిర్లింగ ప్రార్థన

సహ్యాద్రి శీర్షే విమలే వసంతం గోదావరితీర పవిత్రదేశే
యద్ధర్మనాత్ పాతక మాశునాశం ప్రయాతి తం త్ర్యంబకమీశమీడే॥

భావం : నిర్మలమైన సహ్యాపర్వత శిఖరం (గోదావరినది జన్మస్థలం) మీద. గోదావరి తీర ప్రదేశంలో నివసిస్తూ కేవలం దర్శనమాత్రం చేతనే సకల పాపాలను పోగొట్టే బ్రహ్మ, విష్ణు, మహేశ్వర రూపం త్ర్యంబకేశ్వరుణ్ని ప్రశంస చేస్తున్నాను.

11. కేదారేశ్వర జ్యోతిర్లింగ ప్రార్థన

మహద్రి పార్శ్వే చ తటే రమంతం సంపూజ్యమానం సతతం మునీంద్రై
సురాసరైర్యక్ష మహోర గొద్యై కేదారమీశం శివమేక మీడే ॥

భావం : అతి గొప్పదైన హిమవత్పర్వతం ప్రక్కన, కొండచరియ సమీపంలో ఎల్లప్పుడూ, ముునుల, దేవతల, రాక్షసుల, యక్షుల, నాగుల మొ॥వారి చేత పూజింప బడుతున్న మంగళకరుడైన కేదారేశ్వరుని ప్రశంసిస్తున్నాను.

12. ఘృశ్నేశ్వర జ్యోతిర్లింగ ప్రార్థన

ఇళాపురే రమ్య విశాలకేస్మిన్ సముల్ల సంతంచ జగద్వరేణ్యం
వందే మహోదరతర స్వభావం ఘృశ్వేశ్వరాఖ్యం శరణంప్రపద్యే॥

భావం : రమ్యమూ, విశాలమూనైన ఇళాపురంలో ప్రకాశిస్తున్న వాడూ, జగద్వ రేణ్యుడు. అతి ఉదార స్వభావుడు అయిన ఘృశ్వేశ్వరుని శరణుకోరుచున్నాను.

(ప్రతి హిందువు జీవితాశయం ద్వాదశ జ్యోతిర్లింగ సందర్శనం. కొందరు కొన్ని జ్యోతిర్లింగాలే చూడగలరు. మరికొందరు అన్ని జ్యోతిర్లింగాల్ని దర్శించుకో గలరు. ఇవి సాక్షాత్తు శివ అవతారం జగద్గురు ఆది శంకరాచార్యులచేత గుర్తించ బడ్డవి. అత్యంత మహిమాన్వితమైనవి. ఈ ద్వాదశ జ్యోతిర్లింగ ప్రార్థనను అను నిత్యం చేయడంవల్ల ఎన్నోశుభాలు కలుగుతాయి. సుఖం,కీర్తి, సంపదలు లభిస్తాయి. అంత్యకాలంలో శివసాయుజ్యం ప్రాప్తిస్తుంది.)

విష్ణు శతనామ స్తోత్రమ్

నారద ఉవాచ:-

ఓం వాసుదేవం హృషీకేశం వామనం జలశాయినమ్
జనార్దనం హరిం కృష్ణం శ్రీవక్షం గరుడధ్వజమ్. 1

వరాహం పుండరీకాక్షం నృసింహం నరకాంతకమ్
అవ్యక్తం శాశ్వతం విష్ణుమనంతమజమవ్యయమ్. 2

నారాయణం గదాధ్యక్షం గోవిందం కీర్తిభాజనమ్
గోవర్ధనోద్ధరం దేవం భూధరం భువనేశ్వరమ్. 3

వేత్తారం యజ్ఞపురుష యజ్ఞేశం యజ్ఞవాహకమ్
చక్రపాణిం గదాపాణిం శంఖపాణిం నరోత్తమమ్. 4

వైకుంఠం దుష్టదమనం భూగర్భం పీతవాససమ్
త్రివిక్రమం త్రికాలజ్ఞం త్రిమూర్తిం నందికేశ్వరమ్. 5

రామం రామం హయగ్రీవం భీమం రౌద్రం భవోద్భవమ్
శ్రీపతిం శ్రీధరం శ్రీశం మంగళం మంగళాయుధమ్. 6

దామోదరం దయోపేతం కేశవం కేశిసూదనం
వరేణ్యం వరదం విష్ణు మానందం వసుదేవజమ్. 7

హిరణ్యరేతసం దీప్తం పురాణం పురుషోత్తమమ్
సకలం నిష్కళం శుద్ధం నిర్గుణం గుణశాశ్వతమ్. 8

హిరణ్యతనుసంకాశం సూర్యాయుత సమప్రభమ్
మేఘశ్యామం చతుర్బాహుం కుశలం కమలేక్షణమ్. 9

జ్యోతీరూపమరూపం చ స్వరూపం రూపసంస్థితమ్
సర్వజ్ఞం సర్వరూపస్థం సర్వేశం సర్వతోముఖమ్. 10

జ్ఞానం కూటస్థమచలం జ్ఞానదం పరమం ప్రభుమ్
యోగీశం యోగనిష్ణాతం యోగినం యోగరూపిణమ్. 11

ఈశ్వరం సర్వభూతానాం వందే భూతమయం ప్రభుమ్
ఇతినామశతం దివ్యం వైష్ణవం ఖలుపాపహమ్. 12

వ్యాసేన కథితం పూర్వం సర్వపాపప్రణాశనమ్
యఃపఠేత్ప్రాతరుత్థాయ స భవేద్వైష్ణవో నరః 13

సర్వపాపవిశుద్ధాత్మా విష్ణుసాయజ్యమాప్నుయాత్
చాంద్రాయణసహస్రాణి కన్యాదానశతానిచ. 14

గవాం లక్షసహస్రాణి ముక్తిభాగీ భవేన్నరః
అశ్వమేధాయుతం పుణ్యం ఫలం ప్రాప్నోతి మానవః 15

(సాక్షాత్తు విష్ణు భగవానుడి ఋషి అవతారం వ్యాసభగవానుడు ప్రాసిన విష్ణు శతనామస్తోత్రం ఇది. భక్తితో,నమ్మకంతో ప్రతి ఉదయం దీన్ని పఠిస్తే సర్వపాప నాశనం, వైకుంఠప్రాప్తి, వెయ్యి చంద్రాయణ వ్రతాలు, వంద కన్యాదానాలు, కోటి గోదానాలు, ఒక అశ్వమేధయాగం చేసిన పుణ్యం తప్పక కలుగుతుంది. ప్రతి ఉదయం నియమంగా దీన్ని పఠించి, విష్ణులోక ప్రాప్తిని పొందండి.)

మహా మహిమాన్విత విష్ణు '24' నామావళి

సమస్త మానావళికి సులభంగా విష్ణుభగవానుడి అనుగ్రహం లభించడం కోసం తద్వారా మోక్షం ప్రాప్తించడానిక 'ఓం నమో నారాయణాయ' అనే అష్టాక్షరి మంత్రాన్ని మనకు ప్రసాదించారు పరమపూజ్య వైష్ణవ మతాచార్యులు శ్రీ రామానుజాచార్యులు వారు. అలాగే విష్ణు 'సహస్ర' నామాలు కూడా కడవరకు భక్తితో, నిష్టతో చదవలేని వారికి ఈ క్రింది '24' విష్ణుదేవుడి ముఖ్యనామాలు చదివినా అంతటి పూర్ణ పుణ్య ఫలాన్ని పొందగలరని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ విషయం చాలా మందికి తెలిసినా, తెలియని వారి కోసం మరొక్కసారి !

1. ఓం కేశవాయ నమః 2. ఓం నారాయణాయ నమః 3. ఓం మాధవాయ నమః 4. గోవిందాయై నమః 5. ఓం విష్ణవే నమః 6. ఓం మధుసూదనాయ నమః 7. ఓం త్రివిక్రమాయ నమః 8. ఓం వామనాయ నమః 9. ఓం శ్రీధరాయనమః 10. ఓం హృషికేశాయ నమః 11. ఓం పద్మనాభాయ నమః 12. ఓం దామోదరాయ నమః 13. ఓం సంకర్షణాయ నమః 14. ఓం వాసుదేవాయ నమః 15. ఓం ప్రద్యుమ్నాయ నమః 16. ఓం అనిరుద్ధాయ నమః 17. ఓం పురుషోత్తమాయనమః 18. ఓం అధోక్షజాయ నమః 19. ఓం నరసింహాయ నమః 20. ఓం అచ్యుతాయ నమః 21. ఓం జనార్ధనాయ నమః 22. ఓం ఉపేంద్రాయ నమః 23. ఓం హరయే నమః 24. ఓం శ్రీకృష్ణాయనమః

ఇవేకాక, ఓం నమోనారాయణాయ, ఓం నమో భగవతే వాసుదేవాయ అన్న నామాలు కూడా అనునిత్యం జపించడంవల్ల ఎన్నో కష్టాలు తొలగుతాయి. శుభాలు జరుగుతాయి.

విషయసూచిక

1. సంఖ్యాశాస్త్రం – న్యూమరాలజీ, పుట్టినతేదీల,జన్మరాశుల సమస్త విశేష రహస్యాలు, సంఖ్యాశాస్త్రం పుట్టుపూర్వోత్తరాలు పైథాగరస్, కీరో, నవసంఖ్యలు– నవగ్రహాల మధ్య రిలేషన్, 12 రాశులు, ఆధారసంఖ్య (డెస్టినీ నెం) 10

2. పుట్టినతేదీ విశ్లేషణ – ప్రముఖ సినీహీరో పవన్ కల్యాణ్, 2–9–1971, కళాపరమైన గ్రహాల విశ్వరూపం

3. మనపేరులో అదృష్టం – అదృష్టానికి షార్ట్ రూట్ నేమ్‌కరక్షన్, నామకరణం, నామకారణం కావాలి ! ఇంగ్లీషు అక్షరాలకు ప్రమాణిక సంఖ్యా విలువలు, ఆయారోజుల్లో చేయాల్సిన పనులు

4. 1,10,19,28 సూర్య సంఖ్యల్లో పుట్టినతేదీ ఫలితాలు, 'I' వ సంఖ్య వారి ఆకారం, గుణస్వభావాలు, నెగిటివ్ గుణాలు, ఆర్థికపరిస్థితి, దాంపత్య జీవితం, వృత్తి,ఉద్యోగ వ్యాపారాలు, ఆరోగ్యం, సూర్యుడి దేశం. సూర్యుడి రత్నం, సూర్యుడి వర్ణం, అనుకూల తేదీలు, ప్రతి కూల తేదీలు, అదృష్ట ఆధార, పేరు సంఖ్యలు, జన్మ, ఆధారసంఖ్యల ప్రత్యేక ఫలితాలు సూర్యతేదీల్లో పుట్టినవారికి ఏ సంఖ్యలో పేరుపెడితే అదృష్టానిస్తుంది? అదృష్టకాలం, అదృష్టదినాలు, మేరేజ్ పొంతనలు, ముఖ్య సంభవాలు జరిగే వయస్సు, గ్రహప్రీతి, ప్రత్యేక గ్రహ పరిహారాలు, సూర్య సంఖ్యల్లోపుట్టిన వారి విడి ఫలితాలు, సూర్యగ్రహానికి చెందిన ఇంగ్లీషు అక్షరాల ఫలి తాలు, సూర్య సంఖ్యల్లో నామ, వ్యాపార సంస్థల ఫలితాలు, ఈతేదీల్లో పుట్టిన ఇతర ప్రముఖులు 00

5. 2,11,20,29 చంద్ర సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

6. 3,12,21,30 గురు సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలిలాలు

7. 4,13,22,31 రాహు సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

8. 5,14,23 బుధ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

9. 6,15,24 శుక్ర సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

10. 7,16,25 కేతు సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

11. 8,17,26 శని సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

12. 9,18,27 కుజ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

13. మనిషి పుట్టిన నెలలు (జన్మరాశులు) ! ఈ 12 నెలల్లో మనిషి 1-31 పుట్టిన తేది ప్రత్యేక ఫలితాలు - ఇప్పటి వరకు తెలుగు న్యూమరాలజీ పుస్తకాల్లో లేని, రాని తొలి ప్రయోగం! మోహన్‌పబ్లికేషన్స్ పాఠకులకు మాత్రమే ప్రత్యేకం !

14. జనవరి నెల (మకరరాశి) ఫలితాలు -

జనవరిలో 1,10,19,28
2,11,20,29,
3,12,21,30,
4,13,22,31,
5,14,23,6,15,24
7,16,25,
8,17,26,
9,18,27
పుట్టినతేదీల ప్రత్యేకఫలితాలు. 00

15. ఫిబ్రవరినెల(కుంభరాశి)ఈరాశిలో1-31పుట్టినతేదీ స్పెషల్‌ఫలితాలు 00

16. మార్చినెల (మీనరాశి) ఈరాశిలో1-31పుట్టినతేదీ స్పెషల్‌ఫలితాలు

17. ఏప్రిల్‌నెల (మేషరాశి) ఈరాశిలో1-31పుట్టినతేదీ స్పెషల్‌ఫలితాలు

18. మేనెల (వృషభరాశి) ఈరాశిలో1-31పుట్టినతేదీ స్పెషల్‌ఫలితాలు

19. జూన్‌నెల (మిథునరాశి) ఈరాశిలో1-31పుట్టినతేదీ స్పెషల్‌ఫలితాలు

20. జూలైనెల (కర్కాటకరాశి) ఈరాశిలో1-31పుట్టినతేదీ స్పెషల్‌ఫలితాలు

21. ఆగష్టునెల (మిథునరాశి) ఈరాశిలో1-31పుట్టినతేదీ స్పెషల్‌ఫలితాలు

22. సెప్టెంబర్‌నెల(కన్యారాశి) ఈరాశిలో1-31పుట్టినతేదీ స్పెషల్‌ఫలితాలు 11

23. అక్టోబర్‌నెల(వృశ్చికరాశి) ఈరాశిలో1-31పుట్టినతేదీ స్పెషల్‌ఫలితాలు 00

24. నవంబర్‌నెల(వృశ్చికరాశి) ఈరాశిలో1-31పుట్టినతేదీ స్పెషల్‌ఫలితాలు

25. డిసెంబర్‌నెల(ధనస్సురాశి)ఈరాశిలో1-31పుట్టినతేదీ స్పెషల్‌ఫలితాలు

26. జ్యోతిషాభిమానుల హృదయపూర్వక స్పందనలు

27. ఆధ్యాత్మిక అనుభవాలు 00

రచయిత పరిచయం

మనిషి జీవితంలో మహత్తర విజయాలు సాధించ డానికి, అవసరమైన అదృష్టం, ఆనందం, పదవులు, సంపద, సుఖం, పేరు ప్రఖ్యాతులు సముపార్జించుకోవ డానికి మహర్షులు చూపిన పెన్నిధులెన్నో ! వాటిలో అత్యంత విశిష్టమైనది. ఆచరణలో సులభ సాధ్యమైనది. అందరికీ తేలికగా అర్థమయ్యే ఏకైక శాస్త్రం న్యూమరాలజీ. ఇతర జ్యోతిష శాస్త్రాలైన సాంప్రదాయ జ్యోతిషం, హస్త సాముద్రిక శాస్త్రం, అంగ సాముద్రిక శాస్త్రం, నాడీ జ్యోతిషం, లాల్‌కితాబ్ వంటివి ఫలితాల్ని యథాతథంగా చెప్పగలవు గాని పరిష్కారాల్ని చెప్పలేవు. కాని సంఖ్యాశాస్త్రంలో దురదృష్టాన్ని తగ్గించు కొనేందుకు, అదృష్టం పెంచుకొనేందుకు పలుమార్గాలున్నాయి. ప్రస్తుతం ఆంధ్ర దేశమంతటా అవి విశేష ప్రచారంలో ఉన్నాయి కూడా ! జీవితంలో అందర్నీ బాధ పెడుతున్న కలిప్రభావం నుంచి తప్పించుకోవాలనుకున్నా సంఖ్యాశాస్త్రమే శరణ్యం!

పిల్లలకు పుట్టుకతో అదృష్టనామాలు పెట్టడం. దురదృష్టం వెంటాడుతున్న పెద్దవాళ్ళ పేరులో చిన్నపాటి నేమ్ కరక్షన్ ద్వారా వారి దురదృష్టాన్ని తగ్గించి అదృష్ట మార్గంలోకి తీసుకురావడం, డేటాఫ్ బర్త్ ద్వారా వారికి సంక్రమించిన గుణగుణాలు, స్వభావంలో ప్లస్ మైనస్ పాయింట్లు వారికి విడమరచి చెప్పి వారిని మరింత విజయవంతంగా కార్యోన్ముఖుల్ని చేయడం, వారి A to Z సమస్యల్ని అర్థ వంతంగా పరిష్కరించడం, మనిషి పుట్టినతేదీలపై అత్యంత ఆసక్తి, ఇష్టంతో చేస్తున్న అవిశ్రాంత రీసెర్చ్, ప్రజావేదికలు, లయన్స్, రోటరీ, వాసవీ క్లబ్ జూనియర్ ఛాంబర్ల వంటి ప్రతిష్టాత్మకమైన సభలలో న్యూమరాలజీ మనిషి అదృష్టాన్ని ఎలా పెంచుతుందో పలుదఫాలుగా విడమరచి చెప్పి అందర్నీ ఆకర్షించి, ప్రశంసల్ని, బహుమతుల్ని అందుకోడం, అదృష్టం అన్నది వైటల్‌రోల్ ప్లే చేసే సినీరంగంలో మంచి సాన్నిహిత్యం, పలు సినీరంగ సెలబ్రెటీలతో పరిచయం, స్నేహం, లైవ్ టివిషోలుచేస్తూ, ఆ షోల్లో కూడా న్యూమరాలజీ విశేషాల్ని ప్రభావంతంగా ఇన్‌క్లూడ్ చేసి ఈ శాస్త్రానికి మరింత వన్నె ప్రచారం తీసుకురావడం, మరీ ముఖ్యంగా సంఖ్యాశాస్త్రం మీద సూపర్‌హిట్ పుస్తకాలు వ్రాసి ప్రజల్ని ఈ శాస్త్రం వైపుకు ఆకర్షించి, కన్సల్టేషన్స్‌తో వారి నేమ్ కరక్షన్, పరిష్కారాలు చెప్తూ వారిలో నూతనోత్సాహాన్ని, కార్య సఫలతను కల్గించడం, ఆనంద, అదృష్టసిద్ధి వరించేలా చేయడం, తద్వారా మరెన్నో అవార్డులు, రివార్డ్‌లు పొందడం, గత ముప్పైఏళ్లుగా ఈ శాస్త్రంలో విశేష కృషిచేస్తూ, ఫలితాలు సాధించిన లిజెండ్ సీనియర్ న్యూమరాలజీ సెలబ్రిటీ, ఈ పుస్తక రచయిత సాయిగణపతిరెడ్డి!

ఈ రచయిత మనిషి పుట్టిన తేదీలపై విశేష పరిశోధనలు చేసి కొన్ని ధియరీలు ఏర్పరిచారు. సాక్ష్యాధారాలు సైతం పటిష్టంగా సేకరించారు. కనుక ఎవరైనా వీటిని అంగీకరిస్తారు. ముఖ్యంగా 2,11,20,29 తేదీల్లో పుట్టిన స్త్రీ పురుషుల్లో చాలా మందికి, ఇంకా 21,22,23,24,25,26,27,28 తేదీల్లో పుట్టిన చాలామందికి,

సూటిగా చెప్పాలంటే '2' అనే (చంద్రసంఖ్య) తమ పుట్టిన తేదీలో ఉన్న చాలామందికి జరుగుతున్న రెండోపెళ్ళి ! దీనికి కారణాలేవైనా కావొచ్చు. ముందుగా తెల్సుకోవాల్సింది '2' అనేది చంద్రగ్రహ సంఖ్య అని! ప్రముఖ సినీ రాజకీయ ప్రముఖులు పవన్‌కళ్యాణ్ (02 సెప్టెం) నందమూరి హరికృష్ణ (2 సెప్టెం) కృష్ణం రాజు (20జనవరి) విజయనిర్మల (20ఫిబ్రవరి) నాగార్జున (29 ఆగస్టు) మైకేల్ జాక్సన్ (29 ఆగస్టు) సంజయ్‌దత్ (29జూలై) ఎన్టీరామారావు (28మే) ప్రకాష్ రాజ్ (26 మార్చ్) రాధిక (21 ఆగస్టు) ఈజిప్ట్ రాణి క్లియోపాత్ర (12 ఆగస్టు) షమ్మీ కపూర్ (21 అక్టో) ఇటలీ నియంత ముస్సోలినీ (29జూలై) మైసూర్ రాజు టిప్పు సుల్తాన్ (20నవం) మహేష్‌బట్ (20 సెప్టెం) ఇలా ఎందరో! చంద్రుడికి 27 నక్షత్ర భార్యలు. అంటే బహు భార్యలు, భార్యత్వం, ఆయన అంశలో పుట్టిన రెండో సంఖ్యాగ్రూప్. రెండో సంఖ్యా టచ్ పుట్టినతేదీలో ఉన్నవారికి ఈ యోగం ప్రాప్తించడం. వారి ఇది వరకటి జీవిత భాగస్వాములతో సరిపడకపోవడానికి గ్రహ పరమైన కారణం. చంద్రుడి కుండే హెచ్చుతగ్గులు, అంటే మరే ఇతర గ్రహానికి లేని అమావాస్య, పౌర్ణమి వృద్ధి క్షీణాలు! చంద్రుడ్ని అంటిపెట్టుకునే ఛాయాగ్రహం కేతువు (7,16,25 పుట్టిన తేదీల అధిపతి) ఈ సంఖ్యల్లో పుట్టిన చాలా మంది అదృష్టాన్ని తల్లక్రిందులు చేయడం. ఇక్కడా రెండు వివాహాలు, తన కున్న కుజ సంబంధంతో వారి మరణానికి కారణం కావడం ! 07 జనవరిలో పుట్టిన తమిళహీరో భాగ్యరాజా (2పెళ్లిళ్లు) 25 ఫిబ్రవరిలో పుట్టిన సినీహీరోయిన్ దివ్యభారతి మిష్టరీ మరణం. 07 ఏప్రిల్‌లో పుట్టిన సితార పండిట్ రవిశంకర్ (3పెళ్లిళ్లు) లిబియా అధినేత కల్నాల్ గధాఫీ (7జూన్–సామూహికహత్య) విశాఖ వైభవ్ జ్యూయలరీ అధినేత గ్రంధి మనోజ్‌కుమార్ (25జూన్ ఆకస్మిక హత్య) బ్రిటీష్ గవర్నర్ జనరల్ మౌంట్ బాటన్ (25 జూన్ ఆకస్మిక హత్య) కేంద్రమంత్రి జయంతీ నటరాజన్ (07 జూన్– రాజీవ్‌గాంధిపై బాంబుదాడిలో తీవ్రంగా గాయపడి మరణం అంచుల దాకా వెళ్లి తప్పించుకున్న ధీరవనిత) సుత్తివేలు (07 ఆగస్టు–త్రాగుడు వ్యసనంవల్ల మరణం), సినీగాయని నిత్యశ్రీ (25ఆగస్టు) భర్త చెన్నై అడయార్ నదిలో దూకి ఆత్మ హత్య. ఏళ్లు గడుస్తున్నా ఆపరేషన్‌కు నోచుకోని అవిభక్త కవలలు వాణీ, వీణ (16 అక్టోబర్) విచిత్రమైన ప్రేమవ్యవహారంలో తన ఉజ్వల సినీకెరీర్ కోల్పోయిన నగ్మా (25 డిసెంబర్) లాంటి ఫలితాలు మరెన్నో ! ఇక జూలై నెలలు పుట్టిన చాలామంది అనూహ్యంగా ఎదురౌతున్న మృత్యువు, యముని మహిషపు లోహపు గంటలు! 01 జూలైలో పుట్టిన జగజ్జేత చక్రవర్తి అలగ్జాండర్ (విషంవల్ల మరణం) 01జూలైలో పుట్టిన కల్పనాచావ్లా (అంతరిక్షనౌక ప్రేలుడు వలన మరణం) 01జూలై పుట్టిన లేడీ డయానా (కారు ప్రమాదంవల్ల మరణం), 01జూలైలో పుట్టిన ప్రముఖ గాయకుడు ఎ.ఎమ్. రాజా (ట్రైయిన్ ఢీకొని మరణం) 18 జూలైలో పుట్టిన సినీ హీరోయిన్ సౌందర్య (హెలికాప్టర్ ప్రమాదంలో మరణం) 08 జూలై పుట్టిన ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి డా. రాజశేఖరరెడ్డి (హెలికాప్టర్ ప్రమాదంలో మరణం) నవంబర్ నెలలో పుట్టినవారు ఫేస్ చేస్తున్న లైఫ్ పార్టనర్ ఎడబాట్లు, అనూహ్య మరణాలు!14 నవంబర్‌లో పుట్టిన ప్రధాని నెహ్రూ (భార్య కమలా నెహ్రూ) మరణం.

19 నవం బర్‌లో పుట్టిన మహిళా ప్రధాని ఇందిరాగాంధి (భర్త ఫిరోజ్‌గాంధి) మరణం, నమ్మిన అంగరక్షకుల చేతిలో హత్య! 14 నవంబర్‌లో పుట్టిన బ్రిటిష్ యువరాజు ఛార్లెస్ (భార్య డయానా మరణం, లేడి కొమిల్లాతో రెండో పెళ్లి) 17 నవంబర్‌లో పుట్టిన తమిళ హీరో జెమినీ గణేశన్ (04 గురు భార్యలు–నటి సావిత్రి, మూడో భార్య.) ఈ ముగ్గురు భార్యలు చనిపోగా, చేసుకున్న 4వ పెళ్లి) 7 నవంబర్‌లో పుట్టిన దశావతా రుడు కమల్‌హాసన్ (తొలిభార్య వాణీగణపతితో విడాకులు, మలి భార్య సారికతో దూరం. నటి గౌతమితో సహజీవనం) లాంటి రచయిత ఫైండింగ్‌లు ఎన్నో! ఇవన్నీ ఆయన జ్యోతిష రీసెర్చ్‌లో భాగాలే ! ప్రముఖ కారణం, ఆయా డేటాఫ్ బర్త్‌లలో పుట్టిన మిగిలిన అసంఖ్యాకులు హెచ్చరికగా ఉంటారనే! అపాయా లున్నప్పుడు తప్పించుకునే ఉపాయాలు కూడా ఉంటాయి. అవి ఇంత సుపీరియర్ అస్ట్రాలజీ నాలెడ్జ్ ఉన్న రచయితకే తెలుస్తాయి. ఆయన పుట్టినతేదీ పరిశోధనల్లో ఇవి కొన్ని మాత్రమే ! అన్నీ వ్రాయాలంటే ఈ పుస్తకంలో ఎన్ని పేజిలైనా సరిపోవు!

ఇక కేన్సర్ అంటే పీత. ఇది చంద్రరాశి కర్కాటకం చిహ్నం. సినీనటి గౌతమి (2జూలై) అక్కినేని (20 సెప్టెం) ధర్మవరపు సుబ్రహ్మణ్యం (20 సెప్టెం) నిర్మాత వడ్డీ రమేష్ (11అక్టో) కేన్సర్ బారినపడ్డారు. తన ముప్పైఏళ్ల జ్యోతిష ప్రస్థానంలో లోతైన రీసెర్చ్ ఫలితాలతో, మనిషి పుట్టిన తేదీల్లో దాగివున్న రహస్యాలను మధించి, ఎన్నో ఆసక్తికరమైన ప్రిడిక్షన్స్ చెప్పారు. వాటిలో కీలకమైనది ఇందిరాగాంధి, రాజీవ్ గాంధి హత్య, ఎన్టీఆర్ పదవీచ్యుతి, మరణం, రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి యోగం,మరణం, చిరంజీవి అమాత్యయోగం, నరేంద్రమోడి, చంద్రబాబునాయుడు, కల్వకుర్తి చంద్రశేఖరరావు, విజయంలాంటివి ముఖ్యమైనవి. కాలానుగతంగా భవిష్యత్తులో మహిళలు భారతరాజకీయాల్ని శాసిస్తారని, భారతప్రధాని నెహ్రూ చనిపోయిన రోజుల్లోనే రచయిత చెప్పారు. వారే ఇందిరాగాంధి, సోనియాగాంధి, ప్రతిభాపాటిల్, రబ్రీదేవి, సుష్మాస్వరాజ్, జయలలిత, మాయాదేవి, షీలాదీక్షిత్, మమతా బెనర్జీ లాంటివారు. భవిష్యత్తులో పాకిస్తాన్, చైనా ఏకమై భారతదేశంతో యుద్ధం చేస్తారని, ఉగ్రవాదుల ఆగడాలు ఏ మాత్రం తగ్గకపోగా, ప్రపంచ వ్యాప్తంగా అవి తిరిగి కల్లోలం సృష్టిస్తాయని, ఈ సృష్టికి విపత్తు కలిగే రోజు రాహు సంఖ్యాధి పత్యంలో ఉండే 2029 సంవత్సరంలో ఉంటుందని, ఇంతవరకు ఒక చంద్రుడి మీదే అడుగుపెట్టిన మానవుడు, భవిష్యత్తులో భూమిపుత్రుడు అంగారక గ్రహం మీద కూడా అడుగుపెడతాడని మరికొన్ని ఫ్యూచర్ జ్యోతిష ప్రడిక్షన్స్ కూడా చెప్పారు. సాయిగణపతి రెడ్డి !

తన స్వంత సంఖ్యాజ్యోతిష కేంద్రం బ్రహ్మ విష్ణు మహేశ్వర జ్యోతిష కేంద్రం విశాఖపట్నం ద్వారా జ్యోతిష సలహాలు, భవిష్యత్ ఫలాలు తనను సంప్రదించిన వారికి వివరంగా తెలియజేస్తున్నారు. తన స్వంత న్యూమరాలజీ విద్యాబోధనా సంస్థ విశాఖపట్నం ద్వారా ఎంతోమంది శిష్యుల్ని చేర్చుకొని సంఖ్యాజ్యోతిష విద్య నేర్పుతున్నారు. ఒక మన రాష్ట్రంలోనేకాదు విదేశాలకువెళ్లి న్యూమరాలజీ జ్యోతిష ఫలితాలు చెప్పడానికి ఇష్టం ఉన్న వారికి ప్రత్యేక పద్ధతిలో ట్రైనింగ్ ఇస్తూ అందుకు వారిని సంసిద్ధం చేస్తున్నారు. అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జర్మనీ, బ్రిటన్,

మలేషియాలాంటి దేశాల్లో ఉన్న అసంఖ్యాక ఆంధ్రులు, ఇతరులు, తమ దగ్గరకు వచ్చి జ్యోతిషం చెప్పేవారి కోసం ఎదురుచూస్తున్నారు. చక్కటి ఉపాధి పొందడమే కాదు. తాము ఇతరులకు సాయం చేస్తున్నామనే తృప్తి కూడా ఈ వృత్తిలోనే ఉంది ! అత్యంత పవర్‌ఫుల్ ఎలక్ట్రానిక్ మీడియా 'భక్తిఛానల్' లో విపరీతంగా వస్తున్నాయి న్యూమరాలజీ లైవ్ ప్రోగ్రాంలు.

ఈ రచయిత చెప్పే అస్ట్రాలజీని 'పాజిటివ్ అస్ట్రాలజీ !' అంటారు. ఆయన అభిమానులు. తన దగ్గరకు వచ్చిన ప్రతి ఒక్కరికి వారి భవిష్యత్తు యోగాలు. అదృష్టం. వారికి విడమరచి చెప్పి, అవసరమైన 'నేమ్ కరక్షన్' చేపట్టడం, పుట్టిన పిల్లలకు అదృష్టవంతమైనపేర్లు పెట్టడం, వారిని అదృష్టపథంలోకి నడిపించడం, ఎన్నో ఏళ్లుగా ఆయన సక్సెస్ మంత్ర !

పాఠకులెవరైనా, తమ డేటాఫ్ బర్త్‌తోగాని, జాతకంతోగాని రచయితను సంప్రదించి తమ వ్యక్తిగత సమస్యలు వారికి చెప్పి చక్కని జ్యోతిష సలహాలు తప్పక పొందవచ్చు. కొత్తగా వ్యాపారాలు చేయదల్చుకున్న వారు తమ వ్యాపారసంస్థల పేరును వారితో పెట్టించుకోవచ్చు. ఇప్పటికే ఆర్థిక నష్టాల్లో ఉన్న వ్యాపార సంస్థల పేర్లలో కొన్నిస్పెల్లింగ్ మార్పులతో వాటిని అదృష్టబాటలోకి తీసుకురావచ్చు. వారిని స్వయంగా వచ్చి వ్యక్తిగతంగాకల్సుకోవచ్చు. లేదా వారి జ్యోతిషఫీజు **రూ. 1050/-** గోపాలపట్నం, విశాఖపట్నం SBI A/c 20010575693 కి Ch. Yasodha అనే పేరుమీద ఆన్‌లైన్ డిపాజిట్ లేదా డిడితీసి ఆ విషయం రచయితకు తెలియపర్చాల్సి ఉంటుంది. తమ సమస్యల్ని లేఖారూపంగా గాని, ఫోన్‌ద్వారా గాని, రచయితకు తెలుపాల్సి ఉంటుంది. 4,5 రోజుల వ్యవధిలో వారి నుండి సమస్యా పరిష్కార సూచనలతో రిప్లై అందుతుంది. వ్యక్తిగతంగా వచ్చి కలవాలనుకునేవారు వచ్చే ముందు ఫోన్‌చేసి మరీ రావాల్సి ఉంటుంది.

మా న్యూమరాలజీ కోర్స్‌లో చేరాలనుకునేవారు కూడా **రూ. 5050/-** పైన చెప్పిన అక్కౌంట్‌నెంకే ఆన్‌లైన్ పంపాల్సి ఉంటుంది. మీ ఫీజు అందిన వెంటనే న్యూమరాలజీ కోర్స్ పంపబడుతుంది. సంఖ్యాశాస్త్ర బోధనలో మా సహాయ సహకారాలు మీకందుతాయి.

రచయిత చిరునామా :

సాయిగణపతిరెడ్డి

4-154, అజంతాపార్క్, ఆర్.ఆర్. వెంకటాపురం పోస్టు

విశాఖపట్నం - 530 029

సెల్ నెం. 9705170361, 9705172341

గమనిక :- ఈ పుస్తకంలో ఉదహరించబడ్డ ప్రముఖుల పుట్టిన తేదీలు వార్తా పత్రికలు, పుస్తకాలు, టివి ఛానల్స్, ఇంటర్నెట్ నుండి సేకరించబడ్డాయి. వీటిలో ఏమైనా పొరపాట్లుంటే తగు ఆధారాలతో రచయిత దృష్టికి తీసుకు రావల్సిందిగా మనవి.

ముందుమాట....

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఒక ప్రత్యేక జ్యోతిష గాలి ధారా ళంగా వీస్తూవుంది. దాని పేరు సంఖ్యాశాస్త్రం (న్యూమరాలజీ) ! న్యూమరాలజీ చెప్పేవారు. టివి ఛానల్లో విరివిగా వస్తున్నారు. చాలామంది ప్రముఖ పత్రికల్లో ఈశాస్త్రంమీద కాలమ్స్ వ్రాస్తున్నారు. న్యూమరాలజీ జ్యోతిషం చెప్తున్నవారి కన్సల్టేషన్స్ బాగా పెరిగాయి. ఇక తెలుగులో అధికంగా క్వాలిటీ ఉన్న సంఖ్యాశాస్త్ర పుస్తకాలు వస్తున్నాయి. పట్టణాల్లోనే కాక పల్లెటూళ్లలో కూడా ఎలక్ట్రానిక్ మీడియా పుణ్యమా అని ఈ శాస్త్రం విస్తృత ప్రచారం పొందూతూనే ఉంది. న్యూమరాలజీ అవేర్‌నెస్ అంతటా విస్తృతంగా వ్యాపించిన బంగారు తరుణం ఇది !

పిల్లలకు అదృష్టమైన పేర్లు పెట్టించుకోడం, పెద్దలు తమ పేర్లలో స్పెల్లింగ్ మార్చుకొని, నేమ్‌కరక్షన్ చేసుకోడం ఇటీవల అధికమైంది. న్యూమరాలజీ చెప్పడం ఉపాధిగా మార్చుకున్నవారు ఎందరో! వారి పరిస్థితి బాగానే వుంది. ప్రముఖ సాంప్రదాయ జ్యోతి ష్కులు కూడా పబ్లిక్ డిమాండ్‌కి తల ఒగ్గి సంఖ్యాశాస్త్రం నేర్చుకొని, మరీ ఫలితాలు చెప్తున్నారు. హైద్రాబాద్‌లోని న్యూమరాలజిస్ట్‌లు తమ డిమాండ్ బట్టి ఒక కన్సల్టేషన్‌కి 5,000/-, 3000- ఫీజు తీసుకుంటున్నారు. సంఖ్యాశాస్త్రానికి ఆంధ్రనాట ప్రస్తుత పరిస్థితి, నిజంగానే స్వర్ణయుగాన్ని తలపింపచేస్తోంది. ఈ శాస్త్రం పుణ్యమా అని అదృష్ట రత్నాల అమ్మకం ఊపందుకుంది. పుస్తక ప్రచురణ కర్తలు సంఖ్యాశాస్త్ర పుస్తకాలు ప్రచురించడానికి మంచి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఒక ప్రశాంత విప్లవ జ్యోతిష తరంగంగా ఆంధ్రనాట సంఖ్యాశాస్త్రం వెలుగొందుతోంది.

ఇలాంటి శుభసమయంలోప్రజా అభీష్టం మేరకు మీ పుట్టినతేదీ అద్భుతరహస్యాలు అనే జనరంజకమైన విషయం మీద ప్రముఖ సంఖ్యాజ్యోతిషవేత్త, వరుస న్యూమరాలజీ సూపర్‌హిట్ పుస్తకాల రచయిత సాయిగణపతిరెడ్డి ఈ పుస్తకం వ్రాయడం నీడ్ ఆఫ్ ద అవర్! ఈ పుస్తకం ఎంతోమందికి మరింత సంఖ్యాశాస్త్ర విజ్ఞానాన్ని, అదృష్ట మార్గదర్శ కత్వాన్ని ఇస్తుందనడంలో ఏమాత్రం సందేహం లేదు.

'సంఖ్యాశాస్త్ర' పితామహ పైథాగరస్, ఆధునిక సంఖ్యాశాస్త్ర లిజెండ్ 'కీరో' గార్లకు సాయిగణపతిరెడ్డి ఏకలవ్య శిష్యులు. ఆ జ్యోతిష గురువుల్ని సదా స్మరిస్తూ ఉంటారు. మార్కెట్లోకి వచ్చిన ప్రతి జ్యోతిష పుస్తకాన్ని ఎంత ఖరీదైనా కొంటారు. ఇక బుక్ ఫెస్టివల్స్ వస్తే ఆయనకు పండగే ! ఎన్ని తీర్థయాత్రలు చేసినా, ఏ ప్రాంతానికి వెళ్లినా ఆయన కళ్లు పుస్తకాల కోసం అదేపనిగా అన్వేషిస్తూనే ఉంటాయి. నాలెడ్జ్ ఈజ్ పవర్ అనే సూత్రాన్ని ఒంటపట్టించుకున్నారు కనుకనే ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో చాలామందికి ఫేవరెట్ అస్ట్రాలాజికల్ గైడ్ అయ్యారు. తమ సమస్యలకు పరిష్కారం భవిష్యత్తు తెల్సుకో వాలని, నేమ్ కరెక్షన్ చేయించుకోవాలని, ఆంధ్రప్రదేశ్ నుండే కాదు. చెన్నై, బెంగుళూరు, ముంబాయ్‌లాంటి పొరుగు రాష్ట్రాలనుంచి కూడా ఎంతోమంది ఆయన జ్యోతిష కేంద్రానికి వస్తుంటారు. ఆ వచ్చిన ప్రతి ఒక్కరికి ఓపిగ్గా సమయం కేటాయించి, వారు సంతుష్టులయ్యే దాకా వారు అడిగిన అన్నిప్రశ్నలకూ సమాధానం చెప్తూనే ఉంటారు. ఇక ఉదయంనుండి రాత్రిదాకా వారి సెల్‌ఫోన్ అలా మ్రోగుతూనే ఉంటుంది. వాటికీ శ్రద్ధగా అటెండ్ అవు తారు. క్రొత్త న్యూమరాలజీ పుస్తకాలు వ్రాయడానికి రాత్రిసమయం, తెల్లవారుఝాము సమయం ప్రత్యేకంగా కేటాయించుకుంటారు. సంఖ్యాశాస్త్రం ఆయన అత్యంత అభిమాన విషయం కావడంతో, మనిషి పుట్టిన తేదీలపై పరిశోధనలు ఆయన ఊపిరి కావడంతో ఎప్పుడూ అలసిపోయాననే భావనే ఆయనకు కలుగదు. 20 సెప్టెంబర్‌లో పుట్టిన ప్రముఖ సినీనటులు అక్కినేని నాగేశ్వరరావు, ధర్మవరపు సుబ్రమణ్యం లంగ్ కేన్సర్‌తో చనిపోయారనే దుర్వార్త వచ్చింది. గతంలో 2 జూలైలో పుట్టిన ప్రముఖ సినీనటి గౌతమి కూడా ఇదే వ్యాధితో

బాధపడింది. అందుకు కారణం ఈ సంఖ్య చంద్రగ్రహానికి చెందినది కావడం! గ్రహాల ఇళ్లలో చంద్రుడి ఇల్లు కర్కాటకం అంటే కేన్సర్ ! కేన్సర్ అంటే పీత ! పీత నది, సముద్రతీరాన అటు ఇటు తిరిగే సందేహాస్పద కీటకప్రాణి. "శరీరంలో కేన్సర్ గ్రోత్ పీతలాగే ముందుకు వెనక్కి కదులుతూ నరకయాతన అనుభవింప చేస్తుంది. కేన్సర్ అంటే జీవితం కేన్సిల్ అనే రేంజ్‌లో ఆ బాధ ఉంటుంది అంటారు సాయి గణపతిరెడ్డి! అదీ ఆయన డేటాఫ్‌బర్త్ మీది షార్ప్ మెమరీ ! అలా అన్నీ లింకప్ చేసుకుంటూ ఏర్పర్చే రియలిస్టిక్ థియరీ ! ఒక విధంగా అదీ ఆయన సక్సస్ సీక్రెట్. ప్రముఖ సినీ నిర్మాత వడ్డే రమేష్ (11అక్టోబర్) ఇటీవలే ఈ వ్యాధితో చనిపోయారు.

నవగ్రహాల్లో రాహువు స్వాతంత్రించి ఇచ్చే రాజపురాధీశ యోగం ఈ 4,13,22,31 సంఖ్యాధిపతి. 13 జనవరిలో పుట్టిన చెన్నారెడ్డి గారికి ముఖ్యమంత్రి, గవర్నర్ యోగాల్ని ఆకస్మికంగా ఇచ్చాడు. 4 జూలైలో పుట్టిన రోశయ్యగారికి కూడా ముఖ్యమంత్రి, గవర్నర్ యోగాల్నిచ్చాడు. 13 సెప్టెంబర్‌లో పుట్టిన కిరణ్‌కుమార్ రెడ్డిగారికి ఆకస్మిక ముఖ్యమంత్రి యోగాన్నిచ్చాడు. 31 మార్చ్‌లో పుట్టిన ఇద్దరు మహిళారత్నాలు షీలాదీక్షిత్‌కు గతంలో ఢిల్లీలో ముఖ్యమంత్రి యోగం. మీరాకుమార్ గారికి లోక్‌సభ స్పీకర్ యోగం. 4మేలో పుట్టిన దాసరికి, 22 ఆగస్టులో పుట్టిన చిరంజీవికి కేంద్రమంత్రి యోగం,మాజీ డిజిపి నరసింహన్ (04 నవంబర్) గారికి గవర్నర్‌యోగం, 4 ఆగస్టులో పుట్టిన బరాక్ ఓబామాకు అమెరికా అధ్యక్షపదవీ యోగం 4 డిసెంబర్‌లో పుట్టిన ఇద్దరు ప్రముఖులు ఐ.కె.గుజ్రాల్‌కు భారతప్రధాని పదవీయోగం, ఆర్.వెంకట్రామన్‌గారికి రాష్ట్రపతి యోగం కూడా ఆయన్నిచ్చిందే. రాహుగ్రహం బేసిగ్గా ఛాయాగ్రహం! అద్భుత సినిమా యోగాన్నిచ్చే కళాగ్రహం కూడా! వెండితెరమీద మనం చూసేది ఒరిజినల్ నటీ నటుల్నికాదు. వారి ఛాయల్ని ! అందుకే సినీ నటుల్లో అత్యంత ప్రతిభా పాటవాలు కలిగిన నటులుగా 13 ఆగస్టులో పుట్టిన శ్రీదేవి, 22 ఆగస్టులో పుట్టిన చిరంజీవి, 31 మేలో పుట్టిన కృష్ణ, 13 డిసెంబర్‌లో పుట్టిన వెంకటేష్ లాంటి వారిని పేర్కొంటారు. మరో వింత గొలిపే విషయం ఏమిటంటే, చలనచిత్ర గాయన గాయనీ మణులు 4 డిసెంబర్‌లో ఘంటసాల, 13నవంబర్‌లో సుశీల, 22 సెప్టెంబర్‌లో పి.బి.శ్రీనివాస్, 4 జూన్‌లో ఎస్.పి.బాలు, 4 డిసెంబర్‌లో ఎల్ఆర్ఈశ్వరి 4 జూలైలో కీరవాణి, 13జూన్‌లో రఘుకుంచె, 4 ఆగస్టులో కిషోర్ కుమార్ 22 జూలైలో ముకేష్ లాంటివారు పుట్టడం కూడా అంటారు రచయిత. ఇక సినీ ఇండస్ట్రీలో పేరెన్నిక గన్న కమెడియన్స్ చిత్రంగా ఎక్కువగా అక్టోబర్ కళారాశి (శుక్రుడికి చెందిన తులారాశి) లోపుట్టారు. 1 అక్టోబర్‌లో పుట్టిన అల్లురామ లింగయ్య, 10 అక్టోబర్‌లో పుట్టిన ఆలీ, 10 అక్టోబర్‌లో పుట్టిన రమణారెడ్డి, 10 అక్టోబర్‌లో పుట్టిన వడివేలు, 20 అక్టోబర్‌లో పుట్టిన రాజబాబు ఇలా ఎందరో!

రచయిత వ్రాసిన రీసెంట్ పుస్తకాలు "పుట్టిన తేదినిబట్టి జీవిత రహస్యాలు" " మీ అదృష్టానికి (పేరులో) నేమ్‌కరక్షన్"లో ఇలాంటి ఎన్నో తన పరిశోధనా ఫలితాల్ని విడమర్చి చెప్పారు. అంతకు ముందు వ్రాసిన మీరు ఏ తేదిలో ఏ నెలలో పుట్టిన వారిని పెళ్లి చేసుకోవాలి' అనే పుస్తకంలో పెళ్లికాని యువతీ యువకులకు తమకు తగిన లైఫ్ పార్టనర్ మేచింగ్ డేట్స్ చూసుకునే పద్ధతిని నేర్పారు. ఇప్పుడు సంఖ్యాశాస్త్రం అదృష్టఫలాలు మరింత అందాలనే మహత్తర ఉద్దేశంతో ఈ పుస్తకం వ్రాసారు. అతి సులువుగా, తక్కువ ఫీజుతో అందరకీ న్యూమరాలజీ విద్య సైతం నేర్పుతున్నారు.

సంఖ్యాశాస్త్ర అదృష్టఫలాన్ని, ఆనందయోగాల్ని రచయిత ద్వారా అందరూ అందుకోవాలనే ఆత్మ నివేదనతో....

సదా 'సంఖ్యాశాస్త్ర' సేవలో...
రచయిత సహచరి
-శ్రీమతి చింతా యశోదారెడ్డి

నా మాట

నా పూర్వ జన్మ సుకృతంవల్ల నాకు సంఖ్యాశాస్త్రంతో కొన్ని పుస్తకాల ద్వారా గతంలో మంచి పరిచయం ఏర్పడింది. ప్రతి మనిషికి జీవితంలో ఎన్నో సమస్యలుంటాయి. కొన్ని సమస్యలు జీవితాన్నే కుదిపివేస్తాయి. ఈ కష్టాల పరంపరనాకే ఎందు కొస్తుంది. అన్న ప్రశ్న ప్రతి ఒక్కరిలోనూ ఉదయిస్తుంది. కాని దానికి సమాధానం దొరకదు. ఎవర్ని అడిగినా సరైన జవాబురాదు. అలాంటి నిరాశ నిస్పృహలు, చేదు అనుభవాల నుండి నాకు లభించిన ఏకైక వెలుగురేఖ, కాంతి పుంజం సంఖ్యాశాస్త్రం! సంఖ్యాశాస్త్రం జీవితంలో నాకెదురైన ప్రతి సమస్యకు సరైన జవాబు చెప్పింది. నా జీవితంలో చక్కని వెలుగునిచ్చింది. సమస్యల సుడిగుండాల నుండి బయటపడాలంటే ఏంచెయ్యాలో నేర్పింది. నాపై అధికారుల్ని నాపై ఆధారపడేలా చేసింది. ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూనే ఎంతోమందికి అస్ట్రాలిజికల్ గైడ్ నయ్యాను. ప్రజల్లో మంచిగుర్తింపు వచ్చింది. నాలో సహజంగా ఉన్న మేధాశక్తి మనిషి పుట్టిన తేదీలపై రీసెర్చ్ చేసే ఉత్సాహానిచ్చింది. నాలో ఉన్న రచనాశక్తి న్యూమరాలజీ పుస్తకాలు రాసేట్టు చేసింది. ఆ పుస్తకాలు ప్రజలకు నచ్చడం నా అదృష్టం. నాలోఉన్న సంఖ్యాశాస్త్ర పరిజ్ఞానానికి, ఆ రంగంలో ఇష్టంతో నేను చేసిన విశిష్ట కృషికి ఎన్నో లయిన్స్, రోటరీ, జూనియర్ ఛాంబర్, వాసవీ క్లబ్స్ వేదికల మీదకు 'సంఖ్యాశాస్త్రం' మనిషి అదృష్టాన్ని ఎలా పెంచుతుందో చెప్పాలనే ఆహ్వానాలొచ్చాయి. సంఖ్యాశాస్త్ర రంగంలో అన్నిటా నాకెన్నో సక్సెస్‌లొచ్చాయి. 'ఉత్తమ సంఖ్యా శాస్త్రవేత్త' అవార్డు మూడుసార్లు వచ్చింది. మెహన్‌పబ్లికేషన్స్,రాజమండ్రి సంస్థ నుండి వెలువడిన నా వరుస న్యూమరాలజీ పుస్తకాలు అమ్మకాల్లో సంచలన విజయాల్ని సాధించాయి! నన్ను తమ సమస్యల పరిష్కారం కోసం కన్సల్ట్ చేసేవారి సంఖ్య బాగాపెరిగింది.

న్యూమరాలజీ శాస్త్రాన్ని సమాజంలో విపరీతంగా గౌరవిస్తున్న ప్రస్తుత తరుణంలో న్యూమరాలజీని పదిమందికీ నేర్పి, వారికి మంచి ఉపాధి. జీవనాధారం కల్పించాలనే సదుద్దేశంతో అతితక్కువ ఫీజుతో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పద్ధతిలో న్యూమరాలజీ నేర్పుతున్నాం. సీరియస్‌గా అయితే నెలరోజుల్లో మామూలుగా అయితే మూడు నెలలో కాలంలో వచ్చేట్టు నోట్స్ ఇచ్చి ఫోన్‌ద్వారా ఎప్పటి కప్పుడు వారి సందేహాలు తీర్చుతున్నాం. అవకాశం ఉన్నవారు మా జ్యోతిష కేంద్రానికి వచ్చి మరీ నేర్చుకుంటున్నారు. అది వారి ఇష్టం. ఏమైన ఈ న్యూమరాలజీ నేర్పే విషయంలో మేము చాలా సక్సెస్ సాధించాం. కారణం చాలామంది మంచి పేరున్న సాంప్రదాయ జ్యోతిషవేత్తలు సైతం మా న్యూమరాలజీ క్లాసుల్లో చేరడం మా అదృష్టం. ఇక నిరుద్యోగులు, రిటైనవారు, స్త్రీలు, గృహిణులు, యువకుల గురించి చెప్పనక్కరలేదు. ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలలో పలుప్రాంతాల్లో మా న్యూమరాలజీ స్టూడెంట్స్ న్యూమరాలజీ కేంద్రాలు తెరచి, మంచి ఉపాధి పొందుతూ, రోజుకు కనీసం 5,6 వేల రూపాయల ఆదాయం పొందుతున్నారు. **న్యూమరాలజీ కోర్స్ అడ్మిషన్లు జరుగు తున్నాయి.** నేడు 'భక్తిఛానల్'లో న్యూమరాలజీ చెప్తున్న వారిలో కొందరు

గతంలో మానుండి 'న్యూమరాలజీ' విద్య నేర్చుకున్నవారే అని చెప్పడానికి సంతోషిస్తున్నాం.

న్యూమరాలజీ నేర్పుతున్నవారు మనిషికి కనీస ఫీజు 18,000/- నుండి 24,000/- తీసుకుంటున్న ప్రస్తుత తరుణంలో మేము తీసుకుంటున్న కోర్స్ ఫీజు కేవలం 5,050/- మాత్రమే. ఆ తేడాను స్పష్టంగా గమనించాలి.

న్యూమరాలజీ నేమ్ కరెక్షన్, సమస్యల్ని పరిష్కరించడానికి న్యూమరాలజిస్ట్‌లు 5,000/- 3,000/- తీసుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో మా కన్సల్టేషన్‌ఫీజు 1050/- మాత్రమే. ఇది కూడా అందరూ గమనించాలి.

న్యూమరాలజీ రంగంలో ఉన్నవారు తప్పకుండా మంచిపుస్తకాలు వ్రాయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. తెలుగులో మంచి న్యూమరాలజీ పుస్తకాల కొరత ఎక్కువగాఉంది. ప్రజలు విరివిగా న్యూమరాలజీ పుస్తకాలు ఆసక్తిగా కొంటున్నారనడానికి భారీస్థాయిలో నా పుస్తకాల అమ్మకమే ఒక ప్రత్యక్ష నిదర్శనం. నన్ను తెలుగు ప్రజలు మంచిన్యూమరాల జిస్ట్‌గా గుర్తించారు. ఈ రంగంలో నాకున్న సీనియార్టీని, అనుభవాన్ని, సక్సస్‌రేట్‌ను పరిగణనలోకి తీసుకున్నారు. వారందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

సంఖ్యాశాస్త్ర సుదీర్ఘ ప్రయాణంలో ఇది నా నాలుగవ పుస్తకం! పాఠకులు, సంఖ్యా శాస్త్ర అభిమానులు, ప్రజలు ఇలాగే ఆశీర్వదిస్తే మరికొన్ని సూపర్‌హిట్ న్యూమరాలజీ పుస్తకాలు ఖచ్చితంగా వ్రాసి మీ అభిమానం మరింత సంపాదించుకుంటాను. చాలామంది ఇంగ్లీషులో న్యూమరాలజీ పుస్తకాలు వ్రాయమని అడుగుతున్నారు. ఆ ఆసక్తి నాకూవుంది. అయితే మాతృభాష తెలుగు అంటే విపరీతమైన ఇష్టం. ముందు తెలుగులో మరిన్ని మంచి న్యూమరాలజి పుస్తకాలు వ్రాసాక, ఇంగ్లీషుపుస్తకం కోసం సీరియస్‌గా ఆలోచిస్తాను. ప్రస్తుతానికి సెలవు ! మా కేంద్రంనుంచి ఇంగ్లీషులో కూడా, న్యూమరాలజీ కోర్సు నేర్చుకోవచ్చు.

పాఠకదేవుళ్ళకు, న్యూమరాజలీ అభిమానులకు
వినమ్రంగా నమస్కరిస్తూ
మీ అందరి
సాయిగణపతిరెడ్డి

నేను నా గత పుస్తకాల్లో వ్రాసిన "జ్యోతిష అభిమానుల అపూర్వ స్పందనలు" ఆధ్యాత్మిక అనుభవాలు విశేషంగా పాఠకులకు నచ్చాయి. వీటిని కొనసాగించమని నాకెందరో ఫోన్లు చేస్తున్నారు. లేఖలు వ్రాస్తున్నారు. వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు చెప్తూ వాటిని తిరిగి కొనసాగిస్తున్నాను.

నవ గ్రహములకు చెప్పబడిన గుర్తులు				12 రాశులకు చెప్పబడిన గుర్తులు			
రవి	☉	శని	♄	మేషం	♈	తుల	♎
చంద్రుడు	☽	రాహువు	☊	వృషభం	♉	వృశ్చికం	♏
శుక్రుడు	♀	కేతువు	☋	మిథునం	♊	ధనస్సు	♐
బుధుడు	☿			కర్కాటకం	♋	మకరం	♑
కుజుడు	♂			సింహం	♌	కుంభం	♒
గురువు	♃			కన్య	♍	మీనం	♓

సంఖ్యాశాస్త్రం - న్యూమరాలజీ

పుట్టినతేదీల, జన్మరాశుల సమస్త, విశేష రహస్యాలు

జ్యోతిషశాస్త్రం,హస్తరేఖా శాస్త్రం, సంఖ్యాశాస్త్రం ఇవి మూడూ పరస్పరం రిలేటడ్ శాస్త్రాలు. క్రీస్తు పూర్వకాలం నుండి ఈ మూడు శాస్త్రాలూ భారతదేశంలోనూ విదేశాల్లోనూ ఒక విధంగా అభివృద్ధి పొందుతూ చాలాప్రసిద్ధిలోకి వచ్చాయి.

కాని జ్యోతిషం, హస్తసాముద్రికం కాక, సంఖ్యాశాస్త్రం మాత్రం భారతదేశం కన్నా పాశ్చాత్య దేశాలలోనే బాగా అభివృద్ధిలోకి వచ్చింది. సంఖ్యాశాస్త్రాన్ని ఆధారంగా పెట్టుకొని అద్భుతంగా ఫలితాలు చెప్పేవారు అమెరికా, బ్రిటిష్, జర్మనీ, జపాన్, చైనా, గ్రీస్ ఇటలీ వంటిదేశాల్లో అధికంగా ఉన్నారంటే ఏమాత్రం అతిశయోక్తికాదు. కారణం, సూర్య, చంద్రులు, తదితర గ్రహాలు అందరికీ ఒకటే! మనకో సూర్యుడు, పాశ్చ్యాతులకో సూర్యుడు ఉండరుకదా !

మనిషి భవిష్యత్తును తెలియజేసే జ్యోతిష, హస్తరేఖా, సంఖ్యాశాస్త్రాలుసమానమే కాని, మొదటి రెండింటికన్నా సంఖ్యాశాస్త్రంలో కొన్ని అధిక అదనపు ప్రత్యేకత లున్నాయి. జ్యోతిష, హస్తరేఖాశాస్త్రాలు, భవిష్యత్తును మాత్రమే తెలుపుతాయి. కాని సంఖ్యాశాస్త్రం ఆ భవిష్యత్తును సమర్థంగా ఎదుర్కోడానికి, మార్పు చేయడానికి, మంచి అదృష్టసిద్ధి జత చేయడానికి చేయాల్సిన ఉపాయాల గురించి కూడా విపు లంగా వివరిస్తుంది.

సంఖ్యాశాస్త్రం పుట్టు పూర్వోత్తరాలు

ఆకాశంలో తిరగాడుతున్న గ్రహాలకు 1 నుంచి 9 వరకు ఉన్న సంఖ్యలకు సంబంధం ఉందని ముందుగా గుర్తించి, ప్రతీ గ్రహానికి సంబంధించిన సంఖ్యను పరిశోధనలద్వారా కనుగొన్నారు. అలా కనుగొన్నవారిలో చల్దియా దేశస్థులు (వీరినే కల్దీయులు అనికూడా అంటారు) అగ్రస్థానంలో ఉన్నారు. ఇజిప్సియన్లు లేక హిబ్రూలు వీరికి తోడయ్యారు. వీరందరి సమిష్టి కృషి ఫలితమే ఈనాడు లోకానికి అందిన ప్రాచీన సంఖ్యా శాస్త్రం!

సంఖ్యాశాస్త్ర పితామహుడు పైథాగరస్

ఆదిలో సంఖ్యాశాస్త్రం చిక్కుముడుల మయం. ఎంతో సంక్లిష్టం. దీన్ని మానవ వినియోగంలోకి తేవడం ఒక గొప్ప టాస్క్. ఆ టాస్క్‌నుచేపట్టి, దాన్ని విజయవంతంగా పరిష్కరించి, మానవజాతికి అందించిన గొప్ప గణిత మేధావి పైథాగరస్. అందుకే ఆయనను 'సంఖ్యాశాస్త్ర పితామహ' అంటారు.

575 బిసిలో గ్రీస్‌లో 'మెడిటేరినియన్' సముద్రానికి దగ్గర్లో 'సామస్' అనే ప్రాంతం ఆయన జన్మస్థలం. ఆయన కేవలం ఒక గణిత మేధావే కాకుండా సుప్రసిద్ధ తత్వవేత్త, మతప్రవక్త కూడా. అప్పటి గ్రీసుదేశపు నియంత చక్రవర్తి, పాలికేట్స్‌దుష్టారి పాలననుండి తప్పించుకోడానికి జన్మస్థలమైన గ్రీసును వదలి దక్షిణ ఇటలీకి పారి పోవాల్సి వచ్చింది. అయితే మహాత్ముల సంకల్పం కష్టాలకు వెరువదు. వారి ఆశ యాలు లోక కళ్యాణం కోసమే! దక్షిణ ఇటలీలో 'క్రోటన్'అనే ప్రాంతంలో ప్రపంచం లోనే తొలి సంఖ్యాశాస్త్ర విద్యాబోధన పాఠశాలను ప్రారంభించాడు పైథాగరస్! అర్హతఉన్న విద్యార్థుల్ని మాత్రమే కఠిన పరీక్షల అనంతరం చేర్చుకున్నాడు. సంఖ్యలలో '7'వ సంఖ్యకున్న అపార దైవశక్తికి ఆశ్చర్యపోయాడు. జంట సంఖ్యవైన 11,22,33, 44లాంటి వాటిలో ఉన్న అపరిమిత శక్తికి ముగ్ధుడై లోకానికి చాటాడు. వాటిని మాస్టర్ సంఖ్యలుగా పేర్కొన్నాడు. ఆయన స్వయంగా భారతదేశాన్ని సందర్శించి, భారతసిద్ధ యోగులద్వారా కొన్ని జ్యోతిష రహస్యాలు తెల్సుకున్నాడు. ప్రపంచ వింతల్లో ఒకటైన ఈజిప్ట్ పిరమిడ్స్‌లో బొమ్మలరూపంలో చెక్కి ఉన్న '108' సంఖ్యల అర్థాల్లో సింహభాగం విశ్లేషించాడు. గణితంలో పైథాగరస్ సిద్ధాంతాన్ని ఆవిష్కరిం చాడు. ఒక సంఖ్యాశాస్త్ర మహర్షిగా చరిత్రలో నిల్చిపోయాడు. ఇంగ్లీషు అక్షరాలకు ఆయన కనుగొన్న సంఖ్యావిలువల్ని 'పైథాగరస్ కోడ్' అంటారు. అయితే ప్రస్తుతం ఈ కోడ్‌ను అనుసరిస్తున్న వారి సంఖ్య స్వల్పంగా ఉంది.

ఆధునిక సంఖ్యాశాస్త్ర హీరో - కీరో

ఆధునిక యుగంలో మరో సంఖ్యాశాస్త్ర యుగపురుషుడు, బ్రిటిష్, డుబ్లిన్, ఐరిష్‌లో 1-11-1866లో జన్మించాడు. సంఖ్యాశాస్త్ర ప్రియులకీ రోజు గొప్ప పర్వ దినం! విలియం డాన్ వార్నర్‌గా (చాలామందికి ఈ పేరు తెలీదు) కౌంట్ లూయిస్ హేమన్‌గా ఆయనకి రెండు పేర్లు ఉండేవి. తనకు భగవంతుడి అనుగ్రహం వల్ల లభించిన అపూర్వ సంఖ్యాశాస్త్ర విద్యాబలంతో, సంఖ్యాశాస్త్ర ఆద్యులు 'కల్ఢీయుల' మీద గౌరవంతో తనపేరును కీరో అనే '23' సంఖ్యలోకి మార్చుకొని, ఇక మీదట అందరూ తనను 'కీరో'గానే పిలవాలని ప్రపంచానికి విన్నవించుకున్నాడు. ఈ ఆధునిక సంఖ్యాశాస్త్ర సునిశిత మేధావి తనపేరును '23' సంఖ్యలోకే ఎందుకు మార్చుకున్నాడో నేటి సంఖ్యాశాస్త్ర వేత్తలు లోకానికి తెలియచేయాలి!

జ్యోతిషశాస్త్రాలపై ఎనలేని మక్కువ పెంచుకున్న 'కీరో' సైతం ప్రపంచమంతా విస్కృతంగా పర్యటించి ఎన్నో నూతన విషయాల ఆవిష్కరణ చేసాడు. ఆయనను

అపరిమితంగా ఆకర్షించిన దేశం భారతదేశం ! ఆయన సైతం హిమాలయా పర్వతాల గుహల్లో ధ్యానంలో ఉన్న యోగుల దర్శనం చేసుకొని జ్యోతిష విద్యను కొంత మేర గ్రహించాడు. ఎంతోమంది కాశీ బ్రాహ్మణ పండితుల్ని, జైపూర్ జ్యోతిష మేధావుల్ని ఆశ్రయించాడు. ఈ కర్మభూమిలోఉన్న అపూర్వ జ్యోతిష విజ్ఞానానికి ఎంతో ఆశ్చర్య పోయాడు. హిందూ జ్యోతిష మేధావులు, గురువులు, పండితులు, యోగులు తమకు తెలిసిన ఈ గొప్ప దైవవిద్యను శిష్యపరంపరకు అందించకుండా తమలోనే మరణ పర్యంతమూ దాచుకొని అంతరించిపోవడాన్ని గమనించి ఎంతో ఖేదపడ్డాడు. తాను ఆ తప్పు చేయకూడదని భావించి జ్యోతిష్య, హస్తసాముద్రిక, సంఖ్యాశాస్త్రాల మీద మానవాళి కోసం చరిత్రలో నిల్చిపోయే అజరామరమైన పుస్తకాల్ని వ్రాసాడు. అయితే అపూర్వమైన సంఖ్యాశాస్త్ర 'ధృవతారగా' మాత్రమే ఆయన అధికంగా గుర్తింప బడ్డాడు. "నా పుస్తకాలేమీకు గురువులు...వాటిని కులంషకంగా స్టడీ చేసి, నేను ఎక్కడ నా పరిశోధనల్ని ఆపానో...అక్కడి నుండి మీ పరిశోధనల్ని పునఃప్రారంభించండి.. అని ఆయన సంఖ్యాశాస్త్రం ప్రియులకు, శిష్యులకూ, పిలుపు నిచ్చాడు.

ఆ జన్మ బ్రహ్మచారిగానే ఉండిపోవాలనే 'కీరో' మహాశయుడి నిర్ణయాన్ని ఆయన అనారోగ్యంతో ఉన్నపుడు 'లీనా' అనే స్త్రీ చేసిన అద్భుత పరిచర్యలు, సేవలు భార్యగా మార్చాయి. '19' శతాబ్దంలో 'కీరో' పేరు ప్రఖ్యాతులు ప్రపంచమంతా విస్కృతంగా వ్యాపించాయి. చరిత్రలో నిజమైన ఆయన ఎన్నో జ్యోతిష ప్రిడిక్షన్స్ ఎన్నో! కొన్ని క్రింది విధంగా ఉన్నాయి.

(ఎ) ప్రపంచ భవిష్యత్తు (కీరోస్ వరల్డ్ ప్రిడిక్షన్స్) అనే పుస్తకంలో 1923వ సం॥లో భారతదేశం బ్రిటిష్ పాలన క్రింద మగ్గు తున్నప్పుడు, మన దేశానికి స్వాతంత్ర్యం వస్తుందని ఎవరికీ కలలో కూడా నమ్మకంలేని కాలంలో, "గ్రహస్థితులు అన్నివిధాలా బ్రిటిష్‌కు ప్రతికూలంగా ఉన్నాయి. ఇండియాను తన చేతి క్రింద ఉంచుకోవాలనుకోడం కేవలం భ్రమే ! భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి తీరుతుంద నేది పచ్చినిజం ! బ్రిటన్ దాన్ని ఆపుచేయాలని ప్రయత్నించడం సముద్రపు అలల్ని వెనక్కి పొమ్మని ఆజ్ఞాపించడం లాంటిది. నింగిలో తిరిగే చంద్రుడ్ని నిలిచిపొమ్మని కోరడం లాంటిది. ముందుగానే స్నేహభావంతో బుద్ధిపూర్వకంగా భారతదేశానికి స్వాతంత్ర్యం ఇచ్చినట్టయితే ఆ దేవం సహృద్భావం మనకు దక్కుతుంది" అని ప్రముఖంగా వ్రాసాడు. 1923లో ఆయన చెప్పిన జోస్యం 15-8-1947 లో నిజమైంది. భారత్‌కు స్వాతంత్ర్యం ఇచ్చి బ్రిటిష్ ప్రభుత్వం వెనక్కు మరలక తప్పలేదు.

(బి) కీరో చెప్పిన మరో జోస్యం "భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత హిందువులు ముస్లిములూ కలసి మెలసి ఐకమత్యంగా దేశాన్ని పరిపాలించుకుంటా రనేది కల్ల ! భారత్‌లో రాబోయే మతకలహాలు రక్తపాతాలు, ఆదేశాన్ని రెండుగా చీల్చివేస్తాయి." అన్నదీ అక్షరాలా నిజమైంది.

(సి) రష్యాలో బోల్షవిక్ (రైతు) ఉద్యమం ఇంకా రాకముందు అప్పటి రష్యన్ 'జార్' చక్రవర్తికి ఆయన వింటర్ పేలస్‌లో ఈ విషయమే చెప్పి ఎంతో ముందుగా హెచ్చరించాడు. ఆ తరువాత రష్యన్ ప్రజావిప్లవం లెనిన్ నాయకత్వంలో జరగడం, రక్తపాతం జరిగి 'జార్' వంశస్థుల పరిపాలన సమూలంగా అంతం కావడం కూడా జరిగింది.

(డి) బ్రిటిష్ ప్రభుత్వంలో సర్వసేనానిగా పనిచేసిన 'లార్డ్ కిచినర్'కు జలగండం సంభవించి సముద్రంలో మునిగి మరణిస్తాడని కొన్నాళ్ల ముందే ఆయనతో జోస్యం చెప్పాడు. కీరో! అది ఆ తర్వాత అక్షరాలా నిజమైంది.

(ఇ) ప్రేమించిన ప్రియురాలి కోసం బ్రిటిష్ చక్రవర్తి ఎడ్వార్డ్-8 రాజ్యపరిత్యాగం చేసి, అమెరికా వెళ్లిపోయి, ఇక స్వదేశం తిరిగిరాడని, ఆయనకు బదులు ఆయన సోదరుడు ఇంగ్లండ్ సింహాసనాన్ని అధిష్ఠిస్తాడని ఆయన ముందుగా చెప్పిన జ్యోతిషం కూడా అలాగే వాస్తవమైంది.

(ఎఫ్) 'టైటానిక్' ప్రయాణికుల షిప్ సముద్రంలో మునిగిపోతుందని, కొన్ని వందలమంది జలసమాధి అవుతారని, బెల్జియం రాజైన లియోపాల్డ్ చక్రవర్తి రాజ్య భ్రష్టత పొందుతాడని, దేశంనుండి బహిష్కరింపబడతాడని, విక్టోరియా మహారాణి ఫలానా సమయంలో మరణిస్తుందని, పర్ష్యాదేశపు 'షా'పైన ఇరాన్ దేశపు రాజులు హత్యాప్రయత్నాలు చేస్తారని, జర్మనీ గూఢచారిణి మాతాహరి బందీగా ఉరితీయబడుతుందని, గాంధీ మహాత్ముడు నిర్వహించే సహాయనిరాకరణోద్యమం బ్రిటిష్ పునాదుల్ని వణికించి, స్వాతంత్ర్యం ఇచ్చేలా చేస్తుందని, ఇలా ఎన్నో ఆయన చేసిన అసంఖ్యాక ప్రిడిక్షన్స్ అక్షరాల నిజమై ఆయనకెంతో పేరు ప్రఖ్యాతుల్ని తీసుకొచ్చాయి. ప్రపంచంలోని యూదులంతా ఏకమై, పాలస్తీనాలో ఇజ్రయేల్ రాజ్యం ఏర్పర్చుకుంటారని కూడా ఆయనే ముందుగా చెప్పాడు.

అలాంటి గొప్ప జ్యోతిషవేత్త కీరో 8-10-1936లో తన '69' ఏ ఏట కాలిఫోర్నియాలో గుండెజబ్బుతో తన తుదిశ్వాస విడిచాడు. తన మరణం గురించి కూడా ముందుగా చెప్పగలిగాడు. కీరోలాంటి ప్రపంచ జ్యోతిష్కుడు నభూతో న భవిష్యతి! నా లాంటి ఎంతోమంది ఈ సంఖ్యాశాస్త్ర ద్రోణాచార్యుడికి ఏకలవ్య శిష్యులు. కీరో మరణం తర్వాత అలాంటి మరో జ్యోతిష్కుడు ప్రపంచంలో పుట్టినట్టు దాఖలాలు లేవు. కీరో జ్యోతిష గురుదేవులకు ఈ ఏకలవ్య శిష్యుడి పాదాభివందనాలు! ఎవరు ఎక్కడ పుట్టారన్నదికాదు. పుట్టి ఏం సాధించారనేది ముఖ్యం ! పైథాగరస్, కీరోలాంటి గొప్ప జ్యోతిష గురువులు మానావళికి గొప్ప మార్గదర్శకులు. వారందించిన జ్యోతిష విద్యతో నేడెంతోమంది ప్రపంచవ్యాప్తంగా ఉపాధి పొందుతున్నారు. మరెంతోమందికి మార్గదర్శనం చేస్తున్నారు.

నవ సంఖ్యలు - నవగ్రహాలు వాటి మధ్య రిలేషన్

సంఖ్యలతో గ్రహాల రిలేషన్, లేదా గ్రహాలతో సంఖ్యలకున్న లింక్ గురించి చాలా మంది ప్రజలు, సంఖ్యాజ్యోతిష వేత్తలు కూడా తెల్సుకోవాలనుకుంటున్నారంటే అతిశయోక్తి కాదు. అయితే ఏ పుస్తకంలోనూ నేనీ వివరణ చూడలేదు. అందుకే ఇదొక రహస్యంగా మిగిలిపోయిందేమో? కాని నా సంఖ్యాశాస్త్ర పరిశోధనల్లో మాత్రం నాకు కొన్ని వివరణలు తోచాయి. వాటిని పాఠకుల ముందుంచుతున్నాను.

నవగ్రహాల్లో సూర్యుడే రారాజు. తాను మాత్రం స్వయంగా ప్రకాశిస్తూ, మిగిలిన అన్ని గ్రహాలకూ వెలుగుసిరులు పంచుతున్నది ఈ రవికిరణుడే. జంతువులలో రారాజు సింహం ! రాశుల్లో సింహరాశి అధిపతి సూర్యుడు. అందుకే ఒకటో సంఖ్యకీ సూర్యుడికి గల సంబంధాన్ని సంఖ్యావేత్తలు గుర్తించారు.

పగటిపూట అపరిమతంగా ప్రకాశించేది సూర్యుడైతే రాత్రిపూట పరిమితంగా ప్రకాశించేది చంద్రుడు. పగలు సూర్యుడి ఉష్ణోగ్రతతో వేడెక్కిన ధరిత్రిని రాత్రిపూట చంద్రుడు చల్లబరుస్తాడు. జీవానికి ప్రాణాధారం నీరు! నీరు లేకపోతే ప్రాణకోటి మనుగడే లేదు. సప్త సముద్రాలపై, నదులపై, భూమిమీద ఉన్న సమస్త జలాలపై ఆకర్షణ, ఆధిపత్యం గలవాడు శశాంకుడు. అందుకే చంద్రుడికి సంబంధించిన సంఖ్య రెండుగా గుర్తించారు.

మనిషి, ప్రాణకోటి, జీవించాలన్నా, తమతమ జీవకార్యకలాపాలు కొనసాగించాలన్నా 'బుద్ధి' అవసరం. బుద్ధిబలం. జ్ఞానం, విద్యాసముపార్జన, మంత్రాంగం ఉంటేనే జీవుల ఉనికి, కొనసాగింపు సాధ్యం. జీవుల సమున్నతికి విద్యనేర్పే గురువే మార్గదర్శి. మనిషికి విద్య మూడో అవసరం. అందుకే మూడవ సంఖ్యకీ. గురుగ్రహానికి ఉన్న సంబంధాన్ని కనుగొన్నారు.

ఇక ప్రాణుల అభివృద్ధికి నాలుగో ప్రాధాన్యం నిరంతర నూతన ఆవిష్కరణలు. కొంగ్రొత్త విధానాలు, విప్లవాత్మకమైన మార్పులు! మనిషి నిరంతర ఎదుగుదలకు ఇవి ఎంతైనా, ఆవశ్యకం, అవసరం, అనివార్యం ! అందుకే ఈ లక్షణాలు పుష్కలంగా గల ఛాయాగ్రహం రాహువుకు '4'వ సంఖ్యకు ఉన్న సంబంధాన్ని గమనించారు.

ఆధునిక విజ్ఞానానికి, గణితసూత్రాలకు, వాణిజ్య, వ్యాపార, టెక్నాలజీకి సంబంధంగల గ్రహంగా బుధుడ్ని అయిదో గ్రహ సంఖ్యాధిపతిగా పోల్చుకున్నారు.

మనిషి జీవితానికి, మానవ సృష్టికి అత్యంత ఆవశ్యకం జీవిత భాగస్వామి ! స్త్రీ లేనిదే పురుష జీవితం సంపూర్ణం కాలేదు, కాబోదు. స్త్రీ కారకత్వం. సుఖ భోగ విలాసాలు. ఆడంబర జీవితం, మనసును రంజింపజేసే కళారంగంలో అభివృద్ధిని ప్రసాదించే భాగ్య ప్రదాతగా శుక్రగ్రహాన్ని '6'వ సంఖ్యాధిపతిగా నిశ్చయించుకున్నారు.

సక్రమమైన మార్గంలో పయనిస్తే భగవదనుగ్రహం, సిరిసంపదలు, మోక్షప్రాప్తి, అక్రమ మార్గాల్ని అనుసరిస్తే సప్తవ్యసనాలు. పరమపాపాలు, జీవితాన్ని, ఛిద్రం

చేసే వినాశకర పరిస్థితుల ఫలితాల్నిచ్చే గ్రహంగా '7' వ సంఖ్యాధిపతిగా మరో ఛాయా గ్రహం 'కేతువు' గా నిర్ధారించారు.

గతజన్మల కర్మఫలాల్ని, శ్రమైక జీవనాన్ని, ఆయుష్షు కారకత్వాన్ని, ఇచ్చే తిరుగులేని గ్రహంగా శనిని 8వ సంఖ్యాధిపతిగా గుర్తించారు.

యుద్ధనైపుణ్యం క్రీడా సామర్థ్యం, రక్షణరంగం, సాహసం, క్రమశిక్షణ సంబంధిత గ్రహంగాద '9' సంఖ్యాధిపతిగా కుజగ్రహాన్ని తెల్సుకున్నారు.

సంఖ్యల్ని, సంబంధిత గ్రహాల్ని, అవి చేసే విద్యుక్త ధర్మాల్ని యథాతథంగా కనుగొనడం మాత్రమే జరిగింది తప్ప ఇది మానవ కల్పన ఎంత మాత్రమూ కాదు! ఆ యా గ్రహాలకున్న స్వాభావిక లక్షణాలే అవి ! వాటిని యథాతథంగా తెల్సుకోవడమే సంఖ్యాశాస్త్రంలో మానవజాతి వేసిన గొప్ప ముందడుగు !

1-31 సంఖ్యలు - మనిషి పుట్టిన తేదీలు

ఈ సృష్టిలో ఏ మనిషి జన్మించినా '1' నుండి '31' తేదీల్లోనే జన్మిస్తాడన్నది నిర్వివాదాంశం ! జాగ్రత్తగా పరిశీలిస్తే ఈ 1-31 సంఖ్యలు ఆశ్చర్యంగా, ఆటోమేటిక్‌గా '9' సంఖ్యల్లోకి ఇమిడిపోతాయి. ఈ '9' (నవ) సంఖ్యలే మానవ జీవితంపై ప్రభావం చూపించే నవగ్రహాలు! వీటిలో 1 నుండి 9 సంఖ్యల వరకు సింగిల్ డిజిట్స్. 10 నుండి 31 వరకు డబల్ డిజిట్స్. వీటిని కూడుకోవాలి. అప్పుడు '10' కాస్తా 1+0=1, 12 కాస్తా 1+2=3, 22 కాస్తా 2+2=4 27కాస్తా 2+7=9, ఇలా అన్ని 1-31 సంఖ్యలూ '9' సంఖ్యామూలల్లోకి రావడం ఆశ్చర్యంగా గమనిస్తారు సంఖ్యాశాస్త్రానికి ఈ 1-31 సంఖ్యలుగా ప్రాణాధారమైనవి.

మనిషి పుట్టిన తేదీలు - వాటి గ్రహాధిపతులు

మనిషి పుట్టిన తేదీలను, గ్రహాలకు ఉన్న సంబంధాన్ని ఈ క్రింది టేబుల్ ఆధారంగా గుర్తించవచ్చు.

పుట్టిన తేదీ సంఖ్యలు	సంబంధిత గ్రహాధిపతి
1, 10, 19, 28	సూర్యుడు
2, 11, 20, 29	చంద్రుడు
3, 12, 21, 30	గురువు
4, 13, 22, 31	రాహువు
5, 14, 23	బుధుడు
6, 15, 24	శుక్రుడు
7, 16, 25	కేతువు
8, 17, 26	శని
9, 18, 27	కుజుడు

నవగ్రహ క్షేత్రాలు - పన్నెండు రాశులు

భూమిపై భాగంలో విస్తృతమైన గగనతలం ఉంది. గ్రహాలు, నక్షత్రాలు విహరించే అతిపెద్ద విహారస్థలం అది. ఈ అనంత వినీలాకాశంలో గ్రహాలు చలన శక్తి గలవి. నక్షత్రాలు స్థిరమైనవి. వీటి ఆధారంగా అంతరిక్షంలో పరివేష్టించి ఉన్న నక్షత్ర సమూహాల వివిధ ఆకారాలలో '12' గ్రహరాశులేర్పడ్డాయి. ఈ రాశి మార్గాన్ని శింశుమార వృత్తం (జోడియాక్) అంటారు. ఈ రాశుల్లో అన్ని గ్రహాలు సంచారం చేస్తున్నా, అన్నిటికన్నా ముఖ్యమైనది సూర్య సంచారం !

ఏడాది కుండే 12 మాసాలూ (365రోజులు) గగనాన ఈ సన్ మూవ్‌మెంట్ అప్రతిహతంగా కొనసాగడం ఒక మహద్భుతం !

ప్రతి సంవత్సరం 21 మార్చికల్లా సూర్యుడు ముందుగా మేషరాశిలో తన ప్రయాణాన్ని ప్రారంభిస్తాడు. అలా 12 రాశుల్ని రౌండప్ చేసి తిరిగి తరువాతి ఏడాది 20 మార్చికల్లా తన జర్నీని ముగిస్తాడు. ఆ వెంటనే 21 మార్చికల్లా తన ప్రయాణాన్ని పునఃప్రారంభిస్తాడు. ఆ మహానుభావుడు, సర్వ లోకాలకూ, జీవులకూ వెలుగు ప్రదాత, విశ్రాంతి అనే పదాన్నే ఎరుగడు. అందుకే సూర్యుడ్ని, సాక్షాత్తూ విష్ణుమూర్తిగా పేర్కొంటున్నాయి వేదాలు ! అలాంటి 12మంది సూర్యులు (ద్వాదశాదిత్యులు) ఈ కర్తవ్య నిర్వాహణను చేస్తున్నారని మన పురాణాలు చెప్తున్నాయి. అలాంటి సూర్యుడ్ని నిత్యం పూజించిన వారికి ఆరోగ్య, సౌభాగ్యాలు కలుగుతాయని ఆధ్యాత్మిక గ్రంథాల్లో వ్రాయబడి ఉంది! ముఖ్యంగా కళ్లవ్యాధులూ, గుండె వ్యాధులూ తగ్గుతాయనేది ఎంతోమంది భక్తుల అనుభవం, యధార్థం కూడా.

ఒక రాశిలో సూర్యుడి గమనకాలం సాధారణంగా 30 రోజులు. ఆవిధంగా చూస్తే ఆయన 12 రాశుల్ని చుట్టి రావడానికి 30×12=360 రోజులు పట్టాలి. అయితే రాశుల్లో ఆయన జర్నీ అలాగే ఫిక్స్‌డ్‌గా సాగదు. మధ్యలో కొన్ని హెచ్చు తగ్గులుంటాయి. వాటిని శీఘ్రు, మంద, సమగతులంటారు. ఈ విధంగా ఆయన ద్వాదశ రాశుల్ని చుట్టి రావడానికి 365 రోజులు పడుతుంది. ఈ రాశి పీరియడ్‌లే మనిషి బర్త్, పీరియడ్‌లు ! ఆయా రాశుల ప్రభావం, ఆ రాశులకు చెందిన గ్రహాల ప్రభావం. సెకండరీగా మనిషి మీద తప్పక పడుతుంది. అంటే పుట్టిన తేదీలో మొదటి సంఖ్య గ్రహ ప్రభావం ఫస్ట్. ఈ రాశి గ్రహప్రభావం సెకెండ్. ఇపుడు మనిషి పుట్టిన నెల (బర్త్ పీరియడ్), సంబంధిత సూర్యరాశి, ఆ రాశి అధిపతి గురించి తెల్సుకుందాం!

జనరల్ రాశి టేబుల్		
మనిషి పుట్టిన నెల	**సూర్యరాశి**	**రాశి అధిపతి**
21 మార్చి – 20 ఏప్రిల్	మేషం	కుజుడు
21 ఏప్రిల్ – 21 మే	వృషభం	శుక్రుడు
22 మే – 21 జూన్	మిథునం	బుధుడు
22 జూన్ – 22 జూలై	కర్కాటకం	చంద్రుడు
23 జూలై – 23 ఆగస్టు	సింహం	సూర్యుడు
24 ఆగస్టు – 23 సెప్టెంబర్	కన్య	బుధుడు
24 సెప్టెంబర్ – 23 అక్టోబర్	తుల	శుక్రుడు
24 అక్టోబర్ – 22 నవంబర్	వృశ్చికం	కుజుడు
23 నవంబర్ – 23 డిసెంబర్	ధనస్సు	గురువు
24 డిసెంబర్ – 20 జనవరి	మకరం	శని
21 జనవరి – 19 ఫిబ్రవరి	కుంభం	శని
20 ఫిబ్రవరి – 20 మార్చి	మీనం	గురువు

దీన్నిబట్టి సూర్య చంద్రులకు చేరోరాశి సింహ,కర్కాటక రాశులు, మిగిలిన కుజుడికి మేష, వృశ్చిక రాశులు (రెండు రాశులు) శుక్రుడికి వృషభ, తులారాశులు (రెండు రాశులు) బుధుడికి మిథున, కన్యారాశులు (రెండు రాశులు) గురువుకి మీన, ధనస్సు (రెండురాశులు) శనికి మకర, కుంభరాశులు (రెండురాశులు) ఏర్పడ్డాయి. ఛాయగ్రహాలైన రాహు కేతువులకు ప్రత్యేకంగా ఇళ్లులేవు. కాని రాహువు సింహరాశిని, కేతువు కర్కాటక రాశిని ఆశ్రయించి ఉంటారని చెప్పబడింది.

గమనించాల్సిన విషయం ఏమిటంటే మన 'పుట్టినతేది' గ్రహంతో పాటు మన సూర్యరాశి ద్వారా ఏర్పడిన గ్రహం కూడా కంబైన్డ్‌గా మనమీద ప్రభావం చూపిస్తుంది. దీని తరువాతి స్థానం మన పుట్టిన సంవత్సరం, పుట్టినతేది, పుట్టిన నెల, పుట్టిన సంవత్సరం ఈమూడూ కూడితే వచ్చేదే ఆధారసంఖ్య ! ఈ మూడుపరస్పరం స్నేహంగా ఉంటే చాలా మంచి ఫలితాలొస్తాయి. లేనిపక్షంలో ఇతర ఉపాయాల మీద, రెమిడీల మీద ఆధారపడాల్సిందే ! అదృష్టంకోసం అన్వేషించాల్సిందే !

ఆధారసంఖ్య (డెస్టినీ నెంబర్)

మనిషి పుట్టినతేదీలో మరో ముఖ్యమైన అంశం ఆధారసంఖ్య ! సంఖ్యాశాస్త్రంలో ఆధారసంఖ్య పాత్ర చాలా కీలకమైనది. డేటాఫ్ బర్త్‌కు, బర్త్ మంత్‌కు ఆధారసంఖ్య ఇచ్చే సపోర్ట్ అంతా ఇంతా కాదు. మనిషి పుట్టిన తేదీలో ఆధారసంఖ్య ప్రాముఖ్యాన్ని వివరిస్తూ అసంఖ్యాక ప్రముఖుల, సెలబ్రిటీల పుట్టిన తేదీలను, పేర్లను లోపలి

పేజీల్లో ఉదాహరించాను. ఆ వివరాలు మిమ్మల్ని బాగాగైడ్ చేస్తాయి. దీని తరువాత క్రమంలో మన పేరులో ఉన్న గ్రహ వైబ్రేషన్ మరింత కీలకమైనది. దీని గురించి సింపుల్‌గా ఒక్కమాటలో చెప్పాలంటే సంఖ్యాఫలం, రాశిఫలం, ఆధార సంఖ్యా బలం, నామఫలం ఇవన్నీ పరస్పర స్నేహగ్రహాలుగా ఉంటే అదృష్టం అన్నది ఆటో మేటిక్‌గా మనిషిని వరిస్తుంది. లేని పక్షంలో అలాంటి అదృష్టం వరించేందుకు ఇతర సంఖ్యాశాస్త్ర పద్ధతుల మీద ఆధారపడాల్సిందే ! రెమిడీస్‌ను ఆశ్రయించాల్సిందే!

పుట్టిన తేది విశ్లేషణ

ప్రముఖ సినీ హీరో పవన్ కళ్యాణ్

డేటాఫ్ బర్త్ 2-9-1971

కళాపరమైన గ్రహాల విశ్వరూపం !

మెగాస్టార్ చిరంజీవి సోదరుడైన పవన్ కళ్యాణ్ నేడొక సెన్సేషనల్ హీరో! అందరికీ సుపరిచితుడైన సినీ సెలబ్రెటీ. గ్లామర్ కింగ్ ! 43 సం॥వయస్సు ఈ యువ కథానాయకుడిలో వయస్సు అస్సలు కనిపించదు. చాలా అందంగా,స్లిమ్‌గా కుర్రాడిలా కన్పిస్తాడు. తన పనేదో తాను సిన్సియర్‌గా చేసుకోడం తప్ప భేషజాలు ఆయనకు చేతకావు. నా '44' సం॥ల నాటక, సినీ జీవిత అనుభవంలో పవన్ కళ్యాణ్‌లాంటి మంచి వ్యక్తిని ఇంతవరకూ చూడలేదు అని కితాబిచ్చింది ప్రముఖ సీనియర్ రంగస్థల నటి, సినీ ప్రముఖ జూనియర్ ఆర్టిస్ట్ పావలా శ్యామల, 2-11-2012లో ప్రసార మైన నీ కొంగు బంగారంగానూ 'మా' టివి షోలో. ఆయన గురించి మరింత అద్భుతంగా చెప్పారు, ఆయన్ని అత్యంత సన్నిహితంగా చూసిన మరో ప్రముఖ వ్యక్తి. మాటల మాంత్రికుడు, ప్రస్తుత హిట్ సినీదర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్. (7-11-1972) అత్తారింటికిదారేది. చిత్ర ఆడియోరిలీజ్ ఫంక్షన్‌లో! గతంలో అత్యంత సూపర్ సేల్స్ సాధించిన నా పుస్తకం "పుట్టిన తేదినిబట్టి మీ జీవిత రహస్యాలు"లో అక్కినేని నాగార్జున గురించి వివరంగా సంఖ్యాశాస్త్ర పద్ధతిలో వ్రాసాను. ఇప్పుడు మరొక ప్రముఖవ్యక్తి పవన్ కళ్యాణ్ ఈ విధంగా నా పుస్తకంలో చోటు చేసుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

పుట్టిన తేదిని చదివే పద్ధతి

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ డేటాఫ్ బర్త్ 2-9-1971లో

(ఎ) '02' అంటే పుట్టిన తేదిలోని తొలి సంఖ్య

(బి) 02 సెప్టెంబర్ అంటే అతడి బర్త్ పీరియడ్ (సూర్యరాశి) కాలం!

(సి) ఇపుడు మొత్తం పుట్టిన తేదీని కూడితే

02+09+1+9+7+1=29! ఈ 29నే సమిష్టి సంఖ్య లేదా ఆధారసంఖ్య అంటారు.

అంటే దీని అర్థం –

(ఎ) 02 ఇది చంద్రుడికి చెందిన సంఖ్య

(బి) 02 సెప్టెంబర్ ఇది సూర్యుడు కన్యరాశి లో ఉండే కాలం. ఈ రాశి అధిపతి బుధుడు! కన్యారాశి బుధుడు సైతం అద్భుతమైన కళాగ్రహం!

(సి) 29 – ఇది ఆధారసంఖ్య ! చిత్రంగా ఇదీ చంద్రగ్రహసంఖ్యే !

ఇందులో–

(ఎ) '02' అంటే చంద్రసంఖ్య ! నవగ్రహాల్లో అమితమైన అందచందాలు గలవాడు చంద్రుడు. పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా రూపంలో అందమైన చంద్రుడు. ఈ చంద్రసంఖ్య ప్రభావంవల్ల తెలుగు చిత్ర పరిశ్రమలో రోమాంటిక్ హీరోగా మంచి స్థానం సంపాదించారాయన. ఉదా. బద్రి, ఖుషీ, తొలిప్రేమ. మొ॥నవి. ఆయనకు తొలిరోజుల్లో మంచి బ్రేక్ నిచ్చిన చిత్రం ఖుషీ. ఈ చిత్రంలోనే పరిశ్రమలో నిలదొక్కుకున్నారు. సినిమాల్లోకి రాకముందు విశాఖపట్నంలో స్టార్ ట్రైనర్ సత్యానంద్ (29ఆగస్టు) స్కూల్లో నటనలో శిక్షణ తీసుకున్నాడు. ఈ ట్రైనింగ్ కూడా చంద్ర ప్రభావమే !

(బి) 02 సెప్టెంబర్ అనే కళారాశిలో పుట్టడంవల్ల కన్యారాశి ఒక అత్యంత పవర్‌పుల్ కళారాశి! ఈ రాశిలో పుట్టడం ఆయనకు అద్భుతంగా కలిసివచ్చింది. అంతేకాదు. మొత్తం భారతదేశ చలనచిత్ర రంగంలో మెజారిటీ సినీతారలు మిగిలిన ఆర్టిస్టులు వర్షం కురిసినట్టు ఈ కన్యారాశిలోనే పుట్టడం ఒక గొప్పవిశేషం. నటనకు పరాకాష్ట అక్కినేని నాగేశ్వరరావు (20-9-1924) కింగ్ నాగార్జున (29-8-1959) రమ్యకృష్ణ (15-9-1967) మీనా (16-9-1979) కేరళ అగ్రహీరో ముమ్ముట్టి (7-9-1953) హిందీ అగ్ర ఏక్షన్ హీరో అక్షయ్‌కుమార్ (9-9-1967) అద్భుత గాయని ఆశాబోంస్లే (8-9-1933) 'ఈగ' విలన్ సుదీప్ (2-9-1973) ఇలా ఈ లిస్ట్ చాలా పెద్దది. పవన్ కళ్యాణ్ పుట్టినతేది పుట్టిన రాశి కూడా కళాత్మకమైనవి కావడంతో ఇదే ఆయనకు ప్రముఖ వృత్తి, వ్యాపకంగా మారింది. కళారంగంలో సంచలనాత్మక విజయాల్ని ఇచ్చింది. ఆరుఅడుగుల కళాబుల్లెట్‌ను చేసింది.

(సి) '29' అనే చంద్రసంఖ్య కూడా ఆధారసంఖ్య కావడంవల్ల '2'వ సింగిల్ సంఖ్య ఎంత రోమాంటిక్ టచ్ ఇస్తుందో దాని ప్రక్కన ఉన్న '9' అనే కుజసంఖ్య అంత రెబల్, ఫైటింగ్ శక్తిని కూడా ఇస్తుంది. దేని ఫ్లేవర్ దానిదే ! ఈ కుజసంఖ్య ప్రభావంవల్ల ఆయన మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నారు. 'ఖుషి' చిత్రంలో చక్కని మార్షల్ ఆర్ట్స్ ఫైట్ చేసారు. సినిమాల్లో ఆయన దూకుడుగా చేసే సాహస నృత్యాలు, ఫైటింగ్ సీన్లు ఈ ట్రైనింగ్ ప్రేరణే ! ఆయన రీసెంట్ వరుసహిట్లు గబ్బర్‌సింగ్, అత్తారింటికి దారేది లాంటి చిత్ర విజయాల్లో ఇవి ప్రముఖపాత్ర వహించాయి.

అయితే నవగ్రహాల్లో బహుభార్యత్వంగల ఏకైక గ్రహం చంద్రుడు ! గగనంలోని 27 నక్షత్రాలు ఆయన భార్యలే ! తన అంశలో 2,11,20,29, అలాగే '2' సంఖ్యతో కూడిన ఏ తేదీలో పుట్టినా, ఎంతోమందికి ద్వితీయ, తృతీయ వివాహ యోగాలు ఇస్తాడు. అక్కినేని నాగార్జున (29 ఆగస్టు) మైకేల్ జాక్సన్ (29 ఆగస్టు) లాంటివారికి రెండు పెళ్ళిళ్ళు అయ్యాయి. బాలీవుడ్ హీరో సంజయ్‌దత్‌కు మాన్యతతో మూడు వివాహాలయ్యాయి. పవన్‌కళ్యాణ్ జాతకం ఇందుకు మినహాయింపుగా ఏమీలేదు. ఇది గ్రహ ఫలితంగా జరిగిన పరిణామం మాత్రమే! ఇక '29' ఆధార సంఖ్యలో రాజకీయకోణం వుంది. ఆ దిశగా ఆయన ఆలోచనలకు అద్దం పట్టిన చిత్రం "కెమెరామెన్‌గంగతో రాంబాబు". ఆయన రాజకీయాల్లోకి 'జనసేన' పార్టీపేరుతో వచ్చారు. ఎన్‌డిఎ, తెలుగుదేశం పార్టీలను సపోర్ట్‌చేసి వాటి గెలుపుకి దోహదపడ్డారు. పొలిటికల్ కింగ్‌మేకర్ అనిపించుకున్నారు. భవిష్యత్తులో రాజకీయ రంగంలో పవన్ కళ్యాణ్ ప్రముఖంగా రాణించే సూచనలు ఖచ్చితంగా ఉన్నాయి.

పేరుసంఖ్య

(డి) పవన్‌కళ్యాణ్ పూర్వనామం కళ్యాణ్ ! 'పవన్' అనేపేరు అదనంగా పేరు ముందు చేర్చుకోడం ఒక గొప్ప న్యూమరాలజి ప్రయోగం ! అదృష్ట ప్రయోజనం! పూర్వనామం Kalyan - 213115 లో వైబ్రేషన్ '13' రాహుసంఖ్య. ఇది శనిగ్రహ సాంగత్యంతో సినీరంగంలో విజయాన్ని ఆలస్యం చేస్తుంది. దానికి ముందు Pavan - 81615 అనే '21' గురు అదృష్టసంఖ్యను చేర్చుకోడంవల్ల చిత్రాల ఎంపికలో విచక్షణ పెరిగింది. పవన్‌లో 21వ సంఖ్య, కళ్యాణ్‌లో 13 సంఖ్య కూడితే వచ్చిన '34' కేతుసంఖ్య అద్భుతమైన ఆర్టిస్టిక్ సక్సస్‌ను ఇవ్వగలది. మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే నేడు వెండితెర మీద సూపర్ స్టార్‌గా వెలుగొందుతున్న Nagarujuna - 513121651=25, Mahesh Babu = 34 పేర్లలో కూడా ఈ 'కేతు' సంఖ్యే ఉండడం. సీనియర్ హీరో నాగార్జున, ప్రస్తుత యంగ్ హీరోలు పవన్‌కళ్యాణ్, మహేష్‌బాబు పేర్లలో ఈ కేతు సంఖ్యరావడం, ఇది చంద్ర సంబంధ గ్రహం కావడంతో సినీరంగంలో వీరు అగ్రస్థానం చేరుకొని అభిమానుల, ప్రేక్షకుల నీరాజనాలందుకుంటున్నారు. పుట్టినతేది అనేది పూర్తిగా దైవదత్తం. నామకరణం అన్నది మనచేతిలో భగవంతుడు ఉంచిన లక్కీ ఛాయిస్. అందుకే అందరం అదృష్టకరమైన పేర్లు పెట్టుకుందాం. వీరిలాగే మనమూ, మనరంగాల్లో విజేతలవుదాం. సంఖ్యాశాస్త్ర అభిమానులూ, ప్రజలు ఈ విషయంపై అవగాహన పెంచుకోవాలి.

మన పేరులో అదృష్టం !

అదృష్టానికి షార్ట్‌రూట్ నేమ్ కరక్షన్!

నామ'కరణం' నామ 'కారణం' కావాలి !

పేరులోనే ఉన్నది పెన్నిధి అన్నది చెప్పడానికి సంఖ్యాశాస్త్రం ఒక నిలువెత్తు తార్కాణం ! మనకాలంలో ఈ దారి మనకు చూపిన తొలి ప్రముఖ వ్యక్తి అద్భుత ప్రపంచ జ్యోతిషవేత్త కీరో ! 'కౌంట్‌లూయిస్' హేమన్ అన్న తన పేరును జ్యోతిషరంగంలో విజయం కోసం 'కీరో' గా మార్చుకోడం ఆయనకు మనకు చేసిన తొలి మార్గదర్శకత్వం! ఆరకంగా నేమ్ ఛేంజ్, అదృష్టానికి ఒక చక్కని రాజమార్గం అని ఆయన మొదటిసారిగా నిరూపించాడు.

ఇక నేమ్ కరక్షన్! ప్రతిమనిషి పేరులో ఒక సంఖ్యావైబ్రేషన్ ఉంటుంది. అది ఆ పేరులోని ఇంగ్లీషు అక్షరాల్లో నిక్షిప్తమై ఉంటుంది. ఆ నేమ్ వైబ్రేషన్ పుట్టినతేదికి పాజిటివ్‌గా ఉంటే అదృష్టం ! నెగిటివ్‌గా ఉంటే దురదృష్టం.ఇదే దీని ట్రేడ్ సీక్రెట్ ! మన డేటాఫ్ బర్త్‌కు అనుకూలంగా, అదృష్టంగా మనపేరులోని అక్షరాలు లేకపోతే ఇంగ్లీషు అక్షరాలకున్న నవగ్రహ సంఖ్యా విలువలతో కొన్ని అదనపు ఇంగ్లీషు అక్షరాలకు మన పేరుకు జోడించి, దాన్ని అదృష్టవంతం చేసుకొనే ప్రక్రియనే నేమ్ కరక్షన్ అంటారు.

అలాగే నేమ్ అటాచ్‌మెంట్ ! కొంతమంది పేర్లు వారిపేరులో ఉన్న ఇంగ్లీషు అక్షరాల సంక్లిష్టత వల్ల ఎంత ప్రయత్నించినా నేమ్‌కరక్షన్ కుదరదు. ఇలాంటి వారికి దివ్యఔషధం వారి పేరుకు అదనపు పేరును జోడించి మరీ అదృష్ట వైబ్రేషన్‌లోకి తేవడం.

(ఎ) కళ్యాణ్ అనే పేరుకు 'పవన్' అనే పేరు జోడించబడి పవన్‌కళ్యాణ్ గొప్ప సూపర్‌స్టార్ అయ్యాడు.

(బి) లారెన్స్ అనే పేరుకు 'రాఘవ' అనే పేరు జోడించబడి అంతవరకు కేవలం ఒక సినీ కొరియాగ్రాఫర్‌గానే ఉన్న లారెన్స్ 'రాఘవ లారెన్స్'గా విజయవంతమైన సినీ నిర్మాత, దర్శకుడు అయ్యి మాస్, డాన్, ముని, కాంచన లాంటి సూపర్‌హిట్ మూవీస్ తీసాడు.

(సి) సిహెచ్ గణపతిరెడ్డి అనేది నా ఒరిజినల్ పేరు. ఈ పేరు నేను ఉపయోగించినంతకాలం దురదృష్టమే వెంటాడింది. ఒకరోజు జ్ఞానోదయం కలిగి 'సాయి గణపతిరెడ్డి' అనే పేరుతో బుధ వైబ్రేషన్‌లో అదనంగా 'సాయి' చేర్చుకోగానే నేనెంతగానో అభిమానించే సంఖ్యాశాస్త్ర రంగంలో ఒక మంచి

మీపుట్టినతేదీ అద్భుత రహస్యాలు — — —

సత్తిరాజు లక్ష్మీనారాయణ	బాపు
పాపారావు చౌదరి	కృష్ణభగవాన్
వెంకట సుబ్రమణ్యశర్మ	మణిశర్మ
ఆకెళ్ల శ్రీనివాస శర్మ	త్రివిక్రమ్

స్త్రీలు

కోమలావల్లి	తమిళనాడుగతముఖ్యమంత్రి జయలలిత
శ్రీఅమ్మ అయ్యంగార్	శ్రీదేవి
సుజాత	జయసుధ
లలితారాణి	జయప్రద
నఖత్	కుష్బూ
స్వీటిశెట్టి	అనుష్క
డయానా మరియం	నయనతార
రిషిబాల	సిమ్రన్
ఉదయచంద్రిక	రాధ
ప్రమీలాదేవి	దేవిక
గెర్లీ	గోపిక
రచనా చావ్లా	భూమిక
మేరీ	ఆసిన్
సౌమ్య	సౌందర్య
సక్కుబాయ్ గైక్వాడ్	సౌందర్య (రజనీకాంత్‌కూతురు)

కొన్ని వివరణలు

తాముపెట్టుకున్నపేరు అదృష్టవశాత్తూ తమ పుట్టినతేదికి అనుగుణంగా ఉండి ఆకారణంగాఅదృష్టంవరించినవారు కొందరుంటారు.అలాంటికొన్నిపేర్లు పరిశీలిద్దాం.

(ఎ) పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ – పుట్టిన తేది 14-11-1889 తొలి భారత ప్రధాని. అందరూ వీరిని నెహ్రూ అని పిలిచేవారు. ఆ కారణంగా ఆ పేరు తోనే వీరు ఫేమస్ అయ్యారు. ఎవరిపేరు ఏమైనా కావొచ్చు. కాని ఆ వ్యక్తిని పిలిచే పేరు సంఖ్యాశాస్త్రంలో చాలా ముఖ్యం. ఆ పేరులో ఉన్న సంఖ్యావైబ్రేషన్‌లో అతడి అదృష్టం ఉంటుంది.

NEHRU 5+5+5+2+6 = 23; 2+3 = 5

ఈ '5' సంఖ్య ఆయన పుట్టిన '14' తేదికి మేచ్ అయింది. 1+4=5 కదా! మరణ పర్యంతం ఎన్నికల్లో గెలుస్తూ ఆయన భారత ప్రధానిగా దిగ్విజయంగా ఆ పదవిలో కొనసాగారు.

(బి) ఎ.నాగేశ్వరరావు,పుట్టినతేది 20-9-1924, సినీపరిశ్రమకు నటసామ్రాట్, సినీలెజెండ్.

A NAGESWARA RA0 = 1+513536121+217=38; 3+8=11=1+1=2

ఈ '38' సంఖ్య ఆయన పుట్టిన '20' తేదికి మేచ్ అయింది. ఒక సినీ హీరోగా, నిర్మాతగా, స్టూడియో ఓనర్‌గా ఆయనదెంతో సక్సస్‌ఫుల్ జర్నీ !

(సి) సినీహీరో శ్రీకాంత్ - 23-3-1965; 100 చిత్రాలు దాటిన కథా నాయకుడు. SRI KANTH 321 21545 = 23

నిన్న,మొన్న సినీరంగంలోకి వచ్చినట్టుండే హీరో శ్రీకాంత్ అప్పుడే వంద చిత్రాలు పూర్తిచేసుకొని ఇంకా ముందుకు దూసుకుపోతున్నాడంటే ఆశ్చర్యం వేస్తుంది. '23'తేదిలో పుట్టిన శ్రీకాంత్‌కు తనపేరు అదేసంఖ్యలో ఉండడం ఒక పెద్ద లక్కీ పాయింట్. మరికొందరికి పుట్టినతేదితో వారి పేర్లు ఆటోమేటిక్‌గా సెట్‌కావు. కాని అలా సెట్టయ్యేవిధంగా పేరు స్పెల్లింగ్ కరక్షన్ చేసుకుంటే అదృష్టంగా ఉంటుందనే విషయం తెల్సుకొని తగిన న్యూమరాలజిస్ట్‌ను ఆశ్రయించి మరీ తమ జీవితాల్లోకి అదృష్టాన్ని ఆహ్వానిస్తారు.

(ఎ) ప్రముఖ సినీ కథానాయికి, ప్రస్తుత తమిళనాడు మహిళా ముఖ్యమంత్రి జయలలిత పుట్టిన తేది 24-2-1948. ఈ 'పురుచ్చితలైవి' తన పేరును ఈ విధంగా వ్రాస్తారు.

J. JAYALALITHAA = 1 111131314511 = 24

సో, పుట్టినతేదిలోని '24' సంఖ్య పేరుతో మేచ్ అయింది కదా! సంఖ్యాశాస్త్రాన్ని అబిమానించే మేడమ్‌కి ఈ సంఖ్యాశాస్త్రవేత్త సహస్ర వందనాలు.

(బి) ప్రముఖహీరో సూర్య. 23-7-1975

గజని, యముడు, యముడు-2, సెవన్త్ సెన్స్ లాంటి ఎన్నో హిట్ చిత్రాలు ఇతడి ఖాతాలో ఉన్నాయి. అసలు పేరు 'శరవణన్' ను ఏనాడో వదిలేసాడు. సూర్యగా పేరు మార్చుకోడమే కాక, ఆ పేరులో కూడా అదృష్ట సంఖ్యా వైబ్రేషన్ వచ్చేట్టు స్పెల్లింగ్‌లో జాగ్రత్త పడ్డాడు. SURIYA = 362111 - 14 = 1+4 = 5

ఈ '14' సంఖ్య వారి బర్త్‌డేట్ '23'కి మేచింగ్.

(సి) ప్రముఖ సినీ హీరోయిన్ నయనతార. 18-11-1984. ఆమె అసలు పేరు డయానా మరియం! కాని సినీఫీల్డ్‌లోకి వచ్చేముందు సంఖ్యాశాస్త్రం గురించి ముందే తెల్సుకొని '18' తేదికి మేచ్ అయ్యేవిధంగా 'నయనతార' అనే కొత్తపేరుతో సినీరంగంలో ప్రవేశించింది.

Nayana Thara = 511151 45121 = 27 = 2+7 = 9

'18'కి మేచ్ అయింది. ఫలితం తెలిసిందే. దక్షిణాది భాషల్లో అగ్ర కథానాయికగా ప్రకాశిస్తూ, మంచి పారితోషికాలు అందుకుంటోంది.

ప్రముఖ సినీ హీరోయిన్ తమన్నా 21-12-1989. Tamanna అనే తన పేరులో చివర్లో 'H' అనే ఇంగ్లీషు అక్షరం చేర్చుకొని అదృష్టబాట పట్టానని స్వయంగా పత్రికల వారికి చెప్పింది. ఇప్పుడామె 'Tamannah' గా సంతకం చేస్తోంది.

మరో ప్రముఖ సినీహీరోయిన్ హన్సిక (9-8-1971) కూడా తనపేరు Hansika చివర్లో 'H' అనే ఇంగ్లీషు అక్షరం చేర్చుకొని వరుస చిత్రాలు సక్సస్‌పుల్‌గా చేస్తూ హిట్ బాటలో ఉంది. తమిళనాడు చిన్న కుష్‌బూ అనిపించుకుంది.

ఇందుకు భిన్నంగా ఫ్రెంచ్ చక్రవర్తి నెపోలియన్ బోనపార్టె (15-8-1769) తన పేరు ఇంగ్లీషులో Nepoeon Buonepart గా '82' సంఖ్యలో ఉండగా విశ్వవిజేత అయ్యాడు. కాని విధి వక్రించి అదే పేరు స్పెల్లింగ్‌లో 'U' అనే అక్షరాన్ని తప్పించడం ద్వారా 'వాటర్లూ' యుద్ధంలో ఘోరంగా ఓడి దుర్భర కారాగార శిక్ష అనుభవించి, మరణించాడు. ఇదోచారిత్రక సత్యం.

ముందు అదృష్టపేరు స్పెల్లింగ్ : Napoleon Buonaparte = 51 874575 2675181245 = 82.

మార్చుకున్న పేరు స్పెల్లింగ్ : Napoleon Bonaparte = 76.

మొదటిపేరు సూర్య సంఖ్యలో ఉండి ఆయనకు వరుస యుద్ధ విజయాలను ఇవ్వగా రెండోపేరు రాహు సంఖ్యలో ఆయన్ని సర్వనాశనం చేసింది. కనుక ఈ ఇంగ్లీషు అక్షరాలకున్న వర్డ్ పవర్‌ను తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. ఇది అత్యంత శక్తివంతమైనదని పై ఉదాహరణలు బుజువు చేస్తున్నాయి. నేమ్ కరక్షన్‌కి ఇదే సూత్రం వర్తిస్తుంది. దయచేసి మీకు మీరు ప్రయోగాల్ని చేయకండి. మంచి న్యూమరాలజీ ఎక్స్‌పర్ట్‌ను సంప్రదించండి. ప్రస్తుతం ఇదే 'చల్డియన్ వర్డ్ పవర్' ప్రపంచమంతా అత్యధికంగా వాడుతున్నారు.

ఇంగ్లీషు అక్షరాలకు ప్రామాణిక న్యూమరాలజీ సంఖ్యావిలువలు (చల్డియన్ వర్డ్ పవర్)

ఇంగ్లీషు అక్షరాలు	వాటి సంఖ్యా విలువ
A, I , J, Q, Y	1
B, K, R	2
C, G, L, S	3
D, M, T	4
E, H, N, X	5
U, V, W	6
O, Z	7
F, P	8

పై పట్టికలో '9' సంఖ్యా ప్రస్తావన లేదు. కారణం '9' వ సంఖ్యకు రిపీట్ అయ్యే స్వభావం ఉంది. ఇది ఏ సంఖ్యతో కలిసినా ఆ ముందు సంఖ్యగానే ఉంటుంది. ఉదా 19 = 1+9=10=1; 29=2+9=11=2; 39=3+9=12 + 3.

భూమిపై గ్రహ ప్రభావం

ఎక్కడో ఆకాశంలో ఉన్న నవగ్రహాలకు, భూమ్మీద ఉన్న మనకు సంబంధం ఏమిటని అడిగేవాళ్లున్నారు. సూర్యుడు మనకు సుమారు 15కోట్ల కి.మీ. దూరంలో ఉన్నాడు. అయినా సూర్యకిరణాల వేడి మనల్నెందుకు తాకుతుంది? వేసవికాలంలో వాటి వేడిని తాళలేక గిలగిల లాడిపోతాం.మరి అదెందుకు జరుగుతుంది? సూర్యుడికి మనకు సంబంధం లేకపోతే మనకీ ఉదయపు వెలుతురు ఎక్కడినుండి వస్తుంది? రాత్రి చిమ్మచీకటి అలాగే ఉండిపోతుంది కదా! సముద్రంలో అలల ఆటుపోట్లకు చంద్రుడి అమావాస్య పౌర్ణమిలు ఎందుకు కారణమవుతున్నాయి? ఒక పిచ్చివాడి మనసుపై కూడా వీటి ప్రభావం పడుతుందని వైద్యశాస్త్రం నిరూపించింది కదా ! అంతేకాదు, స్త్రీలు ఋతుచక్రంలో ప్రతినెలా బహిష్టుకావడం, అండం విడుదల కావడం కూడా చంద్రకళల (మూన్‌ఫేజస్) జరుగుతుందని ఈనాటి జీవవైద్య శాస్త్రాల పరిశోనలో తేలింది కదా! రవి కిరణాలు సోకనిదే కమలపుష్పం, చంద్రకిరణాలు తాకనిదే కలువపుష్పం వికసించవు. సూర్యుడు ఎటుతిరిగితే అటు తిరుగుతుంది ప్రొద్దుతిరుగుడుపువ్వు. చంద్రుడిలోని వెన్నెలను పానం చేస్తుంది చక్రవాక పక్షి. సూర్యుడి వేడివల్ల నదీసముద్రాలజలం ఆవిరై మేఘంగా మారి, వర్షం కురిస్తే మనకు పంటలు పండి అన్నం లభిస్తుంది.

అమెరికాకు చెందిన ప్రముఖ డాక్టర్ సర్జన్ ఎడ్సన్ అండ్రూస్ కొన్నివేల ఆపరేషన్లు చేసి పేషంట్ల రక్తస్రావం అధికమై ప్రమాదాలు కల్గించిన ఎన్నో కేసుల్లో అంగారక గ్రహ ప్రభావం ఉందని నిర్ధారించాడు. అందుకే అంగారక గ్రహాన్ని రుధిర గ్రహం అంటారు. రష్యా వైద్యుడు డా. Tehijevski పరిశోధనలుచేసి సూర్యుడిలో కనపబడే మచ్చలకు భూమ్మీద ఆకస్మికంగా వృద్ధి అయ్యే గుండెజబ్బులకు,రక్తప్రసరణ వ్యాధులను సంబంధం ఉందని కనుగొన్నాడు. అలాగే ఈ సన్ స్పాట్స్‌వల్ల వైరల్, ఫ్లూవంటి జ్వరాలు కూడా ఎక్కువవుతున్నట్టు గ్రహించాడు. అలాగే భూమ్మీద జరిగిన ఎన్నో భయంకరమైన యుద్ధాలకు, వాహన ప్రమాదాలకు, సునామీ, తుఫాన్లకు సైతం గ్రహగతులే కారణం.

ప్రతి దినం గ్రహ ప్రభావం

అలాగే ప్రతిరోజూ మనమీద ఒక గ్రహ ప్రభావం పనిచేస్తుంది. ఆ గ్రహ కిరణాలు మనపై ప్రసరించి మంచి, చెడు ఫలితాల్ని కలుగచేస్తాయి. ఆ కారణంవల్లే మన పూర్వీకులు రోజులకు సైతం గ్రహాల పేర్లే పెట్టారు.

రోజు	ప్రభావంచూపే గ్రహం	గ్రహసంఖ్య
ఆదివారం	సూర్య, రాహువులు	1-4
సోమవారం	చంద్ర, కేతువులు	2-7
మంగళవారం	కుజుడు	9
బుధవారం	బుధుడు	5
గురువారం	గురువు	3
శుక్రవారం	శుక్రుడు	6
శనివారం	శని	8

ఆయా రోజుల్లో చేయాల్సిన పనులు

ఆదివారం : సాధారణంగా అందరికీ సెలవుదినం. కాని ఈ రోజు పూర్తి సూర్యప్రభావం కలిగినది. తండ్రిని కల్సుకోడానికి, రాజకీయప్రముఖుల్ని, ప్రభుత్వ, ప్రయివేట్ అధికార్లను కల్సుకోడానికి, నేత్ర చికిత్సకు సినిమా షూటింగ్‌కు ఈ రోజు మంచిది. ఎవరినైనా డబ్బు అప్పు అడగడానికి కూడ ఈ రోజు పనికి వస్తుంది. 1,10,19,28 తేదీల్లో పుట్టినవారికి మరీ అనుకూలమైనరోజు. తలచిన కార్యాలు నెరవేరుతాయి. తైల అభ్యంగన స్నానం మంచిదికాదు.

సోమవారం : దైవ సంబంధ కార్యాలను, శివుడి రుద్రాభిషేకానికి, పాలాభిషేకానికి ఈ రోజుమంచిది. తల్లితో, సోదరిలతో, స్త్రీలతో జరిపే చర్చలు ఫలప్రదమవుతాయి. ఇంట్లో నుయ్యి, బోర్, మున్సిపాల్టి కుళాయి వేయించడానికి అనువైన రోజు. మినరల్ వాటర్, మిల్క్, పెరుగు, కూల్‌డ్రింక్స్, ఐస్‌క్రీం సంబంధ వ్యాపారాలు ప్రారంభించవచ్చు. ఇండియన్ నేవీ, షిప్‌లో ఉద్యోగాలు, చేపల బోట్లు సముద్రంలో వేటకు వెళ్లడానికి ఈ రోజు మంచిది. కళా సంబంధ విషయాలు, కవిత్వం, జర్నలిజం, పుస్తక రచన, సినీనటన, నృత్యం, సంగీతం, పూజాసామాగ్రి, భోజనశాల, ఉప్పు, సముద్ర ఉత్పత్తులు, ముత్యాలు, ఎగుమతి దిగుమతి వ్యాపారాలకు ఈ రోజెంతో ఉపకరిస్తుంది. స్త్రీ రాజకీయ వేత్తలు, రాజకీయ అవకాశాల కోసం ఈ రోజు యత్నించాలి. ప్రేమికులు ప్రియమైన వారికి తమ మనోభావాల్ని తెలియజేయడం ఉత్తమం. విదేశీ ప్రయాణానికి అనువైన రోజు.

మంగళవారం : మెకానికల్ ఇంజనీరింగ్ విద్యలో చేరడానికి, మిషిన్లపై పని చేయడానికి, రియల్‌ఎస్టేట్ క్రీడాభ్యాసం, బాక్సింగ్, కరాటేవంటి ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోడానికి, ఆపరేషన్లు చేసుకోడానికి, మందుగుండు సామాన్ల తయారీకి, ఆర్మీ, పోలీస్ తదితర రక్షణరంగ ఉద్యోగాల్లో చేరడానికి, అన్నదమ్ములను కల్సుకోడానికి, పోలీస్ సంబంధిత వ్యవహారాలకు, వ్యాయామ కళాశాలలో చేరడానికి, వెల్డింగ్, ఫర్నేస్, స్టెయిన్‌లెస్ స్టీల్, స్టీల్‌ప్లాంట్ లాంటి వాటిల్లో ఉద్యోగం చేయడానికి మంగళవారం అనుకూలమైనది.

బుధవారం : అన్ని వాణిజ్య పనులకు భేషైన రోజు. వస్తు కొనుగోలు, అమ్మకం, ట్రాన్స్‌పోర్టేషన్, కమ్యూనికేషన్, మొబైల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఐటమ్స్ ఇంటికి తేవడం, విమాన ప్రయాణం, జ్యోతిషం, గణితం, అన్ని ట్రాక్స్‌ల వ్యవహారాలు ఆడిటింగ్, అకౌంట్స్, వ్యాపార లావాదేవీలు, స్టాక్ ఎక్ఛేంజ్, ఆన్‌లైన్ ట్రేడింగ్, ఇన్సూరెన్స్, వైద్యం, అడ్వర్‌టైజ్‌మెంట్, బేబి క్రచ్, ప్లేస్కూల్, టెక్నోస్కూల్ ఓపెనింగ్, టివి ఛానల్ లాంచ్‌చేయడం, కంప్యూటర్ ఎడ్యుకేషన్, బైక్, కారు కొనడంలాంటి వాటికి బుధవారం మంచిది.

గురువారం : ఆ పేరులోనే ఉంది పవిత్రత. గురువు కృప కలిగిన రోజు. స్కూల్లో, కాలేజీల్లో యూనివర్శిటీల్లో చేరడానికి అనువైనది. ఈ రోజు ఆలయ సందర్శన అత్యంత శుభఫలితాల్ని ఇస్తుంది. భగవంతుడ్ని దర్శించిన తరువాత దైవ సన్నిధిలో కూర్చుని కనీసం 3నిమిషాలు దైవ ధ్యానంచేస్తేనే ఫలితముంటుంది. శ్రీ గురుదత్త, షిర్డిసాయి, రాఘవేంద్ర, దక్షిణామూర్తి, కృష్ణంవందే జగద్గురుం మూర్తుల్లో ఎవర్ని సేవించినా మంచిదే. అన్ని మతదైవసంబంధ కార్యాలు. దేవాదాయ శాఖలో పనులు ఆధ్యాత్మిక గ్రంధపఠనం, దైవ మఠాల్లో ఆధ్యాత్మిక బోధ వినడం, పెట్టుబడులు, బ్యాంక్ వ్యవహారాలు, నామకరణం, అక్షరాభ్యాసం విద్యాలయాల, జ్యోతిష కేంద్రాల ప్రారంభంలాంటి అన్నిటికీ గురువారం మంచిది.

శుక్రవారం : పెళ్లిచూపులు, నూతన వస్త్రాల కొనుగోలు, విందులు, వినోదాలు, డేటింగ్, ఇంటి పెయింటింగ్ స్త్రీలతో సంబంధాలు, ప్రేమ వ్యవహారాలు, సంగీత పరికరాలు, మ్యూజిక్ ఆల్బమ్స్ కొనడం, షాపింగ్, బంగారు ఆభరణాల కొనుగోలు, పూలతోటలు, ఇంటీరియర్ డెకరేషన్, కళాత్మక వస్తువుల కొనుగోలు, కారుప్రయాణం, హోటల్‌మేనేజ్‌మెంట్ కాలేజిస్థాపన, పూల అంగడి, పేషన్ డిజైనింగ్, సినీ చిత్ర ప్రారంభం, స్లిమ్, బ్యూటీ సెంటర్లకు వెళ్లడం, నక్షత్ర హోటళ్లలో కులాసాగా కాలం గడపడం, సినిమా చూడడం, ఇష్టమైన స్త్రీ పొందు, భార్యను ఎంటర్‌టైన్ చేయడం లాంటి వాటికి శుక్రవారం మంచిది.

శనివారం : సిమెంట్, ఇటుకలు, ఇంటి స్లాబ్‌కు ఉపయోగించే ఇనుపచువ్వలు, మార్బుల్ స్టోన్, వంటనూనె, గనుల త్రవ్వకం, క్రిమ సంహారక మందులు, మొజాయిక్ ఫ్లోరింగ్, లోతైన అధ్యయనం, బొగ్గు, ప్రింటింగ్ ప్రెస్, వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం లాంటి వాటికి శనివారం మంచిది.

గ్రహాల మధ్య శత్రు, మిత్రు, సమత్వాలు

మనిషి పుట్టినతేదీలోని గ్రహాల్ని అధ్యయనం చేసినపుడు, వాటిమధ్య ఉండే శత్రు, మిత్ర, సమత్వాల గురించి తెలిసి ఉండడం అవశ్యకం! ఈ విజ్ఞానం తెలిస్తే చిన్న పిల్లలకు అదృష్టపు పేర్లు పెట్టవచ్చు. పెద్దలకు నేమ్ కరక్షన్లు చేయవచ్చు. ఇద్దరు వ్యక్తుల మధ్య, కుటుంబ సభ్యుల మధ్య సంబంధ బాంధవ్యాల గురించి ఒక అవగాహనకు రావొచ్చు. వీటి గురించి తన సంఖ్యాశాస్త్ర పుస్తకాల్లో అస్ట్రో, న్యూమరో,

పామిస్ట్ పండిట్ లక్ష్మీదాస్ ఉదహరించడం ముదావహం! ఆ వివరాలు క్రింది విధంగా ఉంటాయి. వీటిని గ్రహ సంఖ్యల్లోకి మార్చుకోవాలి!

గ్రహం	మిత్రత్వం	శత్రుత్వం	సమత్వం
సూర్యుడు	చంద్రుడు,కుజుడు గురువు	శుక్రుడు శని	బుధుడు
చంద్రుడు	సూర్యుడు,బుధుడు	–	కుజుడు,గురువు శని, శుక్రుడు
గురువు	సూర్యుడు,చంద్రుడు కుజుడు	బుధుడు శుక్రుడు	శని
రాహువు	శుక్రుడు,శని	సూర్య,చంద్ర కుజుడు	బుధుడు
బుధుడు	సూర్యుడు శుక్రుడు	చంద్రుడు	కుజుడు,గురువు శని
శుక్రుడు	బుధుడు,శని	సూర్య,చంద్ర	కుజుడు,గురువు
కేతువు	సూర్యుడు,చంద్రుడు కుజుడు	శుక్రుడు	బుధుడు, గురువు
శని	బుధుడు శుక్రుడు	సూర్యుడు చంద్ర,కుజ	గురువు
కుజుడు	సూర్య,చంద్ర గురువు	బుధుడు	శుక్రుడు శని

1, 10, 19, 28 సూర్య సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

(కారకత్వం : జయం, అభివృద్ధి, అధికారం)

సూర్యప్రార్థన : జపాకుసుమ సంకాశం, కాశ్యపేయం మహద్యుతిం
తమోరిం సర్వపాపఘ్నం, ప్రణతోస్మి దివాకరం ॥(19సార్లు)

ఒకటే విశ్వం. ఒకటే ఆకాశం. ఒక్కటే సూర్యుడు. ఒక్కడే చంద్రుడు. నిత్య సత్య, సనాతనమైన పరబ్రహ్మ ఒక్కటే ఒకే విషయాన్ని అందరూ అంగీకరించడం ఏకీభావం. ఒక్కరోజులో చేసే యజ్ఞం ఏకరాత్రం. ఒంటిపూట భోం చేయడం ఏకమాత్రం ఏకదంతుడు వినాయకుడు. ఏకర్షి అగ్ని. ఏక ఛత్రాధిపత్యం ఒకే వ్యక్తి చేతిలో సర్వాధికారాలు ఉండడం. ఏకపత్నీ వ్రతుడు రాముడు. ఒకటే ఆదిత్యహృదయం. ఏకీస్వరోపాసన దైవం. ఇలా ఒకటో సంఖ్యకు ఎన్నో విశిష్టతలు ఉన్నాయి.

సూర్యుడు నవగ్రహాల్లో ప్రధముడు. గ్రహనాయకుడు. గ్రహరాజు, సమస్త జీవరాశుల ఆత్మస్వరూపుడు. స్వయం ప్రకాశాలు కాని ఇతర గ్రహాలకు, భూమితో సహా వెలుగు ఇస్తున్న కాంతి ప్రదాత. సూర్యుడు లేకపోతే లోకాలు చీకట్లో మగ్గిపోతాయి. ప్రాణాధారమైన వర్షాలు పడవు. సమస్త సృష్టికార్యం స్తంభిస్తుంది. అలాంటి సూర్యుడు సంఖ్యలలో మొదటి సంఖ్యకు చెందినవాడని చెప్పడం ప్రాచీన సంఖ్యాశాస్త్ర మహర్షుల దివ్యదృష్టికి తార్కాణం. అనేక కిరణాలు గల సూర్యభగవానుడు మూడు లోకాలకు దీపమై వెలుగుతున్నాడు. అతడు మనకు చంద్రశేఖరుని (శివుని) ప్రత్యక్షరూపం. మోక్షమార్గద్వారం. అతడే ఆత్మకారకుడు. యజ్ఞం చేయువారికి యజ్ఞఫలం, లోకాలయొక్క ప్రళయ, సృష్టి, స్థితులకు అధి పతి. అనేక విధాలుగా వేదాలలో కీర్తించబడ్డ ఈ మహానుభావుడు మాకు వాక్కును ప్రసాదించుగాక అని స్తుతించాడు వరాహమిహిరుడు తన బృహజ్జాతకం అన్న గ్రంథంలో!

'1' వ సంఖ్య వారి ఆకారం

వీరు మధ్యరకమైన ఎత్తు కలవారిగా ఉంటారు. పొడవైన భుజాలు, ఎత్తైన నొసలు వీరికుంటాయి. వెంట్రుకలు దళసరిగా, ప్రకాశంలో మెరుస్తూ ఉంటాయి. ధనస్సువలె తిరిగిన కనుబొమలు, గట్టిగా ఉన్న దంతాలు వీరికుంటాయి.

గుణ స్వభావాలు

సింహంవంటి పౌరుషం, ధైర్యమూ ఉంటాయి. తమ మనోభావాలు, లక్ష్యాలు వదిలి పెట్టని స్వభావం ఉంటుంది. ఒకరికి లొంగి ఉండే స్వభావం వీరికుండదు. తమకే ఇతరులు లొంగి ఉండాలనే మనస్తత్వం వీరిది. అన్నిటిల్లోనూ తామే ముఖ్య పాత్ర వహించాలనే కోరిక, సమర్థత కలవారు. ఒకరి క్రింద పనిచేయడం కన్నా, స్వతంత్రంగా జీవితం గడపడంలోనే వీరికి ఆనందం ఉంటుంది. చేస్తున్న పనిమీదే వీర సంపూర్ణ దృష్టి ఉంటుంది. కార్యకుశలత, సృజనాత్మకత, అనుకున్నది సాధించే వరకు విశ్రాంతి తీసుకొని అంతరంగాన్ని కలిగి ఉంటారు. ఏ ఆర్ట్‌నైనా విద్యనైనా త్వరలోనే నేర్చుకునే నైపుణ్యం, ఉత్సాహం వీరికుంటుంది. సాధారణంగా అందరి తోనూ కలుపుగోలుతనంగా, స్నేహంగా, హాస్యంగా ఉంటారు. మనసులో రహస్యాన్ని దాచుకోలేక అందరికీ చెప్పేస్తారు. అలాగే చేసిన తప్పుల్నీ, ఒప్పుల్నీ కూడా అందరితో పంచుకుంటారు. తాము నిష్కళంక స్వభావులు కావడంవల్ల అందరూ అలాగే ఉండా లని భావిస్తారు. అబద్ధాలు చెప్పేవార్ని, మోసగాళ్లను దూరంగా ఉంచుతారు. ఎవర్నీ సాయం అడగాలనిపించదు. కాని ఎదుటవారు అది గ్రహించి, సాయం చేయడానికి ముందుకొస్తే మాత్రం కాదనరు.

కాలం వృధా చేయడం ఇష్టముండదు. పనిలో పడితే ప్రపంచానే మర్చిపోయి పని రాక్షసులనిపించుకుంటారు. రాత్రిపూట ఆలస్యంగా నిద్రకెళ్లడం. తెల్లవారు

ఝామునే నిద్రలేచి పనుల్లో చొరబడడం వీరికి అలవాటు. ప్రయాణాలు చేయడం, కొండలు, కోనలు సెలయేళ్లు వంటి ప్రకృతి దృశ్యాల్ని చూడ్డమంటే ఇష్టం. దైవాన్ని విశ్వసిస్తారు. అంతకన్నా పనే దైవంగా భావిస్తారు వీరు ! కొంతమంది అనూహ్యంగా రాజకీయాల్లోకి వచ్చి అధికంగా ప్రకాశించి, గొప్ప అధికారం పదవులు పొందుతారు. తరచి చూస్తే వీరు అన్నిరంగాల్లోనూ తీవ్రంగా అభివృద్ధి పొందడం ఈ గ్రహపవర్‌ను తెలుపకనే తెలుపుతుంది.

నెగిటివ్ గుణాలు

వీరిలో కొంతమందిలో అహంకారం తొంగిచూస్తుంది. దాంతో ఎదుటివార్ని చులకనగా చూస్తారు. తమకే అన్ని తెలుసుననే తలపొగరు తలకెక్కుతుంది. హితోక్తులు, సలహాలు వినరు. సూర్యుడిది అగ్నితత్వం కావడంతో కామవాంఛ ప్రకోపిస్తుంది. కొంతమంది స్త్రీలతో అక్రమ సంబంధాలకు పాల్పడుతారు. ఒకేసారి అది వక్రించి, అభాసుపాలవుతారు. పదవిని కోల్పోతారు. పర్యవసారం పతనం! 19-8-1946లో పుట్టిన అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్ పదవిలో ఉండగా ఇలాంటి సెక్స్ స్కాండల్‌లో చిక్కుకొని, పదవినీ, ఉజ్వల రాజకీయ భవిష్యత్తునూ కోల్పోయారు. అలనాటి ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్ మీనాకుమారి (1-8-1932) ఆ ఆకర్షణలో అప్పటికే వివాహితుడైన సినీ దర్శకుడు కమల్ అమ్రోహితో ప్రేమలోపడి, పెళ్లి చేసుకొని, వ్యధతో త్రాగుడు వ్యసనానికి బానిసై చివరకు మరణించింది.

ఆర్థిక పరిస్థితి

ఎవరో ధనవంతుల ఇండ్లలో పుడితే తప్ప, కంకణం కట్టుకుని వీరిని అభివృద్ధిలోకి తెచ్చే ఫాదర్, గాడ్‌ఫాదర్లు ఉంటే తప్ప 28 ఏళ్లవయసు వరకు వీరికే వృత్తిపరమైన, ఆర్థికపరమైన షైనింగ్ ఉండదు. 37 ఏళ్ల నుండి వీరికి నిజమైన, ఉన్నతమైన ఆర్థికాభివృద్ధి ఏర్పడి అది 46సం॥ వయసుకల్లా తారాపథం అందుకుంటుంది. 55 సం॥ వయస్సు వచ్చేసరికి ఇక దేనికి వెనక్కి తిరిగి చూసుకోలేనంత రేంజ్‌లో సమస్త సౌకర్యాలూ ఉంటాయి. రాజకీయ, సినీ, బిజినెస్ సెలబ్రిటీలుగా ప్రకాశిస్తారు. పదవికి పదవి, డబ్బుకు డబ్బు, ఆస్తిపాస్తులు, సంఘంలో పేరు ప్రఖ్యాతులతో విరాజిల్లుతారు. 10-1-1974లో పుట్టిన క్రిష్-3 హీరో హృతిక్ రోషన్ గాడ్‌ఫాదర్ స్వంత తండ్రి, సినీహీరో, నిర్మాత రాకేష్ రోషన్. 10-6-1960లో పుట్టిన ప్రముఖ హీరో బాలకృష్ణ గాడ్‌ఫాదర్ స్వయంగా తండ్రి నందమూరి తారకరామారావు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ (10-1-1949) కి గాడ్‌ఫాదర్ కన్నతండ్రి అల్లు రామలింగయ్య. భారత ప్రధాని ఇందిరాగాంధి (19-11-1917) గాడ్‌ఫాదర్ కన్న తండ్రి జవహర్‌లాల్‌నెహ్రూ.

అయితే ఎవరి అండదండలూ లేక కష్టాన్నే నమ్ముకొని విపరీతంగా శ్రమించి, అదృష్టాన్ని కైవసం చేసుకున్న మహానుభావులూ ఉన్నారు. వారిలో 28-5-1923లో పుట్టిన ఎన్టీఆర్. 19-3-1952లో పుట్టిన మోహన్‌బాబు. 1-2-1956లో పుట్టిన

బ్రహ్మానందం, 1-11-1886లో పుట్టిన ప్రపంచ విఖ్యాత జ్యోతిష్కుడు కీరో లాంటి వారెందరో! నిన్న మొన్నటి హీరోయిన్లు విద్యాబాలన్ (1-1-1970) ఒక్క చిత్రం 'డర్టీపిక్చర్'తో ఓవర్‌నైట్ సెలబ్రిటీ అయ్యి, ఉత్తమ జాతీయనటి అవార్డు అందు కున్నారు. 28-1-1986లో పుట్టిన శృతిహాసన్‌కు గబ్బర్‌సింగ్ చిత్రం, 28-4-1987లో పుట్టిన సమంతకు 'ఏమాయచేసావె' చిత్రం. 19-6-1985లో పుట్టిన కాజల్‌కు మగధీర చిత్రం ఇచ్చిన బ్రేక్. ఖచ్చితమైన సూర్యసంఖ్యల లక్కీ పవర్! ఒక చిత్రంలోనే వీరు తారాపథం అందుకున్నారు. ఎవరి అండదండలులేని 10-1-1946లో పుట్టిన ప్రముఖ చలనచిత్ర గాయకుడు జేసుదాసు 28-9-1929 లో పుట్టిన భారతదేశ అత్యుత్తమ గాయని లతామంగేష్కర్ స్వయం ప్రకాశంతోనే అభివృద్ధిలోకి వచ్చారు. సినీ సెలబ్రిటీ దర్శకులు పూరీజగన్నాధ్ (28-9-1966) రాజమౌళి (10-10- 1973) ఇలాంటివారే! తన డేటాఫ్ బర్త్, 28-2-1974 అని నాతో స్వయంగా చెప్పాడు 'దూసుకెళ్తా' టివి సెట్‌లో హీరో సునీల్ ఎలాంటి భేషజాలు లేకుండా వినమ్రంగా! ఇది 27 డిసెంబర్ 2013లో అన్నపూర్ణా స్టూడియోలో జరిగిన ముచ్చట. కమెడియన్‌గా ప్రవేశించి, ప్రకాశించి, హీరోకావడం కోసం ఆరు ఫలకల శరీర సౌష్టవం సాధించి, మర్యాదరామన్న చిత్రంతో అదరగొట్టిన ఈ కృషీవలుడు ఎంతో మందికి గొప్ప స్ఫూర్తి.

దాంపత్య జీవితం

వృత్తి, కుటుంబ జీవితంపట్ల సమతుల్యం సాధించినవారికి ఏ దాంపత్య సమస్యలు రావు. కాని చిత్రంగా సూర్య సంఖ్యలవారికి అదే చేతగాని పని. ఒక రేంజ్ వరకు పనిచేయడమే ప్రాణాధారంగా భావిస్తే ఫరవాలేదుగాని ఒక కంఫర్టబుల్ జోన్‌కి వచ్చాక కూడా వారు వృత్తికే అంకితమైపోతే, ఇంట్లో ఉన్న జీవిత భాగస్వామికి ఉస్సూరమనిపించి, దాంపత్య జీవితంలో అసంతృప్తి సెగలు, పగలు, తగవులు, వస్తాయి. పిల్లలకు న్యాయం చేయనివారవుతారు. ఆ ధోరణి ఏ మాత్రం మంచిది కాదు. తమ బిజీ షెడ్యూల్‌లోనే ఇతరులతో 'కామ'అవసరాలు తీర్చుకునేవారు మరి కొందరు. ఇలాంటి వారు భార్యగురించి ఏం ఆలోచిస్తారు? తమ పనిలోనే వెసులు బాటు చేసుకొని భార్య బిడ్డలకు కొంత సమయం కేటాయించిన వాడు తెలివైన వాడు. అలాచేస్తే వీరి దాంపత్య జీవితం కూడా సక్సస్ అవుతుంది. ఇంట్లో సమస్యలు రావు. అపుడు ఇంట కూడా గెలిచిన వారవుతారు.

వృత్తి, ఉద్యోగ వ్యాపారాలు

1,10,19,28 సంఖ్యల్లో పుట్టినవారిలో చాలామందికి సివిల్ సర్వీసుల్లో అత్యున్నత అత్యుత్తమ ఉద్యోగాలొస్తాయి. కష్టించి కృషిచెయ్యడమే వీరి వంతు. నాకు తెలిసి IAS, IPS, IRS, IFS, IDAS, లాంటి టాప్ పొజిషన్స్‌లో వీరు అధిక శాతం ఉన్నారు. వీటి క్రిందిస్థాయి ఉద్యోగాలు గ్రూప్-1, గ్రూప్-2 కూడా ప్రభుత్వ అధికారులే కనుక వీరు ఇలాంటి ఉద్యోగాలకోసం సిన్సియర్‌గా ప్రయత్నించి విజ

యులు కావాలి! విజయులు అవుతారు కూడా. రాజకీయాలు వీరికి విపరీతంగా కలిసొచ్చే మరోరంగం ! స్వదేశీయుల్ని చూసినా విదేశీయుల్ని చూసినా ఈ సంగతి అర్థమవుతుంది. 1జూలై పుట్టిన గ్రీకు చక్రవర్తి అలగ్జాండర్ విశ్వవిజేత. స్త్రీలైనా ప్రధానమంత్రి ఇందిరాగాంధి (19-11-1917) రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ (19-12-1934) ప్రకాశించారుకదా! సినీలిజెండ్ ఎన్టీఆర్ (28-5-1923), ఒక సామాన్య సిపాయి సద్దాం హుస్సేన్ (28-4-1937), ఒక సామాన్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పి.వి.నరసింహారావు (28-6-1921), ఏకంగా ముఖ్యమంత్రి, దేశాధ్యక్షుడు, దేశప్రధాని అయ్యారు కదా! 19-6-1970లో పుట్టిన రాహుల్‌గాంధి, నేషనల్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రసిడెంట్ అయ్యారు. 1 జూలైలో పుట్టిన '39'ఏళ్ళ పిన్న వయస్కుడు అఖిలేష్ సింగ్ యాదవ్ భారతదేశంలోనై అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యాడు కదా!

ఇక సినీరంగం గురించి చెప్పనక్కరలేదు. హీరో అజిత్ (1-5-1971) తాప్సి (1-8-1976) రణబీర్ కపూర్ (28-9-1982) ఐశ్వర్యరాయి (1-11-1973) ఇలియానా (1-11-1987) దర్శకుడు క్రిష్ (10 నవంబర్) తమిళ హాస్యనటుడు వడివేలు (10-10-1960) ఆలీ (10-10-1969) అత్త పాత్రల ట్రేడ్‌మార్క్ సూర్యకాంతం (28-10-1924) సినీగీత రచయిత చంద్రబోస్, ప్రముఖ గాయని సునీత ఇద్దరు (10మే) ఇలా ఎంతోమంది, వీరంతా సినీరంగ విజయులే.

అదనంగా వీరు మంచి కార్డియాజిస్ట్‌లు కావొచ్చు. గుండెజబ్బు నివారణకు స్టెంట్లు, ఫేస్‌మేకర్ లాంటి వైద్య ఉపకరణాలు తయారు చెయ్యొచ్చు. మంచి అప్తా మాలజిస్ట్‌లై నేత్రవైద్యులు కొవొచ్చు. కళ్లజోళ్లు, కళ్ల లెన్స్ షాపులు నిర్వహించవచ్చు. గోల్డ్ షాపులు పెట్టవచ్చు. ఇంకా మనీ లెండింగ్ (వడ్డీవ్యాపారం) చెయ్యవచ్చు. మణ్ణపురం, ముత్తుట్ ఫైనాన్స్ లాంటి బంగారం తాకట్టు వ్యాపారం నిర్వహించ వచ్చు. బ్యాంకులు పెట్టవచ్చు. బ్యాంకు ఉద్యోగాల్లో చేరవచ్చు. సూర్యకిరణాలు తాకని చోటు లేనట్టే. ఏ రంగంలో ప్రవేశించినా వీరు అభివృద్ధిలోకి వచ్చి సక్సస్ సాధించడం తధ్యం!

ఆరోగ్యం

ఈవిషయంలో వీరికి అస్సలు అశ్రద్ధ పనికిరాదు. విపరీతమైన తలనొప్పికి గురౌతారు. శరీరంలో ఉష్ణం ఎక్కువై వాత,పిత్త,శ్లేష్మ వ్యాధులు, శరీరంపై కురుపులు, రొమ్ము నొప్పులు వస్తాయి. సరైన ఆహారనియమాలు పాటించకపోతే ఉదరరోగాలు కడుపునొప్పి వస్తాయి. వీరికి రాను రాను కళ్లు డెలికేట్ అవుతాయి. నేత్ర సంబంధ వ్యాధులొస్తాయి. చాలామంది కళ్లజోడు ధరించాల్సి ఉంటుంది. మధ్యవయసునుండి గుండె ప్రమాద వ్యాధి వచ్చే అవకాశం ఉంది. జీవనశైలి, అకాల భోజనం, తినే పదార్థాల మీద నియంత్రణ లేకపోవడం, ముఖ్యంగా మాంసాహారం, లివర్ లాంటివి ఎక్కువగా తీసుకోడం, హృద్రోగాన్ని కొనితెస్తాయి. హృద్రోగం బారినపడతారు.

శరీరంలో రక్తప్రసరణ సరిగ్గా ఉండదు. చాలామందికి బైపాస్ సర్జరీ, స్టెంట్స్‌వేయడం అవసరమవుతాయి.

ఆహారం

ఏదైనా వీరు మితంగానే భుజించాలి. రోజులో పలుమార్లు కాఫీ, టీలు త్రాగడం తగ్గించాలి. దాన్నికేవలం ఉదయం సాయంకాలాలకు పరిమితం చేయాలి. ముందుగా నీటిలోగాని, పాలలోగాని తేనె కలపి త్రాగడం అలవాటుచేసుకొని, భోజనంలో గోధుమ చపాతీలు, అన్నం సమానంగా తక్కువగా తీసుకోవాలి. ముఖ్యంగా మాంసాహారం, లివర్, చేపలు వారానికి రెండుసార్లు మాత్రమే స్వల్పంగా భుజిస్తూ, ఆకు కూరలకు, కాయగూరలకు అధికంగా తీసుకోవాలి. ఎక్కువగా నీరు త్రాగడం అభిలషణీయం. పసుపు, ఎరుపు రంగుగల కేరట్, బొప్పాయిపండు, నారింజ నిమ్మపండు రసం, దానిమ్మ, సీజన్లో లిమిట్‌గా మామిడిపండు తీసుకోవాలి. వేసవిలో మాత్రం అధిక నీరున్న దోస, కర్బూజా పళ్ళవైపు మొగ్గు చూపాలి.

సూర్యుడి దేశం

సూర్యుడు తూర్పు దిక్కున ఉదయిస్తాడు. తూర్పు, ఈశాన్య పార్ధనా స్థలాలు, భోజనశాలలువంటి ప్రదేశాలు సూర్యుడికి చెందుతాయి. ఏ పని ప్రారంభించినా, ప్రయాణం మొదలుపెట్టినా తూర్పు ముఖంగా మొదలు పెట్టడం మంచిది. కార్యాలయాల్లో తూర్పు ముఖంగా చూస్తుకూర్చుంటే అధికారవృద్ధిని, ఉన్నత గౌరవ మర్యాదల్ని ఇస్తుంది.

సూర్యుడి రత్నం

శాస్త్రాలలో రవికి చెప్పబడ్డ రత్నం కెంపు. దీన్నే మాణిక్యం అని కూడా అంటారు. ఈ రత్నాన్ని ధరించడం సూర్యకిరణాల్ని శరీరంమీదకు ఆకర్షించి, విజయాన్ని, కార్యసాధనని కలిగిస్తుంది. పసుపు వజ్రం కూడా మంచిదే. వీటిలో ఒకదాన్ని ఉంగరంలో గాని, లేదా మెడలో గొలుసులో గాని ధరించాలి. స్వర్ణం సూర్యుడికి చెందిన లోహం. ద్వాపరయుగంలో సత్రాజిత్తు అనే రాజునకు సూర్యుడు ప్రసాదించిన మణిహారం కొన్ని బారువుల స్వర్ణాన్ని కురిపించేది, అన్న విషయం స్ఫురణకు తెచ్చుకొని, ఈ రత్నాల్ని బంగారంలో ధరిస్తే మరింత అదృష్టఫలితాలు వస్తాయి.

సూర్యుడి వర్ణం

పసుపు, బంగారం, నారింజ, మెరిసే గోధుమ వర్ణాలు సూర్యుడికి చెందినవి. ఇది తెలుసుకొని సూర్యసంఖ్యల వారు ఈ రంగు దుస్తులను అవశ్యం ధరించాలి. పరీక్షలు వ్రాసేటప్పుడు, ఉద్యోగ ఇంటర్వ్యూలకు వెళ్లేటప్పుడు, ముఖ్యమైన సందర్భాలలోనూ, దుస్తుల్లో ఈ వర్ణధారణ మంచికార్యసానుకూలతను విజయాన్ని ఇస్తుంది. చేతిలో నిరంతరం ఎల్లో ఖర్చీఫ్ వాడాలి. '28' అనే సూర్యం సంఖ్యలో పుట్టిన ఎన్టీఆర్ పసుపురంగునే పార్టీ జెండాలో, యూనిఫాంలో వాడి అప్పట్లో విజయం సాధించాడు. దానిని చంద్రబాబునాయుడు కంటిన్యూ చేస్తున్నారు.

అనుకూల తేదీలు

ఒకటో సంఖ్యవారికి ప్రతినెలా 1,10,19,28,3,12,21,30,5,14,23,9, 18,27 తేదీలు బాగుంటాయి. ఈ తేదీల్లో వీరు తలపెట్టే పనుల్లో విజయం, అధిక ధనాదాయం, గొప్పవారితో సంప్రదింపులు, అధికారులు అండలాంటి మంచి ఫలితాలు ఏర్పడతాయి.

ప్రతికూల తేదీలు

ప్రతినెలా 4,13,22,31,6,15,24,8,17,26 తేదీలు వీరికి ప్రతికూలంగా ఉంటాయి. ఆ తేదీల్లో వీరు కొత్త ప్రయత్నాలేవీ చేయకపోవడం మంచిది. ఏం చేసినా అది వీరికి వ్యతిరేకంగానే ఉంటుంది.

అదృష్ట ఆధారసంఖ్యలు, అదృష్ట పేరుసంఖ్యలు

పుట్టిన సంఖ్య 1,10,19,28గా ఉన్నవారికి ఆధారసంఖ్యగా స్వంత సంఖ్య ఇంకా 1,2,3,5,6,9, సంఖ్యలు వస్తే అదృష్టంగా ఉంటుందని, స్వయంగా పరిశోధించి మరీ నేను తెల్సుకోడం జరిగింది. బాగుంటుంది అని అనుకోడం ధియరీ. నిజంగా బాగుందో లేదో పరిశోధించి తెల్సుకోడం ప్రాక్టికల్.నేను ఆ రెండో పద్ధతిని అనుసరించాను. వాటిని ఉదాహరణలతో సహ మీ ముందుంచుతున్నాను.

జన్మసంఖ్య - 1, ఆధార సంఖ్య 1

(ఎ) భారతదేశం అతిపెద్ద రాష్ట్రం ఉత్తర్‌ప్రదేశ్ ఆ రాష్ట్రానికి పిన్నవయస్కుడైన ప్రస్తుతం 41 ఏళ్లవయసు అఖిలేష్ సింగ్ యాదవ్ ముఖ్యమంత్రి. ఇతడు తండ్రి సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి ములాయంసింగ్ యాదవ్ తనయుడు.

అతడి పుట్టినతేది 1-7-1973. దీన్ని కూడితే 1+7+1+9+7+3=28 2+8=10=1+0=1 ఆధారసంఖ్య. అంటే 1 జన్మ సంఖ్య తిరిగి 1. ఆధారసంఖ్య కాంబినేషన్. ముఖ్యమంత్రి అంటే రాష్ట్రంలోనే అత్యున్నత పదవి. '1' అనేది సూర్య సంఖ్య. ఇక్కడ మరో సూర్య సంఖ్య ఆధారసంఖ్యగా ఉంది! అంటే డబల్ సన్. సూర్యగ్రహనికున్న తిరుగులేని రాజ్యాధికారశక్తికి ఇది నిదర్శనం. ఇదీ ఈ వ్యక్తి ఉన్నతాదృష్టం! అతడి పేరు సంఖ్య Akilesh Singh Yadav 121353531535 11416=50; 5+0=5 ఇతడి పేరు సంఖ్యలో కూడా అదృష్టం ఉంది.

(బి) రిలయన్స్ వ్యాపార సామ్రాజ్యానికి మూలపురుషుడు ధీరుభాయి అంబానీ. ఈ రోజు ఎన్నో రంగాలకు విస్తరించింది ఈ సంస్థ. పెట్రోలియం, గేస్, రిఫైనరీ, టెలికాం, ఫైనాన్స్, ఫర్నిచర్, గోల్డ్, ఇన్సూరెన్స్, రిటైల్ లాంటి పలురంగాల్లో లాభాల బాటలో ఉంది.

అతడి పుట్టినతేది 28-12-1932 దీన్ని కూడితే వచ్చే ఆధారసంఖ్య 28 అంటే '1' ! అంటే 1 ప్రాణసంఖ్య తిరిగి 1 ఆధారసంఖ్య కాంబినేషన్!

ధీరుబాయి అంబానీ రిలయన్స్, వ్యాపార సామ్రాజ్యం నిర్మాణానికి బలమైన పునాదులు వేస్తే దాన్ని ఆయన ఇద్దరు తనయులు మరింత విస్తరించి, కుబేరుల జాబితాలో చేరారు. అయితే ధీరుబాయి ఈ స్థితికి రావడానికి మాత్రం చాలా కష్టపడి ఎన్నో త్యాగాలు చేసాడు. అందుకు కారణం ఆయన పుట్టిన '28' డిసెంబర్ కాలం శనికి చెందిన మకరరాశి కావడం! తనరాశిలో శని కష్టాలు పెట్టి మరీ ఫలితాలు ఇస్తాడు. అతడి అదృష్ట పేరు సంఖ్య,

Dhirubai Ambani 45126211 142151 = 36; 3+6=9

జన్మసంఖ్య - 1, ఆధారసంఖ్య -2

(ఎ) '1' అనే సూర్య జన్మసంఖ్యకు 2 అనే చంద్ర ఆధారసంఖ్య ఇది ! ఇది కొంతమందికే అదృష్టాన్ని ఇస్తుంది. కారణం చంద్రుడి నుండే వృద్ధిక్షీణాల గుణం, స్వభావం. ఒక తెలుగుతేజం దేశప్రధానికావడం తెలుగు ప్రజలకు గర్వకారణం. ఆ మహానుభావుడు పి.వి.నరసింహారావు. ఆయన పుట్టిన తేది 28-6-1921. దీన్ని కూడితే 2+8+6+1+9+2+1=29=11; 1+1=2 ఆధారసంఖ్య. అంటే 1 జన్మ సంఖ్య - 2 ఆధారసంఖ్య!

'1' అనే ప్రాణసంఖ్య ఆయనకు తిరుగులేని రాజ్యాధికారం అత్యున్నత 'ప్రధాని' యోగాన్నిస్తే, స్వయంగా ఆయన పండితుడు కావడానికి, ఎన్నో భాషలమీద పట్టు సాధించడానికి '2' అనే చంద్ర కళాసంఖ్య కారణమైంది. అయితే నిర్ణయాలు వేగంగా తీసుకోలేరని, జాప్యం చేస్తారని ఆయన గురించి ఒక ప్రముఖ టాక్! ఇది చంద్ర సంఖ్య నెగిటివ్ పాయింట్. ఆయన అదృష్ట పేరు సంఖ్య.

P V Narasimha Rao 8 6 512131451 217 = 47 అంటే 2 !

(బి) తెలుగు చలనచిత్ర పరిశ్రమలో విశిష్ట నటుడు కోటా శ్రీనివాసరావు.

సుప్రసిద్ధ విలన్, కేరెక్టర్ ఆర్టిస్ట్. అతడి పుట్టినతేది. 10-7-1947=29 ఆధారసంఖ్య అంటే 1 జన్మ సంఖ్య - 2 ఆధారసంఖ్య. సినీరంగంలో తన పాత్రల పరిధిలో ఆయనది ఒకటోస్థానమే. కాని ఆయన అంత టాప్ ఆర్టిస్ట్ కావడానికి కళాగ్రహమైన చంద్రుడు కారణం. మరోవిధంగా చెప్పాలంటే ఆయన బర్త్ పీరియడ్ 10 జూలై, కర్కాటకరాశి చంద్ర పాజిటివ్ రాశి! ఈ కారణాలవల్ల ఆయనను సినీ ఫీల్డ్‌లో మంచి ఎలివేషన్ వచ్చింది. ఆయన అదృష్ట పేరు సంఖ్య.

Kota Srinivasa Rao 2741 321516121 217 = 47

జన్మసంఖ్య - 1 ఆధారసంఖ్య - 3

భారతదేశపు అత్యున్నత రాజకీయపదవి ప్రధానమంత్రి. ఒక మహిళా ఆ పదవి అధిరోహిస్తుందని, చక్కని పరిపాలనా సామర్థ్యంతో దేశాన్ని ముందుకు నడిపిస్తుందని ఎవ్వరూ ఊహించలేదు! కాని అదినిజమైంది! రాజభరణాలరద్దు,బాంకుల్ని జాతీయం చేసి ఆర్థికంగా ప్రజల్ని ఆదుకోడం లాంటి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు

తీసుకున్నారు. దేశంలో పంజాబ్ ఉగ్రవాదం పురి విప్పినప్పుడు సాహసంతో సైనిక చర్యకు ఆదేశం ఇచ్చిన ధీరవనిత. 1971 ఇండో పాకిస్తాన్ యుద్ధంలో ఆమెవిజేత. ఆమె పుట్టినతేది 19-11-1917 కూడితే వచ్చే ఆధారసంఖ్య 30.

అంటే 1 జన్మ సంఖ్య - 3 ఆధారసంఖ్య !

ఖచ్చితంగా ఇదో క్రేజీ లక్కీ కాంబినేషన్ ! '19' సూర్యుడికి, గురుగ్రహం '30' చక్కని మిత్రగ్రహం! ఇది రాజకీయ మంత్రాగాన్ని సమర్థవంతంగా నిర్వహించే శక్తినిస్తుంది. తమను 'డామినేట్' చేసేవారిని ఉపేక్షించదు. అయితే విషాదమల్లా ఈ మహానాయకురాలి పేరు సంఖ్య !

Indira Gandhi 154121 315451 33 అంటే 6 !

'19' అనే ఆమె పుట్టిన జన్మ సంఖ్యకు ఈ '6' అనే శుక్రసంఖ్య ప్రబల శత్రువు! ఆమె పుట్టిన 19 నవంబర్ వృశ్చికరాశి కిల్లర్ రాశి ! ఆ కారణంగా స్వంత అంగరక్షకుల చేతిలో ఆమె అనూహ్యంగా కాల్చి చంపబడ్డారు.

ఆంధ్రుల అభిమాన నటుడు, తెలుగువారికి గర్వకారణం ఎన్టీరామారావు. ఏ పాత్రలోనైన పరకాయ ప్రవేశంచేసి ఒప్పించగల గొప్ప టాలెంట్ వారిది. అందుకే మన పొరుగింటి వ్యక్తిగా, ఒక వేలుపుగా ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఒకరచయిత, నిర్మాత, దర్శకుడు, నటుడులాంటి మల్టీ టాలెంటెడ్ పర్సనాల్టీ, రాజకీయ రంగంలోకి ఒక ప్రభంజనంలా దూసుకొచ్చి సంచలనం సృష్టించి ముఖ్యమంత్రి అయ్యారు. ఒక దశలో ప్రధానమంత్రి కూడా కావాల్సినవారు. ఆయన పుట్టినతేది 28-5-1923 కూడితే వచ్చే ఆధారసంఖ్య 30.

అంటే 1 జన్మ సంఖ్య - 3 ఆధార సంఖ్య !

చలన చిత్ర రంగానికే ఆయనో గురువు ! కృష్ణంవందే జగద్గురుం అన్నట్టు కృష్ణుడి పాత్రకు వెండితెరమీద ప్రాణప్రతిష్ట చేసారు. గురు, పాత్రలెన్నో తెరమీద చేసి ఒప్పించారు. చట్టవిరుద్ధంగా ఆయన ప్రభుత్వాన్ని గవర్నర్ రామ్‌లాల్ బర్త్‌రఫ్ చేసినపుడు తిరుగులేని మంత్రాంగంతో ప్రభుత్వాన్ని రద్దుచేసి, ఎన్నికల్లో పాల్గొని తిరిగి విజేతగా గెలిచిన ధీశాలి, ప్రజాబంధు! ఈ మహనుభావుడి పేరు సంఖ్య.

N T Rama Rao; 54 2141 217 = 27 2+7=9.

'28'అనే సూర్యసంఖ్యకు నామ సంఖ్యలో ఉన్న '9' కుజుడు మంచి మిత్రుడు. ఆ కారణంగా వారి జీవితం మహోజ్వలంగా వెలిగింది. అయితే ఆయన జీవితం చివర్లో విషాదం కావడానికి ఈ '28' సంఖ్యే కారణమైంది. '2' చంద్ర '8' అని కాంబినేషన్‌లో '2' కళాభివృద్ధిని ఇచ్చినా ఆయుష్షుకారకుడైన శని కర్మఫలాన్ని స్ట్రిక్ట్‌గా ఇస్తాడు కనుక ఈ దురదృష్టం చివర్లో చోటు చేసుకుంది.

జన్మసంఖ్య - 1; ఆధారసంఖ్య - 4

ఇదికూడా విజయాన్నిచ్చే జన్మ ఆధారసంఖ్య కాంబినేషన్ అని ఎన్నో ఉదాహరణలు తెలియచేస్తున్నాయి. కాని వివాదాలకు ఆస్కారం ఉంటుంది. గమ్య

మీపుట్టినతేదీ అద్భుత రహస్యాలు — — —

(బి) ప్రముఖ జ్యోతిషవేత్త, కీరో – 1-11-1866=2+4=6. ఇద్దరు తమ తమ కళా రంగాల్లో అత్యుత్తమ విజయాలు సాధించిన వారే. కీరో పూర్వనామధేయం Count Louis Hamon; 3765437613 51475 = 67 ను వదలి chiero 351527=23 లోకి వచ్చారు. అయినా చివరిరోజుల్లో పేదరికం అనుభవించాడని తెలుస్తోంది.

28-12-1937లో పుట్టిన రతన్‌టాటా, 19-6-1970లో పుట్టిన రాహుల్ గాంధి ఈ 1-6 కాంబినేషన్లో ఉన్నారు. Rathan Tata; 214515 4141 '28'వ సంఖ్య ఉంది. Rahul Gandhi - 21563 315451= లో'36'వ సంఖ్య ఉంది. ఈ రెండు పేరు సంఖ్యలు అదృష్టవంతమైనవి.

జన్మసంఖ్య - 1, ఆధారసంఖ్య - 7

సూర్య కేతు కలయికలో అదృష్టం కన్నా దురదృష్టమే ఎక్కువ. కొంతమంది సినీరంగానికి చెందినవారికే ఇది ఫేవర్ చేస్తుంది. మిగిలినవారికి మరణ భయాన్ని సూచిస్తుంది. ఈ కాంబినేషన్లో ఉన్న చాలామంది అకస్మాత్తుగా మరణించడాన్ని గమనించాలి. వీళ్లలో చాలామందికి కామవాంఛలు సైతం అధికం. స్త్రీలోలతకు గురవుతారు.

(ఎ) నాసా వ్యోమాగమి కల్పనాచావ్లా 1-7-1961=25 2+5=7 ఆధారసంఖ్య Kalpana Chawla - 2138151 351631= 39 పేరు సంఖ్య ! గురుసంఖ్య !

ఆమె చదివిన చదువుకు, అమెరికా ప్రతిష్టాత్మక అంతరిక్ష పరిశోధనా సంస్థలో వ్యోమగామిగా ఎంపిక కావడానికి ఆమెపేరు సంఖ్య దోహదపడింది.కానీ ఆధార సంఖ్య 'కేతుసంఖ్య' ఆమె అంతరిక్షనౌకలో భూమ్మీదకు తిరిగివస్తూ, మంటల్లో చిక్కుకొని మరణించడాన్ని సూచించింది.

(బి) బ్రిటిష్ యువరాజు ఛార్లెస్ మాజీ భార్య లేడీ డయనా ! 1-7-1961=25 2+5=7, ఆధారసంఖ్య. Diana - 41151 = '12' పేరుసంఖ్య, గురుసంఖ్య !

ఒకసామాన్య స్త్రీ అసమాన సౌందర్యం బ్రిటిష్ యువరాజు ఛార్లెస్‌ను విపరీతంగా ఆకర్షించి ఆమెను పెళ్లాడేటట్టు చేసింది. అలా ఆమె ఖరీదైన రాచరిక జీవితంలోకి ప్రవేశించింది. ఆ రాచరిక వ్యవస్థలో కట్టుబాట్లు, భర్తను మరోస్త్రీ కెమిల్లాతో సాహిత్యం ఆమె భరించలేక, భర్తకు విడాకులిచ్చి బయటకు వచ్చేసింది. లండన్ ధనిక యువకుడు దోడీతో ఆమె పరిచయం, ప్రేమ అతడితో పారిస్‌లో కారులో వెళుతున్నప్పుడు, పత్రికలవారు కార్లతో వెంటాడడం, ఏమైతేనేం ఫలితం ఆమె దుర్మరణం!

(సి) ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ 28-4-1937 =34 అంటే 3+4=7

Saddam Hussain - 314414 5633115; 41=4+1=5 పేరుసంఖ్య.

పేరు సంఖ్య మంచిది కనుక సామాన్య సిపాయి స్థాయినుండి 'బాత్' రాజకీయ పార్టీ పెట్టి, ఎన్నికల్లో గెలిచి ఏకంగా ఇరాక్ అధ్యక్షుడయ్యాడు. కువైట్ ఆక్రమణ,

మీపుట్టినతేదీ అద్భుత రహస్యాలు — — —

(బి) గురు సంఖ్యల్లో పేరు పెట్టుకోవచ్చు. ఉపాధ్యాయ వృత్తిలో, దేవదాయ శాఖల్లో, రక్షణశాఖల్లో, బాంకింగ్ రంగాల్లో ఉన్నవారికి అదనపు ప్రయోజనం ఉంటుంది. వీరికి ముఖ్యంగా 21,39, 57, 75, 93 సంఖ్యలో వీరి పేరు మంచి ఫలితాన్ని ఇస్తుంది.

(సి) బుధసంఖ్యల్లో పేరు పెట్టుకోవచ్చు. సకల వాణిజ్యాలూ, టెక్నికల్, కంప్యూటర్, అకౌంట్, ఆడిట్, సినీ, విమాన, వాహన రంగాలలోని వారికి ఇంకా మేలు చేస్తుంది. వీరికి ముఖ్యంగా 23, 32, 41, 50, 68 సంఖ్యల్లో పేరుంటే మరింత మంచి ప్రయోజనం ఉంటుంది.

(డి) కుజ సంఖ్యల్లో పేరుపెట్టుకోవచ్చు. పోలీస్, మిలట్రీ, సకల క్రీడలు, మెకానికల్ ఇంజనీరింగ్, ఆయుధరంగం, స్టంట్ మాష్టర్లు, ఈ రంగాలవారికిమరింత బలాన్ని ఉన్నతావకాశాల్ని ఇస్తుంది. వీరికి ముఖ్యంగా 9,27,36,45,54,72,90 సంఖ్యల్లో పేరు చక్కని రిజల్ట్ ఇస్తుంది.

(ఇ) శుక్ర సంఖ్యల్లో, శని సంఖ్యల్లో వీరి పేరుండడం ఎన్నో అనర్థాలకు, అపార్థాలకు దురదృష్టాలకు దారి తీస్తుంది. పైన పేర్కొన అన్ని అదృష్ట సంఖ్యల ఫలితాల్ని ప్రత్యేకంగా ఈ పుస్తకంలోనే మరోచోట వ్రాస్తున్నాను. పాఠకులు ఈ విషయం గమనించాలి.

అదృష్టకాలం

వీరికి సూర్యగ్రహం అత్యంత అనుకూలంగా ఉండే , 21 మార్చి–20 ఏప్రిల్ మేషరాశికాలం, 23జూలై–23 ఆగస్టు సింహరాశి కాలం ఫలవంతంగా ఉండి, ఈ రాశుల్లో చేసే పనులు అధిక కార్య సఫలతను ఇస్తాయి. 24 డిసెంబర్–జనవరి మకరరాశి, 21 జనవరి 19 ఫిబ్రవరి కుంభరాశి, 24 సెప్టెంబర్–23 అక్టోబర్ తులారాశి కాలాలు నెగిటివ్ ఫలితాలిస్తాయి.

అదృష్ట దినాలు

వీరు, ఆది, సోమ, మంగళ, బుధ, గురువారాల్లో చేసే పనులు పాజిటివ్ ఫలితాల్ని, శుక్ర, శనివారాల్లో చేసే పనులు నెగిటివ్ ఫలితాల్ని ఇస్తాయి.

మేరేజ్ పొంతనలు

2,11,20,29, 3,12,21,30, 4,13,22,31 5,14,23, 9,18,27 సంఖ్యల్లో పుట్టిన వారిని పెళ్లి చేసుకుంటే దాంపత్య జీవితం బాగుంటుంది. 6,15,24,8,17,26 సంఖ్యల వారిని చేసుకుంటే దురదృష్టంగా ఉంటుంది.

ముఖ్య సంభవాలు జరిగే వయస్సు

వీరికి వయస్సు సంఖ్య 19,28,37,46,55,64,73 వచ్చినపుడు అదృష్టమైన, అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి. రాహుసంఖ్యలైన 22,31,40,49,58, 67వయసులో అనూహ్య సంఘటనలు జరుగుతాయి. దురదృష్టం, ధనం నష్టపోడం,

ఆత్మీయుల మరణం, చెడువార్తలు వింటారు. శుక్ర సంఖ్యలైన 24,33,42,51,60, 78 ఏళ్లు వయసులో నెగిటివ్ ఫలితాల్ని ఇస్తాయి.

గ్రహప్రీతి

కళ్లముందు ప్రతిదినం కనిపించే యదార్ధదైవం సూర్యభగవానుడ్ని మనం గుర్తించం. అతడు మన కళ్లకు కనపడుతున్న ఏ పూటైన కనీసం నమస్కరించం. కాని ఆయన ఇచ్చే శుభఫలితాలు మాత్రం కావాలి. ఇదేం ధర్మం? ఆ ప్రత్యక్షదైవన్ని చూస్తేచాలు శరీరం పులకరించాలి. హృదయం భక్తి భావంతో నిండిపోవాలి. ఆయనే సాక్షాత్తు శ్రీమన్నారాయణుడని స్ఫురించాలి. భగవద్గీత, మహాభారతం కన్నాముందు సూర్యుడికి బోధించబడింది. త్రేతాయుగంలో రాముడంతటివాడు ఆదిత్య హృదయం స్తోత్ర పఠనంచేసి సూర్యదేవుడ్ని ప్రసన్నుడిని చేసుకొని మరీ రావణుడ్ని వధించాడు. ప్రతీదినం సూర్యష్టకం, ఆదిత్యహృదయపఠనం, గాయత్రి మంత్రం సకల ఇష్టకామ్యార్థ సిద్ధిని కలిగిస్తుంది. శత్రువులపై విజయం సాధిస్తారు.

సూర్య సంఖ్యల్లో పుట్టిన తేది విడి ఫలితాలు

జన్మసంఖ్య - 1

ఈ ప్రపంచంలోసర్వప్రాణికోటి మనుగడకు సూర్యుడే ఆధారం. ఈ సంఖ్యలో పుట్టినవారు సమాజంలో ప్రముఖులుగా ఉంటారు.చిన్న వయసునుండే నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకుంటారు.మనసులో భావాల్ని స్వేచ్ఛగా పైకి వ్యక్తీకరించే వారుగా ఉంటారు. వీరి స్వరంలో అధికార ధోరణి ఉంటుంది. ఇతరుల్ని అనుసరించ డం, అనుకరించడం వీరికి తెలియని పని. అందరూ తాము చెప్పినది వినాలనుకుం టారు. జీవితంలో అభివృద్ధిలోకి రావాలనే కాంక్ష, పట్టుదల అధికం. తను జన్మసంఖ్య లాగే జీవితంలో నెం1గా ఉండాలని తపిస్తారు. మంచి సృజనాత్మకత వీరి ప్లస్ పాయింట్. కష్టించి పనిచేయడం, టార్గెట్ రీచింగ్ వీరి జీవితాశయం. రిలాక్సింగ్ అంటే వీరికి తెలీదు. ప్రతిరోజూ కొత్త అవకాశాల కోసం ఎదురుచూస్తుంటారు. కాలేజీలో విద్యార్ధి నాయకులుగా, రాజకీయాల్లో పార్టీ నాయకులుగా, ఉంటారు. ఒకవేళ ఉద్యోగస్థులైతే ట్రేడ్ యూనియన్ నాయకులవుతారు. వీరికి సంఘంలో మంచి ఫాలోయింగ్ ఉంటుంది. సిరిసంపదలు పేరు ప్రఖ్యాతులు సంపాదించు కుంటారు. ఏ రంగమన్నా వీరికి ఒకటిగానే ఉంటుంది. ఎందుకంటే ఏ రంగంలోనైన వీరు విజయం సాధిస్తారు కనుక ! ఎన్ని కష్టాలెదురైనా ముందుకు సాగడమే వీరి అదృష్టరహస్యం. వెనుతిరిగితే మాత్రం వీరెంతో నష్టపోవాల్సి వస్తుంది. అప్పటిదాకా కష్టపడి సాధించింది కోల్పోతారు.

01 జూలైలో పుట్టిన గ్రీకు చక్రవర్తి అలగ్జాండర్ గొప్ప యుద్ధవీరుడు. ప్రపంచ దేశాలన్నింటినీ జయించి విశ్వవిజేత కావాలనేది అతడి గొప్ప ఆశయం. భారతదేశంలో ప్రవేశించి సాహసోపేతమైన యుద్ధాలుచేసి, ఎన్నో దేశాల్ని జయించి ముందడుగు వేస్తున్న సమయంలో ఇంటికి తిరిగి వెళ్లాలన్న సైన్యం కోరికను మన్నించి

వెనుదిరిగాడు. మార్గమధ్యంలో అనారోగ్యంతో మరణించాడు. ఆయనపై విష &రపయోగం జరిగిందని ఇటీవలి పుస్తకాల్లో వచ్చింది.

1-1-1970 లో పుట్టిన బాలీవుడ్ హీరోయిన్ విద్యాబాలన్ అలనాటి అందాల నటి కాంచనను పోలి ఉంటుంది. నటి సిల్క్‌స్మిత జీవిత కథ ఆధారంగా తీసిన 'డర్టీ పిక్చర్' చిత్రంలో సినీతారగా ఆమె జీవించింది. తన హావభావాలతో, నృత్యాలతో, శృంగార భంగిమలతో జనాన్ని కట్టిపడేసి శభాష్ అనిపించుకుంది. చిత్రం ముగింపు ముందు చేసే సీన్లు అద్భుతంగా జాలిగొలిపేలా చేయడంలో కూడా సఫలీకృతురాలయింది. ఈ హార్డ్‌వర్క్ ఆమెకు సినిమాల వెల్లువను, పేరు ప్రఖ్యాతుల్ని ఆ ఒక్కచిత్రంలో ఆమె నటనకు జాతీయ ఉత్తమనటి అవార్డ్‌ను దక్కేలా చేసింది.

1-5-1919 లో పుట్టిన ప్రముఖ బాలీవుడ్ సినీ గాయకుడు 'మన్నాడే' కున్న విశిష్ట అభిమాని ఎవరో తెలుసా ? సాక్షాత్తు మహమ్మద్ రఫీ ! మీరు నా పాటలు వినండి నేను మన్నాడే పాటలు వింటాను అని రఫీతో అనిపించుకున్న కృషీవలుడు. రాజకపూర్‌కు ఆయన పాడిన ఎన్నో సూపర్‌హిట్ పాటల్లో గుర్తిండిపోయేది ప్యార్ హువా, ఇకరార్ హువా, ఫిర్ ప్యార్‌సె క్యూడర్‌తాహై దిల్ డ్యూయెట్! జంజీర్ చిత్రంలో ప్రాణ్‌కు పాడిన 'యారీహై మెహమాన్‌మెరా' పాటను తెలుగులో బాలు స్నేహమేనా జీవితం. స్నేహమేరా శాశ్వితం అని పాడారు.

1-10-1906 లో పుట్టిన ప్రముఖ హిందీ సంగీత దర్శకుడు ఎస్.డి. బర్మన్ అలనాటి మధుర సినీగీతాలు ట్రెండ్‌సెట్టర్. గాయకుడు కిషోర్ కుమార్‌కు సెకెండ్ ఇన్నింగ్స్ ఇచ్చి అతడ్ని హిట్ సింగర్ని చేసాడు. తనయుడు ఆర్.డి.బర్మన్ చేసిన మధురాతి మధురమైన పాటలకు ఇతడు స్ఫూర్తి. ఆర్.డి.బర్మన్, కిషోర్‌కుమార్ పాటలు హిందీ సినీజగత్తును ఆనందపారవశ్యంలో ముంచెత్తాయి.

జన్మసంఖ్య - 10

ఒకటో సంఖ్య ప్రక్క ఈ సున్నా ఉండడం వేదాంతాన్ని స్ఫురింపజేస్తుంది. మనిషి ఎంత ఎదిగినా, ఎంత ధనం, సంపద, పలుకుబడి సంపాదించుకున్నా చివరకు మిగిలేది శూన్యం అనే సందేశాన్ని ఇస్తుంది. తొలినాళ్లలో వీరుసైతం '1' వ సంఖ్యలోపుట్టిన వారిలాగే జీవితంలో నిలబడ్డం కోసం, స్థిరపడ్డం కోసం నానా కష్టాలుపడి, ఒక శుభసమయం నుండి చక్కని ఫలాల్ని ఫలితాల్ని అందుకుంటారు. ప్రసిద్ధులు అవుతారు. తమ జీవితంలో స్నేహానికి, ప్రేమాభిమానాలకు ఎంతో విలువ ఇస్తారు. ఎట్టి పరిస్థితులలోనూ జీవితాశయం వదలరు. జాగ్రత్తగా గమనిస్తే వీరిని అభివృద్ధిలోకి తెచ్చే గాడ్‌ఫాదర్లు ఉంటారు. ఎంతోమంది ఇలా పైకి వచ్చినవారై ఉంటారు. సవ్యమైన రీతిలో జీవనయానం చేస్తున్న వారు హఠాత్తుగా ప్రమాదంలో పడతారు. అనూహ్యంగా ఈలోకాన్ని విడిచిపెడ్తారు. హింసామార్గం ఎంచుకున్న వారిది మరింత ప్రమాదమైన మార్గంగా ఉంటుంది. వీరికి మరీ ప్రమాదం అధికం. విధికాటుకుబలై వీరు ఈలోకంలో మిగలరు. అల్ప ఆయుష్కులనిపిస్తారు. అందుకే

ఈ సంఖ్యవారు ఏపనిచేస్తున్నా ఆరోగ్యం మీద ఒక కన్నేసి ఉంచాలి. పని ఒత్తిడికి లొంగి తగిన శ్రద్ధ తీసుకోలేకపోతే తమ వినాశనాన్ని తామే కొనితెచ్చుకుంటున్నట్టు గమనించాలి.

కొన్ని ఉదాహరణలు :

10-6-1958లో పుట్టిన తెలుగు సినీదర్శకులు ఇవివి సత్యన్నారాయణ ఎంతగా శ్రమించి సినీఫీల్డ్‌లో అగ్రస్థానం సాధించారో అందరికీ తెలుసు. కామెడీకి ఆయన పెద్దపీట వేసారు. హలోబ్రదర్, ఎవడిగోల వాడిది, ఆ ఒక్కటీ అడక్కు, కితకితలులాంటి సినిమాలు వారి గురించి పెద్దగా మాట్లాడతాయి. అంతటి గొప్ప జనరంజక డైరెక్టర్ తన '53'వ ఏట అనారోగ్యంతో మరణించడం చిత్రపరిశ్రమకు, అభిమానులకు గొప్పలోటు.

10-3-1957లో పుట్టిన ఆల్‌ఖైదా ఛీప్ ఒసమా బిన్‌లాడెన్ అత్యంత ధనికుడు. అమెరికా ట్విన్ టవర్స్‌మీద విమానదాడికి ఆయన సూత్రధారి అంటారు. 2-5-2011 నాడు పాకిస్తాన్ పట్టణ ప్రాంతంలో తలదాల్చుకున్న ఆయనపై జరిగిన అమెరికా కమాండోల దాడిలో ఆయన 54ఏళ్ల వయసులో మరణించారు.

10-10-1983లో పుట్టిన సినీ ఇంద్రజాలికుడు రాజమౌళి తన దర్శకత్వంలో అనితర సాధ్యమైన సినిమాలు తీస్తున్నాడు. యమదొంగ, మగధీర, మర్యాదరామన్న, ఈగ లాంటి చిత్రాలు ఆయన స్టామినా గురించి చెప్తాయి. 'బాహుబలి'తో మరో మేజిక్ చేయబోతున్నాడు. ఈ క్రియేటివ్ పవర్ '10' అనే సూర్యసంఖ్య నుండి సంక్రమించింది.

10-1-1949లో పుట్టిన ప్రముఖ చిత్రనిర్మాత అల్లు అరవింద్‌కు కన్నతండ్రి అల్లురామలింగయ్య, ఫాదర్, గాడ్‌ఫాదర్ 10-1-1974లో పుట్టిన క్రిష్-3 హీరో హృతిక్‌రోషన్‌కు కన్నతండ్రి రాకేష్ రోషన్ ఫాదర్, గాడ్‌ఫాదర్ ! 10-6-1960లో పుట్టిన హీరో బాలకృష్ణకు కన్నతండ్రి ఎన్టీఆర్ పాదర్, గాడ్‌ఫాదర్. '10'సంఖ్యలో పుట్టిన చాలామందికి ఇదో అదృష్టం.

జన్మసంఖ్య - 19

'1' అనే సూర్యసంఖ్య ప్రక్క '9' అనే కుజసంఖ్య రాజు, సైన్యాధిపతి సంబంధం గలది. వీరి ఐక్యతతో టార్గెట్ రీచింగ్ ఈజీగా ఉంటుంది. ప్రారంభంలో కొంత కష్ట పడినా ఇది ఖచ్చితంగా విజయాలనిచ్చే సంఖ్య ! జీవితక్రమంలో ఒక సువర్ణావకాశం వీరికోసం కాచిపెట్టుకొని ఉంటుంది. అది రాగానే వీరు ఊహించని ఎలివేషన్ వస్తుంది. అగ్రపధానికి దూసుకెళ్తారు. కొంతమందికి కళారంగంలో, మరి కొందరికి రాజకీయరంగంలో ఊహించని అవకాశాలొస్తాయి. పర్యవసానం కీర్తి, హోదా, డబ్బు, ఆస్తిపాస్తులు. ఇలా ఎదిగే క్రమంతో వీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఆచి తూచి అడుగులు వేయాలి. ఎగదోసే నిచ్చెనలేకాదు.పడదోసే పాములు కూడా

ఉంటాయి. ఎవర్నీ గుడ్డిగా నమ్మకూడదు. అదృష్టం అదేపనిగా కొనసాగడానికి వీరి పేరును అదృష్ట వైబ్రేషన్‌లో ఉంచుకోవాలి. అప్పుడే వీరు దీర్ఘకాలం సక్సస్‌గా ఉండగలరు. తమ జన్మసంఖ్యలోని లాభాల్ని పూర్తిగా పొందగలరు.

19-11-1911 లో పుట్టిన భారత ప్రధాని ఇందిరాగాంధికి ఆ అవకాశం తండ్రి మరణం తర్వాత వచ్చింది. వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని ఆమె విప్లవాత్మక చర్యలను చేపట్టింది. చాలాకాలంగా చెల్లిస్తూన్న కోట్లాది రూపాయల రాజభరణాల్ని రద్దు చేసింది. బ్యాంకింగ్‌లలో డబ్బును సామాన్యుడు కూడా ఋణం పొందేలా బ్యాంకుల్ని జాతీయం చేసింది. కాని తన పేరులో ఉన్న లోపాన్ని గమనించ లేదు. ఇందిరాగాంధి అన్నపేరు ఆమెకు నెగిటివ్ వైబ్రేషన్‌లో ఉంది. ఫలితం ఎమర్జన్సీ విధింపు, తన సొంత అంగరక్షకుల చేతిలో దుర్మరణం లాంటి నెగిటివ్ ఫలితాలు ఏర్పడ్డాయి.

19-6-1985లో పుట్టిన ప్రముఖ సినీహీరోయిన్ కాజల్ అగర్వాల్‌కి పెద్ద టర్నింగ్ పాయింట్ 'మగధీర' చిత్రం. ఈ అవకాశం ఆమెకు రావడానికి కారణం నాగబాబు అంటారు. కృష్ణవంశీ తీసిన 'చందమామ' చిత్రంలో నాగబాబు, కాజల్ తండ్రీ కూతుళ్లుగా చాలా నేచురల్‌గా నటించారు. మగధీర చిత్రం ఆమెను అగ్రశ్రేణి నటిని చేసింది. ఆమె పుట్టిన తేదిలోని '19'పవర్ అలాంటిది.

19-7-3228లో ద్వాపరయుగంలో శ్రీకృష్ణ జననం జరిగింది. గుజరాత్ ద్వారకలో ఆయన ఒక మహాసామ్రాజ్యాన్ని నిర్మించారు. మహాభారతం యుద్ధం కురుక్షేత్రంలో జరిగాక, ఆయన అవతార సమాప్తికి సమయం ఆసన్నమైంది. సోమనాధ ఆలయానికి సమీపాన ఒక విలుకాడి బాణం పాదాలకు గుచ్చుకోగా ఆయన మహనిర్యాణం చెందారు. ఆయన ఆదేశానుసారం అర్జునుడొచ్చి ద్వారకలో మిగిలిన స్త్రీలను, సంపద లను హస్తినాపురికి తరలించి పోతున్నప్పుడు సముద్రం పొంగి ద్వారకను పూర్తిగా ముంచేసింది. రామేశ్వరం ధనుష్కోటి నుండి శ్రీలంకకు, సముద్రంలో మునిగి రామసేతు అవశేషాలున్నట్లే, ఇప్పటికీ ద్వారక పట్టణ అవశేషాలు సముద్రంలో ఉన్నాయి. **కృష్ణుడు ద్వారక ఏలింది నిజమే** అని సాక్షాత్తు అమెరికా అంతరిక్ష కేంద్రం నాసా పరిశోధించి తెలిపింది. ఆ మేరకు ప్రముఖ పత్రికల్లో వార్తలొచ్చాయి. '19' తేది సాక్షాత్తు సాక్షాత్తు కృష్ణభగవానుడి జన్మసంఖ్య. ఈ సంఖ్య మహత్తును తానే స్వయంగా జన్మించి కృష్ణభగవానుడు తెలియజేసాడనాలి . అందుకే సాక్షాత్తు ఆదిశంకరాచార్యులు ద్వారకలో శంకరమఠం ఏర్పాటుచేసి ఆ దేవదేవుడి మీద ఎన్నో భక్తి స్తోత్రాలు వ్రాసారు. అక్కడి ద్వారాకాధీశుని ఆలయంలోనే భక్త మీరాబాయి ఆత్మ ఐక్యమైంది.

జన్మసంఖ్య - 28

చంద్ర, శనిసంఖ్యల్లో ఉన్న సూర్య సంఖ్య ఇది ! ఈ సంఖ్యలో పుట్టినవారి జీవితాలు బిగినింగ్‌లో కష్టంగానూ, చాలా శ్రమపడేదిగాను, మిడిల్ వీరు ఊహించని

అభివృద్ధి, సిరిసంపదలు ఇచ్చేదిగాను, ఎండింగ్ మాత్రం కడు విషాదంగానూ, సర్వం కోల్పోయే విధంగానూ ఉండడం ఆశ్చర్యాన్ని ఇచ్చేదే ! ఎవర్నైతే నమ్మకూడదో వార్ని నమ్మిచేరదీయడం వీరి పతనానికి కారణంలా అన్పిస్తుంది. చంద్రుడు అత్యుత్తమ కళాయోగాల్ని, సూర్యుడు వీరిని ఎలివేట్ చేసే పేరు ప్రఖ్యాతుల్ని, రాజకీయయోగాన్ని ఇచ్చినా, కర్మఫలాది కారి శని చివర్లో వాటిని పడగొట్టడానికి సిద్ధంగా ఉంటాడు. వీరి అత్యుత్తమ యోగాలు, చివర్లో వీరి పతనం, మిగిలిన '28'తేదిలో పుట్టిన వారికి ఒక కనివిప్పు. గుణపాఠం కావాలి. వారు చేసిన పొరపాట్ల నుండి వీరుగుణ పాఠం నేర్వాలి.

28-5-1923 లోపుట్టిన సినీలిజెండ్ ఎన్టీఆర్ సినీ అవకాశాల కోసం కొత్తలో పడని పాట్లు లేవు. ఆయన అదృష్టం 'పాతాళభైరవి' చిత్రంలో తోటరాముడి హీరో పాత్ర ద్వారా వచ్చింది. ఆ తరువాత ఆయన వెనక్కి తిరిగి చూడలేదు. ఆయనే స్వయంగా నిర్మాత, దర్శకుడు, స్టూడియో ఓనర్ అయ్యారు. 200 చిత్రాల్లో నటిం చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన చివరి దినాలు ఎలా విషాదభరితం అయ్యాయో అందరికీ తెలుసు.

28-4-1937లో పుట్టిన ఇరాక్ ప్రసిడెంట్ సద్దాం హుస్సేన్ వృత్తాంతం కూడా ఇంచుమించు ఇలాంటిదే. సామాన్య సిపాయిగా చాలాకష్టాలుపడి, 'బాత్' పార్టీ పెట్టి అదృష్ట పాటవంతో ఏకంగా ఆదేశాధ్యక్షుడయ్యాడు.కువైట్ ఆక్రమణ, ఇరాన్‌తో దీర్ఘకాల యుద్ధం, ఆ దేశంలోని అపూర్వ చమురు నిల్వలు అమెరికాతో యుద్ధం తెచ్చిపెట్టి, పరాజితుడై వారితో అనామకుడిగా ఉరితీయబడ్డాడు.

28-6-1921లో పుట్టిన పి.వి.నరసింహారావు, సామాన్య కార్యకర్త స్థాయి నుండి రాష్ట్రమంత్రి, దేశప్రధాని అయ్యారు. చనిపోయాక శవానికి సరిగ్గా అంత్యక్రియలు కూడా జరగని దుస్థితి ఎదుర్కొన్నారు.

సూర్యగ్రహానికి చెందిన సంఖ్యాక్షరాలు

ఇంగ్లీషు అక్షరాలైన A,I,J,Q,Y సూర్యగ్రహానికి చెందినవిగా ఛాల్డియన్ వర్డ్ పవర్‌లో చెప్పబడ్డాయి. ఆ అక్షర ఫలితాలు క్రింది విధంగా ఉంటాయి.

A

ఇంగ్లీషు అక్షరాల్లో ఇది మొదటిది. అలాగే అదృష్టాన్ని ఇవ్వడంలో కూడా ఇది ముందుంటుంది. జీవశక్తి, దైవశక్తి ఈ అక్షరంలో ఉన్నాయి. ఈ అక్షరంలో పేరు ప్రారంభమైన వ్యక్తులకు అభిమానం అధికంగా ఉంటుంది. ధారాళమైన స్వేచ్ఛా స్వభావం, కొత్త ఆలోచనలు కలుగుతాయి. వీరి కార్యనిర్వాహక శక్తి అమోఘంగా ఉంటుంది. వీరు మంచి మేధాశక్తి గలవారిగా కూడా ఉంటారు. తమ వార్ని ప్రభావి తం చేస్తారు. మంచికోసం మార్పును ఆహ్వానిస్తారు.

అంబేద్కర్, అబ్రహం లింకన్, అశోక్‌సామ్రాట్, అమర్త్యసేన్, అఖిలేష్ సింగ్ యాదవ్, అహ్మద్‌పటేల్, అంబానీ, అంటోనీ ఎకె. ఆజారుద్దీన్, అజయ్ జడేజా, అంగసాన్ సూకీ, అక్కినేని నాగేశ్వరరావు, అమితాబ్‌బచ్చన్, అంజలీదేవి, అజయ్ దేవగన్, ఆలీ, అమల, అల్లు అరవింద్‌లాంటి ఎంతోమంది విజయులపేర్లు ఈ అక్షరంతో ప్రారంభమాయ్యాయి.

I

ఈ అక్షరం అధికంగా నేను, నాది అనే స్వభావాన్ని సూచిస్తుంది. అవిరళకృషి, ఏకాగ్రత, నిర్మాణశక్తి, జనాకర్షణ శక్తి కలది. ఆలోచించకుండా అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోగలగిన వారుగా ఉంటారు. సమస్యల్ని పరిష్కరించే సమర్థత కలిగి ఉంటారు. తమ స్వార్థం కోసం ఏమైనా చేస్తారు. తాము చేసే పనుల్ని సమర్థించు కుంటారు. ఈ అక్షరం అదృష్టానికి మారుపేరుగా ఉందని ఈ క్రింది వారిని చూస్తే అర్థం అవుతుంది. ఇందిరాగాంధి, ఇలియానా, ఇమ్రాన్ ఖాన్, సెలబ్రిటీలు, ఐశ్వర్యారాయ్, ఇషాడియోల్, ఇషాచావ్లా, ఇళయరాజా, ఐజాక్ న్యూటన్ ఇక్బాల్ లాంటిపేర్లు ఈ అక్షరంతో ప్రారంభమయ్యాయి.

J

ఆత్మస్థైర్యానికి సాహసానికి తమమీద నమ్మకం కలిగి వుండడానికి ఈ అక్షరం ప్రతీకగా ఉంది. వీరిలో ప్రతిభ అపారం. ఇతరుల సలహాల్ని ఇష్టపడరు. తమకు తోచిందిచేస్తారు. ఇతరులు తమని అనుసరించాలని ఆశిస్తారు. వీరి ఆధిపత్యానికి ఇతరులు లోనవుతారు. ఊహించని ఉన్నతస్థానం, జీవిత భాగస్వామి పూర్తి సహకారం పొందుతారు. వీరి కీర్తి స్థిరంగా ఉంటుంది. జీవితంలో ఆటుపోట్లును ఎంతో సమర్థంగా ఎదుర్కొని విజయులవడం గమనించవచ్చు.

జవహర్‌లాల్‌నెహ్రూ, జమునాలాల్ బజాజ్, జెనీలియా, జమున, జెన్నిఫర్ లోపెజ్, ఝాన్సీ, జ్యోతిక, జయసుధ,జయప్రద, జితేంద్ర, జెమినీ గణేశన్, జైపాల్ రెడ్డి, జయంతి నటరాజన్, జగన్, జావెద్ అక్తర్, జ్యోతిబసు, జాన్ అబ్రహం, జగదీష్‌షెట్టర్, లాంటి పేరెన్నిక గన్నవారి పేర్లు **J** అక్షరంతో ప్రారంభమయ్యాయి.

Q

ఇంగ్లీషులో క్వాలిటీ, క్వీన్ అనే పదాలు ఈ అక్షరంతో మొదలవుతాయి. ఒకటి ఒకవస్తువు, వ్యక్తి గుణానికి సంబంధించింది. దేనికైనా క్వాన్టిటీ కాదు క్వాలిటీ ముఖ్యం అంటారు. క్వీన్‌అనే పదం రాణిఅనే అత్యున్నతపదవికి సంకేతం. ప్రపంచంలో ఎందరో రాణులున్నా, ఇప్పటికీ పవర్‌పుల్‌గా కొనసాగుతున్నది బ్రిటిష్ రాణి, రాచరిక వ్యవస్థే, ఒకప్పుడు ప్రపంచాన్నే జయించి తమ గుప్పెట్లో పెట్టుకున్న బ్రిటిష్ 'క్వీన్' పేరు మీదే తమ అధికారాన్ని కొనసాగించారు. క్వీన్ విక్టోరియా క్వీన్ ఎలిజిబెత్ ఇలా పేర్లు మారాయి కానీ, 'క్వీన్'అనే గౌరవ వాచకం మారలేదు. మనదేశంలో ఈ అక్షరానికి తగిన పేర్లులేవు. రాజసం, రాచరికం ఉట్టిపడే అక్షరం.

Y

ఇది ప్రశ్నించే తత్వం గలది. ఈ అక్షరంతో ప్రారంభమయ్యే పేరుగల వాళ్లు తమ ప్రవర్తన చర్యల్లో ఉచితానుచితాల్ని గురించి తమలో తామే తర్కించుకుంటారు. మృదు మధురమైన స్వభావం. మనసులో కాఠిన్యం లేకపోవడం, జెంటిల్ వ్యక్తులుగా పేరు తెచ్చుకోడం లాంటివి ఉంటాయి. తనమీద తల్లికి గల అవాజ్యమైన ప్రేమను మురిసిపోయి కృష్ణుడు తన నోటిలోసృష్టి, చతుర్‌భువనాల్ని తన తల్లి యశోదకు చూపించడం పరమాద్భుతం. ఈ అక్షరం తల్లిప్రేమతో నిండినది. నిదానమైన విజయాల్ని ఇస్తుంది. దీనికి భిన్నంగా కొంతమందిలో రాజ్యకాంక్ష, కాఠిన్యం, ఉంటాయి. యశోద, యుధిష్ఠరుడు, యశోకృష్ణ, యామిని కృష్ణమూర్తి యామీ గౌతమ్, యువ రాజ్ లాంటి పేర్లు, వ్యక్తులు తక్కువగా కన్పిస్తారు.

ఈ తేదీల్లో పుట్టిన ఇతర ప్రముఖులు

స్వామి నిత్యానంద 1-1-1978; క్రికెటర్ వివిఎస్ లక్ష్మణ్; 1-9-1974; అజయ్‌జడేజా 1-2-1971, దినేష్ కార్తీక్-1-6-1985; నటుడు జాకీషరీఫ్ 1-2-1957; మధురై మహారాణి మంగమ్మాళ్ (హత్యచేయబడింది) 1-2-1649; పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ బట్టాచార్య 1-3-1944; ప్రపంచ ప్రఖ్యాతి జ్యోతిష్కుడు కీరో - 1-11-1866; రాజకీయవేత్త రాష్ట్రమాజీమంత్రి వై.ఎస్. వివేకానందరెడ్డి 1-4-1950; తెలుగుదేశం మాజీ హోంమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి (హత్యచేయబడ్డాడు) 1-5-1950; గత కర్ణాటక ముఖ్యమంత్రి కేంద్రమంత్రి ఎస్.యం. కృష్ణ 1-5-1932; మధురగాయకుడు ఎ.ఎం.రాజా 1-7-1929, బిజెపి వెంకయ్యనాయుడు 1-7-1949; హెలీవెయిట్ ఛాంపియన్ కరణం మల్లీశ్వరి 1-6-1975; సినీహీరోయిన్ తాప్సి 1-8-1987; సినీహీరోయిన్ ఇలియానా 1-11-1987; ప్రముఖగాయకుడు కె.జె.జేసుదాసు 10-1-1940; హోమియె మెడిసిన్ సృష్టికర్త హనిమన్ 10-4-1755; ప్రముఖ సినీగీతరచయిత చంద్రబోస్ 10మే; ప్రముఖ సినీగాయని సునీత 10-5-1978; ప్రముఖహీరో బాలకృష్ణ 10-6-1960; క్రికటర్ సునీల్‌గవాస్కర్ 10-7-1949; దొంగలరాణి, సమాజ్‌వాది పార్టీ యం.పి. పూలన్‌దేవి(హత్య) 10-8-1963; వడ్డాది పాపయ్య 10-9-1921; మహాకవి విశ్వనాధసత్యనారాయణ 10-9-1885; తమిళ హాస్య నటహీరో వడివేలు 10-10-1960; తెలుగు హాస్యనటహీరో ఆలీ 10-10-1969; సినీదర్శకుడు క్రిష్ 10నవంబర్; హిందీ హీరోయిన్ భానురేఖ 10-10-1954; సినీ లిజెండ్, విద్యావేత్త, మంచు మోహన్‌బాబు 19-3-1952; కాంగ్రెస్‌పార్టీ ఉప అధ్యక్షుడు రాహుల్‌గాంధి 19-6-1970; ఛత్రపతి శివాజీ 19-2-1630; రాష్ట్రపతి శంకర్‌దయాళ్‌శర్మ 19-8-1918, ఇందిరాగాంధి 19-11-1917; భారత మహిళా రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ 19-12-1934; స్త్రీవాద రచయితచలం 19-5-1894; వైయస్‌ఆర్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు వైయస్.విజయమ్మ 19-4-1956; క్రీడాకారిణి

అంజుబేబి జార్జ్ 19-4-1977; సినీగాయని పి.లీల 19-5-1934; మయన్మార్ ప్రజాస్వామ్య పోరాట యోధురాలు 19-6-1945; అంగ్‌సాన్ సూకీ సినీహీరోయిన్ కాజల్ 19-6-1985; సాక్షాత్తు విష్ణుఅవతారం భగవద్గీత కర్త కృష్ణభగవానుడు 19-7-3228. సినీలిజెండ్ ఎన్టీరామారావు 28-5-1923;సినీహీరోయిన్ శృతిహాసన్ 28-1-1986; సమంత 28-4-1987; ఫ్రాన్స్‌దేశ అధ్యక్షుడు స్వాతంత్రయోధుడు లాలాలజపతిరాయ్ 28-1-1885; కామెడి హీరో సునీల్ 28-2-1974; చిత్తూరు వి. నాగయ్య 28-3-1904; తెలుగుప్రధాని పి.వి.నర సింహారావు 28-6-1921;ఇరాక్ దేశపు మాజీ అధ్యక్షుడు 28-4-1937; ముళ్లపడి వెంకటరమణ 28-6-1957; సినీదర్శకుడు కృష్ణవంశీ 28-7-1962; బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్ 28-9-1982; పూరిజగన్నాధ్ 28-9-1966; గొప్ప కృష్ణభక్తురాలు మీరాబాయి 28-10-1498; ప్రపంచధనవంతుడు మైక్రోసాఫ్ట్ సంస్థఅధినేత బిల్‌గేట్స్ 28-10-1955; సినీనటి సూర్యకాంతం 28-10-1924; మిమిక్రీ సామ్రాట్ నేరెళ్ల వేణుమాధవ్ 28-12-1932.

2,11,20,29, చంద్ర సంఖ్యల్లో పుట్టిన తేది ఫలితాలు

(కారకత్వం : ప్రేమించడం, ప్రయాణం, కళారంగ విజయం, అసంతృప్తి, ద్వితీయ వివాహం)

చంద్ర ప్రార్ధన: దధి శంఖ తుషారాభం క్షీరోదార్ణవ సంభవమ్ ।

నమామి శశినం సోమం శంభోర్మకుట భూషణం ॥(20సార్లు)

దినంలో రెండుభాగాలు పగలు,రాత్రి. ద్వివిధ గగనేరేఖలు మకర, కర్కాటక రేఖలు. ద్వివిధ ఆయనాలు ఉత్తర దక్షిణయనాలు. ద్వివిధ కాంతి స్వరూపాలు సూర్యచంద్రుళ్లు, ద్వివిధ జన్మదాతలు తల్లితండ్రులు. ద్వివిధ సహజజన్ములు సోదరీ, సోదరులు. ద్వివిధ మానవ జాతులు స్త్రీ పురుషులు. ద్వివిధ యోగాలు కర్మ, జ్ఞాన యోగాలు, ద్వివిధ ఆత్మలు జీవాత్మ పరమాత్మలు. సుఖం, దుఃఖం, రెండు మానసిక స్థితులు ఇలా రెండో సంఖ్య ప్రాముఖ్యత గురించి ఎన్నైనా చెప్పవచ్చు. సూర్య సంఖ్యల తర్వాత అంతటి ప్రాధానమైనవి చంద్ర సంఖ్యలు. **నక్షత్రాల్లో తాను చంద్రుడినని సాక్షాత్తూ శ్రీ కృష్ణభగవానుడు భగవద్గీతలో అర్జునుడికి చెప్పి ఉన్నాడు.**

నవగ్రహాల్లో చంద్రుడు ద్వితీయుడు.స్త్రీ గ్రహం. మనఃకారకుడు. సమస్త జలాధిపతి. సప్త సముద్రాల ఆటుపోట్లకు కారకుడు. మాతృకారకుడు. లోకానికి వెన్నెల ప్రదాత. నీరులేకపోతే ప్రాణి మనుగడ దుర్లభం. వ్యాధుల్ని నయంచేసే ఔషధ కారకుడు. అలాంటి చంద్రుడు సంఖ్యలలో రెండో సంఖ్యకి చెందినవాడని చెప్పడంలో ప్రాచీన సంఖ్యా మహర్షుల విజ్ఞత తెలుస్తోంది.

'2'వ సంఖ్య వారి ఆకారం

వీరిలో ఎక్కువమంది స్త్రీ పురుషులు మంచి ఆకార పుష్టితో, ఆకర్షణీయమైన రూపంతో ఉంటారు. పుష్టికి తగిన ఎత్తు కూడా ఉంటారు. చిన్న చెవులు. గుండ్రని అందమైన కళ్లు, దళసరైన పెదువులు, మెత్తని వెండ్రుకలు, ముందుకు వచ్చిన బొజ్జ, ఇవన్నీ '2' సంఖ్య వారిని మనకు తెలియజేసే చిహ్నాలు. అందమైన వదనాలతో అలరారుతుంటారు.

గుణ స్వభావాలు

స్వభావంలో చంచలమైనమనసుగలవారు. పైగా సందేహమనస్కులు. అనుమానించే గుణం అధికం. ఈ కారణంవల్ల ఏ పనిచేసినా ముందుగా ఆలోచించి నిదానంగా విజయవంతంగా కొనసాగించే పద్ధతి వీరి కుండదు. ప్రతి విషయంలో తొందరపడి పూనుకోడం, మళ్లీదాన్ని మధ్యలో విరమించుకోడం ఉంటుంది. స్వయంగా డెసిషన్ తీసుకొని చేసే నిదాన బుద్ధి లేకపోయినా, ఇతరుల మాటవిని వారు చెప్పే పద్ధతుల్లోనైనా వీరు తమపని సాధించుకోవచ్చు. అయితే పరాయి వారిని వీరు నమ్మరు.

తమ వ్యవహారాల్ని అటుంచి, ఇతరులకు తాము ఏదైనా సాయంగా చేయగలమా అన్న కోణంలోంచి ఆలోచిస్తారు. ఆ ప్రయత్నంలో ఉంటారు. ఆ హెల్పింగ్ నేచర్ వీరికుంటుంది. ఆధ్యాత్మిక చింతన ఎక్కువ. సాధారణంగా పిరికివారు కావడంతో పాజిటివ్ ఆలోచనలు కన్నా నెగిటివ్ ఆలోచనలే ఎక్కువ వస్తాయి. భగవంతుడే తమకు సాయం చేస్తాడనుకుంటారు. భగవంతుడి ప్రార్థనల్లో మమేకమవుతారు. తీర్థయాత్రలు అధికంగా చేస్తారు. తమ సమస్యల్ని పదిమందిలో డిస్కస్‌చేయకుండా, ఒంటరిగా సమస్యాపరిష్కారం గురించి అదేపనిగా ఆలోచిస్తారు.

వీరి హృదయం కళాత్మకంగా ఉంటుంది. చక్కని ప్రకృతిదేశాలు, నీటి ప్రదేశాలు, నదులు, సముద్రతీరాల్ని చూసి పరవశిస్తారు. ఏదో ఒక ఆర్ట్‌లో ప్రవేశం ఉంటుంది. మంచి పాటలు పాడేవారు, డ్యాన్స్‌చేసేవారు కొందరు. ముఖ్యంగా పగటికలలు కనడం వీరికిష్టం. మేలుకొని, కలలుగని, మేఘాల మేడపై, మెరుపుతీగలాంటి ప్రేయసిని ఊహిస్తుంటారు. వారితో కలలోనే కాపురం చేస్తారు. మరికొంత మంది భావుకత, భావకవులూ అవుతారు. మంచి కవితలు, పాటలు వ్రాస్తారు. వీరిలో మంచి కథకులు, నటులు రచయితలూ ఉంటారు. అధికశాతం టివి, సినీరంగాల్లో ప్రకాశిస్తారు. స్త్రీలతో అదేపనిగా మాట్లాడ్డం చాలా ఇష్టం.

వీరిలో ముక్కోపం ఉంటుంది. తొందరపాటుతనం కార్యవిఘ్నం కలిగిస్తుంది. స్త్రీ, పురుషుల బాహ్యసౌందర్యం చూసి వారిని మరో ఆలోచన లేకుండా ప్రేమిస్తారు. కొంతమంది అనాలోచితంగా పెళ్ళి కూడా చేసుకుంటారు. ఇక్కడే వారు పప్పులో కాలేస్తున్నారు. తమకెలాంటి భాగస్వామి కావాలో ముందే నిర్ణయించు కోలేకపోవడం, ప్రథమ ఆకర్షణలో కొట్టుకుపోవడం, కాలం గడుస్తున్న కొద్దీ మారే తమ ఆలోచనా

సరళికి అనుగుణంగా తమ జీవిత భాగస్వామి లేరనే విషయం ఫీలవడం, విడాకులతో విడిపోడం! మళ్లీ పెళ్లి చేసుకోవడం, అప్పుడూ ఇదే తంతు! చాలామందికి రెండోపెళ్లి కావడానికి ఇదోకారణం. ఇదే పొరపాటు రిపీట్ చేస్తూ మూడో పెళ్లి చేసుకునే వారుకూడా ఉన్నారు. ముందు తొందరపడ్డం, ఆనక తీరిగ్గా పశ్చాతాపపడటం ఈ రెండూ మంచివి కావని వీరు గ్రహించాలి. జీవితంలో ఎదురయ్యే బాధల్ని భరించలేక ఆత్మహత్య చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చే వారు మరికొందరు. స్వతంత్ర జీవితంలోనమ్మకం లేకపోడంవల్ల ఇతరులకు లొంగి, సేవకా వృత్తిలో ఉండేవారు అధికంగా వీరే ! అలంకరణ అంటే ప్రీతి. అధిక సమయం తయారు కావడానికే కేటాయిస్తారు. చాలా సున్నితమైన మనస్తత్వం కావడంతో మాటపడరు. మనసు ఏ మాత్రం బాధపడినా కళ్లలో నీరు వచ్చేస్తుంది. కన్నవారి మీద పిల్లలమీద, మమకారం ఎక్కువ. ప్రేమించిన వారికోసం ప్రాణం ఇస్తారు.

నెగిటివ్ గుణాలు

చంద్ర సంఖ్యలవారిలోనే కొంతమందిలో చెడుగుణాలు అధికంగా ఉంటాయి. వీరు నమ్మదగిన వారు కాదు. ఇతరుల్ని మోసగించాలంటే వీరికి మంచినీళ్లప్రాయం. కామం ఎక్కువ. సెక్స్ కోసమే పుట్టినట్టు ఉంటారు. మందు సేవిస్తారు. చాలామంది స్త్రీలను అనుభవిస్తారు. వ్యసనాలు, వ్యభిచారగుణం అధికం. సంఘంలో చెడ్డపేరు పొందుతారు.స్థిరమైన వృత్తిచేయరు. ఇంటిపట్టున ఉండరు.తిరుగుబోతులుగా ఉంటారు. ఈజీగా అబద్దాలాడతారు. జీవితంలో ఒక గమ్యం, ధ్యేయం ఏర్పర్చుకోరు.

ఆర్థిక పరిస్థితి

ఏ గ్రహానికి లేని విచిత్ర పరిస్థితి చంద్రగ్రహానికి ఉంది. కృష్ణపక్ష క్షీణం, శుక్లపక్ష వృద్ధి చంద్రుడికే ప్రత్యేకం. కాబట్టి వీరి ఆర్థిక పరిస్థితి ఒడుదొడుకుల్తో నిండి ఉంటుంది. జీవితమంతా హెచ్చు తగ్గులతో నడుస్తుంటుంది. వీరి నిలకడైన ఉద్యోగాన్నిగాని వృత్తిని గాని, ఎంచుకోవాలి. అప్పుడు ఆర్థికస్థితిలో నిలకడ సాధిస్తారు. మాతృపరమైన, భార్యాపరమైన,సోదరి పరమైన స్త్రీ ఆర్థిక సహాయం లభించడం కూడా వీరికి ప్లస్ అవుతుంది.

దాంపత్య జీవితం

వీరిలో అధికశాతం స్త్రీ పురుషుల దాంపత్య జీవితం ఆనందంగా ఉండదు. దానికి ఎన్నో కారణాలు. (1) తొందరపాటు నిర్ణయాలు (2) ప్రేమలోపడ్డ మొహ మాటంవల్ల పెళ్లి (3) పెళ్లయినా ఇతరులతో అక్రమసంబంధాలు నెరపడం (4) బంధువర్గంలో తమకన్నా చిన్నవారిని కారణాంతరాలవల్ల పెళ్లిచేసుకోడం, చాలా చిన్న వయసులో పెళ్లికావడం, భార్యభర్తల్లో మెంటల్ మేచింగ్ లేకపోవడం, అధికమైన ఏజ్ డిఫరెన్స్! (5) తరచుగా వీరి ఆలోచనాధోరణి మారిపోవడం (6) గ్రహపరంగా అజ్ఞాతంగా చంద్రుడికున్న 27 నక్షత్ర భార్యల విశేషం. పరోక్షంగా ఆయన కిరణ

స్పర్శద్వారా వీరి మనసు పలువిధాలా ప్రభావితం కావడం! చంద్రుడు మనస్సు కారకుడు కూడా!

చంద్రుడి కేర్పడే అమవాస్య పౌర్ణమిల సారాంశం అసంతృప్తి! వీరిలో చాలా మందికి అనువైన జీవిత భాగస్వామి దొరకడం దుర్లభం! తమకు సరిపడిన లైఫ్ పార్టనర్ దొరకలేదని వీరు తరచు వాపోతుంటారు. ఇతరులలో అలాంటి కంపాక్ట్ నెస్ ఉందేమో అని అన్వేషణలో వారికి ఆటోమేటిక్‌గా చేరువై పోతుంటారు. మనసు చాంచల్యం దీనికి అజ్యం పోస్తుంది.

చంద్రుడ్ని చంద'మామ'అంటారు. కాని చిత్రంగా చాలామంది స్త్రీలు, (7వ క్లాసు చదువుతున్నవాళ్లు ఉన్నారు.) అమ్మ తమ్ముళ్లు మేనమామలను ఇష్టంలేకపోయినా పెద్దల ప్రోద్బలం పట్టుదల వల్ల చాలా వయసు తారతమ్యంతో పెళ్లాడి అసంతృప్తి కాపురానికి గురౌతారు. మరికొంతమంది పురుషులు తండ్రి సోదరి కుమార్తెలను పెళ్లాడవలసి వస్తుంది. స్త్రీలు మేజర్లు కాగానే, వయస్సు, వివేకం పెరుగుతున్నకొద్ది, తాము రాంగ్ పర్సన్‌ను పెళ్లాడామని తెల్సుకుంటారు. వయసులో 15,18 ఏళ్లు పెద్దైన భర్తలు చేసే డామినేషన్ వీరు సహించలేరు. ఫలితం సెపరేషన్ ! అందుకే ఈ సంఖ్యల వారిలో విడాకులు, రెండోపెళ్లి అధికం ! ఈ పరిస్థితిలో, వీరి ఆలోచనా విధానంలో పెద్దల మనసత్వంలో మార్పువస్తే తప్ప ఇవి ఇలా కొనసాగుతునే ఉంటాయి. ఇక ప్రేమికులు నమ్మకం, బాంధవ్యం, నిబద్ధత, గౌరవం అనే నాలుగు పునాదుల మీదే ప్రేమ నిలబడుతుందని ఖచ్చితంగా గ్రహించాలి.

వృత్తి వ్యాపారాలు

వీరిలో చాలామందికి ప్రభుత్వ ఉద్యోగాలొస్తాయి. అన్నిరకాల చిన్నస్థాయి ఉద్యోగాలు, పెద్దస్థాయి ఉద్యోగాల్లో వీరు విస్తరించి ఉంటారు. ఇండియన్ నేవీ. మర్చంట్ నేవీ, ఓఎన్‌జిసి, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ మిల్క్‌ఫ్యాక్టరీ, మినరల్ వాటర్, ఐస్ ఫ్యాక్టరీ, కూల్‌డ్రింక్స్ మాన్యుపాక్చర్, శీతలీకరణ కేంద్రాలు, రిఫ్రిజిరేటర్లు, నీటి బోర్‌వేయడం, వాటర్ ప్లంబింగ్, వాతావరణశాఖ, ఫిషింగ్ బోట్లు,పోర్ట్‌లు, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్, డాక్టర్లు, నర్సులు, ప్రసూతి కేంద్రాలు, మెటర్నటీ ఆసుపత్రులు, ఔషధ పరిశ్రమలు, మందుల అమ్మకం, ఇంకా భోజన హోటల్, సినీ టివిరంగంలో ఆర్టిస్టులు, సినీకవులు, రచయితలు, పత్రికాధినేతలు, విలేఖర్లూ, ఇంకా మంచి వ్యాపారవేత్తలు, బట్టల మిల్లులు, విలాస వస్తువుల తయారీ, అందాన్ని పెంచే ప్రొడక్టులు, పాసింజర్ షిప్ ఇలా ఎన్నో! చంద్రగ్రహ అనుకూలత మరీ తగ్గినవారు ఇంటి పనివారుగా ఉంటారు. కష్టపడి నూతులు తవ్వుతారు. హైలీపెయిడ్ రంగాలైన టివి, సినీరంగంలో ఈ సంఖ్యల్లో పుట్టిన ప్రసిద్ధి పొందిన సినీకవుల్లో, కథకుల్లో చంద్రసంఖ్యా జాతకులు అధికం. వేటూరి సుందర్మామూర్తి (29జనవరి) సి.నారాయణరెడ్డి (29జూలై) సిరివెన్నెల సీతారామశాస్త్రి (20మే) శ్రీశ్రీ (2జనవరి) చిన్నికృష్ణ (2జనవరి) వీరిలో కొందరు. ఇక నటీనటుల్లో కృష్ణంరాజు(20జనవరి) విజయనిర్మల

(20 ఫిబ్రవరి) అజయ్ దేవగన్ (2 ఏప్రిల్) జూనియర్ ఎన్టీఆర్ (20మే) అంబరీష్ (29మే) ఇళయరాజా (2జూన్) సింగర్ హేమచంద్ర (2జూన్) సోనాక్షి (2జూన్) సంజయ్‌దత్ (29జూలై) కృష్ణభగవాన్ (2జూలై) గౌతమి (02జూలై) విశాల్ (29 ఆగస్టు) నాగార్జున (29 ఆగస్టు) పద్మనాభం (20 ఆగస్టు) అక్కినేని (20 సెప్టెంబర్) ధర్మవరపు సుబ్రమణ్యం (20 సెప్టెంబర్) అంజలి (11 సెప్టెంబర్) శ్రియ (11 సెప్టెంబర్) షారూఖ్‌ఖాన్ (02 నవంబర్) అమితాబ్‌బచ్చన్ (11 అక్టోబర్) సిల్క్‌స్మిత (02 డిసెంబర్) లాంటి వారెందరో.

వస్త్ర ప్రపంచంలో 'సియంఆర్' సంస్థ మెరుపులు మెరిపిస్తోంది. ఈ మహావస్త్ర సామ్రాజ్యానికి అధినేత చందన మోహనరావు (20-1-1943) పేరు షార్ట్ కట్‌లో సియంఆర్. ఆయనసైతం మేనత్త కూతురు సుబ్బలక్ష్మిని వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం సియంఆర్ సంస్థకు సమర్థవంతంగా నిర్వహిస్తున్న మావూరి వెంకటరమణ స్వయాన చందన మోహనరావు అల్లుడు, మేనల్లుడు. వీరి వ్యాపార ప్రతిభ కొనియాడ దగినది.

ఆరోగ్యం

కడుపుకి సంబంధించిన అజీర్ణం వంటి వ్యాధులు. ఆహారం కలుషితం కావడం వల్ల విరేచనాలు అప్పుడప్పుడూ బాధిస్తాయి. జలుబు, దగ్గువంటి వ్యాధులు తేలిగ్గా వస్తాయి. స్త్రీమూలకమైన వ్యాధులు కొందరికి రావొచ్చు. హృదయానికి సంబంధించిన మనోవ్యాధులు ఏర్పడతాయి. అది ఎక్కువైతే పిచ్చి ఎక్కుతుంది. జలగండంవల్ల కొంతమందికి ప్రాణాపాయం ఏర్పడుతుంది. ఇలాంటి వారు పుణ్యతీర్థాలలో, నదుల్లో, సముద్రంలో స్నానం చేసేటప్పుడు సదా అప్రమత్తంగా ఉండాలి. వీరి ఎడమకన్ను రోగగ్రస్తం అవుతుంది. కొంతమందికి అతిమూత్రవ్యాధి (షుగర్‌వ్యాధి) కూడా వస్తుంది. కాన్సర్ వ్యాధి ప్రమాదం కూడా పొంచి ఉంటుంది. 02జూలైలో పుట్టిన సినీనటి గౌతమి ఈ వ్యాధికి ట్రీట్‌మెంట్ తీసుకుంది. 20 సెప్టెంబర్‌లో పుట్టిన అక్కినేని నాగేశ్వరరావుకి, 20 సెప్టెంబర్‌లో పుట్టిన ధర్మవరపు సుబ్రమణ్యం ఇదే వ్యాధితో చనిపోయారు.

ఆహారం

వీరికి స్టాక్డ్ ఫుడ్, రిఫ్రిజిటేర్ ఫుడ్, బయటిఫుడ్ సరిపడదు. ప్రెష్‌ఫుడ్, ఇంటి ఫుడ్ వీరికి సంజీవని వంటిది. వేడి ఆహారపదార్థాలు తీసుకోడం చాలామంచిది. కాఫీ, టీల కన్నా ఎక్కువగా నీళ్లు త్రాగడం మంచిది. మద్యపానం కీడు చేస్తుంది. మాంసాహారం కన్నా ఆకుకూరలు, కాయగూరలు మేలు చేస్తాయి. ముఖ్యంగా ఉదయం పాలు త్రాగాలి. అన్నంలో పెరుగువాడాలి. మంచికండగల పళ్లు,నీరు అధికంగా ఉండే నిమ్మ, దానిమ్మ, దోస, అరటి, కర్బూజా వంటి ఫ్రూట్స్ తరచు తీసుకోవాలి. కొన్ని ప్రాంతాల్లో తామర దుంపలు దొరికినప్పుడు తప్పనిసరిగా తినాలి. వీటిని

అధికంగా కాశీ, ఉజ్జయిని లాంటి ప్రాంతాల్లో చూసాను. మన రాష్ట్రంలో కూడా వివిధ ప్రాంతాల్లో ఇవి దొరుకుతాయి.

చంద్రుడి దేశం

ఉత్తరం చంద్రుడి దిక్కు. బావులు, గుంటలు, చెరువులు, స్నానాలగది లాంటివి చంద్రుడికి చెందినవి. వీరు ఉత్తరంవైపుకు ప్రయాణం ప్రారంభించాలి. కార్యాలయంలో ఉత్తరదిక్కులో కూర్చుంటే కార్యసిద్ధి కలుగుతుంది.

చంద్రుడి రత్నం

చంద్రునికి సంబంధించిన రత్నంముత్యం. చక్కగా పరీక్షించిన ముత్యాన్ని ఉంగరంలోగాని మెడగొలుసులోగాని ధరిస్తే, మానసిక ప్రశాంతత కలుగుతుంది. విదేశీ ఉద్యోగప్రాప్తి ఉంటుంది. గ్రహ, శత్రు, ఋణబాధలు తొలగిపోతాయి. చంద్రకాంత శిల (మూన్‌స్టోన్) అనే మరో రత్నం కూడా వీరికి మంచిది. చంద్రుడికి సంబంధించిన లోహం వెండి ధారణ కూడా వీరికి మంచిదే. స్థోమత ఉన్నవారు వెండి కంచంలో భోజనం, వెండిగ్లాసులో నీరుతాగితే ఆరోగ్యం మరింత మెరుగ్గా ఉంటుంది. శరీరంలో కొన్ని భాగాల పనితీరు మెరుగుపడుతుంది. చాలామంది చంద్రసంఖ్యల వారు వెండికంచాలు, వెండిగ్లాసులు, వాడుతుండడం నాకు తెలుసు.

చంద్రుడి వర్ణం

స్వచ్ఛమైన తెలుపు వర్ణం చంద్రుడికి చెందింది. చంద్ర సంఖ్యలవారు ధవళ వస్త్రాలు ధరిస్తే ప్రత్యేకంగా ఎంతో ఆకర్షణీయంగా కన్పిస్తారు. ఆకుపచ్చ కూడా అతడి వర్ణమే అని ఎన్నో ఆధారాలు తెలియజేస్తున్నాయి. ఆ వర్ణంలోని అన్ని షేడ్లు కూడా ధరించొచ్చు. ఇండియన్ నేవీలో సైలర్లు, వైద్యవృత్తిలో ఉన్నవారు సైతం తెలుపు యూనిఫాం ధరించడానికి కారణం అవి చంద్రుడికి సంబంధించిన వృత్తులు కావడం. ఈ తేదీల్లో పుట్టినవారికి ధవళవర్ణం సహజంగా ఎంతో ఆకర్షిస్తుంది.

అనుకూలమైన తేదీలు

ప్రతినెలలోనూ 2,7,11,16,20,25,29 తేదీలు వీరికి అన్ని పనులకు అనుకూలంగా ఉంటాయి. ఈ తేదీల్లో వీరు మొదలుపెట్టే పనులు బాగాసాగుతాయి. గొప్పవారితో సలహా సంప్రదింపులు, ధనాదాయమూ ఉంటాయి. శుక్లపక్షమి రోజుల్లో అయితే ఈ ఫలితాలు ఖచ్చితంగా వర్తిస్తాయి.

ప్రతికూల తేదీలు

4,13,22,31,8,17,26,9,18,27 తేదీలు ప్రతికూలంగా ఉంటాయి. మిగిలిన తేదీలు ప్రయత్నంమీద ఫలితానిస్తాయి. పై తేదీల్లో కొత్త ప్రయత్నాలకు దూరంగా ఉండాలి. ఫలితాలు అనుకూలంగా ఉండవు. కృష్ణపక్షం దినాలు వీరికి మంచివికావు.

అదృష్ట ఆధార సంఖ్యలు, అదృష్ట పేరుసంఖ్యలు

పుట్టినసంఖ్య 2,11,20,29గా ఉన్నవారికి ఆధారసంఖ్యగా 7,8,9, సంఖ్యలు తప్ప మిగిలిన సంఖ్యలు మంచి ఫలితాల్ని ఇస్తున్నాయి. కళాపరంగా కొన్ని సందర్భాల్లో '7' ఆధారసంఖ్య విజయాల్ని ఇస్తుంది. ఈ ఫలితాలు వ్రాయడం కోసం నేను ప్రాక్టికల్‌గా లబ్ధప్రతిష్టులైన చంద్ర సంఖ్యా జాతకుల పుట్టిన తేదీల్ని పరిశీలించాను. ధియరీలకు, ప్రాక్టికల్స్‌కు తేడా ఉంటుందని ఇది వరకే మనవి చేసాను.

జన్మసంఖ్య 2 - ఆధారసంఖ్య - 1

వీరిపై ఆధారసంఖ్య '1' (సూర్యప్రభావం) అధికంగా ఉండడంవల్ల రాజకీయ రంగంలో కూడా పాక్షికంగానో, పూర్తిగానో ప్రవేశం ఉంటున్నది. సినీరంగంలో కొనసాగుతునే రాజకీయరంగంలో కొంతమంది సంబంధం పెట్టుకుంటున్నారు. దీన్ని కళా, రాజకీయయోగాలంటారు.

(ఎ) అమితాబ్‌బచ్చన్ పుట్టినతేది 11-10-1942; పుట్టినతేదీ కూడితే.

1+1+1+0+1+9+4+2='19' అంటే '1' జన్మసంఖ్య 2 ఆధారసంఖ్య 1

సక్సస్‌ఫుల్ సినీహీరోగా ఉంటూనే రాజకీయంగా అలహాబాద్ ఎం.పి. అయ్యారు. చాలా సమస్యల్ని ఎదుర్కొన్నారు. బోఫోర్స్ మకిల అంటింది. దాన్నుంచి బయటపడడానికిఎంతో సమయం పట్టింది. వ్యవసాయ భూముల కొనుగోలు సైతం వివాదాస్పదమైంది. రాజకీయ రంగం సమస్యలు ఇస్తూనే ఉంది.

Amitabh Bachan 1414125 213515 =35 పేరు సంఖ్య '8' శని సంఖ్యలో ఉంది. ఇది కొంతకాలం ఆయన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది. కడుపులో ఎప్పుడో ఏర్పడిన వ్యాధి తిరగబెడుతునే వుంది. శని ఊరికే వదలడు కదా!

(బి) ప్రముఖ యువహీరో జూ.ఎన్టీఆర్ పుట్టినతేది 20-5-1983. పుట్టిన తేదిని కూడితే 2+0+5+1=9+8+3= '28' అంటే '1' ఈ యంగ్‌హీరో ఎంతగానో అభిమానించే తాత ఎన్టీఆర్ పుట్టిన తేది '28' ఇతడి ఆధారసంఖ్య కావడం ఎంతో అదృష్టం అని గమనించాలి. జన్మసంఖ్య 1 - ఆధారసంఖ్య 1.

గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం తరఫున ప్రచారసారధిగా అదరగొట్టి ఆ పార్టికి అధిక ఎమ్మేల్యే సీట్లు రావడానికి పరోక్ష కారణమయ్యారు. భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చే సూచనల్ని కొట్టి పడేయలేం.

Jr. N T R 12 542 = 14 (బుధసంఖ్య) ఈ పేరు వైబ్రేషన్ అదృష్టవంతమైనది.

ఈ రెండూ చంద్రసంఖ్యలే కావడంతో కళాభివృద్ధి. ఆ రంగంలో అభివృద్ధి చాలా ఎక్కువ. రాజకీయరంగంలో ఉన్నవారు జాగ్రత్తగా లేకపోతే కారాగారం, హత్య ప్రాప్తించే ప్రమాదం వుంది. 11-6-1947లో పుట్టిన లల్లూప్రసాద్ యాదవ్ పశువుల దాణా కుంభకోణంలో కారాగారం పాలుకాగా, ఇటలీ నియంత బెనిటో ముస్సోలినీ (29-7-1883) చంపబడ్డారు.

(ఎ) పవన్ కళ్యాణ్ పుట్టినతేది 2-9-1971. పుట్టినతేది కూడితే 2+9+1+9+7+1=29 అంటే 2! జన్మసంఖ్య - 2 ఆధారసంఖ్య 2.

Pawan Kalyan 81615 213115 = 34+4=7. (కేతుసంఖ్య) కళాపరమైన కెరీర్‌కి ఈ కాంబినేషన్ సూపర్‌హిట్.

(బి) నాగబాబు పుట్టినతేది 29-10-1961 పుట్టినతేది కూడితే 2+9+1+0+1+9+6+1=29 అంటే 2. జన్మసంఖ్య2 ఆధారసంఖ్య 2.

Naga Babu 5131 2126 =21=2+1=3 (గురుసంఖ్య)

ఒకనటుడిగా కన్నా కూడా మేధాపరమైన నిర్మాతగా, ఈ ఆధారసంఖ్య మంచిది. సినీ ఆర్టిస్ట్‌గా మరింత రాణించాలంటే సోదరుడిలా ఈయన నేమ్ వైబ్రేషన్ '7'వ సంఖ్యలో ఉండాలి.

జన్మసంఖ్య - 2 ఆధార సంఖ్య 3

ముందుగా మనవి చేసినట్టు '3' ఆధారసంఖ్య గురుసంఖ్య. ఇది మేధో, విద్యా, మంత్రాంగ పరమైన విజయాల్ని ఇస్తుంది.

(ఎ) చంద్రబాబునాయుడు పుట్టినతేది 20-4-1950. పుట్టినతేది కూడితే 2+0+4+1+9+5+0=21 అంటే 2+1=3. జన్మసంఖ్య 2 - ఆధారసంఖ్య 3.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా '9' ఏళ్లు పరిపాలించిన ఘనాపాటి. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో ఉన్నపుడు చక్రం తిప్పారు. విస్తృతమైన పార్టీకేడర్‌ను సామర్థ్యంతో నిర్వహిస్తున్న తీరు అనితర సాధ్యం. ఎప్పుడూ సంచనాలతో వార్తల్లో ఉండడం వీరి ప్రత్యేకత. రాజకీయాల్లో సునిశిత మేధావి.

Chandra Babu Naidu 3515421 2126 51146 = '49' 4+9='13' రాహుసంఖ్య. ఈ సంఖ్య (రాహువు) రాజపురాధీశ యోగం స్వాతంత్రించి ఇవ్వగలదు కనుక అతి క్లిష్టపరిస్థితిలో తిరిగి సి.యం. అయ్యారు. ప్రస్తుతం '46' సూర్య సంఖ్యలో వీరి పేరుంటే చాలా అదృష్టంగా ఉంటుంది.

(బి) రాజేష్‌ఖన్నా పుట్టినతేది 29-12-1942. పుట్టినతేది కూడితే 2+9+1+2+1+9+4+2=30=3+0=3 గురుసంఖ్యం. జన్మసంఖ్య 2 ఆధారసంఖ్య 3.

ఈ సుప్రసిద్ధ బాలీవుడ్ హీరో ఒకప్పటి సంచలనం. అమ్మాయిల మానస చోరుడు. డ్రీమ్ బాయ్! అత్యధిక పారితోషికం తీసుకున్న ఘనత అప్పట్లో ఈయనది. తమ సినిమాల్లో నటించమని నిర్మాతలు క్యూ కట్టేవారు. ఎవియం సంస్థ అధినేత మెయ్యప్పన్ తన స్వంత చిత్రం 'హథీ మెరిసాథి' నటించడానికి రాజేష్‌ఖన్నా షాకయ్యే రేంజ్‌లో పారితోషికం ఆఫర్ చేసాడని సినీవర్గాల కథనం. అంజుమహేంద్ర అనే లేడీ జర్నలిస్ట్‌తో నడిపిన ప్రేమాయణం జగద్విదితం. అయితే ఈయన రాజ్‌కపూర్ సినిమా బాబీ హీరోయిన్ డింపుల్ కపాడియాను ఇష్టపడి పెళ్లి చేసుకున్నాడు. కాని వారి కాపురం మూన్నాళ్లముచ్చటే అయింది. ఆయన పెట్టిన ఆంక్షలు ఆమె భరించలేక

భర్తనుండి వేరు పడింది. మధ్యలో రాజకీయాల్లోకి వచ్చినా రాజేష్‌ఖన్నా మొత్తానికి ఒంటరిజీవితాన్నే అనుభవించాడు. బార్యాబిడ్డలకు దూరమై తన కలలసౌధం 'ఆశీర్వాద్'లో ఒంటరిగా తుది శ్వాస విడిచాడు. '29' సంఖ్యలో పుట్టడం, వారికి ఏర్పడే స్వభావం, చాలామందికి అయిన వారినుండి దూరం చేస్తుంది. వీరు పరుష వ్యాఖ్యాల్ని చేయకూడదు. ప్రమాదం. భార్యకు, పిల్లలకు దూరమై తన కలలసౌధం 'ఆశీర్వాద్' లో ఒంటిరి జీవితం గడిపాడు.తన మరణం తరువాత దాన్ని జ్ఞాపకాల మ్యూజియంగా మార్చమన్న ఆయన చివరి కోరికను ఆయన కన్నకూతుళ్లు మన్నించ లేదు. ఆయన చనిపోయాక 90 కోట్లకు ఆ భవనాన్ని అమ్మేసారు.

Rajesh Kahanna 211535 254551 =36 ! 3+6=9 కుజసంఖ్య ఆయన పుట్టినదేది '29'లో 2, చంద్రుడు (నీరు) 9 కుజుడు (నిప్పు) ఉన్నాయి. ఇది పరస్పరం శత్రువులు. పేరు సంఖ్యలోని '9' ఈ '29'లో '9' పవర్‌ను మరింత పెంచి, ఆయన దుఃఖాన్ని మరింత అధికం చేసి బ్రతుకును దుర్భరం చేసింది. ఇలాంటి నేమ్ వైబ్రేషన్స్ తాత్కాలిక విజయాన్ని మాత్రమే ఇస్తాయి.

జన్మసంఖ్య 2 - ఆధారసంఖ్య - 4

ఇక్కడ జన్మసంఖ్య '2' చంద్రసంఖ్య ! ఆధారసంఖ్య '4' ఇది ఛాయాగ్రహం. సినీ తెరమీద మనం చూసేది సినీనటుల ఛాయ. ఆరకంగా సినీరంగానికి ఇదిమేలు చేస్తుంది. బాలీవుడ్ అజయ్‌దేవగన్ సినీప్రస్థానం పోరాట హీరో! తండ్రి వీరూ దేవగన్ ప్రముఖ సినీ స్టంట్ మాష్టర్. అందుకే ఈ ఫీల్డ్‌లో ఆయన వైవిధ్యంగా నిలబడగలిగారు. సాటి హీరోయిన్ కాజోల్‌ను పెళ్లిచేసుకోడం కలిసొచ్చింది.

అజయ్‌దేవగన్ పుట్టినతేది 2-4-1969. పుట్టినతేది కూడితే 2+4+1=9 =6+9=31=3+1=4 రాహుసంఖ్య. జన్మసంఖ్య 2. ఆధారసంఖ్య 4.

Ajay Devagan 1111 4561315 = 29 చంద్రసంఖ్య. పేరు జన్మసంఖ్యలో సారూప్యత ఆయన విజయరహస్యం. ఎన్నో ఏళ్లుగా హిందీ సినీపరిశ్రమలో ఆయన సక్సస్‌ఫుల్ గానే ఉన్నారు. 'ఈగ' విలన్ సుదీప్ (2-9-1973), సినీ గొప్ప కవి వేటూరి సుందర్మామూర్తి, (29-1-1969) నటి శ్రేయ (11-9-1982) గాయకుడు రామకృష్ణ (20-6-1947) ఇదే జన్మసంఖ్య. ఆధారసంఖ్య కాంబినేషన్‌లో పుట్టడం విశేషం. రీజన్సీ సిరామిక్ ప్రసిడెంట్ (ఆపరేషన్స్) చంద్రశేఖర్ (29-5-1959), అలనాటి ఫ్రాన్స్‌రాణి మెరీ అంటోనెట్ (2-11-1755) లాంటివారికి ఇదే కాంబినేషన్ విషాదాన్ని తీసుకొచ్చింది. వారిద్దరూ హత్య చేయబడ్డారు.

జన్మసంఖ్య 2 ఆధారసంఖ్య - 5

ఈ పై కాంబినేషన్ చాలా అదృష్టవంతమైనది. దీనికితోడు పేరులోని వైబ్రేషన్ కూడా బాగుంటే వీరి జీవితాలు మరింత రాణిస్తాయి. ఇది చంద్ర, బుధుల తండ్రీ కొడుకుల కలయిక.

(ఎ) రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ, పుట్టినతేది 11-12-1935. పుట్టినతేదిని కూడితే 1+1+1+2+1+9+3+5= 23(బుధ) ఆధారసంఖ్య. గతంలో ఆయన పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒక సామాన్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్త. తన హార్డ్‌వర్క్‌తో. పార్టీ పట్ల నిబద్ధతతో అంచెలంచెలుగా ఎదిగి ఎన్నో ఉన్నత పదవులధిరోహించారు. రాష్ట్రపతి కావాలనుకున్న తన కలను యదార్థం చేసుకున్న ధీశాలి.

Pranab Mukarji 821512 4621211 =36=3+6=9 కుజసంఖ్య. ఆయన పేరు సంఖ్య పోరాటపటిమను సూచిస్తుంది. ఆయన పుట్టిన '11' సంఖ్య రెండు సూర్య సంఖ్యలు గలది. చంద్ర సంఖ్యల్లో ప్రత్యేకమైనది. అత్యుత్తమ రాజకీయ యోగాలు ఇవ్వగలిగినది. చంద్రసంఖ్యల్లో '11'కిమాత్రమే సహాయపడగలదీ 8 నామసంఖ్య.

(బి) జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్ పుట్టినతేది 20-4-1889. పుట్టినతేది కూడితే 2+0+4+1+8+8+9=32 (బుధ) ఆధారసంఖ్య. ఆర్మీలో జూనియర్ ఆఫీసర్‌గా ఉన్న హిట్లర్ ఏకంగా జర్మనీ అధ్యక్షుడు కావడం ఆశ్చర్య కలిగించే పరిణామం. తన తల్లి మరణానికి ఒక యూదుడాక్టర్ ట్రీట్ మెంట్ కారణమని నమ్మిన హిట్లర్ యూదుల్ని నాశనం చేయడానికి కంకణం కట్టుకొని, లక్షలాది యూదుల్ని కాన్సట్రేషన్ కాంపులకు పంపి, గ్యాస్ ఛాంబర్ల ద్వారా విషవాయువులు వదిలి, దారుణంగా చంపించాడు. యుద్ధోన్మాదంతో అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలతో తలపడ్డాడు. పర్యావసానం చివరకు ఓటమి. విషంత్రాగి, రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఒక క్రూర నియంతగా చరిత్రలో మిగిలాడు.

Adolf Hitler 14738 514352 = 43 కేతు సర్పసంఖ్య.

జన్మసంఖ్య - 2; ఆధారసంఖ్య 6

2(చంద్ర) 6 (శుక్ర) సంఖ్యలు కళాత్మకమైనవి. అధికమైన కళావిజయాలు నిస్తాయి. కొన్ని వ్యాపారాలకు ఈ కాంబినేషన్ మంచి ఫలితాలనిస్తుంది. వస్త్రం, షాపింగ్ మాల్, సినీధియేటర్, లాడ్జి నిర్మాణాలు కాసుల వర్షం కురిపిస్తాయి. ఎటొచ్చీ వ్యాపార సంస్థలపేర్లు ఈ గ్రహాలకు అనుకూలంగా ఉండాలి.

సినీ హాస్యనటుడు రాజబాబు పుట్టినతేది 20-10-1938 = 24=2+4=6 2-6 శుక్ర సంఖ్య ఆధారసంఖ్య. అలనాటి తెలుగు సినిమాల్లో రాజబాబు మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాడు. నిర్మాతలు అతడి కాల్‌షీట్లకై ఎదురుచూడాల్సిన పరిస్థితి వచ్చింది. ఆయన రెండు చిత్రాల్ని స్వయంగా నిర్మించాడు.త్రాగుడు వ్యసనం ఆయన పాలిట శాపమైంది. డబ్బు పొదుపు చేసుకోకుండా సన్మానాలు చేయడానికి, ఇతరులను ఆదుకోవడానికి ఖర్చుచేసాడు. పర్యవసానం ధనలక్ష్మి చేతుల్లోంచి జారిపోయి దయనీయమైన పరిస్థితుల్లో మరణించాడు.

Raja Babu 211 2126 =15=1+5=6వ సంఖ్య. పేరు సంఖ్య అనుకూలమై కళావిజయాల్ని ఇచ్చింది. అంతే. ధనం చేతిలో నిలిచే యోగం ఇవ్వలేదు.

మరో హాస్యనటుడు పద్మనాభం పుట్టినతేది 20-8-1931=24 2+4=6వ సంఖ్య. కథ ఇంచుమించు రాజబాబు లాంటిదే. వచ్చిన డబ్బు పిల్లలకు పెట్టి ధనలేమితో మరణించాడు. చక్రం సినిమాలో ఆ చిత్ర హీరో ప్రభాస్‌తో పద్మనాభం స్వయంగా ఈ విశేషాలు చెప్పడం గమనించాలి.

Padmanabham 81441512514 = 36=3+6=9 కుజసంఖ్య.

జన్మసంఖ్య - 2 ; ఆధారసంఖ్య 7

సాధారణ జీవనానికి,రాజకీయ జీవనానికి ఈ పై కాంబినేషన్ మంచి ఫలితాల నివ్వటంలేదు. సినీ,టివి,కళారంగాలలో ఉన్నవారికిమాత్రం యోగాల్నివ్వడంఆశ్చర్యం.

(ఎ) ప్రముఖ సినీహీరో అక్కినేని నాగార్జున, పుట్టినతేది 29-8-1959=43 4+3=7 కేతుసంఖ్య. నాగార్జున అనేకసాంఘిక చిత్రాలేకాక, మరోప్రక్క స్వయంగా టి.వి. సీరియళ్లు, సినిమాలు కూడా నిర్మిస్తున్నారు. ఈయన కున్న లేడీ ఫ్యాన్స్ మరో హీరోకి లేరంటారు. ఇటీవలి స్వంతచిత్రం 'భాయ్' నిరాశను మిగిల్చింది. ఇటీవలి మీలో ఎవరు కోటీశ్వరుడు టి.వి.ప్రోగ్రామ్ ద్వారా అందరి మన్ననలను పొందాడు.

Nagarjuna 513121651 =25 2+5=7 పేరుసంఖ్య, ఆధారసంక్య కూడా కేతుసంఖ్యలోనే ఉండడం విశేష కళా అదృష్టయోగం.

(బి) ప్రముఖ బాలీవుడ్ హీరో షారూఖ్‌ఖాన్ 2-11-1965=25; 2+5=7 బాలీవుడ్‌లో తిరుగులేని హీరో. ఆయనతీసిన ఇటీవలి చిత్రం. "చెన్నై ఎక్స్‌ప్రెస్" 316 కోట్లు సాధించింది. మరోచిత్రం హ్యాపీన్యూఇయర్ అదేబాటలో ఉంది.

Sharuk Khan 25126 2515 = 32 బుధసంఖ్య.

(సి) అమెరికా ప్రెసిడెంట్ జాన్ ఎఫ్ కెన్నడీ, పుట్టినతేది 29-5-1917.

2+9+5+1+9+1+7=34 = 3+4=7. ఆధారసంఖ్య. అమెరికా అధ్యక్షుల్లో కెన్నడీ మంచి పేరున్నవాడు. కాని దారుణంగా కాల్చి చంపబడ్డాడు.

John. F. Kennedy 1755 8 2555541 =53=5+3=8 శనిసంఖ్య. ఆయుష్షు కారకుడు, మరణకారకుడైన శనిలో పేరు ఉండడం అత్యంత దురదృష్టం. ఇది అందరూ గమనించాలి.

జన్మసంఖ్య 2 ; ఆధారసంఖ్య 8

మొత్తానికి ఈ కాంబినేషన్ మంచిదికాదు. దురదృష్టాన్ని, మరణాన్ని కల్గించేది. కనీసం పేరుసంఖ్య అయినా 3,5 సంఖ్యల్లో అంటే కొంచెం మెరుగైన ఫలితాలు వస్తాయి.

(ఎ) భారత ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి. 2-10-1904; 2+1+0+1+9 +0+4 =17 = 1+7=8 2-8 కాంబినేషన్.

భారతదేశ ప్రధానుల్లో అతినిరాడంబరుడు, ఆస్తిపాస్తులు లేని వ్యక్తి. జై జవాన్ జై కిసాన్ నినాదం ఇచ్చి ప్రజల్ని జాగృతం చేసిన నాయకుడు. అప్పట్లో ఆహార ధాన్యాల కొరతను దృష్టిలో పెట్టుకొని ఒకపూట భోజనం మానమని దేశప్రజలకు సలహా ఇచ్చాడంటారు. 1965లో పాకిస్తాన్‌తో వచ్చిన యుద్ధంలో భారతసైన్యాన్ని గెలుపు బాటలో నడిపిన సమర్థుడు. శాంతి చర్చలకై పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను, శాస్త్రీజీని రష్యా తాష్కెంట్‌కు ఆహ్వానించినపుడు, చిత్రంగా మిష్టరీగా అక్కడ మరణం.

Lal Bahadur Sastry 313 2151 462 313421 = 42=4+2=6(శుక్రసంఖ్య)

(బి) కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధనరెడ్డి; 11-1-1967 1+1+1+9 +6+7=26=2+6=8; 2-8 కాంబినేషన్. సామాన్య స్థాయి నుండి కర్ణాటక మంత్రి అయిన వ్యక్తి. ప్రభుత్వంలో చక్రం తిప్పారు. గనుల తవ్వకంలో అక్రమాలకు పాల్పడ్డ రన్నది సిబిఐ అభియోగం. ఫలితంగా కారాగారంలోఉన్నారు.

Gali Janardhan Reddy 3131 1151245515 = 49 రాహుసంఖ్య

జన్మసంఖ్య - 2; ఆధారసంఖ్య 9

ఈ కాంబినేషన్ కూడా మంచిదికాదు. 2(చంద్ర) 9 (కుజ) పరస్పర విరుద్ధ శత్రు సంఖ్యలు. వినాశకరమైన ఫలితాల నిస్తుంది.

(ఎ) జాతిపిత మహాత్మగాంధి 2-10-1869 2+1+0+1+8+6+9=27 2+7=9 కుజసంఖ్య. భారత స్వాతంత్ర్య ఉద్యమం అహింసాయుతంగా నడిపించి, స్వాతంత్ర్యాన్ని సాధించిన గొప్ప ధీశాలి. ఒక మతోన్మాది తన తుపాకి గుళ్ళకు బలిచేయగా రామనామ స్మరణచేస్తూ 30-1-1948లోప్రాణాలు విడిచిన పుణ్యమూర్తి.

చంద్ర తేదీల్లో పుట్టినవారికి

ఏ సంఖ్యలో పేరు పెడితే అదృష్టాన్ని ఇస్తుంది ?

ఎ) చంద్ర తేదీల్లో పుట్టినవారు స్వంత సంఖ్యలో పేరుపెట్టుకోడం మంచిది కాదు. దురదృష్టంగా ఉంటుంది.

బి) సూర్యసంఖ్యల్లో పేరుపెట్టుకోవచ్చు.ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగాలు ఆశించేవారికి ప్రయోజనం ఉంటుంది. లిఫ్ట్ ఇచ్చే గాడ్‌ఫాదర్లు లభిస్తారు. రాజకీయాల్లో ప్రకాశిస్తారు.

సి) గురుసంఖ్యల్లో పేరు పెట్టుకోవచ్చు. మంచి ఉపాధ్యాయవృత్తిలో స్థిర పడతారు. ప్రభుత్వటీచర్, స్కూల్ అసిస్టెంట్‌గా సెలక్ట్ అవుతారు. కాలేజ్, యూనివర్శిటీ ప్రొఫెసర్లవుతారు. ఆస్తి ఉన్నవారు ప్రైవేట్ విద్యారంగంలో ప్రవేశి స్తారు. రాణిస్తారు.

డి) సినీరంగంలో కెరీర్ ఆశిస్తున్న వారు, తమపుట్టిన తేదీని పరిశీలించు కొని '4' సంఖ్యలోన్యూమరాలజిస్ట్ సలహామీద పేరుపెట్టుకోవచ్చు.

ఇ) టెక్నికల్ రంగంలో ఉద్యోగాలు ఆశిస్తున్నవారు బుధ సంఖ్యల్లోపేరు పెట్టుకుంటే మంచిది. పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కాలేజీ, టెక్నో స్కూళ్ల లెక్చరర్లు, టీచర్లు ఈ సంఖ్యలో పేరు పెట్టుకోవచ్చు. సాధారణంగా ఇది చంద్ర సంఖ్యల వారికి అదృష్ట సంఖ్య.

ఎఫ్) వస్త్ర ప్రపంచం, షాపింగ్ మాల్, ఫేషన్ డిజైనింగ్, సినీ కాస్ట్యూమ్స్, సినీ కళాదర్శకులు, రేడియో జాకీ, సినీధియేటర్ ఓనర్లు, సినీ నిర్మాతలు, నటీనటులు శుక్రసంఖ్యల్లో పేరుపెట్టుకోవచ్చు.

జి) సినీ నటనా శిక్షణ, నృత్యశిక్షణ, ఇన్సిట్యూట్స్ పెట్టుకొనేవారు, సినీ, టివిరంగాల్లో మంచి కెరీర్ ఆలోచించే వారు '7' కేతు సంఖ్యల్లో పేరుపెట్టుకో వచ్చు.

హెచ్) శని, కుజ సంఖ్యల్లో పేరు ఉండడం, పెట్టుకోడం వినాశకరం.

అదృష్టకాలం

వీరికి చంద్రగ్రహం అత్యంత అనుకూలంగా ఉండే 22 జూన్–22జూలై కర్కాటక రాశి కాలం,చంద్రగ్రహం ఉచ్ఛస్థితిలో ఉండే 21 ఏప్రిల్ – 21 మే వృషభ రాశికాలం ఫలవంతంగా ఉంటాయి. 24 అక్టోబర్ – 22 నవంబర్ వృశ్చిక రాశి కాలం చాలా నెగిటివ్‌గా ఉంటుంది.

అదృష్టదినాలు

వీరు ఆది, సోమ, బుధ, గురు, శుక్ర వారాల్లో చేసే పనులు పాజిటివ్ ఫలితాల్ని మంగళ, శని వారాలు చేసే పనులు నెగిటివ్ ఫలితాల్ని ఇస్తాయి.

మేరేజ్ పొంతనలు

1,10,19,28 3,12,21,30, 5,14,23, 6,15,24 సంఖ్యల్లో పుట్టినవారిని పెళ్లిచేసుకుంటే జీవితం బాగుంటుంది. స్వంత సంఖ్యవారిని, 4,7,8,9 సంఖ్యల వారిని చేసుకుంటే జీవితం దురదృష్టంగా ఉంటుంది. ముఖ్యంగా 4,13,22,31 సంఖ్యల వారు వీరిని దోచుకుంటారు. 7,16,25 సంఖ్యల వారితో పెళ్లాయ్యాక కలహాలు విడాకుల ప్రాప్తి. జీవితమంతా తగవులు, కొట్లాటలు, అశాంతిమయం, కొందరికి.

ముఖ్య సంభవాలు జరిగేవయస్సు

వీరికి తమ 20,29,38,47,56,65,74 సం॥ వయస్సులో ముఖ్యసంఘటనలు జరుగుతాయి. ముఖ్యమార్పులు సంభవిస్తాయి. అలాగే 24,33,42,51,60,78,

సం।। వీరికి మంచివి. 4,13,22,31,40,49,58,67,7,16,25,34,43,52,61, 70, 79 వయస్సులో విషాదం, బేడ్‌లక్ సంఘటనలు జరుగుతాయి.

గ్రహప్రీతి

సోమవారం శివుడికి పాలాభిషేకాలు, శుక్రవారాలు దుర్గా, లక్ష్మీదేవి పూజ అత్యంత ఫలప్రదం. వీరు సదా అన్నివేళలా ఓం నమఃశివాయ నామం ఉచ్ఛరిస్తుండాలి. తరచు తీర్థయాత్రా భాగ్యం కలుగుతుండడమే, ఈ గొప్ప నామస్మరణ ఫలితం. మరొక విషయం. శివుడ్ని శక్తిసమేతంగా ఆరాధించాలి. అప్పుడు ధనానికి లోటుండదు. ఏడాదికో జ్యోతిర్లింగ దర్శనం ప్లాన్ చెయ్యండి. జీవితం ఎంత ఆనందంగా ఉంటుందో అప్పుడు నన్నడగండి. భక్తిమార్గం వీరిని కాపాడే కవచం.

చంద్ర సంఖ్యల ద్వితీయ వివాహ యోగం (స్పెషల్ ఫోకస్)

రచయిత స్వంత పరిశోధన

ఆకాశంలో మనిషి జీవితంపై ప్రభావం చూపిస్తున్న, గ్రహ,నక్షత్రాలు పరివేష్టించి ఉన్నాయి. ఈ నక్షత్రాలు రాశుల చిహ్నంగా అమరి ఉండడం కూడా పరిశీలనగా చూస్తే తెలుస్తుంది. చంద్రుడికి 27 నక్షత్ర భార్యలు.కాలగమన ప్రయోజనార్థం ఈ వివాహం జరిగింది. చంద్రుడు భూమి చుట్టు తిరుగుతున్నప్పుడు ఈ నక్షత్రాలను వరుస క్రమంలో చుట్టి వస్తాడు. ఒక్కోనక్షత్రం వద్ద చంద్రుడుండే కాలాన్ని మన పంచాంగవేత్తలు గుణించి వ్రాస్తారు.

ముందుగా 2,11,20,29 తేదీల్లో పుట్టినవారిలో తరువాత '2' సంఖ్యతో వచ్చే మరికొన్ని తేదీలు 21,22,23,24,25,26,27,28 లలోపుట్టిన వారిలో చాలా మందికి రెండో పెళ్లి జరుగుతున్నదని నేను పరిశోధించి తెల్సుకున్న విషయం. గతంలో నా పుస్తకాల్లో ఈ విషయం కొంతమేరకు వ్రాసాను. ఇప్పుడు తిరిగి మరింత వివరంగా ఈ విషయాలు మీ ముందుంచుతున్నాను. ఇది అందరికీ జరగాలని ఏంలేదు. ఒకవేళ జరిగినపుడు ఆశ్చర్యపడకూడదని, అవగాహనకు, ముందస్తు జాగ్రత్తకు ఇదంతా వ్రాస్తున్నానని గ్రహించాలి.

(ఎ) చంద్రుడు మనిషి మనసుమీద ప్రభావం చూపించే గ్రహం. ఆలోచనలు, ఊహలు, కోరికలు, అందచందాలు, స్త్రీ పురుష ఆకర్షణలు మనిషి మనసును ఊపుతుంటాయి. ప్రభావితం చేస్తుంటాయి. తొందరపాటు తనం ఒక మానసిక అవలక్షణం! మనసును అదుపులో పెట్టుకున్నవ్యక్తి మహాత్ముడే. నచ్చిన వ్యక్తిపట్ల వెంటనే స్పందించడం, ఆపైన ప్రేమించెయ్యడం, పెళ్లి వరకు వెళ్లిపోవడం ఈ చంద్ర సంఖ్యల వారుచేస్తున్న పెద్ద తప్పిదం. ఆకర్షణ ఆవిరైపోతుంది. ఆమెలోని లోపాలు భూతద్దంలో కన్పిస్తాయి. పెళ్ళివిషయంలో పొరపాటు చేసామని వాపోతున్నప్పుడు మరో అమ్మాయి వీరిని ఆకర్షిస్తుంది. మళ్లీ కథ మొదలు ! ఎలాగోలా భార్యకు విడాకులు, రెండోపెళ్లి! విడాకులు సాధ్యం కాకపోతే అక్రమ సంబంధాలు

మరికొంతమంది ఎంతమందితో తిరిగినా, భార్య పట్టించుకోకూడ దనుకుంటారు. ఆమెకు ఏలోటురానీయడం లేదు కదా అన్న వితండవాదం చేస్తారు. కాని అదే తప్పు మళ్లీభార్య చేస్తే ఈ విషయం గుర్తుండదు. చిందులు తొక్కుతారు. ఆమెపెద్ద నేరం చేసినట్టు రాద్దాంతం చేస్తారు. రెండోపెళ్లికి ఇలాంటి మానసిక జాడ్యాలే అధికమైన కారణాలు. విడాకులు తీసుకోడానికి స్వాగతద్వారాలు. ఏదో విధమైన అసంతృప్తి అలా ఫీలవుతుండడం కూడా సమస్యే.

(బి) రెండో కోవకు చెందిన వ్యక్తుల్లో అనారోగ్యంతోనో, ఆక్సిడెంట్‌తోనో భార్య చనిపోతుంది. మిగిలిన జీవితానికి తోడు కావాలి కనుక తిరిగి పెళ్లి చేసుకుంటారు. అయితే మనిషికి రెండో వివాహం సుఖప్రదం కాదు. బాధాకరం. అసలు ఒకేపెళ్లి. ఆ భార్య చివరివరకు బ్రతికి ఉండడం, మంచైనా, చెడ్డైనా ఆమెతోనే జీవితం. అది కాస్తా, రివర్స్ అయితేనే రెండోపెళ్లి! ఇక పిల్లలు, తల్లిస్థానంలో మరోస్త్రీని అంగీకరించక పోవడం! అదో పెద్ద సమస్య ! ఇంకా ఎన్నో సమస్యలు! ఇది న్యూమరాలజి పుస్తకం కావడంతో ముఖ్యమైనవే టచ్ చేస్తున్నాను.

02-01-1910లో పుట్టిన మహాకవి శ్రీశ్రీకి ఇద్దరు భార్యలు. 2-9-1971లో పుట్టిన పవన్ కళ్యాణ్, 2-9-1956లో పుట్టిన నందమూరి హరికృష్ణలదీ ఇదేపరిస్థితి. 2-7-1968లో పుట్టిన సినీనటి గౌతమి కమల్‌హసన్‌తో సహజీవనం.

11-12-1922లో పుట్టిన బాలీవుడ్ లిజెండ్ దిలీప్‌కుమార్‌కు ఆస్మా, సైరా భాను, ఇద్దరు భార్యలు. 11-12-1958లో పుట్టిన సినీవిలన్ రఘువరన్ చెడు అలవాట్ల బారిన పడ్డారు. ఈ కారణంగా భార్య సినీనటి రోహిణి ఆయనతో విడి పోయింది. రఘువరన్ కూడా ఇటీవలే మరణించాడు.

20-1-1940లో పుట్టిన హీరో కృష్ణంరాజు రెండు వివాహాలు. 20-2-1946 లో పుట్టిన హీరోయిన్,మహిళా దర్శకురాలు విజయనిర్మలకు హీరో కృష్ణతో రెండో వివాహం. 20-9-1940లో పుట్టిన బాలీవుడ్ సినీ దర్శకుడు మహేష్‌భట్ రెండు వివాహాలు, 20-11-1750లో పుట్టిన మైసూర్ రాజు టిప్పుసుల్తానుకు రెండు వివాహాలు.

29 జూలైలో పుట్టిన బాలీవుడ్ హీరో సంజయ్‌దత్‌కు మాన్యతతో మూడో వివాహం, 29-8-1958లో పుట్టిన ప్రముఖ పాప్ నృత్యసెలబ్రిటీ మైకేల్ జాక్సన్‌కు ప్రెస్లీ, డెబొరా జెన్నీ రోవితో రెండువివాహాలు. 29-8-1959లో పుట్టిన ప్రముఖ హీరో నాగార్జునకు సినీనటి అమలతో రెండోవివాహం. 29-7-1883లో పుట్టిన ఇటలీ నియంత బినిటో ముస్సోలినికి 1. ఇడాడాల్సర్ 2. రాచెల్‌గైడి 3. నాన్డో పుస్సినెగి 4. మార్గెట్టాసర్పట్టీ 5.క్లారాపేటక్కీ 5గురు భార్యలు.

26-3-1965లో పుట్టిన సినీ విలన్ ప్రకాష్‌రాజ్‌కు పోనీవర్మతో రెండో వివాహం. 28-5-1923లో పుట్టిన సినీ లిజండ్ ఎన్టీఆర్‌కు రెండు వివాహాలు. 27-6-1939లో పుట్టిన ప్రముఖ బాలీవుడ్ సంగీత దర్శకుడు ఆర్‌డి బర్మన్‌కు

గాయని ఆశాభోంస్లేతో రెండో వివాహం, 27-5-1162లోపుట్టిన మంగోల్ చక్రవర్తి, నియంత చంఘిజ్‌ఖాన్‌కు ఏకంగా 300మంది భార్యలు 26-12-1893లో పుట్టిన మావోజెడాంగ్‌కు 4భార్యలు. 21-9-1963లో పుట్టిన నటి రాధికకు హీరో శరత్ కుమార్‌తోమూడో వివాహం. 21 అక్టోబర్‌లో పుట్టిన బాలీవుడ్ హీరో లిజెండ్ షమ్మీకపూర్‌కు నీలాదేవితో రెండో వివాహం.

'29' సంఖ్యా విషాదం (స్పెషల్ ఫోకస్)-రచయిత స్వంత పరిశోధన

29-5-1917లో పుట్టిన అమెరికా అధ్యక్షుడు జాన్, ఎఫ్. ఎన్నడి, లీహర్వే ఓస్వాల్డ్ అనేవ్యక్తి తుపాకి గుళ్లకు బలై మరణించాడు.

29-9-1725లో పుట్టిన బ్రిటిష్ ఈస్టిండియా అధికారి రాబర్ట్ క్లైవ్ తీవ్రమైన కడుపునొప్పితో ఆత్మహత్య చేసుకున్నాడు. (ఇతడి విగ్రహం కలకత్తా బ్రిటిష్‌రాణి క్వీన్ విక్టోరియా మ్యూజియం, పాలరాతి భవనంతో ఇప్పటికీ ఉంది.)

29-5-1959లో పుట్టిన రీజెన్సీ సిరామిక్ ఫ్యాక్టరీ యానాం ప్రసిడెంట్ (ఆప రేషన్స్) అక్కడ చెలరేగిన కార్మిక ఘర్షణలో హత్యకు గురయ్యారు.

29-8-1958లో పుట్టిన ప్రపంచ విఖ్యాత పాప్ డాన్సర్ మైకేల్ జాక్సన్ ఆస్తి కోసం జరిగిన విషప్రయోగంతో హత్యచేయబడ్డాడు. ఆయన డ్రీమ్‌లేండ్ నెవ్వర్‌లేండ్ అత్యంత సుసంపన్న ఆస్తికోసం ఈ హత్య జరిగిందంటారు.

29-3-1966లో పుట్టిన అత్యంత సమర్థుడైన ఐపిఎస్ పోలీసాఫీసర్ ఉమేష్ చంద్ర నక్సలైట్లు తుపాకి కాల్పులకు గురై హత్య చేయబడ్డాడు.

29 ఆగస్టులో పుట్టిన ఉజ్జ్వల భవిష్యత్తు ఉన్నవర్ధమాన సినీనటి ప్రత్యూష ప్రేమపేరిట వంచింపబడి మిష్టరీగా మరణించింది.

చంద్రసంఖ్యలకు చెందిన పుట్టిన తేదీ విడి ఫలితాలు

జన్మసంఖ్య 2

ఈ సింగిల్ చంద్రసంఖ్యలో పుట్టినవారికి తోటివారిపట్ల సానుభూతి, చుట్టు ప్రక్కల వారితో స్నేహసంబంధాలు, బందువులన్నా, అభిమానించే వారన్నా వల్లమాలిన అనుబంధం ఉంటాయి. వీరు తేలిగ్గా నిరుత్సాహపడతారు. చేతిలో డబ్బుంటే విపరీతంగా ఖర్చుపెట్టడం, అది లేనప్పుడు ఎక్కువగా బాధపడ్డం వీరికిమామూలే. ఈ సంఖ్యా పురుషులైతే స్త్రీలను, స్త్రీలైతే పురుషులను ఆకర్షిస్తారు. అవకాశం దొరకాలే గాని వారితో రోమాన్స్ నడపడానికి సిద్ధంగా ఉంటారు. ఈ విషయంలో వీరు బలహీనులు. బాల్యంలో ఎన్నోకారణాలవల్ల చదువుకోలేరు. కాని చదువుమీద ధ్యాస మాత్రం తగ్గదు. పెద్దయ్యాక దూరవిద్యలో అయినా డిగ్రీ ఏదోరకంగా పూర్తిచేస్తారు. సాధారణంగా ఉద్యోగం చేస్తారు. మరికొంతమంది తల్లితండ్రులనుంచి వేరుపడి ఇతరులకు దగ్గరకు పెంపకానికి వస్తారు. వీరి జీవితం ఆనందమయంగా ఏమీ

ఉండదు. జీవిత భాగస్వామితో విరోధం వచ్చినా గత్యంతరం లేక సర్దుకుపోతారు. లేదా విడిపోతారు. ప్రతి విషయంలోనూ వీరిని అసంతృప్తి వెంటాడుతునే ఉంటుంది. స్థిరమైన ఉద్యోగం, వేతనం వీరికి ఊరటనిస్తాయి. కళారంగంలో ఉన్నవారు తప్పక విజయం సాధిస్తారు. పిల్లలమీద ప్రేమతో జీవితంలో కాంప్రమైజ్ అవుతారు.

2-12-1960లో పుట్టిన విజయలక్ష్మికు చిన్నప్పుడే పెళ్లయిందని, అత్తారింట్లో భర్తతో, సమస్యలు ఎదుర్కొని బయటకు వచ్చేసిదంటారు. సినిమాల్లో ఎలాగైనా నటించాలనే గట్టి పట్టుదలతో చెన్నై వెళ్లింది. ప్రారంభంలో అవకాశాలు రాకపోయినా ప్రయత్నాలు మానకపోవడంతో ఒకరోజు బ్రేక్‌వచ్చి సినిమా ఛాన్సులు తగిలి, సిల్క్ స్మితగామారింది. తన అర్ధనగ్న నృత్యాలతో, శరీర సౌష్టవంతో కుర్రకారును ఉర్రూత లూగించింది. చిత్రనిర్మాణంలో వేలెట్టి అప్పులు చేయకపోయివుంటే ఈరోజు కూడా మనముందు బ్రతికి ఉండేది. చెడు వ్యసనాలు, నమ్మిన వ్యక్తులు నట్టేట ముంచడం, తీర్చలేని అప్పులతో ఆమె ఆత్మహత్య చేసుకుంది.

2-1-1910లో పుట్టిన శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ) ఒక కవిగా, రచయితగా సుసంపన్నుడు, కాని నిజజీవితంలో ఎన్నో ఆర్థిక బాధల్ని ఎదుర్కొన్నాడు.. సరోజ ఆయన జీవితంలోవచ్చిన ద్వితీయస్త్రీమూర్తి. ఆయన రచనలలో ఆమె సహకారం మర్చిపోలేనిదంటారు.వారికి సరస్వతీ కటాక్షమే కాని, లక్ష్మీ కటాక్షం అంతగా లేకపోయింది. మహాప్రస్థానం లాంటి మహాకావ్యాలు ఎన్నో నేటికీ ఆయన గురించి బిగ్గరగా మాట్లాడతాయి.

02 జనవరిలో ప్రముఖ జర్నలిస్ట్, సినీ నటుడు ఎవీయస్, సినీనటుడు ఆహుతి ప్రసాద్, సినీ కథారచయిత చిన్ని కృష్ణ పుట్టారు. సినీరంగంలో విజయం సాధించారు.ఇటీవల ఏవియస్ చనిపోవడం విషాదం.

జన్మసంఖ్య 11

సూర్యుడి గుణం, చంద్రుడి గుణం వేరు వేరు. సూర్యుడు అగ్నితత్వం కలవాడైతే చంద్రుడు జలతత్వం కలవాడు. '11'వ సంఖ్యలో ఈ రెండుతత్వాలూ ఉన్నాయి. రెండు సూర్య సంఖ్య కలయికలో ఉన్న ఈ చంద్రసంఖ్య రాజకీయాధికార ప్రాప్తిని ఇవ్వగలదు. అయితే ఇది చాలా జాగ్రత్తగా ఉండాల్సిన సంఖ్య. మొదట్లో సామాన్యంగా ఉండే వీరి జీవితం రాను రాను వేగం పుంజుకొని ఉన్నత స్థితికి, స్థానానికి తీసుకు వెళుతుంది. అధికారం, ధనం ఇస్తుంది కాని, వాటితోపాటు వీరిని పడగొట్టాలని చూసే శత్రువుల్ని కూడా ఇస్తుంది. ఊరుకున్నవాడు ఉత్తమ యోగిరా, అనుకున్నవాడు నిజంగా యోగవంతుడవుతాడు. అపరిమితమైన ఆశతో, మరింతలాభంకోసం అర్రులు చాచి చక్రం తిప్పేవాడు మూర్ఖత్వంతో ఆపదలు కొనితెచ్చుకుంటాడు.'11' సంఖ్యలో పేరు ఉండడం కొరివితో తలగోక్కున్నట్టే. ఎంతో ఎత్తులో ఉన్న వీరు

అకస్మాత్తుగా క్రిందకు జారి పడిపోతారు. పోలీసు, కోర్టుకేసులు కారాగారవాసం చాలామంది విషయంలో తప్పక పోవచ్చు..

11సెప్టెంబర్‌లో అమెరికా ట్విన్‌టవర్స్‌మీద అల్‌ఖైదా విమానదాడి జరిగింది. అమెరికన్లను విపరీతమైన భయంతో వణికించిన భయానక సంఘటన ఇది. కొన్ని వందల మంది విగతజీవులయ్యారు. అపార ఆస్తినష్టం జరిగింది. కానీ అది ఆల్‌ఖైదా ఛీప్ ప్రాణాల మీద కొచ్చింది. అతడికోసం గల్ఫ్‌దేశాల్లో అణువణువూ గాలించి చివరకు పాకిస్తాన్ పట్టణంలో ట్రేస్‌చేసి అంతమొందించారు.

11-9-1986ల పుట్టింది వర్ధమాన సినీహీరోయిన్ అంజలి. అంగడితెరు (షాపింగ్‌మాల్) జర్నీ ఆమెకు మంచిపేరు తెచ్చిపెట్టాయి. తెలుగులో 'సీతమ్మవాకిట్లో సిరిమల్లెచెట్టు' చిత్రంలో సూపర్ హీరో వెంకటేష్ ప్రక్కనమెరిసింది. కాని స్వంత పిన్నితో సమస్యల నెదుర్కొంది. కొంతకాలం ఆమె ఆచూకీ లభించలేదు. పత్రికల్లో టివీలో పలుకథనాలు ప్రచారం అయ్యాయి. తనచిత్రంలో నటించడానికి ఒప్పందం కుదుర్చుకుని, ఇప్పుడు నటించడం లేదు అంటూ ఒక ప్రముఖ తమిళ నిర్మాత ఫిర్యాదు చేసినట్టు పత్రికల్లో వచ్చింది. పేరు ప్రఖ్యాతులతోపాటు వివాదాలు ఆమెను చుట్టుముట్టాయి. ఇటీవలి ఆమె తెలుగు కామెడీ హరర్ చిత్రం గీతాంజలి సూపర్ హిట్ అయింది.

11-12-1958లో పుట్టిన రఘువరన్ వెండితెరమీద ప్రతిభావంతమైన విలన్. సినీఅవకాశాలకు కొదువలేదు. రోహిణి అనే చక్కని నటి భార్య. పూలపాన్పులా సాగిపోవాల్సిన జీవితం. కాని దురదృష్టవశాత్తు అలా జరుగలేదు. వ్యసనాలు అతడ్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. ఫలితంగా భార్యతో విడాకులు, ఈలోకం నుండి శాశ్వతశెలవు.

11-7-1931లో పుట్టిన బిజేన్ దారువాలా భారతదేశ ప్రముఖ జ్యోతిష్కుడు. మార్కెట్‌లో ఆయన పుస్తకాలకున్న బ్రాండ్ ఇమేజ్ గొప్పది.

జన్మసంఖ్య 20

'2' అనే చంద్రసంఖ్య ప్రక్క 'శూన్యం'. అనే సున్నా కలది. ఒక స్త్రీ, పురుషుడు, బాలుడు తమ సమాధులనుండి బయటకు వస్తున్నారు. రెండు చేతులు జోడించి ఆకాశం వైపుకు చూస్తుంటే, వారిపైన రెక్కలు కలిగిన ఒక దేవదూత ఎగురుతూ బూర ఊదుతోంది. ఈ సంఖ్య గురించి ప్రాచీన గ్రంథాల్లో ఇలా చిత్రీకరింపబడి వుంది. ప్రాపంచిక సంబంధ విషయాల్లో ఈ సంఖ్య పెద్దగా అదృష్టాన్ని ఇవ్వడంలేదు. జీవితం నిరాశల మయంకాగా, విధి పరీక్షలకు తట్టుకోలేక విధి, దైవత్వం వైపుకు మొగ్గుతారు. చాలామంది భార్యని కోల్పోతారు. వీరెంతో కష్టపడి కూడబెట్టిన ఆస్తిపాస్తుల కోసం కన్నబిడ్డలే తిరగబడి వీరిమీద హత్యాప్రయత్నం చేస్తారు. ముఖ్యంగా స్త్రీలు వీరికి శత్రులౌతారు. జీవితాంతం వీరి మీద ఏదో బాధ్యత వచ్చి పడుతూనే ఉంటుంది. మరోప్రక్క వీరు గురువులుగా ఎంతోమందికి ఆరాధ్యనీయులౌతారు.

వీరిలో చాలామంది పుట్టుకలో సైతం ఒక రహస్యం దాగి ఉంటుంది. మొత్తానికి ఈ సంఖ్య అదృష్టవంతం కాదు. తల్లిదండ్రుల నుండి గాని భార్యనుండి గాని ఏ సహాయమైన అందడం కష్టం. స్వశక్తితో జీవితాంతం కష్టపడ్డం సూచితం. నిందలు, అపనిందలు వేసేవారు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. మరణం పర్యంతం టెన్షన్, ఆందోళనలకు గురిఅవుతారు.

20-10-1962 భారతదేశానికి దుర్దినం. మనతో స్నేహం నటిస్తూ వచ్చిన చైనా అమానుషంగా మనపై దండెత్తి వచ్చిన చెడ్డ రోజు. మిలట్రీ సంఖ్యలో ఆయుధాల్లో మనకన్నా ఎంతో మిన్నగా ఉన్నచైనాతో దీటుగా యుద్ధం చేయడానికి మన శక్తియుక్తులు చాల్లేదు. ఎంతో భారతభూభాగం కోల్పోవలసి వచ్చింది. ఈ రోజుకూడా మనకు చైనానుండి ముప్పుతగ్గలేదు. పాకిస్తాన్‌లో స్నేహం చేస్తూ, చైనా డ్రాగన్ మనవైపు చూస్తూ బుసలు కొడుతునే ఉంది.

జన్మసంఖ్య 29

చంద్ర(2) కుజ (9) కాంబినేషన్‌లోఉన్న చంద్ర సంఖ్య ఇది. ఇది మంచి సంఖ్య కాదు. స్త్రీలైనా, పురుషులైనా వీరి జీవితం వివాదస్పదంగా ఉంటుంది. ముఖ్యంగా చాలామందికి జీవిత భాగస్వామితో పడదు. ఇది చంద్రమంగళయోగం లాంటిది. చంద్ర కుజులు కలసి వుంటే ఏర్పడే యోగం. ఈ యోగం ఉన్నవారికి ఆస్తిపాస్తులు డబ్బు అన్నీ ఉంటాయి. అయితే వాటిని అనుభవించే అధికారం చాలా మంది కుండదు. అలాంటప్పుడు అది ఉండీ ఏం ప్రయోజనం? సాధారణంగా వీరిలో అధికశాతం మందికి రెండోపెళ్లి అవుతుంది. వీరి జీవితంలో శాంతి సామరస్యాలుండవు. అనవసరపు గొడవలుంటాయి.ఎందుకు గొడవ చేస్తున్నామని ఆలోచించరు. తమకు భయపడేవారిని మరింత లొంగదీస్తారు. అధికారం చెలాయిస్తారు. చిన్న మాటన్నా రాద్ధాంతమే. ఆవేశంలో అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటారు. ఇళ్లు వదలడానికి సైతం సిద్ధపడతారు. వీరి నైజం తెలిసినవారు వీరితో స్నేహంగా ఉండడానికి భయపడతారు. పెద్ద, చిన్నలేకుండా నోటికొచ్చిన మాట అనేస్తారు. ఆవేశాన్ని అదుపు చేసుకోలేరు. ఇలాంటివారు తమ మెంటాలిటీని చెక్ చేసుకోవాలి. మిగతావారిలా అందరితో సామరస్యంగా మెలగాలి. స్త్రీ పురుషులు అక్రమ సంబంధాలకు దూరంగా ఉండకపోతే ప్రమాదం. 29-3-1982లో తెలుగుదేశం పార్టీ ప్రారంభమైంది. దాన్ని సంపూర్ణ ఫలితాల్ని ఎన్టీఆర్ పొందలేకపోయారు.

29-5-1917లో పుట్టిన అమెరికా ప్రసిడెంట్ కెన్నడీ ఆనాటి హాలీవుడ్ అప్సరసతార మర్లిన్ మన్రోతో అక్రమ సంబంధం నెరిపాడంటారు. ఆయన 22-11-1963లో గన్‌తో కాల్చబడి మరణించాడు. 29-7-1981లోజరిగిన బ్రిటిష్ ప్రిన్స్ చార్లెస్ డయానాల పెళ్ళి పెటాకులైంది.

29-9-1970 లో పుట్టిన సినీతార కుష్బూ ఆ స్థాయికి ఎదగడానికి చాలా కష్టపడింది. తనకు స్వయంగా ఒక గుడి కట్టేంత అభిమానుల్ని సంపాదించుకుంది.

ప్రస్తుతం టివిషోల్లో మెరుస్తోంది. సంజయ్‌దత్ (29జూలై) మైకేల్ జాక్సన్ (29 ఆగస్టు) నాగార్జున (29ఆగష్టు) లాంటి వారిందరికీ రెండోపెళ్లి అయింది. తన డిక్టేటర్ స్వభావం వల్లే ఇటలీ నియంత (29 జూలై) బెనిటోముస్సోలిని (పంచభార్యల భర్త) శత్రువుల చేతిలో చివరకు బందీగా దారుణంగా చంపబడ్డాడు.

చంద్రగ్రహానికి చెందిన సంఖ్యాక్షరాలు

B, K, R, అనే ఆంగ్ల అక్షరాలు చంద్రగ్రహానికి చెందిన సంఖ్యాక్షరాలుగా చెప్పబడ్డాయి. అక్షరాల ఫలితాలు B ఈ క్రింది విధంగా ఉంటాయి.

B

బెస్ట్, బోల్డ్ అనే రెండు గుణాలు ఈ అక్షరంలోఉంటాయి. ఇది చంద్రగుణంతో నిండి ఉండడంవల్ల చాలామంది సినీస్టార్స్ పేరులో ఇది మొదటి అక్షరంగా ఉంది. లభించిన దానితో తృప్తి పడతారు. తమపనిలో సీరియస్‌గా నిమగ్నమై బెస్ట్ ఫెర్‌పార్మెన్స్ ఇస్తారు. తమకు ఇష్టంలేని ప్రస్తావన తెస్తే ఆవేశ పడతారు. వీరికి మేధావి అనే పేరు వస్తుంది. వైద్య సంబంధ అంశాల్లో వీరి ప్రమేయం కాదనలేం.

బ్రహ్మానందం, బాలకృష్ణ, బాలు ఎస్.పి., బాలచందర్, భానుమతి, భానుప్రియ, భానురేఖ, భూమిక, భరణి తనికెళ్ల, బర్మన్ ఆర్‌డి. బర్మన్ ఎస్‌డి. లాంటి ఎందరో 'బి' అక్షరంతో ప్రారంభమయ్యేపేరుతో విజయం సాధించారు.

K

ఇది మరో చంద్రసంఖ్య మంత్రాక్షరం. ప్రభుత్వాధినేతలు, పోలీస్, జ్యోతిష వేత్తలు సినీరంగ ప్రముఖుల పేరు ఈ అక్షరంతో ప్రారంభంకావడం విశేషం. వీరిలో తల్లి కుండేలాంటి ప్రేమ ఉంటుంది. కార్యసాధకులై ఉంటారు. ఉన్నత కార్యాలు చేసి వృద్ధిలోకి వస్తారు. ఇతరుల్ని కష్టాలలో ఆదుకుంటారు. హెల్పింగ్ నేచర్ ఉంటుంది.

రాజకీయవేత్తలో కిరణకుమార్‌రెడ్డి, కరుణానిధి, పోలీసాఫీసర్లలో కిరణబేడీ, జ్యోతిషంలో టాప్ సీడ్ కీరో, క్రికెటర్ కపిల్‌దేవ్, ఇక సినీ సెలబ్రిటీలు కమల్‌హాసన్, కృష్ణ, కాంతారావు, కీరవాణి, కిషోర్‌కుమార్, క్రిష్, కోటి, కాజల్, కార్తి, కార్తిక్, కృష్ణభగవాన్, కత్రినాకైఫ్, కౌసల్య,కళ్యాణ్‌రామ్, కమిలినీ ముఖర్జీ తదితరులు పేర్లు ఈ సక్సస్‌ఫుల్ నామాక్షరంలో ఉన్నాయి.

R

ఇది కూడా చంద్రాక్షరమే. అద్భుతమైన, అధికమైన విజయాల్ని ఇస్తుంది. రాజకీయ ఉన్నతిని, అధికారాన్ని ఇస్తుంది. వీరు ప్రజాసేవ, నిర్మాణాత్మకమైన మంచి పనులు చేస్తారు. స్త్రీల మూలంగా లబ్ధి, అభివృద్ధి ఉంటుంది. స్త్రీల పేరుపైతం ఈ అక్షరంల ప్రారంభమైతే శుభఫలితాన్ని పొందుతున్నారు. చంద్ర సంఖ్య కనుక సినీ రంగంలో వీరి పేరు గొప్పగా ప్రకాశిస్తుంది. ఖచ్చితంగా అందరిలో గుర్తింపు తెచ్చే

పవర్‌ఫుల్ అక్షరం! ఆస్తిపాస్తుల్ని, సిరిసంపదల్ని ఇస్తుంది. రామారావు, ఎన్‌టి, రామోజీరావు, రాహుల్‌గాంధి, రోశయ్య, రాబర్ట్ వాద్రా, రజనీకాంత్, రామా నాయుడు, రాఘవేంద్రరావు, రాజమౌళి, రాంగోపాల్‌వర్మ, రవి తేజ, రామ్‌చరణ్‌తేజ, రవిశంకర్, (సితార) రణబీర్ కపూర్, రణవీర్‌కపూర్, రాజనాల, రాఘవలారెన్స్, రాజ్‌కుమార్ (కన్నడ కంఠీరవ) రాజుసుందరం, రావు రమేష్, రావు గోపాల్‌రావ్, రామకృష్ణ కోడి, రామకృష్ణ (నటుడు) రామకృష్ణ దాస్ (సింగర్) రంగారావు,ఎస్.వి, రాజేంద్రప్రసాద్, ఆచార్య రజనీష్,రాజశ్రీ, రాజబాబు, రేలంగి, రమణారెడ్డి,రాంకీ, రాధ, రాధిక, రజని, రాణి ముఖర్జీ.

ఈ తేదీల్లో పుట్టిన ప్రముఖులు

స్త్రీ పురుష సంబంధాలపై పరిశోధన హెవలాక్ ఎల్లీస్ 2-1-1859; రష్యాలో సంస్కరణలు తీసుకొచ్చిన రష్యన్ అధ్యక్షుడు మిఖైల్ గోర్బచెవ్ 2-3-1931; మహా కవి శ్రీశ్రీ 2-1-1910; సినీకథా రచయిత చిన్నికృష్ణ 2 జనవరి; ప్రముఖ హిందీ నటుడు అజయ్‌దేవగన్ 2-1-1969; బెంగాలీ ఫిలిం దర్శకుడు సత్యజిత్‌రే 2-5-1921; మ్యూజికల్ డైరెక్టర్ ఇళయరాజా 2-6-1943; నటి సోనాక్షిసిన్హా 1-6-1787; నటి గౌతమి 2-7-1968; నటుడు కృష్ణభగవాన్ 2-7-1965; నటుడు షారూఖ్‌ఖాన్ 2-11-1965; ఫ్రాన్స్‌రాణి మేరీ అంటోనెట్ 2-11-1755; కర్ణాటక మాజీమంత్రి గాలి జనార్దనరెడ్డి 11-1-1967; విద్యుత్ పరికరాల్ని కనుగొన్న థామస్ అల్వా ఎడిసన్ 11-2-1869; షిర్డిసాయి పుణ్యజన్మదినం (డా.వేదవ్యాస్ పరిశోధన) 11-2-1858; సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే 11-4-1827; అలనాటి గాయకుడు మదన్‌లాల్ మోహన్‌సైగల్ 11-4-1904; కస్తూరిభాగాంధి 11-4-1869; బీహార్ మాజీ ముఖ్యమంత్రి లల్లూప్రసాద్ యాదవ్ 11-6-1948; సంగీత దర్శకుడు మణిశర్మ 11-7-1964; బాలీవుడ్‌హీరో సునీల్‌శెట్టి 11-8-1961; పాకిస్తాన్ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్ 11-8-1943; గురువర్యులు ఎక్కిరాల రామకృష్ణాచార్యులు 11-8-1926; అమితాబ్‌బచ్చన్ 11-10-1942; జానపద చిత్ర నిర్మాత, దర్శకుడు విఠలాచార్య 20-1-1920; సినీహీరో,నిర్మాత కృష్ణంరాజు 20-1-1940; టిడిపి సుప్రీమో చంద్రబాబునాయుడు 20-4-1950; జూనియర్ ఎన్టీఆర్ 20-5-1983; సిరివెన్నెల సీతారామశాస్త్రి 20-5-1955; కంచి శంకరాచార్య చంద్రశేఖరస్వామి 20-5-1894; గిన్నిస్ అవార్డు సాధించిన మహిళా దర్శకురాలు విజయనిర్మల 20-2-1946; సియంఆర్ అధినేత చందన మోహనరావు 20-1-1943; రాజీవ్‌గాంధి 20-8-1944; మైసూర్ సింహం టిప్పు సూల్తాన్ 20-11-1950; అక్కినేని నాగేశ్వరరావు 20-9-1924; హాస్య నటుడు రాజబాబు 20-10-1938; ధర్మవరపు సుబ్రహ్మణ్యం 20-9-1954;సినీ గీతరచయిత వేటూరి సుందర్రామూర్తి 29-1-1936; మాజీ ప్రధాని మొరార్జీదేశాయ్ 29-2-1896; ప్రముఖ చిత్రకారుడు రాజారవివర్మ 29-4-1849; బిగ్‌బుల్ హర్షద్

మెహతా 29-7-1954; సినీగీత రచయిత ఆచార్య సి.నారాయణరెడ్డి 29-7-1931; హీరో విశాల్ 29-8-1977; కుష్బూ 29-9-1970; హిందీ హాస్యనటుడు మహమూద్ 29-9-1932; నిర్మాత, నటుడు నాగబాబు 29-10- 1961; సినీకవి పింగళి నాగేంద్రరావు 29-12-1901; రాజేష్‌ఖన్నా 29-12- 1962; జపాన్ మాజీ చక్రవర్తి హీరో హిటో 29-4-1901;

3,12,21,30 గురు సంఖ్యల్లో పుట్టినతేది ఫలితాలు

(కారకత్వం : జ్ఞాన కారకుడు, విద్యాప్రదాత)

గురుప్రార్థన : దేవానాంచ ఋషీనాంచ గురు కాంచన సన్నిభం
బుద్ధిమంతం, త్రిలోకేశం, తం నమామి బృహస్పతిం.

(21సార్లు)

జ్ఞాన,కర్మ,ఉపాసనామార్గాలు, త్రివిధ మార్గాలు. శంకర, రామానుజ, మధ్వాచార్యులు త్రిమతాచార్యులు, సత్వ, రజో, తమోగుణాలు త్రిగుణాలు, భూత, భవిష్యత్, వర్తమానాలు, త్రికాలాలు. గంగా, యమునా, సరస్వతులు త్రివేణీ సంగమ నదులు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు, సృష్టి, స్థితి, లయకారకులు ఇలా మూడో సంఖ్యా ప్రాముఖ్యతను గురించి ఎన్నైనా చెప్పవచ్చు. సూర్యుడి తర్వాత అంతటి ప్రాముఖ్యాన్ని వహించే గ్రహం బృహస్పతి. ఇది ఒక అదృష్టగ్రహం.

మనిషి మనుగడ సాగాలంటే బుద్ధి, వివేకం ఎంతైనా అవసరం. అతడి మేధస్సు వికసించాలంటే విద్య పాత్ర గణనీయం. విద్యలేనివాడు వింత పశువు అంటారు. సూర్యుడు ఆత్మకారకుడు. చంద్రుడు మనస్సు కారకుడు. గురువు విద్యాబుద్ధుల కారకుడు. ఏదైనా, ఎవరికైనా గురుముఖతా రావాలి. జీవకారకుడు, పుత్రకారకుడు, జ్ఞానదేవుడైన గురువును సంఖ్యలలో మూడో సంఖ్యకు చెందినవాడని చెప్పడం ప్రాచీన సంఖ్యా మహర్షుల విజ్ఞతకు చిహ్నం, ఎంతైనా సమంజసం.

'3' సంఖ్య వారి ఆకారం

వీరు నార్మల్ హైట్‌గా ఉంటారు. గంభీరంగా, గుంభనంగా కన్పిస్తారు. గుండ్రంగా ఎత్తుగా ఉన్న నొసలు, కొంచెం పిల్లికళ్లలాంటి పచ్చని కనుపాపలు కలిగిన వారు, తలవెంట్రుకలు ఎక్కువగా ఉండవు. విశాలమైన వక్షస్థలం, ఆకర్షణీయమైన దేహం, ఆహార విహారాల విషయంలో జాగ్రత్తగా లేకపోతే స్థూలకాయం వచ్చేస్తుంది. పొట్ట పెరుగుతుంది.

గుణ స్వభావాలు

వీరిలో స్వాతంత్ర మనోభావాలు అధికం! ఇతరుల ఆధీనంలో ఉండడంగాని, పరాయి వ్యక్తుల అభిప్రాయాల్ని అనుసరించడం కాని వీరికి నచ్చదు. రాజకీయాల కన్నా, పారమార్థిక విషయాలే ఎక్కువ ఇష్టం. అధికమైన బుద్ధి సామర్థ్యం కలవారు కావడంవల్ల మంచి ఆలోచనతో ఇతరులకు సలహాలిస్తారు. కంపెనీలకు, పరిశ్రమలను, ప్రభుత్వాన్ని గురుతర బాధ్యతను వహించి నడిపిస్తారు. మాటలలో చాకచక్యంవల్ల అందర్నీ ఆకర్షిస్తారు. సత్ప్రవర్తన, సదాచారం, ఆధ్యాత్మిక చింతన, ఎక్కువగా ఉంటాయి. ఆత్మగౌరవం, కరుణ, సానుభూతి మాటల్లో వ్యక్తమైనా, అందరూ తన మాట వినాలనే కోరిక అధికంగా ఉంటుంది.

నీతి నియమాలు,కాలనియమాలు, క్రమశిక్షణ పాటించాలని కోరుకుంటారు. తాము వాటిని పాటిస్తూ ఇతరులతో పాటింప చేస్తారు. అలా పాటింపచేయడంలో ఒకోసారి 'అతి' ప్రదర్శించి చాలామందికి శత్రువులవుతారు. ఇతరుల్ని డామినేట్ చేసే గుణం చాలామందికి ఉంటుంది. వీరికి శ్రమలూ, కష్టాలూ అంతగా వుండవు. ఒకవేళ వచ్చినా ఎక్కువకాలం ఉండవు. బుద్ధిబలంతో దేన్నైనా పరిష్కరించుకుంటారు. కొంతమంది ధార్మిక సంస్థ లకు ట్రస్టీలుగా ఉంటారు.ఇతరుల తగాదాలు తీర్చే వారుగా ఉంటారు. మహనీయుల భక్తి ప్రసంగాలు, సత్కథా, హరికథా శ్రవణం, యజ్ఞయాగాదులు చేయడమంటే, వినుటఅంటే ఆసక్తి. వీలైతే వీరే వాటిని ఆర్గనైజ్ చేస్తారు. మంచి లాయర్లు, జడ్జీలు, గ్రంథాలయ కర్తలు అవుతారు.

దాదాపు అన్ని రంగాల్లోనూ వీరు విస్తరించి ఉండడం ఆశ్చర్యం కలిగించే విషయమే. విద్యారంగం వీరికి అతికీలక రంగం.గురుగ్రహం జ్ఞానకారకం కావడంతో ఈ తేదీల్లో పుట్టిన చాలామంది టీచర్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు, వైస్ ఛాన్సలర్స్ అవు తారు.విద్యాలయాలు స్థాపిస్తారు. టీచర్, బి.ఇడి. ట్రైనింగ్ ఇన్సిటిట్యూట్‌ను నిర్వహి స్తారు. ఉద్యోగాలకై ఇచ్చే శిక్షణాలయాల్లో వీరి పాత్ర అధికం. వేద పాఠశాలల్లో గురువులు; దేవాలయాల్లో పూజారులు, గ్రంథాలయ ఉద్యోగులు, మత సంస్థల, మఠాధిపతులు, దేవదాయ శాఖల్లో కమీషనర్లు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, వివిధ శాఖల్లో ఉద్యోగులు, ఇంకా పేరొందిన జ్యోతిష్కులు, పంచాంగ కర్తలు, వివిధ పుస్తకాలు వ్రాసేవారు. ముద్రణాకర్తలు, ఈ సంఖ్యల్లో పుట్టినవారు విజయబావుటా ఎగరవేస్తు న్నారు. రాజకీయరంగంలో కూడా ప్రకాశిస్తున్నారు. ఈ సంఖ్యల్లో పుట్టిన స్త్రీలు మరింత అదృష్టవంతులు. భర్తలను తమ చెప్పుచేతల్లో ఉంచుకుంటారు. తమమాట వినేట్టు చేస్తారు. సాధారణంగా మంచి సుగుణాలు కలిగిఉంటారు. దైవభక్తి తత్పరులు. వీరిలో స్వార్థంప్రవేశించకూడదు. ప్రవేశించినా, నింగిఅంచుల్ని తాకకూడదు. తాకితే మాత్రం వీరి ఆలోచనలు భయంకర రూపుదాలుస్తాయి. నీతి నియమాలు, ధర్మం లాంటివి వీరికి గుర్తుండవు. డబ్బు, ఆస్తి,పాస్తులు, స్వసుఖం కోసం కొంతమంది ఎంతకైనా తెగిస్తారు. బుధగ్రహ సంపర్కం అగ్గికి ఆజ్యం పోస్తుంది. ఇలాంటి వారు

ఎక్కువగా గురు సంఖ్యల్లోనూ జూన్,సెప్టెంబర్ బుధాధిక్య మాసాల్లోనూ పుట్టిన వారవుతారు.

నెగిటివ్ గుణాలు

వీరిలో కొంతమందికి చదువు సరిగ్గా ఒంటపట్టదు. భగవంతుడంటే భక్తి ఉండదు. ఆచార వ్యవహారాల్ని పాటించరు. బద్దకిస్తులవుతారు. మద్యపానం చేస్తారు. స్త్రీలపై ఆసక్తితో చెడుదారులు పడతారు. తల్లితండ్రుల, హితుల మాటలు తలకెక్కవు. డబ్బు గడించడానికి దుర్మార్గాలు చేయడానికి సైతం వెనుకాడరు. దేవుడి సొమ్ము అపహరిస్తారు. ఆస్తులు కూడబెట్టే క్రమంలో కొంతమంది స్త్రీలు నైతిక విలువలకు తిలోదకాలిస్తారు. గొడవలాడే మనస్తత్వం, కుత్సితమైన ఆలోచనలతో మునిగితేలు తుంటారు. సకల వ్యసనాలకు లోనవుతారు.

ఆర్థిక పరిస్థితి

చాలామంది ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా ఉంటుంది. కలిగినవారి కుటుంబంలో పుట్టడం వల్ల బాల్యం నుండి కూడా ఎట్టికొరతా, లోటులేని జీవితం సంప్రాప్తమవుతుంది. తమది, పరాయి వాళ్ళది అనే తేడాలేకుండా ఎప్పుడూ డబ్బు చేతిలో ఉంటుంది. స్వంత ఉద్యోగం ద్వారా, భార్య ఉద్యోగం ద్వారా కూడా ఆర్థిక పరిపుష్టి ఉంటుంది. తల్లిదండ్రుల నుండి వంశపారంపర్య ఆస్తుల్ని పొందుతారు. ఇవిలేనివారు స్వశక్తివల్ల సంపాదించుకుంటారు. మరికొంత మందికి షేర్లు, సినిమాలు తీయడం, రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల కూడా ధనలబ్ధిఉంటుంది.

దాంపత్య జీవితం

సాధారణంగా పెళ్లికి ముందే చాలామందికి ప్రేమ వ్యవహారం ఉంటుంది. అలాంటివి పెళ్లి వరకురావడం కష్టం. కారణం, వీరు తల్లిదండ్రుల, కటుంబ సభ్యుల మాటలకే విలువిస్తారు కనుక. వీరికి భార్యగా వచ్చే స్త్రీ, రూపవతిగానూ, సంపాదనపరురాలిగానూ, భర్తను, పిల్లల్ని ప్రేమించేదానిగాను ఉంటుంది. కాని అత్తమామల సేవలంటే నిర్లక్ష్యం వహిస్తుంది. తొలినాళ్లు భర్త గ్రిప్‌లోకి వెళ్ళి, రాను రాను తన గ్రిప్‌లోకి లాక్కొనే చాతుర్యం వీరిలో ఉంటుంది. భర్తవద్ద, అత్తారిం ట్లోనూ ఆధిక్యత చూపాలనేకాంక్ష ఉంటే తల్లిదండ్రులు టార్గెట్ అవుతారు. డబ్బుకోసం లేని అబద్ధాలైన ఆడి, రాబట్టుకుంటారు. కావాలనే భర్త, అత్తమామల్ని పుట్టింట్లో దుర్మార్గులుగా చిత్రీకరిస్తారు. కొంతమంది భర్తలకు తెలీకుండా రహస్య బాంక్ అకౌంట్ మెయిన్‌టైన్ చేస్తారు. అలాగే కొంతమంది పురుషులకు పరాయిస్త్రీ ఆసక్తి ఉంటుంది. ఏదేమైనా పైకి మాత్రం భార్యభర్తలు అందరికీ అన్యోన్యంగా కన్పిస్తారు.

వృత్తి వ్యాపారాలు

ఒక ఎకానిమిక్స్ ప్రొఫెసర్‌కి ఆ రంగంలో నోబుల్ బహుమతి వస్తుందని ఎవరైనా ఊహించగలరా? ఆధన్యతపొందింది3-11-1933లో పుట్టిన అమర్త్యాసేన్.

విశాఖపట్నంలో ప్రతిష్ఠాత్మకమైన గీతం యూనివర్శిటీ ఉంది. దీని అధినేత ఎంవివిఎస్ మూర్తిగారు 03 జూలైలో పుట్టారు. గతంలో టిడిపి, ఎంపిగా ఉన్నారు. అంటే విద్యారంగం. విద్యారంగంలో ఏ పొజిషన్ అయినా వీరికి ఓకే. ఈ రంగం అంటే గురు సంఖ్యల వారికి అధికంగా ప్రాణాధారం. వీరి ప్రధమ ప్రముఖ వృత్తి, వ్యాపారం, ఎడ్యుకేషన్ ఫీల్డ్.

తెలుగు సినీరంగంలో 3-7-1918లో పుట్టిన నట లిజెండ్ ఎస్వి. రంగారావు గార్ని ఎవరు మర్చిపోగలరు? పౌరాణిక పాత్రల్లో నెం.1 సాంఘిక పాత్రల్లో కూడా అదే ఇన్వాల్వ్మెంట్! నాదీ ఆడజన్మే, చదరంగం లాంటికొన్ని సినిమాలు కూడా తీసారు. తెలుగు వెండితెర మీద వెలుగులు విరజిమ్మిన మరో కథానాయికి. 3-8-1948 లో పుట్టిన వాణిశ్రీ. చిన్న పాత్రలనుండి క్రమేపీ ఎదిగి హీరోయిన్గా ప్రకాశించింది. నిర్మాతగా కొన్నిచిత్రాలు నిర్మించింది. సినీహీరోయిన్గా సుస్థిరస్థానం ఏర్పర్చుకున్న అత్యంత టాలెంటెడ్ నటి జమున 30-8-1936లో పుట్టారు. మోస్ట్ హైలీ పైడ్ సూపర్స్టార్ రజనీకాంత్ 12-12-1950లో పుట్టారు.నిన్న మొన్నటి అల్లరి నరేష్ (30-6- 1983) అందాల స్టార్ తమన్నా (21-12-1989) బాలీవుడ్ హాట్ హీరోయిన్ కరీనా కపూర్ (21-9-1980) ప్రస్తుతం బాలీవుడ్ సినీరంగంలో మెరుపులు మెరిపిస్తున్న ఏక్టర్, కోరియాగ్రాఫర్, డైరెక్టర్ ప్రభుదేవా (3-4-1973) లాంటివారు ఇస్తున్న అజ్ఞాత సందేశం ఒకటే. ఈ సంఖ్యల్లో పుట్టినవారు సైతం తమలాగే సినీఫీల్డ్లో షైన్ కాగలరని.

ఇప్పుడు రాజకీయరంగంలోకి వెల్దాం. తమిళనాడు రాజకీయాల్లో ఎప్పుడూ చక్రం తిప్పే డియంకె పార్టీ సుప్రీమో కరుణానిధి 3-6-1924లో పుట్టారు. మొన్నటి దాకా మనమధ్యే సినీహీరోయిన్గా వెలిగిన జయప్రద (3-4-1962) ఇప్పుడు ఉత్తర్ప్రదేశ్ రాంపుర్ నియోజకవర్గం ఎం.పి. 12-1-1940లో పుట్టిన వీరప్ప మొయిలీ ప్రముఖ కేంద్రమంత్రి. నేషనల్ కాంగ్రెస్పార్టీ ఛీప్ సోనియాగాంధీకి రాజకీయ సలహాదారు అహ్మద్పటేల్ (21-8-1949) రాజ్యసభ ఎం.పి. కూడా. గత రైల్వే మంత్రి మల్లిఖార్జున కార్గే 21-7-1942లో పుట్టారు. గురు సంఖ్యల్లో పుట్టిన వారు రాజకీయాల్లోకి వచ్చి మోస్ట్ సక్సస్కావొచ్చు.

ఇక వైద్యరంగం. ఒక డాక్టర్ మంచి మెడికల్ పుస్తకాల రచయితగా గుర్తింపు పొందిన డా. జి.సమరం 30-7-1939లో పుట్టారు.

ఇక న్యాయరంగం. ఒక మంచి లాయర్గా, ఎన్నో వైవిధ్య కథలు,నవలలు వ్రాసిన సుప్రసిద్ధ రచయితగా ప్రసిద్ధిపొందిన రాచకొండ విశ్వనాధశాస్త్రి 30-7-1922లో పుట్టారు. 12-5-1951లో పుట్టిన మాజీ టిడిపి స్పీకర్ యనమల రామకృష్ణుడు న్యాయవాది, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి.

ఇక రక్షణరంగం. మాజీ కేంద్ర రక్షణమంత్రి జార్జ్ పెర్నాండెజ్ 3-6-1930లో పుట్టారు. ఆర్మీ,నేవీ, ఎయిర్పోర్స్ బలగాలు రక్షణమంత్రి ఆదేశాలకు లోబడి పని

చేస్తాయి. ఎయిర్ మార్షల్ జెరాల్డ్ ఎర్నస్ట్ గిట్స్ 3-9-1896లో పుట్టారు. మాజీ పాకిస్తాన్ ఆర్మీ జనరల్ ప్రెసిడెంట్ జియా ఉల్ హక్ 12-8-1924లో పుట్టారు.

ఇక సైంటిఫిక్ రంగం. 3-3-1847లో పుట్టిన అలగ్జాండర్ గ్రహంబెల్ టెలిఫోన్‌ను కనుగొన్న శాస్త్రజ్ఞుడు. సైన్స్ మహర్షి, గత భారత ప్రధాని శాస్త్రసలహా మండలి అధ్యక్షుడు డా. చింతామణి నాగేశ్వర రామచంద్రరావు 30-6-1934లో పుట్టారు. 51 విశ్వవిద్యాలయాల డాక్టరేట్లు, 50 పుస్తకాల స్వీయరచన, 1500 పరిశోధనా పత్రాలు సమర్పించిన సైన్స్ లిజెండ్. అణ్వస్త్రశాస్త్ర పితామహ ఎర్నస్ట్ రూథర్‌పార్డ్ 30-8-1871లో జన్మించారు.

ఇక ఆధ్మాత్మిక రంగం. స్వామివివేకానంద. 12-1-1863లో మాజీ మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రిణి, ప్రస్తుత కేంద్ర జలమంత్రి, సన్యాసిని ఉమాభారతి, 12-5-1897లో పుట్టిన శుద్ధానంద భారతి, భగవాన్ రమణమహర్షి 30-12-1879; జైనమహవీరుడు 12-4-599 బిసి. ఆధ్యాత్మిక సంపద భారతదేశానికున్న గొప్ప వరం.

గురు సంఖ్యలవారు అన్ని రకాల ఉద్యోగ, వృత్తుల్లోకి వచ్చి షైన్ కావొచ్చు అనేది పై విస్తృత ఉదాహరణల అంతరార్ధం అని గ్రహించాలి.

ఆరోగ్యం

చర్మవ్యాధులు, ఒబెసిటి (స్థూలకాయం) జాండిస్, నరాల దౌర్భల్యం, మోకాళ్ల వాతం, కీళ్లనొప్పులు, శీతల వ్యాధులు, కడుపులో అజీర్ణం, గేస్, రక్తప్రసరణ దోషాలు, గుండెనొప్పిలాంటి అనారోగ్యాలు వీరి కుంటాయి. వీరి శరీరానికి మంచి మూవ్ మెంట్ ఉండాలి. అదేపనిగా కూర్చొని పనిచేయడం మంచిదికాదు. భోజనం, దేహభ్యాసం తప్పనిసరి. కనీసం రోజుకి 5 కి.మీ. దూరం (అప్ & డౌన్) నడవాలి. లిఫ్ట్‌బదులు మెట్లెక్కి దిగాలి.

ఆహారం

వెన్నతీసిన మజ్జిగ, పాలు, నూనె వేయని గోధుమ పుల్కాలు, అన్నిరకాల కూరగాయలు, ఆకుకూరలు, అధిక టమాటా వాడకం, ఫ్రూట్స్‌లో బొప్పాయి, నారింజ, స్ట్రాబరీ, ఫైనాపిల్, ద్రాక్ష, నిమ్మరసం వంటివి ఆహారంలో తీసుకుంటే ఒళ్లు తేలికపడి ఆరోగ్యంగా ఉంటారు. రెండుపూటలా అన్నం కన్నా, రాత్రి అన్నం మానివేయడం శ్రేయస్కరం. పార్టీల కెళ్లినా లైట్‌గానే తినాలి. ఆల్కహాల్, నెయ్యి, ఛీజ్, నాన్‌విజ్‌లకు దూరంగా లేకపోతే హార్ట్ అటాక్ ముప్పును ఎదుర్కోవాల్సి ఉంటుంది.స్థూలకాయం వస్తుంది.

గురువు దేశం

ఈశాన్యం బృహస్పతికి చెందిన దిక్కు. అన్ని దేవాలయ, ప్రార్ధనా స్థలాలు, జ్ఞానపీఠాలు, విద్యాలయాలు, వేద పాఠశాలలు గురునిలయాలు. గురు సంఖ్యల

వారు ఈశాన్యాన్ని చూస్తూ కార్యాలయంలో పనిచేసుకోవాలి. ఈశాన్యంవైపు నుంచి బయటకు వెళ్లాలి. ఈ దిక్కులో లేవట్రి కొంతమందికుండడం చూసాను. ఇది పరమ దోషం. అష్టకష్టాల మయం. ఆ ఇంటియజమాని త్వరగా మరణిస్తాడు.

గురువు రత్నం

పుష్యరాగం (తెలుపు) కనక పుష్యరాగం (లైట్ తేనెరంగు) ఇవి బృహస్పతి అదృష్ట రత్నాలు. వీటిని బంగారంలో ఉంగరంలో పొదిగించాలి. ఉంగరం వెనుక ఎలాంటి అచ్చాదన ఉండకూడదు. దీన్ని కుడిచూపుడు వ్రేలికి గురువారం ధరించాలి. షిర్డిసాయి బాబా ముద్ర ఉన్న బంగారు ఉంగరం ధరిస్తే కూడా మంచిదే.

గురువు వర్ణం

గురువును సంబంధించిన అదృష్టవర్ణం వయలెట్‌రంగు. ఆ తరువాత రంగు పసుపు, ముఖ్యమైన సందర్భాల్లో శుభకార్యాలు చేసే రోజు, ఉద్యోగ పరీక్షలు వ్రాసే రోజు, ఇంటర్వ్యూలకు వెళ్లే రోజు, ఇంకా పెళ్లి చూపులు వగైరా మంచి కార్యాలకు ఈ రంగు దుస్తులు వాడాలి. ఇంటికి వయిలెట్ కలర్ రంగు వేయాలి. నలుపురంగు ప్రతికూల ఫలితాన్ని ఇస్తుంది.

అనుకూల తేదీలు

3,1,9 వీరి అనుకూల తేదీలు. 3,12,21,30, 9,18,27, 1,10,19,28 తేదీల్లో వీరు ముఖ్యమైన పనులు చేస్తే, కార్యానుకూలత అనుకున్న ఫలితాలు సాధిస్తారు.

ప్రతికూల తేదీలు

4,5,6,7,8 వీరికి ప్రతికూల తేదీలు. '5'వ సంఖ్యాధిపతి బుధుడు '6' సంఖ్యాధిపతి శుక్రుడు గురువుతో విభేదిస్తాడు. ఇక 4 (రాహువు) 7 (కేతువు) రాక్షసగ్రహాలు. దేవతలగురువైన బృహస్పతికి వీరితో పొత్తుండదు. ఈ తేదీల్లో రొటీన్ పనులే తప్ప ఇంపార్టెంట్ పనులు చేయడం అనుకూల ఫలితాల్ని ఇవ్వదు.

అదృష్ట ఆధారసంఖ్యలు, అదృష్ట పేరు సంఖ్యలు

పుట్టిన సంఖ్య 3,12,21,30 గా ఉన్న వారికి ఆధారసంఖ్యలుగా '6' సంఖ్య తప్ప కొన్ని అధిక అనుకూలంగాను, మరికొన్ని ఓమోస్తరు అనుకూలంగానూ ఉన్నట్టు ప్రాక్టికల్‌గా చూస్తే బోధపడుతుంది. ధియరీలకు ప్రాక్టికల్స్‌కు తేడా ఉంటుంది.

జన్మసంఖ్య 3 ఆధార సంఖ్య 1

గురువుతో సూర్యుడి కలయిక అదృష్టమైంది. ఇవి పరస్పర స్నేహగ్రహాలు.

(ఎ) క్రికెట్ వీరుడు హర్భజన్‌సింగ్ పుట్టినతేది 3-7-1980; పుట్టినతేది కూడితే 3+7+1+9+8+0=28=2+8=10=1 ఆధారసంఖ్య. 3జన్మ సంఖ్య - ఆధారసంఖ్య 1.

Harbajan Singh = 51221115 31535 = 35 = 3+5=8

ఈ పేరున్న క్రికెటర్ గురించి ప్రత్యేక వివరణ అవసరం లేదు. పేరుసంఖ్య ప్రతికూలంగా ఉంది. ఇది దురదృష్టాన్ని కల్గిస్తుంది. పేరు సంఖ్యను సరిచేసుకుంటే భవిష్యత్తు మరింత ఉజ్జ్వల మవుతుంది.

(బి) సంగీత దర్శకుడు రమేష్‌నాయుడు పుట్టినతేది 3-9-1933.

3+9+1+9+3+3=28=2+8=10=1 ఆధారసంఖ్య 3-1 కాంబినేషన్.

Ramesh Naidu 214535 51146 =37 3+7=10

తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో రమేష్‌నాయుడుకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన కట్టిన స్వరాలు ఎంతో మృదుమధురంగా ఉంటాయి. ఆయన హార్మోనీ ఎక్కడ కంది పోతుందో అన్నంత సుతారంగా మీటల్ని నొక్కుతారు, అన్నారు బాలు. శివ రంజనీ నవరాగిణి, జోరుమీదున్నావు తుమ్మెద, అభినవతారవో, నవమినాటి వెన్నెల నీవు లాంటి ఆయన ఎన్నో పాటలు మనసును సేద దీరుస్తాయి. 'చందన' అనే చిత్రంలో స్వీయ సంగీత దర్శకత్వంలో రామచక్కని బంగారు బొమ్మా అనే పాటను శ్రోతలు మర్చిపోరు. ఈ పాటలో ఆయనే స్వయంగా భావస్ఫోరకంగా పాడడం విశేషం. అలా ఆయన గొంతువినే అవకాశం దక్కింది.

జన్మసంఖ్య 3 ఆధారసంఖ్య 2

ఇది అధికంగా సినీరంగాన విజయం ఇచ్చేకాంబినేషన్. సాహిత్య, నటన గాన రంగాల్లో ఇది విశేష ఫలితాల్ని ఇస్తుంది. జల ఆధారిత ఉద్యోగాలు సైతం వీరిని వరిస్తాయి.

(ఎ) ప్రముఖ నటుడు ఎస్వీరంగారావు 3-7-1918.

3+7+1+9+1+8=29=2+9=11 '2' ఆధారసంఖ్య. 3-2 కాంబినేషన్. ఆంధ్రులకు పరిచయం అక్కర్లేని మేటి నటుడు. పౌరాణిక పాత్రల్లో దిట్ట. 'పాతాళ భైరవి'లో మాంత్రికుడి వేషం. ఆ పాత్ర విచిత్ర సంభాషణ ఉచ్చారణ, మాయాబజార్‌లో ఘటోత్కచుడి వేషం. భక్త ప్రహ్లాదలో హిరణ్యకశిపుడువేషం, సంపూర్ణ రామాయణంలో రావణుడి వేషం. ఇలా ఎన్నో ! ప్రముఖ నటి అంజలీదేవిని సినీరంగానికి రమ్మని ప్రోత్సహించిందీ,రత్నకుమారి అనే పేరును మార్చి వాణిశ్రీ అన్నపేరును సజెస్ట్ చేసిందీ ఈ మహనటుడే అంటారు.

S V Ranaga Rao 3 6 21531 217 = 31 రాహుసంఖ్య.

రాహుసంఖ్యలో పేరు ప్రత్యేకంగా సినీరంగంలో విజయం ఇవ్వగలది. ఈ రోజు ఆయన మనమధ్య లేకపోయినా, ఆయన పాత్రలుసదా మనకు ఆయన్ని గుర్తు చేస్తునే ఉంటాయి.

(బి) ప్రముఖ సినీసింగర్ శంకర్‌మహదేవన్ 3-3-1967

3+3+1+9+6+7=29 = 2+9= 11 = 2 3-2 కాంబినేషన్.

'మంజునాధ' చిత్రంలో గుక్క తిప్పుకోలేని ఒక శివస్తుతి గానం వుంది. 'మహా ప్రాణదీపం. శివం శివం. అన్నది ఆ పాట. ఆ పాట ఆంధ్రదేశాన్ని శివైక్యం చేసింది. శివ భక్తితో మనసుల్ని ఊర్రూత లూగించింది. ఆ పాట అంత గొప్పగా పాడిన గాయకుడు శంకరమహదేవన్.

Sankar Mahadevan 315212 415145615 = 46 పేరు సంఖ్య ఇది సూర్య సంఖ్య. 3-2-1. అన్నది ఒక గొప్ప అదృష్ట కాంబినేషన్. అన్ని భాషల్లో వేలాది పాటలు పాడుతున్న ఈ గానగంధర్వుడు అదృష్టవంతుడు కాదని ఎవరనగలరు.

జన్మసంఖ్య - 3 ఆధారసంఖ్య 3 (హైలైట్)

ఇది త్రిబుల్ కలయిక. అసలు ఒక గురువే అత్యంత శుభుడు. మరి ఆయన ప్రభావం రెండింతలయితే? ఒక రజనీకాంత్ అవుతాడు. గురుభక్తితో పులకించి పోతాడు.

Rajani Kanth 211151 21545 = 28 = 2+8=10=1

బెంగుళూరులో శివాజీరావ్ గైక్వాడ్ అనే ఒక సామాన్య బస్ కండక్టర్. చెన్నై వస్తాడని సినిమా నటనలో శిక్షణ తీసుకొని శిలనుసైతం శిల్పంగా మార్చే దర్శకుడు బాలచందర్ చేతిలో సినీ పరిశ్రమలో విజయుడిగా నిలబడతాడని ఆ రోజుల్లో ఆయనకు తెలీదు. కాని విధి వ్రాత చేసిందదే. గురురాఘవేంద్రస్వామి ఆయన నమ్మిన గురుదైవం. దేవుడ్ని మనసా వాచా నమ్మినవాడు చెడిపోడంటూ ఈ సామాన్యుణ్ని అసామాన్యుడిని చేసింది. సూపర్‌స్టార్‌గా మార్చింది ఆ గురుదైవమే. శివాజీ రావు గైక్వాడ్ రజనీకాంత్ అయ్యాడు. కోట్లాది రూపాయలు సంపాదించినా గురు దైవాన్ని విడిచిపెట్టలేదు. ఢిల్లీ సమీపాన 'ద్వారాహట్' అనే ప్రాంతానికి 18 కి.మీ. దూరంలో ఉన్న 200 ఏళ్లుగా సజీవుడిగా ఉన్న గొప్పస్వామి అవతార్‌బాబా వద్దకు, తన సినిమా రిలీజ్‌కు ముందు మంచుకొరికే చలిలో సైతం హిమాలయాల్ని సందర్శ నం చేసి, మంట రాజేసుకుని మరీ గురుభజన చేస్తాడు. ధనం పొగరు, సూపర్‌స్టార్ ఇమేజ్ ఏమాత్రం తలకెక్కని నిరాడంబరుడు. చాలామంది ఆయన్నిచూసి గురుపాఠం, గుణపాఠం నేర్చుకోవాలి. ఆయన పుట్టినతేది 12-12-1950.

1+2+1+2+1+9+5+0=21=2+1=3. 3 - 3 అద్భుత కాంబినేషన్. డేటాఫ్ బర్త్‌లో ముగ్గురు గురు సంఖ్యలు పేరులో ఒక సూర్యసంఖ్య=ఒక రజనీకాంత్.

(బి) మనదేశపు ఉపాధ్యాయులకు అంతర్జాతీయ ఖ్యాతి దక్కడం చాలా అరుదైన విషయం. ఇక అత్యంత ప్రతిష్టాత్మకమైన, ఖరీదైన నోబుల్ బహుమతీ వరిస్తే? ఆనాడు ఒక గొప్ప కావ్యం గీతాంజలికి నోబుల్ బహుమతిని తీసుకున్నవారు ఆచార్య రవీంద్ర గురుదేవులు. ఈనాడు ఆర్థిక పాఠాలకు మరోసారి నోబుల్ బహుమతిని

భారతదేశానికి సంపాదించి పెట్టారు ఆచార్య అమర్త్యసేన్. ఇద్దరు బెంగాలీలు కావడం కూడా ఆశ్చర్యమే.

Amarthya Sen 14124511 355 = 32 (బుధసంఖ్య)

ఆయనపుట్టినతేది 3-11-1933=21=2+1=3.

ఇదొక త్రిబుల్ జూపిటర్ కాంబినేషన్ మహత్యం. ఆర్థిక సంబంధమైన పాఠాలకు ఆద్యుడు బుధుడే. ఎంత కరెక్ట్ న్యూమరాలజీ సింక్! ఆయన పేరు గొప్ప అదృష్ట బుధ సంఖ్యలో ఉంది. ఈ ఇద్దరి మహానుభావుల గురించి వ్రాయడంలో నేను గురుసేవచేసి పునీతుడయ్యాను. లేకపోతే నేను జ్యోతిషం మీద అందరూ మెచ్చే పరిశోధనా పుస్తకాలు వ్రాయడమేమిటి? ఇది పూర్తిగా గురు కృపే.

జన్మసంఖ్య 3, ఆధారసంఖ్య 4

3 గురువు జ్ఞానకారకుడు. 4 రాహువు ఛాయాగ్రహంగా గురు ప్రభావాన్ని మరింత పెంచుతాడు. మరో ప్రక్క నటీనటుల ఛాయ ఆధారంగా తీసే సినీరంగపు ఫలాన్ని అందిస్తాడు.

గొప్ప భారతీయ ఆధ్యాత్మిక గురువు స్వామి వివేకానంద పుట్టినతేది 12-1-1863 = 22 = 2+2=4. ఆధారసంఖ్య. ఇది 3-4 కాంబినేషన్.

భారత జాతిని మేల్కొలిపిన ఒక మహధీరోదాత్తుడు ప్రపంచ మత మహాసభల్లో ఆధ్యాత్మిక ప్రసంగంతో భారతదేశంపై పాశ్చాత్యుల దృష్టి మార్చినవాడు. కలకత్తా దక్షిణేశ్వర్ కాళీమాత గుడిలో స్వయంగా ఆ దేవిని దర్శించి, మాట్లాడగలిగిన రామకృష్ణ పరమహంస శిష్యుడు.

Swamy Vivekananda 36141 61652151541 = 52 = 5+2=7

ఆధ్యాత్మిక మార్గంలో కేతువు మోక్షకారకుడు. ఆయన సంఖ్యలో స్వామి పేరు ఉండడం శరీరాన్ని పులకరింపచేసే గొప్ప విశేషం. ఇటీవలే కలకత్తా వెళ్లినపుడు కాశీపుర్ ప్రాంతంలో ఉన్న మహనీయుడు రామకృష్ణపరమహంస స్వగృహాన్ని సందర్శించే మహాభాగ్యం దక్కింది. ఆ గృహ ఆవరణలో ఉన్న మామిడిచెట్టు క్రింద వివేకనందులవారు ధ్యాన సమాధిలో మునిగిపోయే వారని తెలిసి చాలా శ్రద్ధా భక్తులతో ఆ ప్రాంతాన్ని తిలకించాను. ఇక రామకృష్ణ పరమహంసల వారు నివసించిన ఇంటిలో క్రిందహాలు భాగంలో నిత్యం భజనలు జరుగుతాయి. మేడ మీద వారి పడకగది ఉంటుంది. ఒక తెల్లటి దుప్పటి కప్పి ఉన్న పరుపు నేలమీద ఉంటుంది. దాని మీదే స్వామి పడుకునేవారట. అక్కడ ఆయన+శారదామాత ఫోటో, ఆయన పూజకు వాడిన సామాగ్రి, నీట్‌గా కన్పిస్తాయి. నా జీవితంలో నాకింత మహోన్నత దర్శన భాగ్యం లభిస్తుందని అనుకోలేదు. ఈ గృహానికి కొద్ది దూరంలోనే ఆయన పూజారిగా ఉన్న దక్షిణేశ్వర్ దేవాలయం వుంది. కాళీమాత అక్కడ ఎంతో అందంగా కన్పిస్తారు. ఈ మహాతల్లి రామకృష్ణులవారికి దర్శనమిచ్చి స్వయంగా మాట్లాడేది

అనుకుంటునే మనసంతా ఒక దివ్య అలౌకిక భక్తిభావంతో పులకించి పోయింది. విశాలమైన ఆ ఆలయ ప్రాంగణమంతా దైవిక వాతావరణమే. ఆ ఆల యాన్ని పరివేష్టించి పన్నెండు దక్షిణేశ్వరుడి (శివుడి) లింగాలున్నాయి. కలకత్తాలో రామకృష్ణ పరమహంస సమాధి, వారి బేలూరి మఠంలో ఉంది. ఈ బేలూరి మఠాన్ని దక్షిణాశ్వర ఆలయాన్ని ఒరుసుకుంటూ హుగ్లీనది ప్రవహిస్తోంది. ఒరిస్సాలో పూరి జగన్నాధ్ ఆలయానికి కొంతదూరంలో సాక్షాత్తు ఆది శంకరాచార్యుల వారు స్థాపించిన గోవర్ధన మఠం వుంది. దాన్ని సందర్శించే భాగ్యం కూడా కలిగింది. స్వామివారు స్వయంగా నిద్రించిన, పాన్పు అక్కడవుంది. ఆయన నడయాడిన నేల ఇది అనుకుం టేనే ఒళ్లు ఝుల్లుమంది. ఆయన పడకగది, పటం ముందు అలౌకిక ఆనందంతో శివ కీర్తనలు, విష్ణు కీర్తనలు పాడాను. రామకృష్ణ పరమహంసల వారి, జగద్గురు ఆదిశంకరా చార్యుల వారి దయవల్లే ఇది నాకు సాధ్యమైంది. నా జన్మ ధన్యమైం దనిపించింది. గురుకృపవల్లే నాకీ పుస్తకం వ్రాసే శక్తి వచ్చింది.

జన్మసంఖ్య 3 ఆధారసంఖ్య 5

గురు సంఖ్య (3) జ్ఞానసంపద, బుధసంఖ్య (5) వైద్య సంపద ఇచ్చే గ్రహాలు. ఈ ఇద్దరి కలయికలో వైద్యగ్రంథాలు వ్రాసే శక్తివస్తుంది. వైద్యరచనలు బాగా పాపులర్ అవుతాయి.

(ఎ) డా. జి. సమరం పుట్టినతేది 30-7-1939.

3+0+7+1+9+3+9=32 ఆధారసంఖ్య. 3-7 కాంబినేషన్.

G Samaram 3 3141 214 = '19' సూర్య సంఖ్యలో ఉంది.

ఇది ఒక చక్కని విజయవంతమైన కాంబినేషన్. డా. సమరం సక్సస్‌కి ప్రముఖ కారణం.

(బి) సినీనటి స్నేహ పుట్టినతేది 12-10-1981=23 ఆధారసంఖ్య.

3-5 కాంబినేషన్.

Sneha 35551 = '19' పేరు సంఖ్య. (సూర్యసంఖ్య ఇది)

సినీరంగాన తొలివలపు, ప్రియమైన నీకు చిత్రాలలో అరంగేట్రం చేసింది. తెలుగు తమిళ కన్నడ రంగాల్లో పలుచిత్రాలు చేసింది. శ్రీరామదాసు, పాండురంగడు, చిత్రాల్లో ఆమె నటనను మర్చిపోలేం. పలు అడ్వర్టయిజ్‌మెంట్స్‌లో నటిస్తోంది. అయితే ఆమెపుట్టిన అక్టోబర్ నెలలో సూర్యసంఖ్య పెద్దగా అదృష్టాన్ని ఇవ్వదు. తన ఆధారసంఖ్య '23'లో గాని, 32, 41 సంఖ్యలోగాని ఆమె పేరుంటే మరింత రాణి స్తుంది. ఈ విషయం ఆమె దృష్టికి వెళ్తే సంతోషం.

జన్మసంఖ్య (3) ఆధారసంఖ్య 6

గురుసంఖ్య 3 - శుక్ర సంఖ్య 6 పరస్పర విరోధమైనది. ఒకరు దేవతల గురువు మరొకరు రాక్షస గురువు కావడంతో ఇది సంప్రాప్తమైంది. ఇది దురదృష్టాన్ని ఇస్తుంది.

(ఎ) ప్రముఖ విలన్ రాజనాల పుట్టినతేది 3-1-1928=24=2+4=6

ఇది 3-6 కాంబినేషన్.

Rajanala =15=1+5=6

తెలుగు చలనచిత్ర సీమలో కథానాయకుడుగా ఎన్టీరామారావు ఎంత ప్రసిద్ధుడో ప్రతినాయకుడిగా రాజనాల అంతే ప్రసిద్ధుడు. విలనిజం పండించడంలో ఆయనకు ఆయనే సాటి. హీరోతో సమానంగా పారితోషికం తీసుకునేవారు. కాని విధి వక్రించింది. క్రమేణా అవకాశాలు తగ్గి, ఆర్థికంగా చితికిపోయారు. సుగర్ వ్యాధి ముదిరి కాలు తీసేయాల్సివచ్చింది. దుర్భరపరిస్థితుల్లో మరణించారు.

(బి) సినీనటుడు అచ్యుత్ పుట్టినతేది 12-5-1960=24=2+4=6 ఇదిమరో 3-6 కాంబినేషన్.

Achyuth 1351645 = 25 = 2+7=7 (కేతువు)

ఫిలిం ఇన్సిట్యూట్‌లో ట్రైనింగ్ తీసుకొని కోటి ఆశలతో తెలుగు సినీ పరిశ్రమలోకి వచ్చాడు అచ్యుత్. చిన్నపాత్రలే అయినా పెద్ద పెద్ద నటులతో నటించాడు. క్రమంగా ఎదుగుతున్న సమయంలో విధి గుండె జబ్బు రూపంలో ఆయన్ని కబళించింది.

జన్మసంఖ్య 3 - ఆధారసంఖ్య 7

గురు(3) ఆదర్శ స్వభావం ఒకవైపు, కేతు (7) కష్టాలు మరోవైపుకు లాగుతాయి. కేతువు బంధనం కల్గించే స్వభావం కలవాడు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సుప్రీమో వైయస్ జగన్ మోహన్‌రెడ్డి, వైయస్ జగన్‌గా సుప్రసిద్ధులు.

(ఎ) వై యస్ జగన్ పుట్టినతేది 21-12-1972=25=2+5=7.

Y S Jagan Mohan Reddy 1 3 11315 47515 25441 = 53 = 5+3 = 8

ఇదిఅనుకున్న గమ్యాన్ని ఆలస్యంచేస్తుంది.

(బి) తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి 3-6-1924=25=7

ప్రముఖ సినీకథారచయిత, డియంకె పార్టీ సుప్రీమ్, పలుమార్లు కేంద్రంలో చక్రం తిప్పిన పవర్‌ఫుల్ నాయకుడు. ఎన్నోసార్లు తమిళనాడు ముఖ్యమంత్రి.

M Karuna Nidhi 4 212651 51451 = 37

ఈ 3-7-1 కాంబినేషన్ అదృష్టవంతం.

జన్మసంఖ్య 3 ఆధారసంఖ్య 8

గురు(3) జ్ఞానకారకత్వానికి, శని (8) ఇచ్చే కర్మఫలానికి మధ్య విభేదం ఉంది. అందువల్ల చాలామంది అదృష్ట అవకాశాలు సన్నగిల్లుతాయి. కృషి విశేషం, ఫలితం స్వల్పం.

(ఎ) సినీ హీరో గోపీచంద్ 12-6-1979=35=3+5=8

Gopichand = 3781 35154 = 37

ఈ 3-8-1 కాంబినేషన్‌లో ఆయన జూన్ నెల (మిథునరాశి- రాశి అధిపతి బుధుడు ఆయన సంఖ్య 5) లో పుట్టడం అదృష్టవిషయం. అయితే 'గోపిచంద్'లో పేరు '5'సంఖ్యా వైబ్రేషన్లో పెట్టుకుంటే మరింత సక్సస్.

(బి) సినీహీరో శింబు 3-2-1983=26=2+6=8.

Simbhu 314 256 = 21 = 2+1= 3

పుట్టిన సంఖ్య 3. పేరు సంఖ్య 3 అదృష్టాన్ని తెస్తుంది. ఆధారసంఖ్య 8. నిలకడలేని మనస్తత్వాన్ని సూచిస్తుంది. నయనతార, హన్సిక లాంటి తారలతో ఈ యువనటుడి పేరు పలుమార్లు పత్రికల్లో వచ్చింది. మధ్యలో ఫిబ్రవరి నెల శని ఆధిపత్యంలో ఉన్న కుంభరాశి కనుక ఆధార సంఖ్యలో సైతం శని ఉన్నాడు. కనుక 23,32,41 సంఖ్యల్లోకి పేరు వైబ్రేషన్ మార్చుకోడం మంచిది.

జన్మసంఖ్య 3 ఆధారసంఖ్య 9

గురువు (3), కుజుడు (9) పరస్పర స్నేహగ్రహాలు. గురువు తెలివికి, కుజుడు ధైర్యసాహసాలకు ప్రతిరూపాలు.

(ఎ) నటుడు, నృత్యదర్శకుడు,సినీదర్శకుడు ప్రభుదేవా 3-4-1973=27= 2+7=9. Prabhu Deva 821 256 4561 = 40 రాహుసంఖ్య.

ఇదో గురు (3) కుజ (9) రాహు(4) విచిత్ర కాంబినేషన్. సినీరంగం రాహు ఆధిపత్యంలో ఉంది. కనుక ఈ ప్రతిభాశాలి, హిందీ సినీపరిశ్రమలో మంచి ఫాంలో ఉన్నాడు. కాని పర్మెనెంట్ మంచి రిజల్ట్స్ రావాలంటే పుట్టిననెలను కూడా పరిగణన లోకి తీసుకొని 'I' సంఖ్యలోకి పేరు మార్చుకోడం మరీ మంచిది.

హీరో నితిన్ 30-3-1983 (27) 2+7=9

Nithin = 514 515 : 21 = 2+1 = 3

పుట్టినతేది '30' ఆదారసంఖ్య 9. పేరు సంఖ్య తిరిగి 3. ఇదో నేచురల్ లక్కీ కాంబినేషన్. అందుకే అదృష్టం వరించి ఆనందంతో ఈ హీరో **గుండె జారి గల్లంతవు తోంది.**

గురు సంఖ్యలో పుట్టినవారికి ఏ సంఖ్యలో పేరు పెడితే అదృష్టాన్నిస్తుంది ?

(ఎ) గురు సంఖ్యా తేదీల్లో పుట్టినవారు స్వంత సంఖ్యలో పేరు పెట్టుకోవచ్చు. అది అదృష్టపరంగా ఉంటుంది. అన్ని రంగాల్లో విజయం ఉంటుంది. విద్యారంగం అయితే ఇక చెప్పనక్కరలేదు.

(బి) సూర్య సంఖ్యలో పేరు పెట్టుకోవచ్చు. గురువు బుద్ధి బలానికి సూర్య యశస్సుతోడై చక్కని పేరు ప్రఖ్యాతుల నిస్తాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో పదోన్నతులు

వస్తాయి. రాజకీయాల్లో పదవులు వరిస్తాయి. కార్పొరేట్, బ్యాంకింగ్ లాంటి సంస్థల్లో చక్కని అవకాశాలు లభిస్తాయి.

(సి) బుధ సంఖ్యలో పేరు పెట్టుకోవచ్చు. ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, టెక్నికల్ కళాశాలల్లో లెక్చరర్స్ కావొచ్చు. టెక్నాలజీ, సైన్స్, అవి సాంకేతిక రంగాల్లోనూ మంచి భవిష్యత్తు ఏర్పడుతుంది. జ్యోతిషం, సంఖ్యాశాస్త్రంలో పేరు వస్తుంది. పుస్తకాలు వ్రాస్తారు.

(డి) కుజ సంఖ్యలో పేరు పెట్టుకోవచ్చు. రక్షణరంగంలో ఉద్యోగాలొస్తాయి. పోలీస్, నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ లాంటి రంగాలకు ఎంపిక అవుతారు.

(ఇ) చంద్రసంఖ్యలో పేరు పెట్టుకోవచ్చు. విదేశాలకు వెళ్తారు. సినీరంగంలో విస్తృత అవకాశాలొస్తాయి. మర్చంట్ నేవీ షిప్‌లమీద మెరైన్ ఆఫీసర్‌లాంటి నీటి సంబంధ ఉద్యోగాలకు ఎంపికవుతారు.

అదృష్టకాలం

వీరికి గురుగ్రహం అత్యంత అనుకూలంగా ఉండే 20 ఫిబ్రవరి – 20 మార్చి మీనరాశి కాలం, ఈ గ్రహం ఉచ్చస్థితిలో ఉండే 22 జూన్ – 22 జూలై కర్కాటక రాశి కాలం, మరింత అదృష్టాన్నిచ్చే 23 నవంబర్ – 23 డిసెంబర్ ధనస్సురాశి కాలం ఫలప్రదమైనవి.

అదృష్ట దినాలు

వీరు గురు, ఆది, సోమ, మంగళ, బుధ వారాల్లో చేసే పనులు పాజిటివ్ ఫలితాల్నిస్తాయి. శుక్ర, శని వారాల్లో చేసే పనులు నెగిటివ్ ఫలితాల్ని ఇస్తాయి.

మేరేజ్ పాంతనలు

3,12,21,30 10,10,19,28, 9,18,27, 5,14,23, 2,11,20,29, తేదీల్లో పుట్టినవారిని వరుస క్రమంలో ఎంచుకొని పెళ్లిచేసుకోడం మంచిది. 4,13,22,31, 6,15,24,7,16,25,8,17,26 తేదీల్లో పుట్టినవార్ని పెళ్లి చేసుకోడం మంచిది కాదు. '6' సంఖ్యలు వారిని చేసుకుంటే కలహాల కాపురం, 4,13,22,31 వారిని చేసుకుంటే స్ట్రీలైనా వారిని వీరు పోషించాల్సి రావడం 7,16,25 వారిని చేసుకుంటే దురదృష్టాలు. 8,17,26 వారిని చేసుకుంటే ఏదీ కల్సిరాకపోవడం లాంటి దుష్ఫలితాలు ఏర్పడ తాయి.

ముఖ్య సంభవాలు జరిగే వయస్సు

వీరికి తమ వయస్సులో 21,30,39,48,57,66,75 సం॥లు వచ్చినపుడు ముఖ్య శుభ పరిణామాలుకలుగుతాయి. శుక్రప్రభావం వలన 24,33,42,51, 60,69,68 సం॥ వయస్సు వచ్చినపుడు దురదృష్ట పరిణామాలు ఉంటాయి.

గ్రహప్రీతి

గురు సాక్షాత్తు పరబ్రహ్మ అని వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు ఘోషిస్తున్నాయి. గురు అనుగ్రహం ఎలాంటిదో చెప్పడానికి ఆదిశంకరాచార్యుల చరిత్ర చదవాలి. కాశీలో ఆయనకున్న శిష్యులలో ఒకడు ఆయన స్వంత పనులు చేస్తుండేవాడు. ఆయన పాఠాలు చెప్పే సమయంలో ఉండడం సాధ్యమయ్యేది కాదు. ఈ విషయం శిష్యులు శంకరుల దృష్టికి తీసుకెళ్తే, శంకరులు శిష్యుడ్ని పిలిచి, జ్ఞాన సముపార్జనకు, ఆధ్యాత్మిక విషయాలు తెల్సుకోడానికి నావద్దకు వచ్చావు. నేను చెప్పే పాఠాలు ఎందుకు వినడం లేదు అని ప్రశ్నిస్తే, అందరూ మీ పాఠాలు వింటేమరి మీకు సేవ ఎవరు చేస్తారు గురువర్యా అన్నాడు అమాయకంగా, వినయంగా. ఆ సమాధానం గురువుగారి హృదయాన్ని కదలించింది. రా ఇలా వచ్చి కూర్చో నాయనా అని ఒంటరిగా పిలిచి, కరుణతో ఆ శిష్యుడిపై తన దృష్టి ప్రసరింప చేసారు. అంతే ! అద్భుతం జరిగింది. ఒక్కసారిగా ఆ శిష్యుడికి అన్ని శాస్త్రాలు వచ్చేసి, క్షణకాలంలో జ్ఞాన సంపన్నుడయ్యాడు. అదీ గురుకృష! ఒకసారి గంగానది అవతల ఒడ్డుకు గురువుగారి పనిమీద వెళ్లాడు పడవలో. తిరిగి వచ్చేసరికి సంధ్యా సమయం అయింది. గంగానది ఉప్పొంగి, భయంకరంగా ప్రవహిస్తోంది. కనుచూపు మేర ఒక్క పడవాలేదు. సాయంత్రంకల్లా తిరిగి రమ్మని గురువాజ్ఞ! మరి కింకర్తవ్యం? కళ్లుమూసుకొని గురువును ధ్యానించాడు. గంగానదిలో అడుగుపెట్టాడు. చిత్రం ! శిలాసదృశమైన పద్మాలు కాళ్లక్రింద ఏర్పడ్డాయి. భక్తితో గురునామస్మరణ చేస్తూ ఆ పద్మాల సహాయంతో గంగానది దాటాడు. పద్మాలు అదృశ్యమయ్యాయి. జరిగిన విశేషం గురువుగారికి విన్నవిస్తే గురువుపై నీ నమ్మకమే నిన్ననదిపై నడిపించి కాపాడింది నాయనా అన్నారు శంకరులు. ఆ శిష్యుడికి పద్మపాదుడనే పేరు పెట్టారు. తాను స్థాపించిన నాలుగు మఠాలలో ఒకదాని ఆధిపత్యం ఇచ్చారు.

షిర్డిసాయి మానవ గురుదైవం. సాక్షాత్తు దత్తాత్రేయ అవతారం. దత్తాత్రేయుల మరో అవతారం పిఠాపురం, తూర్పుగోదావరిజిల్లాలో శ్రీపాద వల్లభుల ఆలయ రూపంలో ఉంది. ఆ క్షేత్రం వెళ్లి గురువారం దర్శించండి. ప్రతి గురువారం మీకు సమీపాన ఉన్న షిర్డీసాయి ఆలయానికి వెళ్లి బాబాగారికి ఇష్టమైన పాలకోవా, చపాతీ ప్రసాద వితరణ చేయండి. పరమశివులు దక్షిణామూర్తి గురువుగా, మహావిష్ణుమూర్తి కృష్ణం వందే జగద్గురువుగా మనతోనే ఉన్నారు. వారినీ భక్తితో ప్రార్థించండి. ముఖ్యంగా దేవాలయాలకు వెళ్ళినపుడు, దేవదర్శన అనంతరం వారి ముందు కూర్చుని కనీసం కాస్సేపైనా నామధ్యానం చేస్తే తప్పక గురుకృప కలుగుతుంది. ఏడాదికి ఒకసారి వచ్చే గురుపూర్ణిమ నాడు విశేష పూజలు చేయండి. ఈ నాలుగు మాటలు వ్రాసిన నాకు, దీన్ని చదివిన అందరికీ విశేష గురుకృప కలుగుగాక.

గురుసంఖ్యా విషాదం

12-7-1000 లో జన్మించిన రోమన్ చక్రవర్తి జూలియస్ సీజర్ రాజకీయ ప్రత్యర్థులతో హత్య చేయబడ్డారు.

12-7-1854లో పుట్టిన బ్లాక్ అండ్ వైట్ సినిమాలకు భిన్నంగా ఆకర్షణీయమైన వర్ణ రంజిత రాగాలద్దిన 'ఈస్ట్‌మన్ కలర్'సృష్టికర్త ఈస్ట్‌మన్. కారణాంతరాలవల్ల ఆత్మహత్యచేసుకొని మరణించాడు.

12 ఆగస్టులో పుట్టిన అలనాటి ఈజిప్ట్ మహారాణి, ప్రపంచ సుందరి క్లియోపాత్ర అత్యంత విషపూరితమైన పాముకాటుతో స్వచ్ఛంద ఆత్మహత్య చేసుకుంది.

12-2-1809లో పుట్టిన అమెరికా అధ్యక్షుడు అబ్రహం లింకన్ చంపబడ్డారు.

12-3-2001లో '6' శతాబ్దపు అఫ్గానిస్తాన్ బమియన్‌లోయలో ఉన్న చారిత్రాత్మక అదిపెద్ద బౌద్ధ విగ్రహాలను తాలిబన్లు నిరంకుశంగా పేల్చివేసారు.

12-7-1997లో పుట్టిన పాకిస్తాన్ బాలిక మలాలా ఉగ్రవాదుల తుపాకి కాల్పులకుగురై కూడా బ్రతికింది.

21-6-1953లో పుట్టిన పాకిస్తాన్ ప్రముఖ రాజకీయ మహిళ బేనజీర్ బుట్టో దుండగుల తుపాకి కాల్పులకు బలైపోయింది.

30-1-1948లో జాతిపిత గాంధీజి నాధూరం గాడ్సే తుపాకి కాల్పుల్లో మరణించారు.

30-8-1958లో పుట్టిన టిడిపి మాజీ మంత్రి పరిటాల రవి మొద్దు శీను తుపాకి కాల్పుల్లో మరణించాడు.

30-11-1949లో పుట్టిన బిజెపి పార్లమెంటరీ మంత్రి ప్రమోద్ మహాజన్ స్వంత సోదరుడు ప్రవీణ్ మహాజన్ తుపాకి కాల్పుల్లో మరణించాడు.

గురు సంఖ్యకు చెందిన పుట్టినతేది విడి ఫలితాలు

జన్మసంఖ్య 3

అదృష్టకర సంఖ్య. గురుప్రభావం డైరక్ట్‌గా కలది. అన్నిరకాల జ్యోతిష శాస్త్రాలలో ఈ గ్రహానికి ఎంతో ప్రాధాన్యత వుంది. స్త్రీలైనా, పురుషులైన దయగల మనసుతో ఉంటారు. ఉన్న స్థానం నుండి ఇతరులపై ఆధిక్యం, పెత్తనం చేయడం వీరికిష్టం. తమ ఆజ్ఞలను తమక్రింద వారు శిరసావహించాలని కోరుకుంటారు. అదేసమయంలో తమ పైవారి ఆజ్ఞలకు లోబడి ఉంటారు. నమ్మకంగా, బాధ్యతయుతంగా పనిచేయడంలో వీరు పేరు పొందుతారు. సినీ, ఉపాధ్యాయ, దేవాదాయ, అర్చక, ధార్మిక సంస్థలలోనే కాకుండా పోలీస్, నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, బ్యాంకింగ్ రంగాలలో విస్తరించి ఉంటారు. రెకమండేషన్లకు, ఆబ్లిగేషన్లకు తల ఒగ్గరు. అన్నిటా వీరి స్ట్రిక్ట్ మనస్తత్వంవల్ల వీరికి శత్రువులేర్పడతారు. ఈ విషయంలో జాగ్రత్త అవసరం.

ఇతరుల్ని డామినేట్ చేయడం వీరి సహజలక్షణం. అది చాలామందికి ఇష్టంలేని విషయంగా ఉంటుంది. రాజకీయాల్లో షైన్ అవుతారు.

3-4-1876 లో థామస్ బాటా జన్మించాడు. తనపేరిట బాటా చెప్పుల పరిశ్రమ స్థాపించాడు. ఆ వ్యాపారం పెరిగి వటవృక్షం అయింది. నేడు ఆ చెప్పులు అందరూ వాడుతున్నారు.

3-4-1962లో పుట్టిన ఒక సామాన్య రాజమండ్రి అమ్మాయి ఏకంగా ఉత్తర ప్రదేశ్ వెళ్లి అక్కడ ఎం.పి. అవుతారని ఎవరనుకున్నారు? ఆమె సినీ పరిశ్రమకు వెళ్ళి సూపర్ స్టార్ అవుతానని ఆమైనా ఊహించారా? ఆమె డేటాప్ బర్త్ పవర్ అలాంటిది. ఆమె మనందరికి ఎంతో సుపరిచితురాలైన జయప్రద. ఒక అంతులేని కథ సిరిసిరిమువ్వ, సాగర సంగమంలాంటి చిత్రాలు చాలు ఆమె టాలెంట్ చెప్పడానికి.

3-8-1948లో పుట్టిన ఆమెది స్ఫూర్తివంతమైన విజయగాథ. సినిమాల్లో నటించాలనే అభిలాషతో చిన్నచిన్న పాత్రలే దక్కినా నిరాశపడలేదు. ఉన్నత అవకాశాల కోసం ప్రయత్నాలుమానలేదు. 'మరపురాని విధంగా' ఓ చిత్రానికి హీరోయిన్‌గా అవకాశం వచ్చింది. వచ్చిన అవకాశాన్ని తన టాలెంట్‌తో సద్వినియోగం చేసికొని తిరుగులేని కథానాయిక అయింది. ఆమె మోస్ట్ సక్సస్‌ఫుల్ వాణిశ్రీ.

జన్మసంఖ్య 12

1 (సూర్య) 2(చంద్ర) సంఖ్యల కాంబినేషన్‌లో ఉన్న గురుగ్రహ సంఖ్య. ఈ మూడు గ్రహాల లక్షణాలు ఈ సంఖ్యవారిలో ఉంటాయి. వీరిలో రెండు రకాల వారుంటారు. ప్రతి విషయానికి బాధపడ్డం, మెంటల్‌గా ఒత్తిడి అనుభవించడం, చాలా టెన్షన్ ఎంజైటీ ఫీలవడం, ఉద్యోగం చేస్తున్నచోట, ఇంట్లో జీవిత భాగస్వామితో పిల్లలతో, బంధువులతో తగవులు, స్వార్థంకోసం దేనికైనా తెగించడం, చెప్పుడు మాటలు వినడం, ఎలాగోలా ధనం సంపాదించాలనే కోరికతో నైతికవిలువల్ని మర్చిపోవడం ఒకరకం! సౌమ్యంగా, ప్రశాంతంగా ఉంటూ కుటుంబంలో ఇమిడిపోయి అందరికీ ఆదర్శవంతంగా, గౌరవంగా ఉండేవారు రెండోరకం. అధికశాతం మంది ఉపధ్యాయవృత్తిలో ఉంటారు. భర్త ప్రవర్తన, వ్యసనాలు సహించలేక విడిపోయే వారు కొందరు. మొత్తంమీద ఈ సంఖ్య అదృష్టవంతంకాదు.

12-6-1945లో పుట్టిన ఆమె సినీతారగా ప్రేక్షకుల మనసులో నిండిపోయింది. ఎంతో ఖ్యాతి, అవార్డులు స్వంత చేసుకుంది. ఒక ప్రముఖ సినీనటుడు చలాన్ని పెళ్లి చేసుకుంది గాని అతడి వ్యసనాన్ని భరించలేక విడిపోయింది. మూడుసార్లు ఊర్వశి అవార్డులు అందుకున్న ఆ ప్రతిభాశాలి నటి శారద.

12-9-1968లో పుట్టిన ఆమెసైతం గతంలో మంచి సినీనటి. ఎప్పుడూ, చిరునవ్వుతో, ప్రశాంతంగా కన్పిస్తారు. అక్కినేని కుటుంబానికి ఆమె ఒక ఎస్సెట్.

జంతువులంటే ఎనలేని దయ. ఇటీవల ఒక చిత్రంలో చక్కని తల్లి పాత్ర వేసారు. ఆమె అమలా నాగార్జున.

12-5-1960లో పుట్టిన సినీదర్శకుడు నీలకంఠ ప్రతిభాశాలి. ఆయన తీసిన చిత్రాల్లో 'మిస్సమ్మ' సూపర్‌హిట్! ఆ తర్వాత ఆయన తీసిన చిత్రాలు సరిగ్గా ఆడలేదు. 12 మార్చిలో పుట్టిన ఎస్కేపిప్పింగ్ వైజాగ్ అధినేత కుక్కల నాగేశ్వరరావు ఇటీవలే మరణం చర్చనీయాంశమైంది.

జన్మసంఖ్య 21

'12' సంఖ్యకు రివర్స్ సంఖ్య 21. అయితే అభివృద్ధి, గొప్ప గౌరవాలు, అదృష్టాన్ని ఇవ్వగల మంచి సంఖ్య. క్రింద పడిపోయినా వీరు క్విక్ బౌండ్‌తో తిరిగి నిలబడగలరు. ప్రాచీన పుస్తకాల్లో ఈ సంఖ్యగురించి 'క్రౌన్ ఆఫ్ మ్యాగీ' అని వ్రాసారు. వీనస్ నక్షత్రాన్ని ధరించిన వారిగా ఈ నెంబర్ వ్యక్తుల్ని పిలుస్తారు. ఎంతో కృషి, పట్టుదల, ప్రయత్నం తరువాత వీరు తప్పక సక్సస్ అందుకోగలరని దీని అర్థం. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకొని సిరి సంపదలు, పేరు ప్రఖ్యాతులు అన్నీ సాధిస్తారు. '21' తేదీలో వీరేం చేసినా కలిసివస్తుంది. సినీరంగం అద్భుతంగా ఉంటుంది. అయితే ముఖ్యంగా స్త్రీల విషయంలో వారి జీవిత భాగస్వామి ఎంపిక, పెళ్లి వివాదస్పదమయ్యే సూచనలున్నాయి. చాలామంది ద్వితీయ వివాహ యోగం ఉండే అవకాశాలున్నాయి.

21-5-1960లో పుట్టిన మళయాళం సూపర్ స్టార్ మోహన్‌లాల్‌కు అవకాశాల వన్నె తగ్గలేదు. ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించారు. హోటల్ వ్యాపారం కూడా నిర్వహిస్తున్నారు. సైన్యంలో కూడా గౌరవ హోదా లభించింది. ఇదో అదృష్ట యోగం.

21-8-1978లో పుట్టిన ప్రముఖ సినీతార భూమిక తొలి తెలుగు చిత్రం. 'ఖుషీ' ఆమెకు, పవన్ కళ్యాణ్‌కు కూడా లైఫ్ ఇచ్చింది. మనసుకు నచ్చిన యోగా టీచర్ ప్రేమించి, పెళ్లాడి కంఫర్ట్‌గా ఉంది.

21-9-1941లో పుట్టిన చిత్తురు మాజీ టిడిపి, ఎం.పి. డా. డి. కె. ఆదికేశవుల నాయుడును అనూహ్యంగా చిత్రంగా టిటిడి చైర్మన్ ప్రతిష్టాత్మక ఆధ్యాత్మిక పదవి లభించింది. ఆయన వైద్య, విద్యాలయాల్ని స్థాపించారన్న విషయం పత్రికల్లో వచ్చింది.

జన సంఖ్య 30

గురు సంఖ్య 3 ప్రక్కన శూన్యం (సున్నా) వచ్చినా వారు అదృష్టవంతులవుతారు. కాని వారి అదృష్టం నిలకడగా ఉండదు. ఏ క్షణంలోనైనా అది తల్లక్రిందులయ్యే ప్రమాదం ఉంది. ఇతరుల పగ, అసూయా ద్వేషాలకు వీరు గురవుతారు. వారి ప్రవర్తనలోనే వారేమిటో ఇతరులకు తెలిసిపోతుంది. వీరికి ఆలోచనలు ఎక్కువే. ఆ ఆలోచనల బట్టి వీరి విజయం ఆధారపడి ఉంటుంది. తమకు ప్రమాదం తెచ్చిపెట్టే

వారిపట్ల వీరు ఉదాసీనతగా ఉండకూడదు. ముఖ్యంగా సమాజంలోగాని, రాజకీయాల్లో గాని వీరి అభివృద్ధి ఖాయంగా కన్పిస్తోంది. చిన్నస్థాయి నుండి పై స్థాయికి ఎగబ్రాకుతారు. వివాదాలు లేనివారికి ఇది ఖచ్చితమైన అదృష్టసంఖ్య. సినీ రంగం వీరికి విపరీతంగా కలసిరావడాన్ని గమనించవచ్చు.

30-11-1949లో పుట్టిన ఒక సామాన్య బిజెపి కార్యకర్త, పార్లమెంటరీ మంత్రి స్థానం అందుకున్నారు. వారి పేరు ప్రఖ్యాతులు, సిరిసంపదలు స్వంత కుటుంబ సభ్యులకే కంటిగింపుగా మారాయి. స్వంత సోదరుడే రివాల్వర్‌తో అనూహ్యంగా పాయింట్ బ్లాంక్‌లో ఆయన్ని కాల్చి చంపాడు. ఆ ప్రముఖ వ్యక్తి ప్రమోద్ మహజన్. 30-8-1958లో పుట్టినమాజీ టిడిపి కార్మికమంత్రి పరిటాల రవిది ఇదే పరిస్థితి. ఒక ప్రభంజనంలా రాజకీయాల్లోకి వచ్చి కార్మికమంత్రి అయ్యి 'శ్రీరాములయ్య' చిత్రం తీసారు. ఆ చిత్రనిర్మాణం షూటింగ్‌లో ఒకసారి ఆయనపై ప్రత్యర్థుల కాల్పులు జరిగినా తప్పించుకున్నారు. కాని ఆ తరువాత తప్పించుకోలేక బలైపోయారు.

30-8-1936లో పుట్టిన డైనమిక్ డేరింగ్ సినీ హీరోయిన్ జమున చాలాకాలం తెలుగు చిత్ర సీమను ఏలారు. ఆకర్షణకు, గ్లామర్‌కు మారుపేరై నిలిచారు. ఆమె పోషించిన సత్యభామ పాత్ర ఇప్పటికీ హైలైట్. 30-6-1983లో పుట్టిన హీరో అల్లరి నరేష్ సక్సస్ రేట్ చూస్తే ఆశ్చర్యం కలుగక మానదు. ఒక చిన్న సామాన్య చిత్రం 'సుడిగాడు' వసూలు చేసిన కలక్షన్లు చూసి సినీ పరిశ్రమ నెవ్వెరపోయింది. తండ్రిని మించిన తనయుడు.

30-12-1879లో పుట్టిన అరుణాచల ఆశ్రమవాసి ఆత్మయోగి రమణమహర్షి మనదేశంలో పుట్టడం మన అదృష్టం. వారి ఆశ్రమాన్ని దర్శించే అదృష్టం నాకు దక్కింది. మానవదేహమే భగవంతుడి ఇల్లు, ఉదయంలేచి పళ్లుతోముకోడం, కాలకృత్యాలు తీర్చుకోడం, ఆహారం స్వీకరించడం, నిద్రపోవడం ఇవన్నీ దైవానికి చేసే సేవలే. అవి నీవి అనుకోకు. అవే అసలు సిసలు పూజలు. షోడోపచార సేవలు. లోపలున్న ఈశ్వరుడు వీటిని చక్కగా అందుకుంటున్నాడు. ఇదే మహదేవుడికి మనం చేసే పరమసేవ అని గ్రహించాలి. అందుకే ఆనందంగా ఉండాలి. లోపాలున్న వాడిని ఆనందంగా ఉంచాలి. అదే ఆనందో బ్రహ్మ, అదే అహం బ్రహ్మస్మి అన్న వారి అమృతవాక్కులోని నిజం ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. మరింత ఆధ్యాత్మిక సాధనకు కృషి చేయాలి.

గురు గ్రహానికి చెందిన సంఖ్యాక్షరాలు

C, G, L, S, అనే ఇంగ్లీషు అక్షరాలు గురు గ్రహానికి చెందినవిగా చెప్పబడ్డాయి. ఈ సంఖ్యాక్షర ఫలితాలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

C

ఒక సవాల్ని స్వీకరించడాన్ని ఇంగ్లీషు భాషలో ఛాలెంజ్ అంటాం. ఈ ఛాలెంజ్ ఆత్మ విశ్వాసానికి ప్రతీక. పేరులో ఈ అక్షర ప్రారంభం అలాంటి తత్వాన్ని, గుణాన్ని ఇస్తుంది. ఇది గురు గ్రహానికి చెందిన సంఖ్యాక్షరం. మేధాబలానికి లోటుండదు. అందుకే చాలామంది మేధావులపేర్లు ఈ అక్షరంతో ప్రారంభం కావడం గమనించ వచ్చు. ఎవరేం అనుకున్నా ఎన్ని ప్రతిబంధకాలు ఎదురైనా ధృడనిశ్చయంతో, ఆకుం ఠిత దీక్షతో తాము అనుకున్నది సాధిస్తారు. ఉన్నత స్థానాన్ని అలంకరిస్తారు. ఆధ్యాత్మి కంగా కూడా ఈ అక్షరం ఉన్నతిని ప్రసాదిస్తుంది.

ఈ అక్షరంతో ప్రారంభమయ్యే ప్రముఖుల పేర్లు : చక్రపాణి (ప్రముఖ నిర్మాత) చైతన్య మహాప్రభు (గొప్ప కృష్ణభక్తులు) ఛార్లెస్ (బ్రిటిష్ యువరాజు) చిరంజీవి (మెగాస్టార్) చిదంబరం (ఆర్థికమంత్రి) చంద్రమోహన్ (నటుడు) చక్రి, చంద్రబోస్, ఛార్మి చలం, ఛోటా కె నాయుడు వీరిలో కొందరు.

G

ఈ అక్షరానికి సంఖ్యాశాస్త్ర విలువ 3 ! ఇది గురుసంఖ్య ! ప్రధమ దైవమైన గణేశుడి నామం ఈ అక్షరంతో ప్రారంభమవుతుంది. ఉదార స్వభావం, భక్తిమార్గం, మేధాశక్తిని సూచిస్తుంది. కొంతమందిలో దీర్ఘ దర్శనం, ముందుచూపు, కొత్త ఆలోచ నలు కలిగిస్తుంది. స్వార్థం విడనాడాలి. ఆవేశం అదుపులో ఉంచుకోకపోతే అనర్థం. కళాపరమైన విజయాల్ని కూడా పుష్కలంగా అందుకోవచ్చు.

గాంధి మహాత్మ, గురునానక్, గులర్జీలాల్ నందా, గిరి వి.వి, గడాఫీ, జార్జ్ వాషింగ్టన్, గౌతమి, గీతామాధురి, గోపికాపూర్ణిమ, గిరిజ, జెమినీగణేశన్, గురుదత్, గీతాదత్, గొల్లపూడి, గోపీచంద్, గ్రేసీసింగ్ వీరిలో కొందరు.

L

ఇదీ గురు సంఖ్యాక్షరమే! ఇది మేధావి వర్గాన్ని సూచిస్తుంది. సరస్వతీ కాటాక్షా నిస్తుంది. చాలామంది ఉపధ్యాయవర్గానికి చెందినవారుండడం గమనించవచ్చు. రాజకీయ ప్రవేశం, అభివృద్ధి కొంతమందికి ఆకస్మికంగా జరుగుతుంది. కటుంబాన్ని ప్రేమిస్తారు. మంచివాదనా పటిమ ఉంటుంది. వీరిలో ఆకర్షణశక్తి అధికం. తమ మాటలతో, పాటలతో ఇతరులకు వినోదం కల్గించే వారు కొందరు.

లల్లూ ప్రసాద్ యాదవ్, లాల్ బహుదూర్‌శాస్త్రి, లాలా లజపతిరాయ్ లెనిన్, లక్ష్మణ్, వివియన్, లక్ష్మీప్రసాద్ యార్లగడ్డ, లీల పి. లతామంగేష్కర్, లక్ష్మి (నటి), లక్ష్మిమంచు.

S

ఇదీ కూడా గురుసంఖ్యా అక్షరమే! చాలామంది ఈ అక్షరం శని, సాటర్న్‌కు సంబంధించిన నామాక్షరం కనుక ఈ అక్షరంలోపేరు పెట్టుకోడం దురదృష్టకరమని, శని ప్రభావానికి గురై ప్రతిపనీ ఆలస్యం అయి, కష్టాలు అనుభవిస్తారని అంటారు. కానీ ఈ అక్షరం పేరులో ఉన్న వ్యక్తుల్ని పరిశోధిస్తే అది నిజంకాదని, అదృష్టంలో వారు ఎవరికీ తీసిపోరనే విషయం స్పష్టంగా అర్థమవుతుంది. ఇది మనోచాంచల్యాన్ని, సమస్యరాగానే హడావుడి పడిపోడాన్ని, సెన్సిటివ్ మనస్థత్వాన్ని సూచిస్తున్నా అది కేవలం ఆరంభ దశలో మాత్రమే. సుప్రసిద్ధ ఆధ్యాత్మిక వేత్తలు, లబ్ధ ప్రతిష్టలు పేర్లు ఈ అక్షరంతో ప్రారంభకావడం గమనించవచ్చు.

శంకరాచార్య (ఆది జగద్గురు) సత్యసాయిబాబా, సుబ్బరామిరెడ్డి, సల్మాన్ రిష్డీ (రచయిత) స్టీవన్ స్పిల్‌బర్గ్, సిల్వెస్టర్ స్టాలోన్ (రాంబో) సద్దాం హుస్సేన్, శివాజీ గణేశన్, షారూఖ్‌ఖాన్, సూర్య, సిద్ధార్థ, శ్రీనివాస్ పి.బి, శంకర్ మహదేవన్, షమ్మీ కపూర్, సాయిగణపతిరెడ్డి (రచయిత) సోనియాగాంధి, సోనాక్షి, సుమంత, శృతి హాసన్, శ్రీదేవి, సుమలత, స్నేహ, స్నేహ ఉల్లాల్ వీరిలో కొందరు.

ఈ తేదిలో పుట్టిన ప్రముఖులు

సంఘసంస్కర్త సావిత్రిబా పూలే 3-1-1831; ప్రముఖ సినీవిలన్ రాజనాల 3-1-1928; తమిళహీరో శింబు 3-2-1983; టెలిఫోన్ కనుగొన్న అలగ్జాండర్ గ్రహంబెల్ 3-3-1847; ప్రముఖ సింగర్ హరిహరన్ 3-4-1955; డియంకే పార్టీ సుప్రీమో కరుణానిధి 3-6-1924; గత కేంద్రమంత్రి జార్జ్ పెర్నాండెజ్ 3-6-1930; ప్రముఖ సినీ లెజెండ్ ఎస్వీరంగారవు 3-7-1958;కళాభినేత్రి వాణిశ్రీ 3-8-1948; తొలిరాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ 3-12-1884; కర్ణాటక సంగీతాన్ని అక్షరబద్ధం చేసిన డా. శ్రీపాద పినాకపాణి 3-8-1913; సినీహీరోయిన్ మంజుల 3-9-1933; స్వామివివేకానంద 12-1-1863; కేంద్రమంత్రి వీరప్ప మొయిలీ 12-1-1940; ప్రియంక గాంధి 12-1-1972; హిందీవిలన్ ప్రాణ్ 12-2-1920; ప్రముఖ జ్యోతిష్కులు, బెంగుళూరు సూర్యనారాయణ 12-2-1856 హీరో జగపతిబాబు 12-2-1962; సినీగాయని శ్రేయాఘోషల్ 12-3-1984; మాజీ స్పీకర్ యనమల రామకృష్ణుడు 12-4-1951; ప్లారెన్స్ నైటింగేల్ 12-5-1820; సినీహీరో గోపీచంద్ 12-6-1979; పాకిస్తాన్ సాహస బాలిక మలాలా 12-7-1997; కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 12-8-1948; ప్రముఖ గాయని పి.లీల 21-2-1934; బాలీవుడ్‌తార రాణిముఖర్జీ 21-3-1978; కోలీవుడ్‌స్టార్ మోహన్‌లాల్ 21-5-1960; బెనజీర్‌బుట్టో 21-6-1953; సంగీత దర్శకుడు ఆదినారాయణరావు 21-8-1914; రాజకీయ సలహాదారు అహ్మద్‌పటేల్ 21-8-1949; బాలీవుడ్ తార కరీనాకపూర్ 21-9-1980; మహాకవి గురజాడ

అప్పారావు 21-9-1862; సినీనటి రాధిక 21-9-1963; ఆల్‌ఫ్రెడ్ నోబుల్ 21-10-1833; మూలాయంసింగ్ యాదవ్ 21-11-1939; వైయస్‌జగన్ 21-12-1989. అమెరికా మాజీ ప్రసిడెంట్ రూజ్‌వెల్ట్ 30-1-1882; సినీయువ హీరో నితిన్ 30-3-1983; కార్ల కంపెనీ వ్యవస్థాపకుడు హెన్రీ ఫోర్డ్ 30-6-1963; అల్లరి నరేష్ 30-6-1983; ప్రముఖ రచయిత రావి శాస్త్రి 30-7-1922; ప్రముఖ వైద్యులు డా. సమరం 30-7-1939; ప్రముఖ గాయని వాణీజయరాం 30-11-1945; నటుడు శుభలేఖ సుధాకర్ 30-11-1961; భగవాన్ రమణ మహర్షి 30-12-1879; మాజీ టిడిపి కార్మిక మంత్రి పరిటాల రవి 30-8-1958;బిజెపి మాజీ పార్లమెంట్ మంత్రి ప్రమోద్‌మహజన్ 30-10-1949; సినీ లెజెండ్ జమున 30-8-1936.

మీ A to Z సమస్యలకు ఖచ్చితమైన పరిష్కారం

- అదృష్టంకోసం మీ, మీ పిల్లల, మీ వ్యాపార సంస్థ నేమ్‌కరక్షన్ చేయబడుతుంది.
- మీపిల్లలకుఏచదువు చక్కనిఅదృష్టాన్ని, మంచిఉద్యోగాన్నిరాబడిని ఇస్తుంది?
- ఏ వ్యాపారం మీకు అధిక లాభాల్ని, మంచి రాబడిని ఇస్తుంది ? మీ వ్యాపారసంస్థ, ఫ్యాక్టరీ, సినిమాహాలు, ట్రేడ్‌మార్క్ ఏ పేరులో ఉండాలి?
- భర్తల్ని,భార్యల్ని కోల్పోయినవారికి రెండవవివాహంఎప్పుడు జరుగుతుంది?
- ఎప్పుడు స్వంత గృహం నిర్మించుకుంటారు లేదా కొంటారు ?
- చదువు / ఉద్యోగం నిమిత్తం ఎప్పుడు విదేశాలకు వెళ్తారు ?
- మరో మంచి ఉద్యోగం ఎప్పుడు దొరకుతుంది ?
- మీ ప్రేమ సఫలమౌతుందా ? విఫలమౌతుందా ?
- కోర్ట్ కేసులో విజయం సాధిస్తారా, లేదా ? కేసు ఎప్పుడు పూర్తవుతుంది?
- మీకు ఎప్పుడు విడాకులు లభిస్తాయి ?
- ఉద్యోగంలో ఎప్పుడు ప్రమోషన్, ట్రాన్స్‌ఫర్ వస్తాయి ?
- మీ పిల్లలుచదువులో ఆరోగ్యంలో వెనుకబడు తున్నారంటే వారి పేరుమార్చాలా? ఏ పేరు పెట్టాలి ?
- టూ, త్రీ, ఫోర్ వీలర్ వాహనాలు కొనేవారు మీ పుట్టిన తేదికి సరిపోయేట్టు, అదృష్టంగా ఉండేందుకు, ఆక్సిడెంట్లు మేజర్ రిపేర్లు లేకుండా ఉండేందుకు మీ రిజిస్ట్రేషన్ నెం. ఏ టోటల్‌లో ఉండాలి?
- మీ I.A.S అవుతారా? I.P.S అవుతారా? అసలేం అవుతారు? ప్రముఖ జ్యోతిష్కులు సాయిగణపతిరెడ్డి మీకు చక్కని సమాధానాలిచ్చి మీ సమస్యల్ని పరిష్కరిస్తారు.

వివరాలకు :

బ్రహ్మ విష్ణు మహేశ్వర సంఖ్యా జ్యోతిష కేంద్రం

D.No. 4-154, Ajantha Park, RRV Puram Post, VIZAG-29

నిర్ణీత ఫీజు ఒక్కొక్కరికి రూ. 1050/– Ch. YASODHA అనేపేరు మీద గోపాలపట్నం విశాఖపట్నం, SBI A/c 20010575693 కి ONLINE DEPOSIT లేదా DD తీసిపంపి, ఫోన్లో మీ పిల్లల పుట్టినతేది, పుట్టిన సమయం చెప్పండి ! మీ సమస్య పరిష్కారం, వివరాలు సమగ్రంగా రెండు రోజుల్లో మీకు కొరియర్ సర్వీసులో పంపిస్తాం ! మేం ఆ లేఖల్లో చేసిన సూచనల్ని పాటించండి ! Cell : 9705170361, 9705172341

4,13,22,31 రాహు సంఖ్యల్లో పుట్టిన తేది ఫలితాలు

(కారకత్వం : అధికశ్రమ, అనారోగ్యం రాజకీయం, సినీరంగం)

రాహు ప్రార్థన : అర్ధకాయం మహవీర్యం చంద్రాదిత్య విమర్ధనం
సింహికాగర్భ సంభూతం తం రాహుం ప్రణమామ్యహం

ధర్మ, అర్థ, కామ, మోక్షాలు చతుర్విధ పురుషార్థాలు, ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణవేదాలు చతుర్ధ వేదాలు. మనసు, బుద్ధి, చిత్త, అహంకారాలు చతుర్విధ అంతఃకరణాలు. సాలోక్యం, సామీప్యం, సారూప్యం, సాయుజ్యం చతుర్విధ ముక్తులు. కృతయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం, కలియుగం చతుర్విధ యుగాలు. పద్మినీ, హస్తినీ, శంఖినీ, చిత్తినీ చతుర్విధ స్త్రీ జాతులు. ఇలా నాలుగో సంఖ్య ప్రాముఖ్యత గురించి ఎన్నైనా ఎంతైనా చెప్పవచ్చు.

సూర్య, చంద్ర, గురు, బుధ, శుక్ర, శని కుజ సప్తగ్రహాల్లా రాహుగ్రహం స్వాభావికంగా ఏర్పడినది కాదు. ఆకస్మికంగా ఏర్పడినది. అందుకే ఇది సావిడ్ గ్రహం కాదు. ఒక రూపురేఖలు, ఆకారం ఈ గ్రహానికి లేవు. ఇది చిత్రమైన ఛాయాగ్రహం. ఛాయ అంటే నీడ! ఇంగ్లీషులో ఈ గ్రహాన్ని యురేనస్ అంటారు. గగనంలో చంద్రుడు తూర్పునుండి పడమరకు వెళ్లేటప్పుడు రాశిచక్రం (కాంతి వృత్తం) పై ఏ బిందువు గుండా దాటిపోతుందో ఆ బిందువే రాహువు. నూతన పద్ధతులు, నవీన ఆవిష్కరణలు, కొత్తగా, పాతపద్ధతులకు భిన్నంగా డిఫరెంట్‌గా ఆలోచించడం, కొత్తమార్గాల్లో ప్రయత్నించడం లాంటి ఈ సంఖ్యా లక్షణాలు గమనిస్తే, దీన్ని '4'వ సంఖ్యగా ప్రాచీన సంఖ్యామహర్షులు పేర్కొడం సమంజసంగానే ఉంది.

పురాణ విశేషం

సృష్టి, స్థితి, లయకారకులైన బ్రహ్మ విష్ణు మహేశ్వరుల్లో, ప్రధమం అయిన సృష్టికార్యం బ్రహ్మదేవుడికి అప్పగించబడిందని పురాణాల కథనం. అంటే యావత్తు సృష్టిభారం ఆయనదే. "జీవులెనుమది నాల్గు లక్షలు (84 లక్షలు) చావు పుట్టుక లిక్కడ, ఎవరు చేసినపాప పుణ్యములనుభవించే దక్కడ" అని తత్వాతలు పాడతారు, చాలామంది. వారిలో మా తండ్రిగారైన సుబ్బారెడ్డిగారు కూడా ఉన్నారు. మరి ఇలా లక్షలాది మనుష్య, జంతు, జలచర, వృక్ష, క్రిమి, కీటక ప్రాణులను సృష్టించడంలో సాయిపడేందుకు నవబ్రహ్మల్ని సృష్టించి వారి సాయం తీసుకున్నాడు విధాత బ్రహ్మ. ఆ నవబ్రహ్మల్లో ఒకరైన కాశ్యప మహర్షి పేరెన్నిక గన్నవాడు. ఆయన భార్యల్లో దితికి రాక్షసులు. అదితికి దేవతలు, సింహకకు రాహువు జన్మించారు. దేవతలకు స్వర్గాధిపత్యం, స్వర్గసుఖాలు, రాక్షసులకు పాతాళలోకనివాసం, పాతాళ

లోకాధిపత్యం ఇవ్వబడడంతో ఖిన్నులై, స్వర్గలోకాధిపత్యం కోసం దేవతలతో ప్రచండ యుద్ధాలు చేసారు దైత్యులు. (రాక్షసులు). వీరిమధ్య సయోధ్య కుదిర్చే ప్రయత్నంలో అమృతోత్పత్తికి క్షీరసాగర మధనేం అవసరమైంది. అలా బృహత్ క్షీరసాగర మధనంలో అమృత కలశం వెలువడడంతో, ఆ అమృతాన్ని ఇటు దేవతలకు అటు రాక్షసులకు పంచే నెపంతో మోహినీ అవతారం దాల్చాడు మహావిష్ణువు. రాక్షసులు అధికంగా స్త్రీ ఆకర్షణకు లోనయ్యే స్వభావం గలవారు కావడంతో ఇందుకంగీకరించారు. విష్ణుమాయతో మోహిని దేవతలకు అమృతం, రాక్షసులకు మధిర పంచుతున్న వైనం కనిపెట్టాడు. రాక్షసుడైన రాహువు, వెంటనే దేవతగా కామరూపం దాల్చి, అమృతం గుటకేసే వేయగానే, ఇది గ్రహించి, మోహినికి సైగచేసి చెప్పారు దేవతలలో ఉన్న సూర్యచంద్రులు, ఆ వెంటనే విష్ణు చక్రియుధం ప్రయోగించాడు రాహువుపై. దాన్ని తప్పించుకునేందుకు బ్రహ్మాండమైన సర్పాకారం దాల్చి అంతరిక్షంలో చిత్ర, విచిత్ర గతుల్లో, గొప్ప ప్రచండ మెలికలు తిరుగుతూ రాహువు పారిపోసాగాడు. కాని విష్ణుచక్రాన్ని తప్పించుకోలేక, రెండు ముక్కలుగా ఖండించబడ్డాడు. అయితే అప్పటికే అమృతపానం చేసి ఉండడంవల్ల చనిపోలేదు. ఆయన రెండు దేహభాగాలు న్యాయంకోసం బ్రహ్మదేవుడ్ని ఆశ్రయించాయి. సర్ప మొండెభాగం రాహువు, లోక భాగం కేతువు. ఛాయగ్రహాలుగా వారికి కొన్ని కారకత్వాలు, ఫలితాల్ని ఇవ్వగల శక్తిని ప్రసాదించాడు విధాత! సూక్ష్మంగా ఇదీ రాహుకేతు ఛాయాగ్రహ జననగాధ! అసలు రాహు జననగాధే చిత్రం.

4 సంఖ్యవారి ఆకారం

వీరిది సాధారణంగా నార్మల్ హైట్ ! కాని రాహువును శని లక్షణాల్ని స్వీకరించ గల స్వభావం ఉండడంతో కొంతమంది మంచి హైట్‌తో పుడతారు. విశాల భుజాలు. సన్నగా, నల్లగా ఉన్న నేత్రధ్వయం, పెద్దచెవులు,ఛామన ఛాయ లేదా తెలుపువర్ణంలో ఉంటారు. కాళ్లు శరీరానికి తగ్గట్టుకాక కొంచెం పొట్టిగా ఉంటాయి. ఏమైన వీరి రూపం అందర్నీ ఆకర్షించే విధంగా ఉంటుంది.

గుణ స్వభావాలు

వీరిది అణుకువ కలిగే స్వభావంగా ఉంటుంది. పెద్దలన్నా, పై అధికారులన్నా వినయంగాఉంటారు. కుటుంబంలో అందరితో ప్రేమగా ఉంటారు. తమ మాటలతో, ప్రవర్తనతో అందర్నీ ఆకర్షిస్తూ స్నేహంగా ప్రవర్తిస్తారు. ఏ విషయాన్నీ ఒక పట్టాన నమ్మరు. ప్రతీదీ వీరికి సందేహంగానే కన్పిస్తుంది. దేనిలోనూ వెనుకాడరు. అదృష్టం కన్నా ప్రయత్నాన్నే ఎక్కువగా నమ్ముతారు.

అయితే వీరిది నలుగురినీ అనుసరించే తత్వం కూడా కాదు. వీరు సంఘ సంస్కర్తలుగా సమాజంలో జరిగే పూర్వ ఆచారాల్ని వ్యతిరేకిస్తారు. యదార్థాన్ని కుండబ్రద్ధలు కొట్టినట్టు చెప్తారు. అందరూ అనుసరించే రొటీన్ మార్గాల్ని ఇష్టపడరు. కొత్త విధానాల్ని మార్గాల్ని అన్వేషిస్తారు. ఈ పని ఇలాగే ఎందుకు చెయ్యాలి? వేరే

విధంగా ఎందుకు చెయ్యకూడదు అన్న ప్రశ్న నిరంతరం వీరి మెదళ్లను తొలుస్తూ ఉంటుంది. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి నక్సలైట్ల సమస్య అధికంగా ఉన్నప్పుడు, రొటీన్ విధుల్లో ఉండే పోలీసులు వారిని అరికట్టలేరని తెల్సుకున్న పోలీస్ ఐపిఎస్ అధికారి వ్యాస్ చురుకైన యువకులతో నిండిన ప్రత్యేక దళం గ్రేహౌండ్స్ ను రూప కల్పన చేయడం గమనార్హం! ఆయన '22' తేదీన ఏప్రిల్లో పుట్టడం ముఖ్యవిశేషం.

ఒకప్పుడు వితంతువులకు పునర్వివాహాలు నిషిద్ధం. భర్త చనిపోతే చాలు స్త్రీల జీవితం మ్రోడు వారాల్సిందే! అందునా ఎంతోమంది బాల వితంతువులే అధికం. వితంతువు పునర్వివాహాల్ని ప్రోత్సహించడానికి గొప్ప పోరాటంచేసి, వారికి మళ్లీ పెళ్లి యోగ్యతను ప్రసాదించిన సంఘ సంస్కర్త 22 మేలో పుట్టిన రామ్మోహన్ రాయ్.

వైష్ణవ గురుదైవం రామానుజాచార్యుల వారు పరమ పూజ్యనీయులు. వారిని సాక్షాత్తు ఆదిశేషుడి అవతారంగా అభివర్ణిస్తారు. 4 ఏప్రిల్లో పుట్టిన ఈ మహాను భావుడు ముక్తిని ప్రసాదించే 'ఓం నమో నారాయణాయ' అనే పరమ ఉత్కృష్టమైన అష్టాక్షరి విష్ణు మూలమంత్రాన్ని రహస్యంగా ఉంచమని ఆయన గురుదేవులు, భగ వంతుడు ఆదేశించినా, విశ్వమానవ కళ్యాణం కోసం, ఊరు ఊరునా, వాడవాడలా ఆ పరమరహస్యం బహిర్గతం చేసారంటే ఏమనాలి? అది రాహు దేవుడి అనంత సంఘహిత సేవగానే భావించాలి.

కేవలం రెండువందల మంది స్వల్ప భిల్లసైన్యం, సాంప్రదాయ ఆయుధాలతో మేరుసమానమైన (బ్రిటిష్సైన్యం, పోలీసులతో, వారి అధునాతనమైన ఆయుధాలతో పోరాడిన 4జూలైలో పుట్టిన (అల్లూరి గట్స్ను ఏమనాలి. దేశమాత దాస్య శృంఖలాల్ని తెంపడానికి ఆ మన్యం వీరుడు చేసిన గొప్ప తెగింపు అనాలి. ఆ మహోద్యమంలో ప్రాణాలుసైతం తృణప్రాయంగా విడిచి పెట్టినందుకు తెలుగుజాతి వారికి ఋణపడి ఉండాలి.

సినీరంగాన్ని శాసిస్తున్న ఎన్టీఆర్, ఎయన్నార్ ప్రాబల్య సమయంలో సుడిగాలి లాంటి ఫైట్స్తో, డ్యాన్స్లతో దూసుకువచ్చారు 22 ఆగస్టులో పుట్టిన చిరంజీవి, ఘంటసాల పాటల తప్ప వేరే ప్రధాన ప్రత్యామ్నాయం లేనప్పుడు తన లలిత లాలిత్య గాత్రంతో దూసుకువచ్చారు. 4 జూన్లో పుట్టిన ఎస్పి బాలు, మహమ్మద్ రఫీ గొంతు బాలీవుడ్ సినీరంగాన్ని ఏక ఛత్రాధిపత్యంగా ఏలుతున్నప్పుడు 4 ఆగస్టులో పుట్టిన కిషోర్ కుమార్ గొంతు ప్రభంజనాన్ని సృష్టించిందా లేదా. అతి స్వల్పకాలంలో 300 చిత్రాలు హీరోగా పూర్తి చేసిన 31 మే లో పుట్టిన కృష్ణ కృషిని, మూడు షిప్టుల్లో పనిచేసిన అనితర సాధ్యమైన కష్టాన్ని ఏమనాలి.

ఉన్న ట్రెండ్కు భిన్నంగా, కొత్త పద్ధతులతో, పోకడలతో సమాజాన్ని, సంఘాల్ని విప్లవాత్మక మార్పులతో మార్చేవారే రాహు సంఖ్యా జాతకులు.

నెగిటివ్ గుణాలు

వీరిలో చాలామంది మొండివారుగా ఉంటారు. తాము పట్టుకున్న కుందేలుకి మూడుకాళ్లే అంటారు. పొగడ్తలకు బోల్తాపడతారు. త్రాగుడు, స్త్రీలోలత, కయ్యానికి కాలుదువ్వే స్వభావం ఉంటుంది. చాలామంది స్త్రీ పురుషుల్లో నైతిక ప్రవర్తన ఉండదు. పలువ్యక్తులతో అక్రమ సంబంధాలకు పాల్పడతారు. జీవిత భాగస్వామితో, గొడవలు, విడాకులు, అధికం. కొందరు వయస్సుపై బడుతున్నా తమ ధోరణి మార్చుకోరు. నాకు తెలిసిన '31' తేదీలో పుట్టిన మహిళ పెద్ద బడ్జెట్‌తో పెద్ద ఇల్లు ఖరీదైన లోకాల్టీలో కట్టాలని ఆలోచిస్తుండేది. ఊరికి కొద్ది దూరంలో చవగ్గా అపార్ట్‌మెంట్‌లు దొరుకు తున్నాయి. నాలుగైదు కొని అద్దెకు ఇచ్చి,మంచి ధర రాగానే అమ్మి నీ కలను సాకారం చేసుకో అని సలహా ఇచ్చాను. నా సలహా ఆమెకు రుచించలేదు. ఇపుడు వ్యార్ధక్యం పైనబడినా ఆమెకు స్వంత ఇల్లే ఏర్పడలేదు. ఇందుకోసం దాచిన డబ్బు కూడా ఖర్చయిపోయి ఇక ఆమె చిన్న ఇల్లు అయినాసరే, కట్టే స్థితిలో కూడా లేదు.

ఆర్థికపరిస్థితి

వీరి ఆర్థిక పరిస్థితి మొత్తానికి బాగానేఉంటుంది. స్వతహాగా ధనవంతులు కొందరు. నిధానంగా డబ్బు సంపాదించుకునేవారు కొందరు. మొదట్లో లేమి అనుభ వించినవారు కూడా క్రమేపీ ధనవంతులవుతారు. సినీ,జ్యోతిష, ఉద్యోగ, వ్యాపారాల్లో ఉన్నవారిలో సినీఫీల్డ్ అత్యధికంగా లాభిస్తుంది. తాతమనవుడు సినిమా తియ్యని ముందు దర్శకరత్న దాసరి (04మే) ఆర్థిక పరిస్థితి అంతంమాత్రం. ఆ తరువాత క్రమేపీ గొప్ప మార్పువచ్చింది. (ఖైదీ) చిత్రం తర్వాతే చిరంజీవి (22 ఆగస్టు) ఫైనాన్షియల్ స్టేటస్ మారింది. 31, 40 ఏళ్లనుంచి రాహుసంఖ్యవారు ఖచ్చితంగా బాగా సంపాదిస్తారు. అయితే ఖర్చులు కూడా అదే రేంజ్‌లో చేసా&తరు. ఆ కారణంగా చాలామందికి డబ్బు నిలవదు. పరాయివారికి సాయం చేయడం వల్ల కూడా కొంత డబ్బు నష్టపోతారు. స్థిరమైన ఆదాయం లేనివారు డబ్బు సంపాదించే టైమ్‌లో జాగ్రత్త పడకపోతే అనేక ఆర్థిక ఇబ్బందులకు లోనవుతారు.

దాంపత్య జీవితం

వీరి దాంపత్య జీవితం సజావుగా సాగే వీలులేదు. కారణం వీరి మనసుకు తగ్గట్టు వీరి లైఫ్ పార్టనర్ ఉండకపోవడమే. సంసారంలో సర్దుకుపోయేవారు మాత్రం అదృష్టవంతులవుతారు. లేనిపక్షంలో అక్రమ సంబంధాలేర్పడతాయి. ముఖ్యంగా 3,12,21,30 గురుసంఖ్యల వారిని వీరు పెళ్లి చేసుకుంటే చాలా సమస్యలొస్తాయి. భార్య భర్తల మధ్య మనస్పర్థలు, ఒకరికి మరొకరు లొంగి ఉండడాలు, విడాకులు తీసుకోడాలు ఉంటాయి. ప్రత్నామయంగా వీరు 1,10,19,28 సంఖ్యలవారిని పెళ్లాడ్డం చాలా శ్రేయస్కరం.

వృత్తి వ్యాపారాలు

సినిమా అంటే నటీనటుల ఛాయ. సినీధియెటర్‌లో మనం ఒరిజినల్ ఏక్టర్స్‌ను చూడం. వారి ఛాయనే చూస్తాం. ఛాయగ్రహమైన రాహువు ఇచ్చే అత్యంత ఫలప్రద మైన వృత్తి సినామా,టెలివిజన్‌షో ! జీవితంలో మంచి కెరీర్ కోరేవాళ్లు సినీమాటోగ్రఫీ, సినీరికార్డింగ్,సౌండ్ ఆపరేటింగ్, వివిధ ఫిలింకి సంబంధించిన టెక్నికల్ కోర్సులు, దర్శకత్వం, నటన, ఏనిమేషన్, గ్రాఫిక్స్ లాంటి వాటిలో శిక్షణ పొందవచ్చు. మంచి ఉపాధి దొరకుతుంది. ఇక పెట్రోల్, వాహనాలు, విదేశీ సంబంధిత వ్యవహారాలు, పాస్‌పోర్టులు, ఎక్స్‌రేలు, రాడార్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్, ఎలట్రానిక్స్, కంప్యూటర్, ప్రభుత్వ ఉద్యోగాలు లాంటివి ఇతర ఆప్షన్లు.

శాస్త్రీయ సంగీతాలైన కర్ణాటక, హిందుస్తానీలను నేర్చుకొని సినీ ప్లేబాక్ సింగర్స్ సంగీత దర్శకులు కావొచ్చు. ఘంటసాల (4 డిసెంబర్) సుశీల (13 నవంబర్) ఎస్‌పి బాలు (4జూన్) పిబి శ్రీనివాస్ (22 సెప్టెంబర్) కిషోర్ కుమార్ (4 ఆగస్టు) ముఖేష్ (22 జూలై) ఎల్‌ఆర్ ఈశ్వరీ (4 డిసెంబర్) కీరవాణి (4జూలై) అంతా రాహు సంఖ్యలకు చెందిన సరిగమలే. రాహు తేదీల్లో పుట్టిన ఆణిముత్యాలే.

మంచిసినీతారలు కావొచ్చు. మెగాస్టార్ చిరంజీవి (22 ఆగస్టు) కృష్ణ (31మే) శ్రీదేవి)13 ఆగస్టు) వెంకటేష్ (13 డిసెంబర్) అమ్రిషిపురి (22 జూన్) ప్రియమణి (4జూన్) త్రిష (4మే) జగ్గయ్య (31 డిసంబర్) వీరిలో కొందరు.

మంచి సినీ దర్శకులు కావొచ్చు. దాసరి (4మే) శేఖర్ కమ్ముల (4 ఫిబ్రవరి) సెల్వమణి (22 అక్టోబర్), తేజ (22 ఫిబ్రవరి) వీరిలో కొంతమంది.

రాజకీయరంగంలోకి వచ్చి ప్రకాశింపవచ్చు. మర్రి చెన్నారెడ్డి (13జనవరి) షీలాదీక్షిత్ (31మార్చి) పురందేశ్వరి (22 ఏప్రిల్) నీలం సంజీవరెడ్డి (13మే) దాసరి (4మే) రోశయ్య (4జూలై) కిరణ్‌కుమార్ రెడ్డి (13సెప్టెంబర్) మార్గరెట్ థాచర్ (13 అక్టోబర్) సర్ధార్ వల్లభాయి పటేల్. (31 అక్టోబర్) వీరిలో కొందరు.

మంచి సైంటిస్ట్‌లు కావొచ్చు. ఎలక్ట్రికల్ ఎలివేటర్ కనుగొన్న జర్మనీ శాస్త్రవేత్త సీమెన్స్ (4డిసెంబర్) గణిత మేదావి రామానుజం (22 డిసెంబర్) వాకింగ్ కంప్యూ టర్, అస్ట్రాలజర్, గిన్నిస్‌బుక్ అవార్డీ శకుంతలా దేవి (4 నవంబర్) భౌతిక శాస్త్రంలో విద్యుత్ అయస్కాంత ప్రేరణను కనుగొన్న బ్రిటిష్ శాస్త్రవేత్త మైకేల్ ఫారడే (22 సెప్టెంబర్) ఫ్రెంచ్ గణిత శాస్త్రవేత్త రినేడిన్ కారబిస్ (31 మార్చి వీరిలో కొందరు.)

ఒక ప్రత్యేక విశేషం, సినీఫీల్డ్‌లో రాహుగ్రహం ఇచ్చే పారితోషికం. ప్రపంచంలో ఉన్న అందరి సినీఫీల్డ్ పండితుల అంచనాలను తారుమారు చేస్తు ప్రముఖ హాలీవుడ్ హీరో రాబర్ట్ డౌనీ జూనియర్ హ్యాట్రిక్ సాధించాడు. ఆయన నటించిన అవెంజర్స్, ఐరన్‌మెన్-3, చిత్రాలు ఒక్కోటి ఆరువేల కోట్లకుపైగా వసూళ్లు సాధించి సంచల నాన్ని సృష్టించాయి. 4-4-1965లో పుట్టిన ఈ సినీ కథానాయకుడు జూన్ 2012

జూన్ 2013 మధ్య అత్యధిక పారితోషికం 450 కోట్లు అందుకున్నాడు. ఇది ఈనాడు 30 జూలై 2013 వార్త.

రాహుగ్రహం ఛాయాగ్రహం. ఆ గ్రహ ఛాయపడని ఇతర గ్రహంలేదు. కనుక వీరు అన్నిరకాల ఉద్యోగ, వృత్తి, వ్యాపారాలకు అర్హులే. ప్రభుత్వ ఉద్యోగాల్లో సైతం వీరు విస్తరించి ఉన్నారు. అయితే హైలీ పెయిడ్ రంగం సినీరంగం. అందుకే సినీ, టివిరంగాల్ని హైలైట్‌చేయడం జరిగింది. రాజకీయరంగం కూడా ఇందుకు తీసిపోరు.

ఆరోగ్యం

ఈ సంఖ్యలవారికి పైత్య ప్రకోపం అధికం. అందుకే పైత్యం చేసే వస్తువుల్ని వాడకూడదు. ముఖ్యంగా శిరోవేదన, మెదడుకు సంబంధించిన రోగాలు,రక్తహీనత కలిగించే 'అనిమియా' అనే వ్యాధి. కామెర్ల రోగం వీరికి వచ్చే సూచన ఉంది. డాక్టర్లకు అంతుపట్టని వ్యాధులు. వెన్ను, నడుము నొప్పులు, మానసిక విచారం, జీర్ణ వ్యవస్థను దెబ్బ తీస్తుంది. ఆరోగ్యంలో ఆహారపు అలవాట్లు ప్రధానపాత్ర వహిస్తాయి. సమయానికి తిండితినకపోడం, బయటితిళ్లు తినడం ఆరోగ్యం మీద ప్రభావం చూపిస్తుంది.

ఆహారం

వీరిలో అధికశాతం మందికి నాన్-విజ్ అంటే ఇష్టం. మటన్, చికెన్, పిష్, రొయ్యలు ఎక్కువగా తింటూ కూరగాయల్ని తక్కువగా తింటారు. ఇందువల్ల ఒళ్లు పెరుగుతుంది. మసాలా దినుసులు, డీప్ వేపుళ్లు, ఆయిల్ అధికవాడకం తగ్గించి, సాత్విక ఆహారం పాళ్లు పెంచాలి. ముఖ్యంగా తాజా ఆకుకూరలు, కూరగాయలు, పాలు, మజ్జిగ వంటివి తీసుకోవాలి. ఫ్రూట్స్ రెగ్యులర్‌గా తీసుకోవాలి. పసుపువర్ణం కలిగిన దానిమ్మ, నారింజ, నిమ్మ, బొప్పాయి, మామిడి సీజనల్ పళ్లు మేలు చేస్తాయి. టెన్సన్, ఆందోళన తగ్గించుకోడానికి కొంతమంది త్రాగుడు, పొగత్రాగడం, డ్రగ్స్ లాంటి వారికి అలవాటుపడే ప్రమాదం వుంది. వీరు ఇంట్లో వంట ఫ్రిపర్ చేయాలి. బయటతిళ్లు అనారోగ్యానికి వాకిళ్లు, ముఖ్యంగా మానసిక ప్రశాంతత, మంచి సంగీతం వినడం, హాస్య సన్నివేశాల్ని చూసి ఆనందించడం మంచి రెమెడీలు.

రాహు దేశం

నైరుతి దిక్కు రాహుగ్రహానికి చెందింది. ఇంకా ఎడారి ప్రదేశాలు, గుహలు, శ్మశానాలు, పుట్టలు, భూగర్భాలు, పెంకుటిళ్లు, పాడుపడిన బిల్డింగ్స్, లాంటివి రాహు ప్రభావంలో ఉంటాయి. ఇంటికి చెదలు పట్టకుండా పెస్ట్ కంట్రోల్, రెగ్యులర్‌గా వైట్ హౌసింగ్, ఇంట్లో గుమ్మాలు, కిటికీలు చెద తినకుండా జాగ్రత్త పడడం, పాములు చొరబడకుండా చూడడం ద్వారా రాహు ప్రబావం తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా నైరుతి దిక్కులో కూర్చుని ఈశాన్యాన్ని, తూర్పును చూస్తూ కార్యాలయంలో పని చేసుకోవాలి. ఈ రెండు దిక్కులవైపు ప్రయాణం ప్రారంభించాలి. ఇలా చేస్తే శుభ ఫలితాలు పొందుతారు.

రాహు రత్నం

గోమేధికం అనే రత్నం రాహు అదృష్టరత్నంగా చెప్పబడింది. రాహు కిరణాలు శరీరంపై ప్రసరించడానికి గోమేధికం ధరించాలి. అయితే దీనితో సమాంతరంగా ఇంద్రనీలం (శనిరత్నం) ధరించకూడదు. ఈ రెండింటి కలయిక దుష్ప్రభావాన్ని కలిగిస్తుంది. గోమేధికం సమాంతరంగా కెంపు ధరించడం మంచి ఫలితాన్ని, విజయాల్ని ఇస్తుంది. కేవలం కెంపు ధరించినా తలచిన కార్యాలు నెరవేరతాయి.

రాహు వర్ణం

కొంచెం నలుపుతో కూడిన బూడిద వర్ణం, లేత పసుపు పచ్చని వర్ణం రాహు అదృష్ట వర్ణాలుగా చెప్పబడ్డాయి. పాము శరీరంలా మెరుస్తున్న వర్ణాలు రాహువుకు చెందినవి. ఇలాంటి దుస్తులు ఎక్కువగా రాహుసంఖ్యా స్త్రీలు ధరించడం చూస్తాం. సిమెంట్ వర్ణం, ఇంకా సూర్యగ్రహ వర్ణాలు వీరికి అదృష్టంగా ఉంటాయి. శనికి చెందిన వర్ణం నలుపు వీరిని అధికంగా ఆకర్షిస్తుంది. ముఖ్యమైన పనులకు బ్లాక్ వాడకపోవడమే మంచిది.

అనుకూల తేదీలు

1,10,19,28, 5,14,23, 6,15,24, వీరి అనుకూల తేదీలు. ఈ తేదీల్లో వీరు చేసే పనులు మంచి ఫలితాల్ని ఇస్తాయి.

ప్రతికూల తేదీలు

2,11,20.29, 3,12,21,30, 7,16,25, 8,17,26 9.18,27 ప్రతికూల తేదీలు. ఆ రోజుల్లో చేసే ముఖ్యమైన పనులు విజయవంతం అవుతాయని చెప్పే వీలులేదు. 3,9 వరుస సంఖ్యలు మరీ మంచివికావు.

అదృష్ట ఆధార సంఖ్యలు, అదృష్టపేరు సంఖ్యలు

పుట్టిన తేదీ సంఖ్య 4,13,22,31 గా ఉన్నవారికి ఆధారసంఖ్యలుగా 8,9 సంఖ్యలు తప్ప మిగిలినవి అనుకూలంగానే ఉన్నాయని పరిశీలిస్తే తెలుస్తోంది. ఆయా తేదీల్లో జన్మించిన లబ్ధ ప్రతిష్టల పుట్టిన తేదీలు దీనికి ఆధారం. ధీయరీలు ఎలాగున్నా, ప్రాక్టికల్సే కరెక్ట్.

జన్మసంఖ్య 4 - ఆధారసంఖ్య 1

ఇదొక అదృష్టకర కాంబినేషన్. ముఖ్యంగా రాజకీయరంగంలో వీరి అధిక ప్రకాశం కన్పిస్తున్నది. ఇతర రంగాల్లో ఉన్నవారికి సైతం ఇది మేలు చేస్తున్నది.

(ఎ) ఢిల్లీ మాజీ మహిళా ముఖ్యమంత్రి షీలాదీక్షిత్ పుట్టినతేది 31-3-1938 పుట్టినతేదిని కూడితే 28 ఉంటే '1' ఆధారసంఖ్య. 4 జన్మసంఖ్య 1 ఆధారసంఖ్య.

ఇటీవలి 'అవ్ ఆద్మీ' పార్టీ ప్రభంజనంలో కాంగ్రెసుపార్టీ కొట్టుకుపోయింది. కాబట్టి ఈ లేడీ ఛీప్ మినిష్టర్ గద్దె దిగాల్సి వచ్చింది కాని అదర్‌వైజ్ షి ఈజ్ స్ట్రాంగ్! Sheela Dikhit = 42.

(బి) ప్రముఖ సంగీత దర్శకుడు యం.యం.కీరవాణి పుట్టినతేది 4-7-1961 పుట్టినతేదిని కూడితే 28 అంటే '1' ఆధారసంఖ్య. 4 జన్మసంఖ్య - 1 ఆధారసంఖ్య.

సంగీత దర్శకుడిగా నిలబడ్డానికి ఈయన తొలినాళ్లలో ఎన్నోకష్టాల్ని ఎదుర్కొన్న ప్పటికీ పట్టుదలగా ప్రయత్నించి, శ్రమపడి, అదృష్టం వరించి ప్రముఖస్థానం చేరు కున్నాడు. ఎన్నో సూపర్ డూపర్ హిట్లు అందించాడు. ఇటీవలి దాదాపు అన్ని భక్తి చిత్రాల స్వరకర్త. Keeravani = 28; 28 పేరుసంఖ్య.

జన్మసంఖ్య 4 - ఆధారసంఖ్య - 2

ఇది కూడా అదృష్టకరమైన కాంబినేషనే ! దీని ఫలితాలు ఇంచుమించు పై ఫలితాలులాగే ఉండడం ఆశ్చర్యం కల్గిస్తున్నది. అయితే వీరు జాగ్రత్తగా ఉండాలి.

(ఎ) ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి పుట్టిన తేది 13-9-1960 ఆధారసంఖ్య 29. ఇది 4-2 కాంబినేషన్.

ఎమ్మెల్యేగా, స్పీకర్‌గా, అత్యున్నత పదవి ముఖ్యమంత్రిగాఆయననిలబడ్డారు.

Nallari Kiran Kumar Reddy = 16+11+15+16 = 22 = 4

పేరుసంఖ్య బట్టి ఇదిరాహుగ్రహం ఇచ్చిన రాజపురాధీశ యోగం. అని అర్థమవు తూనే వుంది.

(బి) అమెరికా అధ్యక్షుడు బరాక్ ఓబామా పుట్టినతేది 4-8-1961. 29 ఆధారసంఖ్య. ఇది 4-2 కాంబినేషన్.

వర్ణవివక్షతకు మారుపేరైన అమెరికాలాంటి అగ్రదేశంలో ఒక నల్లజాతికి చెందిన వ్యక్తి అధ్యక్షుడు కావడమంటే, మిగతా విషయాలు ఎలాగున్నా అది తక్కువ అదృష్టం. ఏమాత్రంకాదు. దీనికి శని యోగదశ తోడవడం మరింత ఆశ్చర్యం. ఆయన పేరులో శని వైబ్రేషన్ ఆలోచింపజేసేదే!

Barack Obama 11+15=26 ఇదో మరో చిత్రమైన రాజపురాధీశ యోగం.

జన్మసంఖ్య 4 - ఆధారసంఖ్య 3

ఇది మేధాపరమైన అదృష్టాన్ని అధికంగా కల్గిస్తుంది. ఏ రంగంలోనైనా వీరు మేధావులుగా కీర్తి ప్రతిష్టలు ఆర్జిస్తారు. మిగిలిన వారికి రోల్ మోడల్‌గా ఉంటారు.

(ఎ) ఖగోళ విజ్ఞానవేత్త భాస్కరాచార్య - పుట్టిన తేది 22-10-1114 ఆధార సంఖ్య - 12. ఇది 4-3 కాంబినేషన్.

మధ్యప్రదేశ్ ఉజ్జయిని నగరంలో ఒక పురాతన ఖగోళ అబ్జర్వేటరీ ఉంది. అక్కడి నుండే భారతీయులకు గర్వకారణమైన భాస్కరాచార్యుడు తన అంతరిక్ష పరిశోధనలు కొనసాగించాడంటే ఆశ్చర్యంగా ఉంటుంది. నేను స్వయంగా ఈ ప్రయోగశాలను దర్శించి ఆ మహాత్ముడికి జోహార్లు అర్పించాను. భూమి సూర్యుడి చుట్టూ తిరుగుతుందని, ఆ భ్రమణకాలం ఇంచుమించు 365 రోజులని ప్రపంచానికి

చాటి చెప్పిన మహనీయుడు. ప్రపంచ జ్యోతిష్కుడు 'కీరో' దీన్ని ఎంతగానో శ్లాఘించాడు.

Bhaskaracharya = 30 న్యూమరాలజీ ఈజ్ ఆల్వేస్ రైట్ ! ఆయన పేరులో ఉన్న గురు సంఖ్య ని గమనించండి.

(బి) దర్శకరత్న, కేంద్రమంత్రి దాసరి నారాయణరావు పుట్టినతేది 4-5-1947 ఆదార సంఖ్య 30. తెలుగు సినీరంగంలో దాసరి ఒక లిజెండ్. జీనియస్! 150 సినిమాలకు దర్శకత్వం వహించారు. 'ఉదయం' పత్రికను నడిపిన మేధావి! కేంద్ర మంత్రిగా కూడా ఉన్నారు.

Dasari Narayana Rao 12+17+10=1+2=3 ఆయన పేరు కూడా గురు సంఖ్యలోనే ఉండడం గమనించారా? ఇది అసలుసిసలైన మేధావులకు ప్రతీక.

జన్మసంఖ్య - 4 ఆధారసంఖ్య 4

సినీరంగంలో ఈ కాంబినేషన్ గొప్పయోగాల్నిచ్చే విధంగా వుంది. జన్మ, ఆధార సంఖ్యలు ఒక్కటే కావడం ఇక్కడ ప్రత్యేక అంశం, విశేషం.

(ఎ) సినీహీరోయిన్ శ్రీదేవి పుట్టినతేది. 13-8-1963-31=4 ఆదారసంఖ్య.

శ్రీ అమ్మ అయ్యంగార్ అన్నది ఈమె తొలినామం. కాని ఆ పేరును శ్రీదేవిగా మార్చుకోడం పెద్ద టర్నింగ్ పాయింట్. దక్షిణాది చిత్రాల్లోనే కాదు. హిందీ చిత్రాల్లో కూడా విజయబావుటా ఎగురవెయ్యడం, అక్కడి నెం.1 స్థానాన్ని సాధించడం గ్రేట్.

అదృష్టనామం Sri Devi 321 4561 లో వైబ్రేషన్ 22 అంటే 4.

ఇదో అనూహ్యమైన సంఖ్యాశాస్త్ర విజయం. పుట్టిన తేది సంఖ్య, ఆధారసంఖ్య, పేరు సంఖ్య కూడా '4' కావడం, సినీఫీల్డ్ రాహుగ్రహ ఆధిపత్యంలో ఉండడం. ఆమె రెండో ఇన్నింగ్స్‌లో వచ్చిన ఇటీవలి చిత్రం ఇంగ్లీషు - వింగ్లీషు కూడా సక్సస్ కావడం.

(బి) గణితశాస్త్ర అపరమేధావి శ్రీనివాస రామానుజం;

పుట్టినతేది 22-12-1887 ఆధారసంఖ్య 3. ఈయన భారతదేశానికి గర్వ కారణమైన గణిత శాస్త్రవేత్త. విదేశాల్లో దేశపు ఖ్యాతిని దిగంతాలకు వ్యాపింపచేసాడు. ఈయన వృత్తాంతం సినిమాగా రూపుదిద్దుకోడం విశేషం.

Srinivas Ramanujam = 23 + 25 = 12

జన్మసంఖ్య 4; ఆధారసంఖ్య 5

చాలామందికి తెలీని విషయం ఏమిటంటే '5' బుధుడు కూడా మంచి కళాత్మక విజయాల్ని ఇచ్చే కళాగ్రహమని! పుట్టినతేదీలో ఈ రెండు గ్రహాలుంటే ఎంత టాప్ పొజిషన్ చేరుకోవచ్చో మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ డేట్ ఆఫ్ బర్త్ లను పరిశీలిస్తే తెలుస్తుంది.

(ఎ) మెగాస్టార్ చిరంజీవి పుట్టినతేది 22-8-1955=32=3+2=5

పేరు సంఖ్య Chiranjeevi 35= 3+5=8.

(బి) విక్టరీ వెంకటేష్ పుట్టినతేది 13-12-1960=23.

23=2+3=5 ఆధారసంఖ్య. పేరుసంఖ్య Venkatesh 36=9

జన్మసంఖ్య - 4 ఆధారసంఖ్య 6

ఇది మరో ఆర్టిస్టిక్ కాంబినేషన్. రాహు, శుక్రులు పరస్పర స్నేహ గ్రహాలు. హిందీ చిత్ర సీమను తన హిట్ పాటలతో ఒక్క ఊపు ఊపిన కిషోర్ కుమార్. 4-8-1929 = 33=6. ఆధారసంఖ్య 6. Kishore Kumar = 40=4.

జన్మసంఖ్య, పేరు సంఖ్య ఒకటే.

(బి) ఇటు దక్షిణాది చిత్రాల్లో అంటూ హిందీ సినిమాల్లో ఒక్క ఊపు ఊపిన సినీనటి లక్ష్మి. పుట్టిన తేది 13-12-1952. = 24. 6. ఆధారసంఖ్య 6.

Lakshmi 19=1 వీరిద్దరికి ఒకటికి మించిన వివాహాలు కావడం ఆశ్చర్యం.

జన్మసంఖ్య 4 ; ఆధారసంఖ్య 7

ఇది కూడా కళాత్మక గ్రహ కలయికే! అయితే 4,7 సంఖ్యలకు సూర్యుడితో కూడా అనుబంధం ఉంటుంది కనుక రాజకీయ యోగాల్ని కూడా ఇస్తుంది.

(ఎ) మర్రి చెన్నారెడ్డి, మాజీ ముఖ్యమంత్రి. 13-1-1919=25=7. ఆధార సంఖ్య కూడా 7 అనే కేతు సంఖ్య కేజ (9) అనే సంఖ్యగా కూడా రూపాంతరం చెందుతుంది. దీన్ని 'కుజవత్ కేతు' అంటారు. ఈ లబ్ధ ప్రతిస్టుడి తొలిబాట పోరాటం. ఆపై ముఖ్యమంత్రి, గవర్నర్ పదవి.

Marri Chenna Reddy 10+24+16 = 50 = 5

(బి) శేఖర్ కమ్ముల, సినీదర్శకుడు 4-2-1972 = 25 = 7. ఆధారసంఖ్య.

స్వంత విధానంలో, స్వంత కధలతో తీసే సినిమాలు ఆలస్యమవుతున్నాయి. ఆనంద్, హేపీడేస్ చిత్రాలు మాత్రమే విజయాన్నిచ్చాయి. ఈ మధ్య నయనతారతో ఒక రిమేక్ చిత్రం తీసారు. Sekhar Kammula 18+21=39=3. ఈ పేరు సంఖ్య దురదృష్టానిస్తుంది. దాన్ని '5' సంఖ్యలోకి మార్చుకుంటే మరిన్ని విజయాలు.

జన్మసంఖ్య 4 ఆధారసంఖ్య 8

శనివత్ రాహు అంటే రాహువు శని లక్షణాన్ని స్వీకరిస్తాడని అర్థం. రాహువు ఛాయగ్రహం. శని సాలిడ్ గ్రహం. శని కున్న గొప్ప కర్తవ్యం పూర్వజన్మల ఫలితాల్ని ఈ జన్మలో ఇవ్వడం. ఈ బేలన్సింగ్‌లో కొంతమంది అదృష్టవంతులు, మరికొంత మంది దురదృష్ట వంతులవుతున్నారు.

(ఎ) ప్రముఖ సినీ నిర్మాత వి.వి.రాజేంద్రప్రసాద్ 4-11-1937 =26=8. ఆధారసంఖ్య 8. V B Rajendra Prasad 6 2 21 19 = 48=3.

జగపతి పిక్చర్స్ అధినేత. హీరో జగపతి బాబు తండ్రి. ఫిల్మ్‌నగర్, హైద్రాబాద్‌లో అద్భుతమైన ఆలయ నిర్మాణానికి సారధ్యం వహించారు. చాలా సూపర్ హిట్ పిక్చర్స్ నిర్మించినా మొత్తానికి ఆర్థిక నష్టాల్ని ఎదుర్కొన్నారు. సినిమాల నుండి విర మించుకున్నారు. వీరితో మాట్లాడే భాగ్యం నాకు దక్కింది.

(బి) ప్రముఖ గాయకుడు పిబి శ్రీనివాస్. 22-9-1930=26=8.

తెలుగు నేపథ్య సంగీత వినీలాకాశంలో ధృవతార! అప్పట్లో ఘంటసాల తర్వాత స్థానం ఈయనదే అనుకునేవారు. తమిళంలో, కన్నడంలో పాటలు పాడినా, రావలసి నంత హైక్ ఈ సింగర్‌కు రాలేదు. ఎందరికో ఈయన అభిమాన గాయకుడు.

P B Srinivas 8 2 22 = 38 = 2.

జన్మసంఖ్య 4 - ఆధారసంఖ్య 9

ఇదొక శత్రు కాంబినేషన్, వీరు చాలా జాగ్రత్తగా లేకపోతే ప్రమాదం.

(ఎ) అల్లూరి సీతారామరాజు 4-7-1897 = 36 = 9

Alluri Sitharama Raju = 16+22+10 =48 = 3

ఈ స్వాతంత్ర యుద్ధవీరుడి ఆశయం సమున్నతం. చేతిలో ఉన్న బలం స్వల్పం. ఫలితం ఆయన మనకు మిగలకపోవడం. ఈ కాంబినేషన్లఓ ఉన్నవారి పేరు '1' సంఖ్యలో ఉంటే అదృష్టం.

రాహు సంఖ్యల్లో పుట్టినవారికి ఏ సంఖ్యలో పేరుపెడితే అదృష్టానిస్తుంది ?

(ఎ) సూర్య సంఖ్యలో పేరు వీరికి చాలా అదృష్టాన్నిస్తుంది. అయితే శని ప్రాబల్యం ఆధారసంఖ్యలో, పుట్టిన నెలలో లేకుండా చూసుకోవాలి.

(బి) బుధ సంఖ్యలో పేరుపెట్టుకోవచ్చు. అయితే కుజ సంబంధం లేకుండా చూసుకోవాలి.

(సి) శుక్ర సంఖ్యలో పేరుపెట్టుకోవచ్చు. మంచి కళాత్మక విజయాల్ని ఇస్తుంది.

అదృష్టకాలం

వీరికి సూర్యుడు అత్యంత అనుకూలంగా, అదృష్టంగా ఉండే కాలం సింహ రాశి (23 జూలై - 23 ఆగస్టు) చాలా ఫలప్రదమైంది.

అదృష్ట దినాలు

ఆది, సోమ, బుధ, శుక్రవారాల్లో చేసే పనులు పాజిటివ్ ఫలితాన్ని ఇస్తాయి. మంగళ, శనివారాల్లో చేసే పనులు నెగిటివ్ ఫలితాల్ని ఇస్తాయి.

మేరేజ్ పొంతనలు

1,10,19,28, 5,14,23, 6,15,24 సంఖ్యల వారిని వీరు పెళ్లాడడం ఉత్తమం. 2,11,20,29, వారిని పెళ్లి చేసుకుంటే వారి సంపద వీరికొస్తుంది. శని

సంఖ్యల వార్ని చేసుకుంటే జీవితం ఫేటల్‌గా కర్మభూయిష్టంగా ఉంటుంది. అదృష్టం అని చెప్పలేని పరిస్థితి. 9,18,27 కుజ సంఖ్యల వారు వీరికి శత్రువులు. పెళ్లి చేసుకోకూడదు. 4,13,22,31 స్వంత సంఖ్యవారిని చేసుకుంటే ఒకరిమీద మరొకరికి సానుభూతి ఉంటుంది. అయితే ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోవచ్చు.

ముఖ్య సంభవాలుజరిగే వయస్సు

వీరికి తమ వయస్సులో 19,27,46,55,64,73, సం॥ వచ్చినపుడు శుభ పరిణమాలు కలుగుతాయి. 4,8, సంఖ్య టోటల్స్ వయసులో వస్తే ముఖ్యమైన మలుపులు సంభవిస్తాయి. 17,26,25,44, 53, 62,71 వయస్సులో విషాద సంఘటనలు జరిగే అవకాశం ఉంది.

గ్రహ ప్రీతి

రాహువుకు దుర్గాదేవి అధిష్ఠాన దేవతగా చెప్పబడింది. మంగళ, శుక్రవారాలు అమ్మవారికి చేసే పూజలు, విశేష ఫలప్రాప్తి నిసా&తయి. మరొక ముఖ్య విషయం రాహు కాలం! ప్రతిరోజు రాహుకాల మున్నది. గంటర్న ఈ క్రింది విధంగా ఉంటుంది. ఇది దుర్గాదేవి పూజకు ఉద్దేశింపబడింది. నిమ్మడొప్పల్లో ఈ సమయాల్లో దీపారాధన చేస్తే ఉత్కృష్టమైన ఫలితాలు పొందవచ్చు.

1. ఆదివారం మధ్యాహ్నం 4-30 నుండి 6-00 వరకు
2. సోమవారం ఉదయం 7-30 నుండి 9-00 వరకు
3. మంగళవారం మధ్యాహ్నం 3-00 నుండి 4-30 వరకు
4. బుధవారం మధ్యాహ్నం 12-00 నుండి 1-30 వరకు
5. గురువారం మధ్యాహ్నం 1-30 నుండి 3-00 వరకు
6. శుక్రవారం ఉదయం 10-30 నుండి 12-00 వరకు
7. శనివారం ఉదయం 9-00 నుండి 10-30 వరకు

రాహుసంఖ్య విషాదాలు

31 మార్చిలోపుట్టిన జర్మనీ గూఢచారిణి మాతాహరి ప్రత్యర్థి దేశానికి చిక్కి హింసాత్మక మరణం పొందింది. ఇది ముందుగా ఆమెకు ప్రపంచ జ్యోతిష్కుడు కీరో చేసిన హెచ్చరిక అలా నిజమైంది.

22 ఏప్రిల్‌లో పుట్టిన పోలీస్ ఆఫీసర్ డిఐజి వ్యాస్ నక్సలైట్లు ఏరివేతకై గ్రేహౌండ్స్ పోలీస్ వ్యవస్థను ఏర్పర్చి, సఫలీకృతులయ్యారు. అయితే ఆ నక్సలైట్ల చేతిలోనే ఆయన హత్య చేయబడ్డారు.

4 జూలైలో పుట్టిన మాన్య వీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ అరాచిక పాలన మీద తిరగండి వారిని గడగడ లాడించాడు. చివరకు ఆ బ్రిటిష్ సైన్యాధికారి మేజర్ గుడాల్ తుపాకి గుళ్లకు బలై మరణించాడు.

రాహుసంఖ్యలకు చెందిన పుట్టిన తేదీల విడి ఫలితాలు

జన్మసంఖ్య 4

సూర్య సంబంధం కలది. విశిష్టమైన వ్యక్తిత్వం కలిగి ఉంటారు. ఇతరుల దృష్టిలో ప్రత్యేకతను కలిగి ఉంటారు. అందరిలాకాక డిఫరెంట్‌గా ప్రవర్తిస్తారు. ఊహించని విధంగా వీరి జీవితశైలి ఉంటుంది. ఇతరులకు అర్థంకాని వారుగా ఉంటారు. చర్చల్లో ఆపోజిట్ ధోరణి అవలంబిస్తారు. వ్యతిరేక పక్షం వహించి శత్రువులను ఏర్పాటు చేసుకుంటారు. వీరికి వ్యతిరేకంగా పనిచేస్తున్నవారు ఎవరో ఒకరు ఉంటూనే ఉంటారు. ప్రతి విషయాన్నీ తమ దృష్టి కోణం నుండి చూస్తారు. అప్పటిదాకా ఉన్నరూల్స్ అండ్ రెగ్యులేషన్స్ మార్చేనా కొత్తరకం పద్ధతుల్ని ప్రవేశ పెడతారు. ఈ సంఖ్యమార్పుకు శ్రీకారం. కుటుంబంలో గాని, ఆఫీసులోగాని ఇదే ధోరణి. తాము నమ్మిన సిద్ధాంతపై గట్టిగా నిలబడ్డం వీరికే చెల్లింది. వీరికి స్నేహితులు స్వల్పం. ఆశ్చర్యకరమైన సోర్స్‌నుండి సొమ్ము, బహుమతులు వస్తాయి. ధనవంతులుగా ఎదుగుతారు. వీరిపై వివాదస్పదులనే ముద్ర మాత్రం ఎప్పుడూ ఉంటుంది.

4 ఫిబ్రవరిలో పుట్టిన సినీహీరో రాజశేఖర్‌ది టిపికల్ రాహునైజం. మనసుకు తోచినట్టు చేస్తారు. అందరూ అనుసరించే పద్ధతులు నచ్చవు. ఎన్టీఆర్ ద్వితీయ సతీమణి లక్ష్మీపార్వతి పాతపట్నం శ్రీకాకుళం ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసినపుడు ఆమెకుమద్దతుగా విస్తృత ప్రచారం చేసారు. ప్రజారాజ్యం పార్టీ అధ్యక్షుడు చిరంజీవిని తన బావజాలంతో డీకొన్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఆ పార్టీలో చేరి ఆయన చనిపోయాక జగన్‌పార్టీలోకి షిఫ్ట్ అయి అక్కడా ఉండలేక పోయారు. తన స్వంత చిత్రాల హీరియన్‌లతో వివాదాల నెదుర్కొన్నారు. ఇటీవల వారు నటించిన స్వంత చిత్రం మహంకాళి బాగా ఆడకపోగా, ఆర్థిక నష్టాల్ని మిగిల్చింది.

4-4-1017లో జన్మించారు శ్రీమతే రామానుజాచార్యుల వారు. వీరు వైష్ణవ గురుదేవులు. వీరి విశిష్టాద్వైత మతం ప్రామాణికమైనది. ముక్తి మార్గాన్ని సరిగ్గా చూపించేది. ద్వైతం అంటే భగంతుడు వేరు. నేనువేరు అనే భావన. అద్వైతం అంటే జీవుడు, పరబ్రహ్మం ఒకటే, జీవుడే పరబ్రహ్మ అనెడి భావన. ఇది జగద్గురు ఆది శంకరాచార్యులు బోధించిన సత్యం. ద్వైతం, అద్వైతం బోధల్ని గ్రహించే స్థాయికి మనిషి చేరుకోవాలంటే అర్హత కావాలి. ఆ అర్హత భగవంతుడి అనుగ్రహం, పుణ్యఫలం వల్ల మాత్రమే కల్గుతుంది. అందుకే భగవత ఆరాధన అత్యంత అవసరం. అదే 'సాకార' భగవంతుని ఆరాధన ద్వారా 'నిరాకార' పరబ్రహ్మనుచేరుటకు చేసే ప్రయత్నం. అదే విశిష్టాద్వైతం. అన్నది రామానుజుల వారి బోధ. 'ఓం నమో నారాయణాయ' అనే పరముక్తిదాయక అష్టాక్షరి మంత్రాన్ని మానవాళికి అందించిన మహత్ముడు. వారికి నా నమస్కారాలు. మనిషి శక్తి వంతమైన మందుతిన్నప్పుడు దాని గుణం పూర్తిగా ఎలా పొందుతాడో అలాగే తెలియకపోయినా భగవన్నామం

ఉచ్చరిస్తే దాని ఫలితం తప్పక పొందుతాడనేది మహాత్ములమాట. మధ్వాచార్యుల వారిది (వీరు రాఘవేంద్రస్వామి గురవులు) ద్వైతసిద్ధాంతం. శంకరాచార్యుల వారిది అద్వైత సిద్ధాంతం. రామానుజాచార్యుల వారిది విశిష్టాద్వైత సిద్ధాంతం. జీవన్ముక్తులైన త్రిమతాచార్యుల చేత భగవంతుడు మూడు సిద్ధాంతాల్ని లోకంలో బోధ చేయించాడని గ్రహించాలి. మానవుడే దేవుడనే యదార్ధం గ్రహించేందుకే, ముక్తి పొందేందుకే ఇదంతా ! నువ్వెవరయ్యా...నేనెవరయ్యా.. నీలో నాలో శివుడొక్క డయ్యా...అన్న 'చక్రధారి' చిత్రంలో గాయకుడు రామకృష్ణ పాడిన పాట సారాంశం ఇదే.

జన్మసంఖ్య 13

సూర్య (1) గురు (3) కలయికలో ఉన్నరాహు సంఖ్య ఇది. ప్రాచీన శాస్త్రాల్లో ఈ సంఖ్య ఒక అస్థిపంజరం లేదా మరణం సూచనలతో ఉంది. ఈ సంఖ్య ఒక శక్తి లేక అధికారం లాంటిది. దీనిని సక్రమంగా వినియోగించకపోతే వినాశనానికి దారితీసే అవకాశం వుంది. భారత పార్లమెంట్ మీద ఉగ్రవాదులదాడి 13-12-2001 న జరిగింది. ఎందరి ప్రాణాలో గాల్లో కలిసాయి. ఈ సంఖ్య అమెరికా చరిత్రను ఎలా వెంటాడిందో చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. తరచు మారిపోయే ప్రణాళికలకు సంకేతం ఈ గుర్తు. ఈ సంఖ్య వారి ఆలోచనలు నివసించే ప్రదేశం కూడా మారిపోతాయి. పుట్టినచోటు ఒకటి, ఉద్యోగంగాని పెళ్లిమూలంగా వచ్చిన ప్రదేశం మరొకటి. ఇది కన్నవారికి చాలా మనస్తాపంకలిగించే సంఖ్య. తమ స్వార్థం కోసం వీరెంతకైనా తెగిస్తారు. చాలామంది డబ్బు అక్రమ సంబంధాలు, అక్రమ మార్గాల్లో సంపాదిస్తారు. నమ్మకద్రోహం చేస్తారు. అయినవారిపట్ల అగడాలు, కాని వారికి అందలాలు! వీరి మోసగుణం బయటపడిననాడు శనితో కూడిన రాహు దేవుడు, ఆ ప్రాచీన శాస్త్రాల్లో చిత్రీకరించబడిన విషయాలను యదార్థం చేస్తాడు. ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి ఉన్నతి ఇచ్చే సంఖ్య. సక్రమ మార్గంలో ఉన్నవారు అధికారపదవులు, పేరు ప్రఖ్యాతులు పొందుతారు. జ్యోతిష ప్రవీణులవుతారు. ఏమైనా వీరి అదృష్టం నిలకడైనది కాదు. పేరు సంఖ్య సరిచేస్తే అదృష్టవంతులవు తారు.

ఆగస్టులో సినీనటుడు ప్రతాప్ పోతన్ పుట్టాడు.సినీనట రాధికను వివాహం చేసుకున్నాడు. ఆ పెళ్లి పెటాకులైంది. ఇప్పుడు సినిమాలలో కూడా నటిస్తున్నట్టు లేదు.

13-8-1034 లో పుట్టిన మాజీ ఐఏఎస్ ఆఫీసర్ వేదవ్యాస్ ప్రముఖ జ్యోతిష్కులు. జ్యోతిషంపై చాలా పుస్తకాలు వ్రాసారు.

13-10-1965లో పుట్టాడు సినీహీరో కృష్ణ తనయుడు రమేష్. కొన్ని చిత్రాల్లో నటించాడు. మరికొన్ని చిత్రాలు నిర్మించాడు. ఏమైనా సినీరంగంలో సక్సస్ కాలేదు.

జన్మసంఖ్య 22

రెండు చంద్ర సంఖ్యల కలయికలో ఉన్న రాహుసంఖ్య ! విపరీతమైన ఆలోచనల్ని టెన్సన్‌ను కలిగిస్తుంది. అనుమానించే స్వభావం గలది. చెప్పుడు మాటలు

నమ్ముతారు. తమ జీవితాన్ని నరకం చేసుకొని, లైఫ్ పార్టనర్ జీవితాన్ని నరకం చేస్తారు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. చాలా మొండి స్వభావం. తాము చెప్పింది అవతలివారు అంగీకరించే వరకు గొప్ప హంగామా చేస్తారు. చివరకు జీవితాన్ని దుఃఖమయం చేసుకొని వినాశం కొనితెచ్చుకుంటారు. ఇలాంటి వారు ఒక రకం. ఆ రెండోరకం వారు తమ మొండిగుణాన్ని టాలెంట్ మీద ప్రదర్శిస్తారు. గొప్ప కళాకారులవుతారు. డబ్బు, పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తారు. అక్రమ సంబంధాలున్నా బయటపడదు. అంతా సీక్రెట్‌గా ఉంచుతారు. అవకాశం వచ్చినపుడు భిన్నంగా ఆలోచించి అంతలా లెక్కుతారు. వీరు తెలివైన వారు. అనుకూలమైన గాడ్‌ఫాదర్ల అండ వీరికి లభిస్తుంది. మొత్తంమీద అదృష్టవంతులనిపించుకుంటారు.

22-1-1972లో పుట్టిన హీరోయిన్ నమ్రత శిరోద్కర్ చేసిన చిత్రాలు స్వల్పం. ప్రముఖ సినీహీరో మహేష్‌బాబు తో ప్రేమలోపడి పెళ్లి చేసుకోడం ఆమె జీవితంలో గొప్ప అదృష్టం.

22-4-1959లో పుట్టిన ఎన్టీఆర్ తనయ పురంధరేశ్వరి మంచి వివేకంగల స్త్రీరత్నం. తండ్రి చనిపోయాక తెలుగుదేశం పార్టీలో తన భర్తకు స్థానం లేకపోవడంతో విప్లవాత్మక నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరి, అనతికాలంలోనే తన ప్రతిభతో అమాత్యయోగాన్ని అందుకున్నారు.

22-6-1932లో పుట్టిన అమ్రిష్‌పురి హిందీ చిత్రాల విలక్షన విలన్. ప్రతి నాయకుడి పాత్ర పోషించడంలో ఆయనకు ఆయనే సాటి. తెలుగు చిత్రాల్లో కూడా నటించి, తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పుకున్నారు.

జన్మ సంఖ్య 31

3(గురు) 1 (సూర్య) సంఖ్య కాంబినేషన్లో ఉన్న రాహుసంఖ్య. సాధారణంగా ఈ సంఖ్యలో పుట్టిన వ్యక్తులు ఒంటరిగా, స్వార్థంగా ఉంటారు. నిజమైన స్నేహితులు ఉండరు. తన వారి నుండి, బంధువుల నుండి కుటుంబ సభ్యులనుండి విడిపోయి నట్టు ఉంటారు. వీరిలో అభివృద్ధిలోకి రావాలనే నిరంతర అగ్ని రగులుతుంటుంది. ప్రభుత్వంలో చిన్న ఉద్యోగాల్లో ఉన్నవారు కాంపటేటివ్ ఉద్యోగాలకు ప్రయత్నించి, చిన్న వయసులోనే ఆఫీసర్లు అయినవారు అధికమే! దాంపత్య జీవితంలో అసంతృప్తి, లేదా ఆలోచనా విధానం మారడంవల్ల కొత్తవారితో పరిచయాలు, అనుబంధాలు పెంచుకుంటారు. అక్రమ సంబంధాలు అధికమే. అయితే ఏ సంబంధంలోనూ దీర్ఘకాలం ఉండరు. కొంతమంది పొగడ్తలను బాగా ఇష్టపడతారు. డబ్బున్నా సరైన ప్రణాళిక లేనందువల్ల ఆస్తిపాస్తులు సమకూర్చుకునే ప్రయత్నంలో వెనకపడతారు. ఆర్థిక పటిటస్థతలేని వారు వృద్ధ్యాంలో బాధలు పడాల్సివస్తుంది.

31 మేలో పుట్టిన ఓ కాలేజీ విద్యార్థికి సినిమాల్లో నటించడమంటే ఇష్టం. 19 ఏళ్ల పిన్నవయసులోనే సినిమాల్లో చేరడానికి ప్రయత్నించాడు, కాని మరీ చిన్న వయసు కావడంతో అవకాశాలు రాలేదు. అప్పటి ప్రముఖ దర్శకుడైన ఆదుర్తి

సుబ్బారావు కొత్తవాళ్లతో ఒక సినిమా తీయడానికి సంకల్పించినపుడు, ఆ సినిమాకు ఎంపిక కాడం అతడి ఫస్ట్ సక్సస్. ఆ సినామాపేరు తేనేమనసులు. ఆ వ్యక్తి పేరు కృష్ణ. ఈ చిత్రం కన్నా కూడా ఆ వెంటనే వచ్చిన గూఢచారి116, చిత్రం అతడ్ని హీరోగా నిలబెట్టింది. ఆ తరువాత అవకాశాలు వెల్లువలు ఊపందుకున్నాయి. తెలుగు వెండితెరకు ఒక మంచి హీరో దొరికాడు. గట్స్‌కు,డేరింగ్,డేషింగ్ తత్వానికి హీరో కృష్ణమారు పేరు.సాహసంతో తీసిన స్వంత చిత్రాలు మోసగాళ్లకు మోసగాడు, అల్లూరి సీతారామరాజు, మీనా, సింహాసనం లాంటి చిత్రాలు కృష్ణ ఇమేజ్‌ను విప రీతంగా పెంచాయి. షూటింగ్స్‌లో మూడు షిప్టులూ విశ్రాంతి తీసుకోకుండా నిర్వి రామంగా పాల్గొన్న క్రెడిట్. 300 చిత్రాలకు పైగా అతిషార్ట్‌టైమ్‌లో హీరోగా చేయడం కృష్ణ ఆల్‌టైమ్ రికార్డ్. మనసుకు నచిచన ద్వితీయ వివాహం చేసుకున్నారు. తెలుగు సినీరంగమంటే ఎన్టీఆర్, ఏయన్నార్ అనే హద్దుల్ని చెరివేసారు. చిన్నవయసునుండే తనయుడు మహేష్‌బాబును నటుడిగా తీర్చిదిద్దిన వైనం, ఆ ముందుచూపు ఈ రోజు అతడ్ని ఇండస్ట్రీలో ఒక సూపర్ డూపర్ హీరోని చేసింది.

31 మార్చిలో పుట్టిన ఒక సామాన్య తెలుగు అమ్మాయి హాట్రిక్ సాధించింది. దేశదేశాల్లో తన ప్రతిభతో విజయబావుటా ఎగరవేసింది. ఒక తెలుగుతేజం అంతర్జా తీయ, చెస్ గ్రాండ్ మాస్టర్‌గా అవతరించడం అసమాన్యం, అనితర సాధ్యం. ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఆ ధీరవనిత కోనేరు హంపి, తెలుగువారికి స్ఫూర్తి ప్రదాత.

31 డిసెంబర్‌లో పుట్టిన అతడిపేరు సినీరంగం బ్రతికి ఉన్నంతకాలం సజీవంగా ఉంటుంది.చిత్రసీమలో ఎన్టీఆర్, ఏయన్నార్ కథానాయకులైతే, వారికి ధీటైన ప్రతి నాయకుడతడు. ఆయన గొంతు ఆయనకో పెద్ద ఎసెట్. హీరోగా చేసినా అధిక మార్కులు విలన్ పాత్రలకే. ఎం.పి.గా కూడా ఒక టర్మ్ చేసారు. రాజకీయ పుస్త కాలు వ్రాసారు. ఆ మల్టీటాలెంటెడ్ లిజెండ్ కొంగర జగ్గయ్య.

రాహు గ్రహానికి చెందిన సంఖ్యాక్షరాలు

D, M, T, అనే ఇంగ్లీషు అక్షరాలు రాహు గ్రహానికి చెందినవిగా చెప్పబడ్డాయి. ఈ సంఖ్యాక్షర ఫలితాలు క్రింది విధంగా ఉంటాయి.

D

'D' అనే అక్షరానికి సంఖ్యాశాస్త్ర విలువ 4వసంఖ్య ఇది రాహుసంఖ్య. రాహువు ఛాయగ్రహం. మనం సినిమా ధియేటర్లలో చూస్తున్నది నటీనటుల ఛాయను. ఈ వాస్తవం గమనిస్తే రాహుసంఖ్య మంచి సినీ సంఖ్య ఎందుకయిందో అర్థమవుతుంది. ఇది తృప్తినిచ్చే అక్షరం. సన్నిహితులైన మిత్రులు కొందరే ఉంటారు. ఉత్సాహాన్ని, శక్తినీ, కార్యవిజయాన్ని ఇస్తుంది. గౌరవం, అంతస్థును పెంచుతుంది. రాజకీయంగా ఎదిగినా, ఉన్నతపదవులు లభించినా కొందరు వివాదాలకు కేంద్ర బిందువులవుతారు. భారతంలో ధర్మరాజుపేరులో ఈ అక్షరం ఉంది.

దేవానంద్, ధర్మేంద్ర, దిలీప్‌కుమార్, దాసరి, దేవిశ్రీప్రసాద్, దీపికా పదుకోనె, దినేష్‌రెడ్డి, దిగ్విజయ్‌సింగ్, దేవెగౌడ, డయానా, దినేష్ కార్తీక్, దావూద్ ఇబ్రహీం, దారాసింగ్‌లాంటి ప్రముఖుల పేరులో ఈ అక్షరం ముందుంది.

M

'M' అనే సంఖ్యావిలువ 4. ఇది రాహుసంఖ్య. ముందుగా చెప్పినట్టు ఇది భక్తి, రాజయోగాలతోపాటు ఛాయగ్రహం కనుక చలనచిత్రాలతో కూడా సంబంధం కలది. ఈ అక్షరసుమం జీవితంలో కష్టపడి ఉన్నతి సాధించడాన్ని, ఆపైన దాన్ని నిలబెట్టుకోలేక క్రిందకు జారిపోవడాన్ని, తిరిగి ప్రయత్నించి అభివృద్ధిలోకి రావడాన్ని సూచిస్తుంది. ఒకసారి అభివృద్ధంటూ వచ్చాక కొందరు ఏం చేసైనా దాన్ని నిలబెట్టుకుంటారు కూడా.

మెహర్‌బాబా, మన్‌మోహన్‌సింగ్, ములాయంసింగ్ యాదవ్, మాయావతి, మాధవరెడ్డి (మాజీ హోంమంత్రి) మధర్ ధెరిసా, మలాలా (పాక్‌సాహస బాలిక) ముఖేష్ అంబానీ, మల్లీశ్వరి కరణం, సినీరంగాన మహమ్మద్ రఫీ, మన్నాడే (గాయకుడు) ముఖేష్ (గాయకుడు) మోహన్‌బాబు, మురళీమోహన్, మహేష్‌బాబు, మనోజ్ మంచు, మనోజ్‌కుమార్ (బాలీవుడ్ హీరో), మైకేల్ జాక్సన్, మర్లిన్ మనో), మీనా, మమ్ముట్టి, మారుతి (కొత్త దర్శకుడు) మనీషా కోయిరాలా, మహదేవన్ కెవి, మణి శర్మ, మహేష్‌భట్, మంజుల, మాళవిక, మాధవిలాంటి ప్రముఖులు వీరిలో కొందరు.

T

'T' అనే అక్షరానికి సంఖ్యావిలువ 4. ఇది రాహుసంఖ్య. సహజంగా సినీ జనాన్ని ఎక్కువగా సూచిస్తుంది. ఈ అక్షరం కఠినమైన శబ్దం. స్వభావం గలది. వీరు ఏ కార్యంలోనైనా శ్రద్ధ వహిస్తారు. పోరాట శక్తి ఇస్తుంది. జీవితంలో టెస్టింగ్, టెన్సన్‌లకు లోనయినప్పటికీ నిలబడతారు.

టిప్పుసుల్తాన్, తిమ్మయ్య కెఎస్ (ఆర్మీజనరల్), త్యాగయ్య, త్రివిక్రమ్ శ్రీనివాస్, తార్, తమన్నా, తమన్, తాప్సి, త్రిష, తేజ, తరుణ్, టబ్బూ, తనీష్, వీరిలో కొందరు.

ఈ తేదీలో పుట్టిన ప్రముఖులు

సినీదర్శకుడు శేఖర్ కమ్ముల 4-2-1972; సినీతార కమలినీ ముఖర్జీ 4-3-1980; సినీతార ఊర్మిళ 4-2-1974; సినీహీరో డా. రాజశేఖర్ 4-2-1962. సినీతార సిమ్రాన్ 4-4-1976, అత్యధిక పారితోషికం హాలీవుడ్ హీరో 4-4-1965 రాబర్ట్ డౌనీ జూనియర్; హాలీవుడ్ నటి లిసారే 4-4-1972; సినీతార త్రిష 4-5-1983; వాగ్గేయకారుడు రామభక్తుడు త్యాగయ్య 4-5-1767; వైష్ణవమతాచార్యులు రామానుజాచార్యులు దర్శకరత్న, కేంద్రమంత్రి దాసరి 4-5-1947; సినీతార ఆర్తి అగర్వాల్ 4-5-1977; మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు గవర్నర్ మర్రి చెన్నారెడ్డి 13-1-1919; నెహ్రూసోదరి సరోజినీనాయుడు

13-2-1879; తెలుగు రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి 13-5-1913; సినీసింగర్ రఘుకుంచె 13-6-1975; సినీతార శ్రీదేవి కపూర్ 13-8-1964; ప్రముఖ జ్యోతిషవేత్త మాజీ ఐఏఎస్ ఆఫీసర్ వేదవ్యాస్ 13-8-1934; సినీతార జి.వరలక్ష్మి 13-8-1926; మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి 13-9-1960; బ్రిటిష్ మహిళా ప్రధాని ఉక్కు మహిళ మార్గరెట్ ధాచర్ 13-10-1925; ప్రముఖ వీణా వాయిద్యకారుడు చిట్టిబాబు 13-10-1936; ప్రముఖ గాయని సుశీల 13-11-1967; సినీహీరో వెంకటేష్ 13-12-1960.

5, 14, 23 బుధ సంఖ్యల్లో పుట్టిన తేది ఫలితాలు

(కారకత్వం : టెక్నికల్ విద్య, వాణిజ్యం, గణితం)

బుధ ప్రార్ధన : ప్రియంగు కలికాశ్యాం రూపేణా ప్రతిమం బుధమ్ ।
సౌమ్యం సౌమ్యగుణోపేతం తం బుధం ప్రణమామ్యహమ్॥

మానవ సృష్టికి కారణమైన నేల, నిప్పు, నీరు, గాలి,ఆకాశం అనేవి పంచ భూతాలు. మనిషి జీవితానికి సార్థకాలైన మనశ్శుద్ధి, కర్మశుద్ధి, భాండ శుద్ధి, దేహశుద్ధి, వాక్సుద్ధి పంచ శుద్ధులు. భగవంతుడికి అభిషేకించే నీరు, పాలు, పెరుగు, నెయ్యి, తేనె పంచామృతాలు, పితృభక్తి, రాజభక్తి, గురుభక్తి, దైవభక్తి, దేశభక్తి అనేవి పంచభక్తులు. తల్లి, పెంచిన తల్లి, గురుభార్య, అత్త, ఒదిన మాతృపంచకాలు. ఇలా అయిదో సంఖ్య ప్రాముఖ్యత గురించి ఎన్నైనా చెప్పవచ్చు.

పురాణాల ప్రకారం బుధుడికి ఇద్దరు తండ్రులు. చంద్రుడు కన్నతండ్రైతే, గురువు పెంచిన తండ్రి. 'తారాశశాంక'మని అదో వైవిధ్య కథ. చంద్రుడి నుండి కళాత్మకతను, గురువునుండి జ్ఞాన సిద్ధిని పొందినవాడు. అందుకే బుధుడిలో ఈ రెండు గుణాలు పుష్కలంగా ఉంటాయి. సూర్యుడికి అతిసమీపంలో ఉండే గ్రీన్ ప్లానెట్. ఇంగ్లీషులో మెర్క్యూరీ. గణితం, వ్యాపార గణితం, గణాంకశాస్త్రం, వాణిజ్యం, వ్యాపారం, జ్యోతిషం, సాంకేతిక విద్య, అధ్యాపకుడు వక్త, న్యాయవాదం, రచయిత, రాయబారి, లేఖకుడు, పాత్రికేయుడు, దళారి ఇలాంటి ఎన్నో దైనందిన అంశాలను బట్టి చూస్తే ఈ గ్రహాన్ని '5'వ సంఖ్యగా ప్రాచీన సంఖ్యామహర్షులు పేర్కొనడం సమంజసంగానే ఉంది.

'5'వ సంఖ్య వారి ఆకారం

కొంతమంది మంచి పొడవుతో (అభిషేక బచ్చన్ 05 ఫిబ్రవరి) మరికొంత మంది ఏవరేజ్ హైట్‌తో (శోభన్‌బాబు 14 జనవరి) కొంతమంది పొట్టిగా (చంద్ర మోహన్ 23 మే) ఉంటారు. ముఖం విశాలంగా ఉండదు. కొంచెం కురచగా

ఉంటుంది. కళ్లుషార్ప్‌గాఉంటాయి. శరీరవర్ణం ఛామనఛాయ వేగంగా నడిచే కాళ్లు, శరీరబలం కన్నా బుద్ధిబలం, వాగ్ధాటి అధికం, ఈ లక్షణాలు వీరి ఆకార విశేషాలుగా ఉంటాయి.

గుణ స్వభావాలు

అందరూ మెచ్చుకొనే రీతిలో వీరి వాక్చాతుర్యం ఉంటుంది. ఒక్కోసారి వితండ వాదం చేస్తారు. వ్యర్థంగా మాట్లాడి కాలాన్ని వృధాచేయడం వీరికి నచ్చదు. ఏదో విధంగా జీవితంలో ముందుకు సాగుతుండాలనే తపన ఉంటుంది. జీవితంలో స్థిరత్వం ఆలస్యమవుతుంది. మార్పులు, ఇతర మార్గాల ద్వారా అభివృద్ధి ఉంటుంది. ఇంకా కళలమీద మంచి ఆసక్తి, విజ్ఞాన రంగం అంటే అభిమానం, దేన్నైనా కొత్తగా కనిపెట్టాలనే తాపత్రయం వీరికిఅధికం. బద్ధకించి ఒకచోట కూర్చోడం వీరికి చేతకాని పని. యంత్రంలా అలుపెరుగకుండా పనిచేయడం వీరి లక్షణం. మొత్తం మీద పని రాక్షసులనిపించుకుంటారు. ఏదోచేస్తునో, వ్రాస్తూనో కనిపిస్తారు. కంప్యూటర్ వాడకంలో వీరితర్వాత ఎవరైనా, ఎలాంటి టెక్నాలజీనైనా ఇట్టే పట్టేస్తారు. పాదరసం మెర్క్యురీలాంటి బుర్రవీరిది. టూర్స్, ట్రావెలింగ్ ఏజంట్లుగా, మెడికల్ రిప్రంజే టివ్స్‌గా, మార్కెటింగ్ కోసం ఫీల్డ్‌లో తిరిగేవారుగా ఎప్పుడూ 'మూవ్‌మెంట్'లో ఉంటారు. రొటీన్‌కి భిన్నంగా దూరప్రాంతాలకు వెళ్లి అప్పుడప్పుడు రిలాక్స్ అవుతారు. స్త్రీలంటే స్పెషల్ ఇంట్రస్ట్. వారికి సాయం చేయడానికి ముందుంటారు. వారితో మాట్లాడ్డానికి అధిక ఆసక్తి చూపిస్తారు. వారితో ఎఫైర్ పెట్టుకునే ఏ అవకాశాన్నీ సాధారణంగా వదలరు. మంచి మోడల్ బైక్‌లన్నా, కార్లన్నా ప్రీతి. వాటిపై స్పీడ్‌గా దూసుకెళ్లడం మరింత ప్రీతి. వేగంపై పరిమితి లేనందువల్ల తరచు ఏక్సిడెంట్లకు గురై ఆపరేషన్లు అవసరమవుతాయి. ముఖ్యంగా కాళ్లభాగాలు దెబ్బతింటాయి.

జీవిత గమనంలో తగిలే ఎలాంటి ఎదురుదెబ్బైనా వీరి మీద చూపే ప్రభావం స్వల్పం. దాన్నుంచి వీరు త్వరగా కోలుకోగలరు. కొంతమందికి క్విక్ మనీ మీద అధిక ఆసక్తి. త్వరగా డబ్బురావాలి. ఇలాంటివారే డిపాజిట్లమీద అధిక వడ్డీ ఆశ, ఫర్నిచర్, ఫ్రిజ్, టివి, వాషింగ్ మెషీన్ లాంటివి సగం ధరకే ఇస్తామనడం, గోల్డ్ చైన్ స్కీంలాంటివి పట్టి ప్రజల్ని ఆకర్షించి, ఆనక బోర్డు తిప్పేస్తారు. లాటరీ లాంటి వాటికి ఎగబడతారు. షేర్లమీద డబ్బు పెడతారు. సాధారణంగా చదువుకొని ఉద్యోగం చేసే జీవితభాగస్వామి ప్రిఫర్ చేస్తారు. ఆమె సంపాదన ఆశిస్తారు. ఆమె సంపా దించని పక్షంలో చిర్రుబుర్రు లాడతారు. ఆమెను పోషించడం తలకు మించిన భారమనుకుంటారు. తరచు రెండోపెళ్లి మీదకు మనసు పోతుంటుంది. తమకు నచ్చిన అన్ని లక్షణాలున్న స్త్రీ జీవితంలో రెండోభార్యగా వస్తుందేమోనని అనుకుంటుం టారు. ఇవన్నీ కేవలం ఊహలు మాత్రమే. వీరనుకున్నట్టు అధికశాతం జరుగదు.

నెగిటివ్ గుణాలు

తరచు మద్యపానాన్ని, ఆశ్రయిస్తారు, స్త్రీలతో సీక్రెట్ ఎఫైర్స్ ఉంటాయి. ముఖ్యంగా వారఇ ఫేవర్ కోసం ష్యూరిటీ సంతకాలు చేస్తారు. వారు అవి తిరిగి

చెల్లించకపోతే హామీ ఉన్నందుకు ఆ సొమ్ము వీరు చెల్లించాల్సి ఉంటుంది. బిస్కత్తు తిను దస్కత్తు పెట్టకు అన్నసూత్రాన్ని వీరు ఒంటపట్టించుకోవాలి. వీరు హామీ ఉన్న సొమ్ముకు తగిన ప్రామిసరీ నోట్‌ను ముందే వ్రాయించుకోకపోతే మాత్రం నిండా మునుగుతారు. ఇలాంటి విషయాలు జీవితభాగస్వామికి చెప్పరు. తీరా చేతులు కాలాక ఆకులు పట్టుకొని ప్రయోజనంలేదని ఆలస్యంగా గ్రహిస్తారు. సోదర, సోదరీమణులకు సాయంచేయడంద్వారా కూడా ఆర్థిక సమస్యలు ఏర్పడతాయి.

ఆర్థిక పరిస్థితి

వీరికి డబ్బుకు కొదువ ఉండదు. ఏదో రూపంగా వస్తూనే ఉంటుంది. వచ్చిన డబ్బును దాచుకోడంలోనే వస్తుంది ఇబ్బంది. రేపుకోసం ఆలోచించరు. సుఖ లాలాస, వస్త్రాలు, ఆభరణాలు, గృహోపకరణాల మీద వెచ్చిస్తారు. ఇలాంటి వారు బేంక్‌లోన్ మీద గృహనిర్మాణం చేయడమో, అపార్ట్‌మెంట్ కొనడమో చేస్తే ప్రతినెల బాంకు అసలు + ఇంట్రస్ట్ కట్టడం ద్వారా పరోక్ష ఆర్థిక క్రమశిక్షణ ఏర్పడి ఇల్లు నిలబడుతుంది. కారు కొనకపోతే ఉండలేరు కాబట్టి కారు కూడా బాంకు లోన్‌తో కొనడం వివకమైన పని. పుట్టుకతోనే ధనవంతులైన వారి విషయం వేరు. నేను చెప్తున్నది. కేవలం ఉద్యోగ, వ్యాపారాలమీద బ్రతికేవారి కోసం.

దాంపత్య జీవితం

వీరి దాంపత్య జీవితం సుఖంగా ఉంటుందని చెప్పే వీలులేదు. ఎందుకంటే జీవిత భాగస్వామిపట్ల సాధారణంగా అసంతృప్తి ఉంటుంది. ఈ విషయంలో తన తల్లి దండ్రుల, సోదర సోదరీమణుల మాటలకు విలువ ఇస్తారు. కారణం చాలా వరకు వారి ప్రోద్బలం మీదే వీరి పెళ్లి జరుగుతుంది కనుక ! వీరికన్నా భార్యలు అధికంగా సంపాదించే వారైతే మళ్లీ ఈక్వేషన్స్ మారతాయి. పరాయిస్త్రీలతో సాన్నిహిత్యం కూడా ఇందుకు కొంత కారణం. కొంతమంది బయట ఆనందంగా ఉంటారు. ఇంటికొస్తేనే అశాంతి, కలవరం,చింత, విసుగు, కోపంలాంటివి వచ్చేస్తాయి. చిర్రుబుర్రులాడతారు. 05 ఫిబ్రవరిలో పుట్టిన సూపర్‌స్టార్ అభిషేక్ బచ్చన్ 01 నవంబర్‌లో పుట్టిన సూపర్ హీరోయిన్ ఐశ్వర్యారాయ్‌ను ఇష్టపడి ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వారు చిలకాగోరింకల్లా కలసిమెలసి హాయిగా ఉన్నారు. ఇద్దరూ బాగా సంపాదిస్తున్నారు. ఆ సూత్రం తెల్సుకుంటే తమకేం కావాలో ఈ సంఖ్యల్లో పుట్టిన వారికి ఇట్టే అర్థమైపోతుంది. దీనికి సమాంతరంగా 1400 చిత్రాల్లో నటిం చిన 5-5-1947లో పుట్టిన ప్రముఖ హాస్యనటి రమాప్రభ సంసార జీవితం చూడండి. తేడా తెల్సిపోతుంది.

వృత్తి వ్యాపారాలు

ఈ విషయంలో బుధ సంఖ్యల వారికున్న ఆప్షన్లు ఇతర సంఖ్యలవారికి లేక పోవడం గమనించాలి. అసలు వీరు చేయరాదంటూ ఏం లేదు. "Jack of all trades But mastet of none" అన్నసూక్తి వీరిని ఉద్దేశించే పుట్టందనిపిస్తుంది.

(ఎ) సినీరంగం : ప్రపంచలోనే హైలీ పెయిడ్ రంగమేదైనా ఉందంటే దాన్ని సినీఫీల్డ్‌గానే చెప్పాలి. బుధ సంఖ్యలవారికి సైతం సినీరంగ జాక్‌పాట్ లాంటిది. ప్రారంభకష్టాలు అందరికీ ఉంటాయి. సరైన ట్రైనింగ్ తీసుకొని సినీరంగంలో అడుగు పెట్టి నిలబడితే, ఆ జర్నీ చాలా లాంగ్‌గా కలర్‌పుల్‌గా ఉంటుంది. ప్రముఖ సినీహీరో శోభన్‌బాబు (14జనవరి), రావుగోపాలరావు (14జనవరి) శ్రీకాంత్ (23మార్చి) చంద్రమోహన్ (23మే) రాఘవేంద్రరావు (23మే) ప్రభాస్ (23 అక్టోబర్) నాగచైతన్య (23నవంబర్) మంచు విష్ణు (23నవంబర్) లా! ఇక సంగీతరంగం వీరికి అదనపు బలం.వీడియో, ఆడియో సిస్టమ్స్ మ్యూజిక్,ఫిల్మ్ సిడిలు, తదితర సంబంధ విషయాలు అనుకూలం.

(బి) అకౌంట్స్ రంగం : చార్టర్డ్ అకౌంటెన్సీ, కాస్ట్ అకౌంటింగ్, ఇన్‌కంటాక్స్, సేల్స్ టాక్స్ డిఫెన్స్ అకౌంట్స్, సెంట్రల్ ఎక్సైజ్ ఇలా అన్ని అకౌంట్స్ రంగాల్లో వివిధ హోదాల్లో పదవులు చేపట్టవచ్చు. బాంకింగ్ రంగం అదనం.

(సి) టెక్నికల్ రంగం : కంప్యూటర్స్, హార్డ్, సాఫ్ట్‌వేర్, మొబైల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, విమానయాన రంగం, టివిరంగం, సాటిలైట్, రాడార్, కమ్యూనికేషన్స్, గ్రాఫిక్స్, ఎనిమేషన్ వగైరా.

(డి) ఎడ్యుకేషన్ రంగం : యంగ్ ఎడ్యుకేషన్ ప్లేస్కూల్స్ టీచర్లు, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ అన్ని శాఖలు వగైరా, రాజకీయ రంగం ఉండనే వుంది. నెహ్రూ (14 నవంబర్) బ్రిటిష్ ప్రిన్స్ ఛార్లస్ (14 నవంబర్) లాంటి వారున్నారు. మేధావివర్గంలో యండమూరి (14 నవంబర్) లాంటి వారు పేరు పొందారు.

(ఇ) జ్యోతిషరంగం : అస్ట్రాలజీ, న్యూమరాలజీ, వంటి అదృష్ట శాస్త్రాలు వీరికి సునాయాసంగా అర్థమవుతాయి. ముఖ్యంగా మంచి న్యూమరాలజిస్ట్‌లు కావొచ్చు.

ఆరోగ్యం

బుధ సంఖ్యల వారికి బుద్ధి బలం ఎక్కువగా ఉంటుంది. శారీరక బలం తక్కువగా ఉంటుంది. ఆ కారణంగా వీరి నరాల వ్యవస్థ డెలికేట్‌గా ఉంటుంది. నరాలకు సంబంధించిన రోగాలే వీరికి అధికంగా వస్తాయి. అందుకు గోళ్లు కొరకే అలవాటును ఒక ఉదాహరణగా చెప్తారు. అధికంగా కంప్యూటర్ మీద పని చేయాల్సి రావడం ఎల్ల కంటిచూపు నరాలు, ఎక్కువ కాన్సట్రేషన్ చేయడం వల్ల మెదడులో నరాలు, ఒకచోట ఎక్కువగా స్థాణువులా కూర్చోవడం వల్ల స్పాండిలైటిస్ లాంటి వ్యాధులు వీరిని చుట్టుముడతాయి. వీరు వర్క్ అండే రిలాక్స్ టెక్నిక్‌ను ప్రాక్టీస్ చేయాలి. పని చేసుకుంటునే కుర్చీకి లాంగ్‌టైమ్ అతుక్కు పోకుండా లేచి అటుఇటు 2,3 నిమిషాలైనా తిరుగుతుండాలి. లంచ్, టీ టైమ్‌లలో మొబైల్‌లో ప్రశాంతమైన సంగీతం వినాలి. కళ్లుమూసుకొని చిన్నపాటి ధ్యానం చేసుకోవాలి. ఆలోచనల వేడితో నిద్రలేమి మరో సమస్య.

ఆహారం

బుధాధిక్యత ఉన్నవారికి పెద్దగా ఒళ్లురాదు. ఏవరేజ్ బాడీతో కొంచెం సన్నగా, చలాకీగా ఉంటారు. వీరికి హెవీఫుడ్ పనికిరాదు. ఎక్కువ అన్నం, మసలా దినుసులు, మటన్, చికెన్, ఫిష్ ఎక్కువగా తీసుకోడం అజీర్ణ సమస్యల్ని, బద్ధకాన్ని కల్గిస్తాయి. బదులుగా లైట్‌ఫుడ్, బ్రెడ్, చపాతీ, ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ ఫ్రూట్స్ చాలా మంచివి. అలాగని కూల్‌డ్రింక్స్, టీ, కాఫీలు అదేపనిగా తీసుకోకూడదు. వీరికి తక్షణ శక్తినిచ్చే జీడిపప్పు, బాదంపప్పు, వాల్‌నట్స్ కూడా ఉండడం, పని మధ్యలో వాటిని తీసుకోడం ఒక మంచి రెమిడీ. ఇలా చేయడం ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఉదయం లైట్ మార్నింగ్ వాక్ శరీరాన్ని ఫిట్‌గా ఉంచుతోంది. దాంపత్య జీవితంలో అతి సెక్స్ కూడా మంచిదికాదు. నరాలు అవసరానికి మించి స్ట్రైన్ అయ్యే ప్రమాదం వుంది.

బుధ దేశం

ఉత్తరదిక్కు బుధ గ్రహానికి చెందిన దిక్కు. క్రీడాస్థలాలు, విద్యాశాలలు, గ్రంధాలయాల లాంటివి బుధుడికి చెందుతాయి. ఈ సంఖ్యల వారు ఉత్తర దిక్కును ఫేస్ చేస్తూ కూర్చుని పని చేసుకోడం చాలా లాభసాటిగా ఉంటుంది. అధికశాతం పనులు నెరవేరతాయి.

బుధ రత్నం

గరుడపచ్చ రత్నం బుధ అదృష్టరత్నంగా పేర్కొంటారు. ఎమరాల్డ్ గ్రీన్ అనే మరో రత్నం కూడా ఉంది. దీన్ని వెండి, లేదా బంగారంలో చేయించి ఆ రింగ్ బుధవారం కుడి చిటికిన వ్రేలికి ధరించడం కార్యసిద్ధి, అదృష్టప్రదం,స్త్రీలు పచ్చ రత్నాభరణాలు ధరించడం వల్ల చాలా స్పెషల్‌గా, ఆకర్షణీయంగా కన్పిస్తారు. వారి మనసులో కోరిక నెరవేరుతుంది.

బుధవర్ణం

ఆకుపచ్చ రంగు, దాన్ని అన్ని షేడ్స్ బుధ సంఖ్య వారు ముఖ్యమైన సందర్భాల్లో ధరించడం చాలా మంచిది. ఆ దుస్తుల్లో కొంత మెరుపు ఉండే మరీ మంచిది. ముఖ్యంగా చేతిలో గ్రీన్ కర్చీఫ్ రెగ్యులర్‌గా ఉండడం చాలా అదృష్టప్రదం. వీరు ఎవరికి ఏం ఇచ్చినా '5' సంఖ్యా టోటల్‌లో ఇవ్వడం వల్ల ఆశ్చర్యకరమైన ఫలితాలు కలుగుతాయి. డీప్‌రెడ్, బ్లాక్ రంగులు మంచివికావు.

అనుకూల తేదీలు

5,14,23 మంచి అనుకూల తేదీలు. ఇవి బుధవారం పడితే ఇక చెప్పనక్కర లేదు. 1,10,19,28, 6 15,24, 3,12,21,30 ఆ తర్వాతి క్రమంలో మంచివి.

ప్రతికూల తేదీలు

9,18,27, 7,16,25 ప్రతికూల తేదీలు. తలచిన పనులు నెరవేరడం కష్టం.

అదృష్ట ఆధారసంఖ్యలు, అదృష్ట పేరుసంఖ్యలు

పుట్టిన తేది సంఖ్యలు 5,14,23 గా ఉన్నవారికి ఆధారసంఖ్యలు 8,9 తప్ప మిగిలినవి అనుకూలంగా ఉన్నాయని ప్రాక్టికల్ ఉదాహరణలు తెలియచేస్తున్నాయి. ధియరీ వేరు, ప్రాక్టికల్ వేరు, పాఠకులకు యథార్థలే కావాలి. ఆయా తేదీల్లో పుట్టిన లబ్ధ ప్రతిష్ఠల పుట్టిన తేదీలే ఆధారంగా తీసుకోవడం జరిగింది.

జన్మ సంఖ్య 5; ఆధార సంఖ్య 1

వీరిలో చాలామంది నాయకత్వ లక్షణాల్ని కల్గి వుంటారు.నాయకులు, మంచి మార్గ దర్శకులు అవుతారు. వీరిని ట్రెండ్ సెట్టర్స్ అని కూడా అంటారు. వీరి పేరు ప్రఖ్యాతులు దిగంతాలకు వ్యాపిస్తాయి.

(ఎ) డా. బి.ఆర్. అంబేద్కర్ 14-4-1891 (28) 5-1 కాంబినేషన్.

B R Ambedkar = 25 = 7. డా. అంబేద్కర్ భారతదేశ ఖ్యాతిని ఇనుమడింప చేసిన గొప్పనాయకుడు. నవభారత రాజ్యాంగ నిర్మాత. దళిత ప్రజల ఆశాజ్యోతి. కారణ జన్ముడు. యుగకర్త. భారతదేశం ఉన్నంతకాలం ఆయనపేరు చిరంజీవిగా నిల్చి ఉంటుంది.

(బి) కమ్యూనిస్ట్ ఉద్యమ పిత కారల్ మార్క్స్ పుట్టిన తేది 5-5-1881 (28) = 1. 5-1 కార్మికులకు నిర్ణీత పనిగంటలుండాలని పోరాటం చేసి సాధించిన నేత. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అన్న చేదు నిజాన్ని ప్రపంచానికి చాటి చెప్పాడు. ఈయన ఆర్థిక విధానాలు ప్రపంచంలోని కమ్యూనిస్ట్ దేశాలు అనుసరిస్తున్నాయి. ఆయన లేకపోయిన ఆయన విప్లవ భావజాలం ఇంకా బ్రతికే వుంది.

Carl Marx = 21 పేరు సంఖ్య.

జన్మసంఖ్య 5 - ఆధార సంఖ్య 2

ఈ రెండు అధికంగా కళా సంఖ్యలు కావడంతో సినీ, టివి రంగపరమైన అద్భుతమైన విజయాలు ప్రాప్తిస్తాయి. నేవీ, మర్చంట్ షిప్, ఓఎన్‌జిసి లాంటి సంస్థలలో ఉద్యోగాలొస్తాయి. చాలామంది మంచి రచయితలవుతారు.

(ఎ) ప్రముఖ బాలీవుడ్ హీరో అమీర్‌ఖాన్ పుట్టినతేది 14-3-1965 (29) = 2. 5-2,

ఒక బిజీ సక్సస్ హీరో, ఒక చిత్ర నిర్మాత, దర్శకుడు, సత్యమేవ జయతీ ప్రయోక్తగా మల్టీఫేస్డ్ టాలెంట్ ఉన్న అత్యుత్తమ కళాకారుడు అమీర్‌ఖాన్ 'దిల్‌హైకి మాన్‌తా నహీ' నుంచి ప్రారంభమైన చిత్రాంగేత్రం ధూమ్ 3 వరకు అప్రతిహతం.

Amear Khan = 30. ఆధారసంఖ్య '2' చంద్రుడు కావడంతో తొలిభార్యకు విడాకులు. కిరణ్‌రావుతో రెండోపెళ్లి.

(బి) ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్ర నాథ్ పుట్టిన తేది 14-11-1948 (29) = 2. ఆంధ్రదేశంలో మనకున్న గొప్ప రైటింగ్ ఎస్సెట్ యండమూరి. ఎన్నో ఏళ్లుగా వీరి రచనలు తెలుగుజాతితో మమేకమయ్యాయి. వైవిధ కథనం, ఉత్కంఠభరితమైన శైలి, చివరివరకు చదివించే నేర్పు వీరి రచనల ప్రత్యేకత. సినిమాల్లో సైతం ఒక వెలుగు వెలిగారు. జీవితంలో విజయం సాధించ డానికి వీరు వ్రాసిన పలు రచనలు యువతకు ఆదర్శం. దిక్సూచి ! ఆయన పేరు సంఖ్య '3' రావడం ఎంతో విశేషం.

Yandamuri Veerendranath 25 + 50 = 75 = 3 !

జన్మసంఖ్య 5 - ఆధారసంఖ్య 3

ఇది బుధ, గురు జ్ఞానకారకత్వం కలయిక. వీరు మంచి ఉపాధ్యాయులవుతారు. ఈరంగంలో మంచి పేరు ప్రఖ్యాతుల్ని పొందుతారు మరో ప్రక్కగొప్ప విషయాలను కనిపెట్టే డాక్టర్లవుతారు.సినీరంగాన ఉన్నవారు ఆలోచించి నిర్ణయాలు తీసుకొని, సక్సస్ అవుతారు.

(ఎ) డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినతేది 5-9-1888 (39) = 3 ! 5-3

Sarvepalli Radhkrishnan 33 + 37 = 70

ఒక సామాన్య ఉపాధ్యాయుడు, తత్వవేత్త భారత రాష్ట్రపతి కాగలగడం ఈయనకే చెల్లింది. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన గొప్ప నాయకుడు. గొప్పరచయిత, ఈయన పేరిట 'టీచర్స్‌డే' ప్రారంభమైంది.

(బి) ప్రముఖ యువనటి దీపికా పదుకోనె పుట్టినతేది 5-1-1986 (30)

ఏ మేజిక్ నేమ్ ఇన్ బాలీవుడ్ ఫిలిం ఇండస్ట్రీ. ఈమె చిత్రాల వరుసవాట్లు అమేజింగ్. 'ఓం శాంతి ఓం' షారూఖ్ ఖాన్ స్వంత పిక్చర్‌తో తొలి సినీ అరంగేట్రం. ఆయనమొన్నటి స్వంత చిత్రం చెన్నై ఎక్స్‌ప్రెస్‌తో ఎక్కడికో వెళ్లిపోయింది. కొచ్చా డయన్' చిత్రంలో రజనీకాంత్ సరసన కథాయక. విజయ హర్షాతిరేకంతో బాలీవుడ్ ఇండస్ట్రీకి ఇటీవలే గొప్పపార్టీ ఇచ్చింది. విలక్షణ అందం ఆమెది. బాడ్మింటన్ క్రీడా కారిణి కావడంవల్ల బాడీని ఫిట్‌గా ఉంచుకుంటుంది. ప్రముఖ బాడ్మింటన్ ఛాంపి యన్ ప్రకాష్ పదుకొనెకి తగిన తనయ.

Deepika Padukone = 64 (సూర్య సంఖ్య)

జన్మసంఖ్య 5 - ఆధారసంఖ్య 4

ఇదో మంచి కాంబినేషన్‌గా తోచడంలేదు. కారణం, అధికశాతం దురదృష్టం, శత్రువుల కుట్ర, మరణాల్ని సూచిస్తుంది.వీరు జాగ్రత్తగా ఉండాలి. కొంతమంది జీవితంలో రెండో స్త్రీ ఎంట్రీని కాదనలేం. ఇదంతా ఊహించి వ్రాయడం లేదు. వాస్తవంగా ఈ కాంబినేషన్‌లో పుట్టిన వారి జీవితాన్ని చూస్తూ వ్రాస్తున్న ప్రాక్టికల్ విషయాలు.

(ఎ) నేతాజీ సుభాష్ చంద్రబోస్ పుట్టినతేది 23-1-1897 (31) = 4. భారతదేశాన్ని బ్రిటిష్ పాలన నుండి విముక్తం చేసేందుకు విప్లవ పంథా అనుసరించిన గొప్ప స్వతంత్ర్య యోధుడు. వారికఇ వ్యతిరేకంగా 'అజాద్ హింద్ ఫౌజ్'ను స్థాపించి అనుయూయులకు సైనిక శిక్షణ ఇచ్చాడు. రెండో ప్రపంచయుద్ధ సమయంలో ఒక విమానంలో ప్రయాణిస్తూ విమాన ప్రమాదంలో దుర్మరణం చెందాడంటారు. ఆయన ఇంకా జీవించే ఉన్నారన్న నమ్మకం కలిగినవారికి కొదవేం లేదు.

Subash Chandra Bose = 20+21+17 = 58 = 1+3 = 4

వారి నామసంఖ్యను గమనించండి. తిరిగి '4' అంటే రాహువు. శనితో సాంగత్య రూపేణా మృత్యుకారకుడు.

(బి) గుల్షన్ కుమార్ పుట్టిన తేది 5-51956 = 31 = 4.

టి1 కేసెట్లు, సిడిల ప్రపంచంలో రారాజు! కోట్లాది రూపాయల వ్యాపారం చేసిన ఘనుడు కుమార్ సాను లాంటి గాయకుల్ని వెలుగులోకి తెచ్చినవాడు. ప్రముఖ సినీ, భక్తిగీతాల గాయని అనురాధ పడ్వాల్‌కు గాడ్ ఫాదర్. ప్రముఖ బాలీవుడ్ సంగీత దర్శకు జంట నదీమ్, శ్రావణ్‌లలో అసూయతో నదీమ్ ఈ హత్యకు కారకుడనే వార్తలొచ్చాయి. అయితే అబ్దుల్ రవూఫ్ అనే వ్యక్తి ఈ హత్యానేరం అంగీకరించి జైలు కెళ్లాడు.

Gulshan Kumar 26+15 = 41 = 4+1 = 5.

జన్మసంఖ్య 5 - ఆధారసంఖ్య 5

అద్భుతమైన కాంబినేషన్! జాగ్రత్తగా ఉంటే వీరిని అదృష్టం అందలాలనెక్కిస్తుంది. ముఖ్యంగా సినీరంగంలో మంచి 'కిక్'ఇస్తుంది. లాంగ్ అండ్ ఎవర్ లాస్టింగ్ ఛార్మ్ వీరిని వరిస్తుంది. అయితే ప్రయోగాల జోలికి వెళ్లకపోడమే మంచిది.

(ఎ) సినీహీరో శ్రీకాంత్ పుట్టినతేది 23-3-1968 = 32 = 3+2=5. సినీ ఫీల్డ్‌కు వచ్చినపుడు ఈ నటుడికి గాడ్‌ఫాదర్ లెవరూలేరు. అంతా స్వయంకృషి, కష్టం. అయినా నిలదొక్కుకున్నాడు. మంచి హీరో అయ్యాడు. సునాయాసంగా 100 చిత్రాల గీత దాటాడు. '5' సంఖ్య అతడి జీవితంలో గొప్ప ప్రకాశాన్ని నింపింది. గొప్ప అదృష్టంతో అందలం ఎక్కించింది. పేరు సంఖ్యకూడా సహజంగా '23'సంఖ్యలో అమిరింది. ఇలాంటి వార్ని బోర్న్ విత్ లక్ అంటారు.

Srikanth = 23 2 + 3 = 5.

(బి) సినీహీరో ప్రభాస్ పుట్టినతేది 23-10-1979 = 32 3+2=5. ఈ హీరోకు నటుడు కృష్ణంరాజు పెదనాన్న కావడం తొలినాళ్లలో పెద్దగా తోడ్పడలేదు. స్వయంకృషినే నమ్ముకున్నాడు. 'ఛత్రపతి శివాజీ'తో తొలి విజయం అందుకున్నాడు. రీసెంట్ 'మిర్చి'మరో మంచి విజయం.

Prabhas 22 = 2+2 = 4.

ఈ పేరుకు నేమ్ కరక్షన్ అవసరం. మరో 'ఎ' కలుపుకుంటే పేరు సంఖ్య '23' అయ్యి మరింత చక్కని అదృష్టం తోడవుతుంది.

జన్మసంఖ్య 5 - ఆధారసంఖ్య 6

ఆధారసంఖ్య '6' ఇక్కడ స్త్రీని సూచిస్తుంది. అంటే స్త్రీల వల్ల వీరి జీవితంలో మార్పు, లోటు ఉంటుంది. '6' అంటే శుక్రుడని స్త్రీ గ్రహం అని గుర్తుపెట్టుకోవాలి.

(ఎ) ప్రధానమంత్రి పండిట్ జవహర్లలాల్ నెహ్రూ పుట్టిన తేది 14-11-1889 = 33 3+3=6. భారతదేశం తొలి ప్రధాని నెహ్రూ. అంతేకాదు. 17 ఏళ్ల సుదీర్ఘ కాలం నిరాటంకంగా ఆ పదవిలో ఉన్నారు. భార్య కమలానెహ్రూను చిన్నవయసులో కోల్పోడమే దురదృష్టం.

Jawarhalal Nehru = 47. 4+7=11=2.

ఈ '47' నామసంఖ్య మంచిది కాదు. రాహు (4) కేతు (7) కలయికలో ఉన్న చంద్ర సంఖ్య. ఆయన పుట్టిన నవంబర్ (వృశ్చికరాశి)లో చంద్ర నీచస్థితి భార్య కోల్పోడానికి ప్రధాన కారణం. అయితే అదృష్టమల్లా 'నెహ్రూ' అన్నపేరు. అది '23' సంఖ్యలో వుండి ఆయనపుట్టిన '14'కు యోగాన్ని ఇవ్వడం! ఇండియా తొలి బ్రిటిష్ గవర్నర్ జనరల్ అడ్మిరల్ మౌంట్ బాటన్ భార్య ఎడ్వినా మౌంట్ బాటన్‌తో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నట్టు పుస్తకాల్లో వ్రాసారు. నేను అలహాబాద్ వెళ్లి స్వయంగా వారి స్వగృహాన్ని దర్శించారు. ఈ ఇల్లు ఇప్పుడు మ్యూజియంగా మార్చారు. స్వాతంత్ర ఉద్యమ చర్చలు ఈ ఇంటినుండే జరిగేవి. ఎంతోమంది దేశ నాయకులు ఈ ఇంటిలో సమావేశమయ్యేవారు. అక్కడే ఆయన సోదరి విజయలక్ష్మి పండిట్, భార్య కమలానెహ్రూ తనయ ఇందిరాగాంధీ. తండ్రి మోతిలాల్ నెహ్రూ. తల్లి స్వరూపరాణి నివసించేవారు. వారి ఫోటోలెన్నో ఉన్నాయి. వారు నివసించిన గదులు, వాడిన ఫర్నిచర్ యథాతథంగా ఉంచి, అందరూ సందర్శించేటట్టు చేస్తున్నారు. అదిచూసిన ఎవరికైనా హృదయం దేశభక్తితో పులకరిస్తుంది. త్రివేణి సంగమం అక్కడే ఉంది. గంగ, యమునా, సరస్వతి (అంతర్వాణి) నదీ సంగమ పవిత్ర స్థలి. అక్కడకు వెళ్లి పుణ్యస్నానాలు ఆచరించవచ్చు. దారిలో సీతమ్మవారు భూమిలో కల్సిపోయిన పవిత్ర స్థలాన్ని కూడా చూడవచ్చు. శక్తి పీఠాల్లో ప్రయాగ మాధవేశ్వరి ఉన్నచోటు పవిత్ర అలహాబాద్.

ఇటీవలే ఇక్కడ మహాకుంభమేలా జరిగింది. లక్షల్లో ప్రజలు, సాధు సంతులు పుణ్యస్నానాలు చేసారు. అక్కడి నుండి 130 కి.మీదూరంలో కాశీవిశ్వనాథ మందిరం ఉంది. వారణ, అసి నదుల సంగమం, గంగానదీ ఉన్నాయి. అన్నపూర్ణమ్మ తల్లి, శక్తి పీఠం విశాలాక్షి ఆలయాలున్నాయి. కాశీలో మరణం, సరాసరి మోక్షం! రాముడెంత సత్యమో ఇదీ అంతే సత్యం! శవాన్ని కాశీలో దహనాకి ఇతీసుకొస్తున్నప్పుడు అందరినోట వెలువడే ఒకేమాట 'రామ్‌నామ్ సత్యహై'

(బి) బ్రిటిష్ చక్రవర్తి ఎడ్వార్డ్ -8 పుట్టినతేది 23-6-1894 = 33= 6.

ప్రేమకోసం సింహాసనాన్నే త్యాగం చేసిన మహానుభావులు ఎక్కడైనా ఉంటారా? తన ప్రియురాలి కోసం ఈ బ్రిటిష్ సౌర్యభౌముడు అంత పనీ చేసాడు. అతడలా చేస్తాడని ముందుగా జ్యోతిష ప్రిడిక్సిన్స్ చెప్పిన వ్యక్తి కీరో !

King Edward - VIII = 22 = 4.

జన్మసంఖ్య 5 - ఆధారసంఖ్య 7

ఈ కాంబినేషన్లో మూడు విషయాలున్నాయి. 1. ఆధ్యాత్మకత 2. కళావిజయం ఆధారసంఖ్య కేతువు మంచి స్థితిలో ఈ మూడు యోగాల్ని ఇస్తాడు. సరాసరి మోక్షం ఇచ్చే సామర్థ్యం కూడా కేతు దేవుడికి ఉంది.

(ఎ) భగవాన్ సత్యసాయిబాబా పుట్టినతేది 23-11-1926 =2+5=7

అంధ్రదేశంలో సత్యసాయిని ఎరుగని వారు లేరు.ప్రపంచ వ్యాప్తంగా ఆధ్యాత్మిక గురువుగా ఆయనకు మంచి వేటంది. దేశ విదేశీయులు ఆయన్ని దర్శించేవారు. ప్రధానులు, రాష్ట్రపతులు, ముఖ్యమంత్రులు గవర్నర్లు, సినీతారలు ఆయనకు పాదాభి వందనం చేసేవారు. 200 కోట్లతో అనంతపూర్ వాటర్ ప్రాజెక్ట్ చేపట్టి ప్రజలకు త్రాగు నీరిచ్చి అపర భగీరధులయ్యారు. వారు భక్తులు సంఖ్య కోట్లలో ఉంది. తిరిగి వారు 'ప్రేమసాయిగా' అవతరిస్తారని వారి నమ్మకం. పుట్టపర్తిలో విద్యాలయాలు సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిలాంటి ఎన్నో సేవలు వారి గురించి బిగ్గరగా మాట్లాడతాయి.

Sathya Sai baba = 15+5+6 = 26.

(బి) సుష్మాస్వరాజ్ పుట్టిన తేది 14-2-1953 = 25. 2+5=7.

మహిళలకే వన్నె తెచ్చే సార్ధక నామధేయురాలు, సిసలైన స్త్రీ శక్తికి సరైన నిర్వచనం ఈ బిజెపి పార్లమెంట్ ప్రతిపక్ష నాయకురాలు. ఎన్నికల్లో నిత్య విజయం, న్యాయవాది, గత ఢిల్లీ ముఖ్యమంత్రి. పార్టీ విధేయురాలు. వివాదాలకు అతీతురాలు నిర్భయంగా ధారాళంగా లోక్‌సభలో తన వాణి విన్పిస్తారు.

Sushma Swaraj = 22+14 = 36 = 9

జన్మసంఖ్య 5 - ఆధారసంఖ్య 8

ప్రారంభంలో కష్టాల్ని, మధ్యలో మంచి విజయాల్ని, చివర్లో, వృద్ధాప్యంలో నిస్సహాయస్థితిని, కొంతమందికి మరణయోగాన్ని కలిగించే కాంబినేషన్! అలాగే కలారంగంలో ఎవర్ లాస్టింగ్ కళాకారులూ ఉన్నారు.

(ఎ) అందాల నటుడు శోభన్‌బాబు పుట్టినతేది 14-1-1937 = 26 = 8. 'వీరాభిమన్యు' చిత్రం ఈ నటుడి తొలి గొప్ప విజయం. ఆపైన ఆయన తిరిగి చూసుకోలేదు. స్త్రీలు, ఫామిలీ ఆడియన్స్ ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఇద్దరు భార్యల మధ్య నలిగిపోయే పాత్రల్లో ఆయన అద్భుతంగా జీవించారు. తనకు సినీ అవకాశాలు ఇబ్బడిముబ్బడిగా ఉన్నప్పుడే ఎంతో తెలివిగా చెన్నైలో ఇళ్లస్థలాలు

కొని, వాటిపై భవంతులు కట్టి అద్దెలకు ఇచ్చి ప్రత్నామాయ ఆదాయ వనరులు సమకూర్చుకున్నారు. సినిమాల్లో నటన అంటే, న్యాయం చెయ్యడమంటే తాను పోషిస్తున్న పాత్రలోకి పరకాయ ప్రవేశం చేయడం. బుధ సంఖ్యలో పుట్టినవారు బుద్ధిలో బలశాలులు, శరీరకంగా బలహీనులని నేను ముందే చెప్పాను. అందులో మరీ వీక్ వీరి నరాల వ్యవస్థ. ఆ కారణంగానే వారు కొంచెం తొందరగా నటన నుండి స్వచ్ఛంద రిటైర్‌మెంట్ తీసుకున్నారు. ఇటీవలే చనిపోయారు.

Sobhan Babu = 23 + 11 = 34 = 7

(బి) చంద్రుడిపై తొలి మానవపాదం మోపిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

5-8-1930 = 26 = 8

అమెరికా అంతరిక్ష కేంద్రం నాసా నుండి అమెరికా రోదసీ నౌక అపోలో-2 ఇద్దరు వ్యోమగాములతో 20-7-1969న చంద్రుడి మీద దిగింది. వారిలో ఒకరైన అస్ట్రోనాట్ నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ పేరు శాశ్వితంగా నిలచి ఉంటుంది. ఇటీవల వీరూ మరణించారు. Neel Arm Strong 18 + 7 + 24 = 49 = 4.

జన్మసంఖ్య 5 - ఆధార సంఖ్య 9

బుధుడి పాదరసతత్వంతో కుజుడి అగ్నితత్వం విబేధిస్తుంది. ఇవి పరస్పర శత్రువులు.

మాజీ పాక్ ప్రధానమంత్రి బుట్టో పుట్టినతేది 5-1-1938 = 27=9. అప్పటి పాక్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ వీరిపై ఆరోపణలు చేసి ఉరి తీయించారు.

Julfikar Ali Bhutto 24 + 5 + 28 = 57 = 31.

వీరి తనయ బేనజీర్ బుట్టో సైతం దూడగుల తుపాకీ గుళ్లకు బలై మరణిం చారు. దానికి పాక్ అధ్యక్షుడు జనరల్ ఫర్వేజ్ ముషారఫ్ కారణమంటారు.

బుధ సంఖ్యల్లో పుట్టిన వారికి ఏ సంఖ్యలో పేరు పెడితే అదృష్టాన్నిస్తుంది ?

(ఎ) సూర్య సంఖ్యల్లో పెడితే సూర్య ప్రభావం వల్ల ఆన్ని రంగాల్లో ముందుం టారు. ఉద్యోగి, వ్యాపార రంగాలు కలసి వస్తాయి. రాజకీయ రంగం బాగుంటుంది. రవి బుధుడికి వింత గ్రహం. ప్రభుత్వ ఉద్యోగాలొస్తాయి.

(బి) సినీ, టివి రంగాలు, రచన, కవిత్వాలు, పత్రికారంగం వైద్యరంగం లాంటి వాటిలో విజయ ప్రాప్తిని ఆశించేవారు 2,7 సంఖ్యల్లో పేరు పెట్టుకోవచ్చు

(సి) మేధారంగం, టీచర్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు, విద్యాలయాలు, సాంకేతిక విద్యాలయాలు మొ. రంగాలలో గ్రోత్ కోరుకునే వారు '3' సంఖ్యలో పేరు పెట్టుకో వచ్చు.

(డి) సినీరంగంలో తగుమాత్రం విజయాల కోసం '4' సంఖ్యలో పేరు పెట్టుకోవచ్చుగాని అసూయతో శత్రువుల కుట్రలకు, దాడులకు గురయ్యే ప్రమాదం వుంది.

(ఇ) స్వంత సంఖ్య '5'లో పేరు పెట్టుకోడం అదృష్టం. ఏ రంగంలోనైనా విజయం తథ్యం.

(ఎఫ్) సినీ నిర్మాతలు, దర్శకులు '6' సంఖ్యలో పేరు పెట్టుకోవచ్చు. వీరి జీవితంలో స్త్రీల ప్రమేయం అధికం. నాటకరంగ కళాకారులకు, సినీరంగానికి చెందిన ఇతరులకు ఈ సంఖ్య మంచి చేస్తుంది. ధనం కన్నా ప్రేమాప్యాయతలకు పేరు ప్రఖ్యాతులకే వెయిట్ ఇస్తారు.

(జి) 8,9 సంఖ్యల్లో పేరున్న వారు తమ తమ పరిస్థితులను బట్టి ఆ సంఖ్యల నుండి బయటకు రావడం మంచిది. శని తనకున్న కర్మభూయిష్టమైన లక్షణాల వల్ల జీవితాంతం బెనిఫిట్స్ ఇవ్వలేడు. ఒక స్థాయికి చేరేసరికి కెరీర్‌ను బ్రేక్ చేస్తాడు. 'జి' సంఖ్యలో పేరు కొంతమేరకు క్రీడాకారులకు, పోలీస్, ఆర్మీ, రక్షణరంగాల వారికి శక్తిని ప్రతిభను ఇస్తుందేమోగాని, అది నిలకడగా ఉండదు. పైగా ప్రమాదాలు, లైఫ్ రిస్క్ ఎక్కువ. పోలీస్ కేసుల్లో ఇరుక్కుంటారు.

అదృష్టకాలం

వీరికి అత్యంత అనుకూలంగా ఉండే కాలాలు రెండు. 1) 22 మే– 21 జూన్ కాలం మిధునరాశి 2) 24 ఆగస్టు – 23 సెప్టెంబర్ కాలం కన్యరాశి.

అదృష్ట దినాలు

వీరి అదృష్ట దినం బుధవారం. అయితే ఆది, సోమ, శుక్రవారాలు కూడా బాగుంటాయి. మంగళవారం దురదృష్టాన్ని ఇస్తుంది.

మేరేజ్ పొంతనలు

5,14,23, 1,10,19,28, 6,15,24 సంఖ్యల వారిని వీరు పెళ్లాడం మంచి ఫలితాల నిస్తుంది. మిగిలిన సంఖ్యల వారితో పెళ్లి ఓ మోస్తరుగా ఉంటుంది. 9,18,27 సంఖ్యల వారితో పెళ్లి పనికిరాదు.

ముఖ్య సంభవాలు జరిగే వయస్సు

5,14,23,32,41,50,59,68,77,86 ఏళ్లు వయసులో వచ్చినపుడు ముఖ్య సంభవాలు జరుగుతాయి. 3,12,21,30,39,48,57,66,75 సం॥ దురదృష్టంగా ఉంటాయి. 9,18,27,45,54,63,72,81 సం॥ వయస్సులో విషాదకర సంఘటనలు జరుగుతాయి.

గ్రహప్రీతి

గణపతి దైవాన్ని బుధవారం ప్రత్యేకంగా అర్చించడం, లేత గరికపోచలు ఆయనకు సమర్పించడం, ఓం గం గణపతియై నమః అనే నామమంత్రం రెగ్యులర్‌గా

చేయడం వీరికెంతో మేలుచేసి సకల కోరికలు నెరవేరతాయి. విష్ణు సహస్రనామ పారాయణం, గాయత్రి మంత్రం, మహమృత్యుంజయ మంత్రం కూడా నిత్యం పఠించాలి.

బుధ సంఖ్యా విషాదాలు

23-1-1897 లో పుట్టిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ బెంగాల్ వీరసింహం. ఆయన తన స్వసుఖం చూసుకోలేదు. భార్య బిడ్డల బాధ్యతల్లో మమేకమై పోలేదు. శ్రీశ్రీ చెప్పినట్టు దేశమాత స్వేచ్ఛ కోరి తిరుగుబాటు చేయరా, అని పిలుపిచ్చాడు. తానే స్వయంగా ఒక సైనిక దళాన్ని తయారుచేసి అజాద్ హింద్ ఫౌజ్ అనే పేరు పెట్టాడు. కొండలాంటి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని డీకొట్టలేనని ఆయనకు తెలుసు. కాని ఆశయం ముందు అది చిన్నబోయింది. ఆయన ధైర్యసహసాలు సింహాన్ని తలపింపచేసాయి. రెండో ప్రపంచ యుద్ధంలో కదనరంగంలోకి దూకి, జపాన్‌వారి సహకారం తీసుకున్నాడు. ఒక విమాన ప్రమాదంలో అసువులు బాసాడు.

5-1-1938 లో పుట్టిన జుల్ఫీ ఆరీకర్ బుట్టో ఒక సైనిక నియంత అధికార దాహానికి బలయ్యాడు. ఇలాంటి సంఘటనలు పాకిస్తాన్‌లో సర్వసాధారణం. ప్రధానిగా పనిచేసిన బుట్టోను రాజకీయ ప్రత్యర్థిగా భావించిన పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ ఆ యూబ్‌ఖాన్ ఆయన్ని నిర్దాక్షిణ్యంగా ఉరి తీయించాడు.

14-2-1933లో పుట్టిన ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్ మధుబాల, ప్రముఖ గాయకుడు కిషోర్ కుమార్‌ను పెళ్లిచేసుకుంది. అయితే ఆమె ముస్లిం యువతి కావడం, కిషోర్ బ్రాహ్మణుడు కావడంతో ఆయన కుటుంబ సభ్యులు ఆమెను ఆదరించలేదు. మొగల్, ఈ ఆజం అనే గొప్ప చారిత్రాత్మక చిత్రంలో 'అనార్కలి'గా గొప్పగా మెరిసిన ఈ అసమాన సౌందర్యవతి, మనోవేదనతో 23-2-1969లో తన '36'వ ఏట చిన్నవయసులో మరణించింది.

14-4-1907లో పుట్టిన ప్రముఖ తమిళ విలన్ ఎం.ఆర్.రాధ (నటి రాధిక తండ్రి) అప్పటి తమిళ సూపర్‌స్టార్ ఎం.జి. రామచంద్రన్‌ను తుపాకితో కాల్చాడు. అది అప్పట్లో పెద్ద సంచలనం అయింది. కాని యం.జి.రామచంద్రన్ క్షమాభిక్షతో ఆయన తప్పించుకున్నారంటారు. 'రక్తకన్నీరు' అనే సంచలన నాటకాన్ని యం.ఆర్. రాధ ఊరురా ప్రదర్శించి గొప్ప పేరు పొందారు. ఆయన ఫెర్‌ఫార్మాన్స్ చూసి ఫిదా అయిపోయిన తెలుగు సినీనటుడు నాగభూషణం అదే నాటకాన్ని ఇక్కడ ఊరూరా ప్రదర్శించి ఎంతో పాపులర్ కావడమేకాక, తమిళంలో యం.ఆర్. రాధ మేనరిజాన్ని అనుసరించి, తెలుగులో నటించి ఎంతో ఫేమస్ అయ్యారు. ఆయన సినిమాల్లో పలికిన డైలాగ్‌లు యం.ఆర్.రాధ డైలాగ్స్‌ను పోలి ఉండడం విశేషం.

5-5-1956లో పుట్టిన కేసెట్ల, సిడిల రారాజు గుల్షన్ కుమార్ 12-8-1997లో ప్రత్యర్థులచే హత్య చేయబడ్డారు.

23-6-1894లో పుట్టిన బ్రిటిష్ చక్రవర్తి ఎడ్వార్డ్ -8 ప్రేమించిన స్త్రీ కోసం సింహసనాన్నే త్యాగం చేసాడు.

5-9-1946లో పుట్టిన ప్రముఖ పాప్ సంగీత గ్రూప్ 'క్వీన్'లో గాయకుడు, భారతీయ పార్శీ కుటుంబానికి చెందిన ఫ్రెడ్డీ మెట్క్యూరీ విశృంఖల కాముకత్వం కారణంగా ఎయిడ్స్ వ్యాధితో మరణించాడు.

23-12-1966లో పుట్టిన ఈ టివి సుమన్ (రామోజీరావు రెండో తనయుడు) 46 ఏళ్ల చిన్నవయసులోనే 7-9-2012న కేన్సర్‌తో మరణించడం అత్యంత విషాదం.

బుధ సంఖ్యలకు చెందిన పుట్టిన తేదీల విడి ఫలితాలు

జన్మసంఖ్య 5

ఇది డైరక్ట్ మెర్క్యూరీ గ్రహ సంఖ్య. ఇది అదృష్ట సంఖ్య. వీరు ఎవరితోనైనా అవలీలగా స్నేహం చెయ్యగలరు. ఆ కారణంగా చాలామందికి ఇష్టమైన వారు, ఎక్కువ స్నేహితుల్ని కలిగినవారవుతారు. మానసికంగా బలంగా ఉంటారు. ఎప్పుడూ ఎంతో విషయం గురించి ఆలోచిస్తూంటారు. వీరి ఆలోచనలు, నిర్ణయాలు వేగంతో ఉంటాయి. ఒక్కోసారి అవి చాలామంచి ఫలితాన్నిస్తాయి. వీరుచురుకైన వారిగా ఉంటారు. ఏ రంగంలోనైనా ఇమిడిపోయి మంచి ఫలితాలు సాధించగలరు. ఎన్నో పద్ధతుల ద్వారా ధనం సంపాదిస్తారు. ఇతరులకు మంచి సలహాల్ని ఇవ్వడంలో దిట్టలు. డబ్బు పుట్టించడం అనే కళ వీరి స్వంతమా అన్పిస్తుంది. స్పెక్యులేషన్ కళ గురించి వీరికి తెలిసినంతగా ఇతరులకు తెలీదు. స్టాక్ ఎక్ఛేంజ్ ద్వారా ధనం సంపాదించడంలో వీరిని మించినవారుండరు. ఎలాంటి ఎదురుదెబ్బలు. పరిస్థితుల నైనా తట్టుకోగల గొప్ప బేరింగ్ మెంటాలిటీ వీరి కుంటుంది. ఏ రంగంలో ఉన్నా రిస్క్ తీసుకోడానికి వెనుకాడరు. ఒకేచోట ఎక్కువ కాలం ఉండలేరు. ఒకే పనికి అదేపనిగా అతుక్కోరు, గవర్నమెంట్ ఉద్యోగం అయితే తప్ప. వీరిలో రెండు రకాల వ్యక్తులుంటారు. నిజాయితీ పరులు, మోసగాళ్లు, నేర ప్రవృత్తి అలవడితే వీరిని మార్చడం చాలా నష్టం.

5-2-1976 లో పుట్టిన బాలీవుడ్ ప్రముఖ హీరో, అమితాబ్ బచ్చన్ తన యుడు అభిషేక్ బచ్చన్ తన వివాహ విషయంలో సరైన సమయంలో, సరైన నిర్ణయం తీసుకొని, బాలీవుడ్ హీరోయిన్ ఐశ్వర్యారాయికి దాన్ని నివేదించాడు. అంతకు ముందు ఆమెకు నటుడు సల్మాన్ ఖాన్‌కు ఉన్న ప్రణయ ఉదంతం, బ్రేకప్ ఏదీ పరిగణలోకి తీసుకోలేదు. ఐశ్వర్యారాయి ఆ ప్రపోజల్‌కి అంగీకరించి వారి వివాహం అయింది. వారికో ముద్దుల తనయ ఆరాధ్య! ఐశ్వర్య పుట్టిన 01 నవంబర్ అభిషేక బచ్చన్ పుట్టిన 05 ఫిబ్రవరిలో 1-5 పరస్పర స్నేహసంఖ్యలు కనుక వారి మేరీడ్‌లైఫ్ అదృష్టంగా ఉంది.

ఆమె ఒక టాప్ బాడ్మింటన్ క్రీడాకారుడి ముద్దుల తనయ. ఆ క్రీడలో తండ్రి ఛాంపియన్ కావడంతో తానూ మక్కువ పెంచుకొని ఆమె కూడా మంచి బాడ్మింటన్

క్రీడాకారిణి అయ్యింది. అనుకోకుండా సినీరంగంలో ఒక మంచి అవకాశం రావ డంతో వేగవంతంగా నిర్ణయం తీసుకొని ఆ సినిమాలో కథానాయికగా నటించింది. ఆ సినిమా సూపర్ డూపర్ హిట్ కావడంతో వరుస హీరోయిన్ ఛాన్స్‌లతో ప్రస్తుతం హిట్ బాటలో వుంది. ఆ బ్యూటీ స్టార్. ఎందరో యువకుల మనసులో లవ్ వార్ 5-1-1986లో పుట్టిన దీపికా పదుకోనె.

5-3-1958లో పుట్టిన ఒక ప్రముఖ సినీనటుడు అన్ని భాషా చిత్రాల్లోనూ సక్సస్‌పుల్‌గా నటిస్తున్నాడు. ఏ పాత్ర వేసిగా దాన్లో ఇమిడిపోడం అతడి ప్రత్యేకత. దూకుడు చిత్రంలో పోలీస్ కమీషనర్‌గా ఎంత హుందాగా నటించాడో, 'అతడు' చిత్రంలో ముసలితండ్రి పాత్రలో కూడా అంతగా ఒదిగిపోయాడు. ఈ ఈజ్ నన్ అదర్ దెన్ నాజర్.

జన్మసంఖ్య 14

1 (సూర్య) 4 (రాహు) సంఖ్యల కలయికలో ఉన్న బుధ సంఖ్య కనుక ఈ మూడు గ్రహాల ఫలితాలూ ఈ సంఖ్యలో ప్రతిఫలిస్తాయి. ఇది కూడా ఒక అదృష్ట సంఖ్య. ఇందులో ఉన్న సూర్య సంఖ్య వేరు ప్రఖ్యాతుల్ని, మంచి అవకాశాల్ని, రాహు సంఖ్య ప్రారంభ కష్టాల్ని సినీరంగ ప్రవేశాన్నీ బుధ సంఖ్య టోటల్ విజయాన్ని ఇస్తుంది. ఐక్యతకు, అదృష్టానికి కేరాఫ్ ఎడ్రస్. ఆర్థికంగా మంచి ఎదుగుదల, వీత్తి వ్యాపారాలు కలసిరావడం దీని ప్రత్యేకత, అయితే ఆ అదృష్టం కలకాలం కొనసాగదు. బ్రేక్ ఇస్తుంది. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోమన్న సందేశాన్ని ఇస్తుంది. అది గ్రహించిన వాడు ధన్యుడు. గ్రహించలేనివాడు మూర్ఖుడు. ముఖ్యంగా వ్యసనాలు వీరిని లోబర్చుకోకుండా జాగ్రత్త పడాలి. సంపాదించిన డబ్బును తెలివైన, మంచి ఫలాలు ఇచ్చే వాటిలో పెట్టుబడి బడితే భవిష్యత్తు జీవితం సెలబ్రేషన్ అవుతుంది. లేని పక్షంలో వీరిని నమ్ముకున్న కుటుంబ సభ్యులు చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది. మరో ప్రమాదం ప్రకృతి శక్తులవల్ల ! గాలి, నీరు, అగ్ని, ఆకాశంలాంటి వాటి వల్ల. విమానయానం, నదీ,సముద్ర తీర్థాల్లో స్నానాలు, వరదలు, అగ్ని ప్రమాదాలు, విష వాయువులు పీల్చడం, ఎత్తునుంచి క్రింద పడడం లాంటి వాటివల్ల మరణ ప్రమా దం పొంచి ఉంటుంది. పోలీస్, ఆర్మీ,నేవీ, ఎయిర్ ఫోర్స్ రంగాలవారైతే మరింత జాగ్రత్తగా ఉండాలి. పరాయిస్త్రీలతో అనైతిక సంబంధాలు ప్రమాద హేతువులు.

14-1-1937లో పుట్టిన సినీనటుడు శోభన్‌బాబు సినిమాల్లో నటిస్తూనే, ప్రత్యామ్నాయంగా డబ్బుతో చెన్నై ఇళ్ళస్థలాలు కొన్ని ఇల్లుకట్టి ఆర్థికంగా చక్కని ఆదాయ వనరులు ఏర్పర్చుకున్నాడు. అతడి ముందుచూపు ఈ సంఖ్లఓ పుట్టిన వారికి గైడెన్స్ కావాలి.

14-7-1941లో పుట్టిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు ఆశారాం బాపూపై లైంగిక ఆరోపణలొచ్చి పోలీస్ విచారణలో ఉంది అని పత్రికల్లో వార్తలొచ్చాయి.

14-7-1956లో పుట్టిన ప్రముఖ సినీ రచయిత, నటుడు తనికెళ్ల భరణి సినీరంగంలో మంచి ఫాంలో ఉన్నారు. ఆయన ఇటీవల దర్శకత్వం వహించిన మిధునం చిత్రం ప్రశంసలందుకుంది.

జన్మసంఖ్య 23

2 (చంద్ర) 3 (గురు) సంఖ్యల కలయికలో ఉన్న బుధ సంఖ్య. ఈ సంఖ్య ఇచ్చే గొప్ప అదృష్టాన్ని, సాక్షాత్తు తన పేరులోనే ఈ '23' సంఖ్యావచ్చేట్టు చేసుకొని ప్రపంచానికి చాటి చెప్పాడు మహా జ్యోతిష్కుడు కీరో! ఈ సంఖ్యకు సింహం కిరీటం అని పేరు. ఇది కార్యసాఫల్యతకు విజయానికి గుర్తు. దీనికి సాటి మరో సంఖ్యలేదని సాక్షాత్తు, సంఖ్యామహర్షులే పేర్కొడం విశేషం. అధికారులనుండి, మంచి సహాయ సహకారాలు, ఉన్నత స్థానాల్లో ఉన్నవారి నుండి సెక్యురిటీ, గ్యారంటీ ఇచ్చే సంఖ్య. ఒక ఎవర్ లాస్టింగ్ లక్కీనెంబర్! వీరు దీర్ఘకాలం అదృష్టంతో కెరీర్‌లో కొనసాగుతారు. రిటైర్‌మెంట్ లేదనిపిస్తారు. వీరు ఈ తేదీలో చేసే పనులు కూడా కలసివస్తాయి. హిందూ పురాణాల ప్రకారం చంద్ర గురులు బుధుడికి తండ్రులు. తన తండ్రుల అంశలో ఉన్న ఈ సంఖ్య అందుకే ఇన్ని అదృష్టావకాశాల్ని ఇస్తున్నట్టు అనిపిస్తుంది.

23-5-1942లో పుట్టిన దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు ఇందుకో స్ఫూర్తి దాయకమైన మంచి ఉదాహరణ. ఆయన అవకాశాల వన్నె ఇప్పటికీ తగ్గలేదు.

23-5-1945 లో పుట్టిన సినీనటుడు చంద్రమోహన్ హీరోగా నటించి, నటించి, ఇప్పుడు వెరైటీ క్యారక్టర్ పాత్రల్ని పోషిస్తూనే ఉన్నాడు. రిటైర్‌మెంట్ అన్న మాట అతడి దగ్గరకు రావడంలేదు.

23-7-1975లో పుట్టిన తమిళహీరో సూర్య అవకాశాల వెల్లువకు పుల్‌స్టాప్ లేదు. అతడి డబ్బింగ్ సినిమాలు తెలుగులో కూడా బాగా ఆడుతున్నాయి. సింగం-2 సినిమా ఈ మధ్య వచ్చిన హిట్.

బుధ గ్రహానికిచెందిన సంఖ్యాక్షరాలు

E, H, N, X అనే ఇంగ్లీషు అక్షరాలు బుధ గ్రహానికి చెందినవిగా చెప్పబడ్డాయి. ఈసంఖ్యాక్షర ఫలితాలు క్రింది విధంగా ఉంటాయి.

E

ఈ అక్షరం ఆల్‌రౌండర్ అయిన బుధుడికి సంబంధించింది. ఇది రాజసాన్ని ఇస్తుంది. వీరు ఎలాంటి జీవిత విధానికైనా అలవాటు పడేవారుగా ఉంటారు. లిమిటేషన్స్ పెట్టుకోరు. ప్రజలతో సంబంధాన్ని పెంచుకుంటారు. మంచి ప్రముఖులవుతారు. చక్కని జీవితాన్ని అనుభవిస్తారు. అయితే ఈ అక్షరంలో ఉన్నపేర్లు అతి స్వల్పం.

ఎలిజిబెత్ మహారాణి (బ్రిటిష్‌రాణి) ఎడ్వినా మౌంట్ బాటన్ (తొలి బ్రిటీష్ గవర్నర్ జనరల్ మౌంట్ బాటన్ భార్య) ఎలిజెబెట్ టేలర్ (ప్రముఖ హాలీవుడ్ నటి) ఈశ్వరి ఎల్‌ఆర్ (ప్రముఖ గాయని)

H

ఈ సంఖ్యాక్షరం జాగ్రత్తగా ఉంటే ఉజ్జ్వల భవిష్యత్తును, అజాగ్రత్తగా ఉంటే అధఃపాతాళాన్ని సూచిస్తుంది. రెండు నిలువుగీతల్ని కలుపుతూ ఒక అడ్డగీత అంటే ఆ బ్యాలన్స్ అనేది సరిగ్గా ఉండాలని అర్థం. వీరు కొన్ని దూకుడు నిర్ణయాలు తీసుకుంటారు. వెనుకా ముందు ఆలోచించరు. నిచ్చెనను సూచించే ఈ అక్షరం అందలం ఎక్కించినా, ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా క్రిందకు జారిపడిపోవడాన్నికూడా సూచిస్తుంది.

హేమామాలిని, హృతిక్‌రోషన్, (భార్యతో విడాకులు) హంపి కోనేరు, హెలెన్ (నృత్యతార) హన్సిక, హరిహరన్, హేమచంద్ర, హరీష్ జైరాజ్, హేమ, హొన్ని ముబారక్, హైదరాలీ లాంటివారు పాజిటివ్ గీతైతే హిట్లర్, హరనాథ్ (నటుడు) హర్షద్ మెహతా లాంటివారు నెగిటివ్ గీత.

N

ఈ సంఖ్యాక్షరాన్ని జాగ్రత్తగా గమనించాలి. వేచి నిలబడి సాగి తిరిగి సగర్వంగా నిలబడినట్టు వుంది. చేస్తున్న వృత్తిలో మంచి అభివృద్ధిని ఇస్తుంది. ప్రారంభంలో కష్టాలు పడ్డా నిలదొక్కుకోగలరు. స్థిరంలేని మనోచాంచల్యం అనర్థదాయకం. దానికి లోనైతే చేస్తున్న పనిని అర్ధాంతరంగా వదిలివేయడం, ఆర్థికంగా ఒడిదుడుకుల్ని ఎదుర్కోడం లాంటివి ఉంటాయి. ఈ సంఖ్యాక్షరంతో పేరు ఎవర్నైనా తిరిగి నిలబెడుతుంది.

నెహ్రూ, నరసింహన్ (గవర్నర్) నికోలస్ సర్కోజి (ఫ్రాన్స్ అధ్యక్షుడు) నిత్యానంద, నాగేశ్వరరావు అక్కినేని, నాగార్జున, నాగచైతన్య, నరేష్ (అల్లరి) నారాయణ రెడ్డి సి. నందినీ రెడ్డి, నితిన్, నిత్యామీనన్, నిత్యశ్రీ (గాయని), నగ్మా, నయనతార, నాజర్ మొ॥వారు.నో...

X

నో...చెయ్యవద్దు అని చెప్పడానికి ఈ అక్షరం వాడతారు. తెలియని వారిని తేటతెల్లంగా వివరించే శక్తిగలది. ఎక్స్‌రే వల్ల పైకి కనిపించని శరీరభాగాల్ని చూసేవీలు కలుగుతుంది కదా! X-mas పర్వదినాన్ని సంబరంగా జరుపుకుంటారు. ఈ అక్షరం పేరులో గల వ్యక్తులు అరుదు.

ఈ తేదీల్లో పుట్టిన ప్రముఖులు

జర్మనీ మాజీ అధినేత కాన్‌రాడ్ ఆడాన్యూర్ 5-1-1876; మాజీ క్రికెటర్ పటోడీ నవాబ్ 5-1-1941, కేంద్రమంత్రి ఆనంద్‌శర్మ 5-1-1953; ప్రపంచ పట తొలినిర్మాత మెర్ కాటర్ 5-5-1512; సినీతార లక్ష్మీరాయ్ 5-5-1981; సినీతార రమాప్రభ 5-5-1947; సినీతార రంభ 5-6-1976; ప్రఖ్యాతిగాంచిన సర్కార్ అధికరి పిటిబర్నమ 5-7-1810; మహకవి క్షేత్రయ్య 5-7-1600; సినీతార

జెనీలియా 5-8-1987; సినీతార కాజోల్ 5-8-1974; సంగీతద్వయం శంకర్-జైకిషన్‌లో శంకర్ 5-10-1922; సినీనటుడు నాగచైతన్య 23-11-1986 మంచు విష్ణు 23-11-1981; ప్రభాస్ 23-10-1979; ముమ్మిడివరం బాలయోగి 23-10-1930; హిందీతార సైరాభాను 23-8-1944; సినీ నటుడు సూర్య 23-7-1975; గాయని భవతారిణి 23-7-1976; సినీనటుడు రావుగోపాలరావు 14-1-1937; మొగలాయి చక్రవర్తి బాబర్ 14-2-1483; లోక్‌సభ, ప్రతిపక్ష నాయకురాలు సుష్మాస్వరాజ్ 14-2-1953; బాలీవుడ్ హీరో అమీర్‌ఖాన్ 14-3-1965; ప్రముఖ సైంటిస్ట్ అల్బర్ట్ ఐన్‌స్టీన్ 14-3-1879; సంగీతదర్శకుడు కెవి మహదేవన్ 14-3-1918; సినీనటుడు బాబుమోహన్ 14-4-1952; తమిళ సినీ విలన్ ఎం.ఆర్.రాధ 14-4-1907; ఆధ్యాత్మిక గురువు ఆశారాం బాపు 14-4-1941; హిందీనటి వహీదారెహమాన్ 14-5-1936; సినీనటి గీత 14-7-1962; సినీ నటుడు రానా 14-12-1984; గాయని ఎస్. జానకి 23-4- 1938; గాయకుడు విజయ్‌యేసుదాస్ 23-3-1979; సినీదర్శకుడు సునీల్‌కుమార్ రెడ్డి 23-1-1969; సినీతార నిరోష 23-1-1971; సినీహీరో శ్రీకాంత్ 23-3- 1968;

6,15,24 శుక్ర సంఖ్యల్లో పుట్టిన తేది ఫలితాలు

(కారకత్వం : పెళ్లి, భార్య, సిరిసంపదలు)

శుక్రప్రార్థన : హిమకుంద మృనాలాభం దైత్యానాం పరమం గురుమ్
సర్వశాస్త్ర ప్రవక్తారం భార్గవం ప్రణమామ్యహమ్ ॥

శక్తి, జ్ఞానం, బలం, ఐశ్వర్యం, వీర్యం, తేజం అనేవి ఆరుగుణాలు. తండ్రి, కొడుకు, సోదరుడు, పినతండ్రి, పెదతండ్రి, మేనమామ అనే ఆరుగురు స్త్రీ రక్షకులు. తర్క, వ్యాకరణ, వైద్య, జ్యోతిష, ధర్మ, మీమాంస శాస్త్రాలుఆరు. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు ఆరు మనిషి శత్రువులు. ఉప్పు, పులుపు, కారం, తీపి, చేదు, వగరు అనేవి ఆరు వివిధ రుచులు. ఇలా చెప్పాలంటే ఆరోసంఖ్య ప్రాధాన్యత గురించి ఎన్నైనా చెప్పవచ్చు.

పురాణాల ప్రకారం శుక్రుడు మనకు రాక్షస గురువు. దేవతల విరోధి. పాశ్చాత్య దేశీయులకు సౌందర్యాధి దేవత వీనస్. పెళ్లికావడం, అందమైన అమ్మాయి మంచి కట్నంతో భార్యగా రావడం, మంచి ఉద్యోగం దొరకడం, లేదా మంచి వ్యాపారం, నాలుగు చక్రాల వాహనయోగం లాంటివి శుక్రుడిచ్చే మంచి యోగాలు.

గుణ, దేహతత్వాలకు శుక్రుడు స్త్రీకారకుడు. వాణిజ్యం, పాండిత్యం, ఉన్నతవిద్య, సంగీతం, నాట్యం, నాటకం, నటన, ధనానికి సంబంధించిన

వృత్తులు, సంస్థలు, వివాహవేదికలు, విలాస గృహాలు, ధనకోశం, మద్యశాల, చక్కెర ఫ్యాక్టరీ, శృంగార ప్రియత్వం, రసికత్వం, రాజసం, భోజన ప్రియత్వం, సుఖవిలాసాలు, మొ।।అంశాలను బట్టి చూస్తే ఈ గ్రహాన్ని '6'వ సంఖ్యను చెందినదిగా ప్రాచీన సంఖ్యా మహర్షులు పేర్కొనడం యదార్థంగానేవుంది.

6వ సంఖ్యవారి ఆకారం

స్త్రీ పురుషులు అందంగా, ఆకర్షణీయంగా ఉంటారు. కొంతమంది స్త్రీలు తెల్లగా అజంతా శిల్పంలా ఉంటారు. మరికొంతమంది ఛామన ఛాయగా ఉంటారు. మద్యరకమైన ఎత్తు. పెద్ద కళ్లు, మెలిపడిన మెత్తని వెంట్రుకలు, మధురమైన కంఠ ధ్వని, వీరి ఆకార విశేషాలుగా ఉంటాయి. ఒకసారి చూస్తే మళ్లీ చూడాలనిపిస్తుంది.

గుణ స్వభావాలు

చాలామంది ప్రేమ,సౌంర్యాలకు కేరాఫ్ ఎడ్రస్‌లా కన్పిస్తారు.మంచి పొడవైన జుట్టుతో ఉన్నస్త్రీలు, అందంగా ఉండే పురుషులు, ఎక్కువ కాలం తమను తాము అలంకరించు కొనేందుకు కాలాన్ని వినియోగిస్తారు. తాము నీట్‌గా ఉంటారు. పరిసర ప్రదేశాలను, ఇంటిని శుభ్రంగా, అందంగా, ఆకర్షకంగా పెట్టుకుంటారు. రకరకాల ఖరీదైన వెరైటీ దుస్తుల్ని ధరించడం సుగంధ ద్రవ్యాన్నిరాసుకోడం అంటే వీరికిష్టం. సంగీత, సాహిత్యాలలో అభిరుచి, పాండిత్యం ఉంటుంది. ఈ సంఖ్యల్లో పుట్టిన సుమధుర గాయకుల్ని చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. ప్రతిఫలేక్ష లేకుండా ఇతరులకు సాయం చేసే విషయములో వీరు ముందుంటారు. తెలుపు, నీలి వస్త్రాలంటే మరీ ప్రీతి. స్త్రీలు తెల్లటి రత్నాలంటే ప్రాణం ఇస్తార. అలాగే వీరిలో కామ విలాస, కామభోగాలపై ఆసక్తి ఎక్కువ. ఈ క్రమంలో చాలామంది సత్ప్రవర్తనకు తిలోదకాలిస్తారు. ప్రేమ వ్యవహారాలెక్కువ. ఇతరులనుతమ రూప గుణాలతో, బహు మతులతో,ఖర్చుతో ఆకట్టుకుంటారు. వీరి శరీర సౌష్టవం, ముఖ సౌందర్యం, ఆకర్షణ కూడా చాలా వరకు కారణాలు! మధురంగా, తియ్యగా, చక్కగా మాట్లాడుతూ ఇతరుల్ని లొంగదీసుకోడంలో వీరిది అందువేసిన చెయ్యి.

చంద్రగ్రహ సంబంధం శుక్ర సంఖ్యా జాతకులకు ఏర్పడం సహజం. శుక్ర సంఖ్యల్లో అఖండ శుభఫలితాల్ని ఇచ్చే '24' సంఖ్యను పరిశీలించాలి.ఇది చంద్ర, రాహు సంఖ్యల కలయికలో ఉన్న బలమైన శుక్ర సంఖ్య, ఇది ప్రేమపూర్వక లాభాల్ని సమృద్ధిగా పొందుతుంది. వీరిని ప్రేమించేవారు పవర్‌ఫుల్ అయితే ఈ సంఖ్యవార్ని సునాయసంగా అందలాలెక్కించగలరు. ఇది నా విస్తృత సంఖ్యాశాస్త్ర పరిశోధనల్లో తేలిన నిజం! అందుకు తగిన సాక్ష్యాధారాలున్నాయి. ఆ యదార్థం ఒప్పుకొనే గట్స్ ఆ లబ్ధి పొందిన వారికుండాలి. అయినా కొన్ని నిజాలు పాఠకుల ముందుంచు తున్నాను. ప్రముఖ తెలుగు చిత్రాల హీరోయిన్ అంజలీదేవి పలుపాత్రలలో రాణిం చారు. అంజలి పిక్చర్స్ పేరిట పలుచిత్రాలు నిర్మించారు. '20' (చంద్రసంఖ్య) సెప్టెంబర్‌లో పుట్టిన అక్కినేని నాగేశ్వరరావు ఆమె అధిక సినిమాల్లో హీరో! ఆమె

వెనుక ఉన్నస్టాల్ వార్ట్ మరెవరో కాదు. ఆమెభర్త, ప్రముఖ సంగీత దర్శకుడు ఆది నారాయణరావు! అంజలీదేవి డేటాఫ్ బర్త్ 24-8-1927. 24 జూన్‌లోపుట్టిన ప్రముఖ నటుడు, చిత్ర నిర్మాత, రియల్ ఎస్టేట్, వ్యాపారి. జయభేరి సంస్థ, అధినేత మారుతి కార్ల అమ్మకం చేస్తున్న మురళీమోహన్‌ను ప్రముఖ దర్శకుడు దాసరి తన చిత్రాల్లో పలు అవకాశాలివ్వడం విస్మరించలేం. ఆయన అభివృద్ధికి దాసరిపరోక్ష కారకులు. ఇప్పుడు విద్యారంగంలోపలు అవకాశాలతో ప్రకాశిస్తున్న ప్రముఖ హిందీ మాష్టర్ 24-11-1953లోపుట్టిన యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌కు అప్పట్లో ఎన్టీ రామా రావుకి హిందీ పాఠాలు నేర్పే అవకాశం రావడం, నందమూరి హరికృష్ణతో అను బంధం పెరిగి ఆయన వీరిని రాజ్యసభ, యంపి గా నామినేట్‌చేయడం, ఆయన ప్రస్తుత సమున్నత అవకావాలకు బలమైన పునాది. సో, ప్రేమ, లవ్, ఇష్క్, కాదల్ శుక్ర సంఖ్యాజాతకులకు ఆయాచితంగా అందే వరం, మళ్లీ దీని మూలాలు శుక్ర చంద్ర గ్రహ కలయికలోనే ఉన్నాయి. కొద్దిగా పురాణాల బేక్‌గ్రౌండ్‌లోకి వెళ్తే 27 నక్షత్ర భార్యల్లో చివరి భార్య రోహిణి అంటే చంద్రుడికి ప్రత్యేక ప్రేమ, ఇష్టం. ఆమె వయసులో అందరికంటే చిన్నది, అందరికన్నా అందమైంది. దాంతో మిగిలిన భార్యలు తండ్రితో చంద్రుడు అధికకాలం ఆమెతోనే గడుపుతూ తమను నిర్లక్ష్యం చేస్తున్నాడని తండ్రి దక్షప్రజాపతితో ఫిర్యాదు చేయడం, ఆయన చంద్రుడ్ని అలా చేయవద్దని అందర్నీ ఒకేలా చూడాలని మందలించడం, చంద్రుడు దాన్ని నిర్లక్ష్యం చేయడం మూలంగా మామగారి శాపం పొంది, క్షీణించిపోడం, సృష్టి కార్యం కొన సాగించే నిమిత్తం శివుడు దీన్లో జోక్యం చేసుకొని ఈ శాపాన్ని కొద్దిగా సవరించడం, ఈకారణంవల్ల రోహిణి నక్షత్రం ఉండే వృషభరాశికి చంద్రుడు ఉచ్చస్థితిలోఉండి అనుగ్రహించేటట్టు వరం పొందడం, ఇదంతా ఏమిటి? దాన్ని మూలం ఏమిటి? ప్రేమ, అనురాగం. ఇదే '24' సంఖ్యా రహస్యం! ప్రేమ మూలంగా వీరు లబ్ధిపొంద డం అత్యంత సహజం. 24-12-1924లో పుట్టిన ప్రముఖ హిందీ సినీనేపథ్యగాయ కుడు మహమ్మద్ రఫీకి అంతటి గొప్ప గాన యోగం కలిగించింది. శుక్రగ్రహమే, ఈ ప్రేమ మూలంగా లబ్ధిపొందడం 6,15 తేదీల్లో పుట్టిన వారికి కూడా ఉంది.

అయితే 6,15,24 సంఖ్యల్లో పుట్టినవారు స్కూల్లో, కాలేజీలో చదువు కుంటున్న ప్పుడుఖచ్చితంగా 'ప్రేమగారడీ'లో పడకూడదు. వృషభరాశి (21ఏప్రిల్-27మే కాలంలో పుట్టినవారు) అనలే పడకూడదు. పడితే ఏమవుతుంది? చదువు భవిష్యత్తు చంకనాకి పోడం తథ్యం. ప్రేమా విద్యానాశాయ అనే సత్యం వీరు తెల్సుకోవాలి. ఈ ప్రేమపిచ్చ ముదిరి పిచ్చాసుపత్రి క్కూడా వెళ్లిన వారున్నారు.

అతిథి మర్యాదల్లో వీరికెవరూ సాటిరావు. స్నేహితులు, గెస్ట్‌లు, బంధువులు వీరుచూపే ప్రేమాప్యాయతలకు, వండిపెట్టే వెరైటీ ఫుడ్ వెరైటీలకు ఫిదా అయిపోతారు. వీరి ఇల్లు పరిశుభ్రంగా మంచి వస్తువులతో అందంగా కళకళలాడుతుంది. అదే ధనవంతులైతే ఇంద్ర భవనాలే! మరో విషయం తమకు నచ్చే వ్యక్తుల విషయంలోవీరు

అత్యంత బలహీనులు. స్త్రీలైతే పురుషులతో, పురుషులైతేస్త్రీలతో చాలామంది ఎఫైర్స్ పెట్టుకుంటారు. ప్రియమైన వారిని, డబ్బుతో, ఖరీదైన బహుమతులతో ముంచెత్తు తారు. అలాగే వీరికి డబ్బు సర్దేవారు అలాగే ఉంటారు. వయసులో ఉన్నప్పుడు వీరు గడిపే లేవిష్ జీవితం, మిగిలిన గ్రహ సంఖ్యలవారికిలేకపోడం శుక్రగ్రహ మహత్యం. స్నేహితులకు ప్రాణం ఇస్తారు. చక్కని దుస్తులు ధరిస్తారు. మంచి సెంట్లు వాడతారు. కోసం వస్తే అపర దుర్వాస, మునులే ఆ కోపం సాధారణంగా ఎవరూ తట్టుకోలేరు.

శుక్రుడు ఇచ్చే కళా అవకాశాలు. విజయాలూ అలాంటివే, కారణం ఎక్కడ లేనంత పారితోషికం ఇచ్చేది ఒక్క సినీ రంగమే, కోటేశ్వరులు కావడం ఇక్కడ తేలిక. ఎటోచ్చీ తెరమీద క్లిక్ కావాలి. ప్రారంభ ఆటంకాలు అందరికీ ఉంటాయి. అయినా గమ్యం నుండి వైదొలగరాదు. అలాంటి ఒక గొప్ప ఉదాహరణ మూవీ మొగల్ 6-6-1936లో పుట్టిన రామానాయుడు. సురేష్ మూవీస్ బేనర్‌లో అన్ని భాషల్లో చిత్రాలు నిర్మించారు. హైద్రాబాద్‌లో, విశాఖపట్నంలో ఫిలింస్టూడియోలు, ఫిలిం ధియేటర్లు ఉన్నాయి. తనయుడు సురేష్, వెంకటేష్, మనవడురానా సినీ రంగంలోనే ఉన్నారు. గిన్నిస్ వరల్డ్ పురస్కారం లభించింది. ఆయన జీవితం అంతా సినీరంగంతోనే ముడిపడి ఉండడం గమనించాలి. ఇదంతా చెప్తున్నది, శుక్ర సంఖ్యా జాతకులు సినీరంగంలోకి లాభసాటిగా దావొచ్చనే.

సినిమా హాళ్లు, వస్త్ర షాపింగ్ మాల్స్, స్టార్ హెటెల్స్, లాడ్జింగ్స్, కార్ల వ్యాపారం, బ్యూటీ పార్లర్స్, స్లిమ్ సెంటర్స్, హైర్ ప్లాంటేషన్, ట్రైకాలజీ, సినీనిర్మాణం, నటన, సంగీతం, సంగీత దర్శకత్వం, హోటల్ మేనేజ్‌మెంట్, పర్యాటక రంగం, ఫుడ్ పార్లర్స్, అందానికి, సుఖానికి నిర్వచనం ఏదైతే ఉందో అదంతా శుక్రగ్రహ ప్రాబల్యం లోకే వస్తుంది. పూల వ్యాపారం, టైలరింగ్, సినిమా హాల్స్‌లో ఉద్యోగం, కాంటీన్, గెస్ట్‌హౌస్‌లు, సూక్ష్మంగా చెప్పాలంటే శుక్రాధిక్య జాతకులు వాటి యజమానులు. వారి క్రింద పని చేస్తున్నవారు శుక్ర బలం తగ్గినవారు.

నెగిటివ్ గుణాలు

ఈ సంఖ్యా జాతకుల్లో కొందరు డబ్బు సంపాదన కోసం ఏమైనా చేసేవారిలా ఉంటారు. ప్రేమ పేరుతో ఎవరినైనా వంచించగలరు. సంపన్న స్త్రీలకు గేలం వేసి, మాయమాటలు చెప్పి వశపరచుకోగలరు. ఏం చేస్తేనా ఒకరి సంపద దోచుకోడానికి సిద్ధంగా ఉంటారు. స్నేహ పూర్వకంగా స్నేహితులను కారు అడిగి అమ్మేస్తారు. తరువాత పర్యవసానాల గురించి ఆలోచించరు. ఇలాంటివారు దొంగ సినిమా నిర్మాత, దర్శకుడి అవతారం ఎత్తుతారు. సినిమా తీస్తామని ప్రకటనలిచ్చి యువతీ యువకులను ఆకర్షిస్తారు. వారిలో సంపన్నులను ఎంచుకొని, పెట్టుబడి రూపంగా, వారికి ఆశలు కల్పించి అందినంత దోచుకుంటారు. సినిమా నిర్మాణం మాట దేవు డెరుగు. విదేశీ రెస్టారెంట్లలో పర్యాటక శాఖలో, షాపింగ్ మాల్స్‌లో ఉద్యోగాలున్నా

యని ఫాల్స్ ప్రకటనలిస్తారు. ఆ ప్రకటనలకు ఆకర్షితులై వచ్చిన నిరుద్యోగులకు ఖర్చులు వీసా రూపంలో అందినంత దండుకుంటారు. ఆ తరువాత ఏస్కేప్ అవు తారు. ఇలాంటి వారు కొంతమంది స్త్రీలలో కూడా ఉంటారు. అందం, ఆకర్షణ, అసత్య వచనాలతో సంపన్న పురుషులతో స్నేహం చేసి అందినవాడికి ప్రేమ, అక్రమ సంబంధాలముసుగుతో డబ్బు, బంగారం లాగుతారు.

ఆర్థిక పరిస్థితి

వీరిలో కొంతమంది ఆగర్భశ్రీమంతులుగా పుట్టడం వల్ల ఎంత ఖర్చయినా అది లెక్కలోకి రాకుండా ఉండిపోతుంది. భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ తండ్రి, న్యాయవాది 6-5-1861లో పుట్టిన మోతీలాల్ నెహ్రూ. 6-4-1886లో పుట్టిన హైద్రాబాద్ నిజాం ప్రభువు అలనాటి ఆగర్భ శ్రీ మంతులు కాగా, విప్రో సంస్థ బాస్ అజీజ్ ప్రేమ్‌జీ (24-7-1945) రామ్‌కో సిమెంట్ పరిశ్రమ అధినేత రామ స్వామి రాజా లాంటివాళ్లు నేటి పేరెన్నిక గన్న శ్రీమంతులు.

వీరికి యుక్తవయసు నుండి అంటే 24,33,42 వయస్సుల నుండి ఆర్థికాభి వృద్ధి,సంపాదన ప్రారంభమవుతుంది. వీరిలో ప్రభుత్వ ఉద్యోగాలొచ్చినా అందులో కంటిన్యూ అయ్యేవారు తక్కువే. కారణం, అలా ఒకరి క్రింద పనిచేయడం వీరికిష్టం లేకపోవడం. జీతం రూపంగా వచ్చే సొమ్ము వీరి అవసరాలకు సరిపోక పోడం. అందుకు మంచిరెమిడీ, ముందు చూపు. వీరు ఉద్యోగం చేస్తున్న అమ్మాయిని పెళ్లి చేసుకోడం. లేని పక్షంలో చాలా ఆర్థిక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. ఇక వ్యాపార రంగంలోఉన్నవారు డబ్బు విషయంలో స్ట్రిక్‌గా ఉండాలి. మొహమాటానికి పోయి అరువులు ఇవ్వరాదు. సరైన ధరను నిక్కచ్చిగా వసూలు చేసుకోవాలి. అలాగని ఆ సొమ్మును కుటుంబ అవసరాలకు లేవిష్‌గా ఖర్చు చేయరాదు. కుటుంబ సభ్యు లంటే భార్యాబిడ్డలకే కాదు. సోదరి, సోదరీమణుల, తల్లితండ్రుల కోసం వీరు డబ్బు ఖర్చుపెట్టాల్సి వచ్చినపుడు ఆచితూచి అడుగువేయాలి. లేనిపోని అప్పులు చేయకూడదు. డాంబిక ప్రదర్శనను, సుఖలాలసను తగ్గించుకోవాలి. స్నేహితులకు, బంధువులకు విందు వినోదాలిస్తే అసలుకే మోసం వస్తుంది. తీర్చగలిగే అప్పులు మాత్రమే చేసి ఇళ్లు కొనాలి. డబ్బు చేతిలో పుష్కలంగా ఉన్నప్పుడు ఇళ్ల స్థలాలు. భవనాల మీద, బంగారం మీద పెట్టుబడి పెట్టాలి. అలాగని వీరి ఆర్థిక పరిస్థితి మరీ దిగజారి ఉండదు. వీరి అవసరాలకు సరిపోయేంత ఆదాయం ఎప్పుడూ ఉం టుంది. ఆ బ్యాలన్సింగ్ మెయిన్‌టైన్ చేయగలగాలి.

చాలామందికి వృద్ధాప్యం పెద్ద సమస్య. అక్కడే వీరికి ధనం అవసరం ఎంతైనా ఉటుంది. ఆరోగ్యం శుష్కిస్తుంది. ఆదాయం ఉండదు. ఖర్చులు మాత్రం అధికంగా ఉంటాయి. మరప్పుడు కర్తవ్యం? ఎవరు సాయం చేస్తారు? లక్షలాది మంది శుక్ర సంఖ్యా జాతకుల దురదృష్ట అవస్థ ఇది. సంపాదిస్తున్నప్పుడే ముందుచూపుతో వృద్ధా ప్యానికి డబ్బు, ఆస్తి పాస్తులు దాచుకోడం లేదా, కుమారుడు సన్మార్గులైతే వారి

సహాయ సహకారాలు పొందడం. ఆ మొదటిదే బెటర్. ఆ రెండోది గ్యారంటీ లేదు.

దాంపత్య జీవితం

వీరికి మంచిరూపం, గుణగణాలు గల భార్య లేదా భర్త లభిస్తారు. కొంతమందికి రిచ్ లైఫ్ పార్టనర్స్ కూడా దొరుకుతారు. వీరి దాంపత్య జీవితం సుఖంగానే ఉంటుంది. ఎటొచ్చీ, పరాయి వారితో ప్రేమ వ్యవహారాలు కొనసాగించరాదు. ముఖ్యంగా చాలా ధనం నష్టపోవాల్సి ఉంటుంది. జీవిత భాగస్వామికి తెలిస్తే ప్రమాదం. తమలో ఉన్నఆకర్షణ తెచ్చే పరిస్థితులకు లొంగిపోకుండా, జాగ్రత్త వహించడం ఎంతైనా అవసరం, వివేకం, పెళ్లికాని స్త్రీ పురుషులు వీలైనంత త్వరలో పెళ్లి చేసుకొని పవిత్ర మైన జీవితాన్ని గడపడానికి యత్నించాలి. సినీరంగంలో ఉన్నవారు, పెద్ద పెద్ద షాపులలో స్త్రీ వర్కర్స్ ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. పరాయిస్త్రీ ఆకర్షణతో కుబేరుల్లోకూడా బికారులైనవారు ఉన్నారు. కొంతమంది రెండు ఫేమిలీ లను సైతం మెయిన్‌టైన్ చేస్తూ ఎవరికీ న్యాయం చెయ్యలేక ఆర్థిక చిక్కుల్లో పడ్డవారు ఎంతోమంది నాకు తెలుసు.

వృత్తి వ్యాపారాలు

(ఎ) వీరు మంచి ఇంజనీర్లవుతారు, ఏ విభాగంలో అయినా, సర్ ఆర్థర్ కాటన్ (15-5-1803) గోదావరి మీద ధవళేశ్వరం వద్ద ఆనకట్ట కట్టి ఉభయ గోదావరిజిల్లాల్ని సస్యశ్యామలం చేసిన మహానుభావుడు. శ్రీ కెఎల్‌రావు,(6-61902) నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రూపశిల్పి. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య (15-9-1861) తుంగభద్ర నదిమీద డామ్ నిర్మించిన గొప్ప ఇంజనీర్. రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ (15-10-1931) గొప్ప అణుశాస్త్రవేత్త, మిస్సైల్ సైంటిస్ట్‌లాంటి వారిని వీరు ప్రేరణగా తీసుకోవాలి.

(బి) గొప్ప సినీ కళాకారులు అవుతారు. మహనటి సావిత్రి (6-12-1935) బాపు (15-12-1933) నటి జయంతి (6-1-1945) నటి కృష్ణకుమారి (6-3-1933) రాజసులోచన (15-8-1935) అంజలీదేవి (24-8-1927) శ్రీహరి (15-8-1964) అర్జున్ (15-8-1964) సుహాసిని (15 ఆగస్టు) రమ్యకృష్ణ (15సెప్టెం) ఇలా చాలామంది.

(సి) రాజకీయనాయకులు అవుతారు. యుపి. మాజీ ముఖ్యమంత్రి మాయాదేవి (5-1-1956) తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత (24-2-1948) బ్రిటిష్ మాజీ ప్రధాని లార్డ్‌మెల్‌బోర్న్ (15-3-1770) నిజాం ఆఫ్ హైద్రాబాద్ (6-4-1886) ఫ్రెంచ్ చక్రవర్తి నెపోలియన్ బోనపార్టె (15-8-1769) మంగోలియా చక్రవర్తి చెంఘిజ్‌ఖాన్ (15-9-1186ఎడి) లాంటి ఎంతోమంది.

(డి) క్రీడా నిపుణులు అవుతారు.కపిల్‌దేవ్ (6-1-1956), సచిన్ టెండుల్కర్ (24-4-1973) సానియా మీర్జా (15-11-1986) పుట్‌బాల్ దిగ్గజం బైచుంగ్ భూతయా (15-12-1976) లాంటివారు కొందరు.

(ఇ) సినిమా ధియేటర్స్, షాపింగ్‌మాల్స్, స్టార్‌హోటల్స్, లాడ్జిలు, బ్యూటీపార్లర్స్, స్లిమ్ సెంటర్లు వస్తు ప్రపంచాలు, బంగారు ఆభరణాలు లాంటివాటిలో వ్యాపార, ఉద్యోగావకాశాలు.

(ఎఫ్) హోటల్ మేనేజ్‌మెట్,పర్యాటకరంగం, ఎన్నో ప్రభుత్వ ఉద్యోగాలు, పెయింట్స్, పట్టుచీరెల పరిశ్రమ, కార్ల, టూ వీలర్ల పరిశ్రమ,రత్నాల వ్యాపారం, ఫుడ్ పార్లర్, బ్రెడ్, బిస్కట్ల తయారీ, టైలరింగ్, ఫేషన్ డిజైనింగ్, ఫంక్షన్ హాల్స్, పలురకాల ఈవెంట్ మేనేజ్‌మెంట్, మ్యూజిక్ ఆల్బమ్స్, గాయనీ గాయకులు వగైరా.

ఆరోగ్యం

శుక్ర గ్రహం స్త్రీ అంశం అయినందువల్ల చూడ్డానికి స్త్రీలే కాదు, పురుషులు కూడా అందంగా ఉంటారు. తొలినాళ్లలో సన్నగా మెరుపుతీగలా ఉండే స్త్రీలు, స్లిమ్‌గా ఉండే పురుషులు ఈ గ్రహకారణంగా క్రమేపీ ఒళ్లు చేస్తారు. సంపాదన, వ్యాపారం ద్వారా, పుష్కలంగా డబ్బు చేతికి రావడం, చాలామంది స్నేహితులు, పెళ్లి ద్వారా బంధువులు ఏర్పడ్డంతో విందులు, వినోదాలు అధికమై తిండిమీద అడ్డు, అదుపూ ఉండదు. ఆ కారణంవల్ల అధిక బరువు పెరిగి శరీరం వ్యాధుల నిలయం అవుతుంది. ఒంట్లో అలసట, నరాల బడలిక, మూత్రాశయంలో సమస్యలు, రక్తప్రసరణలోపం వల్ల గుండె జబ్బులు పొందే అవకాశం ఎంతైనా ఉంది. ముఖ్యంగా జననేంద్రియాలు ఎఫెక్ట్ అవుతాయి. స్త్రీలకు వక్షోజాల్లో సమస్యలొస్తాయి. బాలింతగా ఉన్నప్పుడు, బిడ్డకు క్షీరోత్పత్తి అవుతున్నప్పుడు ఇన్‌ఫెక్షన్ వల్ల ఫీవర్‌వచ్చే అవకాశం వుంది. జీవితంలో ఎప్పుడైనా అక్కడే రొమ్ము కేన్సర్ కూడా రావొచ్చు. తరచు గొంతులో, ముక్కులో, చెవుల్లో, తలలోనొప్పులతో బాధపడతారు. అధికబరువు తద్వారా కొవ్వు పెరిగి హార్ట్ అటాక్ రావడం ప్రధాన ఆరోగ్య సమస్య. అధిక సుఖ లాలాసవల్ల సుఖవ్యాధులు సైతం వచ్చే అవకాశం వుంది. షుగర్ తరచుగా వచ్చే మరో వ్యాధి.

ఆహారం

ఈ సంఖ్యలవారికి స్నేహితులు, బంధువులు,వారితో విందుభోజనాలు, రక రకాల పార్టీలకు అటెండ్ కావాల్సి ఉంటుంది. ఇంకా బిజినెస్ పార్టీలు వీటిలో సెప రేట్. పార్టీలో మందు తీసుకోడం పరిపాటి. ఇవన్నీ నియంత్రణలేని విధంగా వీరి శరీరాన్ని, కొలస్ట్రాల్‌ను పెంచేస్తాయి. ఫలితం ఊబకాయం. లేదా ఆరోగ్యం గాడి తప్పడం. అందుకే ఇంటిభోజనంలోనూ పార్టీలోనూ వీరు స్పిక్ నియంత్రణ పాటిం చాలి అంటే తమలో తామే ఆహారం ఇన్‌టేక్ పై కంట్రోల్ విధించుకోవాలి. ఏదైనా లైట్ గానే తినడం, మాంసాహారం, వైన్ జోలికి వెళ్లకపోవడం, పుల్కాలు, ఆయిల్

తక్కువగా ఉంటే విజ్ కూరలు తినడం, కనీసం ఉదయం 45ని॥ స్పీడ్‌గా నడవడం తప్పనిసరి అలవాటుగా మార్చుకోవాలి. బద్ధకించకూడదు. ఇలా చేస్తే షుగర్, బ్లడ్ ప్రెషర&, హార్ట్ ఎటాక్ సమస్యలు చాలా వరకు తగ్గుతాయి. ఇంకా వాటర్ మిలన్, కీరదోస, దానిమ్మ, ద్రాక్షలాంటి నీరుశాతం అధికంగా ఉండే పళ్లు, మధ్యలో తక్షణ శక్తికోసం కొన్ని పలుకులు జీడిపప్పు, బాదం, కిస్‌మిస్ లాంటివి తీసుకోడం మంచిది.

శుక్రుడి దేశం

పడమర, నైరుతి దిక్కులు శుక్రుడి దిక్కులుగా పేర్కొన్నారు. కొన్ని పుస్తకాల్లో పడమర శనికి చెందిందని, నైరుతి రాహువుకుచెందిందని వ్రాయబడి ఉంది. అయితే శని, రాహువులు శుక్రుడికి స్నేహ గ్రహాలు. వీరు కార్యాలయాల్లో ఈ దిక్కుల్లో కూర్చుని పని చేసుకోవడం మంచిది.

శుక్రుడి రత్నం

డైమండ్ (వజ్రం) శుక్ర గ్రహానికి చెందిన అదృష్టరత్నంగా చెప్పబడింది. ఈ రత్నాన్ని వీరు ఉంగరంలో ధరించాలి. స్త్రీలు కార్యసాఫల్యత కోసం వజ్రాభరణాలు ధరించాలి. అందానికి అందం, అదనంగా అదృష్టం.

శుక్రుడి వర్ణం

తెల్లని తెలుపు వర్ణం, లేదా నీలివర్ణం దుస్తులు ధరించడం వీరికి అదృష్టాన్ని ఇస్తుంది. వీరి ఇంటిలో ఈ రంగు వస్తువులు ఎక్కువగా ఉంటాయి. వీరి కార్లు ఎక్కువగా ఈ కలర్‌లోనే ఉంటాయి. ఇంటికి కూడా ఈ రంగులు వేయించడం శ్రేష్టం.

అనుకూల తేదీలు

6,15,24, 5,14,23, 4,13,22,31 8,16,17 తేదీలు వీరికి అనుకూల మైనవి. ఈ తేదీల్లో చేసే పనులు వీరి కార్యాల్లో విజయాన్ని సాఫల్యాన్నీ ఇస్తాయి.

ప్రతికూల తేదీలు

1,10,19,28, 3,12,21,30, 9,18,27 తేదీలు వీరికి ప్రతికూలంగా ఉంటాయి. ఈ తేదీల్లో చేసే పనులు మంచిఫలితాన్ని ఇవ్వలేవు.

అదృష్ట ఆధారసంఖ్యలు, అదృష్ట పేరు సంఖ్యలు

పుట్టినతేది సంఖ్యలు 6,15,24 గా ఉన్నవారికి ఆధారసంఖ్యలుగా 1,9 తప్ప మిగిలిన సంఖ్యలు అనుకూలంగానే ఉన్నాయని ప్రాక్టికల్‌గా ఆయా వ్యక్తుల పుట్టిన తేదీలు తెలియజేస్తున్నాయి. థియరీలకు ప్రాక్టికల్స్‌కు తేడా వుంది.

జన్మసంఖ్య 6 ఆధారసంఖ్య 1

ఈ కాంబినేషన్ మిశ్రమ ఫలితాన్ని ఇస్తుంది. అయితే చాలామంది జీవితాల్లో అన్నీ ఉన్నా ఏదో ఓ లోటు ఉంటూనే ఉంటుంది. దానికి ఈ రెండు సంఖ్యలకున్న

శత్రుత్వం కొంత కారణంగా తోస్తుంది. విధి ఫలితాలు, స్వయం తప్పిదాలు, ఈ రెండూ ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి.

అమెరికా నల్లగాంధి మార్టిన్ లూథర్‌కింగ్ పుట్టినతేది 15-1-1929 28 = 1 ఆధారసంఖ్య. నల్లజాతి వారి అభ్యుదయానికి ఈ మహావ్యక్తి చేసిన ప్రయత్నాలు జాత్యాంహకార ధోరణిలో ఉన్న చాలామందికి కంటగింపైంది. ఫలితంగా ఆయన 4-4-1968లో హత్య చేయబడ్డారు.

Martin Luther King 17 + 22 + 11 = 50

జన్మసంఖ్య 6; ఆధారసంఖ్య 2

అద్భుతమైన కళాపరమైన విజయాలనిచ్చే కాంబినేషన్. శుక్ర, చంద్రులు, మంచి కళాగ్రహాలు, ఆ కారణంగా సినీరంగం వీరికి విపరీతంగా కలిసొచ్చే అద్భుత ఫీల్డ్.

(ఎ) ప్రముఖ సినీసంగీత దర్శకుడు ఎఆర్ రెహమాన్ పుట్టినతేది 6-1-19 96=29=2. సినీ సంగీత దర్శకుల ఆర్కెస్ట్రాల్లో 'కీబోర్డు' ప్లేయర్‌గా ఉండే ఒక పిన్న వయస్కుడైన చిన్న వాయిద్యకళాకారుడు ప్రపంచం మెచ్చుకొనే మ్యూజిక్ డైరెక్టర్ అవుతాడని ఏకంగా ఆస్కార్ అవార్డు స్వంతం చేసుకుంటాడని ఎవరూ ఊహించ లేదు. కాని అసాధ్యం సుసాధ్యం అయింది. 'రోజా' చిత్రం ఆయన తొలి సూపర్ హిట్ చిత్రం.

A R Rehaman 1 2 23 = 26 = 8

(బి) అందాలతార రమ్యకృష్ణ పుట్టినతేది 15-9-1967 = 38 = 2.

చెన్నైకి చెందిన ఈ అందాల సుందరి సినిమాల్లో రాణించాలనే ఏకైక లక్ష్యంతో హైద్రాబాద్ వచ్చింది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు మైడాస్ టచ్ ఆమె పాలిట వరమైంది. అల్లరిప్రియుడు చిత్రంలో తన నటనతో తెలుగు ప్రేక్షకుల్ని మైమరపించింది. అంతే ! ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోలేదు.

Ramya Krishna 9 + 23 = 32 = 5

జన్మసంఖ్య 6, ఆధార సంఖ్య 3

ఇదో శుక్ర, గురు మేధోపరమైన కాంబినేషన్, ఈ రెండ తమ కలయికలో శుభ ఫలితాల్ని సాధారణంగా ఇచ్చే గ్రహాలు కావు. కానీ ఒక్కోసారి అద్భుతాలు జరుగుతాయి.

(ఎ) మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పుట్టినతేది 15-10-1931=21=3.

మాన్యశ్రీ అబ్దుల్ కలాం అవివాహితులు. రామేశ్వరంలో ఉన్న వీరి చిన్న స్వగృహం నేనుచూసాను. పేదరికంలో జన్మించారు. ఆయన చేసిన అద్భుతమైన పని ఇంజనీరింగ్‌చదువు చదవగలగడం. గొప్ప మిస్సైల్ సైంటిస్ట్ అయ్యారు. బిజెపి కేంద్రంలో అధికారంలో ఉన్నపుడు రాజకీయాలతో సంబంధంలేని ఒక ప్రముఖ

వ్యక్తిని రాష్ట్రపతిగా ఎన్నుకోవాలని నిర్ణయించినపుడు వీరి పేరు బయటకు వచ్చింది. అందుకు వీరు అంగీకరించడం, ఆ పదవికే వన్నెతేవడం జరిగాయి.

A P J Abdul Kalam 1 8 1 16 11=10+27=37=1

(బి) ప్రముఖ క్రికెట్ వీరుడు సచిన్ టెండూల్కర్ 24-4-1973=30=3.

పరియం అక్కర్లేని, క్రికెట్ అభిమానుల గుండెల్లో,ఆరాధ్య దైవం, ఈ రంగంలో ఆయన సాధించిన దిగ్విజయాలు ఆయన గురించి బిగ్గరగా మాట్లాడతాయి. రాజ్య సభకు నామినేట్ చేయబడ్డారు. 'భారతరత్న' పరిశీనలోఉంది.

Sachin Tendulkar 18 + 32 = 50

జన్మసంఖ్య 6; ఆధారసంఖ్య 4

ఇదిమరో కళా విజయ కాంబినేషన్, శుక్ర, రాహు గ్రహాలు పరస్పర మిత్ర గ్రహాలు కావడం మరో గొప్ప విశేషం. ఫలితం సినీరంగంలోచరిత్ర సృష్టించిన మహానుభావులు జన్మించారు.

(ఎ) సినీరంగ పితామహ రఘుపతి వెంకయ్యనాయుడు 15-10-1869 = 31=4. సినీరంగానికి ఆద్యుడు, తొలి మూకీ సినిమాలకు, ఆపై టాకీ సినిమాలకు అంకురార్పణ చేసిన మహానుభావుడు. సినీరంగ వేలుపు. ఈయనపేరిట రాష్ట్ర ప్రభుత్వఅవార్డు సినీలబ్దప్రతిష్టలకు ప్రతి ఏటా అందజేయబడుతుంది. 22-1-2014 లో కాలం చేసిన మహానటుడు అక్కినేని నాగేశ్వరరావు ఈ అవార్డు గ్రహీత! ఇలా ఎంతోమంది.

Raghupathi Venkaih Naidu = 78 = 15 = 6

పేరు '6' లోఉండడం నిజంగా ఒక గొప్ప కళావిశేషం.

(బి) మూవీ మొగల్ రామానాయుడు 6-6-1936 = 31=4. ఈ మహావ్యక్తిని పరిచయం చెయ్యనక్కరలేదు. సినీ పరిశ్రమ ఉన్నంతకాలం వీరిపేరు చిరస్థాయిగా ఉంటుంది. సినిమాలే ఊపిరిగా, జీవితంగా బ్రతుకుతూ అద్భుతాలుసాధించారు. క్లిష్టసమయాల్లో కూడా సినిమాలే తీసి నిలదొక్కుకున్నారే తప్ప, విడిచిపెట్టలేదు. రాముడు,భీముడు, ప్రేమనగర్, దేవత చిత్రాలు అత్యంత క్లిష్ట సమయాల్లో తనను ఆదకున్నాయని చెప్పే నిగర్వి. అన్ని భారతీయ భాషల్లో సినిమాలు తీసిన దేశభక్తుడు. బాపట్ల యం.పి. గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ అంతర్జాతీయ పురస్కారం వీరికి దక్కింది. ఆయన వారసులు వెంకటేష్, సురేష్, రానా, సినీరంగంలో రాణిస్తున్నారు.

D Rama Naidu 4 + 8 + 17 = 29 = 2

ఇదో 6,4,2 రేర్ లక్కీ ఆర్టిస్టిక్ కాంబినేషన్.

జన్మసంఖ్య 6; ఆధారసంఖ్య 5

ప్రారంభ కష్టాలు అందరికీ కామన్. కానీ ఈ శుక్ర, బుధ, మిత్రగ్రహ కాంబి నేషన్ మనుషుల్ని, ప్రయత్నిస్తే కుబేరుల్ని చేయగలదని తెలుస్తోంది.

(ఎ) అజీమ్ ప్రేమ్‌జీ 24-7-1945 = 32 = 5

Ajim Premji 1114 825411 = 7+21 = 28 = 1

(బి) పి ఎ సి రామస్వామి రాజా 24-4-1894 =32 = 5

ప్రఖ్యాతగన్న 'రామ్‌కో' సిమెంట్ అధినేత. ఆ సంస్థ లాభాల బాటలోవుంది.

PAC Ramamswamy Raja 813 + 23 + 5 = 40 = 4

జన్మసంఖ్య 6; ఆధారసంఖ్య 6

ఇది సైతం కళారంగంలో అత్యున్నత విజయాల్ని ఇచ్చేకాంబినేషన్.

సినీ హీరోయిన్ అంజలీదేవి 24-8-1927 = 33 = 6 పరిచయం అక్కర్లేని మహానటి. అంజలీ పిక్చర్స్ బేనర్‌పై ఎన్నో సక్సస్‌ఫుల్‌చిత్రాలు నిర్మించారు.తాను దైవ భక్తురాలు కావడంతో ఎన్నో భక్తి చిత్రాలు సైతం తీసారు. భక్తతుకారం, మహా కవి క్షేత్రయ్య, పర్తిసాయి లాంటి సినీ టివి సీరియల్స్ వారి గురించి మాట్లాడతాయి.

Anjali Devi 12+16 = 38 = 2

బాలీవుడ్ లిజెండ్ సుభాష్ ఝాయ్ 24-1-1943 = 24 = 6. ఒక నిర్మాతగా, దర్శకుడిగా సుప్రసిద్ధుడు. ఎన్నో హిందీ హిట్‌చి&రతాలు నిర్మించిన సక్సస్‌ఫుల్ విజేత. Subhas Ghai 20+10 = 30.

జన్మసంఖ్య 6; ఆధారసంఖ్య 7

పరిశీలించి చూస్తే '7' అనే కేతుగ్రహం '2' అనే చంద్ర సంఖ్యగా రూపాంతరం చెందడం కనిపిస్తోంది. కేతు సంఖ్యకు చంద్ర, కుజ గ్రహ పార్శ్వాలు ఉన్నాయి. ఇది ఛాయాగ్రహం కనుక.

(ఎ) ప్రముఖ సినీహిట్ దర్శకుడు శ్రీనువైట్ల 24-9-1972 = 34=7. కామెడీ ట్రాక్‌ను సమర్థవంతంగా సినిమాకు జోడించడంలో అందెవేసిన చెయ్యి. ఢీ, రెడీ, నమో వెంకటేశ, దూకుడు లాంటి చిత్రాలు సూపర్‌హిట్. చిరంజీవి తండ్రీ కొడుకులుగా అద్వితీయంగా ద్విపాత్రాభినయం చేసిన చిత్రం అందరివాడులో ఆయన పనితనం మెచ్చుకోదగ్గది.

Srinu Vaitla 17 + 16 = 33 = 6

జన్మసంఖ్య, పేరు సంఖ్య మేచింగ్‌ను గమనించాలి.

(బి) ప్రముఖ చిత్రకారుడు, సినీ, టివి దర్శకుడు బాపు 15-12-1933=25=7 బాపు బొమ్మ తెలుగునాట సుప్రసిద్ధం. తెలుగు కథా పత్రికలు బాపు బొమ్మలతో పెరిగాయి. బాపు కార్టున్స్‌తో మమేక మయ్యాయి. తెలుగు చలన చిత్ర కాన్వాస్‌పై బాపు తొలిసారిగా సాక్షి సంతకం చేసారు. ముత్యాలముగ్గు, బుద్ధిమంతుడు లాంటి బ్లాక్ బాస్టర్ని తీసారు. సంపూర్ణరామాయణం, సీతాకల్యాణం, భాగవతం, రామరాజ్యం

సినిమాలైనా టివి సీరియల్లైనా ప్రజల్నిభక్తితో పులకించి పోయేట్టు చేసాయి. ముళ్ల పూడి వెంకటరమణ బాపు ఆత్మ. Bapu 2186 = 17 = 8

జన్మసంఖ్య 6 ఆదారసంఖ్య 8

సువాసనా భరితమైన పూలను గుదిగుచ్చి చేసిన పూలహారంలో దారానికి కూడా సువాసనలు అంటి గుభాళిస్తుంది. శుక్రగ్రహ సాంగత్యంతో కూడిన ఏ గ్రహమైనా కళాత్మక సువాసనలు గుభాళించడం ఆశ్చర్యం కలిగించే విషయమే.

(ఎ) ప్రముఖ హిందీగాన గంధర్వుడు మహమ్మద్ రఫీ 24-12-1925 = 26 = 28. భారతదేశంలో రఫీ సాబ్‌ను ఎరుగని వారుండరు. కొన్ని దశాబ్దాలపాటు ఆయన పాడిన హిందీసూపర్ హిట్ పాత్రలు శ్రోతల్ని ఉర్రూతలూగించాయి. అభీనా జావో ఛోడ్‌కర్, (హమ్‌దోనో) నుండి తెరెమేరే సప్నే అబ్ ఏక్ రంగ్‌హై (గైడ్) వరకు నేలనుండి నింగివరకు, రఫీ గాన గాంధర్వం సంగీత ప్రియుల్ని తన్మయత్వం చేస్తునే వుంది. రఫీ ఈనాడు లేకపోయినా ఆయనపాటలు మాత్రం సజీవంగా నిల్చి ఉన్నాయి. రఫీ సాబ్, గొంతును తెలుగులోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది.

Mohammed Rafi 34+12 = 46 = 1

(బి) ప్రముఖ కర్ణాటక సంగీత సామ్రాట్ బాలమురళీకృష్ణ 6-7-1930= 26-8 తెలుగువారి జీవితాల్లో దశాబ్దాలుగా మమేకమైన సుస్వరం వీరిది. ఎన్నో పదవులు, మరెన్నో సంగీత కచేరీలు, శాస్త్రీయ సంగీత ప్రపంచంలో వీరికి సాటి వచ్చే గాయకులు మరొకరు ఉండరేమో. అయితే లోటల్లా తెలుగు సినిమా పాటలు అతిస్వల్పంగా పాడడం ఆయన అభిమానుల్నినిరాశ పరిచేదే. ఊగుమా ఊయల (భక్తప్రహ్లాద) సలిలిత రాగ సుధారససారం (నర్తనశాల) పాడనా వాణి కళ్యాణిగా (మేఘసందేశం) మౌనమే నీ భాష ఓ మూగమనసా (గుప్పెడుమనసు) లాంటి గీతాలు అజరామరాలు.

Bala Murali Krishna 7 + 17 + 19 = 73 = 7.

జన్మసంఖ్య 6 ఆధార సంఖ్య 9

శుక్రసంఖ్య (6) సుఖలాలస నిచ్చే గ్రహం. ప్రేమ తత్వాన్నిపెంపొందింప చేస్తుంది. ఒక్కోసారి ఈ మితిమీరిన ప్రేమతత్వమే వీరికి అనర్థాన్ని, దురదృష్టాన్నికూడా కలుగజేస్తుంది. ఇక్కడ దీనికి తోడుగా ఆధారసంఖ్యలో కుజసంఖ్య (9) వినాశకర మైనది.

(ఎ) మహానటి సావిత్రి 6-12-1935 = 27 = 9 ఆధారసంఖ్య. వెండి తెర మీద మిలమిల మెరిసిపోయిన ఒక అద్భుత నటతార సావిత్రి. అభినయనంలో ఈమెకు ఈమే సాటి. సావిత్రి నటనా ఒరవడిని అనుసరించిన వాణిశ్రీ, సౌందర్యలు సైతం ఆ తర్వాత వెండితెరమీద వెలిగిపోయారు. అపరిమితమైన అవకాశాలు, సూపర్ హీరోయిన్ ఇమేజ్, డబ్బు, భవనాలు, బంగారం, ఇలా చెప్పాలంటే ఈ

చలనచిత్ర సామ్రాజ్ఞికి లోటే లేదు. ఆమెనటనా కెరీర్‌ను అగ్రపదానికి చేర్చినవాడు కళాధిదేవత శుక్రుడు. అదే శుక్రుడు ఆమెను ప్రేమలోకి కూడా దింపాడు. లవ్ ఈజ్ బ్లైండ్ అంటారు. మహానటి అంజలి తమిళతెరకు పరిచయం చేసిన అందాల సమ్మోహన నటుడు జెమినీగణేశన్ (రుద్రవీణ చిత్రంలో చిరంజీవి తండ్రి).తో ఆమె పలుచిత్రాల్లో కథానాయికగా నటించింది. ఆ నటనా సాన్నిహిత్యం ఆమెను అతడితో ప్రేమలోకి దింపిది. సినీతెరమీద ఎన్నో ప్రేమ సమస్యలకు అర్ధవంతమైన పరిష్కారాలు చెప్పినసావిత్ర స్వీయ ప్రేమలోమాత్రం అవన్నీమర్చిపోయింది. అప్పటికే రెండు పెళ్లిళ్లు చేసుకున్న జెమినీ గణేశన్‌ను తొందరపడి పెళ్లి చేసుకుంది. ఆ వెంటనే ఆమెపై కుజ ప్రభావం ప్రారంభమైంది. ఈ పెళ్లి ఆమెకు అందమైన అనుభవాన్ని ఆనందాన్ని ఇవ్వలేదు. ఎనలేని భేదాన్ని, విచారాన్ని మిగిల్చింది. కారణం జెమినీ గణేశన్ ప్రవర్తన ఒకవైపు. సావిత్రి దాతృత్వాన్ని కేష్ చేసుకొనే అవకాశవాదులు వ్యాపింపచేసిన పుకార్లు మరోవైపు, ఆమె మనసును చిద్రం చేసాయి. ఈ మానసిక సంఘర్షణలో ఆమె అలసిపోయింది. నిర్మాతగా తీసిన సినిమాలవల్ల, అమాయకంగా నష్టపోయి, ఆర్థికచిక్కుల్లో కూరుకుపోయింది. ఆమె దురదృష్టానికి కారణాలెన్నో. దాంతో త్రాగుడు వ్యసనానికి బలై, తీరని మనోవ్యధతో 26-12-1981లో 46 చిన్న వయసుకే ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయింది. ఆమెభర్త జెమినీగణేశన్ ఆమె కన్నా వయసులో 15 ఏళ్ళ పెద్దవాడు. మహానటి సావిత్రి మీదవ్రాసిన పుస్తకాల్లో మరిన్ని వివరాలున్నాయి.

Savithri 23 = 23 = 5

శుక్రసంఖ్యల్లో పుట్టినవారికి ఏ సంఖ్యలో పేరు పెడితే అదృష్టానిస్తుంది.

(ఎ) చంద్ర సంఖ్యలోపెడితే కళారంగంలో సినీ, టివి రంగాల్లో ప్రకాశించ వచ్చు. ఇంజనీర్‌తైతే జల ఆధారిత ప్రాజెక్టులు కట్టవచ్చు. ఇండియన్ నేవీ, షిప్పింగ్, పోర్ట్ తదితర రంగాల్లో ఉద్యోగావకాశాలు పొందవచ్చు. భోజనశాలలు, రెస్టారెంట్లు, సినీ ధియేటర్లు నిర్వహించవచ్చు. వస్త్ర ప్రపంచాల్ని, షాపింగ్ మాల్స్‌ను, ముత్యాల హారాల షాప్, లేడీ ఫ్యాన్సీ ఐటమ్స్, స్త్రీ అలంకరణా సామాగ్రి, ఇమిటేషన్ నగలు, ఇలా ఎన్నో.

(బి) రాహుసంఖ్యలో పెట్టుకుంటే సినీరంగంలో తిరుగులేని ఆధిపత్యాన్ని ఇలా ఎన్నో మంచి నటీనటులు, నిర్మాతలు, దర్శకులు కావొచ్చు. భారీ ఎత్తున ఫోటో కలర్ లేబ్‌లు ప్రారంభించవచ్చు. వివిధ రకాల కెమెరాలు, హోండ్‌కామ్స్‌అమ్మవచ్చు. ఫోటో షాప్‌లాంటి విద్యలునేర్చుకొని మంచిఉపాధి పొందవచ్చు. ఏనిమేషన్,గ్రాఫిక్స్, ఇలా ఎన్నో రంగాలు.

(సి) బుధ సంఖ్యలో పెట్టుకుంటే మంచి వాణిజ్యవేత్త కావొచ్చు. సోప్ ఇండస్ట్రీ, టూత్‌పేస్ట్, సిమెంట్ ఫ్యాక్టరీ, విద్యుత్ ఆదా విద్యుచ్ఛక్తి పరికరాలు, ఫ్రిజ్ షాపు, ఫ్యాక్టరీ, భారీ ఎత్తున సంగీత సిడిలు, సినీ,టివి, క్రీడారంగాలు, ఇలా వీటికి పరిమితి

లేదు. నటనా శిక్షణాలయాలు మంచి లాభాల్నిస్తాయి. స్టూడియో, ఫిలిం లాబ్‌ల నిర్మాణం మరింత లాభకరం.

(డి) కేతు సంఖ్యలో పెట్టుకుంటే సినీరంగంలో మంచి అభివృద్ధి ఉంటుంది. భక్తి సంబంధ సిడిలు విడుదల చేసి అమ్మవచ్చు. రుద్రాక్షలు, భక్తి వస్త్రాలు, ఎ టు జడ్ భక్తి ఐటమ్స్, భక్తి పుస్తకాల ప్రచురణ, అమ్మకం, దేవుడి చిత్రాలు పటాలు ఇలా చాలా.

అదృష్టకాలం

వీరికి అత్యంత అదృష్టంగా ఉండే కాలాలు రెండు. 1. 21 ఏప్రిల్ – 21 మే కాలం, వృషభరాశి (2) 20 ఫిబ్రవరి – 20 మార్చి కాలం, మీనరాశి.

అదృష్టదినాలు

వీరి అదృష్ట దినం శుక్రవారం. అయితే సోమ, బుధ, శనివారాలు కూడా మంచివే. ఆది, మంగళ వారాలు మంచివికావు.

మేరేజ్ పొంతనలు

స్వంత సంఖ్యల వారైన 6,15,24 ఇంకా 5,14,23, 4,13,22,31 సంఖ్యల వారిని వీరు పెళ్లాడ్డం మంచిది. ముఖ్యంగా 1,10,19,28, 9,18,27 సంఖ్యల వారిని పెల్లాడ్డం మంచిదికాదు.

ముఖ్య సంభవాలు జరిగే వయస్సు

6,15,23,33,42,51,60,78 సం॥ల వయస్సులో ముఖ్యసంభవాలు జరుగుతాయి. చంద్రుడితో ఉండే గ్రహపరమైన అటాచ్‌మెంట్‌వల్ల 20,29,38,47,56,65, 74 వ ఏట స్త్రీలవల్ల సహాయం అందుతుంది. 1,10,19,28,37,46,55,73 సం॥లలో అనారోగ్యం దురదృష్ట సూచనలు.

గ్రహప్రీతి

శక్తి సమేత శివుడు, మహలక్ష్మి అమ్మవారి ఆరాధనలు సోమ, మంగళ, శుక్ర వారాలు మేలు చేస్తాయి. శుక్రుడు శివభక్తుడు. శివుడ్ని మెప్పించి సంజీవిని మంత్రం సాధించి అసురుల్ని బ్రతికించినవాడు, శుక్రుడికి భృగువు అనే మరో పేరుంది లక్ష్మీదేవిని భృగు పుత్రిక అంటారు. శుక్రుడు విష్ణుద్వేషి. కారణం ఆయన దేవతల పక్షపాతి కావడమే. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే 'సూర్యుడు'గనుక 1,10,19,28 సూర్యతేదీలు శుక్రుడికి సరిపడవు.

శుక్రసంఖ్య విషాదాలు

(ఎ) 6-1-1412లో పుట్టిన జోన్ ఆఫ్ ఆర్క్‌ను మంత్రగత్తె అనే అబద్ధపు నెపంతో '19'ఏళ్ల చిన్నవయసులోనే సజీవ దహనం చేసారు. తన దైవిక శక్తులతో బ్రిటిష్ నుండి ఫ్రాన్స్‌ను కాపాడ్డమే ఆమె చేసిన నేరం.

(బి) 15-2-1483లో పుట్టిన బాబర్ భారతదేశపు తొలిమొగల్ చక్రవర్తి, తన తనయుడు హుమాయున్ తీవ్ర అనారోగ్యం పాలైనపుడు, పుత్రాతిశయంతో తన ఆయువు తీసుకొని తనయున్ని బ్రతికించమని అల్లాను తీవ్రంగా వేడుకున్నాడని, దాని ఫలితంగా తనయుడు బ్రతుకగా బాబర్ మరణించాడంటరు.

(సి) 15-2-1564లో పుట్టిన గొప్ప ఇటలీ ఖగోళ శాస్త్రవేత్త గ్రేట్ గలీలియో గగనాన సౌరకుటుంబంలో సూర్యుడు మధ్యలోఉన్నాడని ప్రకటించినందుకు మూఢ మత ప్రవక్తలచే దండనకు గురయ్యాడు.

(డి) 15-8-1769లో పుట్టిన ఫ్రెంచి చక్రవర్తి నెపోలియన్ తోనపార్టె మొదట్లో సామాన్య సిపాయి. "నేను విప్లవం కన్నబిడ్డను. నాదేశం నశించే పరిస్థితుల్లో జన్మించాను. ఫ్రెంచ్‌కిరీటం నేలమీదపడి ఉండగా నేను నా కత్తితో దాన్ని పై కెత్తాను" అని సగర్వంగా ప్రకటించిన ఈ గొప్పవీరుడు తన పేరులో 'యు'అనే అక్షరం తొలగించుకోడం ద్వారా ద్వారా దురదృష్టాన్ని కొనితెచ్చుకున్నాడు. ఇదో న్యూమరాలజీ విచిత్రం. న్యూమరాలజీ నమ్మనివారికి కనువిప్పు. తత్‌క్షణమే వచ్చిన వాటర్లూ యుద్ధంలో ఘోరపరాజయం పొంది, ద్వీపాంతర శిక్షలో కేన్సర్ వ్యాధితో 5-5-1821న నిస్సహాయంగా, ఒంటరిగా మరణించాడు.

(ఇ) 15-12-0037 లో పుట్టిన రోమన్ చక్రవర్తి నీరో రోమ్ మహానగరం తగలబడి పోతున్నప్పుడు ఫిడేల్ వాయిస్తూ నిర్వికారంగా ఉండడాన్ని చరిత్రలో గొప్ప విడ్డూరంగా చెప్పుకుంటారు. చివరకు ప్రజలు తిరుగుబాటు చేయడంతో ఆత్మహత్య చేసుకున్నాడు.

(ఎఫ్) 24-6-1850లో పుట్టిన బ్రిటిష్ సవ్యసేనానిగా పనిచేసిన లార్డ్ కిచనర్ జలగడంతో సముద్రంలో మునిగి మరణించారు.

బుధ సంఖ్యలకు చెందిన పుట్టిన తేది విడి ఫలితాలు

జన్మసంఖ్య 6

వీరికి ఎదుటివార్ని ఆకర్షించే మాగ్నటిక్ పవర్ పుష్కలంగా ఉంటుంది. స్త్రీల కళ్లు పెద్దవిగా ఆకర్షణీయంగా ఉంటాయి. తమవైపు ఇతరుల్ని అట్రాక్ట్ చేయడంలో గొప్ప నేర్పులు. వీరు గొప్ప చతురులు. ఇతరుల ప్రేమను పొందడమే కాదు వారితో పూజింపబడతారు కూడా. చాలా అంకిత భావంతో తమకివ్వబడిన పనిని పూర్తి చేస్తారు. అందుకు బానిసలాగ కష్టపడతారు. తమపై అభిమానం చూపేవారిపట్ల కరిగిపోతారు. ఆపోజిట్ సెక్స్‌పై గొప్ప ప్రభావాన్నికలిగి ఉంటారు. వీరు బార్న్ ఆర్టిస్టులు. కళలలో తిరుగులేని ఆధిక్యత ప్రదర్శిస్తారు. వీరి ఇల్లు కడు కళాత్మకంగా, పరిశుభ్రంగా, అందంగా ఉంటుంది. ఇంటికి వచ్చిన అతిథుల్ని విందుభోజనాలతో సంతృప్తి పరుస్తారు.మరీ ఇష్టం ఉంటే కానుకలతో సత్కరిస్తారు. తరచు కళా ప్రదర్శనల్లో పాల్గొంటారు. డ్యాన్స్ మ్యూజిక్ అంటే ప్రాణం ఇస్తారు. కోపం వస్తే మాత్రం అదుపులేకుండా రెచ్చిపోతారు. చాలామంది కవులు, సినీ ఆర్టిస్టులు, లాయర్లు,

వర్తక ప్రముఖులు, రాచరికం అనుభవించేవారు ఈ సంఖ్యలో జన్మించారు. జరుగు బాటుకు, ధన సంపాదనకు, ఖరీదైన జీవనశైలికి లోటుండదు.

6-1-1945లో పుట్టిన సినీనటి జయంతి దక్షిణాది భాషల హీరోయిన్. అందరి ప్రముఖ హీరోలతోనూ నటించింది. భక్త ప్రహ్లాద, మాయాదారి మల్లిగాడు, కొండవీటి సింహంలాంటి చిత్రాలలో ఆమె నటన చిరకాం గుర్తుండిపోతుంది.

6-3-1933లో పుట్టిన అందాల నటి కృష్ణకుమారి చాలా సక్సస్‌పుల్ హీరో యిన్. ఇటు సాంఘిక చిత్రాల్లోనూ, అటు జానపద చిత్రాల్లోనూ మెప్పించిన ఆల్ రౌండర్. కాని ఆమె సినీకెరీర్ అర్ధాంతరంగా ఆగిపోవడానికి అప్పట్లో ఒక అగ్ర నటుడు కారణమంటారు.

6-4-1886లో హైద్రాబాద్ నిజాం నవాబ్ అత్యంత ధనవంతుడు. అధికారం, రాజ్యపాలనతో చరిత్ర కెక్కాడు.

6-5-1861లో పుట్టిన పండిట్ మోతిలాల్ నెహ్రూ ఆగర్భ శ్రీమంతుడు. అలహాబాద్‌లో పేరు పొందిన లాయర్. దేశ స్వాతంత్ర యుద్ధంలో కీలకపాత్ర వహించి, తనయుడు జవహర్లాల్ నెహ్రూకు ఆదర్శ పాయుడై నిలిచారు.

జన్మసంఖ్య 15

శుక్ర సంఖ్యా విషాదాల్లో అధికశాతం '15' తేదీవారే ఉండడం విశేషం. 1 (సూర్య) 5 (బుధ) సంఖ్యల కాంబినేషన్లో ఉన్న శుక్ర సంఖ్య. ఇదొక మేజిక్ నంబర్. జీవితంలో ఊహించరాని ఎత్తులకు అనూహ్యంగా చేరుకుంటారు. ఇదొక మిష్టరీ నెంబర్. వీరి విజయాలు నిలకడగా ఉండవు. ఒక్కోసారి ఆకాశం నుండి అధఃపాతాళానికి పడిపోతూ ఉంటారు. తమ మనసులో అనుకున్నది సాధించడానికి ఏం చేయడానికైనా రెడీ. స్త్రీలైతే పురుషుల్ని, పురుషులైతే స్త్రీలను విపరీతంగా ఆకర్షించి, వారి ద్వారా సంతృప్తికరమైన లబ్ధి పొందుతారు. తమను ఇష్టపడినవారి నుండి ధనం, వస్తువులు, గోల్డ్, అవకాశాల్ని అందుకుంటారు. చాలామంది పురుషులు రెండు ఫేమిలీస్ మైంటైన్ చేయడం కద్దు. ఈ సంఖ్యలో అపరిమితమైన సినీ ఆర్టిస్టులు జన్మించారు. సూపర్ డూపర్ హిట్లతో వెండితెరపై మిలమిల మెరిసారు. స్నేహానికి ప్రాణం ఇస్తారు. స్నేహితుల్ని, అభిమానుల్ని తెలివిగా ఏర్పర్చుకుంటారు. రేపటి పొదుపు గురించి వీరికి తెలీదు. వర్తమానమే పరమావధిగా భావించి, ప్రస్తుతం సుఖంగా ఉన్నాం కదా అన్ని సంతృప్తిని చెందుతారు. అనేకమందిలో లవ్ ఎపిసోడ్లు నడుపుతారు. రాజకీయాల్లో కూడా అపరిమితంగా వీరు రాణిస్తారు. వీరిలో కొంత మంది రాంగ్‌రూట్లోకి సైతం వెళ్తారు.

15-1-1956లో పుట్టిన మాజీ ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి మాయావతి ఆ స్థితికి రావడానికి బహుజన సమాజ్ పార్టీ తొలి వ్యవస్థాపకుడు 15-3-1934లో పుట్టిన కాన్సీరాం కారణమంటారు. ఏమైనా ఆమె హాట్రిక్ సాధించారు. రెండుసార్లు

ఆ పదవిని అధిష్టించిన ఘనత ఆమెది. ఒక సామాన్య ఉపాధ్యాయురాలు ఆ స్థాయిని చేరడం అదృష్టం. అనితర సాధ్యం.

15-1-1983 లో ఇండియన్ మొజాహిద్దీన్ ఏక్టివిస్ట్ యాసిన్‌బత్కల్ జన్మించాడు. కర్ణాటక కార్వార్‌లో జన్మించిన ఇతడు 28-8-2013న పోలీసులకు పట్టుబడ్డాడు. ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పబడ్డాడని ఇతడిమీద ఆరోపణలున్నాయి.

15-5-1967లో పుట్టిన ప్రముఖ బాలీవుడ్ తార మాధురీ దీక్షిత్ సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టారు. మళ్లీ చాలా గేప్ తర్వాత సినిమాల్లో నటిస్తున్నారు. 'ఝలక్ దిక్ లాజా' అన్న హిందీ డాన్స్ టివిషోలో మెరుస్తున్నారు.

15-6-1929లో పుట్టిన అలనాటి అందాల సినీనటి సురయ్యా ఇటీవలే కేన్సర్‌తో మరణించింది. ప్రముఖ నటుడు దేవానంద్‌తో ఆమె ప్రణయం జగద్విదితం. వారు పెళ్లి చేసుకోవాలన్నా మతం అడ్డుగోడయ్యింది. ముస్లిం వనిత అయిన సురయ్యాను హిందువు అయిన దేవానాంద్ పెళ్లాడ్డానికి ఆమె అమ్మమ్మ బలంగా అడ్డు తగిలి ఆ వివాహం కానివ్వలేదు. ఫలితం మరణ పర్యంతం ఆమె బ్రహ్మచారిణిగా మిగిలిపోయింది. దేవానాంద్ భగ్న ప్రేమికుడయ్యాడు.

జన్మసంఖ్య 24

2(చంద్ర) 4 (రాహు) గ్రహ కలయికలో ఉన్న శుక్రసంఖ్య చాలా అదృష్టవంతమైనది. ఖచ్చితంగా ఫోర్‌వీలర్ వాహనయోగం కలిగించేది. అధిక సంఖ్యలో సినీ కళాకరులు జన్మించిన సంఖ్య ఇది. ఇతర రంగాల్లో కూడా వీరున్నారు. స్త్రీ, పురుషులు ప్రేమ మూలకమైన లాభాలు అధికంగా పొందుతారు. అదే ప్రముఖ వ్యక్తుల,చేతిలో పడితే వీరు మంచి ప్రముఖులవుతారు. పేరు ప్రఖ్యాతులు, సిరి సంపదలు, భూసంపద, భవనాలు పుష్కలంగా ఇవ్వగల సంఖ్య. కొంతమందికి రాజకీయ పదవులు ప్రాప్తిస్తాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం కలసి వస్తుంది. కార్ల కంపెనీ లాబాలు కురిపిస్తుంది. తమకు ఎదురు తిరిగిన వారి అంతు చూస్తారు. కోపం, పగ, క్రోధం ఏర్పడితే ఎదుటివారు అవి తట్టుకోడం చాలా కష్టం. నమ్మిన వారికి ప్రాణం ఇస్తారు. ఆ నమ్మినవారే మోసం చేసే&త ఆ ప్రాణం తీసేంత పని చేస్తారు. మరికొంతమంది రాజకీయ రంగంలో అవమానాల్ని ఎదుర్కొంటారు. ఏది ఏమైన ఇదో మంచి భవిష్యత్తును ప్రామిస్ చేసే లక్కీ నెంబర్.

ఒకనాడు వెండితెరమీద ఆమె మిలమిల మెరిసింది. తన అందచందాలతో, అభినయ కౌశలంతో ప్రేక్షకుల్ని సమ్మోహన పరచింది. చిత్రంగా రాజకీయ రంగంలోకి వెళ్లి అక్కడా ప్రకాశించింది. స్త్రీజాతికి ఆమె ఒక స్ఫూర్తి ప్రదాత. స్త్రీ శక్తికి ఆమె నిలువెత్తు నిదర్శనం. ఆమె 24-2-1948లో పుట్టిన తమిళనాడు ముఖ్యమంత్రి మేడమ్ జయలలిత.

ఆమెసైతం ఒక వెండితెర స్త్రీ వేలుపు. పురుషులకు తీసిపోని విధంగా ఆమె రకరకాల పాత్రల్లో ఫైట్స్ చేసి,సెభాష్ అన్పించుకొంది. ప్రజలు ఆమెను లేడీ అమితాబ్

అన్నారు. పోలీస్ పాత్రల్లో అద్భుతంగా రాణించింది. ఒక తొలి పోలీస్ ఐపిఎస్ స్ఫూర్తితో చేసినచిత్రం బాక్సాపీసును బ్రద్దలు కొట్టింది. ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించింది. స్వంత పార్టీ పెట్టి మరో పార్టీలో విలీనం చేసినా, ఆమెకు దక్కాల్సిన గౌరవ మర్యాదలు దక్కలేదు. ఆమె మెదక్ రాములమ్మ 24-6-1966లో పుట్టిన విజయశాంతి.

హాలీవుడ్ తార జెన్నిఫర్ లోవెజ్ అందానికి మారుపేరు. ఆమె అభిమానులు అసంఖ్యాకం. భారతదేశంలో కూడా ఆమె ఫేన్స్‌కు కొదువలేదు. ఈ వెండితెర అప్సరస 24-7-1969లో జన్మించింది.

శుక్ర గ్రహానికి చెందిన సంఖ్యాక్షరాలు

U,V, W, అనే వరుస ఇంగ్లీషు అక్షరాలు శుక్రగ్రహానికి చెందినవి. ఈ అక్షరాలతో ఉండే పేర్లు అరుదు. ఫలితాలు క్రింది విధంగా ఉంటాయి.

U

పై నుంచి క్రిందకు దిగి వంపు తిరిగి, తిరిగి పైకి వెళ్లడాన్ని సూచిస్తుంది. వీరిది చంచలమైన మనసుగా ఉంటుంది. లోతైన ఆలోచనలు, దైవ సంబంధ విషయాల్లో శ్రద్ధా శక్తులు, చేస్తున్న ఉద్యోగంలో కర్తవ్య నిబద్ధత, ఆత్మవిశ్వాసం, సాధించాలనే పట్టుదల అధికంగానే ఉన్నప్పటికీ తెలియని వెలితి, దురదృష్టం వెన్నాడుతుంది. ఒకసారి క్రింద పడితే మరికొంతమందైతే ఇక పైకి లేవరు కూడా. ఈ అక్షరం ప్రారంభ విజయానికి సూచన. వీరి అదృష్టం నిలకడగా ఉండదు.

ఉమాభారతి (బిజెపి సన్యాసిని, మాజీ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి) ఈ పదవిలో వీరు ఎంతో కాలం కొనసాగలేదు. ఉమేష్ చంద్ర ఐపిఎస్ (సమర్థుడైన పోలీస్ ఆఫీసర్‌గా పేరు తెచ్చుకున్నాప్పటికీ, నక్సలైట్ తుపాకి కాల్పులకు బలయ్యారు) ఉదయ్‌కిరణ్ (హీరోగా ఒక వెలుగు వెలిగి, అవకాశాలు మృగ్యమై ఆత్మహత్య) ఉషపిటి (పరుగుల రాణి) ఉదయభాను (ఏంకర్,నటి) యుక్తాముఖి (నటి).

V

ఈ అక్షరం 'విక్టరీ'కి చిహ్నం. జీవిత పథాన వీరు విజయం సాధిస్తారు. అంతవరకు నిరంతరం ప్రయత్నిస్తునే ఉంటారు. ఎంతోమంది విజయులు, లబ్ధ ప్రతిష్ఠుల పేర్లలో ఈ అక్షరం మొదటి అక్షరంగా ఉంది. గెలుపుకు చిహ్నంగా రాజకీయ నాయకులు, ప్రముఖులు రెండువేళ్లను చూపించడం గమనించవచ్చు. తమ ఆలోచనల్ని అమల్లో పెట్టడంలో సమర్థులు. విజయవంతమైన జీవితాన్ని అనుభవవిస్తారు.

వాజ్‌పేయి (మాజీప్రధాని) వివేకానంద స్వామి, వెంకయ్యనాయుడు, విశ్వనాధ సత్యన్నాయణ (మహాకవి, జ్ఞానపీఠ్ అవార్డ్ గ్రహీత) వడ్డాది పాపయ్య (ప్రముఖ చిత్ర కారుడు) విజయమ్మ (వైయస్సార్ కాంగ్రెస్), విద్యాబాలన్ (జాతీయ ఉత్తమనటి)

వెంకటేష్, విక్రమ్, విశ్వనాథ్, విశ్వనాధం యంఎస్. వంశీ, విజయ్ ఏసుదాస్, వినాయక్ వి.వి. మొ.వారు.

W

ప్రశ్నలుగా వచ్చే ఎన్నో వాక్యాలు ఈ అక్షరంతో ప్రారంభమవుతాయి. చేయ బోయే పనుల్ని ఓర్పుతో విశ్లేషిస్తారు. పలు విషయాలు ఒకేసారి ఆలోచించడం, ఆచరణకు పూనుకోడంవల్ల గందర గోళానికి గురవుతారు. పలు ప్రయోగాల అనంత రమే వీరిని విజయం వరిస్తుంది.

ఈ అక్షరం పేరుగల వ్యక్తులు మనదేశంలో అరుదు. విలియమ్స్, వారన్ హేస్టింగ్ మొ.వారు.

ఈ తేదీల్లో పుట్టిన ప్రముఖులు

బాలీవుడ్ కొరియగ్రాఫర్, ఫరాఖాన్ 6-1-1965; ప్రముఖ సంగీత దర్శకుడు ఎ ఆర్ రెహమాన్ 6-1-1967; హీరో ప్రశాంత్ 6-4-1973; సంగీత దర్శకుడు పెండ్యాల నాగేశ్వరరావు 6-4-1917; షూటర్ గగన్‌నారంగ్ 6-5-1983 హీరో యిన్ బావన 6-6-1936; ప్రముఖ హాలీవుడ్ హీరోసిల్విస్టర్ స్టాలెన్ 6-7-1946; హిందుస్థానీ సంగీత సామ్రాట్ తాన్‌సేన్ 6-7-1506; వర్ణ అభ్యంతరంపై పరిశోధ నలు చేసిన బ్రిటిష్ శాస్త్రవేత్త జాన్ డాల్టన్ 6-9-1766; బాలీవుడ్ హీరో వినోద్ ఖన్నా 6-10-1946; బ్రిటిష్ గవర్నర్ జనరల్ వారన్ హేస్టింగ్ 6-12-1732; ప్రపంచంలో మొదటి టాకీ సినిమా 'ది జాజ్ సింగర్' విడుదల 6-10-1927; సినీహీరోయిన్ భానుప్రియ 15-1-1966; మీరాజాస్మిన్ 15-2-1947; కేంద్ర మంత్రి కిషోర్ చంద్రదేవ్ 15-2-1947 బ్రిటిస్ ప్రధాని మెల్‌బోర్న్ 15-3-1770; క్రికెట్ కామెంటర్, నటి మందిరాబేడీ 15-4-1972; సినీరచయిత సముద్రాల జూనియర్ 15-4-1923; హీరో శ్రీరామ్ 15-5-1989; సినీ రచయిత డి.వి. నరసరాజు 15-6-1920; హీరో అర్జున్ 15-8-1964; సినీగాయకుడు అద్నన్‌సమీ ఖాన్ 15-8-1973; సినీతార రాజసులోచన 15-8-1935; సుహాసినీ మణిరత్నం 15-8-1961;సినీ దర్శకురాలు మీరానాయర్ 15-10-1957; సినీ హీరో నాని 24-2-1984, హిందీ నటుడు ఇమ్రాన్ హష్మీ 24-3-1923; 1వ ప్రపంచ యుద్ధ హీరో జనరల్ పెటేన్ 24-4-1856; కన్నడ కంఠీరవ రాజ్‌కుమార్ 24-4-1929; సినీగాయని గీతామాధురి 24-8-1989; కేంద్రమంత్రి మేడమ్ సెల్జా 24-9-1962; సినీనటి మల్లికాశెరావత్ 24-10-1981; హిందీ భాషా లిజెండ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ 24-11-1953; మొగల్ చక్రవర్తి అక్బర్ 24-11-1542; ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకులు డా. భోగరాజు పట్టాభిరామయ్య 24-11-1887; హిందీహీరో అనిల్ కపూర్ 24-12-1959; మనోజ్‌కుమార్ 24-7-1937.

7,16,25 కేతు సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

(కారకత్వం : ఎడబాటు, బంధనం, కార్యవిముక్తి, మోక్షప్రాప్తి)

కేతు ప్రార్థన : పలాశ పుష్ప సంకాశం తారకాగ్రహ మస్తకమ్ ।
రౌద్రం రౌద్రాత్మకంఘోరం తం కేతుం ప్రణమామ్యహమ్॥

భూతలాన్ని ఆవరించి ఉన్నాయి సప్త సముద్రాలు. గగనతలంలో విరాజిల్లు తున్నారు సప్తర్షులు. మరీచి,అత్రి, అంగీరస, పులస్త్య పులహ, క్రతు, విశిష్టులు సప్త బ్రహ్మలు, ఇంద్రాణి, కౌమారి, చాముండి, బ్రహ్మ, మహేశ్వరి, వారాహి, వైష్ణవి సప్త మాతృకలు ఆది, సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర, శనివారాలు సప్తవారాలు. గంగ, యమున, సరస్వతి, గోదావరి, కృష్ణ, నర్మద, కావేరి సప్తనదులు. స,రి,గ,మ, పద,ని, సప్త స్వరాలు. జూదం, వ్యభిచారం, మద్యం, పొగత్రాగడం, దొంగతనం, వేట, వాచాలత్వం సప్త వ్యసనాలు. అశ్వద్ధామ, బలిచక్రవర్తి, వ్యాసమహర్షి, హను మంతుడు, విభీషణుడు, కృపాచార్యుడు. పరశురాముడు సప్త చిరంజీవులు.ఇలా చెప్పాలంటే ఏడో సంఖ్య ప్రాధాన్యత గురించి ఎన్నైనా చెప్పుకోవచ్చు.

పురాణాల ప్రకారం కేతుగ్రహం రాహుగ్రహంలోసగం. ఇదిరాక్షస గ్రహం. సర్పగ్రహం. మూలికా పరిశోధన, పాముకాటువల్ల మరణం, కరెంట్‌షాక్, ఎయిడ్స్ రోగం, గృహంలో వాస్తుదోషాలు నివృత్తికాకపోడం. వివాహ ప్రతిబంధకం, సాడిస్ట్ మనస్తత్వం, అవమాన సంఘటనలు, పుణ్యక్షేత్రాల్లో పిల్లలు తప్పిపోడం, స్త్రీలవల్ల హింస, కోడిపందాలు, గుర్రపు పందాలు, పులి, మట్కాజూదాలు, పుచ్చుపళ్లు, ముక్కు దిబ్బెడ, అకారణ భీతి, కవల పిల్లలు జననం, దొంగ సాధువువుల్ల మోసపోవడం పరిశోధన, సనాతన విషయాలు,మెంటల్‌టెన్సన్,బ్రహ్మ వర్చస్సు, కీళ్ళనొప్పి,పిచ్చి, మలేరియా, మంత్రసిద్ధి, నపుంసకత్వం, పాములతో జీవనం, పక్షుల వల్ల జీవితం, విమాన ప్రమాదాలు,జీవసమాధి, లాంటి ఎన్నోకేతు కారకత్వాలు.

ఇది ఛాయగ్రహం. ఇటు చంద్రసంబంధం, అటు కుజసంబంధం కూడా కలిగినది. కుజవల్ కేతు అన్నారు. మరో ముఖ్యవిషయం ఈ గ్రహానికి రెండు విపరీత షేడ్లు ఉన్నాయి. అందులో ముఖ్యమైంది. ఎన్నదగింది భక్తిమార్గం. మోక్షం పొందే మార్గం. ఎందుకంటే స్వాతంత్రించి మోక్షం ఇవ్వగల శక్తి కేతు భగవానుడి కుంది కనుక, ఆ రెండో షేడ్ సంసార జీవితం, సమస్త సుఖలాలస రక్తి మార్గం. ఇది ఎంత మంచి చేయగలదో, అంత చెడ్డ కూడా చేయగల విపరీత గ్రహం. ఒక చురకత్తితో పోల్చవచ్చు. కత్తితో పళ్లు కోసుకొని తినవచ్చు. లేదా గొంతూ కోసుకొని చావవచ్చు. కత్తి ఒకటే. వాడే విధానమే వేరు వేరు. మనం వాడుకునే విధానం బట్టి ఉంటుంది. సత్ప్రవర్తన, దైవమార్గం, భార్యబిడ్డల్ని, తల్లిదండ్రుల్ని సంతోష పెట్టడం, పుణ్యకార్యాలు, దానధర్మాలు ఆచరించడం, సక్రమంగా వృత్తి చేసుకోడం వ్యసనాలకు సదా దూరంగా ఉండడం, ధ్యాన మార్గం, పుణ్యతీర్థాల్లో స్నానం, పవిత్ర

ఆలయ సందర్శనలు, ఇదీ ఈ సంఖ్యల వారి సక్రమమార్గం. మితిమీరిన వ్యసనాలు, ఇది పాజిటివ్.

వ్యభిచారం, త్రాగుడు, భార్యబిడ్డల్ని నిర్లక్ష్యం చేయడం, పరాయిస్త్రీ పొందు, సక్రమంగా విద్యుక్త ధర్మం నిర్వహించకపోడం, చెప్పుడు మాటలు విని తన స్వంత వారిని బాధపెట్టడం లాంటివి అక్రమ మార్గం. ఇది నెగిటివ్. కేతు చంద్ర నెగిటివ్ కలయిక దాంపత్య విచ్ఛిన్నానికి, విడాకులకు దారితీస్తుంది. కేతు కుజ నెగిటివ్ కలయిక ఆకస్మిక ప్రమాదాల్ని కలిగించి ప్రాణాల్ని తీసేస్తుంది. 8-7-1948లో పుట్టిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా. రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదానికి గురై ఆకస్మికంగా చనిపోయినపుడు ఆయన వయస్సు '61' అంటే 6+1=7 కేతు సంఖ్య. ఆ విషయాన్ని గమనించాలి. రౌద్రం, రౌద్రాత్మకం, ఘోరం అని కేతుగ్రహం గురించి ఊరికే అనలేదు. ఇలాంటి విషయాలు రీసెర్చ్ వల్ల తెలుస్తాయి.

'7'వ సంఖ్య వారి ఆకారం

గుండ్రని మొహం, పొట్టి భుజాలు, గట్టి పాదాలు, కండరాలతో కూడిన శరీరం, ఛామనఛాయ ఆకర్షకమైన అంగసౌష్టవం, ఇవన్నీ 7 సంఖ్యకుచెందినవి. కేతు సంఖ్యా స్త్రీలు ఎంతో అందంగా ఉంటారు. కారణం వీరిలో చంద్రుడి కుండే అందచందాలుంటాయి. సినీతారలు బి.సరోజాదేవి, హేమామాలిని లోకోత్తర సౌంద ర్యాన్ని గుర్తు తెచ్చుకోండి. వారి నేచురల్ బ్యూటీకి హేట్సాఫ్ చెప్పాల్సిందే.

గుణ స్వభావాలు

వీటి గురించి, ఇంతకుముందే వివరించడం జరిగింది. అవి చాలా ముఖ్యమైన పాయింట్లు. చాలా ఆర్తితోనూ, ఆవేదనతోనూ చెప్పినవి. ఇప్పుడు మిగిలిన విషయాల గురించి ప్రస్తావించాలి. వీరు ఒకచోట నిలువరు. చంచలమైన మనస్తత్వం. ఎప్పుడూ ఏదో ఒకటి చేస్తుంటారు. ప్రయాణాలు, యాత్రలు తరచు చేస్తారు. నమ్మినవారిని, అనుకూలంగా ఉన్నవారికి రక్షించాలని తహతహలాడతారు. గొప్ప గొప్ప ఆశయా లుంటాయి. గొప్ప కలలు కంటారు. తమను విమర్శించే వారిని సహించలేరు. వీరిని నిర్భంధించడం కన్నా వీరు చేస్తున్న పనుల్ని, పధకాల్ని ఆమోదిస్తేనే సంతోషించి మరింత ఉత్సాహంతో పనిచేస్తారు. కుటుంబంలోనైనా అంతే. వీరిని విమర్శించ కూడదు. పనుల్లో,వ్యక్తిత్వంతో లోపాల్ని ఎత్తి చూపకూడదు. యదార్థవాది ఒక లోక విరోధే కాదు. వీరి విరోధి కూడా. తనను తన చర్యల్ని సపోర్ట్ చేసే వారికోసం ఏమైనా చేస్తారు.రక్తసంబంధం కలవారంటే ప్రత్యేక ప్రీతి.

వీరి జీవితంలో సుఖ దుఃఖాలు, కష్టసుఖాలు, హెచ్చుతగ్గులూ, వస్తూ పోతూ ఉంటాయి. వీరిలో కొంతమంది నియంతలుగా మారతారు. కుటుంబంలో అయినా, లేదా రాజ్యాధికారం వీరి చేతిలో ఉన్నా ఈ నియంత పోకడలు చాలా మందిలో పెచ్చు మీరతాయి. దానికి పోలీస్ డిపార్ట్‌మెంట్‌లాంటి పవర్‌ఫుల్ ఉద్యోగం తోడ యిందనుకోండి. ఇక చెప్పనక్కరలేదు.

అయినా వీరిలో చాలామందిలో ఆంస్టిక్ టేలెంట్ ఉంటుంది. కళాకారులుగా రచయితలుగా, కవులుగా, గాయకులుగా, సంగీత వేత్తలుగా రాణిస్తారు. సినీ, టివి రంగాల్లో ప్రకాశిస్తారు. మనసు పరవశించే భక్తులు ఆధ్యాత్మిక వేత్తలు, సద్గురువులు, ఈలోకాన్ని ఉద్ధరించినవారు, సాధు సంతులు, ఈ సంఖ్యల్లో పుట్టడం ఎంతైనా ఆశ్చర్యం కలిగించే పుణ్యవిశేషం.

నెగిటివ్ గుణాలు

భగవంతుడిపై విశ్వాసం ఉండదు. ధర్మనియమాలకు, ఆధ్మాత్మిక జీవనానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తారు. మనసులో దుర్మార్గపు ఆలోచనలు, మాటల్లో కపటం, వంచన, ఇతరుల్ని మోసగించే గుణం, ఉంటాయి. ఇలాంటివారు స్త్రీలైనా, పురుషులైనా విశృంఖలమైన కామ కార్యకలాపాల్ని నిర్వహిస్తారు. సుఖ లాలసతో విచ్చల విడిగా కామసుఖాల్ని అనుభవిస్తారు. పురుషులు దుష్టస్త్రీల బారిన పడతారు. కొంత మంది స్త్రీలు తమ సౌందర్య విశేషాలతో పురుషులకు ఆకర్షించి వేశ్యావృత్తితో జీవిస్తారు. మోటర్ సైకిళ్లపై కార్లపై లిఫ్ట్‌లు అడగడం, తమ జీవితంలో అసంతృప్తితో బాధపడుతూన్నమని భర్త త్రాగుబోతు, దుర్మార్గుడని, లేదా తండ్రి సాడిస్ట్ అని, చదివించడని, పెళ్లి చెయ్యడని నోటికొచ్చిన అబద్ధాలు చెప్పి, డబ్బుకోసం పురుషుల్ని ఆశ్రయిస్తారు. పురుషులు తమ భార్య రోగి అని, సంసార జీవితానికి పనికిరాదని, జీవితంలో సుఖం అన్నది లేదని అసత్యాలు చెప్పి పరాయిస్త్రీలతో అక్రమ సంబంధాలకు తెగలుడతారు.

భక్తి ముక్తి మార్గం

హిందూమత పునద్ధరణ, సనాతన విలువల్ని, ఆచార వ్యవహారాల్ని,పునర్జీవింప చేయడానికి సాక్షాత్తు ఆదిశంకరుడే శంకరాచార్యులుగా 25-3-44 బిసి న కేరళ రాష్ట్రంలో 'కాలాడి' అనే ప్రాంతంలో జన్మించారు. మనిషి జన్మ ప్రయోజనం కేవలం మోక్షప్రాప్తి సాధనలే. జన్మరాహిత్యానికే అని ఆయన క్షుణ్ణంగా ఉద్బోధించారు. భగవంతుడు మరెక్కడోలేడని, మన ఆత్మే భగంతుడని, అది తెల్సుకోవాలంటే దేహాభిమానాన్ని వదిలి, ధ్యానమార్గంద్వారా ఆ సత్యాన్ని గ్రహించి తీరాలని అద్వైత మార్గాన్ని ఉపదేశించారు. మనిషి చనిపోయినపుడు తాను సంపాదించిన ధనం ఎక్కడ వుంచాడో అక్కడే ఉంటుంది. సంపాదించిన పశువుల గొడ్ల చావిడిలోనే ఉంటాయి. ప్రేమించిన భార్య గుమ్మంవద్దే ఆగిపోతుంది. బంధుజనాలు శ్మశానం దగ్గరే ఆగిపోతారు. నీ భవంతులు, భూమి, ఆస్తులు, వాహనాలు ఏవీ నీవెంటరావు. ఒంటరిగా నీదేహం చితిమంటల్లో కాలి బూడిదవుతుంది. నీవు చేసిన కర్మలే నీవెంటరావు. ఒంటరిగా నీ దేహం చితిమంటల్లో కాలి బూడిదవుతుంది. నీవు చేసిన కర్మలే నీవెంటరాగా జీవుడు (ఆత్మ) పరలోక యాత్ర చేస్తుంది. సిరి సంపదలు, దారాపుత్రాదుల, బంధువుల బాంధవ్యం శాశ్వితాలుకావు. అవి మోక్షసాధనా ప్రతిబంధకాలు అని ప్రకటించారు. ప్రస్థాన త్రయమనబడే దశోపనిషత్తులు, భగవద్గీత, బ్రహ్మసూత్రాల్ని ఆయన సమగ్ర

అధ్యయనంచేసి గొప్పగ్రంథాల్ని రచించారు. శంకర భగవత్పాదులవారు మనకందించిన అపూర్వ భక్తి స్తోత్రాల్లో దేవీపరంగా 21, శివ సంబంధంగా 16, విష్ణుపరంగా 13, గణేశ, సుబ్రహ్మణ్య ఆంజనేయపరంగా 22 ఉన్నాయంటారు. ఆయన పుస్తకాలైన మనీషా పంచకం, భజగోవిందం, వివేక చూడామణి, బ్రహ్మసూత్రాలకు భాష్యం, కనకధారాస్తవం లాంటివి దేవికవే ప్రత్యేకం. పూరీ, ద్వారక, శృంగేరీ, కాశ్మీరాలలో ఆయన స్థాపించిన మఠాలున్నాయి. అందులో పూరీ గోవర్ధన మఠాన్ని దర్శించాను. శంకరాచార్యుల పాద స్పర్శలే పునీతమైన పుణ్య ప్రదేశాలవి.

'నేను బోధించుటకు రాలేదు. మేల్కొలుపులకు వచ్చితిని అన్న మరో గొప్ప ఆధ్యాత్మికసందేశాన్ని ఇచ్చిన అవతార్ మెహర్‌బాబా 25-2-1894లో జన్మించారు. దేశవ్యాప్తంగా ఆయన శిష్యులు అసంఖ్యాకం.

నేడు ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందుతున్నది క్రైస్తవ మతం. ఈ క్రైస్తవ మతాచార్యులు జీసస్ క్రీస్తు 25-12-07 బిసిలో జన్మించారు. సహనానికి, త్యాగానికీ ఈ మహనీయుడు మారుపేరు.

ప్రపంచ వ్యాప్తంగా 110 కోట్ల ప్రస్తుత రోమన్ క్యాథలిక్‌లకు మతాధిపతి '28'వ వాటికన్ పోప్ బెనడిక్ట్-16 జోసఫ్ రెట్టింగర్ 16-4-1927లో జన్మించారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ప్రాచుర్యంలో ఉన్న కల్కిభగవాన్ 7-3-1949లో పుట్టారు.

ఆమె గానం, ఊపిరి, భగవంతుడి భక్తిపాటలు. ఆ స్వామి నిత్య కీర్తనలు. భారతదేశంలో ఆమె భక్తి కేసెట్లు, సిడిలు లేని ఇల్లులేదు. భారత ప్రధాని నెహ్రూనే మెప్పించిన ఆ భక్తిగీతాల గాన విశారద 16-9-1916లో పుట్టిన 'భారతరత్న' కర్ణాటక సంగీత సామ్రాజ్ఞి ఎమ్మెస్ సుబ్బలక్ష్మి.

ఆర్థిక పరిస్థితి

వీరి ఆర్థికపరిస్థితి జీవితాంతమూ హెచ్చుతగ్గులు, లాభనష్టాల మిళితమై ఉంటుంది. కాని అవసరానికి డబ్బు వస్తుంది. ఆపదలు, చిక్కులు గట్టెక్కుతాయి. అందుకే నిలకడగా ఆర్థిక సౌష్టవం లేకపోయినా వీరు బాధపడరు. 7-4-1962లో పుట్టిన ప్రముఖ సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మగాని, 7-4-1954లో పుట్టిన హాలీవుడ్ హీరోకమ్ నిర్మాత జాకీచాన్ ధనవంతులు కాదని అనగలమా? అయితే నిరంతరం అలా సినిమాలు తీస్తుంటారు కనుక ఆర్థిక పరిస్థితి నిలకడగా ఉండదు. హెచ్చు తగ్గులుంటాయి. ఉద్యోగస్థుల, వ్యాపారస్తుల, చలనచిత్ర నటుల ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. వీరు సంపాదిస్తున్న సొమ్ములో కొంతభాగం దైవకార్యాలకు, దాన ధర్మాలకు, అన్నదానానికి, భక్తిపుస్తకాలు కెటాయించి, నిర్వహించాలి. అలా అయిన పక్షంలో వీరి సొమ్ము పదింతలవుతుంది. అదే సొమ్ము పరాయిస్త్రీలతో అక్రమ సంబంధాలకు, మద్యపానానికి,చెడు ఫలితాల కోసం ఖర్చుచేస్తే చివరకు మిగిలేదేం ఉండదు. వృద్ధాప్యంలో ఏమీ లేనివారు కావడం తప్ప.

దాంపత్య జీవితం

వీరి దాంపత్య జీవితం సుఖదాయకం అని చెప్పేవీలు లేదు. కారణం వీరి మనసుకు నచ్చిన గుణగణాలు ఉన్న భార్య వీరికి లభించడం కష్టం. భార్యభర్తల మధ్య ఏకాభిప్రాయం ఉండదు. ముఖ్యంగా రక్త సంబంధీకుల్ని (అక్క కూతురు లాంటివారు), చంద్ర సంఖ్యల వారిని చేసుకోకూడదు. కొన్ని పుస్తకాల్లో చేసుకోవచ్చని వ్రాస్తున్నారు. కాని అది నిజం కాదు. వీరి దాంపత్య జీవితంలో వెలితి తప్పనిసరిగా ఉంటుంది. గొడవలు వస్తాయి. ముఖ్యంగా లైఫ్ పార్టనర్‌తో శాంతిగా, సామరస్యంగా ఉండాలి. తమ మధ్య ఇతరుల జోక్యాన్ని నివారించాలి. ఇతరులతో కామపరమైన సుఖాలు అనుభవించడం లాంటివి చేయరాదు. చేస్తే తక్షణం వాటిని ఆపాలి.

వృత్తి వ్యాపారాలు

(ఎ) కేతు గ్రహం జల సంబంధ గ్రహం. కాబట్టి ఇండియన్ నేవీ,మర్చంట్ నేవీ, ఇసుకత్వే ఓడలు, సముద్రంలో, నదిలో చమరు, గేస్ ఇంధన నిక్షేపాల్ని తవ్వి తీసే ఓడలు, వీటిలో ఉద్యోగావకాశాలు తప్పనిసరిగా వరిస్తాయి. ఈ దిశగా వీరి చదువులు, ప్రయత్నాలు సాగడం మంచిది. ఇక జలప్రాజెక్టులు, నీటి పారుదల, నీటి సరఫరా రంగాలుండనే ఉన్నాయి.

(బి) కేతువుకు సప్త సముద్రాల సంబంధం ఉంది. వీరికి విదేశీ వాణిజ్యం కలసి వస్తుంది. ఎక్స్‌పోర్టు, ఇంపోర్టులు చేపట్టవచ్చు. విదేశాల్లో షాపులు, వ్యాపారాలు నిర్వహించవచ్చు. సముద్రతీరాల్లో గృహనిర్మాణాలు చేపట్టి అమ్మవచ్చు.

(సి) వైద్యరంగం కలసి వస్తుంది. మంచి డాక్టర్లు గైనకాలజిస్టులు, రేడియోలజీ, పేథాలజీ, ఎక్సరే ఫిలిం స్కానింగ్ లాంటి మెడికల్ టెక్నికల్ రంగాల్లో ఉద్యోగాలు వరిస్తాయి. మందుల ఫ్యాక్టరీ, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారాలు అనుకూలం.

(డి) సినిమా ఇండస్ట్రీ మరో మంచి ఆప్షన్. సినీరంగంలో ఏ విభాగంలోనైనా వీరు రాణిస్తారు. ఏక్టర్, డైరెక్టర్, ఆర్ట్ డైరెక్టర్, మ్యుజిషియన్, సింగర్,కొరియా గ్రాఫర్, సినిమాటోగ్రఫీ ఇలా అన్ని రంగాలు.

(ఇ) న్యాయరంగం కూడా బాగుంటుంది. మంచి వకీలు, స్ట్రీ లయార్, జడ్జి, ఇతర న్యాయ సంబంధ వృత్తుల్లో రాణిస్తారు. పోలీస్, ఆర్మీ,ఎయిర్‌ఫోర్స్ రంగాల్లో విస్తరించి ఉంటారు.

(ఎఫ్) సీఫుడ్ ట్రాన్స్‌పోర్టేషన్స్, రొయ్యల ఫ్యాక్టరీ, షిప్ కల్చర్, చేపల,రొయ్యల ఫీడ్, వాటి మెడిసిన్స్, ఫిష్ బోట్స్, చెరువుల్లో చేపల, రొయ్యల పెంపకం, అమ్మకం.

(జి) ఐస్ ఫ్యాక్టరీ,ఐస్‌క్రీమ్ ఫ్యాక్టరీ, నీటి సరఫరా టాంకులు, కూల్‌డ్రింక్స్ తయారీ, అమ్మకం.

(హెచ్) పెట్రోలియం, ఉత్పత్తులు,కెమికల్ ఇంజనీరింగ్,వగైరా

(జె) దేవాదాయ శాఖ, దేవాలయాల్లో ఉద్యోగాలు, పూజార్లు,జ్యోతిష్కులు, ఆధ్యాత్మిక పుస్తక ప్రచురణ.

(కె) విమానయాన శాఖ,పైలట్, ఎయిర్ హోస్టస్, ఎయిర్ క్రూ, టికటింగ్.

(ఎల్) ఆద్యాత్మిక టూర్ అండ్ ట్రావెల్స్, అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాలు, టీచర్లు.

ఆరోగ్యం

సాము ముల్లు గుచ్చుకోడం వల్ల గాయం,విషప్రయోగం, పాముకాటు,గుద ద్వారం, స్త్రీ పురుష జననేంద్రియాలు, నరాలు, కేన్సర్, చర్మం,శ్వాసకోశం, మలబద్ధ కం, జీర్ణవ్యవస్థ సంబంధిత రోగాలొస్తాయి. రెగ్యులర్ వ్యాయామం, మంచి నడక, వర్షంలో తడక పోడం మంచి రెమెడీ. నదీ,సముద్ర,తటాక వ్యాహవి. పూలతోటలు పచ్చిక బయళ్లు, చెట్లు మానసిక ఆహ్లాదాన్నిస్తాయి.

ఆహారం

మాంసాహారులైతే ఫిష్, చికెన్, తగుమాత్రంగా తినవచ్చు. వీరికి డ్రీ హైడ్రేషన్ (శరీరంలో నీరు తగ్గిపోడం) ఎక్కువ కాబట్టి అధిక నీటి సేవనం,కాబేజీ, తోటకూర, ముల్లంగి, పచ్చి ఉల్లి, కీరదోస, ద్రాక్ష, అనాస, వాటర్ మిలన్, బనానా ఫ్రూట్స్, ఆహారంలో భాగం కావాలి. ఉదయం టీ,కాఫీ ల కన్నా పాలు, మజ్జిగ తీసుకోడం శరీరాన్ని లైట్‌గా ఉంచుతుంది.

కేతుదేశం

ఉత్తర దిక్కు అదృష్ట దిక్కు. ఈ దిక్కును ఫేస్ చేస్తు కార్యకలాపాన్ని కొనసాగిం చాలి. ఆల్టర్‌నేటివ్‌గా తూర్పుకూడా మంచిదే. ప్రయాణం చేసేటప్పుడు ఆ దిక్కువైపు నుండి వెల్లాలి.

కేతు రత్నం

వైఢూర్యం కేతుగ్రహ అదృష్టరత్నంగా చెప్పబడింది. ఇది ధైర్యాన్ని, దైవబలాన్ని ఇస్తుందని చెబుతారు. అయితే దీన్ని ప్రాక్టికల్‌గా పెట్టుకొని ఫలితాలు చూడాల్సి ఉంది. కనుక ప్రత్నామాయంగా మంచి ముత్యం, మూన్‌స్టోన్ (చంద్రకాంత శిల) పచ్చ ధరించడం మంచిది.

కేతు వర్ణం

వీరు లేత రంగులు ధరించడం మంచిది. లైట్ గ్రీన్, లైట్ యెల్లో, లైట్ బ్లూ, లైట్ పింక్ వర్ణాలు మంచివి. శ్వేతవర్ణం కూడా మంచిదే.

అనుకూల తేదీలు

1,10,19,28,2,11,20,29, 4,13,22,31 5,14,23,9,18,27 తేదీలు వీరికి అనుకూలమైనవి. ఈ తేదీల్లో చేసే పనులు కార్యసిద్ధిని, సాఫాలాన్ని ఇస్తాయి.

ప్రతికూల తేదీలు

6,5,24, 8,17,26 3,12,21,30 తేదీలు వరికి ప్రతికూలంగా ఉంటాయి. ఈ తేదీల్లో చేసే పనులు అనుకూల ఫలితాలు ఇవ్వవు.

అదృష్ట ఆధార సంఖ్యలు, అదృష్ట పేరు సంఖ్యలు

పుట్టిన తేది సంఖ్యలు 7,16,25 గా ఉన్నవారికి ఆధారసంఖ్యలుగా 2,3,8 తప్ప మిగిలిన సంఖ్యలు అనుకూలంగానే ఉన్నాయని ప్రాక్టికల్ రిజల్ట్స్ తెలియ చేస్తున్నాయి. ధియరీలకు ప్రాక్టికల్స్ కు తేడా ఉంటుంది.

జన్మసంఖ్య 7 - ఆధారసంఖ్య 1

ఇదొక అద్భుతమైన, అదృష్టవంతమైన కాంబినేషన్ ఎంతోమంది విజయులు ఈ కలయికలో జన్మించారు. గొప్ప ప్రముఖులయ్యారు. ఆస్తిపాస్తులు, ధనం, పేరు ప్రఖ్యాతులు పుష్కలంగా సంపాదించారు.

(ఎ) రామోజీరావు 16-11-1936 = 28 = 2+8=1

ఆంధ్రదేశంలో పరిచయం అక్కర్లేని గొప్పవ్యక్తి. ఈయన నిర్మించిన రామోజి ఫిల్మ్‌సిటి రాష్ట్రానికే మంచి పేరు తీసుకువచ్చింది. దేశ, విదేశాల ప్రశంసల్ని అందు కుంది. వీరిని మల్టి టాలెంటెడ్ పర్సనాల్టీ అనవచ్చు. వీరి వ్యాపార సామ్రాజ్యాన్ని చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. ఈటివి, ఈనాడు,దినపత్రిక, ప్రియా పచ్చళ్లు, డాల్ఫిన& హోటల్స్, కళాంజలి వస్త్ర ప్రపంచం, మార్గదరి&శ చిట్స్, సినీ నిర్మాణం, పంపిణీ సంస్థ ఇలా ఎన్నో.

Ramaoji Rao 16 + 10 = 26 = 8

(బి) కమల్‌హాసన్ 7-11-1954 = 28 = 1

సినీనటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా వీరిదొక వివిష్టశైలి. ప్రయోగాలు చేయడంలో దిట్ట. చేస్తున్న పాత్రలో ఒదిగి లీనమైపోడం ఈయన ప్రత్యేకత. నవరాత్రి చిత్రంలో అక్కినేని తొమ్మిది పాత్రలువేసి మెప్పిస్తే ఈయన దశవతారంలో ఏకంగా పది పాత్రలువేసి ఒప్పించారు. మరో చరిత్ర, విచిత్రసోదరులు, స్వాతిముత్యం, సాగర సంగమంలాంటి చిత్రాల్లో ఆయన నటనకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. ఇంద్రుడు,చంద్రుడు చిత్రంలో మేయర్‌పాత్ర, భామ-సత్యభామలో లేడీపాత్ర మర్చి పోడం సాధ్యంకాదు. సినీజీవితంలో సక్సస్ అయిన ఈ పార్థసారథి (పూర్వనామం) ఇంటి జీవితంలో సక్సస్ కాలేదు. ఆయనకు చేసుకున్న రెండు పెళ్లిళ్లూ కలసి రాలేదు. ఇటీవలే వీరు 'పద్మవిభూషణుడు' కావడం శుభపరిణామం.

Kamal Hasan 11 + 15 = 26

జన్మసంఖ్య 7 - ఆధారసంఖ్య 2

ఈ కాంబినేషన్ ఆర్టిస్టిక్ రంగంలో మాత్రమే అదృష్టమైనది. జీవిత భాగస్వామికి సంబంధించి మంచిదికాదు. రాజకీయ రంగంలో ఉన్నవారు నియంత పోకడలు పోతారు. వినాశనం కొని తెచ్చుకుంటారు.

(ఎ) బి. సరోజాదేవి 7-1-1938 = 20 =2. అందాలతార సరోజాదేవి దక్షిణానది దాదాపు అందరూ హీరోలతోనూ నటించింది. నిరుపమాన సౌందర్యవతి.

ఎన్టీఆర్. ఏయన్నార్ ప్రక్కన ఎలా మెరిసిందో ఎమ్జీఆర్, జెమినీ, శివాజీగణేశన్‌ల సరసన కూడా అలాగే మెరిపి మురిసిపోయింది. తెలుగులో ఆమె చేసిన ప్రేమకానుక, ఆత్మబలం, అమరశిల్పి జక్కన, దాగుడుమూతలులాంటి సినిమాల్లో ఆమె నటన అద్భుతం. తాను ఎంతగానో ప్రేమించిన భర్త శ్రీ హర్షను కోల్పోయారు.

(బి) కల్నల్ గడాఫీ 7-6-1942 = 29 = 2.

లిబియా అధ్యక్షుడు గడాఫీ చరిత్రలో నిల్చిపోయిన ఒక క్రూరమైన నియంత. చాలా నిరంకుశంగా, ఇష్టం వచ్చిన రీతిని లిబియాను పాలించడంతో ప్రజలు తిరగ బడ్డారు. తిరుగుబాటును అణచడానికి దమననీతికి పాల్పడ్డాడు. వారిపై తుపాకిగుళ్లు కురిపించాడు. చివరకు వారి చేతిలోనే దారుణమైన హత్యకు గురై, మరణించాడు. Gadaffi 27 = 9

జన్మసంఖ్య 7 ఆధారసంఖ్య 3

ఈ కలయిక శుభాశుభ మిశ్రమం.

(ఎ) హాలీవుడ్ హీరో జాకీచాన్ 7-4-1954 ः 30 = 3

మార్షల్ ఆర్ట్స్‌ను నటనలో మిక్స్‌చేసి పలు విజయవంతమైన చిత్రాల్లో నటిం చాడు. పలు చిత్రాలకు నిర్మాత, దర్శకుడు కూడా

Jackie chan 13 + 14 = 27 = 9

(బి) సినీహీరోయిన్ దివ్యభారతి 25-2-1974 = 30 = 3.

ఈమె తొలి తెలుగు చిత్రం 'బొబ్బిలిరాజా' సూపర్‌హిట్. దక్షిణాది చిత్రాల ఈ కథానాయిక బాలీవుడ్ సినీరంగానికి వెళ్లి అక్కడా సక్సస్ అయింది. కాని ఎలా అయిందో, ఏమైందో తెలీదు, ఆమె వ్యసనాలకు బానిసైంది. ప్రముఖ నిర్మాత సాజిద్‌తో పెళ్లయిందంటారు. ముంబాయిలో అయిదంతస్తుల స్వంత అపార్టమెంట్ బాల్కానీ నుండి ఎలాజారిపడిందో తెలీదు. ఆమెది మిష్టరీ మరణంగా ధృవీకరించారు పోలీసులు. '19' ఏళ్ల పిన్నవయసుకే నూరేళ్లూ నిండిపోయాయి.

Divya Bharathi 13 + 21 = 34 = 7 కేతుసంఖ్య.

జన్మసంఖ్య 7 ఆదార సంఖ్య 4

ఈ కేతు,రాహు సంఖ్యల కాంబినేషన్ కొత్త విషయాలను కనిపెట్టడానికి, సైంటిఫిక్ ఆవిష్కరణలకు అనువైనది.

అప్పట్లో రేడియో అన్నది ఒక సమాచార విప్లవం. ఇది మానవాళికి వరం లాంటి స్పెన్స్ ఆవిష్కరణ. దాన్ని కనిపెట్టిన మహానుభూడు. ఇతడి పేరు సంఖ్య సైతం రాహుసంఖ్యలో ఉండడం విశేషం.

(ఎ) మార్కొని 25-4-1874 = 31 = 4.

Guglielmo Marconi 35 + 23 = 58 = 13 = 4

(బి) లీకువాన్ యూ 16-9-1923= 31 = 4. సుందర మనోహరంగా, నూతన సింగపూర్ నగర సృష్టికర్త. దాన్ని అత్యంత పరిశుద్ధంగా ప్రణాళిక భరితంగా తీర్చి దిద్దిన ఘనత ఆయనది. సింగపూర్ ఒక భూతాలస్వర్గం అని చూసినవారునాకు చెప్పారు.

Leekuan yew 27 + 12 = 39 = 3

జన్మసంఖ్య 7 - ఆధారసంఖ్య 5

ఈ కేతు, బుధ సంఖ్యల కాంబినేషన్ చిత్రమైనది. కొందరికి అదృష్టం ఇచ్చేది. మరికొందరికి ప్రమాదంతో కూడిన లక్‌ను కలిగించేది. తీవ్రంగా పరిశీఇంచి మరీ ఈ విషయం చెప్తున్నాను.

(ఎ) ప్రముఖ సినీ దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు 16-12-1912 = 23=5. అలనాటి ఎన్నో చిత్రాలకు ప్రాణ ప్రతిష్ట చేసారు. మూగమనసులు, డా. చక్రవర్తి లాంటి విజయవంతమైన చిత్రాలు తీసారు. సూపర్‌స్టార్ కృష్ణను తేనె మనసులు చిత్రం ద్వారా వెండితెరకు పరిచయం చేసింది ఈ మహానుభావుడే.

Adurthi subba Rao 23 +14+10 = 47 = 11 = 2

(బి) జయంతీ నటరాజన్ 7-6-1954=32=5. ప్రముఖ తమిళనాడు కాంగ్రెస్ ఎంపి. ఆ పార్టీతో ఆమె జీవితం మమేకమైంది. కేంద్రమంత్రి. ఎన్నికల ప్రచార నిమిత్తం రాజీవ్‌గాంధి తమిళనాడు పెరుంబుదూర్‌కి రావడం తెలిసిందే. తన మృత్యువు అక్కడ పొంచి ఉందని ఆ మహానాయకుడికి తెలియదు. ఆ మృత్యుదేవత ధాను అనే తమిళ ఎల్టీటీయి మహిళ రూపంలో వచ్చింది. ఆమె బెల్ట్‌బాంబ్‌కు ఆయన హతుడైనప్పుడు ఆయన చెంతనే ఉన్న మేడమ్ జయంతీ నటరాజన్ కూడా తీవ్రగాయాలయ్యాయి. బాంబ్‌లో ఉన్న మేకుల్లాంటివి ఆమె శరీరంలోకి దూసు కెళ్లాయి. ప్రాణాపాయం నుండి తృటిలో తప్పించుకున్నారు.

Jayanthi Natarajan 19 + 21 = 40

జన్మసంఖ్య 7 ఆధారసంఖ్య 6

ఇది కూడా కేతు, శుక్ర సంఖ్యల విచిత్ర కలయిక. సినీ, క్రీడా, రాజకీయ, భక్తి, జ్యోతిష రంగాల ప్రముఖులు ఈ కాంబినేషన్‌లో పుట్టారు.

(ఎ) క్రికెట్ దిగ్గజం మహేంద్రసింగ్ ధోని 7-7-1981=33=6. పరిచయం అక్కర్లేని మేటి క్రికెట్ కెప్టెన్. ఈ జనరంజకమైన గొప్ప క్రీడలో భారతదేశ జెండాని విశ్వవిఖ్యాతం చేసాడు. ఎన్నో మేచ్‌ల్లో విజయం సాధించి కన్నతల్లి రుణం తీర్చు కున్నాడు.

Mahendra singh Dhoni 27 + 17 = 22 = 66 = 3.

(బి) సినీనటి భానుమతి రామకృష్ణ 7-9-1925 = 33 = 6. మేడమ్ భానుమతి బహుముఖ ప్రజ్ఞాశాలి. భరణి స్టూడియో యజమానురాలిగా, ప్రముఖ

కథానాయకిగా, మధురగాయనిగా, నిర్మాత, దర్శకురాలిగా, సంగీత దర్శకురాలిగా, రచయితగా ఆమె మల్టీ టాలెంట్‌తో అలరారారు. ఆమెను సినీ పరిశ్రమకు రెండు కళ్లలాంటివారైన ఎయన్నార్, ఎన్టీఆర్‌లాంటివారు ఎంతో గౌరవించేవారు. నిర్భయానికి నిర్మోహమాటానికి పత్రీక అయిన భానుమతికి జ్యోతిషంలో కూడా ప్రవేశ మాడడం చెప్పుకోదగ్గ అంశం.

Bhanumathi Ramakrishna 33+27 = 60 = 6.

జన్మసంఖ్య 7 ఆధారసంఖ్య 7

ఇక్కడ రెండూ కేతు సంఖ్యలే కావడం విశేషం. సినీరంగం,సైంటిఫిక్,ఆధ్యాత్మిక రచనా రంగాల మేలు కలయిక ఇది.

(ఎ) సర్ సి.వి.రామన్ 7-11-1888=34=7. పరిచయం అక్కర్లేని ప్రముఖ సైంటిస్ట్, ఆధ్యాత్మిక, జ్యోతిషవేత్త. 'రామన్ ఎఫెక్ట్' కోసం 1930లో అత్యున్నత నోబుల్ బహుమతిని పురస్కారాన్ని అందుకున్న గొప్ప విజ్ఞానవేత్త. ప్రముఖ జ్యోతిష్కులు ఎక్కిరాల రామకృష్ణాచార్య మాస్టర్ వీరి శిష్యులు. ఎందరికో మార్గదర్శి, ఆరాధ్య నీయులు రామన్ మాస్టర్.

C V Raman 3 6 13 = 22 = 4

(బి) మనసు కవి ఆచార్య ఆత్రేయ 7-5-1921=25 = 7 సకాలంలో సినీగీతాలు, మాటలు వ్రాయక నిర్మాతల్ని, వ్రాసి ప్రేక్షకుల్ని ఏడిపించారు ఆత్రేయ అంటారు. అంత గొప్ప టాలెంట్ వారిది. 'కోడెనాగు' అన్న చిత్రంలో శోభన్‌బాబు గురువుగారి పాత్రలో ఆయన కనిపించారు. ముఖ్యంగా మనసు మీద ఆయన వ్రాసిన పాటలు సుప్రసిద్ధాలైనాయి. అనుకున్నామని జరగవు అన్నీ, అనుకోలేదని ఆగవు కొన్నీ జరిగేవన్నీ మంచికనీ అనుకోవడమే మనిషి పనీ, అన్న గొప్ప వేదాంతాన్ని ఒకే పాటలో చెప్పారాయన. మనసున్న మనిషికీ సుఖము లేదంటే అని తీర్మానించారు. మనసులేని దేవుడు మనిషి కెందుకో మనిషిచ్చాడు అని వాపోయారు. మనసులేని బ్రతుకొక నరకం. మరువరాని మనిషొక నరకం అని ప్రేమలోని బలహీనతనుచాటి చెప్పారు.

నీ జ్ఞాపకాల నీడలలో నన్నెప్పుడో చూస్తావు అన్న ఆశావహాన్ని ప్రకటించారు. ప్రేమ ఎంత మధురం, ప్రియురాలు అంత కఠినం అని భగ్నప్రేమకుల్ని ఓదార్చారు.

Aharya Athreya 14 + 9 = 33 = 6

జన్మసంఖ్య 7 ఆధారసంఖ్య 8

కేతు, శని కలయిక దురదృష్ట కరమైనది. ఇవి పరస్పర శత్రువులు, కలిగిన యోగాల్ని, ఆయుస్సును దూరం చేస్తాడు శని.

(ఎ) విలియం హేండ్‌సైడ్ 16-7-1848 = 35=8. మలేషియాలో కాఫీ మరియు టీ తోటలు అభివృద్ధికి అద్భుతమైన కృషిచేసిన నార్వేదేశస్థుడు. ఈ రంగంలో

ఇతడి అత్యుత్తమ సేవకలు మెచ్చుకున్న మలేషియా సూల్తాన్ ఏకంగా అయిదువేల ఎకరాల సువిశాల భూమిని బహుమతిగా ఇచ్చాడు. ఇదో గొప్ప అదృష్టమే. కాని దాన్ని అనుభవించే యోగం మనవాడి కుండాలి కదా. కాని అతడి తీవ్ర అనారోగ్యం అందుకు అడ్డు వచ్చింది. గత్యంతరం లేక ఆ బహుమతిని అక్కడే వదిలేసి తిరిగి నార్వేకి వెళ్లిపోయాడు. నిర్వేదంగా–

William Handyside 19 + 27 = 48 = 3

(బి) గ్రంధి మనోజ్ కుమార్ 25–6–1966 = 35=8. విశాఖ వాసులకు, ఎంతో సుపరిచితమైన ప్రతిష్టాత్మక సంస్థ. బంగారు ఆభరణాల షాప్ వైభవ్ జ్యుయలర్స్! విశాఖ సిటీ ఆర్.టి.సి. కాంప్లెక్స్‌కి అతిచేరువగా ఉంది. గోల్డెన్ స్కీమ్ పెట్టి లక్షలాది మందిని చేర్పించిన ఘనత, సినీగాయకుడు రామచంద్ర షోను గురజాడ కళాక్షేత్రంలో అంగరంగ వైభోవంగా కండెక్ట్‌చేసి స్కీమ్ సభ్యులకు ఉచితంగా ప్రదర్శించిన యశస్సు ఆ సంస్థ అధినేత గ్రంధి మనోజ్ కుమార్ ది. ఈ సంస్థలో పనిచేస్తున్న చాలామందికి నాతో వ్యక్తిగత పరిచయం ఉంది. నేను ఏ షాపుకెళ్లినా, ఆ షాపు వాళ్లు అక్కడికక్కడ నాతో జ్యోతిషం చెప్పించుకోడం నాకు అలవాటే. ఆ సంస్థ కంప్యూటర్ ఇన్‌ఛార్జ్ కామేశ్వర్ ఒకసారి మా జ్యోతిష కేంద్రానికొచ్చి, అతడి గురించి అడిగి, పనిలో పనిగావాళ్ల బాస్ గ్రంధి మనోజ్‌కుమార్ భవిష్యత్తు గురించి అడుగగా నేను ఆయన డేటాఫ్ బర్త్‌ను జాగ్రత్తగా పరిశీలించి చూసాను. త్వరలోనే ఆయనకు పెనుప్రమాదం రాబోతున్నట్టు జ్యోతిష రీడింగ్‌వస్తే అదే విషయం ఆయనతో చెప్పాను. ఇది బేక్ గ్రౌండ్ ! తాను ఏ మాత్రం ఊహించని, తనకు ఏ మాత్రం పరిచయంలేని ఇద్దరు టాక్సీడ్రైవర్లు కేవలం ఆయన బేగ్‌లోని బంగారు కోసం బెంగుళూర్‌లో ఆయన్ని దారుణంగా హత్యచేస్తారని ఆయనకు ముందే తెల్సిఉంటే అసలాయన ‘ ఒంటరిగా’ బెంగుళూరే వెళ్లి ఉండేవారు కాదు. ఈ హత్యా వార్త ఆంధ్రప్రదేశ్‌లో గొప్ప సంచలనాన్ని సృష్టించింది. నా ప్రిడిక్షన్ నిజమైంది.

Grandhi Manoj kumar 21 + 18 15 - 54 = 9

వీరిపేరు ‘9’ సంఖ్యలో ఉండడం కూడా గొప్ప దురదృష్టం.

జన్మసంఖ్య 7 - ఆధార సంఖ్య 9

ఇదో కత్తిలాంటి పదునైన కాంబినేషన్! దీన్ని వాడుకునే విధానం బట్టి మంచైనా చెడ్డైనా జరుగుతుంది. కేతు, కుజ సంయోగంలో ఉన్న ఈ కాంబినేషన్ కుజవత్ కేతు అన్న జ్యోతిష సూక్తిని గుర్తుకు తెస్తుంది. సినీరంగంలో ప్రవేశానికి కేతువు తోడ్పడితే దాన్లో నిలదొక్కుకునే పట్టుదల కుజుడిస్తాడు. అలాగని వ్యసనాల పాలయితే అదే పతనాన్ని కేతువిస్తాడు.

(ఎ) ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్ కత్రినా కైఫ్ 16–7–1984 = 36 = 9. తెలుగు చిత్రం ‘మల్లీశ్వరి’ లో వెంకటేష్ సరసన మెరిసిన అందాల బ్యూటీ. బాలీవుడ్

సినీరంగంలో నిలదొక్కుకొనేందుకు అష్టకష్టాలు పడింది. ఆమె ప్రయత్నం వృధాగా పోలేదు. నేడు ఆమె బాలీవుడ్ సూపర్ హీరోయిన్.

Kathrina Kaif 21 + 12 = 33 = 6

(బి) సుత్తివేలు 7–8–1947=36=9. నేవల్‌డాక్ యార్డ్‌లో సుత్తివేలు పూర్వ నామం కె ఎల్ ఎన్ రావు. ఉద్యోగం ఇండియన్ నేవీలో, సివిలియన్‌గా,విశాఖ పట్నంలో స్వతహాగా మంచి కళాకారుడు, బ్రాహ్మణుడు. చాలా నాటకాల్లో నటిస్తుండే వాడు. నా మిత్రుడు. నేనన్నా, నా జ్యోతిషం అన్నా ఇష్టపడేవాడు.నన్ను గురువుగారూ అని సంబోధించేవాడు. సినిమాల్లో నటించమని జంధ్యాల నుండి పిలుపువస్తే, వెళ్లనా, వద్దా అని నన్ను సలహా అడిగితే వెళ్లమన్నది నేనే. అలాగే షిప్‌యార్డ్‌లో పనిచేస్తున్న నేటి ప్రముఖ సినీనటుడు, టివి నటుడు వైజాగ్ ప్రసాద్ డేటాఫబర్త్‌ను పరిశీఇంచి అతడ్ని కూడా ఉద్యోగవిరమణ చేసి సినీరంగానికి వెళ్లమన్నది కూడా నేనే. కె. లక్ష్మీనరసింహారావు సుత్తివేలుగా నాలుగు స్తంభాలాటలో మంచి కామెడీ ప్రదర్శించాడు. తేజ దర్శకత్వంలో వచ్చిన నువ్వు,నేను (ఉదయ్‌కిరణ్‌హీరో) చిత్రంతో వైజాగ్ ప్రసాద్ మంచి పాపులరయ్యాడు.

స్తుతివేలును త్రాగుడు వ్యసనం గురించి ముందే హెచ్చరించాను. దాని జోలికి వెళ్తే పతనమవుతావు అని నాకున్న చనువుతో ఖరాఖండీగా చెప్పాను. కాని సుత్తివేలు నామాట వినలేదు. ఫలితం అవకాశాలు తగ్గిపోయి, ఆర్థిక బాధల్లో మునిగిపోయి, అర్ధాంతరంగా తనువు చాలించాడు. అప్పట్లో తన స్వహస్తాలతో గీసి నాకు గాంధీ మహాత్ముడి చిత్రం బహుమతిగా ఇచ్చాడు. సుత్తివేలు మంచి బొమ్మలు కూడా గీస్తాడు. ‘7’వ తేదీలో పుట్టిన వారిని వ్యసనాలు కబళించే అవకాశాలు అధికం. దీన్ని నా పుస్తకాల్లో చాలాసార్లు హైలైట్ చేసాను.

కేతు సంఖ్యల్లో పుట్టినవారికి

ఏ సంఖ్యలో పేరుపెడితే అదృష్టాన్నిస్తుంది?

(ఎ) 1వ సంఖ్యా టోటల్స్‌లో పేరు పెట్టవచ్చు. 19,37,46,55,64,73 ఇలా. సూర్యుడి ప్రభావం వీరిని అన్నిరంగాల్లో హైలైట్ చేస్తుంది.

(బి) 2వ సంఖ్య టోటల్స్‌లో పరిమితంగా పెట్టుకోవచ్చు. ముఖ్యంగా సినీ రంగం, జలసంబంధ ఉద్యోగ వృత్తుల్లో మేలు చేస్తుంది. మంచి కవులు, రచయితలు కావొచ్చు.

(సి) 3వ సంఖ్య టోటల్స్‌లో పరిమితంగా మేధారంగానికి చెందినవారు పెట్టుకోవచ్చు.

(డి) 4వ సంఖ్య టోటల్స్‌లో సైంటిస్ట్‌లు. సినీరంగానికి వెల్లాలనుకునేవారు పెట్టుకోవచ్చు. అయితే కేతు, రాహు సంఖ్యాకలయిక కాలసర్పయోగానికి దారితీయ వచ్చు కనుక ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి.

(ఇ) 5వ సంఖ్య టోటల్స్‌లో అన్నిరంగాల్లోనూ అద్భుతమైన విజయాలు సాధించ వచ్చు.

(ఎఫ్) 6వ సంఖ్య టోటల్స్ కళాపరమైన విజయాల్ని అందిస్తాయి. సినీ, టివి రంగాల్లో అవకాశాల్ని, ఉన్నతిని ఇస్తాయి.

(జి) 7వ సంఖ్యా టోటల్స్ భక్తిమార్గం, ఆధ్యాత్మిక ఉన్నతికి చక్కగా తోడ్పడు తుంది.

(హెచ్) 9వ సంఖ్యా టోటల్స్ పోలీస్, మిలట్రీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ లాంటి రక్షణ రంగ వ్యక్తులకు ఉద్యోగ విజయాల్ని అందిస్తుంది. జీవితంలో మంచి ఎలివేషన్స్ ఇస్తుంది.

అదృష్టకాలం

వీరికి అదృష్టంగా ఉండే కాలం 22 జూన్ 22 జూలై కర్కాటకరాశి. 23 జూలై 23 ఆగస్టు సింహరాశి.

అదృష్ట దినాలు

వీరికి ఆది,సోమ,బుధ వారాలు అదృష్టకరంగా ఉంటాయి.మంగళ, శని వారాలు మంచివి కావు.

మేరేజ్ పొంతనలు

1,10,19,28, 4,13,22,31 5,14,23, 9,18,27 సంఖ్యల వారితో మేరేజ్ పొంతన బాగుంటుంది. వీరు రక్త సంబంధీకులను వెళ్లొడవలసి వస్తుంది. వారిలో చాలామంది 2,11,20,29 సంఖ్యలో పుట్టి ఉంటారు.స్త్రీలైతే వీరికన్నా చాలా చిన్నవారై ఉంటారు. ఇటువంటి పెళ్లిళ్లు అనర్థదాయకం. ఎవ్వరికి మనశ్శాంతి ఉండదు. కుటుంబ కలహాలు పెచ్చు మీరుతాయి. పిల్లలు నలిగిపోయి భవిష్యత్తు కోల్పోతారు. వీరైనా ఎంతకాలం కలసి ఉంటారో చెప్పటం కష్టం. రక్తసంబంధీకులు కాకపోయినా కూడా 7-2 సంఖ్యా కాంబినేషన్ స్నేహానికి తప్ప వివాహానికి శ్రేయోదాయకం కాదు. అలాగే 8,17,26,3,12,21,30 తేదీల వారితో వివాహపొంతన బాగోదు. 6,15,24 వారితో మధ్యస్థంగా ఉంటుంది.

ముఖ్య సంభవాలు జరిగే వయస్సు

7,16,25,34,43,52,61,70,88 సం॥ వయస్సులో ముఖ్య సంఘటనలు జరుగుతాయి. 2,20,29,38,47,56,65,74 సం॥ వయస్సులో శుభాలు జరుగు తాయి. వీరి యశస్సును అభివృద్ధి పరిచే సం॥రాలుగా 19,28,37,46,55,64,73 ఉంటాయి.

గ్రహప్రీతి

సంపత్ గణపతి, జనని దుర్గాదేవి, మహాసుబ్రమణ్యేశ్వర స్వామిని వీరుసోమ, మంగళ, బుధవారాల్లో ప్రత్యేకంగా ఆరాధించాలి. మోక్ష, ముక్తి మార్గాలకు సద్గురువు

లైన సాయి, దత్తాత్రేయ రాఘవేంద్ర, ఆంజనేయస్వాముల అర్చన కూడా మంచిది. గురువారం ఇందుకు ప్రశస్తం. కేతువకుస్తాంత్రించి మోక్షం ఇచ్చే శక్తి ఉంది. కనుక, వీరికి సాధన ద్వారా మోక్షమార్గం సులువు. పునరపి జననం పునరపి మరణం, పునరపి జననీ జఠరే శయనం, మోక్షమార్గం సులువు. పునరపి జననం పునరపి మరణం, పునరపి జననీ జఠరే శయనం, ఇహసంసారే, బహుదుస్తారే కృపయే పారే, పాహి మురారే అని ఆర్తితో కృష్ణుడైవాన్ని వేడుకున్నారు జగద్గురు ఆదిశంకరా చార్యులు తన భజగోవిందం శ్లోకమాఇకలో. దీనర్థం తిరిగి జన్మించడం, తిరిగి మరణించడం, తిరిగి తల్లి గర్భంలో పడడం, ఇలాంటి జీవన మనుగడ చాలాకష్టం, దయచేసి కృపతో రక్షించు. జననే మరణ చక్రంనుండి బయటపడెయ్యి తండ్రీ! నిన్నర్థిస్తున్నాను...మురారి అని. వారి అంతరార్థం, ఈ జనన మరణ చక్రాన్ని దాటి మోక్షాన్ని పొందమనే! మానవజీవితం సుఖభోగాల్ని పొందడానికి కాదు, సాధన చేసి మోక్షం పొందడానికే సుమా అని వారు ఎన్నోవిధాల ఆర్తితో హెచ్చరిం చారు. దాన్ని అర్థం చేసుకొని, ఆచరించిన వారు ధన్యులు 'అహం బ్రహ్మాస్మి' (నేనే బ్రహ్మను) అన్న యదార్థం తెల్సుకొని, దేహంపై విరక్తి పెంచుకొని ముక్తిమార్గం పొందాలి. ఇందుకు శంకరులు వ్రాసిన బ్రహ్మ సూత్రాలకు బాష్యం. ఉపనిషత్తుల సారం. వివేక చూడామణి లాంటి ఎన్నో జ్ఞాన గ్రంధాన్ని చదవాలి. సిన్సియర్‌గా మనం ప్రయత్నిస్తే దైవ సహకారం అందుతుంది.

కేతు సంఖ్యా విషాదాలు

7-6-1942 లో పుట్టిన క్రూర నియంత లిబియా అధ్యక్షుడు గడాఫీ ప్రజా సంక్షేమం పట్టించుకోలేదు. అతడి రాచకపాలన, దుష్టత్వంతో ప్రజలు విసిగిపోయారు. అగ్ర రాజ్యాలతో సైతం విరోధం తెచ్చుకున్నాడు. అతడి పాపం పడి ప్రజలు తిరుగు బాటుచేయగా వారిపై దమనకాండ కొనసాగించాడు. చివరకు దారుణాతి దారుణంగా తిరుగుబాటు దార్లచే 20-10-2011 నాడు హత్యచేయబడ్డాడు.

16-3-1901లో పుట్టిన అమరజీవి పొట్టిశ్రీరాముడు మద్రాసులో లీనమై ఉన్న ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణదీక్షచేసి చివరకు సాధించాడు. కాని ఆయన అన్నిరోజు ఆమరణ దీక్షకారణంగా ఆరోగ్యం తీవ్రంగా క్షీణించి మరణించాడు.

16-7-1984లో పుట్టిన అష్టాచెమ్మా చిత్రంలో రెండో హీరోయిన్‌గా నటించిన భార్గవి ప్రేమ కారణంగా పాశవికంగా హత్యచేయబడి ఉజ్వల భవిషత్తు కోల్పోయింది.

16-11-1923లో పుట్టిన ప్రముఖ జానపద, సాంఘిక చిత్రాల్లో హీరోగా నటించిన టి.ఎల్.కాంతారావు కేం తక్కువ? జానపద చిత్రాల్లో ఎన్టీఆర్ స్టేచర్‌ను అనుభవించిన నటుడు. కానీ స్వంత చిత్ర నిర్మాణం ఆయన్ని కోలుకోని దెబ్బ తీసింది. సప్తస్వరాలు, గండరగండుడు, గుండెలుతీసిన మొనగాడు, ప్రేమజీవులు, స్వాతిచినుకులు ఇలా ఏ చిత్రం తీసినా ఆయనకు కలసిరాలేదు. సంపాదించినదంతా కోల్పోయి తీవ్రమైన ఆర్థికనష్టాల్లో కూరుకుపోయి మరణించారు.

16-7-1723లో పుట్టిన సుప్రసిద్ధ బ్రిటిష్ చిత్రకారుడు సర్ జోషువా రెనాల్డ్‌కు బ్రిటిష్ చక్రవర్తి కొలువులో చేరాలనేది ఒక గొప్పకల. తీరా ఆయనకు గుర్తింపు వచ్చి, ఆ చక్రవర్తి ఆస్థానం చేరేటప్పటికి అంధత్వం, చెవుడు ప్రాప్తించి హతాశు డయ్యాడు.

16-12-2012న ఢిల్లీలో ఘోరసంఘటన జరిగింది. 23 ఏళ్ల ఫిజియోథెరపి కోర్స్ చేసిన అమ్మాయిని పైశాచికంగా అనుభవించి బస్సులోంచి నిర్దాక్షిణ్యంగా బయటకు తోసేసారు. మృత్యువుతో పోరాడుతూ ఆమె 29-12-2012న మరణించింది.ఆమె బలిదానం నిర్భయ చట్టం రావడానికి కారణమైంది.

25-2-1974లో పుట్టిన ప్రముఖ యువ హీరోయిన్ దివ్యభారతి మరణం ఒక మిష్టరీ. 5-4-1993న తన స్వంత ముంబాయి వెర్సోవా 5 అంతస్థుల భవనం నుండి జారిపడి మరణించింది. చనిపోయిన నాటికి ఆమె వయస్సు 19 ఏళ్లు.

25-6-1966లో పుటిటన వైజాగ్ వైభవ్ జ్యూయలర్స్ అధినేత గ్రంధి మనోజ్ కుమార్ బెంగుళూర్‌లో ఇద్దరు టాక్సీ డ్రైవర్ల చేతిలో దారుణహత్యకు గురయ్యాడు.

25-8-1973లో పుట్టిన ప్రముఖ సినీగాయని నిత్యశ్రీ భర్త మహదేవన్ చెన్నై అడయార్ నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

కేతు సంఖ్యలకు చెందిన విడి ఫలితాలు

జన్మసంఖ్య 7

'7' అనేది కేతుగ్రహ సంఖ్య. ఇది చంద్రుడితో కలసి ఉండడంవల్ల చంద్ర లక్షణాలు కన్పిస్తాయి. అలాగే కుజుడితో కూడా కలసి ఉండడంవల్ల కుజ లక్షణాలూ కన్పిస్తాయి. చంద్రుడి సాంగత్యంవల్ల జలసంబంధ ఉద్యోగాలు, పరాయిస్త్రీ, ఆకర్షణలు, భార్యాపిల్లలతో గొడవలు, కుజ సంబంధంవల్ల పోలీస్, మిలట్రీ నేవీ లాంటి రక్షణశాఖ ఉద్యోగాలు వీరికి ప్రాప్తిస్తాయి. ఈ గ్రహం ఉచ్ఛంగా ఉంటే దైవ ప్రార్థనలు. భక్తిమార్గం, మోక్షసాధన వైపు మనసు మళ్లుతుంది. ఏది ఏమైనా వీరు తమకు తోచిందే సరైన మార్గం అనే భ్రమల్ని వీడాలి. స్వంత భార్యా పిల్లల్ని నిరాదరించడం నిరంకుశంగా ప్రవర్తించడం చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. వ్యసనాల జోలికి వెళ్లకూడదు. వెళ్తే పతనమయ్యేది వీరే! ఇవి ఈ సంక్యా నెగిటివ్ ఫలితాలు.

పాజిటివ్ ఫలితాల్లో ఉన్నవారు లాభసాటి సముద్ర, విదేశీ ప్రయాణాలు చేస్తారు. విదేశీ వ్యాపారాలు నిర్వహిస్తారు. అక్కడి ఉద్యోగాల్లో నియమించబడతారు. పూర్తి వికసించిన వ్యక్తిత్వం కలిగి ఉంటారు. ఇలాంటివారు సినీరంగంలో నటించేవారిగా, రచయితగా కవిగా సంగీత విజ్ఞానిగా పేరు తెచ్చుకుంటారు. కొంతమందికి రహస్యాల్ని పరిశోధించడం, జ్యోతిషం, జాతక పలాలు చెప్పడం,క్లెయిర్ వాయిన్స్ (దివ్యదృష్టి) లాంటి విద్యలు వస్తాయి. మంచి క్రీడా కారులవుతారు. పుస్తకాలు చదవడమంటే ఆసక్తి ఉంటుంది. తద్వారా మంచి విజ్ఞానం సముపార్జిస్తారు.

మోక్షమార్గంలో ముందుకు సాగడానికి ఈ సంఖ్య తోడ్పడుతుంది. ఇలాంటి వారు తమకున్నదాన్ని వదిలేస్తారు. కొంతమంది కొత్త మతాన్ని స్థాపిస్తారు. ఈసంఖ్య అనేకాయిన్‌కు మంచిఅనే బొమ్మ చెడు అనే బొరుసూ ఉన్నాయి. దాన్ని ఎంచుకునే విధానం బట్టి వీరి జీవితం ఉంటుంది. చాలమందికి రెండు పెళ్లిళ్లు అవుతాయి.

7-3-1949లో కల్కీ భగవాన్ విజయకుమార్ జన్మించారు. ఆయనను నమ్ము తున్న వారు కల్కీ మతాన్ని అనుసరిస్తున్న భక్తులు అసంఖ్యాకంగా ఉన్నారు.

7-3-1968లో ప్రముఖ సినీ కొరియాగ్రాఫర్ రాజు సుందరం పుట్టారు. కొన్నిసినిమాల్లో నటిస్తుంటారు.

7-1-1953లో పుట్టిన హీరో, నిర్మాత, దర్శకుడు భాగ్యరాజా అందరికీ సుపరిచితుడు. మొదటి భార్య ప్రవీణ చనిపోగా, సినీనటి పూర్ణిమా జయరాంను వివాహం చేసుకున్నారు. 7-11-1954లో పుట్టిన కమల్‌హాసన్ భార్యలు వాణీ గణపతి, సారిక విడాకులు తీసుకున్నారు.

7-1-1989లో పుట్టిన పార్వతి మిల్టన్ కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా చేసినా నిలదొక్కుకో లేకపోయింది. ఐటమ్ సాంగ్‌లకు నర్తిస్తుంది.

7-7-1981లో పుట్టిన క్రికెట్ ఛాంపియన్ మహేంద్రసింగ్ ధోని మంచి ఫామ్‌లో,పొజిషన్‌లో ఉన్నాడు.

జన్మసంఖ్య 16

సూర్య (1) శుక్ర (6) సంఖ్యల కాంబినేషన్లో ఉంది. 1-6 పరస్పర శత్రు గ్రహాలు. ఈ కారణంగా దీన్ని వినాశకర సంఖ్యగా పేర్కొంటారు. ఏం చేసినా వీరు పూర్వపరాలు ఆలోచించరు. తమకు తోచిందే వేదమనుకుంటారు. పిడుగుపాటుకు కూలిపోతున్న ఎత్తై టవర్. దానిలోనుంచి క్రిందకు జారిపడిపోతున్న ఒక రాజు, అతడి తలపై కిరిటంగా ఈ సంక్యా చిత్రం సూచిస్తు ఉంది. అది నిజమే అన్నట్లు వీరి ప్రవర్తనా అలాగే ఉంటుంది. అధికారం అంతరిస్తుంది. మృత్యువు ఎదురు చూస్తుంది. అన్నది ఈ చిత్రంయొక్క అర్థం. వీరిలో చాలామంది జీవితాల్లో ఈ పరిస్థితి కొట్టొచ్చినట్టు కన్పిస్తోంది. ఎప్పుడూ ఏ ప్రమాదం ముంచుకొస్తుందో చెప్ప లేని పరిస్థితి. తాము తయారు చేసుకున్న ప్రణాళికల్లో ఘోరంగా ఓడిపోడం, నిస్సహా యంగా మృత్యువు ఒడిలో వాలిపోడం జరుగుతుంది. ఇలాంటివారు విజ్ఞుల సలహా తీసుకోవాలి. వారు చెప్పింది అంగీకరించి పాటిస్తే పరిస్థితి మరీ ఇంత ఘోరంగా ఉండదు. ప్రమాదం ముంచుకొస్తున్నప్పుడు ఎవరూ ఎదురు వెళ్లరు. తప్పించుకోడానికి ప్రయత్నిస్తారు కదాఔ ఇదీ ఇలాంటిదే.

16 మేలో పుట్టిన మాజీ కేంద్రమంత్రి నట్వర్‌సింగ్ వివాదాల్లో చిక్కుకొని హఠాత్తుగా,అనూహ్యంగా తమ పదవిని కోల్పోయారు.

ఆమె టివి డ్యాన్స్ పోటీల్లో అసమాన ప్రతిభ కనబర్చి ప్రేక్షకుల్ని ఊర్రూత లూగించింది. ఆమెరుపులు ఆమెను సినీరంగం వైపుకు లాక్కెళ్లాయి. ఆమెరెండో

కథా నాయికగా నటించిన చిత్రం సూపర్ హిట్ అయింది. దాంతో ఉజ్వల భవిష్యత్తు ఆమెను ఆహ్వానిస్తున్న శుభ సమయంలో విధి మృత్యురూపంలో ఆమెను కాటువేసింది. పాశవికంగా హత్యచేయబడిన 16-7-1984లో పుట్టిన యువనటి భార్గవి జీవితం అనుకోకుండా పెను విషాదాంతం అయింది.

పురుషుడు, మరో స్త్రీ ప్రేమ, ఆకర్షణ వలయంలో చిక్కుకొని కట్టుకున్న భార్యను, పిల్లల్ని హఠాత్తుగా వదిలేయవచ్చా వారి భవిష్యత్తును, కలల్ని భగ్నంచేసి ఒంటరి వార్ని చెయ్యవచ్చా? 16 వాళ్లు చాలామంది ఇదే తప్పిదం చేస్తున్నారు. 16-8-1970లో పుట్టిన బాలీవుడ్ హీరో సైఫ్ ఆలీఖాన్ చేసిందదే.

16-5-1954లో పుట్టిన ప్రముఖ సినీ కవి సుద్దాల అశోక్‌తేజతో ఇటీవల పరిచయం జరిగింది. నన్ను వారికి పరిచయం చేసినవారు సినీ సంగీత దర్శకులు యశోకృష్ణ, అశోక్‌తేజ ఇటీవల అక్కినేని వారి శవపేటిక ఉంచిన వేదికపై నట సామ్రాట్ పై తాను వ్రాసిన గీతాన్ని భాష్ప నేత్రాలతో చదివారు. ఆ గీతం అద్భుతం. వారి డేటాఫ్ బర్త్‌ను కన్‌ఫర్మ్ చేయమని నన్నడిగితే చేసాను. వారిద్దరితో పరిచయం భాగ్యం కల్గడానికి నేను వ్రాసిన రెండో పుస్తకం "న్యూమరాలజీ లైఫ్ గైడ్" కారణం. ఈ పుస్తకం ఎంతోమంది సినీ ప్రముఖులను ఆకర్షించి, వారిని నాకు దగ్గర చేసింది.

జన్మ సంఖ్య 25

చంద్ర (2), బుధ (5) కాంబినేషన్‌లో ఉన్న అద్భుతమైన కేతు సంఖ్య ఇది. ఒకవైపు అద్భుతభక్తి మరోవైపు అద్భుత కళాశక్తి, వీరు తమ నైపుణ్యం ద్వారా అభివృద్ధిలోకి వస్తారు. మనుషుల్ని, ప్రపంచాన్ని సునిశితంగా పరిశీలిస్తారు మంచి మార్గదర్శకులవుతారు. ఎంతో కాలంనుండి కష్టపడి, ఎదురుచూసి, పట్టుబట్టి శ్రమించి మరీ ఫలితాన్ని స్వంతం చేసుకోగల్గుతారు. వీరు ఖచ్చితంగా ఏదో రోజు అందలం ఎక్కుతారు. ఎంతోమంది ప్రజల్ని ఆకర్షిస్తారు. అయితే ఆ ఫోకస్ నుండి క్రమేపీ దిగజారిపోతారు. అందుకు కొంతమంది విషయంలో స్వయం తప్పిదమే కారణ మవుతుంది. స్త్రీల నుండి పురుషులకు, పురుషుల నుండి స్త్రీలకు సమస్యలొస్తాయి. ఒకోసారి అవి వీరి భవితవ్యానికే ప్రమాదం తీసుకొస్తుంది. అలర్ట్‌గా ఉండాల్సిన సంఖ్య. శత్రువులవల్ల ప్రమాదం, మరణ యోగాలు వ్యక్తమవుతాయి.

25-12-1924 లో జన్మించారు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి. ప్రధానమంత్రి కావాలనే వీరి అంతరంం ఆలస్యంగానైనా సఫలం చేసుకున్నారు. వీరు లోకసభలో ఉండగా తీవ్రవాదులు తెగబడ్డారు. భారత పార్లమెంట్‌పై 13-12-2001న మెరుపుదాడి జరిపారు. భద్రతా దళాలు నిరోధించబట్టి సరిపో యింది. లేనిపక్షంలో పెను ప్రమాదం జరిగేదే.

ఆమె కొంతకాలం వెండితెరపై తన అద్భుత అందచందాలతో, ఇంపైన ఒంపు సొంపులతో ప్రేక్షకుల్ని ఊర్రూత లూగించింది. తెలుగు టాప్ హీరోలందరి సరసన హీరోయిన్‌గా నటించింది. తన కేరీర్ మూడు పువ్వులు, ఆరు కాయలుగా వెలిగి

పోతున్న తరుణంలో పెళ్లియిన ఒక తమిళ హీరోతో ప్రేమలో పడిందంటారు. ఆ ప్రేమ విఫలమై ఆమె ఉజ్వల భవిష్యత్తునే దెబ్బ కొట్టిందంటారు. ఆ మేరకు వార్త లొచ్చాయి. ఆ అందాల బ్యూటీ మరెవరో కాదు, టాలీవుడ్ వెండితెర మరుగైన 15-12-1974లో పుట్టిన నగ్మా.

జీసస్ క్రైస్తు (25-12-07) జగద్గురు ఆదిశంకరాచార్యులు (25 మార్చి 44బిసి) మెహర్‌బాబా (25-2-1894) లాంటి భక్తాగ్రేశ్వరు ఈ సంఖ్యలో జన్మించి ఈ పుడమిని పుణ్యభరితం చేసి, అఖండ మానవాళికి మార్గదర్శకులయ్యారు.

కేతుగ్రహానికి చెందిన సంఖ్యాక్షరాలు

O, Z అనే అంగ్ల అక్షరాలు కేతుగ్రహానికి చెందినవిగా చెప్పబడ్డాయి. అయితే ఈ అక్షరాలతో ఉండే పేర్లు అత్యంత అరుదుగా కన్పిస్తాయి.

O

బ్లడ్ గ్రూపుల్లో O+ సాధారణంగా అందరికీ సూట్ అవుతుందంటారు. 'ఓం' అనే అద్భుత ప్రణవ నాదంతో సమస్త దైవ మంత్రాలు ప్రారంభమవుతాయి. జీవితంలో ఎవరు ఎన్ని చేసిన పైకి వచ్చినా, ఎంత గొప్ప జీవితం గడిపినా చివరకు మిగిలిపేది శూన్యం అన్న సందేశాన్ని ఇస్తుంది. ఈ అక్షరంతో పేరు మంచిదిగా తోచడం లేదు. కొందరైతే మధ్యలోనే 'శూన్య'మవుతారు.

ఒబమా బిన్‌లాడెన్, ఓంపురి, ఓంకార్, ఊహ

Z

ఈ అక్షరం వెనుకా ముందు ఊగిసలాడే స్వభావం కలది. జిగ్‌జాగ్ మనస్తత్వానికి సంకేతం. ప్రగాఢమైన పిడివాద స్వభావం, మార్పులేని అభిప్రాయాలు కొందరికి ఉంటాయి. ఇంగ్లీషులో Zero అని వ్రాయడానికి ఈ అక్షరం పనికి వస్తుంది. ఈ అక్షరంలో పేరుగల వ్యక్తులు అరుదు.

ఈ తేదీల్లో పుట్టిన ప్రముఖులు

ప్రముఖసినీనటి బి.సరోజదేవి 7-1-1938; సినీనటి పార్వతి మిల్టన్ 7-1-1989; హిందీనటి బిసాపాబసు 7-1-1979; కల్కీభగవాన్ విజయ్‌కుమార్ 7-3-1949; గులాంనబీ అజాద్ 7-3-1949; బాలీవుడ్ హీరో జితేంద్ర 7-4-1942; సినీ డైరెక్టర్ రాంగోపాల్‌వర్మ; సితార పండిట్ రవిశంకర్ 7-4-1920 గీతాంజలి కావ్యకర్త రవీంద్రనాథ్ ఠాగూర్ 7-5-1861; మాజీ ముఖ్యమంత్రి బెజవాడ గోపాల్‌రెడ్డి 7-8-1907; ప్రముఖ మలయాళం హీరో మమ్ముట్టి 7-9-1951; సినీ యువగాయకుడు కార్తీక్ 7-11-1980; సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ 7-11-1972; జైపాల్‌రెడ్డి 16-1-1942; అమరజీవి పొట్టిశ్రీరాములు 16-3-1903; హాలీవుడ్ హాస్యనటుడు చార్లీచాప్లిన్ 16-4-1889; సినీకవి సుద్దాల అశోక్‌తేజ 16-5-1954; బాలీవుడ్ చక్రవర్తి మిథున్ చక్రవర్తి 16-6-1950;

సినీ నటి మనీషాకొయిరాలా 16-8-1970; సినీనటి కత్రినాకైఫ్ 16-7-1984; గాయని శ్రావణ భార్గవి 16-8-1989; సినీనటి కాంచన 16-8-1939; సినీ నటి మీనా 16-9-1979; భారతరత్న ఎం.ఎస్.సుబ్బలక్ష్మి 16-9-1916; సినీనటి రోజారమణి 16-8-1959; చిదంబరం 16-9-1945; తమిళహీరో ధనుష్ 25-2-1982; హిందీహీరో షాహిద్‌కపూర్ 25-2-1981; హీరోయిన్ దివ్యభారతి 25-2-1974; రేడియో కనుగొన్న మార్కోని 25-4-1874; సినీనటి కరిష్మాకపూర్ 25-6-1974; సురేష్ గోపి 25-6-1959; ఇండియా తొలిగవర్నర్ జనరల& సర్‌మౌంట్‌బాటన్ 25-6-1900; సినీనటుడు కైకాలసత్యన్నారాయణ 25-7-1935; మాజీలోక్‌సభ స్పీకర్ సోమనాథ్ చటర్జీ 25-7-1929; సినీగాయని నిత్యశ్రీ 25-8-1973; నృత్యకళాకారుడు కూచిపూడి వెంపటి చినసత్యం 25-10-1929; భారత మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి 15-12-1924.

8,17,26 శని సంఖ్యల్లో పుట్టిన తేది ఫలితాలు

(కారకత్వం : కర్మకారకత్వం, కష్టించి పనిచేయడం, ఏకాంతాభిలాష, రిజర్వ్‌డ్ మనస్తత్వం)

శనిగ్రహ ప్రార్ధన : నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజమ్
ఛాయామార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరమ్॥

దాసీలు, భృత్యులు, పుత్రులు, మిత్రులు, బంధువులు, వాహనాలు, ధనం, ధాన్యం, ఇవి అష్ట ఐశ్వర్యాలు. ఋణం, యాచన, వృద్ధాప్యం, వ్యభిచారం, దొంగ తనం, దారిద్ర్యం, రోగం, ఎంగిలితిని బ్రతకడం ఇవి అష్టకష్టాలు. చంద్రుడిలో మచ్చ, హిమపర్వతాల్లో మంచు, సముద్ర నీటిలో ఉప్పు, గంధపు వృక్షాలమీద విష నాగు, పద్మాలకు ముళ్లు, అందమైన స్త్రీలకు ముసలితనం, వక్షోజాలకు పతనం, విద్వాంసులకు దారిద్ర్యం ఇవి అష్టదోసాలు. స్వర్ణం, రజతం, రాగి, ఇనుము, తగరం, సత్తు, సీసం, కంచు ఇవి అష్టధాతువులు. ఇంద్ర, అగ్ని, వరుణ, వాయు, యమ, నైరుతి, కుబేర, ఈశాన్యులు వీరు అష్టదిక్పాలకులు. ధన, ధాన్య, విద్యా, యవ్వన, కుల, సంపద, రాజ్య, మత మదాలు ఇవీ అష్టమదాలు. వీరు ఆది, గజ, ధన, ధాన్య, ధైర్య, విజయ విద్యా, సంతాన లక్ష్ములు. వీరు అష్టలక్ష్ములు. ఇలా చెప్పాలంటే ఎనిమిదో సంఖ్యా ప్రాముఖ్యాన్ని గురించి ఎన్నైనా చెప్పవచ్చు.

ధర్మ సంస్థాపన కోసం దేవకీ అష్టమ గర్భంలో కారాగారంలో జన్మించాడు సాక్షాత్తు కృష్ణభగవానుడు. కురుక్షేత్ర యుద్ధం కల్పించి ఆయన చేసిన దుష్టశిక్షణ, భూమికి భారం తగ్గించడం జగద్విదితం. శని భగవానుడి కర్మఫలాదికారి. మనం జన్మజన్మల్లో చేసిన కర్మ ఫలితాల్ని బట్టి ప్రస్తుత జన్మలో ఫలితాలు నివ్వడంలో ఆయనను మించిన వారు లేరు. అలాగే ఆయుష్షు కారకత్వం కూడా శనిదే. ఏ

మనిషి జీవితం ఎలా ముగించాలో నిర్ణయించేది ఆయనే. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో, మిలట్రీ జీవితం ఎలా ముగించాలో నిర్ణయించేది ఆయనే. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో, మిలట్రీలో చేరిన వారికి బేసిక్ ట్రైనింగ్ అనేది చాలా కష్టతరంగా ఉంటుంది. ఎందుకీ ఉద్యోగాని కొచ్చాం దేవుడా అన్నట్టు చాలా కఠినంగా ఉంటుందా శిక్షణ. కాని అలాంటి ట్రైనింగ్ భావి ఉద్యోగ జీవితంలో వారు అత్యంత సమర్థులు కావడం కోసమే. అలాగే మనిషిని శని పెట్టే కష్టాలు. భావి జీవితంలోని సవాళ్లను సహనంగా సమర్థంగా ఎదుర్కోడం కోసమే! ద్వాదశా రాశుల్లో మకర, కుంభరాశుల అధిపతి. ఇలా ప్రక్క ప్రక్క వుండే రాశులు ఒక శనికే ప్రత్యేకం. మిగతా గ్రహాల్లో ఎవరికీ ఈ ప్రత్యేకత లేదు. తమకొచ్చిన కష్టాల్ని ఇతరులకు చెప్పుకోన్వివడు.

అందుకే, ఎవరితో కలవని రిజర్వ్‌డ్ మనస్తత్వాన్ని ఇస్తాడు. 8,17,26 సంఖ్యల్లో పుట్టినవారికి ఇది అనుభవమే. ఎందుకంటే వీరి కష్టాలు ఎవరికి చెప్పుకున్నా కొంత రిలీఫ్ సలహాల రూపంలో సహాయ రూపంలో వచ్చే అవకాశం ఉంది. అది రానివ్వడు. ఎందుకంటే ఒక కవి తన పాటలో వ్రాసినట్టు 'చెలరేగు చీకటిలోనే ప్రకాశించు దీపము.... పరీక్షించు వేదనలోనే విరాజిల్లు జీవము" అని శనికి తెలిసినట్టు మరెవరికీ తెలీదు కనుక.

శని దేవుడ్ని భయపెట్టి తన పుత్రుడు ఇంద్రజిత్తుకు మరణభయం లేకుండా చేయాలనుకున్నాడు రావణుడు. అప్పటికే నవగ్రహాల్ని బంధించి తన అధీనంలో ఉంచుకున్నాడు కూడా. కాని కొడుకు జాతక చక్రంలో శని దృష్టి తప్పించలేక పోయాడు. ప్రార్థనలతో వేడుకోవాల్సిన వేలుపును భయపెడితే ఎలా? శని అలా భయపడే దేవుడే కాడు. ఫలితంగా రామరావణ యుద్ధంలో లక్ష్మణుడి చేతిలో నిహతుడయ్యాడు. ఇంద్రజిత్తు! సమస్త సంపదలతో తులతూగే నలమహారాజును అష్ట దరిద్రున్ని చేసాడు. ఆయన అమ్ములపొదిలో కష్టాల శస్త్ర అస్త్రాలెన్నో, ఆయా సమయాల్లో కాలాన్నిబట్టి, యోగాన్నిబట్టి మనుషుల మీదకు ప్రయోగిస్తాడు. మహా భారత యుద్ధంలో భీష్ముడి విజృంభణను శిఖండిని అడ్డుపెట్టుకొని అర్జునుడు అరి కట్టినట్టు సంఖ్యాశాస్త్రంలో శని మిత్రులు, శుక్ర, బుధుల్ని ఆశ్రయించి శని బాధల నుంచి కొంత ఉపశమనం పొందవచ్చు. అదెలాగో ముందు పేజీల్లో తెల్సుకుందాం. హిందూపురాణాల ప్రకారం శని జననం గురించి ఇలా చెప్పబడింది. బ్రహ్మ మానస పుత్రుల్లో ఒకరైన త్వష్ట ప్రజాపతి కుమార్తె సంజ్ఞ లేదా సంధ్య. ఆమెను సూర్యుడికిచ్చి పెళ్లి చేసాడు. వైవస్వత మనువు, యముడు, యమున వారి సంతానం. సంజ్ఞ సూర్యతేజాన్ని భరించలేక తన ఛాయారూపానికి ప్రాణప్రతిష్ఠ చేసి సూర్యుడి నుండి వెళ్లిపోతుంది. సూర్యుడు, ఛాయాదేవికి సావర్ణమనువు, శని భగవానుడు పుత్రులుగా జన్మిస్తారు. శనికి గ్రహాధిపత్యం, యమధర్మరాజుకు నరకలోక ఆధిపత్యం ఇవ్వబడింది. అందుకే శని యములు పరస్పర సోదరు. యమధర్మరాజు స్వయంగా మృత్యుదేవత. యమునా మాత నదీరూపం దాల్చి, భూమ్మీద పాపుల్ని పునీతుల్ని చేస్తూవుంది.

భూలోక న్యాయాధికారి శని, యమలోక న్యాయాధికారి యమధర్మరాజు. యముడి గురించి అదేపనిగా భయపడాల్సిన పనిలేదు. యముడి అంతరంగం తెలియాలంటే ఉపనిషత్తుల్లో 'కఠోపనిషత్తు' చదవాలి. నచికేతుడనే బాలుడికి, యమధర్మరాజుకు చావు పుట్టుకలకు పాప పుణ్యాలకు సంబంధించి చాలా ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. అది చదివి తీరాల్సిందే. సూర్యమండలానికి పశ్చిమదిశగా రోదసిలో ఉంటుంది శని గ్రహం. మకర కుంభరాశుల మీద శనికి ఆధిపత్యం ఇచ్చినవాడు సూర్యుడంటారు. మకరరాశిదిభూతత్వం. కుంభరాశిది ఆకాశతత్వం. భూమ్మీద జీవితంలో విరక్తి చెందితే, ఆకాశతత్వం అతడ్ని సన్యాసిగా మారుస్తుందంటారు. ఇది నిజమా అన్నట్టు రామకృష్ణ పరమహంస కుంభరాశిలో జన్మించారు. శని ఆధిపత్యంలో ఉండే మకరరాశిలో సూర్యసంక్రమణం, ఉత్తరాయణ పుణ్యకాలం చూస్తాం. ఆ సమయంలో భూమి, సూర్యుడు, విష్ణులోకం ఒకే సరళరేఖలో ఉంటాయని, ఆ కారణంగా ఆ సమయంలో మరణించిన జీవులు విష్ణులోకానికి అడ్డంకి లేకుండా వెళతారనేది విజ్ఞుల మాట. ఈ సమయంలోనే పితృదేవతలు భూమ్మీద జీవించి ఉన్న తమవారికోసం వారిని ఇవి ఆశీర్వదించడం కోసం వారి ఇంటికి తీసుకొస్తారు. వారికి నైవేద్యం, నూతన వస్త్రాలు భక్తితో సమర్పించి వారి దీవెనలు పొందడం మనకు అత్యంత శుభకరం. ఆవశ్యకం.

గ్రీకు పురాణాల ప్రకారం శనిని క్రోనస్ అంటారు.భూమికి, ఆకాశానికి జన్మించిన వాడంటారు. ఇది మకర కుంభరాశుల తత్వాన్ని తెలియచేస్తుంది. ఈ తత్వాన్ని పాశ్చాత్యులు కూడా ఆమోదించడం విశేషం.

సనాతన సాంప్రదాయాలు, వృద్ధత్వం, అంగవైకల్యం,కష్టించి పనిచెయ్యడం, చాకిరీ, భృత్యుడు,దాసీ, నపుంసకత్వం, అసత్యవాదన, ఆయాసం, మలిన వస్త్రధారణ, దుష్టసహవాసం, శిధిలగృహం, నలుపురంగు, కయ్యం, అజీర్ణం, అరణ్యసంచారం, శునకం, దొంగతనం, వ్యవసాయం, తైలధారణ, కాఠిన్యం, భయం, మానసికవ్యధ, ఆలస్యం, పురాతత్వశాఖ, ఎముకలు, పిరికితనం, ఎత్తునుండి క్రింద పడడం, హస్తకళలు, ఏకాంతం, ధ్యానసమాధి, వినయం, సహనం, నీరు నిల్వ చేయడం, అడ్డంకులు. పదవీ విరమణ, చర్మం, స్వార్ధంలాంటివి శని కారకత్వాలుగా చెప్పబడ్డాయి. వారంలో మొదటిరోజు ఆదివారం సూర్యుడిది. వారంలో చివరిరోజు శనివారం శనిది. తండ్రి ఆరాధిస్తే, శని ముగిస్తాడు. మరణభయం, పుత్రుడ్ని కోల్పోడం కూడా శని కారకత్వాలే.

'8' సంఖ్య వారి ఆకారం

ఇందులో ఒక విశేషం వుంది. అది పూర్వజన్మ సంబంధమైనది. పూర్వజన్మ కర్మఫలాన్ని ఈ జన్మలో శని ఇస్తాడని చెప్పుకున్నాం. పూర్వజన్మలో ఎవరైనా పొట్టిగా పుట్టి తాను మరీ పొట్టిగా ఉన్నానని వాపోయాడనుకుందాం. ఆ మరుసటి జన్మలో అతడ్ని పొడవుగా పుట్టిస్తాడు. జనవరి (మకరరాశి)లో పుట్టిన సినీహీరో కృష్ణంరాజు,

తులారాశిలో (శనిఉచ్ఛస్థితి)లో పుట్టిన సినీహీరోలు ప్రభాస్, అమితాబచ్చన్‌లు శని అంశలో జన్మించారు. సాధారణంగా అయితే మీడియమ్ హైట్, దళసరి తలవెంట్రుకలు విశాలమైన భుజాలు, చిన్న కాళ్లు, పెద్ద చెవులు, నలుపు, ఛామన ఛాయ, ఇవన్నీ వీరి ఆకార విశేషాలుగా ఉంటాయి. పురుషులకన్నా స్త్రీలే అందంగా ఉంటారు. అందాల తార నిత్యామీనన్ (8 అక్టో)ఇందుకో ఉదాహరణ.

గుణ స్వభావాలు

వీరు నిదానమే ప్రధానంగా ఉంటారు. ఆలోచించకుండా ఏ పనీ చేయరు. తలవంచి, నేలచూపులు చూస్తూ నడుస్తుంటారు. దేవుడ్ని నమ్మేవాళ్లు, నమ్మనివారు కూడా వీరిలో ఉంటారు. ప్రశాంత జీవనం అంటే ఇష్టం. అయితే వీరిని డిస్టర్బ్ చేసేవారు ఎప్పుడూ వుంటూనే ఉంటారు. వారితో తగాదాలు వస్తాయి. శని భగవానుడు భూలోక న్యాయాధికారి కావడంవల్ల కొంతమంది విషయంలో మధ్యవర్తిత్వం వహించి తగాదాలు తీరుస్తారు. మంచి చేసినవార్ని, చెడ్డ చేసినవార్ని కూడా మర్చిపోరు. జీవితాంతం గుర్తు పెట్టుకుంటారు. పొగడ్త అంటే ఇష్టపడతారు. వీరిని పొగడి వీరితో పనులు చేయించుకోడం తేలిక.

ఏదీ సులువుగా వీరికి లభించదు. బాగా కష్టపడాల్సిందే. ప్రతీమేలు ఆలస్యంగానే జరుగుతుంది. సేవకావృత్తిలో, ఉద్యోగంలో చిన్నదశలో ఉన్నప్పుడు ఎలాగూ తప్పదు. వీరు ఒకవేళ ఆఫీసరైనా, ఉద్యోగంలో ఉన్నత దశలోకి వచ్చినా అలాగే కష్టపడాల్సి రావడం ఆశ్చర్యం కలిగించేదే. కారణం, వీరి క్రింద పనిచేసేవారు లేకపోవడం. రోగం, చనిపోడం, రిటైర్‌మెంట్, రిక్రూట్‌మెంట్ లేకపోవడం ఇందుకు ప్రధాన కారణాలుకావడం.

సంఘజీవితం, నలుగురితో కలసి మెలసి ఉండడం వీరికి నచ్చదు. ఏకాంత జీవితం ఇష్టపడతారు. అనేక రకాల జీవిత విధానాలున్నా ఒకే రకం జీవిత విధానంలో ఇమిడిపోతారు. స్వంత విషయాల్లో మానవ ప్రయత్నాల కంటే దైవ నిర్ణయమే బలవత్తరమైనదనే తీర్మానానికి వస్తారు.

వీరు చేసే పనుల్లో ఆలస్యం అనివార్యంగా జరుగుతుంది. ఒకరాశిలో రెండున్నర ఏళ్లు సంచారం చేసే శని ప్రభావం, మంద గమనం వీరి మీద పడడం ఇందుకు కారణం. ఇది తప్పించుకోవాలంటే తమవంతు ప్రయత్నంగా వీరు ఏ పనిలోనూ డిలే చెయ్యకూడదు. పాస్ట్‌గా రియాక్ట్‌య్యి వెంటనే ఆ పని పూర్తిచేయాలి.

వీరు ధర్మమార్గం తప్పితే త్వరగా శని పనిష్మెంట్‌కు గురవుతారు. ఆక్సిడెంట్లు, కాళ్లు, చేతులు విరగడం, వెన్నుముకను దెబ్బలాంటివి టెంపరరీ శిక్షలైతే, పక్షవాతం, అంగవైకల్యం లాంటివి దీర్ఘకాల శిక్షలు. వృద్ధులసేవ, ఓల్డేజ్ ఆశ్రమాలు నిర్మించడం, అంగవికలురి సేవ, దానధర్మాలు, ధార్మిక సేవలు జంతుసేవ శనిమెచ్చే మంచి పనులు. ఇవి సిన్సియర్‌గా చేసు&తన్న వారికి మరింత ప్రోత్సాహంగా ధనసంపదల్ని ఇస్తాడు. వీటిలో కూడా ప్రాడ్ చేసిన వారికి అధోగతి కల్పిస్తాడు. 26-8-1910లో

పుట్టిన మదర్ ధెరెసా అనాధలో సేవలోనే జీవితాన్ని పునీతం చేసుకున్న వైనం, ఆమె సేవా కార్యక్రమాలకు నోబుల్ బహుమతి రావడం మర్చిపోకూడదు.

నెగిటివ్ గుణాలు

వీరికి భయసందేహాలు అధికం. వంచనా స్వభావం, దురాశ, స్వార్థం కొంత మందిలో ఎక్కువ ప్రపంచ సుఖాలపై ఇష్టం,కాముకత్వం, మద్యంపై ప్రీతి, దుష్ట ఆలోచనలు, స్త్రీలపై మమకారం, వ్యభిచారం, పైకి కనిపించే వినయ స్వభావాలు వేరు, మనసులోపలి వంచనా శిల్పం వేరు. వీరు దొంగసాధువుల అవతారం ఎత్తి భక్తుల్ని, ప్రజల్ని వంచించి, కారాగారం పాలవుతారు. స్త్రీలైతే తమ అందచందాలతో ఇతరుల్ని ఆకర్షిస్తారు. అబద్ధాలు చెప్పడానికి వెనుకాడరు. ధనసంపాదన, బంగారు నగలు కొనిపించడం, ఆస్తుల్ని సంపాదించడానికి అక్రమ మార్గాలు తొక్కుతారు. జీవిత భాగస్వాములతో నిత్యం కలహాలు, న్యాయస్థానాల్ని ఆశ్రయించడం, విడాకులు, రెండో అసంతృప్తి వివాహం లాంటి విపరీత పరిణామాలు ఏర్పడతాయి. ఉద్యోగంలో మోసం చేసేవారు, లంచగొండులు అయ్యి ప్రభుత్వం చేతికి చిక్కుతారు. ఇలాంటివారు తమ తప్పిదాలకు శనిభగవానుడి ఘోరశిక్షల్ని అనుభవించక తప్పదు.

ఆర్థిక పరిస్థితి

వీరి ఆర్థిక పరిస్థితి నిలకడగా ఉండదు. హెచ్చుతగ్గులతో కూడి ఉంటుంది. డబ్బు, రాబడి అధికంగా వచ్చినపుడు వీరి తక్షన కర్తవ్యం. స్వంత ఇల్లు, ఇళ్లస్థలాలు, వ్యవసాయ భూముల్ని కొనడం, అలాంటి వారు మేధావులు. ధన్యులు, ముందు చూపున్న వారు, ఈ వివేకం లేనివారు చాలా ఆర్థిక చిక్కుల్ని ఎదుర్కోవలసి ఉంటుంది. ఒక్కోసారి ఆర్థిక అవసరాలు తినడానికి తిండి, ఉండడానికి వసతి కూడా లేకుండా చేస్తాయి. 26-6-1980లో పుట్టిన యువసినీహీరో జీవితమే ఇందుకు తిరుగు లేని సాక్ష్యం.'చిత్రం' తొలిసినిమా విజయం తర్వాత నువ్వూ-నేను (తేజ దర్శకుడు) మనసంతా నువ్వే (వి.ఎన్ ఆదిత్య) సినిమాలు సూపర్‌హిట్. నిర్మాతలు డబ్బున్న సూట్ కేసులతో ఆయన వెంటపడ్డారు. అదో స్వర్ణయుగం. ఆ డబ్బును ఈ హీరో వైజ్‌గా పెట్టుబడి పెట్టలేదు. కనీసం స్వంతిల్లయినా కొనుక్కోలేదు. ఫలితం పరిస్థితులు తారుమారైనప్పుడు అద్దె ఇంట్లో నెలకు 30,000/- అద్దె కట్టడానికి డబ్బుల్లేవు. భార్య ఉద్యోగం మీద ఆధారపడాల్సి వచ్చింది. ఇవన్నీ ఆయన దారుణ ఆత్మహత్యకు కారణాలు, ఈ హీరో తిరోగమనం గురించి నా న్యూమరాలజీ లైఫ్ గైడ్ పేజినెం. 105లో ముందుగానే వ్రాసాను. 26-1-1968లో పుట్టిన హీరో రవితేజ తగినంత ముందు జాగ్రత్తగా ఆస్తుల్ని సమకూర్చుకొని తగు ముందు జాగ్రత్తలో ఉన్నాడు.

ఏమైనా 35 సం॥దాటిన తరువాత ఈ సంఖ్యల వారి ఆర్థిక స్థితి బాగుంటుంది. అందరిలాగే వీరు కూడా స్వగృహం, వాహనం లాంటివి సమకూర్చుకుంటారు. ఆర్థికంగా డబ్బు వెనకేస్తారు. వృద్ధాప్యానికి ముందు జాగ్రత్తలు తీసుకుంటారు. మరికొంత మంది పిసనార్లుగా ఉండడం వల్ల ఇక సమస్యేలేదు.

దాంపత్య జీవితం

ఈ సంఖ్యలో పుట్టినవారు తమకు సరైన జీవితభాగస్వామి ఎంపికలో తగు జాగ్రత్త వహించాలి. స్వంత నిర్ణయాలకు రాకుండా విజ్ఞుల్ని. జ్యోతిష్కుల్ని, న్యూమరాలజీ పండితుల్ని తప్పనిసరిగా సంప్రదించాలి. లేనిపక్షంలో తీవ్ర అసంతృప్తికి, విడాకులకు, లైఫ్ పార్టనర్ మరణానికి గురి కావాల్సి వస్తుంది. ఆనక చింతించి ఏం ప్రయోజనం? కొన్ని యదార్ధ విషాద సంఘటనల్ని మీముందుంచుతున్నాను. వీరికి ప్రేమ వ్యవహారాల్లో అనుకూలత ఉండదు.

8-2-1983లో పుట్టిన భారత క్రికెట్ కెప్టెన్ అజారుద్దీన్ రెండు వివాహాలు చేసుకోవాల్సి వచ్చింది. ఆయన మొదటిభార్య నౌరీన్‌కాగా రెండోభార్య మిస్ ఇండియా టైటిల్ విజేత సంగీత బిజ్‌లానీ.

8-5-1944లో పుట్టిన ప్రముఖ సినీనటుడు చలపతిరావు భార్యను కోల్పోయారు.

8-9-1933లో పుట్టిన ప్రముఖ హిందీ సినీగాయని ఆశాబోంస్లే ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్‌డి బర్మన్‌ను రెండో వివాహం చేసుకున్నారు. విషాదం ఏమిటంటే ఆయనా చనిపోయారు.

8-12-1935లో పుట్టిన ప్రముఖ హిందీ హీరో ధర్మేంద్ర భార్య ఉండగా ప్రముఖ అందాల హీరోయిన్ హేమామాలిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు.

17-1-1917 లో పుట్టిన ప్రముఖ తమిళ సూపర్ హీరో, మాజీ ముఖ్యమంత్రి యం.జి. రామచంద్రన్‌కు తంగమణి (భార్గవి), శతానందవతి, జానకి అని ముగ్గురు భార్యలు.

17-6-1957లో పుట్టిన ప్రముఖ హిందీ హీరోయిన్ డింపుల్ కపాడియా, ఆనాటి సూపర్ హీరో రాజేష్‌ఖన్నాను పెళ్లి చేసుకుంది. అయితే ఆ పెళ్లి మునాళ్ల ముచ్చటే అయింది. విడాకులు తీసుకోకుండానే వారిద్దరూ విడిపోయారు. ఆ ఒంటరి తనంతోనే రాజేష్‌ఖన్నా మరణించాడు.

17-7-1959లో పుట్టిన ప్రముఖ నటుడు రంగనాథ్ ఎత్తుమీద నుంచి క్రింద పడి నడక కోల్పోయిన భార్యకు నిరుపమానమైన సేవలు చేసారు. అయినా ఆమెను దక్కించుకోలేకపోయాడు.

17-11-1920లో పుట్టిన తమిళ అందాల సూపర్ హీరో జెమినీ గణేశన్‌ను వెండితెరకు పరిచయం చేసిన ఘనత నటి అంజలీదేవికి దక్కుతుంది. డాక్టర్ కావాలని కలలుగన్న ఈ హీరో తనకు మెడికల్ సీటు ఇప్పిస్తానన్న మామగారి ముందు షరతుతో అలిమేలు అని స్త్రీని పెళ్లి చేసుకున్నా మెడికల్ సీటూ దక్కలేదు, ఆమెకూడా జీవించలేదు. తోటి నటి పుష్పవల్లిని రెండో వివాహం, ప్రముఖ తెలుగు సూపర్ హీరోయిన్ సావిత్రిని మూడో వివాహం, సావిత్రి మరణాంతరం తన '78'వ ఏట

జూలియానా అన్న '36' సం॥ పిన్న వయస్కురాలిని నాల్గవ వివాహం చేసుకున్నాడు. డాక్టర్ కావాలనుకొని నిజ జీవితంలో ఏక్టర్ అయినవాడు ఈ హీరో.

26-3-1965లో పుట్టిన ప్రముఖ నటుడు ప్రకాష్‌రాజ్‌కు రెండు వివాహాలు. పోనీ వర్మ ఆయన రెండో భార్య.

26-8-1956లో పుట్టిన ఇందిరాగాంధి రెండో కోడలు మేనకాగాంధి భర్త సంజయ్‌గాంధిని కోల్పోయారు.

26-9-1923లో పుట్టిన హిందీ సూపర్‌స్టార్, నిర్మాత, దర్శకుడు దేవానంద్ నిత్యప్రేమికుడు, తోటి నటి ముస్లిం అందాల యువతి. 'సురయ్యా'ను ప్రేమించి, పెల్లాడదామని భావించినా ఆమె అమ్మమ్మ ఒక హిందూ మతస్థుడితో తన మనమరాలి పెళ్లికి తీవ్ర అభ్యంతరం తెలుపడంతో మరో సినీనటి కల్పనా కార్తిక్‌ను వివాహ మాడినా 'సురయ్యా'ను మర్చిపోలేకపోయాడు. ఆయన వ్రాసిన ఆత్మకథ 'రోమాన్సింగ్ విత్ లైఫ్'లో ఇలాంటి విషయాలెన్నో.

26-12-1893లో చైనా కమ్యూనిస్టు పిత మావో జెడాంగ్ జన్మించాడు. ఆయనకు లూయెయాక్స్యా, యాంగ్ కై హుయ్, హిటెజెన్, జైయింగ్ క్వింగ్ అనే భార్యలు నలుగురు.

వృత్తి వ్యాపారాలు

1. వీరిలో స్వాతంత్ర వృత్తి కంటే సేవక వృత్తిలో ఉన్నవారే అధికం. అన్ని గవర్నమెంట్ ప్రైవేట్ ఉద్యోగాలు వీరికి అనుకూలమే. ప్రయత్నించి వివిధ రంగాల్లో ఉద్యోగులు కావొచ్చు.

2. న్యాయరంగం కలసివస్తుంది. శని భగవానుడు భూలోక న్యాయాధికారి అని చెప్పుకున్నాం. వీరు మంచి లాయర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, మేజిస్ట్రేట్‌లు కావొచ్చు. న్యాయరంగంలో వివిధ హోదాల్లో భర్త కావొచ్చు.

3. వ్యవసాయ రంగం అనుకూలం. వీరి సంఖ్య ఈ రంగంలోనే అత్యధికం. అయితే ఆధునిక వ్యవసాయ పనిముట్లు వాడాలి. అగ్రికల్చర్ యూనివర్శిటీల్లో అధ్యాపకులు, ఉద్యోగస్థులుగా రాణిస్తారు. వ్యవసాయ పరిశోధనల్లో ముందుంటారు.

4. సినీరంగం కూడా మంచిదే. కళల అధిపతి శుక్ర, శని గ్రహాల మధ్య స్నేహం వల్ల మంచి నటులు, నిర్మాతలు దర్శకులు కావొచ్చు.

5. భూగర్భ శాస్త్రవేత్తలు, మైనింగ్ ఇంజనీర్లు కావచ్చు. బొగ్గు,ఇనుప ఖనిజాలు వెలికితీసి ఎగుమతి చేయవచ్చు. మార్బుల్‌స్టోన్ ఉత్పత్తి,అమ్మకం చేపట్టవచ్చు.

6. స్టీల్ ప్లాంట్స్‌లో ఉక్కుతయారు చేయవచ్చు. బిల్డింగ్ స్లాబ్‌లకు ఉపయోగపడే ఇనుపరాడ్‌ల వ్యాపారం చేయవచ్చు. స్టీలు పాత్రలు అమ్మవచ్చు.

7. నూనె ఉత్పత్తిదారులు కావొచ్చు. నూనె అమ్మకం చేపట్టవచ్చు. ఎర్రని ఇటుకలు, సిమెంట్ ఇటుకలు తయారు చేయవచ్చు. సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించవచ్చు.

8. సివిల్ కంట్రాక్టరు కావొచ్చు. భవనాలు నిర్మించవచ్చు. శాశ్వితంగా ఉండే ఎలాంటి వ్యాపారమైనా అనుకూలమే.

ఆరోగ్యం

వీరి జీర్ణాశయం డెలికేట్‌గా ఉంటుంది. తరచు అజీర్ణం, కడుపునొప్పి, మలబద్ధకం ఉంటాయి. ఫుడ్ పాయిజన్‌కుగురై విరేచనాలతో బాధపడతారు. పండ్ల నొప్పితో సమస్యలొస్తాయి. చర్మరోగాలు, చెవిటితనం, నరాల రోగాలు, రక్తసంబంధ రోగాలు కొంతమందికి వస్తాయి. ఆకస్మికంగా ఏక్సిడెంట్లకు గురై అంగవైకల్యం రావచ్చు. ఓల్డ్ ఏజ్‌లో పక్షవాత లక్షణాలు కన్పిస్తాయి. కొంతమందికి లెప్రసీ రావొచ్చు. ఉబ్బసం, కీళ్ల,మోకాళ్ల నొప్పులు, దీర్ఘవ్యాధుల బారిన పడతారు.

ఆహారం

వేడి వేడి ఆహార పదార్థాలు వీరికి సంజీవని వంటివి. ఫ్రిజ్‌లో స్టాక్ ఫుడ్, బయట జంక్‌ఫుడ్ వీరికి అనారోగ్యం కల్గిస్తాయి. మసాలా దినుసులు, బిర్యానీ, చికెన్, మటన్, ఫిష్ డీప్ ఫ్రైలు కడుపులో గడబిడ సృష్టిస్తాయి. మద్యంజోలికి పోకూడదు. పప్పులు సైతం అధికంగా వాడరాదు. గేస్‌ట్రబుల్ వస్తుంది. కొద్దిపాటి అన్నం, ఉడికించిన ఆకుకూరలు, కూరగాయలు చపాతీ తినడం మంచిది. సీజనల్ ఫ్రూట్స్ అధికంగా తీసుకోవాలి. పుల్లని పళ్లు అంతగా మంచి చేస్తాయి. తక్షణ శక్తి కోసం ప్రెష్ బిస్కట్లు, బాదం, జీడిపప్పు మొలకెత్తిన గింజ ధాన్యాలు వాడవచ్చు.

శనిదేశం

పడమర దిక్కు శనిగ్రహానికి చెందిన దిక్కు. కొన్ని పుస్తకాల్లో దక్షిణం, ఆగ్నేయం, ఆయన దిక్కులుగా చెప్పబడ్డాయి. కాని పడమర దిక్కే సరైనది. ఈ దిక్కువైపు ప్రయాణం చేసినా, ఈ దిక్కుకు అభిముఖంగా కూర్చుని పనులు చేసుకున్నా కార్యసిద్ధీ, అధికార వృద్ధీ కలుగుతాయి.

శని రత్నం

ఇంద్రనీలం శని భగవానుడికి సంబంధించినరత్నంగా చెప్తారు. ఇది ధరించే ముందు పరీక్షించాలి. ముందుగా వారం రోజులు జేబులో, నిద్రించేటప్పుడు తలక్రింద పెట్టుకొని చూడాలి. చెడు లక్షణాలు కనిపించకపోతే ఉంగరంలో ధరించాలి. ఈ స్టోన్ సూటయితే తలచిన పనుల్లో విజయం లభిస్తుంది.

శని వర్ణం

నలుపు రంగు శని దేవుడికి చెందింది. అందరూ ఈ రంగును సాధారణంగా ఇష్టపడతారు. ఈ రంగు ధరించవద్దంటే బాధపడే వారున్నారు. అమ్మాయిలు నలుపు చుడీదార్, స్త్రీలైతే నలుపు చీరలు ధరించాలి. మగవారు నలుపు అంచున్న పంచెలు లేదా నల్ల షర్టు, ఫాంట్, నల్లసూట్‌లను ధరించాలి. ఒక ముఖ్య సలహా ఏమిటంటే నల్లని దుస్తులు వేసుకున్న రోజు అదృష్టంగా ఉన్నదీ, లేనిదీ గమనించి, మరీ ఈ రంగు ధరిస్తూ ఉండాలి.

అనుకూల తేదీలు

5,14,23 బుధసంఠఖ్యలు, 6,15,24 శుక్ర సంఖ్యలు వీరికి అనుకూలం. ముఖ్యమైన పనులు ఈ తేదీల్లో ఆచరిస్తే అనుకూలంగా ఉంటుంది. ఇక 4,13,22,31 8 176,26 రాహు, శని సంఖ్యల్ని పరీక్షించి చూసుకోవాలి.

ప్రతికూల తేదీలు

1,10,19,28, 2,11,20,29, 7,16,25, 9,18,27 తేదీలు వీరికి ప్రతి కూలంగా ఉంటాయి.

అదృష్ట ఆధారసంఖ్యలు - అదృష్ట పేర్లు

కర్మ భూయిష్టమైన గ్రహం శనిభగవానుడిది. ఆయన అంశలో జన్మించిన వారికి అధిక అదృష్టాలు ఆశించడం అత్యాశే అనిపిస్తుంది. ఎందుకంటే ఏదో ఒక లోపం. దురదృష్టం కన్పిస్తూనే ఉంటాయి. నాది పరిశోధనా మనస్తత్వం కాబట్టి ప్రాక్టికల్ నిజాలే వ్రాస్తుంటాను. గెస్ ఎక్క ఇష్టపడను. ఇన్వెస్టిగేటివ్ ఎక్కి నాకు చాలా ఇష్టం. అందుకు ఎంత కష్టపడతానో నేను వ్రాసిన పుస్తకాల్ని చదివితే అర్థ మవుతుంది. నవగ్రహాల్లో శని చాలా ప్రత్యేకమైన గ్రహం. ఆయన ఇచ్చే శుభాశుభ ఫలితాలు విచిత్రంగా ఉంటాయి. అసలు శనిమీదే ప్రత్యేకంగా ఒక పుస్తకం వ్రాయ వచ్చు. అన్న వైరుధ్యాలు ఆయనలో కనపడతాయి. He is the old school master of heavenly bodies. He punises his disciples with utmost severiety అన్నది ఆయన గురించి ప్రపంచ జ్యోతిష్కుడు కీరో తన పుస్తకాల్లో వ్రాసిన అక్షరసత్యం. కలదు కర్మల యందఉ నీ కధికారము లేదు కర్మ ఫలమందు నీ కధికారము, చేసిన కర్మను ఈశ్వరార్పణం చేస్తే ఆ కర్మఫలం నీకంటుకోదు అని అతి స్పష్టంగా చెప్పాడు గీతాచార్యుడు. మనం ఏ కర్మచేసినా వెంటనే ఈశ్వరార్పణం, కృష్ణార్పణం అని వెంటనే అనుకోవాలి. అలాచేస్తే ఆ కర్మఫలితాలు మన ఎకౌంట్‌లో పడవు. ఆ కర్మ ఫలితం మనల్ని వెంటాడదు. జన్మ జన్మలకు రిపీట్ అవదు. శని భగవానుడి పని సులువు అవుతుంది. మైడియర్ ఫ్రెండ్స్ దీన్ని మనం ఎందుకు ఆచరించకూడదు? సిన్సియర్‌గా ఆలోచించండి. ప్రత్యేకంగా గుర్తుంచుకొని, ఆచరించి, కర్మఫలాల నుండి విముక్తి కావాలని మీకు నా అభ్యర్థన.

జన్మసంఖ్య 8 - ఆధార సంఖ్య 1

ఇదో విచిత్ర గ్రహకలయిక. జన్మసంఖ్య 8 (శని)కి ఆధారసంఖ్య 1 (సూర్యుడు) శత్రువు. మంచి కాంబినేషన్ కాదు. సూర్యుడు అభివృద్ధి వైపుకు నడిపితే, శని భగ వానుడు కర్మఫలితాలకై వెనక్కి లాగుతుంటాడు.

మేనకాగాంధి 26-8-1956=37-1 ఆధారసంఖ్య.

భారత గత స్త్రీ ప్రధాని ఇందిరాగాంధి రెండో కోడలు, భర్త సంజయ్ గాంధి మరణంతో చిక్కులొచ్చాయి. కుమారులు వరుణ్‌గాంధితో ఆ కుటుంబం నుంచి

బయటకు రావాల్సి వచ్చింది. మరో పార్టీలోచేరి అటవీ జంతు సంరక్షణ మంత్రిగా కొంతకాలం నిరుపమాన సేవ చేసారు.

Menaka Gandhi 23 + 19 = 42 = 6

జన్మసంఖ్య 8; ఆధారసంఖ్య 2

అదృష్టం అందలం ఎక్కిస్తే దురదృష్టం పడగొట్టింది అంటారు. 8 (శనిసంఖ్య)2 (చంద్ర) సంఖ్య విచిత్ర కలయిక ఇది. చంద్ర అసంతృప్తికి, శని కర్మ ఫలానుభవం జతపడితే ఫలితాలు ఫేటల్‌గా ఉంటాయి. అందిన అదృష్టం నిలబెట్టుకోలేరు.

(ఎ) డా. వైయస్ రాజశేఖరరెడ్డి 8-7-1949=39=2. ఆధారసంఖ్య. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రికావడం వీరి జీవితాశయం. కొన్నివేల కిలోమీటర్ల దుర్భర పాదయాత్ర చేస్తే తప్ప అది సాకారం కాలేదు. ఆధారసంఖ్య (2) జలసంఖ్య కావడంతో జలప్రాజెక్ట్‌ల మీద మక్కువ. ఆదిశగా నిర్విరామ ప్రయత్నాలు చేసారు. చంద్రుడు మెడికల్ సంఖ్య కూడా కావడంతో డాక్టర్ అయ్యారు. పేదలపాలిటి పెన్నిది ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి వారిని ఖరీదైన కార్పొరేట్ ఆసుపత్రులవైపు నడిపించి ఆరోగ్య దానం చేసారు. ఇంట్లో సీరియస్ అయినా, రోడ్డుమీద ప్రమాదం బారినపడినా ఆసుపత్రి, ఫస్ట్ ఎయిడ్ ఉచితంగా చేసే 108 అంబులెన్స్ వ్యవస్థను రాష్ట్రవ్యాప్తంచేసి సమర్ధంగా నడిపించారు. శని మెచ్చే వృద్ధాప్య పెన్సిన్ పథకం క్రిందకు ఎంతోమందినో తీసుకొచ్చి ఉచి పెన్సన్ సొమ్మును పెంచారు. పేదలకు సిన్సియర్‌గా లక్షలసంఖ్యలో ఉచిత ఇళ్లు కట్టించి ఇచ్చారు. పల్లె పల్లెకు వైద్యం అందించే ఇన్‌స్టెంట్ ఆరోగ్యపథకం '104' ప్రవేశ పెట్టారు. అయిదేళ్లు ఆంధ్రరాష్ట్రాన్ని తిరుగులేని విధంగా పరిపాలించి, మరోసారి 2009లో కూడా రాష్ట్ర ఎన్నికల్లో తిరిగి గెలిచి మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు. మనిషి పుట్టినతేదీలపై నిరంతరం పరిశోధన చేసే నేను చాలా ప్రత్యేక శ్రద్ధతో వారి పుట్టిన తేదీలపై నిరంతరం పరిశోధన చేసే నేను చాలా ప్రత్యేక శ్రద్ధతో వారి పుట్టిన తేదీలో '8'అంటే శని, ఆయుష్షుకారకుడు. ఆయన పుట్టిన నెల జూలై (చంద్రుడికి చెందిన కర్కాటకరాశి, ఇక్కడ కేతుగ్రహం బలోపేతమైనది, కుజ లక్షణాన్ని పొందేది) జూలై నెలలో పుట్టిన కల్పానాచావ్లా (01 జూలై) డయానా (01జూలై) సినీనటి సౌందర్యం (18జూలై) ఇలా అనుకోకుండా అకస్మాత్తుగా చని పోయినవారే. కల్పనాచావ్లా, సౌందర్యఅయితే అంతరిక్ష నౌక, హెలికాప్టర్ ప్రమాదం లోనే నిప్పు అంటుకొని, కాలి బూడిదయ్యారు. 8-7-2009 కల్లా డా. వైఎస్సార్‌కు 60 ఏళ్లు నిండి '61'కి వస్తారు. 6+1=7. ఇది కేటు కిల్లర్ సంఖ్య. అందుకే 20-3-2008 లో స్థానిక దినపత్రిక 'విశాఖ సమాచారమ్'లో ఈ పరిశోధనా ఫలితం స్పెషల్‌గా హైలైట్ చేసాను. ఈ పత్రిక కాపీని కూడా ముఖ్యమంత్రి కార్యా లయానికి పంపడం జరిగింది కాని ఎవ్వరూ లెక్క చెయ్యలేదు. నేను ప్రిడిక్ట్ చేసినట్టు 2-9-2009న వారు ఆకస్మికంగా హెలికాప్టర్ మరణించడం పెనువిషాదం.

Y S Rajasekhar Reddy 13 + 23 + 16 = 43 =7. కేతుసంఖ్య.

వీరి పేరు కూడా 'కేతుసంఖ్య'లోనే ఉండడం గమనించాలి.

జన్మసంఖ్య 8; ఆధారసంఖ్య 3

శనిగ్రహం కర్మఫలాన్ని ఇస్తాడు. గురుగ్రహం జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది. జ్ఞానంతో కర్మఫలాన్ని తగ్గించుకోవచ్చు ధ్యానం ద్వారా అందుకే శని గురువును దగ్గరకు రానివ్వడు. శనితో కూడిన గురువు శుభఫలితాన్ని ఇవ్వలేడు.

సినీనటుడు రంగనాథ్ 17-7-1959 = 39 = 3.

సినిమాల్లోకి రాకముందు ట్రైన్‌లో టికెట్ కలక్టర్. సినిమాల్లోకి హీరోగా వచ్చి కొన్ని సినిమాలు చేసి కారెక్టర్ ఏక్టర్‌గా స్థిరపడ్డారు. శని కర్మ ఫలానుభవం భార్య ఏక్సిడెంట్ రూపంలో వచ్చింది. ఆమెకు భర్తగా నిరుపమాన సేవలు చేసినా ఆమెను దక్కించుకోలేక పోయారు.

Ranganath = 2+7 = 9 కుజసంఖ్య

కుజవత్ కేతు! జూలై నెలలో పుట్టినవారికి ఈ సంఖ్యలో పేరు ఉండడం మంచిది కాదు.

జన్మసంఖ్య 8 - ఆధారసంఖ్య 4

సినీరంగానికి ఈ శని, రాహు సంఖ్యా సంయోగం కొంతమేలు చేస్తుంది. ఈ రెండూ మిత్ర గ్రహాలు. శనివత్ రాహు! అయితే వీరిలో చాలామంది జీవితభాగ స్వామిని కోల్పోతున్నారు. మరికొందరికి సన్యాసియోగం ప్రాప్తిస్తుంది.

ప్రముఖ సినీ సంగీత దర్శకుడు హరిష్ జైరాజ్ 8-1-1975=31=4. గజని, అపరిచితుడు చిత్రాల పాటలు వింటే చాలు, హరిష్ జైరాజ్ గొప్ప ప్రతిభ మనకు కనిపిస్తుంది. అపరిచితుడు చిత్రంలో కుమారీ అనే శాస్త్రీయ సంగీత ప్రధాన గీతానికీ కొండా కాకి కొండె దానా,జానపద గీతానికి ఎంత తేడా? హృదయం ఎక్కడున్నదీ.. నీ చుట్టూనే తిరుగుతున్నాది (గజని) పాట ఎప్పుడు విన్నా ఆ బీట్ కొత్తగానే అన్పిస్తుంది. ఈ ఈజ్ ఎ మ్యూజికల్ జీనియస్.

Harris Jairaj 14 + 7 = 21 = 3

జన్మసంఖ్య 8, ఆదారసంఖ్య 5

ఇది అదృష్టవంతమైన కాంబినేషన్. శనికి బుధు మంచి మిత్రగ్రహం. జీరో స్థాయి నుండి హీరోస్థాయికి ఎదిగిన వారున్నారు. రాజకీయ ఎదుగుదల కూడా స్పష్టంగా కన్పిస్తుంది.

గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోడి 17-9-1950=32=5 ఆధారసంఖ్య. ఆయన ఒకప్పుడు భాయ్ భాయ్ 'టీ'లు అమ్మి బ్రతికిన అతి సామాన్యుడు. స్వయం కృషితో అంచెలంచెలుగా ఎదిగి గుజరాత్ ముఖ్యమంత్రి అయ్యాడు. తానున్న బిజెపి పార్టీని ఒప్పించడంతో ప్రధాని అభ్యర్థి అయ్యాడు. సామాన్యుడ్ని అసమాన్యుడిగా మార్చిన గ్రహ కలయిక. '17' అనే సంఖ్యలో '1' అనే సూర్యుడు కూడా ఉన్నాడు.

Narendra Modi 19 + 16 = 35 = 8

జన్మసంఖ్య 8 ఆధారసంఖ్య 6

ఇదిమరో అదృష్టవంతమైన కాంబినేషన్.శనికి శుక్రుడు చక్కని మిత్రుడు. వీరి అభివృద్ధి ఎక్కువగా కళారంగానికి చెందినది.

హీరో రవితేజ 26-1-1968=33=6 ఆధారసంఖ్య. సినీఫీల్డ్‌లో ఈ హీరోకి ఎవరూ గాడ్‌ఫాదర్లులేరు.సినీరంగంలో వేషాలకోసం చాలా శ్రమపడి ప్రయత్నించాల్సి వచ్చింది. ఫలితం తీయగానే ఉంది. మొత్తానికి సక్సస్‌ఫుల్ హీరోగా నిలబడ్డాడు.

జన్మసంఖ్య 8 ఆధార సంఖ్య 7

ఇది శని, కేతు గ్రహాల కలయికను సూచిస్తుంది. మంచి క్రీడాకారులు ఈ కాంబినేషన్‌లో జన్మించడానికి ముఖ్యకారణం, ఇక్కడ కేతుగ్రహం కుజగ్రహం టర్న్ తీసుకోడమే, అయితే కేతుగ్రహం భక్తిభావాల్ని ఎక్కువగా ప్రోత్సహించి తద్వారా అదృష్టాన్ని కల్గిస్తుంది.

కళాబంధు టి.సుబ్బిరామిరెడ్డి 17-9-1943=34=7 ఆధారసంఖ్య. వీరు నిర్వహించే శివపూజలు, అభిషేకాలు జగద్విదితం. ప్రతి శివరాత్రికి విశాఖ సాగర తీరంలో లక్షలాది శివలింగాలకు అభిషేకం చేస్తారు. భక్తులతో చేయిస్తారు. విశాఖ కింగ్ జార్జ్ ఆస్పత్రిలో రోగుల బంధువుల ఉచిత వసతి కోసం భోజనాలకోసం విశ్రాంతి భవనం కట్టించారు. పలురకాలుగా ప్రజాసేవ చేస్తున్నారు. అందుకే తిరిగి మరోసారి రాజ్యసభకు నామినేట్ అయ్యారు.

T Subbi Rami Reddy 4 +14 + 8 + 16 = 42 = 6

జన్మసంఖ్య 8 - ఆధార సంఖ్య 8

ఇది శనిగ్రహ డబల్ కలయిక. మంచి క్రీడాకారులకు, రచయితలకు అనువైనది. వీరు జాగ్రత్తగా ఉండితీరాలి. సాధ్యమైనంత వరకు మంచికార్యాలే చేయాలి.

క్రికెటర్ అనిల్ కుంబ్లే 17-10-1970=26=8 ఆధారసంఖ్య. పరిచయం అక్కర్లేని క్రికెట్ వీరుడు.

Anil Kumble 10 + 22 = 32

జన్మసంఖ్య 8 - ఆధార సంఖ్య 9

సమాజ హితం కోరేవారు, ప్రజాసేవ చేసేవారు జన్మించిన చక్కని శని,కుజ కాంబినేషన్ ఇది. అయితే వీరు కామవాంఛల్ని అదుపులో పెట్టుకోవాలి. జీవిత భాగ స్వామితో గొడవలు వస్తాయి.

ప్రముఖ తమిళ హీరో యం.జి.రామచంద్రన్ 17-1-1917=27=9 ఆధార సంఖ్య. తమిళ ప్రజల హృదయాన్ని మిక్కుటంగా దోచుకున్న సినీ, ప్రజా, రాజకీయ నాయకుడు, డిఎంకె పార్టీనుండి వేరుపడి అన్నా డిఎంకె పార్టీని పెట్టి విజయం

సాధిచాడు. తనకున్నదంతా పేదలకే ఇచ్చిన గొప్ప వితరణ శీలి. రెండుసార్లు ముఖ్య మంత్రిగా గెలిచాడు. మద్రాసు మెరీనా బీచ్‌లో ఈ మహానాయకుడి సమాధిని చూసాను. జీవించి లేకపోయినా తమిళులకు ఆయన ఆరాధ్య దైవం.

శని సంఖ్యల్లో పుట్టినవారికి ఏ సంఖ్యలో పేరు పెడితే అదృష్టానిస్తుంది ?

1. వీరికి '5' టోటల్ వచ్చే బుధ సంఖ్యల్లో పేరుపెట్టవచ్చును. బుధుడు శనికి స్నేహితుడు కనుక తన సంఖ్యలో పేరు పెడితే అన్నిరంగాల్లోనూ శుభఫలితాన్ని ఇస్తాడు.

2. వీరికి '6' టోటల్ వచ్చే శుక్ర సంఖ్యల్లో పేరు పెట్టవచ్చు. శుక్రుడు శనికి స్నేహితుడు కనుక తన సంఖ్యల్లో పేరు పెడితే అదృష్టాన్నిస్తాడు.

3. విద్యారంగంలో అవిరాళకృషి చేస్తున్నవారు గురు సంఖ్యల్లో పేరు పెట్టుకోవచ్చు.

అదృష్టకాలం

శనికి స్వంతరాశులైన మకర, కుంభరాశులు శుభఫలితాల్ని ఇవ్వడంకష్టం. ఇందుకు ప్రత్యాయంగా శనిమిత్రులైన బుధ,శుక్ర,రాశుల్ని ఆశ్రయించడం వివేకం. 21 ఏప్రిల్ 21 మే వృషభరాశి కాలం, 22 మే – 21 జూన్ మిధునరాశికి కాలం, అలాగే 24 ఆగస్టు–23 సెప్టెంబర్ కన్యారాశి కాలం, 24 సెప్టెంబర్ –23 అక్టోబర్ తులారాశికి కాలంలో జేసే పనులు వీరికిఅదృష్టానిస్తాయి.

అదృష్ట దినాలు

వీరిఅదృష్టదినాలు బుధ, శుక్రవారాలు. గురువారం మధ్యస్థం. మంగళ, శని వారాలు మంచికి కావు.

మేరేజ్ పొంతనలు

5,14,23, 6,15,24లో పుట్టిన వార్ని పెళ్లాడ్డం మంచిది. తరువాత ఛాయిస్ 3,12,21,30 తేదీలది. 4,13,22,31 సంఖ్యలతో సన్నిహితం, ఆకర్షన ఏర్పడినా అది స్నేహానికే పరిమితం చేయడం మంచిది. 1,7,9 సంఖ్యలతో పెళ్లి పొందన మంచిది కాదు.

ముఖ్య సంభవాలు జరిగే వయస్సు

8,17,26,35,44,62,71,80 సం॥ వయసులోనూ 4,13,22,31,40,58, 67,76 వయసులోనూ వీరికి జీవితంలో ముఖ్య సంఘటనలు జరుగుతాయి.

గ్రహప్రీతి

సోమవారం శివుడికి రుద్రాభిషేకాలు,మంగళవారాలు దుర్గా, ఆంజనేయ ఆరాధన, శనివారం వెంకటేశ్వర స్వామిని ప్రార్థించడం గ్రహ ప్రీతిని కల్గిస్తుంది.

నల్లని ఆవులు, చీమలు, కాకులు, కుక్కలకు ఆహారంపెట్టాలి. నువ్వుల నూనె, నల్లని వస్త్రాలు దానం చేయాలి. శనివారం శనికి తైలదీపం సమర్పించాలి. ఇవన్నీ గ్రహాను కూలతను, గ్రహప్రీతిని కల్గిస్తాయి.

'శని' సంఖ్యా విషాదాలు

(ఎ) ఒక సాధారణ అమ్మాయికి మేరీమాత సాక్షాత్కారం భరించలేక పోయారు. ఆ మత పెద్దలు. ఆమెను నానా కష్టాలకు గురి చేసారు. ఆ దైవసాక్షాతార బాలిక 26-1-1764లో పుట్టిన సెయింట్ బెర్నాడెట్.

(బి) అసలు ఒక రాజకీయ పదవి రావడమే గగన కుసుమం. అలాంటిది ఏకంగా ప్రధానమంత్రి పదవేవరించడం అంటే మాటలా? తీరా ఆ పదవి వరించి కొద్దికాలానికే ఆ పదవి హుష్ కాకి అంటే మనసు చివుక్కుమంటుంది. ప్రాణం పోతున్నట్టవుతుంది. 8-1-1902లో పుట్టిన రష్యా ప్రధాని జార్జ్ మొలంకోల్‌కు జరిగిందదే.

(సి) 8-1-1973లో పుట్టిన అనంత్‌పూర్ సాయి కాళేశ్వర్ (ఆధ్యాత్మిక గురువు) ఆ మధ్య చిత్రంగా మరణించారు, '39'ఏళ్ల చిన్న వయసులోనే ఆయన మరణం మిష్టరీగా మారింది.

(డి) 17-4-1941లో పుట్టిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఆశారాం బాపూజీ మీద సెక్సువల్ ఆరోపణ లొచ్చాయి. పోలీసు,కోర్టు కేసుల్ని ఎదుర్కుంటున్నారు.

(ఇ) 26-5-1945లో పుట్టిన ఒక సామాన్య పార్టీ కార్యకర్త విలాస్‌రావ్ దేశ్ ముఖ్ (సినీనటి జెనీలియా మామగారు) మహారాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి అయ్యారు. శరీరావయవాల్లో కాలేయం పాడయ్యి, పూర్తి కాలేయం, మార్పిడికి దొరక్క 14-8-2012న చనిపోయారు.

(ఎఫ్) 26-6-198లో పుట్టిన సినీహీరో ఉదయ్‌కిరణ్, చేతిలో చిత్రాలు లేక పోవడం, ఆర్థికంగా కష్టాల్లో ఇరుక్కోడం వల్ల ఇటీవలే హైద్రాబాద్‌లో తన అపార్ట్ మెంట్‌లో ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకున్నారు.

(హెచ్) 8-7-1949లో పుట్టిన ఆంధ్ర ఛీఫ్ మినిష్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 2-9-2009న హెలికాప్టర్ ప్రమాదానికి గురై అనూహ్యంగా మరణించారు.

(జె) భరతమాత చిత్రాన్ని అశ్లీలంగా చిత్రీకరించినందుకు 17-9-1915లో పుట్టిన ప్రముఖ చిత్రకారుడు ఎమ్ఎఫ్ హుస్సేన్ లండన్‌పారిపోవలసి వచ్చింది. ఇటీవల లండన్‌లో మరణించాడు. సినీనటి మాధురిదీక్షిత్ అందచందాలకు పరవశుడై ఆమెపై తీసిన 'గజగామిని' చిత్రం అంతకు ముందు బాక్సాఫీసువద్ద పల్లీ కొట్టి ఆయనకు భారీఆర్థిక కష్టాల్ని,నష్టాన్ని మిగిల్చింది.

(కె) 26-12-2004 మానవ చరిత్రలో గొప్ప దుర్దినం. ఇండోనేషియా సుమత్రా దీవుల పశ్చిమ తీరంలో సముద్రగర్భంలో పెను భూకంపం భయంకర

సునామీ రూపంలో విరుచుకుపడిన రోజు. ఇండోనేషియా, శ్రీలంక, భారత్ థాయ్ లాండ్, సోమాలియాలతో సహా మొత్తం 14 దేశాల్లో 2,30,000 మంది ప్రజల్ని పొట్టన పెట్టుకుంది. ఈ సునామీలో విడుదలైన శక్తి హిరోషిమాలో పేలిన ఆటం బాంబుకు1500 రెట్లు అధికం.

శని సంఖ్యల్లో పుట్టిన తేది విడి ఫలితాలు

జన్మసంఖ్య 8

వీరుడైరెక్ట్ శని సంఖ్యలో పుట్టినవారవుతారు.సాధారణంగా ఇతరుల దృష్టిలో అపార్థం చేసుకోబడతారు. అందువల్ల ఇతరులతో మనస్ఫూర్తిగా కలువలేక మనసులో ఒంటరి బాధ ననుభవిస్తారు. జీవితంలో వీరు కష్టాల కడలిని ఈదుతారు. గాడ్‌ఫాదర్ ల్ల అందలం ఎక్కేవారి సంఖ్య బహు స్వల్పం. అయినా వీరు వ్యక్తిత్వంతో స్ట్రాంగ్‌గా ఉంటారు. ఇతరుల కోసం విధి చేతిలో కీలుబొమ్మలవుతారు. ప్రతి విషయంలో ఆటంకాలు, నిరాశపడడం పరిపాటి అవుతుంది. చేదు అనుభవాల్ని ఎదుర్కోవలసి ఉంటుంది. ఇది చాలదన్నట్టు వీరికి శత్రువులుంటారు. వారివల్ల ట్రబుల్ ఉంటుంది. కాని తమ మనోభావాల్ని బయటకు తెలియనివ్వరు.నిశబ్దంగా ఉండి పోతారు. వీరిలోని సహనశక్తి అలాంటిది. ఎంతపైనా, తలకుమించినదైనా, వీరే స్వయంగా చేసుకుంటారుగాని ఇతరుల సాయం తీసుకోరు. కారణం తమకు తాము చేసుకోడం లోనే వీరికి తృప్తి ఉంటుంది కనుక. ఈ కారణంవల్ల వీరువర్క్‌లో ఓవర్‌బర్డన్ ఫీలవు తుంటారు. పెద్దపెద్ద బాధ్యతలు వీరి మీద వచ్చి పడతాయి. వాటిని సమర్థంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలో స్వ సుఖం కూడా త్యాగం చేస్తారు. ఏది ఏమైనా వీరు అపార్థం చేసుకోబడతారు. చాలామందికి ఇంట్లో సరైన జీవిత భాగస్వామి ఉండదు.ఆమె ధోరణి, మనస్తత్వం, అనారోగ్యం వీరిని కలవరానికి గురి చేస్తాయి. జీవించి ఉన్నప్పటికంటే మరణించాకే వీరి కీర్తి ప్రతిష్టలు పదింతలవుతాయి. ఏ రంగంలో ఉన్నా కష్టాలు మాత్రం తప్పవు.

8-1-1983లో సినీ హీరో తరుణ్ పుట్టాడు. వెండితెర మీద లవర్‌బోయ్‌గా అవతరించాడు. కొత్తలో వచ్చిన మూడు నాలుగు చిత్రాల్లో విజయం సాధించాడు. ఆ తరువాత అవకాశాలు సన్నగిల్లాయి. మరికొన్ని చిత్రాల్లో చేసినా రావాల్సిన విజయం రాలేదు. ఇప్పుడు చేతిలో చిత్రాలులేవు. చేస్తున్న ఒకటి, అరా కూడా తక్కువే.

8-11-1927లో పుట్టిన బిజెపి భీష్మాచార్యుడు ఎల్‌కె అద్వానీ జీవితం ప్రారంభం నుండి శ్రమాధిక్యమే. పార్టీని బలోపేతం చేయడంలో ఆయనది నిర్విరామ ప్రయత్నం. ఎన్నో వయ్యప్రయాసల కోర్చి రధయాత్రలు చేసారు. ఎన్నో వివాదాల్ని ఎదుర్కొన్నారు. బాంబు దాడులకు గురయ్యారు. అయినా కేంద్రంలో బిజెపిను అధికారంలోకి తెచ్చి తాను ఉప ప్రధానమంత్రి అయ్యారు. ప్రస్తుతం కూడా విశ్రాంతిగా లేరు. మొత్తానికి పార్టీని గెలిపించారు. లోక్‌సభలో విజయానికై ప్రణాళికలు,

ప్రయత్నాలు ఆపలేదు. 8-11-1984లో పుట్టిన అందాల కేరళ కుట్టి గోపిక 'ఆటోగ్రాఫ్'చిత్రంలో హీరో రవితేజ సరసన మెరిసి అద్వితీయమైన నటన కనపర్చింది. ముఖ్యంగా పాటలు, డ్యూయెట్లలో అందంగా కనిపించింది. ప్రస్తుతం ఈ పలుభాషల హీరోయిన్ సినిమాల్లో కనిపించడంలేదు.

8-4-1983లో పుట్టిన అల్లు అర్జున్ గురించిప్రత్యేకంగా చెప్పుకోవాలి. గాడ్ ఫాదర్ లిఫ్ట్ రెండు, మూడు చిత్రాలకే పరిమితం. వ్యక్తిగతంగా చాలా కష్టపడ్డాడు. ఆ కష్టం వేదం, జులాయి, ఇద్దరమ్మాయిలతో చిత్రాల్లో మరింత ఎక్కువగా కన్పిస్తుంది. అహంకారం, భేషజం లేని గొప్ప కృషీవలుడు. నిర్మాతలకు సాయపడే వ్యక్తిగా మంచి పేరు సంపాదించుకున్నాడు. హార్డ్ వర్క్‌కు మరోపేరు. భవిష్యత్తులో మరింత మంచి హీరో అవుతాడు, మరిన్ని విజయాలు దక్కించుకోడం తథ్యం.

జన్మ సంఖ్య 17

1 (రవి) 7 (కేతు) కాంబినేషన్‌లో ఉన్న శని సంఖ్య. ఇది సూక్ష్మంగా చెప్పాలంటే మూడు గ్రహాల కలయిక. రవి జీవితపధాన కీర్తిని, విజయాన్ని, రాజకీయ యోగాన్ని, కేతువు సినీరంగాన్ని స్త్రీ పురుష ఆకర్షణని, వారితో ప్రేమ వ్యవహారాల్ని ప్రేమానుబంధాల్ని, వీరిద్దరూ ఉద్యోగాన్ని, జీవితంలో ముందుకు దూసుకు వెళ్లడాన్ని ఇచ్చినా, అడ్డంకులు, కష్టాలు కల్గించే శనికూడా వెన్నంటే ఉండడం విశేషం. వీరి ప్రారంభ జీవితం కష్టాల మయం.చదువు, ఉద్యోగాల అన్వేషణ, అన్నిటా ఆటంకాలే. వాటిని దాటుతూ దీక్షగా ముందుకు సాగాల్సి ఉంటుంది.చదువు వాయిదా పద్ధతుల మీదైనా పూర్తి చేయాల్సి ఉంటుంది. స్వశక్తి ప్రయత్నాల మీదే ఉద్యోగం సాధించాల్సి ఉంటుంది. స్త్రీ పురుషులతో ప్రేమాకర్షణలు అంతర్లీనంగా సాగుతాయి. కాలేజీలో, ఉద్యోగంలో లేదా ఫేస్‌బుక్ చాటింగ్‌లో వీరు పరిచయం అవుతారు. వీరితో పెళ్లి కూడా జరిగే అవకాశాలు అధికం. అయితే చాలామంది పెళ్లిలో అసంతృప్తి ఫీలవుతారు. వీరి మనసునిలకడగా ఉండదు. చాలామంది భార్య ఉన్నా పరాయిస్త్రీలతో సంబంధాలు కొనసాగిస్తారు. అలాగే నేవీసంబంధ ఉద్యోగాలు వీరికి కనిసివస్తాయి. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగాల్లో వీరుంటారు. ప్రతి పనిలో వీరికి ఎదురయ్యేది అనవసర జాప్యం.ద్వితీయ వివాహ యోగం కొంతమందికి తప్పకపోవచ్చు. వీరికి తమ వారిలోనే శత్రువులుంటారు. వీరితో తలనొప్పులు ఎదుర్కోవలసి వస్తుంది. ఏమైన ఈ సంఖ్య అదృష్టవంతం అని చెప్పలేని పరిస్థితి. వీరికి న్యూమరాలజిస్ట్ సహాయం, కౌన్సలింగ్ చాలా అవసరం.

17-01-1917లో పుట్టిన తమిళ టాప్‌హీరో యం.జి రామచంద్రన్ జీవితంలో సినీరంగం, రాజకీయరంగం, స్త్రీలతో సంబంధాలు, బహు భార్యలు అన్నీ ఉన్నాయి. అన్నిటికన్నా మించినది ఆయన దాతృత్వం! అందుకే తమిళ ప్రజలకు ఆయన గొప్ప ఆరాధ్యదైవం, నేటికీ జీవించిలేక పోయినా.

17-01-1908లో పుట్టిన ప్రముఖ సినీ నిర్మాత ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రిలు అంధ్ర దేశమంతట ఉన్నాయి. ఇవి ఆధునికసేవలు నిరంతరం అందజేస్తున్నాయి.చనిపోయాక కూడా ఆయన పేరును సుస్థిరం చేసాయి. మానవ నేత్రాలకు సూర్యుడు అధిపత్యం వహిస్తారు. 17లో (సూర్యుడు) ఉండడం ఇక్కడ విశేషం.

17-3-1990లోపుట్టిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ ఓలంపిక్ క్రీడా పోటీల్లో కూడా నిరుపమాన నైపుణ్యం ప్రదర్శించి విజేత అయింది. కారణం ఆమె అవిశ్రాంత హార్డ్ ప్రాక్టీస్, ఏకాగ్రత. ఇది శని దేవుడు మెచ్చే మంచిలక్షణాలు.

17-11-1972లో పుట్టిన సినీ హీరోయిన్,నేటి సక్సస్‌ఫుల్ టి.వి ఏంకర్, రాజకీయవేత్త,రోజా నిర్భీతి వాఖ్యలకుప్రతీక. ప్రారంభంలో సినీ పరిశ్రమలో నిలదొక్కుకునేందుకు చాలా శ్రమపడాల్సి వచ్చింది. 'చామంతి' సినిమాలో పరిచయమైన దర్శకుడు సెల్వమణితో ప్రేమ, అది పెళ్లిగా పరిణామం చెందడానికి పన్నెండేళ్ల సుదీర్ఘకాలం ఎదురుచూసాక కాని అది సాకారం కాలేదు.ఈ డిలే శనిగ్రహ ప్రభావం వల్ల. '17' సంఖ్యాధిపతి శని ఊహాత్మకమైన వ్యాపారాల్ని ప్రోత్సహించదు. ఆమె ఒక సినిమాల్లో నటనకే పరిమితం అయి ఉంటే ఈ పాటికి అధిక ధనసంపన్ను రాలయ్యి ఉండేది. కాని ఆమె స్వంత సోదర సంక్షేమం కోసం తీసిన సమరం చిత్రం ఆర్థిక నష్టాల్ని ఇచ్చింది. అభిమానించి కష్టపడి పనిచేసిన తెలుగుదేశం పార్టీ చేదైన అనుభవాల్ని మిగిల్చింది. అయినా ఆమె దృఢదీక్ష, పట్టుదల, కష్టించి పనిచేసే సుగుణం ఆమెను నిలబెట్టాయి. ప్రస్తుతం వైకాపా ఎమ్మేల్యే పదవి సాధించారు.

జన్మసంఖ్య 26

2(చంద్ర) 6 (శుక్ర) సంఖ్యల కాంబినేషన్‌లో ఉన్న శనిసంఖ్య. సినీరంగంలో ఉజ్జ్వల భవిష్యత్తు నిస్తుంది. అయితే ఆ యోగం నిలబడ్డానికి వీరు అత్యంత జాగరూకులై ఉండాలి. వీరి అభివృద్ధికైనా, పతనానికైనా కారణం స్త్రీలే. ఎందుకంటే చంద్ర శుక్రులు స్త్రీ సంబంధ గ్రహాలు కావడం ఇందుకు ప్రధానకారణం. దాదాపు అన్ని రంగాల్లోనూ వీరు విస్తరించి ఉంటారు. ఏదీ అయాచితంగా చేతికిరాదు. ప్రతి పనిలోనూ కష్టపడాల్సిందే.వచ్చిన సక్సస్‌ను నిలుపుకునేందుకు సైతం వీరు కష్టపడుతూనే ఉండాలి. ప్రజా పోరాటాలకునాయకత్వం వహించే శక్తి ఈ సంఖ్యలో ఉంది. అయితే ఆ కారణం ప్రజాయోగ్యమైనది, న్యాయబద్ధమైనది, అహింసా మార్గంతో కూడుకున్నదై ఉండాలి. లేని పక్షంలో శనిదేవుడి శిక్షకు పాత్రులై ఆయుష్షు కోల్పోయే ప్రమాదం సైతం ఉంది. కొంతమంది ఆధ్యాత్మిక ముసుగులో, దొంగస్వాముల అవతారం ఎత్తి మోసాలు చేస్తున్నారు. వీరి ఆటలు సాగేది కొంతకాలమే. అంతిమ ఫలితాలు దారుణంగా ఉండడం ప్రత్యక్షంగా చూసాను. శని సంఖ్యల్లో శని నెలల్లో పుట్టినవారు శనిదేవుడి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉంటారు అన్నది ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోకూడదు. నైతిక ప్రవర్తన, క్రమశిక్షణ మాత్రమే వీరిని కాపాడే కవచాలు.

వీరిద్దరూ '26' తేదీలోనే పుట్టారు. ఇద్దరిదీ సినీరంగమే. ఇద్దరూ సక్సస్‌ఫుల్ హీరోలే. ఒకరు ఇప్పటికీ వరుస అవకాశాలతో, విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్నారు. మరొకరు అవకాశాలు, డబ్బు కోల్పోయి, ఆర్థిక సమస్యలు చుట్టుముట్టి ఉక్కిరి బిక్కిరై ఈలోకం నుంచే నిష్క్రమించారు. వీరిద్దరి గురించి నా సెన్సేషనల్ సూపర్‌హిట్ న్యూమరాలజి పుస్తకం 'పుట్టిన తేదినిబట్టి మీ జీవితరహస్యాలు'లో హైలైట్ చేసాను. ఆ పుస్తకం పేజినెం. 105లో 26 జనవరిలో పుట్టిన మాస్ హీరో రవితేజ వరుస హిట్లతో పురోగమనంలో ఉంటే 26 జూన్‌లో పుట్టిన మరో హీరో ఉదయకిరణ్ నటనా గ్రాఫ్ తిరోగమనంలో ఉంది అని వ్రాసాను. ఒక విచిత్రమైన విషయం ఏమిటంటే నేను నా శ్రీమతి యశోదతో జెమిని టివివారి మోస్ట్ పాపులర్ టివిషో జాణవులే నెరజాణవులే కపుల్ ఎపిసోడ్‌లో 23-8-2009లో పాల్గొన్నాను. ఉదయభాను ఆ ప్రోగ్రాం ఏక్టివ్ ఏంకర్. అన్నపూర్ణ స్టూడియో (సెవన్ ఏకర్స్)లో ఈ కలర్‌ఫుల్ షూటింగ్ జరిగింది. కంప్యూటర్ నిండా అంకెలుంటాయి. ఆ అంకెలు వెనుక ఒక సినీ సెలబ్రిటీ ఉంటారు. ఆ సంఖ్యల్ని బయటకు తీయిస్తూ, ఆ సినీస్టార్‌ను పోల్చుకొని ప్రైజ్ మనీ గెల్చుకోవాలి. ఆ రోజు అంకెల మాటునున్న సినీ సెలబ్రెటీ ఉదయ్‌కిరణ్. మొత్తంమీద ఆయనను పోల్చుకుని, 12,500/- ప్రైజ్‌మనీ గెల్చుకున్నా, ఈరోజువరకు ఆ డబ్బు మా చేతికి రాలేదు. ఎన్నిసార్లు వారికి ఫోన్‌చేసినా రెస్పాన్స్ లేదు.

వీరిద్దరూ కూడా '26'లోనే పుట్టారు. ఇద్దరూ ప్రజా ఉద్యమాల్ని, పోరాటాన్ని భారీఎత్తున నడిపారు. ఒకరు ఆ దేశ ప్రజల ఆరాధ్య దైవమయ్యారు. స్వాభివికంగా మరణించినా ఇప్పటికీ ప్రజలచే కీర్తింపబడుతున్నారు. ఆయనే చైనా కమ్యూనిస్టు జాతిపిత మావోజెడాంగ్. మరొకరి ఆశయం కూడా సమున్నతమైనదే. ఆ దేశంలో తమ జాతి ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రసాధనకోసం నడుం కట్టారు, సైనిక, ఆయుధ సంపత్తి సమకూర్చుకొని పోరాట మార్గంపట్టారు. అయితే అది హింసాత్మకంగా మారింది. ఆ దేశాధ్యక్షుల హత్య జరిగింది. ఆ వేడిసెగలు మనదేశానికి తాకి మన అతి ముఖ్యనాయకుడొకరు ఆహుతయ్యారు.దాంతో ఆదేశం నిర్ధాక్షిణ్యంగా ఆ నాయకుడ్ని అతడి కుమారుడ్ని కూడా చంపివేసింది. ఆయనే శ్రీలంక ఎల్‌టిటిఇ సుప్రీమో టైగర్ ప్రభాకరన్.

ఆమెది అది గొప్ప మానవీయమార్గం. పేదల ఆర్తి,కన్నీరు, నిస్సహాయత ఆమెను కదిలించివేసాయి. ఎక్కడో విదేశాల్లో జన్మించిన ఆమె మనదేశానికి తరలివచ్చారు. తరలిరాదా తానే వసంతం..తన దరికి రాని వనాలకోసం అని సిరివెన్నెల అన్నట్టు. కలకత్తాలో అనాధాశ్రమం స్థాపించి దీనజన భాంధవి అయ్యారు. ఆమె నిస్వార్థ సేవా వెలుగులు ఇప్పుడు చాలా రాష్ట్రాలో పరచుకున్నాయి. ఆమెచేసిన నిరుపమాన సేవలు గుర్తించి నోబుల్‌శాంతి బహుమతి ఆమెను వరించింది. ఇది శనిదేవుడి గుర్తింపు. వరం! చనిపోయాక సైతం ఆమెకు వాటికన్ సిటీ పోప్ సెయింట్ అత్యుత్తమ

పవిత్ర పురస్కారం లభించింది. అలాంటి గొప్ప మానవతామూర్తికి అందరూ చేతులెత్తి నమస్కరించాలి. ఆ కారణజన్ములాలు 26-8-1910లో పుట్టిన మదర్‌థెరెసా.

శని గ్రహానికి చెందిన సంఖ్యాక్షరాలు

F, P అనే ఇంగ్లీషు అక్షరాలు శనిగ్రహానికి చెందినవిగా ఆది సంఖ్యాశాస్త్రవేత్తలు నిర్ణయించారు. వీటి ఫలితాల్ని చూద్దాం. ఇవి '8' వ సంఖ్యను సూచిస్తాయి.

F

నిటారుగా నిలబడి ఉండి ఏదో అందుకోడానికి చేతులు చాపినట్టుగా ఉంటుందీ అక్షరం. మరొక రకంగా ఏకాంత సంఖ్య. వీరిలో ఎదిరించగల స్వభావం ఉంటుంది. అయితే దానివల్ల మంచి, చెడు, రెండూ కూడా జరిగే అవకాశం వుంది. ఈ అక్షరంలో దైవశక్తి కూడా ఉంటుంది. వీరిలో కొంతమంది మహత్తర కార్యాలు చేయడం కోసం పుట్టినట్టు ఉంటారు. చేస్తున్న పనిమీదే గురి ఉంటుంది. శరీరబలం కన్నా మనోబలం గొప్పది. ఉద్యోగంలో పదోన్నతులు పొందుతారు. దానికి వీరి హార్డ్ వర్క్ తోడవుతుంది. ఈజీగావచ్చే సక్సెస్ వీరికి తెలీదు. అధికారం వహించగలది.

ఫారిన్ హీట్ (ఉష్ణోగ్రత కొలిచే సాధనాన్ని కనుగొన్న శాస్త్రవేత్త) ఫ్లారన్స్ నైటింగేల్ రెండో ప్రపంచ యుద్ధంలో గాయపడిన సైనికులకు నిరుపమాన సేవలు చేసిన నర్స్) ఫరూఖ్ అబ్దుల్లా (మాజీ కాశ్మీర్ ముఖ్యమంత్రి) ఫర్వేజ్ ముషారఫ్, (పాకిస్తాన్ మాజీ ప్రసిడెంట్,ఆర్మీజనరల్) ఈ అక్షరంతో ప్రారంభమైన లబ్ద ప్రతిష్టలు.

P

P అనే అక్షరం పాజిటివ్ ఆటిట్యూడ్‌కునిదర్శనం. ఇది శనికి సంబంధించిన అక్షరం కనుక వీరికి కష్టపడే మనస్తత్వం, ఆశావహ దృక్పథం, ఆభరణాలుగా ఉంటాయి. ఇది అదృష్ట ప్రియార్టీ ఇచ్చే అద్భుత అక్షరంగా చెప్పవచ్చు. వీరు అవకాశాల కోసం ఎదురుచూస్తారు. కాలం కలిసొచ్చే వరకు ప్రయత్నాలు కొనసాగిస్తారు. వీరు నిద్రలో కలలు కంటారు. మేల్కొని ఆ కలల్ని నిజం చేసుకుంటారు. 11 డిసెంబర్‌లో పుట్టిన ప్రణబ్‌ముఖర్జీ రాష్ట్రపతి కావడం తన అభిమతమని ప్రకటించినట్టు, నా న్యూమరాలజీ లైఫ్ గైడ్ 47పేజీలో వ్రాసాను. అది అప్పట్లో ఆయన కల. ప్రస్తుతం ఆయన భారతదేశ రాష్ట్రపతి. ఇది సాకారం, వాస్తవం. ఈ అక్షరంలోపేరు పెట్టుకోడం మంచి అదృష్టాన్ని ఇస్తుంది.

పల్లంరాజు, ప్రతిభా పాటిల్ (మాజీ రాష్ట్రపతి) ప్రణబ్ ముఖర్జీ (రాష్ట్రపతి) పురంధేశ్వరి, పైథాగరస్ (గణితశాస్త్రవేత్త) ప్రసాదరావు, డిజిపి, ప్రియాంకగాంధి (సోనియాగాంధి కుమార్తె) పవన్ కళ్యాణ్ (సినీసూపర్‌స్టార్) పూరి జగన్నాధ్ (స్టార్ డైరెక్టర్) ప్రభుదేవా(సినీకొరియాగ్రాఫర్) ఏక్టర్, డైరక్టర్, పత్రీజీ (పిరమిడ్ ధ్యాన మహర్షి) ప్రియాంక చోప్రా (ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్) ప్రభు (తమిళహీరో) ప్రియమణి (సినీహీరోయిన్) పద్మనాభం (స్టార్ కమెడియన్) ప్రియా ఆనంద్ (సినీతార)

ఇలా ఈ అక్షరంతో ప్రారంభమైన పేర్లుగల వాళ్లు టాప్ పొజిషన్స్‌లో ఉన్నట్టు గ్రహించవచ్చు.

ఈ తేదీల్లో పుట్టిన ప్రముఖులు

గొప్ప ఆధ్యాత్మిక వేత్త స్వామి శివానంద **8-9-1887;** అమెరికా మాజీ ప్రసిడెంట్ ట్రూమన్ **8-5-1884;** బిజెపి మాజీ డిప్యూటీ ప్రధాని ఎల్‌కె అద్వానీ **8-11-1925** సిక్కుల గురువు గురునానక్ **8-11-1470;** కిరోసిన్‌ను కొనుగొన్న శాస్త్రవేత్త జాన్ డేవిసన్‌రాక్ ఫెల్లర్ **8-7-1839;** మైసూర్ మహరాజు హైదరాలీ **8-12-1722;** భారత జ్యోతిష దిగ్గజం బి.వి.రామన్ **8-8-1912** పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసు **8-7-1914** క్రికెటర్ సౌరభగంగూలీ **8-7-1973;** సినీనటి సమీరారెడ్డి **8-9-1982;** ప్రముఖ హిందీ హీరోయిన్ షర్మిలా ఠాగూర్ **8-12-1944;** ప్రముఖ హిందీనటి శిల్పాశెట్టి **8-9-1975;** ప్రముఖ అమెరికా శాస్త్రవేత్త బెంజిమన్ ఫ్రాంక్లిన్ **17-1-1706;** శ్రీలంక మాజీ అధ్యక్షురాలు సిరిమావో బండారు నాయకే **17-4-1916;** తెరాస అధ్యక్షుడు కెసి ఆర్ **17-2-1954;** సినీనటి రోజా **17-11-1972;** ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త కావ్యకంఠ గణపతి **17-11-1878;** ప్రముఖ సినీ దర్శకుడు శంకర్ **17-8-1963;** సినీహీరోయిన్ ఛార్మి**17-5-1987;**సినీహీరో సిద్ధార్థ **17-4-1979;** సినీహీరో విక్రమ్ **17-4-1966;** సినీ దర్శకుడు ఇంద్రగంటి మోహన్‌కృష్ణ **17-4-1972;** చంద్రుడిపై పాదం మోపిన '8'వ వ్యోమగామి **17-3- 1930;** జేమ్స్ ఇర్విన్ సినీనటి సదాఫ్ **17-2-1984;** ప్రపంచ మాజీ బాక్సింగ్ ఛాంపియన్ మహమ్మదాలి **17-1-1942;** క్రియాయోగ మహర్షి పరమహంస యోగానంద **26-3-1892;**భూకంపాల్ని కొలిచే రిక్టర్ స్కేల్ కనుగొన్న వ్యక్తి రిక్టర్ **26-4-1900;** ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త గణపతి సచ్చిదానంద స్వామి **26-5- 1942,** ప్రముఖసినీనటి మనోరమ **26-5-1943;** ప్రముఖహిందీ హీరో, నిర్మాత, దర్శకుడు దేవానంద్ **26-9-1923;** భారతప్రధాని మన్‌మోహన్ సింగ్ **26-9- 1950;** సినీహీరోయిన్ ఆసన్ **26-10-1965;** మృగాల పరిశోధకుడు డేవిడ్ లాయిడ్ **26-5-1810;** స్వాతంత్ర్య యోధుడు భగత్‌సింగ్ **26-9-1907;** ప్రధమ టెస్ట్ ట్యూబ్ బేబి లూసియా **26-7-1978;** సినీనటుడు ప్రకాష్‌రాజ్ **26-3-1965;** ప్రముఖ రచయిత జార్జ్ బెర్నాడ్‌షా **26-7-1856;**

9,18,27 అంగారక (కుజ) సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

(కారకత్వం : రక్షణశాఖ, రియల్ ఎస్టేట్, క్రీడలు, యుద్ధం)

కుజగ్రహ ప్రార్ధన :ధరణీగర్భ సంభూతం,విద్యుత్కాంతి సమప్రభమ్।
కుమారం శక్తిహస్తం తం మంగళం ప్రణమామ్యహం

మనిషికి నోరు,ముక్కు కుడి, ఎడమ రంధ్రాలు, కుడి,ఎడమ చెవి రంధ్రాలు, కుడి, ఎడమ కళ్లు, మూత్ర, ఆపాన రంధ్రాలు, నవ శరీర రంధ్రాలు. మనిషికి అదృష్టాన్ని పెంచే మాణిక్యం, మరకతం, ముత్యం, పగడం, గోమేధికం, వైడూర్యం, నీలం, పుష్యరాగం, వజ్రం, నవరత్నాలు, మనిషి జీవితంపై ప్రభావం చూపే సూర్య,చంద్ర, గురు, రాహు, బుధ, శుక్ర,కేతు, శని, కుజులు నవగ్రహాలు. మనిషి శుభకార్యాలకు ఉపయోగించే వడ్లు,పెసలు, మినుములు, నువ్వులు, గోధుమలు, అనుములు, ఉలవలు, శనగలు, యవలు నవధాన్యాలు. మనిషికి బాధ కలిగించే వ్యధ, బాధ, దుఃఖం, పీడ, అమనస్కం, ప్రసూతి, కష్టం,గొడవ, నిస్సత్తువ నవవిధ దుఃఖాలు, సూర్య,చంద్ర, యమ, కాల,భూమి, జల, వాయు, ఆకాశ, ఆత్మలు మనిషి నవకర్మ సాక్షులు. ఇలా తొమ్మిదో సంఖ్య పాత్ర మనిషి జీవితంలో అపారం.

ధర్మ సంస్థాపనార్ధం కృష్ణుడు జన్మించిన ద్వాపరయుగంలో కురుక్షేత్రంలో మహాభారత యుద్ధం నిజంగా జరిగింది.కృష్ణుడు ద్వారక ఏలింది నిజమే అని పరిశోధించి మరీ తేల్చింది అమెరికా అంతరిక్ష ప్రతిష్ఠాత్మక సంస్థ నాసా. అలాగే రామేశ్వరం నుండి శ్రీలంక దాకా రామసేతు ఇంకా సముద్రంలోనే మునిగి ఉందని కూడా చెప్పింది. కృష్ణుడి పుట్టినతేది 19-7-3228బిసి అని భారత ప్రముఖ జ్యోతిష్కుడు బివి రామన్ విస్తృత పరిశోధనలు చేసి మరీ చెప్పాడు. కురుక్షేత్రంలో కౌరవ పాండవుల యుద్ధం జరిగింది 18 రోజులు. ఆ యుద్ధంలో సర్వనాశనమైన 18 అక్షోహిణుల సైన్యంలో కౌరవుల సైన్యం 11, పాండవ సైన్యం 7 అక్షోహిణులు, మహాభారత కావ్యం 18 పర్వాలు. అంగారక గ్రహం భూమినుండి విడివడింది కనుక ఈ గ్రహాన్ని భూమిపుత్రుడు అంటారు. ధరణీగర్భ సంభూతం అంటే ఇదే ఈ గ్రహవ్యాసం భూమిలో సగం. భూమి ద్రవ్యరాశిలో దీని ద్రవ్యరాశి పదోవంతు. భూమితో పోల్చుకుంటే అంగార కుడి మీద గురుత్వాకర్షణ చాలా తక్కువ. దీని ఫలితంగా ఒక వ్యక్తి లేదా వస్తువు యొక్క బరువు భూమిపై ఉండే బరువులో 40% మాత్రమే, అంగారక గ్రహంపై ఉంటుంది. భూమిపై 60 కిలోలు బరువు ఉండే మనిషి ఈ గ్రహంపై 24 కిలోలే తూగుతాడు. సగటున మనిషి గుండె నిమిషానికి 72 సార్లు కొట్టు

కుంటుంది. శంకర భగవత్పాదుల వారు వివిధ దేవతల మీద మనకందించిన భక్తి స్తోత్రాలు 72 అంటారు.

అగ్ని, ఆయుధాలు, శౌర్యం, బలం, నాయకత్వం, యుద్ధం, విరోధం, ఎర్రని రంగు, కోపం, మూర్ఖత్వం, శత్రుత్వం, ఉష్ణం, వ్రణం, విఖ్యాతి, ఖడ్గం, కాఠిన్యం, భూమి, మాంస వ్యాపారం, భక్షణ, రక్తం, రాగి, శతఘ్ని, ఫిరంగి, తుపాకి, పరానింద, చోరత్వం, ప్రభుత్వ ఉద్యోగం, రాజసేవ, పొట్టి, కంసాలి, దక్షిణం, చిత్త చాంచల్యం, వాహనసుఖం, పోలీస్, మిలట్రీ, క్రీడలు, కుస్తీ, బాక్సింగ్, కరాటే, కుంగ్‌ఫూ లాంటి ఆత్మరక్షణ విద్యలు, వంటపాత్రలు, గేస్ స్టవ్‌లు, ప్రేలుడు పదార్థాలు,నిప్పు కొలిమి, మిలట్రీ తిరుగుబాటు, శస్త్రచికిత్స, వెల్డింగ్, సముద్రంలో బడబాగ్ని, అడవిలో కార్చిచ్చు, అగ్నిపర్వతాల ప్రేలుడు, భూగర్భ సంపద, దౌర్జన్య రాజకీయాధికారం, తక్కువ మాటలు, కొంతమందికి బట్టతల, యంత్రసామాగ్రి, మెకానికల్ ఇంజనీరింగ్, స్త్రీ ఆకర్షణ, అసత్యాలు, మాంసాహార భోజన ప్రియత్వం, రియల్ ఎస్టేట్, నాస్తికత్వం, కోర్ట్ వ్యవహారాలు, ఇన్‌స్ట్రుమెంటల్ సంగీతం,భూఆక్రమణ, రుణభయం, గూఢచార్యం, మశూచి, స్పోటకం మచ్చలు, క్రిమినల్ కేసులు, విప్లవం, పందాలు, వాహనాల మరమ్మత్తు, దేహధారుడ్యం, వడ్డీ వ్యాపారం, తనఖా వ్యాపారం, దీర్ఘపతి, రక్తదానం,లాంటివి కుజ కారకత్వాలు.

అంగారక గ్రహం సుబ్రమణ్యస్వామి సృష్టి. ఇది శైవకూటమికి చెందిన ఉగ్ర గ్రహం.

'9' వ సంఖ్య వారి ఆకారం

గంభీరమైన ఆకారం, మీడియం ఎత్తు, కండరపుష్టి, లావుపాటి ఎముకలు, ఆకార పూర్ణులుగా వీరు కన్పిస్తారు. తీక్షణంగా ఉన్న చూపులు, కొంచెం ఎరుపైన వెంట్రుకలు, ఒంటిమీద గాయాల చిహ్నాలు, వీరి కుంటాయి.

గుణ స్వభావాలు

వీరికి ధైర్యసాహసాలు అధికం. సాహసించి ఏ పనిలోనైనా ప్రవేశిస్తారు. జయాపజయాలు ముందుగా ఆలోచించుకొని, ఆ తరువాత కార్యరంగంలోకి దూకడమన్నది వీరికి అలవాటులేని స్వభావం. తలపెట్టిన పనుల్లో అపజయం ఎదురైనా కించిత్తు చలించరు. వృద్ధాప్యంలో కూడా ఏక్టివ్‌గా ఉండడం వీరికే చెల్లింది. వీరి మనసులో ఒకటి, మాటల్లో ఒకటి, చేతల్లో ఒకటి అనే పద్ధతి ఉండదు. వ్యవహారంలో పొర పాట్లు వస్తే వెంటనే కలహం పెట్టుకుంటారు. ఘర్షణకు దిగుతారు. తమ ఇష్ట ప్రకారమే పనులు చేస్తారు. దాన్ని వ్యతిరేకిస్తే రివర్స్‌గా మారతారు. ఎదుటివారు చెప్పింది శ్రద్ధగా విన్నట్టు ఉంటారు. కాని దాన్ని ఆచరించరు. తమ ధోరణి తమదే

అన్నట్టు ప్రవర్తిస్తారు. తమకు నచ్చినవారికి మాత్రం సాయం చేస్తారు. ఈ సంఖ్య వారి గురించి ప్రాచీన హిబ్రూ గ్రంధాల్లో ఇలా వ్రాయబడి ఉంది. "వీరి చేతిలో దీపం ఉంటుంది.కానీ కాలిక్రింద ఉన్న సర్పాన్ని గమనించరు. నెత్తురు మరకలు గల త్రోవలో ప్రయాణిస్తారు." అని వీరిలో చాలామంది మోసం చేసేవారితోనూ, దగా చేసేవారితోనూ స్నేహం చేస్తారు. వీరిలో రాజ్యాధికారం వహించువారు, రాజ కీయాలలో రాణించేవారు కూడా అధికంగానే ఉన్నారు. కుజుడికి కేతు కళాగ్రహంతో ఉన్న అనుబంధంవల్ల కొంతమంది సినీ రంగంలో కూడా బాగా రాణిస్తున్నారు. అన్ని రంగాల్లో వివాదస్పద నిర్ణయాలు తీసుకోడంలో వీరు ముందుంటారు.వీరు జీవిత ప్రథమాంకంలో బాగా కష్టపడాల్సి ఉంటుంది. పోలీస్ ఉద్యోగం చేయాలనే తపన. పోరాట విద్యలపై మక్కువ వీరి జీన్స్‌లోనే నిక్షిప్తమై ఉంటుందనిపిస్తారు. కుజ సంఖ్యాజాతకులకు జీవితమంతా యుద్ధ భూమి లాంటిదే. ఎప్పుడెలాంటి విపత్తు సంభవిస్తుందో చెప్పడం కష్టం. వీరు మోటార్ వాహనాన్ని నడిపేతీరు చూస్తే భయమేస్తుంది. మనం ఎంత నివారిస్తున్నా, వీరు బండివేగం తగ్గించరు. అలా స్పీడ్‌గా వెళ్లే లక్షణం వీరిలో ఇన్‌బోర్న్‌గా ఉంటుంది. ప్రాణాంతకమైన స్పీడ్ మరి ఆక్సిడెంట్లు జరక్కుండా, దెబ్బలు తగలకుండా ఎలా ఉంటాయి? శస్త్ర చికిత్సలు జరిగాయంటే జరగవా? వీరికి, వీరి కుటుంబ సభ్యులకు ఎంత ఆందోళన, మరెంత డబ్బు ఖర్చు? కొంతమందికి గుర్రపు స్వారి ఒక వ్యసనం లాంటిది. గుర్రాన్నిస్పీడ్‌గా పరుగెత్తిస్తూ తాము హీరోలమనుకుంటారు.కాని ఆ గుర్రం మీదనుంచి జారిపడి, శరీరభాగాలైన చేతులకో, కాళ్లకో ప్రాక్చర్లయితే ఆ కట్టులతో అసహనంగానైనా ఉంటారు కాని, ఆ కోరికను అదుపు చేసుకోవాలనుకోరు. వీరు ఇంటికి పెద్దవారైతే భార్య బిడ్డలు తమ అదుపాజ్ఞల్లో ఉండాలనుకుంటారు. స్వంత తమ్ముళ్లు చెల్లెళ్లు ఉంటే వారితోనూ జగడాలు పెట్టుకుంటారు. గిచ్చి, గిల్లి ఆధిక్యంచూపించి ఏడిపిస్తుం టారు.

పోలీసు వీధుల్లో వీరు అత్యంత చాకచక్యంగా,ధైర్య సాహసాలతో నేరస్తులను పట్టుకుంటారు. డిపార్ట్‌మెంట్‌లో పదోన్నతి, గుర్తింపు సాధిస్తారు. దేనికి కాంప్రమైజ్ కారు. ఇలాంటివారు ఆర్మీలో కూడా పైచేయి సాధిస్తారు. నేవీ,ఎయిర్ ఫోర్స్‌లలో కూడా తమదైన సాహసముద్ర వేస్తారు. క్రీడలలో నిరుపమాన ప్రతిభనుప్రదర్శిస్తారు. మంచి వైద్య సర్జన్లుగా,నైపుణ్యంతో ఆపరేషన్లుచేస్తారు. సినిమాల్లో స్టంట్ హీరోలుగా, స్టంట్ మాష్టర్లుగా వినుతి కెక్కుతారు. స్త్రీ పురుషులు ఐపిఎస్ హోదా సాధించడానికి తహతహ లాడతారు. ఫారెస్ట్ ఉద్యోగాలు జంతువుల వేట పై మక్కువ చూపుతారు. 27-12-1965లో పుట్టిన ప్రముఖ బాలీవుడ్ కండల హీరో సల్మాన్‌ఖాన్ ఇలాంటి 'మృగయా వినోదం' వల్లే పోలీసుకేసులో ఇరుక్కొని జైలుశిక్ష అనుభవించాడు. 9-9-1967లో పుట్టిన హిందీ హీరో అక్షయ్ కుమార్ సినిమాల్లో సాహసోపేతమైన ఫైట్ల సీన్లు చేస్తూ, అత్యధిక పారితోషికం అందుకుంటున్నాడు. 27-3-1985లో పుట్టిన చిరుత రామ్‌చరణ్ తేజకు గుర్రాలంటేఎంత ఇష్టమో, మనకు తెలుసు.

తానే కొన్ని గుర్రాల్ని పెంచుతున్నాడు. ఇది గమనించే ఆ మధ్య ప్రముఖ సినీదర్శకుడు వివి వినాయక్ రామ్‌చరణ్ తేజకు ఒకమంచి గుర్రాన్ని ప్రెజెంట్ చేసాడని పత్రికల్లో చదివాం. మరోవిశేషం, ఆయన 'మగధీర' చిత్రంలో స్వంత గుర్రాన్ని వాడాడంటారు. ఆ గుర్రం పేరు చిత్రంగా కాజల్!

నెగిటివ్ గుణాలు

వీధి గొడవలు,దురుసు ప్రవర్తన, దౌర్జన్యం, అబద్ధాలు చెప్పడంలో సంకోచం లేకపోడం, గమ్యం లేకుండా కాలాన్ని వృధా చేయడం, చదువును నిర్లక్ష్యం చేయడం, ఇంట్లోనుండి పారిపోడం, విపరీతమైన ఆగ్రహ ధోరణి, ముష్టి యుద్ధానికి అసూయతో లేదా చెప్పుడు మాటలువిని దిగిపోడం, వీరి ప్రాధమిక వ్యతిరేక లక్షణాలు. ఇంట్లో అన్నదమ్ముల, అక్కచెల్లెళ్ల బట్టలు కోసేస్తుంటారు.

సంఘ వ్యతిరేక కార్యకలాపాలు, రౌడీయిజం, మొరటు స్వభావం,ఆత్మహుతి దళాలు, బాంబులు పేల్చే ఉగ్రవాదులు, నక్సలైట్ల ముసుగులో సంపన్నులను బెదిరించి డబ్బు గుంజే ముఠాలు, గూండాలు, మాఫియాలు భూమిల్ని కబ్జ చేసే దౌర్జన్య కాండ, విచ్చలవిడి సెక్స్ కార్యకలాపాలు,కైనీ, గుట్కా, పాన్ మసాలా, త్రాగుడులాంటి, వ్యసనాలు. నకిలీ పోలీస్ అవతారంతో డబ్బులు గుంజడం, లాంటి వెన్నో వీరి నెగిటివ్ గుణాలుగా ఉంటాయి. అక్రమ 'వసూళ్ల రాజా' లవుతారు. ఇలాంటి చాలా మందిని నేను ప్రాక్టికల్‌గా చూసాను. ఎలాగైనా డబ్బు గడించాలన్నదే వారి ధ్యేయం. 18-1-1952లో పుట్టిన గంధపు చెక్కల స్మగ్లర్ 'వీరప్పన్' చేసిన ఘోర నేరాలు, హత్యలు, కిడ్నాపింగ్‌లు జగద్విదితం. ఇటుతమిళనాడు, అటు కర్ణాటక పోలీసులకు, అటవీ అధికారులకు ముచ్చెమటలు పట్టించాడు. వార్తలలోసంచన వ్యక్తి అయ్యాడు. చివరకు పోలీస్ కాల్పుల్లో ఘోరంగా మరణించాడు.

ఆర్థిక పరిస్థితి

వీకి ఆర్థిక పరిస్థితి తృప్తికరంగా ఉంటుందని చెప్పే వీలులేదు. కారణం, అవసరానికి కావల్సిన డబ్బు అందుబాటులో ఉంటే చాలనుకుంటారు. ఎక్కువగా డబ్బు ఖర్చుపెట్టే స్వభావం. అందువల్ల ఆర్థికంగా సాధక బాధకాల్ని ఎదుర్కొంటారు. నాకు తెలిసి ఒక '9'సంఖ్యలో పుట్టిన చిన్న ఉద్యోగం చేస్తున్న ఒక '18'సం।। కుర్ర వాడు మగధీర సినిమాను 27సార్లు చూసాడు. ఇది నిజం. ఎందుకంటే తనలో ఉన్న ఫైటింగ్ క్వాలిటీని ఆ చిత్రం చివర్లో వచ్చే కథానాయకుడి '100' మంది తురుష్క సైనికుల్ని తెగనరకటంతో ఐడెంటిపై చేసుకున్నాడు. అదో అంతులేని దాహంగా మారింది. హిందీ సినీహీరోయిన్ 9-6-1976లో పుట్టిన అమీషాపటేల్ (బది) సినిమా సెకండ్ హీరోయిన్) ఆర్థిక కారణాలవల్ల తన వారితో విడిపోయింది. కుజ సంఖ్యాజాతకులు డబ్బును పొదుపు చేసుకోడం అలవాటు చేసుకోవాలి. వారి ముందు జీవితానికి అదే శ్రీరామరక్ష.

దాంపత్య జీవితం

వీరిలో ప్రేమ వివాహాలు అధికం. వీరు ప్రేమించిన లైఫ్ పార్టనర్ పట్ల, వారిని నచ్చుకొని,ప్రేమించి,తమవార్ని ఎదరించి మరీ పెళ్లి చేసుకున్నారు కాబట్టి తమ మెంటల్ ఇన్‌వాల్వ్‌మెంట్ పుష్కలంగా ఉందికాబట్టి) వారితో ఎంతో అన్యోన్య తతో స్నేహభావంతో ఉంటారు. ప్రముఖ తెలుగు సూపర్ హీరో మహేష్‌బాబు 9-8-1975 తోటి నటి నమ్రతా శిరోద్కర్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఈనాడు బుల్లితెరను ఏలుతున్న ఏంకర్ క్వీన్ సుమ (27-6-1973) సినీనటుడు రాజీవ్ కనకాలను ప్రేమించి పెళ్లి చేసుకుంది. నమ్రతా శిరోద్కార్, సుమ ఆంధ్రరాష్ట్రానికి చెందిన తెలుగు వారు కాకపోయినా వారి దాంపత్య అవగాహన, జీవితం భేషుగ్గా ఉన్నాయని గమనించాలి. 18-3-1938లో పుట్టిన హిందీ సినీహీరో శశికపూర్ ది కూడా బ్రిటిష్ వనితతో ప్రేమ వివాహమే. అలాగే 18-5-1969లో పుట్టిన రాబర్ట్ వాద్రా సోనియాగాంధి తనయ ప్రియాంక గాంధిని ప్రేమించి పెళ్లి చేసు కున్నాడు. They are all very happy and comfortable అలాకాకుండా తల్లితండ్రులు చూసి చేసిన వివాహాల్లో అంతగా అన్యోన్యత ఉండదు. అందుకు కారణం వీరు భార్యమాట వినరు. తమ ముక్కోప స్వభావంతో తమ మధ్య చెలరేగే తగాదాల్ని అణచివేస్తారు. నిరంకుశులుగా ప్రవర్తిస్తారు. ఇలాంటివారు తమ వివాహ విషయంలో సూటబుల్ డేటాఫ్‌బర్త్ లైఫ్ పార్టనర్ గురించి న్యూమరాలజిస్ట్‌ను సంప్రదించడం ఎంతో మంచిది. తెలుగు సూపర్ యంగ్‌హీరో రామచరణ్ తేజ 27-3-1985 ది కూడా ఉపాసనతో ప్రేమ వివాహమే.

వృత్తి వ్యాపారాలు

(ఎ) కుజ సంఖ్యా జాతకులు అంగారక గ్రహాధిపత్యం కలిగిన వారవడం వల్ల ఐపిఎస్, పోలీస్ డిఎస్‌పి లాంటి ఉద్యోగాలకు ఎంపికయ్యే సివిల్ సర్వీసెస్, గ్రూప్1 పరీక్షలకు బాగా ప్రిపేరయ్యి, ఈ రంగాలకు రావడం దిబెస్ట్. డిగ్రీ చేసి ఎస్సై ఉద్యోగాలకు ప్రయత్నించవచ్చు. లేదా ఇంటర్మీడియట్ స్థాయిలో పోలీస్ కానిస్టేబుల్ కావొచ్చు. ఇంకా మిలట్రీ, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అగ్ని రక్షక దళం లాంటి వాటిలో చేరవచ్చు. సేఫ్టీ కోర్స్‌లు చేసి ఫ్యాక్టరీలలో సేఫ్టీ ఆఫీసర్లు కావొచ్చు. పదవీ విరమణ అనంతరం కూడా పలు సంస్థలో సెక్యూరిటీ విబాగంలో గార్డ్స్, స్టాఫ్, ఆఫీసర్లు కావొచ్చు. ఇండియన్ నేవీ, ఇండియన్ ఆర్మీ, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్, లాంటి రక్షణ శాఖల్లో వివిధ హోదాలు పొందవచ్చు.

(బి) మెకానికల్ ఇంజనీరింగ్, మెకానికల్ డిప్లొమా చేసి విస్తృత ఉద్యోగావ కాశాలు ఎన్నో రంగాల్లో పొందవచ్చు.ఇంజన్లు ఉన్న ఏ రంగంలోనైనా వీరి అవసరం ఉంటుంది.

(సి) అగ్నితో, విద్యుచ్ఛక్తితో సంబంధం ఉన్న గొప్ప ఫ్యాక్టరీలు (స్టీల్ పాంట్ వగైరా) ఇండియన్ రైల్వేస్, ఆటోమోటివ్, కార్ల, ద్విచక్ర వాహనాల తయారీ, లారీ, ట్రాక్టర్లు, నీటి పంప్‌లు ఇలా అవకాశాలకు ఆకాశమే వీరి హద్దు.

(డి) మెడికల్ వృత్తిలో రాణించవచ్చు. చాలా మంచి సర్జన్లు (ఆపరేషన్ నిపుణులు) ఈ సంఖ్యల్లో జన్మించారు.

(ఇ) గొప్ప భవనాలు, ప్రాజెక్టులు, వారధులు, ఫ్యాక్టరీలు, ఇంజనీర్లు ఇలా బహుళ నిర్మాణాలలో వీరుంటారు.

(ఎఫ్) అన్ని ప్రభుత్వోద్యోగాల్లో వీరుంటారు. కుజ ఆప్త మిత్రుడైన సూర్యుడు ప్రభుత్వ ఉద్యోగాల, ప్రైవేట్‌లో స్థిర ఉద్యోగాల ప్రాప్తిని వీరికి కలిగిస్తారు.

ఆరోగ్యం

వీరిది మంచి ఆరోగ్యమే! స్వాభావికంగా ఏర్పడే అనారోగ్యాలకన్నా అగ్నివల్ల, ఆక్సిడెంట్లవల్ల ఏర్పడే ప్రమాదాలే ఎక్కువ. ఒంటికి గాయాలు, కాళ్లు, చేతులకు దెబ్బలు, కుక్కకాటు, బోన్స్, వెన్నపూస, పళ్లు ఎత్తునుండి క్రిందపడటం, విరగడం, అగ్నిప్రమాదం, రక్షణశాఖలో ఉన్నవారికి తుపాకి, మిలట్రీటాంక్‌లు, మిస్సైళ్ళ ప్రేలుళ్లు, వ్రణాలు, లాంటివి ఏర్పడతాయి. బ్లడ్‌ప్రషర్, గుండెజబ్బు, స్త్రీలకు అండా శయం లాంటి వాటికి సమస్యలు రావచ్చు. రక్తదోషాలుంటాయి. శిరోబాధలు, జ్వరాలు, పొంగు, మశూచి పట్ల జాగ్రత్త అవసరం. దేహశుభ్రత, వస్త్రశుభ్రత తప్పని సరి.

ఆహారం

వీరికి మాంసాహారం, చేపలు, బిర్యానీ వంటి హైకొలస్ట్రల్ ఫుడ్ అంటే ప్రీతి. దీనికి మద్యం తోడయితే చెప్పాలా? ఈ కారణంగానే రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయి ముందుగా బ్లడ్ ప్రెషర్ ఆపై హార్ట్‌ఎటాక్ వచ్చే ప్రమాదం ఉంది. కనుక తమ ఆహార అలవాట్లను నియంత్రించుకోవాలి. గ్రుడ్డులో పచ్చసొన తినకూడదు. తాజా కూరగాయాలు, ఆకుకూరలు, పప్పులు, దుంపలు శ్రేయస్కరం. ఉదయం టీ, కాఫీల బదులు పాలు త్రాగడం మంచి ఛాయిస్. ముఖ్యంగా వేళపట్టున ఆహారం తీసుకోవాలి. తరచు ఎర్రని పళ్లు తినాలి.

కుజ దేశం

కుజుడి దిక్కు దక్షిణం. దీన్నే యమస్థానం అని కూడా అంటారు. దక్షిణ దిక్కులో కూర్చుని ఉత్తర దిక్కును చూస్తూ పనిచేసుకోడం మంచి ఫలితాల్ని ఇస్తుంది. అలాగే దక్షిణ దిక్కునుంచి బయల్దేరి ఉత్తరదిక్కు వైపుకు ప్రయాణం ప్రారంభిస్తే కార్యాలు విజయవంతంగా సాగుతాయి.

కుజ రత్నం

కుజగ్రహ రత్నం ఎర్రని పగడం. కుజగ్రహదోష నివృత్తికి, కార్యసిద్ధికి బాగా పరీక్షించిన పగడాన్ని ఉంగరంలోగాని మెడగొలుసులోగాని ధరించాలి. దీని మూలంగా ఎన్నో లాభాలు కలుగుతాయి. ఎన్నో విజయాలు సిద్ధిస్తాయి.

కుజవర్ణం

కుజవర్ణం ఎరుపు. ఆకర్షించే ఎర్రని ఎరుపు. ఈ రంగులో వస్త్రాల్ని, ఆభరణాల్ని

ధరించాలి. సెకండరీగా గులాబీ వర్ణం, పింక్ కూడా బావుంటాయి. అదృష్టం కలగ చేస్తాయి. విప్లవానికి సూచికగా ఎరుపు జెండా వాడడం గమనించే ఉంటారు.

అనుకూల తేదీలు

1,10,19,28 3,12,21,30, 9,18,27 తేదీల్లో చేసే పనులు వీరికి కార్యానుకూలతను ఇస్తాయి. ఈ తేదీలలో మొదలుపెట్టిన ఏ పనైనా వీరికి విజయాన్ని ఇస్తుంది. కళాసంబంధ పనుల్ని 7,16,25 తేదీల్లో చేయవచ్చు.

ప్రతికూల తేదీలు

2,11,20,29 4,13,22,31, 8,17,26 6,15,24 తేదీలు ప్రతికూలంగా ఉంటాయి. ఈ తేదీల్లో ఏ పనులు మొదలుపెట్టక పోవడమే మంచిది.

అదృష్ట ఆధార సంఖ్యలు - అదృష్ట పేరు సంఖ్యలు

జన్మసంఖ్య 9 - ఆధార సంఖ్య 1

ఇది కుజ (9) సూర్య (1) అదృష్ట కాంబినేషన్. కుజ సూర్యులు గ్రహపరంగా మంచి స్నేహితులు. వీరి కలయిక ఏ రంగంలోనైనా విజయాన్ని ఇస్తుంది.

(ఎ) తబలా వాయిద్య మాంత్రికుడు జాకిర్ హుస్సేన్ 9-3-1951=28=1 ఆధారసంఖ్య. తబలా ఒక సనాతన భారత వాయిద్యం. మిక్కిలి ప్రశస్తి కలది. ఏ పాటలోనైనా ఈ వాయిద్యం ఉంటుంది. ఈ వాయిద్యాన్ని మాస్టర్ చేసిన కళా ఉద్దండుడు జాకిర్ హుస్సేన్. తాజమహల్ టీ ఎడ్వర్టైజ్‌మెంట్‌లో మరింత హైలెట్ అయ్యారు. దేశవిదేశాల్లో ప్రదర్శన లిచ్చారు.

Jakir Hussain 7 + 24 = 31 = 4.

(బి) కర్ణాటక బిజెపి మాజీ ముఖ్యమంత్రి బి.ఎస్. యడ్యూరప్ప 27-2-1943=28=1 కర్ణాటకలో యడ్యూరప్ప ఆ పదవికి ఎంపిక కావడం, ఆ పదవిలో కొనసాగడం ఆషామాషీగా జరుగలేదు. దినదిన గండం, నూరేళ్లాయుష్షు. ఒక బలమైన సామాజిక వర్గ నాయకుడు కావడంతో కొంతకాలం నిలదొక్కుకున్నాడు. సంఖ్యాశాస్త్రాన్ని నమ్మేవాడని, న్యూమరాలజీకి అనుగుణంగా పేరులో స్పెల్లింగ్ మార్చుకున్నాడని అంటారు. మంచిదే కదా! ఒక రాష్ట్ర సిఎం పదవి అంటేమాటలా? గోల్డెన్ ఛాన్సే కదా! ఎంతమందిని వరిస్తుంది. ఈ అదృష్ట రాజకీయ యోగం?

B S Yadurappa 2 + 3 + 32 = 37 = 9

జన్మసంఖ్య 9 - ఆధారసంఖ్య 2

కుజ (9) చంద్ర (2) తత్వాలు పరస్పర విరుద్ధమైనవి. ఒకటి నిప్పు. మరొకటి నీరు. కాని తీరాకళారంగం వచ్చేటప్పటికి కుజుడు కేతువు అవుతున్నాడు. చంద్రుడితో కలసి కళావిజయాల్ని ఇస్తున్నాడు.

(ఎ) ప్రముఖ సినీహీరో ప్రిన్స్ మహేష్‌బాబు 9-8-1974=38=11=2. నటశేఖర కృష్ణ నటవారసుడెవరంటే మహేష్‌బాబు పేరునే చెప్పాలి. అతడు, ఒక్కడు, పోకిరీ, దూకుడు, బిజినెస్‌మాన్ ఇలా ఎన్నో సూపర్ డూపర్ హిట్లు. తెలుగువెండి తెరకు దొరికిన అదృష్టం ఈ యంగ్ హీరో.

Mahesh Babu 23 +11 34 = 7

(బి) తొలి మహిళా పోలీస్ ఐ.పి.ఎస్. ఆఫీసర్ కిరణ్‌బేడి 9-6-1949=38=2 ఆధారసంఖ్య. పైన కుజుడు కేతువు అవడాన్ని చూసారు. ఇప్పుడు చంద్రుడు కూడా కేతువు అవడాన్ని చూడండి. అందుకే ఈ లేడీ పోలీస్ బాస్ నేరస్తుల గుండెల్లో సింహస్వప్నం అయింది. తన అసమాన ధైర్య సాహసాలతో ఆ పదవికే వన్నెతెచ్చి 'మెగాసెసె' అవార్డ్ అందుకుంది.

Kiran Bedi 11+12=23=5

ఆమె యదార్థగాథ ఆధారంగా విజయశాంతి నటించిన కర్తవ్యం సినిమా సూపర్ డూపర్ హిట్‌కావడం, ఆమెకు లేడీ అమితాబ్ అనే పేరు రావడం ఎవ్వరూ మర్చిపోయి ఉండరు.

జన్మసంఖ్య 9 - ఆధార సంఖ్య 3

ఇది 9 (కుజ) 3 (గురు) సూపర్ కలయిక. కుజ గురులు మిత్రులు. కుజుడిది సైన్యం, సైనాధిపత్యం. గురువుది మంత్రి, మంత్రాంగం, మేధావి. అందుకే వీరిది ఒక అదృష్ట గ్రహ కలయిక.

(ఎ) మాజీ భారత ప్రధాని దేవెగౌడ 18-5-1933=33=3 ఆధారసంఖ్య. అదృష్టవంతుడ్ని ఏదీ ఆపలేదంటారు. అలాంటి చిత్రమైన రాజకీయ పరిస్థితుల్లో అందలం ఎక్కిన కర్ణాటక రాజకీయవేత్త.

Deve Gowda 20 + 21 = 41=5.

(బి) సోనియాగాంధి అల్లుడు రాబర్ట్ వాద్రా 18-5-1969=39=3 ఆధార సంఖ్య. ఇదీపై యోగం లాంటిదే. ప్రియాంక గాంధితో ప్రేమవివాహం ఆయనను అదృష్టవంతుడ్ని చేసింది.

Robert Vadra 22 + 14 = 36 = 9

జన్మసంఖ్య 9 - ఆధారసంఖ్య 4

కొత్త విషయాలు కనుగొనడానికి తద్వారా మానవులకు సేవ చేయడానికి ఈ కాంబినేషన్ తోడ్పడుతుంది. 9 (కుజ) 4 (రాహు) పరస్పర విరుద్ధ గ్రహ సంఖ్య లైనప్పటికీ, ఈ రెండు గ్రహాలకూ సూర్యుడితో ఉన్న అనుబంధం కొన్ని సందర్భాల్లో మంచి యోగాల్ని కలిగిస్తుంది.

(ఎ) టెలిగ్రాఫ్ వ్యవస్థ కనుగొన్న సామ్యూల్ మోర్స్ 27-4-1791=31=4 ఆధారసంఖ్య.

Samuel Morse = 22 + 21 =43 =7

(బి) ప్రముఖ సినీదర్శకుడు వి.వి.వినాయక్ 9-10-1974=31=4 ఆధార సంఖ్య. ఇక్కడ '9' సంఖ్య '7' గా మారి కళావిజయాల దిశగా మళ్లించింది ఆధారసంఖ్య '4' ఎలాగూ ఛాయగ్రహం కనుక సినీ గ్రహమే! చిరంజీవికి 'ఠాగోర్' బన్నీకి బద్రినాథ్, చెర్రీకి నాయక్ హిట్లు ఇచ్చాడీసక్సస్‌పుల్ దర్శకుడు. వెంకటేష్‌కి లక్ష్మి, జూనియర్ ఎన్టీఆర్‌కు అదుర్స్ ఇలా చెపుతూ పోతే ఎన్నో.

V V Vinayak 66 + 17 =29 = 2

జన్మసంఖ్య 9 - ఆధారసంఖ్య 5

9 (కుజ) 5 (బుధ) గ్రహ కాంబినేషన్. కుజ అగ్నిశక్తికి, బుధ వాయుశక్తి కొన్ని సందర్భాల్లో బ్రహ్మాండమైన ఫలితాల్ని ఇస్తుంది. ఇది ఒక లక్కీ కాంబినేషన్. సినీరంగంలో అయితే కుజుడు కేతువు అవుతాడు. బుధుడు కళామూర్తి అవుతాడు. సినీరంగంలో విశేషాదరణ.

(ఎ) డైలాగ్ కింగ్ సాయికుమార్ 27-7-1960=32=5. సాయికుమార్ వాయిస్ ఆయనకో గ్రేట్ ఎస్సెట్. ఎంతోమంది హీరోలకు గాత్రదానం చేసారు. ఆయన కర్ణాటకలో చేసిన అగ్ని పోలీసాఫీసర్ పాత్ర ఆయడ్ని గొప్పగా ఎలివేట్‌చేసి, పరిశ్రమలో సుస్థిరంగా నిలబెట్టింది.

Sai Kumar 5 + 15 = 20 = 2

(బి) సుప్రసిద్ధ హిందీ ఏక్షన్‌హీరో అక్షయ్‌కుమార్ 9-9-1967=41=5 ఆధార సంఖ్య. కేవలం తన ఫైట్స్‌తో సినీ ప్రేక్షకుల్ని మెప్పించడానికే పుట్టాడా అన్పిస్తాడు. ఈ పైటింగ్ హీరో! ఇతడి చిత్రాలు బాక్సాఫీసులో బ్లాక్ బస్టర్స్! పారితోషికం కూడా అదే రేంజ్‌లో తీసుకుంటాడు. ప్రముఖ హిందీ హీరో రాజేష్‌ఖన్నా అల్లుడు.

Akshay Kumar 13 +15 = 28 = 1

జన్మసంఖ్య 9 - ఆధారసంఖ్య 6

9(కుజ) 6 (శుక్ర) సంఖ్యల కాంబినేషన్ కళారంగంలో విజయాలనిస్తుంది కాని ఎదో ఒక సమస్య కూడా వీరిని వెన్నాడుతుంది. అనాలోచితంగా,దుడుకుతనంతో చేసే కొన్ని పనులు వీరికి విరుద్ధ ఫలితాల్నివ్వడం గమనించాలి.ప్రేమ వ్యవహారాలు బెడిసి కొడతాయి.

(ఎ) బాలీవుడ్ మస్క్యులర్ హీరో సల్మాన్‌ఖాన్ 27-12-1965=33=6 ఆధార సంఖ్య. మైన్ ప్యార్‌కియా చిత్రం నుండి మొన్నటి దబాంగ్, ఏక్‌థా టైగర్, వరకు ఈ కండల వీరుడి సినీ ప్రయాణం సక్సస్‌గానే కొనసాగుతుంది. ఎటోచ్చీ, కొత్తలో

ఐశ్వర్యరాయ్‌తో ప్రేమాయణం ఆ పై క్రైత్రినాకైఫ్‌తో సహజీనవం ఏదీ కలసిరాలేదు. మద్యం, రాష్ డ్రైవింగ్, జంతువేట మీద మక్కువ ఈయన్ని ఇరకాటంలో పడవేసి కొన్నాళ్లు జైలుపాలు చేసాయి. 'నా ప్రేమ నిలకడగా ఉండదు. తరచు మారిపోతూ ఉంటుంది. అని చెప్పే ఈ కథానాయకుడు '49' ఏళ్ల ప్రాయంలో కూడా పెళ్లి ఊసు ఎత్తడం లేదు. Salman Khan 17 +13 =30 = 3.

(బి) బాలీవుడ్ హీరో గురుదత్ 9-7-1925=33=6 ఆధారసంఖ్య. గురుదత్ కేవలం నటుడే కాదు. నిర్మాత, దర్శకుడు కూడా. సక్సస్‌పుల్ చిత్రాలు నిర్మించి, నటించాడు. 'చౌదనీ కాచాంద్', లాంటి ప్రేమ కళా కావ్యాల్ని వెండితెరపై సృష్టించాడు. ఎంతో ఉజ్వల భవిష్యత్తున్న గురుదత్ ప్రేమ కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడంటారు. అందాలనటి వహిదా రెహమాన్‌తో ప్రేమాయణం అందుకు కారణంగా చెప్తారు.

Gurudutt 34 = 34 = 7

జన్మసంఖ్య '9' ఆధారసంఖ్య 7

9(కుజ) 7 (కేతు) గ్రహల కలయిక పోరాట పటిమను, కళారంగ విజయాల్ని, స్త్రీ లైతే పురుషుల నుండి, పురుషులైతే స్త్రీల నుండి ప్రమాదాల్ని, సంఘర్షణల్ని, హింసాత్మక మరణాల్ని ఇవ్వగలదు. చాలా జాగ్రత్తగా ఉండాల్సిన కాంబినేషన్.

(ఎ) మార్షల్ ఆర్ట్స్ యోధుడు బ్రూస్లీ 27-11-1940=25=7 ఆధారసంఖ్య. నా మూడవ పుస్తకంలో బ్రూస్లీ గురించి వివరంగా వ్రాసాను. అతడి ప్రారంభం, ఉన్నతి, మరణం అన్నీ! వీలైతే చదవండి. 'సాములన్నీ నేర్చుట చావుకొరకా? 'అన్న ప్రశ్న ఉదయిస్తుంది బ్రూస్లీ జీవితం చూస్తే! చైనా తండ్రికి, జర్మనీ తల్లికి పుట్టడం వల్ల ఆయన తాను నివసిస్తున్న హంకాంగ్ వదలి అమెరికా వెళ్లాల్సి వచ్చింది. అక్కడ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకొని, టివిషోలు చెయ్యడంవల్ల పేరు ప్రఖ్యాతులొచ్చాయి. ఎంటర్‌ది డ్రాగన్, సినిమా సక్సస్ బ్రూస్లీకి మేలు చేసిందా, కీడు చేసిందా చెప్పలేని పరిస్థితి. చైనా షావులిన్ టెంపుల్ మార్షల్ ఆర్ట్స్ గురువుల కోపానికి ఈ కుంగ్‌ఫూ యోధుడు గురికావడంలో అర్థం లేదు. కర్ణుడి చావుకు చాలా కారణాలన్నట్టు ఒక సినీనటి ఇంటిలో ఆయన చనిపోడం కూడా మిష్టరీగానే మిగిలిపోయింది. చేదు నిజమల్లా బ్రూస్లీ ఇక భూమ్మీద మిగల్లేదనే.

Brucelee = 31 = 4.

పేరు బేడ్ వైబ్రేషన్‌లో ఉంది.

(బి) సినీహీరోయిన్ నయనతార 18-11-1985=43=7 ఆదారసంఖ్య. సినీ నటనలో ఈమె మేటి. తొలిచిత్రం 'చంద్రముఖి'లోనే మెరుపులా మెరిసింది. ఆమె ఫిలిం ఎంట్రీకి రజనీకాంత్ కారణమంటారు. ఎన్నో సక్సస్‌పుల్ చిత్రాల్లో నటించింది. మొహమాటం లేకుండా నచ్చిన పారితోషికం తీసుకుంది. ఎందుకో తేలీదు, ప్రేమ

వ్యవహారాలలో ఈమె పేరును జత చేస్తున్నారు. కొన్నాళ్లు హీరో శింబు, మరి కొన్నాళ్లు కొరియాగ్రాఫర్ హీరో ప్రభుదేవాతో ఎన్నో కథనాలు పత్రికల్లో టివిలలో వచ్చాయి.

Nayana Thara 14 +13 = 27 = 9

జన్మసంఖ్య 9 ఆధార సంఖ్య 8

9(కుజ) 8 (శని) కాంబినేషన్‌లో ఉన్న విచిత్రం ఈ రెండు గ్రహాలు కూడా మరో రెండు ఛాయాగ్రహాల లక్షణాల్ని స్వీకరిస్తాయి. కుజుడు కేతు లక్షణాల్ని, శని రామ లక్షణాన్ని పొందగలడు. దానినే శనివత్ రాహు, కుజవత్ కేతు అంటారని ఇది వరకే మనవి చేసాను. లేకపోతే ఒక వ్యక్తిలో కళారంగంలో ఇన్ని ఘన విజయాల్ని సాధించడమేమిటి? తన అసమాన చాతుర్యంతో, సమయస్ఫూర్తి సంభాషణలతో సన్నివేశాల్ని అనుసంధానం, చేసి అంతగొప్పగా రక్తి కట్టించడం ఏమిటి? ఛాయా గ్రహలుగా రాహు కేతువులు కళారంగంలో అద్భుతాన్ని సృష్టిస్తారని చెప్పడానికి ఈ కళాలక్ష్మి ఒక గొప్ప ప్రతిభావంతమైన ఉదాహరణ. ఆమె మన తెలుగింట ఆడ పడచు సినీనటి ప్రస్తుత టివి ఏంకర్ సుమ కనకాల. పుట్టింది కేరళ రాష్ట్రంలోనైనా మెట్టింది ఆంధ్రరాష్ట్రం. మరోవైపు అత్తమామలు మధు ఫిలిం ఇన్స్‌ట్యూట్ హైద్రా బాద్‌లో నడుపుతూ కొత్తనటుల్ని తయారుచేస్తున్నారు. రాజీవ్ కనకాలను సుమ ప్రేమించడం బుల్లితెర అదృష్టం. ఉదయం నుండి రోజూ రాత్రి 12 గం॥ల వరకు నిర్విరామంగా పనిచేస్తుంటూనే ఉంటారంటారు. ఎన్ని మేకప్‌లువేయాలి. ఎన్ని కాస్ట్యూమ్‌లు మార్చాలి? ఎన్ని స్టూడియోలు తిరగాలి? ఏ ఎపిసోడ్‌లోను ఆమె అలసిపోయినట్టే కనిపించదు. స్వంత బేనర్‌లో 'కెవ్వుకేక' పెట్టించింది.

(ఎ) తెలుగు టివి ఏంకర్ క్వీన్ సుమ 27-6-1973=35=8 ఆధారసంఖ్య.

Suma 14 = 5

(బి) పరుగులరాణి పి.టి.ఉష 27-6-1964=35=8 ఆధారసంఖ్య. క్రీడా రంగంలో తిరుగులేని కేరళ తేజం ఈమె. పరుగుల రంగంలో భాతర ఖ్యాతిని ప్రపంచంలో ఇనుమడింప చేసింది. రాష్ట్ర, దేశ, ఆసియా స్థాయినుండి ప్రతిష్మాత్మక అంతర్జాతీయ క్రీడా వేదిక ఒలింపిక్స్‌కు తీసుకెళ్లింది. తనకింత బాసటగా నిలచిన కోచ్‌నే ప్రేమ వివాహం చేసుకుందంటారు. భావి పరుగువీరుల్ని తయారు చేస్తు స్వంత క్రీడా సంస్థ నడుపుతోంది. తన నిరుపమాన సేవలకు భారత ప్రభుత్వం కేరళ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎన్నో అవార్డులు రివార్డులు అందుకుంది. పద్మశ్రీ అవార్డు ఈమెను వరించింది.

P T Usha 8 + 4 15 = 27

పేరు పుట్టిన తేది అద్భుత మేచింగ్ అంటే ఇదే.

జన్మసంఖ్య 9 ఆధారసంఖ్య 9

ఇది డబల్ కుజ సంఖ్యా వైబ్రేషన్‌లో ఉంది. అంటే డబల్ కేతు లక్షణాల్ని కలిగి ఉంటుంది. పూలతో అందరూ పూజ చేస్తారు. స్త్రీలైతే సిగలో అలంకరించు కుంటారు. అదే పూలు శవపేటిక మీద కూడా చల్లుతారు. ఇది ఇన్ని విధాలా ఉప యోగం. మొదటి రెండు సందర్భాలు మంగళకరం. మూడోది విషాదం.

(ఎ) ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రా 18-7-1982=36=9 ఆధారసంఖ్య. సినిమాలరీత్యా వరుస అవకాశాలు, హిట్లు సాధిస్తోంది ఈ అందాల తారామణి. మొన్నటి క్రిష్ 3, జంజీర్ రిమేక్‌లో మన రామ్‌చరణ్‌తేజ సరసనా మెరిసింది. శరీరాన్ని స్లిమ్‌గా ఫిట్‌గా ఉంచుకొనే మంత్రం ఆమె నుండే నేర్చుకోవాలి.

Priyanka chopra 21 + 26 = 47 = 2

(బి) గజదొంగ వీరప్పన్ 18-1-1952=27=9 ఆధారసంఖ్య. కర్ణాటక, తమిళనాడు బోర్డర్ సత్యమంగళ అడవులు ఇతడి అడ్డా. ఆ అడవిలో అణువు అణువూ ఇతడికి సుపరిచితం. ఈ అడవులు గంధపు చెట్లకు ప్రసిద్ధి. మార్కెట్లో వాటి వెల అపూర్వం. ఎన్నో సౌందర్య సాధనాల్లో, సబ్బుల్లో ప్రపంచ వ్యాప్తంగా వాడతారు. వీటి లభ్యత తక్కువ కనుక గిరాకీ ఎక్కువ. కోట్లాది వ్యాపార లావాదేవీలు జరుగుతాయి కనుకనే ఈ ఫారెస్ట్ గోల్డ్ మీద కన్నేసి అతడు చేసిన దుర్మార్గాలు, దురాగతాలు, హత్యలు లెక్కలేనన్ని, ఎన్నో ఏళ్లు ఉభయ రాష్ట్రాల పోలీసుల్ని, ఫారెస్ట్ అధికారుల్ని ముప్పుతిప్పలు పెట్టాడు. ఒక టాప్ మోస్ట్ తెలుగు అటవీ అధికారిని నిర్దాక్షణంగా చంపేసాడు. ఇతడి మీద లెక్కలేనన్ని సినిమాలు తీసారు. ముఖ్యంగా కర్ణాటక చలనచిత్ర రారాజు కన్నడ కంఠీరవ రాజ్‌కుమార్ కిడ్నాప్ ఉదంతం అప్పట్లో బిగ్ సెన్సేషన్. ఈ గజదొంగ చెరనుండి బయట పడేందుకు కోట్లాది రూపాయలు చేతులు మారాయంటారు. నూరు గొడ్లను తిన్న రాబందు ఒక గాలివానకు కూలినట్టు ఈ గజదొంగ చివరకు పోలీస్ కాల్పుల్లో మరణించాడు.

Veerappan = 41 = 5

కుజ సంఖ్యల్లో పుట్టిన వారికి ఏ పేరు సంఖ్యలో పేరు పెడితే అదృష్టం వరిస్తుంది ?

(ఎ) ఒకటో సంఖ్య (రవి సంఖ్యల్లో) పేరు పెట్టుకోవచ్చు. నేమ్ కరక్సన్ చేపట్టవచ్చు. ప్రభుత్వ ఉద్యోగాలు పోలీస్, ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, రక్షణ రంగాల వారికి పదోన్నతులు లభిస్తాయి. ఎంతో గుర్తింపు, ప్రభుత్వ బిరుదులు, సన్మానాలకు పాత్రులవుతారు. సివిల్ సర్వీసెస్ లాంటి ఉన్నతోద్యోగాల్లో టాపర్ లవుతారు.

(బి) మూడోసంఖ్య (గురుసంఖ్యల్లో) పేరు పెట్టుకోవచ్చు. మేధాపరమైన, మంత్రాంగ పరమైన ఉద్యోగాల్లో చక్రం తిప్పుతారు. ప్రభుత్వ కార్యదర్శులుగా, హోమ్ సెక్రటరీలుగా, విదేశీ ఎంబాసిడర్లుగా, ప్రభుత్వ సలహాదార్లుగా పదోన్నతులు

పొందుతారు. రాష్ట్ర దేవాలయ, విద్యా సంస్థలలో టాప్ పొజిషన్ చేరుకుంటారు. ఐ ఎఫ్ఎస్ (ఇండియన్ ఫారిన్ సర్వీస్) రాంక్ వరిస్తుంది. ప్రభుత్వ, ప్రయివేట్ ఎడ్యు కేషనల్ ఇన్స్టిట్యూట్లకు బాస్లవుతారు. ప్రెషర్స్ ఆయారంగాల్లో ఉద్యోగప్రాప్తి పొందు తారు.

(సి) పోలీస్, ఆర్మీ, నేవీ, ఎయిర్ఫోర్స్,ఫైర్ రక్షణరంగాల్లోకి రావడం జీవితాశ యంగా గలవారు 9వ సంఖ్య (కుజసంఖ్య)లో పేరు పెట్టుకోవచ్చు. ఆల్రెడీ పేరున్న వాళ్లు ఈ సంఖ్యలోకి నేమ్ కరక్సన్ చేపట్టవచ్చు.

అదృష్టకాలం

కుజగ్రహానికి మేషరాశి అద్భుతమైనది. ఈ రాశి పీరియడ్ 21 మార్చి - 20 ఏప్రిల్. సెకండరీగా మిత్రుడు సూర్యుడు సొంతిల్లు సింహరాశి మంచి చేస్తుంది. ఈరాశి పీరియడ్ 23 జూలై-23 ఆగస్టు కాలం. అలా అని కుజుడికి మరో మంచి మిత్రుడు గురువును విస్మరించకండి. ఆయన స్వంత ఇల్లు ధనస్సురాశి. ఈ రాశి పీరియడ్ 22 నవంబర్ 23 డిసెంబర్ కాలం. ఈ పీరియడ్స్లో పనులు తలపెట్టి మంచి లబ్ధి పొందండి.

అదృష్ట దినాలు

ఆదివారం, మంగళవారం, గురువారం వీరి అదృష్టదినాలు. మిగిలిన దినాలు అంతమంచి ఫలితాన్ని ఇవ్వవు.

మేరేజ్ పొంతనలు

1,10,19,28, 3,12,21,30 9.18,27 తేదీల్లో పుట్టిన వారిని నిరభ్యంత రంగా పెళ్లి చేసుకోవచ్చు. 2,11,20,29, 4,13,22,31 5,14,23, 8,1726 తేదీల్లో పుట్టినవారితో పెళ్లి పొంతన బాగోదు.

ముఖ్య సంభవాలు జరిగే వయస్సు

9,18,27,36,45,54,63,72(కుజ) 3,12,21,30,39,48,57,66,75 (గురు) 10,19,28,37,46,55,64,73 (సూర్య) సంఖ్యలు వయసులో వచ్చినపుడు ముఖ్య సంఘటనలు జరుగుతాయి. జీవితంలో ముఖ్యమైన పనులు చేయడానికి అనుకూలంగా ఉంటాయి.

గ్రహప్రీతి

కుజగ్రహాన్ని శివపుత్రుడు కుమారస్వామి సృష్టించాడని చెప్పుకున్నాం. శక్తికి మారుపేరు, దేవసేనాని. సంతాన కారకుడు, వల్లీ, దేవసేనల మనోరధుడు, అయిన సుబ్రమణ్య స్వామిని భక్తితో ఆరాధించి మంగళవార వ్రత నియమాలతో భక్తి శ్రద్ధలతో చేసి పాలాభిషేకం సమర్పిస్తే, సంతానం కలుగుతుంది. ఋణబాధలు తొలగుతాయి. మనసులో ఉన్న కోర్కెలు నెరవేరుతాయి. రామభక్తాగ్రేశ్వరుడు హనుమంతుడూ అంతటివాడే, భూత, ప్రేత, పిశాచ బాధల్ని తొలగిస్తాడు. కుంకుమార్చన, తమలపాకు

పత్రిపూజ ఈ దేవుడి కిష్టం. వీరిద్దరీన నిత్యం ఆరాధించాలి. మంగళవారాలు వీరి ఆలయ సందర్శన చేసి భక్తితో పూజించాలి.

కుజ సంఖ్యా విషాదాలు

18-1-1952లో పుట్టిన 'వీరప్పన్' నెగిటివ్ వృత్తి చేపట్టాడు. గంధపు చెక్కల స్మగరయ్యి దురాగతాలు సాగించాడు. ఎన్నాళ్లు తప్పించుకొని తిరిగినా చివరకు సిట్ స్పెషల్ పోలీసుల తుపాకి కాల్పులకు గురై చనిపోయాడు. విశాఖపట్నంలో 18 జనవరిలో పుట్టిన నా పరిచయస్తుడొకరు కేంద్రప్రభుత్వంలో చిరుద్యోగి. అదనంగా 11లక్షల టర్నోవర్‌తో వడ్డీ వ్యాపారం చేసేవాడు. భార్య, పిల్లలు, మంచి ఆస్తి పాస్తులున్నా పరాయిస్త్రీ వ్యామోహంలోపడ్డాడు. నేను స్నేహపూర్వకంగా హెచ్చరించినా నామాట వినలేదు. ఆ పరస్త్రీ కారణంగానే ఆత్మహత్య చేసుకొని జీవితాన్ని అర్ధాంతరంగా ముగించాడు.

18-7-1972 లోపుట్టిన అసమాన సౌందర్యవతి సినీనటి సౌందర్యకి రాజకీయాలతో ఏ పని? ఆమె హీరోయిన్‌గా 'పీక్' దశలో ఉన్నప్పుడు ఒక రాజకీయ ఎన్నికల ప్రచారంకోసం సోదరుడితో హెలికాప్టర్ ఎక్కింది. దురదృష్టవశాత్తూ హెలికాప్టర్ కూలిపోడం ఆమె, ఆమె సోదరుడు ఆ మంటల్లో మసై పోవడం నిమిషాల్లో జరిగిపోయాయి. పండంటి భవిష్యత్తు క్షణాల్లో మసక బారింది.

18 మేలో పుట్టిన ప్రముఖ హాస్యనటుడు, కమెడియన్ హీరో చలం మరణానికి త్రాగుడు కారణం అంటారు.

18-7-1918లో పుట్టిన దక్షిణాఫ్రికా నల్లసూరీడు నెల్సన్‌మండేలా చేసిన తప్పిదమల్లా అక్కడి జాత్యాహంకార తెల్లజాతీయుల ప్రభుత్వం తమ వారి హక్కులు కాలరాస్తున్నారని బహాటంగా చెప్పడమే. అందుకు ప్రతిఫలంగా 27 ఏళ్లు కారాగారంలో మగ్గాల్సి వచ్చింది. ఆ తర్వాత ప్రభుత్వ పగ్గాలు ఆయన చేతికొచ్చినా ఎన్నో వివాదాలు చుట్టు ముట్టాయి. భార్యతో గొడవలొచ్చాయి. ఇటీవలే మరణించారు.

18-9-1950లో పుట్టిన డా. విష్ణువర్దన్ ప్రముఖ కన్నడ సినీ మేటి హీరో. ఎన్నో చిత్రాల్లో అద్వితీయంగా నటించి మంచిపేరు ప్రఖ్యాతులు, అవార్డ్, రివార్డ్‌లు సాధించారు. అయితే నాగవల్లి ప్రేతాత్మ సినిమాల్లో నటించడం ఆయన ప్రాణం మీదకు వచ్చిందా? నాగవల్లి ఆత్మ తన పాత్ర కన్నడ సినిమాలో పోషించిన సినీ నటి సౌందర్యను కూడా బలితీసుకుందా? అన్న ఆసక్తికరమైన చర్చ ఆ రాష్ట్ర పత్రికల్లో వచ్చింది. ఏది ఏమైనా విష్ణువర్ధన్ మృతి కూడా మిష్టరీగానే ఉంది.

9-12-1946లో పుట్టిన సోనియాగాంధీ భర్త రాజీవ్‌గాంధిని పెరుంబుదూర్ ధాను బెల్ట్‌బాంబు ప్రేలుడుతో కోల్పోయారు.

9-7-1938లో పుట్టిన హిందీ ప్రముఖ అవివాహిత హీరో సంజీవ్ కుమార్ హఠాత్తుగా హృద్రోగంతో మరణించారు. షోలే చిత్రంలో చేతులు కోల్పోయిన పోలీస్

ఆఫీసర్ పాత్రలో గొప్పగా జీవించారు. నిజజీవితంలో అప్పటికి ఇంకా వివాహం కాని డ్రీమ్‌గర్ల్ హేమామాలినిని ప్రేమించి, ఆమెకు తనప్రేమ తెలియజేసాడంటారు. ఆమెతో ఆయనచేసిన 'సీతా ఔర్‌గీతా' సినిమా అప్పట్లో సూపర్ సెన్సేషనల్ హిట్. కాని హేమామాలిని అతడి ప్రేమను అంగీకరించలేదు.

9-7-1925లో పుట్టిన హిందీ హీరో గురుదత్ సినీగాయని గీతాదత్ భర్త. ప్రముఖ నటి వహీదా రహెమాన్‌తో ప్రేమాయణం, మితిమీరిన త్రాగుడు వ్యసనంతో ఆయన అర్ధాంతరంగా చనిపోయాడంటారు.

27-11-1940లో పుట్టిన ప్రముఖ మార్షల్ ఆర్ట్స్ హీరో బ్రూస్లీ 'ఎంటర్‌ది డ్రాగన్' చిత్ర ఘనవిజయంతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తించబడ్డాడు. ఆ చిత్రంలో మార్షల్ ఆర్ట్స్ ప్రేరణతో ఎన్నో ఆత్మరక్షణ విద్యా శిక్షణ కేంద్రాలు వెలిసాయి. 'గేమ్ ఆఫ్‌డెత్' చిత్ర నిర్మాణ సందర్భంగా రేమండ్ చో అనే నిర్మాతతో చర్చలు జరుపు తున్నప్పుడు ఆ చిత్ర హీరోయిన్ 'బెట్టీటింగ్' ఇంట్లో ఆయన మిష్టరీగా 20-7-1973లో చనిపోడం, ఇప్పటికీ ఎవరూ జీర్ణించుకోలేని చేదునిజం. '33'ఏళ్ల చిన్నవయసుకే ఈ కుంగ్‌ఫూ ధృవతార నేలకూలిపోయింది.

27-6-1971లో పుట్టిన నేపాల్ యువరాజు దీపేంద్ర ఒకరోజు రాత్రి కుటుంబ సభ్యులతో భోజనం సమయంలో అందర్నీ పిచ్చి పట్టినట్టు కాల్చి చంపడం నేపాలీయులు ఎప్పటికీ మర్చిపోలేరు.

కుజ సంఖ్యల్లో పుట్టిన తేదిల విడి ఫలితాలు

జన్మసంఖ్య 9

పోరాటతత్వంగల కుజసంఖ్య ! జీవిత పధాన వీరు రాజీపడరు. జీవితం పోరాటమయంగా ఉంటుంది. జీవితం ప్రధమాంకం కష్టాల మయం. చాలామందికి చదువుసరిగ్గా సాగదు. మరికొంతమంది చిన్నవయసులోనే ఇల్లు వదలాల్సి వస్తుంది. బయట ప్రపంచంలో ఒంటరిగా బ్రతకాల్సి వస్తుంది. వీరికి సాహసాలు, ఫైట్స్, అడ్వంచర్లంటే చాలా ఇష్టం. వాహనాలు స్పీడ్‌గా నడుపుతారు. గుర్రపు స్వారి మరి కొందరికి ఇష్టం. వీరికి పోలీసు ఉద్యోగాలంటేప్రీతి. సినీరంగంలోకి వస్తే ఏక్సన్ సన్నివేశాల్లో విశేష ప్రతిభ కనబరుస్తారు. వీరిలో చాలామంది బోర్న్‌లీడర్స్. కార్మిక, ప్రజానాయకత్వం వహిస్తారు. ప్రాక్చర్లు, ప్రమాదాలతో, ఆక్సిండెంట్లతో వీరి జీవితం సాగుతుంది. ప్రేమ వ్యవహారాలంటే ఆసక్తి. ప్రేమించిన స్త్రీని పెళ్లాడ్డానికి శాయశక్తులా ప్రయత్నిస్తారు. కుటుంబంలో తమను అందరూ గుర్తించాలని, తమకు విలువ ఇవ్వాలని, భావిస్తారు. దేనిలోనూ కాంప్రమైజ్ కావడం ఇష్టం ఉండదు. ఒకరి ఆధిపత్యంలో ఉండడానికి మనసొప్పదు. స్త్రీలైనా ఇంతే. బోలెడన్ని ఇండిపెండెంట్ భావాలు. ప్రేమించిన వ్యక్తిని పెళ్లాడ్డానికి ఎడ్వంచర్స్ చేస్తారు. ఎవర్నీ లెక్కచెయ్యరు. వీరికి రాజకీయ, పోలీస్ రంగాలు అనువైనవి. వీటిలో ట్రెండ్ సెట్టర్స్ అవుతారు.

నిరుపమాన గట్స్ ప్రదర్శిస్తారు. ఐపిఎస్, డిఎస్పి, ఎస్.ఐ. కానిస్టేబుల్స్, ఆర్మీ, నేవీ వివిధ హోదాల్లో విస్తరించి ఉంటారు. ఇది చాలా పిక్యులర్ సంఖ్య.

9-12-1946లో పుట్టిన సోనియాగాంధిది రాజీవ్‌గాంధితో ప్రేమవివాహం. ఈ వివాహ కారణంగానే ఆమె రాజకీయాల్లోకి వచ్చారు.

9 ఏప్రిల్‌లో పుట్టిన జయాబచ్చన్‌ది కూడా అమితాబ్ బచ్చన్‌తో లవ్ మేరేజ్. హీరో మహేష్‌బాబుది కూడా ఇదే బాట.

9-7-1930లో పుట్టిన ప్రముఖ సినీదర్శకుడు బాలచందర్ కమలహాసన్, రజనీకాంత్,ప్రకాష్‌రాజ్,సరిత లాంటి వారిని సినీరంగంలో నిలబెట్టిన గాడ్‌ఫాదర్.

9-7-1205లో పుట్టిన ముస్లిం చక్రవర్తులలో ఏకైక స్త్రీ పరిపాలకురాలు సుల్తాన్ రజియా! ఒక స్త్రీ సుల్తాన్ కావడం చరిత్రలోనే అరుదు.

జన్మసంఖ్య 18

1(సూర్య) 8(శని) పరస్పర శత్రువులు. వీరి కలయికలో ఉన్న ఈ కుజసంఖ్య వివాదాస్పదమైనది. కేతుసంఖ్యతో అనుబంధం ఉండడంవల్ల ఈ సంఖ్యాప్రవృత్తి రెండు విధాలా ఉంటుంది. ఒకటి రక్తిమార్గం. ఇది కాయిన్‌కు ఒకవైపు ఉన్నబొమ్మ. మరొకటి భక్తిమార్గం. ఇది కాయిన్‌కు మరోవైపున్న బొరుసు. యద్భావం తద్భవతి అన్నట్టు అది వీరి ఆలోచనా విధానం బట్టి ఆధారపడి ఉంటుంది.వీరిలో చాలామంది పరస్త్రీ కాంక్షతో ఉంటారు. ఇంట్లో ఇల్లాలు ఉన్నా దేనిపని దానిదే. వారి స్వార్థమే పరమావధి. డబ్బుకోసం ఏమైనా చేస్తారు. అన్నిరకాల ఉద్యోగాల్లోనూ, వ్యాపారాల్లోనూ వీరు విస్తరించి ఉంటారు. మరికొందరు దైవమార్గాన్ని అనుసరిస్తారు. ఇహలోక విషయాలు పట్టవు. మానవ శరీరంలో వున్న భక్తి కర్మయోగులు. మరికొంతమంది కళారంగంలో ఉంటారు. మరికొంతమంది రాజకీయ మార్గంలో ఉంటారు. మెటీరియల్ జీవితంలో ఏసారమైనా నిస్సారమని తెల్సుకునేటప్పటికే పరిస్థితులు చేజారిపోతాయి. ధనం, ఇహలోక సుఖాలు అశాశ్వతం. ముక్తిమార్గం శాశ్వతం. మహాత్ములు నడిచివెళ్లిన దారిని అనుసరించడం సర్వ శ్రేయస్కరం.

18-10-1978లో పుట్టిన సినీహీరోయిన్ జ్యోతిక (నగ్మాసోదరి) మంచి ఫామ్‌లో ఉన్నపుడే సినీజీవితం అశాశ్వతమని, కుటుంబ జీవితమే ఉన్నంతలో మెరుగని, తనను ప్రేమించిన సూర్యను పెళ్లి చేసుకొని జీవితంలో ఆనందంగా సెటిలై పోయింది. సినీరంగాన్ని వదిలేసింది.

18-11-1901లో పుట్టిన ప్రముఖ శాస్త్రీయ నృత్యకళాకారుడు వి.శాంతారాం సినిమాలు తీసాడు. వాటిలో కథానాయకుడిగా నటించాడు. జనక్ జనక్ పాయిల్ భజే అనే చిత్రం అప్పట్లో విజయం సాధించింది. విమల, జయశ్రీ, సంధ్య అనే ముగ్గురు ఆయన భార్యలు. ఈ ముగ్గురూ సినీతారలే.

ఎన్నో వందల ఏళ్ల క్రితం ఈ భూమిపై నడయాడి కాలగర్భంలో కలసిపోయిన అత్యంత భయంకరమైన రాకాసి బల్లుల్ని మనం తిరిగి చూడగలమనుకున్నామా? అది అసాధ్యం. కాని ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేసారు. 18-12-1946లో పుట్టిన హాలీవుడ్ దర్శకులు స్టీవన్ స్పిల్‌బర్గ్. జురాసిక్ పార్కు 1,2,3 చిత్రాల్లో వెండితెరపై వాటిని తిరిగి సృష్టించి మనిషి సృజనాత్మక శక్తికి పరిధులు లేవని రుజువు చేసారు.

18-2-1836లో పుట్టిన రామకృష్ణ పరమహంసలవారికి చేతులు జోడించి సాష్టాంగ నమస్కారం చేయాలి. కలకత్తా కాశీపూర్‌లో వారి స్వగృహం చూసే మహా భాగ్యం దక్కింది. ఆయన నిద్రించే శయ్య, పూజాసామాగ్రి అన్నీ చూసాను. అక్కడికి కొంతదూరంలో వారు పూజారిగా ఉన్న దక్షిణేశ్వర్ ఆలయం వుంది. వారు ప్రత్యక్షంగా దర్శించిన కాళీమాత విగ్రహాన్ని తదేక దృష్టితో దర్శించే భాగ్యం కలిగింది. ఆ ఆలయ ప్రాంగణం నిండా శివలింగాలే. వారి గృహ ఆవరణలో ఉన్న మామిడిచెట్టు క్రింద కూర్చుని వివేకనందులవారు తదేక దీక్షతో ధ్యానం చేసేవారట. ఆ చోటు దర్శించాను. మనసంతా అవ్యక్తమైన అలౌకికమైన భక్తి భావంతో నిండిపోయింది.

జన్మసంఖ్య 27

చంద్ర (2) కేతు (7) గ్రహ కాంబినేషన్‌లో ఉన్న కుజసంఖ్య. ఇది చాలా పవర్‌ఫుల్. వీరు ధరణిపై తమదైన ముద్ర ఖచ్చితంగా వేస్తారు. ఏ రంగంలో ఉన్నా వీరు సక్సస్ సాధిస్తారు. క్రీడారంగం, రాజకీయరంగం, శాస్త్రరంగం ఇలా ఎన్నో! అయితే అన్నిటికన్నా వీరు అధికంగా ప్రకాశించేది కళారంగంలో. ఈ కళాత్మక హృదయాల ఉన్నతి, అభివృద్ధి ఆశ్చర్యం గొలిపేలా ఉంటుంది. వీరు సదా విజయ తీరాలవైపు ప్రయాణం చేస్తూనే ఉంటారు. స్వంత నిర్ణయాలు మేలు చేస్తాయి. నిస్సందేహంగా ఇదొక అదృష్టసంఖ్య. సంపద, ధనం, ఆస్తిపాస్తులు, పేరు ప్రఖ్యాతులు వీరిని తప్పక వరిస్తాయి. పోరాటతత్వం వీరిని నడిపిస్తుంది. అయితే వీరిలో సైతం తమ ప్రత్యర్థుల్ని కుయుక్తులతో పడగొట్టే సాడిస్ట్ గుణం కొంతమందిలో ఉంటుంది. ఇతరుల ఉన్నతిని చూసి ఓర్వలేరు. కొంతమందికి స్త్రీల పట్ల అధిక ఆకర్షణ, వారితో వ్యవహారాలు శృతిమించుతాయి. కొంతమంది గాడ్‌ఫాదర్ల అండతో అందల మెక్కుతారు. ధనవంతురాలైన స్త్రీని ప్రేమించి పెళ్లాడి తమ ఆర్థిక భద్రతకు ధోకా లేదనిపించుకుంటారు.

ఎన్నో ఏళ్లక్రితం మాట. జేసుదాస్ పాటలంటే నాకు వ్యక్తిగతంగా చాలా ఇష్టం. కారణం శాస్త్రీయ సంగీతాన్ని క్షుణంగా అభ్యసించిన మధుర గళం వారిది. ఆ గొంతులో ఏ పాట విన్నా వీనుల విందే. ముఖ్యంగా భక్తిగీతాలు, అయ్యప్ప గీతాలు, ఆయన భక్తి పాటల కచేరీ విశాఖపట్నంలో జరుగుతుందని తెలిసి ఆ కార్యక్రమానికి వెళ్లాను. ఆ గాన గంధర్వం షరామామూలే. కాని ఆయనతో పాటు ఒక చిన్న అమ్మాయి కూడా పాడడాన్ని గమనించాను. వటుడింతై, ఇంతిత అన్నట్టు

ఆ అమ్మాయి ఎదిగి ఇప్పుడు గొప్ప మధురగాయని అయింది. జేసుదాస్ స్కూల్లోంచి వచ్చిన వారు సామాన్యులా? 27-7-1963లో పుట్టిన ఆ కలకంఠి మరెవరో కాదు. ప్రముఖ సినీ నేపథ్య అగ్రగాయని చిత్ర.

కొంతమంది తండ్రి గొప్ప పేరు నిలబెట్టడానికే పుట్టినట్టు ఉంటారు. టాలెంట్ అన్నది వంశపారంపర్యంగా రాదు. సిన్సియర్‌గా కష్టపడినపుడు, ఆ కష్టాన్ని వేలాది మంది గుర్తించినపుడు మాత్రమే అది సాధ్యం. ఆ చిత్రంలో నటన, యుద్ధ సన్నివేశాల్లో నైపుణ్యం ఆషామాషీ కాదు. గాలికన్నా వేగంతో నృత్యాలు చేయడం అంతకన్నా సులువు కాదు. "పుత్రోత్సాహము తండ్రికి, పుత్రుడు జన్మించినపుడె కలుగదు. జనులా పుత్రుని కనుగొని పొగడగా పుత్రోత్సాహము నాడు కలుగు" అన్నాడు. సుమతి. ఆ పుత్రోత్సాహం తండ్రికి కలిగించిన ఆ తనయుడు, మగధీరుడు. 27-3-1985లో పుట్టిన రామ్‌చరణ్‌తేజ!

27-5-1162 లో పుట్టిన మంగోలియన్ చక్రవర్తి చంఘీజ్ ఖాన్ గొప్ప సాహసి. యుద్ధవీరుడు, అతి కాముకుడు, నియంత. చైనా చక్రవర్తుల పాలిట సింహ స్వప్నం. 300 మంది భార్యలు, వందలాది ఉంపుడు గత్తెలు, 150మంది సక్రమ సంతానం, 1000 మంది అక్రమ సంతానం.

కుజుడు యుద్ధ గ్రహం

'9' సంఖ్యా ప్రాముఖ్యం మహాభారత యుద్ధంలో చూసాం. ఆ కావ్యం 18 పర్వాలు. మహాభారత యుద్ధం జరిగింది18 రోజులు. నాశనమైన సైన్యం 18 అక్షోహిణులు.

మన రామేశ్వరానికి దగ్గర్లో ఉన్న దేశం శ్రీలంక. Sri Lanka లో 18 సంఖ్య ఉంది. గతంలో ఇక్కడ రామరావణ యుద్ధం జరిగింది. మొన్నటివరకు ఎల్‌టిటిఇ సైన్యానికి, శ్రీలంక సైన్యానికి గొప్ప అంతర్యుద్ధం జరిగింది. మృతుల సంఖ్య వేలలో ఉంది. రాజీవ్‌గాంధి హత్యనుకారణమైన టైగర్ వేలుపిళ్లై ప్రభాకరన్ శ్రీలంక సైన్యం చేతిలో హత్యచేయబడ్డాడు. అన్నెం పున్నెం ఎరుగని అతడి కొడుకును కూడా శ్రీలంక సైన్యం చంపివేసింది. శత్రుశేషం ఉండకూడదని.

దాయాదుల మధ్య పోరుకు కారణం కాశ్మీర్. Kashmir అనేపేరులో 18 సంఖ్య ఉంది. విభజించి పాలించు అనే బ్రిటిష్ వారి సూత్రం వారు వెళ్తుకూడా అమలు చేసారు. ఫలితం భారత్, పాకిస్తాన్ విభజన. మతకలహాలు పెచ్చురేగడంతో ఎంతో మంది మరణించారు. కాశ్మీర్ ఇరుదేశాల మధ్య చిచ్చుకు కారణమైంది. ఇప్పటికీ నాలుగు యుద్ధాలు జరిగాయి. వేలాది మంది మరణించారు. ఇంకెంత మంది మరణిస్తారో.

సిక్కులు గొప్ప దేశభక్తులు. దేశ స్వాతంత్ర్యం కోసం మొగల్ చక్రవర్తులతో యుద్ధాలు చేసారు. దేశం బ్రిటీష్ వారి చేతుల్లోకి వెళ్ళినపుడు కూడా ఎంతోమంది

వీరులు వారితో పోరాటం చేసారు. వారి పవిత్ర నగరం Amrutsar 18 సంఖ్యలో ఉంది. జనియన్‌వాలా భాగ్ ఉదంతం జరిగిందిక్కడే. స్వాతంత్ర్య సమావేశం జరుగుతుంటే వేలాది మంది పౌరులను బ్రిటిష్ సైన్యం పాశవికంగా కాల్చి చంపింది. ప్రత్యేకరాష్ట్రం ఖలిస్తాన్ ను బింద్రన్ వాలే ప్రకటించీ, ఖలీస్తాన్ వేర్పాటు వాదులు ఆయుధాలతో స్వర్ణదేవాలయంలో దాక్కుందీ ఇక్కడే. ఫలితం ఆపరేషన్ బ్లూస్టార్ అమలు చేయబడింది. భారతసైన్యం అకాళ్‌తక్తలో దాగిన ఉగ్రవాదుల్ని మట్టుపెట్టింది. ఫలితం అంగరక్షకులైన సిక్కుల చేతిలో భారత ప్రధాని ఇందిరాగాంధి దారుణహత్య.

రెండో ప్రపంచయుద్ధంలో 9-8-1945 అమెరికా ప్యాట్‌మాన్ అనే అణు బాంబును జపాన్ నాగాసాకీ పట్టణంపై విడిచిన దుర్దినం. సుమారు 50,000/- ప్రజల దారుణ మరణం. జపాన్ అమెరికాకి లొంగిపోయింది.

జన సమర్థమైన ఆ పట్టణం భారతదేశ వ్యాపార రాజధాని, ఎంతోమంది ప్రజల జీవనోపాధికి నిలయం. అదే పట్టణం చీకటి సామ్రాజ్యానికి, దొంగతనాలకు దగాకోర్లకు నేరస్తులకు కూడా కేరాఫ్ ఎడ్రస్. 1971 ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో పాకిస్తాన్ సబ్‌మెరైన్ 'గాజీ' విశాఖ సముద్రతీరానికి రాగలిగింది. అదిగాని ఆ రోజు అక్కడ నుండి టార్పిడోలు ప్రయోగించి ఉంటే విశాక మహానగరం భస్మీపటలం అయి ఉండేది. కాని దాన్ని మన యుద్ధనౌక ఐఎన్ఎస్ రాజ్‌పుత్ పేల్చివేసిందంటారు. విశాక సాగర తీరాన వెలిసిన పాండురంగస్వామి దయామృత దృష్టితో అక్కడి పెద్ద బండరాళ్లకు గుద్దుకొని ముక్కలైపోయి ఉంటుందని మరోవాదన. ముంబయ్ సముద్ర తీరానికి కూడా ఉగ్రవాదులు బోట్‌లో వచ్చి నరమేధం సృష్టించారు. 166మందిని పొట్టన పెట్టుకున్నారు. పోలీసాఫీసర్లను, జవాన్లను కూడా చంపారు. Mumbai పేరు 18 సంఖ్యలో వుంది. కసబ్ అనే ఉగ్రవాది పట్టుబడగా కోర్టు అతడ్ని విచారించి ఉరితీసింది.

ఒకప్పుడు నాణ్యమైన బియ్యం ఎగుమతికి బర్మాదేశం ప్రసిద్ధిగాంచింది. బ్రిటిష్ పాలన నుండి విముక్తమయింది. అక్కడ ప్రజాస్వామ్యం ఫరిడవిల్లింది. ప్రధాని 'ఊనూ' జనరంజక పాలనలో ఉండేది. మదరాసు నుండి ఎంతోమంది తమిళులు, తూర్పు గోదావరిజిల్లాల నుండి ఎంతోమంది తెలుగువారు ఇక్కడ కరువు కాటకాలు తాండవించినపుడు ఆ దేశానికి వలసి వెళ్లారు. వారందరికీ ఆ దేశంలో ఉపాధి దొరికింది. కాని ఒకరోజు సైన్యం ఆ దేశాన్ని హస్తగతం చేసుకుంది. జనరల్ నెవిన్ దేశాధ్యక్షుడిగా ప్రకటించుకున్నాడు. Myanmar గా పేరు మార్చడంలో ఆదేశం '18' సంఖ్యా వైబ్రేషన్‌లోకి వచ్చింది. ఝంటా సైనిక పాలన నుండి ఆ దేశాన్ని విముక్తంచేసి అక్కడ ప్రజాస్వామ్య పరిపాలన కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. అంగ్‌సాన్‌సూకి, అనే మహిళ, ఎన్నోదేశాలు ఆమె పోరాటానికి మద్ధతిస్తున్నాయి. నోబుల్ శాంతి బహుమతి ఆమెను వరించింది. కాని ప్రజలంతా ఆమె వెంటే ఉన్నా ఆమె సహేతుక,పోరాటం ఎప్పుడు సఫలం అవుతుందో ఎవరికీ తెలీదు.

కుజ గ్రహానికి చెందిన సంఖ్యాక్షరాలు

ఛాల్డియన్ కోడ్‌లో ఈ గ్రహానికి సంఖ్యలు సూచించబడలేదు. దైవిక సంఖ్యగా భావించి వదిలేసారు.

ఈ తేదీల్లో పుట్టిన ప్రముఖులు

ప్రముఖ సినీ కొరియగ్రాఫర్ రాఘవ లారెన్స్ 9-1-1971; సినీహీరో సుమంత్ 9-2-1975; అంతరిక్షంలోకి వెళ్లిన తొలివ్యక్తి యూరీగగారిన్ 9-3-1934; ప్రముఖ తబలా విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ 9-3-1951; అమెరికాను కనుగొన్న వ్యక్తి అమెరిగోఎ వెస్సుక్సి 9-3-1451; జైరాం రమేష్ 9-4-1954; సినీయర్ సినీ నటుడు బాలయ్య 9-4-1930; బాలీవుడ్ తార అమీషాపటేల్ 9-6-1976; తొలి మహిళా ఐపిఎస్ ఆఫీసర్ కిరణ్‌బేడి-9-6-1947; ప్రముఖ సినీనిర్మాత డూండీ 9-6- 1932;సినీ దర్శక దిగ్గజం బాలచందర్ 9-7-1925; గుమ్మడి 9-7-1925;రామకృష్ణ పరమహంస 18-2-1836;చైతన్య మహాప్రభు 18-2-1486 ఎ.డి. రాజకీయవేత్త దేవేందర్‌గౌడ్ 18-2-1953; మాజీ ప్రధాని దేవెగౌడ 18-5-1933; సినీ హీరోయిన్ సౌందర్య 18-7-1972; బాలీవుడ్ హీరోయిన్ ప్రియాంకచోప్రా 18-7-1982; నల్ల సూరీడు నెల్సన్ మండేలా 18-7-1918; జయేంద్ర సరస్వతి 18-7-1935; బాలీవుడ్ నటి షబనా ఆజ్మీ 18-9-1950; సినీతార జ్యోతిక 18-10-1978; సినీ హీరోయిన్ నయనతార 18-11-1985; కమల్‌నాథ్ 18-11-1946; కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప 27-2-1943; హలీవుడ్ తార ఎలిజెబెత్ టేలర్ 27-2-1932;చెర్రీ రామ చరణ్ తేజ 27-3-1985; బాలీవుడ్ సంగీత దర్శకుడు ఆర్‌డి. బర్మన్ 27-6- 1939; బుల్లితెర ఏంకర్ క్వీన్ సుమ 27-6-1973; పరుగుల రాణి ఉష 27-6-1963 గంధర్వ గాయని చిత్ర 27-7-1963; డైలాగ్ కింగ్ సాయికుమార్ 27-7-1960; సినీగాయని మాలతి 27-8-1973; సినీనటి సుమలత 27-8-1963; రాష్ట్రపతి కె ఆర్ నారాయణన్ 27-10-1920; ప్రముఖగాయని అనురాధా పడ్వాల్ 27-10-1954 బాలీవుడ్ హీరో సల్మాన్‌ఖాన్ 27-12-1965.

సూర్యసంఖ్యలో అదృష్టమైన పేర్లు, వ్యాపార సంస్థలు

1,10,19,28 సూర్య సంఖ్యల్లో పుట్టిన వారికి క్రింది సంఖ్యల్లో వారి పేరు ఉండడం అదృష్టాన్నీ, ఆర్థికాభివృద్ధిని పలులాభాల్ని కల్గిస్తుంది.ఆసంఖ్యలు, అవి ఇచ్చే ఫలితాలు క్రింది విధంగా ఉంటాయి.

పేరు సంఖ్య 19

'1' అనే సూర్యుడు గ్రహరాజు. ఆ ప్రక్కన ఉన్న మరోసంఖ్య అధిపతి కుజుడు, సర్వ సేనాధిపతి, పైగా ఈ రెండు పర్సర స్నేహగ్రహాలు. రాజకీయరంగంలో సినీ రంగంలో, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో, రక్షణ రంగంలో ఉన్నవారు ఈ సంఖ్యలో పేరుపెట్టుకుంటే మంచి అదృష్టవంతులవుతారు. అత్యున్నత జీవితం, సిరిసంపదలు, అధికారం వీరి స్వంతం అవుతాయి. అయితే ఈ రెండు ఉష్ణ సంఖ్యలే. ఆ వేడిసెగలు

కొంతమేరకు వీరి ఆరోగ్యాన్ని తాకుతాయి. కనుక ఆ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. శత్రువుల్ని గుర్తించి ఒక కన్నేసి ఉంచడం అవసరం. సినీహీరో కృష్ణ, సినీ కథానాయికి వాణిశ్రీ లాంటి విజయులపేర్లు ఈ సంఖ్యలో ఉండడం గమనించాలి.

పేరుసంఖ్య 28

చంద్ర, శని కాంబినేషన్‌లో ఉన్న ఈ సూర్యసంఖ్య కొంచెం విచిత్రమైనది. తొలినాళ్లలో సామాన్యం. మధ్యలో బ్రహ్మాండం, చివర్లో విషాద ఫలితాల్ని ఇస్తుంది. సినీరంగంలో, రాజకీయ రంగంలో కూడా మంచి అభివృద్ధిని ఇచ్చేసంఖ్య. అయితే ఎవర్నీ వీరు గుడ్డిగా నమ్మడం ప్రమాదహేతువు. ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లి జీవితపు చివర్లో క్రింద పడేయడం ఈ సంఖ్యలో కనిపిస్తుంది. సిరిసంపదలు, గుర్తింపు, గౌరవం, మంచిస్టేటస్ లాంటివి కలిగినా దాన్ని నిలబెట్టుకోడం మాత్రం కష్టమని గ్రహించాలి. సంగీత దర్శకుడు కీరవాణి, నట శిఖరులు రజనీకాంత్, రమ్యకృష్ణ, కోవై సరళ అజయ్ దేవగన్‌లాంటి పేర్లు ఈ సంఖ్యలో ఉన్నాయి.

పేరుసంఖ్య 37

గురు, కేతు సంఖ్యల కలయికలో ఉన్న సూర్య సంఖ్య ఇది. ఈ నామ సంఖ్యపై ఈ మూడుగ్రహాల ప్రభావం ఖచ్చితంగా ఉంటుంది. ఇది ఒక అదృష్టసంఖ్య. ఉన్నత పదవిని, విజయాన్ని, ఆర్థిక బలాన్ని ఇస్తుంది. ఇతరుల నుండి ప్రేమను, సహాయాన్ని పొందుతారు. స్త్రీ పురుష ఆకర్షణ అధికం వ్యాపార సంస్థపేరు, బ్రాండ్ ఈ సంఖ్యలో ఉన్నా మంచిదే. ప్రేమకారణంగా స్త్రీల నుండి లబ్ధిపొందుతారు. బాలీవుడ్ బాద్‌షా షారూఖ్‌ఖాన్, టాలీవుడ్ హీరో గోపిచంద్ లాంటి పేర్లు ఈ సంఖ్యలో ఉన్నాయి. మన ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడి పేరు ఈ సంఖ్యలోనే ఉంది.

పేరు సంఖ్య 46

రాహు, శుక్ర గ్రహాల కలయికలో ఉన్న సూర్య సంఖ్య ఇది. కిరీటం ధరించిన శిరస్సుగా ప్రాచీన గ్రంథాల్లో పేర్కొన్నారు. ఇది రాజయోగం ఇవ్వగల సంఖ్య. నామ సంఖ్యగా, వ్యాపార సంఖ్యాగా ఎంతో లబ్ధిని ఇస్తుంది. సినీరంగం మరీ కలసి వస్తుంది. అన్నిరకాల భాగస్వామ్య లావాదేవీలకు, అనుకూలం. ధనాదాయం, ఉన్నతపదవి, సంతాన బాగ్యం, వాహనసుఖం, భూలాభం, స్త్రీలాభం, స్త్రీవల్ల ధన సహాయం ఇస్తుంది. ఇది నామ సంఖ్యంగా అదృష్టాన్నిస్తుంది. దశబ్దాలపాటు హిందీ సినీరంగంలో వెలిగిన గాయక్ లిజెండ్ మహమ్మద్ రఫీ, ప్రపంచ మహిళా చదరంగం గ్రాండ్ మాష్టర్ కోనేరు హంపి పేర్లు ఈ సంఖ్యలో ఉన్నాయి.

పేరు సంఖ్య 55

రెండు బుధ సంఖ్యల కాంబినేషన్‌లో ఏర్పడ్డ సూర్య సంఖ్య ఇది. బుధ సూర్యులు పరస్పర స్నేహితులు. ఆ కారణంచేత ఇది నామసంఖ్యగా ఉన్నవారికి బుధాధిత్య యోగం ఏర్పడి, అన్నపానీయలకు జీవితాంతం లోటుండదు. వృద్ధాప్యంలో సైతం

భోజన సౌఖ్యం సమకూడుతుంది. ఈ సంఖ్యలో పేరు, వ్యాపారసంస్థ ఉన్నవారు రాంగ్ రూట్‌లోకి వెళ్తేమాత్రం నష్టపోవాల్సి ఉంటుంది. బాడ్మింటన్ క్రీడాకారిణి, ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకొనె లాంటివారి పేర్లు ఈ సంఖ్యలో ఉన్నాయి.

పేరు సంఖ్య 64

ఇంచుమించు '46'కి చెప్పబడిన ఫలితాల దీనికి వర్తిస్తాయి. సినీ, టివిరంగాల్లో కళాత్మక వ్యాపారాల్లో దీని ప్రభావం అధికం. ఇదొక మంచి అదృష్టసంఖ్య.

పేరుసంఖ్య 73

ఇంచుమించు '37'కి చెప్పబడిన ఫలితాలే దీనికి వర్తిస్తాయి. గంభీరమైన రూపం, అద్భుతమైన విద్యాబలం, స్త్రీ సాయం, ధనాదాయం, ఆస్తిపాస్తులు, పశు సంపద ఏర్పడతాయి. అయితే దైవమార్గం నుండి వైదొలగితే ఫలితాలు తలక్రిందు లయ్యే ప్రమాదం ఉంది కనుక జాగ్రత్త వహించాలి. నామ, వ్యాపార సంఖ్యగా ఇది అదృష్టానిస్తుంది.

పేరు సంఖ్య 82

శని, చంద్ర కాంబినేషన్లో కూడిన రవి సంఖ్య ఇది. శని కారణంగా ప్రారంభ జీవితంలో ఆలస్యాలు, కష్టాలు ఇచ్చినా చంద్ర ప్రభావంవల్ల కళాజీవితంలో పేరు ప్రఖ్యాతుల్నీ సిరిసంపదల్ని ఇస్తుంది. సినీ జీవితం, ఆపై రాజకీయ జీవితం కలసి వస్తాయి. ఎవర్నీ గుడ్డిగా నమ్మకూడదు. అది గుర్తుంచుకొని జాగ్రత్త వహిస్తే ఈ సంఖ్య మొత్తంమీద మంచి ఫలితాల్నే ఇస్తుంది.

పేరు సంఖ్య 91

ఇంచుమించు '19' సంఖ్యలాంటి ఫలితాల్ని ఇస్తుంది. కుజ, సూర్య అదృష్ట,స్నేహ కలయికలో ఉన్న సూర్యసంఖ్య రాజు, సైన్యాధిపతుల ఐకమత్యానికి ప్రతీక. జీవితపథంలో వీరు విజయులవుతారు. రక్షణ రంగాల్లో ఆధిపత్యం వహిస్తారు. టాప్ పొజిషన్లు చేరుకుంటారు. రాజకీయరంగం కలసివస్తుంది. పేరు ప్రఖ్యాతులు, సిరిసంపదలు ఉత్సాహ ప్రోత్సాహకరమైన జీవితం వీరిని అందలం ఎక్కిస్తాయి. ఎటొచ్చీ వీరు నియంతలుగా మారితే మాత్రం అంతా తలక్రిందులవుతుంది.

పేరు సంఖ్య 100

ఈ సూర్య సంఖ్యలో అంతగా బలం ఉండదు. కారణం ఈ సంఖ్య ప్రక్క రెండు సున్నాలు చేరడమే. వివేకం, ఆస్తి అధికారం కొంతమేరకు ప్రాప్తిస్తాయి. పేరు, వ్యాపారంలో ఈ సంఖ్య రావడం లబ్ధి చేకూర్చదు.

చంద్ర సంఖ్యలో అదృష్టమైన పేర్లు, వ్యాపార సంస్థలు

2,11,20,29 చంద్ర సంఖ్యలో జన్మించిన వారికి ఈ సంఖ్యల్లో పేరు ఉండడం అంత అదృష్టకరం కాదనే చెప్పాలి. కారణం ఏ గ్రహానికి లేని ప్రత్యేక, విచిత్ర

పరిస్థితి చంద్రుడిది. శుక్లపక్షంలో పూర్ణ చంద్రుడిలా బ్రహ్మాండంగా వెలిగిపోడం, కృష్ణ పక్షంలో హీన చంద్రుడిలా కృంగి, కృశించి, అమావాస్య చీకటి కావడం, అందుకే నిలకడగా వీరి జీవితం సాగదు. ఆటుపోట్లు హెచ్చుతగ్గులు అధికం. అయితే ఇది కళాగ్రహం కనుక కళారంగంలో వీరు అధికంగా రాణిస్తారు. జల ఆధారిత ఉద్యోగాల్లో ప్రతిభ కనబరుస్తారు. రాజకీయరంగం అనుకూలంకాదు. చంద్ర సంఖ్యలు, అవి ఇచ్చే ఫలితాలు క్రింది విధంగా ఉంటాయి.

పేరు సంఖ్య 20

చంద్రసంఖ్యల్లో ఈ సంఖ్య ప్రశాంతంగా కన్పిస్తోంది. ఇది బలమైన జలసంఖ్య. పైకి ప్రశాంతంగా కన్పిస్తున్నా అంతరంగంలో వీరెంతో వ్యాకులతకు గురవుతారు. కారణం జీవనయానం కష్టం కావడం, కుటుంబ సభ్యుల వ్యతిరేకత ఎదుర్కోడం, ఊహించని ఆటుపోట్లకు జీవితంలో గురికావడం, ప్రతీదానికి దేవుడిపై భారంవేస్తారు. కళారంగంలో, రచనా రంగంలో, జల ఉద్యోగాల్లో, ఆధ్యాత్మిక మార్గంలో మాత్రమే ఈ సంఖ్యలో పేరు చాలా మంచిది. స్త్రీలు వీరి జీవితంలో మంచికైనా, చెడుకైనా ముఖ్యపాత్ర వహిస్తారు. సినీ హీరోయిన్ మీనా, హీరో హిట్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ పేర్లు ఈ సంఖ్యలో ఉన్నాయి. ఇటీవలి అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికల్లో ఆంధ్రాలో సుడిగాలి పర్యటనలు చేసిన ఇద్దరు స్త్రీ మూర్తుల పేర్లు ఈ సంఖ్యలో ఉండడం ఆశ్చర్యం.అయితే వీరి ప్రయత్నాలు ఫలించలేదు.

పేరు సంఖ్య 29

చంద్ర సంఖ్యల్లో ఇది హాట్ నెంబర్. కారణం ఇది నిప్పు, నీరు కలయిక. (2) చంద్ర సంఖ్య నీరు. '9' కుజసంఖ్య నిప్పు. ఇవి పరస్పర శత్రువులు. అధికశాతం '29'లో పుట్టిన వారి జీవితాల్లో గొప్ప అపశృతి ముఖ్యంగా జీవిత భాగస్వామితో వివాదం, విడిపోడం, మెంటల్ ఆజిటేషన్ మరోకోణం, కళారంగంలో ఈ పేరు సంఖ్య మంచి ఫలితాల్ని ఇవ్వగలదు. ప్రముఖ సీని నిర్మాత డి. రామానాయుడి పేరు ఈ సంఖ్యలో ఉండడం గమనించాలి. సినీరంగాన నిలదొక్కుకోలేక పోయిన హీరో కృష్ణ సమకాలికుడు హీరో రామ్మోహన్ పేరు కూడా ఈ సంఖ్యే. గాంధిజీ హంతకుడు నాధూరం గాడ్సే పేరు కూడా ఈ సంఖ్యలోనే ఉంది. కన్నడ హీరోయిన్ లక్ష్మీరాయ్ పేరు కూడా ఈ సంఖ్యలో గమనించవచ్చు.

పేరు సంఖ్య 38

గురు, శని సంఖ్యల కాంబినేషన్లో ఈ చంద్ర సంఖ్య సినీ, టివి కళారంగాల్లో దేవాదాయ శాఖలో, నౌకాయాన సంస్థలలో ఉద్యోగ, అభివృద్ధి అవకాశాల్ని ఓ మోస్తరుగా ఇస్తుంది. స్త్రీ, పురుషులకు ఒకరి నుండి మరొకరికి ప్రమాదం పొంచి ఉంటుంది. పేరులో ఈ సంఖ్య ఉంటే దాంపత్య జీవితంలో సమస్యలొస్తాయి. ఎవర్నీ గుడ్డిగా నమ్మకూడదు. అసంతృప్తి, మోసం, నమ్మకద్రోహాన్ని ఎదుర్కొంటారు. సినీగీత రచయిత చంద్రబోస్ పేరు ఈ సంఖ్యలో ఉంది.

పేరు సంఖ్య 47

రాహు, కేతు వినాశకర గ్రహాల కలయికలో ఉన్నవాటి శత్రువు చంద్రుడి చిత్రమైన సంఖ్య ఇది. ఇవి సర్పగ్రహాలు. ఎప్పుడు కాటేస్తాయో చెప్పలేని పరిస్థితి. వీరి జీవిత ప్రయాణం మొదట్లో అత్యంత సామాన్యంగానూ, మధ్యలో అత్యంత వైభవంగానూ,చివర్లో సర్వం కోల్పోయిన విషాదంగానూ ఉంటుంది. వ్యక్తిగత పేరు, సంస్థపేరులో ఈ సంఖ్య వ్యక్తం అయితే చివరకు దురదృష్టమే మిగులుతుంది. ఆకస్మికంగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అయిన ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి,అంతే అకస్మాత్తుగా మరో ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి భార్య అయిన లక్ష్మీపార్వతి పేర్లు ఈ సంఖ్యలో ఉండడం ఆశ్చర్యం. ప్రస్తుతం బాలీవుడ్ రంగంలో సూపర్ హీరోయిన్ ప్రియాంక చోప్రా పేరు సైతం ఈ పేరులో ఉంది. కనుక ఆమె సైతం భావి జీవితంలో జాగ్రత్తగా ఉండాలి.

పేరు సంఖ్య 56

బుధ, శుక్ర సంఖ్యల కలయికలో ఉన్న ఈ చంద్ర సంఖ్య సినీ, టివి, కళాపర మైన విజయాల్ని ఇస్తుంది. రాజకీయరంగ ప్రవేశాన్ని, ఓపిగ్గా ప్రయత్నిస్తే రాజ యోగాన్నీ ఇస్తుంది. ఇది ఒక దశ వరకు అద్భుత ఫలితాన్ని ఇస్తుంది. పౌర్ణమి, అమావాస్య చంద్రుడి స్వతసిద్ధ గుణాలు కనుక పెరుగుట విరుగుట కొరకే అన్న సామెతను నిజం చేసే అవకాశం ఉంది. స్వయం తప్పిదాలతో సర్వం కోల్పోయి, పోలీస్, కోర్టు, కారాగార ప్రాప్తి కొందరికి ఉంటుంది.

పేరు సంఖ్య 65

ఇంచుమించు '56' సంఖ్యాఫలితాలు దీనికి వర్తిస్తాయి. వాక్చాతుర్యం. దైవ చింతన, రాజభోగాలు క్రమంగా లభిస్తాయి. అయితే నిర్మాణం, వినాశనం కూడా సమపాళ్లలో ఉండడం వల్ల నిదానంగా, అప్రమత్తంగా ఉండాలి. ఒక స్థాయికి ఎదిగి అనూహ్యంగా ఆ ఎత్తు నుండి క్రిందకు జారిపడిపోయే అవకాశం వుంది.

పేరు సంఖ్య 74

కేతువు, రాహువు కలయికలో ఉన్న చంద్రసంఖ్య. దీన్ని ఫలితాలు ఇంచుమించు '47' ఫలితాల్లాగే ఉంటాయి. కళలపట్ల ఆసక్తి, భాషల్లో ప్రావీణ్యం,జ్యోతిషం లాంటి విద్యలపట్ల అభిలాష, దైవభక్తి ఉంటాయి. అయితే ధనాదాయం గొప్పగా ఉండదు. చేసే పనులో ఆలస్యం, అలసత్వం, చంచలస్వభావం, కఠినవాక్కు విడనాడాలి. నామ సంఖ్య, వ్యాపారసంఖ్య ఈ సంఖ్యలో మంచిదికాదు.

పేరు సంఖ్య 83

ఇంచుమించు '38' సంఖ్యకు పేర్కొన్న అంశాలు ఈ సంఖ్యకు వర్తిస్తాయి. శని సంఖ్యతో ప్రారంభమవుతుంది కనుక మరిన్ని ఆటంకాలు. ప్రయాస ఉంటాయి. ప్రశాంతమైన జీవితం, సంపద, పదవి, గౌరవం నిదానంగా రావాలి. దాన్ని నిలబెట్టు కోవాలి. అన్యాయార్జనకు దిగితే సర్వం తల్లక్రిందులవుతుంది.

పేరు సంఖ్య 92

ఇంచుమించు '29' సంఖ్యా ఫలితాలే దీనికి వర్తిస్తాయి. చంద్ర కుజుల కలయిక చంద్ర మంగళయోగం. పేరుకు చాలా ఆస్తిపాస్తులుంటాయి. అయితే దాన్ని అనుభవించే అర్హత, యోగం ఉండవు. పేరు, వ్యాపార సంస్థ పేరు ఈ సంఖ్యలో మంచి ఫలితాల్ని ఇవ్వలేవు.

పేరు సంఖ్య 101

రెండు సూర్య సంఖ్యల కలయికలో ఉన్న చంద్ర సంఖ్య. మధ్యలో సున్నా మంచిదికాదు. ఫలితాలు చేతికి చిక్కినట్టే జారిపోతాయి. కొన్ని విజయాలు లభించినా కడవరకు నిలబెట్టు కోడం కష్టం. అనుకోని ప్రమాదాల నిచ్చే శక్తి కలది. దైవభక్తి అధికంగా ఉంటే అది కవచంలా కాపాడుతుంది. లౌకిక కార్యక్రమాలకు,పేరు, వ్యాపారాలకు మంచి సంఖ్యకాదు.

గురు సంఖ్యల్లో అదృష్టమైన పేర్లు, వ్యాపార సంస్థలు

గురు సంఖ్యల్లో అదృష్టమైన పేర్లు, వ్యాపార సంస్థలు 3,12,21,30 గురు సంఖ్యల్లో పుట్టినవారికి ఈ సంఖ్యల్లో పేరు ఉండడం చాలావరకు అదృష్టమనేచెప్పాలి. ఎందుకంటే ఇది శుభాల్నిచ్చే గురుగ్రహ సంఖ్య. వీరిలో చాలామంది ఉపాధ్యాయులుగా, ఆలయ అర్చకులుగా, దేవాలయాల్లో వివిధ ఉద్యోగులుగా, గ్రంథకర్తలుగా, ఉంటారు. ఇతరులు అన్ని ఉద్యోగ, వ్యాపార రాజకీయ రంగాల్లో విస్తరించి ఉండడం కూడా చూడవచ్చు గురు సంఖ్యలు, అవి ఇచ్చే ఫలితాలు క్రింది విధంగా ఉంటాయి.

పేరు సంఖ్య 21

చంద్ర, సూర్య గ్రహాల కలయికలో ఉన్న ఈ గురుసంఖ్యలో పేరు చాలా అదృష్టవంతమైనది. ఈ సంఖ్యలో పేరు ఉన్నవారు విద్యలో రాణిస్తారు.మంచి టీచర్లు, మేధావులు, సలహాదారు అవుతారు. మంచి మంత్రాంగం నెరపుతారు. సివిల్ సర్వీసుల్లో IAS,IPS,IFS లాంటివి సాధిస్తారు. విదేశీ రాయబార్లుగా ఉంటారు. అందుకు వీరి జన్మరాశి కూడా సహకరించాలి. కొందరు సినీరంగంలో కూడా రాణిస్తారు. సినీ యంగ్ హీరోలు నితిన్ నరేష్ పేర్లు ఈ సంఖ్యలో ఉన్నాయి. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల్లో ప్రయివేట్ రంగంలో వివిధ ఉద్యోగాలుచేస్తారు.

పేరు సంఖ్య 30

జీవితంలో మంచి ఎలివేషన్ ఇచ్చే గురుసంఖ్య ఇది. అయితే ఇది పరిమిత కాలమే ఉంటుందని ఎన్నో ఉదాహరణలు చెప్తున్నాయి. ఈ సంఖ్యలో పుట్టినా, పేరున్నా చాలామంది అల్ప ఆయుష్కులు కావడం విచిత్రం. మొదట్లో సామాన్యంగా ఉండేవారు, ఒక శుభదినాన మంచి వెలుగులోకి రావడం, అనుభవమే. పేరు ప్రఖ్యాతులు, ధనం, కళారాజకీయ ఉన్నతి లభిస్తాయి. అయితే దాన్ని నిలబెట్టుకునే సత్తా ఉండాలి.

పేరు సంఖ్య 39

గురు, కుజ సంఖ్యల కాంబినేషన్‌లో ఉన్న గురు అదృష్ట సంఖ్య ఇది. ఈ రెండు పరస్పర మిత్ర సంఖ్యలు. వీరి ప్రవర్తన, ఆలోచన ఆచరణ సరైన దిశలో ఉంటే అదృష్టం, విజయం వరిస్తాయి. విద్యాభివృద్ధి, రక్షణ రంగాల్లో ఉద్యోగావకాశాలు ఈ సంఖ్య ప్రత్యేకత. విద్యాసంస్థలు ఈ సంఖ్యల్లో పేరు ఉన్నవారికి మేలు చేస్తాయి. ఇదొక అదృష్ట సంఖ్య.

పేరు సంఖ్య 48

రాహు, శని ఫేటల్ కాంబినేషన్‌లో ఉన్న చిత్రమైన గురుసంఖ్య ఇది. ఈ రెండు గ్రహాలతో గురువుకు పొత్తులేదు. ఆ కారణంచేత వీరు ఏపని చేసినా టెన్సన్ అనుభవిస్తారు. జీవితం సమస్యల మయంగా ఉంటుంది. హోదా, వాహనసౌఖ్యం, అధికారం ఏర్పడినా అదినిలుపుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. స్త్రీల పట్ల వ్యామోహం అనర్థాలకు దారితీస్తుంది. మత సంబంధ నష్టాల్ని విషయాలపై ఆసక్తి ఉంటుంది. ఈ సంఖ్యలో పేరు, వ్యాపార సంస్థ కష్టాల్ని కలిగిస్తుంది.

పేరు సంఖ్య 57

బుధ, కేతు కాంబినేషన్లో ఉన్న ఈ గురుసంఖ్య అదృష్టాన్ని కలిగిస్తుంది. బుధుడిలో ఉన్న జ్ఞానకారకత్వం, కేతువులో ఉన్న భక్తితత్వం ఈ గురుసంఖ్యకు సహకరించి,జ్ఞానం,సంపద, కీర్తి, కుటుంబ సౌఖ్యం లభిస్తాయి. అయితే ఆర్థికస్థితిలో హెచ్చుతగ్గులుంటాయి. ఆలస్యం, అలసత్వం, అశ్రద్ధవల్ల ఆదాయంతగ్గే ప్రమాదం ఉంది. జాగ్రత్త అవసరం. పేరులో, వ్యాపారంలో ఈ సంఖ్య మంచిదే. విద్య, దేవాదాయ, మత, ఆధ్యాత్మిక, జ్యోతిష రంగాల్లో పట్టు ఉంటుంది. వీరు పుస్తక రచయితలు ప్రచురణ కర్తలు కాగలరు.

పేరు సంఖ్య 66

రెండు శుక్ర సంఖ్యల కాంబినేషన్లో ఏర్పాటైన చిత్రమైన గురుసంఖ్య సకల విజ్ఞానం, కళాభిరుచి, జ్ఞానాన్ని ఇస్తుంది. వివేకాన్ని పెంచుతుంది. విద్యాసంస్థలు నడిపేవారికి, పుస్తక ప్రచురణ రంగంలో ఉన్నవారికి, సినీ, టివి రంగాలవారికి పనికొచ్చే సంఖ్య. అయితే రాక్షస గురువైన శుక్రాచార్యుడికి, దేవతల గురువైన బృహస్పతి శత్రువు. ఆ కారణంగా శత్రువులవల్ల పగ, ముప్పు ఏర్పడతాయి.

పేరు సంఖ్య 75

దీని ఫలితాలు ఇంచుమించు '57' సంఖ్యా ఫలితాల్లాగే ఉంటాయి. అయితే మాటల్లో సందిగ్ధం లేకుండా స్పష్టంగా మాట్లాడగలరు. బహుజన సంబంధం, కళలపట్ల ఆసక్తి, ప్రావీణ్యం ఉంటాయి. సరస్వతీ కటాక్షం కలిగి పాఠశాలలు, కాలేజీలు, నిర్వహించడానికి అనువైనది. టీచర్లుగా రాణిస్తారు. పేరు, వ్యాపార సంఖ్య ఈ సంఖ్యలో ఉంటేమంచిదే.

పేరు సంఖ్య 84

ఈ సంఖ్య కూడా ఇంచుమించు '48' సంఖ్యలాంటి ఫలితాలే ఇస్తుంది. ఈ సంఖ్యా వైబ్రేషన్‌తో నా మిత్రుడొకరు ఒక డిగ్రీ నర్సింగ్ విద్యాసంస్థని ప్రారంభించాడు. నన్నడగకుండా ముందే విద్యాసంస్థ '84' సంఖ్యా వైబ్రేషన్‌లో పెట్టడంతో ఆయనకు కలిగిన బాధలు, టెన్షన్ వర్ణనాతీతం. ఈ కళాశాల బిల్డింగ్ మీద నుంచి ఒక నర్సింగ్ విద్యార్థిని దూకి ఆత్మహత్య చేసుకోబోయింది. పత్రికలు, పోలీసులు, విద్యార్థి సంఘాలు ఆ సంస్థపై దుమ్మెత్తి పోసారు. ఇది విశాఖలో జరిగిన యదార్థ సంఘటన. దీంతో నా మిత్రుడు ఆ కళాశాలను వేరొకరికి అప్పగించక తప్పలేదు. వెరీ బాడ్ నెంబర్.

పేరు సంఖ్య 93

కుజ గురు సంఖ్యా కాంబినేషన్లో ఉన్న గురుసంఖ్య. ముందుగా కుజుడు రావడంతో అనాలోచిత దూకుడు అధికంగా ఉంటుంది. ముందు తొందరపడి తప్పులు చేసి ఆనక తీరిగ్గా పశ్చాతాప పడాల్సి ఉంటుంది. నిదానం ప్రధానం. న్యూమరాలజిస్ట్ సహకారం అవసరం. విద్యారంగం, రక్షణ రంగాలు కలసి వస్తాయి. ముఖ్యంగా ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగాలకు శిక్షన ఇచ్చే సంస్థలకు ఈ వైబ్రేషన్‌లో పేరు పెట్టవచ్చు. వివేకంతో ప్రవర్తిస్తే, పేరు ప్రతిష్టలు ధనప్రాప్తి.

పేరు సంఖ్య 102

సూర్యచంద్ర కలయికలో ఉన్న గురుసంఖ్య. మధ్యలో సున్నా వుంది. ఇది ఆందోళననూ, టెన్షన్‌నూ మరికొంత పెంచుతుంది. ఆత్మవిశ్వాసం, ఆత్మబలం తక్కువగా ఉంటాయి. చిన్నపాటి విజయాలుంటాయి. మరీ మంచి ఫలితాల్ని ఇవ్వలేని అశక్తత ఉంటుంది. పేరు, వ్యాపారాల్లో ఈ సంఖ్య అంత మంచి ఫలితాల్ని ఇవ్వదు.

రాహు సంఖ్యల్లో అదృష్టమైన పేర్లు, వ్యాపార సంస్థలు

4,13,22,31 రాహు సంక్యల్లో పుట్టిన వారికి చలనచిత్ర రంగం, టెలివిజన్ రంగం, వైద్య, రాజకీయ రంగాలు కలిసివస్తాయి. ఫోటోగ్రఫీ, కెమెరామెన్, సైంటిఫిక్ రంగాలు కూడా అనుకూలంగా ఉంటాయి. నూతనత్వం కోరుకునే వారికి కల్పతరువు, రాహువు. ఈ సంఖ్యల్లో పుట్టి స్టార్‌డమ్ సాధించిన సినీ పరిశ్రమ ప్రముఖులు కోకొల్లలు.

పేరు సంఖ్య 22

చంద్రుడు మంచి కళాగ్రహం. ఇక్కడ రెండు చంద్ర సంఖ్యలతో కూడిన రాహు గ్రహం. మెగాస్టార్ సినీ ప్రపంచంలో తిరుగులేని స్టార్‌డమ్ సాధించిన చిరంజీవి పుట్టినతేది ఇది. వీరికి చక్కని గైడెన్స్ ఇచ్చే గాడ్‌పాదర్లు ఉండాలి. కారణం, వారి ప్రభావం వీరిపై అనివార్యంగా అధికంగా ఉంటుంది కాబట్టి. మంచి గైడెన్స్ లభించినవారు ఎలా అందలం ఎక్కుతారో, రాంగ్ గైడెన్స్ పొందినవారు అధఃపాతాళానికి

పాతాళానికి దిగజారే ప్రమాదం వుంది. ఈ సంఖ్యలో పేరు విపరీతమైన టెన్షన్‌ను, ఆందోళనను ఇస్తుంది. కనుక మంచిది కాదు.

పేరు సంఖ్య 31

జీవితంలో ఉన్న స్థితిలో రాజీపడక మరింత ఉన్నతిస్థితికి రావడం కోసం నిర్విరామంగా ప్రయత్నిస్తున్న వారిలో వీరు ముందుంటారు. అతి తక్కువ సమయంలో అతి ఎక్కువ అవకాశాల్ని అందిపుచ్చుకోడంలో వీరు సమర్థవంతులుగా ఉంటారు. గురు, సూర్య గ్రహ కలయికల మేజిక్ రాహుసంఖ్య ఇది. రాజకీయాల్లో, ప్రభుత్వ ఉద్యోగాలో, మరీ ముఖ్యంగా సినీరంగంలో వీరు రాణిస్తారు. ఈ సంఖ్యలో పేరు ఉండడం వల్ల శని ప్రభావానికి కూడా లోనవుతారు. స్త్రీ పురుష ఆకర్షణలకు అధికంగా ఉంటాయి. ఈ సంఖ్యలో పేరు ఉన్నవారు ఇవన్నీ ఆలోచించి, సరిపడకపోతే మరింత అదృష్టం కోసం సూర్య, బుధ సంఖ్యల్లోకి పేరు మార్చుకోవాలి.

పేరు సంఖ్య 40

రాహు ప్రభావం సంపూర్ణంగా ఉన్న సంఖ్య. రాహువు శని లక్షణాల్ని కూడా సహజంగా స్వీకరిస్తాడు. విజయాల కన్నా అపజయాల్ని సుఖాలకన్నా, కష్టాల్ని ఎక్కువగా ఇచ్చే విచిత్ర సంఖ్య. ఆవేశాన్ని అదుపు చేసుకోవాలి. జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలి. ఒంటరితనం నుంచి దూరంగా ఉండాలి. స్నేహితులు, బంధువులు కుటుంబ సభ్యుల నుండి సహకారం తీసుకోవాలి. ఈ సంఖ్యలో పేరున్న వారు పలుకష్టాలకు గురవుతారు కనుక ప్రత్నామాయంగా 6,1,5 సంఖ్యల్లోకి పేరు మార్చుకుంటే శుభఫలితాల్ని పొందవచ్చు.

పేరు సంఖ్య 49

రాహు, కుజ సంఖ్యల కలయికలో ఉన్న రాహు సంఖ్య ఇది. రాహు, కుజులు పరస్పర వినాశగ్రహాలు, శత్రువులు. చంచల స్వభావమూ, ఎప్పుడూ ఏదో మనో విచారమూ ఉంటాయి. ఆదాయం లభిస్తున్నా మిగలదు. ఈ సంఖ్యలో పేరు, వ్యాపార సంస్థ కూడా మంచి ఫలితాల్ని ఇవ్వలేదు. వీరు 1,5,6 సంఖ్యలోకి పేరు వ్యాపార నామం మార్చుకుంటే లబ్ధి పొందుతారు.

పేరు సంఖ్య 58

బుధ, శని, సంఖ్యల కాంబినేషన్లో ఉన్న రాహుసంఖ్య ఇది. ముఖ్యంగా బుధ, శనులు రాహుగ్రహానికి మిత్రులు. ఆ కారణంగా వీరు ప్రారంభించిన పనులు నిదానంగా సక్సస్ అవుతాయి. రకరకాల లాభాలొచ్చి, విజయం వరిస్తుంది. మత విషయంలో గొప్ప నమ్మకాలుంటాయి. విదేశాలకు వెళ్తారు. అయితే ఏదీ స్థిరంగా ఉండదు. జీవితంలో కొన్నిసార్లు అవమానాలు, శత్రువులు. కష్టాల్ని, పోటీల్ని ఎదుర్కొంటారు. 1,5,6, సంఖ్యల్లో వ్యక్తిగత పేరు, వ్యాపారం ఉంటేమేలు.

పేరు సంఖ్య 67

శుక్ర, కేతు గ్రహ కలయికలో ఉన్న రాహు సంఖ్య ఇది. స్వభావ సిద్ధంగా కళారంగంలో మంచి అదృష్టాన్ని ఇస్తుంది. వీరు సినీ, టివి ఫీల్డ్‌లోకి రావొచ్చు. వివిధ వృత్తులను చేపట్టవచ్చు. ప్రారంభంలో కష్టాల్ని ఎదుర్కొన్నా క్రమేపీ పేరు ప్రఖ్యాతులు, సంఘంలో, సమాజంలో గౌరవం, ఉన్నతాధికారుల అండ, వాహన సుఖం, భార్య నుండి ప్రోత్సాహ సహకారాలు, ఆర్థికాభివృద్ధి పొందుతారు. అకాల భోజనం, అనారోగ్యం, మనో వ్యాకులత లాంటి నెగిటివ్ ఫలితాలుంటాయి.

పేరు సంఖ్య 76

కేతు, శుక్ర కలయికలో ఉన్న రాహు సంఖ్య. '67' సంఖ్యకు చెప్పిన ఫలితాలే చాలా వరకు దీనికి వర్తిస్తాయి. వీరు ధైర్యం చేసి అభివృద్ధికి కొత్తమార్గాల్ని అన్వేషించాలి. ధన సంపాదన, సంపాదించిన దాన్ని దాచుకోడం చేస్తారు. అయితే చేసే పనుల్లో ఆలస్యం, అలసత్వం, తర్కం కూడా ఉంటుంది. సినీ రంగం, టివి కళా రంగాల్లో సుమారైన ఫలితాలు సాధించొచ్చు. పేరులో, ఇతర వ్యాపారాల్లో ఈ సంఖ్య మంచి ఫలితాల్ని ఇవ్వలేదు.

పేరు సంఖ్య 85

శని,బుధ,సంఖ్యల కాంబినేషన్‌లో ఉన్న రాహుసంఖ్య ఫలితాలు చాలా వరకు '58'కి చెప్పిన ఫలితాల్ని పోలి ఉంటాయి. సంఖ్యా ప్రారంభంలో శని ఉన్నందువల్ల పనులు నిదానంగా చేస్తూ, ఆలస్యంగా అభివృద్ధిని సాధిస్తారు. ఆయుధాల ఉపయోగం, సూక్ష్మమైన యంత్రాల వాడకం ద్వారా లబ్ధి ఉంటుంది. జీవితంలో హెచ్చుతగ్గులు అధికంగా ఉంటాయి. పేరు, వ్యాపార నామంలో ఈ సంఖ్య మంచి ఫలితాల్ని ఇవ్వలేదు.

పేరు సంఖ్య 94

కుజ,రాహు గ్రహ కలయికలో ఉన్న రాహుసంఖ్య ఇది. ఇవి పరస్పర శత్రు గ్రహాలైనా సూర్యుడు మేలు చేస్తాడు. '49' సంఖ్యకుచెప్పిన ఫలితాలే దీనికీ వర్తిస్తాయి. ఈ సంఖ్యలో పేరు, వ్యాపార సంఖ్య మంచి ఫలితాల్ని ఇవ్వడంలేదు. బదులుగా 1,5,6 సంఖ్యల్లో వృత్తి, వ్యాపారాల బట్టి నామ వ్యాపార సంఖ్యలు పెట్టుకోడం మంచిది.

పేరు సంఖ్య 103

సూర్య, గురుసంఖ్యల్లో ఉన్న రాహుసంఖ్య. మధ్యలో ఉన్న సున్నా అనర్థ హేతువు. వృత్తిలో ప్రగతి, ఇతరుల ప్రేమాదరణలు, తద్వారా కొంత ధనప్రాప్తి ఉంటుంది. మధ్యవయసు నుండి అభివృద్ధి సాధ్యం. తమస్వార్థం కోసం పెడదారులు తొక్కే అవకాశం వుంది. ఈ సంఖ్యలో పేరు, వ్యాపారం అంతమంచివికావు.

బుధ సంఖ్యల్లో అదృష్టమైన పేర్లు, వ్యాపార సంస్థలు

5,14,23 బుధ సంఖ్యలు సాధారణంగా అదృష్టమైనవి. అదృష్టం, ఆర్థిక పురోగతి, పలు లాభాల్ని కలిగిస్తుంది. వాణిజ్యానికి మారుపేరు బుధుడు. 59,95 సంఖ్యలు మాత్రం అంతమంచివి కావు. బుధ, కుజ తత్వాలకు సరిపడదు. బుధుడి పాదరసతత్వం, కుజుడి అగ్నితత్వం పరస్పరం విరోధిస్తాయి. అభివృద్ధిని నిరోధిస్తాయి.

పేరు సంఖ్య 23

'2' అనే చంద్రుడు. '3' అనే గురువు, హిందూపురాణాల ప్రకారం బుధ గ్రహం తండ్రులు. ఈ రెండు సంఖ్యల కలయికలో ఉన్న '23' బుధ సంఖ్య. చంద్ర, గురు, బుధ గ్రహాల సమిష్టి ఆశీర్వాదబలం కలిగినందువల్ల అత్యంత అదృష్టమైన సంఖ్యగా మారింది. ఈ రహస్యం తెలిసే ఆధునిక ప్రపంచ సంఖ్యాశాస్త్ర లిజెండ్ 'కీరో' తన పేరును ఈ సంఖ్యలోకి మార్చుకున్నాడని అర్థమవుతుంది. ఈ శుభసంఖ్య అందించే శుభఫలితాలు. అదృష్ట దీపికలు అమోఘమైనవి. కలకాలం ముందుకు నడిపించేవి. ఈ సంఖ్యలో పేరు, వ్యాపార ట్రేడ్ మార్క్ ఉండడం ఎప్పుడూ లాభకరమైనవే, ఆర్థిక పరిపుష్టిని కలిగించేవే.

పేరు సంఖ్య 32

గురు,చంద్ర సంఖ్యల కాంబినేషన్లో ఉన్న ఈ బుధ సంఖ్య అదృష్టకరమైనది. బాగా కలిసొచ్చే మ్యాజిక్ నెంబర్. 14,23, సంఖ్యలకున్న అన్ని, శుభ ఫలితాలు దీనికే వర్తిస్తాయి. సుఖవంతమైన జీవితం, ప్రభుత్వ గౌరవం, సంతృప్తినిచ్చే వాణిజ్యం, సినీరంగ భవిష్యత్తు, దీని ప్రత్యేకతలు. ఒకమంచి లక్కీనెంబర్.

పేరు సంఖ్య 41

రాహు, సూర్య కలయికలో ఉన్న అదృష్టకర బుధ సంఖ్య 14,23,32 ల్లాగే మ్యాజిక్ నెంబర్. ఉన్నత పదవి, గౌరవం, ధనప్రాప్తి, వ్యాపార లాభం ఇస్తుంది. ఈ పేరులో నామసంఖ్య, వ్యాపార సంఖ్య లాభాల బాటలోకి తీసుకెళ్తుంది. అయితే వీరు స్వంత అభిప్రాయాలు, నిర్ణయాలు, మీద పనిచేస్తేనే ఈ సంఖ్య శుభఫలితాల్ని పొందుతారు.

పేరుసంఖ్య 50

ఇదో మంచి ఫలితాల్ని ఇవ్వగల బుధ సంఖ్య. పడిపోయిన వారిని లేవదీస్తుంది. పునర్జీవబలాన్ని కలిగిస్తుంది. కళా, గణిత, జ్యోతిష రంగాల్లో అభివృద్ధిని ఇస్తుంది. ఆదాయ జీవనాలకు జ్ఞానం, వివేకం, సత్ప్రవర్తనతో ప్రముఖులనిపించుకుంటారు. ఊహాశక్తి రచనాయుక్తి, సమస్యలకు చక్కని పరిష్కారాలు చెప్పడంలో పేరు గడిస్తారు. ఈ సంఖ్యలో పేరుంటే ఆయుష్షు పెరుగుతుంది. 5వ సంఖ్య ప్రక్కసున్నా ప్రభావం వల్ల వేధించే శత్రువులుంటారు.

పేరుసంఖ్య 59

బుధ, కుజ సంఖ్యల్లో ఉన్న బుధ విచిత్ర సంఖ్య ఇది. బాల్యంలోనే తెలివి తేటలు ఏర్పడతాయి. విద్యల్లో, గణితంలో ప్రావీణ్యం ఉంటుంది. బంధు సమయాల్ని విజయాల్ని పొందుతారు. జ్ఞానం, తెలివితేటలు, సమస్యలకు పరిష్కారం చూపే శక్తి ఉంటుంది. అయితే బుధ పాదరస శక్తి కుజుడి అగ్నిశక్తి ఒక దశనుండి విభేదిస్తాయి. స్త్రీలోలత ఒక కారణమవుతుంది. పేరులో, వ్యాపార సంస్థలో ఈ సంఖ్య దీర్ఘకాల మంచి ఫలితాల్ని ఇవ్వలేదు. అవి ఆకస్మికంగా మూతపడే ప్రమాదం వుంది. పదవి సైతం కోల్పోవచ్చు.

పేరుసంఖ్య 68

శుక్ర, శని సంఖ్యా కలయికలో ఉన్న బుధసంఖ్య. ఈ త్రిగ్రహాలు పరస్పర స్నేహితులు. ఈ కలయిక శక్తివంతమైనదిగా, అదృష్టంగా దైవాంశను కలిగి ఉంటుంది. ఇది రెండు రకాల ఫలితాల్ని ఇస్తుంది. పురజనుల సంబంధం, ఆస్తిపాస్తులు, సంతోషం ఒకవైపు, ఇతరుల నుండి అగౌరవం, నష్టం, సర్వం త్యజించడం, యోగ సాధన మరోవైపు. శుక్రుడు గెయిన్. కర్మఫలాదికారి శని పెయిన్.నిజం ఏమిటంటే నో గెయిన్ వితవుట్ పెయిన్. ఇది జీవన సత్యం.

పేరుసంఖ్య 77

సాధారణంగా ఒక కేతువునే భరించలేం. ఇక్కడ రెండు కేతు సంఖ్యల కలయికలో ఏర్పడిన బుధసంఖ్య. ఈ కారణంగా గంభీరమైనరూపం, కీర్తిప్రతిష్ఠలు, దూర ప్రయాణాలు, దైవ సంబంధ జీవితం ఏర్పడతాయి. కష్టం అనిపించినా డబ్బు చేతికి అందుతుంది. దైవమార్గం అనుసరిస్తే లబ్ధి చేకూరుతుంది. మనసే వీరిని నడిపించే సాధనం, కనుక జాగ్రత్తగా ఉండాలి. ఇది ఐహిక సుఖాల కోసం ఏర్పడిన సంఖ్యకాదు. కనుక పేరు, వ్యాపారంలో ఈ సంఖ్యను వాడకపోడమే మంచిది.

పేరుసంఖ్య 86

శని, శుక్ర కలయికలో ఉన్న బుధసంఖ్య. '68' సంఖ్యకు ఇవ్వబడిన ఫలితాలే చాలావరకు వర్తిస్తాయి. శని ముందు ఉండడంతో అభివృద్ధి నెమ్మదిగా వస్తుంది. న్యాయమైన ఆలోచనలు, కోరికలు నిదానంగా నెరవేరతాయి. ఆదాయంకన్నా మంచి పేరు వస్తుంది. ముందు ఓడించి, తర్వాత గెలిపించే విచిత్ర సంఖ్య. ఈ సంఖ్యలో, పేరు, వ్యాపార సంస్థ పేరుంటే సంతృప్తి లభించడం కష్టం. ఇతరులు వీరి నుండి ఆయాచిత లబ్ధి పొందుతారు.

పేరుసంఖ్య 95

కుజ, బుధ సంఖ్యల కాంబినేషన్లో ఉన్న బుధసంఖ్య ఇది. పట్టుదలతో అనుకున్న కార్యాలు పూర్తి చేస్తారు. అయితే ఎప్పుడూ ఆందోళన, టెన్షన్ ఉంటాయి. '59' కోసం చెప్పబడ్డ ఫలితాలు కొంతమేర వర్తిస్తాయి. శక్తివంతమైన వాక్కు. వేదికల

మీద ఉపన్యాసం ఇవ్వగలరు. ఏదో రీతిలో ధనార్జన, సంపదా లభిస్తాయి. ఇది వాయు ప్రధానమైనది. మంచి పనులు చేస్తే సత్కీర్తి, చెడ్డపనులు చేస్తే దుష్కీర్తి వాయువులా వ్యాపిస్తాయి. ఈ సంఖ్యలో పేరు, వ్యాపార సంస్థ అంత మంచివికావు.

పేరుసంఖ్య 104

సూర్య, రాహు కలయికలో ఉన్న బుధసంఖ్య. మధ్యలో ఉన్న సున్నా దీని ప్రభావాన్ని తగ్గిస్తుంది. పనిలో ఆరంభ శూరులుగా ఉంటారు. కానీ పూర్తి చేయలేరు. లౌకిక విషయాల్లో ఈ సంఖ్య మంచి ఫలితాల్ని ఇచ్చే శక్తిలేనిది.

శుక్ర సంఖ్యల్లో అదృష్టమైన పేర్లు, వ్యాపార సంస్థలు

6,15,24 శుక్ర సంఖ్యల్లో పుట్టినవారికి ఈ క్రింది సంఖ్యల్లో వారి పేరు, వ్యాపార సంస్థ పేరుండడం అదృష్టాన్ని, ఆర్థికాభివృద్ధిని, ప్రేమ మూలకమైన పలు లాభాల్ని కలిగిస్తుంది. శుక్ర సంఖ్యలు మంచి కళాత్మకమైనవి. ప్లస్, మైనస్, పాయింట్లతో పాటు వాటి ఫలితాలు క్రింది విధంగా ఉంటాయి.

పేరుసంఖ్య 15

సూర్య, బుధ సంఖ్యల కలయకిలో ఏర్పడిన శుక్రసంఖ్య. సూర్యబుధులు స్నేహితులు. అలాగే సూర్య శుక్రులు శత్రువులు. అయినా వీరిని అభివృద్ధిలోకి తీసుకొచ్చే గాడ్‌ఫాదర్లు, వీరిని ప్రేమించే స్త్రీ, పురుషులవల్ల లభించే లబ్ధి ఎక్కువ. ప్రారంభ జీవితం సామాన్యం, మధ్యజీవితం బ్రహ్మాండం అనిపిస్తుంది. జీవితంలో కొంతమందికి ఊహించని ఎలివేషన్ వస్తుంది. ఉపాధ్యాయవృత్తి, సైంటిస్ట్, సినిమాల్లో అవకాశాలు, రాజకీయపదవులు ఇంట్రస్ట్ బట్టి లభిస్తాయి. అనుకున్నది సాధించే టాలెంట్, అత్యున్నత స్థానాలు దక్కుతాయి. ధనం, ఆస్తిపాస్తులు, ఖరీదైన బహుమతులు, విందులు, వినోదాల్ని సూచించే సంఖ్య. పేరు, వ్యాపారసంఖ్య '15' టోటల్‌లో ఉంటే మంచిదే. అయితే కారణాంతరాలవల్ల చాలామందికి పెళ్లికాదు. కొంతమంది చేస్తున్న ఉద్యోగాన్ని వదిలేస్తారు.

పేరుసంఖ్య 24

చంద్ర, రాహు సంఖ్యల కలయికలో ఉన్న మంచి శుక్రసంఖ్య ఇది. ఇతరుల ప్రేమవల్ల బాగా లబ్ధి పొందడం రుజువైన విషయం. సినీ, టివి ఫీల్డ్‌లో అసాధారణ పేరు ప్రఖ్యాతుల్ని, ఆర్థిక లాభాల్ని కలుగజేస్తుంది. ప్రత్నామయంగా రియల్ ఎస్టేట్, పండ్లతోటల పెంపకం, గెస్ట్‌హౌస్, లాడ్జ్, హోటల్స్ నిర్మాణం, కార్ల వ్యాపారం లాంటివి చేపట్టి లాభాలు పొందవచ్చు. మధ్యలో అకస్మాత్తుగా రాజకీయరంగంలోకి వచ్చి ఉన్నత పదవులూ చేపట్టవచ్చు. క్రీడాకారులకూ ఉన్నతే. గొప్ప అదృష్ట సంఖ్య ఇది. 24-2-1948లో పుట్టిన మేడమ్ జయలలిత ఈ సంఖ్యా విజేతల్లో ఎన్నదగిన వారు. ఇటుసినీరంగంలో రాణించారు అటు తమిళనాడు లేడీ సిఎమ్‌గా అద్భుతాలు సాధిస్తున్నారు. ప్రస్తుత లోక్‌సభ సీట్లను అత్యధికంగా సాధించి రికార్డ్ సృష్టించారు.

ఆమె పేరు J Jayalalitha '24' సంఖ్యలో ఉండడం సంఖ్యాశాస్త్ర ప్రియులు గమనించాలి. 24 జూన్‌లో పుట్టిన సినీహీరో జయభేరి సంస్థ పేరుతో సినీనిర్మాణం, రియల్ ఎస్టేట్, కార్లు, పలు వ్యాపారరంగాల్లో సక్సస్ సాధించిన మురళీమోహన్ ఇటీవలి ఎన్నికల్లో రాజమండ్రి ఎం.పి. అయ్యారు. ఊహించకపోయినా 24 ఏప్రిల్‌లో పుట్టిన సచిన్ టెండుల్కార్‌కు ఎంపి (రాజ్యసభ) పదవి వరించింది. ఇదే 24జూన్‌లో పుట్టిన ఆంధ్రుల అభిమాన రాములమ్మ (సినీనటి విజయశాంతి) గతంలో మెదక్ ఎంపి కదా. పేరులో వ్యాపారంలో ఈ సంఖ్య రావడం చాలా అదృష్టప్రదం. చంద్ర, రాహు, శుక్ర గ్రహ కలయిక, అద్భుతాల సమాహారం.

పేరుసంఖ్య 33

రెండు గురు సంఖ్యల కలయికలో శుక్రసంఖ్య దీన్ని 'మాష్టర్' సంఖ్యగా అభివర్ణించారు. సంఖ్యాశాస్త్ర పితామహ ఫైథాగరస్. దీనికి మహాలక్ష్మియోగాన్ని ఇచ్చే శక్తి ఉన్నదని కొందరంటారు. అయితే వీరిని ప్రేమించి, అభిమానించే వారి నుండి లబ్ధి, ఆడవారికైతే మగవారినుండి, మగవారైతే ఆడవారి నుండి లాభాలు పొందే అవకాశాలున్నాయి. పేరులో, వ్యాపారంలో ఈ సంఖ్యరావడం అనుకూలమైనది. నమ్మదగింది కూడా.

పేరుసంఖ్య 42

ఇంచుమించు '24' సంఖ్యకు చెప్పబడిన ఫలితాలే దీనికి వర్తిస్తాయి. శుక్ర సంఖ్యల్లో మరో అద్భుతమైన ఫలితాలు ఇవ్వగల సంఖ్య. స్త్రీ పురుష సహాయ సహకారాలు అందడం షరామామూలే. స్వంత ఆలోచనలు, స్వంత ప్లానింగ్ అద్భుత ఫలితాలనిస్తాయి. ఉన్నత స్థానాలకు ఎగబ్రాకుతారు. ఉద్యోగ, వ్యాపారాల్లో పేరులో ఈ సంఖ్య పూర్తి అనుకూలమైనది. అదృష్టానిచ్చేది.

పేరుసంఖ్య 51

'15' సంఖ్యకు చెప్పబడిన ఫలితాలు కొంతమేరకు వర్తిస్తాయి. దయార్ద్ర హృదయానికి, స్నేహానికి, వ్యక్తిగత ఉద్యోగ, వ్యాపారాలకు పొత్తుకుదరదనేది ఈ సంఖ్య చెప్తున్న యథార్థం. ఆవేశ కావేశాలతో ఉన్న స్థిరమైన ఉద్యోగం వదులుకోవడం, వ్యాపారం చేయడం ద్వారా అభివృద్ధిలోకి వస్తామని ఆశించి, పెట్టుబడిపెట్టి, అరువులు ఇచ్చి, తిరిగి ఆడబ్బు రాబట్టుకోలేక నష్టాలపాలై, అప్పుల పాలవడం లాంటి దురదృష్టాలు ఈ సంఖ్యలో ఉన్నాయి. రక్షణ సంస్థల్లో ఉద్యోగాలు మేలు. ఒకరకంగా ఇదీ అదృష్టం సంఖ్యే. అయితే అది వారివారి మనోప్రవృత్తిపై వ్యక్తిగత గుణంపై కూడా ఆధారపడి ఉంటుంది. ఈ జడ్జిమెంట్ గలవారికి ఈ సంఖ్య, పేరులో, వ్యాపారంలో మంచిదే.

పేరుసంఖ్య 60

శుక్ర ప్రభావం డైరెక్ట్‌గా గల సంఖ్య. కళానైపుణ్యం, తత్సంబంధిక విజయాలు, కుటుంబ సౌఖ్యం ఏర్పడతాయి. రూపంలో, మాటల్లో ఒక విధమైన గంభీరత

ఏర్పడుతుంది. ఇదొక అదృష్టాన్నిచ్చే సంఖ్య. అదృష్టం తలుపు తట్టినపుడు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ధనం పొదుపు చేసుకోవాలి. కారణం, ఈ సంఖ్యప్రక్క '0' ఉండడంతో చివరికి ఏంమిగలని పరిస్థితి ఏర్పడుతుంది. గుంటూరులో నాకు తెలిసిన ఒక పెద్దమిర్చిరైతు ప్రతీఏటా మూడు లారీల మిర్చి బస్తాలు ముందు ముంబాయికి వెళితే, ఆ బస్తాలు తీసుకొనే వ్యాపారి ఆకస్మికంగా మరణించాడు. కొడుకులు తమకేం తెలీదు పొమ్మన్నారు. ఆ సరకు పంపినట్టు వేబిల్లులు కూడా లేకపోవడంతో ఈ పెద్దరైతు ఒకసారి జీరో స్థితికి వచ్చేసాడు. ఇదో యదార్థ సంఘటన. అప్రమత్తంగా ఉంటే ఈ సంఖ్యలో పేరు, వ్యాపారసంస్థ మంచివే.

పేరుసంఖ్య 69

శుక్ర, కుజ సంఖ్యల కలయికలో ఉన్న శుక్రసంఖ్య అదృష్టానిస్తుంది. తాము అనుకున్నది సాధించడానికి ఏమైనా చేసే రజోగుణం ఎక్కువ. ప్రేమ కార్యంగా మారుతుంది. ఇది కుజ స్వభావం. వ్యాపారంలో అపరిమిత సంపద, ఇల్లు, భూమి, వాహనం మొ.ఆస్తులు ఏర్పడతాయి. పొగడ్తలు ఇష్టపడతారు. ఇష్టమైన వారిని కానుకలతో అందలం ఎక్కిస్తారు. పేరులో, సంస్థలో ఈ సంఖ్యరావడం మంచి ఫలితాల్ని ఇస్తుంది.

పేరుసంఖ్య 78

కేతు, శని కలయికలో ఉన్న శుక్ర సంఖ్య. ఇదోపిక్యులర్ కాంబినేషన్. కేతువు దైవాంశను, స్పష్టమైన జ్ఞానాన్ని ఇస్తాడు. శని శుక్రుడితో కలసి జ్ఞానవివేకాలను, సుఖ భోగాల్నీ ఇస్తాడు. పలురకాల ధనాదాయం. ఇల్లు, వాహనయోగం, సుఖప్రాప్తి, లక్ష్మీ కటాక్షం అన్నీ ఉంటాయి. అయితే వీరు దానధర్మాలు చేయాలి. సక్రమ మార్గంలో జీవనం ఉండాలి. లేనిపక్షంలో సర్వం తలక్రిందులై లక్ష్మీవచ్చిన దారినే నిష్క్రమిస్తుంది. ఈ సంఖ్యను పేరులో, వ్యాపార సంస్థ పేరులో ఉపయోగించే ముందు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి.

పేరుసంఖ్య 87

ఇంచుమించు పై సంఖ్య ఫలితాలే దీనికీ వర్తిస్తాయి. అయితే దీని విధులు, గుణాలు, ధర్మాలు మాత్రం కఠినంగా ఉంటాయి. దీనికి కారణం ఆరంభంలో ఉన్న శని సంఖ్య ప్రభావం. వీరు దైవ, ధర్మమార్గల్లో లేకపోతే తీవ్ర పరిణామాలు సంభవించే అవకాశం వుంది. పేరు, వ్యాపారంలో ఈ సంఖ్యమేలు చేయదు. ఇతర మంచి శుక్ర సంఖ్యల్ని ఆశ్రయించడం మేలు.

పేరుసంఖ్య 96

కుజ, శుక్ర కలయికలో ఉన్న శుక్ర సంఖ్య ఇది. అదృష్టాన్ని ఇస్తుంది. '69' సంఖ్యకు చెప్పబడ్డ ఫలితాలు దీనికి వర్తిస్తాయి. వీరిది అందరూ ఇష్టపడే మనస్తత్వంగా ఉంటుంది. నిజాయితీ, సత్ప్రవర్తన ఉంటే దైవకృప కలుగుతుంది. పేరు, వ్యాపారంలో ఈ సంఖ్య రావడం మంచిదే. ఇతరులకు సాయం చేస్తారు.

పేరుసంఖ్య 105

సూర్య, బుధ సంఖ్యల కలయికల్లో ఏర్పడిన శుక్రసంఖ్య. మధ్యలో శూన్యం రావడంవల్ల తమ అవసరాల్ని త్యాగం చేసే గుణం, సాయం చేసే సంకల్పం. ఆవేశం ఉంటాయి. గౌరవం, ప్రసిద్ధి పొందిన జీవితం ఉన్నా ఈ సంఖ్య సైతం మంచి ఫలితాల్ని ఇవ్వలేదు.

కేతు సంఖ్యల్లో అదృష్టమైన పేర్లు, వ్యాపార సంస్థలు

7,16,25 కేతు సంఖ్యల్లో పుట్టిన వారికి ఈ క్రింది సంఖ్యల్లో వారి పేరు, వ్యాపార సంస్థ పేరుండడం అదృష్టాన్ని, ఆర్థికాభివృద్ధిని కలిగిస్తుంది. ఫలితాల్లో పలు ప్లస్, మైనస్ పాయింట్లను కూడా వివరించడం జరిగింది. వాటి ఫలితాలు క్రింది విధంగా ఉంటాయి.

పేరుసంఖ్య 16

'1' అనే సూర్య సంఖ్య ప్రక్క '6' అనే శుక్ర సంఖ్య. ఇవి పరస్పర వ్యతిరేక శక్తులు. గ్రహపరంగా సూర్యశుక్రులు శత్రువులు. ఇక్కడ ఈ గ్రహ సమ్మేళనంలో వస్తున్న కేతుసంఖ్య వినాశహేతువు. అధిక మొండితనం, తమకు తోచిందే వేదం అనుకోడం, సలహాల్ని, హితోక్తుల్ని లక్ష్య పెట్టకపోడం ఈ సంఖ్యలో ఉన్న ప్రధాన మైనస్ పాయింట్లు. '16' మార్చి లో పుట్టిన పొట్టిశ్రీరాములు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం ఆమరణదీక్షతో ప్రాణాలు విడిచాడు. ఎంతో ఉజ్జ్వలంగా వెండితెరమీద వెలిగిన జానపద హీరో కాంతారావు (16నవంబర్) కేవలం స్వంత పిక్చర్లు తీయడంవల్ల దారుణమైన ఆర్థిక బాధల్లో కూరుకుపోయి చనిపోయాడు. వెండితెర మీద సూపర్ హీరోయిన్‌గా వెలుగొందుతున్న అలనాటి అందాలనటి కాంచన (16 ఆగస్టు) కన్న తండ్రిని నమ్మడంవల్ల యావదాస్తిని కోల్పోయింది. ఇలాంటి ఉదాహరణ లెన్నో. ఈ సంఖ్యలో పేరు, వ్యాపార సంస్థ అదృష్టఫలితాల్ని ఇవ్వడం కష్టం.

పేరుసంఖ్య 25

'2' అనే చంద్ర సంఖ్య ప్రక్క '5' అనే బుధసంఖ్య. ఇది మంచి ఆర్టిస్టిక్ సంఖ్య. కారణం చంద్రుడు తన పుత్రుడైన బుధుడ్ని వాత్సల్య దృష్టితో చూస్తాడు. అయితే బుధుడు తన జన్మకారకుడైన చంద్రుడ్ని శత్రు దృష్టితో చూసాడు, బుధ జననం అనైతికం కనుక. ఈ రెండు షేడ్లు ఈ సంఖ్యపై పడడంవల్ల, ఏ రంగంలో ఉన్నా వీరు ముందుగా ప్రకాశించడం, ఆ తరువాత క్రమేపీ, క్రిందకు దిగజారిపోడం. అందుకెన్నో ఉదాహరణలు. 25 డిసెంబర్‌లో పుట్టిన సినీతార నగ్మా, 25 ఫిబ్రవరిలో పుట్టిన మరో అందాలతార దివ్యభారతి, 25 జూన్‌లో పుట్టిన విశాఖ గోల్డ్ బిజినెస్ టైకూన్ గ్రంధి మనోజ్‌కుమార్ ముగ్గురు తమతమ రంగాల్లో సెలబ్రిటీలు.

నగ్మా దక్షిన సినీపరిశ్రమ నుండి ఆకస్మికంగా పూర్తిగా కనుమరుగు కావడం, దివ్యభారతి, గ్రంధి మనోజ్‌కుమార్‌లు దారుణంగా చనిపోడం ప్రజల స్మృతిపథం

లోంచి తొలగిపోలేదు. 16,25 లాంటి తేదీల్లో పుట్టిన వారికి న్యూమరాలజిస్ట్‌ల కౌన్సిలింగ్ అవసరం. అయితే ఆధ్యాత్మిక మార్గంలో, ఋజుమార్గంలో తిరుగులేని సంఖ్య. మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజ్‌పేయి (25 డిసింబర్) జీసస్ క్రీస్తు (25 డిసెంబర్) జగద్గురు శంకరాచార్య (25 మార్చి) లాంటి వారు ఇందుకు ఉదాహరణలు. పేరులో, వ్యాపారంలో ఈ సంఖ్య మంచిది కాదు. పూజాసామాగ్రి, పూజా ఉత్పత్తుల్లో అర్చక, పురోహితుల్లో తప్ప.

పేరుసంఖ్య 34

గురు, రాహు సంఖ్యల కలయికలో ఉన్న కేతుసంఖ్య. గురుదేవతాంశ, రాహు, కేతు రాక్షసాంశలతో విభేదిస్తుంది. కనుక ఈ సంఖ్య ఆర్థికాభివృద్ధిని, పురోగతిని అంతగా ఇచ్చే శక్తిలేనిది. ఈ నామసంఖ్యలో ఉన్నస్త్రీలకు వ్యాధులు, కీర్తిప్రతిష్టల్లో లోపం లాంటివి సంభవిస్తాయి. కొందరు పురుషులకు చెడు సహవాసాలు, అలవాట్లు, బంధువిరోధం ఏర్పడతాయి. మీ ధర్మమార్గం వైపుకు, మంచితనం వైపుకు మొగ్గు చూపాలి. నామ, వ్యాపార సంస్థల పేర్లు ఈ సంఖ్యలో ఉంటే మంచి ఫలితాలు రావు. అయితే ఎంతో శ్రమపడి, కష్టించి స్వంతం చేసుకున్న ఫలితాలు, విజయాలు నిలిచే అవకాశాలున్నాయి.

పేరుసంఖ్య 43

ఇంచుమించు '34' సంఖ్యా ఫలితాల్నే ఇస్తుంది. స్త్రీలైతే పురుషుల్ని, పురుషులైతే స్త్రీలకు ఆకర్షిస్తారు. అక్రమ సంబంధాలు ఎక్కువగా ఉంటాయి. ఉండే ఇల్లు. పనిచేసే చోటు తరచు మారిపోతుంటాయి. తప్పులకు తిరుగుబాటు తత్వానికి, వైఫల్యాలు, అవరోధాలకు ప్రతీక. ఈ సంఖ్యలో పేరు వ్యాపారం మంచి ఫలితాల్ని ఇవ్వడం కష్టం. వీరి కటుంబ జీవితం, వీరి కారిన్యం, వ్యసనాలు, పరాయిస్త్రీల వల్ల తల్లక్రిందులవుతుంది.

పేరుసంఖ్య 52

'25'సంఖ్యకు చెప్పిన ఫలితాలు చాలావరకు వర్తిస్తాయి. బుధ, చంద్ర గ్రహాల శత్రుస్థితి కారణంగా, వ్యతిరేకత, దురదృష్టం, దిగులు అవరోధం వైఫల్యం, బంధనం ఏర్పడతాయి. దైవ సంబంధంగా, కళాసంబంధంగా మంచి ఫలితాలుంటాయి. సినీ రంగం, విదేశీలు వాణ్యిం, జల ఉత్పత్తులు కలిసివస్తాయి.

పేరుసంఖ్య 61

శుక్ర, సూర్య కలయికలో ఉన్న కేతు సంఖ్య. '16' సంఖ్యా ఫలితాలు కొంత మేర దీనికి వర్తిస్తాయి. శుక్ర, సూర్య గ్రహకలయిక శత్రుత్వాన్ని దురదృష్టాన్ని ఇస్తుంది. స్వంత నిర్ణయాలు, వాటి ఆచరణలో మొండిపట్టు నెగిటివ్ ఫలితాల్ని ఇస్తాయి. ఇందుకు భిన్నంగా పలువురితో చేసే సమాలోచనలు. విజ్ఞుల సలహాలు పాటిస్తే శుభం కలుగుతుంది. కళారంగం, వ్యాపార రంగాలు కలసివస్తాయి. పరాయిస్త్రీలు,

అక్రమ సంబంధాలు, వ్యసనాలపట్ల జాగ్రత్తగా ఉండాలి. పేరులో, వ్యాపారంలో, సముద్ర ఉత్పత్తులు. విదేశీ వాణిజ్యం సినీరంగం లాంటి వాటిలో ఓ మోస్తరు విజయాలనిస్తుంది.

పేరుసంఖ్య 70

కేతు స్వభావం పూర్తిగా కలది. ఏడవ సంఖ్య ప్రక్క సున్నా మోక్షాన్ని సూచిస్తుంది. జలవ్యాపారాన్ని, ఉద్యోగాల్ని, దైవ విద్యలను ఇస్తుంది. రక్షణశాఖల్లో ఉద్యోగం వస్తుంది. వాక్చాతుర్యం ఉంటుంది.సదా ఆలోచిస్తుంటారు. లోతైన ధ్యానసమాధిని ఇస్తుంది. నిత్య దైవారాధన, అనుష్టానం సత్ఫలితాల్ని ఇస్తుంది. చాలామంది సిద్ధ యోగులవుతారు. లౌకిక సుఖాలకు, వ్యాపారాలకు కాక, ఆధ్యాత్మికంగా ఈ సంఖ్య, నామసంఖ్యగా, మత సంస్థ సంఖ్యగా మంచిది.

పేరుసంఖ్య 79

కేతు, కుజుల కలయికలో ఉన్న కేతుసంఖ్య. రక్షణ రంగాల్లో ఉద్యోగం, జల సంబంధ వ్యాపారాల్లో కొంత ప్రయోజనం ఉంటుంది. నామసంఖ్య, వ్యాపార సంఖ్యగా కలయికలో మంచి ఫలితాల్ని ఇవ్వలేదు.

పేరుసంఖ్య 88

రెండు కర్మభూయిష్టమైన శని సంఖ్యల ఉన్న '16' అనే టోటల్ వచ్చే కేతుసంఖ్య. ఇది ప్రమాదకరమైనది. ఇది ప్లాట్, ఫ్లాట్, డోర్ నెం.గా ఉండడం వినాశనాన్ని కొని తెచ్చుకోవడమే అవుతుంది. ఇంటి గృహిణి మరణించే అవకాశముంది. దొంగతనం జరుగుతుంది. ఆడసంతానం అనారోగ్యం అధికమవుతుంది. కొన్నిచోట్ల సంతానమే ఉండదు. గ్రౌండ్‌ఫ్లోర్ వాయిదాల మీదకట్టాల్సి ఉంటుంది. ఫస్ట్‌ఫ్లోరు వేయడం కష్టమవుతుంది. ఇంట్లో చెదలు, పాములు ప్రవేశిస్తాయి. శత్రు బెడద అధికం. అభివృద్ధికి నోచుకోరు. పేరు, వ్యాపారసంఖ్య ఈ సంఖ్యలో ఉండడం నష్టాల్ని కొని తెచ్చుకోవడమే.

పేరుసంఖ్య 97

ఇది మరో వినాశకర ప్రమాదకర సంఖ్య. దీని టోటల్ '16' కావడం గమనించాలి. భార్య, పిల్లలతో వివాదం ఉంటుంది. ఇగురుపొరుగు శత్రువులవుతారు. పోలీస్‌కేసులు, న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి ఉంటుంది. ఇంట్లో చెదలు చొరబడి శిధాలావస్థకు చేరుస్తాయి. తరచు సర్ప సంచారం ఉంటుంది. ఇంట్లో వ్యభిచారం జరుగవచ్చు. రక్షణ రంగంలో ఉద్యోగం, దైవకార్యాలు కొంత ఊరట. ఇంట్లో త్రాగునీరు శత్రు చర్యల వల్ల కలుషిత మవుతుంది. స్త్రీ పగలకు నిలయమవుతుంది. '97' ప్లాట్, ఫ్లాట్, డోర్‌నెంలలో రావడం దురదృష్ట హేతువు. అభివృద్ధి నిరోధానికి కారణం కేతు బంధనం. నామ సంఖ్యలో, వ్యాపార సంఖ్యలో ఈ సంఖ్య మంచిదికాదు.

పేరుసంఖ్య 106

సూర్య, శుక్ర సంఖ్యలో ఉన్న కేతుసంఖ్య. మధ్యలో శూన్యం. కష్టాలకు, పాప కృత్యాలకు, వ్యసనాలకు, పిడివాద గుణం, స్త్రీలోలతకు చిహ్నం. సినీ, టివి రంగ ప్రవేశం, విదేశీవాసాన్ని ఇస్తుంది. స్వంతిల్లు లేకపోతే, తరచు ఇల్లు మారాల్సి ఉంటుంది. వివేకా, విచక్షణాలు, సరైన మార్గదర్శకత్వం వీరికి అవసరం. లౌకిక జీవనానికి, వ్యాపారానికి, ఈ సంఖ్య మంచి ఫలితాల్ని ఇవ్వలేదు.

శని సంఖ్యల్లో అదృష్టమైన పేర్లు, వ్యాపార సంస్థలు

ఎన్నో జన్మపరంపరల తర్వాత మానవజన్మ వస్తుందనేది విజ్ఞులు చెప్పేమాట. జీవి ప్రతి జన్మలోనూ పాప పుణ్యాలు చేయడం సహజం. మనకు గత జన్మ స్పృహ లేకపోయినా, ఆ జన్మల మంచి, చెడు కర్మ ఫలితాలు మాత్రం ప్రస్తుత జన్మలో వెంటాడతాయి. అనుభవింపచేస్తాయి. మనిషిని కర్మ ఫలితాలు వెంటాడకుండా ఉండాలంటే ఏం చెయ్యాలో అతిస్పష్టంగా చెప్పాడు గీతాచార్యుడు. చేసే ఏ కర్మ ఫలితాన్నైనా అనివార్యంగా భగవంతుడికి అర్పించమన్నాడు. అంటే ఒక కర్మ చెయ్యగానే దాన్ని భగవత్ అర్పణ చెయ్యాలి. కృష్ణార్పణం, శివార్పణం అని గుర్తుంచుకొని అనుకోవాలి. అలాగని తెలీసీ చెడుకర్మల్ని చేయకూడదు. అలాచేసే ఆ కర్మ మన పాపపుణ్య ఖాతాలో వేయబడదు. భగవదర్పణం అయి మనం సేఫ్. మరో ముఖ్య విషయం నిశ్చల ధ్యానమార్గం. ప్రయత్నిస్తే ఇదేం బ్రహ్మవిద్యకాదు. మనం సరిగ్గా ప్రయత్నించం. అంతే. ధ్యానమార్గం కూడా కర్మల్ని దగ్ధం చేసే ముఖ్య తరుణోపాయమే. కర్మఫలితం ఎలా ఉంటుందో కొన్ని ఉదాహరణలు, గతంలో హాలీవుడ్ సినీరంగంలో ఒక అద్భుత అందాల తార ఉండేది. ఆమె ఎంతోమంది టాప్ పొజిషన్ పురుషులతో సంబంధాలు పెట్టుకుని కారణాంతరాలవల్ల ఆత్మహత్య చేసుకొంది. ఆ జన్మలో ఆమె నటనా కాంక్ష తీరనే లేదు. తిరిగి ఈ జన్మలో సౌత్ సినీ ఇండస్ట్రీలో ప్రముఖ అందాల తారగా జన్మించింది. అయితే గత జన్మ అల్పాయుష్షు ఈ జన్మలో కూడా వెంటాడింది. ఒక విమానప్రమాదంలో హఠాత్తుగా మరణించింది. సరే. గతజన్మల కర్మబంధాల్ని ఈ జన్మలో స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేసే ఏకైక దైవగ్రహం శనిభగవానుడు. సంచిత, ఆగామి, ప్రారబ్ధ కర్మలలో బలీయమైన ప్రారబ్ధ కర్మ, అనుభవిస్తేగానిపోదు. అందుకే శని సంఖ్యల్లో జన్మించిన వారి జీవితాలు కర్మ భూయిష్టంగా ఉంటాయని తెల్సుకోవాలి.

మంచిగా, నీతిగా, క్రమశిక్షణ, సద్బుద్ధి, అంకితభావం, పరహితం, దాన,ధర్మ దయాదాక్షిణ్య గుణాలతో జీవిస్తే శని అనుగ్రహానికి పాత్రులవుతారు.

పేరుసంఖ్య 17

'1' అనే సూర్యసంఖ్య '7' అనే కేతు సంఖ్య కలయికలో ఉన్న శని సంఖ్య. ఈ మూడు గ్రహాల కలయిక కొంచెం విచిత్రమైనది. దేని ఫలితం అదిస్తుంది. '1' అనేది కొంతమందికి రాజకీయ యోగానిస్తుంది. ప్రభుత్వాధికారాన్ని కట్టబెడ్తుంది.

'7' అనేది కళాజీవితాన్ని ఇస్తుంది. స్త్రీలతో సంపర్కాన్ని ఇస్తుంది. శని వీరి ప్రవర్తనను బట్టి, గత కర్మఫలితాల్ని అనుసరించి ఫలితాల్నిస్తుంది. ఆయా ఫలితాలు మనిషి మనిషికి భిన్నంగా ఉంటాయి. 17 సెప్టెంబర్‌లో పుట్టిన భారత ప్రధాని నరేంద్రమోడి ఒకప్పటి ఛాయ్‌వాలా, ఇప్పటి అత్యున్నత రాజకీయాధికారి. 17 నవంబర్‌లో పుట్టిన తమిళ అందాల హీరో జెమినీ గణేశన్‌కు ఏకంగా నలుగురు భార్యలు. అందులో మూడోభార్య సినీనటి సావిత్రి జీవితం విషాదాంతం. తనకున్న సమస్త సిరిసంపదలు ప్రజలకోసమే ఖర్చుచేసి తమిళ ప్రజల గుండెల్లో నేటికి చిరంజీవిగా నిల్చిపోయిన మహోన్నత త్యాగమూర్తి ప్రముఖ తమిళ సినీహీరో తమిళనాడు గత ముఖ్యమంత్రి ఎమ్జీ రామచంద్రన్, విధి పరిశోధనలు ఎదుర్కోవలసి వచ్చి స్వచ్ఛమైన జీవితం గడిపేవారికి ఈ నామ సంఖ్య మంచిదే. ఆ ధైర్యం లేనివారు ఈ సంఖ్య నుండి దూరంగా ఉండాలి.

పేరుసంఖ్య 26

'2' అనే చంద్ర సంఖ్య '6' అనే శుక్ర సంఖ్య కాంబినేషన్లో ఏర్పడిన శని సంఖ్య. '2' '6' సంఖ్యలు ఖచ్చితమైన కళాభివృద్ధినిస్తాయి. వీరు మంచి పనులు, ప్రజల గుండెల్లో నిలిచిపోయే త్యాగాలు చేస్తే మరణాంతరం కూడా వీరిపేరు చిరం జీవిగా ఉండే వరం శని భగవానుడిస్తాడు. 26 ఆగస్టులో పుట్టిన దీనజన బాంధవి మదర్‌థెరిసా సేవాతత్పరతతో మానవజన్మను ధన్యం చేసుకుంది. 26 డిసెంబర్‌లో పుట్టాడు మావో జెడాంగ్. ఇప్పటికీ చైనా ప్రజల గుండెల్లో అతడు ఆరాధ్యదైవం. 26 నవంబర్‌లోపుట్టాడు. శ్రీలంక ఎల్టీటీయీ టైగర్ ప్రభాకరన్. ఏం జరిగిందో అందరికీ తెల్సు. 26 సెప్టెంబర్‌లో పుట్టాడు. హిందీ చిత్రాల సుప్రసిద్ధ హీరో దేవానంద్. అతడి చిత్రాల్ని జనం ఈ రోజుకీ మర్చిపోరు. చేసే పనులు మంచివైతే ఈ సంఖ్య కూడా మంచిదే. అది లేనప్పుడే ఈ సంఖ్య విరుద్ధ ఫలితాల నిస్తుంది.

పేరుసంఖ్య 35

'3' అనే గురు సంఖ్య '5' అనే బుధసంఖ్య కాంబినేషన్‌లో ఉన్న శని సంఖ్య. గురు, బుధులు విడివిడిగా శుభగ్రహాలేగాని, కలసి ఉన్నప్పుడు గురువు బుధుడ్ని శత్రు దృష్టితో చూస్తాడు. ఈ కారణంగా వీరి రైజింగ్ ఎంత స్పీడ్‌గా ఉంటుందో వీరి ఫాల్ కూడా అదే స్పీడ్‌లో ఉంటుంది. బిజినెస్ పార్టనర్స్ మధ్య గొడవలు వస్తాయి. పేరులో, వ్యాపార సంస్థ పేరులో ఈ సంఖ్య రావడం దురదృష్టానికి కారణం అవుతుంది. విద్యాపరంగా, విద్యాసంస్థల పరంగా మాత్రం ఇది కొంత అభివృద్ధిని ఇస్తుంది.

పేరుసంఖ్య 44

సాధారణంగా ఒక రాహువునే భరించలేం. ఇక్కడ ఇద్దరు రాహువుల కలయిక (మాస్టర్ నెం)లో ఉన్న శని సంఖ్య. అన్నిపనుల్లో అనివార్యంగా జరిగే ఆలస్యం. శ్రమాధిక్యత, ఒక పనిలో ఫలితం కోసం ఎక్కువసార్లు ప్రయత్నించాల్సి రావడం,

అలసట, త్రిప్పట మొదలగు చెడ్డ ఫలితాల్ని ఇస్తుంది. కారణం రాహువు కూడా ఒక రకంగా శనిలాంటివాడే కనుక. అదృష్టం కన్నా దురదృష్టం,సుఖం కల్గించడం కన్నా దుఃఖాన్ని కల్గించడం అధికం. నామం, వ్యాపార సంస్థ పేరులో ఈ సంఖ్య రావడం చెడు ఫలితాల్ని కలిగిస్తుంది.

పేరుసంఖ్య 53

ఇంచుమించు '35' సంఖ్యకు చెప్పబడ్డ ఫలితాలు ఈ సంఖ్యకీ వర్తిస్తాయి. చేసే పనుల్లో అలసత్వం, ఆలస్యం లేకుండా జాగ్రత్త పడాలి. ఈ సంఖ్యలో ఉన్న గ్రహస్థితి కారణంగా విద్యా వివేకాలు, గౌరవం, ఆస్తిపాస్తులు, ప్రజాదరణ, ప్రభుత్వ పరలబ్ధి లభించినా, చేతలు, నడవడిక సవ్యంగా లేకపోతే సర్వం తలక్రిందులయ్యే అవకాశం ఉంది. పేరు, వ్యాపారాల్లో ఈ సంఖ్య మంచిదిగా తోచదు.

పేరుసంఖ్య 62

దీని ఫలితాల కోసం '26'ను చూడండి. శుక్రసంఖ్యతో ప్రారంభమైంది కనుక మరింత కళాభివృద్ధిని, అవకాశాన్ని, సినీ, టివి రంగాల్లో అధిక సక్సస్‌ను ఇవ్వగలదు. ఉదాత్త ప్రవర్తన, ఆచితూచి నిర్ణయాలు తీసుకోడం, పనుల్లో జాప్యం నివారించుకోడం వల్ల మరింత మంచి ఫలితాలు వస్తాయి. ఆకస్మిక రాజకీయలబ్ధి ఇవ్వగలది. పేరులో, వ్యాపారంలో ఈ సంఖ్య అంతమంచి ఫలితాల్ని ఇవ్వదు.

పేరుసంఖ్య 71

కేతు, సూర్య సంఖ్యలతో కూడిన శని సంఖ్య ఇది. ఇంచుమించు '17' సంఖ్యకు చెప్పబడిన ఫలితాలు వర్తిస్తాయి. ముందు కేతు సంఖ్య వల్ల స్త్రీల జోక్యం అధికం అవుతుంది కేతు, సూర్య సంఖ్యా మిశ్రమం వల్ల అధిక స్త్రీ స్నేహాలు, అనైతిక సంబంధాలు ఉండే ప్రమాదం ఉంది. ఈ స్వభావాన్ని సమీక్షించుకోవాలి. కేవలం దైవిక, ప్రజాహిత, దాన ధర్మాలు సత్ప్రవర్తన మాత్రమే వీరిని కాపాడే కవచాలుగా ఉంటతాయి. పేరు, వ్యాపారంలో ఈ సంఖ్య మంచి ఫలితాల్ని ఇవ్వడం కష్టం.

పేరుసంఖ్య 80

శని ప్రభావం పూర్తిగా కలది. ఆ ప్రక్కన 'సున్నా' వల్ల జీవితంలో ఎన్నో ఆటు పోట్లు కష్టాలు ఎదుర్కోవలసి వస్తుంది. పూర్వజన్మల్లో మనం చేసే పాప పుణ్యాల కర్మ ఫలితాల్ని ఈ జన్మలో ఇవ్వడం శని ప్రత్యేకత. అందుకే ఆయుష్షు కారకత్వం శనికి ఇవ్వబడింది. ప్రాణాలు తీసే అధికారం ఆయన సోదరుడు, అయిన యమధర్మరాజు బాధ్యత, వీరిద్దరికి సూర్యుడు తండ్రి కావడం మరింత ఆశ్చర్యం. స్వార్థరాహిత్యం, చెడుపనులు కాక సదా మంచి పనులు చేయడం, పరోపకార, దానగుణం మంచివి. పేరులో, వ్యాపారంలో ఈ సంఖ్య మంచిదికాదు.

పేరుసంఖ్య 89

శని, కుజ సంఖ్యల కాంబినేషన్లో ఉన్న శని సంఖ్య ఇది. వీరు పరస్పరం శత్రువులు, అయితే శని విధి పరీక్షల్ని తట్టుకొనే శక్తి కుజుడిస్తాడు. ఆ కారణంగానే శని తొలి బలమైనరాశి మకరంలో కుజుడిది ఉచ్చస్థితి. అష్టలక్ష్మి, నవదుర్గల ఆరాధన వీరికి ఆధ్యాత్మిక ఉన్నతిని, అపార విజయ ధన సంపదల్ని అనుగ్రహిస్తుంది. లౌకిక విషయాల్లో ఈ సంఖ్య మంచిదికాదు.

పేరుసంఖ్య 98

ఇంచుమించు పై '89' సంఖ్యా ఫలితాలే దీనికి వర్తిస్తాయి. ఈ సంఖ్యలో కుజుడిది తొలిప్రాధాన్యం కాబట్టి కొంత దూకుడుగా వ్యవహరిస్తారు. వృత్తి, వ్యాపార నిర్వహణల్లో ధైర్యం చేస్తారు. నామ, వ్యాపారాల్లో మంచి సంఖ్యకాదు.

పేరుసంఖ్య 107

సూర్య, కేతు సంఖ్యల కలయికలో ఉన్న శనిసంఖ్య, మధ్యలో ఉన్న శూన్యం, తృప్తిలేని జీవితాన్ని, కష్టాల్ని ఎదుర్కోవలసి రావడాన్ని సూచిస్తుంది. మూఢనమ్మకాలు, మత సాంప్రదాయాల పట్ల విశ్వాసం, స్త్రీ ఆకర్షణ అధికంగా ఉంటాయి. పేరు, వ్యాపారాల్లో మంచి ఫలితాల్ని ఇవ్వలేని సంఖ్య.

కుజ సంఖ్యల్లో అదృష్టమైన పేర్లు, వ్యాపార సంస్థలు

9,18,27 కుజ (అంగారక) సంఖ్యల్లో పుట్టినవారికి ఈ క్రింది సంఖ్యలో వారి పేరు, వ్యాపారసంస్థ పేరుండడం ఏ మేరకు అదృష్టమో దురదృష్టమో వివరించడం జరిగింది. ఫలితాలు క్రింది విధంగా ఉంటాయి.)

పేరుసంఖ్య 18

'1' అనే సూర్యసంఖ్య ప్రక్క '8' అనే శని సంఖ్య రావడం మంచిదికాదు. ఇది పరస్పర శత్రువులు. ఈ కాంబినేషన్లో ఉన్న కుజ సంఖ్యలో పుట్టినవారు తమకు తోచిందే కరెక్ట్ అనే నిశ్చితాభిప్రాయానికి వస్తారు. ఫైనాన్స్ వ్యాపారం వీరికి కలిసొస్తుంది. ఉన్న డబ్బును పదింతలు చేయగలరు. వ్యాపార నిమిత్తం పేరు, వ్యాపార సంస్థ పేరు కుజ సంఖ్యలో పెట్టుకుంటే మంచిదే. ఎటొచ్చీ పరాయిస్త్రీ సంబంధాల పట్ల, అక్రమ వ్యాపారాలపట్ల జాగ్రత్త వహించాలి.

పేరుసంఖ్య 27

'2' అనే చంద్ర సంఖ్య ప్రక్క '7'అనే కేతు సంఖ్యతో ఏర్పడిన కుజసంఖ్య సినీ టివి రంగాల్లోనూ, పోలీస్, నేవీ, ఆర్మీ లాంటి రక్షణరంగాల్లోనూ మంచి ఫలితాల్ని ఇస్తుంది. అధికారం, ఆధిపత్యం, అగ్రనాయకత్వం ఈ సంఖ్యలో ఉంటాయి. 27 మార్చిలో పుట్టిన మెగాస్టార్ చిరంజీవి తనయుడు రామ్‌చరణ్ తేజకి సూపర్ డూపర్ హిట్ చిత్రం 'మగధీరుడు' ఇచ్చిన గొప్ప ఎలివేషన్ అందరికీ తెలుసు. నామ, వ్యాపార సంస్థ పేరులో ఈ సంఖ్య రావడం విజయానికి అదృష్టానికి సంకేతం.

పేరుసంఖ్య 36

గురు, శుక్ర కలయికతో ఉన్న కుజసంఖ్య. అధికారానికి సంబంధించి తిరుగు లేనిది. ఆధిపత్యం, బలం, నాయకత్వం లాంటి సుగుణాలు గలది. చేసిన పనికి గుర్తింపు. నైపుణ్యానికి అగ్రపీఠం, అభివృద్ధిలవైపు పయనిస్తుంది. స్వంత ఆలోచనలు, నిర్ణయాలు మేలు చేస్తాయి. ఇతరుల అభిప్రాయాలు వీటితో కలపకూడదు. నామ, వ్యాపారాల్లో ఈ సంఖ్య రావడం శుభప్రదం.

పేరుసంఖ్య 45

రాహు, బుధ కాంబినేషన్లో గల ఈ కుజసంఖ్య అధికారానికి సంబంధించిన దైతే మంచి ఫలితాల్ని ఇస్తుంది. పవర్, కమాండ్, ఫోర్స్ ఉండే వ్యాపార ఉద్యోగాల్లో అభివృద్ధి ఉంటుంది. ఇది సైతం పోలీస్, నేవీ, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, సెక్యూరిటీ లాంటి రక్షణరంగాల్లో, రక్షణ పరికరాల ఉత్పత్తిలో వెల్డింగ్‌లాంటి వృత్తుల్లో లాభాల్ని స్తుంది. ఇతరుల జోక్యం పరికిరాదు. స్వంత నిర్ణయాలు, కార్యాచరణ మాత్రమే అనుకూలం. పేరులో, వ్యాపారంలో ఈ మేరకు ఈ సంఖ్య మంచిదే.

పేరుసంఖ్య 54

బుధ, రాహు కాంబినేషన్లో గల కుజసంఖ్య. ఈ సంఖ్యా ఫలితాలు ఇంచు మించు 45. సంఖ్యలాగే ఉంటాయి. బుధసంఖ్య ముందుంది. కనుక డిఫెన్స్ సర్వీ సుల్లో ఉద్యోగాలకు తయారుచేసే విద్యాసంస్థలు (డిఫెన్స్ అకాడమీ)లాంటి వాటిని పెట్టుకోడం లాభసాటిగా ఉంటుంది. వ్యాయామశాలలు,ఆత్మరక్షణా విద్యలు లాంటి వ్యాపార సంస్థలు లాభం ఇస్తాయి. పేరులో వ్యాపార సంస్థలో ఈ సంఖ్య మంచి ఫలితాల్ని ఇస్తుంది.

పేరుసంఖ్య 63

శుక్ర, గురు కాంబినేషన్లో ఉన్న కుజసంఖ్య. ఈ మూడు గ్రహాల్ని 3(సృష్టి) 6 (స్థితి) 9(లయ) కారకులంటారు. ఈ సంఖ్యా ఫలితాలు చాలా వరకు '36' సంఖ్యా ఫలితాల్ని పోలి ఉంటాయి. స్త్రీ పరమైన చిక్కులు అదనంగా ఏర్పడతాయి. ఈ సంఖ్యలో పేరు, వ్యాపారసంస్థ మంచి ఫలితాల్ని ఇవ్వడం కష్టం. స్త్రీలపట్ల డబ్బు, సంపద, కోల్పోయే అవకాశం వుంది.

పేరుసంఖ్య 72

కేతుగ్రహం, చంద్రగ్రహం కలయికతో ఉన్న కుజ సంఖ్య. దీని ఫలితాలు చాలా వరకు '27' సంఖ్యను పోలి ఉంటాయి. సినీ, టివి, రంగాల్లో ఎలివేషన్, రక్షణ రంగాల్లో ఉద్యోగప్రాప్తినీ ఇస్తుంది. మనోధైర్యం, ప్రభుత్వ ఆదరణ లభిస్తాయి. ఆస్తిపాస్తులు ధనంతోపాటు స్త్రీ కారక చిక్కులు ఏర్పడతాయి. నామ, వ్యాపార సంఖ్యగా మంచి ఫలితాల్ని ఇస్తుంది.

పేరుసంఖ్య 81

శని, సూర్య కలయికలో ఉన్న కుజ సంఖ్య. దీని ఫలితాలు ఇంచుమించు '18' సంఖ్యలాగే ఉంటాయి. అయితే ఇక్కడ శని సంఖ్య ముందుంది. ఆ కారణంగా రక్షణరంగాల్లో గౌరవప్రదమైన పదవి, రాజకీయం, వాద ప్రతివాదాలు జరిపే న్యాయ వాదులు, కళారంగం, బ్యాంక్ మొ॥ వాటిలో విజయం ఉన్నా, దొంగతనం, దోపిడీ, అక్రమార్జన, స్మగ్లింగ్, స్త్రీలతో అక్రమ సంబంధాలపట్ల సైతం జాగ్రత్తగా లేకపోతే ప్రమాదం. పేరు, వ్యాపారాల్లో ఈ సంఖ్య మంచి ఫలితాల్ని ఇవ్వడం కష్టం.

పేరుసంఖ్య 90

ఇది పోరాట తత్వాన్ని ఇచ్చే కుజసంఖ్య. పోరాటంవల్ల ఒనగూడే ప్రయోజనా లిచ్చినా తొమ్మిది ప్రక్కన సున్నా ఉండడం ప్రమాదాల్ని కల్గిస్తుంది. ఆక్సిడెంట్లు జరిగే సూచన వుంది. జీవితంలోని సంఘటనలు సంఘర్షణల మయంగా ఉంటాయి. ఆయుధాలు, మెకానికల్ యంత్రాలు, జిమ్, పోలీస్, ఆర్మీ, నేవీ, ఫైర్ డిపార్ట్‌మెంట్ రంగాల్లో, సమస్త క్రీడల్లో దీని ప్రభావం అధికం. సినీరంగంలో స్టంట్ హీరోల్ని, మాస్టర్లను సూచిస్తుంది. ఈ రంగాల్లో విజయం సాధించాలనే ఆశయం ఉన్నవారు ఈ సంఖ్యలో నామ, వ్యాపార సంస్థ పేర్లను పెట్టుకోవచ్చు.

పేరుసంఖ్య 99

కుజుడు, తిరిగి కుజుడు, కూడితే తిరిగి కుజుడు, అత్యంత ప్రభావకారిగా ఉన్న త్రిబుల్ మార్స్ ఫోర్స్ సంఖ్య ఇది. చాలా స్ట్రాంగ్, బలమైన సంఖ్య. యుద్ధ నైపుణ్యం, మార్షల్ ఆర్ట్స్, ఆయుధ వినియోగం, వాటి తయారీ, క్రీడా పరికరాలు, క్రీడారంగం, వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, జూడో, సుమోలాంటి వాటిలో రాణిస్తారు. పోలీస్, బాంబ్ స్క్వాడ్. డాగ్, హార్స్ స్క్వాడ్, మిషనరీ తయారీ, మెకా నికల్ టెక్నాలజీ, మిలట్రీ, పోలీస్, నేవీ, ఎయిర్‌ఫోర్స్ లాంటివి ఈ సంఖ్యాగ్రహ విభాగంలోకి వస్తాయి. రక్షణ రంగాలకు సంబంధించి పలు అనుబంధ కర్మాగారాలు ఉన్నాయి. వీటికి ఆధిపత్యం వహిస్తుందీ సంఖ్య. ఈ రంగాలకు చెందిన వ్యక్తులు, వ్యాపార సంస్థలు ఈ సంఖ్యలో పేరు, వ్యాపారం పేరు నిరభ్యంతరంగా పెట్టుకోవచ్చు.

పేరుసంఖ్య 108

సూర్య, శని సంఖ్యల్లో ఉన్న కుజ సంఖ్య, పిడివాద గుణాన్ని తాను నమ్మిందే యదార్థం అనే భావాన్ని కలిగిస్తుంది. కాని మధ్యలో శూన్యం ఉంది కనుక మరణ భయం ఇస్తుంది. ఆధ్యాత్మికంగా ఉన్నతి కలిగిస్తుంది. లౌకిక వ్యవహారాలకు మంచిది కాదు. నామ, వ్యాపార సంఖ్యగా ఇది మంచి ఫలితాల్ని ఇవ్వలేదు.

పేరు సంఖ్యా ఫలితాలు

మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరికీ ఒక పేరుండడం కామన్. అయితే ఆ పేరులో అదృష్టం ఉందా, దురదృష్టం ఉందా అన్న విషయం తెలుసుకోడం అవశ్యకం, ఆసక్తిదాయకం. తన పుట్టిన తేదికి అదృష్టంగా తనపేరు ఉండాలనేదే న్యూమరాలజీ కాన్సెప్ట్. లేని పక్షంలో నేమ్ కరక్షన్‌తో ఆయా అదృష్ట సంఖ్యల్లోకి పేరు వచ్చేట్టు చేపట్టాల్సి ఉంటుంది. ఈ విజ్ఞానం తెలిసి ఉంటే ఇతరులకు కూడా సహాయం చెయ్యవచ్చు.

ఈ పేరు అనేది మనిషి వ్యక్తిత్వాన్ని, అతడిలో ఉండే శక్తి సామర్థ్యాల గురించి తెలియచేస్తుంది. వారి జీవన మార్గాన్ని, గమ్యాన్ని నిర్దేశిస్తుంది. సరైన సంఖ్యలో వేరు ఉంటే అన్నీ అనుకూలంగా మారతాయి. అలాలేని నాడు అన్నిటా ప్రతికూలత ఎదురవుతుంది.

మీ పేరును కాగితం మీద ఇంగ్లీషులో వ్రాయండి. ఆ ఇంగ్లీషు అక్షరాల క్రింద ఈ క్రింద ఇచ్చిన సంఖ్యా విలువల్ని వేసుకొండి. ఇప్పుడు వాటి నన్నిటినీ కూడండి. మీ పేరు ఏ టోటల్‌లో ఉందో, అది ఏ గ్రహాన్ని సూచిస్తుందో అది మీకు లాభదాయకంగా ఉందో, నష్టదాయకంగా ఉందో మీకే తెల్సిపోతుంది.

ఇంగ్లీషు అక్షరాలకు చాల్డియన్ సంఖ్యా విలువల్ని ముందు పేజీల్లో ఇవ్వడం జరిగింది. ఇపుడు 'రెడీ రికనర్'గా మరోసారి ఇస్తున్నాను. గమనించండి.

చాల్డియన్ వర్డ్ పవర్	
ఇంగ్లీషు అక్షరాలు	వాటి సంఖ్యా విలువలు
A, I, J, Q, Y	1
B, K, R	2
C, G, L, S	3
D, M, T	4
E, H, N, X	5
U, V, W	6
O, Z	7
F, P	8

మనిషి పుట్టిన నెలలు (జన్మరాశులు)

(జనవరి నుండి మార్చి వరకు)

ఈ 12 నెలల్లో మనిషి 1-31 పుట్టిన తేది ఫలితాలు

(ఇప్పటి వరకు తెలుగు సంఖ్యాశాస్త్ర పుస్తకాల్లో లేని, రాని తొలి ప్రయోగం ! ఇది మోహన్ పబ్లికేషన్స్ పాఠకులకు మాత్రమే ప్రత్యేకం.

ఇంతవరకు మనిషి పుట్టిన తేదీలు "1-31" ఫలితాలు చదివారు. ఆధారసంఖ్య ఫలితాలు ప్రముఖ వ్యక్తుల ఉదాహరణలతో సహ తెల్సుకున్నారు. అలాగే నవగ్రహ సంఖ్యలు ఇచ్చే ప్రత్యేక ఫలితాల్ని అధ్యయనం చేసారు. ఇప్పుడు మనిషి పుట్టిన నెలల ఫలితాల్ని, ముఖ్యంగా అందులో నెలవారిగా రాశుల సమన్వయంతో పుట్టిన తేదీల ఫలితాల గురించి తెల్సుకొండి. ఇంతవరకు వచ్చిన తెలుగు సంఖ్యాశాస్త్ర పుస్తకాల్లో ఈ విషయాలు, వివరాలు రాలేదు. ఆధ్యాత్మిక, జ్యోతిష పుస్తకాల ప్రచురణలో నెం1 స్థానంలో ఉన్న మోహన్‌పబ్లికేషన్స్ తమ ప్రియ పాఠకుల కోసం ప్రత్యేకంగా సమర్పిస్తున్న విశేషాంశాలు ఇవి.

జనవరి నెల (మకరరాశి) కారకత్వం : కష్టించి పనిచెయ్యడం, కర్మఫలం

జనవరి నెలలో జన్మించిన వారికి శని మొదటి ఇల్లు, మకరరాశి ఫలితాలు వర్తిస్తాయి. సూర్యుడు 24 డిసెంబర్ 20 జనవరి కాలంలో మకరరాశి సంచారం చేస్తాడని మనకు తెలుసు. మకరరాశి ముగిసే కాలం 20 జనవరి అయినా, మరో 7 రోజుల కాలం కూడా అదనంగా మకరరాశి ప్రభావంలో ఉంటుందని తెల్సుకోవాలి. ఇలా ఇంచుమించు జనవరి నెలంతా మకరరాశి శని ఆధిపత్యంలోనే ఉంటుంది. ఇక, జనవరి నెల పూర్తి శనిగ్రహ ఆధిక్యంలో ఉంటుందని చెప్పుకున్నాం కదా! ఈ మంత్ పీరియడ్ రూలర్ సాటర్న్, స్ట్రిక్ట్ డిసిప్లిన్డ్ మాస్టర్. ఆయనంటే అందరికీ భయమే. ఆయనకున్న విశేషాధికారాలు అలాంటివి. పూర్వజన్మల్లో మనం ఎలంటి తప్పులు చేసామో మనకు తెలుసా? చేసినవి తప్పువైనా, ఒప్పువైనా, అనుభవించాల్సింది మనమేకదా! ఆ ఫలితాలు ప్రారబ్ధకర్మ రూపంలో ఈ జన్మలో ఇస్తాడు. ఆయన స్వయంగా పరిపాలించే రాశి కాబట్టి జనవరి నెలలో పుట్టినవారికి ఏదీ తేలిగ్గా అందదు. ప్రతిదానికి కష్టపడ్డమే.ప్రతి విషయంలోనూ అనివార్యమైన ఆలస్యం చోటు చేసుకుంటుంది.

ఇది భూతత్వరాశి. అందుకే ఈ నెలలో పుట్టినవారికి సహనం ఎక్కువగా ఉంటుంది. తెల్సుకోవాల్సిన మరో ముఖ్యమైన విషయం. ఈ రాశిలో కుజగ్రహానిది ఉచ్ఛస్థితి. గురుగ్రహానిది నీచస్థితి. వీటి అర్థం సాధారణంగా శని విసిగివేసారిపోయే కష్టాల్ని ఇస్తాడు. శుభఫలితాలు చేతికి రావడంలో ఆలస్యం చేస్తాడు. మరి వీటిని తట్టుకోడానికి కావాల్సిన శక్తి కుజుడిస్తాడు. మరొక అదనపు ప్రయోజనం ఈ రాశి

వారిని IPS, DSP, SI, కానిస్టేబుల్ లాంటి మనుషుల్ని క్రమశిక్షలలో పెట్టే పోలీస్ ఉద్యోగాల్ని, దేశ సరిహద్దుల్ని అనునిత్యం కాపాడే, అప్పుడప్పుడు దేశ వివిధ ప్రాంతాల్లో అల్లర్లు, విధ్వంసకాండ చెలరేగినప్పుడు అదుపు చేసే మిలట్రీ ఉద్యోగాల్ని, మన సముద్రజలాల్ని, తీర ప్రాంతాల్ని కాపాడే నౌకాదశ ఉద్యోగాల్ని కూడా కుజుడు ప్రసాదిస్తాడు. ఇక జ్ఞాన కారకుడు, తెలివితేటలు, బుద్ధి, విద్యల ప్రదాత గురువు. ఆయన నీచస్థితిలో ఉంటే ఈ గురు కారకత్వాలు ఈ రాశిలో అంతగా రాణించవు. ప్రభావం చూపవు. గత జన్మల కర్మ ఫలితాల్ని అనుభవించడానికి ఇది దోహదం చేస్తుంది. అందుకే వీరి విద్యాప్రయాణాల్లో అనుకోని ఆటంకాలు ఎదురౌతాయి. చాలామంది పరీక్షలు వాయిదా పద్ధతుల్లో పావుతారు. మరో కోణం జీవితంలో వైరాగ్యం. ఇహపరసుఖాలమీద విరక్తి పుట్టిస్తాడు. ఆధ్యాత్మిక జీవితంలో అత్యున్నత యోగాల్ని ఇస్తాడు. ఒక మెడికల్ డాక్టర్‌గా ఉన్న వ్యక్తి ఐపిఎస్ అవుతానని ఆయనే అనుకోలేదు. తన సర్వీస్ మొత్తంలో ఎందరికో నిష్పక్షిపాతమైన న్యాయం చేసారు. డిజిపి రేంక్‌లో రిటైర్ అయ్యారు. ఆయనే 14 జనవరిలో పుట్టిన డా. డి.టి.నాయక్. ఇక 12-1-1863లో పుట్టిన స్వామివివేకానంద గొప్ప ఆధ్యాత్మిక వేత్త అయ్యారు. భారతజాతిని జాగృతం చేసారు. ధైర్యమే జీవితం. పిరికితనమే మరణం. మోడుల్లా, మొండిగోడల్లా ఎన్నాళ్లని బ్రతుకుతాం? ఇకనైనా మేల్కొందాం. వజ్ర కఠోర సంకల్పం కోసం ఎక్కునరాల్ని ఇనుప కండరాల్ని బలిపెడదాం అన్న గొప్ప సందేశాన్నిచ్చారు. ఇది ఈ రాశిలో కుజ ఉచ్చస్థితిని ప్రతిబింబిస్తుంది.

మరో విశేషం రాహు ఛాయాగ్రహ ప్రభావం! శనివత్ రాహు అన్నారు. శని లక్షణాల్ని రాహువు స్వీకరిస్తాడని అర్థం. మకరరాశిలో రాహు ప్రభావంవల్ల కష్టాలున్నా, వీరికి కళాసంబంధ విజయాల్ని కూడా ఇవ్వడం గమనించాలి. కారణం, సినీ, టివి రంగాల్లో మనం చూసేది ఒరిజినల్ నటుల్ని కాదు. వారి ఛాయ. దాన్నే ఫిలింతీసి మనకు చూపిస్తారు. శనితోపాటు రాహువు కూడా ఉంటాడు కనుక టివి,సినీరంగాల్లో కూడా ఈ రాశివారు రాణిస్తారు. ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్ దీపికాపడుకొనె (5-1-1986) శోభన్‌బాబు(14-1-1935) రావుగోపాలరావ్ (14-1-1937) లాంటి వారు ఇలా రాణించిన వారే. 23-1-1897లో పుట్టిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారతదేశ విముక్తి కోసం విప్లవశంఖం పూరించి, ఆ ధ్యేయ సాధనలో అమరుడయ్యాడు. ముంబయ్‌లో శివసేనను స్థాపించిన బాల్‌ధాకరే (23-1-1927) దేశ రాజకీయాల్ని తనదైన శైలిలో ప్రభావితం చేసాడు. ఇవి మకరరాశిలో కుజ ఉచ్చస్థితి ప్రభవాలు.

బలమైన మానసిక శక్తి వీరిది మంచి యోచనా ధోరణి, విశ్లేషణ, కష్టపడి పనిచేసే గుణం వీరి ఆభరణాలు. ఆ కారణంగా ఏ రంగంలో ఉన్నా వీరు రాణిస్తారు. వ్యాపారరంగాల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో తమదైన ముద్ర వేస్తారు. వీరిలో ఉండే దుర్గుణం ఎవర్నీ నమ్మకపోడం, ఎంత కష్టమైనా తమ పనుల్ని తామే స్వయంగా

చేసుకోడం, ఇవి వీరిమీద ఒత్తిడిపెంచి ఆరోగ్య భంగాన్ని కల్గిస్తాయి. కష్టాల్ని వేదాంత ధోరణిలో భరిస్తారు.

ఊహాత్మకంగా లాభాలొచ్చే వ్యాపారాల్ని శని ఈ రాశిలో ప్రోత్సహించడు. షేర్లు,స్టాల్ ఎక్సేంజ్, గోల్డ్ ట్రేడింగ్, కోళ్లవ్యాపారం,సినీ నిర్మాణం, రాజకీయరంగం లాంటి వాటిలో నష్టంవచ్చే అవకాశం వుంది. బదులుగా, భూమి, స్థిరాస్తులు,భవంతులు, వ్యవసాయభూములు, రియల్ ఎస్టేట్, గనుల తవ్వకం, ఆయిల్ ప్రింటింగ్, ఐరన్, స్టీల్, సిమెంట్‌వంటి వ్యాపారాల్ని ప్రోత్సహిస్తాడు.అంగవైకల్యం, వృద్ధాప్య ఆశ్రమం, అనాధల శరణాలయం, పేదవిద్యాలకు పుస్తకాల వితరణలాంటి సేవలను మెచ్చు కొని శుభఫలితాల్ని, సంపదను, పేరు ప్రతిష్టల్ని ఇస్తాడు.

విశాఖపట్నంలో ప్రేమసమాజం అనే ప్రముఖ అనాధ శరణాలయం వ్యవస్థాపకుడు మారెడ్ల సత్యన్నారాయణ (14-1-1898) ధనవంతుడు కాదు. కేవలం సేవాభావ దృక్పధంతో దాతలనుండి విరాళాలు సేకరించి, మానవీయ కోణంతో ఆ దీనశరణాలయాన్ని స్థాపించాడు. 9-1-1971లో పుట్టిన ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ రాఘవ లారెన్స్ అంగవైకల్యం ఉన్నవారికి నృత్యాల్లో తర్పీధునిచ్చి, స్టేజ్‌షోలు, తన చిత్రాల్లో అవకాశాలిస్తున్నాడు. 'కాంచన' సినిమాలో ఈ దృశ్యం చూసాం. అందుకే అతడు ప్రముఖ నటుడు, నిర్మాత, దర్శకుడు కూడా కావడం శని ఇచ్చిన ప్రమోషన్ గానే భావించాలి. మాస్, డాన్, ముని, ముని-2 లాంటి చిత్రవిజయాలు ఇందుకు కారణం.

ప్రజా సంబంధ సేవలు, మున్సిపాల్టీలు, ఆధ్యాత్మిక మఠాలు, మానవీయ సేవలు, జంతు కరుణ, లాంటివి మకరరాశి శని ఆధిపత్యంలో ఉంటాయి. కష్ట భూయిష్టమైన జీవితానికి ఈ రాశివారు సంసిద్ధులుగా ఉండాలి. 10-1-1940లో పుట్టిన ప్రముఖ గాయకుడు జేసుదాస్ శాస్త్రీయ సంగీతం నేర్చుకోడానికి, సినీ పరిశ్రమలో గాయకుడుగా నిలదొక్కుకోడానికి అష్టకష్టాలు పడ్డారన్న విసయం విస్మరించకూడదు. గాడ్‌ఫాదర్లు కొంతమందికి ఉంటారు. వారిన్ని కష్టాలు పడరు. ఇదే 10-1-1974లో పుట్టిన ప్రముఖ హిందీ హీరో హృతిక్‌రోషన్ తొలిచిత్రం 'కహోనా ప్యార్‌హై తోనే తారాపథం అందుకోడానికి ప్రముఖ కారణం కన్నతండ్రి, ఆ చిత్ర నిర్మాత. సినీనటుడు రాకేష్ రోషన్.మొన్నటి క్రిష్-3 వరకూ తాను ఇష్టపడి ప్రేమించి పెళ్లి చేసుకున్న చిన్ననాటి స్నేహితురాలు భార్య సుజానేఖాన్ ఆయన నుండి విడిపోడం శని దోషం.

హీనకుల జననం, బానిసత్వం, ఊడిగం, సేవకావృత్తి, పేదరికం, అతి వినయ విధేయతలు, ఏకాంతంగా రిజర్వ్‌డ్‌గా ఉండడం, 35ఏళ్ల వచ్చేవరకు జీవితంలో సెటిల్ కాకపోడం, అజ్ఞాతశత్రువులు భార్య బిడ్డలతో విరోధం, బంధువులలో తగవుల లాంటివి ఈ రాశి నెగిటివ్ ఫలితాలు.

ఈ రాశ్యాధిపతి శనికి ఏడుకొండలవాడు అధిష్టాన దైవం, నల్లకాకులకు ఆహారం, నల్లకుక్కలకు తిండి, నల్లచీమలకు పంచదార, నల్లగోవులకు పచ్చగడ్డి, అరటిపళ్లు పెట్టడం, బ్రాహ్మణులకు నల్లని నువ్వులు, నువ్వుల నూనె దానం, దీనులకు నల్లని వస్త్రాల దానంలాంటివి శని మెచ్చే పనులు. ఈ రాశివారు ఇవి చేస్తే మంచివి.

జనవరి 1, 10, 19, 28 సూర్యగ్రహ పుట్టిన తేదీ ఫలితాలు

ముందుగా చెప్పుకున్నట్టు 1,10,19,28 సూర్యుడికి సంబంధించిన సంఖ్యలు. జనవరి (మకరరాశి) శని భగవానుడి చెందిన పాజిటివ్ ఇల్లు. అంటే ఈ రాశిపై శని ప్రభావం బలంగా ఉంటుందని అర్థం. అయితే మకరరాశిలో కుజుడిది ఉచ్ఛస్థితి. సూర్యుడికి కుజుడు మిత్రుడు కనుక ఇది లాభదాయకమైన కలయిక. ఫలితంగా ప్రభుత్వ ఉద్యోగాలకు, స్థిరమైన ప్రైవేట్ ఉద్యోగాలకు సూర్యుడు కారకుడు కనుక రక్షణశాఖ రంగాల్లో వీరికి ఉద్యోగావకాశాలు వస్తాయి. పోలీస్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, ఫైర్ సర్వీస్, ఆయుధ కార్మాగారాలు ఇలా ఎన్నో చోట్ల అవకాశాలు.

ఈ ఉద్యోగాల మాట అయించితే ఈరాశి సూర్యసంఖ్యల వారికి అంతగా అనువైన స్థానం కాదనే చెప్పాలి. కారణం ఈ రాశ్యాధిపతి శని, ఆయనతోపాటు ప్రభావం చూపే రాహువు ఇద్దరూ సూర్యుడికి శత్రువులే. మరో ఇబ్బంది విద్యా, జ్ఞాన బలాలు ఇచ్చే గురుగ్రహానిది ఈ రాశిలో నీచస్థితి కావడం. ఈ కారణంగా వీరి చదువులో ఆటంకాలేర్పడతాయి. ఒకేసారి అన్ని పరీక్షల్లో ఉత్తీర్ణతా కష్టమే. చాలా మంది వాయిదాల మీద ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. శని ప్రభావం వల్ల అన్ని విషయాల్లో అనివార్యం. దాన్ని అధిగమించే మనోధైర్యం, సంకల్పం, పట్టుదల వీరికి కుజుడిస్తాడు.

స్వంత వ్యక్తిత్వం, అభిప్రాయాలు, సృజనాత్మక శక్తి వీరి ఆభరణాలుగా ఉంటాయి. వీరి అభివృద్ధికి షార్ట్‌కట్ మార్గంలేదు, వీరిని నిలబెట్టే గాడ్‌ఫాదర్లు అంటే తప్ప! ప్రముఖ హాస్యనటుడు అల్లురామలింగయ్య సినీఫీల్డ్‌లో ఉండడం ఆయన కుమారుడు అల్లు అరవింద్ (10-1-1949)కి, ప్రముఖ హీరో కమల్‌హాసన్ వల్ల ఆయన తనయ శృతిహాసన్ (28-1-1986)కి కొంత కలసివచ్చింది. మిగిలినవారికి కష్టేఫలీ అన్న సూత్రం సరిగ్గా సరిపోతుంది. వీరు ఆలస్యంగా నైనా విజయం సాధించడం తథ్యం. చేస్తున్న పనిమీద వీరి కాన్సన్‌ట్రేషన్ ఉంటుంది. స్వంత ఆలోచన లతో ముందుకు సాగుతారు. ఇతరుల ప్రభావానికి, పలుకుబడికి అంతగా ప్రభావితం కారు. తమకంటూ ఒక గమ్యాన్ని నిర్దేశించుకోడం, ఆ గమ్యసాధనలో ముందుకు సాగిపోడం, దానినుండి వైదొలగక పోవడం వీరి ట్రేడ్ సీక్రెట్. ఉన్నతస్థితికి ఎదగా లనే వీరి బలమైన కాంక్ష నెరవేరుతుంది. తాము త్యాగజీవితం గడిపి తమ వారికి మార్గం ఏర్పరుస్తారు. ఆర్థిక విషయాల్లో చెప్పుకోదగ్గ పురోగతి సాధిస్తారు. లాభదాయకమైన వ్యాపారాలు చేస్తారు. మంచి పారిశ్రామికవేత్త లవుతారు. కుటుం బాన్ని అమితంగా ప్రేమిస్తారు. భార్య బిడ్డల తప్పిదాలపట్ల క్షమాగుణం ప్రదర్శిస్తారు.

వయోవృద్ధులైన తల్లితండ్రుల్ని ఆదరిస్తారు. ధనం సంపాదిస్తే ధార్మిక కార్యక్రమాలకు వెచ్చిస్తారు.

1-1-1970లో పుట్టిన కేరళనటి విద్యాబాలన్ బాలీవుడ్ చిత్రం 'డర్టీపిక్చర్' గాను ఉత్తమ జాతీయనటి పురస్కారం పొందింది. 1-1-1978లో పుట్టిన స్వామి నిత్యానంద కారాగార జీవితం అనుభవించాడు. 28-12-1937లో పుట్టిన రతన్ టాటా సామ్రాజ్యాన్ని 28-12-1932న పుట్టిన ధీరుభాయ్ అంబానీ 'రిలయన్స్' సామ్రాజ్యాన్ని స్థాపించారు.అంటే వీరు పడ్డకష్టాలు, చేసిన త్యాగాలు, వారి వారసులకు వరాలయ్యాయని అర్థం. ఆర్థికంగా ధనం సంపాదిచడంలో ఉండేకష్టం తెలుసు కనుక ఆర్థిక విషయాల్లో జాగ్రత్తగా ఉంటారు. ఆరోగ్యంగా- ఒళ్లు పెరగకుండా చూసుకోవాలి. మద్యానికి దూరంగాఉండాలి.

జనవరిలో 2,11,20,29 పుట్టిన తేదీ ఫలితాలు

2,11,20,29 సంఖ్యలు చంద్రుడికి చెందినవి. చంద్రుడి కుండే ఒక అనివార్య స్థితి కేతుగ్రహ ఫాలోయింగ్. మకరరాశి శని ఆధిపత్యంలో రాహు ప్రభావంతో ఉంటుంది. మొత్తానికి పరిశీలించి చూస్తే చంద్ర సంఖ్యల వారికి ఈ రాశిలో ప్రేమించడం ప్రేమ వైఫల్యం లేదా ప్రేమించిన వారిని కోల్పోడం లాంటివి జరుగు తాయి.

చంద్ర కేతువులు సాధారణంగా సినీ కళారంగంలో మంచి సక్సస్‌నిస్తారు. కనుక వీరు మంచి సినీ ఆర్టిస్టులవుతారు. సినీహీరో, నిర్మాత కృష్ణంరాజు (20-1-1940) ఇందుకో ప్రముఖ ఉదాహరణ, ఈయన తొలి భార్యను కోల్పోయి మలివివాహం చేసుకున్నారు. చంద్రుడిచ్చే మంచి ఊహశక్తి, కల్పనాశక్తితో మంచి కవులూ, కథారచయితలూ, జర్నలిస్టులూ అవుతారు. మంచి పుస్తకాలు వ్రాస్తారు. ఇలా రచనా వ్యాసాంగం వీరికి కలిసొస్తుంది. మహాకవి శ్రీశ్రీ (2-1-1910) జర్నలిస్ట్ కమ్ సినీ నటుడు ఏవీఎస్ (2జనవరి) లాంటివారు ఇందుకు ఉదాహరణలు. అలాగే వస్త్ర వ్యాపారం కూడా చంద్రుడికే చెందుతుంది. అందుకే 20-1-1943లో పుట్టిన సియంఆర్. భారీ వస్త్రప్రపంచ అధినేత చందనమోహన్‌రావు ఆ రంగంలో ఆంధ్ర రాష్ట్రంలోనే నెంబర్1 స్థానంలో ఉన్నారు. వీరు మంచి జ్యోతిష్కులు అవుతారు. విజయవాడ ప్రముఖ జ్యోతిష్కులు 2-1-1957లో పుట్టిన అచ్చిరెడ్డి ఇందుకో ఉదాహరణ. 2006లో నేను వ్రాసిన న్యూమరాలజీ మేరేజ్ గైడ్ చదివి నాకు ఫోన్‌చేసి అభినందించి, తన జ్యోతిష కేంద్రానికి రమ్మని ఆహ్వానించారు. ఇటీవలే దాన్ని సందర్శించాను కూడా.

వీరి మానసిక అంతరంగం అత్యంత సున్నితంగా ఉంటుంది. అనుకున్నది జరుగకపోతే చింతాక్రాంతులవుతారు. ఇతరుల దురుసుప్రవర్తన, తమను వ్యతిరేకించే వారిని భరించలేరు.ఏవిషయం తమకు నెగిటివ్‌గా జరిగినా మనసు గాయపడుతుంది.

మేధో సంబంధమైన వృత్తి వ్యాపారాలు మిగిలినవాటి కన్నా అధిక సక్సస్ నిస్తాయి. గొప్ప కలలైతే కంటారుగాని ఆ కలలు సాకారం చేసుకోడంతో సఫలీకృతులు కాలేరు. సెల్ఫ్‌కాన్ఫిడెన్స్‌తో, మోటివేషన్‌తో వీరు మళ్లీ మళ్లీ ప్రయత్నించాలి. ముప్పిరిగొనే లేనిపోని భయందోళనలను ప్రక్కన పెట్టాలి. అప్పుడు వీరు అధిరోహించని ఉన్నత శిఖరాలుండవు.

చంద్రుడు నీటిగ్రహం కనుక, ఈ రాశిలో కుజ ఉచ్ఛస్థితి వల్లా వీరికి ఇండియన్ నేవీ, మర్చంట్ నేవీ తదితర రంగాల్లో ఉద్యోగాలొస్తాయి. మకరరాశి భూరాశి కనుక ఆ భూమిలోంచి తవ్వి తీసే ఐరన్ ఓర్, తదితర మైనింగ్ వీరికి వ్యాపారంలో సిరులు కురిపిస్తుంది. 11-1-1967లో పుట్టిన గాలిజనార్ధన రెడ్డి ఇందుకో ప్రముఖ ఉదాహరణ. చిత్రంగా కొంతమందికి రాజకీరంగం కలిసొచ్చి మంత్రులు కూడా అవుతారు. హీరో కృష్ణంరాజు, మైనింగ్ హీరో గాలి కూడా అలా మంత్రులైన వారే. అయితే విధి వక్రించి ఆ పదవుల నుండి వైదొలిగారు.

కొంతమంది ఒక ప్రాంతంలో పుట్టి మరో ప్రాంతంలో పెరుగుతారు. చిన్నతనం నుండే తల్లికి దూరమవుతారు. మరికొందరికి చిన్నతనంలోనే చదువు ఆగిపోతుంది. కాని ఆ విద్యాతృష్ణ అలాగే ఉండిపోతుంది. తాము సెటిలయ్యాక దూరవిద్య ద్వారా డిగ్రీ సాధిస్తారు. చంద్రగ్రహ ఆధిక్యం తగ్గినవారు ఇంట్లో పనిమనుషులుగా, బట్టలు తికే చాకలివారుగా ఉంటారు. నీచవృత్తులు చేస్తారు. చాలామందికి వైవాహిక బంధంలో జీవిత భాగస్వామితో పడదు. అసంతృప్తి అనుభవిస్తారు.కొంతమంది వివాహేతర సంబంధాలవైపుకు మొగ్గు చూపుతారు. కొంతమంది రొమాంటిక్ ఎపిసోడ్లు నడుపుతారు. కొందిరికి ద్వితీయ వివాహం అనివార్యమవుతుంది.

చంద్రుని అందచందాలు వీరిలో చూడవచ్చు. శని ప్రభావం వల్ల కొంతమంది పొడవుగా ఉంటారు. 20,29,38,47 ఏళ్ల వయసు వీరి జీవితంలో మంచి మార్పును అభివృద్ధిని తీసుకువస్తుంది.

29-12-1942 లో పుట్టిన బాలీవుడ్ సూపర్‌స్టార్ రాజేష్‌ఖన్నా ఎంతో ఇష్టపడి చేసుకున్న హీరోయిన్ డింపుల్ కపాడియాతో పెళ్లి మున్నాళ్ల ముచ్చటే అయింది. వారు విడిపోయారు. మహాకవి శ్రీశ్రీ రెండో భార్య సరోజ అంటారు. పాపులర్ సినీ కథారచయిత చిన్నికృష్ణ (2జనవరి) గంగోత్రి, ఇంద్ర, బద్రీనాథ్, లాంటి కథలు వ్రాసి హాట్రిక్ సాధించారు. చిరంజీవి 150వ కొత్త చిత్రానికి కథ వ్రాస్తున్నట్టు పత్రికా కథనం. సినీనటుడు ఆహుతి ప్రసాద్ (2జనవరి) తమ వృత్తిలో సక్సస్‌ఫుల్‌గా కొనసాగుతున్నారు. కర్ణాటక మాజీ బిజెపి మంత్రి గాలి జనార్ధనరెడ్డి మైనింగ్ కేసులో కారాగారంలో ఉన్నారు. ఆర్థికంగా- డబ్బు సమస్య ఉంటుంది. వృద్ధాప్యానికి మనీ దాచుకుని తీరాలి. ఆరోగ్యంగా- మరీ సున్నితమైన మనసు పనికిరాదు. మంచి తిండి తినకపోతే వెన్నెముక వ్యాధులొస్తాయి.

జనవరిలో 3,12,21,30 గురు గ్రహ పుట్టిన తేది ఫలితాలు

శని బలమైన ఇల్లు మకరరాశిలో గురుగ్రహానిది నీచస్థితి. అయితే కుజగ్రహ ఉచ్చస్థితి, గురుకుజులు మిత్రులు కనుక కొంత ఎడ్వాంటేజ్‌ను ఇస్తుంది. సాధారణంగా గురు సంఖ్యాజాతకులు కొంచెం అగ్రెసివ్ గాను, ఫోర్స్‌ఫుల్‌గానూ, డామినేటింగ్ గానూ ఉంటారు. ఈ గుణాలను మనం హీరోలతో సరిసమానంగా పారితోషికం తీసుకున్న అలనాటి వెండితెర విలన్ రాజనాల (3-1-1928)లో చూసాం. అంతే కాదు. వారిది మంచి ఫిజిక్ కూడా. నిరంతరం వ్యాయామాలు చేసేవారు. కుజగ్రహ ఉచ్చస్థితి ఇందుకు కారణం. ఈ రాశిలో గురుగ్రహ నీచస్థితి వల్లే ఆయన ఆర్థిక పరిస్థితి తలక్రిందులైంది. షుగర్ వ్యాధివల్ల కాలుతీసేయాల్సి వచ్చింది. అంగ వైకల్యం ప్రాప్తించింది. దారిద్ర్యబాధతో కనుమూయాల్సి వచ్చింది.

విజయం సాధించాలన్న పట్టుదల బలంగా కలిగి ఉండడంవల్ల స్వప్రయత్నాల వల్ల మొత్తంమీద అభివృద్ధిలోకి వస్తారు. అయితే వీరే వృత్తిలో ఉన్నా అసూయ, ప్రతికూలతను ఎదుర్కోడం ఖాయంగా కన్పిస్తోంది. చాలామంది శత్రువు లేర్పడతారు. అన్నిరకాల వృత్తి, వ్యాపారాల్లో వీరు రాణిస్తారు. ప్రజాసంబంధ వృత్తుల్లో పేరు పొందుతారు. సినిమాలు, రాజకీయాలు వీరికి కలసివస్తాయి. వీరప్పమొయిలీ (12-1-1940) అజయ్‌మేకన్ (12-1-1964) ఇందుకు ప్రముఖ ఉదాహరణలు.

వీరు నిర్మాణాత్మకంగా పెద్ద పెద్ద పథకాలను అమలు చేసేవారుగా ఉంటారు. వాటిమీద పూర్తి అదుపు, పెత్తనం వీరిదే అయివుండాలి. ఇతరుల్ని నమ్మితే అవి నెరవేరకపోయే ప్రమాదం వుంది. అణగారిన పీడిత ప్రజలకు, పేదలకు మేలు చెయ్యాలన్న తపన అధికం. ప్రముఖ సంఘసంస్కర్త జ్యోతిరావుపూలే భార్య సావిత్రిబాపూలే (3-1-1831) ఇందుకు తన జీవితాన్ని అంకితం చేసారు. వ్యక్తిగత సహాయం కన్నా సామాజిక సేవకే వీరు ప్రాధాన్యత ఇస్తారు కనుక కొందరికి శత్రులవుతారు. అలాంటి వారివల్ల వీరి ప్రాణానికి ప్రమాదం కనుక అప్రమత్తంగా ఉండాలి.

మరికొంతమందికి వైరాగ్యభావాలు అంకురిస్తాయి. సరైన ఆధ్యాత్మిక గురువు లభిస్తే సంసార జీవితం త్యజించి సన్యాస జీవితం స్వీకరించడానికి ఏ మాత్రం వెనుకాడరు. వీరు ఆత్మజ్ఞాన ప్రబోధం చేసే కారణజన్ములవుతారు. ఆధ్యాత్మిక సంస్థల్ని వ్యాప్తం చేసి ప్రజాహిత కార్యక్రమాలు తలపెడతారు. మంచి పాఠశాలలు నిర్మించి దేశానికి సేవచేసే రేపటి పౌరుల్ని తయారుచేస్తారు. 12-1-1863లో జన్మించిన స్వామి వివేకనందులవారు చేసిందదే. సోనియాగాంధి తనయ ప్రియాంకగాంధి 12-1-1972లో పుట్టారు. వీరి లైఫ్ పార్టనర్ వీరిని ఉన్నతులుగా భావించేటట్టు వీరి ప్రవర్తన ఉండాలి. లేనిపక్షంలో భార్యనుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొనే ప్రమాదముంది. అలాగే సరైన భార్యలభించకపోయినా సమస్యే. వీరి వైవాహిక జీవితం ఆనంద ప్రదంగా ఉండదు.

గురు నీచస్థితి ఈ రాశిలో కలుగటంవల్ల చిన్నతనంలో విద్యా ఆటంకాలుం టాయి. తగిన శ్రద్ధ తీసుకోవాలి. చేయాల్సిన పనులు అప్పటికప్పుడు చేయడం మంచిది. ఎందుకంటే ఆలస్యం అమృత విషం.

ప్రముఖ ప్రపంచ ఛాంపియన్ బాక్సర్ మహమ్మదాలి తనయ లేడీబాక్సర్ లైలా 30 డిసెంబర్‌లో జన్మించారు. బాక్సింగ్‌లో తండ్రిపేరు నిలబెట్టి లేడీ బాక్సర్ ఛాంపియన్‌గా అవతరించారు. 30-12-1879లో అరుణాచలం భగవాన్ రమణ మహర్షి జన్మించారు. ఆత్మజ్ఞాన ప్రబోధంతో అందరి మనసుల్లో నిల్చిపోయారు. అరుణాచలంలో అరుణాచలేశుడ్ని, రమణమహర్షి ఆశ్రమాన్ని దర్శించే భాగ్యం నాకు దక్కింది. ఆయన ఆశ్రమంలో కన్పించే తెల్లని నెమలి పక్షులు శాంతిదూతల్లా ఆత్మకు ప్రతిరూపాలుగా అన్పిస్తాయి. ఆర్థికంగా - తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వృద్ధాప్యానికి డబ్బు దాచాలి. ఆరోగ్యంగా- అధిక మానసిక శ్రమ ప్రమాదం. పక్షవాతం, హృద్రోగం రావచ్చు.

జనవరిలో 4,13,22,31 రాహుగ్రహ పుట్టిన తేదీ ఫలితాలు

శని స్ట్రాంగ్ ఇల్లు మకరరాశిలో రాహుగ్రహ ప్రభావం అంతగా మంచి ఫలితాల్ని ఇవ్వలేదు. కారణం రాహువు శనిని అనుసరించే స్వభావం కలది కాబట్టి.రాహు గ్రహం సాలిడ్ గ్రహంకాదు. ఛాయాగ్రహం. శనికి మిత్రగ్రహం. రాహువుమీద మరోవిధంగా సూర్యుడి ప్రభావం కూడా అనివార్యం. ఇది రాజకీయ యోగాల నిస్తుంది. మకరరాశిలో కుజ ఉచ్చస్థితి వల్ల ఇది పోరాటశక్తినిస్తుంది. 13-1-1919 లో పుట్టిన మర్రి చెన్నారెడ్డి ఆ పోరాటశక్తివల్లే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తమిళ నాడు గవర్నర్ అయ్యారని మర్చిపోకూడదు.

రాహుగ్రహం కొంగ్రొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు చేసే స్వబావం గలది. ఛాయ గ్రహం కనుక సినీరంగంతో సంబంధ బాంధవ్యాలు కలిగి ఉజ్జ్వల భవిష్యత్తు నివ్వగలది. 31-1-1928లో పుట్టిన తెలుగు సినీ లిజెండ్ కొంగర జగ్గయ్య చాలా కాలం సినీరంగాన వివిధ పాత్రల్లో ప్రకాశించడం అందరికీ తెలుసు. ఒక టర్మ్ రాజకీయ ఎం.పిగా ఉన్నారు. రాజకీయ విషయాల గ్రంధరచన చేసారు. 31-1-1975లో పుట్టిన 'లిరిల్'సోప్ పాప ప్రీతిజంతా పెద్ద బాలీవుడ్ హీరోయిన్ అయింది.

సొంత వ్యక్తిత్వం, ఆలోచనలు వీరి స్వభావంగా ఉంటాయి. ఇంట్లో వారితోనూ బయట వారితోనూ ఇమడలేరు. వీరి మనసు సెన్సిటివ్‌గా ఉంటుంది. మైండ్ ఆలోచనల సుడిగుండమవుతుంది. జీవితంలో చాలా విషయాలు అనుకూలంగాకాక నెగిటివ్‌గా జరుగుతాయి. ఎన్నో విధి పరీక్షలకు, ఆటుపోట్లకు లోనవుతారు. కాని పైకి మాత్రం అదేం లేనట్టు కన్పిస్తారు. బాహ్యంగా కనిపించే వీరు వేరు. వీరి అంతరంగ శూన్యం వేరు. పైకి చిరునవ్వుతో కన్పిస్తారు. కనీసం అలా నటిస్తారు.

ఇతరులపై ఆదిపత్యం, అధికారం సాధించాలనే కోరిక అంతర్లీనంగా ఉంటుంది. తమకంటూ స్వంత గుర్తింపును కోరుకుంటారు. కులం, కత్తి, వాక్చాతుర్యం ఏదైతేనేం, అవి వీరివైపు ప్రజాసమూహాల్ని ఆకర్షించే ఆయుధాలవుతాయి.

కొంతమంది చిత్రంగా రాజకీయాల్లో రాణిస్తారు. వీరు చేసే ఆందోళనలు, ఉద్యమాలు రాజకీయపదవుల్ని తీసుకువస్తాయి. ఒకమంచి ఉదాహరణ పైన ఇవ్వ బడింది. 04 జనవరిలో పుట్టిన అనకాపల్లి ఎమ్మేల్యే కొణతాల రామకృష్ణ గత వై ఎస్ రాజశేఖరరెడ్డి గారి మంత్రి వర్గంలో వాణిజ్య పన్నుల శాఖమంత్రిగా ఉన్నారు. వారు దివంగతులయ్యాక వైఎస్సార్ కాంగ్రెసులో చేరారు.

ఇంట్లోవారితో సంబంధాల్లోగాని, వైవాహిక బంధంలోకాని వీరి జీవితం సాఫీగా గడవడం కష్టం. వీరు చేసే పనులు అధికంగా అపార్థం చేసుకోబడి జీవితంలో ఒంటరి వారమనే ఆవేదనకు గురౌతారు. అందరూ అనుసరించే మార్గాలకు పద్ధతు లకు భిన్నంగా వీరి ఆలోచనలుంటాయి. కనుక వీరి గమ్యాన్ని వీరే నిర్దేశించు కోవాలి! అలాగే వీరి పనులు, కోరికలు, ప్రయత్నాలు తీవ్ర ప్రతికూలతల్ని, వ్యతిరేక తల్ని ఎదుర్కొంటాయి కనుక వాటిని ఆచరణలో, అమల్లో పెట్టే విషయంలో కూడా గొప్ప నిగ్రహాన్ని పాటించాలి. ముఖ్యంగా వీరి పేరు సరైన అదృష్టవైబ్రేషన్‌లో ఉండాలి. మంచి న్యూమరాలజిస్ట్‌ను సంప్రదించి నేమ్ కరక్షన్ చేయించుకోవాలి. ఆర్థికంగా– డబ్బు చేతిలో నిలవదు. వృద్ధాప్యం భారమవుతుంది. ఆరోగ్యంగా– సామాన్య వ్యాధుల కన్నా ఆక్సిడెంట్లవల్ల జరిగే ప్రమాదాలధికం.

జనవరిలో 5,14,23 బుధగ్రహ పుట్టిన తేది ఫలితాలు

మకరరాశి అధిపతి అయిన శని భగవానుడికి బుధగ్రహం స్నేహగ్రహం అందువల్ల జీవితంలో అవకాశాలు, పరిస్థితులు మిగతా సంఖ్యాజాతకుల కన్నా కొంత మెరుగ్గా ఉంటాయి. వీరికి బహుముఖ ప్రజ్ఞ అలవడుతుంది. అయితే తమ ఇష్టానికి తగిన వృత్తి ఉద్యోగాలు ఎంచుకొనే విషయంలో ఇబ్బంది పడతారు. తండ్రిలా మంచి వింబుల్డన్ ప్లేయర్ కావాలనుకున్న దీపికాపడుకొనె (5–1–1986) మంచి సినిమా స్టారయ్యింది. ఎక్సలెంట్ విజయాల్ని సాధిస్తుంది. ఒక డాక్టరైన డి.టి.నాయక్ (14 జనవరి) రూట్‌మార్చి పోలీస్ సూపర్నెంట్ అయ్యారు. డిజిపిగా రిటైర్ అయ్యారు. ఈ కాంబినేషన్‌లో పుట్టిన చాలామంది ఆలోచనా సరళి ఇలాగే ఉంటుంది.

సినీరంగంలో అవకాశాలకోసం శోభన్‌బాబు (14–1–1935) మొదట్లో చేయని ప్రయత్నం లేదు. తీరా వీరాభిమన్యు చిత్రంలో అవకాశంవచ్చి ఆ చిత్రం ఘనవిజయం సాధించాక ఆయన వెనక్కితిరిగి చూసుకోలేదు. ఇంకా ఎంతోకాలం సినీరంగంలో ఉండే అవకాశం ఉన్నా ఆయన స్వయంగా రిటైర్‌మెంట్ ప్రకటించుకొని లాండ్ లార్డ్ పాత్రలోకి వెళ్ళిపోయారు. చెన్నైలో ఇళ్లస్థలాలు కొని, ఇళ్ళు కట్టించి, అద్దెలకిచ్చి ఆ అద్దెలు వసూలుచేసుకోడంలో మునిగిపోయారు, చనిపోయేదాకా! బుధగ్రహం కళాగ్రహం కనుక వీరు సినీరంగంలో అవకాశాల కోసం కాన్ఫిడెంట్‌గా ప్రయత్నించ

వచ్చు. ఏమైనా ఈ రాశిలో బుధ సంఖ్యాజాతకులకు ఊహించని, అద్భుతమైన అవకాశాలు వీరి ముందుకు వస్తాయి. వీరిది మంచి చురుకైన ఏక్టివ్ మైండ్. తొలిసారి పరిచయం అయిన వ్యక్తుల్ని అంత తేలిగ్గా నమ్మరు. అయితే దయా, సానుభూతులు వీరి మీద బాగా పనిచేస్తాయి. నిజంగా కష్టాల్లో ఉన్నవారిని మాత్రం తప్పకుండా ఆదుకుంటారు. తోచిన సాయం చేస్తారు. ఆర్థిక విషయాల్లో మంచి జడ్జిమెంట్‌తో ఉంటారు. వివిధ బ్యాంకులలో, ఆర్థిక సంస్థలో ఉద్యోగాలుచేస్తారు.

ఇతరుల నుండి రహస్యాలను తెల్సుకోడంలో వీరిది అందెవేసిన చెయ్యి. కుజ ఉచ్ఛస్థితి ఎలాగూ ఈ రాశిలో ఉంది కనుక ఇలాంటివారు పోలీసు శాఖల్లో గూఢ చారిగా, సిఐడి, ఎసిబి, సిబిఐ, ఇంటెల్‌జెన్స్ బ్యూరో సంస్థలలో బాగా పనికి వస్తారు. ఇంకా ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఇరిగేషన్ మోటార్లు,పంపులు లాంటి అన్ని టెక్నికల్ రంగాల్లో వీరు రాణిస్తారు. మంచి డాక్టర్లు, ఫార్మాసిస్టులు, మెడికల్ షాపులు, ఇలా ఎన్నోరంగాలు. సైన్స్, కెమిస్ట్రీ, సైంటిఫిక్ పరిశోధనలవైపు మళ్లుతారు. కొంతమంది ఎక్స్‌లెంట్ క్రీడాకారులవుతారు. శారీరకంగా సన్నగా చలాకీగా ఉంటారు. శరీరం బరువు పెరగకుండా చూసుకోవాలి.

సాహిత్యమన్నా, పుస్తకాలు చదవడమన్నా ఆసక్తి ఏర్పడుతుంది. జ్యోతిషం, సంఖ్యాశాస్త్రం, హస్తసాముద్రికం లాంటి అకల్ట్ సైన్సెస్‌పై కుతూహలం పెరుగుతుంది. వయసుకు మించిన తెలివితేటలుంటాయి.

వీరు జీవితంపై ఆశావహ దృక్పథం ఏర్పర్చుకోవాలి. ఇందువల్ల వీరు వీరిని నిరుత్సాహపరిచే నిరాశావాదుల నుండి బయటపడొచ్చు. అదృష్టంగా ఉండొచ్చు. ప్రేమ, ఆకర్షణలోపడి రాంగ్ వ్యక్తుల్ని పెళ్లాడకూడదు. అలాచేస్తే ఆ తప్పిదం జీవిత కాలం వెన్నాడుతుంది.

గత రిజర్వ్‌బాంక్ గవర్నర్, ఆర్థికమంత్రి సి.డి.దేశ్‌ముఖ్ (14-1-1896) ఆర్థికవేత్త, సలహాదారు రంగరాజన్ (5జనవరి) కేంద్ర వాణిజ్య, పరిశ్రమల, వస్త్రాల శాఖమంత్రి ఆనంద్‌శర్మ (5-1-1953) కారురేస్ క్రీడల్లో దిగ్గజం నారాయణన్ కార్తికేయన్ (14-1-1977) క్రికెట్ దిగ్గజం పటౌడీ నవాబ్ (5-1-1941) హస్త సాముద్రిక పుస్తక రచయిత మహేష్ (14-1-1975) లాంటివారు ఈ రాశి, గ్రహ కాంబినేషన్‌లో జన్మించారు. ఆర్థికంగా-జాగ్రత్తగా ఉంటారు. అప్పులు చేయాలనే భయంవల్ల కొన్ని ఆర్థిక విజయాల్ని మిస్సవతుతారు. ఆరోగ్యంగా-నరాల ఒత్తిడి అనారోగ్యం. పని ఒత్తిడి మధ్య విశ్రాంతి అవసరం. ఉదర సమస్యలు, మోకాళ్ల నొప్పులు వస్తాయి.

జనవరిలో 6,15,24 శుక్రగ్రహ పుట్టినతేదీ ఫలితాలు

మకరరాశి బాస్ అయిన శనిభగవానుడికి శుక్రుడు మిత్రుడు. వీరి కలయికను పెయిన్ గెయిన్ అంటారు. అంటే ఒకరు కష్టం కలిగిస్తే మరొకరు సుఖం ఇస్తారని

అర్ధం. శని పెయిన్, శుక్రుడు గెయిన్ అంటారు. నిజమే కాని యదార్ధం ఏమిటంటే దెరీజ్ నో గెయిన్ విత్‌వుట్ పెయిన్. శని శుక్రుల కలయికకు ఈ వర్ణన సరిగ్గా సరిపోతుంది.

చిన్నవయసులో ఇంట్లో పరిస్థితుల వల్లగాని, బంధువుల కారణం వల్లగాని లేదా శరీరంలో వ్యాధుల వల్లగాని కొన్ని కష్టనష్టాల్ని ఎదుర్కొని వీరు వెనకబడతారు. అయితే కాలం గడిచేకొద్దీ యుక్తవయసు నుండి అన్ని అడ్డంకులు దాటుకొని, వీరెలాంటి వృత్తి ఎన్నుకొన్న దాన్లో తప్పక విజయం సాధిస్తారు.

ముఖ్యంగా ప్రజలతో సంబంధం వున్న అన్ని ఉద్యోగ, వృత్తి,వ్యాపారాల్లో వీరు రాణిస్తారు. అయితే శుక్రుడు చక్కని కళాగ్రహం కనుక సంగీతం, సాహిత్యం, నాటక, సినీరంగంలో ఆ రాణింపు మరింత లాభదాయకంగా, గొప్పగా ఉంటుంది. చాలామంది సినీ ఆర్టిస్టులు ఈ కాంబినేషన్‌లో జన్మించడం గమనించాలి. 6-1-1967లో పుట్టిన ప్రముఖ సంగీత దర్శకుడు ఎఆర్ రెహమాన్ ఇందుకో ప్రముఖ ఉదాహరణ. మన చిత్రాల సంగీతంలో దేశాలు దాటి ఆస్కార్ అవార్డ్ సాధించాడు. 15-1-1966లో పుట్టిన ప్రముఖ హీరోయిన్ భానుప్రియ కేవలం నటే కాదు. శాస్త్రీయ నృత్యకారిణి కూడా. వీరు చిన్నతనం నుండి ఒక మ్యూజిక్ ఇనుస్ట్రుమెంట్ నేర్చుకోడం, శాస్త్రాయ సంగీత నృత్యాలు సాధన చేయడం వీరి భావి జీవితానికి ఎంతో ఉపయుక్తం అని గ్రహించాలి. ఒక్కోసారి ఇదే వీరి జీవితంలో కెరీర్‌గా మారవచ్చు కూడా.

అలాగే ఈ రాశిలో కుజ ఉచ్చస్థితి వల్ల పోలీస్, ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లాంటి రక్షణ రంగాల్లో ఉద్యోగాలొస్తాయి. మంచి క్రీడాకారులవుతారు. ఏ క్రీడైనా అనుకూలమే. అయితే క్రికెట్ అయితే మరింత బాగుంటుంది. 6-1-1959లో పుట్టిన క్రికెట్ వీరుడు కపిల్‌దేవ్ ఆ రంగంలో అధిరోహించని శిఖరాలంటూ లేవు.

స్త్రీలపై పురుషుల ఆకర్షణ, పురుషులపై స్త్రీల ఆకర్షణ చెప్పుకోదగ్గదిగా ఉంటుంది. ఈ పరస్పర ఆకర్షణవల్ల వీరి జీవితం ఉత్సాహభరితం అవుతుంది. వారి అందచందాలు అయస్కాంత మనస్తత్వం వారిని ఆరాధించేటట్టు చేస్తాయి. అయితే హెచ్చరిక ఏమిటంటే అలాంటి ప్రలోభాలకు గురైతే వీరి అభివృద్ధి కుంటు పడుతుంది. గమ్యసాధన దెబ్బతింటుంది. ఈ అట్రాక్సన్ ప్రభావాలకు గురికాని గట్టి మనస్తత్వాన్ని పెంచుకోవాలి.

అయితే ఆశ్చర్యంగా కొంతమంది పురుషులవల్ల స్త్రీలు, కొంతమంది స్త్రీల వల్ల పురుషులు అమిత లబ్ధిపొందే అవకాశాలూ ఎక్కువే. 15-1-1956లో పుట్టిన గత ఉత్తరప్రదేశ్ మహిళా ముఖ్యమంత్రి మాయావతి, ఆ పదవిలోకి రాకముందు ఒక సామాన్య ఉపాధ్యాయురాలు. కాని ఆమెకు అంత గొప్ప రాజకీయ యోగాలు రావడానికి కారణం 15-3-1934లో పుట్టిన బహుజన సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు

కాన్సీరాం. ఆ పార్టీద్వారా ఎన్నికల్లో ఆమె ముఖ్యమంత్రి అయ్యింది. ప్రేమ, పెళ్లి మమతానురాగాలు, బంధాలు వీరి జీవితంలో ప్రముఖ పాత్ర వహిస్తాయి. వీరి జీవితం ఇలాంటి అనురాగ ప్రవాహంలో కొట్టుకుపోతూ ఉంటుంది. అయితే ఇలాంటి విషయాల్లో వీరు చాలా డబ్బు ఖర్చు చేయాల్సి వుంటుంది.

6 జనవరి తేదీలో పుట్టిన వారికన్నా 15,24 తేదీల్లో పుట్టినవారు ఎక్కువ అదృష్టవంతులని చెప్పాలి. ఏమైనా చిన్నతనంలో కష్టాలు పడేవీరే రేపు పెద్దయ్యాక ఆర్థికంగా ఎదిగి పేరు ప్రఖ్యాతులు, ధనం సంపాదించుకుంటారన్నది అక్షరసత్యం.

ప్రముఖ బాలీవుడ్ కొరియోగ్రాఫర్ ఫరాఖాన్ (6-1-1965)లో పుట్టింది. షారూఖ్‌ఖాన్ స్వంత చిత్రం ఓం శాంతి ఓం చిత్రానికి దర్శకత్వం వహించింది. ప్రముఖ నటి ప్రేమ 06 జనవరిలో పుట్టింది. పలు దక్షిణాది భాషా చిత్రాల్లో నటించింది. అలనాటి ప్రముఖ నటి జయంతి ది 6-1-1945న జననం. 6-1-1412 లో పుట్టిన జోన్ ఆఫ్ ఆర్క్ బ్రిటిష్ వారితో మంత్రగత్తె అనే నెపంతో, 15-1-1929లో పుట్టిన నల్లగాంధి మార్టిన్ లూథర్‌కింగ్ జాత్యాహంకారానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నందుకు, హత్యచేయబడ్డారు. ఇది ఆయుష్షుకారకుడైన శని దుర్యోగం. 15 జనవరిలో పుట్టిన అమెరికా షిప్పింగ్ టైకూన్ ఒనాసిస్ అపర కుబేరుడు. హత్యచేయబడిన అప్పటి అమెరికా అధ్యక్షుడు జాన్.ఎఫ్.కెనడీ భార్య, అందగత్తె. జాక్విలిన్ కెనడీ ఆయన్ని పెళ్లి చేసుకోడం సంచలనం సృష్టించింది. ఈజిప్ట్ అధ్యక్షుడు నాజర్ 15 జనవరిలో జన్మించాడు. ఆర్థికంగా-వృద్ధాప్యానికి డబ్బు దాచుకొని తీరాలి. ఖర్చు మీద అదుపుండాలి. ఆరోగ్యంగా - ఆక్సిడెంట్ల వల్ల ప్రమాదాలుంటాయి. ఒళ్లు పెరగకుండా చూసుకోవాలి.

జనవరిలో 7,16,25 కేతుగ్రహ పుట్టినతేది ఫలితాలు

మకరరాశిలో కేతుగ్రహ సంఖ్యాప్రభావం కొంచెం విచిత్రమైనది. కారణం ఈ గ్రహం ఇటు చంద్రగ్రహ లక్షణాల్ని స్వీకరించగలదు. తద్వారా పై సంఖ్యల్లో పుట్టినవారికి దైవభక్తి, కళారంగంలో ప్రవేశం, విజయాలు అధికమవుతాయి. ఈ సంఖ్యా స్త్రీ పురుషులు చాఆమంది ప్రేమలో పడతారు. లవ్ ఎపిసోడ్లు నడుపుతారు. స్కూల్, కాలేజీ నుండి ఇది ఆరంభమవుతుంది. రక్తి భక్తి మార్గాలు వీరి ముందున్న ఆప్షన్లు. ఈ సంఖ్యకున్న దైవిక శక్తికి ఆశ్చర్యపోయాడు సంఖ్యాశాస్త్ర పితామహ పైథాగరస్. కనుక వీరు దైవమార్గంలోకి రావడం విజ్ఞత. ఎందుకంటే ప్రేమదారిలో ఉండేది విచారమే కనుక. మరికొంత మందిలో మతవిశ్వాసాలు ప్రగాఢంగా ఉంటాయి. అయితే ప్రేమ సంబంధ ఆలోచనలు వీరిని చుట్టుముట్టుతాయి. వాటి గురించి సదా ఆలోచిస్తుంటారు. స్త్రీ పురుష ఆకర్షణ స్రవంతిలో తేలియాడుతుంటారు.

వీరికి ప్రయాణాలు చేయడం అంటే ఇష్టం. ఆర్థికస్థోమత ఉన్నవారు సముద్ర ప్రయాణం, విమాన ప్రయాణం చేస్తారు. విదేశాలకు వెళ్తారు. కేతుసంఖ్య జలసంఖ్య వ్యాపార రంగమంటే సాధారణంగా చాలామందికి ఇష్టం ఉండదు. కానీ ఆ రంగంలో

ఉంటే తరచు నివాసం మార్చాల్సి ఉంటుంది. వీరు జన్మించే స్థలం, సెటిలయ్యే స్థలం వేరువేరుగా ఉంటాయి. విదేశాలకెళ్తే ఎక్కువకాలం అక్కడే ఉండే అవకాశాలున్నాయి. విదేశీ విద్యాభ్యాసం, విదేశీ ఉద్యోగం ఉంటాయి.

ఈ రాశిలో కుజగ్రహం ఉచ్చస్థితి వీరికి ఎడ్వాంటేజ్ అవుతుంది. కారణం ఇండియన్ నేవీ, మర్చంట్ నేవీ, కోస్ట్ గార్డ్, పోలీస్, ఆర్మీ, వాటర్ ప్రోజక్ట్, ఇరిగేషన్, వాటర్ సప్లయ్ తదితర రంగాల్లో వీరి ఉద్యోగావకాశాలు వెల్లువెత్తుతాయి. మంచి స్టాఫ్, ఆఫీసర్లుగా ఉజ్జ్వల భవిష్యత్తు ఉంటుంది. కనుక ముందుగానే సంబంధిత చదువులు, కోర్సులు చేయవచ్చు. మెకానికల్, మెరైన్ ఇంజనీరింగ్‌లు మరింత ఎడ్వాంటేజ్‌ను ఇస్తాయి. ఈ డిపార్ట్‌మెంట్స్‌లో వివిధరకాల ప్రభుత్వ ఉద్యోగాలూ చేయవచ్చు.

కలిసొచ్చే మరో రంగం వైద్యరంగం. మంచి డాక్టర్లు, నర్సులు, మిగతా మెడికల్ స్టాఫ్ కావొచ్చు. ఫార్మారంగం కూడా అనుకూలమే. మంచి ఫార్మాసిస్ట్‌లు కావొచ్చు. మెడిసిన్స్ ఉత్పత్తి చేయవచ్చు. మెడికల్ A to Z పోస్టులకు సెలక్ట్ అవుతారు.

ఇంకా టివి,సినీ రంగాలు ఉండనే ఉన్నాయి. అద్భుత అవకాశాలొస్తాయి. అలనాటి అందాలనటి బి సరోజాదేవి (7-1-1938) ట్రైమండస్ సక్సస్ వీరికి ప్రేరణ కావాలి. హిందీ తార రీనారాయ్ (7జనవరి), పార్వతీ మిల్టన్ (7-1-1989) సినీహీరో భాగ్యరాజా (7-1-1953) సినీకథకుడు, నిర్మాత, దర్శకుడు కూడా. మరో విషయం, ఈ సంఖ్య నెలలో పుట్టిన వారిలో కొంతమందికి జరిగే రెండోపెళ్ళి. ఉదా. భాగ్యరాజా మొదటిభార్య ప్రవీణను కోల్పోగా, సినీ హీరోయిన్ పూర్ణిమా జయరాంను రెండోపెళ్ళి చేసుకున్నాడు. మరో విషాదం బి.సరోజాదేవి తాను ఎంతగానో ప్రేమించిన భర్త శ్రీహర్షను కోల్పోయింది. సినీరంగంవైపు రావాలనుకుంటే ఏక్టింగ్ స్కూల్లో చేరి ట్రైనింగ్ తీసుకోడం ప్లస్ అవుతుంది.

'ప్రేమ' అనేది వీరి జీవితంలో ఒక ముఖ్యసంఘటన అని ముందే చెప్పుకున్నాం. ఈ ప్రేమ విషయాలు చాలామందికి పెళ్లివరకు వెళ్లవు. వెళ్లినా, పెళ్లైనా వీరి జీవితాలు సజావుగా ఉండవు. ఇలాంటివారు మంచి సబ్జెక్ట్ తెలిసిన న్యూమరాలజిస్ట్‌ను సంప్రదించడం మంచిది.

నిగ్రహం పాటించి, మనసు అదుపులో పెట్టుకొని, జాగ్రత్తగా భవిష్యత్తును కెరీర్‌ను ప్లాన్ చేసుకుంటే వీరు ఎక్కలేని ఉన్నత శిఖరాలు ఉండవు. ఇతరుల మీద అధార్టీ చేసే అధికారంలోకి వస్తారు. కొంతమందికి రాజకీయాలు చిత్రంగా కలసి వస్తాయి. వ్యవసాయం, చాలా దేశాలు తిరిగిన ఘనత ఉన్న కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి 16-1-1942లో పుట్టారు. అలాగే వీరు మంచి రచయితలు, జర్నలిస్ట్‌లు, పత్రికాధినేతలు అవుతారు. టివి కెమెరా మెన్లు, రిపోర్టర్లు అవుతారు. కెమెరామెన్ గంగతో, రాంబాబులు కూడా అవుతారు.

ప్రముఖ హిందీ నటి అద్భుతమైన ఒంపుసొంపులకు పేరొందిన బిసాపాబసు నటుడు జాన్ అబ్రహంతో సుదీర్ఘ ప్రేమాయణం. సహజీవనం గురించి అందరికీ తెలుసు. కాని వారు చివరకు విడిపోయారు. ప్రముఖ సినీ నిర్మాత టి. త్రివిక్రమరావు పలు చిత్రాలు నిర్మించారు. 25 జనవరిలో ప్రపంచ ప్రఖ్యాత రచయిత, గ్రంధకర్త సోమర్‌సెట్ మామ్ పుట్టారు. ఆర్థికంగా– డబ్బు చేతిలోనిలవదు. తగుజాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్యంగా – గొంతు, ఊపిరితిత్తులు,గుండె పట్ల జాగ్రత్తగా ఉండాలి.

జనవరిలో 8,17,26 శనిగ్రహ పుట్టిన తేదీ ఫలితాలు

సాధారణంగా ఒక శనినే భరించలేం. ఇక్కడ డబల్ శని ప్రభావం. 8,17,26 సంఖ్యలు శనిగ్రహానివి. జనవరినెల మకరరాశి శనిప్రభావం గలది. అందుకే వీరి జీవితం చాలామందికి పరీక్షల మయంగా ఉంటుంది. కష్టాల మయంగా ఉంటుంది. ఏది రావాలన్నా ఆలస్యమే. కారణం శని మందగమనం, ఒకరాశిలో రెండున్న ఏళ్ల సుదీర్ఘకాలం సంచారం చేయడం. సూర్యుడికి 30 రోజులు పట్టే రాశి సంచారం రవి పుత్రుడైన శనికి రెండున్నరేళ్లు, ఆ భారీ తేడాను గమనించాలి. తన కుమారుడైన శని భగవానుడికి ప్రక్క ప్రక్క గృహాలు మకర, కుంభరాశుల్ని ఇచ్చింది తండ్రి సూర్య భగవానుడే. ఆ కారణంగా జనవరి, ఫిబ్రవరిలో పుట్టినా, మందగమనం, పనులు ఆలస్యంగా జరగడం, లాంటివి జరుగుతాయి. ఇది అనివార్యమైన గ్రహ పరిస్థితి.

సాధారణంగా వీరిలో చాలామంది మీద ఎనలేని బరువు బాధ్యతలు వచ్చి పడతాయి. ఈ బరువుల్ని వీరు మోయాల్సి ఉంటుంది. చాలా కష్టాలు, వ్యతిరేకులు వీరి కుంటారు. ఇతరుల నుంచి వీరికి లభించే సాయం స్వల్పం. ఏ చిన్నపాటి విజయం లభించాలన్నా వీరు పడే కష్టం అధికం. గొప్ప సహనం, తిరిగి తిరిగి ప్రయత్నించడం, పట్టుదల కార్యదీక్ష వీరి చేతిలో ఉండే అస్త్రాలు. ఇదే మీ గమ్య, ఆశయ సాధనలో మిమ్మల్ని ముందుకు నడిపించే జీవన సాధనాలు.

జీవిత గమనంలో కొన్నిసార్లు విచారంతో, నిరాశావాదంతో కుమిలిపోతారు. కుటుంబ సమస్యలు చాలాసార్లు భాదిస్తాయి. ప్రేమించే ఆత్మీయుల్ని కోల్పోవలసి రావొచ్చు. వివాహం చేసుకున్న జీవిత భాగస్వామి దూరం కావొచ్చు. ఇలాంటి సంఘటనలు మిమ్మల్ని కుదిపివేసే అవకాశాలు అధికం.

లాటరీలు, షేర్లలో పెట్టుబడులు, అదృష్టంమీద ఆధారపడి చేసే వ్యాపారాలు, త్వరగా డబ్బు సంపాదించాలని చేసే ప్రయత్నాలు, ఏవీ మీకు సత్ఫలితాల్ని ఇచ్చే అవకాశం లేదు. బదులుగా ప్రభుత్వ ఉద్యోగాలు, స్థిరమైన ప్రైవేట్ ఉద్యోగాలు, వ్యవసాయం, ఇళ్లనిర్మాణం, మైనింగ్, మినరల్స్, బొగ్గు, సీసం, జింక్, అల్యూమినియం, ఇంటిస్లాబ్‌లకు ఉపయోగపడే స్టీల్‌రాడ్స్, స్టోన్ క్రషింగ్, నూనె తయారీ కర్మాగారం, రైలుపట్టా, పెట్టెల తయారీ, మీకు లాభాల్నిస్తాయి.

సాధారణంగా వీరు సీరియస్‌గా ఉంటారు. లోతుగా ఆలోచిస్తారు. ఇతరులకు మంచి సలహాలనిస్తారు. వారికోసం మంచి పథక రచన చేస్తారు. వాదన చేయడంలో మేటిగా ఉంటారు. తమ ప్రత్యర్థుల్ని ఓడించగలరు. గొప్ప కోరికల్ని, ఆశయాల్ని కలిగి ఉంటారు. ఇతరులకు సాయం చేయడంలో ముందుంటారు. మిథ్యా గౌరవాల కోసం ప్రాకులాడరు.

విద్యలో ఆటంకాలుంటాయి. డబ్బు పొదుపుగా, జాగ్రత్తగా ఖర్చుపెడతారు. చాలామంది చూడడానికి అందంగా, ఆకర్షణీయంగా ఉంటారు. శుక్రగ్రహంతో ఉండే స్నేహ సాన్నిహిత్యావల్ల సినీ, టివి రంగాల్లో రాణిస్తారు. ప్రముఖ సినీహీరో రవితేజ (26-1-1968) హీరో తరుణ్ (8-1-1983) ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణలు.

వీరికి ధైర్యసాహసాలూ ఎక్కువే. వీరితో అదృష్టం గురించి మాట్లాడలేం. వారు తమ కష్టాన్ని నమ్ముకున్నవారు. శ్రమజీవికి జగమంతా లక్ష్మీనివాసం అన్నాడో కవి. వారి శ్రమే వారికి అదృష్టం, ధనం.

అయినా వారికి అదృష్టాన్ని కలిగించే తరుణోపాయాలు సంఖ్యాశాస్త్రంలో ఉన్నాయి. అందులో వీరి నేమ్ కరెక్షన్ ప్రధానమైంది.

17-1-1917లో పుట్టిన తమిళుల నటి, ఆరాధ్యదైవం, ముఖ్యమంత్రి యం.జి. రామచంద్రన్ జీవితం ధన్యం. పరలోక పుణ్యహిత కార్యాలు అనేకం చేసారు. తన సంపద, ఆస్తిపాస్తులు పేదలకోసమే ఖర్చుచేసారు. ఇది శనిదేవుడు మెచ్చే ప్రజాహిత సేవ. 8-1-1973లో పుట్టిన అనంతపూర్ సాయికాళేశ్వర్ ఉదంతం మిష్టరీగా ఉంది. '39' ఏళ్ళ చిన్నవయసుకే వారు చనిపోయారు.

ఆర్థికంగా - డబ్బు రావడంకన్నా దాన్ని దాచుకోడంపై దృష్టి పెట్టాలి. ఇతరులకిచ్చే మంచి సలహాలు వీరుపాటించరు. ఆరోగ్యంగా-ఆక్సిడెంట్లు, హృద్రోగం, ఆపరేషన్లు,కాళ్లకు, వెన్నుముక కు గాయాలు తగిలే అవకాశం ఉంది. జాగ్రత్త అవసరం.

జనవరిలో 9,18,27 కుజగ్రహ పుట్టినతేది ఫలితాలు

9,18,27 తేదీలు 'భూమిపుత్రుడనే' కుజగ్రహానికి చెందినవి. సాధారణంగా కుజుడు యుద్ధవీరుడు. జనవరి (మకరరాశి)లో కుజగ్రహ నిది ఉచ్ఛస్థితి. ఈ కారణంవల్ల ఈ నెలలో కుజప్రభావం వీరిమీద మరింత అధికంగా ఉంటుంది.

ఈ కారణం చేత వీరికి జీవితం ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉన్నట్టు అన్పిస్తుంది. ఈ ప్రోత్సాహ పరిణామ క్రమంలో వీరు దీక్షగా తమ విద్యాభ్యాసాన్ని పూర్తిచేయాలి. పరీక్షలో ఉత్తీర్ణులవ్వాలి. ఆసక్తి కలిగివుండి ప్రయత్నిస్తే ఈ గ్రహ పరిణామం సివిల్ సర్వీసుల్లో ఐపిఎస్, గ్రూప్1లో డిఎస్పి, ఇంకా ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల్ని ఇస్తుంది. ఆర్మీ రిక్రూట్ మెంట్‌లో సెకండ్ లెఫ్టినెంట్, జవాన్ ఉద్యోగాలు లభిస్తాయి.

ఇండియన్ నేవీ ఉండనే వుంది. ఇక భద్రత సంబంధిత సేఫ్టీ ఆఫీసర్, సెక్యూరిటీ, ఫైర్ సిబ్బంది, ఉద్యోగాలొస్తాయి. మెకానికల్, ఇంజనీరింగ్ కోర్స్‌లు కలసివస్తాయి. ఇంకా యంత్ర, ఆయుధ, క్రీడా పరికరాల కార్మాగారాల్లో, పరిశ్రమల్లో, తుపాకి, పిస్తోల్, గన్, క్రీడా పరికరాలు, అమ్మేషాపులు, బాక్సింగ్, కరాటే, కుంగ్‌ఫూ, జూడో, గుర్రపుస్వారీలాంటియుద్ధవిద్యలెన్నో. ఏమైనా 33,34 ఏళ్లు వచ్చే వరకు ఇష్టంలేని, ఇబ్బందిగా అనిపించే ఉద్యోగాలు కొందరు చేస్తారు. '36'ఏళ్ల వయసు నుండి వీరికి అన్నీ అనుకూలంగా ఉంటాయి. అంతకన్నా వీరి జీవితానికి ముఖద్వారం లాంటి '18'ఏళ్లకే తాము ఎటువెళ్లాలి అన్న విషయంపై వీరు స్పష్టమైన అవగాహనకు రావాలి. కార్యాచరణకు అప్పటినుండే సిన్సియర్‌గా పునాదులు వేసుకోవాలి. వీరు మంచి క్రీడాకారులగా రాణిస్తారు. బాక్సింగ్, జూడో, మార్షల్ ఆర్ట్స్ హీరోలు, గురువులూ అవుతారు.

వీరి జీవితంలో శని మూలంగా తలెత్తే అనివార్యమైన జాప్యాన్ని నివారించుకోవాలి. ఎప్పటి పనులు అప్పుడే చెయ్యడం, వాయిదా వెయ్యకపోడం మంచి రెమిడీ. అప్పుడు పరిస్థితులు రివర్స్ కావడం అనే సమస్యను తగ్గించుకున్న వారవుతారు. ధనికుల కుటుంబంలో పుడితే తప్ప అదృష్టం అవకాశాలు చాలామందికి ఫేవరబుల్‌గా ఉండవు. అయితే వీరి మొండి వైఖరి, ధైర్యమే వీరికి విజయావకాశాల్ని ఇస్తుంది. విజయాల్ని సిద్ధించేటట్టు చేస్తుంది. వీరు చాలా మంచి డాక్టర్లు, ఆపరేషన్ చేసే సర్జన్లు అయ్యే అవకాశం వుంది. ముఖ్యంగా మంచి బోన్స్ స్పెషలిస్టులవుతారు.

అదే సమయంలో కరుడుగట్టిన క్రిమినల్స్ కూడా ఈ కాంబినేషన్లో జన్మించారు. 18-1-1952లో పుట్టిన గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ ఉదంతం గుర్తుంచుకోవాలి. అలాగే కుజగ్రహానికి కేతుగ్రహంతో ఉండే ప్లానెటరీ అటాచ్‌మెంట్‌వల్ల సినీరంగంలో కూడా ప్రయత్నిస్తే మంచి విజయం లభిస్తుంది. మంచి నటులు, కొరియోగ్రాఫర్లు, స్టంట్ మాష్టర్లు అవుతారు. ఇందుకు 9-1-1971లో పుట్టిన ప్రముఖ సినీ కొరియా గ్రాఫర్ రాఘవ లారెన్స్‌ను ప్రేరణగా తీసుకోవాలి.

వీరికి ప్రేమ వివాహం జరిగే అవకాశం వుంది. పెళ్లి వీరికి కొంతమేర కలసి వస్తుంది. వివాహం ద్వారా అభివృద్ధి, సంఘంలో పేరు వస్తుంది. అయితే ఆ పెళ్లి కూడా విచిత్రమైన అనుభవాల్ని ఇస్తుంది. వీరికి త్వరగా కోపం, చికాకు వస్తుంది. ప్రేమ విషయంలో మిగిలిన విషయాల్లో తాము వలచింది రంభ, తాము మునిగింది గంగ, అన్నట్టు ఉంటారు. నమ్మినవారే ఒకోసారి నట్టేట్లో ముంచుతారు. వెన్నంటే వుండే శత్రువులు కొందరు, మంచిగా నటిస్తూ గోతులు త్రవ్వేవారు మరికొందరు. ఇన్ని వైరుధ్యాల మధ్య కూడా వీరు మొండితనంతో అనుకున్నది సాధిస్తారు. రాజకీయంగా రాణిస్తారు. సంఘంలో మంచి స్థాయికి చేరుకుంటారు. మరికొందరు యోగా నిపుణులవుతారు.

బాలీవుడ్ సినీహీరో బాబీడియోల్ 27-1-1967లో పుట్టారు. ప్రముఖ హిందీ గాయకుడు మహేంద్రకపూర్ 9 జనవరిలో పుట్టారు. అక్రమ సంబంధాలు వీరి పాలిట మృత్యువులాంటివి. వీటివల్ల భార్య పిల్లలతో విరోధం, ప్రేమించిన స్త్రీ కారణంగా ఆత్మహత్య చేఉకోడం, లేదా ఆమె పొందుకోసం మరొకర్ని హత్య చేయడం వంటి దుష్పరిణామాలు కూడాఉండొచ్చు. ఆర్థికంగా – డబ్బు వీరి చేతిలో ఉంటుంది. కాని స్వంత అవసరాలకోసం, వృద్ధాప్యానికి డబ్బు దాచుకోకపోతే ఇబ్బంది పడతారు. ఆరోగ్యంగా – సాధారణంగా బాగుంటుంది. పెద్ద సమస్యలు రాకపోయినా ఆక్సిడెంట్లు హార్ట్ అటాక్‌పట్ల జాగ్రత్త వహించాలి.

ఫిబ్రవరి నెల (కుంభరాశి) (కారకత్వం: మొండిగణం, ఇతరుల సాయం)

ఫిబ్రవరి నెలలో జన్మించినవారికి శని రెండో ఇల్లు కుంభరాశి ఫలితాలు వర్తిస్తాయి. సూర్యుడు 21 జనవరి 19 ఫిబ్రవరి కాలంలో కుంభరాశి సంచారం చేస్తాడని మనకు తెలుసు. అయితే కుంభరాశి ముగిసేకాలం 19 ఫిబ్రవరి అయినా మరో 7 రోజుల కాకుండా అదనంగా కుంభరాశి ప్రభావంలో ఉంటుందని తెల్సుకోవాలి. ఇలా ఇంచుమించు ఫిబ్రవరి నెలంతా కుంభరాశి శని ఆధిపత్యంలోనే ఉంటుంది. అయితే కుంభరాశి మకర రాశంత తీవ్రమైనదికాదు. శని ప్రభావం మకర రాశిలో ఉన్నంత ఫోర్స్‌ఫుల్‌గా ఉండదు. కొంచెం రిలాక్స్‌డ్‌గా ఉంటుంది. ఏమైనా శని ఎవరికైనా క్రమశిక్షణలో పెట్టే గురువే. ఎటొచ్చీ దాని ప్రతిపాదిక మాత్రం పూర్వజన్మల కర్మ ఫలితాలే. కలదు కర్మల యందు నీ కధికారము. లేదు కర్మ ఫలమందు నీ కధికారము అన్నాడు భగవద్గీతలో గీతాచార్యుడు. దీని అర్థం పని నీవు చెయ్యి ఫలితం నేనిస్తాను అన్నదే. ఆ ఫలితాలు ఇచ్చేందుకు భగవంతుడు నియమించిన అదిదైవం శని.

ఫిబ్రవరి నెలలో జన్మించిన వారి మనసు చాలా సెన్సిటివ్‌గా ఉంటుంది. వీరికి వ్యతిరేకంగా ఎలాంటి సంఘటన జరిగినా తేలిగ్గా హర్ట్ అవుతారు. తన చుట్టూ అందరు ఉన్నా తాము ఒంటరివారమనే భావన వీరిని వీడదు. అందుకు వీరున్న పరిస్థితులు కూడా కొంతకారణం.

తమను ప్రేమించిన వారిని అర్థం చేసుకున్న వారిని, తాము తిరిగి ప్రేమించిన వారిని మనసులో అందలం ఎక్కిస్తారు. వారికోసం ఎన్ని కష్టాలైనా పడతారు. ఎంతకైనా తెగిస్తారు. తమ దుర్మార్గం తలపెట్టినవారిని మాత్రం మర్చిపోరు. క్షమించరు అది స్వంత తల్లైనా సరే లేదా కట్టుకున్న జీవిత భాగస్వామైనా సరే. అదీకాక వీరు మొండి పట్టుదల గలవారు. ఎంతో సహనంతో కష్టాలు భరిస్తారో, అంత తీవ్రంగానూ ప్రత్యర్థులపై తిరగబడతారు. వీరి బాధపడే మనస్తత్వమే. పరిపరి విధాలా ఆలోచించే మనసే వీరికి అనారోగ్యం కలిగిస్తుంది. జీర్ణానికి సంబంధించిన వ్యాధులొస్తాయి. కొంతమందికి మానసిక సమస్యలు రావడం కూడా జరుగుతుంది.

వీరిలో ఆవేశం పాలు కూడా అధికంగానే ఉంటుంది. వీరు తమపై కంట్రోల్ కోల్పోకూడదు. అదే జరిగితే ఎదుటివారిని ఏ మాత్రం స్పేర్ చెయ్యరు. ఎంతమాటైనా అనేస్తారు. వారితో తెగతెంపులు చేసుకునే వరకూ వెళ్లిపోతారు. కోపం వీడితే మాత్రం వీరు డిఫరెంట్ పర్సన్ అనిపిస్తారు. ప్రేమాప్యాయతలతో ఎదుటొవార్ని ముంచెత్తుతారు. స్త్రీలు పిల్లల్ని, భర్తల్ని కంట్రోల్ పెట్టుకుంటారు. వీరు చెప్పినది వినకుండా భర్త చెడుదారిలో, వ్యసనాల్లో, పరాయి స్త్రీతో సంబంధాల్లో ఉంటే మాత్రం, ఒకటి నిజం. ఏదో ఒక రోజు వారినుండి తప్పక విడాకులు తీసుకుంటారు. వాద, ప్రతివాదాల్లో మంచి చెడు చెప్పడంలో ప్రతిభ కన్పరుస్తారు. లాయర్లు కాదుగాని లా పాయింట్లు లాగుతారు. ఆర్గ్యుమెంట్స్‌లో వీరిదే పై చేయగా ఉంటుంది.

ముఖ్యంగా ఇంట్లోవారు వీరికోసం చేసే పథక రచనలో వీరు ఇమడరు. వీరిలో స్వతంత్ర భావాలు అధికం. తాము చేసే వృత్తి, జీవించాలనుకునే జీవితంపట్ల వీరికి ఒక అవగాహన ఉంటుంది. దాన్ని ఇంట్లో వారే వ్యతిరేకించేటప్పటికి వీరికి మిగిలే ఆప్షన్ "ఎగిరిపోతే ఎంత బాగుంటుంది" అలాగే వీరిలో చాలామంది ఎగిరి పోయి నచ్చిన కెరీర్‌లో స్థిరపడి అభివృద్ధిలోకి వస్తారు. చాలామంది స్త్రీలైతే భర్త బాధలు నుండి విముక్తికై కొత్తదారులు వెదుక్కొని దూరంగా కొత్త జీవితాన్ని ప్రారంభి స్తారు. ఈ ప్రయత్నాల పరంపరలో గొప్ప ఊరట వీరికి లిఫ్ట్ నిచ్చే గాడ్‌ఫాదర్లు వీరికి చిత్రంగా లభించడం. ఈ కారణాలవల్ల చాలామంది ఈ రాశివారికి రెండో వివాహం అవుతుంది. వీరిలో దాగివున్న శక్తియుక్తులు, వ్యక్తిగత సామర్థ్యం లాంటివి అప్పుడు బయటకి వస్తాయి. తాము రాయి అనుకున్నది రత్నమని అప్పుడుగాని వీరి స్వంత వారికి తెలిసిరాదు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేనట్టు వీరి షైనింగ్‌ను ఎవ్వరూ ఆపలేరు.

ఒక ఉపాధ్యాయుడిగా ఉన్న బ్రహ్మానందం (1-2-1956)ను వెండితెరకు పరిచయంచేసి 'అహనా పెళ్లంట' సినిమాలో మంచికామెడి రోల్‌ను సినీదర్శకుడు జంధ్యాల ఇవ్వకపోయి ఉంటే ఈ రోజు మనకో గొప్ప నవ్వుల రాజు దొరికి ఉండే వాడుకాదు. బ్రహ్మానందానికి గొప్ప లిఫ్ట్ ఇచ్చిన గాడ్‌ఫాదర్ జంధ్యాల. ఒకప్పుడు సినిమా సౌండ్ ఇంజనీర్ అసిస్టెంట్‌గా ఉన్న విశ్వనాధ్‌కు (19-2-1930) సహాయ దర్శకత్వం చేసే అవకాశం రాకపోయి ఉంటే ఒక దర్శకుడిగా ఆయన తీసిన శంకరాభరణం, స్వాతిముత్యం, స్వర్ణకమలం లాంటి గొప్ప కళాత్మక సినిమాలు మనం చూసి ఉండేవారం కాము. ప్రారంభంలో కె.విశ్వనాధ్ సినీఫీల్డుకు రావడానికి కారణమైన గాడ్‌ఫాదర్ వారి బంధువే అంటారు. జగపతిబాబు (12-2-1962) సినీఫీల్డ్ ప్రకాశానికి కన్నతండ్రి, సినీ నిర్మాత వివిరాజేంద్రప్రసాద్, శింబు హీరోగా రాణించడానికి కన్నతండ్రి సినీనిర్మాత దర్శకుడు టి. రాజేందర్. ఇలా ఈ గాడ్ ఫాదర్స్ లిస్టు పెద్దదే. ఫిబ్రవరి నెలలో పుట్టినవారికి ఈ గాడ్‌ఫాదర్ల అండ ఒక పెద్ద ఎస్సెట్.

నీరు నిండి ఉన్న కుండ తొణకదు. అలాగే కుంభరాశి వారు తల్చుకుంటే ఎలాంటి రహస్యాలైనా దాయగలరు. ముఖ్యంగా స్త్రీలు తమ భర్తల పరువు ప్రతిష్టల్ని, రహస్యాలను కాపాడతారు. భర్తకోసం, పిల్లలకోసం తమ జీవితాల్ని త్యాగం చేస్తారు. బాగా చదువు కోవాలనే కాంక్ష వుండే పరిస్థితులు అనుకూలించక చదువు అర్థాంరంగా ఆపివేసిన వారి సంఖ్య ఎక్కువే. అయితే వీరు చదువుకోవాలి. తమకాళ్లమీద తాము ఆర్థికంగా నిలబడాలి. ఈ ఆర్థిక స్వావలంబన వీరికి శ్రీరామరక్ష.

కుంభరాశి వారి మొండిగుణం ఒక్కోసారి మంచికి, మరోసారి చెడుకు కూడా దారితీస్తుంది. ముఖ్యంగా వృద్ధుల మీద, మానసిక వైకల్యం గల వారిమీద వీరి ప్రభావం ఎక్కువ. ఆ కారణంచేత మానసిక డాక్టర్లుగా, నర్స్‌లుగా వీరు మానసిక చికిత్సాలయంలో విస్తరించి ఉంటారు. అలాగే వీరిలో మంచి వెటర్నరీ డాక్టర్లుంటారు. జంతువులమీద కూడా వీరి కమాండ్ ఉంటుంది. ఇలాంటి వారు గొప్ప శునక సంస్థల అధినేతలు. వాటి శిక్షణ, గుర్రాల్ని మచ్చిక చేయడం, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో వీటి సంరక్షణ లాంటి ఉద్యోగాల్లో ఉంటారు.

కలకత్తా దక్షిణేశ్వర్ కాళికాలయంలో పూజారి, సాక్షాత్తు ఆ మాతను కళ్లారా దర్శించి మాట్లాడిన రామకృష్ణ పరమహంసలవారు 18-2-1836లో జన్మించారు. ఈ కోవెలకు దగ్గర్లో ఉన్న కాశీపూర్‌లో వారి స్వగృహం వుంది. దేశవ్యాప్తంగా ప్రపంచ వ్యాప్తంగా రామకృష్ణ మిషను విద్యా, ఆధ్యాత్మిక సౌరభాలు విరజిమ్ముతున్నాయి. ఆధ్యాత్మిక విజ్ఞానానికి వారి పుస్తకాలు చదవాలి. రామకృష్ణ వారు చెప్పిన ఒక చిన్న కథతో ఈరాశి ఫలితాలను ముగిస్తున్నాను.

హిమాలయా పర్వతాల్లో తపస్సు ముగించిన ఒక ఋషిపుంగవుడు ఒకరోజు ఒక పట్టణ వీధుల్లో నడుస్తున్నాడు. మిట్టమధ్యాహ్నంవేళ.మంచి వేసవినెల. సూర్యుడి ఎండ మాడ్చేస్తుంది. ఈ ఋషికి, ఆకలి,దప్పిక రెండు కల్గగా, ఒక మిఠాయి అంగడి వద్ద విశ్రాంతికోసం ఆగాడు. అయితే ఆ అంగడి యజమాని ఈ మునిని సాదరంగా అంగడిలోపలకు ఆహ్వానించి, కొన్ని మిఠాయిలు, కారప్పూస, పెట్టడమే కాకుండా చల్లని నీరిచ్చి ఆయన ఆకలి దప్పుల్ని తీర్చాడు. దాంతో ఆ ముని సంతోషించి నాయనా నీవు చేసిన ఈ అతిథి సత్కారం కడుపుణ్యం. ప్రశంస నీయం. ఈ మాయా సంసారంలో అసంతృప్తే తప్ప మరేంలేదు. నీపట్ల సంతుష్టితో నీకు ఒక ఉపకారం చేయతలచాను.ప్రాణం ఉండగానే నిన్ను నాతో స్వర్గానికి తీసుకెళ్తాను. నాతో రా అని ఆర్భంగా పలికాడు. అంగడియజమాని చాలా సంతోషించి, గురువర్యా, మీరు అంత సమర్థులే అని నాకు అన్పిస్తుంది. మీతో స్వర్గానికి బొందితో వద్దామనే ఉంది. కాని నా ఇద్దరు కొడుకులు. యుక్తవయస్సుకు రావడానికి మరో 5 సం॥ పడుతుంది. నాయందు దయ వుంచి మరో అయిదేళ్లు ఆగి రండి. మీతో వచ్చేస్తాను. అని విన్నవించుకున్నాడు. ఆ ముని సరే అని, వెళ్లిపోయి సరిగ్గా అయిదేళ్ల తర్వాత అదే షాపుకువస్తే యజమాని కనిపించలేదు.అక్కడ సమీపాన ఉన్న చెట్టుకు కట్టేసి

ఉన్న ఆంబోతును చూసి ఆ పురుషగోవులో ఉన్న యజమానిని పోల్చుకొని, చనిపోయి ఈ జంతువుగా పుట్టావా... అని అడిగాడు. అపుడు ఆంబోతు రూపంలో వున్న యజమాని "అవును మునీంద్రా కాలంతీరి నేను చనిపోయాను. కాని మాక్కొంత పొలం వుంది. నా కొడుకులు ధాన్యం పండించలేరని సాయం చేయడానికి ఈ రూపంలో ఉన్నాను' అని బదులిచ్చాడు. సరే ఇకనైనా బుద్ధి తెచ్చుకొని నావెంటరా... స్వర్గానికి తీసుకెళ్తాను అని ముని చెప్పగా...మరో అయిదేళ్లు ఆగిరండి... ఈ లోగా భూమి బాగా పండి, మా ఇల్లు ధాన్యంతో తులతూగి, మా అబ్బాయిలకు ఏలోటు ఉండదు. మీతో వచ్చేస్తాను. చేసేందేలేక ముని వెనక్కి వెళ్లిపోయి తిరిగి అయిదేళ్ల తర్వాత తిరిగివస్తే ఇప్పుడు ఆంబోతు లేదు గాని దాని స్థానంలో ఒక కుక్క ఉంది. ఆ కుక్కలో ఆ యజమానిని చూసిన ముని ఈ అవతారం ఎప్పుడు ఎత్తావ్...అని అడుగగా ఎద్దురూపంలో జబ్బుచేసి చనిపోయాను స్వామీ... ఈమధ్య మా ఊర్లో దొంగలెక్కువయ్యారు. మా అబ్బాయిల సొమ్ము దొంగలెత్తుకు పోతారని ఇలా కుక్క జన్మ ఎత్తి గట్టిగా అరచి, దొంగలొచ్చినపుడు నా బిడ్డల్ని నిద్రలేపుతున్నాను. మీరు వచ్చినందుకు కృతజ్ఞతలు. ఈ దీనుణ్ని అనుగ్రహించి మరో అయిదేళ్లు ఆగిరండి... ఈ సారి మీతో తప్పక వచ్చేస్తాను. అని తిరిగి ప్రాధేయపడ్డాడు. చేసేదేం లేక నిట్టూర్చి ముని మళ్లీ తిరిగి అయిదేళ్ల తరువాత చివరిసారిగా వస్తే, ఈ సారి ఆ శునకం కూడా కనిపించలేదు కాని, అంగడి క్రింద నేలమాళిగ, అక్కడ ధనం, స్వర్ణంతో నిండి ఉన్న లంకెబిందెలు, ఆ లంకెబిందెల్ని కాపాలా కాస్తున్న త్రాచు పామును చూసాడు. ఇంకా పుత్రులపై మమకారం తీరక శునకంగా చనిపోయి, సర్పంగా తిరిగి జన్మించాడని, ఇలా అలాగే తిరిగి తిరిగి కొడుకుల కోసం జన్మిస్తూనే ఉంటాడని,స్వర్గానికి రమ్మన్నారాడని ఆయనకు పూర్తిగా అర్థమైంది. వెంటనే ఆయన ఆ యజమాని కొడుకుల్ని పిలిచి 'నాయనాలారా మీ తండ్రి మీకోసం గొప్ప సంపద ఈ కొట్టు నేల క్రింద నేలమాళిగలో దాచాడు. దాన్ని తవ్వి తీసుకోండి' అని వారికి చెప్పి అక్కడి నుండి వెళ్ళిపోయాడు. కొడుకులు పట్టరాని సంతోషంతో కొట్టుక్రింద నేలను తవ్వగా, లంకెబిందెలు కన్పించాయి. అక్కడ కనిపించిన త్రాచుపామును ఒక గునపం దెబ్బతో చంపేసి ఆ బిందెలు తీసుకున్నారు కొడుకులు. ఎవ్వరి క్షేమం కోసం, లాభం కోసం, మమకారంతో తాను బొందితో స్వర్గంవెళ్లే అవకాశాన్ని కూడా కాదని, చనిపోయి కూడా జన్మలెత్తుతూ వచ్చాడో, వారి చేతుల్లోనే నిహతుడై కన్నీరు కారుస్తూ, నిస్సహాయంగా సర్పరూపంలో చనిపోయాడా కన్నతండ్రి.

ఫిబ్రవరిలో 1,10,19,28 సూర్యగ్రహ పుట్టినతేదీ ఫలితాలు

1,10,19,28 సూర్యగ్రహ సంఖ్యలని మనకు తెలుసు. ఫిబ్రవరి (కుంభరాశి) శని భగవానుడికి చెందిన రెండవ ఇల్లు. నెగిటివ్ రాశి అంటారు. కుంభరాశిలో శనితోపాటు రాహుప్రభావం కూడా అధికంగా ఉంటుంది. కుంభరాశిలో రాహువు మొండితనాన్ని ఇస్తాడు. కొన్ని విషయాల్లో ఈ మొండితనం విసుగు తెప్పించినా,

మరికొన్ని విషయాలలో ఇదే మొండితనం తమ జీవితభాగస్వామి, పిల్లలి విషయంలో ఇతరుల నుండి బంధువుల నుండి కాపాడుకునేందుకు రక్షన కవచంలా పనిచేస్తుంది.

ఇంచుమించు యుక్తవయస్సు వచ్చే వరకు వీరి జీవితం సాదా సీదాగా సాగుతుంది. ఆ తర్వాత వీరి ఆలోచనా విధానంలో, వ్యక్తిగత జీవితంలో ఊహించని, మార్పులు పరిణామాలు సంభవిస్తాయి. తమ స్వంత కుటుంబీకులు వీరి కోసం వేసిన భవిష్యత్ పధకాల్లో వీరు ఇమడరు. ఇష్టపడరు. బదులుగా తమకిష్టమైన మార్గాన్ని ఎన్నుకుంటారు. ఆ మార్గంలో దూసుకుపోతారు. మరో విచిత్రం ఏమిటంటే మీ స్వంత మార్గంలో మీరు ముందుకెళ్లడాన్ని మీ వారు వ్యతిరేకిస్తే వీరు, వారిని గాని ఇంటిని గాని వదలివెళ్లే అవకాశం ఎంతైనా వుంది. బయట ప్రపంచంలోకి ఎగిరిపోయి తమకిష్టమైన వృత్తిని చేపట్టే మానసికబలాన్ని ప్రదర్శిస్తారు. ఆచరణలో పెడతారు.

వీరిలో బహుముఖ ప్రజ్ఞ ఉంటుంది. అలాగే సూర్యుడి ప్రభావం వల్ల మంచి సృజనాత్మకశక్తి కూడా ఉంటుంది. కష్టపడే విషయంలో వీరెప్పుడూ ముందు వరుసలో ఉంటారు. వీరిదైన స్వంత ఆలోచనలు వ్యూహాలు వీరికి కలసివస్తాయి. ప్రారంభంలో వీరు ఏ కెరీర్‌లో ప్రవేశించినా, అదే కెరీర్‌లో వీరుండరు. అభివృద్ధి చెందడమే వీరి స్ట్రాంగ్ నిశ్చయం, ధ్యేయం కనుక, నూతన మార్గాల్ని అన్వేషిస్తారు. లాభదాయకమైన మరో కెరీర్‌లోకి మారిపోతారు. ఖచ్చితంగా సక్సస్ సాధిస్తారు.

19-2-1930లో పుట్టిన ప్రముఖ దర్శకుడు "కళాతపస్వి" విశ్వనాధ్ ఇందుకో ప్రముఖ ఉదాహరణ. సినీరంగం ఆయన ప్రాధన్యం. మొదట్లో సౌండ్ రికార్డిస్ట్‌గా ఉన్నారు. ఆ తరువాత దర్శకత్వ రంగంలోకి మారిపోయి అక్కినేని నాగేశ్వరావుతో తొలిచిత్రం ఆత్మగౌరవం తీసారు. పూర్తి దర్శకుడిగా అది ఆయన తొలి ఇండిపెండెంట్ చిత్రంగా సినీపరిశ్రమలో చెప్పుకుంటారు. ఆపైన ఆయన ఫోకస్ క్రమంగా కళాత్మక చిత్రాలవైపు మళ్లింది. శంకరాభరణం చిత్రం ఆ దిశగా ఆయన సూపర్‌హిట్ చిత్రం. శ అక్షరం వారికి ఆ చిత్రం నుండే సెంటిమెంట్‌గా మారిం దంటారు. శుభోదయం, సిరిసిరిమువ్వలు, స్వాతిముత్యం, శృతిలయలు, స్వర్ణకమలం, శుభసంకల్పం, స్వరాభిషేకం, ఇలా ఎన్నో చిత్రాలు. వారి మరో చిత్రం సిరిమువ్వల సింహనాదం ఇప్పటికీ విడుదలకు నోచుకోలేదు. సినీదర్శకత్వం చేసేటప్పుడు ఆయన 'కాకీ' యూనిఫాం దరిస్తారు. తనను తాను ఒక సినీకార్మికుడిగా అభివర్ణించు కుంటారు. ఇది శ్రామిక జీవితానికి ఆయన ఇస్తున్న అరుదైన గౌరవం. ఎస్‌పి బాలు ఆయనను శుభసంకల్పం చిత్రంతో నటుడిగా మార్చారు.

28-2-1974లో పుట్టిన కామెడీ హీరో సునీల్‌ది కూడా ఇదే మనస్తత్వం నేను వారిని డిసెంబర్ 2013 ఆఖరువారంలో అన్నపూర్ణ స్టూడియో దూసుకెళ్తా (మంచులక్ష్మి) టివి ప్రోగ్రాం షూటింగ్ సందర్భంగా కలిసాను. హీరో అనే భేషజం లేదు. అందరితో తేలిగ్గా స్నేహపూర్వకంగా కలిసిపోతాడీ భీమవరం బుల్లోడు.

హీరో ఇమేజ్ కోసం బరువైన శరీరాన్ని వ్యాయమంతో ఆరుపలకలుగా మార్చుకున్న రియల్ కథానాయకుడు. పూర్తి కామెడీ రోల్స్‌తో తొలిసినీ ఎంట్రీ ఇచ్చినా రాను రాను పూర్తిస్థాయి హీరోగా మారిపోడం గమనించాలి. అందాలరాముడు, మర్యాద రామన్న, పూలరంగడు చిత్రాల్లో డైనమిక్ హీరోగా ప్రూవ్ చేసుకున్నాడు.

19 ఫిబ్రవరిలో జన్మించిన అందాల కథానాయకి కె.ఆర్.విజయ ఒకప్పుడు హీరోయిన్. తరువాత దేవి పాత్రల్లో ఒదిగిపోయి భక్తి నీరాజనాలందుకున్నారు. ప్రస్తుతం బామ్మ పాత్రల్ని కూడా చేస్తున్నారు. బాలకృష్ణకు సింహ చిత్రంలో బామ్మగా చేసారు.

వీరికి జీవితంలో లిఫ్ట్ ఇచ్చే గాడ్‌ఫాదర్లు ఉంటారు. శంకరాభరణం చిత్రంలో బాలుతో విశ్వనాధ్ శాస్త్రీయసంగీతం పాడిస్తే, బాలు తన స్వంత చిత్రం శుభసంకల్పం నుండి ఆయనను నటుడిగా మార్చారు.

శని భగవానుడు కుంభరాశిలో ప్రజలతో అనుబంధం గల వృత్తుల్ని ప్రోత్సహించి సంపదను కలుగజేస్తాడు. ఈ రాశిలో సూర్యసంఖ్యలవారు అదనంగా బేంకింగ్, ఫైనాన్స్, పరిశ్రమలు లాంటి రంగాల్లో మంచి అభివృద్ధి సాధిస్తారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రకాశిస్తారు. వ్యక్తిగత వృత్తుల్లో ఉన్న డాక్టర్లు, లాయర్లు, నటులు, కళాకారులు, లాంటివారు డబ్బును ఎక్కువకాలం దాచుకోలేరు.

ఏమైనా వీరంటే అసూయపడే వారుంటారు. జీవితం తొలిదశలో ఇలాంటి వారివల్ల వీరు కుట్రలకు, హానికి గురవుతారు. ఈ వ్యతిరేకులవల్ల వీరి వృత్తి వ్యాపారాల్లో చాలా మార్పులొస్తాయి. ఈ కారణంగా ఇతరులతో, వ్యాపార భాగస్వాములతో లేదా తమ అసోసియేట్స్‌తో చేసే అన్ని లావాదేవీల్లో వీరు జాగ్రత్తగా ఉండాలి. మీ పనులు మీరే స్వయంగా చేసుకోడం మంచి రెమిడీ. మీరు మోసపోయే అవకాశాలు తగ్గుతాయి. పెద్దపెద్ద ప్రాజెక్టులు చేపట్టండి. మీ కన్నా ఉన్నతస్థితిలో ఉన్న, పరిచయమున్న పెద్దలతో డీల్ చెయ్యండి. అప్పుడు మరింత అభివృద్ధిలోకి వస్తారు.

19-2-1630లో పుట్టిన మహారాష్ట్ర కొదమసింగం ఛత్రపతి శివాజీ మొగల్ పాలకుల్ని, వారి సైన్యాన్ని గడగడ లాడించాడు. 1-2-1956లో పుట్టిన ఒక సామాన్య ఉపాధ్యాయుడు కన్నెగంటి బ్రహ్మానందం వెయ్యి చిత్రాల లాండ్‌మార్క్‌ను దాటాడు. ప్రపంచ గిన్నెస్‌బుక్ రికార్డును స్వంతం చేసుకున్నాడు. 19-2-1924లో పుట్టిన ప్రముఖ సంఖ్యా జ్యోతిషవేత్త డా. కట్టక్కర్ ఎన్నో పుస్తకాలు వ్రాసాడు. 1-2-1971లో పుట్టిన అజయ్ జడేజా ఆ రంగంలో మెరుపులు మెరిపించాడు.

ఆర్థికంగా - డబ్బు సంపాదించడం కన్నా దాచుకోడం ప్రధానం. ధనమూలకంగా వృద్ధాప్యంలో కంఫర్ట్‌గా ఉండే ప్లానింగ్ అవసరం. ఆరోగ్యంగా - జీర్ణవ్యవస్థ సరిగ్గా ఉండడు. లివర్, లంగ్స్, ఆహారంపల్ల జాగ్రత్త.

ఫిబ్రవరిలో 2,11,20,29 చంద్రగ్రహ పుట్టిన తేదీ ఫలితాలు

శని అధిపతిగా ఉండే ఆయన రెండోరాశి కుంభరాశి వాయుతత్వం కలది. అంటే వీరి పేరు ప్రఖ్యాతులు వాయువులా వ్యాపిస్తాయి అని అర్థం. పై చంద్ర సంఖ్యల్లో పుట్టిన వారి మీద చంద్ర, కేతు, శని, రాహు గ్రహాల ప్రభావం మిశ్రమంగా ఉంటుంది. అయితే కుంభరాశిలో శని తన ఫేటల్ గ్రిప్‌ను కొంత రిలాక్స్ చేస్తాడు. ఆ కారణంగా వీరు తమ పధకాల్ని, కోరికల్ని తమకు అనుకూలంగా మార్చుకునే వీలుండి. వీరి పనులు మరింత నిరాటంకంగా జరిగే అవకాశాలున్నాయి. అందుకు కావాల్సిన మనోధైర&యం వీరు కూడగట్టుకోవాలి.

వీరి జీవితంలో తొలినాటి ఇంటి పరిస్థితులు, పరిసరాలు వీరికి అనుకూలంగా ఉండవు. గత్యంతరం లేని పరిస్థితుల్ని ఇంట్లో ఎదుర్కొంటారు. ముఖ్యంగా ఇష్టంలేని వారితో వీరు కలసి జీవించాల్సి వస్తుంది. సాధారణంగా వీరి మనసు సున్నితంగా ఉంటుంది. ఈ సున్నితత్వాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసాన్ని తప్పక పెంచుకోవాలి. అయితే అందుకు తగిన అవకాశం రావాలి. అవకాశం వచ్చిన మరుక్షణం వీరు అలాగే విచారిస్తూ కూర్చోరు. గుండె దిటవు పర్చుకుంటారు. ధైర్యం చేస్తారు. అంతకు ముందు తమ పరిసరాల నుండి ఎరిగిపోతే ఎంత బాగుంటుంది. అని కలలు కనే వీరు ఆ పని నిజంగా చేసి చూపించి తమ కుటుంబ సభ్యుల్ని, స్నేహితుల్ని ఆశ్చర్యంలో ముంచేస్తారు. మరొక కొత్త జీవితంలోకి వస్తారు. పురుషులకైనా, స్త్రీలకైనా, లేదా వివాహితులకైనా ఇలాంటి సంఘటనలు జరుగుతాయి. కుంభరాశి వాయుతత్వం వీరిని ఎలివేట్ చేస్తుంది.

వీరి వృత్తిలో జీవితంలో ఊహించని ఎన్నోమార్పులు, మలుపులు చోటుచేసు కుంటాయి. ప్రయణాలు, తీర్థయాత్రలంటే ఆసక్తి, కొంతమందికి విదేశాలకెళ్లే అవకాశా లొస్తాయి. కొంతమంది నిశితంగా ఆలోచిస్తారు. శాస్త్రపరిశోధనలు చేస్తారు. మానవాళికి ఎంతో ఉపయోగమైన విద్యుత్ పరికరాల్ని కనుగొన్న సైంటిస్ట్ థామస్ అల్వా ఎడిసన్ 11-2-1886లో జన్మించారు. చాలామంది రాజకీయవేత్తలు ఈ గ్రహ కాంబినేషన్లో జన్మించారు. ఇండియన్, మర్చింట్ నేవీ, షిప్పింగ్, డ్రెడ్జింగ్, ఓఎన్‌జిసి, వాతావరణశాఖ, మత్స్యశాఖ, ఇరిగేషన్ లాంటి వాటిలో ప్రభుత్వ ఉద్యో గాలు, స్థిర ఉద్యోగాలొస్తాయి. అలాగే కుంభరాశి చంద్ర సంఖ్యా జాతకులైన స్త్రీ పురుషులు ఎన్నో రోమాంటిక్ ఎపిసోడ్లు జరుపుతారు.

వైద్యరంగం అనుకూలిస్తుంది. మంచి గైనికాలజిస్టులు, డాక్టర్లు, నర్సులు, సంతాన సాఫల్య కేంద్రాలు, మెడికల్ క్లినిక్‌లు, లాబ్‌లలో ఉద్యోగాలొస్తాయి. సాహిత్య, సంగీత, టివి, సినీరంగాల్లో వీరి టాలెంట్‌కు హద్దుండదు. ఉవ్వెత్తున ఎగిసిపడే కెరటాల్లా వీరి పేరు ప్రఖ్యాతులు జనంలోకి వ్యాపిస్తాయి.

చంద్రుడి బహుభార్యత్వం చాలామందిని వెన్నాడుతుంది. చాలామంది స్త్రీ పురుషల మొదటి వివాహం విఫలమవుతుంది. రెండోపెళ్లి అనివార్యంగా జరుగు తుంది. చాలామందికి మొదటిపెళ్లి ఒక భయంకర అనుభవం. స్త్రీలైతే కొంతమంది రక్తబంధువుల్ని తమకన్నా వయసులో బాగా పెద్దవారిని పెళ్లాడవలసి వస్తుంది. భర్త త్రాగుడు వ్యసనాన్ని, స్త్రీ లోలతలను భరించాల్సి వస్తుంది. ఈ అవలక్షణాల్ని సమర్థించే కుటుంబ సభ్యులు మరికొందరు, ఏమైనా కుంభరాశిలో చంద్ర సంఖ్యల వారు అవకాశమొస్తే ధైర్యం చేస్తారు. తాము అనుభవిస్తున్న నరకం నుండి బయట పడతారు. కొత్త జీవితం ఆరంభిస్తారు. అంచె అంచెలుగా, స్వయంగా గాని, ఇతరుల సాయంలో గాని ఉన్నత స్థితికి ఎగబ్రాకుతారు. ధనం, పేరుప్రఖ్యాతులు సాధించి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తారు.

ప్రముఖ సినీ హీరోయిన్, మహిళా నిర్మాత, దర్శకురాలు విజయనిర్మల సక్సెస్ స్టోరీ వీరికి ప్రేరణ కావాలి. మనసు నచ్చిన హీరో కృష్ణను రెండోపెళ్లి చేసుకున్నారు. సూపర్ డూపర్ హిట్లు తీసి, గిన్నిస్‌బుక్ అవార్డ్ సాధించారు.ఆర్థికంగా – సరైన ఆర్థిక నిల్వలు ఓల్డ్‌ఏజ్ కోసం దాచుకోవాలి. ఆరోగ్యంగా – మీ మంచి ఆహారపు అలవాట్లు ఆరోగ్యాన్నికాపాడుతాయి.

ఫిబ్రవరిలో 3,12,21,30 గురుగ్రహ సంఖ్యా ఫలితాలు

కుంభరాశి (ఫిబ్రవరినెల) శని భగవానుడి రెండో ఇల్లు. వాయుతత్వం గలది. శనిని ఆశ్రయించి ఉండే రాహుగ్రహ ప్రభావం ఈ రాశిలో అంతర్లీనంగా కలసి ఉంటుంది. మనిషికి జ్ఞానాన్ని ప్రసాదించే గురువుకు, గతజన్మ కర్మఫలితాల్ని ఈ జన్మలో ప్రారబ్ధ కర్మరూపంలో ఇచ్చే శనికి పొత్తు కుదరదు. కారణం జ్ఞానంతో, యోగసాధనతో భగవత్ ప్రార్థనతో మనిషి తన కర్మఫలాన్ని తగ్గించుకోవచ్చు. అది శనికి ఇష్టంలేక వేదనల్ని, శోధనల్ని కలిగిస్తాడు. మనిషిని ఆ మార్గంవైపుకు వెళ్ల కుండా ఎన్నోకష్టాల్ని, ఆటంకాల్ని కల్గిస్తాడు. అందుకే గురుసంఖ్యా జాతకులకు కుంభరాశి శ్లాఘనీయస్థానం కాదు. జనవరి నెల 3,12,21,30 తేదీ ఫలితాలే వీరికీ ఇంచుమించు గా వర్తిస్తాయి. అయితే మకరరాశంత ప్రతికూలత వీరికి వుండదు. ఆలస్యాన్ని అధిగమనించి కాస్తా వేగంగా తమ పనుల్ని కార్యరూపంలో, ఆచరణ రూపంలో పెట్టగలుగుతారు.

స్థిరనిశ్చయం,పట్టుదల, సామర్థ్యం, విశేష ప్రజ్ఞతో వీరు ప్రజాసంబంధ విషయాల్లో విజయం సాధిస్తారు. ప్రభుత్వ, రాజకీయ రంగాలు వీరికి బాగా కలిసి వస్తాయి. రాజకీయంగా ఉన్నత పదవులు వరిస్తాయి. 12-2-1809లో పుట్టిన అమెరికా అధ్యక్షుడు అబ్రహం లింకన్ ఒక సామాన్యవ్యక్తి. అయినా ఆ దేశపు అత్యున్నత పదవి అధిరోహించడం గురుగ్రహ యోగం. కాని ఆయన ప్రత్యర్థులచే హత్య చేయబడడం శని కలిగించిన దుర్యోగం.ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ మంత్రి రఘువీరారెడ్డి 12 ఫిబ్రవరిలో పుట్టాడు. ఇక్కడ వ్యవసాయం అనేది శని సబ్జెక్ట్.

కేంద్రమంత్రి అజిత్‌సింగ్ 12-2-1939లో పుట్టారు. కుంభరాశి వాయుతత్వరాశి కనుక విమానయాన శాఖ పోర్టిఫోలియోవచ్చింది. ఏమైనా విమానయాన తత్సంబంధిత ఉద్యోగాలు, ఎయిర్‌ఫోర్స్, విమానాల తయారీ (ఏరోనాటిక్స్) లాంటి సంస్థలలో ఉద్యోగావకాశాలొస్తాయి. విమాన పైలెట్ ఏరోనాటిక్స్ ఇంజనీరింగ్, ఎయిర్ టికటింగ్ ఎయిర్ హోస్టస్, ఎయిర్ క్రూ లాంటి వాటిలో వీరు శిక్షణ తీసుకుంటే భవిష్యత్తు బాగుంటుంది.

టీచింగ్ ఉద్యోగం మరో ఆప్షన్. వీరు మంచి టీచర్లవుతారు. కనుక, మాంటిస్సోరి, సెకండరీగ్రేడ్ బిఇడి, టీచర్ ట్రైనింగ్ కోర్సులు చేయడంవల్ల ప్రభుత్వ ప్రయివేట్ విద్యా సంస్థలలో ఉద్యోగాలొస్తాయి. వీరు పిజి, డాక్టరేట్లు చేస్తే లెక్చరర్లు, రీడర్లు, ప్రొఫెసర్లు సైతం కావచ్చు.

శనికి స్నేహితుడైన శుక్రబాంధవ్యం వల్ల సినీరంగంలో అవకాశాలొస్తాయి. ప్రముఖ తమిళహీరో శింబు (3-2-1983) సినీగాయని పి.లీల (21-2-1934) హీరో జగపతిబాబు (12-2-1962) హిందీ చిత్రాల మేటివిలన్ ప్రాణ్ (12-2-1920)లాంటివారు ఇందుకు ఉదాహరణలు, వీరు సినీ, టివి రంగాల్లో అవకాశాల కోసం నిరభ్యంతరంగా ప్రయత్నించి సక్సస్ కావొచ్చు.

అలాగే వీరు కలక్టర్లు, ఐపిఎస్, అధికార్లు, బాంకు అధికారులు, విదేశీ రాయబారులు, ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల్లో సలహాదార్లు కూడా కావచ్చు. దేవాదాయ శాఖలో కమీషనర్లు, వివిధ పోస్టులు, ఆలయాల్లో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, సిబ్బంది, పురోహితులు, అర్చకులు కూడా కావొచ్చు. వేదపాండిత్యం, జ్యోతిషం కలసివస్తాయి. ఆధ్యాత్మిక, విద్యా రచనలు చేస్తారు. పుస్తకాలను ప్రచురిస్తారు.

చిన్నతనంలో వీరికి విద్యా ఆటంకాలుంటాయి. వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. జీవితంలో నియంతృత్వ ధోరణితో ఉండరాదు. తమకే అంతా తెలుసనుకోడం, ఇతరుల్ని డామినేట్ చేయడం మానుకోవాలి. భర్త అయితే భార్యను, భార్యైతే భర్తను శాసిస్తారు. అది ప్రమాదం, నాకు తెలిసిన ఒక 12 ఫిబ్రవరి స్త్రీ భర్త ఇంజనీరు. వయసులో ఉన్నపుడు బాగానే సంపాదించాడు. వార్ధక్యం వచ్చింది. బ్లడ్ ప్రెషర్, షుగర్ లాంటి జబ్బులన్నీ వచ్చాయి. ఇంజనీరింగ్ మానేసి బిజినెస్ స్కూల్లో విద్యార్థులకు పాఠాలు చెబుతూ కొంత సంపాదిస్తూ కంఫర్ట్‌గా ఉన్నాడు. కాని భార్యకిది నచ్చలేదు. భర్త కెపాసిటీ, ఆరోగ్యం గురించి ఆలోచించలేదు. గత అనుభవంతో విదేశీ ఉద్యోగాలకు పోరుపెట్టి మరీ అప్లయిచేయించగా, ఒక గల్ఫ్ దేశంలో ఇంజనీర్ ఉద్యోగం వచ్చింది. ఒక ఎడారి ప్రాంతంలో ఆయిల్ రిఫైనరీ నిర్మించాలి. ఆమె నన్ను ఇంటికి పిలిచి, మావారు విమానంలో గల్ఫ్ దేశానికి ఉద్యోగంలో జాయినయ్యే నిమిత్తం వెల్లారు. చాలా ఎక్కువ జీతం. వారి పుట్టినతేదిని పరిశీలించి వారి ఉద్యోగ భవిష్యత్తును చెప్పవలసిందిగా కోరింది. అతడి పుట్టినతేదిని పరిశీలించి షాక్ తిన్నాను. చాలా బేడ్ టైమ్‌లో మీవారిని గల్ఫ్ పంపారమ్మా ఆయన పరిస్థితి ప్రమాదం. ఆని

చెప్పి వచ్చేసాను. మర్నాడు పిడుగులాంటి వార్త, ఆమె భర్త గల్ఫ్ విమానాశ్రయంలో దిగీ దిగగానే గుండెపోటుతో మరణించాడని, ఆ విషయం ఆమె నాకు ఫోన్‌చేసి చెప్పి కంటికి ధారగా ఏడుస్తుంటే ఆమెను ఎలా ఓదార్చగలను? ఈ వార్త విశాఖ పట్నంలో సంచలనం సృష్టించింది. ఆ వ్యక్తిపేరు సప్తగిరి. చిన్నప్పటి నాతో చదువుకున్న క్లాస్‌మేట్. జ్యోతిషంలో నన్ను ఛాలెంజ్ చేస్తానని ఎం.ఎ (అస్టాలజీ) కోర్స్ కూడా చేస్తున్నాడు. మరి ఆలోకంలో దేవతలకు అస్ట్రాలజీ చెబుతున్నాడేమో. 12లో పుట్టిన వారికి తొందరపాటు, స్వార్థం ఎక్కువని ఎన్నో పుస్తకాల్లో వ్రాసాను. అది సప్తగిరి భార్యకూ చెప్పాను. ఆమె వినలేదు. ఇపుడు వైధవ్యప్రాప్తి. వీరికి ఒకే పేటర్న్‌లో జీవితం వెళ్లాలంటే కుదరదు. పట్టు విడుపులుండాలి. 12 ఫిబ్రవరిలో పుట్టిన హీరో జగపతిబాబు ఇప్పుడు విలన్ వేషాలేస్తున్నారు. ఆయన విజ్ఞతను కొనియాడాలి.

3,12,21,30 ఫిబ్రవరిలో పుట్టినవారు మొత్తానికి మేధావి వర్గంలోకి వస్తారు. జాతికి విద్యనేర్పుతారు. మంచిసలహాదారు. మంత్రాంగంలో దిట్టలు. అయినా శని ప్రభావంవల్ల తమ ఆలోచనల్లో ఖచ్చితంగా తప్పటడుగులు వేస్తారు. వీరికి న్యూమరాలజీ కౌన్సిలింగ్ అవసరం. ఆర్థికంగా–డబ్బు విషయంలో హెచ్చు తగ్గులధికం. కొన్నాళ్లు డబ్బు బాగుంటుంది. కొన్నాళ్లు బాగోదు. పొదుపు మంత్రం వీరికి అవశ్యకం. ఆరోగ్యంగా–నరాల బలహీనత, స్పాండిలైటిస్, లివర్, గుండె వ్యాధులు, బ్లడ్ ప్రెషర్ వచ్చే అవకాశముంది. జాగ్రత్తలు తీసుకోవాలి.

ఫిబ్రవరిలో 4,13,22,31 రాహుగ్రహ పుట్టిన తేదీ ఫలితాలు

ఫిబ్రవరి నెల కుంభరాశి. ఇది శనిగ్రహ ద్వితీయ గ్రహం. ఇక్కడ శనితోపాటు శనితో ప్లానెటరీ అటాచ్‌మెంట్ ఉన్న రాహువు కూడా స్వాభావికంగా ఫలితాలనిస్తాడు. ఇక 4,13,22,31 ఫిబ్రవరిలో పుట్టినవారికి ఈ రాహు, శని ప్రభావాలు మరింత అధికంగా ఉంటాయి. ఫిబ్రవరి వాయుతత్వరాశి అని ఇంతకుముందే చెప్పుకున్నాం. చాలా వరకు ఇవి 4,13,22,31 జనవరిలో పుట్టినవారి ఫలితాలులాగే ఉంటాయి. వెనక్కివెళ్లి ఆ ఫలితాల్ని కూడా ఒకసారి చదవమని విజ్ఞప్తి.

వీరికి స్వంతభావాలు, స్వాతంత్ర ఆలోచనలు అధికం. అందరూ వెళ్లే దారిలో వెళ్లేందుకు ఇష్టపడరు. తమకంటూ ప్రత్యేకదారిని ఏర్పర్చుకుంటారు. తమ ఆలోచనా విధానానికే కట్టుబడతారు. ప్రముఖ సినీహీరో కమ్ వైద్యులు డా. రాజశేఖర్ ఇందుకో మంచి ఉదాహరణ. గతంలో ఎన్టీఆర్ మరణాంతరం ఆయన సతీమణి పాతపట్నం ఎమ్మెల్యేగా పోటీచేసినపుడు శ్రీకాకుళంవెళ్లి ఆమెను సపోర్ట్ చేసారు. చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెట్టినపుడు విమర్శించారు. డా. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెసులో చేరాలని ఆయన్ని కలిసారు. ఆ తర్వాత జగన్‌పార్టీలో చేరారు. ఆ పార్టీని కూడా వదిలి, మొన్ననే బిజెపి తీర్థం పుచ్చుకున్నారు.

అనాలోచిత, తొందరపాటు నిర్ణయాలు వీరికి మేలుచెయ్యవు. తమకు తోచిందే వేదమనుకోకూడదు. నిదానం ప్రదానం. విజ్ఞుల సలహా సంప్రదింపులు అవసరం.లేని

పక్షంలో వీరు సాధించిన విజయాలు నిలకడగా ఉండవు. ఒకోసారి వీరు చేసే వృత్తికి, జీవన భృతికి లోటు, ప్రాణ ప్రమాదాలు కూడా ఏర్పడతాయి.

ప్రజా బాహుళ్యంలోకి చొచ్చుకువెళ్లే వృత్తులో రాణిస్తారు. రాజకీయాలు సినిమాలు కలిసివస్తాయి. 22-2-1930లో పుట్టిన విశాఖపట్నం ప్రధమ మేయర్ ఎన్ఎస్ఎన్రెడ్డి పూర్వాశ్రమంలో ఉపాధ్యాయులు. బిజెపిలో చేరి మున్సిపాల్టి ఎన్నికల్లో మేయర్గా గెలిచారు. కళాబంధు సుబ్బరామిరెడ్డిగారికి ఆప్తులు. ఆ పదవిలో ఎంతో మందికి సేవలుచేసారు. నిరుద్యోగులకు మున్సిపాల్టీలో ఉద్యోగాలిప్పించారు. మొండి తనం, గట్స్ ఉన్న వ్యక్తి. ఒక టర్మ్ ఎంఎల్ఎ గా కూడా ఉన్నారు. ఆయన బర్త్డే ఫంక్షన్కి సినీహీరో రామకృష్ణ, ఆయన భార్య సినీతార గీతాంజలి అప్పట్లో విశాఖ వచ్చారు. ఆ ఫంక్షన్లో ఎన్ఎస్ఎన్ రెడ్డిగార్ని ఉద్దేశించి "విశాఖ ప్రధమ పౌరులు. విశాల భావ హృదయులు. వివేకనందా శిష్యులు అన్నపాట అశేష ప్రజల ముందు వ్రాసి, ట్యూన్ కట్టిపాడాను. ఆయన చాలా సంతోషించారు. గీతాంజలి, రామకృష్ణలు నన్ను ప్రత్యేకంగా అభినందించారు. సాహిత్యం, ట్యూన్ నేను పాడిన విధానం మెచ్చుకున్నారు. వారిద్దరిదీ చక్కని జంట. రామకృష్ణ చనిపోయినపుడు నేను చాలా బాధపడ్డాను. నోము, పూజ చిత్రాల్లో ఆయన నటనను మర్చిపోలేం.

అయితే వీరికి అదృష్టం అనేది నిలకడగా ఉండదు. శని, రాహు కలయిక ప్రభావం ఇది. పూర్వజన్మ కర్మఫలాల్ని ఈ జన్మలో అనుభవింపజేస్తారు. అందుకే తమకు తోచిన పంథాలోనే దూసుకెళ్లడం ప్రమాదం. ప్రముఖ దర్శకుడు 4-2-1972లో పుట్టిన శేఖర్ కమ్ముల చాలా సినిమాలు తీసారు. ఆనంద్, ఓ మోస్తరు విజయాన్ని, హేపీడేస్ మంచి విజయాన్ని ఇచ్చినా, ఎన్నో చిత్రాలు బాగా ఆడలేదు. ఆవకాయ బిర్యానీ, లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ చిత్రాలు సరిగ్గా ఆడలేదు. ఇప్పుడూ రూట్మార్చి అనామిక, అనే పరిణిత హిందీ చిత్రాన్ని తెలుగులోనయన తారతో తీసారు. దర్శకుడు తేజది కూడా ఇదే కథ. 22 ఫిబ్రవరిలో పుట్టారు. చిత్రం, జయం రెండు సినిమాలు సూపర్హిట్. మధ్యలో ఎన్ని తీసినా బాగా ఆడలేదు. 22 ఫిబ్రవరిలో పుట్టిన నటుడు తారకరత్న కథ కూడా ఇందుకు భిన్నంగాలేదు. 4-2-1974లో పుట్టిన హిందీతార ఊర్మిళ (రంగీలా చిత్రహీరోయిన్) ఇప్పుడేం చేస్తున్నారో తెలీదు.

ఈ తేదీలో, రాశిలో పుట్టిన పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలి. ప్రేమాప్యాయత లతో పెంచాలి. వారిని తీవ్రంగా కొట్టినా, తిట్టినా మానసిక ఎదుగుదలకు ఆటంకం ఏర్పడుతుంది. సున్నితమైన చిన్నారి హృదయాలు బాధతో క్రుంగిపోతాయి.

దురదృష్టం వెంటాడే ఈ కాంబినేషన్ జాతకులు తక్షణమే నేమ్ కరక్షన్ చేపట్టాలి. లేదా పాతపేరు నుండి బయటకు రావాలి. కొత్తపేరు పెట్టుకోవాలి. 1, 5,6 లాంటి బలమైన గ్రహ సంఖ్యా వైబ్రేషన్లో ఉండాలి. అలాచేస్తే వీరి జీవితం తిరిగి సెలబ్రేషన్ అవుతుంది అనడంలో ఏమాత్రం సందేహంలేదు.

జార్జ్ వాషింగ్టన్ (22--2-1732) గత అమెరికా అధ్యక్షుడు. కవికోకిల శ్రీమతి సరోజినీ నాయుడు (13-2-1879) సారే జహాసే అచ్ఛా అన్న గొప్ప దేశభక్తి గీతాన్ని మనకందించిన ప్రముఖ కవి ఇక్బాల్ 22-2-1873లో జన్మించారు. వీరిలో చాలామందికి పరాయిస్త్రీ సంబంధాలు ఏర్పడి భార్యకు దూరం చేస్తాయి. జాగ్రత్తగా ఉండాలి. ఆర్థికంగా - ఎలా డబ్బు సంపాదిస్తారో, అలాగే డబ్బు పోగొట్టు కొనే అవకాశాలధికం. ఈ విషయంలో మోసగాళ్ల బారిన పడే ప్రమాదముంది. ఆరోగ్యంగా - ఆనందంగా ఉండగలగడం వీరి ఆరోగ్య రహస్యం. అది లేనప్పుడు నరాల వ్యవస్థ కుంటుపడి, జీర్ణావయవాలు దెబ్బతినే అవకాశముంది.

ఫిబ్రవరిలో 5,14,23 బుధగ్రహ పుట్టిన తేదీ ఫలితాలు

కుంభరాశి అధిపతి శని. ఈ గ్రహానికి మిత్రుడు బుధుడు. ఇది వాయుతత్వపు రాశి. ఈ గ్రహకలయిక అదృష్టవంతమైనది. అయితే అది వారి ఆలోచనా విధానాన్ని పనుల బట్టి కూడా కొంత ఆధారపడి ఉంటుంది.

నింగిలో బుధగ్రహం అత్యంత వేగంతో తిరుగుతుంది. శని ఆయుష్షు కారకుడు. అందువల్ల వీరు వాహనాల్లో అత్యంత వేగంగా ప్రయాణించడం అనర్థహేతువు. 23 ఫిబ్రవరిలో పుట్టిన టిడిపి, ఎంపి ప్రముఖ ప్రజానాయకుడు న్యాయవాది ఎర్రం నాయుడు అలాంటి పరిస్థితులలోనేమరణించారని వీరు గుర్తుంచుకోవాలి. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యంగా ఉత్తరాంధ్ర వారికి అత్యంత దిగ్భ్రాంతి కలిగించిన విషాద సంఘటన.

వీరి మేధస్సు, ఆలోచనా విధానం చురుగ్గా ఉంటుంది. ప్రతి విషయాన్నీ సునిశితంగా పరిశీలిస్తారు. వీరిని విజ్ఞాన నిధిగా భావించవచ్చు. ఇతరుల్ని సులువుగా ప్రభావితం చేయగలరు. తమ కళ్ళతోనే ఎదుటివార్ని కట్టిపడవేయ గలరు. 5-2-1976లో పుట్టిన బాలీవుడ్ హీరో అభిషేక్ బచ్చన్. ప్రముఖ హీరోయిన్ ఐశ్వర్యరాయ్‌ను పెళ్లాడాలనుకున్నపుడు, విదేశాల్లో దాన్ని ఆయన చెప్పిన విధానం ఆమెకు బాగా నచ్చి, అంగీకరించింది. తానో పెద్ద నటుడి తనయుడ్ని అన్న బేషజం చూపలేదు. ఇలాంటి విషయాల్లో వీరు మంచి విజ్ఞతను ప్రదర్శిస్తారు. 14-2-1953 లో పుట్టిన మహిళారత్నం బిజెపి నాయకురాలు సుష్మాస్వరాజ్ ఛరిష్మాను చూసి స్త్రీలు ప్రేరణ పొందాలి.అసాధారణ ప్రజ్ఞాశాలి, న్యాయకోవిదురాలు, గతంలో ఢిల్లీ ముఖ్యమంత్రి. ప్రస్తుత విదేశాంగ మంత్రి. ఆ పార్టీకి, ప్రజలకు ఆమె ఓ పెద్ద ఎస్సెట్. కాంగ్రెస్ నాయకులు కూడా ఆమె ప్రజ్ఞాపాటవాల్ని ప్రశంసిస్తారు.

వీరుపుస్తక ప్రియులు. తాము విన్నది,చదివినది బాగా గుర్తు పెట్టుకొని సందర్భోచితంగా వివరిస్తారు. వైద్యులు వ్యాధినిర్ధారణ విషయంలో విశేష ప్రజ్ఞ ప్రదర్శిస్తారు. వీరుమంచి లాయర్లవుతారు. న్యాయస్థానంలో కేసులు సమర్థవంతంగా వాదిస్తారు. మంచిసైంటిస్టులవుతారు. ప్రాక్టికల్ సైన్స్‌ను, నిరూపణ అయిన సైంటిఫిక్ ఫలితాల్ని ప్రజల ముందుకు తీసుకువస్తారు. ప్రకృతి నుండి పాఠాలు నేర్చుకుం

టారు. స్వతహాగా సహృదయులు. మంచి స్నేహశీలురు. వీరి స్నేహం ఆహ్లాదం కలిగిస్తుంది. ధన సంపాదన మీద పెద్దగా ఆసక్తి వుండదు. అయినా వీరు చేసిన మంచి పనులు మాత్రం వీరి గురించి బిగ్గరగా మాట్లాడతాయి.

తమను తాము అధికంగా నమ్ముతారు. తమను ప్రోత్సహించిన వారిని జీవితాంతం మర్చిపోలేరు. తమగురించి ఎదుటివారు చేసిన చిన్న ప్రశంస, కరుణతో చేసిన చిన్న సహాయం పట్ల కూడా కృతజ్ఞులై ఉంటారు. అలాగే తమని విమర్శించే వారిని సహించలేరు. అలాంటి సందర్భాల్లో ఎంతో మనోవిచారానికి, వ్యాకులతకు గురవుతారు. బుధుడి కుండే సహజమైన కళాభినేశం, కుంభరాశిలో రాహుప్రభావం సినీరంగంలో వీరికి ఉజ్జ్వల భవిష్యత్తు నిస్తాయి. ప్రేమించిన ప్రియుడి కోసం బంగారు సినీకెరీర్‌ను వదులుకొంది 'మైనే ప్యార్‌కియా' హీరోయిన్ 23 ఫిబ్రవరిలో పుట్టిన భాగ్యశ్రీ. పత్రికాధినేతగా ఉన్న 23-2-1969లో పుట్టిన సునీల్‌కుమార్‌రెడ్డి 1-4-2012 విశాఖపట్నంలో నాకు సన్మానం జరిగినప్పుడు ఉత్తమ సంఖ్యాశాస్త్రవేత్త అవార్డ్ అందుకున్నప్పుడు ఆయనతో పరిచయం జరిగింది.) సినీ నిర్మాతగా, డైరెక్టర్‌గా సొంత ఊరు, గంగపుత్రులు లాంటి సినిమాలకు నంది పురస్కారం అందుకున్నారు. 'రోమాంటిక్ క్రైం స్టోరీ'లాంటి హిట్ చిత్రాలు తీసారు. 14 ఫిబ్రవరిలో పుట్టిన నృత్యతార ముమైత్‌ఖాన్ కొన్ని చిత్రాల్లో హీరోయిన్‌గా నటించింది. పెళ్లి విషయంలో రాంగ్ డెసిషన్ తీసుకున్న కారణంగా (తాను ముస్లిం అయినా గాయకుడు, బ్రాహ్మణుడు కిషోర్‌కుమార్‌ను పెళ్లాడ్డంవల్ల) అందాల హిందీ హీరోయిన్ మధుబాల (14-2-1933)తన 36 వ ఏట అర్ధాంతరంగా చనిపోయింది.

ఆర్థికంగా- ఈవిషయంపై ఇతరులకు మంచి సలహాల నిస్తారు గాని వీరుపాటించరు. ధనం వృద్ధాప్యానికి ఉంచుకోకపోతే చాలా బాధలు పడాలి. ఆరోగ్యంగా - త్రాగుడు ప్రమాదం. లివర్, కిడ్నీ, బ్లేడర్ సంబంధిత వ్యాధులొస్తాయి. అధిక శ్రమవల్ల నరాల వ్యాధి తప్పదు.

ఫిబ్రవరిలో 6,15,24 శుక్రగ్రహ పుట్టిన తేదీ ఫలితాలు

ఫిబ్రవరి కుంభరాశి బాస్ శని శుక్రుడికి మిత్రగ్రహం. ఈ రాశిది ఇక్కడ వాయుతత్వం. సాధారణంగా శుక్రుడిది ప్రేమతత్వం. కాని ఇది చిత్రంగా సినీరంగంలో విజయప్రాప్తిని కలిగిస్తునే, రాజకీయరంగంలో కూడా అధికారప్రాప్తిని కలిగిస్తుంది.ఆ రకంగా ఈ సంఖ్యా జాతకులు అదృష్టవంతులు.

వీరికి ప్రేమాప్యాయతలే ప్రధానం. అయితే ఈ విషయంలో వీరి 'ఒకసైడ్' ఆలోచనలు దురదృష్టాన్ని కలిగిస్తాయి. తాము ప్రేమించిన వారిపట్ల గుడ్డినమ్మకం, గాఢమైన అంకిత భావం, అర్హతానర్హతల్ని బేరీజు వేసుకోకుండా తమకున్న దాన్ని ప్రేమించిన వారికిచ్చేయడం వీరి విషయంలో జరిగే ప్రమాదముంది. ఈ ప్రేమాను రక్తిని గుర్తించి, ప్రశంసించే వారుంటే ఇది మరింత అధికమవుతుంది. దురదృష్టం ఏమిటంటే వీరేస్థాయిలో ఇతరుల్ని ప్రేమిస్తారో, అలాంటి స్థాయిలో తిరిగి వీరికి

ప్రేమ లభించడం చాలాకష్టం. ఈ క్రమంలో ఒక్కోసారి వీరు తమస్థాయికి, అంత స్థానకు ఏమాత్రం సరిపడని తమ ఆలోచనా విధానాన్ని ఏమాత్రం అర్థంచేసు కోని, సమర్థించని వారిని పెళ్లాడి వారితో సర్దుకుపోవాల్సి వస్తుంది. జీవితాంతం వెంటాడే ఇలాంటి బాధాకరమైన వైవాహికి అనుబంధం అనుభవం. చాలామంది ఎదుర్కోవలసి ఉంటుంది. కారణం పెళ్లిముందు వీరు ప్రేమించేవారు వీరికి హేండ్ ఇచ్చే అవకాశం. దానికి వారు చెప్పే కారణాలు అనేకం.

ఒక యదార్థ సంఘటన చెప్తాను. ఆమె తండ్రి ఒక ప్రభుత్వోద్యోగి. ఆమె వేరే భాషకి చెందిన అమ్మాయి. ఎంతో అందంగా వుంటుంది. 15 ఫిబ్రవరిలో పుట్టింది. ఆమె తండ్రి అర్ధాంతరంగా చనిపోతే ఆ ఉద్యోగం ఆమెకు వచ్చేలా ఒక తెలుగు అవివాహిత వ్యక్తి, ఆఫీసువ్యక్తి ఆమెతో పలు ప్రాంతాలకు వెళ్లి మొత్తం మీద ఆ ఉద్యోగం ఆమెకొచ్చే క్రమంలో బాగా చేరవయ్యాడు. తనకింత సాయం చేసిన ఇత గాడ్ని ఆమె గుడ్డిగా నమ్మింది. సర్వస్వం అర్పించింది. ఒకే కారణం అతడు తనను వివాహం చేసుకుంటాడని. ఆమెకు తండ్రి ఉద్యోగం వచ్చింది. తను పెళ్లి చేసుకోమని, ఇంట్లో సంబంధాలు చూస్తున్నారని ప్రాధేయపడింది. అప్పుడు సడన్‌గా గుర్తొచ్చింది మనవాడికి, ఆమె మన రాష్ట్రానికి చెందిన అమ్మాయికాదని, ఇంట్లో చెప్తే ఒప్పుకోరని. వెంటనే ఆమెను తిరస్కరించాడు. ఆ నిరాశలో తనకు ఏ మాత్రం తగని మరో వ్యక్తిని పెళ్లాడి జీవితాంతం టార్చర్‌ను అనుభవించింది.

వీరిలో ఉన్న గొప్ప టాలెంట్ కళాత్మకత! సినీ, టివిరంగాలు వీరికి అనువైనవి. ధనం, ఆస్తిపాస్తులు, పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చేవి. 6 ఫిబ్రవరిలో పుట్టిన అమెరికా అధ్యక్షుడు రీనాల్డ్ రీగన్ అంతకుముందు గొప్ప సినీనటుడు. 15-2-1984లో పుట్టిన ప్రముఖ తార మీరాజాస్మిన్ ప్రేమించి తనకు తగని వ్యక్తిని పెళ్లి చేసుకుందనే వార్త లొచ్చాయి. 24-2-1984లో పుట్టిన సినీహీరో నాని మంచి అవకాశాల మీదున్నాడు. జీన్స్ హీరో ప్రశాంత్ 6ఫిబ్రవరిలో పుట్టారు.

వీరికి డబ్బంటే లెక్క ఉండదు. డబ్బుండాలేగాని ఏ కార్యక్రమాన్నైనా భారీగా చేస్తారు. భారీగా డబ్బు ఖర్చు పెడతారు. సాధారణంగా 6,15,24 శుక్ర సంఖ్యాధిపతి గెయిన్. ఇక్కడ ఆయన జన్మరాశి కుంభంలో ఉన్న శని పెయిన్. ఈ రెండూ కోరి లేటడ్. నోగైన్ వితవుట్ పెయిన్. ఆ యదార్థం తెల్సుకొని డబ్బు ఖర్చుపెట్టే విషయంలో ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. లేనిపక్షంలో వృద్ధాప్యంలో పేదరికం వీరిని ఖచ్చితంగా పలుకరించి నానా ఇబ్బందులకు గురి చేస్తుంది. అప్పుడు ఒక్కరూ వీరి మొరాలకించరు.

వీరు మంచి స్నేహ పాత్రులు. సౌందర్య మూర్తులు. ఇతరుల్ని ఆకర్షిస్తారు. పురుషలవ్ల స్త్రీలు, స్త్రీలవల్ల పురుషులు చాలా లబ్ధి పొందుతారు. ఉన్నతమైన, లబ్ధ ప్రతిష్టల ప్రాపకం లభించి వీరి జీవిత గతినే మార్చివేస్తుంది. ఊహించని ఉన్నత స్థానాలకు ఎగబ్రాకుతారు.

చాలామంది ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉంటారు. రక్షణ రంగాల్లో కొంతమంది ఉంటారు. బ్యూటీ పార్లర్స్, స్లిమ్ సెంటర్స్, గోల్డ్, క్లాత్, షాపింగ్ మాల్,స్టార్ హోటల్స్, స్టార్స్, సినీనిర్మాతలు, సినీ ధియేటర్ ఓనర్లు కొందరు. అధికశాతం ఈ రంగాల్లో వర్కర్స్.

24-2-1948లో పుట్టిన మేడమ్ జయలలిత ఒక గొప్ప సక్సస్‌ఫుల్ ఉదాహరణ. సినిమాల్లోను, తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆమెనెం.1 న్యూమరాలజీ అంటే అభిమానం. పేరులో 24 సంఖ్య వచ్చేట్టు J Jayalalithaa 1 1111131314511 = '24' సంఖ్యలో పెట్టు కున్నారు. అసాధ్యాల్ని సుసాధ్యాలు చేసిన వీరవనిత. 24-2-1955లో పుట్టిన ఆపిల్ కంప్యూటర్స్ సృష్టికర్త స్టీవ్ జాబ్స్ పేరు అత్యధిక ధనవంతుల జాబితాలో ఉంది.

ఆర్థికంగా – తొలినాళ్లలో ఏమీలేని వీరు క్రమేపి ధనవంతులవుతారు. అయితే విచ్చలవిడి ఖర్చుకు అలవాటుపడకూడదు. అప్పుల పాలవుతారు. ఆరోగ్యంగా – శరీరం పెరిగి తత్సంబంధ వ్యాధులొస్తాయి. శ్వాసనాళాలు, ఊపిరితిత్తులు, వ్యాధి గ్రస్తమవుతాయి.

ఫిబ్రవరిలో 7,16,25, కేతుగ్రహ పుట్టిన తేది ఫలితాలు

ఫిబ్రవరి (కుంభరాశి) అధిపతి శని. ఇది వాయుతత్వంగలరాశి. ఈ నెలలో 7,16,25 కేతు సంఖ్యల వారిమీద కేతు చంద్ర, రాహు, శని గ్రహాల మిశ్రమ ప్రభావం ఉంటుంది. ఈ కారణంగా వీరిది సున్నితమైన మనస్తత్వం. ప్రతి విషయానికీ అతిగా స్పందిస్తారు. తమ చదువు, ఉద్యోగ, వృత్తి, వ్యాపారాల్లో దేనిలోకి వెళ్లాలో నిర్ణయించుకోలేక తికమక పడతారు. కాని ఒక్కసారి ఎంచుకున్న కెరీర్‌లో ధృడ నిశ్చయంతో పట్టుదలతో ముందుకు సాగుతారు. తమ ఇల్లు, ఉద్యోగ ప్రదేశం, పరిచయస్థుల పట్ల జాగ్రత్తగా ఉండడం అవసరం. ఏది వ్యతిరేకంగా ఉన్నా వీరు తట్టుకోలేరు. అయితే అంత సెన్సిటివిటీ కూడా వీరికి పనికిరాదు.

చంద్ర ప్రభావం వల్ల కొంతమందిలో మంచి కల్పనాశక్తి ఉంటుంది. స్వంత ఆలోచనావిధానం ఉంటుంది. ప్రేమ వ్యవహారాల గురించి వారి పద్ధతిలో ఆలోచి స్తారు. చాలామందికి సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ఉండదు. చొరవగా ప్రజాబాహుళ్యంలోకి వెళ్లలేరు. అయితే ఏదో ఒక అవకాశం కలిసి వస్తుంది. ఎవరో వీరిని ప్రోత్సహిస్తారు. చేయూత అందిస్తారు. ధైర్యాన్ని నూరిపోస్తారు. ఈ లిఫ్ట్ వీరిలో పెనుమార్పుల్ని తీసుకు వస్తుంది. తమ కర్తవ్యానికి అంకితమవుతారు. ఆకుంఠిత దీక్షతో కష్టాలకు, బాధలకువెరవక విజయాలు సాధిస్తారు. ప్రస్తుతం శ్రీరామ్ మోటార్ (టూవీలర్) ఫైనాన్స్‌లో జనరల్ మేనేజర్ షరీఫ్ నాజ్యోతిష మిత్రుడు. వైజాగ్‌లో శ్రీరామ్ చిట్‌ఫండ్ ఎన్ఎడి కార్యాలయంలో మేనేజర్‌గా ఉండేవారు. నేనంటే గౌరవం,నేను చెప్పిన పద్ధతులు పాటించారు. పెట్టమన్న అదృష్టరత్నం పెట్టారు. సీనియర్ మేనేజర్, రీజనల్

మేనేజర్, ఇప్పుడు జనరల్ మేనేజర్‌గా పదోన్నతిని పొందారు. నేటికీ మర్చిపోకుండా నన్ను కన్సల్ట్ చస్తుంటారు. నన్ను చక్కగా ఫాలో కావడంవల్ల బాగా గైడ్ చేయగలిగాను ఫలితం అత్యున్నత పదవీ ప్రాప్తి.

కళాసంబంధ విజయాలు అధికంగా ఉన్నాయి. సినీ, టివిరంగాల్లో అద్భుతంగా రాణిస్తారు. సినీనటి మంజుల భర్త విజయకుమార్ (7-2-1951) హీరో రజనీకాంత్ అల్లుడు, యువ హీరో ధనుస్ (25-2-1982) హిందీ యంగ్ హీరో షాహిద్ కపూర్ లాంటి వారు ఇందుకు ఉదాహరణలు. మోహన్‌బాబుతో అసెంబ్లీరౌడీ సినిమా చేసిన దివ్య భారతి (25-2-1974) అనేక రాంగ్ స్టెప్స్ వేసింది. చెడు వ్యసనాలు, అనర్హుడ్ని ప్రేమించడం, ఫలితం తీవ్రమైన బావోద్వేగాలకు గురైంది. 19 ఏళ్ల చిరుత ప్రాయానికే మరణించింది.

ఇండియన్ నేవీ, షిప్పింగ్, మెడికల్, ఫార్మాస్యూటికల్ నీటి రంగాలు వీరికి అనువైనవి. వీటిలో వివిధ రకాల ఉద్యోగాలొస్తాయి. నౌకానిర్మాణం, రిపేర్, నిర్వాహణలో వీరు ముందుంటారు. చంద్ర సంబంధ వృత్తులన్నీ వీరికి అన్వయిస్తాయి. వీరు భక్తి మార్గంలో సక్రమ మార్గంలో ఉంటే ఎన్నో విజయాలు, వ్యసనాలకు వశులైతే ఘోర పరాజయాలు.

చాలామంచి ఆధ్యాత్మిక వేత్తలు, గురువులు, జ్యోతిష్కులు, యోగాచార్యులు, తత్వవేత్తలు ఈ సంఖ్యల్లో, మాసంలో జన్మించారు. వీరిలో అవతార్ మెహర్‌బాబా (25-2-1894) బెంగుళూరు యోగాచార్యులు ఎన్. సుందరం (25-2-1901) లాంటి వారున్నారు.

ముఖ్యంగా మానసిక రోగుల మీద వీరికి సానుభూతి అధికం. తమవద్ద ధనముంటే వారికోసం వెచ్చించి సాయపడతారు. మానసిక చికిత్సాలయాన్ని స్థాపిస్తారు. మరికొందరు మానసిక వైద్యులవుతారు. అలాగే కొంతమంది ఇష్టాయిష్టాలు చిత్రంగా ఉంటాయి. ఆత్మల పరిశోధనలు, టెలిపతీ, క్లార్‌వాయిన్స్ (దివ్యదృష్టి) లాంటి రహస్య విద్యల్లో కృషి చేస్తారు.

వీరిలో చాలామంది వైవాహిక జీవితం సజావుగా సాగదు. ఎన్నో విషయాల్లో రాజీ పడాల్సి వస్తుంది. ఉద్యోగం చేస్తున్న భార్య లభించినా భర్తకు జీతం ఇవ్వని వాళ్లున్నారు. చాలామందికి లవ్ ఎపిసోడ్లు, అక్రమ సంబంధాలుంటాయి. దాంపత్య సంబంధాల్లో అసంతృప్తి అధికశాతం జంటల విషయంలో చూస్తాం.

కేతుగ్రహం స్వతంత్రించి ముక్తినివ్వగల గ్రహం. మోక్షగాములకీ గ్రహం పెన్నిధి. వీరు ధ్యాన మార్గం అవలంబించాలి. చిత్తశుద్ధితో, విరక్తితో, విశుద్ధ భక్తితో జన్మ రాహిత్యం పొందాలి.

ఆర్థికంగా - డబ్బు ఉన్నప్పుడు ప్రభుత్వం బాంకుల్లో దాచుకోవాలి. షేర్ మార్కెట్‌కి దూరంగా ఉండాలి.

ఆరోగ్యంగా – స్వచ్ఛమైన నీరు, సింపుల్, ఫ్రెష్ ఆహారం మంచివి.

ఫిబ్రవరిలో 8,17,26 శనిగ్రహ పుట్టిన తేదీ ఫలితాలు

ఇక్కడ నెలా, రాశీ, శనికి సంబంధించినవే. సంఖ్యలూ శని గ్రహానివే. అదనంగా రాహు ప్రభావం ఇన్‌బోర్న్. కాబట్టి శని ప్రభావం వీరిమీద అనేకరెట్లు అధికంగా ఉంటుంది. ఈ కారణంగా జీవితంలో వీరు అనుకున్నది సాధించడానికి చాలా ఆలస్యమవుతుంది. శని అత్యంత మందగమనం దీనికికారణం. గుడ్డిలో మెల్ల. వీరు ఎప్పుడు పనులు అప్పుడే వెంటనే వాయిదా వేయకుండా చేయడం. అందువల్ల కొన్ని మంచి ఫలితాలు సాధిస్తారు.

ఈ డబల్ శాటర్న్ ఎఫెక్ట్ వీరిని ఉన్న పొజిషన్ నుండి దింపివేస్తుంది. దురదృష్టానికి, మానసిక వ్యధకు కారణమవుతుంది. అయితే ఒకటి కోల్పోతే మరో యోగం ముందుకు వస్తుంది. వీరు తమ నిజాయితీని నిరూపించుకోవాల్సి వస్తుంది. తన నిర్దోషిత్వాన్ని ప్రూవ్ చేసుకొనేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వస్తుంది. 8-2-1983లో పుట్టిన భారత క్రికెట్ ఛాంపియన్, ఇండియన్ టీమ్ కెప్టెన్ అజరుద్దీన్ కథ ఇందుకు భిన్నంగా ఏమీలేదు. ఆయనపై క్రికెట్ బెట్టింగ్ ఆరోపణ లొచ్చాయి. క్రికెట్ బోర్డ్ అభిసంశనకు గురయ్యారు. తన నిర్దోషిత్వాన్ని బుజువు చేసుకునేందుకు కోర్ట్ కెళ్లారు.కోర్టు తీర్పు ఆయనకు అనుకూలంగా 8-11-2012న వచ్చింది. ఈలోగా కాంగ్రెస్ ఎంపి అయ్యారు. వారికి రెండు వివాహాలయ్యాయి. రింగ్‌రోడ్, హైద్రాబాద్ ఏక్సిడెంట్లో కొడుకు మరణించాడు. ఇదీ శనిపెట్టే అష్టకష్టాలంటే.

17 ఫిబ్రవరిలో పుట్టిన సినీనటుడు శివాజీరాజాకి అవకాశాలు లేవు. 17-2-1984లో పుట్టిన హీరోయిన్ సదాఫ్‌కు కూడా అవకాశాలు అంతంత మాత్రం. అదృష్టం కోసం మనం శని దగ్గరకు వెళ్లలేం. వెల్తే. పూర్వజన్మల పాపల్నేం చేస్తావు అని అడుగుతాడు. అవినాకిప్పుడు గుర్తులేవు కదా అన్నా వినడు. నా జాబ్ నన్ను చెయ్యనియ్యి అంటాడు.

లోతైన ఆలోచనాధోరణి, చేస్తున్న వృత్తిలో వేదాంత ధోరణి, వీరికుంటాయి. చాలా వింతైన సంఘటనలు. చిత్ర విచిత్ర పరిస్థితులు వీరి ప్రమేయం లేకుండానే గడచిపోతుంటాయి. సాధారణంగా అతికష్టమైన బాధ్యతా నిర్వహణ వీరి ముందు కొస్తుంది. ఒక అధికారిగా కూడా వీరు ఏనాడూ చైర్‌లో రిలాక్స్ అవ్వరు.

మరో తలనొప్పి అంశం రహస్య శత్రువులు. వీరు చాపకింద నీరులా వీరి మీద రకరకాల వదంతుల్ని పుకార్లని వ్యాపింపచేస్తూ ఉంటారు. బాధలకు, ఆవేదనలకు గురిచేస్తారు. వీరి బలహీనత ఏమిటంటే తమ కష్టాల్ని వీరెవరికీ చెప్పుకోరు. ఎవరి సాయమూ అర్థించరు. ఫలితంగా వీరు అందరితో అపార్థం చేసుకోబడతారు.

వీరు ఓపెన్ ఆప్ అవ్వాలి.తమ ప్రాబ్లమ్స్ ఇతరులతో చర్చించాలి. అప్పుడు వీరికి ఊరట లభిస్తుంది. ఇతరుల, సమర్థుల సాయమూ అందుతుంది.ధనవంతుల

ఇళ్లలో పుడితే తప్ప, జీవితం తొలినాళ్లలో లిఫ్ట్ ఇచ్చే గాడ్‌ఫాదర్లుంటే తప్ప తొలి నాళ్ళలో వీరి జీవితాలు ఆర్థిక అవసరాలతో కష్టంగా ఉంటాయి. ఆర్థిక బాధలు అధికకాలం అనుభవించాల్సి వస్తుంది. స్వంతవారితో, కుటుంబ సభ్యులతో కలహాలు, మనస్పర్థలు తలెత్తుతాయి. వీరి ఆత్మీయులు వ్యాధితోగాని, మరణంతోగాని వీరికి దూరమవుతారు.

వివాహం అనేది చాలామందికి ఆనందకరమైన అనుభవం కాబోదు. అలాగే వీరి పిల్లలు సైతం వీరికి ఏదో విధంగా మనస్తాపాన్ని కల్గిస్తారు.

ఆధునిక వ్యవసాయం, వ్యవసాయంలో టెక్నాలజీ వాడడం వీరికి ధాన్యసిరులు కురిపిస్తుంది. సుదీర్ఘకాల రాజకీయ పోరాటం కలసివస్తుంది. కోర్టు వ్యవహారాల్లో తీర్పు అనుకూలంగా వస్తుంది. జీవితం రెండోభాగం నుండి కష్టాల నుండి రిలాక్స్ అవుతారు. ధనం సంపాదించి అత్యున్నత స్థానాలకు ఎదుగుతారు. అయితే వీటి వెనుక అంతర్లీనంగా ఎంతో శ్రమ. కష్టం, త్యాగం, తప్పనిసరి.

ఆర్థికంగా – ఒకేపని మీద దృష్టి కేంద్రీకరిస్తే డబ్బు చేసుకుంటారు. అందుకు చాలా కష్టపడాలి. స్త్రీలవల్ల, న్యాయస్థానంవల్ల బ్లాక్ మెయిల్ చేసేవారి వల్ల ధనం నష్టపోయే అవకాశం వుంది.

ఆరోగ్యంగా – పైకి ఆరోగ్యంగా కనిపించినా వార్నింగ్ లేకుండానే గుండె జబ్బు, బ్రెయిన్‌లో రక్తం గడ్డ కట్టడం జరిగే ప్రమాదముంది.

ఫిబ్రవరిలో 9,18,27 కుజగ్రహ పుట్టిన తేదీ ఫలితాలు

ఫిబ్రవరినెల కుంభరాశి మేదారాశి, దీనిముందు రాశి మకరరాశి క్రియాశీల రాశి. మకరరాశిలో కుజగ్రహ స్థితి కుంభరాశి కన్నా మెరుగ్గా ఉంటుంది. కారణం అక్కడ కుజుడిది ఉచ్ఛస్థితి. కుంభరాశిలో ఆ పరిస్థితి లేకపోవడంతో వీరి జీవితం అనుకున్నంత ఈజీగా ఉండదు. పైగా కుజ శనులు పరస్పర శత్రుగ్రహాలు.

వీరు జీవితంలో ఎన్నో ఎత్తు పల్లాలు, అదృష్ట దురదృష్టాల లాంటివి చవి చూడాల్సి వస్తుంది. ఏది వీరి చేతిలో ఉండదు. ధనవంతుల ఇళ్లలో పుట్టినా కూడా పరిస్థితులు తారుమారవుతాయి.

అక్కినేని కుటుంబం నుండి సినీరంగంలోకి రావడమంటే ఒక బ్రాండ్ ఇమేజ్‌తో రావడమే. మరి ఆ కుటుంబంనుండి వచ్చి కూడా రాణించకపోడం అన్నది దురదృష్టమే. 9-2-1975లో పుట్టిన సుమంత్ ఇంకా నిలదొక్కుకోలేదు. చెప్పుకో దగిన హిట్లు రాలేదు. ఒకటి, అరా తప్ప. అయినా సుమంత్ అలా మంచి రోజుల కోసం ప్రయత్నాలు కొనసాగిస్తునే ఉన్నాడు.

9 ఫిబ్రవరిలో పుట్టింది సినీ హీరోయిన్ అమృతాసింగ్. ప్రముఖ బాలీవుడ్ హీరో సైఫ్ అలీఖాన్ ఆమెను ఏరి కోరి మరీ పెళ్లి చేసుకున్నాడు. పండంటి ఇద్దరు బిడ్డల్ని కన్నది. క్రికెట్ దిగ్గజం పటౌడీ నవాబ్. అలనాటి హీరోయిన్ షర్మిలా ఠాగోర్

కోడలు. కాని ఇవేవీ ఆమె దురదృష్టాన్ని తగ్గించలేకపోయాయి. భర్తకోసం సినిమాల్లో నటించడం మానుకుంది. ఇంతా చేస్తే బాలీవుడ్ ఆకర్షణీయమైన తళుకుబెళుకుల హీరోయిన్ కరీనాకపూర్‌ను గాఢంగా ప్రేమించేసాడు సైఫ్. ఆమె ప్రసన్నం కోసం కోట్లు ఖర్చుపెట్టాడు. ప్యార్‌కియాతో డర్నాక్యా అని ఆమెను పెళ్లి కూడా చేసేసు కున్నాడు. ఇపుడు అమృతాసింగ్ పరిస్థితి కాస్తా తల్లక్రిందులైంది.

27-2-1943లో పుట్టాడు కర్ణాటక బిజెపి ముఖ్యమంత్రి యడ్యూరప్ప. ఏ రోజు ప్రశాంతంగా ఉన్నాడు? గాలి బ్రదర్స్ అతడ్ని నిద్రపోనివ్వలేదు. పదవి దిన దిన గండం,నూరేళ్లు ఆయుష్షు మొన్నటికి ఆ నూరేళ్లూ తీరిపోయాయి. ప్రస్తుతం రాజకీయ నిరుద్యోగి. భార్య మైత్రాదేవి ఎప్పుడో మరణించింది. శోభ అనే స్త్రీకి మహిళా మంత్రి పదవి ఇవ్వడం సమస్యై కూర్చుంది. బిజెపి పార్టీ కర్ణాటకలో రూలింగ్‌లో ఉన్నప్పటికీ పదవీచ్యుతుడయ్యాడు. న్యూమరాలజీ అతడ్ని కొంత కాపాడింది. న్యూమరాలజీకి అనుకూలంగా నేమకరక్షన్ చేసుకున్నాక ముఖ్యమంత్రి పదవి లభించింది. ఒక సామాన్యుడు ముఖ్యమంత్రి అయ్యాడంటే అది గొప్ప గెలుపే కదా.

వీరి ఆలోచనలు, వ్యక్తిత్వం స్వేచ్ఛాపూరితంగా ఉంటాయి. తమకు అన్యాయం జరిగితే తిరగబడతారు. తాము చేస్తున్న పనుల మీద తమదైన ముద్ర ఉండాలని కోరుకుంటారు. మంచి తార్కిక వాదనల్ని చేస్తారు. చక్కని వాదనా పటిమను ప్రదర్శి స్తారు. ఇతరుల బలహీనతల్ని పసికట్టి దెబ్బతీస్తారు. మరీ ఉన్నదున్నట్టు మాట్లాడ్డం. తొందరపాటుతనం, తలబిరుసుతనం లాంటి లక్షణాల్ని కలిగి ఉన్నప్పటికీ ఇతరుల్ని తమవైపుకు ఆయస్కాంతంలా ఆకర్షిస్తారు. వీరు మంచి మానవతా వాదులు. ఇతరుల యోగక్షేమాలు పట్టించుకుంటారు. సంఘ సంస్కరణల్లో పాలు పంచుకుంటారు. అయితే స్వభావరీత్యా చిత్రంగా చాలామంది వ్యతిరేకుల్ని, శత్రువుల్ని కూడా ఏర్పర్చు కుంటారు.

ఒక పనిని సమర్థవంతంగా నిర్వహించడంలో వీరిది కీలకపాత్ర. తమతో, తమక్రింద పనిచేస్తున్న వారి సంక్షేమం పట్ల శ్రద్ధ వహిస్తారు. వీరు చేసే పలుకార్యాలు గుర్తింపుకు నోచుకుంటాయి. ఒక సైనికాధికారిగా, వ్యాపారవేత్తగా, చలనచిత్రాలలో ఉన్నవారిగా, సైంటిస్ట్‌గా రాణిస్తారు. చాలాపేరు పొందిన భక్తాగ్రేస్వరులు ఈ గ్రహ కాంబినేషన్లో జన్మించారు.

మెగాస్టార్ చిరంజీవి భార్య సురేఖ 18 ఫిబ్రవరిలో పుట్టారు. బ్యాటరీ, విద్యుత్తులపై పరిశోధన చేసిన సైంటిస్ట్ ఓల్టాస్ 18-2-1745లో పుట్టాడు. 27-2-1861లో పుట్టిన రుడాల్ఫ్ స్ట్రైయినర్ సుప్రసిద్ధ తత్వవేత్త. రామకృష్ణ పరమ హంస (18-2-1836) చైతన్య మహాప్రభు (18-2-1486) సుప్రసిద్ధ కాళీమాత, కృష్ణభక్తులు. వీరు జన్మతో భరతమాత పునీతమైంది.

ఆర్థికంగా–అదృష్టవంతులు. స్వంత సంపాదన, భార్య, తల్లివైపునుండి ఆస్తి కనిపిస్తుంది. ఆరోగ్యంగా – అలర్ట్‌గా ఉంటారు. ఆరోగ్యం బాగుంటుంది. గుండె, ఊపిరితిత్తులు డెలికేట్‌గా ఉంటాయి.

మార్చినెల (మీనరాశి) (కారకత్వం: విద్యా, కళారంగం, దైవ సంబంధం)

మీనాలు అంటే చేపలు. ఇవి చంచలత్వానికి నిదర్శనాలు. ఈ చేపలరాశికి గురువు ఆధిపత్యం వహిస్తున్నాడు. తన మేధా సంపత్తితో సుసంపన్నం చేస్తున్నాడు. సాంకేతిక విద్యా నిపుణుడైన వాణిజ్యకారకుడైన బుధుడిది ఈ రాశిలో నీచస్థానం. సర్వ సుఖాలకు కారకుడైన శుక్రుడిది ఈ రాశిలో ఉచ్చస్థానం. గురు శత్రువైన శుక్రుడికి ఇక్కడ శ్లాఘనీయమైన స్థానం. ఆశ్చర్యంగా లేదూ? అదే సృష్టి వైచిత్రి.

మీనరాశి జలతత్వరాశి. ఏ విషయాన్నైనా అర్థం చేసుకుంటారు. పుస్తకాలు బాగా చదివే వారు అధికం. తమలో ఉన్న పరిశోధనా దృక్పథం. ఆలోచనలు, అనుభవాలనుండి ఎన్నో విషయాల్ని గ్రహిస్తారు. నీటిలోని చేపలాగ అవన్నీ తమలోనే ఇముడ్చుకుంటారు. ఇతరులకు దాన్ని వ్యక్తం చేయడంలో ఇబ్బంది పడతారు. ఇతర వ్యక్తుల వల్ల ప్రభావితులవుతారు.

డబ్బు ఉన్నపుడు ఖర్చుపెట్టడం, లేనపుడు చింతించడం వీరి పద్ధతి. డబ్బును దాచుకునే పద్ధతి ఉండదు. ఒకరిమీద ఆధారపడి జీవించడం ఇష్టం ఉండదు. అందుకే డబ్బు విషయంలో స్వయంలభనం కలిగి ఉండాలి. ఆ దిశగా వీరు ముందస్తు ప్రణాళికలు వేసుకోవాలి.

ప్రవచనాలు వల్లించి, మనిషి మనసును ఆధ్యాత్మికతవైపు మళ్లించిన పరమ అద్భుత గురుదైవం షిర్డిసాయి మీనరాశిలో 11–3–1858లో జన్మించారని, అది జెరూసెలం ప్రాంతంలో రాత్రి 9 గం॥ సమయం అని ప్రముఖ జ్యోతిష్కులు. గత ఐ ఎ ఎస్. ఆఫీసర్ డా. వేదవ్యాస్ తన 'హజీవారిస్ ఆలీషా దివ్యచరిత్ర' అనే పుస్తకంలో తెలియచేసారు. పర్షియన్ భాషలో 'సైయి' అంటే సద్గురువు, అన్న పేరు వారికి పెట్టబడింది అని వారు పరిశోధించి వ్రాసారు. ఆయన తొలిసారి షిర్డీ విచ్చేసినపుడు ఖండోబా దేవాలయ పూజారి మహల్సాపతి భక్తి పారవశ్యంతో సాయి అన్నట్టు గురుచరిత్ర చెబుతోంది. 'ఈశ' అనే పదాన్ని తిరగేసి పలికితే సాయి అవుతుంది. వాల్మీకికి రామనామ జపం రామబదులు మరా అని చెప్పబడిందని రామాయణంలో వుంది. ఎలా మరా మరా రామ రామ అయిందో, సాయి సాయి కూడా ఈశ, ఈశ అవుతందని అర్థం చేసుకోవాలి. షిర్డిసాయినాధుడు 15–10–1918లో విజయదశమినాడు మహానిర్యాణం పొందారు. భౌతికంగా జీవించి లేకపోయినా, ఆయన సర్వాంతర్యామిగా బ్రతికే ఉన్నారని ఎందరో భక్తుల అనుభవం చెప్తోంది. ముఖ్యంగా షిర్డిలో ఆయన ఉనికి ప్రతివారికి అవగతమవుతుంది. ఇందుకు నేను కూడా ఒక ప్రత్యక్ష సాక్షినే. షిర్డికి తొలిసారి వెళ్లినపుడు అక్కడ నుండి పండిరీ పురం వెళ్లి పాండురంగడిని కూడా దర్శించుకోవాలని భావించాను. తీరా విచారిస్తే

అక్కడినుండి 300 కిమీ. దూరం అని తెలిసి విరమించుకోవాలనుకున్నాను. మర్నాడు ఉదయం రూమ్‌లో సాయి పటానికి పూజ చేస్తున్నపుడు ఒక వాయిస్ వినిపించింది. పండరిపుర్ కోజావ్ (పండరిపురం వెళ్లు) అని. ఆ గొంతు మామూలుగా లేదు. ఆజ్ఞాపిస్తున్నట్టుంది.

ఆ రూమ్‌లో నేను తప్ప మరొక వ్యక్తిలేరు. అప్పుడు నాకర్థమైంది. ఆ కంఠ స్వరం సాయినాథుడిదని. నా ఒళ్లు గగుర్పొడిచింది. ఒకఅలౌకిక ఆనందంతో మనసు నిండిపోయింది. నేను సాయిగొంతు విన్నాను. ఆభావనే వెంటనే నన్ను పండరిపురా నికి నడిపించింది. సాయంత్రం 4 గం॥కి షిర్డి బస్ స్టేషన్‌లో బస్సెక్కితే మర్నాడు ఉదయం పండరిపురం చేరింది. భీమానదిలో స్నానం. ప్రభాతవేళ ఆ పాండురంగడి దివ్య దర్శనం, ఆయన విగ్రహపాదాల్నితాకి తలవంచి నమస్కరిస్తు న్నప్పుడు, ఆయన శిరస్సుపై ఉన్న మల్లెచెండు నన్నాశీర్వదిస్తున్నట్టు నా తలమీద పడడం, నాకప్పుడర్థ మైంది జన్మధన్యమని. ఆ మహాయోగం, ఆనందం, అనుభవించ డానికే పొండురంగ భక్తుడనైన నన్ను సాయినాథుడు మాట్లాడి మరీ పండరపురం పంపించారని, 'షిర్డియే మా పండరిపురము...షిరిడి హరిమందిరము...ఈ బాబా ఆ విఠలేశ్వ రుడే...అన్న సి.నారాయణరెడ్డి పాటలో అర్థమూ తెలిసింది. బాబాగారు స్వయంగా దత్త అవతారం. దత్తాత్రేయులవారు బ్రహ్మ, విష్ణు మహేశ్వరుల అంశ. సరిపోయిందికదా !

ఇక లౌకిక విషయాలకొస్తే, మీనరాశిలో భక్తి ఎంత ఎక్కువో రక్తికూడా అంతే ఎక్కువ. ఇవి రెండు మార్గాలు. గురు, శుక్రుల్లా ఇవి భిన్నమైనవి. భక్తిని ప్రసాదించే వాడు గురువు. ఆ కారణంగానే జగద్గురు ఆదిశంకరాచార్యులు 25-3-44బిసిలో పుట్టారు. ఇక రక్తిమార్గం శుక్రుడిది. కళారంగంలో విజయాలనిస్తాడు. ప్రముఖ సినీ నటుడు మోహన్‌బాబు 19మార్చిలో పుట్టాడు. సినిమాల్లోకి రాకముందు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్. ఆ తరువాత సినీరంగంలో హీరో, ఈ రెండు యోగాలు, టీచింగ్, ఏక్టింగ్‌కు మీన రాశిలో గురువు, ఈ రాశిలో శుక్ర ఉచ్ఛస్థితి రెండూ కారణం.

మీనరాశివారు చక్కని వేదపండితులవుతారు. ఆలయంలో పూజారులవుతారు. పురోహితులు, జ్యోతిష్కులు అవుతారు. పాఠాలు చెప్పే బడిపంతుళ్లవుతారు. విద్య బోధించే కళాశాల లెక్చర్లరు అవుతారు. యూనివర్శిటీలో చదువు చెప్పే ప్రొఫెసర్లవు తారు. వీరే స్వయంగా ఎన్నో విద్యాలయాలు నిర్వహిస్తారు. ఆధ్యాత్మిక పీఠాలు నెలకొల్పుతారు.

ఇది జలరాశి కనుక ఇండియన్ నేవీ, మర్చంట్ నేవీ, షిప్పింగ్ లాంటిరంగాల్లో ఉద్యోగాలొస్తాయి. జలఉత్పత్తుల్ని విదేశాలకు ఎగుమతిచేస్తారు. ఫిష్,ప్రాన్స్ ప్రాసెస్ యూనిట్లు నెలకొల్పుతారు. భూమిలో నీటిని బాటిళ్ల రూపంలో అమ్ముకుం టారు.

శుక్ర సాంగత్యంవల్ల మంచి సినీరంగ ప్రముఖులవుతారు. చిత్రనిర్మాణం, సినీ ధియేటర్లు, మొబైల్ జనరేటర్లు, వస్త్రప్రపంచం, షాపింగ్ మాల్స్, ఏడు, అయిదు, మూడు నక్షత్రాల హోటల్స్ లాడ్జిలు, ఇలా ఎన్నో.

'శ్రీరామ రాజ్యం' చిత్రంలో అద్భుతమైన ఓపెనింగ్ సాంగ్ "జగదానందకారకా.. లో ఎస్‌పి బాలుతో అద్భుతంగా తన గల: కలిపిన లేడీవాయిస్ 12-3-1984లో పుట్టిన బెంగాలీ గాయని శ్రేయాఘోషల్‌ది. శ్రీమంజునాథ చిత్రంలో అద్భుతమైన గుక్క తిప్పుకోకుండా పాడిన సూపర్ హిట్‌సాంగ్ మహాప్రాణదీపం...శివం శివం... గాయకుడు 3-3-1967లో పుట్టిన శంకర్ మహదేవన్, 14-3-1965లో పుట్టిన ప్రముఖ హీరో అమీర్‌ఖాన్ సినీరంగంలో వివిధ శాఖల్లో (నిర్మాత, దర్శకుడు) రాణించడం మీనరాశి ప్రతిభ.

నీటిలోని చేపల్లా మీనరాశి వారు ఉండనక్కరలేదు. తమ మెదడును ఉపయోగించాలి. టాలెంట్‌కు సానబట్టాలి. సున్నితమైన మనస్వత్వాన్ని వీడి కార్యోన్ముఖులు కావాలి. తమ గమ్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా కృషిచేస్తే, వీరు ఎక్కలేని ఉన్నత శిఖరాలుండవు.

మార్చి నెలలో 1,10,19,28 సూర్య గ్రహ పుట్టిన తేది ఫలితాలు

మార్చినెల (మీనరాశి) జలతత్వరాశి. ఇది గురుగ్రహ స్వంత ఇల్లు. ఈ రాశిలో శుక్ర ఉచ్చస్థితి, బుధ నీచస్థితి అంతర్లీనంగా ఉంటాయి. ఈ రాశిలో పై సూర్యగ్రహ పుట్టినతేదీల ఫలితాల్ని పరిశీలించినపుడు సూర్యుడితో పాటు అనుసంధానంగా ఉండే రాహుగ్రహ ప్రభావం కూడా కలసి ఉంటుంది. మొత్తంమీద ఈ గ్రహాల కలయిక వీరికి ఉత్సాహభరితమైన జీవితాన్ని ఇచ్చి మంచి ప్రచారాన్ని కలుగుచేస్తుంది.

అసాధారణ వ్యక్తిత్వం, తెలివితేటలు వీరి ఆభరణాలుగా ఉంటాయి. జీవితపు తొలిదినాల్లో ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొన్నా, చాలా త్వరగా వాటిని అధిగమిస్తారు. వారి వృత్తిలో, ఉన్నతి చెందే గొప్ప అవకాశాలు వీరి ముందుకు వస్తాయి. వీరు చేసే పనుల్లో మంచి వేగం ఉంటుంది. అయితే వీరు స్వాభావికమైన తలబిరుసు తనాన్ని తగ్గించుకొని సహనాన్ని పెంచుకోవాలి. తమ పథకాలు సఫలీకృతం కావాలంటే వాటిగురించి బాగా ఆలోచించి మరీ రంగంలోకి దిగాలి. వీరికి అధిక ఆశావహ దృక్పథం ఉంటుంది. ఆలస్యం, కష్టాల పట్ల విసుగు, విముఖత, ఆత్మ విశ్వాసలోపం లాంటివి కొత్తలో ఉన్నా, క్రమంగా వాటిని అధిగమిస్తారు.

ప్రజాసంబంధం ఉన్న ఏ వృత్తిలోనైనా వీరు రాణిస్తారు. సూర్యప్రభావం వల్ల రాజకీయ యోగాలు వరిస్తాయి. పశ్చిమబెంగాల్ గత ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య (1-3-1944) బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ (01మార్చి) ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య (19మార్చి) లాంటివారు ఇందుకు ప్రముఖ ఉదాహరణలు. వీరు పత్రికా, రచనా రంగాల్లో ప్రసిద్ధులవుతారు. ప్రముఖ పాత్రికేయులు, పత్రికాధినేత రాంప్రసాద్ గోయింకా (1మార్చి) ఇందుకు నిదర్శనం. సినీరంగం కలిసొస్తుంది. హాలీవుడ్ నటుడు, కరాటే వీరుడు, ఎంటర్‌ది డ్రాగన్ చిత్రంలో నటించిన చుక్ నూరిస్ (10మార్చి) సినీ, విద్యాసంస్థల అధినేత మంచు

మోహన్‌బాబు (19-3-1953)అలనాటి సినీహీరో చిత్తూరు వి.నాగయ్య (28-3-1904) సంగీత దర్శకుడు,నటుడు ఆర్.పి.పట్నాయక్ (10మార్చి) లాంటి వారు ఇందుకు ఉదాహరణలు.

అదే సమయంలో రాహు నెగిటివ్ ప్రభావంవల్ల కొంతమంది విప్లవ పంథాను ఎంచుకుంటారు. అందరూ నడిచే దారిలో వీరు నడవరు. మతపరమైన భావాలుంటే అవి నింగిని తాకుతాయి. 10-3-1957లో పుట్టిన అల్‌ఖైదా అధినేత ఒసమా బిన్ లాడెన్ ఇందుకు నిదర్శనం. వీరు తిరుగుబాటు, వినాశాలకు వేదికలవుతారు. వీరి భావాలు, ఉద్దేశాలు చాలామంది మ్రింగుడు పడవు. కుటుంబం, కుటుంబ జీవితంపట్ల అధికప్రేమ, అంకితభావం ఉన్నప్పటికీ, వారితో అభిప్రాయభేదాలొస్తాయి.వారితో ఘర్షణకుగురై నష్టపోయే పలు సందర్భాలొస్తాయి. చాలామందికి రెండో వివాహం అనివార్య పరిస్థితుల్లో అవుతుంది. ఏది ఏమైనా జీవిత సమరంలో అధికశాతం విజేతలవుతారు. రోమాంచిత విజయాలు, ధనం, వీరిని వెన్నంటి ఉంటాయి.

మీనరాశి నీటిరాశి కనుక నేవీ, మర్చంట్ నేవీ, షిప్పింగ్ లాంటి రంగాల్లో అధికార్లు, ఉద్యోగులు అవుతారు. రాజకీయ రంగంలోకి రాగలిగినవారు ప్రకాశిస్తారు. 19 మార్చి బార్న్ మోహన్‌బాబు అనూహ్యంగా ఒక టర్మ్ (5సం) రాజ్యసభ ఎంపిగా ఉన్నారు. ఎన్టీఆర్ ఆసాయం చేసారు. విద్యారంగం, కళారంగం, పాత్రికేయరంగం, ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు ఇలా ఎన్నో యోగాలు, జీవితంలో ముందడుగు వేయాలంటే న్యూమరాలజీ నిపుణుల సాయం తీసుకోడం మంచిది.

ఆర్థికంగా - అదృష్టవంతులు. స్వంత ఉద్యోగ వ్యాపారాలు, భార్య ఉద్యోగం, తల్లి ఆస్తి కొంతమందికి కలిసివస్తాయి. ఆరోగ్యంగా - మద్యపానానికి దూరంగా ఉండి క్రమం తప్పకుండా భోజనం చేయాలి.

మార్చి నెలలో 2,11,20,29 చంద్ర గ్రహ పుట్టిన తేది ఫలితాలు

మీనరాశిలో, జలగ్రహంలో చంద్ర సంఖ్యల్లో పుట్టిన వారి మీద కేతు ప్రభావం కూడా అనివార్యంగా ఉంటుంది. శుక్ర ఉచ్చస్థితి వల్ల వీరు ప్రేమలో పడే అవకాశ ముంది. చాలామంది స్త్రీలు పురుష ఆకర్షణలకు, పురుషులు స్త్రీ ఆకర్షణలకు గురయ్యే విచిత్ర ప్లానెటరీ కాంబినేషన్. అలాగే చాలామందికి జీవిత భాగస్వామితో సఖ్యత ఉండదు. దాంపత్య అసంతృప్తి, కలహాలు చోటు చేసుకుంటాయి. రెండోపెళ్లి కూడా కొంతమందికి అవుతుంది.కుమార్తెలతో విరోధాలొస్తాయి. స్త్రీలు వీరి జీవితంలో వైటల్ రోల్ పోషిస్తారు.

మంచి కల్పనాశక్తి, ఆలోచనాయుక్తి, రచనా అనురక్తి, కళాభిరుచి వీరి కుండి, ఆయా రంగాల్లో వీరికి విజయం ప్రాప్తిస్తుంది. ప్రముఖ సినీ మ్యూజిక్ డైరక్టర్ విద్యాసాగర్ (02మార్చి) ఇందుకో ప్రముఖ ఉదాహరణ. ఈ సంఖ్యలవారు తమకు

బాగా సూటయ్యే వృత్తిని ఎన్నుకోవాలి. ఆ వృత్తిలో కష్టించి పనిచేయాలి. మధ్యలో నిర్ణయం మార్చుకో కూడదు. ఇలాచేస్తే వీరికి విజయం తధ్యం. ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగాల్లోకి వస్తారు. ఇండియన్ నేవీ, మర్చంట్ నేవీ, షిప్పింగ్, పోర్ట్‌లలో వివిధ ఉద్యోగాల్లో బర్తీ అవుతారు. కొంతమంది వైద్యరంగంలోకి వస్తారు. డాక్టరు, నర్సులు, ఫార్మసిస్టులు అవుతారు. మెడిసిన్ ఉత్పత్తి చేస్తారు. ఎక్కడైనా, ఎప్పుడైనా స్త్రీ, పురుష ఆకర్షణలకు గురవుతుంటారు. చాలామంది అక్రమ సంబంధాలు పెట్టు కుంటారు.

వీరు విద్యాసంస్థల్లో ఉంటారు. విద్యాబోధకులు, విద్యాసంస్థల అధిపతులూ అవుతారు. సంగీత, నృత్య, నటనాలయాలు నెలకొల్పుతారు.సినీరంగంలో ప్రవేశి స్తారు. మంచి లాయర్లు, జడ్జీలు అవుతారు. 2-3-1943లో పుట్టిన జస్టిస్ సుభాషిణి రెడ్డి ఇందుకో స్ఫూర్తిదాయకమైన ఉదాహరణ. కొంతమంది వ్యాపార రంగంలో ఉంటారు. శుక్ర వ్యాపారాలైన స్టార్ హోటల్స్, షాపింగ్ మాల్స్, సినిమా మల్టీ కాంప్లెక్స్, ఫుడ్ ఫార్లర్స్, వస్త్రాలు, ఇలా ఎన్నో రంగాలు.

వీరు చాలా సున్నిత హృదయాలు. తమ పరిసరాలకు త్వరగా ప్రభావితులవు తారు. వీరు నివసించే ఇల్లు ప్రశాంతంగా, అనుకూలంగా ఉండాలి. తమను విమర్శించే వారి మధ్య ఉండలేరు. వారితో ఇమడలేరు. ఫలితంగా వీరి ఆరోగ్యం దెబ్బతింటుంది. మేధాశక్తి కుంటుపడుతుంది.

మధ్యవయసు నుండి వీరి ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. చాలామంది లవ్ మేరేజ్ చేసుకుంటారు. అయితే అధికశాతం ఇలాంటి వివాహాలు కలసిరావడం లేదు. సహజజీవనంలో ఒకరిలోపాలు మరొకరికి తెలిసివస్తాయి. ప్రేమ ఆవిరై పోతుంది. చివరకు అది కలహాల కాపురమో, అడ్జస్ట్‌మెంట్ కాపురమో అవుతుంది. అలాగని అరేంజ్ మేరేజస్ బాగుంటుందన్న నమ్మకం లేకపోయినా,ప్రేమ వివాహాలతో పోలిస్తే అవే మంచివి. ఇంకా బెటర్ లేట్ మేరేజ్. వీరికి ఎలాంటి జీవిత భాగస్వామి సూట్ అవుతుందో నిర్దిష్టంగా నిర్ణయించుకోగలుగుతారు. ముందులాంటి ఊగిసలాట ఉండదు.

మరో అవుట్‌లెట్ మద్యపానం, మాదక ద్రవ్యాలు, వీటికి చాలామంది అలవాటు పడతారు. ఇది ప్రమాద హేతువు. ఈ ఎస్కేపిజం సహేతుకం కాదు. వీరు న్యూమ రాలజీ నిపుణుల కాన్సలింగ్ తీసుకోడం మేలు.

ఆర్థికంగా - అనిశ్చితంగా ఉంటుంది. డబ్బు సంపాదించినా నిలబడదు. వృద్ధాప్యం భారమయ్యే సూచన. పొదుపు పాటించాలి. ఆరోగ్యంగా- మానసిక ఆరోగ్యం ముఖ్యం. టైముకి తిండి తినాలి. రక్తం లేకపోడం, వెన్ను కిడ్నీల బాధలు, తలనొప్పి వచ్చే అవకాశం ఉంది.

మార్చి నెలలో 3,12,21,30 గురుగ్రహ పుట్టినతేదీ ఫలితాలు

ముందుగా మనవి చేసినట్టు గురుగ్రహం జ్ఞానకారకత్వం, బుద్ధి ప్రదాతం, మేధాతనం, శుభగ్రహం. మార్చినెల, మీనరాశిలో జలతత్వం. 3,12,21,30 మార్చిలో పుట్టినవారి మీద డబల్ జూపిటర్ ప్రభావం ఉంటుంది. జూపిటర్ కేవలం దేవతలకే గురువు కాదు. సమస్త మానవాళికి గురువే.

అందువల్ల గురుత్వం వీరు ప్రధమ ప్రాధాన్యం. ఒక విద్యావంతమైన మానవ సమాజాన్ని వీరు నిర్మించాల్సి వుంది. జాతిని వీరు ఎడ్యుకేట్ చేయాలి. మీనరాశి తల్లులు తమ పిల్లలకు తొలి గురువులవుతారు. అందుకే ఈ గురుసంఖ్యా, గురు రాహు సంఖ్యా జాతకులకు ఎడ్యుకేషన్ రంగం బాగా కలసివస్తుంది. వీరి లైఫ్ లైన్‌గా మారుతుంది. జీవితాంతం ఉపాధి నిస్తుంది. అందుకే వీరు గురువులుగా రాణించే ఉపాధ్యాయ వృత్తి కోర్సులు చేయాలి. చిన్నపిల్లల్ని ఎడ్యుకేట్ చేసే మాంటి స్సోరీ కోర్సులు, ఎలిమెంటరీ పిల్లలకు విద్యాబోధన చేసే సెకండరీ గ్రేడ్ టీచర్ కోర్స్‌లు, అప్పర్ ప్రైమరీ పాఠాలు చెప్పే బిఇడి, ఇంకా యంఇడి, ఎంఫిల్, డాక్టరేట్, మరోవైపు పిజి, లెక్చరర్లు, ప్రొఫెసర్లు, ఆఫీసర్లు, టెన్త్, ఇంటర్మీడియేట్ బోర్డులు, విద్యాశాఖ, విద్యామంతి ఇలా వీరికి అనంత అవకాశాలు. ఈ కోర్సుల్లో చేరి వీరు ఉన్నతావకాశాలు సాధించొచ్చు. స్తోమత, అవకాశం ఉన్నవారు. స్కూల్, కాలేజీ, యూనివర్శిటీలు నెలకొల్పవచ్చు. ట్యూషన్ కేంద్రాలు నిర్వహించవచ్చు.

ద్వితీయ ప్రాధాన్యంగా ప్రభుత్వ ఉద్యోగాలు, అన్నీ రంగాల్లో, అసలు వీరులేని ప్రభుత్వ ఉద్యోగాలు లేవు. అన్ని రాష్ట్ర, కేంద్ర కార్యాలయాలు, ప్రభుత్వ సలహాదార్లు, విదేశీ రాయబారులు, ముఖ్య సెక్రట్రీలు, పోలీస్, నేవీ, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ రక్షణ శాఖలు.బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, టాక్స్ కన్సల్టంట్‌లు, ఇలా ఎన్నో. మంచి సైంటిస్ట్‌లు సైతం ఈ కాంబినేషన్లో జన్మించారు.

తృతీయ ప్రాధాన్యం, దేవాదాయశాఖ, ఆలయ ఉద్యోగుల్లో వివిధ హోదాలు, అర్చకులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు ఎండోమెంట్ కమీషనర్లు, మిగిలిన ఉద్యోగాలు. మఠాలు, మఠాధిపతులు, ఆధ్యాత్మిక కేంద్రాలు, ఆలయ కమిటీలు, ధర్మకర్తల మండలి వగైరా.

ఇంకా కంట్రాక్టర్లు, అన్ని రకాల ఇతర వ్యాపారాలు, రాజకీయ వేత్తలు నీటి సంబంధ వ్యాపారాలు సినీరంగం సైతం కలిసొస్తుంది. ఇతరులపై అజమాయిషీ చేసే వృత్తులంటే వీరికిష్టం. అన్నిటా వీరిమాటే పై చేయికావాలి. ఇతరుల్ని డామినేట్ చేసే గుణం అధికం.

పుస్తక ప్రచురణ, పాఠ్యాంశాల పుస్తకాలు, పురాణాలు, భక్తి గ్రంధాలు, భగవన్నామ శ్లోకాలు, ఆధ్యాత్మిక పత్రికలు మరికొంతమంది చేస్తారు. చాలామంచి జ్యోతిష్కులవుతారు. దేవాలయాలు నిర్మించే పుణ్యమూర్తులు కొందరు. హరికధా

భాగవతార్లు మరికొందరు. భజన ట్రూప్‌లునిర్వహిస్తారు. జంతువులంటే ప్రీతి. అవుట్‌డోర్ క్రీడలంటే ఇష్టం. తమదైన స్వంత వ్యక్తిత్వం వీరి బలం. వైవాహిక జీవితంలో లైఫ్ పార్టనర్‌ను డామినేట్ చేయకూడదు. వారిని అర్థం చేసుకొని వారి అభిప్రాయాలకు గౌరవం ఇవ్వాలి. లేనిపక్షంలో ఇంటో అసంతృప్తి గొడవలు తల ఎత్తుతాయి.

టెలిఫోన్ కనుగొన్న అలగ్జాండర్ గ్రహంబెల్ (3-3-1847) సినీహీరో నితిన్ (30-3-1983) సినీహీరోయిన్ రాణిముఖర్జీ (21-3-1978) శోభన (21-3-1966) లాంటి ప్రముఖులు ఈ కాంబినేషన్లో జన్మించారు.

ఆర్థికంగా-స్థిరంగా ఉంటారు. ధనవంతులవుతారు. ఆరోగ్యంగా- సదా పనిచేస్తూ ఏక్టివ్‌గాఉన్నంతకాలం ఫరవాలేదు. లేనిపక్షంలో ఒళ్లుపెరిగి వ్యాధులొస్తాయి.

మార్చి నెలలో 4,13,22,31 రాహుగ్రహ పుట్టిన తేదీ ఫలితాలు

మార్చినెల (మీనరాశి) జలతత్వరాశి. గురుగ్రహం దీని అధిపతి. ఇది మేధావుల రాశి. 4,13,22,31 సంఖ్యల్లో పుట్టినవారు, రాహు, సూర్య, గురుసంఖ్యల వైబ్రేషన్స్ లోకి వస్తారు. రాహువు ఛాయాగ్రహం. నూతన ఆవిష్కరణలు చేసే విభిన్న గ్రహం అందుకేవీరు అందరికన్నా భిన్నంగా ఆలోచిస్తారు. కొంచెం తలబిరుసుగా ప్రవర్తిస్తారు.

జీవితపు తొలిదినాల్లో చెప్పుకోదగ్గ విషాదాలు. అడ్డంకులు వీరి ముందుంటాయి. ఆత్మీయులతో గొడవ లొస్తాయి. కుటుంబ జీవితంలో, పెళ్లి కారణంగా ఏర్పడిన బంధువులతో విరోధాలొస్తాయి. వీరికి ఎవరినుండీ ఏమీ లభించదు. బదులుగా వీరినుండే అన్నీ అందరూ ఆశిస్తారు. ఈ కారణంగా వీరిని వీరే నమ్ముకోవాల్సిన దుస్థితి. మీ పనులు,ప్లాన్స్, మీరే స్వయంగా ఆత్మవిశ్వాసంతో అమల్లో పెట్టుకోవాల్సిన పరిస్థితి.

చాలామందికి ఖగోళ, జ్యోతిష శాస్త్రాలమీద ప్రత్యేక ఆసక్తి. ఆత్మల గురించి పరిశోధన మీకిష్టమైన విషయం. అయితే ఈ ఇష్టాన్ని పైకి వ్యక్త పరచక అంతరంగానికే పరిమితం చేసుకుంటారు. కళారంగం, సాహిత్యం, సంగీతం, పురాతన వస్తువుల కొనుగోలు, సేకరణ, పెయింటింగ్ లాంటి ఇష్టాలు, అభిరుచులు చాలా మంది కుంటాయి. అలాగే రాజకీయాల్లో చాలామంది రాణిస్తారు. షార్ప్ బ్రెయిన్ ఉంటుంది కాబట్టి చదరంగం ఎత్తుగడల్లో పై చేయి సాధిస్తారు. అలాగే సినీరంగంలో రాణిస్తారు.

రాజకీయ రంగంలో ప్రకాశిస్తున్న వారిలో మహిళా మణులు షీలాదీక్షిత్ (గత డిల్లీ ముఖ్యమంత్రి) లోక్‌సభస్పీకర్ మీరాకుమార్ (31-3-1945) లాంటివారున్నారు. మహిళా చెస్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి (31-3-1987) అంతర్జాతీయ ఛాంపియన్‌గా అవతరించారు. హీరోయిన్ కమలినీ ముఖర్జీ (4-3-1980) ఆనంద్, గోదావరి, గమ్యం, హేపీడేస్ లాంటి చిత్రాల్లో పేరు తెచ్చుకొంది. ఫ్రెంచి గణిత శాస్త్రవేత్త రినేడిస్ కార్టీస్ 31-3-1596లో పుట్టారు. ఇండియన్ ఆర్మీ జనరల్ కె

యస్ తిమ్మయ్య 31-3-1906 లో జన్మించారు. ఈ పేరు ప్రఖ్యాతులకు రాహు సూర్య సంయోగం కారణం.

మనీ విషయంలో మొదట్నుండీ వీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఫైనాన్స్, షేర్లు, సినీ నిర్మాణం, స్పెక్యులేషన్ వ్యాపారాలు వీరికి కలసిరావు. పాడవని, పర్మెనెంట్‌గా ఉండే వస్తువుల వ్యాపారం మంచిది.

వీరికున్న స్నేహితులు సైతం వీరిలాగే భిన్నమైన ప్రవృత్తి కలవారై ఉంటారు. చాలా తక్కువ మంది మాత్రమే వీరికి నచ్చుతారు. వీరు తమ మనోభావాల్ని బయటకు వ్యక్త పరచరు.

ప్రయివేట్ టిటెక్టివ్, సిఐడిలాంటి రహస్య వృత్తులంటే చాలామందికి ఇష్టం. ఇతరుల రహస్యాల్ని సేకరించడంలో దిట్టలు. అలాంటి సంస్థల్ని నెలకొల్పుతారు.

మీనరాశి నీటి రాశి కనుక నేవీ, షిప్పింగ్, పోర్ట్‌లాంటి సంస్థలలో ఉద్యోగాలొస్తాయి. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, ఎక్స్‌రే, యం. ఆర్. ఐ. ఆల్ట్రాసోనిక్, ఫోటోగ్రఫీ, సినిమాటోగ్రఫీ లాంటి పలురంగాల్లో రాణిస్తారు. మంచి సినీ, టి.వి. నటులు, ఏంకర్లు, కావొచ్చు. స్టార్ ట్రైనింగ్ ఇన్సిట్యూట్లు నెలకొల్పవచ్చు విద్యాలయాలు, విద్యారంగంలో ఉపాధి ఉండనే ఉన్నాయి.

ఆర్థికంగా – షేర్లు, లాటరీలు, పందేల జోలికి వెళ్ళకపోతే మంచిది. ఆరోగ్యంగా – ప్రశాంతంగా ఉండగలగడమే వీరి ఆరోగ్యం రహస్యం.

మార్చినెలలో 5,14,23 బుధగ్రహ పుట్టిన తేదీ ఫలితాలు

మార్చినెల (మీనరాశి) అధిపతి గురువని, ఈరాశిది వాయుతత్వమని, ఇది నీటి రాశి అని, బుధగ్రహానిది ఈ రాశిలో నీచస్థితి అని ఇదివరకే మనవి చేసాను. ఈ రాశిలో బుధుడిది నీచస్థితి కావడం వల్ల వీరెన్నో మంచి అవకాశాలు కోల్పోయే ప్రమాదం వుంది.

సాధారణంగా గురు,బుధుల కలయిక కొన్ని విషయాలకు మంచిది. జ్యోతిష రంగంలో ప్రకాశించాలన్నా, జ్యోతిష పుస్తకాలు వ్రాయాలన్నా ఈ రెండుగ్రహాల అనుగ్రహం తప్పనిసరి. నా జాతకంలో ఈ రెండు గ్రహాల ప్రమేయం ఉంది కనుకనే మంచి జ్యోతిష వేత్తగా పేరు, అవార్డులు, రివార్డులు వచ్చాయి. ప్రజలు మెచ్చే సంఖ్యా జ్యోతిష పుస్తకాలు వ్రాసాను. సంఖ్యా జ్యోతిషం నేర్పే గురువునయ్యాను. ఆంధ్రదేశంలో నా శిష్యులు ఎన్నో న్యూమరాలజీ కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నారు. వారి ఆదాయం నెలకు లక్షవరకు ఉంటుందని కొందరు చెప్పారు. సంఖ్యాశాస్త్ర కళామతల్లి ఋణం కొద్దిగా తీర్చుకున్నాను. నేను లేకపోయినా నా పుస్తకాలు జీవించి ఉంటాయి. నేనులేని లోటు నా శిష్యులు తీరుస్తారనుకుంటే సంతోషంగా ఉంటుంది.

ఇక ఈ గ్రహకలయిక ఫలితాల్లోకివస్తే, అయితే వీరు గొప్ప విజయాలు సాధిస్తారు. లేనిపక్షంలో గొప్ప పరాజయాలు చవిచూస్తారు. అది వారి స్వభావంపై,

ఆధారపడి ఉంటుంది. వీరు జీవితంలో విజయాలు సాదించాలన్నా, శుభఫలితాలు పొందాలన్నా స్ట్రాంగ్ మెంటల్ పవర్‌ను డెవలప్ చేసుకోడం తప్పనిసరి. అప్పుడు అసాధారణ తెలివితేటలు, దేనికైనా అర్థంచేసుకోగల విల్‌పవర్, ఎలాంటి పని చేయడానికైనా సిద్ధంగా ఉండడం, చేస్తున్న వృత్తిలో సృజనాత్మకత,నైపుణ్యం, కష్టాల్ని తమకు లాభాలుగా మలుచుకొనే శక్తియుక్తులు వీరి స్వంతం అవుతాయి. 14-3-1965లో పుట్టిన బాలీవుడ్ హీరో అమీర్‌ఖాన్ ఇందుకో మంచి ఉదాహరణ. తొలినాళ్లలో సాధారణ నటుడు. రాను రాను స్టార్ హీరో అయ్యాడు. సిక్స్‌పేక్స్ దేహకృతి సాధించాడు. తాను స్వయంగా చిత్రాలుతీసి దర్శకత్వం వహించాడు. బుల్లి తెరనూ వదల్లేదు. 'సత్యమేవ జయతే' ప్రోగ్రాంతో సంచలనం సృష్టించాడు. గతంలో మూగమనసులు చిత్రంతో ఒకకొత్త సంగీత దర్శకుడు తెలుగువారికి పరిచయం అయ్యాడు. ఆ చిత్రంలో ప్రతీపాట సూపర్‌హిట్ చేసాడు. ఆయన సంగీత ప్రభంజనం అంతటితో ఆగలేదు. శంకరాభరణంలో శాస్త్రీయ సంగీతంతో అద్భుతాలు సృష్టిం చాడు. ఆ సంగీత కళా బ్రహ్మ 14-3-1918లో పుట్టిన కెవి.మహదేవన్.

అలాగే ఆర్థిక విషయాల్లో కూడా వీరికి మంచి ఆలోచనలు, వ్యూహాలూ ఉంటాయి. డబ్బుతో ప్రయోగాలు చేయడానికీ, రిస్క్ తీసుకోడానికీ వెనుకాడరు. అయినా డబ్బు వీరి చేతిలో నిలబడదు. ఆర్థికంగా ఎన్నో ఒడిదుడుకులకు గురికావాల్సి వస్తుంది.

మరో బలహీన అంశం, ఏదో ఒక రంగానికే పరిమితం కారు. అన్నిరంగాలలో వేళ్లు పెట్టి చెయ్యికాల్చుకుంటారు. అన్నిరంగాల్లోను నైపుణ్యం సాధించాలనుకుంటారు. కాని అది సాధ్యంకాదని గ్రహించరు. పరిస్థితులు వీరితో జూదమాడతాయి. ఫలితం నష్టం.

సినీనటుడు నాజర్ (5-3-1958) పలుభాషల్లో నటిస్తున్నాడు. ఒకటే గమ్యం. సినీరంగం. లాభాల బాటలో కంఫర్ట్‌గా ఉన్నాడు. ప్రముఖ మధుర గాయకుడు యేసుదాస్ తనయుడు విజయ్ యేసుదాస్ (23-2-1979) కంఠంలో తండ్రి మాధుర్యాన్ని సేమ్ టు సేమ్ నింపుకున్నాడు. సినీహీరో శ్రీకాంత్ (23-3-1968) తన పంధా మార్చలేదు. వంద చిత్రాల లాండ్ మార్క్ దాటికూడా బిజీగా ఉన్నాడు.

ఒకే రంగంలో కంటిన్యూ కావడం,ఆ రంగంలో చివరివరకు దూసుకెళ్లడం, వీరికి లాభం.

ఆర్థికంగా - ఇన్ని తెలివితేటలున్నా, ధనం దాచుకోలేదు. ఉన్నదంతా ఖర్చు పెట్టేసి ఓల్డ్‌ఏజ్‌లో బాగా ఇబ్బందుల్ని ఎదుర్కొంటారు. ఆరోగ్యంగా - నరాలపై ఒత్తిడి, అన్ని రుగ్మతలకు ప్రధాన కారణమవుతుంది.దాన్ని తగ్గించుకోవాలి. మెయిల్ స్ట్రెయిన్ తెచ్చుకోరాదు.

మార్చినెలలో 6,15,24 శుక్ర గ్రహ పుట్టిన తేదీ ఫలితాలు

మార్చినెల (మీనరాశి) అధిపతి గురువు ఇంటిలో శుక్రుడిది ఉచ్చస్థితి. 6,15,24 శుక్ర సంఖ్యలు. ఆ కారణంగా వీరిమీద శుక్రుడి ఎఫెక్ట్ రెండింతలుంటుంది. గురు, శుక్రులు దేవత,రాక్షసుల గురువులైనా, ఇవి పరస్పర శత్రుగ్రహాలైనా, ఇక్కడ శుక్ర ఎక్స్‌టెన్షన్ సూపీరియర్ బాస్ లాంటిది. ఆ కారణంవల్ల గ్రహపరమైన అడ్డంకులు పెద్దగా ఉండవు. వీరు జీవితంలో సక్సస్ కాకపోతే దాన్ని స్వయం కృతాపరాధంగానే భావించాలి.

అందమైన, కళాత్మక వస్తువులంటే వీరికి ప్రీతి. అలాగే సంగీత, చిత్రలేఖనాలు, సాహిత్య, కవిత్వాలు, శిల్పకళ, ఫైన్ ఆర్ట్స్, సినీ, టివిరంగాలు ఇష్టం. ఈ రంగాల్లో లోతైన విశేషకృషిచేస్తే విజయం, పేరు ప్రఖ్యాతులు, డబ్బు రావడం తధ్యం. అలనాటి సినీ హీరోయిన్ కృష్ణకుమారి (6-3-1933) ప్రస్తుత హీరోయిన్ ఇషాచావ్లా (6మార్చి) ప్రపంచ విఖ్యాత శిల్పి మైక్‌లేంజిలో (6మార్చి) సంగీత దర్శకుడు పెండ్యాల (6మార్చి) లాంటి వారెందరో ఇందుకు ఉదాహరణలు. ఎంతో జాలిహృదయం, మరెంతో దానగుణం, సమాజం అన్నా స్నేహితులన్నా మహా ఇష్టం. అతిధి సత్కారాల్లో వీరిని మించినవారు లేరు. అయితే అదంతా ఎంతో ఖరీదైన విషయం.

వీరు ఎమోషనల్‌గా ఉంటారు. దయార్ద్ర, సానుభూతి హృదయంవీరిది. తమ తోటివారి బాధల్ని, కష్టాల్ని చూడలేక చేతనైన విధంగా ఆదుకుంటారు. అదే ధనవంతులైతే భారీ సహాయాలు చేస్తారు. అలాగే స్నేహితులధికం. వారిని ఎంతో ఇష్టపడతారు. సమాజసేవ ఇష్టం.రాజకీయాల్లో రాణిస్తారు. సమాజసేవ, రాజకీయ రాణింపు 15-3-1934లో పుట్టిన ఉత్తరప్రదేశ్ బహుజన్ సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు కాన్సీరాంలో చూస్తాం. ఒక సామాన్య ఉపాధ్యాయురాలైన మాయావతి (15-1-1956)ని ఆ రాష్ట్రసియంగా చేసిన ఘనత ఆయనది. వినోదం అంటే ఆసక్తి. కంఫర్ట్ అంటే ప్రీతి. తమ ఇల్లు. పరిసరాలు అందంగా ఆహ్లాదంగా కళాత్మకంగా ఉంచుకుంటారు. ఇక ప్రేమించే వ్యక్తిని పూర్తిగా నమ్మి ప్రాణమైనా ఇస్తారు. అలా అందమైన భవిష్యత్తును కోల్పోయినవారు కూడా ఇక్కడే ఉన్నారు.

ప్రేమించడంతో, ప్రేమ పంచడంలో వీరిది అందెవేసిన చెయ్యి. ప్రేమ ఎపిసోడ్లు నడుపుతారు. వీరి పేరు స్వభావం తరచు మారిపోతుంటుంది. కొత్త రుచుల కోసం తాపత్రయపడతారు. ఈ క్రమంలో జీవిత భాగస్వామితో తగవులొచ్చి విడిపోయే ప్రమాదముంది. రెండోపెళ్లి అయ్యే అవకాశం అంతకన్నా అధికంగా ఉంది. ఏమైనా వీరి పెళ్లి విచిత్రమైన పరిస్థితుల్లో జరగడం, అది వివాదాల మయంగా మారడం, పగా,ప్రతీకారాలు చోటు చేసుకోడం, వివాహం ద్వారా ఏర్పడిన బంధువులతో చికాకులు, తగవులు.

సినిమా ధియేటర్లు, ఆధునిక హోటల్స్, కేటరింగ్, వస్త్ర ప్రపంచం, షాపింగ్ మాల్స్, బంగారు ఆభరణాల షాపు, రత్నాభరణాలు, పురాతన వస్తువులు అమ్మే

దుకాణం, కార్ల వ్యాపారం, బ్యూటీపార్లర్, స్లిమ్ సెంటర్, ఇలా ఒకటేమిటి, అందానికి, ఆనందానికినెలవైన ఏ వ్యాపారమైనా వీరుచేస్తారు. ఇంటరీయర్ డెకరేషన్, ఫేషన్ డిజైనింగ్,ఫ్లవర్ బొకేలు, ఒన్‌గ్రాం గోల్డ్ లేడీ ఛాయిస్ ఐటమ్, సౌందర్యసాధనాలు ఇలా ఈ లిస్ట్ ఎంతో పెద్దది.

వీరు బద్ధకానికి దూరంగా ఉండాలి. విచ్చలవిడి కోరికలకు లొంగి పోకూడదు. తన కుటుంబాన్ని, స్నేహితులను, ప్రియమైన వారిని సంతోషపరచడానికి అలవికాని ఖర్చులు చేయకూడదు.ముఖ్యంగా మనుషుల్ని, బలహీనుల్ని, రోగగ్రస్తుల్ని చేసే వృద్యాప్యం అనేది ఒకటుందని, ఆ అనివార్యమైన బేడ్ టైంలో మనల్నెవరూ ఆదుకో రని, దానికోసం ముందుగానే డబ్బు దాచుకోవాలనే నగ్నసత్యం వీరు మర్చిపోకూడదు.

ఆర్థికంగా – స్త్రీ పురుష సంబంధాలపట్ల, కానుకల రూపంలో, వృత్తి, ఉద్యోగాల పట్ల డబ్బు వస్తుంది. ఆ డబ్బు చివరివరకు దాచుకోగలిగితేసేఫ్. ఆరోగ్యంగా – లేవిష్ తిండి, విచ్చలవిడి జీవనశైలి లేట్ వయసులో బ్లడ్‌ప్రెషర్, హార్ట్, ఎటాక్‌కి దారితీసే ప్రమాదముంది.

మార్చినెలలో 7,16,25 కేతుగ్రహ పుట్టిన తేదీ ఫలితాలు

మార్చినెల (మీనరాశి) గురుగ్రహం జలతత్వరాశి ఇంటిలో 7,16,25 సంఖ్యల్లో పుట్టినవారు కేతు, చంద్రగ్రహ వైబ్రేషన్‌లోకి వస్తారు. ఈ గ్రహకలయిక వీరి జీవితాల్లోకి ఎన్నో, అనుకోని, ఎదురుచూడని సంఘటనల్ని, ఎపిసోడ్లను తీసుకు వస్తుంది.

వీరికి గొప్ప కోరికలు, ఆధర్శాలుంటాయి. తమదైన స్వంత వ్యక్తిత్వంతో ఆసా ధారణ జీవితాన్ని గడుపుతారు. వీరికి విశాల దృక్పథం ఉంటుంది. ముఖ్యంగా మత పరమైన భక్తిభావాలు గాఢంగా ఉంటాయి.చాలామంది తమకంటూ ఒకప్రత్యేక మైన మత సిద్ధాంతాన్ని, ధర్మాన్ని ఏర్పర్చుకుంటారు. 7-3-1949లో పుట్టిన కల్కీ భగవాన్, కల్కి ధర్మం ఇందుకో ప్రముక ఉదాహరణ. ఈ మతధర్మాన్ని అనుసరిస్తున్న వారు నేటికీ అసంఖ్యాకంగా ఉన్నారు. ఒక మతం, సమ్మతమై, నమ్మినవారికి హితమై లక్షలాది మందిని ఇన్‌స్పైర్ చేయడమంటే మాటలు కాదు.

అలాగే వీరికి పరిశోధనలంటే ఇష్టం. గుప్త విషయాలపై పరిశోధనలంటే మరింత ఇష్టం. వీరికొచ్చేకలలు,కలిగే ప్రేరణ, అసాధారణంగా ఉంటాయి. వీరి పట్టుదల సైతం అనితర సాధ్యం. కేతు,చంద్ర సంబంధం ఆర్థికంగా పరస్పర విరుద్ధం కావడంతో వీరు ఆర్థిక విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. అయినా కొన్ని ప్రత్యేక పరిస్థితులలో కొంతమంది వ్యాపార విషయాల్లో తాము పాటించే మార్గాల ద్వారా అనూహ్యంగా ధనవంతులవుతారు.

చాలా వివాదస్పద మనస్తత్వం వీరిది. ఒకే సమయంలో బలవంతులుగా, బలహీనులుగా కూడా ఉండగలరు. తమ ఆదర్శాలను పాటించే వారిపట్ల సుముఖంగా ఉంటారు. తామునమ్మిన సిద్ధాంతాల నుండి వెనుదిరగరు.

వీరిలోమంచి ఆర్టిస్టిక్ టేలంట్ ఉంటుంది. మంచి కథలు, కవితలు, రచనలు చేస్తారు. చిత్రాలు గీస్తారు. కల్పనా, ఊహశక్తులు అధికం. సంగీతం,సినిమా, టివి రంగాల్లో రాణిస్తారు. మొన్నటి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ చిత్రం యువహీరో సందీప్ కిషన్ (7మార్చి) మంచిపేరు తీసుకువచ్చింది. కొరియాగ్రాఫర్ ప్రభుదేవా సోదరుడు రాజు సుందరం. (7-3-1968) సినిమాల్లో నృత్య రీతుల్ని అందించడంలో బిజీగా ఉన్నాడు. బాలీవుడ్ అనుపమ్ ఖేర్ (7మార్చి) హింది సినిమాల్లో ఎన్నో వెరైటీ పాత్రల్ని పోషించారు. ఏక్టింగ్ స్కూల్ పెట్టారు.

వైద్యరంగం వీరికి అన్ని విధాలా కలిసొస్తుంది. 7-3-1949లో పుట్టిన కేంద్ర మంత్రి గులాం నబీ అజాద్ ఆరోగ్య, సంక్షేమ మంత్రి. వీరు ఆలస్యంగా వివాహం చేసు కుంటే మంచిది. చిన్నవయసులో చేసుకున్న పెళ్లి నిలబడ్డం చాలామంది విషయంలో కష్టం. మరో ముఖ్య విషయం. వీరి భార్య వీరి మనోభావాల్ని అర్థం చేసుకొని సహకరించేదై ఉండాలి.లేని పక్షంలో ఆ పెళ్లి నిలబడ్డం కష్టం.

అనాధలకు, అభాగ్యులకు ఆశ్రయమిచ్చే ధర్మసంస్థల పట్ల సానుభూతితో ఉంటారు. అలాంటి సంస్థలకు తమవంతు ధనసాయం చేస్తారు. కళారంగంలో ఉన్నత స్థాయిలో ఉంటే తోటి పేద కళాకారుల్ని ఆదుకుంటారు. వారిలో ఉన్న ప్రతిభను ప్రోత్సహిస్తారు. ముఖ్యంగా చేతివృత్తి కళాకారుల్ని ప్రోత్సహించి, వారి కళా కృతుల్ని ప్రదర్శనలో పెట్టడానికి సాయమందిస్తారు.

కేతు, చంద్ర గ్రహాలు, మీనరాశి జలకలయిక కావడంతో, నేవీ, షిప్పింగ్, డ్రెడ్జింగ్, పోర్ట్, వాటర్, ఇరిగేషన్ రంగాల్లో ఉద్యోగాలు, ఎగుమతి దిగుమతి వ్యాపారాలు, విదేశాల్లో చదువులకోసం విద్యార్థుల్ని పంపే సంస్థలు, మెడికల్ కోర్సులు, మందుల తయారీ లాంటి వాటిలో ఉపాధి అవకాశాలొస్తాయి. జాతి సంక్షేమం కోసం ప్రయోజనాల కోసం కొంతమంది ఆత్మబలిదానాలు చేస్తారు. 16-3-1901 లో పుట్టిన అమరజీవి పొట్టిశ్రీరాములు ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఆమరణ నిరాహారదీక్షతో సాధించి అమరులయ్యారు. మరి కొంతమంది మత గురువులై ఆత్మ జ్ఞాన ప్రబోధంతో అశేష మానవాళికి మార్గదర్శకులై చరిత్రలో నిల్చిపోయి భగవంతుడిలా ఆరాధింపబడ్డారు. 25-3-44 బిసిలోపుట్టిన జగద్గురు ఆది శంకారాచార్యులు మనిషి జన్మము పరమార్థం మోక్షసాధన మాత్రమే అని నిరూపించి తన '32'వ ఏట హిమాలయాల్లో కేదారేశుడి ఆలయ ప్రాంతంలో మహనిర్యాణం చెందారు. శివైక్యమయ్యారు.

ఆర్థికంగా – స్వంత ఆలోచనతో చేసే ప్రయత్నాలు ఆర్థిక అనుకూలతనిస్తాయి. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ లాభిస్తాయి.

ఆరోగ్యంగా – మెంటల్ టెన్సన్ అనారోగ్యం కల్గిస్తుంది. నదీ, సముద్రతీర షికారు, నీటి పై ప్రయాణం లాంటివి. రిలీఫ్‌నిస్తాయి.

మార్చి నెలలో 8,17,26 శనిగ్రహ పుట్టిన తేదీ ఫలితాలు

మార్చి (మీనరాశి) లో గురు జలతత్వరాశిలో శనితోపాటు రాహుగ్రహం కూడా ఫలితాలనిస్తుంది. ఇవి చాలావరకు కర్మాధీనంగా ఉంటాయి. అయితే ఈ రాశిలో శని మిత్రగ్రహం శుక్రుడు ఉచ్ఛస్థితిలో ఉండడం కొంత ఊరట నిస్తుంది.

వీరు సీరియస్ మనస్తత్వాన్ని కలిగివుంటారు. సాధారణంగా ఇతరులతో కలవ డానికి ఇష్టపడరు. సుమారు 33,35 సం॥ వయసు వచ్చేవరకు, వీరిని అభివృద్ధిలోకి తీసుకొచ్చే గాడ్‌ఫాదర్లు ఉంటే తప్ప జీవితం కఠినంగా, కష్టాలమయంగా ఉంటుంది. ఆ తరువాత చెప్పుకోదగ్గ అభివృద్ధి, ముందడుగూ తప్పక కన్పిస్తాయి. అయితే అంతకు ముందు వీరు అధికంగా అపార్థం చేసుకోబడతారు. తమ మీద నిందలు వేసేవార్ని, దుష్ప్రచారం చేసేవార్ని ఎదుర్కొంటారు. ఇవి ముఖ్యంగా వీరివద్ద డబ్బు లేకపోవడం, ఆ కారణంవల్ల తమ పనుల్ని, పథకాల్ని ముందుకు తీసుకెళ్లలేకపోవడం, లేదా ఇతరులతో సంబంధ బాంధవ్యాలలో అపశృతులు దొర్లడం వల్ల వాళ్లు అపార్థం చేసుకోవడం లాంటి వాటివల్ల జరుగుతాయి. ఇంకా ఎన్నో రహస్యమైన ఈతి బాధల్ని, దుఃఖాన్ని, అపజయాల్ని ఎదుర్కోవలసి వస్తుంది. అయితే వీరఇ సహించే గుణం, దృఢ నిశ్చయం, కష్టపడే మనస్తత్వం వీరికి అండగా నిలుస్తుంది. చివరకు వీరు అనుకున్నది తప్పక సాధిస్తారు.

శనిభగవానుడు ఆయుష్షు కారకుడు. 8,17,26 తేదీలు ఆయనవి. ఈ తేదీల్లో పుట్టినవారు తాముచేసే పనుల్లో చాలా అప్రమత్తంగా ఉండాలి. లేనిపక్షంలో ఘోరాలు జరుగుతాయి. ఆ సినిమా ఒక వ్యక్తిని సూపర్ హీరోగా నిలబెట్టింది. ఆ హీరో పేరు నేడు తమిళనాడులో వరుస హిట్లతో ప్రకాశిస్తున్న అజిత్. అతడి తొలి చిత్రం. తెలుగుచిత్రం 'ప్రేమపుస్తకం' ఆ చిత్రం యంగ్ డైరెక్టర్ గొల్లపూడి శ్రీనివాస్ ప్రముఖ నటుడు గొల్లపూడి మారుతీరావు తనయుడు. ఆనాడు విశాఖపట్నం బీచ్‌లో ఈ చిత్రం షూటింగ్ జరుగుతోంది. ఇంతలోనే పెనువిషాదం. ఒకషాట్ నటీనటులకు వివరిస్తూ బీచ్ ఒడ్డున సముద్రంలో ఉన్న బండరాళ్ల మధ్య గొల్లపూడి శ్రీనివాసరావు బ్యాలన్స్ తప్పి పడిపోగా తలకు గాయమై ఆయన మరణించారు. గొల్లపూడి మారుతీ రావు దుఃఖాతిశయంతో ఆ చిత్రం పూర్తిచేసారు. అది విడుదలై విజయవంతమైంది. నటుడు అజిత్‌కు లైఫ్ ఇచ్చింది. కాని ఆ చిత్రానికి ప్రధాన కారకుడైన వ్యక్తి మాత్రం మిగల్లేదు. ఇదే సృష్టి విచిత్రం.

అలాగే వీరు మోయలేని బరువు బాధ్యతలు భుజాలమీదకు వచ్చిపడతాయి. వీరున్న స్థాయి, స్థానం నుండి క్రిందపడిపోకుండా ఉండడానికి చాలా శ్రమించాల్సి ఉంటుంది. దీనికి వీరి అసమర్థత కారణం కాకపోయినా, వ్యతిరేకమైన పరిస్థితుల ప్రభావానికి లోనకాకతప్పదు. దక్కాల్సిన ప్రసంశలు దక్కవు. లభించాల్సిన గుర్తింపు లభించదు. అయినా దుఃఖపడాల్సిన పనిలేదు. ఎందుకంటే కొంచెం ఆలస్యమైనా మీ పైవాళ్లుమిమ్మల్ని గుర్తిస్తారు. మీ శ్రమకు తగ్గ ఫలితం లభిస్తుంది. 26-3-

1965లో పుట్టిన కన్నడ సినీనటుడు ప్రకాష్‌రాజ్‌ను బాలచందర్‌కి సినీనటి పరిచయం చేసింది. బాలచందర్ 'మైడాస్‌టచ్' ప్రకాష్‌రాజ్‌కు కలిసొచ్చింది. చాలా బిజీగా మారాడు. ఎన్నోహిట్ చిత్రాల్లో నటించాడు.

ధీనంగా పెళ్లి సైతం వీరు తొందరపడి చేసుకోకూడదు. అది ఎంత ఆలస్యమైతే అంత మంచిది. చిన్నవయసులో పెళ్లి వీరికి పెనుభారమవుతుంది. ఎన్నో బరువు బాధ్యతలు వచ్చి మీద పడతాయి. వీరి భార్య అనుకూలంగా ఉండదు. రోగగ్రస్తం అయ్యే సూచనలధి కం. వీరిని అపార్థం చేసుకుంటుంది. ఎంతో సహించే గుణం, వేదాంత ధోరణి ఉంటే తప్ప పెళ్ళి వీరికి ఆనందకర అనుభవం కాబోదు. చేసుకున్న పెళ్లి విఫలమై రెండోపెళ్ళి జరిగే అవకాశాలధికం. సినీనటుడు ప్రకాష్‌రాజ్‌కు భార్యతో సరిపడక విడాకులిచ్చాడు. పంజాబీ కొరియోగ్రాఫర్ పోనీవర్మ అనే అమ్మాయిని రెండో పెళ్ళి చేసుకున్నాడు.

నేను 4-4-2011లో మాటివి వారి ప్రోగ్రాం 'ఇట్స్‌మైషో' ప్రకాష్‌రాజ్ ఏంక రింగ్‌లో పద్మాలయా స్టుడియో, హైద్రాబాద్ షూటింగ్‌లో పాల్గొన్నప్పుడు ఒక విచిత్ర విషయం విన్నాను. ఆయన వ్యక్తిగత సహాయకులు ఏడుమంది విశ్వాసపాత్రులు ఆయనకున్నట్టు అన్ని ఎ టు జడ్ విషయాల్లో వారు సిన్సియర్ సేవ చేస్తున్నట్లు వారి కోసం ఆయన 7 త్రి బెడ్‌రూం అపార్ట్‌మెంట్‌లు కట్టి వారి భార్యలపేరు మీద రిజిస్ట్రేషన్ చేసినట్టు. ఇది నిజమని నమ్ముతున్నాను. ఇది శనిదేవుడు విపరీతంగా మెచ్చే అంశం. అందుకే ఆయన అవకాశాలు వెల్లువ రోజు రోజుకు విస్తరిస్తుంది. అధికమవుతుంది. 'సింగం' బాలీవుడ్ సినిమాలో, హీరో అజయ్‌దేవగన్‌కు ఆపోజిట్‌గా విలన్‌రోల్ చేసి, అక్కడా క్రేజ్ సంపాదించుకున్నాడు. ఒక రోజంతా వారితో 'ఇట్స్ మై పోగ్రాం' షూటింగ్‌లో పాల్గొన్నాను. నాలో ఉన్న న్యూమరాలజీ ప్రతిభను ఆయన ఎంతో ప్రశంసించారు. 'సంఖ్యాశాస్త్రంలో జగదేకవీరుడనే' కితాబిచ్చారు. ఏడు భాషల్లో వారికి కమాండ్ వుంది. ఆ పోగ్రాంలో ఎపిసోడ్ విజేతగా ముప్పైవేల కేష్ ప్రైజ్ ఆయన చేతల మీదుగా అందుకోడం మర్చిపోలేను.

ఆర్థికంగా - డబ్బు దాచుకోవడానికి ప్రాముఖ్యత ఇవ్వాలి. విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేయడం చాలా ఆర్థిక కష్టాల్ని తీసుకువస్తుంది.

ఆరోగ్యంగా - విచారం, ఆందోళ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. జలుబు, రక్త ప్రసరణ దోషాలు, కాళ్లలో వ్యాధి ఇబ్బంది పెడతాయి.

మార్చినెలలో 9,18,27 కుజ గ్రహ పుట్టిన తేదీ ఫలితాలు

మార్చినెల (మీనరాశి) అధిపతి గురుగ్రహానికి కుజుడు స్నేహగ్రహం. ఈ రాశిలో ఉండే నీటితత్వానికి గాని, బుధ నీచస్థితి, శుక్ర ఉచ్ఛస్థితికి గాని కుజుడి అగ్నితత్వం సరిపడదు. అందువల్ల ఈ రాశిలో వీరి ఫలితాలు శుభాశుభ మిశ్రమంగా ఉంటాయి. వీరి ఆరోగ్యం బాగుంటుంది. అయితే జీవితంలో జరిగే పలు పరిణామాలపై పోరాటతత్వం అలవడుతుంది.

వీరికి తొందరపాటు అధికం. వీరి చేతలు సైతం అలాగే ఉంటాయి. ఏదో ఒక వృత్తిలో, ఉద్యోగంలో, ఇమడలేరు. ప్రభుత్వ ఉద్యోగమైతేనే నిలకడగా చేస్తారు. అనాలోచితంగా కొత్త స్కీమ్‌ల వెంట పరుగెడతారు. వీరు చిన్న చిన్న విషయాలకే హర్ట్ అవ్వడం, కోపగించుకోడం మానాలి. తమతో పనిచేసే వారితో సహనంగా ఉండాలి.

డబ్బు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోరు. స్పెక్యులేషన్‌కి రాష్‌గా దిగుతారు.నష్టాల్ని చవిచూస్తారు. ఫలితంగా ఆర్థికబాధల్ని అనుభవిస్తారు. జీవితంలో ఎదురైనా దురదృష్టాన్ని ఒకస్థాయి వరకు ధైర్యంతో ఎదుర్కొంటారు. కాని అదే ధైర్యాన్ని కొనసాగించలేరు. అనాలోచితంగా తొందరపడి చేసే పనులపట్ల తీరు బాటుగా పశ్చాత్తాప పడతారు.

వీరిలో కొంతమందికి రహస్య శత్రువులుంటారు. చెప్పుకోదగిన హాని కలిగిస్తారు.వీర మీద చెడువదంతులు వ్యాపింపచేస్తారు. వీరిపై అధికారులకు ఫిర్యాదు లేఖలు వ్రాస్తారు. వీరి ప్రమేయం ఉన్నా లేకపోయినా కోర్ట్‌లకు పరిగెట్టేట్లు చేస్తారు. అలాగే వ్యాపారాలుచేసేటప్పుడు పార్టనర్స్‌తో చాలా జాగ్రత్తగా ఉండాలి. లేనిపక్షంలో వ్యాపారంలో వచ్చే ఇబ్బందులకు నష్టాలకు వీరిని బాధ్యుల్ని చేస్తారు.

వీరికి అధికంగా కలిసొచ్చే రంగం పోలీస్ డిపార్ట్‌మెంట్. ఐపిఎస్ నుండి కానిస్టేబుల్ పోస్టువరకూ అర్హత, అదృష్టం బట్టి ఏదైనా లభించ వచ్చు. తర్వాత ఆప్షన్ ఆర్మీ, సెకండ్ లెఫ్టినెంట్ నుండి సిపాయి వరకూ, నెక్ట్స్ ఇండియన్ నేవీ. సబ్ లెఫ్టినంట్ నుండి సైలర్ వరకూ రక్షణరంగాల్లో ఉద్యోగాలు వరిస్తాయి. ఎదిగే అవకాశాలూ అద్భుతంగా ఉంటాయి.

కొంతమందికి రాజకీయరంగం కలిసొస్తుంది. ఒక్కోసారి ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి వరకూ ఈ యోగం ఉంటుంది. చేసుకున్న వారికి చేసుకున్నంత మహానుభావా అన్నారు. 27 మార్చిలో పుట్టిన యూడ్యూరప్ప కర్ణాటక ముఖ్యమంత్రి నవుతానని కలగనలేదు. 18-3-1953లో పుట్టిన దేవేంద్రగౌడ్ ఎంఎల్ఏ అవుతా ననుకోలేదు. 18 మార్చిలో పుట్టిన యుఎస్ ప్రసిడెంట్ క్లెవిలేండ్ అమెరికా అధ్యక్షుడి నవుతానని భావించలేదు.కాని అవన్నీ నిజంగా జరిగాయి. గత దేవాదాయశాఖ మంత్రి సి.రామచంద్రయ్య 27 మార్చిలో పుట్టారు.

మరికొందరికి సినీఫీల్డ్ సిరులపంట పండిస్తుంది.18-3-1938లో పుట్టిన సుప్రసిద్ధ బాలీవుడ్ హీరో శశికపూర్, ఆర్‌కె ఫిలిం స్టూడియో అధినేత చిత్ర నిర్మాత, దర్శక హీరో రాజ్‌కపూర్ కు స్వయంగా సోదరుడు. 27-3-1985లో పుట్టిన యువ టాప్‌హీరో రాంచరణ్ తేజ మెగాస్టార్ చిరంజీవి తనయుడు, నటవారసుడు.

వీరు ఉన్నత స్థానాల్లో ఉన్నవారితో అవలీలగా స్నేహాలు చేస్తారు. తమ కన్నా తక్కువ వారిని నెగ్లెట్ చేస్తారు. ఫలితంగా వారితో విరోధం. సినీ, రాజకీయరంగాల్లో,

ఈ ధోరణి మంచిదికాదు. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఇబ్బదిముబ్బడిగా సంపాదిస్తారు.

ప్రేమ విషయంలో ఎన్నో కష్టనష్టాల్ని, నిరాశా నిస్పృహల్ని ఎదుర్కొంటారు. ప్రేమ జడిలో అనర్హుల్ని ప్రేమిస్తారు. భార్యా పిల్లలతో కూడా మనస్పర్ధలు, గొడవలు వస్తాయి.

త్రాగుడు, డ్రగ్స్, స్త్రీ వ్యసనాలకు దూరంగా ఉండాలి. డబ్బు విషయంలో పొదుపుగా ఉండాలి. పరిశ్రమలు పెట్టి,వ్యాపారాలు చేసి ధనవంతులైతే తమ ప్రవర్తనతో ఇతరుల్ని బాధపెట్టి శత్రువులుగా మార్చుకో కూడదు. అప్పుడు అందరిలాగే వీరు కూడా మంచి సక్సస్‌ఫుల్ జీవితాన్ని అనుభవించగలుగుతారు.

ఆర్థికంగా – ప్రస్తుతం బాగానే ఉంటుంది. వృద్ధాప్యానికి డబ్బు దాచుకోవాలి. ప్రభుత్వ బాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు మంచివి.

ఆరోగ్యంగా – తిండి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. లివర్, కిడ్నీ, ప్రేగుల్లో సమస్య, గుండె బలహీనం, ఆపరేషన్ల అవసరం రావొచ్చు.

ఏప్రెల్ నెల (మేషరాశి)(కారకత్వం: రాజకీయాధికారం, విజయం)

ఏప్రెల్ నెలలోపుట్టిన వారికి మేషరాశి ఫలితాలు వర్తిస్తాయి. రాశుల్లో సూర్య గమనం ఈ రాశినుండి ప్రారంభమవుతుంది. ఈ రాశి అధిపతి కుజుడు. ఇది కుజుడి మొదటి ఇల్లు. ఈ రాశిలో ఆయనది అగ్నితత్వం. ఈ రాశిని సుసంపన్నం చేస్తున్నది, అధిక శుభయోగాల్ని కలిగిస్తున్నదీ గ్రహరాజైన సూర్య ఉచ్చస్థితి. సూర్యపుత్రుడైన శనిది ఈ రాశిలో నీచస్థితి. కుజుడు యుద్ధవీరుడు. ఆయనను సర్వ సైన్యాధిపతితో పోలుస్తారు.

ఈ రాశిలో సూర్య, కుజ గ్రహ సంయోగం అత్యంత ఫలదాయకం. ఇది చక్రవర్తి, సర్వసైన్యాధిపతి ఐకమత్య బలం. అందుకే అదిగొప్ప రాజకీయ యోగాలు వీరిని వరిస్తాయి. అతి సామాన్యులు దేశ ప్రభువులయ్యే చిత్రమైన యోగాలు ఈ రాశి ప్రత్యేకత. ఈ రాశిలో పుట్టినవరిలో అధికశాతం అదృష్టవంతులే. కాని దాన్ని నిలబెట్టుకునే కిటుకులు వీరికి తెలిసి ఉండాలి. ముఖ్యంగా నియంతృత్వం, ప్రజా హింస, నిరంకుశత్వం, దుందుడుకు నిర్ణయాలు, అధికారమదం స్త్రీ, వాంఛ, తన శక్తిని అతిగా బేరీజు వేసుకోడం లాంటివి. అందలం ఎక్కిన వీరిని పడగొట్టే శస్త్ర అస్త్రాలు.

బాల్యంలోనూ, యుక్తవయసు ప్రారంభంలోనూ వీరు అందరి సామాన్యుల్లాగే ఉంటారు. కాని 18,19,27,28,36,37 ఏళ్ల వయస్సు వీరికి వచ్చినప్పుడు వీరి పరిస్థితులు మారతాయి. అప్పటిదాకా 'జీరో'లుగా ఉన్నవీరు ఆకస్మికంగా హీరో లవుతారు. రాజకీయాల్లోకి దూసుకువస్తారు. ఉన్నత పదవుల్లోకి ఎగబ్రాకుతారు. ఈ గోత్ర్ ట్రెమండస్‌గా ఉంటుంది. ఈ ఉన్నత యోగాలు. జీవితమార్పులు వీరు

సైతం ఊహించలేదు. ఒక్క రాజకీయ యోగమే కాదు. సినీ యోగమైనా అంతే. జ్యోతిష, విద్యాయోగాలైనా అంతే. ఉద్యోగ యోగాలదీ ఇదే కథ. ఇంత అత్యున్నత ఫలితాల్నిచ్చే మరోరాశి ఏదీలేదు. సుదీర్ఘకాలం దీక్షతో పుట్టిన తేదీలమీద, పుట్టిన నెలలమీద, ఆధారసంఖ్యలమీద,నామ ఫలితాల మీద పరిశోధనలు చేసిన వ్యక్తిగా చెబుతున్నాను. నా మాటల్ని ప్రమాణంగా తీసుకోవచ్చు. 1-31 సంఖ్యాతేదీల్లో ఏ సంఖ్యలో పుట్టామని కాదు. ఏప్రెల్ నెలలో పుట్టాడా లేదా అనేది ప్రధానం.

నిరంకుశులైన రష్యా జార్ చక్రవర్తుల మీద తిరగబడి, గొప్ప ప్రజావిప్లవం తీసుకొచ్చి రాజరికాన్ని గద్దెదింపి కమ్యూనిస్ట్ పాలనను ప్రవేశపెట్టిన ఘనత 10-4-1870లో పుట్టిన లెనిన్‌ది. ఒక సామాన్య సిపాయిగా చేరి, ఒక రాజకీయ (బాత్) పార్టీపెట్టి ఇరాక్ దేశాధ్యక్షుడైన సద్దాం హుస్సేన్ 28-4-1937లో పుట్టాడు. ఒకచిన్న ఆర్మీ ఆఫీసర్ ఆదేశ అధ్యక్షుడై, నిరంకుశనాజీ పార్టీ స్థాపించి, లక్షలమంది యూదుల్ని కాన్సట్రేషన్ కాంపులకు తరలించి, గేస్ చాంబర్లలో విషవాయువులు వదలి అమానుషంగా వారిని చంపి, యుద్ధ పిపాసతో రెండో ప్రపంచయుద్ధానికి కారకుడైన జర్మనీ అధ్యక్షుడు హిట్లర్ 20-4-1889లో పుట్టాడు. ఒక సామాన్య రైతుబిడ్డ రాష్ట్రముఖ్యమంత్రై, తొమ్మిదేళ్ల సుదీర్ఘకాలం పరిపాలిస్తాడని ఎవరూహించారు? ఆ ఘనత 20-4-1950లో పుట్టిన నారా చంద్రబాబునాయుడుగారిది. నవభారత రాజ్యాంగ నిర్మాత, దళిత జాతి ఆశాజ్యోతి డా. అంబేద్కర్ 14-4-1891 లో పుట్టిన మహనీయుడు.

మతపరంగా చూస్తే మహమ్మద్ ప్రవక్త (20-4-571), జైన మహావీరుడు (12-4-599బిసి) రామానుజాచార్యులవారు (4-4-1017), గౌతమబుద్ధుడు (14-4-623బిసి) '28'వాటికన్ పోప్ బెనడిక్ట్ -16 (16-4-1927) లాంటి గొప్ప మానవతా వాదులకు ఎవరు సాటిరాగలరు?

ఇక సినీరంగ విజయం! సినీహీరోయిన్ సమంత (28-4-1987), అజయ్ దేవగన్ (2-4-1969) జయప్రద (3-4-1962) ప్రభుదేవా (3-4-1973) తమన్ (21-4-1983) సిమ్రన్(4-4-1976), బాబూమోహన్ (14-4-1952) ఎస్.జానకి (23-4-1938) కన్నడ కంఠీరవ రాజకుమార్ (24-4-1929) రాం గోపాల్‌వర్మ (7-4-1962) జాకీచాన్ (7-4-1954) అల్లు అర్జున్ (8-4-1983) లాంటి వారెందరో.

క్రీడారంగంలో అంజుబేబి జార్జి (19-4-1977) సచిన్ టెండూల్కర్ (24-04-1973) లాంటి మెరుపులున్నాయి. ఇక వీరెవరైనా, ఏం చేసినా రాజకీయ టచ్ ఏర్పడ్డం కూడా ఆశ్చర్యమే. గౌతమబుద్ధుడు పూర్వాశ్రమంలో ఒక రాజ్యానికి యువరాజు. బాబూమోహన్ గతంలో టిడిపి కార్మికమంత్రి. జయప్రద రాంపూర్ ఎం.పి. సచిన్ రాజ్యసభ ఎం.పి. అత్యుత్తమ ఉన్నత భారతరత్న అవార్డు తృటిలో తప్పింది. ఈ రాశిలో డా. అంబేద్కర్ గారికి గతంలో భారతరత్న సత్కారం లభించింది.

వీరికి అత్యుత్తమ పీరియడ్ అనేది ఒకటుంటుంది. అది వీరి పాలిటి స్వర్ణ యుగం. ఒక అత్యుత్తమ గోల్డెన్ ఛాన్స్, ఎంతో ఎత్తుకు ఎదుగుతారు. గొప్ప యోగాల్ని, కీర్తి ప్రతిష్టల్ని అందుకుంటారు. అత్యుత్తమ పదవులు అధిరోహిస్తారు. కాని క్రమేణా వీరు ఎందుకు క్రిందకు దిగజారిపోతున్నారు? ఈ సూర్యుడైతే ఉచ్చస్థితిలో వీరిని ఆకాశమంత ఎత్తుకు తీసుకువెళ్తున్నాడో అదే సూర్యతనయుడు శని అంతకన్నా నిశితంగా వీరిని గమనిస్తూ, వీరి యోగాల్ని నీచస్థితిలో పడగొడ్తున్నాడు. సూర్యుడికి, కుజుడికి శని శత్రువని తెల్సుకోవాలి.

ఏప్రిల్ నెలలో పుట్టిన వారు తమ యోగాలు పతనం కాకుండా నిలబడాలంటే సంఖ్యా జ్యోతిష విద్యా పరిపూర్ణులైన న్యూమరాలజీ లబ్ధ ప్రతిష్ఠుల్ని సంప్రదిస్తే ఎంతో మేలు జరుగుతుంది. నన్ను సంప్రదించినా సాయం చేయగలను.

ఏప్రిల్‌లో 1,10,19,28 సూర్యగ్రహ పుట్టినతేదీ ఫలితాలు

ఏప్రిల్‌నెల (మేషరాశి) కుజగ్రహానికి చెందిన అగ్నితత్వపురాశి. ఈ రాశిలో సూర్యుడిది ఉచ్చస్థితి. ఈ కారణంవల్ల సూర్యుడి మంచి, అదృష్టయోగాలు వీరందుకుంటారు. ఈ రాశిలో శనిది నీచస్థితి. ఆ విషయం కూడా వీరు గుర్తు పెట్టుకోవాలి.

యుక్తవయసు వచ్చే వరకు వీరిలో అన్ని గుణాలు అణగారి ఉంటాయి. వీరి 18,19,27,28 ఏళ్ల వయసు నుండి వీరి అభివృద్ధి, సృజనాత్మకశక్తి, పధకాలు, నిర్భయం, పట్టుదల మొ॥ పడగ విప్పుతాయి. వీరిలో గొప్ప కోరికలుంటాయి. తమ బంధువుల కన్నా స్నేహితులకన్నా పై మెట్టుకు ఎదుగుతారు. కుటుంబంలో తమకంటూ గుర్తింపును, పేరును పొందుతారు. 19 ఏప్రైల్ విజయమ్మ పుట్టినతేదిగా పత్రికల్లో వచ్చింది. మొన్నటి వరకు ఆమె ఒక ముఖ్యమంత్రి భార్యామణి. పరిస్థితుల కారణంగా ఆమె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవాధ్యక్షురాలయ్యారు. అంతకు క్రితం ఎమ్మేల్యే అయ్యారు. ఇదొక అనూహ్యమార్పు.

వీరిలో ఎవరి సహకారం లేకుండా ఒన్‌మేన్ షోలా ఎదిగివారు కొందరుంటారు. తమను ఎవరు అడ్డుకున్నా సహించరు. తమస్వంత ధోరణినే అనుసరిస్తారు. ఫలితంగా చాలామంది శత్రువుల్ని ఏర్పర్చుకుంటారు. వీరిని తాము నిర్ణయించుకున్న మార్గంలోనే వెళ్లనివ్వాలి. అభ్యంతర పెట్టకూడదు. అలాంటి వారిపట్ల వీరెంతో దయగా ఉంటారు.

రాజకీయాల్లో రావడానికి ఈ నెలలో 1,10,19,28 తేదీలు స్వాగతద్వారం లాంటివి. నాకు తెలిసి 01 ఏప్రిల్‌లో పుట్టిన ఒకవ్యక్తి లిక్కర్ కింగ్. అకస్మాత్తుగా రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మేల్యే అయ్యారు. అక్కడా ఓ వెలుగు వెలిగారు. ప్రభుత్వంలో చక్రం తిప్పారు. రాజకీయాల్లోకి రాకముందు వీరు ఏమైనాకావొచ్చు. ఏదనా చేయవచ్చు. కాని రాజకీయాల్లోకి వస్తే మాత్రం ప్రకాశిస్తున్నారు. అలాంటి 19 ఏప్రిల్‌లో పుట్టిన ఎం.పి.గారొకరు. ఇద్దరిదీ విశాఖపట్నమే.

సూర్యుడు సాధారణంగా ఉష్ణగ్రహం. మేషరాశి కుజుడిది కూడా అగ్నితత్వం. ఆ కారణంగా వీరిలో సెక్సువల్ ఫైర్, కామవాంఛ ఎక్కువ. పరాయిస్త్రీలతో సంబంధాలు అధికంగా ఉంటాయి. వీరికదో గొప్ప బలహీనత అవుతుంది.

చాలామంచి సక్సస్‌ఫుల్ వ్యాపారవేత్తలు, సినీతారలు, క్రీడాకారులు, డాక్టర్లు, సాహిత్యవేత్తలు ఈ గ్రహ కాంబినేషన్లో పుట్టారు. 19-4-1957లో పుట్టిన ముఖేష్ అంబానీ కోటీశ్వరుడు. 10 ఏప్రిల్‌లో పుట్టిన హాలీవుడ్ ప్రముఖ విలన్ ఒమర్ షరీఫ్ ఇందుకు ఉదాహరణలు.

శని నీచస్థితివల్ల చాలామంది జీవితంలో ప్రేమాప్యాయతల కోసం తపిస్తాను. తమ మనస్తత్వానికి సరిపడే జీవిత భాగస్వామి లభిస్తే తప్ప వారితోనూ గొడవలు తప్పవు. ఇంటిలోని వ్యక్తులతో, భార్యాబిడ్డలతో విరోధం తెచ్చుకొని మనశ్శాంతిని కోల్పోతారు.

పోలీస్, మిలట్రీ, నేవీ లాంటి రక్షణ రంగాల్లో చాలామంది టాప్ పొజిషన్లో ఉంటారు. చిన్నస్థాయి ఉద్యోగులు ప్రయత్నిస్తే, ఆఫీసర్లవుతారు. యంత్ర విభాగాలు, మెకానికల్ ఇంజనీర్, ఆర్మమెంట్ మెకానిజం లాంటి రంగాలు మంచి అభివృద్ధినిస్తాయి. మంచి క్రీడాకారులవుతారు. వీరు గన్, రైఫిల్, రివాల్వర్, ప్రేలుడు పదార్థాలు, అగ్ని, వాహనాల ఏక్సిడెంట్లలాంటి వాటిపట్ల జాగ్రత్తగా లేకపోతే ప్రమాదాలకు గురవుతారు.

చరిత్రలో పెద్ద డిసాస్టర్‌గా మిగిలిపోయిన టైటానిక్ షిప్ 10-4-1912న తన ప్రయణాన్ని ప్రారంభించి 14-4-1912న కేవలం 4 రోజుల వ్యవధిలో మంచు కొండను ఢీకొని ముక్కలై మునిగిపోయి వందలాది మంది జీవితాల మీద మృత్యుగీతం రచించింది. అగ్నిరాశైన మేషరాశిలో నీటి ప్రయాణం ప్రమాద హేతువని వారికి తెలీదు.

ఆర్థికంగా – ఎత్తుపల్లాలు అధికం. అప్పుడే రిచ్. అప్పుడే పూర్. డబ్బు బాగా వస్తున్నప్పుడే దాచుకోవాలి. ఎప్పుడూ రోజులు ఒకేలా వుండవు. ఆరోగ్యంగా – మితాహారం, హాట్‌డ్రింక్స్‌కు దూరం. బ్లడ్‌ప్రెషర్, హార్ట్ ఎటాక్,పెరాలసిస్ స్ట్రోక్ ఎల్ల ప్రమాదాల అవకాశం ఉంది.

ఏప్రిల్‌లో 2,11,20,29 చంద్రగ్రహ పుట్టినతేది ఫలితాలు

ఏప్రిల్ నెల (మేషరాశి) కుజుడి అగ్నితత్వపురాశి, ఈ నెలలో చంద్ర సంఖ్యల్లో పుట్టిన వారి మీద చంద్ర, కుజ, సూర్య, శని,వైబ్రేషన్లుంటాయి. ఈ నవగ్రహ కలయికవల్ల అనుకూల, ప్రతికూల పరిస్థితులు రెండూ ఉంటాయి.

స్వంత, అసాధారణ ఆలోచనా ధరణి, సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం వీరి ఎస్సెట్‌లైతే వివాదాస్పదమైన మనస్తత్వం, స్త్రీలపట్ల విపరీత ఆసక్తి, వ్యసనం, తమకు తోచిందే కరక్టని అనుచిత పనులు చెయ్యడం వీరి నెగిటివ్ క్వాలిటీ.

తాము చేసే పనులమీద ఆంక్షల్ని, ఆ పనిలో తాము బంధింపబడడాన్ని వీరుహించరు. తిరగబడతారు. తాముచేసే పనిలో స్వేచ్ఛాపూరితమైన వాతావరణం కావాలి. తమను కంట్రోలు చేసేవారు ఉండకూడదు. ఫలితంగా నియమ నిబంధన లతో కూడిన ఉద్యోగ జీవితంలో చాలామంది ఇమడలేరు. స్వంత వృత్తి వ్యాపారాల వైపు మొగ్గు చూపుతారు.

నటన, రచన, సమాజం, శిల్పం, రాజకీయం, జ్యోతిషంలాంటి అన్ని రంగా ల్లోనూ తమ అభిరుచిని బట్టి ఎన్నుకున్న రంగంలో వీరు రాణిస్తారు. అయితే ఈ రాణింపు తొలినాళ్లలో ఉండదు. 20ఏళ్ల వరకు జీరోలుగా కనిపించేవీరు ఆ తరువాత అనుహ్యంగా హీరోలవుతారు. 25,28,29 ఏళ్ల వయసు వీరికి టర్నింగ్ పాయింట్ అవుతుంది. సాధారణంగా అమావాస్య చంద్రుడికి, పౌర్ణమి చంద్రుడికి చాలా తేడా ఉంటుంది. యవ్వనం రానంత వరకు వీరిది అమవాస్య. వచ్చిన తరువాత పౌర్ణమి.

20-4-1889లో పుట్టిన అడాల్ఫ్ హిట్లర్ సామాన్య చిన్న ఆర్మీ ఆఫీసర్ స్థాయినుండి జర్మనీ అధ్యక్షుడి స్థానానికి ఎదిగాడు. ఎనలేని నియంతృత్వ ధోరణి, యుద్ధ పిపాసతో ప్రపంచాన్ని గడగడలాడించాడు. అనారోగ్యంతో ఉన్న తన తల్లి మృతికి ఒక యూదువైద్యుడు కారణంగా భావించి దారుణ మారణకాండకు తెగబడ్డాడు. లక్షలాది యూదుజాతీయుల్ని కాన్సట్రేషన్ కాంపులలో బంధించి, గేస్ ఛాంబర్లలో విషవాయవులు వదిలి చంపించాడు. రెండవ ప్రపంచ యుద్ధంలో చెలరేగిపోయి, రష్యా, అమెరికాల మీద యుద్ధం ప్రకటించాడు. ఇంతవరకు సూర్య ఉచ్చస్థితి ఇతడ్ని కాపాడింది. ఆ తరువాత శని నీచస్థితి ప్రారంభమైంది. యుద్ధంలో పరాజి తుడై ఆ పరాభవం తట్టుకోలేక ముందు విషం మ్రింగి ఆ తరువాత రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఒక గొప్ప నియంత అలా కాలగర్భంలో కలసి పోయాడు.

ప్రముఖ చిత్రకారుడు రాజారవివర్మ (29-4-1849), సినీ రచయిత మహరధి (20-4-1930) సినీతార అంజలాజవేరి (20ఏప్రిల్) అజయ్‌దేవగన్ (2-4-1969) అలనాటి హిందీ గాయకుడు సైగల్ (11-4-1904) లాంటి కళా కారులు, సినీరంగ ప్రముఖులు ఈ కాంబినేషన్‌లో జన్మించారు. గాంధీజీ భార్య కస్తూరిభా గాంధి 11-4-1869లో సంఘ సంస్కర్త జ్యోతిరావుపూలే 11-3-1827లో జన్మించడం విశేషం.

వీరు పరాయిస్త్రీలతో పెట్టుకొనే అక్రమ సంబంధాల కారణంగా, జీవనోపాధిని, సంపదను, పేరు ప్రఖ్యాతుల్ని కోల్పోతారు. గృహ జీవితం కల్లోలం అవుతుంది. జీవిత భాగస్వామికి, పిల్లలకు శత్రువులవుతారు. వృద్ధాప్యంలో ఈ ప్రభావం నరకాన్ని చూపిస్తుంది.

ఒక పోలీస్ బాస్‌గా, ఆర్మీ కమాండర్‌గా, పొలిటికల్ హెడ్‌గా బ్రహ్మాండంగా రాణిస్తారు. వీరు తమక్రింద వార్ని శాసిస్తారు. డామినేట్ చేస్తారు. మాటల్లో, చేతల్లో,

వ్రాతల్లో ఫోర్స్‌పుల్‌గా ఉంటారు. ప్రజా సమూహాల్నిగాని, వ్యాపారాల్నిగాని, పరిశ్రమని గాని సమర్థంగా మేనేజ్ చేస్తారు. తమ ఆలోచనలకూ, స్వంత పధకాలకు మంచి పేరు పొందుతారు.

ఏప్రిల్‌లో 3,12,21,30 గురుగ్రహ పుట్టినతేది ఫలితాలు

ఏప్రిల్ (మేషరాశి) అధిపతి అంగారకుడికి గురువు మంచి మిత్రుడు. ఉచ్ఛస్థితిలో ఉండే సూర్యుడూ నేస్తమే. ఆ కారణంగా ఈ గురుసంఖ్య జాతకులకుగొప్ప కోర్కెలు. ఆ కోర్కెల్ని సాఫల్యం చేసుకునే గొప్పశక్తి, పట్టుదల, ఏది చేసినా దక్కే విజయం ఈ గ్రహ కాంబినేషన్ ప్రత్యేకతలు.

తాము చేపట్టిన వృత్తి, పదవి ఏదైనా అధికారం వీరిదే అవుతుంది. తమ అభిప్రాయాల్లో నిర్దిష్టంగా ఉంటారు. ఇతరులపై అధికారం చెలాయిస్తారు. ఒక్కోసారి నియంతలనిపించుకుంటారు. ఆర్గనైజేషన్‌లోనూ, మేనేజ్‌మెంట్‌లోనూ ఇతరుల్ని కంట్రోల్ చేయడంలోనూ వీరిదే పైచేయి. పనిలోనూ సమయ పాలనలోనూ కఠినంగా ఉంటారు. వీరు న్యాయరంగంలో ఉన్నా అంతే, అవసరమైతే బంధుత్వాలను ప్రక్కన పెడతారు. అందరికీ ఆదర్శంగా రోల్ మోడల్‌గా ఉండాలనుకుంటారు.

వీరికి అతిశక్తివంతమైన మిత్రులు ఎలాఉంటారో, శత్రువులూ అలాగే ఉంటారు. తాము చాలా స్వేచ్ఛా పూరితంగా ఇచ్ఛానుసారం ప్రవర్తిస్తారు. ఒకరి ప్రశంసల్నిగాని, ఒకరికి పేవర్ చేయడాన్ని గాని ఇష్టపడరు.

కుటుంబ జీవితంలో సైతం ఇంటికి వీరే హెడ్‌గాఉండాలి. వీరే మాటే చెల్లాలి. లేని పక్షంలో ఆ ఇంటిలో ప్రశాంతత ఉండదు. చెప్పుకోదగ్గ సంఘర్షణా వాతావరణం ఇంట్లో నెలకొంటుంది. వీరు చాలా సౌకర్యవంతమైన జీవితాన్ని అనుభవిస్తారు. ఎన్నో ఆక్సిడెంట్లను ప్రమాదాన్ని తప్పించుకుంటారు.

ఏ రంగంలో ఉన్నా ప్రకాశిస్తారు. తాముపుట్టిన తెగకు, కులానికి వన్నె తెస్తారు. ప్రముఖ పదవుల్లో ఉన్నవారి సహకారం పొందుతారు. అదేసమయంలో మూర్తీభవించిన మానవత్వంతో ఆర్తులపట్ల, పేదల పట్ల దయార్ద్ర, హృదయులై ఉంటారు. బాధ్యతాయుతమైన ప్రభుత్వ పదవుల్లో ఉంటారు. ఇక పోలీస్, ఆర్మీ, నేవీ రంగాలైతే చెప్పనక్కరలేదు. ఎక్కడా వీరి ప్రమోషన్లు ఆగవు. ఉన్నత పదవులు, గౌరవాలు వీరిని అనుసరిస్తూ వస్తాయి. తొలి ఇండియన్ ఆర్మీ ఫీల్డ్ మార్షల్ మనేక్‌షా (03 ఏప్రిల్) ఇందుకో ప్రముఖ ఉదాహరణ.

న్యాయరంగంలో ఉన్నవారు మంచి ప్రతిభగల న్యాయవాదులూ, న్యాయ మూర్తులూ అవుతారు. ఒకేసారి రెండు వృత్తుల్ని హేండిల్ చేసే ప్రతిభా పాటవాలు వీరిలో ఉంటాయి. మున్సిపల్ పదవుల్లో కూడా వీరి ట్రెండ్ కొనసాగుతుంది.

సైన్స్, సాహిత్యం, సినీరంగం, రాజకీయరంగం, విద్యారంగం, ఆధ్యాత్మిక రంగం, బ్యాంకింగ్ రంగం, ఇలా ప్రజల కవసరమయ్యే ఏ వృత్తిలోనైనా వీరు రాణి

స్తారు. ప్రజలతో మమేకమవుతారు. 3-4-1962లో పుట్టిన ప్రముఖ అందాల నటి జయప్రద తన నటనతో నృత్యాలతో వెండితెరపై ప్రేక్షకుల్ని ఉర్రూత లూగిం చారు. రాజకీయాల్లో ప్రవేశించి ఎంపిగా లోక్‌సభలో అడుగుపెట్టారు. 3-4-1955 లో పుట్టిన బహుభాషా గాయకుడు హరిహరన్ తన పాటలతో అందర్నీ మెప్పించాడు. బాటా చెప్పుల మూలఅధినేత బాటా (3-4-1876) చెప్పులు జగత్ ప్రసిద్ధం.

ఎన్నిరంగాల్లో విజయం సాధించినా వీరి కుటుంబ జీవితం తరచు కల్లోలమవు తూనే ఉంది. ఆకర్షణ లేదా తొందరపాటు తనంతో చేసుకున్న పెళ్లి వీరిని అపకీర్తి సుడిగుండాల్లోకి నెడుతునే ఉంది. వీరు రాంగ్ పర్సన్‌నువివాహం ఆడుతున్నారు. ఈ మైసన్ పాయింట్‌ను వీరు తప్పనిసరిగా సరిదిద్దుకోవాలి. ఒక సినీ నిర్మాతతో జయప్రద వివాహం ఆమెకు కలిసిరాలేదు. సినీనటి నయనతారతో ప్రేమలో పడి ప్రభుదేవా (3-4-1973) భార్య రమాలత్‌తో గొడవతెచ్చుకొని, చివరకు ఆ ప్రేమ నుండి బయటపడ్డాడు. ఇలాంటి విషయాల్లో వీరికి చిత్రంగా '3' వ సంఖ్య కలసి రావడం లేదు.

ఆర్థికంగా - నిలకడగా ఉండదు. కొంతకాలం మంచి ధన సంపాదన, మరి కొంతకాలం ధనం లేకపోవడం, సంపాదించినపుడే తెలివితో దాచుకోవాలి.

ఆరోగ్యంగా - జ్వరాలు, ఒంటిమీద సెగడ్డలు, నోరు, ముక్కు, చెవి, గొంతు రోగాలు రావచ్చు. ఆక్సిడెంట్లు, శత్రువుల దాడి జరిగే అవకాశముంది.

ఏప్రిల్‌లో 4, 13, 22,31 రాహు గ్రహ పుట్టినతేది ఫలితాలు

ఏప్రిల్ (మేషరాశి) కుజగ్రహం పాజిటివ్ ఇల్లు. అగ్నితత్వం కలది. సూర్యగ్రహ ఉచ్చస్థితి. శని గ్రహ నీచస్థితి ఇక్కడ స్వాభావికం. ఇక్కడ వీటికి రాహుగ్రహ ఫలితాలు తోడవుతాయి. ఈ విచిత్ర గ్రహకాంబినేషన్ కారణంగా వీరి జీవిత గమనంలో ఎన్నో వ్యతిరేక ఫలితాలు ఎదురవుతాయి.

చిన్నతనంలో చాలా మందికి చదువు సరిగ్గా ఒంటపట్టదు. ఎస్ఎస్‌సిలో ఆగి పోయి ఐటిఐ వృత్తి విద్యాకోర్సులు చేసేవారు కొందరు. మరికొంత మంది తల్లి తండ్రులకు ఒకే మగసంతానం. విపరీతమైన తల్లి ప్రేమ వీరిని మొండివారుగా మార్చి, చదువుమీద శ్రద్ధ తగ్గిస్తుంది. మరికొందరికి జయాపజయాలు సమానం. ఊహించిన దానికన్నా ఊహించినదే ఎక్కువగా జరుగుతుంది. కొంతమందికి తండ్రి ఇతర వ్యక్తి అయి ఉంటాడు. పరిస్థితులనే విధిచేతిలో చాలామంది కీలు బొమ్మలవు తారు.

ఈ తేదీల్లో ఉన్న సుగుణం వీరిని ప్రభుత్వ ఉద్యోగం వరించడం. చిన్నదో, పెద్దదో వీరిలోచాలామంది ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటారు. వీరికి స్నేహితులు అతి తక్కువగా ఉంటారు. వారిలో ఒకరు ఆప్తమిత్రులై ఉంటారు. ఎక్కువగా వీరికి టెక్నీషియన్ ఉద్యోగాలు వస్తాయి. మంచి ఎలక్ట్రికల్, మిషనిస్ట్, ఫిట్టర్‌లాంటి ఉద్యో

గాల్లో ఉంటారు. పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ చదువులు చదివినవారు మరింత ఉన్నత ఉద్యోగాల్లో ఉంటాం స్త్రీలంటే ఆసక్తి ఎక్కువ. ఏ మాత్రం వీలున్నా రోమాంటిక్ ఎపిసోడ్లు నడుపుతారు. పైకి ఏమి తెలియని నంగనాచిల్లా ఉంటారు. అలాగే చాలా మంది సినీరంగంలో ఉంటారు. 4 ఏప్రిల్‌లో పుట్టిన అందాల హీరోయిన్ సిమ్రన్ ఇందుకో ఉదహరణ.

కొందరు భగవంతుడ్ని నమ్మరు. పూజా పునస్కారాలు చెయ్యరు. అయితే చిత్రంగా ఇదే గ్రహ కాంబినేషన్‌లో గొప్ప మతాచార్యులు, భక్తాగ్రేసరులు జన్మించారు. పరమ పావన గురుదైవం రామానుజ చార్యులవారు 4-4-1017లో పుట్టారు. తిరుమలలో ఏడుకొండల స్వామి గర్భగుడిలో వీరు ఒక దివ్య జనాకర్షణ శక్తి యంత్రాన్ని ప్రతిష్టించాడంటారు. ఓం నమోనారాయణాయ అనే గొప్ప నారాయణ మోక్షదాయక అష్టాక్షరీ మంత్రాన్ని లోకానికి అందించిన మహానుభావులు. కారణ జన్ములు. జీవుడు పరబ్రహ్మ ఒకరే ... జీవుడే పరబ్రహ్మం. ఇదే అద్వైత మతం అన్నారు జగద్గురు ఆదిశంకరాచార్యులు. మనిషి, దేవుడు వేరు వేరు కాదు. ఒకరే! అది మనిషి గ్రహించి, తపస్సుతో సాధనచేసి మోక్షం పొందాలి అనేది ఆయన బోధ. ద్వైత్వ, అద్వైతాలను గ్రహించే స్థితికి మనిషి చేరుకోవాలంటే అర్హత కావాలి. ఆ అర్హత పుణ్యఫలం వల్ల, భగవదనుగ్రహం వల్ల మాత్రమే లభిస్తుంది. సాకార భగవంతుని ఆరాధన ద్వారా మాత్రమే నిరాకార పరబ్రహ్మను చేరడానికి ప్రయత్నం జరుగుతుంది. దాన్నే విశిష్టా ద్వైతమంటారు. అని బోధించారు, రామానుజా చార్యుల వారు. ఉన్నది ఒకటి. రెండు కాదు అన్న శంకరులవారు, 'ద్వైతం' అంటే జీవాత్మ, పరమాత్మ వేరు వేరు అన్న మధ్వాచార్యులు, నిరాకారా పరబ్రహ్మను చేరాలంటే సాకార భగవంతుని ఆరాధన తప్పని సరి అన్న రామానుజాచార్యులవారు ఎవరికి వారే గొప్ప గురువులు మహానుభావులు, వారు ఏం చెప్పినా ఏం చేసినా లోక కళ్యాణం కోసమే. మనిషికి మోక్షప్రాప్తి లభించాలనే! ఈ త్రిమతాచార్యులకు శిరస్సువంచి నమస్కరిద్దాం.

ఒకరి సలహాలు వీరికి నచ్చవు. తాము నమ్మిందే కరెక్టనుకుంటారు. వాదనల్లో వ్యతిరేక ధోరణి ఉంటుంది. డిప్లమసీ తెలీక ఓపెన్‌గా బయట పడిపోతారు. భార్యా, పిల్లలంటే చాలా ప్రేమ. భార్య తప్పుల్ని గమనించనంతగా ఆమెను ప్రేమిస్తారు. అది అనర్థమని, దానివల్ల తన ఇంటిలోనే విపరీత పరిణామాలు జరుగుతున్నాయని చాలా మంది గ్రహించరు.

చాలామందికి వివాహం ఆనంద ప్రదమైన అనుభవం కాబోదు. కొంతమంది భార్యలకున్న డబల్ నేచర్ గుర్తించలేరు. 8,17,26లో పుట్టిన వారిని వీరు పెళ్లి చేసుకో కూడదు. ఈ తేదీలతో అక్టోబర్ నెల జత అయితే మరీ మంచిది కాదు.

వీరు సినీరంగాన్ని ప్లాన్ చేసుకొని కెరీర్‌గా చేసుకోడం ఎంతో లాభసాటిగా ఉంటుంది. అద్భుత కలక్షన్స్ వసూలు చేసిన, ప్రపంచ వ్యాప్త ఆదరణ పొంది,

బాక్సాఫీసును షేక్‌చేసిన హాలీవుడ్ సినిమాలు అవెంజర్స్, ఐరన్ మేన్-3, ఒక్కోటి ఆరువేల కోట్లపైగా వసూళ్లు సాధించాయి. జూన్ 2012 జూన్ 2013 మధ్య. ఆ చిత్రాల్లో నటించిన ప్రముఖ హాలీవుడ్ హీరో రాబర్ట్ డౌనీ జూనియర్ పారితోషికం ఎంతో తెలుసా? 450 కోట్లు. ఆయన పుట్టినతేది 4-4-1965. ఇది సినీరంగంలో రాహు, సూర్య గొప్ప పవర్‌ను చాటి చెప్తోంది.

ఆర్థికంగా - జీవనయానానికి సరిపడ్డా డబ్బు వస్తుంటుంది. వృద్ధాప్యానికి అవసరమైన ఆర్థిక ఏర్పాట్లు చేసుకోగలుగుతారు.

ఆరోగ్యంగా - అయితే పనుల్లో బాగా కష్టపడతారు. లేకపోతే నిష్క్రియగా ఉంటారు. విచిత్రమైన వ్యాధులు రావచ్చు. మితాహారం మంచిది.

ఏప్రిల్‌లో 5,14, 23 బుధ గ్రహ పుట్టినతేది ఫలితాలు

ఏప్రిల్ (మేషరాశి) అధిపతి కుజుడితో ఈ రాశి అగ్నితత్వంతో. సూర్య,ఉచ్చ స్థితితో బుధ సంఖ్యా తేదీల్లో పుట్టినవారి పరిస్థితి సాధారణంగా అదృష్టమయంగా, ఉత్సాహభరితంగా ఉంటుంది. అయితే అది అధికంగా వారి కేరెక్టర్ బట్టి తమ విల్ పవర్‌ను డవలప్‌మెంట్ చేసుకునే విధానం మీద కూడా ఆధారపడి ఉంటుంది.

అనేక విషయాల్లో వీరికి అవగాహన,పరిజ్ఞానం, నేర్పరితనం ఉంటాయి. తెలివితేటలతో కూడిన బుద్ధి కుశలత వీరిది. అయితే అది సరైన విధానంలో గైడ్ చేయబడగలగాలి. మంచి కంట్రోల్డ్‌గా, పాజిటివ్ దృక్పథంతో ఉంటే వీరు అధిరోహించలేని ఉన్నత శిఖరాలుండవు. అన్ని విషయాలను చురుగ్గ, విషయ పరిజ్ఞానంతో ఆలోచించడం, అర్థవంతంగా మాట్లాడ్డం, సమయానికి, అవకాశానికి తగ్గట్టు పని చేయడం వీరి ఆభరణాలవుతాయి. పాత పద్ధతులపై తిరగబడతారు. కొత్త ఐడియాలను ఆహ్వానిస్తారు. తమతోటి వారిలోనూ, సంఘంలోనూ తమకంటూ ప్రత్యేకమైన ముద్రనూ వేయగల్గుతారు. మంచి పుస్తక ప్రియులు. చరిత్రలో జరిగిన సంఘటనలు, వాస్తవాలను, అవి జరిగిన తేదీలను బాగా గుర్తు పెట్టుకుంటారు. ఇతరులపై గొప్ప పలుకుబడిని కలిగి వుంటారు. వీరు ఏం మాట్లాడినా, వ్రాసినా, ఎదుటివారి మనసుల్ని సూటిగా తాకుతుంది. ఇటువంటి గొప్ప లక్షణాలు కలిగిన విశిష్ట వ్యక్తిగా 14-4-1891లో పుట్టిన నవభారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప కార్యదక్షుడు అయినా డా. బి.ఆర్. అంబేద్కర్‌ను పేర్కొనాలి.

చాలామందిలో మల్టీ టాలెంట్ ఉంటుంది. ఒకటికన్నా అధికమైన రంగాల్లో కూడా వీరు సమానంగా రాణించడం ఎప్పుకోదగ్గ విశేషం. జీవితంలో ఉన్నత, అత్యున్నత స్థానాలకు ఎదుగుతారు. ఆశ్చర్యంగా బాధ్యతాయుతమైన పదవుల్ని చేపడతారు. 14-4-1952లో పుట్టిన స్టార్ హాస్యనటుడు బాబూమోహన్ ఇందుకో స్ఫూర్తి దాయకమైన ఉదాహరణ. సినిమాల్లో సక్సస్‌గా కొనసాగుతున్నపుడే ఆకస్మికంగా రాజకీయాల్లోకి వచ్చారు. తెలుగుదేశం పార్టీలో చేరి ఎన్నికల్లో గెలిచి, కార్మికమంత్రిగా

అత్యున్నత పదవి అధిరోహించారు. ఆ పదవిలో రాణింపును, పేరు ప్రఖ్యాతుల్ని పొందారు. ఇదంతా నాణేనికి ఒకవైపు.

అదే నాణేనికి మరోవైపు చూస్తే మాత్రం వీరిలో కొంతమంది దుష్టసాంగత్యానికి లోనుకావడం, స్నేహాలకు ఆకర్షితులుకావడం, ప్రత్యర్థులపై పగా, ప్రతీకారాలు తీర్చుకోడం, త్రాగుడు, పేకాట, స్త్రీలాంటి వ్యసనాలకు గురై హేయమైన జీవితాన్ని గడుపుతారు.

మరికొంత మంది ఇతరుల నుండి ప్రేమాపాయత్యల్ని ఆశిస్తారు తప్ప బదులుగా అవే ప్రేమాప్యాయతల్ని తాము ఇవ్వాలనుకోరు. పైగా ప్రేమ ఉన్నట్టు నటిస్తారు కూడా. ఆ కారణంగా వీరికి ఒకటికన్నా అధికంగా పెళ్లయ్యే అవకాశం వుంది. అయినా వీరు గ్రహ జీవితంలో చెప్పుకోదగ్గ బాధల్ని అనుభవిస్తారు. విద్యార్థి దశలో ప్రేమలో పడ్డం. ఆ ఆకర్షణవలయంలో ప్రేమించిన స్త్రీని పెల్లాడి, ఆ తరువాత వదిలేసేవారు మదికొందరు.

ఒక కత్తిలో రెండు రకాల ప్రయోజనాలుంటాయి. ఒకటి దానితో పండ్లు కోసుకోడం కాగా, మరొకటి పీకకోసుకోడం. ఏదైనా దాన్ని వాడే విధానంబట్టి ఆధారపడి ఉంటుంది. వీరు జీవితంలో అభివృద్ధి సాధించాలన్నా లేదా పతనం కావాలన్నా అది వీరి చేతుల్లోనే వుంది.

ఉన్నదున్నట్టు మాట్లాడం వల్ల, ఎదుటివారికి మాటలతో చురకలంటించడం వల్ల చాలామంది శత్రువుల్ని ఏర్పర్చుకుంటారు. కాని అన్ని విషయాలు పరిశీలిస్తే మాత్రం, వీరు ఇతరులపై చెప్పుకోదగని ప్రభావం, పలుకుబడిని తప్పక కలిగి ఉంటారు.

రాజకీయ, సినీరంగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు, స్థిరమైన ప్రయివేట్ ఉద్యోగాలు, ముఖ్యంగా టెక్నికల్ ఉద్యోగ రంగాలు, బుధుడికి నేను చెప్పిన అన్ని వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలువీరికి కలిసివస్తాయి.

వీరు జీవితాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. ఏదో సాధించాలనే తపనతో వుండాలి. ఈ దృక్పథంతో ఉంటే జీవిత పధాన వీరెన్నో సంచలన విజయాలు సాధించడం తథ్యం.

అలనాటి ప్రముఖ కేంద్రమంత్రి జగజ్జీవన్‌రామ్ 05 ఏప్రిల్‌లో పుట్టారు. అలనాటి తమిళనాడు మేటి కామెడీ విలన్ యం.ఆర్.రాధ 14-4-1907లో పుట్టారు. అలనాటి ప్రముఖ సినీగాయని సంసద్‌బేగం (పద్మవిభూషణ్) 14-4-1919లో పుట్టిన, ప్రముణ సినీగాయని ఎస్.జానకి 23-4-1938లో పుట్టారు. 14-4-1941లో పుట్టిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు ఆశారం బాపు ప్రస్తుత పరిస్థితి అందరికీ తెలుసు. ఆర్థికంగా – మీ ఆర్థిక స్థితికి మీరే నిర్ణేతలు. ధనాన్ని మీరు మేనేజ్ చేసే విధానం. బాగా సంపాదించినపుడు దాచుకోడమే సరైనపరిష్కారం.

ఆరోగ్యంగా – శరీర నరాలశక్తిని అధికంగా వినియోగించుకోడంవల్ల వ్యాధు లొస్తాయి. జీర్ణశక్తి, ప్రేగుల్లో బాధలు, శరీర అవయవాలు అదరడం లాంటి సమస్యలు రావొచ్చు.

ఏప్రిల్‌లో 6,15,24 శుక్ర గ్రహ పుట్టినతేది ఫలితాలు

ఏప్రిల్ (మేషరాశి)లో 6,15,24 శుక్ర పుట్టిన తేదీలు సాధారణంగా అదృష్ట మైనవి. కారణం, శక్తికి మారుపేరైన కుజగ్రహం అండదండలు వీరిని శక్తివంతంగా తీర్చిదిద్దుతాయి. సూర్య ఉచ్చస్థితి కొంతమందికి రాజయోగాన్నిస్తుంది. మరికొంత మంది అత్యంత ధనవంతులవుతారు. 6-4-1886లో పుట్టిన హైద్రాబాద్ నిజాం ప్రభువు ఇందుకో ప్రముఖ ఉదాహరణ.

వీరి జీవితం హాయిగా, ఆనందమయంగా గడిచే అవకాశం వీరి చేతుల్లోనే ఉంది. ఏ పని చేసినా ఆసక్తితో, ఇష్టంగా చేయడం వీరి విజయ రహస్యం.

వీరు ప్రేమించే మనస్తత్వం గల వ్యక్తులుగా ఉంటారు. తమ ప్రేమను సందర్భోచితంగా పైకి వ్యక్తపరుస్తారు. సహృదయాన్ని, గాఢానురక్తిని కలిగి వుంటారు. ఈ లక్షణాల వల్ల స్త్రీలైతే పురుషుల్ని పురుషులైతే స్త్రీలను విపరీతంగా ఆకర్షిస్తారు. సమాజంలో మంచిపేరు ప్రఖ్యాతులు సాధిస్తారు. ఎక్కడైనా, ఎవరితోనైనా అవలీలగా స్నేహం చేస్తారు. ఇంటిని పరిసరాల్ని కళాత్మకంగా తీర్చిదిద్దు కుంటారు. ఖరీదైన జీవన విధానానికి అలవాటు పడతారు. అతిథుల్ని బంధువుల్ని, స్నేహితుల్ని సమాద రించి విందుల్ని సమకూరుస్తారు. ఇటు ప్రియతములు, స్నేహితులు వల్లగాని, అటు సంపద ఉండడంవల్లగాని జీవితం చాలామందికి ఇంద్ర ధనస్సులా తోస్తుంది. పొగడ్తల వర్షంలో తడసి ముద్దవుతారు. తాము ఎంతో అదృష్టవంతులమని మురిసి పోతారు.

ధనమేరా అన్నిటికి మూలం ఆ ధనము విలువ తెలిసికొనుటే మానవధర్మం. ఉన్ననాడు తెలివిగలిగి పొదుపు చేయరా లేనినాడు ఒడలు వంచి కూడబెట్టరా అన్నాడో కవి, చంచలమైన లక్ష్మీదేవి చంచలమైన మనసును ఆవిష్కరిస్తూ ఈ సత్యాన్ని వీరు గ్రహించాలి. లేనిపక్షంలో ఓల్డ్ ఏజ్‌లో వీరుపడే బాధలు వర్ణనాతీతం. అప్పుడెవరూ వీరికి సాయపడరు. మరెవ్వరూ వీరి మొరాలకించరు.

వీరిలో కొంతమంది చిన్నవయసులో పెళ్లి చేసుకుంటారు. అయితే ఈ ఎర్లీ మేరేజ్ వీరికి సుఖ సంతోష లివ్వదు. ఫలితంగా వీరు విడిపోయి రెండో పెళ్లి చేసుకునే అవకాశం ఉంది. ఈ పెళ్లి మంచి ఫలితాల్నిస్తుంది.

వీనస్ సౌందర్యాధిదేవత. కళాత్మక గ్రహదైవం. ఆ కారణంగా సినీ, టి.వి. రంగాలు మంచి అదృష్టాన్నిస్తాయి. కన్నడ సుప్రీమ్ హీరో రాజ్‌కుమార్ (24-4-1929) తెలుగులో ఎన్టీఆర్ లాంటి స్ట్రైచర్, పాపులారిటీ గల నటుడు. అయితే గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ కిడ్నాపింగ్‌కు గురై సత్యమంగళ ఫారెస్ట్‌లో పడరాని

పాట్లు పడ్డారు. ఇది కుజగ్రహదుర్యోగం. చామంతి, జీన్స్ సినిమాల హీరో ప్రశాంత్ (6-4-1973) సినీరచయిత సముద్రాల జూనియర్ (15-4-1923) సంగీత దర్శకుడు పెండ్యాల (6-4-1917) టివి నటి, మహిళా క్రికెట్ కామెంటర్ మందిరా బేడీ (15-4-1972) ఈ డేట్, మంత్ కాంబినేషన్లో జన్మించారు.

మేషరాశి అధిపతి కుజుడి బలంవల్ల 24-4-1973లో పుట్టిన క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ 1. ఆ క్రీడలో తిరుగులేని ఆధిపత్యం, రికార్డులు 2. అరుదైన రాజ్యసభ ఎం.పి.గా ఎన్నిక కావడం సూర్య ఉచ్చస్థితికి, అదృష్టానికి పేరు ప్రఖ్యాతులకు పరాకాష్ట.

యుద్ధవీరుడు కుజుడి ప్రభావంవల్ల 24-4-1856లో పుట్టిన ఫ్రాన్స్ సైనిక జనరల్ పాటన్ తొలి ప్రపంచ యుద్ధ వీరుడిగా అవతరించాడు. 24-4-1894లో పుట్టిన పిఎసి రామస్వామిరాజా ప్రసిద్ధి పొందిన 'రామ్‌కో' సిమెంట్ పరిశ్రమ అధినేత విశాఖ ప్రముఖ న్యాయదిగ్గజం డివి సుబ్బారావు (24-4-1932) విశాఖ మేయర్, క్రికెట్ బోర్డు నిర్వహించారు, అప్పట్లో. నిజాం నవాబు తన రాజ్యాన్ని భారత్‌లో విలీనం చేసినా, కన్నడహీరో రాజ్‌కుమార్ గంధపు చెక్కల దొంగ వీరప్పన్ బారిన పడినా దానికికారణం సూర్య, శుక్ర శత్రు స్థితి.

ఆర్థికంగా - అదృష్టవంతులు. అయితే భవిష్యత్తుకోసం ఏమీ దాచుకోకపోతే మాత్రం వృద్ధాప్యంలో కష్టాలనుభవిస్తారు.

ఆరోగ్యంగా - తల, గొంతు, ముక్కు, చెవుల, వ్యాధులొస్తాయి. శరీరం పెరిగితే హృద్రోగ సమస్యలొస్తాయి.

ఏప్రిల్‌లో 7,16,25 కేతు గ్రహ పుట్టినతేది ఫలితాలు

ఏప్రిల్ నెల (మేషరాశి) లో కుజగ్రహాధిపత్యం, అగ్నితత్వం, సూర్యఉచ్చ, శని నీచస్థితులు ప్రాప్తించడంతో పాటు ఈ కేతుగ్రహ సంఖ్యలు, కేతువుతోపాటు చంద్ర గురు లక్షణాల్ని కలిగి ఉంటాయి. కుజవత్ కేతు అన్నట్టు ఇటు కుజ, అటు చంద్ర, గ్రహ సంయోగాలకు సూర్యాధిక ప్రభావం తోడవ్వడంతో కొంత వివాదాస్పదులైనా, వీరు అదృష్టవంతులే.

ఈ పై గ్రహ కలయిక అనేక రంగాల్లో వీరికి విజయప్రాప్తిని చేకూరుస్తుంది. 1. ఖగోళ విజ్ఞానం 2. దైవ అంశాలు 3. రహస్యవిద్యలు. ఆత్మల, అతీంద్రియ శక్తులపై పరిశోధనలు 4. సైంటిఫిక్ ఆవిష్కరణలు 5. సినీ,కళా,సంగీత, పోరాట రంగాలు, ఇలా ఎన్నో.

వీరు చాలా ఎమోషనల్‌గా ఉంటారు. ప్రతిచిన్న విషయానికి స్పందిస్తారు. తమ స్వంత ఆలోచనలకే ప్రాధాన్యం ఇచ్చి, తమకు తోచినట్టే చేస్తారు. సాంఘిక, సామాజిక అంశాల్ని, మతాన్ని తమ కోణం నుంచి విశ్లేషిస్తారు. తమను అర్థం చేసుకోలేని వారికి ఫజిల్‌గా మిగిలిపోతారు. ఎలాంటి వ్యతిరేకతనుగాని, వ్యతిరేకుల్ని

గాని పట్టించుకోరు. ఇలాంటి పిక్యులర్ లక్షణాల్ని 7-4-1962లో పుట్టిన ప్రముఖ చిత్ర నిర్మాత, దర్శకుడు రాంగోపాల్ వర్మలో చూస్తాం. మాఫియా, గూండా, దెయ్యాలు, థ్రిల్లర్, పోలీస్, రాజకీయం, రక్తచరిత్ర, ఉగ్రవాదం లాంటి సబ్జెక్టులపై విభిన్న చిత్రాలు ఆయన మాత్రమే తీయగలరు. 'షోలే'సినిమాలో అబితాబ్ బచ్చన్ పాత్ర ఆ హీరోకు లైఫ్ ఇచ్చింది. దానికి పూర్తిగా విరుద్ధమైన భయంకర విలన్ పాత్ర గబ్బర్‌సింగ్. షోలేని రిమేక్ చేసి అమితాబ్‌తో గబ్బర్‌సింగ్ పాత్ర ఒప్పించి, చేయించిన ఘనత రామూదే.

తెలుగులో సూపర్‌హిట్ అయిన ఎన్నో చిత్రాలు హిందీలో రీమేక్ అయ్యాయి. అలాంటి ఎన్నో రీమేక్ చిత్రాల్లో హీరోగానటించిన ఘనత 7-4-1942లో పుట్టిన జీతేంద్రది. 'సితార'లాంటి ఒక వాయిద్యంతో ప్రపంచాన్నే సమ్మోహపరిచిన పండిట్ రవిశంకర్ (7-4-1920) ప్రతిభా పాటవాల గురించి చెప్పేదేముంది? ఇక పోరాట దృశ్యాలతో హాలీవుడ్ వెండితెరను ఉపేసిన జాకీచాన్ 7-4-1954లో పుట్టాడు. కేరళ వెండితెర మీద తిరుగులేని హీరోగా దశాబ్దాలపాటు చరిత్ర సృష్టించిన ప్రేమ్‌నజీర్ (7-4-1926) దక్షిణాది బాషల కమెడియన్‌నటి, కోవై సరళ 7-4-1970 నటనా స్టామినాలకు ప్రజలు ఎప్పుడో బ్రహ్మరథం పట్టారు. కనుక పై తేదీ నెలలో పుట్టినవారు సినీరంగాల్లో అవకాశల కోసం ప్రయత్నించి తప్పక విజయాలు సాధించవచ్చు. 16-4-1889లో పుట్టిన ప్రముఖ హాలీవుడ్ హాస్యనటుడు చార్లీ చాప్లిన్ సైతం ఇందుకు గొప్ప ప్రేరణ.

ఈ రాశిలో శని నీచస్థితివల్ల,రాంగోపాల్‌వర్మ,సినీరంగంలో నిలదొక్కుకోడానికి కుటుంబానికి దూరమయ్యారనేది పత్రికా కథనం. పండిట్ రవిశంకర్ వ్యక్తిగత జీవితంలో ఎన్నో అపశృతులు. వారికి ఏకంగా 3 పెళ్లిళ్లు. కోవై సరళ ఇంకా పెళ్లి చేసుకోలేదు.

విమానాన్ని తొలిసారిగా కనుగొన్న విలబర్ రైట్ (16-4-1867) రేడియోని కనుగొన్న విజ్ఞాని, మార్కోని (25-4-1874) ప్రపంచసుందరి, హాలీవుడ్ కథా నాయిక లారా దత్తా (16-4-1978) సింహ చిత్రాన్ని బాలకృష్ణతో తీసిన బోయ పాటి శ్రీను (25 ఏప్రిల్) ఇలా ఎందరో మహానుభావులు,అందరికీ వందనాలు.

సుదీర్ఘ ప్రయాణాలు,తరచు విదేశీ ప్రయాణం, అవిశ్రాంతంగా పనిచేయడం, ఒకేరకం పరిసరాల్లో, ఇంటిలో ఎక్కువకాలం ఉండడానికి ఇష్టపడకపోడం, వీరి లక్షణాలుగా ఉంటాయి. నదీ,సముద్రతీరాల్ని ఆస్వాదిస్తారు. మంచి వైద్యులు, ఆస్పత్రి నిర్వాహకులు అవుతారు. రక్షణ రంగాలైన పోలీస్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌లాంటి వాటిలో వీరు విస్తరించి ఉంటారు. ఈ తేదీల్లో పుట్టిన అమ్మాయిలు విదేశాల్లో ఉన్న యువకుల్ని పెళ్లాడతారు. చాలామంది విద్యార్థులు విదేశాల్లో విద్యాభ్యాసం, ఉద్యోగాలు చేస్తారు. 16-4-1927లో పుట్టిన '28'వ వాటికన్ పోప్ బెనడిక్ట్ -16 జోసఫ్ రెట్టింగల్ (110కోట్ల రోమన్ క్యాథలిక్ లకు మతాధిపతి)లా ఆధ్యాత్మిక రంగంలో

ప్రశాశిస్తారు. ప్రేమ, పెళ్లి విడాకులు మళ్లీ పెళ్లి లాంటివి చాలామందికి సామాన్యం. వీటి నుండి బయటపడాలంటే న్యూమరాలజిస్ట్ కౌన్సలింగ్ అవసరం.

ఆర్థికంగా – హెచ్చు తగ్గులు ఎక్కువ. మీప్రతిభా సామర్థ్యాలవల్ల ఒకోసారి పెద్ద మొత్తాలు అందుతాయి. లేట్ వయసుకోసం దాచుకోవాలి.

ఆరోగ్యంగా – మెంటల్ స్ట్రెయిన్ బాధిస్తుంది. జలుబు, జ్వరం, ఫ్లూ, మలేరియా లాంటివి తరచు బాధిస్తాయి. పరిధికి మించిన సెక్స్‌ప్రమాదం.

ఏప్రిల్ 8,17,26 శని గ్రహ పుట్టినతేది ఫలితాలు

ఏప్రిల్ నెల (మేషరాశి) అధిపతి కుజుడు శనిగ్రహానికి శత్రువు. సాధారణంగా శనితోపాటు రాహుప్రభావం కూడా వీరిపై ఉంటుంది. సూర్య ఉచ్చస్థితి కొంతమందికి కొన్ని పరిస్థితుల్లో మాత్రమే అనుకూలం. ఈ రాశిలో శని నీచస్థితి మాత్రం వీరికి ప్రతికూలం.

ఈ కారణంగా వీరు ప్రతి విషయంలోనూ జాగ్రత్తగా ఉండడం తప్పదు. జీవితపు తొలి బాగంలో చాలాకష్టాల్ని అనుభవిస్తారు. తమ కెరీర్‌లో, విద్యలో, ఉద్యోగంలో వ్యాపారంలో, లక్ష్యసాధనలో ఎన్నో అడ్డంకుల్ని ఎదుర్కొంటారు. ఇంటి బాధ్యతలు, ఆత్మీయ బంధువుల్ని చూడాల్సి రావడం, వారి అవసరాల్ని తీర్చాల్సి రావడం లాంటివి వీరి అభివృద్ధికి సంకెళ్లు వేస్తాయి. అయినా మొక్కవోని ఆత్మ విశ్వాసంతో, పట్టుదలతో వీరు ముందుకు దూసుకెళ్లడానికే ప్రయత్నిస్తారు. కడకు తమ ప్రయత్నంలో విజయం సాధిస్తారు.

ఈ సంఖ్యలో, రాశిలో పుట్టినవారిలో కొంతమందికి అదృష్టవంతులకు గాడ్ ఫాదర్ల అండ లభిస్తుంది. వారి అండదండలతో వీరి విజయం సునాయాసం అవు తుంది. వీరు ప్రముఖులవుతారు. కష్టపడ్డం అన్నది సాధారణమే అయినా ఈ ఎల్డర్లీ సపోర్ట్ వీరికి గొప్ప ఎస్సెట్. 8-4-1983లో పుట్టిన నేటి ప్రముఖ హీరో అల్లు అర్జున్‌కు కన్న తండ్రి అల్లు అరవింద్ గాడ్‌ఫాదర్. స్వంత పిక్చర్ గంగోత్రి తొలి అవకాశం. దేశముదురు, బద్రీనాథ్ లాంటి అతడ్ని మరింత ఎలివేట్ చేసి సూపర్ స్టార్‌గా ఎదిగేందుకు దోహదపడ్డాయి. మొన్నటి జులాయితో స్థిరపడ్డాడు.

వ్యాపారంలో వీరికి భాగస్వాములు కలసిరారు. తొందరపడి చిన్నవయసులో చేసుకున్న పెళ్ళి మంచిఫలితాల్ని ఇవ్వదు. జీవిత భాగస్వామి వ్యతిరేకంగా ఉంటుంది. సుఖ సంతోషాలు కరువవుతాయి. బదులుగా ఆలస్య వివాహం మంచిది. మంచి ఫలితాల్ని ఇస్తుంది.అలాగే లేట్ వయస్సులో వ్యాపార భాగస్వామ్యం సైతం లాభసాటిగా ఉంటుంది. బిజినెస్ రంగంలో వీరి ఆలోచనలు, పధకాలు చెప్పుకోదగ్గవిగా ఉంటాయి. పెద్ద ఎత్తున పరిశ్రమలు, వ్యాపారాలు చేయడానికి సమాయత్త మవుతారు. అయితే అనుక్షణం వీరిని వీరి పనితీరును అనుక్షణం పరి శీలించే వారితో చాలా ఇబ్బంది పడతారు. అయినా తమ శక్తి యుక్తులతో, గట్టి

పట్టుదలతో తమ పనుల్ని కడవరకూ కొనసాగిస్తారు. ఈ సంఖ్యల్లో పుట్టిన చాలామంది ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగులు జాగ్రత్తగా ఉండాలి. కారణం వీరు తమపై అధికారుల ఆగ్రహానికి గురవుతారు. వీరి పై చాలా క్రమశిక్షణా చర్యలు చోటు చేసుకుంటాయి. వీరు ఆఫీసర్లైనా ఈ పరిస్థితి తప్పదు. కనుక వీరి ప్రవర్తనలో తలబిరుసుతనం. అసహనం, ఆగ్రహం మొదలైన లక్షణాలు సమస్యల్ని కల్గిస్తాయి. వీటిపట్ల వీరు జాగ్రత్తగా ఉండాలి. జీవితంలో ఎన్నో, లీగల్ కేసుల్ని సైతం ఎదుర్కోవలసి వస్తుంది. న్యాయంకోసం అలుపెరుగని నిరంతర పోరాటం చేస్తారు.

మరోవిషాదం చాలామందికి భార్యతో విడాకులు లేదా మరణం. శని గ్రహం చాలా ఫేటల్ గ్రహం.తమ పుట్టిన తేదికి సంఖ్యాశాస్త్ర రీత్యా సరిపోయే వారిని మాత్రమే వీరు తెలుసుకొని మరీ పెళ్లాడాలి. నట దర్శకుడు పార్తిబన్‌ను పెళ్లాడిన ప్రముఖ సినీనటి సీత (17 ఏప్రిల్) అతడితో విడిపోయింది.

వీరిది మొత్తం మీద రిజర్వుడ్ మనస్తత్వంగా ఉంటుంది. ఎవర్నీ తేలిగ్గా నమ్మరు. ఇక అపరిచితులంటేమరీ అపనమ్మకం. తమ జాగ్రత్తలో తాముంటారు.

వీరు కొన్ని విలువైన వస్తువుల్ని కూడబెడ్తారు. వాటిని రహస్యంగా దాచుకుంటారు. చాలామంచి వైద్యులు, సైంటిస్ట్‌లు, కెమిస్ట్‌లు, రక్షణరంగానికి చెందినవారు, సినీప్రముఖులు, వ్యాపారవేత్తలు ఈ గ్రహకలయికలో జన్మించారు. శ్రీలంక తొలి మహిళా ప్రధాని సిరిమావో బండారు నాయకే (17-4-1916), రష్యా అధ్యక్షుడు కృశ్చెవ్ (17ఏప్రిల్) రాష్ట్రమంత్రి గీతారెడ్డి (17 ఏప్రిల్) సినీతార కల్పన (17 ఏప్రిల్) సినీ దర్శకుడు ఇంద్రగంటి మోహన్‌కృష్ణ 17-4-1979లో పుట్టిన హీరో సిద్ధార్థ్ లాంటివారు ఇందుకు ప్రముఖ ఉదాహరణలు.

రియల్ ఎస్టేట్‌రంగం, ఇల్లు కట్టి అమ్మడం, సుగంధ ద్రవ్యాలు, పూలమొక్కల పెంపకం, చిత్రలేఖనం, ఇంటీరియల్ డెకరేషన్, పాల్స్ సీలింగ్, ప్రభుత్వ స్థిరమైన ప్రయివేట్ ఉద్యోగాలు,పోలీస్,నేవీ,ఆర్మీలాంటి రక్షణ రంగాలు, మైనింగ్, మెకానికల్ సిమెంట్,మార్బుల్ స్టోన్, నల్లపిక్క క్వారీయింగ్ లాంటివి వీరికి కలిసొస్తాయి.

ఆర్థికంగా – మీ పట్టుదల, రాజీపడని మనస్తత్వం మీకు లాభిస్తుంది. మీ ధన సంపాదన మీ వైఖరిమీద ఆధారపడి ఉంటుంది. ప్రయత్నిస్తే ధనవంతులవుతారు.

ఆరోగ్యంగా – ఈ రాశిలో శని అనారోగ్యానిస్తాడు. సరైన వ్యాధి నిర్ధారణ, మందుల వాడకం అవసరం. ఆపరేషన్లు అయ్యే అవకాశం ఉంటుంది.

ఏప్రిల్ 9,18,27 కుజగ్రహ పుట్టినతేది ఫలితాలు

ఏప్రిల్ (మేషరాశి) అగ్నితత్వ, పాజిటివ్ రాశి, సూర్యగ్రహ ఉచ్చస్థితి ఈ రాశికి మంచి ఎస్సట్. కుజ సంఖ్యల్లో పుట్టిన వారికి ఏకంగా డబల్ మార్స్ ఫలితాలు వర్తిస్తాయి.

తమ ఆలోచనల్లో, కార్యాచరణలో వీరు స్వేచ్ఛను అమితంగా ఇష్టపడతారు. తమ మీద ఆంక్షలు విధించేవారిని అంగీకరించరు. మనసులో ఉన్నది,నిర్మొహ మాటంగా బయటపెట్టడానికి, ఇతరులతో చెప్పడానికి ఏ మాత్రం సంకోచించరు. ఎదుటివారు ఏమనుకుంటారో అన్న ధ్యాస ఉండదు. చటుక్కున కోపం రావడం, వాదించడం, గొడవల్లో కోట్లాట్లలో చొరబడడం, సిట్యుయేషన్‌బట్టి అప్పటికప్పుడు వేగంగా స్పందిస్తారు.

క్రీడలంటే అమితాసక్తి. క్రీడల్లో సాహసాలు చేయడం మరింత ఇష్టం. గొప్ప రిస్క్‌లు చేయడం, ప్రమాదాలకు భయపడకపోవడం, నిజమైన పోరాట స్ఫూర్తిని ప్రదర్శించడం వీరి లక్షణంగా ఉంటుంది. కనుకనే వీరు పోలీస్, గ్రేహౌండ్స్, ఆర్మీ, నేవీ తదితర రక్షణ రంగాల్లో అద్భుతంగా రాణిస్తారు. తమకంటూ ప్రత్యేకమైన గొప్ప పేరును సంపాదించుకుంటారు. ఇక వీరికి మిత్ర గ్రహమైన సూర్యుడి ఉచ్ఛస్థితి వీరికెంతో మేలుచేసి IPS, IAS, IFS, DSP, Army Second Leftenant, Navy Sub Liftenant లాంటి అత్యుత్తమ ఉన్నత ఉద్యోగాలకు ఎలివేట్ చేస్తుంది. ప్రాణా లంటే భయం వుండదు. యుద్ధరంగంలో కూడా గొప్ప పౌరుషంతో పోరాట పటిమతో ముందుకు దూకేది కూడా వీరే. మంచి పదోన్నతులు పొందుతారు.

అలాగే ఆక్సిడెంట్లు, గాయాలు, ఎత్తునుండి క్రింద పడడం, అగ్ని, ప్రేలుడు, గన్, రైఫిల్ వంటి మరాణాయుధాలవల్ల ప్రమాదాలు వీరికోసం కాచుకొని వుంటాయి. ముఖంమీద, తలమీద దెబ్బలు తగులుతాయి. సర్జికల్ ఆపరేషన్లు జరిగే అవకాశ ముంది. ఇది శని నీచస్థితివల్ల కలిగే పరిణామాలు.

ఒకచోట కూర్చుని చేసే పనుల కన్నా ఎగ్జిక్యూటివ్, అవుట్‌డోర్ పనులంటే ఇష్టం. జంతువులంటే ప్రీతి. కాని వాటివల్ల ప్రమాదం పొంచి ఉంటుందని తెల్సుకోరు. చేస్తున్న వృత్తి వ్యాపారాల్లో నిర్ణయాధికారం వీదిదే అయి ఉండాలి. ఏం చేసినా, ఏం చేసైనా వీరికి వీరే మాష్టర్లుగా ఉండడం వీరికిష్టం. చాలామంది వ్యాయమ శాలలు, ఆత్మరక్షణ విద్యల ఇన్సిట్యూట్లు నడుపుతుంటారు. ఎరోబిక్స్ సెంటర్లు పెడతారు. పోలీస్, మిలట్రీ శిక్షణాకేంద్రాల్లో ట్యూటర్లుగా ఉంటారు.

స్త్రీలైతే పురుషులను, పురుషులైతే స్త్రీలను ఆకర్షిస్తారు. 09 ఏప్రిల్‌లో పుట్టిన ప్రముఖ అలనాటి హిందీ హీరోయిన్, రాజ్యసభ ఎం.పి.జయాబచ్చన్ చేసిందదే. ఆనాటి జంజీర్ సినిమాల్లో తనతో హీరోగా నటించిన అమితాబ్ బచ్చన్‌తో ప్రేమలో పడి అతడ్ని వివాహం చేసుకుంది. సాటినటి భానురేఖతో భర్త లవ్ ఎపిసోడ్ గురించి వార్తలు వెలువడినప్పుడు సంయమనం కోల్పోలేదు. తన భర్తా, భానురేఖ కలసి నటిస్తున్న 'సిల్‌సిలా' చిత్రంలో వారితో కలసి నటించి అందరినోళ్లూ మూయించి, మరోసారి భర్తమనసు గెల్చుకుంది. ఇంతటి బేలన్సింగ్ మైండ్, గట్స్, సహనం ఎవరికుంటాయి? నిజంగా ఆమె ఓ అనర్ఘమహిళారత్నం. దాంతో అమితాబ్ భార్యకు మరింత చేరువై, ఆమెను బాధపెట్టే పనుల్ని మానేసాడు. మొత్తంమీద ఈ రాశిలో

కుజ సంఖ్యలవారు ప్రేమ వ్యవహారాల్ని, రోమాంటిక్ ఎపిసోడ్లను నడుపుతారు. ఏ విషయంలోనైనా ఓటమిని అంగీకరించరు. వీరికి మద్యం అంటే అంతగా ఇష్టం లేకపోయినా, పార్టీలలో కంపెనీకోసం త్రాగుతారు.

పాతతరం సినీనటుడు, దర్శక నిర్మాత యం. బాలయ్య 9-4-1930లో జన్మించారు. వెంకటేష్ హీరోగా నటించిన 'మల్లీశ్వరి' చిత్రంలో హీరోయిన్ కత్రినా కైఫ్‌కు తాతగా నటించారు. టెలిగ్రాఫ్ కనుగొన్న సామ్యూల్ మోర్స్ (27-4-1791), కమ్యూనిస్ట్, శతాధిక గ్రంధకర్త రాహుల్ సాంకృతాయన్ (9-4-1893), గత కేంద్రమంత్రులు జైరాం రమేష్ (9-4-1954), హరీష్‌సింగ్ రావత్ (274-1948) లాంటి ప్రముఖులు ఈ కాంబినేషన్‌లో జన్మించారు.

ఆర్థికంగా - ఫ్యాక్టరీ, వ్యాపారం, ఇతరులకు ఉద్యోగ కల్పన, స్వంత విధానాల ద్వారా ధనం సంపాదిస్తారు. సంపాదించడాన్ని సీరియస్‌గా తీసుకుంటే మరింత మంచిది.

ఆరోగ్యంగా - బాగుంటుంది. బ్లడ్‌ప్రెషర్, గుండె జబ్బులు, మూర్ఛరోగం, ఆక్సిడెంట్లు, అగ్ని, ప్రేలుడు పదార్థాల వల్ల రిస్క్ ఉంటుంది.

మేనెల (వృభభరాశి) (కారకత్వం: కళత్రం, ప్రేమ, ఆడంబర జీవితం)

మే నెలలో జన్మించిన వారికి వృషభరాశి ఫలితాలు వర్తిస్తాయి. ఇది శుక్రుడికి చెందిన భూతత్వరాశి. ఇక్కడ ప్రాప్తించే రెండు అదనపు గ్రహ ఫలితాలు చంద్ర ఉచ్ఛస్థితి, కేతు నీచస్థితి. ఈ చంద్ర ఉచ్ఛస్థితి వీరిలో 'ప్రేమ'కు పెద్దపీట వేస్తుంది. ఈ ప్రేమ అనే ఉత్తుంగ తరంగాల్లో వీరిలో చాలామంది మునిగి తేలియాడుతుంటారు. కారణం, చంద్రుడికి అత్యంత ఇష్టమైన చివరి నక్షత్ర భార్య రోహిణి ఈ రాశిలో ఉండడమే. ఈ భార్య కోసమే చంద్రుడు మామ దక్షప్రజాపతి తీవ్ర శాపానికి గురయ్యాడు. తన ఉనికిని అమవాస్య, పౌర్ణమిలు చేసుకున్నాడు. 15 రోజులు వృద్ధి, 15 రోజులు క్షీణం. ఏడు ప్రధాన గ్రహాలలో దేనికీ ఈ పరిస్థితిలేదు. ఒక్క చంద్రుడికి తప్ప. ఒక్క శివుడి దయవల్ల మాత్రమే దక్షశాపం సవరించబడింది. తలమీద చంద్రవంక శివుడు ధరించడానికి కారణం ఈ అభయప్రదానమే. ఇక కేతు నీచస్థితి, ప్రేమించి మోసం చేయడం, ఆ ప్రేమలో డబ్బు కాంక్ష తప్ప మరేది లేకపోవడం. పైకి మేకవన్నె పులిగా, అత్యంత ప్రేమాభిమానాల్ని నటించడం. యుగ యుగాలుగా ప్రేమ పేరిట వీరివల్ల మోసపోతున్నా కనువిప్పు కలగదు. ఇది చర్విత చరణం. అలా జరుగుతూనే ఉంటుంది.

శుక్ర, చంద్ర, సమ్మేళనం వీరికి కళారంగ ప్రాప్తిని ఇస్తుంది. సినీ టివి రంగాల్లో విజయబావుటా ఎగరవేస్తారు. 7-5-1861లో పుట్టిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అత్యుత్తమ 'గీతాంజలి' కావ్యం కోసం ప్రతిష్టాత్మక నోబుల్ బహుమతి అందుకొని భారతదేశ ఖ్యాతిని ప్రపంచదేశాల్లో ఇనుమడింపచేసారు. మనసులోని మర్మాల్ని,

అది చేసే మాయాజలాన్ని కళ్లకు కట్టారు. మనసుకవి ఆచార్య ఆత్రేయ (7-5-1921) అలనాటి సినీపాటల కోయిల పి.లీల 19-5-1934లో, ప్రముఖ సినీ కెమెరా మాంత్రికుడు బాలూ మహేంద్ర 19-5-1939లో పుట్టారు. ఈయన నిర్మించి, దర్శకత్వం వహించిన ఎన్నో చిత్రాల్లో శ్రీదేవి అత్యంత అద్భుతంగా నటించిన వసంత కోకిల మరపురాని కళాఖండం. ప్రముఖ గీత రచయిత చంద్రబోస్ 10 మేలోనూ, ప్రస్తుత మధుర గాయని సునీత 10-5-1978లోనూ పుట్టారు. ప్రముఖ సినీహీరో జూ.ఎన్టీఆర్ 20-5-1983లో పుడితే గీతరచయిత సిరివెన్నెల 20-5-1955లో పుట్టారు. సాక్షాత్ జదగ్గురు ఆదిశంకరాచార్యులా అనిపించిన మహా ఆధ్యాత్మికవేత్త చంద్రశేఖర మహస్వామి (ఈయన గురించి చాగంటి కోటేశ్వర రావుగారు తమ ప్రవచనాల్లో అద్భుతంగా వర్ణిస్తారు.) జన్మించింది 20-5-1894 లో ! 4-5-1947లో పుట్టిన దర్శక లిజెండ్ దాసరి 31-5-1943లో పుట్టిన హీరో కృష్ణ, 23 మేలో పుట్టిన దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు, నటుడు చంద్రమోహన్, ఇలా ఎందరో కళామతల్లి ముద్దు బిడ్డలు. ప్రతి ఒక్కరికీ వందనాలు.

వీరు గొప్ప స్నేహశీలంగలవారు. స్నేహంకోసం ప్రాణం ఇస్తారు. ఒక్కోసారి నష్టపోతారు. కళాత్మకమైన వస్తువులతో ఇంటిని అందంగా తీర్చిదిద్దుకుంటారు. అధికంగా తెలుపు నీలిరంగులు వాడతారు. అద్భుతమైన మ్యూజిక్ సిస్టం, ఖరీదైన ఎల్ఇడి టివి, ఖరీదైన ఫర్నిచర్ కన్పిస్తాయి. సన్నిహితులకు, బంధుమిత్రులకు విందు ఏర్పాటు చేయడంలో వీరిని మించినవారు లేరు. స్టార్ హోటల్లో పార్టీలేర్పాటు చేస్తారు. అలాగని వీరేదో ధనవంతులనుకోడం కూడా పొరపాటే. డబ్బు సమస్య కాదు. అభిరుచి ప్రధానం. డబ్బులేకపోతే అప్పైనా చేసి మనసులో ఉన్నది చేతల్లో చేసి చూపిస్తారు. కొంతమంది భారీ వడ్డీవ్యాపారం చేస్తూ, ఆ మనీటర్నోవరే తమ సంపదగా భావిస్తారు తప్ప, తీసుకున్నవారు ఎవరు ఎగ్గొట్టినా, తాము ఏమవుతారో అస్సలు ఆలోచించరు. ఈ ఇంఫాక్ట్ వృద్ధాప్యం వచ్చినపుడో, వీరికి పెద్ద ఖరీదైన అనారోగ్యం వచ్చినపుడో వీరికి ప్రాక్టికల్‌గా అర్థం అవుతుంది. డబ్బు పొదుపు చేసి ఉంటే బాగుండేదని అప్పుడు తీరిగ్గా పశ్చాతాప పడతారు. వృషభరాశివారు చేస్తున్న పెద్ద తప్పిదం ఇదే. 'ఎంతో చిన్నది జీవితం...ఇంకా చిన్నది యవ్వనం..అనుభవించరా' అనుకుంటారు తప్ప యవ్వనం ఉన్నా లేకపోయినా, జీవితం మాత్రం జీవించి ఉన్నంతవరకు ఉంటుందని, జీవితావసరాలు చనిపోయేవారకు వెన్నంటే ఉంటాయనే ముందుచూపు చాలామందికి ఉండదు. ఈ అవేర్‌నెస్ ఉన్నవారు వివేకవంతులు. ఎఫ్‌డిలు, ఇళ్లు, ఇళ్లస్థలాలు,షాపులు, బంగారంలాంటి వాటిమీద వీరు హైపైగా ఉన్నప్పుడే ఇన్వెస్ట్ చేయాలి. వృద్ధాప్యంలో కూడా కులాసాగా, దిలాసాగా లైఫ్‌ను ఎంజాయ్ చెయ్యాలి. అలా చేయనివారు మిగిలినవారిని అడుక్కోవాలి.

మీరు వృషభాన్ని ఎప్పుడైనా పరిశీలించారా? మంచి ఎత్తు, పొడుగు, బలిష్టమైన ఆకారం. సాధారణంగా కామ్‌గా ఉంటుంది. శివాలెత్తే కోపంతో బుసలు కొడుతూ

విజృంభించి కొమ్ములతో కుమ్మిపడేస్తుంది. అది దానిసహజ లక్షణం. అందుకే దాని ముందుకు వెళ్లడానికి అంతా భయపడతారు. ఈ రాశివారిదైనా అదే వృషభ లక్షణం. కోపం రానంతసేపు కూల్‌గా ఉంటారు. వస్తే చండ ప్రచండులై కోపంతో ఊగిపోయి ఎదుటవార్ని గడగడ లాడించేస్తారు. కొంతమంది చేయి చేసుకుంటారు. మరికొంతమంది ఆగ్రహంతో వస్తువుల్ని విసిరి కొడుతూ భీభత్సం సృష్టిస్తారు. ఇందులో ఆడ, మగా,పిల్లల మినహాయింపేం లేదు. కోపం వస్తే మాత్రం వీరు వీరు కాదు. మనకుతెలినీ కొత్త వ్యక్తులు.

మరో కీలక విషయం ప్రేమ, ఇష్క్, లవ్, కాదల్! తాము ప్రేమించిన ప్రియురాలకో, ప్రియుడికో సర్వం సమర్పయామి. జస్ట్... వారిని ఇష్టపడితే చాలు. దానికి లాజిక్ లేం అవసరంలేదు. వీరి లవ్ మేజిక్ అలాంటిది. ఇక వీరిని తన సౌందర్యంతో గాని ప్రేమతోగాని హోల్డ్ చేయగల లైఫ్ పార్టనరైనా అంతే. ఒకటే తారకమంత్రం. వారు వీరికి నచ్చాలి. అంతే ! వారి అడిగింది అప్పు అయినా చేసి ఇచ్చేస్తారు. తమ కుందా, లేదా నైజాంతా! ఆ ప్రేమించిన వారు కేతు నీచస్థితి వల్ల మోసకారులైతే, వీరు చాలా నష్టపోతారు.

వస్త్ర ప్రపంచాలు, షాపింగ్ మాల్స్, సినీథియేటర్స్, గోల్డ్ షాపులు, ఫుడ్ పార్లర్లు, స్టార్, నార్మల్ లాడ్జిలు, ఫంక్షన్ హాల్స్, క్లాత్ బొటిక్‌లు, ఫ్లవర్ షాపులు, బిగ్, స్మాల్ బజార్‌లు, ఫేషన్ డిజైనింగ్, ఏక్టింగ్,డ్యాన్స్ ఇనిస్టిట్యూట్‌లు, బ్యూటీ, స్లిమ్, హైర్ ట్రైకాలజీ, ప్లాంటేషన్ కేంద్రాలు లాంటి వాటిలో వీరిలోనే కొందరు యజమానులు, మరికొందరు వర్కర్లు, అలాగే చంద్రజల సంబంధంవల్ల నేవీ, మర్చెంట్, నేవీ, షిప్పింగ్, ఫిషింగ్, పోర్ట్‌లలో ఉద్యోగ, వృత్తి, వ్యాపారాలు, ఇరిగేషన్, మున్సిపాల్టీ వాటర్ ప్రాజెక్టుల కంట్రాక్టర్లు, కూల్‌డ్రింక్స్, మినరల్ వాటర్,ఐస్ ఫ్యాక్టరీ, ఐస్‌క్రీమ్, మిల్క్, మిల్క్ ప్రొడక్ట్స్, ఇలా ఎన్నో వ్యాపార, ఉద్యోగాలు వీరికి ఉపాధిగా లాభసాటిగా ఉంటాయి.

మరికొందరు వైద్యులు, వైద్య సిబ్బంది, హాస్పిటల్స్ నిర్వాహణ,నిర్మాణం, మందుల తయారీ, హోల్‌సేల్, రిటైల్ అమ్మకం, వైద్య కళాశాలలు, హోటల్ మేనేజ్‌మెంట్ విద్యాసంస్థలు మొ॥వాటిలో విస్తరించి ఉంటారు.

ఆర్థికంగా – డబ్బు సంపాదించడం సులువు. దాని నిలబెట్టుకోడం కష్టం. వృద్ధాప్యానికి సరైన మనీప్లాన్ అవసరం.

ఆరోగ్యంగా – అధిక శారీరక కష్టం అనర్థదాయకం. శీతల వ్యాధులవల్ల ఆరోగ్య సమస్యలొస్తాయి.

మేలో 1,10,19,28 సూర్యగ్రహ పుట్టిన తేదీ ఫలితాలు

మేనెల (వృషభరాశి) శుక్రుడి పాజిటివ్ ఇల్లు. చంద్రుడి ఉచ్చస్థితి ఈ రాశిలో ప్రధాన ఎడ్వాంటేజ్. ఇది భూతత్వరాశి. ఈ గ్రహకలయికలో సూర్యసంఖ్యలో పుట్టిన

వారికి సూర్య, శుక్ర, చంద్ర, గ్రహాల ఫలితాలతోపాటు రాహుగ్రహ ఫలితాలు కూడా ప్రభావం చూపుతాయి.

సూర్యుడు గ్రహరాజు, సృజనాత్మకశక్తికి, అభివృద్ధికీ కారకుడు. ఈ కారణంవల్ల ఈ తేదీల్లో పుట్టినవారు జీవితంలో చెప్పుకోదగ్గ ఉన్నత స్థితిని సాధిస్తారు. వీరికి అసాధారణ తెలివితేటలు అదృష్టం, ఎన్నో విజయాల్నిస్తుంది.

తమ మీద వీరికి అపార నమ్మకం ఉంటుంది. క్రియేటివ్ థాట్స్, స్వంతంగా నిర్ణయించుకున్న పథకాలతో ముందుకు సాగుతారు. సాధారణంగా సహనంగా, జెంటిల్‌గా ఉంటారు. కోపంవస్తే మాత్రం ఆగ్రహంతో రెచ్చిపోతారు. తమకు వ్యతిరేకంగా కుట్రలు పన్నినవారిని సహించరు. అలాగే అసూయ చెలరేగినా ప్రశాంతంగా ఉండలేరు. తమ పనుల్ని విమర్శించినా తట్టుకోలేరు.

తాము చేపట్టిన ఏ కార్యానైనా భారీగా చేయడం వీరికలవాటు. అలాంటి భారీ ఖర్చు అవసరమా అన్నది ముందుగా ఆలోచించరు. ఇది వృషభరాశి శుక్ర ప్రభావం. ప్రముఖ నిర్మాత 10 మేలో పుట్టిన ఎం.ఎస్.రాజు ఇందుకో మంచి ఉదాహరణ. దేవీపుత్రుడు, వర్షం, ఆట, పౌర్ణమి లాంటి ఎన్నో భారీ సినిమాలు తీసారు. కొన్ని హిట్టయ్యాయి. కొన్ని ప్లాపయ్యాయి. ప్రస్తుతం వీరి చిత్రాలు లేవు.

ప్రజలతో సంబంధ బాంధవ్యాలున్న ఏ వృత్తిలోనైనా వీరు విజయం సాధిస్తారు. మున్సిపాల్టీలు, రాజకీయాలు, సినిమాలు, టివి షోలు, వస్త్రప్రపంచాలు, బంగారు ఆభరణాలు, సినీధియేటర్లు, హోటల్ మేనేజ్‌మెంట్, పుడ్‌పార్లర్లు, ఫిషింగ్ బోట్లు, ఇలా ఎన్నో. భారీ ఆసుపత్రులనునిర్మించి వాటి అధినేతలుగా వ్యవహరిస్తారు. రాజకీయాల్లో గతకర్ణాటక మంత్రి, కేంద్రమంత్రి ఎం.ఎస్.కృష్ణ (1-5-1932) దివంగత తెలుగుదేశం హోంమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి (1-5-1950) గత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ (28-5-1923) లాంటివారు ప్రకాశించారు. సినీరంగంలో ప్రముఖ హీరో అజిత్ (1-5-1971), గీతరచయిత చంద్రబోస్ (10మే) గాయని సునీత (10-5-1978) నటి నమిత (10-5-1981) లాంటి వారెందరో. సంగీతదర్శకుడు కోటి 28 మేలో పుట్టారు. ఎన్నో టివి షోల్లో మెరుస్తూన్నారు.

గ్రహపరంగా సూర్యశుక్రులు శత్రువులు. ఆ కారణంగా వీరిలో చాలామందిలో విప్లవభావాలు పెల్లుబుకుతాయి. 19-5-1894లో పుట్టిన రచయిత చలం అప్పట్లో ధైర్యంగా స్త్రీవాద రచనలు చేసారు. 'మైదానం' లాంటి గొప్ప విభిన్న నవలలు వ్రాసారు. నాథూరం గాడ్సే (19-5-1910) గాంధీజీని హత్య చేసాడు. దేశానికి స్వాతంత్ర్యంతెచ్చిన గొప్ప శాంతిపావురాన్ని నేలకూల్చాడు. ఏగ్రేట్ లాస్ టుది నేషన్.

విలాసవంతమైన జీవన విధానం, ఊహాత్మకమైన వ్యాపారాలు భారీయెత్తున చెయ్యడం వల్ల నష్టం కలుగుతాయి. ఈ రెండింటి విషయంలో వీరు జాగ్రత్త

పడాలి. ఆరోగ్యం సాధారణంగా మంచిదే. అదుపులేనితిండి, మద్యంపార్టీలు, సమయా సమయాలు పాటించకపోవడం, అవిశ్రాంతత నిద్రలేమి శరీరాన్ని భారీగా పెంచే ప్రమాద ముంది. చలి, వర్షాకాలల్లో జలుబు, ఊపిరితిత్తుల వ్యాధులొస్తాయి. వీరు రేపుకోసం ధనం, ఆస్తులుదాచుకోవాలి. లేనిపక్షంలో ప్రస్తుతం దినాలు ఎలా గడచి పోయినా వృద్ధాప్యం శాపమవుతుంది. చాలానష్టాల్ని, విచారాల్ని ఎదుక్కోవలసి వస్తుంది.

మేలో 2,11,20,29 చంద్రగ్రహ పుట్టిన తేది ఫలితాలు

మేనెల (వృషభరాశి) లో చంద్ర సంఖ్యల వారిమీద శుక్ర, కేతు ప్రభావాలుం టాయి. ఈరాశిలో చంద్ర ఉచ్చస్థితివల్ల డబుల్ చంద్ర ఫలితాలు ప్రాప్తిస్తాయి. అలాగే డబల్ కేతు స్థితి ప్రాప్తించడం వల్ల 'కుజవత్ కేతు' కారణంగా, కూడా మరి కొందరు అకస్మాత్తుగా హత్యచేయబడే ప్రమాదం వుంది.ఏమైనా ఈ రాశిలో జన్మిం చిన చంద్ర సంఖ్యల వారిలో '29'లో పుట్టిన వారు మరింత జాగ్రత్తగా ఉండాలి. ఎంత ఉన్నతస్థితికి వెళతారో అంతటి ఊహించని పెను ప్రమాదాలకు లోనవుతారు.

మొత్తంమీద వీరిది ప్రేమించే మనస్తత్వంగా ఉంటుంది. ప్రేమ మయమైన ఊహల్లో, ఆలోచనల్లో మనసు సదా తేలిపోతుంటుంది. భావోద్వేగాలు అధికం. అలాగే చంద్రుడి సబ్జెక్ట్సు అయిన సాహిత్య, కవిత్వ, సినీ, పత్రికారంగాల్లో మంచి అభివృద్ధి ఉంటుంది. ఈ విషయాల్లో వీరి ప్రతిభా సామర్థ్యాలు దిగంతాలకు వ్యాపి స్తాయి. స్త్రీలైతే పురుషుల్ని, పురుషులైతే స్త్రీలను విపరీతంగా ఆకర్షిస్తారు. లవ్ ఎపిసోడ్లు నడుపుతారు. ఈ సంబంధాల కారణంగా కొంతమంది ఆర్థిక లబ్ధి పొందు తారు. మరికొంతమంది లవ్ మేరేజెస్ చేసుకుంటారు. ప్రేమించిన వారితో పారిపోయే వారు కొందరు. పెళ్లయినా అక్రమ సంబంధాలు నెరిపేవారు మరికొందరు. కన్నతల్లి పట్ల మమకారం ఎక్కువ. మాతృ సంబంధ ఆస్తులు, స్త్రీ సంబంధ ఆస్తులు కలిసి వస్తాయి. కొంతమందికి ద్వితీయ వివాహ యోగం ఉంటుంది. రక్త సంబంధీకుల్ని పెళ్లాడేవారు మరికొందరు, కొంతమంది భార్యాభర్తల మధ్య అనుమానాలు, గొడవలు, అసంతృప్తి, విడాకులు కూడా అధికమే. పోలీస్ కేసులు, కోర్టు కేసులు తప్పవు.

ఆధ్యాత్మికత, ఖగోళ శాస్త్రం, జ్యోతిషం, అతీంద్రియ విద్యలు, ఆత్మల విషయాల్లో పరిశోధనలాంటి విభిన్న విషయాల్లో కొంతమంది ప్రగతి సాధిస్తారు. వీరి ఇల్లు అందమైన వస్తువులతో అలంకరించబడి ఉంటుంది. పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చదనంతో అలరారుతుంటాయి. తరచు ప్రయాణాలు, తీర్థయాత్రలు చేస్తారు. ఇళ్లు మారుతుంటారు. ఇతరులు కష్టాల్లో ఉంటే స్పందించి, తమ వంతు సహాయం చేస్తారు. అపరిచితులతో సైతం ఇట్టే స్నేహం చేస్తారు. ఏ ప్రాంతమైనా, ఎలాంటి వారిలోనైనా కలసిపోతారు.

ప్రముఖ తెలుగు యువహీరో జూ,.ఎన్టీఆర్ 20-5-1983 లోనూ, ప్రముఖ సినీ కవి సిరివెన్నెల సీతారామశాస్త్రి 20-5-1955లో పుట్టారు. కంచి శంకరాచార్య

చంద్ర శేఖర మహస్వామి 20-5-1894లోనూ, ఆంధ్ర జ్యోతిష్కులు, జ్యోతిషగ్రంథ కర్త పుచ్చా శ్రీనివాసరావు 11-5-1960లో పుట్టారు. ప్రముఖ కన్నడ హీరో అంబరీష్ 29-5-1952లో జన్మించారు. గతంలో కేంద్రమంత్రిగా కూడా పనిచేసారు. సినీనటి సుమలత భర్త. ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రమంత్రి.

29-5-1917లో పుట్టిన అమెరికా పాపులర్ అధ్యక్షుడు జాన్.ఎఫ్.కెన్నడీ హత్య చేయబడ్డారు. గన్‌తో ఆయనను పొట్టను పెట్టుకున్న హంతకుడు లీహార్వే ఓస్వాల్డ్. 29-5-1959లో పుట్టిన రీజెన్సీ సిరామిక్స్ యానం, ప్రసిడెంట్ (ఆపరేషన్స్) చంద్రశేఖర్‌ను, అక్కడ చెలరేగిన కార్మిక ఘర్షణల్లో హత్య చేసారు.

ఇండియన్ నేవీ, మర్చంట్ నేవీ, షిప్పింగ్, కోస్ట్ గార్డ్, ఓఎన్జీసి మెడికల్ రంగాల్లో వీరికి ఉపాధి అవకాశాలు అధికం. పాలు, నీరు, సంబంధ వ్యాపారాలన్నీ కలిసివస్తాయి. ఎవరూ చెప్పనక్కరలేకుండానే వీరితో చాలామందికి భవిష్యత్తు విషయాలు తెలుస్తాయి.

ఆర్థికంగా - సినీ, కళారంగాలవల్ల, డబ్బు కలసివస్తుంది. ప్రభుత్వ ఉద్యోగాల వల్ల ఆదాయం నిలకడగా ఉంటుంది. మనీ పొదుపు అవసరం.

ఆరోగ్యంగా - రకరకాల శీతల వ్యాధులవల్ల బాధలధికం. శ్వాసకోశ, ఊపిరితిత్తుల, సైనస్, వినికిడి సమస్యలొస్తాయి.

మే నెలలో 3,12,21,30 గురు గ్రహ పుట్టిన తేది ఫలితాలు

మే నెల (వృషభరాశి) శుక్రుడికి చెందిన బలమైన ఇల్లు. భూతత్వరాశి. ఇక్కడ చంద్ర ఉచ్ఛస్థితి అనివార్యం. ఈ రాశిలో జన్మించిన గురుసంఖ్యా జాతకులు అన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండడం అవసరం. కారణం, గురు,శుక్ర గ్రహాలు దేనికవే బలమైనవి. పరస్పర శత్రుగ్రహాలు. అయితే ఇక్కడ గృహరీత్యా శుక్రుడిదే ఆధిక్యం. అంటే గ్రహ సంఘర్షణ. వీరిపై గురు, శుక్ర, చంద్ర గ్రహాల ప్రభావం తప్పనిసరి.

వీరిలో ప్రేమించే గుణం అదుపులో ఉండాలి. ఎలాగైనా అభివృద్ధిలోనికి రావాలనే కాంక్షను బలంగా పెంచుకోవాలి. తమకన్నా సాంఘికంగా, వ్యాపారరీత్యా ఉన్నవారితో సావాసం చేయాలి. వారిని రోల్‌మోడల్‌గా తీసుకొని జీవితంలో రైజ్ కావడానికి యత్నించాలి. అదే సమయంలో ఆరోగ్యం కాపాడుకోవాలి.

అన్యాయాలపై తిరగబడతారు. తమ సానుభూతి చూరగొనే ఎలాంటి సమస్యలపై పైనా పోరాడతారు. మతపరమైన విషయాలపై స్వాతంత్ర్య వైఖరిని అవలంబిస్తారు. స్వంత ఫిలాసఫీని ఏర్పర్చుకుంటారు. 3-5-1959లో పుట్టిన మధ్యప్రదేశ్ బిజెసి సన్యాసిని ఉమాభారతి ఇందుకో ప్రముఖ ఉదాహరణ. మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి గతంలో వరించినా ఆ పదవిలో ఎంతోకాలం కొనసాగేక పోవడం దురదృష్టం. ఇటీవలే కేంద్రమంత్రి అయ్యారు.

ఈ దురదృష్టం చాలామంది ఈ గ్రహ కాంబినేషన్‌లో పుట్టినవారిలో జీవితంలో కన్పిస్తునే వుంది. 12-5-1960లో పుట్టిన సినీనటుడు అచ్యుత్ కొన్ని చిత్రాల్లో మంచి పాత్రలు చేసాడు. 'తమ్ముడు' చిత్రంలో పవన్ కళ్యాణ్ సోదరుడిగా నటించాడు. ఎంతో ఉజ్జ్వల భవిష్యత్తున్న ఈ యువనటుడు గుండెపోటుతో చిన్నవయసులోనే అర్ధంతరంగా కళ్లు మూసారు. 'షో' చిత్రంతో వెలుగులోకి వచ్చాడు 12-5-1960 లో పుట్టిన ప్రముఖ సినీ దర్శకుడు నీలకంఠ. సూపర్‌హిట్ చిత్రం మిస్సమ్మ ఆయన జీవితంలో మేలిమలుపు. నటి భూమికను గొప్పగా హైలెట్ చేసి నిలబెట్టింది. ఆ తరువాత చేసిన ఆయన చిత్రాలు అంతగా ఆడలేదు. 21మేలో పుట్టిన అబ్బాస్‌కు సినిమాల్లో అవకాశాలు తగ్గాయి. 215-1958లో పుట్టిన రాష్ట్రమంత్రి కాంగ్రెస్ నాయకుడు ధర్మాన ప్రసాదరావుది ఘనచరిత్ర. కాని డా. రాజశేఖరరెడ్డి హయంలో జరిగిన ఆర్థిక కేసుల్లో ఇబ్బందిపడ్డారు. మంత్రిపదవిని,పార్టీని వీడారు.

21-5-1960లో పుట్టిన మలయాళం సూపర్‌హీరో మోహన్‌లాల్‌కు అవ కాశాల వన్నె తగ్గలేదు. కళాత్మకమైన అభిరుచులు వీరి కుండడం తప్పనిసరి. శుక్రుడు, చంద్రుడి ప్రభావంవల్ల చిత్రలేఖనం,సంగీతం, సినీ,టివి రంగాలు, ఇలా ప్రజాబాహు ళ్యానికి చేరువయ్యే ఏవృత్తిలోనైనా వీరు రాణిస్తారు. అయితే తమ జీవితాల్ని సక్సస్‌ఫుల్‌గా ఉంచుకొనేందుకు వీరు సరైన ప్రణాళికలు రచించుకోవాలి. పకడ్బందీగా ముందుకు సాగాలి. 30-5-1950లో పుట్టిన హిందీనటుడు పరేష్ రావెల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి. శంకర్‌దాదా ఎంబిబిఎస్ చిత్రంలో సీనియర్ డాక్టర్‌గా అద్భుతంగా నటించారు.

వీరిలో చాలామందికి త్వరగా పెళ్లవుతుంది. అయితే ఆ వివాహం నిలబడడం కష్టం. మరో వివాహం జరిగే అవకాశాలు అధికం. ఆ వివాహమైనా నిలబడుతుందా లేదా అన్నది అనుమానమే. అలాగే కొంతమంది అసాధారణమైన ప్రేమ ఎపిసోడ్లు నడుపుతారు. ఇలాంటి వారికి న్యూమరాలజీ కౌన్సిలింగ్ అవసరం.

ఇతరులకు న్యాయం చెయ్యాలనే తలపుతో చాలామందిలో శత్రుత్వం తెచ్చుకుం టారు. పుట్టిన ఊరుపైనా, ఇంటిపైనా మమకారం ఎక్కువ. అలాగే మంచి దేశ భక్తిపరులు. దేశ సంక్షేమం కోసం జాతీయ ప్రాజెక్టులు చేపట్టేవారు మరికొందరు. వీరిలో చాలామంది సుప్రసిద్ధలాయర్లవుతారు. 12-5-1951లో పుట్టిన గత టిడిపి స్పీకర్ యనమల రామకృష్ణుడు అటున్యాయవాదిగా, ఇటు రాజకీయవేత్తగా రాణించ డం గమనించాలి. ప్రస్తుతం ఆంధ్రరాష్ట్ర ఆర్థికమంత్రి.

మరికొంత మంది వైద్యవృత్తిని స్వీకరించి ఉన్నత ప్రమాణాలను నెలకొల్పుతారు. వైద్య వృత్తిలో ఉన్నవారికి ప్రముఖ మానవతా మూర్తి,నర్సింగ్ దైవం, రెడ్‌క్రాస్ సంస్థ స్థాపకురాలు 12-5-1820లో పుట్టిన ఫ్లారెన్స్ నైటింగేల్ ఆదర్శం.

ఉపాధ్యాయ వృత్తిలో మరికొందరు రాణిస్తారు. విద్యాసంస్థల్ని నిర్వహిస్తారు. హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలు నడుపుతారు. ఆడియో, వీడియో, డబ్బింగ్

ధియేటర్లు కొంతమంది నిర్వహిస్తారు. 3-5-1965లో పుట్టిన వైజాగ్ విజయకుమార్ ఈ రంగంలో ఎప్పటినుండో ఉన్నారు.

వీరిది ఎంతో ఫ్రెండ్లీ నేచర్. పైన పేర్కొన్న అన్నిరంగాలు వీరికనుకూలమే. ఎటొచ్చీ, ఆషామాషీగా కాక సరైనప్లానింగ్ ఉండాలి.అప్పుడు అందరిలాగే వీరూ సక్సస్ బాటలో దూసుకెళ్లడం తథ్యం.

ఆర్థికంగా - బాగుంటుంది. ఎన్నో మార్గాలు, అవకాశాల ద్వారా ధనం వస్తుంది. షేర్లు, క్విక్ మనీ స్కీమ్‌లు దెబ్బతీస్తాయి.

ఆరోగ్యంగా - అధికంగా శ్రమపడడం ఆరోగ్యానికి ప్రమాదం కల్గిస్తుంది. హార్ట్ ఎటాక్ వచ్చి చిన్నవయసులోనే ప్రాణంపోయే ప్రమాదం ఉంది.

మే నెలలో 4,13,22,31 రాహుగ్రహ పుట్టినతేది ఫలితాలు

మేనెల (వృషభరాశి)లో పుట్టినవారు శుక్రగ్రహ పాజిటివ్ ఫలితాలు పొందు తారు. చంద్రుడిది ఈ రాశిలో ఉచ్ఛస్థితి. ఈ రెండూ కళాగ్రహాలు. రాహుగ్రహానికి కూడా సినీరంగ సంబంధం వుంది. ఆకారణంగా ఈరాహుసంఖ్యల్లో పుట్టిన వారు ఈ పై గ్రహ కలయికవల్ల అత్యధికంగా, సమున్నతంగా సినీరంగంలో రాణిస్తారు.

వీరి జీవితం అసాధారణంగా ఉంటుంది. ఊహించని మలుపులతో జీవన యానం కొనసాగుతుంది. యుక్తవయసు వరకు వీరిలో చాలామంది జీరోలుగానే ఉంటారు. ఆపైన క్రమంగా హీరోలవుతారు. స్ట్రీలైనాఅంతే. వీరి గత జీవితానికి, వర్తమాన జీవితానికి, భవిష్యత్తకు హస్తమశకాంతర తేడా ఉంటుంది. ఒకప్పుడు చేతిలో చిల్లిగవ్వలేని వీరిలో చాలామంది క్రమేణా అపార ధనవంతులవుతారని ఊహించలేరు.

ఆయన ఒక చిన్నపాటి రచయిత.భవిష్యత్తును వెదుక్కుంటూ చెన్నై వచ్చారు. తన కథల్ని సినీ నిర్మాతలను కలసి వినిపిస్తు వచ్చారు. మంచి అవకాశంకోసం సహనంతో నిరీక్షించారు. చివరకు అది రానేవచ్చింది. తాత మనవడు చిత్రరూపంలో. ఆయన ఆర్టిస్టిక్ స్టామినా సినీఇండ్రస్ట్రీకి తెలిసివచ్చింది.ఇక ఆయన వెనక్కి తిరిగి చూసుకోలేదు. సూపర్‌డూపర్ హిట్లు తీసారు. అవార్డులు, రివార్డులు అందుకున్నారు. జర్నలిజం మీద మక్కువతో ఉదయం పత్రిక నిర్వహించారు. రాజకీయాల మీద మక్కువతో అక్కడా కష్టపడి ఏకంగా కేంద్రమంత్రి పదవి దక్కించుకున్నారు. 'శనివత్‌రాహు' అన్నట్టు శని సంబంధమైన బొగ్గుగనులశాఖ నిర్వహించారు. 150చిత్రాలు తీసిన ఆ కళామతల్లి ముద్దుబిడ్డ ప్రముఖ దర్శకులు దాసరి నారాయణ రావు (4-5-1947) నిజంగా ఒక లిజెండ్. మోహన్‌బాబు, మురళీమోహన్, జయసుధ లాంటి ఎంతోమందికి ఆయన గాడ్‌ఫాదర్. బొబ్బిలిపులి, ప్రేమాభిషేకం, మేఘసందేశం, రాములమ్మ లాంటి గొప్ప సినిమాలు ఆయన మాత్రమే తీయగలరు. ఆయన సాధించిన ఘనవిజయాల్ని ఈ నెలలో పుట్టిన రాహు సంఖ్యలవారు స్ఫూర్తిగా

తీసుకోవాలి. విశాఖపట్నంలో మారుమూల ప్రాంతం మింది గ్రామంలో ఒక సామాన్య సర్పంచ్ కొడుకాయన. కానీ రాజకీయంగా ఎదిగాడు. కాంగ్రెస్‌పార్టీలో ప్రస్థానం కొనసాగించి ఎమ్మెల్యే, ఆపైన రాష్ట్రమంత్రి కూడా అయ్యారు. ఆయనే 4-5-1955లో జన్మించిన దివంగత గుడివాడ గుర్నాధరావు.

ప్రేమ అన్నది ఈ గ్రహకాంబినేషన్‌లో జన్మించినవారికి ఒక తప్పనిసరి ఎలిమెంట్‌గా కన్పిస్తున్నది. ఎదుటివారు ఎవరు? ఎలాంటివారు? తమ ప్రేమను అర్థంలేనా. తమను ప్రేమిస్తున్నట్లు చెపుతూ, శారీరకంగా చేరువవుతున్న వీరు ఇతరులకు కూడా అలాంటి గ్రీన్ సిగ్నల్ ఇస్తూన్నారా? మరోప్రక్క ఇంట్లోవారు వారు చెప్పే వ్యక్తిని పెళ్లి చేసుకోకపోతే హర్ట్ అవుతారేమో? అన్న మిశ్రమ ఫీలింగ్, సందేహాల్లో చాలామంది అమ్మాయి, అబ్బాయిలు ఉంటారు. ఒక ప్రక్క ప్రేమించిన వారితో లవ్ డేటింగ్‌లోఉంటూనే మరోప్రక్క తల్లిదండ్రులు చూసిన సంబంధాన్ని చేసుకోడం, ఒక్క వీరికే చెల్లింది. చాలా విచిత్రమైన డ్యూయల్ నేచర్. ఇలాంటి ఉదాహరణలెన్నో నా జ్యోతిష అనుభవంలో చూసి నిర్ఘాంత పోయాను. ఇది ఒక ప్రమాదకరపరిణామం.

మరికొంతమంది స్త్రీ,పురుషులు డబ్బుకోసమో, స్వంత లాభం కోసమో ఆస్తులున్న విడో, డైవర్సీ, రిచ్ వ్యక్తుల్ని పెళ్లాడమో లేదా అక్రమ సంబంధం పెట్టుకోడమో చేస్తున్నారు. కారణాలెమైతేనేం, వీరు చిత్రంగా ధనవంతులవుతున్నారు. ధనం సంఘంలో వారి వైఫల్యాన్ని కప్పివేస్తోంది. ఆ డబ్బుతో వీరిచ్చే విందులు వినోదాలు, పెట్టు పోతలకు బంధువులు బ్రహ్మరథం పడుతున్నారు. కానీ కనీపెంచిన తల్లి దండ్రులను వీరు నరకం చూపిస్తున్నారు. వారికి మిగిలిన కొద్దిపాటి ఆస్తిని గూడా లాగేసుకోడానికి, కుట్రలు, కుతంత్రాలు చేస్తూ చాలా బాధలు పెడుతున్నారు. ఇలాంటి వారిని విధాత ఒక కంట కనిపెడుతున్నాడని రాహువుతో కలసి ఉండే శని దేవుడు వీరిని ఉపేక్షించడని, వారి స్వంత సంతానం మూలంగా వృద్ధాప్యంలో వారికి అంతకన్నా ఎక్కువ టార్చర్ పెడతాడని వీరు తప్పక గ్రహించాలి. ఇది తప్పదు.

ఈ సంఖ్యలవారు సినీ రాజకీయరంగాల్లోకి నిరభ్యంతరంగా వెళ్లవచ్చు. జ్యోతిష్కులు, సంఖ్యాశాస్త్రవేత్తలు కావొచ్చు. అయితే అతి పవిత్రంగా ఆ వృత్తి కొనసాగించాలి. లేని పక్షంలో పతనం తప్పదు. మరికొంత మంది వైరాగ్య, భక్తి, భగవత్ సేవల్లో పునీతులవుతున్నారు. రామభక్త ధనుడు త్యాగయ్య (4-5-1767) సామవేదం షణ్ముఖశర్మ (4మే) ఇలాంటి వారు.

సినీనటి త్రిష (4-5-1983) హీరోకృష్ణ (31-5-1943) ఆర్తి అగర్వాల్ (4-5-1977) ఈజిప్ట్ ప్రెసిడెంట్ హోస్నీ ముబారక్ (4-5-1928) సంఘ సంస్కర్త రాజారామ్‌మోహన్‌రాయ్ (22-5-1772) లాంటివారు ఈ గ్రహకలయికలో జన్మించిన ఇతర ప్రముఖులు.

ఆర్థికంగా – సినీ, టివి, జ్యోతిష రంగాలద్వారా ధనం సంపాదిస్తారు. అసాధారణ పద్ధతుల్ని ఎంచుకుంటారు. స్త్రీ, పురుషులవల్ల పరస్పర లబ్ధి ఉంటుంది.

ఆరోగ్యంగా – సన్నగా ఉండేవారికి క్రమేపీ పెరిగే ఒళ్లు, నడుంనొప్పి, స్త్రీలకు గర్భధారణ సమస్యలు, సరిగ్గా తినకపోడం ద్వారా ఆరోగ్య సమస్యలొస్తాయి.

మే నెలలో 5,14,23 బుధ గ్రహ ఫలితాలు

మేనెల (వృషభరాశి) శుక్రుడి పాజిటివ్ ఇల్లు. ఈ రాశిలో చంద్రుడిది ఉచ్ఛస్థితి. కేతుగ్రహానిది నీచస్థితి. బుధ సంఖ్యల అంశల్లో కళా అంశ కూడా ఒకటి. ఆకారణంగా ఈ రాశిలో పుట్టిన బుధ సంఖ్యల వారిది సినీరంగ స్వర్గధామం అని చెప్పవచ్చు.

వీరు తమతమ రంగాల్లో సునిశిత మేధావులుగా పేరు పొందుతారు. మేథస్సే వీరి అసలైన సంపద. దాంతో ఎన్నోఅద్భుతాలు చేయగలరు. వీరి ఆలోచనల్ని, ప్లాన్స్‌లను, ఎదుటివారు అర్థం చేసుకోడం కష్టం. ముఖ్యంగా ఇతరుల జోక్యాన్ని ఇష్టపడరు. పనిలో పూర్తిగా మునిగిపోయే పని రాక్షసులు. ఏ రంగంలోనైన మనసు పెట్టి పనిచేసి మంచిరిజల్ట్స్ సాధించడం వీరికే చెల్లింది. అయితే చాలామంది ఒకే రంగానికి కట్టుబడి ఉండకపోవడం వీరు చేస్తున్న తప్పిదం. ఒకే ఫీల్డ్ మీద కాన్సన్‌ట్రేషన్ చేస్తే వీరికి అదనపు లాభాలుంటాయి. ఆ సబ్జెక్టుమీద మాష్టర్స్ అయిపోయి ఆ ఫ్రూట్స్ జీవితాంతం ఎంజాయ్ చేస్తారు. 5 మేలో పుట్టిన టి1సిరిస్ అధినేత గుల్షన్ కుమార్ ఇందుకో ప్రముఖ ఉదాహరణ. సినిమాలు, వాటిలో పాటలు సరే. వారిలో సూపర్ హిట్‌పాటల్ని ఎంచి, వాటిని వర్ధమాన గాయకులతో పాడిస్తే ఎలా ఉంటుం దన్న డిఫరెన్ట్ కాన్సెప్ట్ ఆయనపై కాసుల వర్షం కురిపించింది. అప్పటి టాప్ సింగర్స్ మహమ్మద్ రఫీ, కిషోర్‌కుమార్, లతామంగేస్కర్, ఆశాభోంస్లే, సూపర్ హిట్ పాటల్ని సోనూనిగమ్, కుమార్ సానూ, లాంటివారితో పాడించి ఆయన మార్కెట్లో ఘన విజయం సాధించాడు. వివిధ దైవాల మీద భక్తిపాటలు అనూప్ జలోటా, అనూరాధా పడ్వాల్ లాంటి వారితోపాడించి, భారతదేశ కేసెట్ల రంగంలో సరికొత్త ట్రెండ్‌ను సృష్టించాడు. కాని పెరుగుట, విరుగుటకే అన్నట్టు సంగీత రంగంలో ప్రత్యర్థుల అసూయా ద్వేషాలకు గురై హత్య చేయబడ్డాడు. ప్రముఖ హిందీనటి బిసాపాబసు 5-5-1979లో పుట్టింది.

ఇతర రంగాల్లోనూ వీరిది ఇదే విజయ పరంపర. ప్రముఖ సైంటిస్ట్ ఫారిన్ హీట్ (14మే) ఉష్ణోగ్రతను కొలిచే సాధనాల్ని కనుగొన్నాడు. కార్మికులకు ఖచ్చితమైన పనివేళలు సాధించిన కారల్ మార్క్స్ (5మే), మెస్మరిజం కళలో ఆద్యుడు, నిష్ణాతుడు ఎఫ్ఎ మెస్మర్ (23-5-1733), ప్రపంచ పటం మొదటిసారిగా తయారుచేసిన మెర్ కాటర్ (5-5-1512) ఇలా ఎంతోమంది.

స్త్రీలైతే పురుషుల్ని, పురుషులైతే స్త్రీలను ఆకర్షిస్తారు. ఎంత ప్రేమికులైనా తమను కట్టడి చేయడాన్ని సహించరు. నిర్లక్ష్యం చేయడాన్ని భరించరు. చాలా లవ్, రోమాంటిక్ ఎపిసోడ్లు నడుపుతారు గాని వీరి ప్రేమలు, తరచు మారిపోతుం టాయి. చాలామందికి తొందరపడి చిన్నవయసులో చేసుకున్న పెళ్ళి నిలబడ్డం కడదాకా కొనసాగడం కష్టం. పెళ్లి మూలంగా తలెత్తే సమస్యలు వీరి కెరీర్‌మీద,

భవిష్యత్తు మీద ప్రభావాన్ని చూపిస్తాయి. వీరి బ్రెయిన్ పవర్, వైటాలిటీ కొనియాడదగ్గది. ప్రముఖ సినీనటుడు చంద్రమోహన్, హీరోగా, కేరెక్టర్ ఆర్టిస్ట్‌గా ఇప్పుడు తండ్రిగా ఏకాలానికి తగ్గట్టు ఆపాత్రలో ఇంకా నడిస్తూనే ఉన్నాడు. ఎ వెరీ లాంగ్ జర్నీ ఇన్ సినీఫీల్డ్. 23-5-1962లో పుట్టిన దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు ఒక సక్సస్‌పుల్ సినీ ఐకాన్. ఎవర్ లాస్టింగ్‌గా సినీఫీల్డ్‌లో జైత్రయాత్ర సాగిస్తూనే ఉన్నారు. సినీనిర్మాత దర్శకుడు వి.వి.ఎస్.చౌదరి, (23మే) సినీనిర్మాత ఎమ్మేల్యే వెల్‌ఫేర్ గ్రూప్‌చైర్మన్ (23మే) 1400 చిత్రాలు చేసిన హాస్యనటి రమాప్రభ (5-5-1947) కన్నడ హీరోయిన్ లక్ష్మీరాయ్ (5-5-1981) ప్రముఖ హిందీ హీరోయిన్ వహీదా రెహమాన్ (14-5-1936) ఇలా చాలామంది. నటి రమాప్రభ ఆర్థిక పరిస్థితి గురించి పత్రికల్లో వచ్చింది.

జీవిత ప్రారంభంలో ఏమీలేని వీరిలో చాలామంది క్రమంగా మంచి ధనాన్ని ఆర్జిస్తారు. భూమిమీద, స్థిరాస్తులు, ఇళ్లమీద పెట్టుబడుతు పెట్టి ఆస్తుల్ని సుస్థిరం చేసుకుంటారు. షేర్స్, స్పెక్యులేషన్, సినీనిర్మాణం లాంటివి జయాపజయాలతో దోబూచులాడతాయి. ఏదో ఒక కెరీర్‌ను నమ్ముకోడం, దాన్నే అంటిపెట్టుకొని కడ దాకా కొనసాగడం, వీరికి ఆర్థిక భరోసా నిస్తుంది. ప్రేమ పేరుతో సర్వం కోల్పోడం ప్రమాదకరం.

ఆర్థికంగా – సంపాదించడం కష్టంకాదు. దాన్నికోల్పోకుండా ఉండడం కష్టం.

ఆరోగ్యంగా – నరాల వ్యాధులొస్తాయి. తలకు, ముఖానికి దెబ్బలు తగుల్తాయి. జననాంగ బాధలుంటాయి. ఆపరేషన్లు జరుగవచ్చు.

మేనెలలో 6,15,24 శుక్ర సంఖ్యల్లో పుట్టిన తేది ఫలితాలు

మేనెల వృషభరాశి అధిపతి శుక్రుడు. 6,15,24 అనేవి ఎలాగూ శుక్ర సంఖ్యలే. కనుక వీరిపై 'డబల్' శుక్ర ప్రభావం ఉంటుంది. చంద్రుడిది ఈ రాశిలో ఉచ్చస్థితి. కేతువుది నీచస్థితి. ఇది భూతత్వరాశి.

శుక్రుడు సాధారణంగా ప్రేమ స్వరూపుడు. ప్రేమమూర్తి, ఆ కారణంగా ఆ ప్రేమ అనేది వీరి జీవితంలో ముఖ్యపాత్రను పోషిస్తుంది. వ్యక్తిగత జీవితంలోగాని, తమ ప్రియతముల పట్లగాని వీరి ప్రేమ ప్రసరిస్తుంది. ప్రవహిస్తుంది. వారికోసం ఏమైనా చేసే గుణం అలవడుతుంది. తనవారు అనుకున్న వారికోసం కేవలం కుటుంబంలోనేకాదు, ఉద్యమాలలోకి, యుద్ధంలోకైనా దూకే మనస్తత్వం వీరిది. ఈ గుణం 6-5-1881లో జన్మించిన భారత ప్రధాని నెహ్రూ తండ్రిగారైన ఆగర్భ శ్రీమంతుడు మోతీలాల్ నెహ్రూలో చూసాం. తనకున్న తరగని సంపదతో ఆయన నాకెందుకులే అని ఊరుకోలేదు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలోకి దూకాడు. ధైర్య సాహసాలతో బ్రిటిష్‌వార్ని ఎదిరించాడు. తన తనయుడు జవహర్‌లాల్‌నెహ్రూను దేశభక్తుడిగా తీర్చిదిద్దాడు. వారి స్వగృహం ఉత్తరప్రదేశ్, అలహాబాద్‌లో త్రివేణీ

సంగమం ప్రాంతంలోవుంది. మొన్నటినెహ్రూ జన్మదినం (14-11-2013) సంద ర్భంగా వారి ఇంటిని సందర్శించే అరుదైన భాగ్యం మాకు దక్కింది. ఆ ప్రాంతమంతా దేశ స్వాతంత్ర్యంకోసం పోరాడిన మహానుభావుల పదఘట్టనలే. నాదేహం పులకరిం చింది. మోతీలాల్ నెహ్రూముద్దుల మనవరాలు, నెహ్రూ గారాలపట్టి ఇందిరా గాంధి ఆ ఇంటిని మ్యూజియంగా మార్చి దేశప్రలకు అంకితమిచ్చింది. నెహ్రూ, ఆయనతల్లి స్వరూపారాణి, తండ్రి, భార్య కమలానెహ్రూ,సోదరి విజయలక్ష్మి పండిట్, ఇందిరా గాంధి, అరుదైనచిత్రపటాలు, వారువాడిన డ్రాయింగ్, బెడ్‌రూమ్‌లు, ఆనాటి వస్తు వులు, యధాతథంగా మనంచూడొచ్చు. మనమీనాడు అనుభవిస్తున్న స్వాతంత్ర స్వేచ్ఛాఫలాలకు వీరుకర్తలు. ప్రతిభారతీయుడూసందర్శించాల్సిన దివ్యప్రదేశం ఇది.

జన్మతా ఆంగ్లేయుడైనా, ఆయన ఆత్మ భారతీయం. ఆంధ్రీయం. తూర్పున ప్రవహిస్తున్న గోదావరీనదీజలాల్ని, ఒడిసిపట్టి పంటపొలాల్లోకి ప్రవేశింప చేస్తే చక్కని పంటలు పండి ఆంధ్ర ప్రజానీకం ఇంత తిండి తింటాడు కదా అన్న గొప్ప సంకల్పం వారికి కలిగింది. వారి ప్రేమ విశ్వజనీనం. తన గుర్రంపై గోదావరి నది పరివాహక ప్రాంతమంతా ఎన్నోసార్లు కలియదిరిగి, ధవళేశ్వరం వద్ద గోదావరి నదికి ఆనకట్ట నిర్మించాడు. ఇదొక బృహత్‌ప్రయత్నం. తరతరాల తెలుగువారి సౌభాగ్యం. 15-5-1803లో పుట్టిన సర్‌ఆర్థర్ కాటన్ దొరగారూ. జన్మంటే మీది జన్మ. తెలుగు వారు ముఖ్యంగా ఉభయగోదావరి జిల్లాల ప్రజలు మీకు ఋణగ్రస్తుల య్యారు. మీరుకేవలం ఒక ఇంజనీర్‌కాదు. ఆంధ్రదేశ అపర భగీరథులు. గోదావరి నదీమతల్లి ప్రవహ ఘోషతోసదా మీపేరు ప్రతిధ్వనిస్తునే ఉంటుంది. ఇది చంద్ర గ్రహ ఉచ్చస్థితి కానుక.

సౌందర సాధనాల వ్యాపారాలు, కళా, రచనా, క్రీడారంగాలు, సినీ, టివి ఫీల్డ్‌లు, హోటల్ మేనేజ్‌మెంట్ విద్యాలయాల లాంటివి వీరికి బాగా సూటవుతాయి. స్తోమతఉన్నవారు సినీ చిత్రనిర్మాణం, టివిషోలు, ఫుడ్‌పార్లర్లు, స్టార్‌హోటల్స్, లాడ్జిలు, గెస్ట్‌హౌస్‌లు, వస్త్రప్రపంచాలు, షాపింగ్ మాల్స్, బిగ్ బజార్లు, సినీధియేటర్లు, బంగారు, వెండి ఆభరణాల్లాంటి పెద్ద పెద్ద వ్యాపారాలు చేస్తారు. కొంతమంది ఇవే చిన్న బడ్జెట్‌తో చేస్తారు. మరికొందరు వీటిలో వర్కర్స్‌గా ఉంటారు.

రాగ ద్వేషాలు రెండూ వీరిలో సమపాళ్లలో ఉంటాయి. ఎంత గొప్పగా ప్రేమించ గలరో, అంత గొప్పగా ద్వేషింపగలరు కూడా. వీరిలో ఒక దేవత, దెయ్యం రెండు ఉంటాయి. దేనినీ కంట్రోల్ చేసుకోలేరు. అలాగే అసూయగుణం కూడా వీరిలో ఎక్కువే. సాధారనంగా శాంతంగా ఉంటారు. కర్తవ్య నిర్వాహణకే అధిక ప్రాధాన్యం ఇస్తారు. కోపం రాకపోతే సౌమ్యంగా ప్రవర్తిస్తారు. కోపం వస్తే మాత్రం అపర దుర్వాసమునులై రెచ్చిపోయి ఎదుటివార్ని గడగడలాడించేస్తారు.

ప్రకృతి అందాల్ని ప్రేమిస్తారు. తమ ఇంటిని కళాత్మకంగా తీర్చిదిద్దుకుంటారు. సంపన్నులైన వారి గృహాలు ఇంద్రభవనాన్ని తలపింపచేస్తాయి. వాస్తు పరిశీలనకు

వెళ్ళినపుడు, ఇలాంటి భవనాల్ని చూసి నేను ఆశ్చర్యపోయాను. అవకాశం ఉంటే మంచి గార్డెన్, పూలమొక్కలు, ఇంటి ఆవరణలో కనువిందు చేస్తాయి. సంగీతమంటే ప్రాణం. పాటలు తన్మయత్వంతో వింటారు. కష్టమైనాకారుకొంటారు స్నేహితుల్ని, బంధువుల్ని,స్త్రీలను ఆదరించడంలో ముందుంటారు. విందు వినోదాలతో వారిని సంతృప్తి పరుస్తారు. డబ్బున్నా, లేకపోయినా, డబ్బున్న వారిలాగే ప్రవర్తించడం వీరి ప్రత్యేకత.

పిల్లలంటే ప్రత్యేక ఆసక్తి,చాలామందికి ఆడసంతానం. ఆలస్య సంతానం కల్గుతుంది. పిల్లలు పుట్టనివారు వారిని పెంచుకుంటారు.

స్త్రీలను పురుషులు, పురుషుల్ని స్త్రీలుఇష్టపడతారు. ఎన్నో రోమాంటిక్ ఎపిసోడ్లు నడుపుతారు. ఆర్థికంగా వారిని ఆదుకోడం,ఖరీదైన గిఫ్ట్‌లివ్వడం వీరికే చెల్లింది. పరాయిస్త్రీ, పురుష ప్రేమలు స్వార్థంతో నిండినవని, వినాశహేతువులని వీరుతెల్సుకోవాలి. అలా తెల్సుకొనేలోగా చాలా డబ్బు సంపద కోల్పోతారు.

ఎంత తిన్నామన్నది కాదు, ఎంత జీర్ణం చేసుకున్నామన్నది ముఖ్యం. అలాగే వీరు ఎంత లైఫ్‌ఎంజాయ్ చేసామన్నదికాదు. ముసలివయస్సుకు ఎంత దాచుకున్నామన్నది ముఖ్యం. ఓల్డ్ ఏజ్ డెలికసీ కాన్సస్ ఉన్నవారు, డబ్బు, ఆస్తిపాస్తులు దాచుకున్నవారు ధన్యులు. అలాచేయనివారు వృద్ధాప్యంలో బ్రతకడానికి నానా అగచాట్లు పడే దురదృష్టవంతులు.

ఆగర్భ శ్రీమంతురాలు విక్టోరియామహారాణి (24-5-1819) హిందీ నృత్యహీరోయిన్ మాధురీ దీక్షిత్ (15-5-1967) యంగ్‌హీరో శ్రీరామ్ (15-5-1989) షూటర్ గగన్ నారంగ్ (6-5-1983) రేడియం అణుధార్మికత కనుగొన్న ఫ్రెంచ్ సైంటిస్ట్ పియర్‌క్యూరీ లాంటి ఎందరో ఈ సంఖ్యారాశిలో జన్మించారు.

ఆర్థికంగా – సినీ, టివి, కళారంగాలు, ఫుడ్‌కోర్టులు, షాపింగ్ మాల్స్ లాంటివి లాభాల పంట పండిస్తాయి. ప్రేమ సంబంధాలవల్ల డబ్బు పోగొట్టుకుంటారు.

ఆరోగ్యంగా – లేవిస్ తిండి, విలాస జీవితం మీ ఆరోగ్యానికి చెక్ పెడతాయి. స్థూలకాయంవల్ల హార్ట్ ఎటాక్ వస్తుంది. బ్రాంకైటిస్ వ్యాధులు ట్రబుల్ చేస్తాయి.

మేనెలలో 7,16,25 కేతు సంఖ్యల్లో పుట్టినతేది ఫలితాలు

మేనెల (వృషభరాశి) కళారాశైన శుక్రుడికి చెందినది. 7,16,25 సంఖ్యలు కేతు గ్రహ ప్రభావాన్ని కలిగి ఉంటాయి. చంద్ర సంబంధం గలవి. వృషభరాశిలో చంద్ర ఉచ్చస్థితి ఈ కేతు చంద్ర స్థితిని మరింత అధికం చేస్తాయి. ఆ కారణంగా వీరు కళారంగంలో అత్యుత్తమ స్థానాలు పొందుతారు. అయితే వృషభరాశిలో కేతు నీచస్థితి కొంత ప్రతికూల ఫలితాలనిస్తుంది.

స్త్రీ పురుష సంబంధ బాంధవ్యాలు. వారి మధ్య ఆకర్షణ, లబ్ధి చేకూరడం, తమకు తోచిన, తాము నమ్మిన విషయాలే కరెక్ట్ అనుకోడం, ఒకోసారి పిడివాదం,

మంచి ఆర్టిస్టిక్ టాలెంట్, రచనా, కవితాశక్తి, వృత్తిలో కొంత దైవసంబంధం, జ్యోతిషం, ఖగోళ విషయాలు, నమ్మలేని ఆత్మశక్తుల ప్రమేయం ప్రభావం, పలు విషయాల్లో పరిశోధనా సామర్థ్యం, మానవీయ కోణ, దృక్పథాలు, పబ్లిక్ వెల్‌ఫేర్, కొంగ్రొత్త విషయ పరిశోధనల పట్ల ఉత్సాహం, ఆసక్తి, వైద్యరంగంలో విజయాలు, రక్షణ రంగాల్లో ఉద్యోగాలు లాంటివెన్నో ఈ ప్లానెటరీ కాంబినేషన్లోకి వస్తాయి.

దయచేసి నేను ముందు పేజీల్లో వ్రాసిన మే నెలలో 2,11,20,29 చంద్ర సంఖ్యల్లో పుట్టినవారి ఫలితాలు కూడా ఈ ఫలితాలకు జోడించి చదవాలి. కారణం, చంద్రుడ్ని, కేతువును విడదీయలేం. విడివిడిగా చూడలేం. ఒక కాయిన్ కున్న బొమ్మ, బొరుసు లాంటివారు. చంద్ర, కేతువులంటే వాటి ఫలితాలు ఆల్‌మోస్ట్ ఒకేలా ఉంటాయని అర్థం చేసుకోవాలి.

7-5-1921లో పుట్టిన సినీకవి, మాటల రచయిత ఆచార ఆత్రేయ లేని సినీ పరిశ్రమలేదు.చంద్రుడు మనఃకారకుడు. అందుకే ఈయన మనసు పాటల స్పెషలిస్ట్. 'మనసు' మీద ఎన్నో అజరామరమైన అద్భుత గీతాలు వ్రాసి సినీ ప్రేక్షకుల మనసులో నిల్చిపోయారు మనసున కెన్నోమార్గాలు. కనులకు ఎన్నో స్వప్నాలు. ఎవరొస్తారో.. ఎవరుంటారో... ఏమగునో మన కలలు, (మనసే మందిరం) మనసు మూగదే కాని బాసుండది దానికి...చెవులున్న మనసుకే వినిపిస్తుందా ఇది. (మూగమనసులు) మనసులేని బ్రతుకొక నరకం. మరువరాని, మనిషొక నరకం.' (సెక్రటరీ) మనసు లేని దేవుడు. మనిషి కెందుకో మనసిచ్చాడు. (ప్రేమలు-పెళ్లిళ్లు) మనసు గతి ఇంతే. మనిషి బ్రతుకింతే మనసున్న మనిషికీ సుఖము లేదంతే (ప్రేమనగర్) లాంటి మనసు పెట్టి వ్రాసిన మనసు పాటలెన్నో. ఈ అన్ని చిత్రాల్లో 20-9-1923లోపుట్టిన అక్కినేని నాగేశ్వరరావు నటించడం మరో విశేషం. ఈ 7-2- కాంబినేషన్ ప్రభావాన్ని గమనించండి.

7-5-1821లో పుట్టిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ మరో కవితా అనర్ఘ రత్నం. ఆత్రేయమనసు సంబంధంగా గీతాలు వ్రాస్తే ఠాగూర్ కావ్యం వ్రాసి దానికి నోబుల్ బహుమతి అందుకొని, బ్రిటిష్‌వారి దాస్య శృంఖలాలలో ఉన్న భారత దేశ ఖ్యాతిని ప్రపంచదేశాలలో ఇనుమడింపచేస్తారు. మన జాతీయ గీతం జనగణమన సృష్టికర్త. ఆయనను బెంగాల్ ప్రజలు తమ గుండెల్లో దాచుకున్నారు. ఇటీవలి నా కలకత్తా పర్యటనలో నేను గమనించిన విషయం ఇది. ప్రముఖ సినీ కవి సుద్దాల అశోక్‌తేజ 16-5-1954లో పుట్టారని ఆయన నాకు చెప్పిన కొన్నిగుర్తుల్ని బట్టి తెల్సుకొని, వారికి తెలియపరచినాను. భారతదేశంలో తొలి సంగీత ఆధారిత రియాల్టీ షో పాడుతా తీయగా ప్రముఖగాయక లిజెండ్ ఎస్.పి.బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో ప్రారంభమైన సంచలన శుభదినం 16-5-1996. గత '17' ఏళ్లుగా ఈ కార్యక్రమం కొనసాగుతూనే వుంది. గాయనీ మణులు సునీత, గీతామాధురి, గోపికాపూర్ణిమ,

మల్లిఖార్జున్, పార్థసారధి, రామాచారి లాంటివారు ఈ కార్యక్రమ మధుర ఫలాలే. సినీ సంగీత ప్రియుల్ని ఎంతగానో ఆకర్షించిన వినూత్న కార్యక్రమం.

ఆర్థికంగా – తొలినాళ్లలో కష్టాలు, క్రమేపీ ఆర్థిక అభివృద్ధి, సినీ, టివి రంగాలు కలసివస్తాయి. స్త్రీ, పురుష సంబంధాల వల్ల కూడా లబ్ధి.

ఆరోగ్యంగా – మద్యం తీసుకోకూడదు. అధికంగా ఆలోచించకూడదు. నరాల్ని ఎక్కువగా స్ట్రెయిన్ చేయకూడదు. జలుబు, జ్వరాలు డౌన్ చేస్తాయి.

మేనెలలో 8,17,26 శని సంఖ్యలో పుట్టినతేది ఫలితాలు

మేనెల (వృషభరాశి) శుక్రుడికి చెందిన పాజిటివ్(అనుకూల కార్యచరణ)రాశి. ఈ రాశిలో చంద్ర ఉచ్చస్థితి. కేతు నీచస్థితి స్వాభావికం. 8,17,26 సంఖ్యాధిపతి శనికి శుక్రుడు మిత్రుడు. శని ప్రభావం ఎక్కుడుంటుందో అక్కడ ఆటోమేటిక్‌గా రాహు ప్రభావం కూడా ఉంటుంది. 8,17,26 మేలో పుట్టిన వారి మీద తమకు తెలీకుండానే ఇన్ని గ్రహశక్తులు ప్రభావం చూపిస్తాయి.

అయితే వీరు అదృష్టవంతమైన జీవితం గడుపుతారు. లేదా దురదృష్టవంతమైన జీవితం గడుపుతారు. మరికొంతమంది ముందు అదృష్టవంతులై తిరిగి పరిస్థితులు కారణంగా దురదృష్ట వంతులవుతారు. ముందుగా చెప్పినట్టు వృషభరాశి శుక్రుడు శనికి మిత్రగ్రహం. అది అదృష్టానికి కారణం. మిత్రగ్రహమైనా తనకు ఒనగూడిన కర్మఫలాది కారకత్వంతో శని ప్రభావం శుక్రుడ్ని డామినేట్ చేస్తే, అది దురదృష్టానికి కారణం. చాలావరకు ఈ సంఖ్యలవారు తమ తప్పిదాలను తామే స్వయంగా కారకులవుతారు.

తాము పుట్టి పెరిగిన పరిసరాల ప్రభావం వీరి మీద గణనీయంగా ఉంటుంది. ఇతరులనుండి, కుటుంబ సభ్యులనుండి ప్రేమాప్యాయతల కోసం తపించి, అవి లభించక జీవితంలో ఒంటరితనం అనుభవిస్తున్నవారు ఎందరో. వచ్చిన చిక్కల్లా వీరు తమలోని ప్రేమానురాగాల్ని హృదయంలో గాఢంగా ఫీలవుతారేగాని, పైకి వ్యక్తీ కరించలేరు. చేతల్లో ప్రదర్శించలేరు. ప్రేమించిన వారి కోసం కూడా. వీరు చేసిన సహాయ సహకారాల్ని చాలామంది గుర్తించరు. కృతజ్ఞత ప్రదర్శించరు. ఇదొక బాధాకరమైన అనుభవం. అలాగే చాలామందికి జీవితభాగస్వామి సహకారం, ప్రేమాభిమానాలు లభించవు. కష్టాలు తప్ప. స్త్రీలకు అత్తపోరు ఉంటుంది.

అలాగే వృత్తిలో, కెరీర్‌లో ఎన్నో కష్టాలు వీరిని ఆపే వ్యతిరేక శక్తులెన్నో. అయినా వీరు వెరువరు. వెనుకడుగు వేయరు. పెనుబాధ్యత వహించి, ఆకుంఠిత దీక్ష, పట్టుదలలతో జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుతారు. '17'మే లో పుట్టిన విశాఖ వైద్యులు రెహమాన్ ఇందుకో ప్రత్యక్ష నిదర్శనం. ఎమ్మేల్యేగా, వుడా వైర్మన్‌గా ప్రతిష్ఠాత్మక 'బుథిల్' హోటల్ ఓనర్‌గా ఎదిగిన వైనం స్ఫూర్తిదాయకం. ఒక గ్రామ సర్పంచ్ స్థాయినుండి మహారాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రామంత్రి దాకా ఎదిగిన విలాస

రావ్ దేశ్‌ముఖ్ (సినీతార జెలిలీయా మామగారు) మరో స్ఫూర్తిదాయకమైన ఉదాహరణ. సినీకారెక్టర్ నటుడు చలపతిరావు (8-5-1944) భార్య చనిపోయినా, తనయుడు రవిబాబును సినీనటుడు, నిర్మాత, దర్శకుడిగా తీర్చిదిద్ది ప్రయోజకుడ్ని చెయ్యలేదా? సినీనటి మనోరమ (26-5-1943) స్వయంకృషితో ఎదగలేదా? వందలాది తమిళ, తెలుగు సినిమాల్లో నటించి తన సత్తా చూపలేదా? కృషితోనాస్తి, దుర్భాక్షమ్. ఇది ఈ సంఖ్యలవారు తెల్సుకోవలసిన జీవన సత్యమ్.

కళా, సినీ, టివి రంగాలు అనువైనవి. వైద్యరంగం, హోటల్ రంగం, రాజకీయ రంగం,కళ్యాణ మంటపాలు, ఫంక్షన్ హాల్స్, సినిమాహాళ్లు, ఫుడ్‌కోర్టులు, లాడ్జీలు, లాభిస్తాయి. ఇండియన్ నేవీ, షిప్పింగ్, టూరిజం రంగాలు మరికొందరికి మంచివి. అలాగే ఫాదర్, గాడ్‌ఫాదర్ అండ లభించినవారు మరింత అదృష్టవంతులు. తండ్రి ఏర్పర్చిన రాజకీయ వారసత్వం 8మేలో పుట్టిన విశాఖ గత యువ ఎమ్మేల్యే క్రీడా కారుడు గణబాబుకు తోడ్పడింది. 17మేలో పుట్టిన పంజాబీ బ్యూటీ సినీతార ఛార్మికి గాడ్‌ఫాదర్ ఆమెకు శ్రీఆంజనేయం చిత్రంలో మంచి బ్రేక్ ఇచ్చిన ప్రముఖ దర్శకుడు కృష్ణవంశీ.

చాలామందికి ప్రేమ వివాహాలు జరుగుతాయి. కాని పెళ్లయ్యి, కొన్నాళ్ళ కాపురంలోనే కలతలు బయల్దేరుతాయి. దానికి కారణం, ఆర్థిక పరిస్థితి. అవతలివారి ప్రేమా రాహిత్యధోరణి. మరి తొలినాళ్ళలో చిగురించిన ప్రేమ పుష్పం ఎక్కడ దాక్కుంది? అందుకే వీరు పెళ్లికి ముందే ఖచ్చితంగా చదువుకొని తమ కాళ్లమీద తామునిలబడగలగితే కష్టాలు తగ్గుతాయి. లేనిపక్షంలో ఇంట్లో, అత్తారింట్లో స్త్రీలు మాటలు పడుతూ, లేస్తూ జీవితాంతం గొడ్డు చాకిరీ చేయాల్సిందే. అలాగే స్థిరమైన ప్రభుత్వ ఉద్యోగా కోసం ప్రయత్నించాలి.

వీరు తమ రిజర్వుడ్ మనస్తత్వాన్ని విడనాడాలి. తమనుండి లబ్ధిపొంది నిర్లక్ష్యం చేసేవారిని నిలదీయాలి. మనసులోని భావాల్ని బయటకు వ్యక్తం చేయాలి. తమపై ప్రతికూలంగా ప్రచారం చేస్తున్నవారిని సమర్థవంతంగా అరికట్టాలి. నిర్భయం, నిర్మోహమాటం,ధీరత్వం, తమ ఆయుధాలుగా మలచుకోవాలి. ప్రేమ తమకళ్లకు గంతలు కట్టకుండా ముందే జాగ్రత్త పడాలి. అప్పుడే వీరు శని ప్రభావం నుంచి గణ నీయంగా బయటపడి, తమకంటూ సంఘంలో ఒక ఉనికిని ప్రత్యేకతను సముపార్జించుకొని జనప్రవంతిలో ప్రముఖ స్థానాన్ని సాధించుకుంటారు.

ఆర్థికంగా – పొదుపు పాటించాలి. నిజాయితీగల ఆర్థిక సంస్థల్లో డబ్బు పెట్టాలి. షేర్లు, స్టాక్ మార్కెట్ పడదు. భూముల అభివృద్ధి, మైనింగ్, ఇంటి ఆస్తులు మిమ్మల్ని నిలబెడతాయి.

ఆరోగ్యంగా – దేహంలో అల్సర్లు, ట్యూమర్లు, అపెండిసైటిస్, జీర్ణావయవాలు డెలికేట్‌గా ఉంటాయి.

మేనెలలో 9,18,27 కుజగ్రహ సంఖ్యల్లో పుట్టినతేది ఫలితాలు

మేనెల (వృషభరాశి) శుక్రుడి బలమైన ఇంటిలో కుజసంఖ్యలవారు తమ పట్టుదల గుణం కారణంగా అంతే బలవంతులుగా ఉంటారు. చంద్ర ఉచ్చస్థితి, వల్ల నావికారంగంలో కమాండర్లు, ఉన్నతోద్యోగులు అవుతారు. చాలామంది ప్రేమ పెళ్ళిళ్ళు చేసుకుంటారు. స్త్రీలవల్ల, భార్యవల్ల, అత్తారింటి ద్వారా మంచి లబ్ధి, ధన, కనక భూమి, వాహనాది ఆస్తులు పొందుతారు. అలాగే అధికంగా వాహన ఆక్సిడెంట్లకు గురయ్యి ప్రాణాల మీదకు తెచ్చుకుంటారు.

వీరి జీవితం చురుగ్గా, సాహసభరితంగా, ప్రేమ పూర్వకంగా శృంగారభరితంగా ఉంటుంది. మొండి ధైర్యం, పట్టుదల, తలబిరుసుతనం, లాంటి లక్షణాలు వీరిని వెన్నంటి ఉంటాయి. అధికారం వహించడం, ధనం సంపాదించడం, సంస్థల నిర్వాహణలో సామర్థ్యం, అదే సమయంలో విపరీతంగా ధన వ్యయం లాంటి ఫలితాలు కలుగుతాయి.

వీరు తమమీద తప్పనిసరి అదుపును కలిగి ఉండాలి. ప్రముఖ హాస్యనటుడు చలం (18మే) మద్యవ్యసనానికి గురయ్యారు. అది ఆయన ఆరోగ్యం మీద, అవకాశాలమీద, వైవాహిక జీవితం మీద దెబ్బతీసింది. ఆయన భార్య ప్రముఖ నటి శారద ఆయన నుండి విడాకులు తీసుకుంది. ఫలితం, చిన్నవయసులోనే అతడి మరణం. ఒక కళాకుసుమం అర్ధాంతరంగా నేల కూలింది.

వీరు తమ నోటిమీద అదుపును కలిగివుండాలి. విచక్షన లేకుండా, ఇతరుల మీద అనవసర నిందారోపణలు చేయకూడదు. ఇలాంటి చర్యలు వీరికి ప్రతికూల వాతావరణాన్ని సృష్టిస్తాయి. చాలామందితో శత్రుత్వాన్ని ఏర్పరుస్తాయి.

స్త్రీలంటే పురుషులకు , పురుషులంటే స్త్రీలకు ఆకర్షణ ఉంటుంది. ప్రేమ వీరి జీవితంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. 18-5-1969లో పుట్టిన రాబర్ట్ వాద్రా సోనియాగాంధీ ఏకైక అల్లుడు. ఆమె ముద్దుల తనయ, ప్రియాంకా గాంధిని ప్రేమించి పెళ్ళాడాడు. ఈ వివాహం అతడి ఆర్థికస్థాయిని గొప్పగా ఎలివేట్ చేసింది. కొంత మందికి లవ్ మేరేజస్ అవుతాయి.

వాహన ప్రమాదాలకు తరచు గురవుతారు. ఒకోసారి అవి ప్రాణాంతకాలవు తాయి. వీటి ద్వారా వీరి జీవితకాలం తగ్గిపోతుంది. ఆక్సిడెంటల్ హింసాత్మక మరణానికి గురయ్యే అవకాశాలు అధికం. తుఫాన్లలో, వరదల్లో నీటి ప్రవాహాల్లో వీరు ప్రయాణం చేస్తున్న వాహనాలు మునిగిపోయి పెనుప్రమాదం సంభవించే అవకాశాలూ ఉన్నాయి. వీరు అతివేగంగా వాహనాల్ని నడవడం నియంత్రించు కోవాలి. నీటి ప్రయాణాలు ప్రమాద హేతువులు.

అపజయాలు వచ్చినపుడు, మనసు వికలం అయినప్పుడు విజయం లభించి నపుడు కూడా వీరిలో చాలామంది మధువును ఆశ్రయిస్తారు. అందుకు కారణం

కుజ సంఖ్యల వారికి కేతుగ్రహంతో ఉన్న గ్రహానుబంధం కారణం. ఒక పోలీసు అధికారిగా, మిలట్రీ ఆఫీసర్‌గా, నేవీ, ఎయిర్‌పోర్స్ ఉన్నతాధి కారిగా వీరు ఎక్స్‌లెంట్‌గా రాణిస్తారు. చిన్న ఉద్యోగాల్లో కూడా మంచి పేరు సంపాది స్తారు. సమర్థులుగా అభినందింపబతారు. అలాగే కొంతమంది మంచి కవులు (ఉమర్ ఖయ్యాం) (18-5-1048) సంగీత దర్శకులు (విశ్వనాధం రామ్మూర్తి ద్వయంలో రామ్మూర్తి 18-5-1922) మంచి భక్తి వేత్తలు, ఆధ్యాత్మిక సంపన్నులు (తాళ్లపాక అన్నమాచార్య 09మే) అవుతారు. క్రీడలలో మంచి ఘనతను సాధిస్తారు. 18-5-1933లో పుట్టిన దేవెగౌడ ఒక టర్మ్ బారత ప్రధానిగా ఉన్నత సింహసనాన్ని అధిష్ఠించారు.

ఆర్థికంగా - ఉద్యోగం, పరిశ్రమ, వ్యాపారాల్లో డబ్బు సంపాదిస్తారు. కానీ మరీ ఒంటిపోకడలు మంచివి కావు. శత్రువులు ఏర్పడి కోర్టు కేసుల్లో ఇరుక్కొని ధనం కోల్పోయే ప్రమాదం ఉంది.

ఆరోగ్యంగా - వాహన ఎక్సిడెంట్లు, ముఖభాగాలకు గాయాలు, ఫ్రాక్చర్లు, ఆపరేషన్‌లు, నిప్పు, ప్రేలుడు వల్ల ఆరోగ్యానికి ప్రమాదముంటుంది.

జూన్ నెల (మిధునరాశి) (కారకత్వం: సాంకేతిక విద్యా ఉద్యోగాలు, సినీరంగం)

మిధునం అంటే ఇద్దరు. అంటే వీరిలో ద్వంద గుణాలుంటాయి. ఒక విషయం గురించి ఈరోజు పాజిటివ్‌గా మాట్లాడినవారు,మర్నాడు అదే విషయం గురించి నెటివ్‌గా మాట్లాడతారు. ఇది బుధగ్రహానికి చెందిన వాయురాశి.

తొందరగా ఎవరితోనైనా స్నేహం కలుపుకుంటారు. అంత తొందరగానూ వారితో విరోధం కూడా తెచ్చుకుంటారు. మంచి స్నేహితుడు దొరకనందుకు ఒక ప్రక్క చింతిస్తుంటారు. జీవితంలో వైరుధ్యాన్ని కోరుకుంటారు. వీరి అనుబంధం, ప్రేమ, హృదయంతో కూడినవికావు. కేవలం మనసుతో ఏర్పడేవి. మనసు చంచల మైనది కనుక ఆ విషయాల్లో ఊగిసలాట ధోరణిని ప్రదర్శిస్తారు.

ప్రేమను తమ స్వంత కోణం నుండి అనలైజ్ చేస్తారు. వివాహాన్ని ఉద్రేక ఉత్సాహాలతో చూస్తారు. సమానమైన ఆలోచనలు, తెలివితేటలు గల జీవిత భాగస్వామితో తరచు ప్రేమయాత్రలు చేస్తారు.భిన్నమైన జీవిత భాగస్వామి లభిస్తే మాత్రం వీరి దాంపత్య జీవితంలో అపశృతులు, కలహాలు వస్తాయి.ముఖ్యంగా లైఫ్ పార్టనర్ వీరు చెప్పిన ప్రతిదానికీ సరేననాలి. వారేం చెప్తేఅది చేయాలి. తాము అల్లరి పనులు చేస్తున్నా, పరాయిస్త్రీతోపరాచికాలడుతూన్న ఆమె పట్టించుకోకూడదు.

మద్యంసేవిస్తున్నా అభ్యంతరం చెప్పకూడదు. అయితే వీరిలో మరో కోణం కూడా ఉంది. తాముచేస్తున్న పనులవల్ల నష్టమే తప్ప లాభం ఉండదని తెలుసుకున్న మరుక్షణమే దాన్ని విరమిస్తారు. అలాగే భార్య విపరీతంగా సతాయిస్తుంటే కూడా భరించలేరు. టెన్షన్, తలనొప్పి తెచ్చుకుంటారు. ఆమెనుఎలా వదిలించుకోవాలా

అన్న ఆలోచనలో పడతారు. కార్యాచరణ సిద్ధం చేసుకుంటారు. వీరిలో మరో అంశం ధనసంపాదన సంపాదించని భార్యపట్ల గౌరవం ఉండదు. చులకనగా చూస్తారు. అదేసంపాదించే భార్య అయితే అందలం ఎక్కిస్తారు. అందుకే వీరుచదువుకున్న ఉద్యోగం చేయగల భార్యను పెళ్లి చేసుకోడం ఎంతైనా మంచిది.

వాహనాలంటే ఇష్టం. కారంటే మరీ ఉత్సాహం. తగిన ఆర్థికస్తోమత ఉంటే కార్లు మారుస్తుంటారు. వాహనాలు చాలాస్పీడ్‌గా నడపడం వల్ల తరచు ఏక్సిడెంట్లుకు గురవుతారు. అయినా వేగంపట్ల వీరి కుతూహలం తగ్గదు.

మిథునరాశి వాయురాశి చాలామంది విద్యార్థుల దశలో ఉన్నప్పుడే ఎన్‌సిసి (ఎయిర్‌ఫోర్స్) విభాగంలో శిక్షన తీసుకుంటారు. ఎయిర్ గ్లైడింగ్,చిన్నపాటి విమానాలు నడపడంలో శిక్షణ తీసుకుంటారు. వీరు ఎనోనాటిక్ ఇంనీరింగ్ చేసి విమాన పైలట్లు అయ్యి ఉజ్జ్వలభవిష్యత్తును పొందవచ్చు. లేదా ఎయిర్‌పోర్ట్ మేనేజర్, సూపర్‌వైజర్ ఏరో ప్లెయిన్ మైంటెనన్స్, క్లర్క్ తదితర ఉద్యోగాలు పొందవచ్చు. స్త్రీ లైతే ఎయిర్ హోస్టస్, ఎయిర్ టికటింగ్ లాంటి రంగాల్లో ఉపాధి పొందవచ్చు. ప్రభుత్వ ఉద్యోగాలకు 'హిందూస్తాన్ ఎయిర్‌నాటికల్స్‌లిమిటెడ్ లాంటి సంస్థలు వుండనే ఉన్నాయి.

ఇది టెక్నికల్ సైంటిస్ట్ రాశి వీరు బి.టెక్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్‌లాంటి కోర్సులు చేసి ఇంజనీర్‌లు కావొచ్చు. అంత ఆర్థిక స్తోమత లేనివారికి ఆల్టర్ నేటివ్ పాలిటెక్నిక్ కోర్సులో వీటినే డిప్లమో కోర్సులుగా చేయవచ్చు ఇంకా చదువు అంతగా అబ్బనివారికి ఐటిఐ ట్రేడ్‌లు ఉండనే ఉన్నాయి. ఇవి వీరికి విస్తృత ఉద్యోగావకాశాల్ని ఇస్తాయి. భారతదేశంలో 60% మంది ఉద్యోగులు ఈ వృత్తుల్లో ఉన్నారు. ఎంతోమంది సైంటిస్ట్‌లు పుట్టారు.

ఇది మెడికల్ రాశి. డాక్టర్లు, నర్సులు, కాపౌండర్‌లు, వివిధ వైద్య టెక్నిషియన్స్ కావొచ్చు. ఫార్మశీ కోర్స్‌ల్లాంటివి చేసి మెడిసన్ ఫ్యాక్టరీలలో ఉద్యోగాల్ని పొందవచ్చు. ఇది లెక్కలరాశి. ఆడిటింగ్, అకౌంట్స్, టాక్స్ కన్సల్టెంట్, సిఎ. సేల్స్ టాక్స్ ఇన్‌కం టాక్స్‌లాంటి రంగాల్లో ఎన్నో ఉద్యోగాలు వీరిని వరిస్తాయి.

ఇది ప్రయాణరాశి – రైల్వేలు, టూరిజం, బస్సులు, కార్ల, టాక్సీల నిర్వాహణ, ట్రావెలింగ్ ఏజన్సీ, కాబ్‌లు, వాటి డ్రయివర్లు మెకానిక్‌లు ఇలా ఎన్నో.

ఇది కళారాశి. ఎంతో మంది లెజెండ్స్‌కుజన్మనిచ్చింది. ఆంధ్రులకుసినీ రంగంలో, ఆరాధ్యదైవం ఎన్టీఆర్ ఈ రాశిలోనే పుట్టారు. వారి తనయుడు బాలకృష్ణదీ ఈ రాశే. సంగీత దర్శకుడు ఇళయరాజా ఆ రంగంలో ట్రెండ్ సృష్టించారు. మూవీమొగల్ రామానాయుడు ఈ రాశిని తన జన్మతో సుసంపన్నం చేసారు.

రాజకీయ రాశి. రాహుల్‌గాంధి, అంగ్‌సాన్ సూకీ, లల్లూప్రసాద్‌యాదవ్, కరుణానిధి లాంటి దిగ్గజాలున్నారు. ఎవరి ట్రెండ్ వారిదే.

ఇవి గాక షేర్లన్నా, ట్రేడ్‌మార్కటింగ్ అన్నా, స్టాక్‌ఎక్ఛేంజ్‌లన్నా అమితాసక్తి, ఆ రంగంలో విస్తరించి ఉంటారు. డబ్బు త్వరగా సంపాదించాలన్న ఆత్రుతతో చిట్‌ఫండ్‌లు మనీ గోల్డ్ చైన్‌స్కీములు. ఆకర్షక ఫైనాన్స్ స్కీములు పెట్టి ప్రజలనుండి ధనం సేకరించి బోర్డు తిప్పేసే వారు మరికొందరు.

ఇటీవల విశాఖపట్నంలో ఒక వ్యక్తి ఆంధ్ర అంతా లేండ్ వెంచర్స్ వేసాడు. బాహాటంగా, బ్రహ్మాండంగా పత్రికల్లో ప్రకటన లిచ్చాడు. ఆయా వెంచర్స్‌లో బుల్‌డోజర్ పెట్టి లాండ్ చదునుచేస్తూ ఒక అందమైన కలని కొనేవారి ముందు ఆవిష్కరణ చేసాడు. రెండులక్షలకే 150 గం॥ అందమైన ఇంటిస్థలం. మా బంధువులు, మిత్రులు అదేపనిగా ఆ సంస్థ వెంటపడుతుంటే ఆ ఎం.డి.ని కలసి అతడి డేటాఫ్‌బర్త్‌ను తెల్సుకున్నాను. క్షణంలో నా కర్తమైంది, కోట్లాది రూపాయలు వసూలుచేసి బోర్ట్ తిప్పేస్తాడని. కాని నా మాట వినేదెవరు. ఆశల రంగుల హరివిల్లు అలాంటివి. జనాలు విపరీతంగా డబ్బుకట్టి అల్లుకున్న ఆ పొదరిల్లు ఈ మధ్యే కూలిపోయింది. యం.డి. చాకచక్యంగా మునిగిపోతున్న ఆ సంస్థను కొంతమందికి కట్టబెట్టి ఎస్కేప్ అయిపోగా, ఆ నిమిత్తమాత్ర సంస్థ నిర్వాహకులు ప్రస్తుతం పోలీస్ కష్టడిలో ఉన్నారు. యం.డి. కోసం పోలీసులు గాలిస్తున్నారు. దొరికిపోతాడు. ఏం ప్రయోజనం లేదు. మరొకడెవడో మరోటి ప్రారంభిస్తాడు. షరామామూలే. ఆశ..అత్యాశ మనలోపోనంత వరకు మనం ఇలాగే బలైపోతుంటాం. ఇలా న్యూమరాలజీ విద్యవల్ల ఒక వ్యక్తి కారెక్టర్ ఈజీగా అంచనా వెయ్యవచ్చు.

ఏమైనా మిథునరాశి ఒక వెరైటీ రాశి. ఎన్నో వైరుధ్యాలున్నరాశి. జీవితంలో సక్సస్ సాధించేందుకు పలుమార్గాలున్న ప్రయోజనరాశి. ఈ రాశి ప్రభావాన్ని అర్థం చేసుకొని జూన్ (మిథునరాశి)లో పుట్టినవారు సక్రమ మార్గంలో లబ్ధి పొందండి.

జూన్ నెలలో 1,10,19,28 సూర్య సంఖ్యల్లో పుట్టిన తేది ఫలితాలు

జూన్ (మిథునరాశి) బుధుడి పాజిటివ్, అనుకూల గృహం. ఈ రాశిది వాయుతత్వం. సిన్సియర్‌గా ప్రయత్నిస్తే వీరే రంగంలో ఉన్నా వీరి ఉనికి, కీర్తిప్రతిష్ఠలు వాయువులా ప్రజల్లో వ్యాపిస్తాయి.

ఈ రాశిలో పై సూర్య సంఖ్యల్లో పుట్టినవారు సూర్య, సూర్యుడ్ని అంటి పెట్టు కొని ఉండే రాహువు, బుధ గ్రహాల కంట్రైన్డ్ ప్రభావంలోకి వస్తారు.

వీరిలో అధికశాతం సినీతారలు, రాజకీయ నాయకులు ఆయా రంగాల్లో ప్రకాశిస్తున్నారు. అందుకు కారణం మిథునరాశి గొప్ప కళారాశి కావడం. మరొకటి సూర్య సంఖ్యలు రాజ్యాధికారాన్ని ఇవ్వగలగడం. ఈ సందర్భంగా సూర్యుడు సమస్త గ్రహాలకు రాజు అన్న విషయం మర్చిపోకూడదు.

ప్రముఖ హాలీవుడ్ హీరోయిన్, సౌందర్యరాశి మర్లిన్‌మనో (1-6-1926) సినీ దర్శకుడు ఇవివి సత్యనారాయణ (10-6-1958) హీరోయిన్ కాజల్

(19-6-1985) సినీ లిజెండ్ బాలకృష్ణ (10-6-1960) లాంటి చాలామంది సినీరంగంలో ధృవతారలు.

రాహుల్‌గాంధి (19-6-1970) అంగ్‌సాన్ సూకీ (19-6-1945) పి.వి నరసింహారావు (28-6-1921) లాంటి ఎంతోమంది దిగ్గజాలు రాజకీయరంగంలో.

కరణం మల్లీశ్వరి (1-6-1975) క్రికెటర్ దినేష్ కార్తీక్ (1-6-1985) లాంటి ప్రముఖులు క్రీడారంగంలో, ముఖేష్ అంబానీ (19-6-1957) లాంటి కోటీశ్వరులు వ్యాపార రంగంలో విజయబావుటాను ఎగరేస్తునే ఉన్నారు.

రాహుగ్రహ నెగిటివ్ ప్రభావంవల్ల మర్లిన్ మనోకు 3 వివాహాలు. అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్.కెన్నడీ లాంటి వారితో అక్రమ సంబంధాలు. 36 సం॥ల చిన్న వయసులో కాలిఫోర్నియాలో స్వంత అపార్ట్‌మెంట్‌లో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య చేసుకుంది. ఈమె పునర్జన్మ ఎత్తి కన్నడ సినీహీరోయిన్ సౌందర్యగా పుట్టిందని నాడీ గ్రంథాల్లో చెప్పబడింది. అంత చిన్నవయసులోనే సౌందర్య కూడా హెలికాప్టర్ ప్రమాదంలో అకస్మాత్తుగా చనిపోడం కూడా ఆశ్చర్యమే.

వీరి అంతరంగం కరుణతో నిండి ఉంటుంది. మనసు సున్నితంగా ఉంటుంది. సానుభూతి వీరిపై అధిక ప్రభావం చూపిస్తుంది. పొగిడితే చాలు పరవశిస్తారు. వీరి మేధాశక్తి సృజనాత్మకశక్తి, కష్టించి పనిచేసే తత్వం, ఫలితాలు రాబట్టడం, అమోఘం. ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొన గలరు. ఉత్సాహంగా చురుగ్గా ఉంటారు. స్వయంగా అవకాశాల్ని సృష్టించుకుంటారు. లేదా వచ్చిన అవ కాశాల్ని సద్వినియోగం చేసుకుంటారు. చిన్నపాటి అభివృద్ధితో తృప్తి పడరు. ఒకే సమయంలో రెండు వృత్తులు చేస్తూ రెండు ఆదాయాలు పొందగలరు. ధనం అంటే అధిక వ్యామోహం. చాలమందికి సెక్సువల్ పైర్ ఎక్కువే. స్త్రీలైనా పురుషులైనా, పెళ్ళైనా, కాకపోయినా చాలామందికి ఎఫైర్స్ ఉంటాయి. ఒకేచోట కూర్చుని పనిచేయడం నచ్చదు. వీరి ఒంటికి మూవ్‌మెంట్ ఉండాల్సిందే. ప్రయాణాలంటే ఇష్టం. అవకాశాలున్నవారు తరచు విమానప్రయాణాలు చేస్తారు. వ్యాపార, ఉద్యోగ రంగాల్లో క్రమేపీ నెం.1 పొజిషన్‌కు చేరుకుంటారు. డబ్బు త్వరగా సంపాదించడం కోసం నిరంతర ప్రణాళికలు వేస్తుంటారు.

వంశపారంపర్యంగా,తండ్రి సంపాదన వల్ల కొందరు, భార్య సంపద, ఆదాయం, తోడయ్యి కొందరు, ధనవంతులవుతారు. స్పెక్యులేషన్, షేర్లు,స్టాక్ ఎక్ఛేంజ్ లాంటివి కొంతమందికి కలసి వస్తాయి కళారంగం, రాజకీరంగం వ్యాపార,ఉద్యోగ రంగాలు వీరిని ఎలివేట్ చేస్తాయి. చక్కని గ్రహ కాంబినేషన్‌లో పుట్టామన్న స్పృహను కలిగి వుండి సిన్సియర్‌గా ప్రయత్నిస్తే వీరు అధిరోహించలేని ఉన్నత శిఖరాలుండవు.

ఆర్థికంగా – స్వంత విధానాలతో ధనం సంపాదిస్తారు. త్వరగా డబ్బు వచ్చే స్కీములవల్ల ప్రమాదం. కొందరికి భార్యమూలకమైన ధనం కలసివస్తుంది.

ఆరోగ్యంగా – అధికంగా పనిచేసి నరాల వ్యాధికి గురవుతారు. తగు విశ్రాంతి, మంచి నిద్ర ఆరోగ్యానిస్తాయి.

జూన్ నెలలో 2,11,20,29 చంద్రగ్రహ సంఖ్యల్లో పుట్టినతేదీ ఫలితాలు

జూన్‌నెల మిథునరాశి. ఇది బుధుడికి చెందిన పాజిటివ్. వాయుతత్వరాశి. మంచికళారాశి. ఈరాశిలో 2,11,20,29 తేదీల్లో పుట్టినవారికి చంద్రప్రభావంతో పాటు కేతు, బుధ గ్రహాల వైబ్రేషన్స్ కూడా తోడవుతాయి. ఇవన్నీ సినీ, రాజకీయ రంగాల్లో వీరికి ఉజ్జ్వల భవిష్యత్తు నిస్తాయి.

వీరి మేధాశక్తి అపారం. సరికొత్త ఆలోచనలకు, ఐడియాలకు పెట్టింది పేరుగా ఉంటారు. విశాల భావాలు, ఇతరులపట్ల సానుభూతి ఉంటాయి. అలాగే గొడవలకు, కొట్లాటలకు యుద్ధాలకు దూరంగా ఉంటారు. చర్చల ద్వారా అలాంటివి డిప్లమసీగా పరిష్కరించుకోవాలని తమవంతు ప్రయత్నం చేస్తారు. అలా చేస్తున్నప్పుడు ఒకోసారి వీరు చాలా కష్టాల్లో ఇరుక్కుంటారు. ఇలాంటి లక్షణాలు 20-6-1946లో పుట్టిన గత రాష్ట్రమంత్రి జానారెడ్డిలో చూస్తాం.

కళాసంబంధ వృత్తి వ్యాపారాలు వీరికి మంచి అదృష్టాన్నిస్తాయి. సాహిత్యాన్ని చరిత్రను,పుస్తకాల్ని అధికంగా ప్రేమిస్తారు. 2 జూన్‌లో పుట్టిన ప్రముఖ సినీ దర్శకులు గుణశేఖర్‌ను చూస్తే ఆశ్చర్యమేస్తుంది. ఒక్కడు చిత్రం కోసం హైద్రాబాద్ చార్‌మినార్ భారీసెట్ వేసారు. అర్జున్ కోసం మధుర మీనాక్షి ఆలయాన్నే హైద్రాబాద్‌కు షిఫ్ట్ చేసారు. ఇపుడు రాణిరుద్రమదేవి కోసం వరంగల్ కోట సెట్ వేసారు. ఎంతో ఖర్చుతో కూడుకున్న భారీసెట్‌లు వేస్తారు. అంత ఖర్చుపెడితే వర్క్‌అవుట్ అవుతుందా లేదా అన్న స్పృహకన్నా ఆ వేయడంలోనే ఆనందాన్ని ఫీలవుతారు. అలాగే 2జూన్‌లో పుట్టిన ప్రముఖ దర్శకుడు మణిరత్నంది మరో రకం శైలి. జయాపజయాలు ఎలా ఉన్నా తాను అనుకున్న కథాంశమే అనుకున్న విధంగా తీస్తారు. ఇక సంగీత మేస్ట్రో ఇళయరాజా (2-6-1943) ఒక ట్రెండ్ సెట్టర్. ఎలాంటి ట్యూన్‌నైనా కట్టగల సామర్థ్యం ఆయన సొంతం. సినీసంగీత రూట్‌ను గమనాన్ని మార్చిన వ్యక్తి. సినిమా నటనే వ్యాపకంగా పెట్టుకున్న వారిలో ఉత్తేజ్ (2జూన్) శంకరాభరణం తులసి (20జూన్) లాంటివారు ఉండనే ఉన్నారు. ఒక ప్రముఖ కన్నడ చిత్ర దర్శకుడు అకస్మాత్తుగా ఉదయం నాతో పెళ్లికి ప్రపోజ్ చేసారు. సాయంత్రం ఆశ్చర్యంగా ఆయనతో నా పెళ్ళి అయిపోయింది అని ఒక టివి ఇంటర్వ్యూలో చెప్పారు నటి తులసి. ప్రేమాప్యాయతల ప్రభావం చంద్రసంఖ్యల వారి మీద అలా ఉంటుంది. అనుకోనివి అకస్మాత్తుగా జరగడమే మిథునంలో చంద్రలీల. సినీ నటి నీతూచంద్ర 20-6-1984లో పుట్టారు. ప్రముఖ సినీవిలన్, బిజెపినాయకుడు శతృఘ్నుసిన్హా ముద్దుల తనయ సోనాక్షి సిన్హా (2-6-1987) బాలీవుడ్‌లో వరుస హిట్లతో ప్రస్తుతం మోస్ట్ సక్సస్‌ఫుల్‌గా కొనసాగుతోంది. సల్మాన్‌ఖాన్ తో దబాంగ్ చిత్రంలో హీరోయిన్‌గా తొలి హాట్రిక్ సాధించింది. పేరుకు తగ్గట్టు ఆమెవి స్వర్ణ నేత్రాలే.

స్వర్ణంలా మెరిసే నేత్రాలు. చంద్రుడు జలగ్రహం. అందుకే ఒలింపిక్ గజ ఈతగాడు జానీ విస్ముల్లర్ 2 జూన్‌లో పుట్టాడు. జాక్వెస్ కౌస్టీ అనే వ్యక్తి (11జూన్) సముద్ర అంతర్భాగాన్ని అన్వేషించే సాహసి అయ్యాడు. ఇండియన్, మర్చంట్ నేవీ, షిప్పింగ్, పోర్ట్‌లాంటి సంస్థల్లో ఉద్యోగాలొస్తాయి. అలాగే వీరు కమ్యూనికేషన్ రంగంలో సైతం రాణిస్తారు. ప్రపంచానికి తొలి ఎఫ్‌యం రేడియో ప్రసారాలు అందిన తొలి శుభదినం 11-6-1935.

ఉపాధ్యాయ రంగం వీరికి కలిసొచ్చే రంగం. ప్రయత్నిస్తే మంచి టీచర్లు కావచ్చు. బీహార్ రాష్ట్రముఖ్యమంత్రి క్లిష్టసమయంలో భార్యను రాష్ట్రముఖ్యమంత్రిని చేసి చరిత్ర సృష్టించిన ఆర్జేడి అధినేత, కేంద్రమంత్రి తబ్‌తక్ సమోసేమే ఆలూ బిహార్ మే లాలూ అని సగర్వంగా ప్రకటించుకున్న విలక్షణ విచిత్ర రాజకీయ నాయకుడు లల్లూప్రసాద్ యాదవ్ (11-6-1948), మొదట్లో సామాన్య ఉపాధ్యాయుడు. ఆ తర్వాత తన రాజకీయ విశ్వరూపం చూపించాడు.

అన్ని టెక్నికల్ రంగాల్లో వీరు విస్తరించి ఉంటారు. మంచిరచయితలు, పుస్తక ప్రచురణ కర్తలవుతారు. గ్రంథాలయాలు నిర్వహిస్తారు. అధిక ప్రయాణాలు చేయడం వీరికే చెల్లింది. కొందరు తొందరపడి ప్రేమ వివాహాలు చేసుకొని, ఆ తర్వాత తీరిగ్గా పశ్చాత్తాప పడతారు. చంద్ర అంశ, మిథునరాశికుండే ద్వంద్వ ప్రవృత్తి వల్ల రెండు పెళ్ళిళ్లు చేసుకున్న వారి సంఖ్యా అధికమే. పరాయిస్త్రీ, పురుష సంబంధాలుంటాయి.

ఆర్థికంగా –అనిశ్చితిగా ఉంటుంది. ధనసంపాదనకు అధిక ప్రాధాన్యం ఇవ్వరు. సంపాదించిన డబ్బును దాచుకోలేరు.ఖర్చు అధికం.

ఆరోగ్యంగా – ఆహార నియమాలు పాటించాలి. అజీర్ణ బాధలుంటాయి. అధిక మెంటల్‌వర్రీ ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది.

జూన్‌లో 3,12,21,30 గురు సంఖ్యల్లో పుట్టిన తేది ఫలితాలు

జూన్ (మిథునరాశి) అధిపతి బుధుడు జ్ఞానకారకుడు. 3,12,21,30 గురు సంఖ్యాధిపతి గురువుసైతం జ్ఞాని అందుకే వీరిలో చాలామంది మేదావులుగా ఉంటారు.మంచి గురువులు. విద్యాసంస్థల అధిపతులూ అవుతారు. తమ పరిశోధనలతో ఎన్నోవిజయాలు పురస్కారాలు అందుకుంటారు.

వీరు గొప్ప కోరికలు, ఉన్నతాశయాలుకలిగి వుంటారు. చేపట్టిన కార్యంలో సక్సస్ సిద్ధించే దాకా వదలరు.వీరిని నిరంతరం అభివృద్ధి అన్వేషకులుగా, కార్యసాధకులుగా పేర్కొనవచ్చు. ఏ స్థాయికి, ఎంత ఎత్తుకు ఎదిగినా మరింత ఎదగాలనే నిరంతర తపన వీరిని వీడదు. వీరి ప్రయత్నమూ ఆగదు. ప్రముఖ సినీ కథారచయిత, డిఎంకె పార్టీ సుప్రీమో, ఎన్నోసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా, తన పార్టీ ఎంపీలతో కేంద్రంలో చక్రంతిప్పిన 3-6-1924లో పుట్టిన కరుణానిధి ఇందుకో ప్రముఖ

ప్రత్యేక ఉదాహరణ. వీరు పెద్ద సంస్థల్ని నిర్వహిస్తారు. పెద్ద వ్యాపారాలు చేస్తారు. ప్రభుత్వ ఉద్యో గాల్లో మంచి పదవుల్లో ఉంటారు. పెద్దవారైనా, చిన్నవారైనా వీరికుండే గుర్తింపు ప్రత్యేకం. ప్రజాసంబంధమైన మున్సిపాల్టీలు, పంచాయితీలు, పట్టణాభివృద్ధి సంస్థలు, గవర్నమెంట్ సలహాదార్లు, విదేశీ ఎంబాసిడర్లు, సినీపరిశ్రమ, ఇలా ఎన్నోరంగాలు, 12-6-1946లో పుట్టిన బిజెపి బండారు దత్తాత్రేయ, ఎన్టీఏ హయాంలో కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిగా పనిచేసారన్న సంగతి మర్చిపోకూడదు. అలాగే టూరిజం, ట్రావెల్స్, కమర్షియల్ ఇళ్లనిర్మాణం, కొత్త సైంటిఫిక్ ఆవిష్కరణలు మున్నగువాటిలో వీరిదే పై చేయి.

ఇతరులతో అవలీలగా స్నేహం చేస్తారు. ఎవరితోనైనా ఇట్టే కలసిపోయారు. ఇతరుల్ని డామినేట్ చేస్తారు. తమ జ్ఞాన సంపత్తితో ఏ టాపిక్‌మీదనైనా అనర్గళంగా మాట్లాడగలరు. వైర్‌లెస్, టెలివిజన్‌లాంటి కమ్యూనికేషన్స్ రంగాల్లో రీసెర్చిలు చేయ గలరు. మంచి స్టెనోగ్రాఫర్లు కాగలరు.బాస్‌లకు పియేలు అవ్వగలరు.

గ్రంధాలయాలు, పుస్తకరరచన, ప్రచురణ, టెక్నికల్ గ్రంథాలు, అన్యభాషా ప్రావీణ్యం, టెక్నికల్, పాలిటెక్నికల్ లెక్చరర్లు, పాలిటెక్నిక్ కళాశాలలు, బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సంస్థలు, టూ,ఫోర్ వీలర్ వాహనాల అమ్మకం. ఈ గురు, బుధ సంఖ్యా కలయికలోకి వస్తాయి. పనుల్లో వేగం వీరికిష్టం. ఆలస్యం భరించలేరు. వేగవంతమైన వాహనాల రూపకల్పనలో పాలు పంచుకుంటారు. 30-6-1863లో పుట్టిన ప్రముఖ కార్ల కంపెనీ వ్యవస్థాపకుడు హెన్రీఫోర్డ్ ఇందుకో ప్రముఖ ఉదా హరణ.

రాజకీయరంగంలో సైతం వీరి ముద్ర, ప్రభావం ఉంటుంది. గత రాష్ట్రమంత్రి, బాలరాజు (12-6-1962) గత కేంద్ర రక్షణమంత్రి జార్జ్‌ఫెర్నాండెజ్ (3-6-1930), బ్రిటిష్ ప్రధాని సర్ ఆంధోనీ ఈడెన్ (12-6-1897) అమెరికా అధ్యక్షుడు సీనియర్ జార్జ్ బుష్ (12-6-1924) లాంటి ప్రముఖులు ఈ కాంబినేషన్లో జన్మిం చారు.

సినీరంగాన హీరో గోపీచంద్ (12-6-1979) నటి శారద (12-6-1945) హీరో అల్లరి నరేష్ (30జూన్) వంటివారు పేరు పొందారు.

30-6-1934లో పుట్టిన సైన్స్ మహర్షి, సాక్షాత్తు భారతప్రధాని శాస్త్రసలహా మండలి అధ్యక్షుడు, పద్మవిభూషణ్, భారతరత్న, డా. చింతామణి నాగేశ రామచంద్ర రావు 51 విశ్వవిద్యాలయ డాక్టరేట్‌లతో, 50 పుస్తకాల సైంటిఫిక్ రచనలతో 1500 పరిశోధనా పత్రాల సమర్పణతో భారత ఖ్యాతిని దేశదేశాలలో ఇనుమడింపచేసారు. ఈ విజ్ఞాన సరస్వతికి వినమ్ర నమస్సుమాంజలి. ఇదీ బుధ, గురు, కొడుకు, పెంపుడు తండ్రి ప్లానెటరీ పవర్.

ఆర్థికంగా-సంతృప్తిగా ఉంటుంది. ధనసంపాదన బాగుంటుంది. ఒక్కోసారి ఆ ధనాన్ని సంఘహితం, బంధువుల సహాయార్థం వెచ్చించే అవకాశముంది.

ఆరోగ్యంగా– తీవ్ర తలనొప్పి, నరాల బలహీనత, శ్వాస సంబంధ వ్యాధులు, కళ్లవ్యాధులు, కాళ్లకు గాయాలు తగలడం లాంటివి జరిగే అవకాశముంది.

జూన్‌లో 4,13,22,31 రాహు సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

జూన్ (మిథునరాశి)లో బుధుడు మంచి కళాగ్రహం. వాయుతత్వరాశి. ఈ రాశిలో 4,13,22,31 సంఖ్యల్లో పుట్టిన వారిమీద రాహు, సూర్య, బుధ, గ్రహ ప్రభావాలు ఉంటాయి. ఈ కలయిక అసాధారణమైనది. వీరి జీవితాన్ని విభిన్నమైన పరిస్థితుల్లోకి నడిపిస్తుంది. ఆ కారణంవల్ల వీరి వ్యక్తిత్వం, స్వభావ గుణాలు. మామూలుగా కాక భిన్నంగా ఉంటాయి. వీరు డిఫరెంట్‌గా ఆలోచిస్తారు. అలాంటి వ్యక్తుల్ని ఇష్టపడతారు. వీరు ఎదురుచూడని సంఘటనలు జీవితంలో అకస్మాత్తుగానే జరుగుతాయి. 4-6-1946లో పుట్టిన ప్రముఖ సినీగాయకుడు ఎస్.పి. బాలసుబ్రమణ్యం. మంచి ఇంజనీర్ కావాలని చెన్నై వెళ్లారు. కాని జరిగిందేమిటి? మంచి సింగరై తిరిగి వచ్చారు. ఆయన పెళ్లి కూడా అలాంటిదే.

రాహువు ఛాయాగ్రహం. మనం సినీ ధియేటర్లలో టివిలలో చూస్తున్నది ఒరిజనల్ నటుల్ని కాదు. వారి ఛాయల్ని. అందుకే రాహువు సినీరంగాన్ని ఉత్తేజపరచి ప్రోత్సహిస్తాడు. ఇక మిథునరాశి మంచి కళారాశి అని ఇదివరకే చెప్పుకున్నాం. మరి ఈ కాంబినేషన్ సినీఫీల్డ్‌లో ఉజ్జ్వల భవిష్యత్తునిస్తుంది. కనుక వీరు సినీరంగంలోకి నిరభ్యంతరంగా రావొచ్చు. ఏక్టర్, డైరెక్టర్, కెమెరామెన్, మ్యూజిషియన్ ఇలా ఏమైనా కావొచ్చు. సినీహీరో వేణు (4జూన్), ప్రియమణి (4జూన్) తమిళ హీరో విజయ్ (22-6-1974) హిందీ విలన్ అమ్రిష్‌పురి (22-6-1932) రఘుకుంచె (13జూన్) ఇలా వచ్చినవారే.

ఇంకా ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, టెలివిజన్, టెలీపతీ, విమాన యానం లాంటి శాఖలు. సునామీ, తుఫాన్లు, భూకంపాలు,పిడుగులు తదితర అంశాల్లో పరిశోధనలు, ఉపాధి అవకాశాలు, ఇంకా మేజిక్, విచ్‌క్రాఫ్ట్స్, మంత్ర, తంత్రాలు,పునర్జన్మ లాంటి విభిన్న విషయాలపై పుస్తకాలు వ్రాస్తారు. రహస్య పరిశోధనలు చేస్తారు. మతం, ప్రభుత్వ, సాంఘిక సమస్యలపట్ల భిన్నమైన వైఖరిని కలిగి ఉంటారు.

వీరిలాగే సిమిలర్‌గా ఆలోచించే జీవిత భాగస్వామి లభిస్తే తప్ప వీరి వైవాహిక జీవితం ఆనంద ప్రదం కాబోదు. చేస్తున్న వృత్తిలో ఇతరస్త్రీలపట్ల ఆకర్షితులై, భార్య ఉండగా కూడా ద్వితీయ వివాహం చేసుకునేవారు కొందరు. ఇలాంటి సందర్భాల్లో వీరి తొలిభార్య, పిల్లలు నలిగిపోతారు. వీరు వారిని దూరంగా ఉంచుతారు. తమకు తోచిందే వేదమన్న ధోరణితో ఒక్కోసారి వీరుసైతం అందరికీ దూరమై కోర్టుకేసుల్లో ఇరుక్కుంటారు. అలాగే కొంతమంది పెళ్ళయ్యికూడా ఇతరులతో అక్రమ సంబంధాలు కొనసాగిస్తారు.

22 జూన్‌లో పుట్టిన స్త్రీలు మరింత జాగ్రత్తతో వివేకంతో ఉండాలి. వీరిని రాంగ్‌గా గైడ్‌చేసేవారు బంధువుల్లోనే ఉంటారు. దాని నేపథ్యం ఈర్ష్య అసూయలు. కాని పైకి మాత్రం ప్రేమ నటిస్తారు. భర్తమీద వీరికి అనుమానం రేకెత్తిస్తారు. వారు సంఘర్షించుకుంటే వినోదం చూస్తారు. చివరకు అది అబద్ధమని తేలేలోపుగానే అనారోగ్యంతో, మానసిక వ్యధలో చిక్కి శల్యమవుతారు. తమ వినాశనాన్ని కొనితెచ్చు కుంటారు. మెడికల్ ఖర్చు చుక్కలు చూపిస్తుంది. ఒకోసారి మరణాన్ని కూడా ఇస్తుంది.

గత కర్ణాటక రాజు కృష్ణరాజ్ వడయార్ (4-6-1884) కేంద్రమంత్రి వయ లార్ రవి (4-6-1937) లాంటి వారు, ఈ గ్రహ కాంబినేషన్లో జన్మించారు.

ఆర్థికంగా - అనిశ్చితిగా ఉంటారు. సంపాదించిన ధనం నిలబెట్టుకోలేరు. టెక్నికల్, సినీరంగాలు ఆర్థిక పుష్టిని ఇస్తాయి.

ఆరోగ్యం - అసాధారణ రోగాలొస్తాయి. డాక్టర్లను, మందులను తరచు మారు స్తారు. మానసిక రుగ్మతల్ని ఎదుర్కొంటారు.

జూన్‌లో 5,14,23 బుధ సంఖ్యల్లో పుట్టిన తీరు ఫలితాలు

జూన్ నెల (మిథునరాశి), బుధగ్రహం పాజిటివ్ రాశి ! ఇది వాయుతత్వ రాశి. ఈ రాశిలో పుట్టిన 5,14,23 సంఖ్యలవారు డబల్ బుధాధిపత్యం క్రిందకు వస్తారు. సాంకేతికంగా, వైద్యపరంగా, సినీరంగపరంగా వీరు ముందుకు దూసుకు వెళ్లడానికి ఎన్నో అవకాశాల్ని ఈ కాంబినేషన్ ఇస్తుంది.

వీరి బ్రెయిన్ షార్ప్‌గా, ఏక్టివ్‌గా రిసోర్స్‌పుల్‌గా, అనుకున్న కార్యరంగంలోకి వెంటనే దూకేట్టు చేస్తుంది. ఆలస్యం, అలసత్వం, ఒకేపనిని అదేపనిగా మూసధోర ణిలో చేయడం ఇష్టం ఉండదు. ఆ కారణంవల్ల సహచరులతో, భాగస్వాములతో కలసి దీర్ఘకాలం పనిచెయ్యలేరు. కారణం వీరఇ జీవితంలో, కెరీర్‌లో ఎన్నో పరిస్థితులు మార్పులు చోటుచేసుకోవడమే ! అలాగే త్వరగా డబ్బొచ్చే స్కీమ్‌లపట్ల అమితంగా ఆకర్షితులవుతారు.

స్పెక్యులేషన్ అంటే ప్రత్యేక ఆసక్తి. షేర్లలో, స్టాక్ ఎక్ఛేంజ్‌లలో డబ్బు పెట్టడం ద్వారా రిస్క్ తీసుకోవడానికి వెనుకాడరు. డబ్బు త్వరగా రావాలనేది వీరి ధ్యేయం. ఈ ఆసక్తివీరికి ఒక్కోసారి మంచి లాభాల్ని తీసుకువస్తుంది. ఒక్కోసారి మంచి నష్టాల్నీ తీసుకొస్తుంది. అందుకే కొంతడబ్బు రిజర్వ్‌లో దాచుకుంటే, డబ్బు లేనపుడు అది అక్కరకు వస్తుంది. ధనవంతులైతే ఇది అవసరంలేదు కాని, అందరూ ధనవంతులే అయి ఉండరు కదా!

అలాగే చేస్తున్న పనిలో రెస్ట్ ఉండదు. అవిశ్రాంతంగా పనిచేయడం వల్ల తమ నరాల వ్యవస్థ దెబ్బతిని ఆరోగ్య సమస్యలు వస్తాయని వీరు ఊహించరు. శరీరంలో నరాల ఆరోగ్యం వీరికి అత్యంత కీలకం. వయస్సు ఎక్కువవుతున్న కొద్దీ

దీని దుష్పరిణామాలు వీరికి తెలిసివస్తాయి. చేతులు కాలాక ఆకులు పట్టుకోడంవల్ల ప్రయోజనం లేదని ఆలస్యంగా గ్రహిస్తారు. ఇందుకు ఒకటే రెమిడీ. వర్క్ అండ్ రిలాక్స్ టెక్నిక్! పని చేస్తునే మధ్య మధ్య విశ్రాంతి తీసుకోడం ఒక మంచి హెల్త్ టిప్. నా మాట నమ్మండి.

డబ్బుంటే ఇల్లు, స్వంత వాహనం, కారు తరచు మారుస్తుంటారు. ప్రయాణాలంటే ఇష్టం. ఆ ప్రయాణాల్లో స్పీడ్‌గా వెళ్లడం మరీఇష్టం. గమ్యం చాలామంది మెరుపు వేగంతో చేరాలనుకుంటారు. రోడ్డుపైన వ్రాసి వుండే 'మెల్లగా చేరవచ్చు గమ్యస్థానం త్వరపడి ఎందుకు చేరుట స్వర్గధామం'లాంటి సోగన్లు వీరికి కనిపించవు. పర్యవసానం, ఒక్కోసారి ఫేటల్ ఆక్సిడెంట్. యముడి మహిషిలోహపు గంటలశబ్దం ఎందుకు వినడం? జాగ్రత్తగా ఎవరేజ్ స్పీడ్‌లో వెళ్తే సేఫ్‌కదా! ఈ విషయం వీరు ఆలోచించాలి. విమాన ప్రయాణాలు, హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల ప్రయాణాన్ని ఇష్టపడతారు.

మిథునరాశి ద్వంద్వరాశి. దీని చిహ్నం ట్విన్స్! వీరి ఆలోచనలు కూడా అలా ద్వందంగానే సాగుతాయి. ఒకేసారి రెండు పనులు చేస్తారు. ఒకేసారి ఇద్దర్ని ప్రేమిస్తారు. వారిలో ఎవరు కావాలో తేల్చుకోలేరు. ఫలితంగా వీరిలో చాలామందికి రెండు పెళ్లళ్లయ్యే అవకాశంవుంది. ఇద్దరు భార్యలతో గడిపే అవకాశం వుంది. ఒక్కోసారి దీనివల్ల అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయి. ప్రముఖ హిందీ నటుడు రాజ్‌బబ్బర్ (23జూన్) భార్య ఉండగానే తోటినటి స్మితాపాటిల్‌ను రెండో వివాహం చేసుకున్నాడు. ఆమె గర్భవతై బిడ్డకు జన్మనిచ్చి, పురుట్లోనే చనిపోయింది. ఆ బిడ్డను బాధ్యత తీసుకొని రాజ్‌బబ్బర్ పెంచాల్సి వచ్చిదంటారు.

ప్రేమించిన ప్రేయసి కోసం ఆస్తిపాస్తుల్ని, భోగాల్ని, రాచరికాన్ని త్యాగం చేసే వారెవరైనా ఉంటారా? వారికోసం జన్మనిచ్చిన దేశాన్నే వదిలేస్తారా? బ్రిటిష్‌చక్రవర్తి ఎడ్వర్డ్-8 ప్రేమించినప్రేయసికోసం రాజ్యాన్నే త్యాగంచేసాడనేది చరిత్రచెప్పిన సత్యం.

వైద్యవిద్యకు ఈ గ్రహ కాంబినేషన్ చాలా అనువైనది. వైద్యరంగంలోకి వస్తే మంచి డాక్టర్లు, మెడికల్ సైంటిస్ట్‌లు కాగలరు. మనిషి శరీరంలో రక్తవిభాగాల్ని కనుగొన్న కార్ట్ లేండ్ స్టీనర్ (14-6-1868) మతి మరుపు 'అల్జీమర్' వ్యాధిని కనుగొన్న ఆలోస్ అజ్జీమర్ (14-6-1864) ఇందుకు మంచి ఉదాహరణలు.

సినీరంగం సైతం వీరికి కలిసొస్తుంది. ప్రముఖనటి రంభ (5-6-1976) ఇందుకు స్ఫూర్తివంతమైన మంచి ఉదాహరణ.

ఆర్థికంగా- షార్ప్ బ్రెయిన్‌తో డబ్బు సంపాదిస్తారు గాని దాన్ని నిలబెట్టుకోలేరు. డబ్బు పొదుపు చేసుకోడం అలవాటు చేసుకోవాలి.

ఆరోగ్యంగా-అధిక శ్రమవల్ల నరాల వ్యాధులొస్తాయి. మద్యం, సిగరెట్ల వల్ల జీర్ణకోశం పాడవుతుంది. శరీరనరాలు అదరడం, రక్తప్రసరణ లోపం, చర్మవ్యాధుల లాంటివి వస్తాయి.

జూన్‌లో 6,15,24 శుక్ర సంఖ్యల్లో పుట్టినతేదీ ఫలితాలు

జూన్‌నెల (మిథునరాశి) బుధగ్రహానికి చెందింది. బుధుడిలో ఉన్న ఒక గొప్ప లక్షణం. ఇది కూడా ఒక మంచి కళాగ్రహం. 6,15,24 శుక్ర సంఖ్యలు ఎలాగూ కళాసంఖ్యలే. ముఖ్యంగా సినీ, టివి రంగాలకు సంబంధించి ఈ గ్రహ కలయిక గొప్పయోగాల్ని ఇస్తుంది. ఈ ఫీల్డ్‌లో బాగా డబ్బు సంపాదిస్తారు. ఈ రాశికున్న వాయుతత్వంవల్ల వీరి కీర్తి ప్రతిష్టలు విశ్వమంతా వ్యాపిస్తాయి.

సినీ చరిత్ర నిర్మాణం, ఫిలిం డిస్ట్రిబ్యూషన్, సినీకథా, స్క్రీన్‌ప్లే, సంభాషణలు, సంగీతం, స్టూడియో నిర్మాణం, సినీధియోటర్లు, ఏక్టింగ్ స్కూళ్లు, లాంటివన్నీ వీరికి కలిసొచ్చి కనకవర్షం కురిపిస్తాయి. ఆయన భారతదేశంలో అన్ని భాషల్లోనూ చిత్రాలు తీసారు. పైన పేర్కొన్న అన్ని రంగాల్లోనూ విజయం సాధించారు. అరుదైన గిన్నిస్ బుక్ అవార్డ్ దక్కించుకున్నారు. ఒక కొడుకు, మనవడు సినిమాల్లో నటిస్తున్నారు. మరో కొడుకు సినీనిర్మాణం, డిస్ట్రిబ్యూషన్ నిర్వహిస్తున్నాడు.ప్రజలు ఆయన విజయాలు చూసి హర్షాతిరేకాలు వ్యక్తం చేసారు. ఆయనే ప్రముఖ సినీ నిర్మాత మూవీ మొగల్ రామానాయుడు. సురేష్, వెంకటేష్, రానా సురేష్ మూవీస్‌కి మూడు కళ్లు. రామా నాయుడు దాని హృదయం.

24-6-1966లో పుట్టిన ప్రముఖనటి విజయశాంతి మోస్ట్ సక్సస్‌ఫుల్ హీరోయిన్. రామానాయుడు బాపట్ల ఎం.పి.చేసినట్టే ఆమె మెదక్ ఎం.పి.గా చేసారు. ప్రముఖ సంగీత దర్శక లిజెండ్ ఎం.ఎస్.విశ్వనాధం అజరామరమైన సినీగీతాలు చేసారు. తమిళ సినీరంగంలో 'బాలు'కు లిఫ్ట్ ఇచ్చింది వీరే. హీరోయిన్ భావన 6-6-1986లో పుట్టింది. ప్రముఖ సినీ కథా, మాటలు రచయిత డి.వి.నరసరాజు 15-6-1970లో పుట్టారు.

అలాగే జలసంబంధ వృత్తుల్లో వీరిలో కొందరుంటారు. భారతదేశంలో ప్రతిష్మాత్మకమైన నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ రూపశిల్పి కె.ఎల్.రావు 6-6-1902 లో పుట్టారు. అయితే జలగండం మూలంగా ఆయన మరణించడం విషాదం.

అవినీతి మీద యుద్ధం ప్రకటించిన ప్రజాయోధుడు అన్నాహజారే 15జూన్‌లో పుట్టారు. 06 జూన్‌లో పుట్టిన అలనాటి సినీహీరో సునీల్ దత్ ఎం.పి.గా కూడా చేసారు. అంటే ఈ సంఖ్య, నెలలో పుట్టినవారికి రాజకీయ యోగాలు కూడా వరిస్తాయి.

కొంతమంది అంతరిక్ష సైంటిస్ట్‌లవుతారు. వీరు సైతం అన్ని వృత్తుల్లోనూ వుంటారు. హోటల్ మేనేజ్‌మెంట్, కేటరింగ్, పుడ్‌పార్లర్లు, చెఫ్ లాంటి రంగాలు కలసివస్తాయి. మెడికల్ రంగం సైతం వీరికెంతో అనువైనది.

స్త్రీలు పురుషుల్ని, పురుషుల్ని స్త్రీలు ఆకర్షిస్తారు. స్త్రీలకోసం శుక్రసంఖ్య పురుషులు ధనం వెచ్చిస్తారు. తమతో బంధం ఏర్పర్చుకున్నందుకు కృతజ్ఞతగా వారిని

అందలం ఎక్కిస్తారు. కొంతమంది డీప్ ప్రేమలోపడి భగ్న ప్రేమికులవుతారు. అలనాటి అందాల హిందీ చిత్ర హీరోయిన్ సురయ్యా (15-6-1929) చేసిందదే. సాటి నటుడు దేవానంద్‌ను ప్రేమించి పెళ్లిచేసుకోవాలనుకుంది. దేవా నంద్ సైతం ఆమెకోసం ప్రేమతో తపించిపోయాడు. కాని మతం వారిమధ్య అడ్డు గోడై నిలిచింది. ముస్లిమ్ అయిన సురయ్యా హిందువైన దేవానంద్‌ను చేసుకోకుండా ఆమె అమ్మమ్మ అడ్డుగోడలా నిలిచింది. వారి పెళ్లి జరుగలేదు. అలాగే పెళ్లికూడా చాలామందికి సక్సస్ కావడం లేదు. ప్రేమ వివాహమైనా,పెద్దలు కుదిర్చినది అయినా, చాలామంది స్వచ్ఛందంగా విడిపోడమో, కోర్టు తలుపుతట్టి విడాకులు తీసుకోడమో చేస్తున్నారు. పెళ్లి విషయంలో తొందర పనికిరాదు. కంప్యూటర్, అన్ని టెక్నికల్ రంగాలు వీరికి అనువైనవి.

ఆర్థికంగా – అదృష్టవంతులు. కళారంగం,సినామా ఇండస్ట్రీ, పుడ్‌కోర్టు, షాపింగ్ మాల్, సినీ, టివి నటన, ఫిల్మ్ మేకింగ్ లాంటివి బాగాకలసివస్తాయి. చాలా కానుకలు, స్త్రీ సంపద, మరణాంతర ఆస్తులు లభిస్తాయి.

ఆరోగ్యంగా – నరాల బాధలు, జ్వరం, బ్రాంకైటిస్ అస్తమా లాంటి వ్యాధులొచ్చే అవకాశముంది.

జూన్‌లో 7,16,25 కేతు సంఖ్యల్లో పుట్టిన తేది ఫలితాలు

జూన్ (మిధునరాశి) ద్వందరాశిలో 7,16,25 సంఖ్యల్లో పుట్టినవారు కేతు చంద్ర, బుధ గ్రహాల ప్రభావంలోకి వస్తారు. ఇదొక చిత్రమైన గ్రహకాంబినేషన్.

వీరిలో చాలామందికి డిక్టేటర్ మనస్తత్వం ఉంటుంది. తమకు తోచిందే కరెక్ట్ అనుకుంటారు. ఏ సలహా అయినా వీరికి నచ్చితేనే చేస్తారు. తాము ఇష్టపడిన వారికి, నమ్మిన వారికి ప్రాణం ఇచ్చేవారు తమకు నచ్చనివారిపట్ల చాలా దురుసుగా కఠినంగా ఉంటారు. అవతలి వారికి ఇష్టమైనా, కష్టమైనా వీరు చెప్పింది చేయాలి. వీరు చేసే పనుల్ని అంగీకరించాలి. వాటిని ప్రశ్నించకూడదు. ముఖ్యంగా తమపై ఆధారపడి బ్రతికేవారంటే చులకనగా చూస్తారు. వారు మనుషులేనని, వారికి ఒక మనసు ఉంటుందని వీరు గుర్తించరు. ఈ ధోరణివల్ల వీరి జీవితంలో ఎన్నో అపశృతులు చోటు చేసుకుంటాయి. కొంతమంది త్రాగుడు, వ్యభిచారం వ్యసనాలకు బానిసలవుతారు. ఇలాంటి వారు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఉంటే లంచాలు తీసుకొని పై వ్యసనాలకు వెచ్చిస్తారు. ఇంట్లో, భార్య, పిల్లలు పాలిట యములవుతారు. మరి కొంతమంది రెండు పెళ్లిళ్లు చేసుకుంటారు. పరాయిస్త్రీలతో పొత్తుకు పెద్ద పీట వేస్తారు. అదేకరెక్ట్ అనుకుంటారు.

ప్రజపాలనలో సైతం చాలామందిది ఇదే నియంత ధోరణి. 7-6-1942లో పుట్టిన లిబియా అధ్యక్షుడు కల్నల్ గడాఫీ అంటే స్వదేంశంలోనే కాదు, విదేశాల్లోనూ విముఖతే. ఆయన ఒంటెద్దు పోకడలు, మూర్ఖపు పట్టుదల, అనాలోచిత నిర్ణయాలు,

స్వార్థం సహించినంత కాలం సహించిన ప్రజలు చివరకు తిరుగుబాటు చేస్తే వారిని ఉక్కుపాదాలతో అణిచివేయడానికి ప్రయత్నించాడు. ఆ ప్రజా తిరుగుబాటుదారుల చేతుల్లోనే 20-10-2011లో చివరకు దారుణహత్యకు గురయ్యాడు. ఇక్కడ '7'వ సంఖ్యకు '2'వ సంఖ్య మారకం అయ్యింది. కొన్నిసార్లు '2' సంఖ్యకు '7'వ సంఖ్య మారకం అవుతుంది.

అసాధారణ ఆలోచనా సంపత్తి, సున్నితమనస్తత్వం, కవితాధోరణి, సంగీత ప్రియత్వం, కళారంగంపై ఆసక్తి, భవిష్యత్తు సంఘటనల్ని ముందే మదిలో దర్శించ గలడం. అతీంద్రియ జ్ఞానం, ఆత్మలతో సంపర్కం లాంటివి వీరికుంటాయి. మైండ్‌ను అదుపుచేసే హిప్నాటిజం, రేఖీలాంటి విద్యల్లో కొందరు ప్రతిభా విశేషాల్ని ప్రదర్శిస్తారు.

మరికొంతమంది ప్రయాణాలంటే చాలా ఇష్టం. డబ్బుంటే నదీ, సముద్ర తీరాల్లో ఇళ్లు కట్టుకొని ఉండడంమంటే మరీ ఇష్టం. వీరిలో చాలామంది సముద్ర జలాలపై కొనసాగే ఉద్యోగాలు చేస్తారు. ఇండియన్ నేవీ, మర్చంట్ నేవీ, షిప్పింగ్, రక్షణబోట్లు, ఫిషింగ్ బోట్లు లాంటి రంగాల్లో వీరు విస్తరించి ఉంటారు. అలాగే నీటిలో మునిగిపోవడంవల్ల కూడా చాలామంది మరణిస్తారు. 25-6-1900లో పుట్టిన మాజీ బ్రిటిష్ నేవీ ఫ్లీట్ అడ్మిరల్, భారతదేశ తొలి బ్రిటిష్ గవర్నర్ జనరల్ మౌంట్ బాటన్ అందరికీ సుపరిచితులే. భారతదేశానికి స్వాతంత్రం అప్పగించింది ఆయనే. నీటి బోట్‌లో బాంబు ప్రేలుడువల్ల 27-8-1979లో ఆయన మరణించారు. ప్రముఖ తమిళనాడు ఎంపి, కేంద్రమంత్రి జయంతి నటరాజన్, పెరుంబుదూర్‌లో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధి బాంబుప్రేలుడుకు గురైనప్పుడు ఆయన ప్రక్కనే ఉన్నారు. ఆమె సైతం బాంబు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డం, హాస్పిటల్‌లో చేరడం తెలిసిందే. ఈ సంఖ్యలవారికి ఈ రాశిలో గల ప్రాణ ప్రమాదానికి ఇవి ప్రముఖ ఉదాహరణలు. విశాఖ వైభవ్ జ్యూయలర్ అధినేత గ్రంధి మనోజ్‌కుమార్ (25-06-1966) వ్యాపారం పనిమీద బెంగుళూరు ఒంటరిగా వెళ్లి ఇద్దరు ట్యాక్సీ డ్రైవర్ల చేతిలో పాశవిక హత్యకు గురికావడం మరో విషాదం.

ఇది మెడికల్ గ్రహం. డాక్టర్లకు, వైద్య సిబ్బందికి ప్రసిద్ధి చెందింది. ఆపరేషన్లనో ఉపయోగించే క్లోరోఫాం కనుగొన్న శాస్త్రవేత్త యంగ్ సిమ్సన్ 7-6-1811లో పుట్టడం విశేషం. సినీరంగం మరో కలిసొచ్చే అంశం. హిందీనటి కరిష్మాకపూర్ (25-6-1974) కేరళ హీరో సురేష్‌గోపి (25-6-1959) హిందీ హీరో మిధున్ చక్రవర్తి (16-6-1950) లాంటి వారు ఈ కాంబినేషన్లో జన్మించారు.

ముఖ్యంగా వీరు అనుసరించాల్సింది భక్తిమార్గాన్ని. అలాంటివారు ఉన్నత స్థితిని పొందుతారు. అనుసరించకూడనిది మితిమీరిన రక్తి మార్గాన్ని, ఇలాంటి వ్యక్తులు తమ గృహజీవితాన్ని చేతులారా కల్లోలం చేసుకుంటారు. బంధువుల జోక్యంతో భార్యాబిడ్డలకు అలక్ష్యం, అన్యాయం చేస్తారు. వారికి దూరమవుతారు. రాంగ్ స్త్రీలు వీరి జీవితంలోకి ప్రవేశించి, వీరిని దోచుకుంటారు. వీరి ఆస్తిపాస్తుల

కోసం, వీరిని తుదముట్టించినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొనీ ప్రయోజనం ఉండదు. దేవుడిచ్చిన బుద్ధిబలంతో ఆలోచించాలి.

ఆర్థికంగా–విచిత్రమైన పరిస్థితులు, విల్లు ప్రకారం వీరికి రావాల్సిన ఆస్తి, ధనం విషయంలో మోసం, వాటిని తిరిగి పొందేందుకు అధికశ్రమ. షేర్లు పనికి రావు. డబ్బొచ్చినపుడు దాచుకోవాలి.

ఆరోగ్యంగా–మానసిక ఆందోళన, డిప్రెషన్, నచ్చని పరిసరాల ప్రభావం, ఉదరం, జీర్ణావయావాలు, జలుబు, రక్తదోషాల బాధలుంటాయి.

జూన్‌లో 8,17,26 శని సంఖ్యల్లో పుట్టిన తేది ఫలితాలు

జూన్ (మిథునరాశి)లో 8,17,26 శని సంఖ్యల్లో పుట్టినవారు శని, రాహు, బుధ గ్రహ ప్రభావంలోకి వస్తారు. వీరి జీవితంలో అనూహ్యమార్పులు, ఊహించని దురదృష్టాలు సంభవిస్తాయి. కాబట్టి యుక్తవయసు నుండి అనుభవజ్ఞుడైన న్యూమరాలజిస్ట్ సలహా, సహకారాలు పొందడం వివేకం. అలాంటి సలహా సహకారాలు అంది ఉంటే 26–6–1980లో పుట్టిన సినీహీరో ఉదయ్‌కిరణ్ అన్ని ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకొని ఉండేవాడు కాదు.

నేను నా రీసెంట్ పుస్తకం 'పుట్టినతేది బట్టి మీ జీవిత రహస్యాలు' (2012 ఉగాది విడుదల) పేజి నెం. 105లో ఉదయకిరణ్ తిరోగమనం గురించి ముందే హెచ్చరించాను. విశాఖ సమాచారం అనే వైజాగ్ దినపత్రిక 20–3–2008లో అంకెల్లో అదృష్టం అనే న్యూమరాలజీ ధారావాహిక సీరియల్ వ్రాస్తూ అప్పటి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి డా. రాజశేఖరరెడ్డి గారికి ఆయన డేటాఫ్‌బర్త్ 8–7–2009 తర్వాత హెలికాప్టర్ మరణప్రమాదం గురించి ముందే హెచ్చరించాను. ఆ పత్రికకాపీ ముఖ్యమంత్రి పేషీకి కూడా పంపించాను.కానీ నా హెచ్చరికల్ని ఎవరూ పట్టించుకోలేదు. ఫలితం, నేను చెప్పినట్టు 2–9–2009న అక్షరాలా జరగడం, ఇలాంటి భవిష్యత్తు సంఘటనలు ముందే ఆక్యురేట్‌గా చెప్పగలగడానికి కారణం డేటాఫ్ బర్త్స్ మీద నేనుచేసే తీవ్ర పరిశోధనలు. ఆపై సరస్వతీ కటాక్షం.

'చిత్రం'సినిమా హీరో ఉదయకిరణ్ తొలిహిట్ చిత్రం. ఆ తరువాత అతడి జాతకం మారిపోయింది.సూట్‌కేస్‌ల నిండా డబ్బు పెట్టుకొని నిర్మాతలు ఆయన చుట్టూ తిరిగారు. అప్పుడే హైద్రాబాద్‌లో ఒక స్వంతిల్లు కొనుక్కొని ఉంటే,చనిపోయిన నాటికి అద్దె అపార్ట్‌మెంట్‌లో నెలకో 30,000/– అద్దె కట్టలేని దుస్థితి ఆయనకు తప్పి ఉండేది. అలాగే స్త్రీలతో వ్యవహారాలు ఆయన సినికెరీనే పెనుప్రమాదంగా పరిణమించాయి అని పత్రికల్లో వచ్చింది. '26' పక్కా శని సంఖ్య. సరిగ్గా, న్యాయంగా ఉంటే అందలం ఎక్కిస్తుంది. రివర్స్‌గా ఉంటే అధఃపాతాళానికి తోసేస్తుంది.

గతజన్మల్లో మనం చేసిన కర్మఫలితాన్ని ప్రారబ్ధకర్మ రూపంలో శని ఈ జన్మలో ఇవ్వడం ఒక నిష్మూర సత్యం. అసలు 8,17, 26 సంఖ్యల్లో పుట్టడం అందుకే.

26-1-1968లో పుట్టిన హీరో రవితేజ అగ్రస్థానంలో ఉన్నారు. 26-6-1980లో పుట్టిన హీరో ఉదయ్‌కిరణ్ ఇప్పుడు భూమ్మీదలేడు. 26-12-1980లో మావో జెడాంగ్ ప్రజల సంక్షేమం కోసం చైనా చక్రవర్తులతో పోరాడి, వారి గుండెల్లో దేవుడిలా శాశ్వతంగా నిల్చిపోయాడు. 26-11-1954లో పుట్టిన ఎల్‌టిటిఇ. టైగర్ వేలుపిళ్లై ప్రకాభకరన్ కూడా తమిళ ప్రజల కోసమే శ్రీలంక ప్రభుత్వంతో అవిశ్రాంతంగా పోరాడి చివరకు శ్రీలంక సైన్యం తుపాకీ గుళ్లకు బలైపోయాడు. ఎంత వైరుధ్యం.

7,17,26 జూన్‌లో పుట్టినవారు సైతం తమ జీవితంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వీరు అనాలోచితంగా తొందరపడి పెళ్లి చేసుకోకూడదు. అలా ఆనాటి బాలీవుడ్ గ్రేట్ హీరో రాజేష్‌ఖన్నాను పెళ్లి చేసుకున్న బాబీ, చిత్ర హీరోయిన్ డింపుల్ కపాడియా (17-6-1957) వైవాహిక బంధం మున్నాళ్ళ ముచ్చటైంది. భర్తవిధించిన ఆంక్షలు భరించలేక, అంతులేని మనస్పర్ధలతో, మనస్తాపంతో అతడి నుండి విడిపోయి, తన సినీకెరీర్‌ను పునఃప్రారంభించి తిరిగి ప్రముఖ హీరోయిన్ అయింది. ఆమె పోరాటాన్ని, తిరిగి వృత్తిలో ప్రకాశించడాన్ని ఈ సంఖ్యలవారు స్ఫూర్తిగా తీసుకోవాలి.

లైఫ్ ప్రారంభంలో వీరిలో చాలామంది జీవితాలు దురదృష్టంగా ఉంటాయి. మరికొంతమంది లీగల్ మేటర్స్‌లో ఇరుక్కుంటారు. అలాగే గుప్త శత్రువులు, లేనిపోని వదంతులు, దుష్ప్రచారం చేసేవాళ్లు ఏర్పడతారు. దగ్గర బంధువులు, ఇరుగు పొరుగులు సమస్యల్ని సృష్టిస్తారు. వీరిని సమర్ధించే వారిని వేళ్లమీద లెక్కపెట్టవచ్చు.

ఈ ప్రతికూల పరిస్థితుల నుండి, తమను కంట్రోల్ చేసే వ్యక్తుల నుండి వీరు బయటపడాలి. అప్పుడే విజయాలు వీరి సొంతం అవుతాయి. ఇంకా సైన్స్, మేథ్స్, సాహిత్యం, తత్వశాస్త్రం, క్రీడారంగం, మతాభినివేశం లాంటివి కలిసివస్తాయి. వీరికి శ్రమైక జీవనం తప్పదు. కష్టపడకుండా ఏ ఫలితమూ చేతికిరాదు. వీరు తమ వృత్తి, వ్యాపారాల్లో ఇతరుల్ని కలుపుకోకుండా తామే చేసుకోడం ఉత్తమం. పరస్త్రీ వ్యామోహం అనర్ధదాయకం.

ఏ సబ్జెక్ట్ మీదనైనా డీప్ స్టడీ చేసి ఆకళింపు చేసుకోగలరు. ప్రతి విషయాన్నీ సునిశితంగా పరిశీలిస్తారు. ఇతరులకన్నా భిన్నంగా ఆలోచిస్తారు. చిన్న వ్యతిరేకతను కూడా సహించలేరు. వీరు జీవితంపై వేదాంత ధోరణి అలవర్చుకోడం మంచిది. అలాగే విమాన ప్రయాణాపట్ల కూడా వీరు జాగ్రత్తగా ఉండాలి.

ఆర్థికంగా-జాగ్రత్తగా ఉంటారు. మీ ధననష్టం మీ సేవకుల, దొంగతనం ద్వారా జరిగే అవకాశం ఉంది. మీ బయటి పనులు చేసేవారివల్ల సైతం మీరు డబ్బు నష్టపోతారు.

ఆరోగ్యం-తలనొప్పి, కీళ్ళవ్యాధులు, నరాల బలహీనత, మానసిక ఆందోళన, నచ్చని వ్యక్తులు, పరిసరాల ఆరోగ్యాన్ని పాడు చేస్తాయి.

జూన్‌లో 9.18,27 కుజ సంఖ్యలో పుట్టిన తేది ఫలితాలు

9,18,27 సంఖ్యలు కుజుడికి చెందినవి. జూన్‌నెల మిథునరాశి బుధుడికి చెందినపాజిటివ్ ఇల్లు. కుజుడిది అగ్నితత్వం. బుధుడిది పాదరసతత్వం. ఈ రెండూ పరస్పరం విభేదిస్తాయి. ఈ విషయం ముందు అందరూ గమనించాలి. దీనివల్ల తమ తమ వృత్తుల్లో వీరెంతో కష్టపడి విజయాలు సాధించినా చాలామందికి ఇంటి పరిస్థితులు ప్రతికూలం.

ఈ పై కాంబినేషన్లో పుట్టినవారి మేధాశక్తి సునిశితమైనది. ప్రసంసార్హమైనది. అది అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. వారు ఏ రంగంలో ప్రవేశించినా తమదైన శైలిని, ముద్రను వేయడం గమనించవచ్చు. ఇదే డేటాఫ్ బర్త్ కలయికలో పుట్టిన వారు వీరిని ప్రేరణగా తీసుకోవాలి. తామూ ఆ స్థాయికి రావడానికి, ఎదగడానికి ప్రయత్నించాలి.

సినీరంగంలో హిందీ హీరోయిన్ అమీషా పటేల్ (9-6-1976) తొలి చిత్రం కహానో ప్యార్‌హైతో హృతిక్‌రోషన్‌తో జతకట్టి సూపర్ సక్సస్ సాధించింది. సినీ సంగీత రారాజు ఆర్ డి. బర్మన్ (27-6-1939) అత్యంత జనరంజకమైన సినీ గీతాన్ని సృష్టించి, తన సంగీత మత్తులో మైమరపించాడు. రఫీ, కిషోర్‌కుమార్, లత, ఆశాభోంస్లే లాంటి సినీగాయక దిగ్గజాలతో సూపర్ డూపర్ హిట్లు పాడించడమే కాక తానూ కొన్ని పాటలు పాడాడు. ఇక బుల్లితెరమీద ఏంకర్‌గా ప్రభంజనం సృష్టి స్తున్న సుమ కనకాల (27-6-1973) ప్రాభవానికి తిరుగేముంది? క్రీడా రంగంలో కేరళ పరుగుల రాణి పి.టి.ఉష (27-6-1964) తన సత్తా చూపింది కదా! ఇక స్త్రీలలో తొలి ఐపిఎస్ ఆఫీసర్ కిరణ్‌బేడి (9-6-1949) పోలీసు కర్తవ్య నిర్వహణలో చూపిన తెగువ, గట్స్ డిపార్ట్‌మెంట్‌కే ఆదర్శప్రాయమైనాయి.

మాటల్లో వాదించే గుణం, మానసికంగా పోరాట తత్వం వీరి గుణాలుగా ఉంటాయి. మరీ ఉన్నది ఉన్నట్టు మాట్లాడే తత్వంవల్ల శత్రువుల్ని ఏర్పర్చుకుంటారు. పరిశోధనలు, యంత్రాలు, పథకరచన, మరియు చేసే పనిలో ప్రతిభా సామర్థ్యాలు వీరిని అందలం ఎక్కిస్తాయి. కెమిస్ట్రీ, సైన్స్, మేథ్స్ లాంటి రంగాల్లో విశేష ప్రతిభ కనపరుస్తారు.

వీరితో చాలామంది బంధువులతో స్నేహంగా ఉండరు. కుటుంబ సభ్యులతో సఖ్యతగా ఉండరు. సోదర, సోదరిలతో, తల్లి తండ్రులతో విరోధం కొనితెచ్చుకుంటారు. సినీనటి అమీషా పటేల్ తన సినీ సంపాదన మీద కుటుంబ సభ్యులు పెత్తనం చెలాయించడం నచ్చక, వారి నుండి విడిపోయి బయటకు వచ్చింది అప్పట్లో. అలాగే వీరు రొటీన్ వర్క్ చేయలేరు. స్వేచ్ఛ అంటే ఇష్టం. తమను అదుపులో ఉంచడాన్ని సహించరు. ఆర్థిక విషయాల్లో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ నిలదొక్కుకుంటారు. వ్యతిరేకుల్ని ధైర్యసాహసాలతో ఎదుర్కొంటారు. ఓటమి పాలైనట్టు కన్పించినా, తిరిగి విజేతలవుతారు.

స్త్రీలైతే పురుషులతో, పురుషులైతే స్త్రీలతో క్రమ, అక్రమ సంబంధాలు ఏర్పడి వారితో గొడవలొస్తాయి. కోర్టు లావాదేవీల్లో చిక్కుకొనే ప్రమాదముంది. త్వరగా వచ్చే కోపం, అనాలోచిత దుందుడుకు చర్యలపట్ల వీరు అప్రమత్తంగా ఉండాలి. వృత్తిలో, వ్యాపారాల్లో పార్టనర్‌షిప్ మంచిదికాదు. ఏదైనా స్వాతంత్రంగా చేసుకోవాలి. భవిష్యత్తుకు డబ్బు దాచుకోవాలి. అనారోగ్యాలకన్నా ఆక్సిడెంట్ల బెడద ఎక్కువ. చేతులు, భుజాలు, పిరుదులకు దెబ్బలు తగిలే ప్రమాదముంది. అలాగే అన్ని రకాల మోటార్లు, కరెంట్, విమాన ప్రయాణాలు, నీటివల్ల కూడా రిస్క్ ఉంటుంది.

ఆర్థికంగా – వ్యాపార భాగస్వాములవల్ల, ఆలోచించకుండా చేసే వ్యాపారాల వల్ల మీ ఆర్థికస్థితి దెబ్బతింటుంది. రిస్క్‌లేని వ్యాపారాలు మేలు. పరాయి స్త్రీ సంబంధాలవల్ల కూడా ధనం నష్టపోతారు.

ఆరోగ్యంగా–ఆక్సిడెంట్లవల్ల శరీరానికి దెబ్బలు తగులుతాయి. కరెంట్ షాక్, మోటార్లు, విమాన ప్రయాణాల పట్ల జాగ్రత్తగా ఉండాలి.

జూలై నెల (కర్కాటక రాశి) (కారకత్వం: కళా,విద్యారంగాలు, అసంతృప్తి)

చంద్రుడికి చెందిన ఏకైక పాజిటివ్ రాశి కర్కాటక రాశి. 'పీత' దీని చిహ్నం. ఇదొక సందేహాస్పద ప్రాణి. ఒక కన్నం నుండి బయటకొచ్చి, అంతలోనే ఆ కన్నంలో మరో కీటకం దూరిందేమో అని అనుమానించి, తిరిగి ఆ కన్నంలోకి వెళ్లాలా, వద్దా, అని వెనక్కి ముందుకు సంశయంతో ఊగుతుంది. ఇంగ్లీషులో ఈ రాశిని 'కేన్సర్' అంటారు. అలాగే పీతను కూడా ఇదే పేరుతో పిలుస్తారు. మనిషిలో కలిగే కేన్సర్ వ్యాధికి ఇది చిహ్నం. చంద్ర సంఖ్యల్లో పుట్టినవారు, చంద్ర సంబంధ కర్కాటక రాశిలో పుట్టినవారు ఈ కేన్సర్ వ్యాధి బారిన పడే ప్రమాద ముంది. సినీరంగానికి చెందిన 20–9–1924లో పుట్టిన అక్కినేని, 20–9–1954లో పుట్టిన ధర్మవరపు సుబ్రమణ్యం, 2–7–1968లో పుట్టిన గౌతమి లాంటి వారు కేన్సర్ బారినపడ్డారు. అక్కినేని, ధర్మవరపు, ఈ ఇద్దరు కూడా ఈ వ్యాధితోనే మరణించారు.

చంద్రుడు స్త్రీ గ్రహం. మాతృకారకుడు. మనస్సు కారకుడు. కర్కాటకరాశిలో, కళాత్మక గుణం అత్యంత శుభయోగం. ఈ రాశిలో గురుగ్రహ ఉచ్ఛస్థితి మరీ అశుభయోగం కుజ నీచస్థితి. మొదటిది మంచి ఉపాధ్యాయుల్ని, విద్యావేత్తల్ని తయారుచేస్తే, రెండోది మరణయోగాల్ని కలిగిస్తుంది. ఇందుకు ఈ రాశిలో అచ్ఛాదితమై ఉండే కేతుగ్రహం, కుజుడి నీచస్థితిలో సంగమమై 'మారక యోగాల్ని' కలిగించడం నిష్ఠుర సత్యం. 'కుజవత్ కేతు' (కేతుగ్రహం, కుజుడి లక్షణాల్ని స్వీకరించడం) ఇందుకు ప్రబల నిదర్శనం. ఈ విషయంలో క్రింది నా పరిశోధనల్ని గమనించండి.

అంతరిక్ష వనిత కల్పనాచావ్లా (01–7–1961), బ్రిటిష్ యువరాణి డయానా (01–7–1961) అలనాటి సినీ మధురగాయకుడు ఎ.ఎమ్.రాజా (1–7–1929)

ప్రముఖ అందాల సినీ కథానాయకి సౌందర్యం (18-7-1972), ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా. రాజశేఖరరెడ్డి లాంటివారు ఆయా ఉన్నత పదవులకు ఎలివేట్ కావడానికి చంద్రుడు, గురు ఉచ్చస్థితులు కారణంకాగా, వీరంతా ఆకస్మిక ప్రమాదాల్లో అనూహ్యంగా మరణించడానికి కారణం, కుజనీచస్థితి. (విశాఖ సమాచారం అనే దినపత్రికలో 20-3-2008లో డా. రాజశేఖరరెడ్డిగారికి జూలై 2009తర్వాత విమానప్రమాద గండం ఉందని నేను స్వయంగా ఒక ఆర్టికల్ వ్రాసి అది వారిపేషీకి పంపడం కూడా జరిగింది. కాని అది వారు పట్టించుకోలేదు. కాని అంతగొప్ప ప్రిడిక్సన్ చేసినందుకు మాత్రం నాకు ఉత్తమ సంఖ్యాశాస్త్రవేత్త అవార్డ్ వచ్చింది.)

ఇదిలా ఉంచితే చంద్రుడు 16 కళలకు మారుపేరు. మంచి ఆర్టిస్టిక్ ప్లానెట్. మనసుకు ఊహాశక్తి. కల్పనా చాతుర్యం. కవితాశక్తి, రచనాశక్తి ఇవ్వడంలో అద్వితీయుడు. కనుకనే అలనాటి సినీనట లిజెండ్ ఎస్వీరంగారావు (3-7-1918) తన నట పిరియడ్‌లో సంచలనం సృష్టించారు. బహుముఖ నట ప్రజ్ఞాశీలి కోటా శ్రీనివాసరావు (10-7-1947) ఇంకా సినిమాల్లో నటిస్తునే ఉన్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ (11-7-1964) భారతదేశ ప్రముఖ జ్యోతిష్కుడు బిజేన్ దారూవాలా (11-7-1931) కీరవాణి (4-7-1961), హిందీ ప్రముఖ గాయకుడు ముఖేష్ (22-7-1923) తనికెళ్లభరణి (14-7-1956) శాస్త్రీయ సంగీత లిజెండ్ బాలమురళీకృష్ణ (6-7-1930) సైన్ అవుతునే ఉన్నారు.రాజకీయ రంగంలో యుపి ముఖ్యమంత్రి అఖిలేష్ సింగ్ యాదవ్ (1-7-1973) కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి వెంకయ్యనాయుడు (1-7-1949)లాంటి వారున్నారు. ప్రయాణాలు, తీర్థయాత్రలు, సముద్ర, నదీ, తటాకాల సందర్శన, పచ్చని ప్రకృతి దృశ్యాలు, చంద్రుడు, వెన్నెల, పున్నమి తిధి వీరి మనసును పరవశింపచేస్తాయి. వీరు సదా ఒకే వృత్తి కడవరకూ కొనసాగించాలి. మధ్యలో దాన్ని మార్చకూడదు. అనుమాన భూతాన్ని, స్త్రీ పురుషులు దరి చేర్చుకోకూడదు. భార్య భర్తలు దాంపత్య విషయంలో సహనంగా ఉండాలి. పరిస్థితులు అనుకూలంగా లేకపోతే డిప్రెషన్‌తో ఆత్మహత్య ప్రయత్నాలు చేస్తారు కొందరు. భగవంతుడిచ్చిన ఆయుష్షును అర్ధాంతరంగా ముగించుకుంటే ముందు ప్రేతాత్మలవుతారు. స్త్రీ పురుష ఆకర్షణలో పడవద్దు. అందులో ఆనందం పిడికెడంత. ఆవేదన ఆకాశమంత. అక్రమ సంబంధాల వలలో చిక్కుకుంటే జీవితం ఛిన్నాభిన్నమవుతుంది. ఒకే పెళ్లి శ్రేయోదాయకం. రెండోపెళ్లి నరక సదృశం. ఏదైనా మనసు చేసే మాయాజలమే. అనుకుంటే అదే స్వర్గం. లేదా అదేనరకం. పిరికితనంతో కూడిన నెగిటివ్ ఆలోచనలే ఎక్కువగా వస్తాయి. ప్రతి విషయంలోనూ పాజిటివ్‌గా ఆలోచించడం నేర్చుకోవాలి. దైవాన్ని ఆశ్రయించాలి. ఇక ఉద్యోగాల విషయాలకొస్తే (ఎ) మంచి టీచర్లవుతారు. బి) మంచి సినీ, టివినటులు, ఆర్టిస్టులవుతారు సి) మంచి కవులు రచయితలూ అవుతారు. డి) మంచి డాక్టర్లు, నర్సులు మందులు తయారుచేసే వారవుతారు. ఇ) స్త్రీలు మంచి రాజకీయ ప్రతినిధులౌతారు. (19-7-

1948లో పుట్టిన ఆంధ్రాయూనివర్శిటీ, వైజాగ్ ఇంగ్లీషు ప్రొఫెసర్ డా. పిన్నింటి వరలక్ష్మి నన్ను సంప్రదిస్తే ఎమ్మెల్యే అయ్యే యోగం ఉందని చెప్పాను. చంద్రబాబు నాయుడు రెండోటర్మ్ ముఖ్యమంత్రి అయినపుడు ఆమె తెలుగుదేశం ఎమ్మెల్యే అయ్యింది; ఇండియన్ నేవీ, మర్చంట్ నేవీ, షిప్పింగ్, పోర్ట్,ఓయన్‌జిసి, డ్రడ్జింగ్ లాంటి రంగాల్లో వాతావరణ పరిశోధనా శాఖల్లో ఉప్పతయారీ, చేపల పరిశోధనా లయాల్లో, సముద్ర శాస్త్రం అధ్యయనంలో ఉద్యోగ అవకాశాలొస్తాయి; మంచి సాంప్ర దాయ జ్యోతిష్కులు, న్యూమరాలజిస్ట్‌లు సైతం కావొచ్చు.

ఎఫ్) మంచిజలవిద్యుత్, భారీ నీటిప్రాజెక్టులు, పాలు, పెరుగు, కూల్‌డ్రింక్స్, మినరల్ వాటర్, ఐస్‌ఫ్యాక్టరీ ఇలా ఎన్నోరంగాల్లో ఉపాధి తధ్యం. అలాగే ఉప్పు ఉత్పత్తి, సాల్ట్ ఫ్యాక్టరీ, అమ్మకం కూడా లాభదాయకం.

జి) బట్టల వ్యాపారం, పుస్తకాలు అమ్మడం, పత్రికా ప్రచురణ, భోజన హోటల్, నిర్వాహణ కొంతమందికి కలసివస్తాయి.

చంద్రుడికి సహజంగా ఏర్పడే అమావాస్య, పౌర్ణమిల్లా, వీరి ఆర్థిక పరిస్థితి హెచ్చుతగ్గుల్తో కూడి ఉంటుంది. తాము పనిచేస్తున్న రంగాల్ని తరచు మార్చకుండా, వీరు ఒక రంగానికి కట్టుబడి కడదాకా పనిచేయడం మేలు.

కర్కాటక రాశివారికి అది జలరాశి కావడంవల్ల జలుబు,న్యూమోనియా, విరేచ నాలు లాంటి జబ్బులు తరచుగా వస్తాయి. వర్షంలో తడిస్తే ఆ బాధలు మరింత ఎక్కువవుతాయి. కర్కాటకరాశి చిహ్నం అయిన పీతలా జీవితంలో ఏ స్టేజ్, వయసులో నైనా కేన్సర్ వ్యాధివచ్చే అవకాశం వుంది. అలాగే దగ్గు వచ్చినా దాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. చంద్రుడికి దక్షశాపంలా అది క్షయకు దారితీసే అవకాశం వుంది. మనసు అధికంగా బాధపడితే మానసిక రోగులవుతారు.

జూలై నెలలో 1,10,19,28 సూర్య సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

జూలై నెల (కర్కాటకరాశి) చంద్రుడి,పాజిటివ్, అనుకూల ఏకైకరాశి. ఇది మంచి జలరాశి. ఈ పర్టికులర్ కాంబినేషన్లో సూర్య,రాహు, చంద్ర, కేతు గ్రహాల ప్రభావం ఉంటుంది. గురు ఉచ్చస్థితి వీరికి అదృష్ట అభివృద్ధి యోగాల్ని కలిగిస్తుం డగా, కుజ నీచస్థితి (సూర్యుడికి సాధారణంగా కుజుడు స్నేహితుడైనా సరే) చాలా మందికి మరణయోగాన్ని కలిగిస్తుంది. కారణం, సూర్య, చంద్రులకు శత్రువులైన రాహు, కేతువులు కూడా ఇక్కడ అంతే బలవంతులు కనుక.

సాధారణ ఫలితాల్ని చూస్తూ వీరికి జీవితపథంలో, వృత్తిలో స్థితి, పరిస్థితుల్లో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటాయి. ఊహించని సంఘటనలు, అనుభవాలు, సాహసాలు. వీరికి పరిసరాల ప్రభావం అధికంగా ఉంటుంది. ఇల్లు, కటుంబం అంటే గాఢమైన అనుబంధం. వీరు చేసే ప్రతిపనిలో జాగ్రత్తగా ఉంటారు. దేశభక్తి గాఢంగా ఉంటుంది. ఈ గ్రహకలయిక వీరి జీవితాన్ని ఉన్నత పథంలోకి వెళ్లేట్లు

చేస్తుంది. ఎవరితోనూ అంతగా కలవని స్వభావం. చాలా సున్నితమైన మనసు ఉన్నా దీనికి భిన్నంగా ప్రజల్లో వీరికి మంచి ప్రచారం ఉంటుంది. అందుకోసం వీరు ప్రయత్నించినా, ప్రయత్నించకపోయినా సరే.

చాలా జాగ్రత్తగా ఖచ్చితంగా ధనం నిల్వ చేస్తారు. డబ్బుమీద ప్రేమకన్నా భవిష్యత్తు పట్ల భయం, రక్షణకే అధిక ప్రాముఖ్యాన్ని ఇస్తారు. అదే సమయంలో చాలామందికి భగవంతుడంటే భక్తి ఉంటుంది. తాము సేవించే మతంపట్ల అధిక నమ్మకం ఉంటుంది. వీరు ధనికులైతే కొంతమంది తాము పొదుపుగా జీవించినప్పటికీ, జీవిత చరమాంకంలో తమ ధనాన్ని ఆస్తుల్ని పేద, ధార్మిక సంస్థల కోసం వెచ్చించే అవకాశమూ ఉంది.

వీరిలో ఆర్ధికంగా రెండు తరగతుల వారుంటారు. ఒకరు దొర్లేరాయి వంటి వారు. వీరు ఒకచోట స్థిరంగా ఉండలేరు. వారిరక్తంలో తిరిగే గుణం అధికం. రక రకాల ప్రదేశాలకు టూర్లు వెళ్తూ ఆనందిస్తూంటారు. వీరి కాళ్లు చేతులు నిరంతరం కదలిస్తుంటారు. మంచిమూవ్‌మెంట్‌లో ఉంటారు. వీరివల్ల ఎవరికీ ప్రయోజనం లేదు.

వీరిలో మరొకతెగ, స్వభావం ఇందుకు పూర్తిగా విరుద్ధం. మౌనంగా ఉంటూ, ఎవరితోనూ కలవని మనస్తత్వంతో ఇల్లు, కుటుంబం మీద గొప్ప ప్రేమ చూపిస్తూ, అప్పుడప్పుడు టూర్లు వేస్తూ, ఖచ్చితమైన గమ్యసాధన కలిగివుండి, ఆ గమ్యసాధనకు కట్టుబడి, తక్కువ మాట్లాడుతూ, ఎక్కువగా పనిచేస్తుండే రకం. మొదటిరకానికి ఎప్పుడూ డబ్బు సమస్యే. రెండవరకం తమ సహనం,శ్రద్ధ,ప్లానింగ్‌ల వల్ల డబ్బు సమస్య అధిగమిస్తారు.

అత్యంత విచిత్రం ఏమిటంటే ద్వాపరయుగంలో శ్రీకృష్ణ భగవానుడు తాను జన్మించడానికి ఈ తేదీ, నెల కాంబినేషన్‌ను ఎన్నుకోవడం! ప్రముఖ జ్యోతిష్కులు బి.వి.రామన్ పరిశోధనల మేరకు ఆయన జన్మించింది. 19-7-3228. ఆయన నిర్యాణం, ఆయన కాలికి ఒక బోయవాడు వదిలిన బాణం గ్రుచ్చుకోడం వల్ల ఆయనది సైతం హింసాత్మక మరణం. విశ్వవిజేత అయిన అలగ్జాండర్ చక్రవర్తి (01జూలై) మరణానికి కారణం ఆయనపై జరిగిన విషప్రయోగం. అంతరిక్ష వనిత కల్పనాచావ్లా (1జూలై) బ్రిటిష్ యువరాణి లేడీ డయానా (1జూలై) సినీగాయకుడు ఎ.ఎమ్.రాజా (1జూలై) లాంటివారు ప్రమాదవశాత్తు మరణించిన వారే. ఇందుకు కేతుగ్రహం, ఈ రాశిలో ఉన్న కుజ నీచస్థితి కారణం. కుజవత్ కేతు...అని నేను ఇదివరకే మనవి చేసాను. 19-7-1927లో పుట్టిన సిపాయి తిరుగుబాటు నాయకుడు, దేశభక్తుడు మంగళ్ పాండే బ్రిటిష్‌తో ఉరితీయబడ్డాడు.

వీరు మంచి విద్యాగురువులవుతారు. కొంతమంది విద్యాలయాల్ని నిర్మిస్తారు. 1జూలైలో పుట్టిన ఆంధ్రయూనివర్శిటీ, వైస్‌ఛాన్సలర్‌గా లంకపల్లి బుల్లయ్యగారు విద్యారంగానికి ఎనలేని సేవలు చేసారు. 19-7-1948లో పుట్టిన ఆంధ్రాయూని

వర్శిటీ ఇంగ్లీషు ప్రొఫెసర్ డా. పిన్నింటి వరలక్ష్మి ఒక టర్మ్ విశాఖ తెలుగుదేశం ఎమ్మెల్యేగా చేసారు. ఈయోగం నేనే ముందుగా ఆమెకు చెప్పి ప్రోత్సహించాను.

1,10,19,28 జూలైలో పుట్టినవారు ప్రభుత్వ ఉద్యోగులుగా,స్థిరమైన ప్రైవేట్ సంస్థ ఉద్యోగులుగా రాణిస్తారు. రాజకీయ నాయకులు కొందరు (బిజెపి వెంకయ్య నాయుడు 1-7-1949) వడ్డీ వ్యాపారం చేసేవారు కొందరు, యూనియన్ లీడర్లుగా మరికొందరు, సినీరంగంలో కొందరు (హీరోరాజేంద్ర ప్రసాద్ 19-7-1958, కోటా శ్రీనివాసరావు 10-7-1947) ఇండియన్ నేవీ, షిప్పింగ్ సర్వీసుల్లో కొందరు. వీరిలో చాలామందికి అధికంగా పుత్రసంతానం ఉంటుంది. అలాగే వీరిలో కామ గుణం అధికం. కన్నతండ్రి వల్ల తనయులవల్ల లబ్ధి పొందేవారు కొందరు. అలాగే కొంత మందికి జీవిత భాగస్వామి మరణం. మలి వివాహం. మరికొంతమంది మంచి గైనకాలజిస్టులు,కార్డియాలజిస్టులు, నర్సులు, ఫార్మాసిస్టులు అవుతారు. వీరికి జబ్బుచేస్తే డాక్టర్ దగ్గరకు వెళ్లక స్వంత చికిత్స చేసుకుంటారు. తిండి విషయంలో జాగ్రత్త పడుతూ, ఆరోగ్యంగా దీర్ఘకాలం జీవిస్తూ ఇతరుల్ని ఆశ్చర్యపరుస్తారు. 1,2, 4,7 వరుస సంఖ్యలు వయస్సులో వచ్చినపుడు ముఖ్యవిషయాలు జరుగుతాయి. 4,8,9 సంఖ్యల్ని వదలివేయాలి.

ఆర్థికంగా - ఖచ్చితంగా ధనం, ఆస్తులు కూడ బెడ్తారు. కొంతమంది వడ్డీ వ్యాపారం చేస్తారు. భవిష్యత్తుపట్ల భయాందోళనలు ఎక్కువ.

ఆరోగ్యంగా - వచ్చే శరీర రుగ్మతలకు స్వంత చికిత్స చేసుకుంటారు.తిండి విషయంలో జాగ్రత్త వహిస్తారు. తీవ్రంగా జీవిస్తారు.

జూలై నెలలో 2,11,20,29 చంద్ర సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

కర్కాటకరాశి చంద్రరాశి. ఇందులో చంద్ర సంఖ్యల్లో పుట్టినవారు డబుల్ చంద్ర ప్రభావంలోకి వస్తారు. చంద్రుడితోపాటు కేతువు, సూర్యరాహువులు కూడా ఈ కాంబినేషన్‌లో ప్రభావం చూపిస్తారు.

చంద్రుడు మాతృకారకుడు. అందుకే వీరు తల్లితో అధికంగా ఎటాచ్‌మెంట్‌తో ఉంటారు. చంద్రుడు స్త్రీ గ్రహం. స్త్రీలతో పురుషులు, పురుషులతో స్త్రీలు ఆకర్షణలో ప్రేమలో పడతారు. చంద్రుడు మనస్సు మీద ఆధిపత్యం చేసే గ్రహం. అందుకే వీరు మంచి రచయితలు, కవులు, కథకులు, సినీ, టివి కళారంగాలకు సేవచేసే వారు, అవుతారు. చంద్రుడు మంచి కళాగ్రహం, చాలామంది మంచి సినీ నటులవు తారు. కొంతమంది (గురు ఉచ్చస్థితివల్ల) మంచి జ్యోతిష్కులవుతారు. భారత ప్రముఖ నెం.1 జ్యోతిష్కుడు బిజేన్ దారూవాలా (11-7-1931) ఇందుకో ప్రముఖ ఉదా హరణ. అలనాటి హిందీ ప్రముఖ హీరో రాజేంద్రకుమార్ (20-7-1929) 'గీతాం జలి' గిరిజ (20-7-1969) కృష్ణభగవాన్ (2-7-1965) మణిశర్మ (11-7-1964) సినీనటి గౌతమి (2-7-1968) సినీనటి రాశి (2జూలై) జూనియర్ నటి

జయలలిత (2-7-1965) గ్రేసీ సింగ్ (20జూలై) నషీరుద్దీన్‌షా (20 జూలై) ఇలా ఈ లిస్ట్ చాలా పెద్దది. మరికొంత మంది మంచి టీచర్లవుతారు.

చంద్రుడికుండే హెచ్చుతగ్గులు, అమవాస్య, పూర్ణిమలు అసంతృప్తికి నిదర్శనాలు. ఇవి వీరి జీవితాన్ని, వివాహ బంధాల్ని బలంగా తాకుతాయి. వీరికి తగిన జీవిత భాగస్వామి ఒక పట్టాన లభించరు. కొంతమంది బలవంతం మీద మేనమామల్ని, మేనబావల్ని, అక్కచెల్లి, కుమార్తెలను, రక్త సంబంధికుల్ని ఎక్కువ ఏజ్‌గేప్‌తో పెల్లాడ తారు. మరికొంత మంది తొందరపాటు తనంతో ఆవేశంతో ప్రేమ పెళ్లిళ్లు చేసుకుం టారు. పర్యవసానం, దాంపత్య వైషమ్యాలు, భార్యాభర్తలకు పడకపోడం,పరాయిస్త్రీ లతో వ్యవహరాలు, విడాకులు,రెండోపెళ్లి, మనశ్శాంతి కోల్పోడం, టార్చర్. సినీనటి గౌతమి,జయలలిత తమ భర్తలతో సరిపడక విడాకులు తీసుకోడం అందరికీ తెలి సిందే. ముఖ్యంగా వీరు 7,16,25, 4,13,22,31,9,18,27 కేతు,రాహు కుజ సంఖ్యల వారిని పెళ్లాడకపోవడమే మంచిది.

వీరికి వ్యాపారం కన్నా, ప్రైవేట్ ఉద్యోగాలకన్నా ప్రభుత్వ ఉద్యోగమే మంచిది. కారణం వీరి మనసు నిలకడగా ఉండక తరచు ఉద్యోగాల్నీ వ్యాపారాల్ని మార్చేస్తారు కనుక. ఏ పనిచేసినా నీడలాంటి భయం. ఇది సక్సెస్ కాదేమో అన్న అనుమానం వీరిని వెన్నాడుతూనే ఉంటుంది. అయితే అది కేవలం ఒక భ్రాంతి మాత్రమే. అని తీరా ఆపనయ్యాక తెల్సుకుంటారు.

కొంతమంది నాటకీయ పరిస్థితిని సృష్టిస్తారు. తద్వారా ప్రచారంలోకి వెలుగు లోకి వస్తారు. మరికొంతమంది నియంత పోకడల్ని ప్రదర్శిస్తారు. వీరి ప్రేమ నిలకడగా ఉండదు. తరచు మారిపోతుంటుంది. చాలామందికి ఒకటికి మించిన వివాహాలు అవుతాయి. ఎన్నో లవ్ ఎపిసోడ్లు నడుపుతారు. మరికొంతమంది విదేశాలు వెళ్లి ఉద్యోగాలు చేస్తారు. విదేశీ వర్తకం కొంతమంది చేస్తారు.

నౌకా సంబంధమైన ఏ ఉద్యోగమైనా ప్రయత్నిస్తే వీరిని వరిస్తుంది. పాలు, పెరుగు, ఉత్పత్తుల్లో, అలాంటి వ్యాపారాల్లో వీరు ప్రయత్నిస్తే ముందుంటారు. చేపలు, రొయ్యల ట్రాన్స్‌పోర్టేషన్, వాటిని శుద్ధి, ఎక్స్‌పోర్ట్ చేసే కేంద్రాలు, పిషింగ్ బోట్లు లాంటివి వీరికి కలసివస్తాయి. ఫిష్ ఎక్వారియమ్. చేప పిల్లల, రొయ్యల పెంపక కేంద్రం, వాటి మెడిసిన్, చేపల రొయ్యల చెరువులు, ఉప్పుతయారీ, మినరల్ వాటర్ ప్లాంట్. ఐసు ఫ్యాక్టరీ, కూల్‌డ్రింక్‌ల తయారీ, అమ్మకం, ముత్యాల హారాల అమ్మకం, బియ్యం వ్యాపారం, అన్నం హోటల్, మహిళా బస్ కండెక్టర్లు, బి.ఎస్సీ; యంఎస్సీ; (నర్సింగ్‌కోర్సులు) డాక్టర్లు, మందులు తయారు చేసేవారు, వాటి విక్రేతలు ఇలా ఎన్నో వ్యాపారాలు చెయ్యవచ్చు. సాంప్రదాయ నృత్యం, సాంప్రదాయ సంగీతం నేర్చుకోవచ్చు. ఇంకా నీటి ప్రాజెక్టులు నిర్మించే గుత్తేదార్లు,ఉద్యోగులు, ఇరిగేషన్ ప్రభుత్వ ఉద్యోగులూ కావొచ్చు.

అసలు రహస్యం, ఏం చేసినా, వీరి పేరు ఏ సంఖ్యలో ఉందో, దాన్ని పరిశీలించి నేమ్ కరక్షన్ చేయించుకోడం ఉత్తమం. పేరు సరిగ్గా లేకపోతే వీరు ఏం చేసినా నిష్ప్రయోజనమే అవుతుంది.

వీరి ఆర్థిక పరిస్థితుల్లో హెచ్చుతగ్గులు అనివార్యం. డబ్బు సంపాదించేటప్పుడు వృద్ధాప్యానికి డబ్బు దాచుకోడం తప్పనిసరి. బ్రెస్ట్, లంగ్,స్టమక్ కేన్సర్ల బారినపడే ప్రమాదం వుంది. విపరీతమైన మానసిక క్షోభవల్ల మతిస్థితిమతం తప్పే ప్రమాదం కూడా వుంది. నదీ, సముద్ర స్నానాల్లో ప్రమాదం పొంచి వుంటుంది. నిరంతర భక్తి, దానగుణం, ఆధ్యాత్మిక ప్రయాణం వీరిని కాపాడే దివ్యకవచాలు. ఆస్తికోసం అయిన వాళ్లే తిండిలో విషం కలుపుతారు. తస్మాత్ జాగ్రత్త. పాముల పట్ల జాగ్రత్తగా ఉండాలి.

ఆర్థికంగా–తగు జాగ్రత్తలు పాటించాలి. సంపాదనకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. డబ్బు దాచుకోకపోతే వృద్ధాప్యం పెనుభార మవుతుంది.

ఆరోగ్యగా – మానసిక ఆరోగ్యం ప్రధానం. అదిలేని పక్షంలో ఎన్నో ఆరోగ్య సమస్యలొస్తాయి. శరీరావయాలు సరిగ్గా కదల్చలేకపోతారు.

జూలై నెలలో 3,12,21,30 గురు సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

గురుగ్రహంలో చంద్ర, కేతువుల సంగమం ఈ కాంబినేషన్. గతంలో పేర్కొన్నట్టు కర్కాటక రాశిలో గురు గ్రహానిది ఉచ్ఛస్థితి. ఆ కారణంగా ఇది మేధావుల కలయిక. అధ్యాపకులుగా, విద్యాబోధనా టీచర్లుగా, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లుగా, విద్యాశాఖలో రాణించే అధికార, క్రింది జూనియర్ స్టాఫ్‌లా వీరు ఖచ్చితంగా రాణిస్తారు. విద్యాలయాలను, కాలేజీలను, యూనివర్శిటీలను స్థాపిస్తారు. సెకండరీ టీచర్లు, బియిడిలు, ఎంఫిల్, డాక్టరేట్‌లదే హవా. నేడు అధికశాతం ఉద్యోగాలు విద్యారంగానివే. మరెందుకు ఆలస్యం.

గొప్ప కోరికల్ని కలిగిస్తుందీ ప్లానెటరీ కాంబినేషన్. వ్యక్తిత్వంలో స్వేచ్ఛగా ఉంటారు. ఆలోచనావిధానం స్పష్టంగా, భయంలేనిదిగా ఉంటుంది. ఒకర్ని డామినేషన్ చేయడంలో ముందుంటారు, చాలామంది. 3–7–1918లో పుట్టిన సినీ లెజెండ్ స్టార్ ఎస్వీరంగారావుగార్ని ఇందుకు ప్రతీకగా చెప్తారు. అయితే అందరూ అలా ఉండరు. ముఖ్యంగా 12 జూలైలో పుట్టిన స్త్రీలు చాలామంది భయస్తులుగా, ఆత్మవిశ్వాసం లోపించిన వారిలా ఉంటారు.

ఆల్‌మోస్ట్ వీరు ఎలాంటి వృత్తిలో, జీవన విధానంలోనైనా ఇమిడి పోతారు. రాజకీయరంగం, సినీరంగం, ప్రభుత్వ ఉద్యోగరంగం, ప్రయివేట్ ఉద్యోగరంగం, విద్యారంగం, వ్యాపారరంగం, పోలీస్, నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ రక్షణరంగాలు, రాజకీయ సలహాదార్లు, విదేశీ ఎంబాసిడర్లు ఇలా వీరు చొరరాని రంగమంటూ ఉండదు. ఇల్లు, దేశం, ప్రయాణాలు, పరిశోధనలంటే ఇష్టం. అన్యప్రదేశాలు, దేశాల

గురించి తెల్సుకుంటారు. విజ్ఞానం సముపార్జించుకుంటారు. అలాగే ప్రజాజీవితం తోనూ మమేకమవుతారు.

జీవిత ప్రారంభదశలో కష్టాలుంటాయి. సుమారు 30,35 సం॥ వయస్సు వచ్చే వరకు ఈ స్ట్రగుల్ ఉంటుంది. ఒక్కోసారి సంపాదించిదంతా ఇలాగే ఖర్చయి పోతుంది. అయితే ఆ తర్వాత పరిస్థితిలో మార్పువస్తుంది. అదృష్టం, గౌరవ పురస్కారాలు, బాధ్యతాయుత పదవులు చేపట్టే అవకాశాలొస్తాయి.

ఆర్థిక విషయాల్లో భయం అనవసరం. 30,35 ఏళ్లవయసు తర్వాత మీరు రిచ్ అవుతారు. గతంలో వేసిన పునాదులు ఈ వయసు నుండి ఆర్థిక ఫలాల్ని ఇస్తాయి.

జీవితంపై ఉల్లాసకరమైన, ఉత్సాహకరమైన, ఆనంద పాజిటివ్ దృక్పథం మీకు మంచి ఆరోగ్యాన్నిస్తుంది. శరీర నిర్మాణం బాగుంటుంది. తిండిపోతు తనం. త్రాగుడు లాంటి వాటికి దూరంగా ఉంటే ఊబకాయంరాదు. అవుట్‌డోర్ లైఫ్, స్వచ్ఛమైన గాలి మీకు సంజీవని వంటిది. ఎక్కువ బరువు బాధ్యతల్ని మీద వేసుకోవద్దు. అధికశ్రమ చేయవద్దు. అది మీ ఆయుష్షును తగ్గిస్తుంది. 2,3,7 వరుస సంఖ్యలు మీకు మంచివి.

ఈ రాశిలో కుజనీచస్థితి వల్ల 12 జూలైలోపుట్టిన రోమన్ చక్రవర్తి జూలియస్ సీజర్ హత్యచేయబడ్డాడు. 12-7-1997లో పుట్టిన పాకిస్తాన్ సాహస బాలిక 16 ఏళ్ళ మలాలా బాలకల విద్యాహక్కుల కోసం పోరాడుతున్నందుకు తాలిబాన్ల తుపాకి గుళ్లకు బలై మరీ బ్రతికింది. 30-7-1947లో పుట్టిన హాలీవుడ్ కండలవీరుడు. హీరో అర్నాల్డ్ స్వార్జ్‌నెగ్గర్ భార్యనుండి విడాకులు తీసుకున్నాడు. 12-7-1854లో పుట్టిన జార్జ్ ఈస్ట్‌మన్ (సినిమాలకు ఈస్ట్‌మన్ కలర్ రంగుల్ని, హంగుల్ని అద్దినవాడు) ఆత్మహత్య చేసుకున్నాడు. 30-7-1922లో పుట్టిన సుప్ర సిద్ధ కధా, నవలా రచయిత, న్యాయవాది రాచకొండ విశ్వనాధశాస్త్రి) రెండు పెళ్లిళ్లు చేసుకున్నాడు. 30-7-1939 లో పుట్టిన ప్రముఖ డాక్టర్ జి.సమరం ఎన్నో వైద్య గ్రంథాలు వ్రాసాడు. గత కేంద్ర రైల్వేమంత్రి మల్లిఖార్జున కార్గే 21-7-1942లో జన్మించాడు. ఇవన్నీ ఈ పై గ్రహ కాంబినేషన్లో పుట్టిన వారికి వారి యోగాల్నిబట్టి వర్తించే అవకాశాల్ని కాదనలేం.

ఆర్థికంగా- అదృష్టవంతులు. ఉపాధ్యాయ, సినీరంగ ప్రభుత్వ ఉద్యోగ వనరుల నుండి 35 ఏళ్ల వయసునుండి ఆర్థికంగా చాలా కంఫర్ట్‌గా ఉంటారు.

ఆరోగ్యంగా - అతిగా తినడం, మద్యపానం, ఆరోగ్యానికి హాని చేస్తుంది. శరీరానికి తగిన మూవ్‌మెంట్ ఉంటే ఆరోగ్యం భేష్.

జూలై నెలలో 4,13,22,31 రాహు సంఖ్యల్లో పుట్టినతేదీ ఫలితాలు

రాహు, సూర్య,చంద్ర, కేతు గ్రహ కలయిక ఇది. చంద్రుడి నీటితత్వం, గురు ఉచ్ఛ, కుజనీచ స్థితుల ప్రభావ ఫలితాలుంటాయి. రాహువు స్వతంత్రంగా ఇచ్చే

రాజపురాధీశ యోగం కొందరు అదృష్టవంతుల కుంటుంది. అసాధారణ వ్యక్తిత్వం, జీవితంలో ఎదురయ్యే సంఘటనలు లేదా వ్యక్తులతో సులువుగా ఇమడలేకపోడం, తమకు తోచిందే వేదం అన్నట్టు డిఫరెంట్‌గా ప్రవర్తించ డం, ఈ గ్రహ కాంబినేషన్లో పుట్టినవారిలో ఉంటుంది.

చాలా సున్నితమైన మనస్తత్వం, ఎమోషనల్‌గా ఉండడం, ఇంటి విషయాల్లో ఇంటివారితో బంధువులతో గొడవలు వచ్చే అవకాశం వుంది. వీరిపట్ల జరిగే అన్యాయాలు. కోర్టుకేసులు లాంటివి ఎదుర్కొనే పరిస్థితులొస్తాయి కొంతమందికి. పెళ్లి సంబంధ విషయంలోగాని, వ్యాపార భాగస్వాముల మేటర్‌లోగాని జాగ్రత్త వహించాలి. సహజ విషయం పరిజ్ఞానం ఉంటుంది. కలలు, సెంటిమెంట్స్ లాంటి విషయాల్లో వింతైన అనుభవాల్ని చవి చూస్తారు. కొంతమంది చేతబడి చేయిస్తారు. ఇవి పనిచెయ్యవని తెలీక డబ్బు తగలెడ్తారు.

అసాధారణ మేధా ప్రతిభవల్ల ఎంచుకున్న ఏ వృత్తిలోనైనా ఉన్నతస్థితికి చేరు కుంటారు. అయితే విజయం సాధించినా కూడా వీరు నిరంతరం కష్టపడుతూనే ఉండాలి. రిలాక్సేషన్, ఈజీటైమ్ అన్నవి వుండవు.

ఆర్థిక విషయాల్లో కొద్దిపాటి వ్యక్తులతోనే మీ ప్రయాణం. బలమైన అయిష్టాలు, ఇష్టపడ్డాలు, ఇష్టపడకపోడాలు స్వభావంలో ఉంటాయి కనుక మీ ఆలోనలు గైడ్ చేసినట్టు వీరు నడవడం మంచిది. వీరి పధకాలు వీరే అమలు చేసుకోడం విజ్ఞత అవుతుంది. ఒక్కోసారి అసాధారణ పరిశోధనలు వీరికి చిత్రంగా లాభిస్తాయి. అలాంటి సందర్భాల్లో డబ్బు సైతం విచిత్ర మార్గాల్లో వచ్చే అవకాశం ఉంది.

4-7-1897లో పుట్టిన మన్యం స్వాతంత్ర పోరాట యోధుడు అల్లూరి సీతా రామరాజు తన భిల్ల సైన్యం ఎంత స్వల్పమైనదో, బ్రిటిష్ అశేష సేనా వాహినితో అది ఢీకొట్టగలదా అని సంశయించలేదు. వారి గొప్పదైన ఆయుధ సంపత్తి ముందు తమ సాంప్రదాయ ఆయుధాలు సాటిరాగలవా అని వెనుకడగు వేయలేదు. తన ప్రజలకు అన్యాయం జరుగుతోంది. దాన్ని ఎదుర్కోవాలి అన్న ఒకానొక ధ్యేయం, అతనికి ఎనలేని గట్స్ ఇచ్చింది. తెల్లదొరల గుండెల్లో నిద్రపోయేట్టు చేసింది. పోలీస్ స్టేషన్‌లలో ఆయుధాల దోపిడి ముందుగా చెప్పే చేసాడు. బ్రిటిష్ పాలకుల్ని సైన్యాన్ని గడగడ లాడించాడు. ఈ రాశిలో కుజనీచస్థితి వల్ల 7-5-1924 లో '27' ఏళ్ల చిన్నవయసుకే బ్రిటిష్ ముష్కరుల చేతిలో మరణించాడు.

4-7-1961లో పుట్టిన ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి తొలినాళ్లలో కష్టాలు ఎదుర్కొన్నా ఇపుడు మంచి ఫామ్‌లో ఉన్నాడు. 22-7-1923లో పుట్టిన ప్రముఖ హిందీ సినీగాయకుడు ముఖేష్ అజరామరమైన గీతాల్ని పాడాడు. నా పరోక్ష ఆధ్యాత్మిక గురువైన 22-7-1934లో పుట్టిన సంత్ కేశవ్‌దాస్ ఎన్నో పాండు రంగ ఆలయాల్ని దేశవిదేశాల్లో నిర్మించి, ఆ దేవదేవుడి మీద ఎన్నో భక్తి మధుర గీతాలు వ్రాసి స్వరకల్పనచేసి అపరనారదుడనిపించుకున్నారు.

4-7-1898లో పుట్టిన గుల్జారీనంద తాత్కాలిక భారత ప్రధాని అయినా, ఆర్థికమంత్రిగా ఉన్న 4జూలైలో పుట్టిన రోశయ్య, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయినా, తమిళనాడు గవర్నర్ అయినా రాహుదేవుడిచ్చిన రాజపురాధీశ యోగమని తెల్సుకోవాలి.

ఆరోగ్య విషయంలో పజిల్ లాంటివారు. డాక్టర్లు వీరికొచ్చే వ్యాధుల్ని ఒకపట్టాన అర్థం చేసుకోలేరు. ఆ కారణంగ తినే ఆహారం విషయంలో వీరు చాలా జాగ్రత్తలు పాటించాలి. ఆహారం వీరికి సులువుగా విషతుల్యం అయ్యే ప్రమాదం వుంది. ముఖ్యంగా చేపలు, పీతలు తినడంలో జాగ్రత్త వహించాలి. ముఖ్యంగా కొన్నిరకాల చేపలు, పీతలు వీరికి సరి పడవు.

4,8, సంఖ్యల్లో పుట్టినవారు వీరిని బలంగా ఆకర్షిస్తారు. అయితే వారితో స్నేహం చివరకు దుఃఖాన్నే ఇస్తుంది. మూన్‌స్టోన్ ధారణ వీరికి మేలు చేస్తుంది. ఆర్థిక స్థితిలో హెచ్చుతగ్గులుంటాయి.

ఆర్థికంగా – స్వంత నిర్ణయాలమీద చేసుకొనే వృత్తి వ్యాపారాలు వీరికి లాభిస్తాయి. తొలిరోజుల్లో ఉన్న కష్టాలు క్రమేపీ తొలగిపోతాయి.

ఆరోగ్యంగా – ఆహారం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అది విష తుల్యమయ్యే ప్రమాదముంది. వీరికొచ్చే వ్యాధులు ఒక్కోసారి డాక్టర్లకే అర్థంకావు.

జూలై నెలలో 5,14,23 బుధ సంఖ్యల్లో పుట్టిన తేది ఫలితాలు

బుధ, చంద్ర, కేతు గ్రహాల కలయిక ఇది. చంద్రుడి నీటిరాశి. ఒక కామన్ విషయం ఏమిటంటే చంద్రుడు బుధుడ్ని మిత్ర దృష్టితో చూస్తాడు. కాని బుధుడు చంద్రుడ్ని శత్రుదృష్టితో చూస్తాడు. బృహస్పతి మరో విధంగా చెప్పాలంటే బుధుడ్ని కన్నతండ్రి చంద్రుడైతే, పెంచిన తండ్రి బృహస్పతి ఇదే రాశిలో ఉచ్ఛస్థితిలో ఉన్నాడు.

ఈ కారణంగా వీరు ప్రయత్నిస్తే మంచి విద్యావంతులవుతారు. యుక్తవయసు రాగానే త్వరగా ఉద్యోగం రావడం ఒక గొప్ప విశేషం. వీరు ప్రేమలో సులువుగా పడతారు. కాని తల్లిదండ్రుల్ని ఎదిరించి వలచిన అమ్మాయిని పెళ్లిచేసుకొనే గట్స్ చాలామందికి ఉండదు. వీరు చాలా హర్డ్‌వర్క్ చేస్తారు. చేస్తున్న పని పూర్తయితే గాని విరమించరు. మధ్యలో విశ్రమించరు. ఆ కారణంగా లాంగ్‌రేంజ్‌లో నరాల బలహీనతలు వస్తుంది. స్పాండిలైటిస్ లాంటి నరాల వ్యాధులొస్తాయి. స్కూల్ టీచర్, ఎల్.ఐ.సి డిపార్ట్‌మెంట్, అకౌంట్స్ విభాగం, కంప్యూటర్స్, షిప్‌లలో కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్‌లాంటి టెక్నికల్ విభాగాలు, సాంకేతిక నిపుణులు అవుతారు. ఎయిర్‌క్రాఫ్ట్ కారియర్ యుద్ధ నౌకల్లో పైలట్లు అవుతారు. ఈ సంఖ్యలవారు, చొరబడని రంగ మంటూ ఏది వుండదు. ఎంతోమంది మెడికల్ ప్రొఫెషనల్స్ ఈ రాశిలో, డేట్స్‌లో జన్మించారు. షార్ప్, ఇంటలిజెంట్ బ్రెయిన్ వీరిది. ఎవరితోనైనా ఇట్టే కల్సిపోయే ప్రెండ్లీ నేచర్ వీరిది. బుధుడు మరోరకంగా ఆర్టిస్ట్ గ్రహం కూడా.

చంద్రుడిలో కలసి మంచికళాత్మక విజయాల్ని ఇస్తాడు. పదకవితా పితామహ కవి క్షేత్రయ్య 5-7-1600లో జన్మించాడు. తెలుగు సినీరంగాన కవి,రచయిత, నాటకకర్త, నటుడైన ప్రముఖవ్యక్తి తనికెళ్లభరణి 14-7-1956లో పుట్టాడు. తమిళ హీరో 14-7-1954లో పుట్టిన శరత్‌కుమార్‌కు రెండు పెళ్ళిళ్లు అయ్యాయి. ప్రముణ సినీనటి రాధికాయన రెండోభార్య. సినీహీరో సూర్య (23-7-1975) ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడు. తోటి నటి జ్యోతికతో ఆయనది ప్రేమవివాహం. సినీనటి గీత 14-7-1962లో పుట్టడం విశేషం. ప్రేమవివాహం, ప్రేమించిన అమ్మాయిని పెళ్లిచేసుకోడం, రెండోపెళ్లి యోగాలు సైతం వీరిని వరిస్తాయి.

ప్రయాణాలంటే ఇష్టం. నీటిప్రయాణాలంటే మరీ ఇష్టం. చాలామంది ఆధ్యాత్మిక వైపుకు పయనిస్తారు. తనికెళ్ల భరణి శంకరుడి మీద వ్రాసిన భక్తి కవిత్వం ప్రశంసలందుకుంది. పుస్తకరూపంలో వచ్చింది.

ఆర్థిక విషయంలో మనసు చెప్పినట్టు నడుచుకోడంవల్ల విజయం సాధిస్తారు. చాలామంది మంచి జ్యోతిష్కులవుతారు.

ఆరోగ్యంగా పెద్ద నష్టాలు లేవు గాని నరాల వ్యాధులొస్తాయి. విశ్రాంతి లేకుండా అదేపనిగా జీవితం చివరివరకు పనిచేయడం వల్ల నరాలు మరింత బలహీనమై పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది.

5,2,7 సీరిస్ సంఖ్యలు మీకు మేలు చేస్తాయి. '5' సంఖ్యలో నేమ్ కరెక్షన్ మంచి ఫలితాల్ని ఇస్తుంది. 5,14,23 సంఖ్యలవార్ని పెళ్లాడ్డం మంచిది. 9,18,27 సంఖ్యలకు లవ్ ఎపిసోడ్లు నడుపుతారు.

ఆర్థికంగా- ఫరవాలేదు. వీరి మనసు చెప్పినట్టు నడుచుకోడం మంచిది. ధనానికి లోటుండదు.

ఆరోగ్యంగా- అధికమ్ర నరాల్ని వీక్‌చేస్తుంది. దీని చెడు ఫలితాలు వృద్ధాప్యంలో కనిపిస్తాయి. ముఖం, కళ్ళు నరాలు అదురుతాయి. కాళ్లకు దెబ్బలు లేదాపక్షవాతం రావొచ్చు.

జూలై నెలలో 6,15,24 శుక్ర సంఖ్యల్లో పుట్టినతేదీ ఫలితాలు

శుక్ర, చంద్ర,కేతు గ్రహ కలయిక ఇది. చంద్రుడి గృహం అయిన కర్కాటక రాశి కలయికతో శుక్రుడు ముఖ్యంగా కళాత్మక జీవితంలో అధిక సక్సస్ నిస్తాడు. కారణం చంద్ర శుక్రులిద్దరు మంచి కళాగ్రహాలు కనుక.

ఈ కాంబినేషన్ ఫలితంగా వీరిది కుతూహల పరిచే అసాధారణ జీవితంగా ఉంటుంది. ప్రేమ, ప్రేమ వ్యవహారాలు, స్త్రీ పురుషుల మధ్య రోమాన్స్, బలమైన కోరికలు వీరి జీవితంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి. ఉదారగుణం, జాలి మనస్తత్వం, ఎదుటివార్ని ఆకర్షించే ఆయస్కాంత శక్తి వీరి ఆభరణాలుగా ఉంటాయి. ఎలాంటి వృత్తిలోనైనా వీరికి విజయానిచ్చేది వీరిలో ఉన్న బలమైన తపన,పట్టుదలలే చివరకు

వీరెంతో సాధిస్తారు. జ్యోతిషం, సంగీతం, నటనారంగం లాంటి విషయాలపై చెప్పుకోదగ్గ ఆసక్తి ఉంటుంది. అదే సమయంలో విధిని నమ్ముతారు.మన తలరాతల్ని వ్రాసే శక్తి దాని కుందని భావిస్తారు.

స్వంత కుటుంబం అంటే ప్రేమ. అయితే పుట్టింటి వారిపై ప్రేమ మరీ అధికం. అలాగే బంధువులన్నా వారికి సాయపడాలన్నా ఇష్టం. వాళ్లు మీ మీద మోపే ఆర్థిక భారాన్ని కాదనరు. అయితే వీరి వైవాహిక జీవితంగాని, వ్యక్తిగత జీవితంగాని ప్రత్యేకంగా అదృష్టంగా ఉంటుందని చెప్పలేని స్థితి.

06 జూలైలో పుట్టిన నా క్లాస్‌మేట్ మిత్రుడొకరికి డామినేట్ చేసే భార్యవుంది. ఆయన విశాఖపట్నం బిహెచ్‌పివి సంస్థలో ఇంజనీర్. ఆ తరువాత ఎల్&టి గ్రూప్ ఇంజనీర్‌గా ఆ సంస్థలోకి మారి చాలాకాలం ఉద్యోగం చేసాడు. చివరకు ఆరోగ్యం బాగోలేక ఉద్యోగం మానేసి ఒక విద్యాసంస్థలో పార్ట్‌టైమ్ లెక్చరర్‌గా చేరాడు. అంతకుముందు ఎల్.&టి. గ్రూప్ ఇంజనీర్‌గా మంచిజీతం వచ్చేది. ఇప్పుడు లెక్చరర్‌గా అరకొర జీతం రావడం భార్యకు ఇష్టంలేకపోయింది. తిరిగి అదే సంస్థలో ఉద్యోగానికి వెళ్లమని సతాయిస్తుండేది.నిజానికి వారికి డబ్బుకేం లోటు లేదు. మంచి సౌండ్‌పార్టీ. ఒక్కడే కొడుకు. మరింకేం కావాలి? అయితే అతడి భార్యకు చాలా కావాలి. ఆమె పోరుపడలేక పాతకంపెనీని ఆశ్రయించాడు. ఈసారి వాళ్లు ఏకంగా గల్ఫ్‌దేశమైన దుబాయిలోనే సినీయర్ ఇంజనీర్ పోస్టింగ్ ఇచ్చారు. వాడు ప్లైట్ ఎక్కి దుబాయి వెళ్లగానే అతడి భార్యఇంటికి అర్జంట్‌గా రమ్మని నాకు ఫోన్ చేసింది, నేను వారి ఫేమిలీ అస్ట్రాలజర్ని కనుక. "మీ ప్రెండ్ దుబాయి వెళ్లారు. సీనియర్ ఇంజనీర్. చక్కని జీతం. ఆయన టైమ్ చాలా బాగుంది. భవిష్యత్తు ఎలాగుందో చూసి చెప్పండి' అని ఆమె నన్ను కోరింది.నేను అతడి జాతకం గుణించి ఉలిక్కిపడ్డాను. చాలా బేడ్‌టైమ్‌లో దుబాయి వెళ్లాడు. నా ముఖ కవళికలు ఆందోళనగా మారడంచూసి ఏమయింది అని ఆమె ఆదుర్దాగా ప్రశ్నిం చింది. "రేపు మీరుచాలా బేడ్‌న్యూస్ వినబోతున్నారమ్మా. అని మాత్రం చెప్పేసి వచ్చేసాను. మర్నాడు నేను ఊహించిందే జరిగింది.దుబాయి ప్లైట్ దిగీ దిగగానే వారి ఆఫీసుకెళ్లి జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చి నాస్నేహితుడు అక్కడే ఒక్కసారి కుప్పకూలి పోయాడు. తీరా దగ్గరకు వెళ్లి చూస్తే సడన్‌గా మరణించాడు. కర్కాటకరాశిలోపుట్టడం వల్ల విదేశంలో మరణించాడు. "అయ్యయ్యో! పాపిస్టిదాన్ని బలవంతంచేసి మరీ దుబాయి పంపాను. ఆరోగ్యం బాగోలేదంటున్నా అక్కడ వైద్యులుండరా ఏమిటీ అని సతాయించాను. ఇంత ఘోరం జరుగుతుందని తెలిస్తే ఒక్కనాటికీ పంపించక పోదును" అన్నది ఆ ఇల్లాలి పెనుశోకం. ఇలా అతడి మరణానికి ఆమె పరోక్షకారణ మైంది. అది తల్చుకుంటే ఇప్పటికీ నా గుండె బరువెక్కుతుంది.

ఆంధ్రదేశపు సంగీత సరస్వతి 6-7-1930లో పుట్టిన డా. మంగళంపల్లి బాలమురళీకృష్ణ ఆ రంగంలో ఎన్నో అవార్డులు, రివార్డులు సాధించారు. ప్రభుత్వ

పదవులు పొందారు. ప్రముఖ హాలీవుడ్ కండలవీరుడు రాంబో సిల్వెస్టర్ స్టాలెన్ 6-7-1946లో పుట్టాడు. హాలీవుడ్ స్టన్నింగ్ స్టార్ జగదేకసుందరి జెన్నిఫర్ లోఫెజ్ 24-7-1969లో పుట్టింది. ఆమె కేన్సర్ వ్యాధితో పోరాడి జయించిందంటారు. భారత కోటీశ్వరుడు విప్రో అజీజ్ వేమ్రజీ 24-7-1945 లో పుట్టాడు. తనకు నచ్చిన వ్యక్తులకు, ముఖ్యంగా ఆడ స్నేహితులకు ఉదారంగా ధనం, బంగారం,కానుకలు ఇవ్వడంవల్ల వీరెంతో ధనం ఆస్తి కోల్పోయే ప్రమాదం వుంది.

వీరి ఆర్థికస్థితి మొత్తంమీద బాగానేఉంటుంది. ఆరోగ్య విషయంలో పనిలో అధిక శ్రమ,నరాల ఒత్తిడి ప్రతికూల ప్రభావం కల్గిస్తాయి. ప్రేగుల్లో బాధలు, ట్యూమర్స్, అపెండిసైటిస్, హెర్నియా లాంటి వాధులొస్తాయి. మద్యపానానికి దూరంగా ఉండడం, సింపుల్ డైట్, ఒళ్లు పెరగకుండా చూసుకోడం వీరు తప్పకుండా చేయాలి. 9,18,27 సంఖ్యలు వీరికి మంచివికావు.

ఆర్థికంగా – అదృష్టవంతులు. భార్యద్వారా, స్త్రీలద్వారా, ధనం, ఆస్తులు సంక్రమిస్తాయి. మరణానంతరం బంధువుల నుండి కూడా ఆస్తులు రావొచ్చు. వ్యక్తిగతంగా కడా డబ్బు సంపాదిస్తారు. సినిమాలు,సంగీతం, కళామార్గాల ద్వారా కూడా డబ్బొస్తుంది.

ఆరోగ్యంగా – సింపుల్ డైట్ మంచిది. ప్రేగుల్లో బాధలు, ట్యూమర్స్, అపెండి సైటిక్స్, అపెండి సైటిక్స్, హెర్నియా లాంటి అనారోగ్య సమస్యలురావొచ్చు.

జూలై నెలలో 7,16,25 కేతు సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

కేతు గ్రహ ప్రమేయం లేని కర్కాటక రాశి లేదు. కేతుగ్రహం అటాచ్‌మెంట్ లేని చంద్రుడూ లేడు. కేతుగ్రహానికున్న ఒక విశిష్టత. అది ఒకవైపు చంద్రలక్షణాన్ని, మరోవైపు కుజగ్రహ లక్షణాల్ని స్వీకరించగలదు. ప్రదర్శించగలదు. చంద్రుడితో కళాత్మకత, స్త్రీలంటే ఆకర్షణ, రెండు వివాహాల అవకాశం కుజుడితో క్రీడా సామర్థ్యం. రక్షణ రంగాల్లో ఉద్యోగం. మృత్యుసమాన యోగాల్ని సైతం ఇవ్వగలదు. అందుకే ఒక హెచ్చరిక జూలై నెలలో పుట్టినవారు తమ వయస్సు సంఖ్యలో కేతు సంఖ్య వచ్చినపుడు ఎంతో అలర్ట్‌గా ఉండాలి. 8-7-1949లో పుట్టిన ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి డా. రాజశేఖరరెడ్డి గారికి ఆయన '61'వయస్సు ప్రాణాంతకమైంది. నేను ఇది ముందుగా గమనించి పత్రికలో ఆర్టికల్ వ్రాసి ఏడాది ముందు హెచ్చరించినా జ్యోతిషం మీది చిన్నచూపుతో ఎవరూ దీన్ని పట్టించుకోలేదు. నేను ముందే చెప్పినట్టు సరిగ్గా తన ' 61'వ ఏట 2-9-2009లో ఆయన అత్యంత ఆశ్చర్యకరంగా అనూహ్యమైన హెలికాప్టర్ ప్రమాదానికి గురై ప్రాణాలు విడిచారు. ఎన్నోదేశాల సరిహద్దులు దాటి, ఎంతోమంది రాజుల్ని ఓడించి, భారతదేశంలో అగ్రభాగాన్ని కైవసం చేసుకున్న జగదేకవీరుడు 01 జూలైలో పుట్టిన గ్రీకు చక్రవర్తి కేవలం కేతుప్రభావంవల్లే తన సహచరుల కుట్రకుబలై విషప్రయోగంతో బాబిలోనియాలో మరణించాడు. ఇది చారిత్రక సత్యం.

అలాంటి కేతుప్రభావం రెండింతలుగా ఉన్న ఈ రాశిలో 7,16, 25 తేదీల్లో పుట్టినవారు సదా అలర్ట్‌గా ఉండాలి. మీ ఆలోచనలు, ఆచరణ చదువు, ఉన్నత ఉద్యోగం, విదేశాల్లో ఆర్థిక విజయాలు, దైవప్రార్థన లాంటి వాటితో నిండాలి. ప్రేమ, స్త్రీ, కామవాంఛ, మద్యపానం, వ్యభిచారం,మారకద్రవ్యాలు, నీచ స్నేహితుల సాంగత్యం, దురలవాట్లు వైపు మళ్ళకూడదు. మొదటిది అదృష్టకరం. ఆ రెండోది వినాశకరం. సో, ఆ ఛాయిస్‌మీదే. మీకేది కావాలో మీరే డిసైడ్ చేసుకోండి.

మంచి మార్గం ఏదంటే 7-7-1981 లో పుట్టిన మహేంద్రసింగ్ ధోనీలా క్రీడాస్ఫూర్తి.క్రికెట్ క్రీడలో తిరుగులేని విజయాలు, దేశీ, అంతర్జాతీయ పేరు ప్రఖ్యాతులు, ధనం, గౌరవ పురస్కారాలు. 16-7-1984లో పుట్టిన మన మల్లీశ్వరి సినీ హీరోయిన్ కత్రినాకైఫ్‌లా సినిమాల్లో సూపర్ స్టార్ కావడం. విదేశాల నుండి అదృష్టం పరీక్షించుకోడానికి ముంబాయ్ వచ్చిన ఈ సుందరికి గాడ్ ఫాదర్లెవరూ లేకపోడం గమనార్హం. అయినా పట్టుదల, స్వయంకృషి, కష్టపడి పనిచెయ్యడం అన్న మూడు సూత్రాలతో ఆమె విజయానికి బాటలు వేసుకొంది. 16-8-1970లో పుట్టిన సినీ హీరోయిన్ మనీషాకొయిరాలాది సైతం ఇదే విజయగాథ. 25-7-1935లో పుట్టిన సినీ వైవిధ్య నటుడు కైకాల సత్యనారాయణ, 25జూలైలో పుట్టిన యంగ్‌హీరో నారా రోహిత్, లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసిన 25-7-1929లో పుట్టిన సోమనాథ్ చటర్జీ లాంటివార్ని రోల్ మోడల్‌గా తీసుకోవాలి.

సందర్భోచితంగా ఒక యదార్థగాథ పాఠకుల ముందుంచుతున్నాను. నేను నేవీలో సివిలియన్ ఉద్యోగిగా ఉన్నప్పుడు 7జూలైలో పుట్టిన సత్యన్నారాయణ అనే వ్యక్తి సహోద్యోగి. తల్లిదండ్రులు రిచ్‌కావడం వల్ల సౌండ్‌పార్టీ. ఒకసారి మా నేవల్ కోపరేటివ్ సొసైటీ వారు భూమికొని, ప్లాట్‌వేసి అమ్మినపుడు వాడు ఆర్థికసహాయం చేయకపోయి వుంటే, ఈరోజు నేనుంటున్న స్వంత ఇల్లు నాకుండేది కాదు. ఇలాంటి గొప్ప స్నేహితుడ్ని ఎలా మర్చిపోగలను? కాని, డబ్బు చేతిలో పుష్కలంగా ఉండేది. కనుక అమ్మాయిలతో ప్రేమ వ్యవహారాలు (పెళ్ళైనా అవిమానలేదు) మద్యపానం, వేశ్యాసంపర్కం, విచ్చలవిడిగా వ్యసనాలు, కోడి పందేలు ఇలా ఎన్నో. వాటికి ఎంత డబ్బైయినా చాలక డిపార్ట్‌మెంట్‌లోనే కొంతమందితో కలసి ఐరన్ స్క్రాప్ దొంగతనం చేసి దొరికిపోయి, సస్పెండ్ చేయబడ్డాడు. ఒకరోజు వాడ్ని చూడ్డానికి వెళ్తే, ఎంతో పెద్ద జ్యోతిష్కుడవు అయ్యావు. ప్రజల్లో ఎంతో మంచిపేరు సంపాదించుకున్నావు. నా ముఖం నీకుచూపింలేను. అని బావురుమన్నాడు. మద్యం త్రాగడం మానెయ్యమని వాడిని వేడుకున్నాను. కాని మానలేక, చిన్నవయసులోనే చనిపోయాడు. వాడ్ని తలచుకుంటే ఇప్పటికీ కళ్లు చెమ్మగిల్లుతాయి.

ఇవిగాక, నేవీ, ఆర్మీ, పోలీసురంగాల్లో, విదేశాల్లో చాలామందికి ఉద్యోగాలొస్తాయి. మర్చంట్ నేవీ షిప్‌లలో వివిధ ఉద్యోగాలు చేస్తారు. ప్రయత్నిస్తే సినీ, టివి రంగాల్లో ప్రకాశిస్తారు. క్రీడారంగంలో టాపర్లు అవుతారు. ఆధ్యాత్మిక రంగంలోకి

వచ్చి ప్రజల్ని సన్మార్గంలో నడుపుతారు. మినరల్ వాటర్, కూల్‌డ్రింక్స్, పెట్రోలియం ఆయిల్ రంగాల్లో అత్యుత్తమ వ్యాపారస్తులవుతారు. చేపల్ని, రొయ్యల్ని, ట్రాన్స్‌పోర్టేషన్, విదేశాలకు ఎక్స్‌పోర్టు చేస్తారు. విదేశీ వాణిజ్యం కలిసొస్తుంది. జీవితంలో చెడు ప్రభావం తగ్గించుకొనేందుకు నేమ్ కరక్షన్ చేయించు కోవాలి.

ఆర్థికంగా–మేధాశక్తి,క్రీడాసక్తి, కళా, ఉద్యోగ మార్గాలద్వారా డబ్బు సంపాదించినా వ్యసనాల ద్వారా దాన్ని కోల్పోయే ప్రమాదముంది.

ఆరోగ్యంగా – వ్యసనాలు, స్త్రీ ఆకర్షణ, మద్యపానం, ఆరోగ్యాన్ని హరించి వేస్తాయి. శరీరానికి ఏక్సిడెంట్లు, ఆపరేషన్లు తప్పక పోవచ్చు.

జూలై నెలలో 8,17,26 శని సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

శని, చంద్ర, కేతు చిత్రమైన గ్రహ కాంబినేషన్ ఇది. రాహు, సూర్యుల ప్రభావం అంతర్లీనంగా ఉంటుంది. ఇది నీటిరాశి కనుక ఇండియన్ నేవీ, మర్చంట్ నేవీ, షిప్పింగ్ శాఖలలో ఉద్యోగాలు రావడం షరా మామూలే. అయితే ఇందుకు కష్టపడాలి. తగిన విద్యార్హత సంపాదించుకోవాలి. శని ఆలస్యానికి ప్రతినిధి (ఒక రాశిలో శని సంచారం 2 1/2 ఏళ్లు) కనుక ఆ ఆలస్యం జీవితంలో వీరు చేయకుండా జాగ్రత్తపడాలి.

జీవిత ప్రారంభంలో సాధారణంగా వీరి జీవితం సామాన్యమై ఉంటుంది. స్కూల్ చదువు, బాల్యం లాంటివి ఏమీ సంతృప్తిగా ఉండవు. వీరు కష్టపడి చదవాల్సి వుంటుంది. పరీక్షలు తప్పితే తిరిగి కట్టి పాసవాల్సి ఉంటుంది. కొంతమందికి 26వ ఏట నుండి, మరికొంతమంది 35వ ఏట నుండి క్రమంగా జీవితంలో నిలదొక్కుకుంటారు. మినిమమ్ చదువు పూర్తిచేసి ఉద్యోగాన్వేషణలో ఉంటే కొంతమందికి కష్టం ఎక్కువగా ఉండే ప్రభుత్వ ఉద్యోగాలొస్తాయి. అయితే ఏదీ ఒక పట్టాన ఈజీగా రాదు. ప్రతీదానికి కష్టపడాల్సిందే.

ప్రముఖ నటుడు 17–7–1959లో పుట్టిన రంగనాథ్ గతంలో ట్రైయిన్ టికెట్ కలక్టర్‌గా ఉద్యోగం చేసేవారు. కర్కాటకరాశి చంద్రుడు ప్రయాణకారకుడు కనుక ట్రైయిన్‌లో ఉద్యోగం. చందన అనే సినిమాతో హీరోగా సినీరంగంలోకి వచ్చాడు. అందమే ఆనందం, పంతులమ్మలాంటి చిత్రాలు అతడ్ని ఎలివేట్ చేసాయి. చిత్రంగా అతడి వ్యక్తిగత జీవితంలో విషాదం కమ్ముకుంది. ప్రేమించే భార్య ఎత్తు నుండి క్రిందకుపడిపోయి నడవలేక వీల్‌చైర్‌కు పరిమితమైంది. ఆమెకు వైద్యం, నిరుపమానమైన సేవలు చేసినా ఆమె జీవించలేదు. ఇది ఆయన జీవితంలో ఊహించని పెనుషాక్. ప్రముఖసినీ నిర్మాత దుక్కిపాటి మధుసూదనరావు 17–7–1917లో జన్మించారు. ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు సౌరబ్ గంగూలీ 8–7–1973లో పుట్టాడు. ప్రముఖన్యూమరాలజిస్ట్, రైల్వే ఆఫీసర్ దావూద్ 8–7–1957లో జన్మించడం విశేషం.

రాజకీయనాయకుల్లో 8-7-1914లో పుట్టిన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతిబసు చాలాసార్లు ఆ పదవిని అధిరోహించారు. తన జీవిత సాఫల్య కోరిక అయిన ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించడానికి 8-7-1949లో పుట్టిన డా. రాజశేఖరరెడ్డి సుదీర్ఘకాలం ఎదురుచూడాల్సి వచ్చింది. వేల కిలోమీటర్లు దుర్భర కరోఠ పాయాత్ర చేయాల్సి వచ్చింది. ఆయన కల ఆయన 55వ ఏట సాకారమైంది. కర్కాటకరాశి జలరాశి కనుక వాటర్ ప్రాజెక్ట్‌లపై ఆయనకంత మక్కువ. ఆయనే స్వయంగా డాక్టర్ కనుక ఆరోగ్యశ్రీ, 108, 104 పథకాలు పెట్టి పేదలకు కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచిత చికిత్స చేయించారు. ఈ రాశిలో కుజనీచస్థితి వల్ల తన 61వ ఏట హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు.

జలప్రాజెక్టులు, వైద్యం, మెడికల్ రంగం, స్టీల్ ఉత్పత్తి, పెట్రోలియం ఉత్పత్తులు మొ॥రంగాల్లో వీరికి ఉద్యోగలొస్తాయి. వీరిలో కొంతమందికి దైవంపై విశ్వాసం ఉంటుంది. మరికొందరికి ఉండదు. కొంతమందికి స్త్రీలపై అధిక ఆసక్తి. రోమాంటిక్ ఎపిసోడ్లు నడిపేవారు కొందరు. ప్రేమ పెళ్లిళ్లు చేసుకునేవారున్నారు. శని భగవానుడు వీరిని గమనిస్తున్నాడని, సరైన సమయంలో శిక్షిస్తాడని వీరు తెల్సుకోవాలి. ఆర్థిక విషయాల్లో అనుకూలత ఉంటుంది. డబ్బును పొదుపుచేసి రేపటి అవసరాలకు దాచుకుంటారు.

ఆరోగ్యవిషయాల్లో జీర్ణావయాలు, కిడ్నీలు, లివర్, అసిడిటీ, కీళ్లనొప్పిలాంటి వ్యాధులొస్తాయి. వీరి జీవితంలో 4,8,2 సంఖ్యలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. 9 సంఖ్యకీడు చేస్తుంది. కాని వీరు 5,6,3 సంఖ్యలను అదృష్టసంఖ్యలుగా గుర్తించి వాటిని నిత్యజీవితంలో ఉపయోగించాలి. శని సంఖ్యలు ఫేటల్ సంఖ్యలు కనుక సమర్థుడైన న్యూమరాలజిస్ట్‌తో నేమ్ కరెక్షన్ చేయించుకోవాలి.

ఆర్థికంగా – స్వార్థం, తెలివితేటలు మూలంగా ధనం సంపాదిస్తారు. వృద్ధ్యాప్యానికి డబ్బు లోటుండదు. ఈ విషయంలో అదృష్టవంతులే.

ఆరోగ్యంగా–జీర్ణవయవాలు, కిడ్నీలు, లివర్, అసిడిటీ బాధలుంటాయి. కాళ్ల వ్యాధులు, కీళ్లనొప్పులు, జ్వరాలు వచ్చే అవకాశం ఉంది.

జూలై నెలలో 9,18,27 కుజ సంఖ్యల్లో పుట్టినతేది ఫలితాలు

కుజ, చంద్ర, కేతు గ్రహాల కలయిక ఇది.కుజుడిది అగ్నితత్వం. కర్కాటకరాశి అధిపతి చంద్రుడిది జలతత్వం. ఇవి పరస్పరం విభేదిస్తాయి. పైగా ఈ రాశిలో కుజుడు నీచం. ఆపై కుజవత్ కేతు అన్నట్టు రాక్షసగ్రహం కేతువుతో సంగమం. ఇవన్నీ ఈ రాశిలో కుజగ్రహ తేదీలలో పుట్టినవారికి అనుకూల ఫలితాల్ని తక్కువగా, విరుద్ధ ఫలితాల్ని ఎక్కువగా ఇస్తుంది. ఈ రాశిలో ఏర్పడుతున్న మరణయోగాల్ని పరిశీలిస్తే ఆశ్చర్యం అనిపిస్తుంది. అన్ని విషయాల్లోనూ వీరు జాగ్రత్తగా ఉండాలనే విషయాన్ని తేటతెల్లం చేస్తున్నది. ఇది నా స్వీయ పరిశోధన.

చాలామందికి జీవితం వివాదస్పదంగా ఉంటుంది. దృఢమైన వ్యక్తిత్వం. మనో నిశ్చయం, వీరికి అవసరం. తమను అదుపు చేయడాన్ని సహించలేక తిరగబడతారు. ఇతరులతో వ్యవహారంలో లౌక్యం, చతురత, నిజాయితీ ఉండాలి. కోపంతో అవుట్ బరస్ట్ అయ్యే లక్షణం ఉంటుంది కనుక ఆ కోపాన్ని వీరు డ్రైవింగ్ ఫోర్స్‌గా మార్చు కోవాలి. సాహసోపేతమైన కార్యాలంటే ఇష్టం. అలాగే రోమాంటిక్ ఎపిసోడ్లు స్త్రీలతో నడుపుతారు.

చాలామంది తేలిగ్గా, ఒకచోట సెటిల్ కాలేక తరచు నివాసస్థలం మార్చుతారు. (స్వంతిల్లులేనివారు) భార్యతో, భార్య తరపు బంధువులతో తగవులు వస్తాయి.కనుక ఆలస్యంగా చేసుకునే పెళ్లి వీరికిమంచిది. ప్రమాదాలు, ఆక్సిడెంట్లు తరచు ఫేస్ అవుతారు కనుక, నిప్పు, ఆయుధాలు, భూకంపాలు, తుఫాన్లు, పిష్, విమానం, వాహనం లాంటి వాటితో డేంజర్ ఉంటుంది. కనుక వీరు తప్పక జీవితాన్ని భీమా చేయించుకోవాలి. అలాగే ఎన్నో లీగల్ కేసుల్లో చిక్కుకునే అవకాశం వుంది. లాయర్ల వల్ల నష్టపోతారు. సౌత్‌ఆఫ్రికా నల్లజాతి, ఉద్యమపోరాటంలో పొల్గొన్న నెల్సన్ మండేలా (18జూలై) సుదీర్ఘకాలం కారాగారవాస శిక్ష అనుభవించాడు.

సినీరంగంలో 9-7-1930లో పుట్టిన దర్శక లిజెండ్ బాలచందర్ స్టార్ మేకర్. కమల్‌హాసన్, రజనీకాంత్, ప్రకాష్‌రాజ్, జయప్రద, జయసుధ, సరితలాంటి ఎంతోమంది స్టార్స్‌కు లైఫ్ ఇచ్చిన అమృతహృదయుడు. సినిమాల్లో వివిధ పాత్రలతో సుదీర్ఘకాలం వెండితెరపై మెరిసారు. 9-7-1925లో పుట్టిన గుమ్మడి. అధిక చిత్రాల్లో ఆయన చివర్లో మరణించే పాత్రల్నే వేయడం ఆశ్చర్యం. 9-7-1925లో పుట్టిన అలనాటి హిందీ సినీహీరో గురుదత్ మంచి నిర్మాత, దర్శకుడు కూడా. ఆయన నటించి తెరమీద పాడిన రఫీ అద్భుతమైన పాట 'చౌదనీ కాచాంద్‌హో..' మర్చిపోడం చాలా కష్టం. తన చిత్రంలోని అందాల హీరోయిన్‌ను ప్రేమించి ఆకారణంగా ఆయన ఆత్మహత్య చేసుకున్నాడంటారు. అలాగే డ్రీమ్‌గర్ల్ హేమామాలినిని ప్రేమించి, ఆమెచే రిజెక్ట్ చేయబడ్డ 9-7-1938లో పుట్టిన మరో బ్రహ్మచారి హిందీ హీరో సంజీవ్‌కుమార్ అర్ధాంతరంగా గుండెపోటుతో మరణించడం విషాదం. 18-7-1972లో పుట్టిన అందాల హీరోయిన్ సౌందర్య, 18-7-1982లో పుట్టిన మరో హిందీ హీరోయిన్ ప్రియాంక చోప్రాలలో సౌందర్య హెలికాప్టర్ ప్రమాదంలో మరణిం చడందారుణం. మణిపాల్ లేడీ బాక్సర్ మేరీకోం పాత్ర చేస్తుంది. ప్రియాంక చోప్రా.

సినీగాయని చిత్ర (27-7-1963) దుబాయ్‌లో ఇస్తున్న షో సందర్భంగా ఆమె చిన్నారికుమార్తె అక్కడి స్విమ్మింగ్‌పూల్‌లో ప్రమాదవశాత్తు పడి మరణించడం మరో విషాదం. డైలాగ్ కింగ్ సాయికుమార్ (27-7-1960) సినీ దర్శకుడు వంశీ పైడిపల్లి (27జూలై) మంచి ఫామ్‌లో ఉన్నారు.

ఆర్థికంగా హెచ్చుతగ్గులు అధికం. ఈ విషయంలో వీరు జాగ్రత్త వహించాలి. ఆరోగ్య సమస్యలు పెద్దగా వుండవు. ఆక్సిడెంట్ల ప్రమాదాలే అధికం. వీరికళ్లు

డెలికేట్‌గా ఉంటాయి. 1,3 సంఖ్యలు అధికమేలు చేస్తాయి.

ఆర్థికంగా–అయితే గొప్ప విజయాలు, లేదా అపజయాలు. బాధ్యతాయుతంగా కష్టపడి పనిచేస్తే, ధనం లభిస్తుంది. కళామార్గాం,స్కీమ్‌ల ద్వారా డబ్బు సంపాదిస్తారు.

ఆరోగ్యంగా – ఆక్సిడెంట్ల మూలంగా జరిగే ప్రమాదాలధికం. కళ్లవ్యాధులు, ఇబ్బందులు, కేటరాక్ట్‌లాంటి ఆపరేషన్లు తప్పకపోవచ్చు.

ఆగస్టునెల (సింహరాశి) (కారకత్వం: ఉన్నతరాజయోగం, అభివృద్ధి)

సూర్యుడి విశిష్టరాశి సింహరాశి. ఈ రాశిలో సూర్యుడితోపాటు రాహుగ్రహ ప్రభావం కూడా అధికం. సమస్త గ్రహాలకు సూర్యుడిచ్చే వెలుగే ఆధారం. అందుకే ఆయన గ్రహరాజు. జంతువులకు రారాజైన సింహం ఈ రాశి చిహ్నం. అందుకే ఈ రాశిలోపుట్టినవారు నాయకులుగా,పాలకులుగా, శక్తివంతులుగా ఉంటారు. రాజ్యాధికారం వీరిదే. ఉన్నత ఉద్యోగాలైన సివిల్ సర్వీసెస్‌లో ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్. లాంటి కేడర్లకు అధికంగా ఎన్నికయేది ఈ రాశివారే. అప్పుడప్పుడు కోపం, కాఠిన్యం ప్రదర్శించినా వీరు అంతరంగంలో ఉదార స్వభావులుగా ఉంటారు. ఎదుటవార్ని కించపర్చే తత్వం కాదు. కాని ఎవరైనా వీరిని మోసం చేస్తే చాలా బాధపడతారు.

తమ నాయకత్వ పటిమతో ఇతరుల్ని ఉత్తేజ పరచగలరు. 15–8–1769లో పుట్టిన ఫ్రెంచి చక్రవర్తి నెపోలియన్ బోనపార్టె చేసిందదే. ఆ రాజ్య ప్రజలచే ఫ్రెంచి చక్రవర్తులపై, వారి అమానుష ప్రజాపాలనపై తిరుగుబాటుచేసి వారి రాజ్యాన్ని కూల్చి, తాను చక్రవర్తి అయ్యాడు. అయితే ఒక్కోసారి వీరు అహంకారాన్ని, దర్పాన్ని, డాంబికాన్ని ప్రదర్శిస్తారు. స్వతంత్ర వ్యక్తిత్వం ప్రవృత్తి వీరిది. ఇతరుల విమర్శల్ని సహించరు. ఆత్మవిశ్వాసం అధికం. నెం.1 స్థాయివైపే వీరి చూపు. అవకాశాల కోసం ఎదురు చూడరు. తామే అవకాశాల్ని సృష్టించుకుంటారు. ఏదో ఒక పని చేస్తూ ఏక్టివ్‌గా ఉండడం వీరికిస్టం. ఖాళీగా కూర్చోడం వీరికి కష్టం.

చక్కని తెలివి తేటలతోప్రజారంజకమైన పనులు చేయగలరు. అభివృద్ధి, అద్భుతాలు, విజయాలు వీరి మార్గంలో సోపానాలవుతాయి. ఆశావాదులుగా ముందుకు పోతూ ఇష్టసిద్ధి సాధిస్తారు.

సూర్యుడిలో సహజంగా ఉండే అది ఉష్ణం వల్ల వీరిలో కామవాంఛలు అధికం. చాలామంది స్త్రీలతో, స్త్రీలు పురుషులతో రోమాన్స్ నడుపుతారు. వీరి రాసలీలలు బట్టబయలై అత్యున్నత పదవులు కోల్పోయిన వారు కూడా ఉన్నారు. కేతు సంఖ్య అయిన '7' తోడయితే ఇది మరింత అధికం.

13–8–1964లో పుట్టిన నెం.1 హీరోయిన్ శ్రీదేవి అగ్రనటులతో అవకాశాల కోసం ఎదురుచూడలేదు. తన సినిమాలను వారికి ప్రొజెక్ట్ చేసి, చూపించి మరీ అవకాశాలు సృష్టించుకుంది. తనకన్నా ఇంచుమించు 40 ఏళ్లు పెద్దవారైన ఎన్టీఆర్, ఎయన్నార్‌లతో జతకట్టి ఒప్పించింది. సూపర్ హిట్‌లను సాధించింది. దర్శకేంద్రుడు

రాఘవేంద్రరావు సహకారంతో బాలీవుడ్‌కు వెళ్లి అక్కడా నెం.1 స్థానాన్ని సాధించింది. 22-8-1955లో పుట్టిన మెగాస్టార్ చిరంజీవి వెండితెరపై మేజిక్ డ్యాన్స్‌లు, ఫైట్లు చేసారు. కేంద్రంలో మంత్రి పదవి సాధించారు. ప్రముఖ జ్యోతిష్కులు, జ్యోతిష పుస్తకరచయిత 13-8-1934లో పుట్టిన డా. వేదవ్యాస్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ కూడా. 2 ఆగస్టులో పుట్టిన సినీసంగీత దర్శకుడు దేవీశ్రీప్రసాద్ తన ట్యూన్స్‌తో అదరగొడుతున్నాడు. అమెరికా గత అధ్యక్షుడు బిల్‌క్లింటన్ (19-8-1946) భారత గత ప్రధాని రాజీవ్ గాంధి (20-8-1944) కర్ణాటక ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్ధరామయ్య (12-8-1948) అమెరికా తొలి నల్ల అధ్యక్షుడు బరాక్ ఓబామా (4-8-1961) తన అమోఘ మధుర గాత్రంలో భారతదేశ ప్రజల గుండెల్లో నిల్చిపోయిన హిందీ గాయకుడు కిషోర్ కుమార్ (4-8-1961) సమస్త మానవాళి ప్రతినిధిగా చంద్రుడిపై తొలిపాదం మోపిన అస్ట్రోనట్ నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ (5-8-1930) అక్కినేని నాగేశ్వర రావును ఎంతగానో ఇన్‌స్పైర్ చేసిన ఆయన సతీమణి అన్నపూర్ణ (14-8-1933) ప్రపంచ ప్రఖ్యాత భారత జ్యోతిష్కులు బి.వి.రామన్ (8-8-1912) ప్రముఖ తెలుగు సినీహీరో ప్రిన్స్ మహేష్‌బాబు (9-8-1975) లాంటి వారెందరో ప్రముఖులు సింహరాశిలో పుట్టి ఎనలేని పేరు ప్రఖ్యాతులు పొందినవారే.

మొత్తంమీద ఈ రాశిలో పుట్టినవారు అదృష్టవంతులే అని చెప్పక తప్పదు. ఈ రాశిలో రాహువు కొన్ని దుర్నిమిత్తాలకు కారకుడవుతున్నాడు. గ్రహపరంగా సూర్యుడికి రాహువు శత్రువు. బిల్‌క్లింటన్‌మీద సెక్స్‌స్కాండల్ ఆరోపణలు వచ్చి అతడి పదవికి ముప్పురావడం, ఒక అపరిచిత స్త్రీ మానవబాంబు చేతిలో రాజీవ్‌గాంధి హత్యకు గురికావడం, ఒక అవివాహతుడ్ని వివాహం చేసుకొనే అవకాశం ఉండీ సినీతార శ్రీదేవి ఇదివరకే పెళ్లయిన వ్యక్తిని పెళ్లాడ్డం, కిషోర్‌కుమార్‌కు 4 పెళ్ళిళ్ళు ఇవన్నీ రాహు గ్రహం నెగిటివ్ ఫలితాలుగానే భావించాల్సి వుంటుంది. సింహరాశి వారికి 1,2,3,5,9 సంఖ్యలు మంచి మేలు చేస్తాయి. 4,6,7,8 సంఖ్యలు కీడు చేస్తాయి. 15 ఆగస్టులో పుట్టిన ఛెంచి చక్రవర్తి ఆనాడు బందీగా విషప్రయోగంతో 15 ఆగస్టులో పుట్టిన మరో రియల్‌స్టార్ శ్రీహరి లివర్ వ్యాధితో చిన్నవయసులోనే మర ణించడం కూడా సూర్యుడితో శుక్రస్థితి శత్రుస్థితి కావడమే.

ఆగస్టు నెలలో 1,10,19,28 సూర్య సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

సూర్య,రాహు గ్రహాల విచిత్ర అద్భుత కలయిక సింహరాశి. ఇది అగ్నితత్వం కలది. 1,10,19,28 సంఖ్యల్లో పుట్టినవారు నాయకత్వ లక్షణాలు కలిగి వుంటారు. త్వరితమైన, చురుకైన మనస్తత్వం, గొప్ప కోరికలు, ఆశలు నెరవేర్చుకోవాలనే నిరం తర పట్టుదల, శ్రమ, కష్టపడి పనిచేసే సుగుణం, చేసే ప్రమాణాలు గుర్తుపెట్టుకోడం, ఇవన్నీ మంచి అదృష్టపు స్థితినీ, ఆనందాన్నీ, ఆయస్కాంతపు ఆకర్షణశక్తినీ, గౌరవంతో కూడిన విజయాల్నీ ఇస్తాయి. అధికంగా రాజకీయాల్లో, రాజకీయ పదవుల్లో ఏ ఇతర రంగాల్లోలైనా వీరి ప్రకాశం ఉంటుంది. అలాగే చిత్రంగా చాలామందికి

తండ్రి తరపు ధనం ఆకస్మాత్తుగా కలసివస్తాయి. ఆ తండ్రిపట్ల వీరు విధేయంగా ఉన్నా, లేకపోయినా !

రాహుగ్రహం వల్ల అసాధారణ తెలివితేటలు, ఆలోచనల్లో, భావాల్లో స్వేచ్ఛ, ముందుకు సాగిపోయే ధీశక్తి, బలమైన ఇష్టాయిష్టాలుంటాయి. ఇంకా కొంతమందికి హింసాత్మక గ్రూప్‌లతో సంబంధాలు, త్వరగా పెళ్లి కావడం, కొంతమందికి విచిత్ర వివాహం కూడా రాహు ప్రభావమే. అందుకే వీరికి సాధారణంగా 4,13,22,31 తేదీల్లో నెగిటివ్ ఫలితాలుంటాయి. నష్టాలు, చావు, ధనం పదవి కోల్పోడం లాంటి దుర్వార్తలు వింటారు.'4' సంఖ్యా ఇంట్లో వుంటే వీరి దురదృష్టం మరింత పెరుగుతుంది. అలాగని 4,13,22,31 తేదీల్లో పుట్టినవారిని పెళ్లి చేసుకోకూడదని కాదు. దాని నష్టాలు దానికీ ఉంటాయి. '1' సంఖ్యవారికి తెలీకుండా '4' సంఖ్యలవారు రహస్యంగా కీడు చేయగలరు. సూర్యుడిని రాహువు మింగుతుంది, అంటే ఇదే. ఈ తేదీలో పుట్టిన స్నేహితులను ఒక కంట కనిపెట్టి ఉండాలి.

వీరికి కోపం చటుక్కున వచ్చి, చప్పున చల్లారిపోతుంది. అధికకాలం శ్రమించే గుణం వీరి కుంటుంది. ఇతరుల వల్ల గౌరవాలు, పురస్కారాలు, సత్కారాలు అందుకుంటారు. రాజకీయరంగ ప్రవేశం, గుర్తింపు, రాణింపూ ఏర్పడతాయి. వీరికి 37 సం॥ వచ్చే వరకు అధికశ్రమ, కష్టాలు, 37 నుండి చివరి వరకూ విజయాలు, ఆర్థిక పరిపుష్టి.

ఇద్దరు భారత రాష్ట్రపతులు వి.వి.గిరి (10-8-1894) శంకర్ దయాళ్‌శర్మ (19-8-1918) ఈ డేట్, మంత్ కాంబినేషన్లో జన్మించారు. 1-8-1932లో పుట్టిన అలనాటి హిందీ హీరోయిన్ మీనాకుమారి జీవితం విషాదాంతం కాగా 1-8-1987లో పుట్టిన నేటి హీరోయిన్ తాప్సి మంచి ఫామ్‌లో ఉంది. చంబల్ లోయ బందిపోటు రాణి 10-8-1963లో పుట్టిన పూలన్‌దేవి దుర్యోగానికి రాహువు కారణంగా కాగా ఆమె సమాజ్‌వాది ఎం.పి.గా ఎన్నికై లోక్‌సభలో ప్రవేశించడం సింహరాశి సూర్యుడి పవర్. అయినా తన '38'వ ఏట ఆమె 25-7-2001 లో హత్యకు గురవడం మాత్రం తిరిగి రాహు ప్రభావమే.

వీరు ఐ.ఎ.ఎస్;ఐ.పి.ఎస్. గ్రూప్ 1,2లాంటి సివిల్ సర్వీసులలోకి ప్రయత్నించి ప్రవేశించవచ్చు. మంచి బ్యాంకు ఉద్యోగులు, ఫైనాన్స్ ఇన్‌స్టిట్యూట్, ఇన్‌కంటాక్స్, సేల్ టాక్స్, ఉద్యోగులు సి.ఎలు కావచ్చు. కళ్ళ డాక్టర్లు, హృద్రోగ నిపుణులు కావచ్చు. ఎలాంటి స్థిరమైన గవర్నమెంట్, ప్రయివేట్ ఉద్యోగాల్లోనైనా రాణించవచ్చు. సినీ, టివి రంగాల్లో సైతం ఉజ్జ్వల భవిష్యత్తు ఉంటుంది. రక్షణరంగాలైన నేవీ, మిలట్రీ, పోలీసు వంటి వాటిలో వీరి షైనింగ్ అద్భుతంగా వుంటుంది. ఇక పొలిటికల్ రంగమైతే చెప్పనక్కరలేదు.

వీరి ఖచ్చితంగా తమ కెరీర్‌ను అనుగుణంగా నేమ్‌కరెక్షన్ చేయించుకోవాల్సి వుంటుంది.

1,2,3,5,9 అనుకూల సంఖ్యలు. 4,6,7,8 ప్రతికూల సంఖ్యలు. ఆర్థిక విషయాలు అనుకూలమే. పెద్దగా వ్యాధులు రావుగాని సెగ్గడ్డలు, వడదెబ్బలు బాధిస్తాయి. లేట్ వయసులో హృద్రోగం రావొచ్చు.

ఆర్థికంగా–అదృష్టవంతులు. స్వంత వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల నుండేకాక పిత్రార్జితం,పుట్టింటి ఆస్తి చాలామందికి కలసివస్తుంది.

ఆరోగ్యంగా – జ్వరాలు, కీళ్లవ్యాధులు, కురుపులు, సెగ్గడ్డలు రావచ్చు. లేట్ వయస్సులో హార్ట్‌ఎటాక్,కళ్ల వ్యాధివచ్చే అవకాశముంది.

ఆగస్టు నెలలో 2,11,20,29 చంద్ర సంఖ్యల్లో పుట్టినతేది ఫలితాలు

సూర్యుడి పవర్‌పుల్ రాశి సింహరాశిలో చంద్ర సంఖ్యల్లో పుట్టినవారిపై అదనంగా కేతుగ్రహ ప్రభావం కూడా వుంటుంది. అసలు సూర్యుడితో సంపర్కమే ఒక అదృష్ట మైడాస్ టచ్. ఇక చంద్రుడు మంచి ఆర్టిస్టిక్ గ్రహం. మొత్తంమీద కళాపరమైన విజయాలు వీరిని అధికంగా వరిస్తాయి. ఆగస్టు 29 ప్రత్యేకంగా కన్యారాశిలోకి వస్తున్నా, నెల ప్రతిపాదికగా ఫలితాలు వ్రాయడం జరుగుతున్నది కనుక ఈ ఫలితాలు ఆగస్టులోనే తేవడం జరిగిందని గమనించాలి. ‘29’ సాధారణంగా రెండో పెళ్లి అయ్యే సంఖ్యగా ఉంటుంది.

వీరి మేధాశక్తి అపారం. వీరు జన్మించిన పై కలయిక అదృష్టవంతం. మానసికంగా, సాంఘికంగా వీరు అభివృద్ధిలోకి వస్తారు. ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని చూర గొంటారు. అందువల్ల ఏ వృత్తిలో, ఉద్యోగంలో ఉన్నా వీరు అభివృద్ధిలోకి వచ్చే అవకాశాలు అధికం.

కళా, సాహిత్యం, నాటకరంగం,సినిమారంగం, టెలివిజన్ రంగం, వీటిలో చెప్పుకోదగ్గ ప్రతిభను ప్రదర్శించి తమదైన ముద్రను వేస్తారు. గొప్ప చాతుర్యం, లౌక్యం, యజమాన్యంలో తమ సమర్థతను నిరూపించుకుంటారు.

ఇతరుల్లో ఉన్న మంచి గుణాల్ని పరిశీలించి ఆ గుణాల్ని వెలికితీయాలనే ప్రయత్నం చేస్తారు. 20–8–1931లో పుట్టిన ప్రముఖ సినీ హాస్యనటుడు పద్మనాభం తన స్వంత చిత్రం మర్యాదరామన్నలో నేటి ప్రముఖ సినీ నేపధ్యగాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యానికి పాడే తొలి అవకాశాన్ని ఇచ్చాడు. ఆ సినిమాతోనే బాలు సినీ రంగానికి పరిచయంఅయ్యాడు. బాలు తొలినాటి అవకాశాలకు సంగీత దర్శకుడు కోదండపాణి మాత్రమేకాదు. పద్మనాభం కూడా తోడ్పడి కొన్ని పాటలు పాడించాడు. ఆ చిత్రానికి సంగీత దర్శకుడు సైతం కోదండపాణే. వీరిద్దరు బాలు కెరీర్‌కి అలనాటి గాడ్‌ఫాదర్లే. 2 ఆగస్టులో పుట్టిన యువ సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్‌కు నిర్మాత ఎమ్మెస్‌రాజు తీసిన దేవీపుత్రుడు చిత్రం తొలి బ్రేక్. ఇప్పుడు ఆయన ప్రతిభకు, స్టార్‌డంకు అవధుల్లేవు. నెం.1 పొజిషన్‌కి చేరుకోడం సింహరాశి చలవే. కాని ఆశ్చర్యం గొలిపే విషయం ఏమిటంటే ప్రముఖ సినీ గాయకుడు 20–8–1947లో

పుట్టిన రామకృష్ణ దాసుకు రావలసిన గుర్తింపు, అవకాశాలు రాకపోడానికి రాహువు కారణంగా చెప్తారు. '4' వ తేదీన జన్మించిన ఒక సింగర్ ఆయనకు అంతగా అవ కాశాలు రాకుండా చేసాడంటారు. కాని అది కరెక్ట్‌కాదు. ఎందుకంటే ఆయనకు వరుసకు బంధువయ్యే ప్రముఖ గాయని పి. సుశీలమ్మ 13-11-1935 ఆయన్ని ఎంతగానో ప్రోత్సహించి ఎంతోమందికి రెకమెండ్ చేసారు. 20-9-1924లోపుట్టిన అక్కినేని నాగేశ్వరరావు విచిత్రబంధం అనే చిత్రంలో రామకృష్ణ ఆయనకు రెండు పాటలు పాడి సంచలనం సృష్టించాడు. ఆ మేరకు నాగేశ్వరరావు కూడా రామకృష్ణను ప్రోత్సహించారు. అయినా ఆయన అభివృద్ధి ఆశాజనకంగా సాగలేదు. కారణం Rama Krishna అనే పేరులో '27' కుజ సంఖ్య వుంది. '20' అనే చంద్రసంఖ్య నీటితత్వం కలది. '27' అనే కుజ సంఖ్య అగ్నితత్వం కలది. అగ్ని, నీరు పరస్పరం విభేదిస్తాయి. పైగా ఆయన ఆధారసంఖ్య రాహువు. కనుక ఆయన నేమ్ కరెక్షన్ '1' వ సంఖ్యలోచేసి వుంటే మరింతగా రాణించేవాడని నా అభిప్రాయం.

సినీరంగంలో బాలీవుడ్ హీరో సునీల్‌శెట్టి (11-8-1961) చెన్నై హీరో విశాల్ (29-8-1977) అక్కినేని నాగార్జున (29-8-1959) మైకేల్‌జాక్సన్ (29-8-1958) లాంటి ప్రముఖులు షైన్ అయ్యారు. మీలోఎవరు కోటీశ్వరుడు. అనే పాపులర్ షోను మాటివి నుండి చేస్తున్నారు. దాంతో ఆఛానల్ రేటింగ్ ఎక్కడికో వెళ్ళిపోయింది. సోమవారం నుండి లక్ష్మివారం దాకా రాత్రి తొమ్మిది గంటలకు ఆంధ్రనాట పండగ వాతావరణం నెలకొంది. ప్రజలందరి కళ్ళు ఈ గేమ్ షోమీదే. ఇక్కడ మరో విశేషం ఈ గేమ్‌షో గతంలో పాపులర్ చేసిన అమితాబ్ బచ్చన్ డేటాప్ బర్త్ 11-10-1942. నాగార్జున.డేటాప్ బర్త్‌తో తొలి సంఖ్యను కూడంది. 29=2+9=11. విచిత్రంగా అనిపిస్తుంది కదా. న్యూమరాలజీ పోలికలు ఒక్కోసారి ఇంత ఆశ్చర్యంగానూ ఉంటాయి మరి.

ఇక రాజకీయంగా, గత పాకిస్తాన్ ఆర్మీజనరల్, ప్రెసిడెంట్ పర్వేజ్ ముషారఫ్ (11-8-1943) గత భారతప్రధాని రాజీవ్‌గాంధి (20-8-1944) పేరు ప్రఖ్యాతులు ఆర్జించారు. వార్తలలో వ్యక్తులుగా నిలిచారు.

అమెరికా 'స్టేట్యూ ఆఫ్ లిబర్టీ' అద్భుత విగ్రహ ఫ్రెంచ్ రూపశిల్పి ఫెడ్రరిక్ ఆగస్టు బార్థోల్డి 2-8-1834లో పుట్టారు. నాలాంటి ఎంతోమంది జ్యోతిష్కులను తీర్చిదిద్దిన మాస్టర్ ఎక్కిరాల రామకృష్ణాచార్యులు 11-8-1926లో పుట్టి కారణ జన్ములయ్యారు. భాగవతం తెలుగు భాషలో మనకందించిన బమ్మెరపోతన 1-8-1450లో జన్మించారు. ముఖ్యంగా వీరు ఆడస్నేహితుల పట్ల, వారితో, అక్రమ సంబంధాల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలి. లేనిపక్షంలో భార్యతో మనస్పర్ధలు విడిపోడాలు, రెండోపెళ్లి జరగడాలు ఉంటాయి. ఆర్థికంగా - ఆర్థిక విషయాల్లో వీరు అదృష్ట వంతులనే చెప్పాలి. ఖచ్చితంగా జరుగుతాయి. చాలా ఆశ్చర్యకరమైన మార్గాలద్వారా డబ్బు వస్తుంది. కానుకల రూపంగా, వీలునామా రూపంగా,

న్యాయస్థానాల ద్వారా కూడా కొంతమందికి ధనం వస్తుంది. అయితే వీరిలో ఉన్న అధిక ఉదారతవల్ల కూడా డబ్బుకు ఇబ్బంది పడతారు. హాస్యనటుడు పద్మనాభం ఇలాంటి ఇబ్బంది పడ్డాడం టారు.

ఆరోగ్యంగా– వీరు తమ బలం, శక్తిని జాగ్రత్తగా కాపాడు కోవాలి. ఊపిరి తిత్తులు, రక్తప్రసరణ దోషాలు, గుండె సంబంధ వ్యాధులు వచ్చే అవకాశం వుంది. ఆందోళనను, టెన్సన్‌ను తగ్గించుకోవాలి.

1,2,4,7 సంఖ్యలు జీవితంలో ముఖ్యపాత్ర వహిస్తాయి. అయితే 4,7,9 సంఖ్యలో వీరి పేరు ఉండడం మంచిదికాదు.

ఆగస్టు నెలలో 3,12,21,30 గురు సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

గురుగ్రహం, సూర్య, రాహు గ్రహ కలయిక ఇది. సింహరాశి అధిపతి సూర్యుడు గురువుకు మంచిమిత్రుడు. ఆకారణంగా జాగ్రత్తగా వీరుంటే జీవితంలో విజయం తథ్యం. ఎటోచ్చీ అందుకు తగిన సహనం, దృఢదీక్ష, ఉన్నత అవకాశాల కోసం నిరంతర ప్రయత్నాలు చేయడం, తనవంతు వచ్చేదాకా వేచి ఉండడం చాలా అవ సరం. 3–8–1948లో పుట్టిన సినీనటి వాణిశ్రీ ఇందుకో లైవ్ ఎగ్జాంపుల్. మొదట్లో సినిమాల్లో ఆమె చిన్నచిన్న పాత్రలు వేసేది. హాస్యపాత్రలు, చెలికత్తె పాత్రలూ చేసేది. అప్పట్లో ఆమెపేరు రత్నకుమారి. ఆపేరు 34 సంఖ్యలో ఉండేది. కాని 3 జూలైలో పుట్టిన మహానటుడు ఎస్వీరంగారావు వాణిశ్రీగా (ఈ పేరు వైబ్రేషన్ 19) ఆమె పేరు మార్చి మహోపకారం చేసాడు. ఇది తిరుగులేని సూర్యసంఖ్య. దానితో ఆమెకూ తిరుగులేకుండా పోయింది. ఒక్కసారిగా హీరోయిన్ పాత్రలకు ఎలివేట్ అయింది. మరపురాని కథ. ఆత్మీయులు, జీవితచక్రం, ఇద్దరమ్మాయిలు, దసరాబుల్లోడు, బంగారు బాబు, జీవనజ్యోతి లాంటి సూపర్ హిట్ లెన్నో. ఎన్టీఆర్, ఎయన్నార్ సరసనే కాదు, శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజు ఇలా ఆమె జైత్రయాత్రకు అంతేలేదు. పేరుమార్చుకోడం అనే ఐడియా ఆమె జీవితాన్నే మార్చివేసింది. ఆమె కొన్ని చిత్రాలకు నిర్మాతకూడా.

బలమైనకోరికలు, చిన్నపాటి విజయాలు ఏమాత్రం సంతృప్తి నివ్వకపోవడం పెద్దస్థాయికి ఎదగాలనే తపన, వీరికి ఏ కమ్యూనిటీలో జన్మించినా ఉండడం వీరికి పెద్ద ఎస్సెట్.

వీరిలో ప్రేమించే మనస్తత్వం అధికం. కట్టుకున్నవారికి ఓపెన్‌గా తమ గురించి అంతా చెప్పేసి తమ స్వేచ్ఛను తామే హరించుకున్నవారవుతారు. దానివల్ల జీవిత భాగస్వామివల్ల ఎన్నో ఆంక్షలు ఫేస్ చేస్తారు. ఎన్నో నిరాశా నిస్పృహలు, గుండె కోతలు ఎదుర్కొంటారు. ఏది ఏమైనా సహనంతో నిదానంగా వీరు లైఫ్ పార్టనర్ మనసు గెలుచుకొని, తిరిగి తమ పూర్వవైభవంలోకి వస్తారు. తనవాళ్లను ఉన్నతికి తీసుకురావడానికి అహర్నిశలు శ్రమిస్తారు.

ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యారంగం, సినీరంగం, రాజకీయరంగం, మున్సిపాల్టీ కంట్రాక్టర్లు ఇలా ప్రజాసంబంధమైన ఏ ఫీల్డ్‌లోనైనా వీరు విజయం సాధిస్తారు.

వీరు మనసుకు నచ్చినట్టు వీరి వృత్తి వ్యాపారాలుండాలి. అయితే తమకు తారసపడి పొగిడే వ్యక్తుల మాయలోపడి వీరిలో చాలామంది నష్టపోతారు.

12-8-1970లో పుట్టిన ఒక స్త్రీ విశాఖపట్నంలో స్వీట్‌షాపు నడుపుతుండేది. ఒకసారి యధాలాపంగా ఆ షాపుకు స్వీట్స్ కొనడానికి వెళ్లిన నేను ఆ షాపు పేరును పరిశీలించి నేమ్‌కరక్షన్ ఇచ్చాను. నెలరోజుల్లోనే మంచి ఫలితం కనపడింది. షాపు సేల్స్ పెరిగాయి. డబ్బు అదనంగా మిగలసాగింది. ఒక ఇంటి స్థలానికి వాయిదా పద్ధతిమీద నెలనెలా డబ్బు కట్టడం ప్రారంభించింది. నేను ఆ షాపుకు వెళ్ళకపోయినా, ఫోన్‌చేసి మరీ పిలిచి, ఉచితంగా స్వీట్స్ కట్టి ఇస్తుండేది. ఒకరోజు ఒక వ్యక్తితో ఆమె మా ఇంటికొచ్చింది. ఆ వ్యక్తి జాతకం చెప్పమని కోరింది. ఆయన డేటాఫ్‌బర్త్ పరిశీలించి ఈయనో జ్యోతిష్కుడు. ఆదాయం బాగానే ఉందని చెప్పగానే ముసిముసి నవ్వులు నవ్వి నిజమే సార్. అంది. ఈలోగా ఒక స్కూటీ కొన్నది. ఎప్పుడూ హడావుడిగా రోడ్డుమీద డ్రైవ్ చేస్తూ కనిపించేది. నేను షాపు కెళ్లినా కనిపించేదికాదు. చానాళ్లకు ఒకసారి ఫోన్‌చేసి షాపుకు రమ్మని, నన్నుచూసి బావురుమంది. ఏం జరిగిందమ్మా అని ఆశ్చర్యంగా ప్రశ్నించాను. మీ ఇంటికి నేను తీసుకువచ్చిన జ్యోతిష్కుడు పెద్ద ఫ్రాడ్ సార్. అరచేతిలో స్వర్గం చూపిస్తే నమ్మాను. ముందుమీరు పెట్టిన పేరు మార్చేసాడు. అర్జెంట్‌గా అన్నం హోటల్ పెట్టు. లక్షలు సంపాదిస్తావు అని ఆశపెట్టాడు. అయిదు లక్షలుపెట్టి గాజువాకలో హోటల్ పెట్టాను. దూరాభారంవల్ల ఇటు ఈ షాపును సరిగ్గా చూసుకోలేకపోయాను. అటు హోటల్ కూడా క్లిక్ కాలేదు. పూజలు, హోమాలు అంటూ ఈ జ్యోతిష్కుడు వేలకొలది డబ్బు దోచేసాడు. ఇప్పుడు పదిలక్షల అప్పుంది. భారీవడ్డీ కట్టలేకపోతు న్నాను. ఇక అన్నీ అమ్మేసి, అప్పుతీర్చేసి ఊరెళ్లి పోతానుసార్. ఇంటి స్థలం కూడా హుష్‌కాకి అయిపోయింది. ఆ ఫ్రాడ్ జంప్, అంది ఎంతో బాధపడుతూ. చాలా లిమిటెడ్ ఫీజు తీసుకుంటూ జ్యోతిషం కోసం వచ్చేవారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టు కొని నిజాయితీగా జ్యోతిషం చెప్తున్నవారికి ఏ ఎదుగుబొదుగూ లేదు. నిజాయితీ కూడు పెట్టడం లేదు. ఎక్కడో నాలుగు ముక్కలు నేర్చుకొని టివిల్లోకి వచ్చి జ్యోతిషం చెప్తున్నవారి పరిస్థితి బాగుంది. 2 నిమిషాల కన్సల్టేషన్‌కి అయిదువేల ఫీజు. తమవద్ద అదృష్టరత్నం, రుద్రాక్షలు కొనమని ఒత్తిడి చేయడంవల్ల మరి కొన్ని వేల లాభం... వివిధ ప్రాంతాల్లో వేస్తున్న స్పీడ్ కేంపులు...ఎవరికెంత విద్యఉందో జడ్జ్‌చేసే వ్యవధి ఏది? వారు కనీసం ఒక పుస్తకమైనా వ్రాసారా అనే విచక్షణ ఏది? ఈ విషయాలు విజ్ఞులు ఆలోచించాలి.

ఇద్దరు సుప్రసిద్ధ తెలుగు సంగీత దర్శకులు ఆదినారాయణరావ్ (21-8-1914) అశ్వద్ధామ (21-8-1927), ప్రముఖ సినీ హీరోయిన్ రాధిక (21-8-

1962) భూమిక (21-8-1978) రాజకీయ నాయకుడు పరిటాల రవి (30-8-1924) ప్రముఖ సినీ హీరోయిన్, గత కాంగ్రెస్‌పార్టీ మహిళా అధ్యక్షురాలు. జమున (30-8-1936) ప్రస్తుత కర్ణాటక ఛీప్ మినిష్టర్ సిద్ధరామయ్య (12-8-1948) సోనియాగాంధి రాజకీయ సలహాదారు, రాజ్యసభ ఎంపి అహ్మద్‌పటేల్ (21-8-1949) లాంటి ఎంతోమంది ప్రముఖులు ఈ కాంబినేషన్‌లో జన్మించారు. ఆదినారాయణరావు, రాధికకు ఒకటికి మించి వివాహాలు.

ఆర్థికంగా-ఫరవాలేదు. అయితే స్వంత ఐడియాల ద్వారా వచ్చే డబ్బు మాత్రమే నిలుస్తుంది. ఇతరులతో చేసే వర్తకం, వ్యాపారం, పరిశ్రమలు, నష్టం కలగచేస్తాయి. భవిష్యత్తు అవసరాలకు ధనం నిల్వ చేసుకోవాలి.

ఆరోగ్యంగా-ఖరీదైన తిండివల్ల నష్టం. అధికంగా శరీరం బరువు పెరిగే సూచన. విందులు, వినోదాలు బాడీ వెయిట్‌ను విపరీతంగా పెంచుతాయి. తద్వారా ఎన్నో బాధలు అధిక బ్లడ్ ప్రెషర్, హార్ట్ ట్రబుల్. 1,3,9, సంఖ్యలు మేలు చేస్తాయి.

ఆగస్టు నెలలో 4,13,22,31 రాహు సంఖ్యల్లో పుట్టినతేదీ ఫలితాలు

రాహు, సూర్యగ్రహాల కంబైన్డ్ ఫలితాలు ఈ కాంబినేషన్లో ఉంటాయి. అయితే ఛాయాగ్రహమైన రాహువుతోపాటు శని ప్రభావం కూడా వీరిపై ఉండడం ఒక విశేషం. సాదాసీదా జీవితం, ఓర్పు, సహనం, కొత్తదనం, నిరంతర అభివృద్ధికోసం ప్రయత్నం, అంచెలంచెలుగా గమ్యసాధన, వీటికి ఈ గ్రహకలయిక అనుకూలం. విప్లవాలు, యుద్ధాలు, కొట్లాటలు, లాంటి వాటికి విరుద్ధం. ఇలాంటి సంఘటనల్లో ప్రాణగండం ఏర్పడి ఒక్కోసారి ప్రాణాలే పోవచ్చు.

వీరికి దృఢమైన వ్యక్తిత్వం ఉంటుంది. తాము చేసే పనులో స్వేచ్ఛా ప్రియత్వాన్ని కోరుకుంటారు. వీరు డిఫరెంట్‌గా ఆలోచిస్తారు. తాము కష్టాలో ఉన్నప్పుడు ఆదుకునే వారిపట్ల చాలా కృతజ్ఞతతో ఉంటారు. 13-8-1964లో పుట్టిన అందాల హీరోయిన్ శ్రీదేవితండ్రి అయ్యప్పన్ మరణించారు. ఆమె మాతృమూర్తికి ఆరోగ్యసమస్య వచ్చింది.

వెండితెర మీద అద్భుతంగా ప్రకాశించిన ఈ అందాల తారకు నిజజీవితంలో యదార్థమైన కష్టం వచ్చింది. తల్లంటే ఆమెకు ప్రాణం. తల్లిని మెరుగైన చికిత్సకోసం అమెరికా తీసుకెళ్లాల్సి వచ్చింది. ఆ క్లిష్ట సమయంలో ఆమెకు తోడూ నీడగా నిలిచిన ఏకైక వ్యక్తి సినీ నిర్మాత బోనీకపూర్. ఆయన గతంలో నిర్మించిన మిష్టర్ ఇండియా హిందీ చిత్రం హీరోయిన్‌గా శ్రీదేవికి గొప్ప పేరును తీసుకొచ్చింది. ఆమెను, ఆ చిత్ర రంగంలో నెం.1స్థాయికి ఎలివేట్ చేసింది. ఆయన మరోచిత్రం శ్రీదేవి నటించిన రూప్‌కి రాణి. చోరాంకా రాజా ఆర్థిక నష్టాల్ని మిగిల్చింది. చికిత్సకోసం ఆమె తన తల్లిని అమెరికా తీసుకెల్లినప్పుడు బోనీకపూర్ ప్రక్కనే ఉండి అన్నివిధాలా చేసిన గొప్ప సహాయాన్ని ఆమె మర్చిపోలేకపోయింది. ఇతడు చాలా మంచి వాడమ్మా అని ఆమె తల్లి రాజేశ్వరి చెప్పిన మాటలు ఆమె మనసులో నిలిచిపోయాయి.

స్వంత సోదరి ఎంత వ్యతిరేకిస్తున్నా ఆమె ఒక గొప్ప విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకొంది. తనను ఎంతగానో ఇష్టపడుతున్న బోనీకపూర్‌ను పెళ్లిచేసుకుంది. అప్పట్లో ఇదో గొప్ప సంచలనవార్త అని పత్రికల్లో కథనాలు వచ్చాయి. బట్ షి ఈజ్ రైట్. దేరింగ్ అండ్ డేషింగ్ నిర్ణయాలు తీసుకోడంలో రాహుగ్రహానిది అందెవేసిన చెయ్యి. అదే ఇక్కడ జరిగింది.

శ్రీదేవికన్నా బాగా ముందుతరం దక్షణాదిహీరోయిన్ 13-8-1936లో పుట్టిన వైజయంతీమాల అప్పట్లో గొప్ప అందాల రాశి. రాజ్‌కపూర్ నిర్మించి, నటించిన అలనాటి సూపర్‌హిట్ చిత్రం సంగమ్‌లో వైజయంతిమాల అందచందాల్ని ఎవరు మర్చిపోగలరు.

రాహుగ్రహం ఛాయాగ్రహం సినీధియేటర్‌లలో మనం సినిమా చూస్తున్నప్పుడు మనకు కనిపించేది ఒరిజినల్ నటులుకాదు, వారి ఛాయ. ఈ యదార్థం గ్రహిస్తే 22-8-1955లో పుట్టిన చిరంజీవి మెగాస్టార్ ఎందుకయ్యాడో తెలుస్తుంది. 13-8-1910లో పుట్టిన అలనాటి కమెడియన్ స్టార్ నటుడు రేలంగి హాస్యసన్ని వేశాల్లో ఎందుకు పేట్రేగిపోయాడో అర్థమౌతుంది. 4-8-1929లో పుట్టిన మెలడీ కింగ్ కిషోర్‌కుమార్ తన పాటలతో ఎందుకు ప్రేక్షకుల గుండెల్లోకి దూసుకుపోయాడో కరతామలక మవుతుంది. ఈ డేట్ కాంబినేషన్‌లో పుట్టినవారు సినీరంగంలోకి వస్తే ఖచ్చితంగా షైన్ అవుతారు. సో, ప్రయత్నించండి.

ఈ కాంబినేషన్‌లో పుట్టినవారిలో చాలామంది జీవిత భాగస్వాముల్ని కోల్పో తున్నారు. 13 ఆగస్టులో పుట్టిన సినీనటుడు ప్రతాప్‌పోతన్ తన భార్య, మరో సినీతార రాధికతో విడాకులు తీసుకోవాల్సి వచ్చింది. వైజయంతీమాల ఎంతగానో ప్రేమించిన భర్త డా. బాలి మరణించారు. మధురగాయకుడు కిషోర్ కుమార్ నాలుగు పెళ్లిళ్లు చేసుకోవాల్సి వచ్చింది. రమా ఘోష్, మధుబాల, యోగితాబాలి, లీనా చంద్రావర్కర్, వారిపేర్లుగా చెప్తారు. రమాఘోష్ తప్ప మిగతా ముగ్గురు సినీతారలే. సో, వీరికి జీవితభాగస్వామితో సరిపడక విడిపోయే ప్రమాదముంది. తస్మాత్‌జాగ్రత్త.

ఇది రాజకీయంగా యోగాల్నిచ్చే కాంబినేషన్. రాహువు స్వతంత్రించి, రాజపురాధీశ యోగం ఇచ్చే శక్తిగలది. కనుకనే 22-8-1955బార్న్ చిరంజీవి కేంద్రమంత్రి అయ్యారు. 4-8-1961లో పుట్టిన బరాక్ ఓబామా అమెరికాను పాలిస్తున్నారు. 4-8-1949లో పుట్టిన రంగస్వామి పాండిచ్చేరి ముఖ్యమంత్రి. 31-8-1907లో పుట్టిన రామన్ మెగసెస్ గతంలో ఫిలిప్పెన్స్ అధ్యక్షుడు. గతంలో వైజయంతీమాల రాజ్యసభ, లోక్‌సభ ఎంపిగా ఉన్నారు. మన శ్రీదేవి కొంచెం ఏక్టివ్‌గా ఉంటే ఖచ్చితంగా రాజ్యసభ ఎంపికాగలరు. ఆవైపు ఆమె ఆలోచించాలి.

చిన్నస్థాయి ఉద్యోగాల నుండి పోటీ పరీక్షలువ్రాసి అకస్మాత్తుగా గవర్నమెంట్ ఆఫీసర్లయ్యే గొప్ప వెసులుబాటు వీరికి ఉంది. నాకు తెలిసి చాలామంది ఇలా

అయ్యారు. 31-8-1959లో పుట్టిన మా బంధువర్గం అమ్మాయి గ్రూప్-2 కట్టి యుడిసి స్థాయి నుండి డివిజినల్ అకౌంట్స్ ఆఫీసరైంది. 31 ఆగస్టులో పుట్టిన నా నేవీ కొలీగ్ బాలరాజు స్టోర్ కీపర్ స్థాయి నుండి అసిస్టెంట్ నేవల్ స్టోర్ ఆఫీసర్ అయ్యాడు. సీనియర్ నేవల్ స్టోర్ ఆఫీసర్ అత్యుత్తమ స్థాయిని అందుకున్నాడు. బాలరాజుగారు నా జ్యోతిషాభిమాని.

ఆర్థిక విషయాల్లో పెద్దపెద్ద ఆశయాలతో చాలా పొరపాట్లు చేస్తారు. Rome was not built in a day అని గ్రహించరు. హైద్రాబాద్‌లోపట్టణ శివార్లలోఅపార్ట్ మెంట్స్ 4,5 లక్షలకు దొరుకుతున్న రోజుల్లో 4,5 అపార్టమెంట్లు కొనమన్న నా సలహాను పెడచెవినిపెట్టి, హైద్రాబాద్ నడిబొడ్డున 75 లక్షలతో సూపర్ డూపర్ ఇల్లు కట్టాలకున్న ఒక వ్యక్తికి ఇప్పుడు రిటైర్ అయినా చిన్న స్వంతిల్లు లేదు. మరి దీన్ని ఏమనాలి.

అయినా పుష్కలంగా డబ్బు సంపాదిస్తారు. మీ వృత్తి ద్వారా అది వస్తుంది. ఆరోగ్యంగా వీరి మనసే వీరి ఆరోగ్య రహస్యం మానసికంగా కృంగిపోతే ఎన్నో వ్యాధులు వీర్ని పలకరిస్తాయి. వీరి వెన్నుముక డెలికేట్‌గా ఉండి దెబ్బలు తగుల్తాయి. ఒళ్లు పెరిగి గుండె జబ్బులు, బ్రెయిన్ కోమా వచ్చే అవకాశం వుంది. మరికొంత మంది ఆకస్మికంగా సన్నబడి నరాలజబ్బు, పక్షవాతంతో బాధపడే అవకాశమూ వుంది.

1,5 సంఖ్యలు మేలు చేస్తాయి. 8,9 సంఖ్యలు మంచివికావు. 4వ సంఖ్య వయస్సులో వచ్చినపుడు ముఖ్య సంఘటనలు జరుగుతాయి.

ఆగస్టు నెలలో 5,14,23 బుధ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

బుధ, సూర్య,రాహు గ్రహ కలయిక ఇది. దీనితోపాటు సింహరాశి సూర్యుడి (అగ్నితత్వరాశి) పాజిటివ్‌నెస్ ఏలాగూ వుంది. మొత్తంగా చూస్తే ఇదో అదృష్ట గ్రహ కాంబినేషన్ అని చెప్పక తప్పదు.

వీరి బ్రెయిన్ క్లీన్‌గా షార్ప్‌గా ఆలోచిస్తుంది. అవకాశం వచ్చినపుడు అదృష్టాన్ని అందుకొనే తెలివితేటలు పుష్కలంగా ఉంటాయి. అయితే వీరు తొందరపడి మాత్రం నిర్ణయాలు తీసుకోకూడదు. హీట్‌మీద ఉన్నప్పుడు అసలే పనికిరాదు. అలాగే షార్ప్‌గా తమలా ఆలోచించలేని వారిమీద కోపం కూడా మంచిదికాదు.

గొప్ప కోరికలు గల అంతరంగం, వీరి ప్లస్ పాయింట్. బుధుడికి ఉండే ఆర్టిస్టిక్ లక్షణాల వల్ల సినీ, టివిలలోనటన, సినీ నిర్మాణం, చిత్రాలు గీయడం, పుస్తక రచన, పత్రికా ప్రచురణ లాంటి వృత్తులు వీరికి బాగా లాభిస్తాయి. 5-8-1908లో పుట్టిన ప్రముఖ నిర్మాత చక్రపాణి విజయ, వాహినీ స్టూడియో నుంచి నాగిరెడ్డితో కలసి ఎన్నో విజయవంతమైన చిత్రాలు నిర్మించారు. పాతాళభైరవి, గుండమ్మకథ, మిస్సమ్మ, మల్లీశ్వరి లాంటి సూపర్ డూపర్ హిట్ సినిమాలు తీసారు.

చందమామ చిన్న పిల్లల కథల పత్రిక కొన్ని దశాబ్దాల నుండి నడిపారు. హిందీ హీరోయిన్ కాజోల్ (5-8-1974) దిల్‌వాలే దుల్హనియా లేజాయెంగే. సినిమాతో ఎనలేని పేరు ప్రఖ్యాతులు గడించింది. సాటి నటుడు అజయ్‌దేవగన్‌ను పెళ్లాడి కంఫర్ట్‌గా అప్పుడప్పుడు సినిమాలు చేస్తునే వుంది. 23-8-1944లో పుట్టిన అలనాటి అందాలనటి సైరాభాను బాలీవుడ్ వెటరన్ స్టార్ దిలీప్‌కుమార్ రెండోభార్య. బాయ్స్ చిత్రం నుండి పాపులర్ అయిన అందాలతార జెనీలియా (5-8-1987) తెలుగు, హిందీ సినిమాల్లో విజయబావుటా ఎగరవేయడమేకాదు. హిందీనటుడు రితేష్ దేశ్‌ముఖ్‌ను ప్రేమించి, పెళ్లాడి మహారాష్ట్ర గత ముఖ్యమంత్రి కేంద్రమంత్రి అయిన విలాస్‌రావు దేశ్‌ముక్ కోడలయింది.

వీరిలో చాలామంది సెన్సిటివ్‌గా ఉంటారు. ఎక్కువ టెన్సన్ పడతారు. పనుల్లో ఆలస్యాన్ని భరించలేరు. సీరియస్‌గా పరిచేస్తున్నప్పుడు డిస్టర్బ్ చేసినా, ఒకేరకమైన పని మొనాటనస్‌గా చేస్తున్నా చికాకు వస్తుంది. అయినా అర్జెంట్‌గా సడన్‌గా ఒక పని అప్పటికప్పుడు చేయాల్సి వచ్చినా, ఆ పని తాము ఇష్టపడేదన్నా, ఆ పని విజయవంతంగా చేసి సక్సస్ సాధిస్తారు.

ప్రేమ వ్యవహారాల్లో తరచు మార్పు కోరుకుంటారు. కొత్త ముఖాలు కొత్త పరిసరాలు వీరినెప్పుడూ ఆకర్షిస్తాయి. ఆ కొత్తదనం పాతబడేవరకు వీరు మనుషులకు పరిసరాలకు అతుక్కుపోతారు. అలాగే డ్యాన్స్ చేయడం అన్నా, వేగంగా తిరిగే కదలికలన్నా చాలా ఇష్టం. 23 ఆగస్టులోపుట్టిన ప్రముఖ బాలీవుడ్ నృత్యతార మలైకా అరోరా ఇందుకో నిదర్శనం.

ఆంధ్రప్రదేశ్ తొలిరాష్ట్ర ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం 23-8-1872లో పుట్టారు. 5-8-1930లో పుట్టిన అస్ట్రోనాట్ నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రుడిపై తొలి మానవపాదం మోపి చరిత్ర సృష్టించాడు. అక్కినేని నాగేశ్వరరావు అసలు సిసలు ఇన్స్పిరేషన్ అక్కినేని అన్నపూర్ణ 14-8-1933లో జన్మించారు.

బుధ సంఖ్యల్లో పుట్టినవారు చేయలేని ఉద్యోగంగాని, దూసుకెళ్ళని రంగ మంటూ ఏది ఉండదు. ఆ సంఖ్యాపవర్ అలాందిది. ఇక్కడ దానికి సింహరాశి పవర్ తోడయింది. కనుక వీరెంతో సక్సస్‌గా ఉంటారు. ఏం చేసినా కలిసి వస్తుంది.

ఆర్థికంగా ఇతరులకు ఉపయోగపడతారు. తమకు అసరవమైన ధనం సంపాదించుకుంటారు. అయితే చెడు పరిచయాలు, స్నేహాలవల్ల ప్రమాదాల్లో ఇరుక్కుంటారు. షేర్ మార్కెట్లో భారీ మొత్తాలు పెట్టుబడి పెట్టకూడదు. లిమిటెడ్‌గా పెట్టాలి.

ఆరోగ్యంగా, అధికశ్రమ చేయడంవల్ల నరాల వ్యవస్థ దెబ్బతిని సంబంధిత బాధలనుభవిస్తారు. అజీర్ణరోగం తరచు వస్తుంది. బాధోపశమనం కోసం మద్యపానానికి అలవాటు పడే అవకాశం వుంది. 5,1 సంఖ్యలు వీరికి మంచివి.

ఆగస్టు నెలలో 6,15,24 శుక్ర సంఖ్యల్లో పుట్టిన తేది ఫలితాలు

శుక్ర, రాహు, సూర్యగ్రహ కలయిక ఇది. శుక్ర రాహువులు మిత్రులు. శుక్ర సూర్యులు శత్రువులు. ఈ వైవిధ్యం రకరకాల పరిణామాలకు దారితీస్తుంది.

వీరికి జీవితంలో, వృత్తిలో ప్రేమానురాగాల పట్టు ఎక్కువ. తమకు తెలిసిన వారిపై దయ, సానుభూతి అధికం, ప్రేమలేకపోతే జీవించలేని మనస్తత్వం. స్త్రీలైతే పురుషుల్ని, పురుషులైతే స్త్రీలను ఆకర్షిస్తారు. గాఢంగా ప్రేమిస్తారు.

గృహస్థ జీవితం,కుటుంబ జీవనం అంటే ఇష్టం. వీరిలో ఉన్న సహజ అంద చందాలు, ఆయస్కాంత ఆకర్షణశక్తి ఎదుటివార్ని కట్టిపడేస్తాయి. చాలా త్వరగా స్నేహాలు చేయడం, స్నేహితులను ఏర్పర్చుకోడం వీరి ప్రత్యేకత.

15-8-1964లోపుట్టిన రియల్ హీరో శ్రీహరిది డిస్కోశాంతితో ప్రేమ వివాహం. ఈ దంపతుల అన్యోన్యత చూసి విధికి కన్నుకుట్టిందేమో 9-10-2013న శ్రీహరి ఆకస్మిక మరణం.

నాకు తెలిసిన ఒక బ్యూటీపార్లర్ లేడీ ఓనర్ 15-8-1974లో పుట్టింది. ఈమె చాలా అందంగా ఉండేది. భర్త ఇండియన్ నేవీలో ఉద్యోగం అయితే నీవు చాలా బాగుంటావు. తెల్లగా, నల్లగా మీ ఆయనేం బాగోడు అన్న ఇతరుల మాట చెవినెక్కించుకొని భర్త నుండి విడిపోయింది. ప్రస్తుతం మాత్రం బాగా పశ్చాత్తాప పడుతోంది. కారణం పెళ్లయిన ఓ బట్టలషాపు ఓనర్‌తో సంబంధం ఏర్పడింది. ఈమెతో క్లోజ్ రిలేషన్‌లో ఉంటునే అతడు తన భార్యను, కూతుర్ని ప్రేమించడం చూసి సహించలేకపోయింది. భర్తతో విడిపోయి తప్పుచేసానన్న అపరాధభావం ఆమెను వెంటాడసాగింది. ప్రస్తుతం ఒదిలేసిన భర్తకోసం అన్వేషిస్తోంది. ఇటీవల మా జ్యోతిష కేంద్రానికి వచ్చి తన భర్త తిరిగి తనకంటపడతాడా అని అడిగింది. ఆమె బ్యూటీపార్లర్‌కు పేరుపెట్టింది నేనే. అది లాభాల బాటలో నడుస్తున్నా ఈవిష యంలో మాత్రం ఆమె అసంతృప్తిగా వుంది.

శుక్రుడు మంచి కళాగ్రహం. టివి. సినీరంగాల్లో వీరుమంచి టాలెంట్‌తో ప్రకాశిస్తారు. సినీ హీరోయిన్ అంజలీదేవి (24-8-1927) రాజసులోచన (15-8-1935) సుహాసినీ మణిరత్నం (15-8-1961) అర్జున్ (15-8-1964) గాయకుడు అద్నన్ సమీఖాన్ (15-8-1973) హిందీనటి రాఖీ (15-8-1947) గిరిబాబు (15 ఆగస్టు) ఇలా ఎందరో! గాయని గీతామాధురి (24-8-1989) ప్రేమ వివాహం చేసుకుంది.

అయితే రాజకీయంగా ఇది కొన్ని వైరుధ్యాలను కారణమవుతుంది. శుక్ర, సూర్య శత్రు స్థితివల్ల ఫ్రెంచి చక్రవర్తి నెపోలియన్ బోనపార్టె (15-8-1769) వాటర్లూ యుద్ధంలో ఘోరపరాజయం చెంది, ద్వీపాంతర శిక్ష విధించబడి, విషప్రయో గంతో మరణించాడు. 15-8-1947న భారతదేశ స్వాతంత్ర్యం వచ్చింది. నేటికీ

పాకిస్తాన్‌తో విరోధమే. 6-8-1945న ఎన్‌లాగ్ అన్న అమెరికా బి-29 బాంబర్ తొలి అణుబాంబును జపాన్‌పై వేయగా హీరోషిమా పట్టణంలో నిమిషాల వ్యవధిలో 70,000మంది మరణించారు. రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికాకు జపాన్ పూర్తిగా లొంగిపోయిన దుర్దినం, 15-8-1945. దేశభక్తుడు లాలా లజపతిరాయి మృతికి కారణమైన బ్రిటిష్ అధికారి జెపి సాండర్స్‌ను చంపిన ముగ్గురిలో ఒకడైన శివరాం రాజ్‌గురు 24-8-1908లో జన్మించాడు. అతడ్ని భగత్‌సింగ్, సుఖ్‌దేవ్ లను ఒకేసారి ఉరితీసారు. పవిత్ర రోమన్ సామ్రాజ్యం అధికారికంగా ముగిసిన రోజు 6-8-1806.

తమ వయస్సును, యవ్వనాన్ని పదిల పరచుకోడం వీరి ప్రత్యేకత.ఆర్థికంగా-డబ్బు విషయంలో మీరు అదృష్టవంతులైనా అది ఉదారగుణంవల్ల మీ స్నేహితులకు, బంధువులకు డబ్బు ఇవ్వడం వల్ల మీ ఆర్థిక నిల్వలు తగ్గిపోతాయి.

ఆరోగ్యంగా, మీది మంచి ఆరోగ్యంగా ఉంటుంది. ఓవర్ వెయిట్ పట్ల జాగ్రత్తగా ఉండాలి. లేట్ వయసులో మోకాళ్ల నొప్పులు, గుండె జబ్బులు రావొచ్చు. పెంపుడు జంతువులవల్ల ప్రమాదం.

1,4,6,3 వరుస తేదీల్లో పుట్టిన వారితో ఆకర్షణ.

ఆగస్టులో 7,16,25 కేతుగ్రహ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

కేతు, చంద్ర, సింహరాశి కనుక సూర్యరాహు గ్రహాల ప్రభావం ఉన్న చతుర్థ గ్రహాల కలయిక ఇది. పైగా అదృష్టపదమైన సింహరాశి అగ్నితత్వ పవర్ కూడా తోడవుతుంది. మానవ తప్పిదాలు లేకుండా, మరీ తమవార్ని గుడ్డిగా నమ్మేయకుండా బ్యాలెన్స్‌గా జాగ్రత్తగా ఉంటే ఈ రాశిలో, తేదీల్లో జన్మించడం శుభకరమే.

చంద్ర కేతువులు ఒక కాయిన్ కుండే బొమ్మా బొరుసులాంటివారు. చాలా విషయాల్లో ఒకేలాంటి ఫలితాల్ని ఇస్తారు. చంద్రుడు జలగ్రహమైతే కేతు ఛాయగ్రహం కూడా జలగ్రహమే. చంద్రుడు కళాగ్రహమైతే, కేతువూ అంతే. అలాగే చంద్రుడి అసంతృప్తి గుణం కేతువుకూ వుంది. కాని అదనంగా కేతువు కుజలక్షణాల్ని స్వీకరించడమే కొన్ని విషమ పరిస్థితులకు కారణమవుతుంది.

వీరిలో ఎన్నో ఆశలు, ఆశయాలు, అసాధారణ మార్గాల్లో ముందుకు వెళతారు. వ్యక్తిగత విజయంకన్నా వీరికి వృత్తిలో విజయమే మిన్న. కళలలో, సంగీతం, చిత్ర లేఖనం, కథలు, కవితలు, జ్యోతిష, వేదాంత విషయాలలో వీరు ఖచ్చితంగా రాణిస్తారు. వీరిలో ఉన్న సమస్యల్లా వీరికి కరెక్ట్ అనిపించిందే గుడ్డిగా చేసేయడం. హితుల, అనుభవజ్ఞుల మాటల్ని పెడచెవిన పెట్టడం. పైగా వారిపై కోపం ప్రదర్శించడం. ఇది వీరిలో చాలామందికి తీవ్రమైన సమస్యలు తెచ్చిపెడుతుంది.

బలమైన స్త్రీ పురుష ఆకర్షణలు, కన్నవారిపై మమతానురాగాలు, ప్రేమ వ్యవహారాల్లో సాహస నిర్ణయాలు, ఉద్రేకపూరిత కార్యాలు, భావోద్రేకాలు, సున్నిత మనస్త

త్వాలు, వెరసి ఎన్నో విమర్శలు, మరెన్నో కష్టాలు, నష్టాలు. గతంలో ఆమె ఒక ఎయిర్‌హోస్టెస్. గగనతలంలో విమానాల్లో విహరిస్తూ, ప్రయాణికుల సేవచేస్తూ గడిపే ఆనందక్షణాలు. ఆమె అపురూప సౌందర్యం ఒకరోజు ఆమె విమానంలో ప్రయాణిస్తున్న ప్రముఖ తమిళ సినీదర్శకుడు శ్రీధర్‌ను సూదంటు రాయిలా ఆకర్షించింది. తాను అవకాశాలు ఇప్పిస్తానని సినిమా రంగానికి రమ్మని ఆహ్వానించాడు. తమిళంలో 'కాదల్లిక్కనేరమిల్లై' ఆమె తొలిచిత్రం. తెలుగులో వీరాభిమన్యు తొలిచిత్రం. ప్రేమించిచూడు, అవేకళ్లు, ఆత్మగౌరవంలాంటి చిత్రాలూమెను తిరుగులేని స్టార్‌నుచేసి ధనవర్షం కురిపించాయి. ఆమె మరెవరోకాదు, అలనాటి ప్రముఖ సినీహీరోయిన్ 16-8-1939లో పుట్టిన కాంచన. కన్నతండ్రికి వ్యాపారంలో ఆర్థికంగా సాయం చేయాలనే తపన, ఆమెతో ఆయన సంతకం పెట్టమన్న ఒక కాగితం మీద గుడ్డిగా సంతకం పెట్టేట్టు చేసింది. ఆ సంతకంవల్ల తన బ్యాంకు బాలెన్స్ కోల్పోయింది. తన సంపాదన ఆస్తిపాస్తులు హుష్‌కాకి అయ్యాయి. కన్నతండ్రే చేసిన మోసాన్ని ఆమె సున్నిత హృదయం తట్టుకోలేక మంచిఫామ్‌లో ఉండగానే సినీరంగానికి దూరమైంది. ఎన్నో ఏళ్లు న్యాయపోరాటం చేసి వాటిలో కొంతభాగాన్ని తిరిగి దక్కించుకున్నా, విరక్తితో వైరాగ్యంతో ఆ సంపదను తిరుమలవాసుడికే కైంకర్యం చేసిన మహాభక్తురాలు ఆమె. ఇది ఇంటర్నెట్ కథనం.

అతడొక సూపర్ క్రికెటర్ ముద్దుల తనయుడు. మరో అలనాటి హిందీ సూపర్ హీరోయిన్ పుత్రుడు. సినిమాల్లో నటిస్తూ అప్పటి సాటి హీరోయిన్‌ను ప్రేమించి మరీ పెళ్ళిచేసుకున్నాడు. ఇద్దరు పిల్లలకు జన్మ ఇచ్చాడు. ఆ తరువాత కొత్త ఒకవింత, పాత ఒక రోత అయింది. మరో యంగ్,డైనమిక్, బ్యూటిపుల్ హీరోయిన్ లవ్‌లో పడి ఆమెను వివాహం చేసుకున్నాడు. ప్రేమన్నది ఇంతసడన్‌గా ఎలా మారిపోయింది? జీవితంలో ప్రేమానురాగాలు స్వార్థంతో మాయమవుతాయా అన్న ప్రశ్నలు ఎంతోమందిలో ఉదయించాయి. ఆ ప్రముఖ హీరో 16-8-1970లో పుట్టిన సైఫ్ ఆలీఖాన్. తొలిభార్య అమృతాసింగ్,మలి అందాల భార్య కరీనాకపూర్. ఈ ప్లానెటరి కాంబినేషన్‌లో ఇలాంటి జర్కులుంటాయి. కేతుగ్రహాన్ని రౌద్రం, రౌద్రాత్మకం, ఘోరం అని ఆయన గుణాల్ని ఉదహరించారు. తస్మాత్ జాగ్రత్త. స్వార్థం శృతిమించితే వీరు సీతయ్య లవుతారు. ఎవరినీ లెక్కచెయ్యరు.

7-8-1947లో పుట్టిన ప్రముఖ నటుడు సుత్తివేలు నేవీలో నా సహోద్యోగి. మంచి మిత్రుడు. త్రాగుడు వ్యసనమై నిన్ను దిగజారుస్తుంది, ఆర్థికలేమిలోకి దించేస్తుంది అన్న నా హితోక్తులు వాడి చెవికెక్కలేదు. వైజాగ్ షిప్‌యార్డ్‌లో పనిచేస్తున్న వైజాగ్ ప్రసాద్‌మాత్రం నా మాట విన్నాడు. ఇప్పుడు సినీ,టివి ఫీల్డ్‌లో కంఫర్టబుల్‌గా ఉన్నాడు.అన్నట్టు 7,16,25 ఆగస్టులో పుట్టినవారు మగువ, మధువు, జోలికి వెళ్ళకూడదు. భక్తివైపు ఆధ్యాత్మికత వైపుకురావాలి. అదే వీరికి మంచి రెమిడీ! ఎంతోపరిశోధించి నేనీ విషయాలు వ్రాస్తున్నాను. 16-8-1970లో పుట్టిన అందాల

నటి మనిషాకోయిరాలా కేన్సర్‌బారినపడి కోలుకుందంటారు. భర్తతో విడిపోతుందన్న వార్తలొచ్చాయి. సినీ శాస్త్రీయ సంగీత గాయని నిత్యశ్రీ (25-8-1973) భర్త చెన్నై అడయార్ నదిలో దూకి మరణించారని పత్రికల్లో వచ్చింది.

7-8-1925లో పుట్టిన భారత హరితవిప్లవ పితామహ యం.ఎస్.స్వామినాధన్ జీవితం ధన్యం. ఇద్దరు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు బెజవాడ గోపాలరెడ్డి 7-8-1907లో టంగుటూరి అంజయ్య 16-8-1919లో పుట్టారు. సో, వీరురాజకీయాల్లోకి రావచ్చు. సినీగాయని శ్రావణభార్గవి 16-8-1989లో పుట్టింది.

వీరికి నేవీ, షిప్పింగ్‌లలో ఉద్యోగొలొస్తాయి. జలప్రాజెక్టులు, నీటి ఉత్పత్తులు, చేపల,రొయ్యల వ్యాపారం, విదేశాలకు ఎక్స్‌పోర్ట్ లాంటివి కలసివస్తాయి. అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు వరిస్తాయి. నదీ, సాగర తీరప్రాంతాల్లో, కలిగినవారు ఇల్లు కట్టుకుంటారు.

ఆర్థికంగా ధనంమీద పెద్ద ఆసక్తి ఉండదు. అయినా స్వంత మార్గాల్లో డబ్బు వస్తుంది. ఆరోగ్యంగా అది వీరి మనసుపై ఆధారపడి వుంది. మనసు బాగుంటే పెద్దగా రోగాలు దరిచేరవు. 2-7- సంఖ్యలతో ఆకర్షణ.

ఆగస్టులో 8,17,26 శనిగ్రహ సంఖ్యల్లో పుట్టినతేదీ ఫలితాలు

శని,రాహు, సూర్య గ్రహాల వైబ్రేషన్, సింహరాశి అగ్నితత్వపు రాశిలోకి వీరు వస్తారు. ఇదొక విచిత్ర, వివాదాస్పద కాంబినేషన్. కారణం, శని పూర్వజన్మ కర్మ ఫలాల్ని ఈ జన్మలో ఇచ్చేగ్రహం. పైగా ఆయుష్షు కారకత్వం సైతం ఆయనకే ఇవ్వబడింది. ఈ రాశి అధిపతి సూర్యుడు శనికి సాక్షాత్తు తండ్రి. శని ఆయన తనయుడు. అయినా సూర్య శనులు పరస్పర శత్రువులు. ఈ వైరుధ్యాలన్ని ఈ జాతకులపై పడతాయి.

అందువల్ల వీరు జీవితంలో అధికంగా అపార్థం చేసుకోబడతారు. ఎంత కష్టపడినా రావల్సినంత గుర్తింపు రాకపోవడం, అందాల్సినంత లబ్ధి అందకపోవడం, వీరు చేసే మంచి పనుల క్రెడిట్ వీరికి దక్కకపోవడం లాంటి డిజప్పాయింట్ మెంట్స్ చాలా ఉంటాయి.

వీరిది పట్టుదలగల వ్యక్తిత్వం. స్వభావం. కష్టంలో ప్రతికూలతలో కూడా చెప్పుకోదగ్గ కోరికలుంటాయి, కాని ఇతరుల పథకాల్లో అవి ఇమడవు. అందువల్ల వ్యాపారంలో వీరు పార్టనర్ షిప్ జోలికి వెళ్లకపోవడమే మంచిది. ఒంటరిగా మీరు మీ ధోరణిలో ఇండిపెండెంట్‌గా ముందుకు సాగడమే మంచిది. రెండు రకాల ఆలోచనా ధోరణి వీరి కుంటుంది. అవి పరస్పర విరుద్ధమైనది కూడా కావొచ్చు. కాని ఏది మంచి చేస్తుందో గ్రహించి దాన్ని అనుసరించడమే ఉత్తమం. అయినా వీరేం చేసినా, తమ ఎమోషన్లలోనూ, కోరికల్లోనూ తమ లక్ష్యవిజయాన్నే, స్వంత సుఖాన్నే కోరుకుంటారు. అలాగే తమ స్వార్థానికే పెద్ద పీట వేస్తారు. అలాగే జీవిత

ప్రధమ భాగాన్నిలైట్‌గా రెండవ భాగాన్ని సీరియస్‌గా తీసుకుంటారు. వీరు ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నించడం చాలా మంచిది. అన్నిరకాల ఉద్యోగాలు వీరికి సరిపోతాయి. వ్యాపారం, వృత్తుల్లో కొందరే రాణిస్తారు. న్యాయ వాదిగా కూడా వీరు ప్రకాశిస్తారు. ఒక పరిశోధకుడిగా అద్భుతాలు చేస్తారు. అయినా ఏది చేస్తున్నా వీరు రిజల్ట్ కోసం బాగా కష్టపడాల్సిందే. ఏదీ తేలిగ్గా రాదు. వీరి విజయ రహస్యం హార్డ్ వర్క్.

17-8-1963 లో పుట్టిన సినీదర్శకుడు శంకర్. సక్సస్ కోసం చాలా కష్టపడ తాడు. ఎక్కువకాలం తీసుకుంటాడు. అందుకే అతడి పిక్చర్లు సూపర్‌హిట్ అవుతాయి. ప్రేమికుడు, అపరిచితుడు, శివాజీ, రోబో లాంటివి అలాంటి విజయాలే.

ప్రముఖ భారత జ్యోతిష్కులు బి.వి.రామన్ 8-8-1912లో జన్మించారు. జ్యోతిష విషయాలమీద, ప్రముఖ వ్యక్తుల పుట్టిన తేదీల మీద అరుదైన రిసెర్చ్‌లు చేసారు. ఆయన వ్రాసిన జ్యోతిష పుస్తకాలకు ఇప్పటికీ ఆదరణ తగ్గలేదు. ప్రముఖ సముద్ర మార్గాన్వేషి,నావికుడు వాస్కోడిగామా 8-8-1460లో పుట్టారు. గత కేంద్ర న్యాయమంత్రి, ప్రముఖ లాయర్ కపిల్ సిబాల్ జంతువులపై అపారప్రేమ గల ప్రస్తుత కేంద్రమంత్రి మేనకాగాంధి 26-8-1956లోనూ, దీన జనబాంధవి,ఆర్తుల సేవలో తన జీవితాన్ని పునీతం చేసుకున్న మదర్ ధెరిసా 26-8-1910లో జన్మిం చారు. ఆక్సిజన్, హైడ్రోజన్‌లకు పేరుపెట్టి సల్ఫర్ సైతం ఒక మూలకమని ప్రపం చానికి చెప్పిన తొలివ్యక్తి ఆధునిక రసాయన శాస్త్ర పితమాహగా పిలువబడే ఆంటోనీ లావోయిస్ 26-8-1743; లో పుట్టారు.

ఈ విజయాల్ని వీరు ప్రేరణగా తీసుకోవాలి. ఉద్యోగం చేస్తునే నాకు తెలిసిన నా కొలీగ్ (26ఆగస్టు) ఒకాయన, అకస్మాత్తుగా 'స్వామి' అవతారాం దాల్చాడు. గాల్లోంచి విభూది సృష్టించాడు. ఎవర్ని చూసినా మీ కష్టాలు నాకు చెప్పండి. చిటికలో తీర్చేస్తాను అనేవాడు. మా ఇంటికి రెండులైన్ల దూరంలో పెద్ద ఇల్లు తీసు కున్నాడు. వ్యాధితో బాధపడుతున్న స్త్రీలు, ఇంకా పెళ్లికాని అమ్మాయిలకు వారి సమస్య తీర్చడానికి రాత్రిళ్లు తనపూజ గదిలో ఆ పర్టిక్యులర్ స్త్రీని పెట్టితలుపులేసి రాత్రిపూజలు చేసి, వారికి గంజాయి కలిపిన పాలిచ్చి, అసభ్య చేష్టలు చేసేవాడు. ఒకసారి నన్నుపిలచి..పెద్ద జ్యోతిష్యుడవు కదా,నా ఆయుష్షు ఎంత అని అడిగాడు.అతి స్వల్పం.అని నేను చెప్తే పగలబడి నవ్వాడు. తంత్ర పూజల్లోకి దిగాడు. పాపులారిటీ, డబ్బు వచ్చాయి. కాని ఓ రోజు అర్ధాంతరంగా గుండాగి చచ్చాడు. ఇలాంటి ప్రజల్ని మోసం చేసే పిచ్చి చేష్టల్నిశని స్పేర్ చేయడు. అసలే ఆయుష్షు కారకుడు. శిక్షపడింది కదా.

వీరికి ఎంతోమంది రహస్యశత్రువులు. లేనిపోని వదంతులు, అపనిందలు, ప్రచారం చేసేవారు మరికొందరు.మరొక ప్రక్క గిట్టనివారి నుండి ప్రాణభయం. కనుక వీరు జీవితాన్ని భీమా చేసుకోడం మంచిది.

వైవాహికజీవితం చాలామందికి ఆనందప్రదం కాబోదు. అసాధరణ అనుభవాలు చవిచూస్తారు. వీరి తరుపు బంధువులు, భార్య తరపు బంధువులు చాలా దుఃఖాన్ని, విచారాన్ని, కలుగజేస్తారు. సంజయ్‌గాంధిని పెళ్లిచేసుకొన్న మేనకాగాంధి అతడి మరణాంతరం అత్తగారు, తోడికోడలి నుంచి సమస్యల నెదుర్కొన్నారని పత్రికల్లో వచ్చింది.

ఆర్థికంగా తగు జాగ్రత్తలో ఉండాలి. ఎవర్నీ నమ్మే వీలులేదు. నమ్మినవారు, పనిమనుషులు మోసం చేస్తారు. తమ వ్యాపార రహస్యాలు, ఆర్థిక నిల్వల గురించి ఎవరికీ చెప్పకూడదు. గృహనిర్మాణాలు, మైన్స్, మినరల్స్, స్థిరమైన వ్యాపారాలు వీరి విజయ రహస్యాలు.

ఆరోగ్యంగా – కొంతమంది లావుగా, బలంగా ఉంటే మరికొంతమంది సన్నగా, వీక్‌గా ఉంటారు. చాలా ఓపిక, శక్తి కొందరికి తెలియని మానసిక వ్యాధులు వీరిని కృంగదీస్తాయి. డాక్టర్లు కనుగొనలేని జబ్బు లొస్తాయి. ఆక్సిడెంట్ల వల్ల ప్రమాదాలు, ప్రేగుల్లో అడ్డంకులు, శరీరంలో విషం. అయినా వీరు దీర్ఘకాలం జీవించగలరు. 1–5 సంఖ్యలు మేలు చేస్తాయి.

ఆగస్టులో 9,18,27 కుజ గ్రహ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

కుజ, సూర్య, రాహు గ్రహలకలయిక సింహ అగ్నిరాశిలో. ఇక్కడ ఒక విచిత్ర పరిస్థితి. కుజ, సూర్యులు స్నేహితులు. కుజ రాహువులు శత్రువులు. ఒక స్థితి అనుకూలం. మరొక స్థితి ప్రతికూలం.

సింహరాశి అధిపతి సూర్యుడు గ్రహరాజు. కుజుడు సేనాధిపతి. మరి రాజు, సేనాధిపతి కలిస్తే ఏమవుతుంది? గట్టిగా, శ్రద్ధతో దీక్షతో ప్రయత్నిస్తే వీరు ఐపిఎస్, డియస్పీలు, ఎస్సైలు, పోలీసులూ అవుతారు. సైన్యంపై ఆసక్తి వుంటే సెకండ్ లెఫ్ట్ నెంట్‌లు, ఆర్మీ ఆఫీసర్లు, జవాన్లూ అవుతారు. ఫారెస్ట్ ఆఫీసర్, ఫైర్ ఆఫీసర్, స్టాప్ సెక్యూరిటీ స్టాప్ లవుతారు. ఆయుధాల తయారీలో వినియోగంలో అగ్రగణ్యులౌతారు. అలాగే ఈ రంగాల్లో ఎప్పటికప్పుడు టైమ్లీగా పదోన్నతులు పొందుతారు. కేతు నీటిగ్రహ సంయోగంతో ఇండియన్ నేవీలో సబ్–లెఫ్టెనెంట్లు, సైలర్స్ అవుతారు.

వీరే సినిమాల్లోకి వస్తే 9–8–1975లో పుట్టిన మహేష్‌బాబు లౌతారు !రొమాంటిక్ డాన్స్‌లు, ఒళ్లు జలదరించే ఫైట్లు చేసారు. ఆ సినిమాల్లో కూడా పోలీసు పాత్రలు ధరిస్తారు. ఇక్కడ సినిమా అన్నది కేతుగ్రహ రూపాంతరం. కుజుడే కేతువై ఆర్టిస్టిక్ జీవితాన్ని ఇస్తాడు. ప్రేమలోకి దింపి ప్రేమ పెళ్ళిళ్లు చేస్తాడు. అలా తోటి నటి నమ్రతా శిరోద్కర్‌ను పేమ్రించి, అడ్డంకుల్ని అధిగమించి వివాహం చేసుకున్నాడు స్టార్‌హీరో మహేష్‌బాబు.

వీరి కేరెక్టర్ ఇండిపెండెంట్‌గా ఉంటుంది. తమమీద ఆంక్షల్ని పెట్టడాన్ని సహించరు. వీర్ని ఇలా నడుచుకోవాలని ఆదేశిస్తే సహించలేరు. ఒకోసారి నోరు

జారతారు. ఉన్నది, ఉన్నట్టు మోహమాటం లేకుండా మాట్లాడతారు. త్వరగా కోపం తెచ్చుకుంటారు. గొడవల్లో కల్పించుకుంటారు. మొత్తంమీద తమ తలబిరుసు తనం వల్ల చేదు శత్రువుల్ని ఏర్పర్చుకుంటారు.

ఇతరులనుండి స్ట్రెయిట్ డీలింగ్స్‌ను ఆశిస్తారు. చాలా ధైర్యంతో ఎన్నో బాధ్య తల్ని భుజాన వేసుకుంటారు. వీరిమీద వీరే కంట్రోల్ విధించుకొని తమ శరీరశక్తిని పొదుపుగా వాడని పక్షంలో దీర్ఘకాలం జీవించడం కష్టం.

మున్సిపాల్టీ, రాజకీయాలు, ప్రభుత్వ ఉద్యోగాలు, ఆత్మరక్షణ విద్యలు, జిమ్, పోలీస్, ఆర్మీ, నేవీ ఉద్యోగాల గురించి శిక్షణ ఇచ్చే ట్రైనింగ్ అకాడమీలు సెక్యూరిటీ సంస్థలు, సెప్టీకోర్స్‌లు తదితర రంగాల్లో వీరు రాణిస్తారు. అన్ని క్రీడల్లో చాంపియన్లు అవుతారు. మిషనరీ వాడకంలో మంచి ప్రజ్ఞ ప్రదర్శిస్తారు. అలాగే మీకన్నా తక్కువ స్థాయి వ్యక్తులతో, సిబ్బందితో ప్రమాదాల నెదుర్కుంటారు.

ఆక్సిడెంట్లు, ఆయుధ వినియోగాలు, హింస, నిప్పు, ప్రేలుడు మొ॥ వాటివల్ల ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉంది. స్పృహతప్పి తలకు పెద్ద దెబ్బ తగలడం లేదా అకస్మాత్తుగా ఉండె ఆగిపోడం లాంటి రిస్క్‌లు ఏర్పడతాయి.

ప్రముఖ సినీనటి హన్సిక (9-8-1991) సుమలత (27-8-1963) హిందీ పాప్ గాయకుడు డాలర్ మెహందీ (18 ఆగస్టు) సినీగాయని మాలతి (27-8-1973) లాంటి మంచి ప్రతిభగల ఆర్టిస్టులు ఈ కాంబినేషన్‌లో జన్మించారు.

ఆర్థికంగా జీవితపు తొలి దినాల్లో డబ్బు కష్టాలు, నిరాశా నిస్పృహలు, తమ 36వ ఏట నుండి ఆర్థికంగా విజయాలు, షేర్లు, స్టాక్ ఎక్ఛేంజ్‌ల్లో డబ్బు ఇన్వెస్ట్ చేస్తే నష్టాలు.

ఆరోగ్యంగా- మంచి ఫిజికల్ ఫిట్‌నెస్, అయితే అకస్మాత్తుగా టెంపరేచర్ పెరిగి జ్వరాలు, నడుంలో బెణుగులు, గాయాలు, ఆక్సిడెంట్ల వల్లే అధిక ప్రమాదాలు.

సెప్టెంబర్ నెల (కన్యారాశి) (కారకత్వం: టీచింగ్, టెక్నికల్, సినీరంగాలు)

నీరాశి కన్యరాశి. నా రాశి మిథునరాశి..కలిసేయి జాతకాలు. కలవాలి జీవి తాలు. అన్న పాటను వ్రాసిన సినీకవికి తప్పకుండా రాశుల గురించి తెలిసుండాలి. ఈ రెండు రాశులు బుధగ్రహానికి చెందిన చక్కని రాశులు. రెండూ చక్కని కళా రాశులే. మన సినీరంగానికి చెందిన ముఖ్యద్వయం ఎన్టీఆర్, ఆయన తనయుడు బాలకృష్ణలది మిథునరాశైతే, మరో ముఖ్యద్వయం అక్కినేని, ఆయన తనయుడు నాగార్జునలది కన్యారాశి. ఈ రెండు ద్వయాలు తెలుగు సినీ ప్రపంచాన్ని ఏలాయి. జస్ట్ ఒక ఉదాహరణ కోసం వ్రాసాను. ఈ రెండు రాశుల సినీ ప్రముఖులు ఇంకా చాలామంది ఉన్నారు.

ఇది స్త్రీరాశి. వీరు సాధారణంగా సౌమ్యంగా, స్నేహంగా ఉంటారు. వివేకం, పాండిత్యం, విద్య వీరిలో ఉండడంవల్ల చాలామంది ఉపాధ్యాయులవుతారు. ఇది

బుధ గ్రహమైనా ఈ రాశిలో బుధుడిది ఉచ్చస్థితి. కళత్ర కారకుడైన శుక్రుడిది నీచస్థితి.

వీరిలోపైకి రావాలన్న తపన అధికం. బాల్యంలో వీరికేమీ తెలీదు.యుక్తవయసు, చదువు, వీరి ఆలోచనా విధానాన్ని మారుస్తుంది. వివాహం, భర్త లేదా భార్య తరపు బంధువులు, వారి సిరిసంపదలు, ఆస్తిపాస్తులు కుటుంబ రాజకీయాలు ఇవన్నీ వీరి మైండ్‌సెట్‌లో మార్పుతీసుకొస్తాయి. అక్కడే వీరిలో స్వార్థం పురివిప్పుతుంది. అందరికన్నా ఆధిక్యతలో ఉండాలంటే, ధనం, ఆస్తిపాస్తులు అధికంగా ఉండడమే అన్న స్థిరనిశ్చయానికి వస్తారు.

ముఖ్యంగా చాలామంది స్త్రీలు. అలాగే అందర్లో తమ ప్రత్యేకతని చాటుకోవాలని, అందర్లో గుర్తింపు పొందాలనే ఆరాటంతో వీరు కొన్ని చర్యలకు ఉపక్రమిస్తారు. వీటిలో ఒక కన్నకూతురు తన భర్త అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని, ఎంతో కొంత తనకిస్తే అతడ్ని శాంతింపచేస్తానని తల్లిదండ్రులకు మొరపెట్టుకొని డబ్బు సంగ్రహిస్తుంది. ఒక నవజవ్వని, అవివాహిత సినిమాల్లో అవకాశాలకోసం ఒక ప్రముఖ దర్శకుడిని ఆశ్రయించి స్టార్‌డమ్ సాధిస్తుంది. అయితే వీరిలోని గొప్ప విశేషం నిజజీవితంలోనూ సహజంగా, గొప్పగా నటించడం, ఆ నటనకు ఎవరైనా ఫిదా అయిపోవల్సిందే. అలాగే కొంతమంది నైతిక విలువలను తిలోదకాలు ఇస్తారు.

ఈ రాశిలో చాలా విశేషాలున్నాయి. ఇది మంచి కళారాశి. అత్యధిక సినీరంగానికి చెందిన వారికి జన్మనిచ్చింది. మంచి చిత్రకారులు, రచయితలు, కవులు, గాయకులు, ఈ రాశిలో పేరు ప్రఖ్యాతుల్ని పొందారు. చాలామంది శాస్త్రవేత్తలు, రాజకీయవేత్తలు, వివిధ రంగాల ప్రముఖులు ఈ రాశికి చెందినవారు. ఇది మంచి జ్యోతిషరాశి కూడా.

జీవితాంతం యవ్వనంగా కనిపించాలనే తాపత్రయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారు. సరిగ్గా తిండి తినరు. వీరికి పగ ఏర్పడితే అది తీర్చుకోడానికి ఎంతకైనా తెగిస్తారు. తమకు నచ్చని వారిని ఘాటుగా విమర్శిస్తారు. వీరిలో చాలామంది ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తారు.

భార్యతో సరిపడని భర్తలు, భర్తతో సరిపడని భార్యలు పరస్పరం విడాకులు తీసుకొని తిరిగి పెళ్లి చేసుకుంటారు.

5-9-1888లో పుట్టిన ఉపాధ్యాయ రత్నం డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ భారత రాష్ట్రపతి లాంటి అత్యుత్తమ పదవి అధిరోహించారు. భారతరత్న సాధించారు.

20-9-1924లో పుట్టిన నటనా అనర్ఘరత్నం అక్కినేని నాగేశ్వరరావు వెండితెరపై ఎన్నో పాత్రలను ప్రాణ ప్రతిష్ఠ చేసారు.

2-9-1971లో పుట్టిన యువ సినీరత్నం పవన్ కల్యాణ్. 29-8-1959లో పుట్టిన అమ్మాయిల డ్రీమ్‌బాయి అక్కినేని నాగార్జున. 29-8-1958లో పుట్టిన గ్రేట్ పాప్ డాన్సర్ సెలబ్రిటీ మైకేల్ జాక్సన్ లాంటివారికి ఒకటికి మించిన వివాహ లయ్యాయి.

13-9-1960లో పుట్టిన నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి మొన్నటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి. గత కేంద్ర హోంమంత్రి సుశీల్‌కుమార్ షిండే 4-9-1941లో జన్మించారు. 17-9-1950లో పుట్టిన నరేంద్రమోడి ఈ దేశ ప్రధాని. 17-9-1943లో పుట్టిన టి. సుబ్బిరామిరెడ్డి ప్రస్తుత కాంగ్రెసు రాజ్యసభ ఎం.పి. 26-9-1932 లో పుట్టిన మన్‌మోహన్‌సింగ్ భారత మాజీప్రధాని.

17-9-1915లో పుట్టిన ప్రముఖ చిత్రకారుడు ఎమ్.ఎఫ్. హుస్సేన్ 8-9-1887లో పుట్టిన ఆధ్యాత్మిక గురువు స్వామి శివానంద, 10 సెప్టెంబర్‌లో పుట్టిన మరో గొప్ప చిత్రకారుడు వడ్డాది పాపయ్య 15-9-1861లో పుట్టిన భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారతదేశం గర్వించదగిన ఇంజనీర్. 15 సెప్టెంబర్ ఆయన గౌరవార్థం మనం ఇంజనీర్స్ డేగా జరుపుకుంటున్నాం. ఒకే నెలలో టీచర్స్ డే. ఇంజనీర్స్‌డే ! ఆశ్చర్యంగా లేదూ !

సెప్టెంబర్‌లో 1,10,19,28 సూర్యగ్రహ సంఖ్యల పుట్టినతేదీ ఫలితాలు

కన్యారాశి బుధుడికి చెందిన ద్వితీయరాశి. ఇది భూతత్వ రాశి. ఈపై సూర్య తేదీల్లో జన్మించినవారు సూర్య, రాహు, బుధ, గ్రహాల ప్రభావంలోకి వస్తారు.

ఈ రాశిమీద కళాకారుల పట్టు అధికం. దానికి కారణం కన్యారాశి మంచి కళారాశి కావడం. చేయి తిరిగిన గొప్ప చిత్రకారుడు వడ్డాది పాపయ్య 10-9-1921 లోపుట్టారు. రామాయణ కల్పవృక్షం, వేయిపడగలు లాంటి మహకావ్యాలు వ్రాసిన మహాకవి, జ్ఞానపీఠ్ అవార్డ్ గ్రహీత విశ్వనాధ సత్యన్నారాయణ 10-9-1885లో జన్మించారు.గుర్రం జాషువా కవి 28-9-1895లో పుట్టారు.

చురుకైన మెదడు, ఏ విషయాన్నైనా త్వరగా, క్షుణ్ణంగా అవగాహన చేసుకొనే శక్తి, ఏ రంగంలో ఉన్నా కష్టపడి పనిచెయ్యడం, భాషమీద మంచి కమాండ్, అందం పట్ల ఆరాధన లాంటి మంచి లక్షణాలుంటాయి. అయితే చాలామంది తమ వృత్తి, జీవిత గమ్యం నిర్దేశించుకోడంలో ఇబ్బంది పడతారు. ఎన్నో ప్రయత్నాలు చేసి నడి వయస్సు వచ్చేవరకు స్థిరపడలేరు. షార్ప్ ఇంటలెక్చువల్ మైండ్ ఉన్నా, డబ్బు సంపాదించాలనే తపన కోరిక, బలంగా ఉన్నా జీవితపు ముందుభాగాన డబ్బు సంపాదించడానికి చాలా ఇబ్బంది పడతారు. త్వరగా పనిలో అలసిపోడం, అసంతృప్తి ఎక్కువ బాధపడ్డం వీరు చేసే తప్పిదాలు. మైండ్ కాన్సన్ట్రేషన్, చేస్తున్న వర్క్ మీద సెల్ఫ్‌కాన్ఫిడెన్స్ పెంచుకోవాలి. ఆలస్యాన్ని నిరుత్సాహాన్నీ తగ్గించుకోవాలి. అందువల్ల వీరిలో వున్న బ్రెయిన్ పవర్ వికసించి మంచి విజయాల్ని సాధిస్తారు.

ప్రభుత్వ ఉద్యోగాలు, ఇంజనీరింగ్ వృత్తులు, ఉపాధ్యాయ వృత్తి, టెక్నికల్ రంగం, ఆడిటింగ్, అకౌంట్స్, టాక్స్ కన్సల్టేషన్, ఏడ్ ఫిలిమ్స్, పత్రికారంగం, రచనా వ్యాసాంగం, ఎవియేషన్, జ్యోతిషం, న్యూమరాలజీ లాంటి బుధ సంబంధమైన ఏవృత్తి ఉద్యోగాలోనైనా వీరు రాణిస్తారు. బంధువుల్లో తల్లోనాలుకలా ఉంటారు. ఎవరు ఇంటిలో ఫంక్షన్స్ అయినా వీరు ముందుంటారు. మరో సుగుణం వీరిలో వుండే క్షమాగుణం. ఎవరినైనా ఇట్టే క్షమించేయ గలగడం. భార్య తప్పుచేసినా, దాన్ని లైట్‌గా తీసుకోడం. అయినా కొంతమందికి శుక్ర నీచస్థితి వల్ల భార్యతో మనస్పర్ధలు వచ్చే అవకాశం వుంది. భార్యా వియోగం, మరణం కూడా సంభవించ డం నేను ప్రాక్టికల్‌గా చూసాను.

కన్యారాశిలో బుధుడి ఉచ్ఛస్థితి కొంచెం ఆశ్చర్యం కలిగించే అంశం. బుధుడు మంచి కళారాశి కావడంవల్ల వీరికి టివి, సినీరంగాల్లో ఉజ్జ్వల భవిష్యత్తు ఉంటుంది. 28-9-1966లో పుట్టిన పూరి జగన్నాధ్, సుప్రసిద్ధ సినీ నిర్మాత డైరెక్టర్ 28-9-1982లో పుట్టిన రణబీర్‌కపూర్ బాలీవుడ్ సూపర్‌స్టార్. 28-9-1929లో పుట్టిన ప్రముఖ మధురగాయని లతామంగేష్కర్ ప్రతిభా సామర్థ్యాల గురించి చెప్పే దేముంది? 28-9-1907లో పుట్టిన స్వాతంత్ర విప్లవ పోరాట యోధుడు భగత్ సింగ్ దేశంకోసం ప్రాణాలర్పించడం రాహుగ్రహ ప్రభావం. ప్రముఖ నటి, బాలీ వుడ్ సినీలిజెండ్ దేవానంద్ భార్య కల్పనా కార్తిక్ (19-9-1931) తన రోమాం టిక్ భర్తతో సర్దుకుపోయిన గొప్ప ఇల్లాలు.

వైజ్ఞానికంగా 'గామా' కిరణాల్ని కనుగొన్న పాల్ ఉల్రిచ్ విల్లార్డ్ 28-9-1860 లో పుట్టారు. రేబీస్, అంత్రాక్స్ లాంటి వ్యాధులకు వేక్సిన్ కనుగొన్న లూయీ పాశ్చర్ 28-9-1895లో జన్మించారు.

రాజకీయంగా, నాజీల నాయకత్వంతో జర్మనీ, చెస్లోవేకియా దేశాలు సాహసం చేసి పోలాండ్ దేశాన్ని ఆక్రమించడంతో 1-9-1939లో భయంకరమైన సంగ్రామం, రెండో ప్రపంచయుద్ధం ప్రారంభమైంది. ప్రపంచ చరిత్రలో ఇది కీలకం. 1-9-1985లో అమెరికా, ఫ్రాన్స్ సంయుక్తంగా చేసిన అన్వేషణలో సముద్రంలో మునిగిపోయిన టైటానిక్ షిప్ జాడను కనుగొన్నారు. సోవియట్ యూనియన్ నుండి విడిపోయి, 'ఉజ్బెకిస్తాన్' సర్వ స్వాతంత్రమైన రోజు 1-9-1991.

ఆర్థికంగా-మంచి పొజిషన్ సాధిస్తారు. ఆర్థికనిల్వలు, ఆస్తిపాస్తులు ఏర్పర్చు కుంటారు. తాము స్వతంత్రంగా చేసుకొనే వ్యాపారాలు, పెట్టుబడులు, పరిశ్రమలు అదృష్టంగా ఉంటాయి. ఫిలిమ్ మేకింగ్ కలిసొస్తుంది.

ఆరోగ్యంగా-ఇంటి గదుల మధ్య ఇరుక్కోకుండా బాహ్య ప్రపంచపు స్వచ్ఛమైన గాలిని పీల్చాలి. రెగ్యులర్ లైట్ వాకింగ్, వ్యాయామాలు చేయాలి.అప్పుడు వీరి ఆరోగ్యం బాగుంటుంది. పనిచేస్తూ కూడా మధ్యలో అప్పుడప్పుడు రిలాక్స్ కావడం వల్ల నరాల వ్యాధుల్ని తప్పించుకుంటారు.

1,5 సంఖ్యలు మంచి చేస్తాయి. 1,2,4,7 సంఖ్యల వారితో ఆకర్షణ.

సెప్టెంబర్‌లో 2,11,20,29 చంద్రగ్రహ సంఖ్యల్లో పుట్టినతేదీ ఫలితాలు

చాలా వైరుధ్యంగా, విచిత్రంగా వుండే గ్రహ కాంబినేషన్ ఇది. చంద్ర, కేతు, బుధ గ్రహాల పిక్యులర్ కలయిక; ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. ఒకవైపు బుధుడు చంద్రుడ్ని శత్రుదృష్టితో చూస్తాడు. మరోవైపు చంద్రుడికి ఆపోజిట్‌గా వుండే కేతువులో కలసి గొప్ప కళా అదృష్ట యోగాల్నీ ఇస్తాడు. మరోప్రక్క శుక్ర నీచస్థితి. ఆ కారణంవల్ల జీవిత భాగస్వామి విషయంలో వీరిలో చాలామంది తొందరపాటుతనం ప్రదర్శించి కష్టాల పాలవుతారు. వృత్తి ఏదైనా దాన్లో ఛాంపియన్లవుతారు. అదే సినీరంగమైతే వీరు అధిరోహించలేని అత్యున్నత శిఖరాలంటూ ఉండవు. పేరుకు పేరు, డబ్బుకు డబ్బు! ఇది తథ్యం. వీరు సినీరంగంలో ఇష్టమైన ఫీల్డ్‌లో ట్రైనింగ్ తీసుకోవడం, దీన్ని కెరీర్‌గా మల్చుకోడంవల్ల మంచి అదృష్టవంతులవుతారు. ఇది నిశ్చయం. అయితే వీరిపేరు ఇందుకు తగ్గట్టు, ఉండాలి. ముందు సరైన నూమరాలజిస్ట్‌ను సంప్రదించాలి. చాలాముఖ్యమైన విషయం, వీరు తమ జీవిత భాగస్వామిని ఎన్ను కొనేటప్పుడు ఎంతో జాగ్రత్త అవసరం. ఎందుకంటే వివాహ అనంతరం పరిణామాలు వీరికి అనుకూలంగా ఉండవు. అందువల్ల వీరు వీలయినంత ఆలస్యంగా పెళ్లి చేసుకుంటే మంచిది. ఎందుకంటే మధ్యవయసు లేద అంతకన్నా ఎక్కువ వయసు వచ్చేటప్పటికి వీరి మైండ్ సెట్ మారిపోతుంది. మేరేజ్‌పట్ల వీరి ధోరణిలో, ఆలోచనల్లో చాలా మార్పులొస్తాయి. ఈ కాంబినేషన్‌లో పుట్టినవారు మొదటి జీవితభాగస్వామిని విడిచిపెట్టి రెండోపెళ్లి చేసుకోవడంలో ప్రధానమైన కారణం ఇదే.

ఒక సినీ, టివి కళారంగాలే కాదు. అధ్యాపకరంగం, రీసెర్చ్, రసాయన శాస్త్రవేత్త, కంపెనీ సెక్రటరీ, స్టెనో, ట్రావెల్ ఏజంట్, గ్రోసరీ షాపు కీపర్‌గా లాంటి మరెన్నో విభాగాల్లో వీరు టాలెంట్ ప్రదర్శించగలరు. గవర్నమెంట్, ఇండియన్ నేవీ, షిప్పింగ్, కంప్యూటర్, కమ్యూనికేషన్స్, ఆటోమోబైల్, మొబైల్, నటనా శిక్షణా సంస్థ, ఇలా ఎన్నో రంగాలు, మీకు అనుకూలంగా ఉంటాయి.

వ్యవసాయం, తోటలపెంపకం, పువ్వులు, కూరగాయలు, మొక్కల నర్సరీ లాంటివి ఇష్టం. వాటిమధ్య ఫాం హౌస్ కట్టుకోడం ఇష్టం. ఆవుల్ని, గేదెల్ని పెంచ డం, ఇష్టం. అయితే వాటిమీద వ్యాపారం, లాభాల్ని ఆశించడం మాత్రం వ్యర్థం.

వీరు రిజర్వ్‌డ్‌గా ఉన్నా తమలో ఉన్న భావాల్ని పైకి చెప్పకపోయినా, చెప్పుకో దగ్గ స్నేహితులేర్పడతారు. అలాగే చంద్ర ప్రభావంవల్ల అప్పుడప్పుడు మానసికంగా కృంగిపోతుంటారు. చంద్రుడు శుక్లపక్షమిలోఉండి పౌర్ణమి వరకు ప్రయాణం సాగించే 15 రోజులు మీకు శుభకరం. ముఖ్యమైన పనులు ఆ రోజుల్లో ప్లాన్ చేసుకోవాలి. ఇదే చంద్రుడు కృష్ణపక్షంలో వుండి అమవాస్యవరకు పయినించే 15 రోజులు మీకు అశుభకరం. ఆ రోజుల్లో ముఖ్యపనులు వాయిదా వేయడం మంచిది.

వీరి ప్లానింగ్ చూసి ఓర్వలేని శత్రువులేర్పడతారు. ఒకోసారి స్వంత వారిలోనే ఈ రహస్య శత్రువులుంటారు. వీరిని అరికట్టే విధానం గురించి సీరియస్‌గా ఆలోచించి అరికట్టలేకపోతే ఎంతోనష్ట పోవాల్సి వస్తుంది. శత్రువులు పేట్రేగుతారు. వీరు తమ రిజర్వ్‌డ్ మనస్తత్వం నుండి బయటకు రావాలి.

2-9-1936లో పుట్టిన అలనాటి హీరో హరనాధ్ త్రాగుడు వ్యసనానికి బలై మంచి భవిష్యత్తును కోల్పోయాడు. 2-9-1956లో పుట్టిన నందమూరి హరికృష్ణకు 2-9-1971లో పుట్టిన పవన్ కళ్యాణ్‌కు, 29-8-1959లో పుట్టిన అక్కినేని నాగార్జునకు, 29-8-1958లో పుట్టిన పాప్ నృత్యయువరాజు మైకేల్ జాక్సన్‌కు, బాలీవుడ్ దర్శకుడు 20-9-1949 లో పుట్టిన మహేష్‌భట్‌కు, ప్రఖ్యాత హాలీవుడ్ నటి 20-9-1934లో పుట్టిన సోఫియా లారెన్స్‌కు రెండేసి పెళ్లిళ్లు అయ్యాయి.

11-9-2001 అమెరికా పాలిట మర్చిపోలేని దుర్దినం. ఆదేశం విమానాల్ని ఆల్‌ఖైదా హైజాక్‌చేసి ఆదేశం ట్విన్ టవర్స్‌ను ధ్వంసంచేసి, ఎంతోమంది మరణానికి కారణమైన వైనం, అమెరికన్లు ఎప్పటికీ మర్చిపోలేరు. 11-9-1982లో పుట్టిన అందాల నటి శ్రియ 11-9-1986లో పుట్టిన జర్నీ అంజలికి ప్రతిభకు తగినన్ని అవకాశాలు రావడంలేదు. వాళ్లు తమపేర్లతో తగిన నేమ్ కరక్షన్ తీసుకోవాలి.

20-9-1924 పుట్టిన అక్కినేని, 20-9-1954లో పుట్టిన ధర్మవరపుసుబ్రహ్మణ్యం కాన్సర్ వ్యాధితో మరణించడం విషాదం. గొప్ప డాన్సర్ అయిన మైకేల్ జాక్సన్‌ను ఆయన ఆస్తికోసం, భార్య ఫేమిలీ డాక్టర్ కుమ్మక్కయ్యి విషప్రయోగంతో చంపారని పత్రికల్లో వచ్చింది.

ఆర్థికంగా- భవిష్యత్తు పట్ల భయంహెచ్చు. కనుక డబ్బు విషయంలో జాగ్రత్తగా ఉంటారు. భవిష్యత్ కంఫర్ట్ కోసం ఆస్తిపాస్తుల్ని ఏర్పర్చుకుంటారు.

ఆరోగ్యంగా - కడుపులో ప్రేగులో బాధలొస్తాయి. సరిగ్గా పక్వం కాని ఆహారం, నిల్వ ఉన్న ఆహారం కీడు చేస్తుంది. తమకు సరిపడ్డా డైట్ వీరు ప్లాన్ చేసుకోవాలి. కేన్సర్ వచ్చే ముప్పు వుంది.

సెప్టెంబర్‌లో 3,12,21,30 గురుగ్రహ సంఖ్యల్లో పుట్టినతేదీ ఫలితాలు

గురు, బుధ గ్రహాల కాంబినేషన్ ఇది. కన్యారాశిది భూతత్వరాశి. ఒక విధంగా చూస్తే గురు బుధులు కూడా జ్ఞాన కారకులే. మరో విధంగా తండ్రీ కొడుకులు. అయితే గురువు బుధుడ్ని శత్రుదృష్టితో చూస్తాడు. అంటే కొన్ని సమయాల్లో, కొన్ని విషయాల్లో వీరిలో ఉన్న జ్ఞానకారకత్వం సరిగ్గా పనిచెయ్యదని అర్థం. అంటే తెలిసీ తప్పులు చెయ్యడం.

మనసులో గొప్ప కోర్కెలు, తాను జన్మించిన స్థాయినుండి అత్యున్నత స్థాయికి ఎదగాలనే పట్టుదల, ఏ స్థితికి ఎదిగినా సంతృప్తి పడకపోడం. ధనం, ఆస్తిపాస్తుల మీద కొంతమందికి ఎడతెగని వ్యామోహం, ఈ క్రమంలో తాము కోరుక్కున్నది సాధించ

డానికి వీరేమైనా చేస్తారు. ఎంతకైనా తెగిస్తారు. మానవ సహజం ప్రవచించే నైతిక విలువలకు వీరు తిలోదకాలు ఇస్తారు. అయితే తనలో ఇలాంటి ప్రవృత్తి ఉందన్న విషయం కడు గోప్యంగా ఉంచుతారు. పైకి ఏంలేదన్నట్టు, తాము సంఘానికి, నీతికి కట్టుబడి ఉన్నట్టు కుటుంబ సభ్యులకు బిల్డప్‌లు ఇస్తారు. అమాయకత, సచ్ఛీలత ఉన్నట్టు నటిస్తారు. ఇది కొంతమంది స్త్రీల విషయంలోచూడవచ్చు. కాని మంచి పరిశీలనా దృక్పథం ఉంటేనే ఈ అవగాహన సాధ్యం.

వీరు సహజంగా డామినేట్ చేసే గుణం కలిగివుంటారు. అయితే ఫిజికల్ డామినేషన్. అది సాధ్యంకానిచోట మెంటల్ డామినేషన్. జీవితభాగస్వామిని అనుమానిస్తారు. వారి ప్రవర్తన మీద ఒక కన్నేసి ఉంచుతారు.

వీరిమైండ్ ప్రాక్టికల్‌గా వుండి, దేన్నైనా త్వరగా గ్రహించేటట్టు చేస్తుంది. వీరిలో అధికశాతం మంచి టీచర్లు అవుతారు. ఆంగ్ల భాషమీద పట్టు సాధిస్తారు. కొంతమంది పిహెచ్‌డిలు చేస్తారు. కొంతమంది మంచి సైంటిస్టులవుతారు. పరిశోధనలు చేస్తారు. సినీరంగం సైతం వీరికి బాగా కలిసొస్తుంది. ప్రభుత్వ ఉద్యోగాలు, బ్యాంకింగ్, అకౌంట్స్, ఆడిట్, కంప్యూటీకరణలాంటివి కొంతమందికి కలిసొస్తాయి. వీరు చేయలేని ఉద్యోగమంటూ ఉండదు. స్నేహాలు పరిచయాలపట్ల ఆచితూచి అడుగులేస్తారు. చాలా సెలక్టివ్‌గా ఉంటారు. స్వంత ఇల్లు కట్టుకుంటారు. మరికొంతమంది స్వంత స్కూళ్ళు నడుపుతారు.

దక్షిణాది భాషల హీరోయిన్ మంజుల (3-9-1953) సుధా చంద్రన్ (21-9-1963) బాలీవుడ్ కథానాయిక కరీనాకపూర్ (21-9-1980) హిందీ విలన్ శక్తికపూర్ (3-9-1958), సంగీత దర్శకుడు జికె వెంకటేష్, (21-9-1927) రమేష్‌నాయుడు (3-9-1933) లాంటివారు ఈ కాంబినేషన్లో పుట్టారు. గత చిత్తూరు ఎం.పి, టిటిడి బోర్డు చైర్మన్ ఆదికేశవులు నాయుడు (21-9-1941)లో పుట్టారు.

ఇతరులతో కలసి పనిచేయడంవల్ల వీరికి లాభసాటిగా ఉండదు. ఇంట్లో లైఫ్ పార్టనర్ ఉన్నా ఇతరులతో రోమాంటిక్ ఎపిసోడ్లు నడిపేవారు కొందరు. వారిని వీరు తమ ఎలాంటి అవసరానికైనా వాడుకుంటారు.

డబ్బు కూడబెట్టి ఇళ్లు, ఇళ్లస్థలాలు కొంటారు. కొంతమంది రాజకీయాల్లోకి వస్తారు. ఈ డేట్స్ కాంబినేషన్‌లో పుట్టిన మగపిల్లలు తమకు యుక్తవయసు రాగానే తల్లిదండ్రుల్ని ఆదుకుంటారు. కొంతమంది ఆడపిల్లలు ఇందుకు రివర్స్‌గా కట్టు కథలు చెప్పి తల్లిదండ్రుల్ని దోచుకునే అవకాశం వుంది.

ఆర్థికంగా – కంఫర్టేబుల్‌గా ఉంటారు. డబ్బు, ఆస్తిపాస్తుల విషయంలో ముందు నుంచి జాగ్రత్తగా ఉంటారు కాబట్టి సమస్యేలేదు. పైగా వీరు, వీరి జీవిత భాగస్వామి సైతం సంపాదనలో ఉండడం మరో సేఫ్టీ పాయింట్.

ఆరోగ్యంగా – కడుపు, కాలేయం, జీర్ణవయవాలు, స్త్రీలను మెన్సస్ సంబంధ వ్యాధులొస్తాయి.

సెప్టెంబర్‌లో 4,13,22,31 రాహుగ్రహ సంఖ్యల్లో పుట్టినతేదీ ఫలితాలు

రాహువు, బుధుడి రెండో ఇల్లు కన్యారాశిలో, బుధ సాంగత్యంతో కొన్ని అసాధారణ ఫలితాలనిస్తాడు. ఇవి కొంత విచిత్రంగా, అర్థం కానట్టు వుంటాయి.

వీరిది ఇండిపెండెంట్ స్వభావం, ఇతరులతో కలవని ఆలోచనాధోరణి, అందువల్ల చాలామంది మిమ్మల్ని అర్థం చేసుకోరు. ఇష్టం లేకపోయినా వీరితోటి వారితో, కుటుంబ సభ్యులతో తల ఒగ్గి జీవించాల్సిన పరిస్థితులు వేదనకు గురిచేస్తాయి. సులువుగా ఎవరితోనూ స్నేహం చెయ్యలేరు. చేసినా వారు మీకు అంతగా ఉపయోగపడరు. జీవితాన్ని వీరు చూసే కోణం వేరుగా ఉంటుంది. వీరి నిశ్చయం, పట్టుదల కూడా ఇతరులకు మూర్ఖంగా అనిపిస్తాయి.

ఆర్థికవిషయాల్లో వీరు అదృష్టవంతులేని చెప్పడానికి లేని పరిస్థితి. తమ స్వంత ధోరణితో వ్యవహరిస్తూ డబ్బు వచ్చే ఎన్నో అవకాశాల్ని కోల్పోతారు. నాకు తెలిసి విశాఖపట్నంలో ఇంకా ఎష్టాబ్లిష్ కాని యువ సినీ నటుడు సినిమాల్లో నటించే ప్రయత్నంలో ఉన్నాడు. ఆయన స్వంత మిత్రుడే ఒక సినిమా చేస్తు ఇతగాడికి సెకండ్ హీరో ఆఫర్ ఇచ్చి డేట్స్ కూడా తీసుకున్నాడు. ఆ ప్రాజెక్ట్ ఫైనాన్స్ ఇబ్బందుల వల్ల కాస్తా ఆలస్యం అయింది. ఈలోగా ఒక తమిళచిత్రంలో ఆఫర్‌వస్తే మన హీరో చెన్నైకి జంప్ అయ్యాడు. కొన్ని కారణాలవల్ల చెన్నై సినిమా కొంత షూటింగ్ జరుపుకొని ఆగిపోయింది. ఈలోగా ఇతగాడి ఫ్రెండ్ చిత్రం షూటింగ్ వేగం పుంజుకొని, విడుదలై విజయం కూడ సాధించింది. ట్రాజడీ ఏమిటంటే ఆ చిత్రంలో మన హీరో నటించి ఉంటే పేరొచ్చి, మర్నిన్ని అవకాశాలొచ్చి ఉండేవి. ఇప్పుడు ఇతడు రెండింటికీ చెడిన రేవడయ్యాడు. హైద్రాబాద్ కృష్ణానగర్‌లో అవకాశాల కోసం అలా తిరుగుతూనే ఉన్నాడు. ఈపైన చెప్పిన విషయాల్లో ఎంత నిజముందో వీరు అనలైజ్ చేసుకొని మారడం మంచిది. అతడే స్వయంగా ఈ విషయాలు నాకు చెప్పాడు. అతడు 13 సెప్టెంబర్ 1987లో పుట్టాడు.

పాజిటివ్ విషయాల కొస్తే,సినీ, టివి రంగాల్లో వీరికి ఉజ్జ్వల భవిష్యత్తు ఉంటుంది. రాహుగ్రహం ఛాయాగ్రహం. సినిమాల్లో నటీనటుల ఛాయల్నే మూవీ కెమెరాల్లో బంధిస్తారు. కన్యారాశి చక్కని కళారాశి. ఈ కాంబినేషన్లో పుట్టినవారిలో బాలీవుడ్ హీరో రిషికపూర్ (4-9-1952) హీరో కార్తిక్ (13-9-1960) అలనాటి ప్రముఖ నటి జి.వరలక్ష్మి (13-9-1926) మధురగాయకుడు పి.బి.శ్రీనివాస్ (22-9-1930) నేటి పాప్ గాయని స్మిత (4-9-1980) లాంటి వారున్నారు.

వీరు చాలా మంచి సైన్స్ ఆవిష్కరణలు చేయడంలో నేర్పరులు. కొత్తవిషయాలను కనిపెట్టడంలో ముందుంటారు. మోటా ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎలక్ట్రిసిటీ, ఎలాట్రానిక్స్, టివి, కంప్యూటర్స్ మొ.టెక్నికల్ అంశాల్లో చక్కని పరిశోధనలు చేసి ఇతరులకు మార్గదర్శకులౌతారు. 22-9-1791లో పుట్టిన బ్రిటిష్ శాస్త్రవేత్త మైకేల్ ఫారిడే భౌతిక శాస్త్రంలో విద్యుత్ అయస్కాంత ప్రేరణలో అనేక సూత్రాలను కనుగొన్నాడు.

13-9-1960లో పుట్టిన నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి స్పీకర్ పదవి నుండి ఒక్క సారిగా ముఖ్యమంత్రి పదవికి ఎలివేట్ కావడం రాహుదేవుడిచ్చిన రాజపురాధీశ యోగం. కాని ఆయన దురదృష్టం రాష్ట్రవిభజన రూపంలో వచ్చింది. క్లిష్ట పరిస్థితుల్లో ఆ పదవికి రాజీనామా చేయక తప్పలేదు. గతకేంద్ర హోంమంత్రి సుశీల్‌కుమార్ షిండే (4-9-1941) చిత్రంగా ఈ విభజనకు సారధ్యం వహించారు.

ఇరాక్ తన సైన్యం బలంతో ప్రక్కనే ఉన్న కువైట్ దేశాన్ని ఆక్రమించిన దుర్దినం 22-9-1980. ఫలితం అమెరికాతో యుద్ధం, ఇరాక్ పరాజయం, ఆ దేశ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ఉరి.

13-9-1945లో పుట్టిన విశాఖవాసి అడుసుమిల్లి జీతేంద్రనాథ్, భార్య విదేశాల్లో ఉండగా, కేవలం ఆస్తిపాస్తుల కోసం 22-7-2013లోహత్య చేయబడ్డాడు. పరాయి వ్యక్తులు ఈ హత్య చేసారు.

అవివాహితులు పెళ్ళి విషయంలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. మనీ మేటర్స్‌లో స్వంత విధానాల్ని పాటించాలి. కోర్టు వ్యవహారాలు వీరికి అనుకూలంగా ఉండవు. ఈ విషయంలో చాలా నష్టపోవాల్సి వస్తుంది.

ఆర్థికంగా – స్వంత ఆలోచనా విధానంవల్ల డబ్బు సంపాదిస్తారు.

ఆరోగ్యంగా – వీరికి వచ్చే ఆరోగ్య సమస్యలు వైద్యులకు అర్థంకావు. ఎంత త్వరగా జబ్బు పడతారో! అంత త్వరగా కోలుకుంటారు. తమకు నచ్చిన విధానాల ద్వారా తిరిగి ఆరోగ్యవంతులవుతారు. నరాల వ్యాధులొచ్చే అవకాశం వుంది.

సెప్టెంబర్‌లో 5,14,23 బుధ గ్రహసంఖ్యల్లో పుట్టినతేదీ ఫలితాలు

ఈ పై సంఖ్యల అధిపతి బుధుడు. ప్రస్తుత రాశి కన్యారాశి అధిపతి కూడే బుధుడే. పైగా ఈరాశిలో సాక్షాత్తు బుధుడిదే ఉచ్ఛస్థితి కూడా. కనుక బుధుడి ప్రభావం, మూడింతలుగా ఉంది. పైగా వీరిపై విధి, ఇతర సంఖ్యల ప్రభావం సైతం తక్కువే. అందుకే వీరికి పని చేయడంలో అధికస్వాతంత్ర్యం ఉంటుంది. ఇది అన్నిరంగాల్లో కూడా సాధారణంగా మంచి ఫలితాల్ని ఇస్తుంది. ఇదో అరుదైన యోగం. మేధాశక్తికి, మేధా ప్రతిభకు సంబంధించిన ఏ వృత్తిలోనైనా వీరు పూర్తిగా లీనమై విజయంసాధిస్తారు. ఇందుకు అత్యుత్తమ ఉదాహరణ 5-9-1888లో పుట్టిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్. ఆయన అత్యుత్తమ ఉపాధ్యాయుడు.

భారత రాష్ట్రపతి భారత రత్న, వీరు వ్రాసిన ఎన్నో పుస్తకాల్లో ఇండియన్ ఫిలాసఫీ ప్రపంచ వ్యాప్తంగా గొప్ప గుర్తింపును పొందింది. బ్రిటిష్ వారితో పోటీగా ఓడ నడిపే సత్తా ఎవరికుంది? ఎవరికి ఉన్నా, లేకపోయినా, 5-9-1872లోపుట్టిన భారతీయుడు వి.ఓ. చిదంబరం పిళ్లై కుంది.

అయితే వీరిలో ఉన్న ఈ వైవిధ్యం మరీ శృతి మించకూడదు. అది ఏదో ఒక రంగానికే పరిమితమైతే మంచి ఫలితాలొస్తాయి.

ఒకే మూసలాంటి పనిని ఇష్టపడరు. డబ్బు ఆలస్యం కాకుండా త్వరగా వచ్చే వృత్తి పైనే ఆసక్తి. అందువల్ల ఇతరుల ప్రభావానికి లోనుకాకుండా మీ మనసుకు నచ్చిన వృత్తిని చేపట్టడం వల్ల మీరు అదృష్టం వరించి విజయులవుతారు. అయితే వీరి మనో నిశ్చయం బలహీనం కనుక ఇతరుల ప్రభావానికీ సలహాలు వినడంవల్ల తరచు మంచి అవకాశాల్ని కోల్పోతారు. చాలామంది చేస్తున్న వృత్తిలోంచి మరో వృత్తిలోకి మారిపోతుంటారు. ధృడమైన నిర్ణయాలు తీసుకుంటూ ఆశావహంగా ఉండాలి. చేస్తున్న పనిని మార్చకుండా కంటిన్యూ చేస్తేనే అభివృద్ధి, సంపద.

వీరిది మంచి స్నేహ స్వభావంగా ఉంటుంది. ఎక్కడైనా, ఎవరితోనైనా, స్వదేశంలోనైనా, విదేశంలోనైనా వీరు కలసిపోగలరు. ఇతర భాషలంటే ప్రేమ. ఎప్పుడైనా ప్రయాణానికి సంసిద్ధంగా ఉంటారు. ప్రజల్ని డీల్ చేయటంలో లౌక్యం, చాతుర్యం ప్రదర్శిస్తారు. తమ అతిథుల్ని ఆనందింపచేస్తారు. సాంఘిక జీవిత ప్రేమికులు. అయితే ఇవన్నీ కంట్రోల్‌లో ఉండాలి. లేనిపక్షంలో ఈ గుణాలే వీరి తప్పిదాలుగా మారతాయి.

మార్పుకోసం ఉద్వేగం, స్నేహంలో అతి, వృత్తిని తరచు మార్చేయడంలో కూడా వీరి మైనస్ పాయింట్లుగా మారతాయి.

జ్యోతిషం, న్యూమరాలజీ, సాహిత్యం, జర్నలిజం, టీచింగ్, టెక్నాలజీ, అకౌంటింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, కంప్యూటర్, సివిల్ సర్వీసెస్, గవర్నమెంట్, ప్రైవేట్ ఎంప్లాయ్‌మెంట్, మెడికల్, ఎవియేషన్, సినీ ఏక్టింగ్, 24 ఫ్రేమ్స్, టివి, ఇలా వీరు ఎక్స్‌లెన్సీ ప్రదర్శించే రంగాలు అనంతం. చదువుకునే టైమ్‌లోనే ఇష్టమున్న రంగాన్ని ఎంచుకోడం వివేకం. ఇంకా ఎనిమేషన్, మంత్ర, గ్రాఫిక్స్ లాంటి వాటిలో వీరి ప్రతిభ అపారం. కొంతమంది మద్యం వ్యాపారంలో రాజకీయాల్లో, మున్సిపాల్టీ ఎన్నికల్లో పదవుల్లో, చక్రం తిప్పుతారు.

చాలామందికి పెళ్లి అనేది అనుకూలంగా ఉండదు. వీరితో జీవిత భాగస్వామి విడిపోయే లేదా చనిపోయే ప్రమాదం వుంది. వీరు రెండో పెళ్లి చేసుకునే అవకాశం ఉంది. దీనికి చాలావరకు వీరికి పరాయి స్త్రీతో ఉన్న సంబంధం కారణం కావొచ్చు. అలాగే శత్రువైన కుజప్రభావంవల్ల వాహన, పర్సనల్ ఏక్సిడెంట్లు, అగ్ని ప్రమాదాలాంటివి అనుకోకుండా జరిగే ప్రమాదం కూడా వుంది.

ఈ కాంబినేషన్లో పుట్టిన ఓ వ్యక్తి భార్య ప్రభుత్వ ఉన్నతోద్యోగి. భర్త వ్యాపారస్తుడు. ఒకరోజు ఇంటికి చాలా ఎర్లీగా వచ్చిన భార్య ఒక విపరీత దృశ్యం చూసింది. ఆమె అవివాహిత సోదరితో భర్త శరీర కలయికలో ఉన్నాడు. ఆ దృశ్యం చూడలేక, జీర్ణించుకోలేక ఆవేశంతో వంటింటికెళ్ళి నిప్పంటించుకుంది. ఆ మంటల్ని భర్త ఆర్పే ప్రయత్నంలో అతడి శరీరం కూడా కొంత కాలింది. పర్యవసానం, ఆమె సోదరి, బావ మీద మోజుతో, ఆమె అక్కే మతిస్థిమితం లేక ఒంటికి నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు సాక్ష్యమిచ్చింది. భార్య సర్వీసు డబ్బు

వరంలా భర్త చేతికి వచ్చి, అతడి వ్యాపారానికి పెట్టుబడిగా మారి కోటీశ్వరుడ్ని చేసింది. ఆమె సోదరి అతడి రెండోభార్య అయింది. ఇదొక యధార్థగాధ.

రోమన్ చక్రవర్తి అగస్టస్ సీజర్ 23 సెప్టెంబర్‌లో పుట్టాడు. సినీనటి మాధవి 14-9-1962లో జన్మించింది. రష్యా అంతరిక్ష వాహనం లూనా-2 చంద్రుడి ఉపరితలాన్ని ఢీకొన్న రోజు 14-9-1959. ఖగోళ శాస్త్రజ్ఞులు నెప్ట్యూన్ గ్రహాన్ని కనుగొన్న దినం 23-9-1962. బ్రిటన్ చైనాపై యుద్ధం ప్రకటించిన రోజు 5-9-1839. దీన్నే మొదటి ఆంగ్లో చైనిస్ యుద్ధం అంటారు. రష్యా గణతంత్ర రాజ్యంగా ప్రకటించుకున్న రోజు 14-9-1917. 5-9-1946లో పుట్టిన ప్రముఖ పాప్ మ్యూజిక్ గ్రూప్ 'క్వీన్'లో గాయకుడు భారతీయ పార్సీ కుటుంబానికి చెందిన 'ఫ్రెడ్డీ మెర్క్యురీ' విశృంఖల కాముకత కారణంగా ఎయిడ్స్ వ్యాధితో మరణించాడు. ఈ డేటాఫ్‌బర్త్‌లో ఆధారసంఖ్యగా '7' రావడం ఇందుకు మరో కారణం.

ఆర్థికంగా-ఒకే వృత్తిని కొనసాగించడం లాభదాయకం. దానివల్ల అపరిమిత ధనం సంపాదిస్తారు. డబ్బును దీర్ఘకాలిక ఆస్తులమీద, బాండ్లమీద మదుపు చెయ్యడం వివేకం.

ఆరోగ్యం - చాలామంది సన్నగా ఉండడం, నరాల్ని అధికశ్రమకు గురిచెయ్యడం ద్వారా నరాల బ్రేక్‌డౌన్, ముఖంలో కొన్ని భాగాలు అదరడం, కొంతమందికి నత్తి, వృద్ధాప్యంలో నాలుక మడత, పక్షవాతం, నిద్రపట్టకపోడం లాంటి వాటిపట్ల జాగ్రత్తగా వుండాలి.

సెప్టెంబర్‌లో 6,15,24 శుక్రగ్రహ సంఖ్యల్లో పుట్టినతేదీ ఫలితాలు

శుక్ర, బుధ, గ్రహాల విచిత్ర కలయిక ఇది. బుధుడి ఆధిపత్యంలో ఉండే కన్యారాశిలో శుక్రగ్రహస్థితి. నీచస్థితి అందువల్ల శుక్రుడిరాశిలో కొన్ని విరుద్ధమైన ఫలితాల్ని ఇస్తాడు. అయితే సాధారణంగా శుక్రబుధులు స్నేహితులు. కానీ రాశుల్లో ఉచ్ఛ,నీచ ప్రభావాలు తిరుగులేనివి.

వీరిది సాధారణంగా మంచి మనస్తత్వం, స్నేహస్వభావం, దయగల హృదయం, అయితే ప్రేమ, ప్రేమ వ్యవహారాలు వీరి జీవితంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి. ప్రేమ వ్యవహారాల్లో చాలా కష్టాలు. ఒకేసారి రెండు ప్రేమ వ్యవహారాలు. చిన్న వయసులో రాంగ్ పర్సన్ పట్ల ఆకర్షణ. ఈ వ్యక్తి అల్రెడీ పెళ్లయిన వ్యక్తి లేదా వీరి కన్నా తక్కువ స్థాయి వ్యక్తి కావొచ్చు. కొన్నాళ్లు పరస్పర లాభం ప్రతిపాదికన కూడా ఈ బంధం కొనసాగొచ్చు. వయస్సు, పెరిగాక, అభివృద్ధి వచ్చాక, ఇవన్నీ ముగిసి, మంచి వివాహం. జీవితంలో స్థిరపడ్డం.

కొంతమందికి సరైన జీవిత భాగస్వామి లభించక వివాహ వైఫల్యం. విడాకులు. వీరు పెరిగిన కుటుంబం, పెరిగిన వాతావరణం చాలామందికి స్ట్రిక్ట్‌గా ఉండొచ్చు. గాఢమైన దైవభక్తి ఉండొచ్చు. చాలామంది ఇంటినుండి బయటపడాలనే స్వేచ్ఛా

మనస్తత్వం కలిగివుండి అవకాశం కోసం చూస్తుంటారు. వీరికి అడ్వెంచర్‌తో కూడిన ఏక్టివ్ లైఫ్ ఇష్టం. ఇంట్లోంచి ఎగిరిపోతే ఎంత బాగుంటుంది అనుకుంటారు. ఇలా అనుకొని, ఇంటి పంజరంలోంచి ఎలాగో ఒకలా బయటపడి, సరైన వ్యక్తిని ఆశ్రయించి, తమకున్నది అర్పించి, వారి ద్వారా అపరిమిత అవకాశాల్ని పొంది, సినిమాల్లో స్టార్‌డమ్‌ను పొందిన వారున్నారు.

చాలామందికి అవుట్‌డోర్ జీవితమంటే ఇష్టం. అన్నిరకాలైన క్రీడలంటే ఇష్టం. సినిమాలంటే పిచ్చి, సినిమాల్లో నటనంటే మరీ పిచ్చి. కుక్కలు, గుర్రాలు జంతువులంటే ఇష్టం. వ్యవసాయ రంగంలో విజయం.

కళారంగం, సంగీతం, చిత్రలేఖనం, నాటకరంగం, టివి, ప్రోగ్రాంలు చేయడం, సినిమాల్ని నిర్మించడం ఉన్నత శిఖరాలు అందుకోడం. ఇలాంటి సినీ నిర్మాతల్లో 15 సెప్టెంబర్‌లో పుట్టిన అగ్రశ్రేణి నిర్మాత అశ్వనీదత్, హిందీనటుడు కమ్ భారీ సినీ నిర్మాత 6 సెప్టెంబర్‌లో పుట్టిన రాకేశ్ రోషన్ లాంటి వారున్నారు. క్రిష్–3 వారి ఇటీవలి చిత్రం.

15–9–1967లో పుట్టిన ప్రముఖ సినీనటి రమ్యకృష్ణ, 24–9–1972లో పుట్టిన ప్రముఖ సినీదర్శకుడు శ్రీనువైట్ల సక్సస్ గురించి అందరికీ తెలుసు.

ఒక్కసినీరంగమనే కాదు, ఇంజనీరింగ్ రంగం, రాజకీయ రంగం, వైద్యరంగం, ఉపాధ్యాయ రంగం,క్రీడారంగం, న్యాయరంగం, రచనారంగం లాంటి ఎన్నో రంగాల్లో కూడా వీరి ప్రతిభ మనకు కన్పిస్తుంది.

15–9–1861లో పుట్టిన మైసూర్ ప్రముఖ ఇంజనీర్ కావేరీనదిపై గొప్ప ఆనకట్ట కట్టిన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య లబ్ధి ప్రతిష్టలు. వారి గౌరవార్ధం ఆ దినాన్ని ఇంజనీర్స్ డే గా మనం సెలబ్రేట్ చేసుకుంటున్నాం. ద్రవిడులకు పూజ్యుడు, తమిళనాడు ప్రస్తుత దిగ్గజ డియంకె, ఎడియంకె పార్టీల వ్యవస్థాపక గాడ్‌ఫాదర్, తమిళనాడు ప్రలజ ఆరాధ్యదైవం, గత ఆ రాష్ట్రపు ముఖ్య మంత్రి, కరుణానిధి, ఎం.జి. రామచంద్రన్‌ల రాజకీయ గురువు 15–9–1909లో పుట్టిన కాంజీవరం నటరాజన్ అన్నాదురై ఉపాధ్యాయుడిగా ఉంటూ ఆదర్శ రాజ కీయాలు నడిపిన తీరు అనితర సాధ్యం. ఆయనో గొప్ప కారణజన్ముడు. నిజమైన గ్రేట్ లిజెండ్. 15–9–1939లో పుట్టిన సుబ్రమణ్యస్వామి ఒక న్యాయవాది. ప్రధాని చంద్రశేఖర్ హయాంలో కేంద్రమంత్రిగా ఉన్నారు. ప్రముఖ వ్యక్తుల కుంభకోణాల మీద ఆయన న్యాయస్థానాల్లో అవిశ్రాంత పోరాటం చేస్తుంటారు. గత కేంద్రమంత్రి మేడమ్ సెల్జా 24–9–1962లో పుట్టారు.

ప్రముఖ ఆంగ్ల నవలా రచయిత్రి అగాదాకృష్టీ 15–9–1890లో జన్మించారు. వర్ణ అంధత్వం పై పరిశోధనలు చేసిన బ్రిటిష్ శాస్త్రవేత్త జాన్ డాల్టన్ 6–9–1766లో పుట్టారు. తొలి తెలుగు టాకీ చిత్రం భక్తప్రహ్లాద విడుదలైన రోజు 15–9–1931.

'నాభర్త ఎప్పుడూ మౌనంగా ఉంటాడు. ఆయనో మౌనముని. గలగల మాట్లాడే నా స్వభావానికి పూర్తివిరుద్ధం.' ఆ ఘోరమౌనం భరించలేక విడాకులు తీసుకున్నాను అని నాతో స్వయంగా చెప్పింది. 6 సెప్టెంబర్‌లో పుట్టిన ఒక ఉద్యోగిని. ఇది ప్రొబ్లమ్ డేటాఫ్‌బర్త్ కనుక నేమ్ కరక్షన్ చేయించుకోవాలి.

ఆర్థికంగా – వీరు ఆర్థిక విషయాల్లో అదృష్టవంతులు. తెలిసినవారు నుండి స్నేహితుల నుండి, ప్రేమించిన వ్యక్తుల నుండి కష్టాల్లో ఉన్నప్పుడు ఆర్థికసాయం అందుతుంది. కానుకల ద్వారా లేదా ఆత్మీయుల మరణాంతరం ఆస్తులు కలసి రావడం జరుగుతుంది. ఇల్లు, భూమిలాంటి స్థిరాస్తుల మీద పెట్టే పెట్టుబడి మంచి రిటర్న్ ఇస్తుంది.

ఆరోగ్యంగా – తొలినాళ్లలో సన్నగా ఉండే వీరు క్రమేపీ ఒళ్లు చేస్తారు. లేవిష్ జీవితం, విందు వినోదాలు, హార్ట్ అటాక్‌కి దగ్గర దారులు. లంగ్స్, గొంతు, బ్రాంకిల్ ట్యూబులు, భుజాలు, కాళ్ళు, చేతులు, కాళ్లపై గాయాలపట్ల జాగ్రత్తగ ఉండాలి.

సెప్టెంబర్ 7,16,25 కేతు గ్రహ సంఖ్యల్లో పుట్టనతేదీ ఫలితాలు

కేతువు, కేతువుండే చోట అనివార్యంగా ఉండే చంద్రుడు, కన్యారాశి కనుక దాని అధిపతి బుధుడు ఈ మూడు బేసిగ్గా ఇక్కడ మంచి కళాత్మక గ్రహాలు. అందుకే అధికంగా మంచి కళాకారులు ఈ కాంబినేషన్లో జన్మించారు.

7-9-1925లో పుట్టిన లేడీ సినీలెజెండ్ డా॥ భానుమతి ఈపై కాంబినేషన్‌కి ఒక బ్రాండ్ ఎంబాసిడర్ లాంటివారు. ఒక మనిషిలో కొన్ని టాలెంట్లు ఉండవచ్చు. మరీ ఇన్ని టాలెంట్లంటే ఆ వ్యక్తి ఖచ్చితంగా సూపర్ మేధావే. ఆమె ఒక గొప్ప హీరోయిన్, చిత్ర నిర్మాత, దర్శకురాలు, స్టూడియో ఓనర్, గాయని, సంగీత దర్శకురాలు, కథారచయిత్రి, ఒక వర్సెటైల్ జీనియస్. 7-9-1953లో పుట్టిన మళయాళ సినీ హీరో ముమ్ముట్టి ఆ రంగంలో నెం.1 స్థానంలో ఉన్నాడు. తెలుగు "స్వాతి కిరణాలు" లో నటించాడు. 16-9-1959లో పుట్టిన రోజారమణి భక్త ప్రహ్లాదలో చిన్నవయసులోనే అత్యద్భుత నటనా పటిమను ప్రదర్శించింది. ఎన్నో చిత్రాల్లో హీరోయిన్. ప్రస్తుతం డబ్బింగ్ ఆర్టిస్ట్. హీరో తరుణ్ తల్లి.

16-9-1979 లో పుట్టిన మీనా సైతం బాలనటి. సిరివెన్నెల చిత్రంలో బాల నటిగామెరిసింది. సీతారామయ్యగారి మనవరాలు చిత్రంలో హీరోయిన్ ఎంట్రీ. సినీలెజండ్ అక్కినేని నాగేశ్వరరావుతో పోటీపడి నటించి మార్కులు కొట్టేసింది. ఇక భక్తిమార్గంలో పరాకాష్ఠ భారతరత్న, కర్ణాటక సంగీత సామ్రాజ్య రశ్మి ఎం.ఎస్. సుబ్బలక్ష్మి. భారతదేశం మొత్తం ఆమె భక్తి సంగీత గాన వర్షంలో తడిసి ముద్ద యింది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ లాంటివారి అభిమానాన్ని, ఆదరణను పొందిన కారణజన్ములు. సో, వీరు కర్ణాటక సంగీతం, కూచిపూడి నృత్యం, లాంటి వాటిని నేర్చుకొని నిష్ణాతులు, లబ్ధ ప్రతిష్ఠులు కావొచ్చు. సినీ నటన నేర్చుకొని మంచి ఫిలిం స్టార్లు కూడా కావొచ్చు. ఇదంతా కాయిన్‌కి ఒకవైపు.

కాయన్‌కి మరోవైపు, వీరిలో కొందరు స్త్రీలోలురు, మద్యపాన ప్రియులు, జూదరులు, దొంగలు, దుర్మార్గులుగా ఉంటారు. ఇంట్లో అందమైన, సుగుణశీలి అయన భార్యఉన్నా, చక్కని పిల్లలున్నా వీరు పట్టించుకోరు. భార్య నీతులు చెప్పడం, పిల్లలు తల్లిని సపోర్ట్ చేయడం వీరు సహించరు. వారిని నిర్లక్ష్యం చేస్తారు. వారి దృష్టిలో భార్య వారి కామం తీర్చాల్సిన బొమ్మ. ఆమెకో హృదయం ఉంటుందని, తమ ఆగడాల్ని ప్రశ్నించే హక్కు ఉంటుందని వారు గుర్తించరు. ఫలితంగా వారిని పోషించకుండా వారి ఖర్మానికి వారిని వదిలేసి, మరో స్త్రీని ఆశ్రయించి ఆమెకు డబ్బు తగలెట్టే వారున్నారు.

రాజకీయ రంగం, పోలీస్‌డిపార్ట్‌మెంట్, సినీరంగంలో వివిధరకాల ఉద్యోగాలు, మెడికల్ రంగం, లోతైన సైంటిఫిక్ పరిశోధనలు, ఇండియన్ నేవీ, ఫిష్‌లపై ఉద్యోగం, మిలట్రీ విదేశీయానం, ధ్యాన సమాధి, ఆలయాల్లో అర్చకులు, ఉద్యోగులు, సాధు సంతులు, ఇలా ఈ కాంబినేషన్ ఒక పదునైన కత్తిలాంటిది. కత్తితో పళ్లు కోసుకోవచ్చు. పీకా కోసుకోవచ్చు. అది వారు వాడే విధానంబట్టి ఉంటుంది.

జ్యోతిషం, భక్తి విజ్ఞానం, పురాణ, ఆధ్యాత్మిక పుస్తక రచన, వృద్ధుల సేవ, వారితో స్నేహం, వారిలో మొండి, పిచ్చిలాంటి వ్యక్తులతో సావాసం, లాంటివి కొంతమంది కుంటాయి.

కాంతివేగాన్ని తొలిసారిగా లెక్కించిన ఖగోళ శాస్త్రవేత్త ఓలేరోమర్ 25-9-1644లో జన్మించారు. మనిషికి సంక్రమించే వారసత్వ లక్షణాల్లో క్రోమోజోముల పాత్ర కనుగొన్న శాస్త్రవేత్త థామస్‌హంట్ మోర్గాన్ 25-9-1866లో పుట్టారు. గత కేంద్ర ఆర్థికమంత్రి చిదంబరం 16-9-1945లో పుట్టారు. ఆయనో న్యాయవాది కూడా. భూతలస్వర్గం నూతన సింగపూర్ సృష్టికర్త లీకువాన్‌యూ 16-9-1923 లో పుట్టారు.

ఈ కాంబినేషన్‌లో పుట్టిన చాలామంది ఇద్దరు భార్యలుంటారు. ఆర్థికంగా - మనీ మేటర్స్‌లో టెన్షన్, ఏంగ్జైటీలు అనుభవిస్తారు. ఇతరుల వ్యవహారాలు చక్కబెట్టడం, సినీస్టార్స్ మేనేజర్స్‌గా డబ్బు చేసుకుంటారు. తమ ముందుకు వచ్చే ఏ అవకాశాన్నైనా, సద్వినియోగం చేసుకుంటారు.

ఆరోగ్యంగా-మనసుకు, ఆరోగ్యానికి సంబంధం వుంది. మనసు బాగాలేకపోతే త్రాగుడును ఆశ్రయించడం ప్రమాదహేతువు. స్టమక్ అప్‌సెట్, నరాలవ్యాధి, ఏక్సిడెంట్ల వల్ల ఆస్పత్రిపాలు కావడం అధికం. వీరి జీవితంలో 2-7 సంఖ్యలు అధిక ప్రభావం చూపిస్తాయి.

సెప్టెంబర్ 8,17,26 శనిగ్రహ సంఖ్యల్లో పుట్టిన తేది ఫలితాలు

శని,బుధుల పిక్యులర్ కలయిక ఇది. కన్యారాశిలో బుధుడు శనికి స్నేహితుడు. కన్యారాశి ముందుగా చెప్పినట్టు ఒక మంచి కళాగ్రహం కూడా. అయితే ఈ కాంబి

నేషన్‌కి రాజకీయ యోగాల్ని కలిగించే శక్తి వుండడం కూడా చెప్పుకోదగ్గది. శని వున్నచోట రాహువుంటాడు. రాహువుకు రాజపురాధీశ యోగం ఇచ్చే శక్తి ఉండనే వుంది.

మంచి సినీయోగాలు, రాజకీయ యోగాలు, మెడికల్ యోగాలు, టెక్నికల్ యోగాలు, సైంటిఫిక్ యోగాలు, న్యాయరంగ యోగాలు, భక్తి యోగాలు లాంటివి. ఈ కాంబినేషన్‌లో వుండడానికి ముఖ్యకారణం. 17వ సంఖ్యలో 1(సూర్య) 7(కేతు) గ్రహాల ప్రభావం. 2(చంద్ర) 6 (శుక్ర) గ్రహాల ప్రభావం అని కూడా విశ్లేషించు కోవాలి.

చాలామందికి తొలినాళ్లలో జీవితం సామాన్యంగా ఉంటుంది. శనికి సహజంగా ఉండే 'ఆలస్యం' చేసే గుణం దీనికి ప్రధాన కారణం. అయితే 35సం॥ నుండి మాత్రం వీరికి అధికంగా శుభయోగాలు, అదృష్టఫలాలు ప్రాప్తిస్తాయి. వీరిలో చాలా మంది అసాధారణ చదువులంటే ఇష్టం. తమ స్వంత భావజాలంలో వీరు మునిగి ఉంటారు. ప్రతివిషయాన్ని ఎంతో విమర్శనా దృష్టితో చూడ్డం. అందర్నీ అనుమాన దృష్టితో చూడ్డాం వీరి లక్షణాలుగా ఉంటాయి. అయితే వీరుచేస్తున్న పనేదైనా పట్టు దలగా, శ్రద్ధగా చేస్తారు. కానీ చాలమందికి కష్టానికి తగిన ప్రతిఫలం లభించదు. పాతపుస్తకాలు, గ్రంథాలయాలు, మ్యూజియంలను ప్రేమించే వారు కొందరు.

సినీరంగంలో ప్రకాశిస్తున్న, ప్రకాశించిన వారిలో హిందీనటి శిల్పాశెట్టి (8-9-1975) సమీరారెడ్డి (8-9-1982) ప్రముఖ స్టార్‌గాయని ఆశాభోంస్లే (8-9-1933) సంగీత దర్శకుడు కీరవాణి సోదరి, మహిళా సంగీత దర్శకురాలు, గాయని శ్రీలేఖ 8 సెప్టెంబర్, ప్రముఖ సంగీత దర్శకుడు చక్రవర్తి 8-9-1936 అన్నమయ్య లాంటి పలు సినిమాలు నిర్మించిన ప్రముఖ నిర్మాత దొరైస్వామిరాజు (8 సెప్టెంబర్) లాంటివారున్నారు. 17-9-1986లో పుట్టిన యంగ్‌స్టార్ ప్రియా ఆనంద్ ఉంది. 26-9-1923లో పుట్టిన హిందీ సినీలిజెండ్ దేవానంద్ తన '90' ఏట వరకు సినిమాలు తీస్తునే లండన్‌లో మరణించాడు. 17-9-1915లో పుట్టిన ప్రముఖ చిత్రకారుడు ఎమ్.ఎఫ్.హుస్సేన్ అయినా అంతే. ఈ చిత్రకారుడ్ని రంజింప చేసింది 15-5-1967లో పుట్టిన మాధురీ దీక్షిత్ అందం. ఆమెపై ఎంతో డబ్బుపెట్టి గజగామిని చిత్రం తీసాడు. కన్యారాశిలో శుక్రుడిది నీచస్థితి. ఆమె 15 తేదీ మేనెల, శుక్రగ్రహానికి సంబంధించినవి. బాక్సాఫీసు వద్ద ఈ చిత్రం పరాజయాన్ని చవి చూసింది. ఆయనకున్న రసహృదయం ప్రేక్షకులకు లేకపోయింది.

ఇక రాజకీయరంగంలోకి వస్తే 17-9-1948లో నిజాం పరిపాలన నుండి తెలంగాణ విముక్తి పొందింది. ఒకసామాన్య ఆరెస్సెస్ కార్యకర్త అయిన 17-9-1950లో పుట్టిన నరేంద్రమోడి గుజరాత్ ముఖ్యమంత్రి, ప్రస్తుతం, ఈదేశ ప్రధాని అయ్యారు. 17-9-1943లో పుట్టిన ప్రముఖ కంట్రాక్టర్ కళాబంధు తిక్క వరపు సుబ్బిరామిరెడ్డి ప్రస్తుతం రాజ్యసభ ఎంపి. గతంలో ఎన్నో రాజకీయ పదవులు

అధిష్ఠించారు. ఈ కాంబినేషన్‌లో పుట్టిన చాలామంది లవ్ ఎపిసోడ్లు నడుపుతారు. స్త్రీ పురుష ఆకర్షణలు అధికం. పెళ్లయినా ఇవి తగ్గకపోడం ఆశ్చర్యం. మరో విచిత్రం వీటికి వయస్సుతో కూడా పనిలేకపోవడం.

నాకు తెలిసిన ఒక వ్యక్తి విద్యాధికుడు. తన దగ్గర కేపిటల్ లేకపోయినా, బంధువుల్ని ఆశ్రయించి, ఒక మెడికల్ కాలేజ్ తెరిచాడు. ఈయన డాక్టర్ కాక పోయినా, డాక్టర్లను అప్పాయింట్ చేసాడు. వైద్య విద్యార్థుల్లో అధికశాతం అమ్మాయి లుండేవారు. ఇంట్లో భార్య ఉన్నా అతగాడి శృంగార లీలలకు అంతులేకుండా పోయింది. కాలేజీనుండి నిన్ను ఒక ఫైన్ మార్నింగ్ గెంటేస్తారు. పరువు, ఆదాయం పోతాయి. రోడ్డుమీద కొచ్చేస్తావు అన్న నా జ్యోతిష హితోక్తులు ఆయన చెవికి ఎక్కలేదు. ఇతగాడి రాసలీలల్ని వైద్య విద్యార్థినులే బట్టబయలు చేసారు. మార్కులు వేయడం కోసం తమనెలా బ్లాక్‌మెయిల్ చేసిందీ వారు పత్రికలకు వివరించారు. చివరకు మనవాడ్ని ఆ పోస్టునుంచి తీసేసి ఇంటికి పంపేసారు. అదీ శనిదేవుడు ఇతగాడికి విధించిన శిక్ష.

ప్రముఖ గాయని ఆశాభోంస్లే, ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్‌డి బర్మన్‌ను వివాహం చేసుకున్నారు. కాని ఆయన చనిపోయారు. దేవానంద్ నిజజీవితంలో ఒక భగ్న ప్రేమికుడు. అలనాటి అందాలతార సురయ్యా అతడి డ్రీమ్‌గర్ల్. ఆమెను పెళ్లి చేసుకోడానికి ఎంతో తపించాడు. కాని ఆమె ముస్లింకావడంతో ఆమె బంధువులు ఆ పెళ్లిని తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ పెళ్లి జరగలేదు. 8-9-1887లో పుట్టిన స్వామి శివానంద గొప్ప ఆధ్యాత్మిక గురువు. ఇహలోక సౌఖ్యాల్లో ఏముంది? బాధ, దుఃఖం, తప్ప. పునరపి జననం. పునరపి మరణం పునరపి జననీ జఠరే శయనం. ఇహసంసారే బహుదుస్తారే. కృపయా పారే పాహి మురారే. అని ఎంతో ఆర్తితో చెప్పారు, పరమ సద్గురువులు శంకరాచార్య తన 'భజగోవిందం' శ్లోకాలలో. అదే శని భగవానుడు మెచ్చే గొప్ప ఆధ్యాత్మిక మార్గం. అందరూ అనుసరించాల్సిన దివ్య సందేశం.

సెప్టెంబర్ 9,18,27 కుజగ్రహ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

కుజ, బుధ గ్రహాల విచిత్ర కలయిక, బుధుడి రెండోరాశి అయిన కన్యా రాశిలో పిక్యులర్ ఫలితాల్నిస్తుంది. కొన్ని విషయాల్లో ఇవి స్నేహంగా ఉంటాయి. మరికొన్ని విషయాల్లో విభేదిస్తాయి. సాధారణంగా కుజుడే బుధుడ్ని శత్రుదృష్టితో చూస్తాడు. కాని ఒక్కోసారి తన అగ్ని, శక్తి,పట్టుదలల్ని ఇస్తుంటాడు. అది ఈ రాశిలో అధికం. అందుకే వీరిలో చాలామందికి అడ్వెంచర్ లైఫ్ అంటే ఇష్టం. రిస్క్ తీసుకోవడానికి, సాహసకార్యాలు చేయడానికి సంసిద్ధులుగా ఉంటారు. ఇలాంటి వారు పోలీస్, ఆర్మీ, సినిమాల్లో స్టంట్ మాస్టర్. ఆత్మరక్షణ విద్యల్ని నేర్పేవారు, మంచి క్రీడాకారులుగా రాణిస్తారు. కనుక ఆయా రంగాల్లోకి రావడం మంచిది. 9-9-1967లో పుట్టిన హిందీ ప్రముఖ స్టంట్ హీరో అక్షయ్‌కుమార్‌లో ఈ లక్ష

ణాలు అధికం. సినిమాల్లో ఆయనే చేసే సాహసాలు. స్టంట్లు, ప్రేక్షకులు ఎగబడి చూస్తారు. ఆయన రెమ్యూనరేషన్ కూడా భారీగానే ఉంటుంది. స్వంత మామ రాజేష్‌ఖన్నా పాతతరం రొమాంటిక్ హీరో. అత్త డింపుల్ కపాడియా పాతతరం రోమాంటిక్ హీరోయిన్. ఆరాధన చిత్రం రాజేష్‌ఖన్నాను, తొలి మంచిబ్రేక్ ఇవ్వగా బాబీ చిత్రం డింపుల్ కపాడియాను ఎక్కడికో తీసుకెళ్లిపోయింది. వారి అమ్మాయి ట్వింకిల్ ఖన్నా కూడా సినీతారే. తెలుగులో కూడా నటించింది. కష్టపడి, సాధనచేసి ప్రయ త్నిస్తే 9, 18, 27 సెప్టెంబర్‌లో పుట్టినవారు మరో అక్షయ్‌కుమార్ లవుతారు. ఆర్మీ,పోలీస్,నేవీ కమాండోలు. కొన్ని ప్రత్యేక సాహసోపేతమైన దళాలలో వీరు రాణిస్తారు.

మరో విధంగా వీరికి నిర్మాణరంగం కలిసొస్తుంది. ఇంజనీరింగ్ ఇండస్ట్రియల్ ఫ్యాక్టరీ నిర్మాణాలు, బాగా సూట్ అవుతాయి. ఆయా సంస్థలో మిషనరీ వాడు కోవడంలో సిద్ధ హస్తులౌతారు.

మరికొంతమంది డాక్టర్లవుతారు. ఆపరేషన్లు చేయడంలో ప్రతిభ కనబరుస్తారు. మంచి డెంటిస్ట్‌లుగా రాణిస్తారు. సైంటిఫిక్ పరిశోధనల్లో పాలు పంచుకుంటారు.

భూమిని వ్యవసాయ నిమిత్తం తయారు చేస్తారు. వ్యవసాయంలో కొత్త మిషనరీని వాడి అత్యధిక ఫలసాయం వచ్చేలా చేస్తారు. వీరిలో చాలామందికి డిప్లమసీ తెలీదు. ప్రథమకోపం అధికం. వీరి మాటలు ఒక్కోసారి అరుపులుగా ఉంటాయి. ముఖ్యంగా విమర్శల్ని భరించలేరు.తొందరపాటు నిర్ణయాలతీసుకుంటారు. ఇవన్నీ తమ మైనస్ పాయింట్లుగా భావించాలి. కొంతమందికి తిండి విషయంలో శ్రద్ధ ఉండదు. ఫలితంగా సన్నగా ఉంటారు.

మిషనరీ, స్టంట్స్, జంతువులు, విమానాలు, మోటార్ వాహనాలు, గోడదూకడాలు వాటినుండి ఆక్సిడెంట్లను ఎదుర్కొంటారు. కార్లు, బైక్‌లు చాలా స్పీడ్‌గా డ్రైవ్ చేస్తారు. ఇవి ప్రమాద హేతువులు. గుర్రపు స్వారి చేస్తూ పడి చెయ్యో కాలో ప్రాక్చర్ చేసుకున్నవారు మా బంధువర్గంలోనే ఉన్నారు.

మరొక ముఖ్య అంశం భార్యతో సంబంధాలు. పిల్లలతో అధికకాలం గడపాల్సింది తల్లి. వారికేం అవసరమో ఆమెకే ఎక్కువగా తెలుస్తుంది. ఇంట్లోసరకులు ఏమేం కావాలో నెలవారీ లిస్ట్ ఖచ్చితంగా వ్రాసి ఇవ్వు. తెచ్చి పడేస్తాను.మధ్యలో ఇది కావాలి... అది మర్చిపోయాను అంటే కుదర్దు. అని ఖరాకండీగా చెప్పేసే భర్తలు, అదేపట్టుమీద వుంటే ఎలా ? భార్యకు ఇంటి అదనపు అవసరాలకు పాకెట్ మనీ కొంత ఇవ్వడం కూడా ఒక మంచి పద్ధతి. ఇదే చిత్రంగా వీరికి నచ్చదు. దాని వల్ల దాంపత్య జీవితంలో కలతలు. అవి ఎక్కడికో దారితీసి ఒక్కోసారి భార్యతో విడాకులు, మళ్లీ పెళ్లి. విషయం బేసిగ్గా ఇదే. సంఘటనలు వేరు వేరుగా ఉంటాయి. ఈ విషయాలు ఇలాంటి అంతరంగం ఉన్నవారు ఆలోచించాలి. అనవసరంగా పిల్లలు డిస్ట్రబ్ అయిపోతారు. డబ్బు పొదుపు చేయడం మంచిదే. దానికీ పద్ధతులు

న్నాయి. అని వీరు గమనించాలి. 9 సెప్టెంబర్‌లో పుట్టిన ఒక డాక్టర్ జీవితంలో ఇది చూసాను. అతడు ఇంటర్‌లో నా క్లాస్‌మేట్. భార్యకు తెలీకుండానే భార్యతో విడాకులు తీసుకున్న విచిత్రం వైనం ఇక్కడే చూసాను.

సినీరంగానికి చెందిన జయచిత్ర (9-9-1957) షబానా ఆజ్మి (18-9-1950) కన్నడహీరో డా. విష్ణువర్ధన్ (18-9-1950) విజయ్‌కుమార్ (9-9-1953) లాంటివారు ఈ కాంబినేషన్లో జన్మించారు.ప్రముఖ విద్యుత్ శాస్త్రవేత్త గాల్వాని (9-9-1937), ప్రముఖ సాహిత్య వేత్త శామ్యూల్ జాన్సన్ (18-9-1709) బ్రిటిష్ చక్రవర్తి ఎడ్వార్డ్ -8 (9-9-1841) ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మాతా అమృతా నందమయి (27-9-1953)లాంటివారు ఈ కాంబినేషన్లో పుట్టిన ఇతర ప్రముఖులు.

ఆర్థికంగా-తమ స్వంత ఐడియాలతో ధనవంతులవుతారు. మంచి వృత్తిని ఎన్నుకొని విజయులవుతారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నా కొందరు, ఇతర వ్యాపారాలపై డబ్బుపెట్టి అధిక ధనం సంపాదిస్తారు.

ఆరోగ్యంగా - అనారోగ్యం, రొటీన్ జబ్బులకన్నా ఆక్సిడెంట్ల వల్లే అధిక ప్రమాదం. వీరి శరీరం శస్త్రచికిత్సలకు లోనుకాకుండా కాపాడుకోవాలి. గోడదూకడాలు, గుర్రపు స్వారి, మోటర్, బైక్‌ల వల్ల ప్రమాదాలు పట్ల జాగ్రత్తగా ఉండాలి.

అక్టోబరు నెల (తులారాశి)(కారకత్వం:న్యాయరంగం, సైంటిస్ట్,పరిశోధన)

తూలారాశి శుక్ర గ్రహం యొక్క రెండవ ఇల్లు. ఇది చక్కని వాయురాశి., న్యాయరాశి. స్త్రీరాశి. ఈ రాశిలో శనిగ్రహానిది ఉచ్ఛస్థితి. సూర్యుడిది నీచస్థితి. ఈ ఉచ్ఛ, నీచ స్థితులు ఈ రాశిలో తమవంతు ప్రభావాన్ని తప్పక పోషిస్తాయి.

శుక్రుడు సహజంగా మంచి కళాగ్రహం, అందుకే గొప్ప కళాకారులు ఈ రాశిలో జన్మించి గొప్ప విజయాలు పొందారు. సినీ, టివి రంగాల్లో వివిధ వృత్తులు, సంగీత, సాహిత్యాలు, చిత్రకళ, ఫోటోగ్రఫీలు, ఇలా ఒకటేమిటి, వీరిని బార్న్ ఆర్టిస్టులుగా పేర్కొనవచ్చు. హిందీ లిజెండరీ నటుడు అమితాబ్ బచ్చన్ (11-10-1942) ప్రముఖ లిజండరీ హాస్యనటుడు అల్లురామలింగయ్య (1-10-1922) శివాజీగణేశన్ (1-10-1928) దర్శక సెలబ్రిటీ రాజమౌళి (10-10-1973) సినీనటి స్నేహ (12-10-1981) సంఘవి (4-10-1975) హీరో ప్రభాస్ (23-10-1979) హేమామాలిని (7-10-1948) నిత్యామీనన్ (08 అక్టోబర్) వివి వినాయక్ (9-10-1974) ఇలా ఎందరో! కనుక ఈ రాశివారు సినీ, టివి రంగాల్లోకి నిరభ్యంతరంగా వెళ్లి విజయులు కావొచ్చు. వీరిలో ఉన్న కళాత్మక క్రియేటివిటీకి అవధులులేవు.

వీరికి డబ్బంటే లెక్క వుండదు. జీవితం అనుభవించడానికే ఉన్నట్టు ఫీలవుతారు. లేవిష్‌గా ఖర్చుపెడతారు. నచ్చిన వస్తువు ఎంత ఖరీదైనా కొంటారు. స్నేహితులకు, బంధువులకు ఖరీదైన విందుభోజనాలేర్పాటు చేస్తారు.కారులో తిరుగుతారు. సంపాదనకు, ఖర్చుకు పొంతన లేక అప్పులు పాలవుతారు. వీరు ప్రభుత్వ ఉద్యోగాలు

దీర్ఘకాలం చేయడం కష్టం. స్వతంత్ర వృత్తి అంటే ఇష్టం. వృద్యాభ్యం వీరికి కష్టకాలం. తులారాశి న్యాయదేవత చిహ్నం. ఒక స్త్రీమూర్తి చేతిలో త్రాసు ఉంటుంది. కళ్లకు గంతలుకట్టి ఉంటాయి. న్యాయదేవత దేన్నీ చూడదు. న్యాయమూర్తులు చెప్పింది చెవులతో వింటుంది. తద్వారా తీర్పు చెబుతోంది. అందుకే ఈ రాశి న్యాయరాశి. ఈరాశిలో పుట్టినవారు అధికశాతం లాయర్లు, జడ్జీలు, లా ఉద్యోగులూ అవుతారు. 2-10-1869 లో పుట్టిన గాంధీజీ ముందుగా ఒక లాయర్. ఎన్నో కేసులు కోర్టుల్లో ప్రతిభావంతంగా వాదించి గెలిచారు. వృద్ధులైన తల్లిదండ్రుల్ని సేవించడం, అంగవైకల్యంగల అనాధలను ఆదుకోడం ద్వారా ఈ రాశివారు శని గ్రహ పాత్రులు కావొచ్చు. వీరిలో సెక్సువల్ పవర్ అధికం. ఈరాశివారు చాలా మంది భార్య ఉండగానే నచ్చిన పరాయిస్త్రీతో సంబంధం పెట్టుకుంటారు. బహిరంగం గానో, రహస్యంగానో దూరంగా సెకండ్ ఫ్యామిలీ మైంటెన్ చేస్తారు. ఇలాంటి రహస్యాలు,స్వంత భార్యకు తెలియనివ్వరు.

వీరికి తెలియని విషయం చిత్రంగా వీరికి రాజకీయ జీవితం కలసిరాదు. అది ఆయాచితంగా రావల్సిందే. ప్రయత్నిస్తే వీరా పదవిలో ఎంతోకాలం ఉండరు. ఇది ఈ రాశిలో సూర్య నీచస్థితి ప్రభావం. పొలిటికల్ గైన్స్‌కు కారణం సూర్యుడు. ఆ కారణంగా గాంధీజీకి స్వాతంత్రం లభించాక, ప్రధానమంత్రి పదవి ఆఫర్ చేయ బడినా దాన్ని తిరస్కరించారు. 2-10-1904లో పుట్టిన మరో ప్రధాని లాల్‌బహు దూర్‌శాస్త్రి, స్వల్ప కాలంలో ఆ పదవిలో ఉండగానే మరణించారు. 1-10-1928లో పుట్టిన తమిళ సినీహీరో లిజెండ్ శివాజీగణేశన్ ఎంత ప్రయత్నించినా, రాజకీయాల్లో రాణించలేదు. 1-10-1951లో పుట్టిన తెలుగుదేశం ఎం.పి. జిఎస్‌యం. బాల యోగిని లోక్‌సభ స్పీకర్‌ను చేసిన స్వల్పకాలంలో వారు హెలికాప్టర్ ప్రమాదంలో మరణించి ఆ పదవి కోల్పోయారు. అసలు ఎలాంటి రాజకీయ పదవిని ఆశించని, అలాంటి ప్రయత్నం చేయని 15-10-1931లో పుట్టిన మిస్సైల్ టెక్నాలజీ శాస్త్ర వేత్త అబ్దుల్ కలాం మాత్రం ఒక టర్మ్ రాష్ట్రపతి అయ్యారు. ఎంతోమంది మంచి శాస్త్రజ్ఞులు, వైద్యులు, ఈ రాశిలో పుట్టారు.

ఈ రాశివారు మంచి స్నేహశీలురు. తమ స్నేహితులకు ఆనందానిస్తారు. కోపగుణం వీరి మైనస్ పాయింట్. కోపంవస్తే అపర దూర్వాసులౌతారు. మంచి బట్టలు ధరిస్తారు. మంచి సెంట్ వాడతారు. రిచ్‌గా కన్పిస్తారు. నమ్మినవారే ద్రోహం చేస్తారని గ్రహించలేనంత మంచివారు. ఈ రాశి స్త్రీలు అందంగా ఉంటారు. అలంకర ణకు, ఆకర్షణీయంగా కనబడ్డానికి అధిక ప్రాధాన్యం ఇస్తారు.

అక్టోబర్‌లో 1,10,19,28 సూర్యగ్రహ సంఖ్యల్లో పుట్టినతేదీ ఫలితాలు

సూర్యుడు ఆయనతోపాటు ఉండే రాహువు, రాశి పరంగా శుక్రుడు, ఉచ్ఛస్థితి కారణంగా శని ప్రభావం వీరి మీద కలగలుపుగా ఉంటుంది. తెల్సుకోవలసిందల్లా శుక్రుడు గొప్ప ఆర్టిస్టిక్ ప్లానెట్. దానికి ఛాయగ్రహం రాహు ప్రభావం తోడయింది.

ఇందువల్ల వీరి ప్రధాన విజయం సినీరంగానిది అవుతుంది. ఈ క్రింది ఉదాహరణల్ని పరిశీలిస్తే అది 100% నిజమని తేలింది.

సినీహీరోయిన్ రేఖ 10-10-1954; హిందీ హీరో సన్నీడియోల్ 19-10-1956; తమిళ సుప్రీమ్‌హీరో శివాజీగణేశన్ 1-10-1928; ప్రముఖ హిట్ దర్శకుడు రాజమౌళి 1-10-1958; గయ్యాళిఅత్త సూర్యకాంతం 28-10-1924; ప్రముఖ హిందీ సంగీత దర్శకద్వయం లక్ష్మీకాంత్ ప్యారేలాల్‌లో లక్ష్మీకాంత్ 19 అక్టోబర్. హాస్యనటులు పద్మశ్రీఅల్లురామలింగయ్య 1-10-1922; రమణారెడ్డి 10-10-1921; డా. ఆలీ 10-10-1969; తమిళనాడు స్టార్ కమెడియన్ వడివేలు 10-10-1960.

ఈ రాశి సినీరంగానికి రెడ్‌కార్పెట్ పరిచిన వైనం అద్భుతం. ఈరాశి మిగిలిన సంఖ్యల్లో కూడా ఈ సినీవైభవం మీరు చూస్తారు. కనుక ఈ రంగంలోకి ఈ కాంబినేషన్లో పుట్టిన ఎవరైనా నిస్సంకోచంగా రావచ్చు. తగిన నటనా ట్రైనింగ్ తీసుకొని అవకాశాల కోసం ప్రయత్నించవచ్చు.

ఈ గ్రహకలయికలో పుట్టినవారికి కుజుడు నష్టాన్నిగాని, హానినిగాని చేస్తాడు. 9,18,27 తేదీల్లో, మంగళవారాల్లో వీరు జాగ్రత్తగా ఉండాలి.

వీరు తామున్నచోట, ఇరతప్రదేశాల్లో ప్రాముఖ్యత సంపాదించుకుంటారు. వీరిలో ఉన్న ప్రతిభను అభివృద్ధి చేసుకోడానికి ఎన్నో అవకాశాలు లభిస్తాయి. నేటి ప్రముఖ సక్సెస్‌పుల్ స్టార్ దర్శకుడు రాజమౌళి, గతంలో దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు వద్ద అసిస్టెంట్‌గా ఉండేవారు. తన హార్డ్‌వర్క్‌తో గురువునే మెప్పించి ప్రసంశలు పొందాడు. There is no substitute for hardwork. అయనో క్రియేటివ్ జీనియస్.

అలాగే న్యాయం చేయడాన్ని ఇష్టపడతారు. మంచి లాయర్ లవుతారు. కొంత మంది జడ్జీలు కూడా అవుతారు. శాంతిని కోరుకుంటారు. యుద్ధాన్ని, రక్తపాతాన్ని నివారించే ప్రయత్నం చేస్తారు. అయితే వీరు ప్రేమ ఆప్యాయతల కోసం పరితపిస్తారు. త్యాగాలు చేస్తారు. అయినా ఈ విషయంలో అందరూ అదృష్టవంతులు కాలేరు. గొప్ప కోరికలుంటాయి. అయితే వాటిని వ్యతిరేకించే వారి వల్ల ఆ కోర్కెల్ని తీర్చుకోడంలో ఎన్నో ఆటంకాలెదురవుతాయి.

అలాగే రీసెర్చ్, వైద్యం తదితర విషయాల్లో రాణిస్తారు. వీరు నిజాలు మాట్లాడ్డం వల్ల యదార్థవాది లోకవిరోధి. నానుడిని నిజంచేసి ఇతరుల్ని బాధపెట్టి చాలామంది శత్రువుల్ని ఏర్పర్చు కుంటారు. అయినా పనిమీద మీకుండే ప్రత్యేక శ్రద్ధవల్ల ఉన్నత పదవుల్ని అధిరోహిస్తారు. రచన, కథలు, కవితలు, పత్రికానిర్వాహణలాంటి మెదడుకు సంబంధించిన వృత్తుల్లో సైతం రాణిస్తారు. ప్రముఖ ఆంగ్ల నవలా రచయిత ఆర్కే నారాయణ్ 1-10-1966లో పుట్టారు. పనిలేకపోవడం వీరికి మరణంతో సమానం. ఎప్పుడూ పనిచేస్తూ ఉంటేనే వీరు ఏక్టివ్‌గా ఉండగలరు.

01 అక్టోబర్ ప్రపంచ వృద్ధుల దినోత్సవం అంతరిక్ష పరిశోధకుడు, భౌతిక శాస్త్రంలో నోబుల్ బహుమతి గ్రహీత, పద్మవిభూషణ్ ప్రొఫెసర్ సుబ్రమణ్యన్ చంద్ర శేఖర్ 19-10-1910లో పుట్టారు.

ఆర్థికంగా – వ్యక్తిగతంగా డబ్బుమీద పెద్దగా ఆసక్తి ఉండదు. అయితే జీవించ డానికి డబ్బు అవసరం కనుక, ధనం దాచుకుంటారు.

ఆరోగ్యంగా– కష్టపడి పనిచేస్తున్నంత కాలం ఆరోగ్యం బాగుంటుంది. పనిలేక పోతే వీరి ఆరోగ్యం కుంటుపడుతుంది. ఆక్సిడెంట్ల వల్ల కలిగే గాయాలే, వీరిని ఎక్కువ బాధిస్తాయి. శిరస్సు, భుజాలు, కడుపు, ప్రేగులకు దెబ్బలు, ఆపరేషన్లు జరిగే అవకాశం వుంది.

అక్టోబర్‌లో 2,11,20,29 చంద్రగ్రహ సంఖ్యల్లో పుట్టినతేదీ ఫలితాలు

చంద్ర, కేతు, గ్రహాల ప్రభావం, శుక్రుడి రెండో ఇల్లు, వాయురాశి అయిన తులారాశిలో పుట్టడంవల్ల శుక్ర, శనుల ప్రభావం, వీరిపై ఉంటాయి. చంద్ర,శుక్రులు చక్కని కళాగ్రహాలు. ఆ కారణంగా ఆర్టిస్టిక్ లైఫ్‌లో వీరి భవిష్యత్తు ఎంతో సమున్న తంగా, ఉజ్జ్వలంగా ఉంటుందని వీరు మొదట తెల్సుకోవాలి. హిందీ గొప్పనటుడు 11-10-1942లో పుట్టిన అమితాబ్‌బచ్చన్ ఒక సినీలిజెండ్. ఎంతో సుదీర్ఘకాలం నుండి సినిమాల్లో ఉన్నారు. ఆయన వయస్సు 72 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ సిని మాల్లో చక్కని పాత్రలు చేస్తూనే వున్నారు. ఒక చిత్రాలేకాదు, ఏడ్ ఫిల్మ్స్, కౌన్‌బనేగా కరోడ్‌పతి టివిషోలలో కూడా ప్రకాశించారు. ఆనాటి తోటినటి జయబాధురితో ఆయనది ప్రేమ వివాహం. కొడుకు అభిషేక్‌బచ్చన్, కోడలు ఐశ్వర్యారాయ్ కూడా సినీరంగంలోనే ఉన్నారు.

ప్రముఖ సినీ స్టార్ కమెడియన్ రాజబాబు (20-10-1938) ప్రముఖ సంగీత దర్శకుడు సాలూరు రాజేశ్వరరావు (11-10-1922) తెలుగు కవి గుంటూరు శేషేంద్రశర్మ (20-10-1927) ప్రముఖ సినీ నిర్మాత, నటుడు, నాగబాబు (29-10-1961) అచ్చం కిషోర్ కుమార్‌లా పాడే ప్రముఖ హిందీ గాయకుడు కుమార్‌సాను (20-10-1957) సినీ నిర్మాత వడ్డే రమేష్ (11-10-1947) ఇలా ఎందరో.

భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీజీ (2-10-1869) ఈదేశ ప్రధాని అయిన శాస్త్రీజీ (2-10-1904) గతంలో రాజీవ్‌గాంధి ప్రధానిగా ఉన్న సమయంలో ఒకసారి రాజకీయంగా ఎం.పి. అయిన అమితాబ్ బచ్చన్‌వరకు, చిత్రంగా వీరికి రాజకీయాలు కలిసి రాలేదు. గాంధీజీ హత్య, శాస్త్రీజీ తాష్కెంట్‌లో ఆకస్మికమరణం, అమితాబ్‌కి అంటుకున్న భోపోర్స్ మకిల, మరో విషాదం. ఇండియతో చైనాయుద్ధం ప్రారంభించిన దుర్దినం. 20-10-1962 భారతదేశంలో ఈస్టిండియా కంపెనీ పాలనను రద్దుచేసి బ్రిటిష్ పాలనను ప్రారంభించిన రోజు 20-10-1774. ఈ

పై ఉదాహరణలు చాలు వీరికి రాజకీయాలు లబ్ధి కలిగించవు అని చెప్పడానికి.

సైంటిఫిక్, మెడికల్, ఏరోనాటికల్, నేవీ, ఆర్మీ రంగాలు సైతం వీరికి అనువైనవి. ఈ రంగాల్లో ప్రవేశించి, అధ్యయనం చేసి వీరుసైతం ఉన్నతులు, విజయులు కావొచ్చు. ఆ రంగాల్లో ఉపాధి పొందవచ్చు. సత్యసాయి ఆసుపత్రి, పుట్టపర్తి డాక్టర్ సఫాయా 2-10-1932లో జన్మించారు. సత్యసాయి తర్వాత ఆయనా మరణించారు. రసాయన శాస్త్రంలో ఆదర్శవాయువుల్ని కనుగొన్న స్కాట్లాండ్ శాస్త్రవేత్త విలియం రామ్సే 2-10-1852లో పుట్టారు. న్యూట్రాన్ కణాన్ని కనుగొన్న బ్రిటిష్ శాస్త్రవేత్త జేమ్స్ చాడ్విక్ 20-10-1891లో జన్మించారు.

వీరి అంతరంగం సున్నితంగా ఉంటుంది. స్త్రీలు, పురుషుల్ని పురుషులు స్త్రీలను ఆకర్షిస్తారు. కాలేజి లెవల్లో, ఉద్యోగం చేస్తున్నప్పుడో చాలామందికి ప్రేమ వివాహం జరుగుతుంది. ఇందుకు చంద్ర, శుక్రగ్రహాల కలయిక కారణం. మరో విషయం కేతు ప్రభావంవల్ల చెడు వ్యసనాల పాలయే ప్రమాదం వుంది. మరో గుర్తుంచుకోవలసిన విషయం అమిత దాతృత్వం. డబ్బు ఖర్చుపెట్టడం, సినీస్టార్ కమెడియన్ రాజబాబు సినిమాలో అత్యున్నత స్థాయికి వెళ్లారు. వారి కాల్‌షీట్లకోసం నిర్మాతలు ఎదురుచూడాల్సినంతగా బిజీ అయిపోయారు. కాని చిత్రంగా మద్యపానానికి వశుల లయ్యారు. దాంతో అవకాశాల వెల్లువ సన్నగిల్లింది. తన పుట్టినరోజుపేరిట సన్మానాలు, దానధర్మాలు ఘనంగా చేసారు. చాలాడబ్బు ఖర్చయ్యేది, ఫలితంగా ఆయన డబ్బు హారతి కర్పూరంలా హరించుకు పోయింది. తన చివరిరోజుల్లో ఎన్నో బాధలు పడి మరణించారు అన్నది పత్రికా కథనం. ఇలాంటివి వీరికి కనువిప్పు కావాలి. తమనుండి లబ్ధిపొందడానికి ప్రయత్నించే వారిపట్ల జాగ్రత్తగా ఉండకపోతే పెను ఆర్థిక సంక్షోభంలో పడాల్సి ఉంటుంది. వ్యాపారం ఉద్యోగంలాంటివి చాలామందికి రుచిగా ఉండవు. మెదడుకు సంబంధించిన వృత్తులంటే ఇష్టం. చిత్రంగా అవే వీరికి అధిక ఆర్థిక లాభాల్నిస్తాయి. చాలామంది విదేశీ ప్రయాణాలు చేస్తారు. వీరు పబ్లిక్‌లో ప్రకాశిస్తారు.

శరీరక బలంకన్నా చురుకైన బుర్ర వీరికుంటుంది. వీరు కనే కలలు చిత్రంగా నిజాలవుతాయి. భారతదేశానికి స్వాతంత్ర్యం రావాలని గాంధీజి ఆశించి అహింసా యుద్ధం చేసారు. సాధించారు కదా!

ఆర్థికంగా – నేడు ఎలాగైనా గడచిపోతుంది.కాని రేపు అన్నది కూడా ఉంది. వీరు ఆ రేపటికి డబ్బు దాచుకోకపోతే, వృద్ధాప్యం పెనుశాపం అవుతుంది. అమితాబ్ బచ్చన్ అంతటివాడు అప్పులపాలయ్యి, క్రమంగా ఆ అప్పుల్ని తీర్చి బయటపడ్డాడు.

ఆరోగ్యంగా – వీపు, వెన్నముక శక్తి విహీనాలవుతాయి. అవి వీరి నడకలో మార్పు తెస్తాయి. జలుబు తొందరగా వస్తుంది.గొంతు, చెవి, ముక్కు, ఊపిరితిత్తులు వ్యాధులొచ్చే అవాకాశముంది.

అక్టోబర్‌లో 3,12,21,30 గురు గ్రహ సంఖ్యల్లో పుట్టినతేదీలు ఫలితాలు

గురు, తులారాశి అధిపతి శుక్రుడు,ఆయనకు మిత్రుడైన శని ఉచ్ఛస్థితి కలయిక వీరికి వర్తిస్తుంది. దేవతలకు గురువైన బృహస్పతి, దానవులకు గురువైన శుక్రాచార్యులు పరస్పర శత్రువులు. అలాగే కర్మఫలాధికారి శనికి, గురువు నుండే జ్ఞాన గుణ వివేకాలకు చుక్కెదురు. కారణం జ్ఞానం కర్మఫలం నుండి తప్పించుకునే తెలివి తేటల్ని ఇస్తుంది కనుక. అయినా ఇక్కడ ఈ ప్లానెటరీ కాంబినేషన్ మంచి ఫలితాల్నే ఇస్తుండడం ఆశ్చర్యం ! గురువు యొక్క బలమైన, శక్తివంతమైన ప్రభావం, విల్‌పవర్, పట్టుదల వీరి లక్షణాలుగా ఉండడం మంచిప్లస్ పాయింట్ !

గతంలో ఒకసారి రాజమండ్రి వెళ్లాను, మా బంధువుల స్వంత ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి నేను కూడా జ్యోతిష్కుడిని కావడంతో, ప్రారంభోత్సవానికి ఇంకా సమయం ఉండడంతో నన్నొక గదిలోకి తీసుకెళ్లి కాస్సేపు విశ్రాంతి తీసుకోమని చెప్పారు. అయితే ఆ గదిలో అల్రెడి మరోవ్యక్తి ఉన్నారు. ఆయన సాక్షాత్తు తిరుమల, తిరుపతి ఆస్థాన సిద్ధాంతి. తంగిరాల వారిపంచాంగకర్త, గొప్పపేరున్న జ్యోతిషవేత్త తంగిరాల పూర్ణయ్య సిద్ధాంతి వారికి నమస్కరించి, నా పరిచయం చేసుకున్నాను. ఆయన కొంత ఆశ్చర్యంతో మీరు చెప్పే సంఖ్యాజ్యోతిషం (న్యూమరాలజీ)తోనాకంత పరిచయం లేదు. కేవలం డేటాఫ్ బర్త్ ఆధారంగా జ్యోతిష ఫలితాలు చెప్పడం కష్టమే. నేను “12 అక్టోబర్”లో పుట్టాను. నా గురించి చెప్పండి అన్నారు సరదాగా. అసలక్కడా అలాంటి వ్యక్తిని కల్సుకోడవమే గొప్ప అదృష్టం. ఇక వారికి జ్యోతిష ఫలితాలు చెప్పాలనుకోడం హనుమంతుడి ముందు కుప్పిగంతులు వేయడం లాంటిదే. అయినా సాహసించాను. కారణం అలాంటి సందర్భం మళ్లీమళ్లీ రాదు గనుక. నా విద్య ఎలాంటిదో చెప్పడానికి అలాంటి నిష్ణాతులు మళ్ళీమళ్ళీ దొరకరు కనుక. నేనుచెప్పిన ఆయన జ్యోతిష ఫలితాలను చిరునవ్వుతో ఓపిగ్గా విని ఆశ్చర్యపోయారు. ఈ శాస్త్రంలో ఇంతుందా అని మెచ్చుకున్నారు. ముఖ్యంగా గ్రహలమీద మీకున్న విషయ పరిజ్ఞానం అనాలసిస్ బాగుంది. ఈ సబ్జెక్ట్ మీద మంచి పుస్తకాలు వ్రాయండి. ప్రజలు తప్పక ఆదరిస్తారు. అని ఆశీర్వదించారు. వారితో ఒక ఫోటో దిగే అవకాశం వచ్చింది. వారి ఆశీర్వాదబలంవల్లే న్యూమరాలజీ సబ్జెక్ట్ మీద ఇంతవరకు నేను వ్రాసిన మూడు పుస్తకాలు సూపర్ డూపర్ హిట్‌లయ్యాయి. ఇది నా నాలుగవ పుస్తకం. చాలా ప్రతిష్టాత్మకంగా ఈ పరిశోధనా పుస్తకం వ్రాస్తున్నాను. సంఖ్యాశాస్త్ర చరిత్రలో ఈ పుస్తకం శాశ్వితంగా నిల్చిపోతుందన్న నమ్మకం నాకుంది. గురుసాక్షాత్ పరబ్రహ్మ. పైగా ఏడుకొండలవాడి ఆస్థాన సిద్ధాంతి. వారి ద్వారా వెంకటరమణ, ఆ సంకట హరణుడి దీవెనలూ లభించడం పూర్వజన్మ సుకృతం.

వీరి విల్‌పవర్, పట్టుదల, వీరే వృత్తిలో ఉన్నా విజయాన్ని కల్గించడం ప్రధానంగా పేర్కొనాలి. వీరి ఆశయాలు గొప్పవి. సామాన్యస్థాయి వీరిని సంతృప్త పరచదు.

తమతోటివారి కన్నా ఎదిగి నమ్మకమైన, బాధ్యతాయుతమైన పదవుల్ని చేపడతారు. సాటి మానవాళిని అభివృద్ధి పథంలోనికి నడిపిస్తారు. న్యాయాన్ని గౌరవిస్తారు. ప్రజోపయోగమైన సొసైటీలకు, ధార్మిక సంస్థలకు తమ సేవల్ని, డబ్బునూ వెచ్చిస్తారు. ఆరోగ్యకేంద్రాలకు విరాళాలిస్తారు.

వీరు ఆలయ అర్చకులు పురోహితులు, దేవాదాయశాఖలో ఉద్యోగులు, మంచి జ్యోతిష్కులు, పుస్తక రచయితలు, సినీనటులు, క్రీడాకారులు, న్యాయవాదులు, న్యాయ మూర్తులు, సైంటిస్టులు, రాజకీయవేత్తలు కావొచ్చు. విద్యాశాఖల్లో పలు ఉద్యోగాలు చేపట్టవచ్చు. మంచి ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ప్రొఫెసర్లుగా రాణిస్తారు. మరికొందరు విద్యాలయాల్ని నిర్మిస్తారు. శనిప్రభావంవల్ల వీరి బిగినింగ్ సామాన్యంగానే ఉన్న మిడిల్ బ్రహ్మాండంగా ఉంటుంది. పలు కోర్స్‌ల, ఉద్యోగాల శిక్షణాలయాలు నెలకొల్పడంలో సిద్ధహస్తులు. సంతోషకరమైన వైవాహిక జీవితం, ఇంటి జీవితం, సంతానం నుండి ఆదరణ ఉంటుంది. అయినా వీరి పేరు ప్రఖ్యాతుల్ని చూసి ఓర్వలేని శత్రువులేర్పడతారు.

ప్రముఖ సినీహీరోయిన్ స్నేహ 12-10-1981లో జన్మించింది. ప్రియమైన నీకు, శ్రీరామదాసు, పాండురంగడు, రాజన్న, ఉలవచారు బిర్యానీ లాంటి పలు చిత్రాల్లో నటించింది. రామ్సే మెక్‌డొనాల్డ్ 12-10-1866లోపుట్టారు. తెలుగు సినీ నిర్మాత వడ్డే శోభనాద్రీశ్వరరావు 21-10-1943లో జననం. క్రికెటర్ విజయ్ మర్చంట్ 12-10-1971లో పుట్టాడు. గత కేంద్రమంత్రి, ఫరూఖ్ అబ్దుల్లా 21-10-1937లో జన్మించారు.

21-10-1833లో పుట్టిన ఆల్ఫ్రెడ్ బెర్న్‌హర్డ్ నోబుల్ అత్యంత భయానక, జన హననానికి కారణమైన డైనమెట్‌ను 1866న కనుగొని, అత్యంత ధనవంతు డయ్యాడు. కాని అది మానవాళికి చేసిన గొప్ప వినాశనానికి తీవ్ర పశ్చాతాపం పొంది నోబుల్ బహుమతిని ప్రారంభించాడు. ప్రారంభంలో వైద్య, భౌతిక, రసాయన, సాహిత్య, శాంతి రంగాల్లో కృషిచేసిన మహానుభావులను ఎంపికచేసి పెద్దమొత్తంలో నోబుల్ అవార్డు ఇచ్చేవారు. 1969నుండి ఆర్థిక శాస్త్రాన్ని అందులో చేర్చారు. ఏటా 10 డిసెంబర్ నోబుల్ మహాశయుడి వర్ధంతినాడు ఈ అవార్డులు ప్రధానం చేస్తారు. 30-10-1949లో పుట్టిన అప్పటి బిజెపి పార్లమెంటరీ మంత్రి ప్రమోద్ మహజన్‌ను స్వంత సోదరుడు ప్రవీణ్ మహజన్ రివాల్వర్‌తో హత్యచేసాడు.

ఆర్థికంగా – వ్యాపారంలో, ఆర్థిక సంస్థల్లో, ఇండస్ట్రీలో చాలా అదృష్టంగా ఉంటారు. శక్తివంతమైన స్నేహితుల ద్వారా, స్త్రీలైతే పురుషులు, పురుషులైతే స్త్రీల ద్వారా పెళ్లి ద్వారా లాభాలు పొందుతారు.

ఆరోగ్యంగా – ఫరవాలేదు అయితే కదిలే వాహనాలద్వారా ఆక్సిడెంట్లు జరిగే ప్రమాద ముంది.

అక్టోబర్‌లో 4,13,22,31 రాహు గ్రహసంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

రాహు, సూర్య, శుక్ర, శనుల ప్రభావం వీరిమీద ఉంటుంది.ఇది వీరికి కొంత అసాధారణమైన జీవితాన్ని ఇస్తుంది. వీరి కంట్రోల్‌లోలేని ఎన్నో మార్పుల్ని, ఊహించని అనుభవాల్ని ఇది కలిగిస్తుంది. ముఖ్యంగా తులారాశి శుక్రుడి ప్రభావంవల్ల ప్రేమ,పెళ్లి లాంటి విషయాలలో అసాధారణ అనుభవాల్ని ఎదుర్కోవలసి వస్తుంది. ఫలితంగా మొండిగా మరియు చిత్రంగా ప్రవర్తించే వారివైపు చాలామంది ఆకర్షింపబడతారు. అదృష్టంలో వెనకబడతారు.

వీరు ఎవరినైనా గాఢంగా ప్రేమిస్తే, ఎన్ని విమర్శలొచ్చినా లక్ష్యపెట్టరు. ఇలాంటి వ్యవహారాల్లో తలబిరుసుగా ప్రవర్తిస్తూ కుటుంబంలోనే తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటారు. వీరుతప్పు చేయకపోయినా ఈ కారణంగా విషాదకర, సంచలనాత్మక అనుభవాల్ని మీతో ఉన్న వ్యక్తుల ద్వారా పొంది చెడుప్రచారాన్నీ, నిందల్ని చవిచూస్తారు. ఏమైనా భాగస్వామ్యం, పెళ్లి విషయంలో వీరు ఆచితూచి అడుగువేయాలి. వివేకంతో ప్రవర్తించాలి. లేనిపక్షంలో వ్యక్తిగత జీవితం సమస్యల మయం అవుతుంది. వీరు ఎంతో త్యాగం చేయాల్సి వస్తుంది. ఒక పెళ్ళి విఫలమై రెండో పెళ్లి చేసుకోవాల్సి వస్తుంది.

జ్యోతిషం, అస్ట్రానమీ, హిప్నాటిజం, టెలిపతీ,సినీరంగం, వైద్యరంగం, మేజిక్ చేయడం, సైంటిఫిక్,టెక్నికల్,రాజకీయ రంగాల్లో వీరు రాణిస్తారు. మేథ్స్‌లో వీరి ప్రతిభ అపారం.

ప్రముఖ హీరోయిన్ సంఘవి (4-10-1975), హీరో కృష్ణ తనయుడు రమేష్ (13-10-1965), రవీంద్ర ఆర్ట్స్ అధినేత తమ్మారెడ్డి కృష్ణమూర్తి (4-10-1920) (తమ్మారెడ్డి భరద్వాజ వీరి కుమారుడు) తెలుగు, తమిళభాషల్లో '13' చిత్రాలు నిర్మించారు. వీటిలో లక్షాధికారి, జమీందార్, బంగారు గాజులు, ధర్మదాత,దత్తపుత్రుడు, డాక్టర్‌బాబులాంటి సూపర్ హిట్ చిత్రాలున్నాయి. అధిక చిత్రాలు అక్కినేని నాగేశ్వరరావుతో తీసారు. సినీహీరోయిన్ సోహ అలీఖాన్ (4-10-1978) (సైఫ్‌ఖాన్ సోదరి) లాంటివారు ఈ కాంబినేషన్లో జన్మించారు.

రాజకీయంగా అత్యంతబలమైన,పట్టుదల గలవ్యక్తులు సర్ధార్ వల్లభాయ్ పటేల్ (31-10-1875), ఉక్కుమహిళ, బ్రిటిష్ మహిళా ప్రధాని మార్గరెట్ ధాచర్ (13-10-1925) లాంటి వారు జన్మించారు. సర్ధార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ స్వాతంత్ర్యం అనంతరం గట్టి సంకల్పంతో ఎన్నో రాజసంస్థానాల్ని భారతదేశంలో విలీనం చేసిన ఘనులు. హైద్రాబాద్‌నిజాం అందుకు అంగీకరించకపోతే పోలీసు చర్యనుచేపట్టి మరీ దాన్ని నెరవేర్చారు. ఇక ఉక్కుమహిళగా మార్గరేట్ దాచర్ సైతం తన కఠిన నిర్ణయాల ద్వారా పేరెన్నిక గన్నారు.ఖలిస్తాన్ ఉగ్రవాదులు, స్వర్ణదేవాలయ భవన సముదాయాల్లో దాక్కున్నప్పుడు, వారిని అక్కడనుంచి ఖాళీ చేయించే ప్రయత్నంలో 'ఆపరేషన్ బ్లూస్టార్'కుముందు భారత ప్రధాని ఇందిరాగాంధి, మార్గరెట్

ధాచర్‌ను సంప్రదించారని పత్రికా కథనం. ఈ సందర్భంగా స్వంత అంగరక్షకుల చేతిలో ఇందిరాగాంధీ తుపాకి కాల్పులవల్ల చనిపోయిన తేదీ సైతం 31-10-1984.

22-10-1114 లో పుట్టిన ఖగోళ శాస్త్రవేత్త భాస్కరాచార్యుడికి హేట్సప్ చెప్పాల్సిందే. ఏ ఖగోళ పరికరాలు అందుబాటులో లేని అప్పటి రోజుల్లో సూర్యుడి చుట్టూ భూమి తిరిగే కాలాన్ని కరెక్ట్‌గా చెప్పి పాశ్చాతుల్ని ఆశ్చర్యంలో ముంచాడు. జ్యోతిష రారాజు 'కీరో' సైతం తన పుస్తకాల్లో అభినందనా పూర్వకంగా ఈవిషయం పేర్కొడం, భారత ఖగోళ శాస్త్రజ్ఞుల్ని ప్రసంశించడం ఒక మేలి మలుపు.

ఆర్థికంగా – జీవిత ప్రారంభదశలో ఆర్థిక విషయాల్లో కష్టాల్ని ఎదుర్కొంటారు. తల్లిదండ్రుల ఆస్తిపాస్తులు పెద్దగావుండవు. లేదా వీరి ప్రతిభ చూపించడానికి అవ కాశం లేని వృత్తుల వల్ల స్వల్ప సంపాదన. ఆ తర్వాత క్రమేపీ అవకాశాలొచ్చి డబ్బు సంపాదిస్తారు. ముఖ్యంగా వీరు యవ్వనం తర్వాత వృద్ధాప్యం కోసం ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. లేనిపక్షంలో ఆ వయస్సులో ఆర్థికలేమి వీరిని కాటేస్తుంది. గ్రాండ్‌గా బ్రతికి దయనీయమైన పరిస్థితిలో మరణించాల్సిన వస్తుంది. మరోఅంశం స్త్రీ ఆకర్షణ. వయసులో సంబంధం లేకుండా అక్రమ సంబంధం ఏర్పడి, దీని ద్వారా సైతం చాలా డబ్బు నష్టపోయే అవకాశం వుంది.

ఆరోగ్యంగా – సహజంగా ఏర్పడే వ్యాధుల కన్నా, ఆకస్మికంగా వచ్చే విపత్తులే అధిక ప్రమాదాన్ని కల్గిస్తాయి. ఆక్సిడెంట్ల వల్ల గాయాలు, తుపాక్లు, మెరుపులు, విమాన ప్రయాణపట్ల జాగ్రత్త అవసరం. పోలీస్, ఆర్మీ శాఖల్లో పనిచేస్తున్న వారికి గన్స్, ఎక్స్‌ప్లోజివ్స్ ద్వారా ప్రమాదం కలిగే సూచన వుంది. కొంతమందికి వంటిట్లో గేస్ సిలండర్ ప్రేలి విపత్తు సంభవించవచ్చు. తస్మాత్ జాగ్రత్!

4,8 సంఖ్యలు జీవితంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. అయినా అనుదిన కార్య క్రమాల్లో ఈ సంఖ్యలు వాడకపోడమే మంచిది. బదులుగా 1,6 సంఖ్యల్ని వాడుకోడం అదృష్టంగా ఉంటుంది.

అక్టోబర్‌లో 5,14,23 బుధ గ్రహ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

బుధ, శుక్ర, శని గ్రహాల కలయిక ఇది. తులారాశి వాయురాశి కావడం వీరికి మరింత అడ్వాంటేజ్ అవుతుంది. బుధుడికి శుక్ర, శనులు స్నేహితులు. ఆ కారణంగా వీరి లైఫ& సరిగ్గా ప్లాన్ చేసుకుంటే అద్భుతంగా ఉంటుంది. ముఖ్యంగా ఏరోనాటికల్ ఫీల్డ్, విమానాల తయారీ, మిసైళ్ల నిర్మాణం, వాయుసేన, నౌకాసేన, మిలట్రీ ఆయుధ రంగాలు కలసి వస్తాయి. కనుక సంబంధిత విద్యార్హత వీరు సముపార్జించుకోవాలి.

స్త్రీలు ఎయిర్ హోస్టస్, ఎయిర్ టికటింగ్, లేడీ విమాన పైలెట్ లాంటి రంగా ల్లోకి నిరభ్యంతరంగా రావొచ్చు. పురుషులు సైతం విమాన చోదకులు కావొచ్చు. ఇక వివిధ ప్రభుత్వోద్యోగాలు ఉండనే ఉన్నాయి.

ఇకనెక్ట్స్ ఆప్షన్ కళారంగం. బుధుడు స్వతహాగా కళాగ్రహం కూడా. 14-10-1927లో పుట్టిన జేమ్స్‌బాండ్ రోజర్‌మూర్ తన జేమ్స్‌బాండ్ చిత్రాల్లో మెరుపువేగం ఫాస్ట్ బాడీ కదలికల్ని ప్రదర్శించాడు. 23-10-1979 లో పుట్టిన హీరో ప్రభాస్ కొన్ని చిత్రాలకే సూపర్ హీరోస్థాయికి చేరుకున్నాడు. శంకర్, జైకిషన్ హిందీ సినీ జంట సంగీత దర్శకుల్లో శంకర్ 3-10-1922లో పుట్టారు.

ప్రేమానురాగాలకు సంబంధించిన అన్నివిషయాల్లోనూ వీరు పరీక్షలను ఎదుర్కొంటారు. తమ జీవితంలో అధికభాగం ఇందుకు త్యాగం చేస్తారు. కారణం తల్లి తండ్రుల్నిగాని అవిటి పిల్లల్నిగాని వీరుచూడాల్సిరావడం. ఇందుకోసం వీరు తమ కోరికల్ని త్యజించాల్సి వస్తుంది. నాకు తెలిసి ఇండియన్ నేవీలో 5 అక్టోబర్ లో పుట్టిన ఒక ఉన్నతోద్యోగికి యుక్తవయస్సు వచ్చిన ఒక అవిటి కూతురుండేది. ఆమెను ఈజీఛైర్‌మీద పార్టీలకు, ఫంక్షన్స్‌లకు, అప్పుడప్పుడు సినిమాలకు తీసుకెళ్తుండే వాడు.ఒకసారి నీవు మంచి జ్యోతిష్కుడవు కదా. ఎందుకు నాకీ పరిస్థితి వచ్చిందని అడిగితే,పూర్వజన్మల కర్మఫలితం అని చెప్పాను. ఈ రాశిలో శని ఉచ్ఛస్థితి ఇలాంటి యోగాల్ని కలిగిస్తుందన్నాను.

అసభ్యత, అమర్యాద వీరు సహించలేరు. కలహాలంటే ఇష్టపడరు. ధనవంతులు, పేదలు అన్న తారతమ్యాలు పాటించరు. ఎవరితోనైనా ఇట్టే కలిసిపోయే ప్రెండ్లీ నేచర్. కటికనేల, హంసతూలికా తల్పంపై ఒకేలా నిద్రించగలరు. డబ్బుపట్ల పెద్దగా ఆసక్తి లేకపోయినా, భవిష్యత్తుపట్ల ఆందోళన ఎక్కువ. వృద్ధాప్యం కోసం అన్ని విధాలా జాగ్రత్త పడతారు.

మంచి సాహిత్య విమర్శకులు లేదా మంచి ప్రూఫ్ రీడర్లు, ఇతరుల నుండి దూరంగా ఉంటూ రచయితగా సమయం కేటాయించకోగలిగితే రచనల్లో కూడా రాణిస్తారు. 14 అక్టోబర్ వారు మరింత యంగ్‌గా కన్పిస్తారు.

ఆర్థికంగా - ఇతరులనుసలహాలివ్వడంలో మంచినేర్పరులు. తాము మాత్రం వాటిని ఆచరించరు. కాని తమ 23వ ఏటనుండి 50 ఏళ్ల వరకు వృత్తి, వ్యాపారాల్లో తెలివితేటలతో డబ్బు సంపాదించగలరు. స్టాక్ ఎక్ఛేంజ్ పెట్టుబడుల విషయంలో మంచి ఐడియాలుంటాయి. ఉదారగుణం మరీ ఎక్కువైతే అంతా రివర్స్ అవుతుంది.

ఆరోగ్యంగా- ప్రతి చిన్న విషయానికి ఇరిటేట్ కావడం. కోపం వచ్చేయడం, వీరిలో హింసాత్మక ధోరణి పెరగడం ఆరోగ్యంపై విషప్రభావం కలిగిస్తుంది. సుదీర్ఘమైన వ్యాధేమీ లేకుండానే జీవితం ఆకస్మికంగా ముగిసిపోయే ప్రమాదంవుంది. నరాల వ్యాధులొస్తాయి.

అక్టోబరులో 6,15,24 శుక్ర గ్రహ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

శుక్రగ్రహం ఇక్కడ శుక్రుడి ఇంటిలో డబల్ ప్రభావం కలిగి వుంటుంది. శుక్రుడితోపాటు శనిగ్రహ ప్రభావం కూడా ఉంటుంది. ఈ గ్రహ కలయికవల్ల

వీరు చాలామంది స్నేహితుల్ని కలిగి వుంటారు. అందరకీ ప్రీతి పాత్రమైన వ్యక్తిగా ఉంటారు. హెల్పింగ్ నేచర్ అధికంగా ఉంటుంది. పెద్దగా డబ్బు ఖర్చు చేస్తూ స్నేహితుల్ని ఎంటర్‌టైన్ చేస్తుంటారు. చిన్న సోర్స్‌నుండి బిగ్ షోచేసే చాతుర్యం ఉంటుంది.

చాలామంది స్త్రీలవిషయంలో, సెక్స్ విషయాల్లో బలహీనులు. వ్యక్తిగత అయస్కాంత శక్తితో పలుకుబడి, ఆకర్షన వారిపై కలిగివుంటారు. చాలాప్రేమ వ్యవ హారాలు నడుపుతారు. రెండు వివాహాలవుతాయి. వివాహేతర సంబంధాలు మరి కొంతమందితో. కాని ఈ విషయాల్లో చేదు అనుభవాలు ఎదురవుతాయి. ఎన్నో నిరాశనిస్పృహల్ని ఎదుర్కొంటారు. అలనాటి ప్రముఖ హిందీ హీరో 6-10-1946లో పుట్టిన వినోద్‌ఖన్నా, ఆచార్య రజనీష్ శిష్యుడిగా చేరాడు. ముక్తి కావాలంటే ముందు కోర్కెలు అణగిపోవాలి అన్న ఆయన బోధనలు ఇతడ్ని ఆకర్షించాయి. ముక్తిపేరిట ఆయన ఆశ్రమంలో యథేచ్ఛగా జరిగిన కామకలాపాల్లో పాల్గొన్నాడు. విదేశాల్లో ఆచార్య రజనీష్ పొందిన పరాభవం. ఆయన మహిళా సెక్రటీ ఆయన గుట్టురట్టు చేసిన తీరు పత్రికల్లో కధనాలుగా వచ్చాయి.

స్వంత ప్రతిభాపాటవాలు, టాలెంట్ వల్ల మంచి పొజిషన్‌లోకి వస్తారు. గొప్ప పదవుల్లో ఉన్నవారిని, ధనాన్ని తమ జీవితంలోకి ఆకర్షిస్తారు. మంచి పార్టీలు ఇవ్వ డంలో దిట్టలు. ఈతకాయ ఇచ్చి తాటికాయ లాగే నయవంచకులు వీరిలో ఉంటారు.

నాకు తెలిసిన 15 అక్టోబర్‌లో పుట్టిన ఒక వ్యక్తి ఒక స్టార్ హోటల్లో మేనేజర్. ఒంటరిగా ఉండేవాడు. స్టార్ హోటల్ ఆరుబయట పార్టీలు పెళ్ళిళ్ళు రాత్రిళ్లు కూడా జరిగేవి. హోటల్ ప్రహారీ గోడను ఆనుకొని ఉన్న ఫేమిలీని (వారు ఈ పార్టీలో జరిగే గొడవ, అదరగొట్టే మ్యూజిక్‌పట్ల పోలీసులకు ఫిర్యాదు చేయకుండా) ముందు జాగ్రత్తగా స్నేహం నటిస్తూ వీరికి తన హోటల్లో ఉచితంగా పార్టీలు ఇస్తుండేవాడు. కొన్నాళ్లకు ఆ ఉద్యోగం మానేసి సివిల్ కంట్రాక్ట్‌లోకి దిగాడు. ఒరిస్సాలో భారీగా ప్రభుత్వ క్వార్టర్స్ కట్టి కంట్రాక్ట్‌ను దక్కించుకొని, వీరి వద్దకు వచ్చి పార్టనర్‌గా చేరమని, కొంత డబ్బు పెట్టమని, భవనాల నిర్మాణపు పనులు తాపీ మేస్త్రీలతో, కూలీలతో చేయించమని,రిక్వెస్ట్ చేస్తూ వారిని స్వంత ఖర్చులతో చెన్నై టూర్ తీసుకెళ్లాడు. దాంతో ఈ ఫేమిలీ ఇతడికి ఫిదా అయిపోయి, లక్షలకొద్ది డబ్బు పెట్టుబడి పెట్టి అగ్రిమెంట్ మీద సంతకం పెట్టారు. ఈ కుటుంబ యజమాని ఒరిస్సాలో కంట్రాక్ట పనులు చేయిస్తుంటే చెక్ ఇతడి చేతికి వస్తుండేది. అక్కడ ఆయన లేబర్ పేమెంట్‌కి డబ్బివ్వకుండా,ఇతడు ఇక్కడ ఆయనింట్లో ప్రత్యక్షమై విందుభోజనాలు వండించు కొని తినేవాడు. ఆ వెంటనే చెన్నైలో ఉన్న తొలిభార్యతో కర్ణాటకలో ఉన్న మలిభార్యతో సరదాగా గడిపేవాడు. రిటన్‌లో మళ్లీ ఇక్కడ హాల్ట్ చేసేవాడు. ఆ యజమాని భార్య అక్కడ లేబర్లు గొడవచేస్తున్నారు. వారికి పేమెంట్ చేయాలి. మీరెళ్లి మా ఆయనకు డబ్బివ్వండి అంటే తన అవసరం తీర్చమన్న బ్లాక్‌మెయిలర్. ఈ కంట్రాక్ట్‌లో ఆ

యజమాని మొత్తం 5 లక్షలు నష్టపోడం నాకు తెలుసు. ఇదొక యదార్ధగాధ. సాహిత్య, సంగీతం, చిత్రలేఖనం, కవితలు, నాటిక, సినీ, టివి రంగాలు, కళాత్మక రంగాలపట్ల మంచి అభిరుచి ఉంటుంది. వీటిని పోషించే వ్యక్తులుగా ఉంటారు. వీరే స్వయంగా ఈ రంగంలోఉంటే అదిరిపోయే విజయాల్ని సాధిస్తారు. తెలుగు చలనచిత్ర పితామహ రఘుపతి వెంకయ్యనాయుడు 15-10-1869లో పుట్టారు. ప్రపంచంలోనే మొదటి టాకీ సినిమా 'ది జాజ్ సింగర్' 6-10-1927లో విడుదలైంది. బాలీవుడ్ శృంగారతార మల్లికా షెరావత్ 24-10-1981లో పుట్టింది. ప్రముఖ అణుశాస్త్రవేత్త, రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం 15-10-1931లోపుట్టారు. పరమ సద్గురువులు షిర్డిసాయిబాబా నిర్యాణం 15-10-1918 విజయదశమి పర్వదినాన.

సైంటిఫిక్, సైన్స్,మిస్సైల్స్, ఏరోనాటిక్స్, స్పేస్ మొ॥ టెక్నికల్ రంగాలు సైతం వీరికి అనువైనవి. అయితే వీరిలో చాలామంది ప్రభుత్వ ఉద్యోగాల్ని మధ్యలో వదిలేసి స్వతంత్ర వృత్తిని చేపట్టి, అందులోనూ సక్సస్ కాలేక, ఆర్ధిక ఇబ్బందులకు లోనవు తారు. హోటళ్ళు, స్టార్ హోటళ్ళు, సారీ షాపింగ్ మాల్స్, గోల్డ్ ఆర్నమెంట్ షాపు, సినిమాహాళ్లు సిడిషాపులాంటి వాటిలో మరికొంతమంది లాభసాటిగా ఉంటారు.

ఆర్ధికంగా- ధనం సంపాదించినా దాన్ని నిలబెట్టుకోగలిగితేనే వృద్ధాప్యం వీరికి వరమవుతుంది. సంపాదన ఉన్నప్పుడే ఇల్లు,బాంకు బ్యాలన్స్, ఆస్తిపాస్తులు ఏర్పర్చు కోవాలి. లేనిపక్షంలో అంతా తల్లక్రిందులవుతుంది.

ఆరోగ్యంగా - త్వరగా కోలుకొనే స్వభావంవల్ల ప్రారంభంలో పెద్దగా అనా రోగ్యాలు రాకపోయినా, పార్టీలవల్ల, లావిష్ తిండివల్ల నడివయస్సులో ఒళ్లోచ్చే ప్రమాదం వుంది. ట్యూమర్స్, హార్ట్ అటాక్ లాంటివి రావొచ్చు.

అక్టోబరు 7,16,25 కేతు గ్రహ సంఖ్యల్లో పుట్టినతేదీ ఫలితాలు

కేతు, శుక్ర, శని, తులారాశి విచిత్ర గ్రహ విచిత్ర కలయిక ఇది. ఈ కలయిక వీరు తమ మెంటల్ బాలన్స్ అదుపులో ఉంచుకో గలిగితే (రిపీట్) ఎలాంటి కెరీర్‌లో నైనా చెప్పుకోవిదంగా రాణించగలరు.

ముఖ్యంగా వీరి ఆలోచనా శక్తే వీరిని ఎలివేట్ చేస్తుంది. కృషిచేస్తే కవిత్వం, సాహిత్యం, చిత్రాలు గీయడం, సంగీతం, సినీరంగాలు వీరికి గొప్పపేరు ప్రఖ్యాతుల్ని తీసుకురాగలరు. అదేసమయంలో పొగడ్తలకు, ప్రశంసలకు వశమై, బ్యాలన్స్ తప్పి, తాను విమర్శలకు అతీతుడననుకోడం ఏమాత్రం మంచిదికాదు.

16-10-1854లో పుట్టిన ప్రఖ్యాత కవి, నాటక రచయిత అస్కార్‌వైల్డ్ వీటికి వశమై పతనం కావడం గమనించాలి. అలాగే 7,25 అక్టోబర్ వారికన్నా 16 అక్టోబర్ వారే ఎక్కువ ప్రాబ్లమ్స్‌లో ఇరుక్కుంటారు. త్వరగా తామున్న లెవల్ నుండి తమకు తోచినది మొండిగా చేసి దెబ్బతింటారు. బాలీవుడ్ డ్రీమ్‌గర్ల్ హేమామాలిని

(16-10-1948) ఒక అవివాహితుడ్ని పెళ్లాడగలగి వుండి కూడా పెళ్లయి, పిల్లలున్న తోటి నటుడు ధర్మేంద్రను వివాహం చేసుకోడం అప్పట్లో పెద్ద సంచలనం.

07 అక్టోబర్‌లో పుట్టినవారు మిగిలినవారి కన్నా మరింత సెన్సిటివ్‌గా ఉంటారు. ఏమైనా 7,16,25 అక్టోబర్‌లో పుట్టినవారు తాము చేసే పనుల్లో అసాధారణం వైపుకే మొగ్గుచూపుతారు. ఇలాంటి 'వి'లక్షణ గుణంవల్ల విమర్శలు, వదంతులు, శత్రుత్వాలు ఎదుర్కొంటారు.

పెళ్లి, బిజినెస్ పార్టనర్‌షిప్ లాంటివి ఎంతో జాగ్రత్త తీసుకుంటే తప్ప సక్సస్ కావు. కారణం చాలామంది తమ భార్యతో ప్రవర్తించే విధానం. తమ ఆలోచనా విధానమే, ప్రవర్తనే కరెక్ట్ అనుకుంటారు తప్ప. అందువల్ల తమ భార్య ఎంత ఇబ్బంది పడుతుందనే విషయం పట్టించుకోరు. ఇలాంటి వైషమ్యాలే చిలికి చిలికి గాలివానై వీరి సంసారంలో కలతలు వస్తాయన్న విషయం గుర్తుంచుకోవాలి.

కేతువు సైతం జలగ్రహం కావడంవల్ల ఇండియన్ నేవీ, మర్చంట్ నేవీ, షిప్పింగ్, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఓఎన్.జి.సి. లాంటి రంగాల్లో ఉద్యోగాలొస్తాయి. కొంతమందికి విదేశాల్లో చదువు, ఉద్యోగం ప్రాప్తిస్తాయి. చేపలు,రొయ్యలు, వాతావరణ శాఖ, వాటి ట్రాన్స్‌పోర్ట్ రంగాలు కొంతమందికి, ఫిషింగ్‌బోట్, మినరల్ వాటర్, కూల్‌డ్రింక్స్, ఇరిగేషన్, ఐస్‌ఫ్యాక్టరీ, ఐస్‌క్రీమ్ లాంటి రంగాలు కొంతమందికి అనువైనవి.

ఈ రాశి, గ్రహ కాంబినేషన్‌లో పుట్టిన స్త్రీలు చాలా అందంగా ఉంటారు. 7-10-1979లోపుట్టిన బాలీవుడ్ తార యుక్తాముఖి ప్రపంచ అందాల సుందరి. తెలుగు సినీ సంగీత దర్శకుడు టివిరాజు 25-10-1918లో పుట్టారు.

16-10-2003లో పుట్టిన అవిభక్త కవలలు వీణ వాణి పేర్లు కూడా రాహు, సంఖ్యలోనే ఉండడం దురదృష్టం. వీరి శస్త్రచికిత్స ఆలస్యం కావడానికి కారణం ఈ రాశిలో శని ప్రభావం.

ఆర్థికంగా-ఎన్నో ఎత్తుపల్లాల్ని చవిచూస్తారు. కొన్ని సందర్భాల్లో ధనవంతులు, మరికొన్ని సందర్భాల్లో పూర్తిగా వ్యతిరేకం. స్పెక్యులేషన్ లాభించదు.మోసగాళ్ల చేతిలో సులువుగా డబ్బు నష్టపోతారు. ప్రయివేట్ వ్యక్తుల వద్దకట్టే చీటీ డబ్బు వారు చేసే ఛీటింగ్‌వల్ల చేతికి రాకపోవచ్చు. తక్కువ వడ్డీ వచ్చినా గవర్నమెంట్ బాంకుల్లో డబ్బు దాచుకోడం క్షేమం.

ఆరోగ్యంగా - విచిత్రంగా ఫుడ్ పాయిజనింగ్‌తో బాధపడతారు. ఆక్సిడెంటల్‌గా అలాంటి తిండే వీరిముందుకు రావడం లేదా వీరే దాన్ని అజాగ్రత్తగా తీసుకోడం, ఇది కేతుగ్రహ ప్రభావం. కేతుగ్రహం బేసిగ్గా సర్పగ్రహమని మైండ్‌లో ఉంచుకోవాలి. ఇంకా కిడ్నీ, లివర్, అపెండిక్స్ లాంటి వాటితో బాధపడే అవకాశం వుంది. అయితే అతిగా ఒళ్లు లేదా బక్కపలచగా ఒళ్లు ఉంటుంది.

అక్టోబర్‌లో 8,17,26 శని గ్రహ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

శని, శుక్ర, గ్రహప్రభావం తులారాశిలో కొంత కర్మభూయిష్టంగా ఉంటుంది. తులారాశిలో శని ఉచ్చస్థితి అంటే డబల్ శని ప్రభావంలోకి రావడమే. తులారాశి అధిపతి శుక్రుడు, శనికి మిత్రుడు. ఈ కారణంగా వీరి జీవితం శుభాశుభ మిశ్ర మంగా ఉంటుంది. జీవితంలో వీరు వేసే ప్రతిస్టెప్ ఆచి,తూచి వెయ్యాల్సి ఉంటుంది.

పుట్టుకతో ధనవంతులైతే తప్ప చాలా కష్టపడాల్సి వస్తుంది. ఆ కష్టంలోనే తన మార్గాన్ని నిర్మించుకోవాల్సి వస్తుంది. వీరిలో కొంతమంది మంచి డాక్టర్లు, సైంటిస్ట్‌లు, లాయర్లు ప్రభుత్వ ఉద్యోగులు అవుతారు. మరికొంత మంది సినీ రంగంలో ప్రకాశిస్తారు. స్త్రీలు మంచి పుస్తక ప్రియులుగా ఉంటారు. దీక్షగా, గాఢంగా, లోతుగా పుస్తకాలు చదువుతారు. ఇందువల్ల వీరి నాలెడ్జ్ పరిధి పెరుగుతుంది. ఎన్నో విషయాలు మీద అవగాహన ఏర్పడుతుంది.

ఈ బర్త్ కాంబినేషన్ స్త్రీ పురుషుల్లో చాలామంది తరచు సాంఘిక సమస్యల మీద రచనలు చేసే రచయితలు, పేద ప్రజల అభ్యున్నతికై రాజకీయ ప్రశ్నలు అను సంధించే ఆసక్తి పరులు, లేదా ప్రజా హితానికి, మంచికి మనసుపెట్టి పనిచేసేవారు అయ్యే అవకాశం వుంది. ఏమైనా వీరు కష్టమైన కెరీర్ ఎంచుకొని తమ అభిప్రాయా లపై గొప్ప వ్యతిరేకతను ఎదుర్కొంటారు. ఇలాంటి వారు న్యూస్ ఛానల్స్‌లో రిపోర్టర్లు, ఏంకర్లు అవుతారు. పత్రికల్లో విలేఖరులు, న్యూస్ ప్రమోటర్స్ కావొచ్చు.

వీరిలో చాలామంది ధనవంతులైతే ప్రజోపకార్యాలు చేస్తారు. అసుపత్రి నిర్మా ణం, సైంటిఫిక్ రీసెర్చ్, ధార్మిక సంస్థల లాంటి వాటికి విరాళాలిస్తారు.

ఈ రాశిలో శని పెట్టే పరీక్షలు అనంతం. కొంతమంది తమ ప్రియతముల్ని కోల్పోతారు. తల్లి,తండ్రి, లేదా తాము ప్రేమించే దగ్గర బంధువుల్ని నష్టపోడంగాని, కుటుంబ వ్యవహారాల్లో మనస్తాపానికి గురవ్వడంగాని జరిగే అవకాశం ఉంది.

కొంతమంది తరచుగా మంచి ఉన్నత స్థితికి ఎదిగే అవకాశముంది. అయితే పెద్ద వయసులో అన్నీ వారినుండి జారిపోతాయి. వారిపై అపనిందలు, చెడు ప్రచా రాలు జరుగుతాయి. మరికొంతమంది ఉద్యోగులు గానే జీవించాల్సి ఉంటుంది. వారిలో ఉన్నతస్థాయికి ఏ కొద్దిమందో వెళతారు. అందువల్ల మిగిలినవారు సంతోషం లేని జీవితం గడపాల్సి వస్తుంది. వీరిది రిజర్వ్‌డ్ మనస్తత్వం కావడంవల్ల చాలినంత మేరకు తమని తాము డిఫెండ్ చేసుకోలేరు. ఈ రాశిలో సూర్యనీచస్థితి వల్ల ఉద్యోగ స్తులు వారి సుపీరియర్స్ నుండి కంటాక్ట్స్ బ్రేక్ కావడం, హర్స్ (క్రూరమైన) ట్రీట్ మెంట్‌కు గురికావడం లాంటివి అనుభవించాల్సి వస్తుంది.

ఈ కాంబినేషన్‌లో పుట్టిన యువతీ యువకులు చాలామంది తొందరపడి ప్రేమించి పెళ్లి చేసుకుంటే అది వికటించి, విడిపోయి, వారు రెండో పెళ్లి చేసుకొనే పరిస్థితులొస్తాయి. వీరి ప్రేమ వ్యవహారాల్ని తల్లిదండ్రులు వ్యతిరేకిస్తారు. మరికొందరు

స్త్రీలకు గర్భధారణ, సరోగసీ, ప్రసవంలో చనిపోడం లాంటి సమస్యలొస్తాయి. 17-10-1955లో పుట్టిన ప్రముఖ హిందీ సినీనటి స్మితాపాటిల్ (సినీనటుడు రాజ్ బబ్బర్‌భార్య) పురిట్లోనే బిడ్డను ప్రసవించి మరణించడం అత్యంత విషాదం.

ఈ కాంబినేషన్లో పుట్టిన సినీరంగానికి చెందిన వారి పరిస్థితి, కొన్ని ఇబ్బందు లెదురైనా శుక్రగ్రహం అనుకూల ఫలితాలవల్ల బాగుంటుంది. మంచులక్ష్మి (8-10-1977) నిత్యామీనన్ (08అక్టోబర్) దర్శకుడు మారుతి (08అక్టోబర్) గతంలో హిందీ హీరో రాజ్‌కుమార్ (08అక్టోబర్) గత తెలుగు కేరెక్టర్ నటుడు డా. ప్రభాకరరెడ్డి (8-10-1935) మొన్నటి 'పాండవులు పాండవులు తుమ్మెద' చిత్రంలో నటించిన రవీనాటాండన్ (26-10-1974)లో పుట్టారు.

ప్రముఖ క్రికెటర్ అనిల్‌కుంబ్లే 17-10-1970లో జన్మించారు.

ఆర్థికంగా-పూర్వీకులిచ్చిన ఆస్తిపాస్తులుంటేనే తప్ప అదృష్టవంతులు కారు. ఒకవేళ ధనం సంపాదించినా ఎన్నో అవసరాలు రావడంవల్ల త్వరగా ఖర్చయి పోతుంది. అయితే భవిష్యత్తుపై వీరికి ఆందోళన అధికం. వీరు జీవితంలో ఒంటరి వారైనప్పుడు డబ్బును ఇంట్లోనూ పెరట్లోనూ వింత వింత ప్రదేశాల్లో దాచుకోడం, అది పోవడమో లేదా దొంగతనం చేయడమో జరుగుతుంది. అయినా వృద్ధాప్యం కోసం వీరు డబ్బు దాచుకొని తీరాలి. స్పెక్యులేషన్, జూదం, పనికిరావు. డాక్టర్లు, సైంటిస్ట్‌లు, లాయర్లు వారు చేసిన పనికి తగిన ప్రతిఫలం పొందడం కష్టం.

ఆరోగ్యంగా- తమకు జరిగిన అన్యాయం వల్ల మానసికగంగా కృంగిపోయి, దాని గురించి పదే పదే ఆలోచించడంవల్ల మానసిక వ్యాధులొస్తాయి. అజీర్ణం, మలబద్ధకం, సరిగ్గా పనిచేయని కాలేయం, తీవ్రమైన తలనొప్పి వచ్చే అవకాశం వుంది. వీరికి అవుట్‌డోర్ జీవితం మంచిది. ఎక్కువ శరీర వ్యాయామం చేయాలి. మితాహారం, కూరగాయలు, పళ్లు అధికంగా తీసుకోవాలి. మాంసాహారం తగ్గించాలి.

4,8, సంఖ్యలు ప్రభావితం చేస్తాయి. ముఖ్య సంఘటనలు జరుగుతాయి. కాని వీరు 6,5 సంఖ్యల్ని అడాప్ట్ చేసుకోవాలి. ముఖ్యమైన పనులు ఆ రోజుల్లో చేయాలి.

అక్టోబర్‌లో 9,28,27 కుజగ్రహ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

కుజ, శుక్ర, శని, గ్రహాల విచిత్ర కలయిక ఇది. తులారాశి శుక్రుడు కుజుడితో న్యూట్రల్‌గానూ, శని శత్రుభావంతో ఉంటాడు. వీరికి జీవితంలో వృత్తిలో కుజుడి లక్షనాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఈ కారణంగా వీరికి దూకుడు స్వభావం, తొందర పాటుతనం ఉంటాయి.వాదించడమంటే ప్రీతి. మిమ్మిల్ని మీరు సపోర్ట్ చేసుకునే క్రమంలో చాలామంది వ్యతిరేకుల్ని, శత్రువుల్ని సృష్టించుకుంటారు. కనుక వీరు తమ ఆలోచనా విధానాన్ని కంట్రోల్ చేసుకొని, డిప్లొమేటిక్ పద్ధతిలో నొప్పింపక, తానొవ్వక అన్న రీతిలో ముందుకెళ్తే మంచిది. మీలో ఉన్న ప్రతిభా విశేషాలు ఒక

విజయవంతమైన లాయర్ని చేసినా, వ్యతిరేక విమర్శల్ని ఎదుర్కొని వృత్తిని సైతం కష్టతరంగా మార్చుకొనే అవకాశం వుంది.

ఒక వైద్య సర్జన్‌గా కుజుడి దయవల్ల ఆపరేషన్లు నైపుణ్యంగా, వేగంగా చేయ గలరు. సైన్స్‌లో కొత్త పరిశోధనలు కొనసాగించగలరు. మీ మైండ్‌షార్ప్‌గా ఉంటుంది. అయితే మీ భావాల మీద మీరు కడదాకా గట్టిగా నిలబడ్డమే ఇతరులకు నచ్చదు. వ్యాపారం చెయ్యడంలో ధైర్యసాహసాల్ని ప్రదర్శిస్తారు. పోటిదార్లకు గట్టి పోటీనిస్తారు.

సంస్థల నిర్వాహణలో ఉద్యోగులనుండి వ్యతిరేకత ఉంటుంది. వారు సమ్మెలు చేస్తారు. వీరిపై హింసాత్మక ఎటాక్స్ ఉంటాయి. ఇంతకన్నా ప్రభుత్వ ఉద్యోగం మీకు మేలు చేస్తుంది. పోలీస్, ఆర్మీ, సెక్యూటిరీ రంగాల్లో మంచి పొజిషన్లు సాధిస్తారు.

స్త్రీలంటే చాలామందికి ప్రత్యేక ఆసక్తి, ఆకర్షణ, కాని ప్రేమలో చిక్కుల్ని, సమస్యల్ని ఎదుర్కొంటారు. తొందరపడే స్వభావంవల్ల త్వరగా పెళ్లి చేసుకొని, లైఫ్ పార్టనర్‌తో సరిపడక గొడవలు పడతారు. ఈ కాంబినేషన్‌లో పుట్టిన స్త్రీలైనా ఇదే పరిస్థితి. అయితే గొప్ప రిలీఫ్ తమ పిల్లల నుండి గొప్ప ఓదార్పును పొందగలరు.

వీరిలో ఉండే స్త్రీ ఆకర్షణ ఒక్కోసారి వెర్రితలలు వేస్తుంది. దొరికినంత మంది పరాయి స్త్రీలతో వ్యవహారాలు పెట్టుకుంటారు. అలా చేయడం హీరోయిజం అనుకునే వారు కూడా ఉన్నారు. వీరి భార్యను ఈ విషయం తెలిస్తే మాత్రం ఇంటిలో రణ రంగమే. ఇలాంటి ప్రవృత్తిని వీరు అదుపులో పెట్టుకోవాలి.

సినీరంగం మరో కలిసొచ్చే అంశం. 9-10--974లో పుట్టిన ప్రముఖ దర్శ కుడు వివి వినాయక్, 18-10-1978లో పుట్టిన సాటి నటుడు సూర్యను ప్రేమించి పెళ్ళిచేసుకున్న జ్యోతిక, 18 అక్టోబర్‌లో పుట్టిన హీందీ నటుడు ఓంపురి 27-10-1954లో పుట్టిన, ప్రముఖ హిందీ గాయని భర్తను కోల్పోయిన అనురాధ పడ్వాల్, ఈ రంగంలో విజేతలయ్యారు.

రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ 27-10-1920లోనూ, ప్రముఖ క్రికెటర్ ఇర్ఫాన్ ఖాన్ పఠాన్ 27-10-1984లోనూ జన్మించారు.

ఆర్థికంగా- డబ్బు సంపాదించడంలో విజయం సాధిస్తారు. ఉన్నత పదవి అధికారం చేజిక్కించుకొనే అవకాశం ఉన్నప్పటికీ, తొందరపాటు స్వభావం, త్వరగా వచ్చేకోసం, డిప్లమసీ కొరవడ్డం కారణంగా ఎక్కువమంది నష్టపోయే అవకాశముంది.

ఆరోగ్యంగా-చిన్నతనంలో సన్నగా డెలికేట్‌గా ఉంటారు. జ్వరాలు, గేస్టిక్ ట్రబుల్స్‌కు లోనవుతారు. రక్తంలో మంటవల్ల అల్సర్లు,పుళ్లు, బాయిల్స్ ఏర్పడినా యుక్తవయసు నుండి సర్దుకుంటాయి. అగ్నిప్రమాదం, ఆక్సిడెంట్లు, గొడవలు, దాడి, లాంటి వల్ల ప్రమాదం. వివిధ శరీరభాగాలమీద దెబ్బలు తగులుతాయి. 9,6 సంఖ్యలు మంచివి.

నవంబర్ నెల (వృశ్చికరాశి)(కారకత్వం:మేధావివర్గం,బహుభార్యత్వం)

వృశ్చికం అంటే తేలు. ఇది సాధారణంగా మనుషుల కంటపడదు. కొండలలో రాళ్ళమధ్య, నిర్మానుష్యమైన ప్రదేశాల్లో దాగి ఉంటుంది. అధికశాతం తన దారిన వెళ్లిపోతుంది. దీనికి ఎటాకింగ్ గుణం తక్కువ. ఎవ్వరికీ హాని చెయ్యాలనుకోదు. కాని దాని జోలికి వచ్చినా, హింసించినా, చంపాలనుకున్నా తిరగబడుతుంది.తన కొండితో కాటువస్తుంది. ఈ కొండిలోఉన్న విషం ఒక్కోసారి ప్రాణాంతకం కావొచ్చు. అయితే వీరిది గరుడపక్షి (ఈగిల్) దృష్టిగా చెప్పబడింది. అంటే అభివృద్ధివైపు ఖచ్చితంగా చూస్తారు. వీరి బిగినింగ్ ఏమైనా కావొచ్చు. వ్యక్తిగత కష్టాలు ఎన్నైనా ఉండొచ్చు. కాని ఏ రంగంలోనైనా వీరు రీచ్ అయ్యే స్థాయి అల్టిమేట్‌గా చాలా గొప్పదై ఉంటుంది. అలాంటి టార్గెట్స్ వీరు పెట్టుకోవాలి. దానికోసం నిరంతర ప్రయత్నం చేయాలి. కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు కదా! ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ లెన్నో ఉన్నాయి. ముఖ్యంగా ఇది మేధావుల రాశి.

వృశ్చికరాశి కుజగ్రహం రెండో ఇల్లు. మొదటి ఇల్లు అగ్నితత్వం అయితే ఈ రెండో ఇల్లు జలతత్వం గలది. అగ్ని, జలం పరస్పర విరుద్ధమైనవి. అగ్నిజలాన్ని వేడిక్కిస్తుంది. అందుకేనేమో ఈ రాశివారికిన్ని కష్టాలు. ఈ రాశిలో ప్రేమ, దాంపత్య కారకుడైన చంద్రుడిది నీచస్థితి కావడంవల్ల, భార్యాభర్తల మధ్య వైషమ్యాలు, అసంతృప్తి అనారోగ్యం, అధికపెళ్ళిళ్ళు చాలామంది అనుభవిస్తారు. ఈ చంద్ర నీచస్థితి వల్ల పురుషులకు తల్లి, అక్కాచెల్లెళ్లు, కన్నకూతుర్లు, అలాగే స్త్రీలకు అత్త, ఆడపడుచులు శత్రువులయ్యే ప్రమాదం వుంది. కొంతమందికి ఎక్టోపెగ్నెన్సీ. సంతానం ఉండదు. రాహువుది కూడా నీచస్థితి అని చెప్పబడింది. భక్తి, ఆధ్యాత్మిక దృష్టి, సన్యాసయోగం లాంటివి ఇచ్చే కేతువుది ఉచ్ఛస్థితి. అదే కేతువు నెగిటివ్ భావంలో స్త్రీలతో సమస్యలు, సుఖంలేని సంబంధాలు, వ్యసనాలు, ప్రత్యక్ష, పరోక్ష గుప్త శత్రువుల బాధలు ఇస్తాడు. కొంతమందికి తల్లిప్రేమ, లేదా తండ్రి ప్రేమ లభించదు.

వీరికి మొహమాటం, భావావేశం ఎక్కువ. ఎదుటివారి దోషాలు తెలిసినా మొహంమీద చెప్పి ఖండించలేరు. ప్రారంభంలో సౌమ్యులు, శుద్ధ హృదయులుగా ఉన్నా మధ్యవయసు నుండి వేరు చైతన్యాన్ని పొంది, వ్యతిరేక దిశలో నడుస్తారు. ఉద్యోగులుగా, జ్యోతిష్కులుగా, రాజకీయ నాయకులుగా, విద్యావేత్తలుగా,సినీరంగంలో ప్రముఖులుగా వీరు ఖచ్చితంగా ప్రకాశిస్తారు. వైద్యరంగం, రక్షణరంగం, సైంటిఫిక్ రంగాలతో తమ ప్రతిభ కనబరుస్తారు. అధిక సెన్సటివ్ మనస్తత్వాన్ని వీరు విడనాడాలి. ఎదుటివారి ఛాలెంజ్‌ను స్పోర్టివ్ స్పిరిట్‌తో స్వీకరించాలి. అంతే వీరిలో ఉన్న అంతర్గత శక్తులు నిద్రలేస్తాయి. విపరీతంగా శ్రమించి, తగిన విజ్ఞాన సాధనతో తమను ఛాలెంజ్ చేసిన వారికన్నా మిన్నగా ఎదిగి చూపిస్తారు. విషమ పిరిస్థితుల్లో కూడా తొణకరు. ఇదో టిపికల్ స్కార్పియన్ల క్వాలిటి.

చాలామంది స్త్రీలు ఏదో కారణంవల్ల వీరి జీవితంలోకి వస్తారు. కుటుంబలోని స్త్రీలవల్ల చాలామందికి సమస్యలు తప్ప ప్రయోజనం ఉండదు. వీరివల్ల వారికి లబ్ధి, ఫలితంగా వీరిపట్ల కృతఘ్నత, పరాయిస్త్రీలవల్ల చాలామందికి అల్టిమేట్‌గా చెడే జరుగుతుంది. ఇలాంటి విషయాల్లో వీరు వివేకంతో జాగరూకులై ఉండాలి. ఎవర్నీ గుడ్డిగా నమ్మకూడదు.

రాజకీయంగా భారత తొలి ప్రధాని నెహ్రూ (14-11-1889) వారి తనయ భారత తొలి మహిళాప్రధాని ఇందిరాగాంధి (19-11-1917), బ్రిటిష్ యువరాజు ప్రిన్స్ ఛార్లెస్ (14-11-1489) లాంటి లబ్ధ ప్రతిష్టలు జన్మించారు. తమతమ రంగాల్లో అత్యుత్తమ విజయాలు సాధించారు. కాని వ్యక్తిగత జీవితంలో నెహ్రూ తన భార్య కమలా నెహ్రూను, ఇందిరాగాంధి తన భర్త ఫిరోజ్‌గాంధిని, ఛార్లెస్ తన భార్య లేడీ డయానాను కోల్పోడం ఆశ్చర్యం. ఇందిరాగాంధి స్వంత అంగరక్షకుల చేతిలో ప్రాణాలు కోల్పోయారు. రాజకీయ కురువృద్ధులు ఎల్‌కె. అద్వానీ (8-11-1927) ప్రస్తుత ఎన్.డి.ఎ రధసారధి కానున్నారు.

సినీరంగంగా ఒక అద్భుత సినీ హీరోగా కమల్‌హాసన్ (7-11-1954)ను పేర్కొంటారు. దశవతారం చిత్రంలో ఒకదానికొకటి సంబంధంలేని పది విభిన్న, వెరైటీ పాత్రల్ని పోషించి మెప్పించడం ఆయనకే చెల్లింది. సినీరంగంలో గొప్ప విజయాల్ని సాధించిన ఈ కృషీవలుడు. వ్యక్తిగత జీవితంలో చాలా కష్టాల్ని అనుభవించాడు.తొలి భార్య ప్రముఖ సాంప్రదాయ నృత్య కళాకారిణి వాణీగణపతితో, మలి భార్య ప్రముఖ హిందీ సినీనటి సారికతో ఆయన వివాహం కలిసిరాలేదు. పెళ్లి తనకు కలసిరాదని సినీనటి గౌతమితో సహజీవనం.

ప్రస్తుతం సినీహీరోయిన్స్ అనుష్క (07-11-1981) ఇలియానా (1-11-1987) ఐశ్వర్యారాయ్ (1-11-1973) లాంటివారు టాప్ పొజిషన్లో ఉన్నారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ (07-11-1972) దర్శకుడిగా కూడా తన సత్తాను నిరూపించుకున్నారు. బాలీవుడ్ బాద్‌షా షారూఖ్‌ఖాన్ (2-11-1965) విజయజైత్రయాత్ర గురించి చెప్పక్కరలేదు. ఒక హీరోగానే కాకుండా చిత్ర నిర్మాతగా కూడా సక్సస్‌పుల్, రీసెంట్ సినిమా చెన్నై ఎక్స్‌ప్రెస్ భారీ లాభాల్ని ఇచ్చింది. 16-11-1923లో పుట్టిన అలనాటి జానపద హీరో కత్తుల కాంతారావు సొంతంగా చిత్రాలుతీసి, భారీగా నష్టపోయి, ఆర్థిక సమస్యలతో చనిపోయారు. 16-11-1936 లో పుట్టిన రామోజీరావుగారి సక్సస్ అనూహ్యం, అనితరసాధ్యం. రామోజీ ఫిల్మ్‌సిటీ స్టూడియో ద్వారా మనవారి ఖ్యాతిని అంతర్జాతీయంగా నుమడింప చేసారు. యువ హీరోలు మంచువిష్ణు (23-11-1981) నాగచైతన్య (23-11-1986) వెండితెర మీద ప్రకాశిస్తున్నారు. కంగ్రాట్స్ టు దిస్ యంగ్ హీరోస్.

ఆధ్యాత్మికంగా - 23-11-1926లో జన్మించిన ప్రముఖ ఆధ్యాత్మిక సద్గురువు సత్యసాయిబాబా నేటికి అశేష భక్తుల హృదయంలో కొలువై ఉన్నారు. 8-11-1470

లో పుట్టిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు గురునానక్, 17-11-1878లో జన్మించిన భక్తాగ్రేస్వరులు కావ్యకంఠ గణపతి (వీరు రమణమహర్షి శిష్యులుకూడా) లాంటి వారెందరో.

జ్యోతిషంగా-ప్రపంచాన్ని తన జ్యోతిష ప్రతిభతో ఉర్రూతలూగించిన గొప్ప జ్యోతిష రారాజు కౌంట్‌లూయిస్ హేమన్ (మార్చుకున్న పేరు కీరో) 1-11-1866లో పుట్టి దేశవిదేశాల్లో ఎంతోమందికి అస్ట్రాజికల్ గైడ్ అయ్యారు. ప్రస్తుతం, మనముందుకు, వచ్చి అదృష్ట ప్రభంజనాన్ని మీడియా రూపంగా సమర్ధంగా తెలియచేస్తున్న 'న్యూమరాలజీ' ఆద్యుల్లో పైథాగరస్ తర్వాత పందొమ్మిదో శతాబ్దంలో ఈ రంగంలో అత్యద్భుతంగా మెరిసిన జ్యోతిష తార. సంఖ్యాశాస్త్రం, జ్యోతిషం. హస్త సాముద్రికం, సంబంధిత పుస్తక రచనలో గొప్ప లబ్ధ ప్రతిష్టులు. 'కీరో' ప్రభావంలేని న్యూమరాల జిస్ట్‌లు లేరనడం అతిశయోక్తికాదు. ఇంకా ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా జీవించి వున్న సమయంలో వారికి జ్యోతిష సలహాల నిచ్చిన ఆయన మంత్రివర్గ సభ్యుడు బివి మోహన్‌రెడ్డి (2నవంబర్) ప్రముఖ సాంప్రదాయ జ్యోతిషవేత్త. శతాబ్ది పంచాంగకర్త చిత్రాల గురుమూర్తి సిద్ధాంతి (2నవంబర్) న్యూమరాలజీపై అద్భుతమైన మూడు సూపర్‌హిట్ పుస్తకాలు వ్రాసిన, మనిషి పుట్టిన తేదీలపై రీసెర్చ్ చేస్తున్న ప్రముఖ న్యూమరాలజిస్ట్ ఈ పుస్తక రచయిత సాయి గణపతిరెడ్డి (20 నవంబర్) లాంటి చాలామంది జ్యోతిష రంగంలో ప్రకాశిస్తున్నారు.

ఇండియన్ నేవీ, ఆర్మీ, పోలీస్ రంగాలు, వీరికి కలిసొస్తాయి. నేవల్,మిలట్రీ పోలీస్, సిఐడి, సిబిఐ, సిట్, రహస్య దర్యాప్తు సంస్థలలో అధికంగా నియమించబడి రాణిస్తారు. గూఢచార్యం నిర్వహించబడంలో సిద్ధ హస్తులు.

అధిక వివాహాలు- అన్ని రాశుల కన్నా వృశ్చికరాశిలోనే అధిక వివాహాలు నా పరిశోధనలో గమనించాను. దానికి తగిన కారణాలూ అన్వేషించి తెలుసుకున్నాను. ఇవి కొంతమేరకు అరికట్టదగినవే. అయితే కొంత అవగాహన వివాహానికి ముందే ఏర్పరుచుకోడం తప్పనిసరి. లేనిపక్షంలో సంబంధిత సమస్యలు తప్పవు.

(ఎ) 19-11-1951లో పుట్టిన అలనాటి అందాల హీరోయిన్ జీనత్ ఆమన్‌ను రెండు వివాహాలు. జర్మనీకి చెందిన హింజ్, హిందీ నటుడు మజర్‌ఖాన్ ఆమె భర్తలు. మజర్‌ఖాన్ ఇటీవల మరణించాడు.

(బి) 20-11-1750లో పుట్టిన మైసూరు సింహం, రాజు టిప్పు సుల్తాన్‌కు నలుగురు భార్యలు. 16 కొడుకులు, 8 మంది కూతుళ్లు.

(సి) 3-11-1933లో పుట్టిన ఎకానమిక్స్ మేధావి, లెక్చరర్, అమర్త్యాసేన్ ప్రతిభకు ప్రతిష్టాత్మక నోబుల్ బహుమతి రావడం గర్వకారణం. వ్యక్తిగత జీవితంలో 3 పెళ్లిళ్లు.నవనీత దేవ్‌సేన్, ఈ వాకలోమి, ఇమ్మాజార్జినా అనేది ఇంటర్నెట్ కథనం.

(డి) 4-11-1618లో పుట్టిన చివరి మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్‌కు నలుగురు భార్యలు. దిల్‌రస్ భాను బేగం, సవాబ్‌రోజ్ భాయ్‌బేగం, ఔరంగబాది మహల్, ఉదయపురి మహల్ వారిపేర్లని ఇంటర్నెట్ కథాంశం.

(ఇ) 14-11-1948లో పుట్టిన బ్రిటిష్ యువరాజు ప్రిన్స్ చార్లెస్‌కు రెండు పెళ్ళిళ్లు. లేడీ డయానా తొలిభార్యకాగా, లేడీ కెమిల్లా రెండోభార్య.

(ఎఫ్) 24-11-1542లో పుట్టిన మొగల్ చక్రవర్తి అక్బర్‌కు బహు భార్యలు. 6-11-1980లో పుట్టిన ఒక ప్రముఖతెలుగు టివి. లేడి ఏంకర్‌కు రెండు వివాహాలు.

(జి) 7-11-1954లో పుట్టిన ప్రముఖ హీరో కమల్‌హాసన్‌కు రెండు వివాహాలు 16-11-1923లో పుట్టిన జానపద హీరో కాంతారావుకు కూడా రెండు వివాహాలే.

(హెచ్) 17-11-1920లో పుట్టిన ప్రముఖ తమిళ హీరో జెమినీ గణేశన్ రూపంలో ఒరిజనల్‌గా చాలా అందగాడు. అతడి తమిళ సినిమాలు నేను కొన్ని చూసాను. ఆయనకు తొలిసారి గాత్రదానం చేసిన గాయకుడు పి.బి.శ్రీనివాస్ ఆ తర్వాత దక్షిణాది భాషల్లో సూపర్‌హిట్ పాటలు పాడారు. 'పావై మన్నిప్పు' (తెలుగు అనువాద చిత్రం పాపపరిహారం)లో ఆ పాట "కాళింగవిల్ అవళ్ వసంతం" (తెలుగులో లోకానికే నవవసంతం) దీని అసలు అర్థం కాలాలలో ఆమె వసంతం. జెమిని గణేశన్ ఉదంతం విచిత్రం. ఆయనకు 4 పెళ్లిళ్లు జరగడం అనూహ్యం. డాక్టర్ కావాలనే ఆయన కోరికను మెడికల్ కాలేజీలో ఉద్యోగం చేస్తున్న ఒక వ్యక్తి తన కుమార్తె అలమేలును చేసుకుంటే ఇప్పిస్తానన్నాడు. దాంతో ఆయన అలమేలును చేసుకున్నాడు. కాని మెడికల్ సీటుమాత్రం దొరకలేదు. సినిమాల్లోకి వచ్చాక ఆనాటి సినీతార పుష్పవల్లి రెండోపెళ్లి చేసుకున్నాడు. అయితే ఆయన అత్యధిక సిని మాలు ప్రముఖ హీరోయిన్ సావిత్రితో చేయడంవల్ల సావిత్రి ఆయన్ని ప్రేమించి రహస్య వివాహం చేసుకుని, దాన్ని రెండేళ్లవరకు బయటపెట్టలేదు. కాని ఆ వివాహం చివరకు ఆమె మరణానికే దారితీసింది. చివరి విచిత్రం ఏమిటంటే తన '78'ఏళ్ల వృద్ధాప్యంలో ఆయన'36'ఏళ్ళ 'జూలియానా'ను నాల్గోపెళ్లి చేసుకున్నాడు. రుద్రవీణలో చిరంజీవి తండ్రిగా, భామనే సత్యభామనే చిత్రంలో (కమల్‌హాసన్ ఆడవేషం) అతడి భార్య మీనా తండ్రిగా జెమినీ గణేశన్ నటించి ఇటీవల మరణిం చారు.

(జె) 18-11-1901లో పుట్టిన అలనాటి సినీహీరో, నిర్మాత, దర్శకుడు, శాస్త్రీయ నృత్యకళాకారుడు వి.శాంతారాం సూపర్‌హిట్ చిత్రం "ఝనక్‌ఝనక్ పాయల్ భాజే' ఈ చిత్ర హీరోయిన్ ప్రముఖ నృత్యతార సంధ్య శాంతారం ఆయన మూడో భార్య. సినిమా నటీమణులు విమల, జయశ్రీ తొలి, మలి భార్యలు.

ఇలా ఈ రాశిలో 1-9 ప్రతి సంఖ్యలో పుట్టినవారి అధిక పెళ్లిళ్ల విషయం నేను ఎంతో పరిశోధించి, విషయసేకరణచేసి మరీ పాఠకులకు అందించాను. నాలెడ్జె ఈజ్ పవర్ కనుక. ఇలాంటి విషయాలు ఇంతవరకు వచ్చిన ఏ సంఖ్యా

శాస్త్రం పుస్తకంలోనూ లేవు. ఇదో చక్కని విదేశ ప్రయాణ రాశి. నవంబర్‌లో పుట్టిన నేను బాల్యం నుండి నా 15ఏళ్ల వయసు వరకు విదేశాల్లో ఉన్నాను. చాలామంది చదువునిమిత్తం ఉద్యోగం నిమిత్తం విదేశాలకు వెళ్తారు. అక్కడే నివసిస్తారు.

నవంబర్‌లో 1,10,19,28 సూర్యగ్రహ సంఖ్యల్లో పుట్టినతేది ఫలితాలు

సూర్య, రాహు గ్రహాలు, కుజగ్రహం రెండో ఇల్లు వృశ్చికరాశి జలగ్రహం, కాంబినేషన్ ఇది. సూర్యుడున్న చోట అసోసియేట్‌గా రాహువుంటాడు. సూర్య, కుజులు సాధారణంగా మిత్రులు. కాని ఈ రాశి జలతత్వం కావడంవల్ల సూర్యుడు అగ్ని గ్రహం కావడంవల్ల కొంత జాగ్రత్తగా ఉండాలి. ప్రాణగండం కలిగించే కలయిక ఇది.

వీరిపై సూర్యుడి అయస్కాంత కిరణాలు ప్రసరిస్తాయి. సూర్యుడి మంచి స్థితి వల్ల వీరిలో ఇతరుల్ని ప్రభావితం చేయగల శక్తియుక్తులు కలిగివుంటారు. సృజనాత్మకత, వేగం, ఆధిపత్యం వీరు చేసే పనుల్లో కనిపిస్తుంది. వీరిలో పరిశీలనా, పరిశోధనా దృక్పథం, ఒకంతట ఇతరులకు అర్థం కాకపోవడం, వేసుకున్న పథకాల్లో ఖచ్చితమైన నిబద్ధత, క్రింది వారితో సౌజన్యం, వారికి సహాయం చేసే గుణం వీరిలో ఉంటాయి.

హాస్యం అంటే ఎంతో ప్రీతి. కొంతమంది ఎంతో సీరియస్ సమస్యల్ని, ప్రశ్నల్ని సైతం నవ్వుల మయం చేస్తారు. టేకిట్ ఈజీ పాలసీతో ఉన్నట్టుంటారు. కాని యథార్థానికి వీరి మనసు సున్నితంగా ఉంటుంది. తమను నిర్లక్ష్యం చేస్తే ఈజీగా హార్ట్ అవుతారు. శత్రువుల్ని క్షమించగల ఔదార్యం వీరిలో ఉంటుంది.

ప్రముఖ అందాల సుందరి, సినీ హీరోయిన్ ఐశ్వర్యారాయి (1-11-1973) తన వివాహానికి ముందు సాటి హీరోసల్మాన్‌ఖాన్‌తో ప్రేమలో పడింది. కాని అతడి నిర్భందం, డామినేట్ చేసేగుణం, బలప్రయోగ ధోరణి ఆమెకు నచ్చక అతడితో తెగతెంపులు చేసుకొని తనకు అన్నివిధాలా తగినవాడైన అభిషేక్ బచ్చన్‌ను వివేకంతో ఎంపికచేసుకొని, పెళ్ళిచేసుకొని కంఫర్ట్‌గా వుంది.

ఈ కాంబినేషన్‌లో '19' సంఖ్య ఫలితాలు అంత ఫేవరబుల్‌గా లేవు. వీరికి అనుకోకుండా రాజకీయ అధికారం వరిస్తుంది. సింహసనాన్ని అధిష్టిస్తారు. కాని వీరికి శత్రువైన రాహువు ప్రతికూల ప్రభావం చూపిస్తారు. చంద్ర నీచస్థితి వీరిని జీవిత భాగస్వామి కోల్పోయేటట్టు చేస్తుంది. ఇందుకు ఇద్దరు మహిళా మణులు ప్రతీకలుగా నిలుస్తారు. అందులో ఒకరు ఝాన్సీ సంస్థానానికి రాణి, ఝాన్సీ లక్ష్మిభాయ్ (19-11-1935) కాగా రెండవవారు నెహ్రూతనయ, భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధి (19-11-1917). భర్త చనిపోయి, సంతానం లేక ఒక అబ్బాయిని దత్తత చేసుకుంటే ఆ దత్తత చెల్లదని చెప్పిన బ్రిటిష్ పాలకులతో గత్యంతరంలేని పరిస్థితులలో యుద్ధం చేయాల్సివచ్చి ఆ యుద్ధంలో వీరమరణం

పొందిన ఆడసింహం ఝాన్సీ లక్ష్మీభాయ్ అయితే, పంజాబ్ ప్రత్యేక రాష్ట్రం కావాలన్న ఖలిస్తాన్ ఉగ్రవాదుల్ని అణిచివేయడానికి 'ఆపరేషన్ బ్లూస్టార్.' ప్రకటించి వారిని అమృతసర్ స్వర్ణదేవాలయ అకాల్ తక్త్ భవన సముదాయాల్లో నిరాయుధుల్ని చేసి నందుకు ఆమె అంగరక్షకుల్లో ఉన్న సిక్కు మతస్థులు భారత ప్రధాని ఇందిరాగాంధిని పొట్టన పెట్టుకోడం దారుణం.

సినీరంగంలో కేరళ సెక్స్‌నటి షకీలా (19-11-1973), సినీ దర్శకుడు క్రిష్ (10 నవంబర్) అలనాటి హిందీ సెక్సీనటి జీనతమన్ (19-11-1951) గోవా సుందరి ఇలియానా (1-11-1987) ప్రపంచ సుందరి సుస్మితాసేన్ (19-11-1975) ఫెయిర్ అండ్ లవ్లీ పాప యామీగౌతమ్ (28 నవంబర్) లాంటి వారు జన్మించారు.

ప్రపంచ అత్యద్భుత జ్యోతిష మార్గదర్శి కీరో (1-11-1866) అద్భుతమైన కవితలకు కేరాఫ్ అడ్రస్ దేవులపల్లి కృష్ణశాస్త్రి (1-11-1987), భారతదేశంలో తొలి బ్రిటిష& గవర్నర్ జనరల్ మౌంట్‌బాటన్ సతీమణి, నెహ్రూ స్నేహితురాలు ఎడ్వినా మౌంట్ బాటన్ (28-11-1901) తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవచేసిన సిపి బ్రౌన్ మహాశయుడు (10-11-1798) ఇంటర్నెట్‌లో 'ట్విట్టర్' వ్యవస్థాపకుడు జాక్ డోర్సీ (19-11-1976) లాంటి లబ్ధ ప్రతిష్టలు వృశ్చిక సూర్యుడు లయ్యారు.

వీరు ప్రయత్నిస్తే మంచి ప్రభుత్వ ఉద్యోగాలలోకి రావొచ్చు. కృషి వుంటే ఐఎఎస్, ఐపిఎస్‌లు కావొచ్చు. వృశ్చికరాశి నీటి రాశి అయినందువల్ల ఇండియన్ నేవీ, మర్చంట్ నేవీ, ఓఎన్‌జిసి, డ్రెడ్జింగ్ కార్పొరేషన్, షిప్పింగ్, జలప్రాజెక్టులు పోర్ట్‌లలో ఉద్యోగాలు పొందవచ్చు. సినీ,రాజకీయరంగాలు కూడా తగినవే. ఇంకా ఆర్కిటెక్ట్, ఇంజనీరింగ్, భవన నిర్మాతలుగా, కంట్రాక్టర్స్‌గా కూడా రాణిస్తారు.

కుజుడి వృశ్చికరాశి కావడం, ఈ రాశిలో కేతుగ్రహం ఉచ్చస్థితి వీరికి మరణ ప్రమాదాన్ని కల్గిస్తాయి. చంద్రగ్రహం నీచస్థితి వల్ల జీవిత భాగస్వామిని కోల్పోయే ప్రమాదంవుంది. ఈ అశుభయోగాల్ని తప్పించుకోవాలంటే సరైన న్యూమరాలజిస్ట్‌ను సంప్రదించి నేమ్‌కరెక్షన్ చేయించుకొని, తగిన సలహాలు పొందాలి. ఆర్ధికంగా- విజయం సాధిస్తారు. సంపాదించిది దాచుకోగలగాలి. ఆరోగ్యంగా - 21 వయస్సు నుండి ఆరోగ్యం బాగుంటుంది. తడి ప్రదేశాలు మంచివికావు.

నవంబర్‌లో 2,11,20,29 చంద్రగ్రహ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

చంద్ర, కేతు, వృశ్చికరాశి అధిపతి కుజుడి వింత కలయిక ఇది. ప్రేమా రోమాన్స్, కళాజీవితం వీరి జీవితంలో అధిక ప్రాధాన్యం వహిస్తాయి.

వృశ్చికరాశిలో చంద్రుడు నీచస్థితిని పొందడం సృష్టివైచిత్రి. ఇందువల్ల వీరి జీవితంలో ఎన్నో వివాదాస్పద పరిస్థితులు నెలకొంటాయి. ఇందువల్ల వీరు తమ

స్వభావ స్వరూపాల్ని జాగ్రత్తగా పరిశీలించుకోవాలి. తమలోని నేర్పును, శక్తియుక్తుల్ని వెలికి లాగాలి. తమ నిర్ణయాలపట్ల బలంగా నిలబడాలి. వీరిమీద వీరు నమ్మకాన్ని ఏర్పర్చుకు తీరాలి.

చిన్నవయసు నుండి యుక్తవయసు వచ్చేవరకు, వీరే వృత్తిలోకి వెళ్లాలో నిర్ణయించుకోలేదు. వీరిలో ఎంతో ఆలోచనాత్మక, కళాత్మక ప్రతిభ ఉంటుంది. కాని అదంతా మీ కలల ప్రపంచానికే పరిమితమై ఉంటుంది. దానిని నిజం చేసుకొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేరు. ఇతరుల్ని నమ్మి, ఆధారపడి, వారు ఇచ్చే హామీల్లో నిజాయితీ ఉందనుకొని ఎన్నో చేదైన నిరాశా నిస్పృహల్ని ఎదుర్కొంటారు. అందువల్ల జీవితం భారమవుతుంది. యుద్ధరంగాన్ని తలపింపచేస్తుంది. ఇలాంటి పరిస్థితికి వీరు ఏమాత్రం సంసిద్ధులై ఉండరు.

స్త్రీలు, పురుషుల కన్నా అధిక బాధల్ని అనుభవిస్తారు. చాలా అధిక ఎమోషనల్ మరియు సెంటిమెంట్ల వల్ల సాధారణంగా తమకు సరిపడని వ్యక్తిని వివాహమాడి తమ గోతిని తామే తవ్వుకుంటారు. తమ పతనానికి తామే కారకులవుతారు. ఫ్రెంచి చక్రవర్తి లూయిని పెళ్లాడిన ఆస్ట్రియా రాకుమారి మేరీ అంటోనెట్ (2-11-1755) ప్రజల విప్లవ తిరుగుబాటులో హత్యకుగురై మరణించడం ఇందుకో ఉదాహరణ.

స్త్రీలు, పురుషులవైపు, పురుషులు స్త్రీలవైపు సులువుగా ఆకర్షింపబడతారు. పరస్పరం ప్రేమించుకుంటారు. పెళ్లి చేసుకుంటారు. కాని వారి ప్రేమ బంధం ఎక్కువకాలం నిలువదు. విడాకులు తీసుకునే దాకా వచ్చినా, ప్రస్తుతం అది తప్పినా, అదే విధమైన తప్పును మళ్లీ మళ్లీ చేస్తారు. ప్రేమ వీరికిచ్చే తీపి అతిస్వల్పం. వీరికి దొరికే చేదు అత్యధికం.

వీరు తమ సెంటిమెంట్లు, కలల ప్రపంచాన్ని కంట్రోల్ చేసుకుంటూ తమలో ఉన్న ప్రతిభా ఉత్పత్తుల్ని వెలికి తీసుకోరాగలిగితే తప్పక విజయం సాధిస్తారు. ఈ పై తేదీల్లో పుట్టిన లబ్దప్రతిష్టుల నుండి వీరు ప్రేరణ పొందాలి.

వీరు ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నాలుచేయాలి. ఇండియన్ నేవీ, మర్చంట్ నేవీ, కోస్ట్‌గార్డ్,లాంటి పలు నౌకావిభాగాల్లో ఉద్యోగాలొస్తాయి. సినీరంగం, రచన, కథా రచయిత, నటన, దర్శకత్వం, సంగీతంలాంటి కళారంగాలు కలిసొస్తాయి. తెలుగు సినీదర్శకుడు, రచయిత, వంశీ (20 నవంబర్) సినీ సక్సస్ పుల్‌ఖాన్, షారూఖ్‌ఖాన్ (2-11-1965) మ్యూజిక్ డైరెక్టర్ సుసర్ల దక్షిణామూర్తి (11-11-1921) హిందీనటి మాలాసిన్హా (11నవంబర్), టివి నటి శాలిని (20-11-1980) లాంటి వారిలా ప్రయత్నించి సినీరంగాన సక్సస్‌కావచ్చు. ప్రముఖ జ్యోతిష్కులు బివిమోహన్ రెడ్డి (2-11-1945) చిత్రాల గురుమూర్తి (2-11- 1966) ప్రముఖ న్యూమరాల జిస్ట్ జ్యోతిష పుస్తక రచయిత సాయిగణపతి రెడ్డి (20 నవంబర్)లా జ్యోతిష రంగాన ప్రకాశించవచ్చు. గత విశాఖ-2 కాంగ్రెస్ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్ (11-11-1963) పిరమిడ్ మహర్షి పత్రీజ్ (11-11-1947) లాంటి వారితోపాటు

ఇంకా మంచి ఉపాధ్యాయులు కావొచ్చు. దయచేసి ముందు ఏదో ఒక నిర్దిష్ట గమ్యం ఎంచుకోండి. దానిలో విజయం సాధించండి. ఆపై ప్రేమ అనే సీతాకోక చిలుకతో ఇష్టం వచ్చినట్టు ఆడుకోండి. డ్యూటీ ఫస్ట్ డ్రామా నెక్స్ట్ అన్న యదార్థం తెల్సుకోండి.

ఆర్థికంగా – నిజాయితీగా, జాగ్రత్తగా ఉంటే ఆర్థికసమస్య ఉండదు. డబ్బు, ఆస్తి, మీ స్వంత ప్రయత్నం, లేదా పెళ్లిద్వారా పొందినా ఆ అదృష్టాన్ని కడదాకా నిలుపుకోడం కష్టం. ముఖ్యంగా వృద్ధాప్యంలో స్వంత పిల్లలే వీరి ఆస్తికోసం కాల యములు కాగా అనుకోని పరిస్థితులలో వీరి ఆస్తి వీరి చేతిలోంచి చిత్రంగా జారి పోతుంది.

ఆరోగ్యంగా – పెద్ద బలంగా ఉండరు. అధిక శ్రమతో నరాలను ఒత్తిడికి గురిచెయ్యడం ప్రమాదం. జననాంగ వ్యాధులు, మంటలు, నీరసాలు వస్తాయి. వీరి చుట్టూ ఉన్న పరిసరాలు ఆనందకరం కాకపోయినా వీరి ఆరోగ్యం సరిగ్గా ఉండదు. తగిన నిద్ర వీరి పాలిట సంజీవని వంటిది. తడి వాతావరణం వర్షాల వల్ల జలుబు, తలనొప్పి, దగ్గులాంటి వ్యాధులు ఇబ్బంది పెడతాయి.

నవంబర్‌లో 3,12,21,30 గురుగ్రహ సంఖ్యల్లో పుట్టినతేదీ ఫలితాలు

గురుగ్రహం, వృశ్చికరాశి అధిపతి కుజుడి కాంబినేషన్ ఇది. గురుకుజులు మిత్రులు. విద్యను, జ్ఞానాన్ని గురువిస్తే, దాన్ని అమల్లో పెట్టి, సద్వినియోగం చేసుకొనే శక్తిని కుజుడిస్తాడు. అందుకే ఈ శక్తిని వీరు సక్రమంగా వాడుకోవాలి. చిన్నతనం నుండీ ఖచ్చితంగా టార్గెట్స్ పెట్టుకొని, హార్డ్‌వర్క్ చేయాలి. ఏళ్లు గడుస్తున్న కొద్దీ వీరిలో ఉత్సాహం, మానసిక ప్రోత్సాహం తగ్గకూడదు. అలా నిరంతర కృషిచేసినవారు ఏ రంగంలోనైనా ఉన్నత పథం చేరుకుంటారు. ప్రజల్లో గుర్తింపును, అవార్డుల్ని, రివార్డుల్ని, స్వీకరిస్తారు. ఇందుకో మహత్తరమైన ఉదాహరణ 3-11-1933లో పుట్టిన ఎకానమిక్స్ మేధావి అమర్త్యాసేన్, ఎన్నో విదేశీ విశ్వవిద్యాలయాల్లో ఆయన బోధకుడు. పై సబ్జెక్ట్స్ మీద ఎన్నో థియరీలు సమర్పించాడు. దేశాలలో పేదరికం నిర్మూలించే ఎన్నో మెలుకుల్ని, సిద్ధాంతాల్ని ప్రతిపాదించాడు. అవి వాస్తవానికి అతి దగ్గరగా ఉండడంతో ఎకానమిక్స్ సబ్జెక్టులో అత్యంత అరుదైన, ప్రతిష్ఠాత్మకమైన నోబుల్ బహుమతి సాధించి, భారతదేశంలోనూ, ప్రపంచలోనూ నీరాజనాల్ని, కీర్తి ప్రతిష్టల్ని అందుకున్నాడు. భారతదేశంలో ఇలాంటి అవార్డ్స్ అందుకున్న రవీంద్ర నాథ్ ఠాగూర్, డా. సి.వి.రామన్ లాంటివారి సరసన నిలిచాడు.

చిన్నతనంలో వీరిలో చాలామంది జీవితం ఈజీగా ఉండదు. అధిగమించాల్సిన కష్టాలు అడ్డంకులు ఎన్నో. తమ తల్లి దండ్రుల్లో ఒకరు చనిపోవడం, అందువల్ల రక్షణ కరువ్వడం, డబ్బు లేకపోడం కూడా ఆ కష్టాల్లో కొన్ని కావొచ్చు. కాని ఈ కష్టాలే వీరికి అజ్ఞాత దీవెనలుగా మారతాయి. త్వరగా బాధ్యతల్ని చిన్నవయసులో స్వీకరించడానికి శిక్షణగా ఉపయోగపడతాయి. ఇందువల్ల జీవితారంభం కష్టంగానే ఉన్నా, మీ మనసులో మీకంటూ ఏర్పడిన ఆలోచనల్ని, పథకాల్ని ఆలస్యం చేసినా

మీ కేరెక్టర్ నిర్దిష్టంగా రూపొందడానికి ఇది అవసరం. ఇదే గురు, వృశ్చికరాశి కుజ గ్రహ ప్రభావం. వీరు ఎట్టి పరిస్థితుల్లోనూ చదువును నెగ్లెట్ చేయకూడదు. ఈ వృశ్చికరాశి, గురు కలయిక స్త్రీలకు ఉన్నత చదువులు, ఉద్యోగం లాంటివి ఇచ్చినా అత్త ఆడపడుచులు ట్రబుల్ చేస్తారు.

స్త్రీలకైనా, పురుషులకైనా, వీరి మీద వీరికే సద్భావం లేదా గౌరవం ఉన్నా లేకపోయినా తాము అధికులమనే ఫీలింగ్ మాత్రం క్రమేపీ కలుగుతుంది. మనసులో పెద్ద పెద్ద కార్యాల్ని చేయాలనే తపన, అందుకు తగిన సామర్థ్యాన్ని కలిగివుంటారు. అలాంటి అవకాశం కోసం ప్రయత్నించి ఎదురుచూస్తారు. ఆ కారణంవల్ల బాధ్యతలు మీ మీదకు వచ్చిపడినపుడు వాటిని సంతోషంగా స్వీకరిస్తారు. ఒక సంస్థలో వీరు సెక్రటరీగా ఉంటే, తర్వాత దాని ప్రెసిడెంట్, చైర్మన్, ఇలా అంచెలంచెలుగా ఎదుగు తారు. ఒక్కోమెట్టు అధిగమిస్తారు. స్త్రీలైతే ఇంటి నిర్వాహణ, పిల్లల పెంపకం బాధ్య తల్ని మరింత సమర్థంగా చేయగలరు. భార్యగా, తల్లిగా రాణించినా, అత్తగారి వల్ల సమస్యలొచ్చే అవకాశం వుంది.

అయినా వీరిలో సైతంకొన్ని తప్పిదాలుంటాయి. అధిక బాధ్యతలు, పని భుజాన వేసుకోడంవల్ల నరాల బలహీనతతో నీరసపడతారు. ఒక అధికారి, నియం తగా మారి తమ చుట్టూ ఉన్నవారివల్ల. ముఖ్యంగా తక్కువ స్థాయి ఉద్యోగుల వల్ల, నౌకర్ల వల్ల సమస్యల్ని ఇబ్బందుల్ని ఎదుర్కొంటారు. ఈ వైఖరివల్ల శత్రువులు ఏర్పడ్డం, బాధపడ్డం, చేదు అనుభవాలు మొ॥ ఉంటాయి.

పోలీసు డిపార్ట్‌మెంట్, ఆర్మీ, నేవీలాంటి రంగాల్లో ఉద్యోగాలొస్తాయి. స్కూల్లో ఉపాధ్యాయులుగా, కాలేజీల్లో లెక్చరర్స్‌గా, యూనివర్శిటీల్లో ప్రొఫెసర్‌లుగా రాణి స్తారు. స్కూలు హెడ్‌మాస్టర్లు, కాలేజీ ప్రిన్సిపాల్స్, యూనివర్శిటీ వైస్‌ఛాన్స్‌లర్లు అయ్యేది వీరే. విదేశీ రాయబారులు, ప్రభుత్వ సలహాదార్లు అవుతారు. రాజకీయాల్లో ప్రవేశించినా తప్పక ప్రకాశిస్తారు. 21-11-1939లో పుట్టిన సమాజ్‌వాదీ పార్టీ అధినేత ములాయంసింగ్ యాదవ్ ఇందుకో ఉదాహరణ. అదిపెద్ద రాష్ట్రం అయిన ఉత్తర ప్రదేశ్ ఛీఫ్ మినిష్టర్‌గా పలుమార్లు రాణించారు. తనయుడు అఖిలేష్ సింగ్ యాదవ్‌ను ముఖ్యమంత్రి సీటులో కూర్చోబెట్టారు. గత యుపిఎ ప్రభుత్వంలో ఆయనకింగ్ మేకర్ అయిన ఉదంతం అనితరసాధ్యం.

సైంటిఫిక్, మెడికల్, బాంకింగ్ ఇలా అన్నిరంగాల్లోనూ వీరుంటారు. దేవా దాయశాఖ, ఆలయ అధికారులు, ఆధ్యాత్మిక సంస్థలు, మఠాధిపతులు, పుస్తక, పత్రికాధినేతలు గుడిలో అర్చకులు, జ్యోతిష్కులు, పురోహితులు, వేద పండితులు, ఇలా ఎన్నో రంగాలు.

చాలామందికి వివాహం కలసిరాదు. భార్య విడిపోవడమో, అనారోగ్యంతో చనిపోవడమో జరుగుతుంది. రెండోపెళ్లి అనివార్యం అవుతుంది. ఇది వృశ్చికరాశి ప్రభావం.దీన్ని తప్పించుకొనే మార్గాలున్నాయి. పెళ్లికి ముందు సరైన న్యూమరాల

జిస్ట్‌ను సంప్రదించాలి. ఫ్రెంచి తత్వవేత్త వోల్టేర్ 21-11-1674లో పుట్టారు. నైట్రోజన్ వాయువును కనుగొన్న స్కాట్లాండు శాస్త్రవేత్త డేనియల్ రూథర్‌ఫోర్డ్ 3-11-1749లో పుట్టారు. ప్రముఖ హిందీ సినీ నృత్యతార హెలన్ 21-11-1939 లో పుట్టింది. సుదీర్ఘకాలం తన మెరుపు కదలికలతో, నృత్యభంగిమలతో వెండితెరపై రాణించింది. ప్రముఖ సినీగాయని జిక్కి కృష్ణవేణి 3-11-1937లో జన్మించింది. సినీగాయకుడు ఎ.ఎం. రాజాను ప్రేమవివాహం చేసుకొంది. ఆయన ట్రైన్ ఏక్సిడెంట్‌లో మరణించడంతో లైఫ్‌పార్టనర్‌ను కోల్పోయింది. నోబుల్ బహుమతి గ్రహీత అమర్త్యాసేన్ మూడు వివాహాలు చేసుకోవాల్సి వచ్చింది.

ఆర్థికంగా– ఏ రంగంలో ఉన్నా ధనం సంపాదిస్తారు. అధికాధికంగా శ్రమించి, ఆరోగ్యాన్ని పాడుచేసుకొని 'అవుట్ ఆఫ్ రన్నింగ్' కండిషన్‌కు వస్తుండడం ఆర్థికాభివృద్ధిని కుంటుపరుస్తుంది.

ఆరోగ్యంగా–వయసు మీద పడుతున్నకొద్దీ అధికరక్తపు పోటు, గుండె జబ్బులు, స్థూలకాయం, ఎక్కువసేపు వేధించే తలనొప్పి వస్తాయి. మితాహారం, వ్యాయామం, పనిబారం తగ్గించుకోడం, మంచి నిద్ర వీటికి రెమిడీ.

3,9 సంఖ్యా తేదీల్లో పనులు చేస్తే విజయం.

నవంబర్‌లో 4,13,22,31 రాహుగ్రహ సంఖ్యల్లో పుట్టిన తేది ఫలితాలు

రాహుగ్రహం, ఈ గ్రహానికి అనుసంధానంగా ఉండే సూర్యగ్రహం. వృశ్చిక రాశి బాస్ కుజుడు, త్రిగ్రహాల కలయిక ఇది. రాహు, కుజులు పరస్పర శత్రువులు, వినాశకర గ్రహాలు. ఇక అవి వృశ్చికరాశిలో ఉంటే ఇక చెప్పనక్కరలేదు. అయితే చిత్రంగా సూర్యుడు ఈ రెండుగ్రహాలకు యోగ కారకుడు. అదే ఈ కాంబినేషన్‌లో కనిపించే మంచి రిలీఫ్‌గా భావించాలి.

ఈ కాంబినేషన్ జాతకులకు గొప్ప సెల్ఫ్ కంట్రోల్ కావాలి. చేస్తున్న పనిమీద మనసులగ్నం చేయగల్గితే జీవితంలో మంచిస్థాయికి ఎదగగలరు. 13-11-1935లో పుట్టిన ప్రముఖ గాయని పి.సుశీల ఇందుకో మంచి ఉదాహరణ. శాస్త్రీయ సంగీతం అభ్యసించిన ఈ కలకంఠి సినిమాల్లో కష్టపడి మధురాతి మధురంగా పాటలు పాడి శభాష్ అనిపించుకున్నారు. నాటితరం ఘంటసాల, పి.బి.శ్రీనివాస్ లాంటి వారితోనే కాదు. ఆ తర్వాత తరం ఎస్పీ బాలసుబ్రమణ్యం, రామకృష్ణలాంటి వారితో కూడా దీటుగా పాటలుపాడి ఒప్పించారు. వర్ధమాన గాయని సునీతలాంటి ఎందరికో రోల్‌మోడల్‌గా నిలిచారు.

04-11-1946లో పుట్టిన మాజీ పోలీస్‌బాస్, డిజిపి నరసింహన్ రాష్ట్రగవర్నర్ కేంద్రంలో ప్రభుత్వం మారినా, ఎంతోమంది గవర్నర్‌లను మార్చినా వీరి స్థానం చెక్కుచెదరలేదు. ఇలాంటి లబ్ద ప్రతిష్టల్ని వీరు స్ఫూర్తిగా తీసుకోవాలి.

సాధారణంగా వీరిలో చాలామంది ఆలోచనలు పనులు తీవ్రంగా అపార్థం చేసుకోబడతాయి. కొంతమందికి ప్రేమమూలకంగా మతాంతర వివాహాలు జరుగుతాయి. వీరి స్వంత విధానాలు, మొండి ధోరణి విమర్శలకు గురౌతాయి. వీరు తాము ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తే, చాలా చెడ్డపేరు వస్తుంది. ఎన్నోవిషయాలు ప్రతికూలంగా మారి కష్టాల్లో పడతారు. ముఖ్యంగా కొంతమంది కుండే పరస్త్రీ వాంఛ, బార్యను నిర్లక్ష్యం చేసే ధోరణి, ఇంటి అవసరాలకు డబ్బు ఇవ్వకపోడం, లాంటి వివాదాలు చిలికి చిలికి గాలివానలై కోర్టుకేసులదాకా వెళతాయి. భార్య, పిల్లల్ని క్రూరంగా ట్రీట్‌చేస్తే ఆ ప్రభావం అల్టిమేట్‌గా వీరి జీవితంపైనే పడుతుంది. ఈ విషయం వీరు సంయమనంతో ఆలోచించాలి. తమ ధోరణి ఈ విషయాల్లో మార్చుకుంటే మేలు. స్త్రీలకైనా అత్త, ఆడపడుచుల బాధలుంటాయి. గర్భధారణ సమస్యలొచ్చి సంతానం కలగకపోవడమో, ఆలస్యం కావడమో జరుగుతుంది.

డబ్బుకోసం మరికొంతమంది ఎంతకైనా దిగజారతారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని ఉద్యోగార్థుల్ని ప్రలోభపెట్టి డబ్బుతీసుకోడం, ఇళ్లస్థలాల్ని చవకగా ఇప్పిస్తామని చెప్పి మరెవరి స్థలమో, డాక్యుమెంట్లు పోర్జరీ చేసి వీరికి అమ్మెయడం, పోలీసు కేసులు, జామీన్లు, కోర్టుబెయిల్ ఇలా ఎన్నో. స్త్రీలకు పెళ్లిముందు ప్రేమ వ్యవహారాలుంటే, అది భర్తలకు తెలిసి వీరి పెళ్లి ప్రమాదంలో పడుతుంది.

వీరు బాగా చదువుకోవాలి. ఏదో ఒక ఉద్యోగం తప్పక వెదుక్కోవాలి. వీరిలో ఉన్న ఎన్నో పాజిటివ్ గుణాలు రీసెర్చ్ ధోరణి,కొత్త వాటిని కనిపెట్టడం, సినీరంగం, సాహిత్యం, విద్యుచ్ఛక్తి, వైర్‌లెస్, జ్యోతిషం, నేవీ, ఆర్మీ, పోలీస్ మొ॥ రంగాల్లో చూప గలిగితే వీరు అధిరోహించలేని విజయపు నిచ్చెనలుండవు. అంత షార్ప్, ఇంటలెక్చువల్ బ్రెయిన్ వీరి కుంటుంది.

4-11-1939లో జన్మించిన గణితమేధావి, వాకింగ్ కంప్యూటర్ గిన్నిస్‌బుక్ రికార్డ్ హోల్డర్, అస్ట్రాలజీ, న్యూమరాలజీ ఎక్స్‌పర్ట్, ఈ సబ్జెక్టులపై ఎన్నో చక్కని పుస్తకాలు వ్రాసిన శకుంతలాదేవిని వీరు ఆదర్శంగా తీసుకోవాలి. ఫన్ విత్ నంబర్స్, ది బుక్ ఆఫ్ నంబర్స్, అస్ట్రాలజీ ఫర్ యూ లాంటి ఈమె పుస్తకాలు పేరెన్నిక గన్నాయి.

4-11-1618లో పుట్టిన మొగల్ చివరి క్రూర చక్రవర్తి ఔరంగజేబు సింహాసనాన్ని ఆక్రమించడం కోసం కన్నతండ్రిని చెరసాల పాలుచేసాడు. మత సంయమనం పాటించలేదు. హిందువుల మీద 'జిజియా' పన్ను విధించాడు. బలగర్వంతో ఎన్నో యుద్ధాలు చేసాడు. ఫలితం మొగలాయి సామ్రాజ్య పతనం.

కన్న కొడుకును హీరోగా ఎస్టాబ్లిష్ చేసే క్రమంలో 4-11-1937లో పుట్టిన ప్రముఖ చిత్ర నిర్మాత, జగపతి ఫిల్మ్స్ అధినేత వి.వి.రాజేంద్రప్రసాద్ అప్పులపాలు కావాల్సి వచ్చింది.ఆయన ఆధ్యాత్మిక జీవితంలోకి రావడం ఈ కాంబినేషన్‌లో పుట్టిన ఎంతోమందికి శిరోధార్యం.

ఆర్థికంగా– జాగ్రత్తగా ఉండాలి. ఇతరుల సహాయ, వాగ్దానాల మీద తక్కువగా ఆధారపడాలి. పార్ట్‌నర్ షిప్ లాభించదు. ఏదైనా స్వంతంగానే చేసుకోవాలి.

ఆరోగ్యంగా – వీరి మెంటల్ వర్రీ వీరే కొని తెచ్చుకుంటారు. నరాల బలహీనత, అధికకోపం, ఉదరరోగాలు, లోపలి అంగాల్లో అల్సర్లు, రక్తప్రసరణ లోపాలు, గుండె బలహీనత, సంభవం.

4,8,9, సంఖ్యల్లో ముఖ్య సంఘటనలు జరుగుతాయి. అయితే 1వ సంఖ్య వీరికి మంచిది. నేమ్‌కరక్షన్ చేసుకుంటే అదృష్టంగా ఉంటుంది.

నవంబర్ 5,14,23 బుధగ్రహ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

జ్ఞానకారకుడు బుధగ్రహం వృశ్చికరాశి కుజగ్రహం విచిత్ర కలయిక ఇది. ఒక రకంగా చూస్తే కుజుడికి బుధుడు శత్రువు. కుజ అగ్నితత్వం, బుధ పాదరస తత్వం పరస్పరం విభేదిస్తాయి. అయితే ఇక్కడ కుజుడిది నీటితత్వం. బుధుడికి మాత్రం కుజుడు న్యూట్రల్. ఈ కారణంగా ఇది అదృష్టవంతమైన కలయిక.

మంచి ఆలోచనాశక్తి, ఆర్గనైజేషన్ కెపాసిటీ,తోటి మానవులపట్ల మంచి జడ్జి మెంట్ సినీ, రచనా, రాజకీయరంగాల్లో చక్కని రాణింపు, పరిశోధనాత్మక దృక్పథం, ఆర్థిక విషయాల్లో మంచి అవగాహన, వీరి సుగుణాలుగా ఉంటాయి.

14–11–1889లో పుట్టిన పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ దేశస్వాతంత్ర ఉద్య మంలో పాల్గొన్నారు. ప్రముఖ లాయర్, ఆగర్భ శ్రీమంతుడు మోతీలాల్ తనయుడు. డబ్బుకు ఏ మాత్రం కొదువలేదు. అలహాబాద్‌లో వీరి స్వగృహం ఆనంద్‌భవన్‌ను నేను ప్రత్యక్షంగా వెళ్లి చూసాను. ఆ భవనం నిండా దేశభక్తి అంతర్లీనంగా ప్రవహి స్తోంది. ఆ ఇంట్లోనే సోదరి విజయలక్ష్మి, తనయ ఇందిరా ప్రియదర్శిని, తల్లి స్వరూపారాణి, భార్య కమల నివాసం ఉండేవారు.ఎంతోమంది స్వాతంత్ర ఉద్యమ నాయకులు ఆ ఇంటికి వచ్చేవారు. ఆ ఫోటోలన్నీ లెక్కకు మిక్కిలిగా సజీవంగా ఉన్నాయి. అన్ని గదులకు అద్దాలు అమర్చారు. లోపలి వస్తువులను చక్కగా చూడ వచ్చు. ఇందిరాగాంధి ఆ భవనాన్ని మ్యూజియంగా మార్చి దేశ ప్రజలకు అంకిత మిచ్చారు. 14–11–2013 స్వయంగా నెహ్రూ పుట్టినరోజు కుటుంబ సమేతంగా ఆ భవనం సందర్శించే అవకాశం నాకు లభించింది. హిమాలయాల్లోంచి ప్రవహించే పరమ పవిత్ర గంగా, యమునా నదులు, అంతర్లీనంగా సరస్వతి నది త్రివేణి సంగమ ప్రదేశం ఉన్న పుణ్యస్థలి నగరమది. ఆ జలాల పరిశుద్ధత, పవిత్రత, వర్ణించనలవి కాదు. ఆ సంగమ స్నానం, శరీరంలో ఆత్మలో సమస్త పాపాల్ని కడిగేసి నట్టనిపించింది. ఒక్కసారి బాడీ అంతా ప్యూర్ అయిపోయిన అనుభూతి. అక్కడే మొగల్ చక్రవర్తి అక్బర్ కోట వుంది. ఇంతటి సంపద ఉన్న నెహ్రూ సైతం జైలు కెళ్లడం కుజ,బుధ, శత్రుస్థితి. కాని ఆయన ఈ దేశతొలి ప్రధాని కావడం మాత్రం గొప్ప అదృష్టయోగం. వృశ్చికరాశివారు యుద్ధాన్ని నిరసిస్తారు. ఆ కారణంగా

నెహ్రూ పాకిస్తాన్ కాశ్మీర్‌లో కొంతభాగం ఆక్రమించినపుడు, యుద్ధంచేసి ఆ భూ భాగాన్ని తిరిగి లాక్కోలేదు. ఐక్యరాజ్యసమితికి నివేదించారు. చైనాతో వచ్చిన యుద్ధంలో సంసిద్ధంగా లేకపోడంవల్ల ఎంతో భూభాగాన్ని, సైన్యాన్ని కోల్పోవలసి వచ్చింది. అలాగే వీరికి స్పీడంటే ఇష్టం. క్రీడలంటే, ఇష్టం. గుర్రపుస్వారి, జంతువు లతో గడపడం ఇష్టం. వాహనాలు నడిపినా, విమానాలు నడిపినా స్పీడ్ మేనియా అంటే ఇష్టం.

వీరికి కళలన్నా, అందమన్నా గాఢమైన ప్రేమ. వీరిలో ఉన్న కల్పనాశక్తి, రచనాశక్తికి ఎంతగానో ఉపయోగపడుతుంది. చక్కని భాషాశైలి, చదివించే నేర్పు వీరి రచనల్ని ఆసాంతం చదివిస్తుంది. నెహ్రూ సైతం మంచి గ్రంధ రచయిత. డిస్కవరీ ఆఫ్ ఇండియా లాంటి ఎన్నోరచనల్ని చేసారు. 14-11-1948లో పుట్టిన గ్రేట్ రైటర్ యండమూరి వీరేంద్రనాధ్ ఇందుకో ప్రముఖ ఉదాహరణ. తన రచనా వ్యాసాంగం కోసం బాంకు ఆఫీసర్ ఉద్యోగానికి గుడ్‌బై చెప్పారు. కొన్నాళ్లు సినిమా లతో, ఆ తర్వాత తన రచనలలో మమేకమయ్యారు. మార్కెట్లో వారి రచనలకున్న బ్రాండ్ విలువ ఎంతో గొప్పది. ప్రముఖ భారత ఆంగ్లేయ రచయిత 23-11-1897లో పుట్టిన నీరజ్ సి చౌదరి మరో ఉదాహరణ.

సినీరంగంలో ఇద్దరు తెలుగు యువ హీరోలు ప్రభంజనం సృష్టిస్తున్నారు. లబ్ధ ప్రతిష్టులైన హీరోలుగా ఉన్న తమ తండ్రుల పేర్లు నిలబెడుతున్నారు. వారే అక్కినేని నాగచైతన్య (23-11-1986) మంచు విష్ణు (23-11-1981).

ఆధ్యాత్మిక రంగంలో 23-11-1926లో జన్మించిన పరమ సద్గురువులు భగవాన్ సత్యసాయిబాబా పుట్టపర్తిలో ఒక గొప్ప భక్తి సామ్రాజ్యాన్ని నిర్మించారు. దేశ విదేశాల్లో భారత ఆధ్యాత్మిక వెలుగు కిరణాల్ని ప్రసరింపచేసారు. వృశ్చికరాశి జలరాశి కావడంతో వాటర్ ప్రాజెక్ట్‌లు చేపట్టి కొన్ని వందల గ్రామాలకు త్రాగునీరు అందించారు. విద్యాసంస్థలు, సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిలు, ఆధ్యాత్మిక శిక్షణా తరగతులు, ప్రజోపయోగ సేవలు ఎన్నో! ఆయన తిరిగి 'ప్రేమ సాయిగా అవతరించే శుభదినం కోసం భక్తులు ఎదురుచూస్తున్నారు.

ఈ కాంబినేషన్‌లో పుట్టినవారు ఆల్‌మోస్ట్ అన్నిరంగాల ఉద్యోగ, వృత్తి వ్యాపా రాలు సూట్ అవుతాయి. బుధ, కుజుల కుండే అన్ని వృత్తి అంశాలు వీరిని వరిస్తాయి. నేవీ, షిప్పింగ్, పోర్ట్, కష్టమ్స్, అకౌంట్స్, పుస్తక, రచన, సినిమా, టివి, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, మెకానికల్, బాంకింగ్, మ్యూజిక్, పొలిటిక్స్, సింగింగ్, అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగాల్లో అభిరుచి మేరకు ప్రయత్నాలు చేసి వీరు ఉపాధి పొందవచ్చు. పోలీస్, ఆర్మీ, నేవీ, ఎయిర్‌పోర్స్‌లో ప్రత్యేక నిఘా అధికారులు కూడా కావొచ్చు. మెడికల్, లా, లీడర్లు సైతం కావొచ్చు. వాదోపవాదాలంటే చాలా మందికి ఇష్టం. ఈ వాదోపవాదాల్లో కలిగే అనుభవాలు కష్టం. ఒక్కసారి మాటల యుద్ధం ముగియగానే ప్రతిపక్షంపై ఎలాంటి పగా ఉంచుకోరు.

స్త్రీలకు పురుషులంటే,పురుషులకు స్త్రీలంటే ఆకర్షణ అధికం. ఈ ఆకర్షణ శృతి మించితే కష్టం. 14-11-1948లో పుట్టిన బ్రిటిష్ యువరాజు ప్రిన్స్ ఛార్లెస్ డయానాతో ఆకర్షణలోపడి ఆమెను పెళ్లిచేసుకున్నాడు. రాజప్రసాదంలో ఉన్న 'కొమిల్లా' అనే స్త్రీఆకర్షణలోనూ పడ్డాడు. ఒక ఒరలో రెండు కత్తులిమడవు. పర్యవసానం డయనా అతడి నుండి విడివడి విడాకులు తీసుకుంది. డయానా మరణించింది. కామిల్లా ప్రిన్స్ చార్లెస్ ఇల్లాలయింది. ఇలా వీరికి భార్యను కోల్పోడం అధికం. నెహ్రూ కూడా భార్య కమలానెహ్రూను కోల్పోయారు కదా. కొంతమందికి రెండోపెళ్లి జరుగుతుంది. అయితే వీరికి లేట్ మేరేజస్ మరీ మంచివి.

ఆర్థికంగా – డబ్బుకు లోటుండదు. స్వంత ఆలోచనలతో పెట్టే పెట్టుబడులు అదృష్టాన్ని తెస్తాయి.

ఆరోగ్యంగా –పెద్ద ఆరోగ్య సమస్యలు ఉండవు. అధికంగా, అవిశ్రాంతంగా పనిచేస్తే, నరాలు వీక్ అవుతాయి. సరిగ్గా వేళకు భోంచేయాలి. అలాగని త్వరత్వరగా తింటే జీర్ణవయవాల్లో ట్రబుల్ వస్తుంది. కళ్లలోనూ, ముఖంలోనూ నరాలు అదురుతాయి. మాటలు తడబడి నత్తి వచ్చే అవకాశం వుంది. 5,3 సంఖ్యలు వీరికి మంచివి.

నవంబర్‌లో 6,15,24 శుక్రగ్రహ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

శుక్రగ్రహం, వృశ్చికరాశి అధినేత కుజుడి కలయిక ఇది.పెళ్లికి, దాంపత్య సుఖానికి, జీవితంలో అన్నీ అనుభవించడానికి, కళాత్మక ప్రతిభ ప్రదర్శించడానికి, కారకుడు శుక్రుడు. వీటిని డిస్టర్బ్ చేసేవాడు కుజుడు. కనుక, ప్రేమ, పెళ్లి, ఆర్టిస్టిక్ విషయాల్లో ఆచితూచి అడుగేయాలి. చంద్రగ్రహ నీచస్థితి వల్ల జీవితభాగస్వామి, మాతృమూర్తి వల్ల కూడా సమస్యలొచ్చే అవకాశం వుంది. అనుకోని పరిస్థితుల్లో ఆకస్మిక పెళ్ళిళ్ళు జరిగే అవకాశం కూడా వుంది.

ప్రేమలో నిరాశా నిస్పృహలు, ప్రేమానురాగాల్లో ట్రబుల్ తప్పితే మిగిలిన ఎన్నో విషయాల్లో అదృష్టం వీరిని వరిస్తుంది.

గాఢమైన ప్రేమించే మనస్తత్వం, తల్లితండ్రుల కోసం లేదా బంధువుల కోసం త్యాగాలు చేయాల్సిన పరిస్థితి, ఎప్పుడూ ఎవరి ఒకరి బాధ్యత మోస్తూ ఉండడం, చిన్నవయసులో తల్లిదండ్రుల్లో ఒకరు చనిపోడం, బాధ్యతలు వచ్చి మీద పడడం, ఇందువల్ల తమ కోరికల్ని తీర్చుకోడం కష్టమై పోతుంది.

అలాగే ఒకవేళ, ధనికులుగా, ఉన్నతస్థాయిలోపుట్టినా పరిస్థితులు జటిలంగానే ఉంటాయి. తమ ఇష్టాయిష్టాల్ని వదిలేసి ఇతరుల కోర్కెల కనుగుణంగా నడవాల్సి ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో ఒక్కోసారి వీరు తమ స్వేచ్ఛను పొందడానికి సైతం త్వరపడి పెళ్లి చేసుకోవాల్సి ఉంటుంది. అది కూడా తమకు 'తగని' వారిని. అందువల్ల దాంపత్య జీవితంలో మొదట్నుండీ గొడవలు ప్రారంభమవుతాయి.

6-11-1980 లో పుట్టిన ఒక ప్రముఖ టివి ఏంకర్ జీవితంలో ఇవి జరి గాయని, తెలిసింది. ఇంట్లో వాళ్లు ఒక వేరే మతస్థుడితో ఆమె పెళ్లి చేసారు. వారిద్దరికి పొసగలేదు. సమస్యలొచ్చాయి. ఆమె అతడినుండి విడిపోయి తనకిష్టమైన పెళ్లి చేసుకుందని పత్రికలో కధనాలొచ్చాయి. దీన్ని తల్లి తీవ్రంగా వ్యతిరేకించింది. ఇప్పుడు తిరిగి కలసిపోయింది. ఏమైనా వీరు ఆలస్యంగా పెళ్లి చేసుకుంటే మంచిది. వీరికి సినీ, టివి రంగాలు, సాహిత్య, సంగీత రంగాలు, క్రీడా, రాజకీయ రంగాలు, పెట్రోల్, కిరోసిన్ లాంటి వ్యాపారాలు కలసివస్తాయి. వీరు ప్రభుత్వ ఉద్యోగాలు ఎక్కువ కాలం చెయ్యలేరు. ప్రముఖ టెన్నిస్ ఛాంపియన్ సానియామీర్జా 15-11-1986లో పుట్టింది. ఆమెవివాహం అప్పట్లో కొంతవివాదాస్పదం అయింది. ఇండియన్ లేడీ బాక్సింగ్ ఛాంపియన్ మేరీకోమ్ 24-11-1982లో జన్మించింది. ప్రముఖ హిందీ పండితులు, రచయిత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ 24-11-1953లో జన్మించారు. అనేక విద్యాసంస్థలు స్థాపించిన ప్రముఖ ధనవంతుడు పెట్రోల్, కిరో సిన్ వ్యాపారి అండ్రూ కార్నేగీ 15-11-1835లో పుట్టారు.

ఆర్థికంగా - మనసుగైడ్ చేసినట్టు చేస్తే ఆర్థిక విషయాల్లో అదృష్టవంతులే. ఖరీదైన రుచులు. విలాసవంతమైన దుస్తులు, మంచిఅపియరెన్స్ మైన్‌టైన్ చేసినా డబ్బును దాచుకోగలరు. స్త్రీలు ఆలస్యంగా వివాహమాడితే మంచి వైవాహిక జీవితం పొందగలరు.

ఆరోగ్యంగా-మంచి ఆరోగ్యం, ఆకృతి, వీరికుంటుంది. వయస్సుపై బడుతున్న కొద్దీ లావెక్కి హృద్రోగాన్ని తెచ్చుకుంటారు. గొంతు, ముక్కు, ఊపిరితిత్తుల్లో బాధలు.

నవంబర్‌లో 7,16,25 కేతుగ్రహ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

కేతుగ్రహం, ఆ గ్రహంతో కలసి వుండే చంద్రగ్రహం రెండూ మంచి కళా గ్రహాలు. కుజుడి ఇల్లయిన వృశ్చికరాశిలో ఇవి మరింత కళాభివృద్ధిని ఇవ్వగలరు. ఛాయగ్రహమైన కేతువు బంధనం కల్గించే గుణం కలది. ఇటు చంద్రగ్రహం, అటు కుజగ్రహం లక్షణాలు కూడా ప్రదర్శించగలదు.

ఈ కాంబినేషన్‌లో పుట్టిన సినీ పర్సనాల్టీలను చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. సినీ కెరీర్ వీరికి ఇంత ఉజ్వలంగా ఉందా అనిపిస్తుంది.

ప్రముఖ హీరో కమల్‌హాసన్ (7-11-1954) ప్రముఖ సినీ నటి ఆమని (16-11-1973) అనుష్క (7-11-1981) జానపద, సోషల్ చిత్రాల వీరుడు కాంతారావు (16-11-1923) మాటల మాంత్రికుడు, మేజిక్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ (7-11-1972) యువ సినీగాయకుడు కార్తిక్ (7-11-1980) మీనాక్షి శేషాద్రి (16నవంబర్) రాఖీసావంత్ (25-11-1978) ప్రముఖ వ్యాపారవేత్త, రామోజీరావు ఫిలింసిటీ అధినేత, ఈ టివి సుప్రీమో, డాల్ఫిన్ హోటల్స్, ప్రియా ఫుడ్స్, మార్గదర్శి చిట్స్, ఈనాడు పత్రికాదినేత, కళాంజలి వస్త్రప్రపంచం సృష్టికర్త,

చెరుకూరి రామోజిరావు 16-11-1936లో జన్మించారు. కనుక వీరు టివి. సినీ రంగాలకు నిరభ్యంతరంగా రావొచ్చు.

పోలీస్, ఆర్మీ, నేవీ, రక్షణరంగాలు వీరికి కలిసొచ్చి ఉద్యోగప్రాప్తిని ఇస్తాయి. మంచి సైంటిఫిక్ విజయాలు వరిస్తాయి. 7-11-1888లో పుట్టిన భారతీయులు గర్వించదగిన శాస్త్రవేత్త సర్ సివి రామన్ తన 'రామన్ ఎఫెక్ట్' పరిశోధనలకు నోబుల్ బహుమతి పొందారు. రేడియంను కనుగొన్న మేరీక్యూరీ 7-11-1867లో జన్మించారు. ఒక సైకాలిజిస్ట్‌గా వైద్యపరంగా, జ్యోతిషం, ఇంద్రజాలం, హిప్నాటిజం, బక్తి, వేదాంతం మొ।। విద్యలలో వీరు గొప్పగా రాణిస్తారు. వ్యవసాయ పరిశోధనల్లో ట్రెండ్ సెట్టర్‌గా ఉంటారు. రైతు బంధు ఆచార్య ఎన్.జి.రంగా 7-11-1900లో పుట్టారు. రాజకీయరంగం కలిసొస్తుంది. కొంతమంది వైద్యులు, పశువైద్యులవుతారు.

వీరికి కూడా వైవాహిక జీవితంలో అపశృతులు దొర్లుతాయి. తగినాలోచన లేకుండా ఉద్రేకం, ఉద్వేగంలో చేసుకున్న పెళ్లిళ్లు, నిలబడవు. జానపద హీరో కాంతారావుకు సుశీల, హైమావతి అనే ఇద్దరు భార్యలు. ఆర్థికంగా ఎంతో బాగుండాల్సిన ఆయనచిత్ర నిర్మాత్రె, సప్తస్వరాలు,గండరగండడు, ప్రేమజీవులు, గుండెలు తీసిన మొనగాడు,స్వాతిచినుకులు లాంటి సినిమాలు తీసి పూర్తిగా నష్టపోయి వృద్ధాప్యం భారంగా గడిపి చనిపోయారు. కమల్‌హాసన్ కథ ఇంచుమించు ఇలాంటిదే. వాణి గణపతి, సారికా ఠాకూర్ ఆయన భార్యలు. వారిద్దరూ ఆయన నుండి విడిపోయారు. స్వంత చిత్రం విశ్వరూపం చిత్రం విడుదలైన తరువాత ఆయన పడిన బాధ వర్ణనాతీతం. అయితే ఆయన మెల్లగా ఆర్థికంగా ఆ తరువాత కోలుకోడం అదృష్టం. సినీనటి అమనిసైతం ఆర్థిక బాధల్ని ఎదుర్కొన్నారు. ఎంతోరాజకీయ ఉజ్వల భవిష్యత్తున్న కర్నూలు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శోభానాగిరెడ్డి (16-11-1973) కారు ప్రమాదంలో ఆకస్మికంగా మరణించడం విషాదం. ఈ కాంబినేషన్లఓ '16'సంఖ్య ఎంతో ట్రబుల్ సమ్. వీరు తప్పనిసరిగా నేమ్‌కరక్షన్ చేసుకోవాలి. న్యూమరాలజీ పరిభాషలో ఈ సంఖ్య డిస్ట్రక్సన్ అండ్ డెవిల్ నెంబర్.

ఈ సంఖ్యలలోపుట్టిన సామాన్యులు చాలా కష్టాలు అనుభవిస్తారు. బంధువులతో, భార్యతో సరిపడదు. వ్యసనాలబారిన పడి వినాశాన్ని చేజేతులా కొని తెచ్చుకుంటారు. పరస్త్రీవాంఛ, అక్రమ సంబంధాలు వీరి ఉసురు తీస్తాయి. సక్రమ మార్గంలో ఉంటే విదేశీయాన ప్రాప్తి, ఉద్యోగ నివాసాలు. భక్తిమార్గం వీరికి శరణ్యం. అయ్యప్ప దీక్షల్లాంటివి ఉన్నంతలో మంచి రెమిడీ. తమకు తోచినట్టు చేయడం కాదు. విజ్ఞుల సలహా తీసుకోవాలి.

ఆర్థికంగా - చిత్రమైన మార్గాల్లో డబ్బు వస్తుంది. డబ్బు రావడం ముఖ్యం కాదు. వచ్చిన దాన్నినిలబెట్టుకోడం ముఖ్యం.

ఆరోగ్యంగా - వేళకు తిండి, అధికంగా ఆలోచించకపోడం, మంచి నిద్ర ఆరోగ్యాన్ని ఇస్తాయి.

నవంబర్‌లో 8,17,26 శని గ్రహ సంఖ్యల్లో పుట్టినతేదీ ఫలితాలు

శనిగ్రహం, వృశ్చికరాశిలో కుజగ్రహం పిక్యులర్ కలయిక ఇది. గ్రహరీత్యా శనికి కుజుడు శత్రువు. ఆ కారణంగా వీరి కలయిక అదృష్టంతమని చెప్పలేని పరిస్థితి. అయితే ఈ పై సంఖ్యల్లో జన్మించినవారు గొప్ప సెల్ఫ్ కంట్రోల్‌ను అభివృద్ధి చేసుకోవాలి. తమలో ఉన్న కొన్ని చెప్పుకోదగ్గ ప్రతిభాపాటవాల్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి.

శని భగవానుడు వీరినేకాదు, పై లోకాల్లో ఉన్నవారిని కూడా క్రమశిక్షణలో పెట్టే స్ట్రిక్ట్ పాత బడిపంతులు. తన అంశ అయిన 8,17,26 తేదీల్లో (ఏవైనా) పుట్టినవారిపై, మకర కుంభరాశుల వారిపై, తాను ఉచ్ఛస్థితిలో ఉండే తులారాశిపై నీచస్థితిలో ఉండే మేషరాశిపై, ఇంకా తనకు చెందిన పుష్యమి, అనురాధ, ఉత్తరాభాద్ర, నక్షత్ర జాతకులపై ఆయన దృష్టి వుంటుంది. వారి చర్యల్ని నిశితంగా గమనిస్తుంటాడు. పూర్వజన్మ కర్మఫలితాల్ని ఇవ్వడంలో ఆయన్ని మించిన వారు లేరు. అందుకే సాధారణంగా, చాలామంది శని జాతకులు తమకు 35 ఏళ్లు వచ్చేవరకు స్థిరపడలేరు. వృశ్చికంలో కుజుడు వీరి మనసును దృఢతరం చేస్తూ శని కలిగించే అనూహ్యమైన విధి ఫలితాల ప్రభావాల సంఘటనల నుండి బయట పడేలా చేస్తాడు. ఇది తెలుసుకుంటే చాలు, శనికి చెందిన మకరరాశిలో భగవంతుడు, కుజుడ్ని ఉచ్ఛస్థితిలో ఎందుకుంచాడో అర్థమవుతుంది. కేవలం తమ మనోనిశ్చయం, తమ మానసిక శక్తుల్ని అభివృద్ధి చేసుకోడం ద్వారా మాత్రమే వీరు ముందుకు వెళ్లగలుగుతారు. ఇతరులలాగే జీవితంలో విజయాన్ని సాధిస్తారు. ముఖ్యంగా వీరు తమ మీద తాము సాధించే విజయమే అన్నిటికన్నా గొప్ప విజయం. యుక్తవయసు తర్వాత వీరు ఎక్కాల్సిన జీవితపు కొండ చాలా నిటారుగా ఉంటుంది. కష్టపరంపరలు వెన్నాడి వేధిస్తాయి. అయినా వీరు తాము నమ్మిన విషయాల్లో ధృడంగా ఉండి ఇతరులతో ఇమడలేరు. తప్పైనా, ఒప్పైనా వీరి అభిప్రాయాల్లో మూర్ఖపు పట్టుదల ఉంటుంది. ఆలోచనలు ఒంటిపోకడ పోతాయి. ఇతరుల చర్యలను (అవి మీ మంచికి ఉద్దేశించబడినా కూడా) అనుమానిస్తారు. అందరి చేతలు తమకు వ్యతిరేకంగా ఉన్నాయని భావిస్తారు. ఈ ఫీలింగ్స్‌ను వీరు అధిగమనించకపోతే బాధపడక తప్పదు. అవివేకులనుపించుకోక తప్పదు. "వినదగు నెవ్వరుచెప్పిన...వినినంతనే వేగిరపడక వివరింపదగున్" అన్నట్టు వివేకంతో ఆలోచించాలి.

వీరు ప్రభుత్వ ఉద్యోగాల గురించి ప్రయత్నించడం మంచిది. ప్రయివేట్ ఉద్యోగాలు అంత అనుకూలంగా ఉండవు. వ్యాపారాలు కూడా పెద్దగా కలసిరావు. వృశ్చికరాశి జలరాశి కావడంతో నేవీలో సర్వీస్, సివిలియన్స్‌గా, వివిధ ఉద్యోగాలొస్తాయి. కుజుడు రక్షణరంగాల అధిపతి కనుక మిలట్రీ, పోలీస్, ఎయిర్‌ఫోర్స్ రంగాలు అనువైనవి. మంచి లాయర్లు, అవుతారు. అలాగని మిగతా రంగాలు అనువైనవి కాదని కాదు. ఏ ఉద్యోగం చేసిన పెనుబాధ్యతలు వీరి మీద వచ్చి

పడతాయి. ఒకవేళ వీరు అధికారైనా సుఖపడే యోగం ఉండదు. దటీజ్ సాటర్న్ పవర్. పైగా శని మంచి డిలేమాష్టర్. ప్రతీదీ ఆలస్యం చేస్తాడు. ఒకరాశిలో ఆయన సంచరించేది. ఏకంగా 2 1/2 సంవత్సరాలు. అలాగని వీరు తమ పనుల్లో డిలేచేయ రాదు. ఎప్పటి పనులు అప్పుడు చేసుకోకపోతే ఆ ఫలితం అనుభవిస్తారు.

సినీరంగంలో విజయం సాధించినా రాజకీయ రంగంలో ఆమె చాన్నాళ్లు విజయం సాధించలేదు. ఒక పెద్ద పార్టీలో ఉన్నా ఆమె ఎన్నికల్లో గెలవలేదు. ఆ గెలుపు మొన్న వచ్చింది. ఆమె ప్రముఖ సినీతార, టివి ఏంకర్, వైకాపా రీసెంట్ ఎమ్మెల్యే 17-11-1972లో పుట్టిన రోజా.

08-11-1927లో పుట్టిన బిజెపి మహాయోధుడు ఎల్ కె. అద్వానీ రాజకీయ కురువృద్ధులు. ఎన్డీఏ ప్రభుత్వం గతంలో పవర్‌లోకి వచ్చినపుడు మాత్రమే ఆయన డిప్యూటీ పి.ఎమ్. అయ్యారు. ప్రస్తుతం ఎన్‌డిఏ చైర్‌మన్ అంటున్నారు. ఇంకా కన్‌ఫర్మ్‌కాలేదు.

సినీరంగంలో సినీతార గోపిక (8-11-1984) ఆసిన్ (26-10-1965) పేర్లు ఇప్పుడు వినిపించడం లేదు.

శని ఆయుష్షు కారకుడు. వృశ్చికరాశిలో కుజుడి ప్రభావం మరణ యోగాల్ని సైతం కలిగిస్తుంది. 26-11-1954లో పుట్టిన ఎల్.టి.టి.ఇ. టైగర్ ప్రభాకరన్ శ్రీలంక సైన్యం చేతిలో హతుడయ్యాడు. 8-11-1953లో పుట్టిన గతంలో మధ్య ప్రదేశ్ కేబినెట్ మినిస్టర్, ఛత్తీస్‌గడ్ పిసిసి ప్రసిడెంట్ నందకుమార్ పటేల్ నక్సలైట్ల చేతిలో హత్యకు గురయ్యాడు. 17-11-1925లో పుట్టిన ప్రముఖ హాలీవుడ్ నటుడు రాక్‌హడ్సన్ ఎయిడ్స్ కారణంగా మరణించాడు. గాంధీని చంపిన గాడ్సే ఉరిశిక్ష తీర్పు 8-11-1948న వెలువడింది.

బ్రిటిష్ ఖగోళ శాస్త్రవేత్త, ఎడ్మండ్ హేలీ 8-11-1656లోపుట్టారు. తోకచుక్క, కనుగొన్నది ఆయనే కనుక దానికి ఆయనపేరే హెలీ తోకచుక్క అని పెట్టారు. ప్రముఖ వయిలెన్ విద్వాంసుడు ద్వారం వెంకటస్వామి 8-11-193లో జన్మించారు.

ప్రేమ వ్యవహారాలు, పెళ్లి వీరిలో చాలామందికి అనుకూలంగా ఉండవు. అవి గొప్ప నిరాశా నిస్పృహల్ని, విచారాన్ని తెచ్చే అవకాశంవుంది. అయినా మీరు అలాంటి విషయాల్లో పొగరుగా ఉండి ఎవరి మాటా వినరు. ఒక్కోసారి వీరికి ఒకటికి మించిన వివాహాలవుతాయి. 17-11-1920లో పుట్టిన తమిళ అందాల హీరోజెమినీ గణేశన్‌కు ఏకంగా నలుగురు భార్యలు. వారిలో పుష్పవల్లి, సావిత్రి సినీతారలు. అలమేలు, జూలియనా సినీతారలుకాదు. ఈ పెళ్లివల్ల ఎక్కువ విషాదం అనుభవిం చింది మహానటి సావిత్రీ. అంత మంచివ్యక్తి, అడిగిన వారికి ఏదైనా ఇచ్చే వితరణశీలి సర్వస్వం కోల్పోయింది. సినిమా అవకాశాలు, ఆస్తిపాస్తులు అన్నీ! ఆమె మంచి గుణం,అమాయకత్వం, చాలామంది కేష్ చేసుకున్నారు. వెండితెర

మీద ఆమెపాత్రలు పరిపూర్ణ వ్యక్తిత్వంతో, మెచ్యూరిటీతో ఉండేవి. కాని వ్యక్తిగత జీవితంలో ఆమెపూర్తిగా భిన్నం. దయనీయమైన పరిస్థితుల్లో చిన్నవయసులోనే మనల్ని వదలివెళ్లిపోయింది.

ఆర్థికంగా– అయితే గొప్ప విజయం. లేదా పరాజయం. అదివీరి వైఖరిమీద ఆధారపడి ఉంటుంది. ఏదో ఒక రంగానికి వీరు కట్టుబడ్డం మంచిది.

ఆరోగ్యంగా – బలంగానో, అందుకు వ్యతిరేకంగానోఉంటారు. మద్యపానం పనికిరాదు. ఉద్రేకం, భావోద్రేకం బి.పి. అల్సర్, జీర్ణాశయ వ్యాధుల్నిహర్ట్ ఆటాక్‌ను ఇస్తాయి.

నవంబర్‌లో 9,18,27 కుజ గ్రహ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

ఇక్కడ కుజగ్రహం, వృశ్చికరాశి. బాస్ అయిన మరో కుజగ్రహంతోకలసి ప్రభావం చూపించడం వల్ల వీరు డబల్ మార్స్ ఆధిపత్యంలోకి వస్తారు. సాధారణంగా కుజుడు అగ్నిరాశి. వృశ్చికరాశి మాత్రం జలరాశి. అందుకే వీరు తమకు తోచిందే వేదమనుకోకూడదు. అన్ని విషయాల్లో దూకుడు పనికిరాదు. కొంచెం నిదానించాలి. లాభనష్టాల బేరీజు వేసుకోవాలి. తమ మేధాశక్తిని వాడాలి. ప్రేమ,పెళ్లి విషయంలో ఈ దూకుడు అసలే పనికిరాదు. అందుకు ఎన్నో ఉదాహరణలున్నాయి.

ఈ గ్రహ కాంబినేషన్ వీరికిగొప్ప ఎగ్జిక్యూటివ్‌పవర్, ఆర్గనైజింగ్ ఎబిలిటి ఇస్తుంది. వీరు పాజిటివ్‌గా, పట్టుదలగా ఉంటూ ప్రభుత్వ ఉద్యోగాల్లో,అడ్మినిస్ట్రేషన్ నిర్వాహణలో ఎక్స్‌లెంట్‌గా ఉంటారు. ఇలాంటివారు మంచి నైపుణ్యంగల వైద్య సర్జన్లు కాగలరు. పోలీస్, నేవీ, మిలట్రీ మొ।। రక్షణ రంగాల్లో చక్కగారాణిస్తారు. మెకానికల్ ఇంజనీరింగ్, వివిధ మిషన్ సంబంధిత పనుల్లోనైపుణ్యం, టూల్స్ (పని ముట్లు) వివేకంగా వినియోగించుకోడం. వివిధ ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్స్ పనుల్లో ఎక్ట్సపర్ట్స్ కావడం, అలాగే వ్యాపార రంగాల్లో రాణించడం.షిప్‌ల్లో –వివిధ ఉద్యోగాలు!

ఉద్యోగ యూనియన్లలోనూ, ఉద్యోగుల సంక్షేమం కోసం పోరాడతారు. కొంత మంది సంఘంలో కామన్ జస్టిస్ కోసం జరుగుతున్న అన్యాయాలపై జోక్యం చేసుకుని గళమెత్తుతారు. వీరిలో కొంతమంది కంపెనీ 'లా' ఆఫీసర్లు అవుతారు. వీరు ఏం చేసినవీరికి వ్యతిరేకంగా పనిచేసే చేదైన శత్రువుల్ని ఏర్పర్చుకుంటారు. 9–11–1955లో పుట్టిన నా మిత్రుడొకరు నేవీలో క్లర్క్ ఉద్యోగంచేసేవాడు. మరో ప్రక్క తన భార్యపేరిట అందరితో ఎల్.ఐ.సి పాలసీలు చేయించి, రెండు రకాల ఆదాయ వనరుల్ని ఏర్పాటు చేసుకున్నాడు. అతడికి నెలనెలా వచ్చే ఎల్ఐసి ప్రీమియం కమీషన్, జీతం కన్నా పదిరెట్లు అధికంగా వచ్చేది. ఈ తేదీల్లో నెలలో పుట్టిన చాలా మందికి రెండురకాల ఆదాయ వనరులు లేర్పడతాయి.

ప్రేమ,పెళ్లి, విషయాల్లో స్పీడ్, దూకుడు ఎక్కువ. అది మగవారికైనా ఆడవారికైనా కామన్. సినిమాల్లో అగ్రశ్రేణి కథానాయకుడుగా వున్న ఒక హీరో

తనయ (09 నవంబర్) గతంలో ఇలాంటి సాహసం చేసింది. 18-11-1984లో పుట్టిన టాలెంటెడ్ సినీహీరోయిన్ నయనతార, సాటినటులు శింబు, ప్రభుదేవాలతో ప్రేమలో పడడమూ అందరికీ తెలుసు. పర్యవసానం ఏమ యిందీ కూడా చూసారు. ఇలాంటి తప్పులు వీరు చేయకుండా జాగ్రత్త వహించాలి. అలాగే దాంపత్య జీవితంలో అసంతృప్తి, ఘర్షణలు సైతం కామన్. తాము రాంగ్ పర్సన్‌ను పెళ్లి చేసుకున్నామన్న భావన వెంటాడుతుంది. కొంతమందికి ఒకటిమించి వివాహాలు అవుతాయి. పరాయిస్త్రీ పొందుకోసం విచిత్ర రీతుల్లో వెంపర్లాడడం గమనించవచ్చు. ఇందుకోసం టైమ్, మనీ వేస్ట్ చేసుకుంటారు.

18-11-1901లో పుట్టిన అలనాటి హిందీ నృత్యహీరో, సినీనిర్మాత, దర్శకుడు, శాంతారం గురించి ఈ తరంలో చాలామందికి తెలీదు. ఆయన హిట్ చిత్రం "జనక్‌జనక్ పాయల్ భాజే" నేను విదేశాల్లో చూసాను. అందులో హీరోయిన్ సంధ్యఎక్సలెంట్ డ్యాన్సర్. శాంతారం కూడా శాస్త్రీయ నాట్యంలో దిట్ట. న్యూమరాలజీ రంగంలోకి వచ్చాక తెలిసింది. ఆమె అతడి భార్య, అంతేకాదు మూడో భార్య అని. అంతకుముందు ఆయన సినీతారలు విమల, జయశ్రీలను పెళ్లి చేసుకున్నాడని. సో, ఆ ప్రమాదం, లేదా యోగం ఈ కాంబినేషన్‌లో పుట్టినవారికీ ఉంటుంది. తస్మాత్ జాగ్రత్త.

కళాత్మక రంగాల్లో లబ్ద ప్రతిష్టలు సైతం ఈ గ్రహ కలయికలో జన్మిస్తారు, అని ఎస్టాబ్లిష్ అయింది. 27-11-1907లోపుట్టిన ప్రముఖ భారతీయ కవి హరి వంశరాయ్‌బచ్చన్ (హీరో అమితాబ్‌బచ్చన్‌తండ్రి) 27-11-1952లో పుట్టిన ప్రముఖ సంగీత దర్శకుడు బప్పీలహరి (ఈయన రీసెంట్‌గా డర్టీపిక్చర్‌కు ఇచ్చిన మ్యూజిక్ ఆ సినిమా విజయానికి ఎంతగానో తోడ్పడింది) ఇందుకు మంచి ఉదాహరణలు.

గత కేంద్ర ప్రభుత్వ పార్లమెంటరీ శాఖ మంత్రి కమల్‌నాథ్ 18-11-1946లో జన్మించడం గమనార్హం.

ఆర్థికంగా- ఏం చేసినా విజయం సాధించడం వీరి ప్రత్యేకత. అయితే జీవితం ముందుభాగంలో, సెటిల్ కావడానికి చాలాకష్టపడతారు. సినీరంగంలో నయనతార పారితోషికం విషయంలో ఖచ్చితంగా ఉంటుందని పత్రికా కథనం.

ఆరోగ్యంగా-అన్ని రకాల జ్వరాలు. అధికరక్తపోటు. గుండెకు అధిక శ్రమ. చాలా ఆక్సిడెంట్లకు గురౌతారు. మెషీన్లు, గన్స్, ఎక్స్‌ప్లోజివ్స్ వల్ల ప్రమాదం. హింస వల్లో, హార్ట్ ఎటాక్, లేదా బ్రెయిన్ మీద రక్తపు ఒత్తిడివల్లో అకస్మాత్తుగా జీవితం ముగిసిపోయే సూచన. విశాఖపట్నం హెచ్‌పిసిఎల్‌లో పనిచేసేలా ఆఫీసర్ మిత్రుడొకరు (నాజ్యోతిషాభిమాని) నేను ముందు హెచ్చరించినా చిన్నవయసులోనే స్కూటర్ యాక్సిడెంట్‌లో మరణించారు.

డిసెంబర్ (ధనస్సురాశి)(కారకత్వం:అదృష్టం, కీర్తిప్రతిష్టలు)

గురుగ్రహం ఎంతో పాజిటివ్ ఫలితాల్ని ఇచ్చే ఆయన స్వంతరాశి ధనస్సు రాశి మంచి అదృష్టాన్నిచ్చే రాశిగా చెప్పవచ్చు. నాకు తెలిసి మనకు 4 రాష్ట్రపతుల్ని ఇచ్చిన ఏకైకరాశి. తెలుగువారు విపరీతంగా ఆరాధించే అద్భుత గాయకుడు ఘంటసాల పుట్టిన రాశి. దీన్ని అగ్నిరాశి అంటారు. ఈ రాశి రాజకీయ రంగానికి పెట్టింది పేరు.

వీరిలోనాయకత్వ లక్షణాలు మెండుగా ఉంటాయి. తమ లక్ష్యాల్ని వేంగా సాధించగల నేర్పు, వివేకం, కార్యాచరణ ఉంటాయి. నిశ్చయాత్మక, నిర్ణయాత్మక కార్యదక్షులు, కాలాన్ని వ్యర్థం చేయనివారు అవుతారు. ఏరంగంలో ఉన్న వీరు ప్రకాశించడం, మంచి ఫలితాల్ని పొందడం, చూడవచ్చు. ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగాల్ని ఇష్టపడతారు. సివిల్ సర్వీస్ పరీక్షలు వ్రాసి, ఐఎఎస్,ఐపిఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్, లాంటి ఉన్నతస్థానాలకు, అలాగే గ్రూప్ 1,2 స్థాయి ఉద్యోగాలకు ఎంపిక అవుతారు. మరికొంతమంది తమను అభివృద్ధిలోకి తీసుకొచ్చే గాడ్‌ఫాదర్ల అండదండలవల్ల లైమ్‌లైట్‌లోకి వస్తారు. కొంతమంది విద్యాసంస్థలు నడుపు తారు. మంచిటీచర్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు, అవుతారు. మరికొంత మందికి సినీ రంగం కలిసొస్తుంది.

వీరిలో కొంతమంది అలవికాని స్వార్థగుణం ఉంటుంది. తమ ప్రయోజనాల కోసం ఏం చేయడానికైనా వెనుకాడరు. వీరు డబ్బు ఖర్చుపెట్టడంలో పిసనారులుగా ఉంటారు. ఇతరులతో ఖర్చుపెట్టించడంలో దిట్టలు. అదే డబ్బుకోసం నానాగడ్డి కరుస్తారు. అలాగే మరికొంత మంది భార్యల్ని అనుమానిస్తారు. విడాకులతో రెండో పెళ్లి చేసుకుంటారు. మరికొంతమంది భార్యలు భర్తల్ని విపరీతంగా సతాయించి, చులకనగా చూస్తారు.ఇవి వీరి నెగిటివ్ గుణాలుగా పేర్కొనాలి.

తొలిరాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ (3-12-1884) వెంకట్రామన్ (4-12-1910) తొలి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ (19-12-1934); ప్రస్తుత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ (11-12-1935) ధనస్సురాశి అదృష్ట ఫలాలే. 9-12-1946లో పుట్టిన సోనియాగాంధి మంచి అధికార కేంద్రం అయ్యారు. సినీనటుల్లో రజనీకాంత్ (12-12-1950) ఇంకా నెం.1 పొజిషన్ కొనసాగిస్తూనే ఉన్నారు. ఎంతో ప్రతిభగల నటుడు వెంకటేష్ (4-12-1960) మంచి లైమ్‌లైట్‌లో ఉన్నారు. హిందీసినీలిజెండ్ రాజ్‌కపూర్ (14డిసెంబర్) తన వారసులకు సినిమాల్లో బాటలు పరచారు. రణబీర్ కపూర్, కరీనాకపూర్, బాలీవుడ్ ప్రకాశానికి ఈ బాటలే కారణం. 6-12-1935లో పుట్టిన సావిత్రి, 15-12-1933లో పుట్టిన బాపు ట్రెండ్ సృష్టించారు. కాలగర్భంలో ఎప్పుడో అంతరించిపోయిన డైనోసార్‌లను హాలీవుడ్ డైరెక్టర్ స్పిల్‌బర్గ్ (18-12-1946) వెండితెర మీద పునఃప్రతిష్ట చేసాడు. ఇలాంటి లబ్ధ ప్రతిష్టలు. ఈ రాశిలో ఎందరో. అయితే 11-12-1922లో పుట్టిన హిందీనట లెజెండ్ దిలీప్ కుమార్‌కి

ఇద్దరు భార్యలు. 11-12-1958లో పుట్టిన విలన్ రఘువవరన్, భార్య రోహిణి విడిపోయారు. 2-12-1960లో పుట్టిన సిల్క్‌స్మిత ఆత్మహత్య చేసుకుంది.

ధనస్సురాశి స్త్రీలను పట్టుదల, ఆత్మవిశ్వాసం ఎక్కువ. మగవారితో సమానమైన శక్తియుక్తులు ఉంటాయి. భర్త, పిల్లల్ని చెప్పు చేతల్లో ఉంచుకుంటారు. భర్తలోపాల్ని ఇతరులకు తెలియినివ్వరు. వీరికి ఏ కారణం వల్లనైనా కుటుంబ సభ్యుల మీద పగ ఏర్పడకూడదు. అలా ఏర్పడిన పక్షంలో కొందరు ఎలాగైనా, ఏదో ఒక రూపంలో ఆ పగ తీర్చుకుంటారు.

డిసెంబర్‌లో 1,10,19,28 సూర్యగ్రహ సంఖ్యల్లోపుట్టిన తేదీ ఫలితాలు

సూర్యగ్రహం, ఈ గ్రహంలో అనివార్యంగా ఉండే రాహుగ్రహం. ధనస్సురాశి అధిపతి గురువు కాంబినేషన్ ఇది. సూర్య, గురువులు పరస్పరం మిత్రులు. ఆ కారణంగా తేజోవంతమైన, ఆనందమయమైన ఆశావహమైన పరిస్థితులు వీరికుంటాయి. కష్టాలు వీరి స్టైరాన్ని చెక్కు చెదరనీవు. భవిష్యత్తుపై ఎంతో నమ్మకం కలిగి వుంటారు. ఇతరులపట్ల ఆలోచనల్లో ఉదారత. మనసులోని భావాలు దాచుకోకుండా పైకి చెప్పివేసే గుణం, ధైర్యసాహసాలు, ఒకరంగంలో అపజయం ఎదురైతే మరొక రంగంలో ప్రయత్నించి విజయం సాధించడం వీరి సుగుణాలు. 10 డిసెంబర్‌లో పుట్టిన ప్రముక పారిశ్రామికవేత్త గంటా శ్రీనివాసరావు ముందు ప్రజారాజ్యం పార్టీ ఎమ్మెల్యే అయ్యారు. ఆ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అయినపుడు మంత్రి అయ్యారు. మొన్న రాష్ట్రవిభజనలో కాంగ్రెస్ ప్రాభవం తగ్గగానే తెలుగుదేశం పార్టీలో చేరి, గెలిచి మానవ వనరుల శాఖమంత్రయ్యారు. వీరి చేతలమీదుగానే 1-4-2012 లో ఉత్తమ సంఖ్యాశాస్త్రవేత్త అవార్డ్ అందుకున్నాను. వారికి నా కృతజ్ఞతలు.

అదృష్టం లేని నష్టజాతకులకు సాయం చేయడంవల్ల తమకున్న దాతృత్వ గుణంవల్ల వీరుపేదవాళ్ళయ్యే అవకాశం ఉంది. అయితే ఈ దాతృత్వ గుణం అందరికీ ఉండదు. మా బంధువర్గంలో 1 డిసంబరులో పుట్టిన ఒక స్త్రీ ఎంతో మైజర్. మరి దీన్నేమనాలి? సాధారణంగా మోసపోరు. ఎదుటవారిని సరిగ్గా అంచనా వేస్తారు. తమను ఆశ్రయించిన వారికి మంచిచేస్తారు.

పనిచేయడంలో విశ్రమించరు. ఒకరి క్రింది అణగి మణిగి ఉండలేరు. స్వశక్తితో ఎదుగుతారు. అప్పులు సాధారణంగా చేయరు. సాంప్రదాయాల్ని, క్రమశిక్షణను గౌరవిస్తారు. క్రీడలంటే ఇష్టం.

ధనస్సురాశి గుర్తు సగం మనిషి, సగం గుర్రం. చేతిలో విల్లు. దానికి ఎక్కుపెట్టిన బాణం. కనుక వీరిలో కొంతమందిలో క్రూరస్వభావం,జంతు స్వభావం ఉంటుంది. సైన్స్, ఫిలాసఫీ, చదువు, మతం, రాజకీయాల పట్ల గాఢమైన గౌరవం ఉంటుంది. ప్రయత్నిస్తే ఐఎఎస్, ఐపిఎస్, గ్రూప్, 1,2 ఆఫీసర్లు కాగలరు. మంచివక్తలవుతారు. మంత్రులుగా రాణిస్తారు. ఇలాంటి స్వభావం ఉత్తరాంధ్ర టైగర్, ఎంపి. ద్రోణంరాజు

సత్యన్నారాయణలో చూసాం. వీరేం చెప్పినా ఒక్కోసారి బాణంలా గుచ్చుకుంటుంది.

19-12-1937లో పుట్టిన ప్రతిభా పాటిల్ రాష్ట్రపతి అయ్యారు. 10-12-1878 లో పుట్టిన రాజగోపాలాచారి భారత చివరి గవర్నర్ జనరల్. 10-12-1880లో పుట్టిన ప్రముఖ విద్యావేత్త కట్టమంచి రామలింగారెడ్డి ఎన్నో విద్యాసంస్థల్ని నిర్మించారు. గతంలో వైస్-ఛాన్సలర్‌గా పని చేసారు. రతన్ టాటా (28-12-1937) ధీరూభాయి అంబానీ (28-12-1932) ప్రస్తుత కేంద్ర విత్త మంత్రి అరుణ్‌జైట్లీ (28-12-1952) గత రక్షణమంత్రి అంటోనీ (28-12-1940) లాంటి లబ్ధ ప్రతిష్ఠలు ఎందరో.

ఆర్థికంగా - స్పెక్యులేషన్‌లో తప్ప, మిగతా ఏ పని చేసినా డబ్బు సంపాదించ గలరు.

ఆరోగ్యంగా - సాధారణంగా మంచిదే. కాని అధికంగా శ్రమించడం వల్ల నరాల బలహీనత వచ్చే అవకాశం వుంది.

డిసెంబర్‌లో 2,11,20,29 చంద్రగ్రహ సంఖ్యల్లో పుట్టినతేది ఫలితాలు

చంద్రగ్రహం దానితోపాటు ప్రభావం చూపే కేతుగ్రహం. ధనస్సురాశి అధిపతి గురు గ్రహ సమ్మేళనం ఇది. వీరికి ఈ రాశిలో సూర్యసంఖ్యల వారిలా ముందుకు దూసుకువెళ్లగల శక్తి అంతగా ఉండదు. వీరు తక్కువ ఆశావాదం, తమ మీద తమకే తక్కువ నమ్మకం గల వ్యక్తులుగా ఉంటారు.

ఫిజికల్‌గా ఒక పని చేయడం కన్నా, ఆలోచనా ధోరణుల్లోనే ఎక్కువగా జీవిస్తారు. అయితే ఈ ఆలోచనలు శక్తివంతంగా ఉంటాయి. భక్తి, తాత్విక వేదాంతం, మతం, మోక్షం, జ్యోతిషం లాంటి విషయాలమీద ఆసక్తి, స్టడీ ఉంటాయి. కొందరికి అలౌకిక, దివ్యదృష్టి, భవిష్యత్తులో జరుగబోయేవి చెప్పగలగడం, లాంటివి కూడా ఉంటాయి. అయితే అటువంటి ప్రతిభా పాటవాల్ని వీరు బయటపెట్టరు. వారికి నచ్చిన వారికి మాత్రమే చెప్తారు.

వీరు సహజ టీచర్లు. ఉపధ్యాయ వృత్తిలో రాణిస్తారు. లేదా సైన్స్ సబ్జెక్టు మీద ఆసక్తి ప్రదర్శిస్తారు. గొప్ప ప్రకృతి ప్రేమికులు. ప్రయాణ ప్రియులు. దూర ప్రదేశాలకు వెళ్లి ప్రకృతి మాత అందాల్ని తనివితీరా చూడాలనుకుంటారు. వీరి రుచులు, ఆహారపు అలవాట్లు, తరచు మారుతుంటాయి.

తమలో ఉండే సహజసిద్ధమైన కళాభిరుచితో కళాత్మకమైన అందమైన వస్తువుల పట్ల బలంగా ఆకర్షింపబడతారు. చిత్రాలు గీయడం, సంగీతం, సినీరంగం, నటన, కవితలు, మంచి సాహిత్యం, మంచి ఉపన్యాసాలపట్ల అభిరుచి ఉంటుంది.

వీరు తాము ధనికులమైనా,పేదవారైనా పెద్దగా లెక్కచెయ్యరు. తమకున్న దానితో సంతృప్తి చెందుతారు. 02వ తేదీలో జన్మించిన వారికన్నా 11,20 తేదీల్లో జన్మించిన వారు తమ ఆలోచనల్లో, కార్యాచరణలో మరింత పాజిటివ్‌గా ఉంటారు. ఇదే 29

వారయితే వారి పనులు మరింత ఆలస్యమవుతాయి. ఇతరుల కోసం పెద్ద బాధ్యతలు స్వీకరించాల్సి వస్తుంది.

డబ్బు సంపాదించాలన్న కాంక్ష పెద్దగా ఉండదు. అయితే పెద్ద పదవుల్ని అధిరోహిస్తారు. 11-12-1935లో జన్మించిన ప్రణబ్‌ముఖర్జీ కేంద్రంలో ఎన్నో పదవుల్ని అధిరోహించి, ఈ దేశపు అత్యున్నత రాష్ట్రపతి అయ్యారు. బ్రతుకు తెరువు కోసం, ఇతరులకు సాయం చేయడం కోసం, కుటుంబంకోసం కష్టపడినా స్వలాభం కోసం కష్టపడడమన్నది అరుదు.

సినీరంగంలో ప్రకాశించిన అలనాటి ప్రముఖ హిందీ హీరో దిలీప్‌కుమార్‌కు ఆస్మా, సైరాభాను అనే ఇద్దరు భార్యలు. వీరిలో సైరాభాను సినీనటి. ప్రముఖ సినీ విలన్ రఘువరన్ సాటి నటి రోహిణిని వివాహం చేసుకున్నారు. కాని ఆయన వ్యసనాలు భరించలేక ఆమె విడాకులు తీసుకుంది. ఇప్పుడు రఘువరన్ కూడా జీవించిలేరు. 2-12-1960లో పుట్టిన ప్రముఖ నృత్యతార సిల్క్‌స్మిత సినీనిర్మాణంలో వేలు పెట్టక పోయి ఉంటే బాగుండేది. ఆర్థిక నష్టాలతో ఆత్మహత్య చేసుకుంది.భార్య డింపుల్ కపాడియాతో సరిపడక బాలీవుడ్ హీరో రాజేష్‌ఖన్నా (29-12-1962) ఆమె నుండి విడిపోయి ఒంటరివాడయ్యాడు. తన కలల సౌధం 'ఆశీర్వాద్'లో మరణించాడు. ముక్తికావాలంటే కోరికలు అణగిపోవాలనే ఆచార్యరజనీష్ (ఓసో) (11-12-1931) విదేశాల్లో చివరకు వివాదాల పాలయ్యారు. చదరంగం క్రీడలో విశ్వనాథ్ ఆనంద్ (11-12-1969) అధిరోహించని ఉన్నత శిఖరాలు లేవు.

ఆర్థికంగా - డబ్బు సంపాదించాలనే కాంక్ష బలంగా లేకపోయినా, జాగ్రత్తగా ఉంటే అవసరాలకు సరిపడా డబ్బు ఎప్పుడూ ఉంటుంది.

ఆరోగ్యంగా- వీరి ఆరోగ్యం అంత బాగుండదు. చాలామంది దృఢంగా బలంగా ఉండరు, శరీరాకృతి బాగా కనిపించినా వీరు స్వీకరించే ఆహారం వీరికి తగిన శక్తి నిచ్చేదిగా ఉండదు. వీరు ఎత్తు, పొడి ప్రదేశాల్లో నివసించాలి. లేని పక్షంలో ముక్కు, ఊపిరి తిత్తుల, శ్వాసకోశాల జబ్బు, గొంతులో సమస్య, కీళ్ళ నొప్పులు రావొచ్చు.

డిసెంబర్‌లో 3,12,21,30 గురు గ్రహ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

గురుగ్రహం, తిరిగి ధనస్సురాశిలో గురుగ్రహం. ఇది డబల్ జూపిటర్ ప్రభావం గల కాంబినేషన్. ఈ గురువు రెండింతల ప్రభావంవల్ల వీరే కులంలో పుట్టినా నాయకులవుతారు. ఏ వృత్తి చేపట్టినా చెప్పుకోదగ్గ విజయాలు సాధిస్తారు. ఇదొక గొప్ప అదృష్ట కలయిక. తన అంశలో పుట్టినవారిని గురువు తన కొంగున చుట్టి కాపాడతాడు. వీరు మంచి కష్టపడే గుణంతో మంచి కార్యదక్షత వహిస్తారు. రాజకీయ రంగంలో సైతం అసాధారణ గౌరవాలు, పదవులు పొందుతారు. ఉచ్ఛస్థితి, ఉన్నత స్థితిని అన్నివిధాలా అధిరోహిస్తారు.

12-12-1950లో పుట్టిన శివాజీరావ్ గైక్వాడ్ కర్ణాటకలో ఒక సామాన్య బస్ కండక్టర్. కాని అతడిలో సినీరంగంలోకి రావాలనే తపన కలిగింది. చేస్తున్న ఉద్యోగం వదిలేసి చెన్నైవచ్చి ఏక్టింగ్ స్కూల్లో చేరాడు. ప్రముఖ దర్శకుడు బాలచంద ర్‌ను ఆశ్రయించాడు. సినీ అవకాశాల కోసం నిరంతరం ప్రయత్నించాడు. కాని అతడి ప్రయాస వృధా అయింది. తిరిగి ఇంటికి వెళ్లిపోదామనుకున్న అతడిపై 'గురువు' కరుణ,రాఘవేంద్ర స్వామిరూపంలో కురిసింది. బాలచందర్ అంతులేని కథ లాంటి చిత్రాలు రజనీకాంత్‌గా అతడ్ని ఎలివేట్ చేసాయి. ఇంకేముంది? అంచె లంచెలుగా ఎదిగి సూపర్ స్టారయ్యాడు. ఎవరికీ దొరకనంత పారితోషికం తీసుకుంటున్నా 'గురు' చరణాల్ని వదల్లేదు. తన సినిమా రిలీజ్ అయ్యే ప్రతీసారి హిమాలయాల కెళ్లి గురు ఆశీస్సులు అందుకుంటాడు. 'బాబా' అనే సినిమా తీస్తే అది ప్లాపయింది. గాడ్ పిక్చర్ ఆడలేదు. గోస్ట్ పిక్చర్ ఆడింది. 'చంద్రముఖి' చిత్రాన్ని ఉద్దేశించి, ఆయన అనడం గమనార్హం. 19-3-1952లో పుట్టిన మోహన్‌బాబు ఆయన ఆప్తమిత్రుడు. మోహన్ బాబు పుట్టిన మార్చి నెల మీనరాశి. ఇది కూడా గురుగ్రహానికి చెందిన రాశే. వారి మధ్య అన్యోన్యతకు అది గ్రహపరమైన కారణం. నిరంతర సత్యాన్వేషి, ఉన్నత పథ గామి, సదా గురుభక్తి తత్పరుడు, వినయ భూషణుడు అయిన రజనీకాంత్ నుండి అందరూ స్ఫూర్తి పొందాలి. ఆర్థికంగా చితికిపోయిన నటుడు కాంతారావుకు ఆర్థికసాయం చేసిన వితరణ శీలి.

మెడికల్ రంగం, విద్యారంగం, అన్నిరకాల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేట్ ఉద్యోగాలు భవన నిర్మాణం, కంటాక్టర్లు, రైల్వే షిప్పింగ్, ట్రాన్స్‌పోర్టేషన్, దేవాదాయ శాఖ, ఆలయ అధికారులు, అర్చకులు, ఆధ్యాత్మిక వేత్తలు, మఠాధిపతులు, పుస్తక రచయితలు, ప్రచురణ కర్తలు, పాఠ్యగ్రంథాలు ఇలా వీరు చొరలేనిరంగమంటూ ఉండదు.

ప్రారంభదశ ఏదైనా వీరు అత్యున్నత దశకు చేరుకుంటారు. అలా చేరుకోక పోతే అది కేవలం వీరి తప్పిదమే అవుతుంది. మరికొంతమందిలో భక్తిభావాలు. మత విశ్వాసాలు, ఆత్మజ్ఞానం, నింగిని తాకుతాయి. భగవాన్ రమణమహర్షి (30-12-1879) ఇందుకో నిదర్శనం. చెన్నై తిరువణ్ణామలైలో ఉన్న ఆయన ఆశ్ర మాన్ని సందర్శించాల్సిందే. అరుణాచలేశ్వరుడు శివుడు కొలువున్న దివ్యక్షేత్రం. ఆ క్షేత్ర గిరిప్రదక్షణం (15కి.మి) ఒక్కసారి చేసినా పునర్జన్మ ఉండదంటారు.

వీరు తమ కలం బలం మీద గొప్ప నమ్మకాని కలిగి ఉంటారు. దినపత్రికల్ని, వార్తాపత్రికల్ని స్థాపిస్తారు. కత్తి కన్నా కలం గొప్పదని తెలిసినవారు.

చాలా మందికి శత్రువులేర్పడతారు. రాముడున్నపుడు రావణుడుంటాడు. కృష్ణుడు ఉన్నపుడు పౌండ్రక వసుదేవుడుంటాడు. దేవుళ్లకే శత్రువులు తప్పలేదు. వీరి అభివృద్ధి, అదృష్టంచూసి ఓర్వలేని వారుంటారు. అయితే ఇందులో వీరి స్వయం కృతాపరాధం కూడా ఉంటుంది. రాంగ్ ధింకింగ్ వైపు వెళ్తే, ఈ రాశివారిలో

సైతం కొంతమంది తమ స్వార్థం కోసం ఎంతకైనా దిగజారుతారు. ఈ కాంబినేషన్‌లో కూడా చాలామందికి రెండవపెళ్లి తప్పదు. వీరిని రైజ్ చేసే గాడ్‌ఫాదర్ల అండ కొంతమందిని నియంతలుగా మారుస్తుంది. అలాంటి వ్యక్తుల్ని సంఘటనల్ని ప్రాక్టికల్‌గా చూసాను. 12 డిసెంబర్‌లో పుట్టిన ఓ వ్యక్తి ఎం.కామ్. చేసాడు. నిరుద్యోగి. ఉద్యోగం చేసే భార్యవస్తే ఆర్థికంగా బాగుంటుందని కలక్టర్ ఆఫీసులో క్లర్క్‌గా పనిచేస్తున్న ఒక అమ్మాయిని ఏరి కోరి చేసుకున్నాడు. దాంతో అతడి స్టార్‌మారింది. అతడి పినతండ్రి స్టేట్స్‌లో మెడికల్ కోర్స్‌చేసి హైద్రాబాద్‌లోపెద్ద మందుల ఫ్యాక్టరీ పెట్టి ఇతడికి మంచి ఉన్నతపదవిలో నియమించడంతో, జీతం, కమీషన్ రెండింటితో బాగాసంపాదించాడు. మంచికారు, అపార్ట్‌మెంట్ కొనేటప్పటికి భార్య ఉద్యోగం చేయడం నచ్చలేదు. అప్పటికి ఆమెకూడా గవర్నమెంట్ ఆఫీసర్ అయ్యింది. న్యాయానికి అది అతనికి గర్వకారణం. అలాగే ఆఫీసర్ కావడం అతడి భార్యకల. మరింత పై అధికారికావడం కోసం ఆమె ప్రయత్నిస్తున్నప్పుడు అహంభావంతో ఆ ఉద్యోగానికి రాజీనామా చేయమన్నాడు. ఒకప్పుడు నా ఉద్యోగమే మనకు జీవనాధారమైంది. మీరు రైజ్ అయ్యారని నన్ను ఉద్యోగం మానేయమంటే ఎలా? ఎంతో కష్టపడి సాధించుకున్న ఉద్యోగం అని ఆమె ఎంత ప్రాధేయపడినా వినలేదు. పర్యవసానం నిత్యసంఘర్షణ కోట్లాట, కోర్ట్‌కేస్, విడాకులు.

3-12-1884లో పుట్టిన బాబు రాజేంద్రప్రసాద్ ఈ దేశపు తొలి రాష్ట్రపతి. రష్యావిప్లవ నాయకుడు జోసఫ్ స్టాలిన్ 21-12-1978లో జన్మించాడు. వైయస్ ఆర్ పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిపక్షనేత వైయస్ జగన్ 21-12-1972లో పుట్టారు. అలనాటి సినీనటి షావుకారు జానకి 12-12-1931లో పుట్టింది. మోడ రన్ హీరోయిన్ తమన్నా 21-12-1989 జననం.

ఆర్థికంగా-వయసులో ఉన్నప్పుడు ఆర్థికస్థితి బాగుంటుంది. వృద్ధాప్యంలో గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటారు. ముందు చూపుతో ఆస్తిపాస్తులు, ధనం సముపార్జించు కోడం సముచితం.

ఆరోగ్యంగా - చిన్నపాటి అనారోగ్యాలు తప్ప సాధారణంగా ఆరోగ్యం బాగుం టుంది. అధిక బరువు పట్ల జాగ్రత్తగా ఉండాలి. అధిక శ్రమ చేసినందువల్ల నరాలు దెబ్బతిని, వెన్నుముక, చేతులు భుజాలు, తలలోనొప్పులు, స్పాండిలైటిస్ రావొచ్చు. పక్షవాతం వచ్చే అవకాశాల్ని సైతం కాదనలేం. డైట్ కంట్రోల్, వాకింగ్ తప్పనిసరి.

డిసెంబర్‌లో 4,13,22,31 రాహుగ్రహ సంఖ్యల్లో పుట్టిన తేది ఫలితాలు

రాహుగ్రహం, ఈ గ్రహంలో పాటువుండే సూర్యుడు, ధనస్సురాశి అధిపతి గురువు కాంబినేషన్ ఇది. జీవిత ప్రారంభంలో కొంతమందికి అలవికాని కష్టాలు, మరికొంతమంది గోల్డెన్ స్పూన్‌తో పుట్టడం, కొంతమంది స్త్రీ, పురుషులు ఒకటికి మంచి వివాహాలు చేసుకోడం, మరికొంత మందికి పెళ్లైనా సంసార జీవితమే లేక

ఆధ్యాత్మిక మార్గంలోకి రావడం, కొంతమందికి సినీరంగంలో అసమాన గుర్తింపు లాంటి విచిత్ర ఫలితాలు ఉంటాయి.

రాహువు ఛాయగ్రహం, రాక్షసగ్రహం, ధనస్సురాశి గురువు బృహస్పతి దేవ తాంశ, సాక్షాత్తు దేవతల గురువు. కనుక ఈ రెండు గ్రహాల మధ్య వైరుధ్యంతప్పని సరి. అమోఘమైన తెలివితేటలు, అద్భుతమైన మేధస్సు, కొత్త విషయాలు కనిపెట్టడం, పరిశోధనాసక్తి, దూరదృష్టి లాంటి పాజిటివ్ సుగుణాలున్నా, కొందరు అందరికీ దూరమై, అధికంగా అపార్థం కాబడే అవకాశాలున్నాయి. క్రూరమైన వదంతులు వీరిపై వ్యాప్తిచెంది నిస్సహాయులవుతారు. అన్నీ ఉన్నా, అందరూ ఉన్నా ఒంటరి జీవితం అనుభవించేవారు కొందరు.

వీరిది ఇండిపెండెంట్ మనస్తత్వం. తమ భావాల్లో, చర్యల్లో స్వేచ్ఛను కోరు కుంటారు. ఆశ్చర్యకరమైన స్వప్నాలు, సహజ పరిజ్ఞానం, ముందుగానో, ఆలస్యం గానో జ్యోతిషశాస్త్రాలపై మక్కువ. ఇంకా సాహిత్య, సంగీత, చలనచిత్రాల ద్వారా కెరీర్, సంపాదన ఉంటాయి.

పాటల టంకశాల పద్మశ్రీ ఘంటసాల (4-13-1922) విజయనగరంలో సంగీతం అభ్యసిస్తున్నపుడు దుర్భర పేదరికం అనుభవించాడు. సినిమాల్లో ప్రవేశించి, పాపులర్ అయ్యాక ఇక దేనికీ వెనక్కితిరిగి చూడాల్సిన అవసరం లేకుండా పోయింది. తెలుగులో అజరామరమైన గీతాల్ని గానం చేసారు. ఎన్నోగీతాలకు స్వరకల్పన చేసారు. ఒకట్రెండు చిత్రాల్లో నటించారు. సరళాదేవి, సావిత్రి వారి భార్యలని పత్రికా కథనం. అదే విదేశాల్లో ఉన్నప్పుడు, సినిమాలు గురించి ఇంకా ఆలోచించ నప్పుడు నటుడు కృష్ణ కాలేషీట్లు దొరక్క రామానాయుడు తనయుడు వెంకటేష్ (13-12-1960) కు తండ్రి నుండి పిలుపురాగా, సినిమా ఏక్టరయ్యారు. ఎన్నో సూపర్‌హిట్ సినిమాల్లో నటించారు. 4-12-1829లో పుట్టిన ఐ.కె. గుజ్రాల్ ప్రధానమంత్రి కావడం. 4-12-1829లో పుట్టిన ఆర్.వెంకట్రామన్ రాష్ట్రపతి కావడం, ఈ రాశిలో రాహువు ఇచ్చిన రాజపురాధీశ యోగం. రాహువుతో ప్రభావం చూపే సూర్యుడు కూడా దీనికి మరో కారణం. అలాగే 13-12-2001 లో భారత పార్లమెంట్‌పై ఉగ్రవాదుల దాడి రాహువు నెగిటివ్ ఎఫెక్ట్. పాకిస్తాన్ సబ్‌మెరైన్ 'ఘాజీ'ని విశాఖ సాగర తీరంలో మన నౌకాదళం ముంచేసినందుకు 04 డిసెంబర్‌ను ప్రతీఏటా 'నేవీ వీక్' గా సెలబ్రేట్ చేస్తారు. సినీనటి లక్ష్మి (13-12-1952) సైతం ఒకటికి మించిన వివాహాలు చేసుకున్నారని ఇంటర్నెట్ కథనం.

ఎలక్ట్రిక్ ఎలివేటర్ కనుగొన్న జర్మన్ శాస్త్రవేత్త. ఎరిక్ వెర్నర్ వోన్ 4-12-1816లో పుట్టారు. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మన గణితమేధావి రామానుజం 22-12-1887లో జన్మించారు. మేథ్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సైన్స్, ఇంజనీరింగ్ ఆవిష్కరణలకు సైతం రాహువు కారకుడు. ప్రముఖ సంగీత దర్శకుడు చలపతిరావు 22-12-1920లో కళావాచస్పతి కొంగర జగ్గయ్య 31-12-1926లో పుట్టారు.

రామకృష్ణ పరమహంస భార్యామణి శారదామాత 22-12-1853లో జన్మించి, కారణ జన్ములయ్యారు. కలకత్తా, కాశీపుర్‌లో ఉన్న రామకృష్ణ పరమహంస వారి నివాసాన్ని స్వయంగా వెళ్లి చూసాను. వారు ఆరాధించి, ప్రత్యక్ష ప్రసన్నం చేసుకున్న దక్షిణేశ్వర్ కాళికామాతను కూడా దర్శించాను. జీవితం ధన్యం అయినట్టనిపించింది. భగవద్గీత గానం చేయడం ద్వారా ఘంటసాల తన జన్మను ధన్యం చేసుకున్నారు.

ఆర్థికంగా- పలు మార్గాల ద్వారా ధనం వస్తుంది. అయితే ఆ డబ్బును నిల్వ చేసుకోడం కష్టం. దానికి కారణం వీరి ఉదారగుణం కొంత కావొచ్చు. కాని తగిన డబ్బు, ఆస్తిపాస్తులు దాచుకోకపోతే వృద్ధాప్యం భారమవుతుంది.

ఆరోగ్యంగా - అగ్ని, కార్లు, విమానాలు, గుర్రాలు, ఏక్సిడెంట్లు, వంటి వాటి వల్ల ప్రమాదం పొంచి ఉంటుంది. వింతైన వ్యాధులు, కడుపునొప్పి, ఆకస్మిక జ్వరం, ఊపిరితిత్తుల్లో సమస్య, గొంతు, ముక్కు, సైనస్ వ్యాధులు వచ్చే అవకాశం వుంది.

డిసెంబర్ 5,14,23 బుధగ్రహ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

బుధగ్రహం, గురువు బలమైన ఇల్లు ధనస్సురాశిలో బుధ, గురుల కలయిక ఇది. గురు బుధులు శత్రువులు. అయితే ఇద్దరూ జ్ఞానకారకులు. మరోవిధంగా పురాణాల ప్రకారం బుధుడికి బృహస్పతి పెంపుడు తండ్రి. వీరి కాంబినేషన్‌లో స్త్రీ పురుష సంబంధాల్లో కొంత అనైతికత ప్రభావం చూపిస్తుంది. 05 డిసెంబర్, 14 డిసెంబర్ 23 డిసెంబర్‌లో పుట్టిన వారిలో కొంతమందిని జాగ్రత్తగా పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతుంది. ఇదొక రకమైన యోగం. అలనాటి హీరోకమ్ నిర్మాత, దర్శకుడు రాజ్‌కపూర్ తన సినిమాల్లో హీరోయిన్లను అర్ధనగ్నంగా చూపించేవాడు. సత్యం, శివం, సుందరం చిత్రంలో జీనత్‌ఆమన్‌ను ఇలా చూపించాడు. అలాగే తన హీరోయిన్లతో చాలా సన్నిహిత సంబంధాలు కలిగి వుండే వాడని ప్రతీతి.

వీరి మెదడు పాదరసంలా పనిచేస్తుంటుంది. చక్కని తెలివితేటలుంటాయి. సరదాగా ఉంటారు. అయితే మానసికంగా గాని, శారీరకంగా గాని విశ్రాంతి తీసుకోరు. చేతులతోగాని, బ్రెయిన్‌తోగాని ఏదో పనిచేస్తుంటారు. తమ ఆలోచనల్లో, ప్లాన్స్‌లో స్వేచ్ఛను కోరుకుంటారు. వీరి ఇష్టాయిష్టాలు తొందరపాటు తనంతో కూడుకొని ఉంటాయి. జీవితంలో ఎదగడానికి కావాల్సిన మేధాశక్తిని కలిగివుంటారు. అయితే వీరు అవిశ్రాంతత (రెస్ట్‌లెస్‌నెస్) ను కంట్రోల్ చేసుకోగలిగితే ఏ పనిలోనైనా మరింత విజయం సాధిస్తారు.

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు, ఫిలింమేకింగ్, ఫిలిం ఏక్టింగ్, సాహిత్యం, సైన్స్, మెడిసిన్, లా లాంటి ఎన్నో రంగాలు వీరికి అనువైనవి. వెహికల్స్‌పై స్పీడ్‌గా వెళ్లడం ఇష్టం. వీరికి స్పీడ్ మేనియా అధికం. దీన్ని కంట్రోల్ చేసుకోలేకపోతే లైఫ్‌ను రిస్క్‌లో పెట్టినట్టే అవుతుంది.

క్రీడలంటే కొంతమందికి ఇష్టం. గుర్వపుస్వారి. జంతువులతో గడపడం మరి కొందరికి ఇష్టం. స్త్రీలంటే పురుషులకు, పురుషులంటే స్త్రీలకు ఆకర్షణ. ఇది ఎన్నో లవ్ ఎపిసోడ్లకు, ఇల్లీగల్ సంబంధాలకు దారితీస్తుంది. అయితే పెళ్లిఅనుకూలిస్తుంది. ఆ పెళ్లి ఆలస్యంగా చేసుకుంటే మరింత బాగుంటుంది.

వీరు మంచి జ్యోతిష్కులవుతారు. బుధశక్తి, గురుశక్తి, జ్యోతిషం, న్యూమరాలజీ రంగాల్లో అమిత మేధాశక్తిని, వాక్సుద్ధిని ఇస్తుంది. ఈ రెండు గ్రహాలు జ్యోతిష గ్రహాలు. ప్రముఖ ఫ్రెంచి జ్యోతిష్కుడు నోస్ట్రాడామస్ అద్భుతమైన జ్యోతిష్కుడు. ఆయన ఎప్పుడో చేసిన జ్యోతిష ప్రిడిక్షిన్స్ ఈనాటికి నిజం అవుతున్నాయి. అమెరికా ట్విన్ టవర్స్‌మీద ఉగ్రవాదుల విమానదాడి, అమెరికా, ఇరాక్ యుద్ధం, లాంటి ఎన్నో వాస్తవాలు నేటికీ, అలాగే జరుగుతున్నాయి. ఆయన పుట్టిన తేదీని 14 లేదా 21 డిసెంబర్ 1503 గా ఇంటర్నెట్ పేర్కొంది. కాని నాకైతే అది '14' అనే అన్పిస్తుంది.

ప్రముఖ సినీనటి రాజమండ్రి అమ్మాయి సమీరారెడ్డి 14-12-1983లో పుట్టింది. ఆమె డ్యాన్సులు స్పీడ్‌గా ఉంటాయి. హీరో రానా 14-12-1984లో పుట్టాడు. ఈటీవి సుమన్ (23-12-1966) చిన్నవయసులోనే మరణించడం దారుణం. బ్రిటిష్‌రాజు 6-కింగ్‌జార్జ్ 14-12-1895లో జన్మించాడు. ప్రముఖ సినీ నిర్మాత వాల్‌డిస్నీ 5-12-1901లో పుట్టాడు. ప్రఖ్యాత యోగా గురువు బికె ఎస్ అయ్యంగార్ 14-12-1918లో పుట్టాడు. ఇది మేధావుల రాశి అని అర్ధమవు తూనే వుంది. భారతగత ప్రధాని చౌధురీచరణ్‌సింగ్ 23-12-1902లో జన్మించాడు.

ఆర్థికంగా- ఆర్థికంగా అదృష్టవంతులు. షేర్లలో పెట్టే డబ్బు నష్టపోయే అవ కాశం ఉంది. ఓల్డ్ ఏజ్‌కు ముందుగానే జాగ్రత్త పడాలి.

ఆరోగ్యంగా - పని రాక్షసులుగా ఉండి సమయానికి భోజనం చెయ్యరు. కంటిన్యూగా పనిచేస్తూ విశ్రాంతి తీసుకోరు. ఇందువల్ల వీరి స్టమక్ అప్‌సెట్ అవు తుంది. నరాలు స్ట్రెయిన్ అవుతాయి. ఇవి దీర్ఘకాలిక రోగాల్ని తీసుకొస్తాయి.

డిసెంబర్ 6,15,24 శుక్ర గ్రహ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

శుక్ర గ్రహం, ధనస్సులో గురువు, ఇది శుక్ర, గురువు గ్రహాల కలయిక. శుక్రుడు రాక్షస గురువు. బృహస్పతి దేవతల గురువు. ఈ గురువుల మధ్య వైషమ్యం సహజం. అయితే ఈ వైషమ్యం ధనస్సు రాశిలో కనపడకపోడం ఆశ్చర్యం.

వీరిది తేలికైన హృదయం. సంతోషంగా ఉండే మనస్తత్వం. ప్రకృతి అన్నా అందమైన వస్తువులన్నా ఆరాధనా భావం. మంచి ఆతిథ్యంతో స్నేహితుల్ని, బంధు వుల్ని ఆదరిస్తారు. అవుట్‌డోర్ క్రీడలు, జంతువులంటే ఇష్టం. కుక్కల్ని పెంచుతారు. కొంతమంది గుర్రాల రేసుల్ని ప్రేమిస్తారు. జంతువుల కృత్రిమ గర్భోత్పత్తి సంస్థల్లో ఉద్యోగాలు చేస్తారు.

వీరి చుట్టూ ప్రశాంతంగా ఉండాలి. వర్రీస్ అంటే ఇష్టం ఉండదు. కాని కొన్నిసార్లు అది తప్పదు. వీరికి రెండు రకాల ఆదాయవనరులుంటాయి. చాలా వాటిలో రెండు విధాలా కలసివస్తుంది. 15-12-1933లో పుట్టిన బాపు చేయి తిరిగిన చిత్రకారులు. ఎన్నో పత్రికలను బొమ్మలు గీస్తుండేవారు. ఆయన గీసిన అందమైన అమ్మాయి చిత్రాన్ని 'బాపూ బొమ్మ' అంటారు. ఆయన వేసిన కార్టూన్లు సుప్రసిద్ధం. ఇది ఆయన తొలి వృత్తి. ఆపైన ఆయన సినీరంగంలో ప్రవేశించి సాక్షి, ముత్యాల ముగ్గు, బుద్ధిమంతుడు, అందాలరాముడు లాంటి ఎన్నో చిత్రాలకు దర్శకత్వం వహించారు. వాటిలో ముత్యాలముగ్గు, బుద్ధిమంతుడు సూపర్‌హిట్. సినీరంగం అదనపు ఆదాయాన్ని ఇచ్చింది కదా! సీతాకళ్యాణం సంపూర్ణ రామాయణం, భక్తకన్నప్ప, రామరాజ్యం లాంటి అపురూప కళాఖండాలూ తీసారు.

సినీ నిర్మాణం,నటన,దర్శకత్వం,గవర్నమెంట్ ఉద్యోగులు, అధికార్లు, ఆలయ ధర్మకర్తలు,పుస్తకాల షాపు, కళాఖండాలు, ట్రావెలింగ్ ఏజన్సీ, మొక్కల, పూల నర్సరీ ఆర్ట్‌గేలరీ, ఇంటీరియల్ డెకరేషన్. షాపింగ్ మాల్, రెస్టారెంట్, లాడ్జి, విద్యాలయాలు వస్త్రప్రపంచం, బంగానే ఆభరణాల షాపు లాంటివి కలసివస్తాయి. రత్నాలు అమ్మవచ్చు.రైలు,బస్సుల్లో అవలీలగా స్నేహితుల్ని సంపాదించుకుంటారు. కొన్ని పరిచయాల్ని, స్నేహాల్ని జీవితాంతం కొనసాగిస్తారు.బాపు, ముళ్లపూడి వారిది అలాంటి స్నేహమే.

స్త్రీ, పురుషుల్లో చాలామందికి రెండు పెళ్లిళ్లు అయ్యే అవకాశం వుంది. ఇద్దరేసి పిల్లలు ఉండే అవకాశమూవుంది. 24-12-1924లో పుట్టిన హిందీ సినీ మధుర నేపధ్యగాయకుడు మహమ్మద్‌రఫీకి రెండు పెళ్లిళ్లు అయ్యాయి. ఆయన ముద్దుపేరు 'పీకో'.

6-12-1935లో పుట్టిన అద్భుతనటి సావిత్రి అప్పటికే రెండు పెళ్లిళ్లు, అయినా ప్రముఖ తమిళనటుడు జెమినీ గణేశన్ ఆకర్షణలోపడి అతడ్ని ప్రేమించి తిరుపతిలో రహస్యంగా వివాహం చేసుకొని ఆ వాస్తవం రెండేళ్ల తర్వాత 'లక్స్' సబ్బు ప్రకటనలో సావిత్రి జెమినీ గణేశన్ అని వ్రాయడం ద్వారా లోకానికి తెలియపర్చింది. ఆ పెళ్లి చేసుకున్నందుకు ఫలితంగా ఆమెపడిన బాధ వర్ణనాతీతం. 'మూగమనసులు' చిత్రం తమిళంలో శివాజీగణేశన్‌తో తీయబోయింది. అదిపూర్తి కాలేదు. చాలా డబ్బు పోయింది. స్వీయ దర్శకత్వంలో మాతృదేవత సినిమా సక్సస్ అయినా ఆమెకు డబ్బు రాలేదు. ఆమె అమాయకత్వాన్ని మంచితనాన్ని, వితరణ గుణాన్ని ఎంతోమంది కేష్ చేసుకొని ఆమెను మాత్రం నమ్మకద్రోహంతో ఆర్థిక సుడిగుండాల్లోకి నెట్టివేసారు. ఫలితంగా ఒకప్పుడు వెండితెరపై రారాణిగా వెలిగిన ఈ అసమాన సౌందర్యవతి, మహనటి మూగగా దయనీయంగా '46'ఏళ్ల చిన్నవయసుకే ఈ లోకంనుండి శాశ్వితంగా శలవు తీసుకొంది. 'ప్రేమ' పేరిట వంచించబడే శుక్ర సంఖ్యాజాతకులకిది కనువిప్పు.

హిందీ హీరో నటి శ్రీదేవి మరిది అనిల్‌కపూర్ 24-12-1959లో పుట్టారు. పుట్‌బాల్ దిగ్గజం బైచుంగ్ భూటియా 15-12-1976లో జన్మించాడు.

ఆర్థికంగా - వీరు ప్రయత్నం చేసినా, చెయ్యకపోయినా, సాధారణంగా డబ్బు విషయంలో అదృష్టవంతులే. వివాహంవల్ల, బంధువుల మరణంవల్ల, కానుకలు, వీలునామాల వల్ల డబ్బు వస్తుంది. అయితే ఈ అదృష్టం అలాగే వీరివద్ద ఉండిపోదు కనుక వృద్ధాప్యానికి డబ్బు, ఆస్తులు, దాచుకోవాలి.

ఆరోగ్యంగా - ఆరోగ్యం సాధారణంగా బాగుంటుంది. అయితే ఖరీదైన, విలాసవంతమైన తిండి, లగ్జరీ జీవితంవల్ల నష్టం. అయినా దాన్ని వదులుకోడం కష్టం. స్థూలకాయం,ప్రేగుల్లో, వక్షస్థలంలో ట్యూమర్స్, కేన్సర్, హృద్రోగాలు వచ్చే అవకాశం వుంది.

డిసెంబర్‌లో 7,16,25 కేతుగ్రహ సంఖ్యల్లో పుట్టినతేదీ ఫలితాలు

కేతుగ్రహం, ఈ గ్రహంతోపాటు చంద్రగ్రహం, ధనస్సురాశి నేత బృహస్పతి అసమాన గ్రహ కలయిక ఇది. ఇది ఒకరకంగా కుతూహలం కలిగించేది. మరో విధంగా వివాదాస్పదమైంది. చంద్ర, కేతువులు స్వభావరీత్యా మర్యాదగానూ, తమ పనుల్లో సర్దుబాటుతత్వంతోనూ ఉంటారు. కాని గురువు తనబలమైన ఇల్లు ధనస్సు రాశిలో డామినెంట్‌గా ఫోర్స్‌ఫుల్‌గా గట్టికోరికలతో నియంతలా ఉంటాడు కనుక వీరు మంచి విద్యావేత్తలు, పండితులు అవుతారు. నేను కాశీ వెళ్లినపుడు అక్కడ వెలసిన బనారస్ హిందూ విశ్వవిద్యాలయాన్ని చూసాను. అదొక గొప్ప ప్రతిష్టాత్మక మైన సరస్వతీ నిలయం. ఎంతోమంది లబ్ధప్రతిష్టులు. దేశనాయకులు, సాహిత్యవేత్తలు ఆ విశ్వవిద్యాయలంలో చదువుకున్నారు. ఆ విద్యాలయ వ్యవస్థాపకులు 25-12-1861 లో పుట్టిన పండిట్ మదన్ మోహన్ మాలవ్య. వారి నిలువెత్తు విగ్రహం స్ఫూర్తిదాయకంగా అక్కడ నిలిచి ఉంటుంది. అందుకే ఈ డేటాఫ్‌బర్త్ కాంబినేషన్లో జన్మించినవారు మంచి టీచర్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు, అవుతున్నారు. ప్రయత్నిస్తే ఎవరైనా కావొచ్చు. ఇంకా సినీ, సంగీత, చిత్రలేఖనం, సాహిత్య, వేదాంత, జ్యోతిష, ఆధ్యాత్మికతలాంటి ఎన్నో రంగాల్లో రాణించవచ్చు కాని ఆ కోరికను కేవలం మనసుకే, వీరి ఆలోచనలకే పరిమితం చేయరాదు. వాటిని అమల్లో పెట్టాలి. కృషిచెయ్యాలి. సాధించాలి. 'కృషి వుంటే మనుషులు ఋషులవుతారు' అన్న వాస్తవాన్ని సదా గుర్తుంచుకోవాలి. అప్పుడే విద్యల అధిదేవుడు బృహస్పతి అంశలో పుట్టినందుకు జీవిత సార్థకత. అలాగే సైంటిఫిక్, ఇంజనీరింగ్, టెక్నికల్ రంగాల్లో సైతం వీరు ఎవరికీ తీసిపోరు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో విదేశీ ఉద్యోగాల్లో వీరు విస్తరించి ఉంటారు.

25-12-1642లో పుట్టిన సర్ ఐజాక్ న్యూటన్ అద్భుతాలు చేసారు. 25-12-1924లో జన్మించిన భారతప్రధాని. మేధావి అటల్ బీహర్‌వాజ్‌పేయ్ స్వయంగా మంచి పండితులు. ఆయన మెంటల్ బేలన్స్ అభినందనీయం. అందుకే

ఆయన ఎందరికో నచ్చిన మెచ్యూర్డ్ నాయకుడు. ఆయన పెళ్లి చేసుకోకపోడం ఆశ్చర్యం. అశేష మానవాళికి సన్మార్గాన్ని, ప్రేమను త్యాగాన్ని, ఆదర్శాన్ని, భక్తి మార్గాన్ని ప్రభోదించిన జీసస్ క్రీస్తు (25-12-07బిసి) అవతార పురుషులు. ఇండియా నుండి పాకిస్తాన్ విడిపోడానికి కారణమైన మహమ్మద్ జిన్నా 25-12-1876లో పుట్టాడు.

సినీరంగంలో తన అందచందాలతో ఒక వెలుగు వెలిగిన నగ్మా (25-12-1974) ఆకస్మికంగా ఇక్కడ తెరమరుగు కావడానికి పెళ్లయిన ఒక తమిళ సుప్రసిద్ధ హీరోతో ప్రేమలోపడి అది విఫలం కావడమే అని పత్రికల్లో వచ్చింది. ఏది ఏమైనా ఆమె తన అదృష్టాన్ని, సినీవైభవాన్ని నిలబెట్టుకోలేకపోయిందనే చెప్పాలి. మనసును అతలా కుతలం చేసే ప్రేమ, ఆకర్షణలో ఏముంది? ఇలాంటి విషయాల్లో కేతువు మనుషుల్ని పడగొడ్తాడు. మంచి కెరీర్ ధ్వంసమై పోతుంది. ఆ తరువాత విచారించి ప్రయోజనం ఏముంది? అవకాశాలనేవి జీవితంలో అరుదుగా వస్తాయి. వాటిని నిలబెట్టుకోవాలంటే గురువిచ్చే జ్ఞానాన్ని, మానసిక దృఢత్వాన్ని అలవర్చుకోవాలి. విజ్ఞుల సలహా తీసుకోవాలి. ఒక జ్యోతిష్కుడిగా నేను చాలామందికి డేటాఫ్‌బర్త్‌ల మీద నాకున్న 30 ఏళ్ల రిసెర్చ్, కమాండ్, అనుభవాలతో ఎన్నో సలహలిస్తుంటాను. అది విని ఆచరించినవారు బాగుపడ్తున్నారు. కెరీర్ పరంగా, ఆర్థికంగా టాప్ పొజిషన్‌లోకి వెళ్తున్నారు. విననివారు, లైట్‌గా తీసుకొనేవారు, వెనుకబడిపోతున్నారు. నేను వ్రాస్తున్న జ్యోతిష పుస్తకాలే నా సందేశాలు. ఎంత కష్టపడితే నాకీ దైవ విద్య అబ్బింది? మనిషిని ఉన్నతపథంలోకి తీసుకెళ్లే అదృష్ట సుగంధాల్ని అద్దే సంఖ్యా శాస్త్రాన్ని అందరికీ అతి స్వల్పమొత్తం తీసుకొని నేర్పుతున్నాను. రాష్ట్రవ్యాప్తంగా '100'మంది నావద్ద ఈ విద్య, కరస్పాండెన్స్ పద్ధతిలో నేర్చుకుంటున్నారు. కొంత మంది స్వంత న్యూమరాలజీ కన్సల్టేషన్ కేంద్రాల్ని తెరచి, రోజుకు వేల ఆదాయం పొందుతున్నారు. కొందరు భక్తి టివిలోకి వచ్చి నాకే ఆశ్చర్యం కల్గిస్తున్నారు. ఒక్కోసారి ఇదంతా తల్చుకుంటే అద్భుతమనిపిస్తుంది. నా జన్మ సార్థకమైందనిపిస్తుంది. నా పుస్తకాలకు వస్తున్నపేరు, మార్కెట్లో వాటికున్న క్రేజ్, డిమాండ్, అమ్మకం చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుంది. తమ వేదికలమీద 'న్యూమరాలజీ' గురించి తెలుపమని, ఈ రోజుకీ, లయన్స్, రోటరీ, వాసవీక్లబ్ వారి ఆహ్వానాలు అందుతునే ఉన్నాయి.

16-12-1912 లో పుట్టిన సినీ దర్శకులు ఆదుర్తి సుబ్బారావు, ఇద్దరు మిత్రులు, వెలుగునీడలు, డా. చక్రవర్తి, మూగమనసులు లాంటి గొప్ప చిత్రాలు తీసారు. కృష్ణలాంటి హీరోలకు లైఫ్ ఇచ్చారు. జనరల్‌గా ఈ చాలామంది 16 డిసెంబర్‌లో పుట్టినవారు ఇంటిలో ఇల్లాలు ఉండగా, పరాయిస్త్రీలతో అక్రమ సంబంధ బాంధవ్యాలు, వయసుతో సంబంధం లేకుండా పెట్టుకొని, డబ్బునూ, ఆరోగ్యాన్ని హరించుకుంటున్నారు. ఇలాంటివారు నా పరిచయస్థుల్లో, బంధువుల్లో కూడా

ఉన్నారు. అసలే '16'ని డెవిల్, డిస్ట్రక్షన్ నెంబర్ అంటారు. ఇదో ప్రమాదకర సంఖ్య. ఈ బలహీనతను తగ్గించుకోకపోతే విపత్కర పరిస్థితుల్ని ఎదుర్కొంటారు.

ఆర్థికంగా–అనిశ్చితిగా ఉంటుంది. కుటుంబ అవసరాలకు సరిపోదు. ఆర్థికంగా మరొకరి మీద ఆధారపడాలి. మోసపూరిత సంస్థల్లో పెట్టిన పెట్టుబడి, క్రికెట్ బెట్టింగ్, గుర్రాల రేసులు, లేడీ వీక్‌నెస్ లాంటివి వీరి ధనాన్ని హరించివేస్తాయి.

ఆరోగ్యంగా – వేళకు భోజనం చేయకపోడంవల్ల అజీర్ణబాధలు, అధిక ఆలోచనలవల్ల సరైన విశ్రాంతి, నిద్ర లేకపోడం, సెల్‌ఫోన్ / ఇంటర్నెట్ మీద టాకింగ్ / చాటింగ్‌లు వీరి ఆరోగ్యాన్ని డిస్ట్రబ్ చేస్తాయి.

డిసెంబర్‌లో 8,17,26 శని గ్రహ సంఖ్యల్లో పుట్టిన తేదీ ఫలితాలు

శనిగ్రహం, ధనస్సు రాశిలో బృహస్పతి, ఈ రెండు గ్రహాల విచిత్ర కలయిక ఇది. వివేకాన్ని ఇచ్చేవాడు గురువు. కర్మఫలాన్ని ఇచ్చేవాడు శని. ఈ రెండూ క్వయిట్ ఆపోజిట్ తత్వాలు. కనుక ఈ కాంబినేషన్‌లో పుట్టిన వ్యక్తులు తమజీవితంపట్ల వివేకంగా ప్రవర్తించాలి. తమకు తోచిందే వేదం అనుకోకుండా విజ్ఞుల్ని, జ్యోతిష వేత్తల్ని సంప్రదించాలి. వారిచ్చే నిర్మాణాత్మక సలహాల్ని పాటించాలి. అప్పుడే శని భగవానుడిచ్చే డామినెంట్ కర్మ (ఖర్మ) ఫలితాల్ని తగ్గించుకున్న వారవుతారు.

వీరిలోని సుగుణం గట్టిపట్టుదల, జీవితపు తొలియుక్తవయసు ప్రాయంలో కష్ట భూయిష్టమైన జీవితం. కోరికలు తీర్చుకోడంలో గొప్ప అడ్డంకులు. అయితే వీరి సహనమే వీరికి శ్రీరామరక్ష. ఏదీ సులువుగా వీరిదగ్గరకు రాదు. 'అగాధమౌ జలనిధిలోన ఆణిముత్యమున్నటులే..శోకాలా మరుగున దాగి సుఖమున్నదిలే...ఏది తనంత తాను నీదరికి రాదు. శోధించి, సాధించాలి. అదియే ధీరగుణం' అన్నపాట సరిగ్గా వీరికి సరిపోతుంది. వీరు తమకున్న సహనం, నెమ్మదితనం, పట్టుదల వల్ల ఏ రంగంలో ఉన్నా సాలిడ్ పొజిషన్‌నునిర్మించుకుంటారు. 17-12-1958లో పుట్టిన ప్రముఖ సినీహీరోయిన్ జయసుధ మొదట్లో చిన్నపాత్రలు, విలన్ వేషాలు కూడా వేసింది. అంచెలంచెలుగా తన నటనా ప్రతిభను, డైలాగ్ డెలివరీని మెరుగు పర్చుకొని తెలుగు చలన చిత్ర జగత్తును ఏలిన ఎన్టీఆర్, ఎయన్నార్, కృష్ణ, శోభన్ బాబులాంటివారి సరసన ధీటుగా నటించింది. తొలివైవాహిక జీవితంలో అపశృతులు దొర్లినా నిలదొక్కుకుంది. ఈ వయసులో కూడా తగిన పాత్రలు నటిస్తూనే ఉంది. ఒక వ్యాపారవేత్త అయింది. రాజకీయాల్లో ఎమ్మెల్యే అయింది. సుజాత అన్న పూర్వ నామాన్ని JAYASUDHA 11 11 36451 = 23 అనే అదృష్ట సంఖ్యలోకి మార్చుకుంది. ఈ పేరు ఆమెకు గొప్ప అదృష్టాన్ని తెచ్చిందనడంలోఏమాత్రం సందేహం లేదు. హిందీచిత్రాల్లో 8-12-1935లో పుట్టిన ధర్మేంద్ర హీరోగా అద్భుతమైన విజయాలు సాధించాడు. DHARMENDRA 4512455421 = 33 అనే అదృష్టసంఖ్యలో ఆయన పేరుంది. శనిగ్రహానికి బుధ (5) శుక్రులు (6) మంచి మిత్రులని నేనెన్నో నాపుస్తకాల్లో

వ్రాసాను. డ్రీమ్‌గర్ల్ హేమామలినితో ప్రేమలో పడ్డం. అప్పటికే పెళ్లయ్యి పెద్దకొడుకు లున్న ధర్మేంద్ర ఆమెను రెండోపెళ్లి చేసుకోడం, ఒకపెద్ద జర్క్.అయినా ఆయన దాన్ని అధిగమించగలిగాడు.ఆల్ హేపీస్.

ప్రముఖ హిందీ హీరోయిన్ షర్మిలా ఠాగూర్ సైతం అద్భుతనటి. ఆమె ఫెర్ ఫార్మ్‌న్స్ విశ్వరూపం చూడాలంటే ఒక్కరాజేష్ ఖన్నాతో నటించిన ఆరాధన సినిమా చాలు. క్రికెట్ దిగ్గజం పటౌడీ నవాబ్ ఇల్లాలు. షర్మిలాఠాగూర్ పేరు '42' శుక్ర సంఖ్యలో ఉండడం గమనార్హం. చాలా సక్సస్‌ఫుల్ స్త్రీమూర్తి. సినీ సెన్సార్‌బోర్డ్ సభ్యురాలు ఇటీవలే భర్త మరణించాడు.

వీరు ఇంకా మంచి న్యాయవాదులు, న్యాయమూర్తులు, వ్యాపారస్తులు, ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగులవుతారు.సాలిడ్ టీచర్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు అవుతారు. కొంత మంది రాజకీయంగా అద్భుతంగా రాణిస్తారు. 26-12-1983లో పుట్టిన చైనా విప్లవ నాయకుడు మావోజెడాంగ్ చైనా ప్రజల ఆరాధ్యనీయుడు. చైనా చక్రవర్తుల దుష్పరిపాలన నుండి ప్రజలను విడిపించాడు. స్వేచ్ఛ అభ్యుదయం, అభివృద్ధివైపు నడిపించాడు. కనుకనే ఆయన వారికి ఆదర్శదైవం. ఆయనకు మూడుపెళ్లిళ్ళు జరి గాయి. మరణించినా ఆయనపేరు నేటికి సజీవమే. ఈ ఒకటికి మించిన వివాహాలు వీరికి జరుగుతాయి. ఇదో జాతక ఫలితం.

చేస్తున్న పనిమీద కాన్సట్రేషన్, దృష్టి, ఆత్మవిశ్వాసం, డేషింగ్ నేచర్, వీటిని డెవలప్ చేసుకుంటే వీరికి మంచి గుర్తింపు వస్తుంది. తమ రంగాల్లో సెలబ్రిటీలు అవుతారు. సత్కారాలు పొందుతారు. అజాగ్రత్త,అలవిగాని దయాగుణం, వీరికి నెగిటివ్ ఫలితాన్నిఇస్తుంది.

మైసూర్ రాజు, టిప్పుసుల్తాన్ తండ్రి హైదరాలీ (8-12-1922) అతి స్వల్ప కాలమే కర్ణాటక బిజెపి ముఖ్యమంత్రిగా ఉన్న జగదీష్ శెట్టర్ 17-12-1955లో నేరప్రపంచ డాన్ దావుద్ ఇబ్రహీం (26-12-1955) లాంటివారు ఈ కాంబినేష న్‌లో జన్మించారు. ప్రవాస భారతీయుల ఆధ్యాత్మిక గురువు ఏకనాథ్ ఈశ్వరిన్ 17-12-1910 లో పుట్టారు.

ఆర్థికంగా – నెమ్మదిగా, అయినా స్థిరంగా డబ్బు కూడబెట్టారు. కొంతమంది కుటుంబ సభ్యులే విలన్లుగా మారి, వీరి డబ్బును కొల్లగొడతారు.త్వరగా డబ్బొచ్చేస్కీ ములు. జూదాలు, సినీనిర్మాణం, షేర్‌మార్కెట్ వీరికిసరిపడవు.ఆస్తి పాస్తులు, ఇళ్లు కొనుక్కోవాలి. డబ్బు కరెన్సీ రూపంలో వీరి దగ్గర ఉండదు. వృద్ధాప్యంలో ఈ ఆస్తులే వీరిని రక్షిస్తాయి. జీవిత భాగస్వామి,పిల్లల పేరు మీద మీ ఆస్తిపాస్తుల్ని పెట్టడం మంచిదికాదు. కడవరకు మీ పేరునే ఉండాలి.

అరోగ్యంగ – మంచి దేహదారుఢ్యం బలమైన నరాల వ్యవస్థ, అధిక కాలం శ్రమించే బలం వున్నా అపరేషన్లు తప్పవు.

డిసెంబర్‌లో 9,18,27 కుజగ్రహ సంఖ్యల్లో పుట్టినతేది ఫలితాలు

కుజగ్రహం, ధనస్సురాశి గురుగ్రహం ఆదర్శకలయిక ఇది. కుజగురులు పరస్పర మిత్రులు. ఈ కారణంగా ఈ కాంబినేషన్‌లో పుట్టినవారు సాధారణంగా అదృష్ట వంతులై వుంటారు. తమ ఆలోచనల్లో చేసేపనుల్లో గొప్ప ఆశావహ దృక్పథంతో ఉంటారు. గొప్పకోరికలు, పట్టుదల, దృఢమైన మనస్తత్వం వీరిని ముందుకు నడిపి స్తాయి. అయితే ఏంచేసినా వీరిలో నియంతృత్వ ధోరణి ఉంటుంది. తాము చేస్తు న్నదే కరెక్ట్ అనుకుంటారు. ముఖ్యంగా తమ స్వార్థం కోసం ఏమైనా చేస్తారు. సమ స్యలు, ఆపదలు వచ్చినపుడు వేగంగా స్పందించి నివారణాచర్యలు స్పీడుగా చేపట్ట డంలో ముందుంటారు. 'భయం' అంటే ఎరుగని వ్యక్తిలా ఉంటారు. ఆఫీసులో, గదుల్లో కూర్చుని అదేపనిగా పనిచేసుకోడం ఇష్టం ఉండదు. అవుట్‌డోర్ లైఫ్‌ను ప్రేమిస్తారు. అందుకే ఇందుకు తగిన పోలీస్, మిలట్రీ, నేవీ, వాయుసేన, సినిమాల షూటింగ్, రైఫిల్‌షూటింగ్, ఎస్కార్ట్ డ్యూటీ, క్రీడలంటే ఇష్టం. కరాటే, కుంగ్‌ఫూ, జూడో, కిక్‌బాక్సింగ్ లాంటి యుద్ధ విద్యలంటే మరీ ఇష్టం. మోటార్ రేస్, ఛేజింగ్, లాంటి సాహసోపేతమైన స్పోర్ట్ అంటే ప్రీతి. గుర్రపు స్వారీ కడునైపుణ్యంతో చేయ గలరు. జంతువుల మీద మంచి కమాండ్ ఉంటుంది.

స్త్రీలైలే పురుషుల్ని, పురుషులైతే స్త్రీలను ఆకర్షిస్తారు. కొంతమందికి ప్రేమ వ్యవహారాలు ఏర్పడతాయి. అవి పెళ్లికి దారితీస్తాయి. ముఖ్యంగా పెళ్లి విషయంలో అదృష్టవంతులు. 9-12-1946లో పుట్టిన సోనియాగాంధి, పెళ్లికి ముందురాజీవ్ గాంధిని ప్రేమించారు. ఆ తరువాత పెళ్లి ద్వారా ఇందిరాగాంధి కుటుంబంలోకి అడుగు పెట్టారు. ఇందిరాగాంధి తరువాత రాజీవ్‌గాంధి, ఆయన తర్వాత కాంగ్రెసు అధ్యక్షురాలిగా, యుపిఎ ఛైర్మన్‌గా రాజకీయ యోగాలు వరించాయి. ఒక దశలో ఫ్రైమ్ మినిష్టర్ అయ్యే అవకాశం వచ్చినా కారణాంతరాలవల్ల ఆ పదవి చేపట్టలేదు. అంతటి అధృష్టాన్ని నిచ్చింది ఈ గ్రహాల కంబైన్డ్ పవర్. అయితే చాలామంది లైఫ్ పార్టనర్‌ను కోల్పోడం రెండోపెళ్లి చేసుకొనే అవకాశం కూడా ఉంది. ప్రముఖ హాలీ వుడ్ సూపర్ హీరోయిన్ ఎలిజబెత్ టేలర్ (3-12-1932) వరుసగా 7 పెళ్లిళ్లు చేసుకుందని ఇంటన్నెట్ కథనం.

వీరిలో చాలామందికి చెప్పుకోదగ్గ మెకానికల్ ఎబిలిటీ వుంది వేగంగా పనిచేసే మిషన్లను నడిపించడంలో నైపుణ్యం కలిగివుంటారు. మంచి మెకానికల్ ఇంజనీర్లవు తారు. ఫ్యాక్టరీలలో, వర్క్‌షాపుల్లో, ఓడలలో మిసనరీ వర్క్‌ను స్కిల్‌ఫుల్‌గా హేండిల్ చేస్తారు.

ప్రముఖ బాలీవుడ్ విలన్ శత్రుఘ్నసిన్హా (09 డిశంబర్) పేరుమోసిన విలన్ పాత్రల్ని పోషిం చారు. వారి డైలాగ్ డెలివరీ విలక్షణంగా, ప్రత్యేకతలో ఉంటుంది. ప్రస్తుత బాలీవుడ్ హీరోయిన్ సోనాక్షి సిన్హా ఆయన తనయ. ఆమెనటించిన తొలిచిత్రం దబాంగ్ (తెలుగులో గబ్బర్‌సింగ్) సూపర్ హిట్. అలాంటి సూపర్ హిట్‌చిత్రాలు

ఆమె ఖాతాలో చాలా ఉన్నాయి. 27-12-1965లో పుట్టిన కండల వీరుడు సల్మాన్‌ఖాన్ '49'ఏళ్ల ఎలిజిబుల్ బ్యాచిలర్.ప్రముఖ నటి కత్రినాకైఫ్‌తో కొన్నాళ్ళు సహజీవనం, ఐశ్వర్యారాయ్ పెళ్ళికి ముందు ప్రేమాయణం.త్రాగిన మైకంలో కారునడిపి రోడ్డు మీద కొందరి మరణానికి కారకుడవడం, జింకలవేట, పోలీసుకేసులు, కారాగారా వాసం ఇలా అతడి జీవితంలో ఎన్నో సంఘటనలు. 18-12-1946లో పుట్టిన ప్రముఖ హాలీవుడ్ స్టార్ డైరెక్టర్ స్టీవన్ స్పిల్‌బర్గ్ వెండితెరమీద అంతరించిపోయిన డైనోసార్లని మళ్లీ సృష్టించాడు. 'జురాసిక్‌పార్క్' చిత్రానికి సీక్వెల్స్ తీసాడు. గ్రహం తరయానాలు, గ్రహంతర జీవుల్ని సెల్యులాయిడ్‌పై సజీవంగా ఆవిష్కరించాడు. సుప్రసిద్ధ ఆంగ్ల అంధకవి జాన్ మిల్టన్ (9-12-1608) 03 పెళ్లిళ్లు చేసుకున్నాడని ఒక కథనం. ప్రముఖ ఆధ్యాత్మిక కవి,గాయకుడు, భక్తాగ్రేసరుడు సూరదాసు 9-12-1484లో పుట్టాడు.

ఆర్థికంగా- సాధారణంగా ఆర్థిక విషయాలో అదృష్టవంతులు. ఊహించని, ఎదురుచూడని కోర్టు వ్యవహారాల ద్వారా, పెళ్లి ద్వారా, షేర్స్ ద్వారా లబ్ధి పొందుతారు. రేపిడ్ టర్నోవర్ ఉండే వ్యాపరాలు చేస్తే, తర్వతమైన అమ్మకాల ద్వారా ధనం సంపాదిస్తారు. ఆధునిక వ్యాయామశాల (జిమ్) ఏరోబిక్స్ ద్వారా కూడా మంచి ఆదాయం ఉంటుంది.

ఆరోగ్యంగా - ఈ విషయాల్లో వీరికి వీరే శత్రువులు. తమగురించి శ్రద్ధ తీసుకోరు. సాహసాలు చేస్తూ ఆరోగ్యాన్ని రిస్క్ చేస్తారు. సాధారణంగా తమ 18వ ఏట నుండి బలంగా తయారవుతారు. అయితే అతిగా పనిచేసినందుకు తద్వారా తమ నరాల్ని ఓవర్ స్ట్రెయిన్ చేసినందుకు 40 ఏళ్ల వయస్సు తర్వాత మూల్యం చెల్లించడం ప్రారంభిస్తారు. ఆక్సిడెంట్స్ రహిత జీవితం వీరి కుండదు. స్పోర్ట్ వెహికల్ ఆక్సిడెంట్లు, విమానాలు, తుపాకి, ప్రేలుడు, అగ్ని, జంతువుల నుండి కూడా వీరికి ప్రమాదం పొంచి ఉంటుంది.

జ్యోతిషాభిమానుల హృదయపూర్వకస్పందనలు.

భక్తి టి.వి.లో న్యూమరాలజీ చెప్తున్నాను.

నేను న్యూమరాలజి శాస్త్రం అభిమానిని. పుట్టినతేది అంకెలతో సులువుగా మన భవిష్యత్తు తెల్సుకోడం, పేరులో కొన్ని అక్షరాలు మార్చుకోడం ద్వారా అదృష్టాన్ని పొందడం లాంటి ప్రక్రియలు నన్నెంతగానో ఆకర్షించాయి. సాంప్రదాయ జ్యోతిషంలో ఉన్న క్లిష్టత ఇందులో లేకపోడం సైతం నాకు నచ్చింది. భక్తి టివిలో న్యూమరాలజీ ఫలితాలు చెప్తున్న వారికి ప్రజల్లో వస్తున్న మంచి గుర్తింపు, ఫాలోయింగ్, వారు తీసుకుంటున్న పారితోషికం, జ్యోతిషానికి ఇంత ఛార్మింగ్ రావడం మన రాష్ట్రంలో ఇదే ప్రధమం. వెంటనే న్యూమరాలజీ నేర్చుకోవాలనిపించి చాలామంది న్యూమరాలజిస్ట్‌ల్ని కన్సల్ట్ చేసాను. ఒకరు 5 రోజుల కోర్స్‌కి ఫీజు 24,000/- చెప్పారు.

మరొకరు 19,000/– అన్నారు. మరొకరు 18,000/– కన్నా తగ్గదన్నారు. అప్పుడు ఒక పుస్తకాల షాపులో ప్రముఖ సంఖ్యాశాస్త్రవేత్త సాయిగణపతిరెడ్డి గారి 3 పుస్తకాలు కొని చదివాను. న్యూమరాలజీ మేరేజ్‌గైడ్, లైఫ్‌గైడ్, లక్‌గైడ్ వేటికవే ప్రత్యేకం. న్యూమరాలజీలో వారి విశేష పాండిత్యానికి ఆశ్చర్యపోయాను. వారు న్యూమరాలజి నేర్పిస్తాను అని చెప్పడంతో ఆయనే కరెక్ట్‌గైడ్ అనిపించింది. వెంటనే వారి న్యూమరాలజీ స్టూడెంట్‌గా చేరాను. వారు చెప్పిన న్యూమరాలజీ ఫీజు అందరి కన్నా తక్కువ. గురువు గారు కోర్స్ మెటీరియల్ పార్ట్–1,పార్ట్–2 పంపించారు. శ్రద్ధగా చదివాను. కొన్నిసందేహాలు వచ్చాయి. ఫోన్‌ద్వారా వాటిని నివృత్తి చేసు కున్నాను. ఒకసారి గురువుగార్ని ముఖాముఖి కలసి మాట్లాడి మరికొన్ని మెళకువలు తెల్సుకున్నాను. మాఊర్లో స్వంత న్యూమరాలజీ కేంద్రం తెరిచాను. ఫలితం సూపర్ హిట్ ! ప్రస్తుతం 'భక్తి టివి'లో న్యూమరాలజీ ఫలితాలు చెప్తున్నాను. ప్రజల నుండి వస్తున్న స్పందన, ఆదాయం సూపర్బ్! నా పేరు బయట పెట్టొద్దని గురువుగారికి మరీ విజ్ఞప్తి చేస్తున్నాను. గురువుగారికి వందనాలు.

–ఒక న్యూమరాలజి శిష్యుడు,Bhakti TV

ఫలితాలు 100% అలాగే జరుగుతున్నాయి.

నేను ఒక పోలీస్ ఆఫీసర్ని. నేనున్నచోటి నుండి ట్రాన్స్‌ఫర్ అయ్యి, హైద్రా బాద్ వచ్చి పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న రోజులవి. ఒకరోజు చిలుకూరి బాలాజీ టెంపుల్‌కెళ్ళి, మంచి పోస్టింగ్ ఇమ్మని భగవంతుడ్ని ప్రార్థించాను. ఆ ఆలయ ప్రాంగ ణంలోనే ఆధ్యాత్మిక పుస్తకాలు అమ్ముతున్నారు. అందులో సాయిగణపతిరెడ్డిగారు వ్రాసిన "పుట్టినతేది బట్టి మీ జీవిత రహస్యాలు" అనే పుస్తకం నన్ను అమితంగా ఆకర్షించింది. అన్ని జ్యోతిష పుస్తకాల కన్నా ఈ పుస్తకమే అధికంగా కొంటున్నారని పుస్తకాలు అమ్మేవారు కూడా నాకు చెప్పారు. ఆ టెంపుల్ నుండే సాయిగణపతిరెడ్డి గారికి ఫోన్‌చేసి, నాపరిచయం చేసుకొని, వైజాగ్ వచ్చి మిమ్మల్ని తప్పక కలుస్తాను. ప్రస్తుతం హైద్రాబాద్‌లో పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్నానని చెప్తే... ఏదైవ సన్నిధిలో ఉన్నారో, అదే దైవ సన్నిధిలో మీకు పోస్టింగ్ వస్తుందని నా డేటాఫ్ బర్త్ చెప్పగానే వెంటనే చెప్పారు. మర్నాడు నా పోస్టింగ్ జరిగింది తిరుపతిలోనే. చాలా ఆశ్చర్యంవేసి ఆనందమనిపించింది. సాయిగణపతి రెడ్డి వాక్సుద్ధికి ముగ్ధుడి నయ్యాను. ఏడుకొండలవాడి సన్నిధిలో తిరుపతిలో జాయినయ్యాను. కాని ఇక్కడకు వచ్చిన కొద్ది కాలంలోనే అనుకోని కష్టాలు ఎదురయ్యాయి. తిరిగి సాయిగణపతిరెడ్డికి ఫోన్ చేస్తే "అక్కడి నుండి కూడా తిరిగి మీరు ట్రాన్స్‌ఫర్ కాబోతున్నారు. ఈసారి 'ఫలానా' చోట మీకు పోస్టింగ్ వస్తుందనగానే మరింత ఆశ్చర్యం అనిపించింది. కాని 100% వారు చెప్పినట్టే జరిగింది. ఆయన చెప్పినచోటే ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నాను. ఆయన మరొక ఆశ్చర్యకరమైన విషయం చెప్పారు. నేను నాపై 'కేడర్'లో SP గా రిటైర్ అవుతానని. నేను నమ్మలేకపోయాను. ఇప్పుడు కొత్త ప్రభుత్వం రిటైర్‌మెంట్

వయస్సు రెండేళ్లు పెంచడంతో అదీ సాకారం అవుతుందనీ నమ్మకం కలిగింది. He is a genuine Astrologer.

–ఒక పోలీస్ DSP ఉన్నతాధికారి,ఆంధ్రప్రదేశ్.

లెక్చరర్ నుండి ప్రొఫెసర్ దాకా...

విదేశాల్లో వరుస ఉద్యోగావకాశాలు

వైజాగ్ గీతం యూనివర్శిటీ, కాలేజ్‌గా ఉన్న రోజుల్లో అందులో మెకానికల్ ఇంజనీరింగ్ లెక్చరర్‌గా పనిచేస్తుండేవాడ్ని. అప్పట్లో ఆ జీతం సరిపోయేదికాదు. ఒక దశలో స్వంతిల్లు అమ్మాల్సిన దుస్థితి ఏర్పడింది. అప్పుడు ప్రముఖ న్యూమరాలజిస్ట్ సాయిగణపతిరెడ్డి గారిని సమస్యా పరిష్కారం కోసం,కలిసారు. మీ ఆర్థిక కష్టాలన్నీ గట్టెక్కుతాయి. విదేశాల్లో మంచి జీతంతో ఉద్యోగం రాబోతుంది. ఈ సరికే ఆ అవకాశం మీ ముందుకొచ్చి ఉండాలి అన్నారు. నేను ఆశ్చర్యపోయి నా జేబులో ఉన్న విదేశీ కాలేజీ ఇంటర్వ్యూ లెటర్ తీసి వారిముందు పెట్టాను. "సార్...హైద్రాబాద్ లో ఇంటర్వ్యూకి రమ్మనే కాల్‌లెటర్ నిన్నే అందుకున్నాను. వెళ్లాలా, వద్దా, వెళ్తే నా కొస్తుందా అన్న డైలామాలో ఉన్నాను. అని చెప్పాను. ఈ ఇంటర్వ్యూకి మీరు వెళ్ళాల్సిందే. తేల్చి చెప్పారు సాయిగణపతిరెడ్డి. ఈ ఉద్యోగం మీకు మంచి హోదాతో వస్తుంది. అది భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు తెస్తుందని ఖచ్చితంగా చెప్పారు. వారు చెప్పినట్టే డిఫెన్స్ కాలేజి, ఇథోపియాలో ప్రొఫెసర్ పోస్ట్ వచ్చింది. ఏడాది కాలం అక్కడ చెయ్యగానే, మలేషియాలో రెండో ఆఫర్. మరింత హోదా, మరింత జీతం. ప్రస్తుతం బిట్స్ పిలానీ, దుబాయ్‌లో ప్రొఫెసర్‌గా ఉద్యోగం చేస్తున్నాను. ఆర్థికంగా వెరీ కంఫర్ట్. మంచి ఆస్తిపాస్తులు సమకూడాయి. రీసెంట్‌గా ఆయన్ని కలసి తిరిగి ఎన్నో కృతజ్ఞతలు చెప్పాను. ఇలాంటి గురువుల అండ, వాక్సుద్ధి అందరికీ అవసరం.

డా॥ శంకర్

ప్రొఫెసర్, మెకానికల్ ఇంజనీరింగ్

బిట్స్ పిలానీ, దుబాయి.

బంగారంలాంటి భర్తను కోల్పోయాను

నేను ఒక కేంద్ర ప్రభుత్వంలో ఉన్నతోద్యోగి కుమార్తెను. ఒక కేంద్ర రంగసంస్థ ఇంజనీర్‌తోనాకు పెళ్ళియింది. వారు సివిల్‌లో ఎం.ఇ. చేసారు. చాలా సౌమ్యులు. మంచివారు. వారి చిన్ననాటి స్నేహితులు, క్లాస్‌మేట్ సాయిగణపతిరెడ్డి. మావారి కోసం తరుచు సాయి గణపతిరెడ్డి మా ఇంటికి వచ్చేవారు. ఆయనో న్యూమరాలజీ జీనియస్.

మనిషి పుట్టిన తేదీలపై పరిశోధనలుచేస్తారు. ఆల్‌మోస్ట్ అన్నిరంగాల సెలబ్రిటీల పుట్టినతేదీలు ఆయనకు గుర్తుంటాయి. మాకుటుంబలో ఎంతో మంది సమస్యలకు ఆయన పరిష్కారం చెప్పారు. నేనూ, మావారు ఆయన అభిమానుల మయ్యాం. ఆయన సలహాల్ని శిరోధార్యంగా భావించేవాళ్ళం. ఒకసారి మావారికి ఎల్ & టి సంస్థలో మంచి ఆఫర్ వచ్చింది. మరింత మంచి హోదా, మంచి జీతం. ఆ సంస్థలో మావారు జాయినైతే, వారిచ్చిన క్వార్టర్స్ వాస్తు సాయిగణపతిరెడ్డికి చూపిం చాం. నైరుతిలో ప్రధాన ద్వారం చాలా ప్రమాదం. ఆక్సిడెంట్‌కు గురవుతారు. వద్దు అన్నారు. కంపెనీ ఇచ్చిన ఇల్లు. వాస్తు బాగోలేదంటే వాళ్లు ఒప్పుకోరు. కనుక ఉండాల్సి వచ్చింది. నెలరోజుల్లోనే ఆయనకు ఘోరమైన ఆక్సింటయ్యింది. కుడికాలు విరిగిపోయింది. చాలా కాలం వరకు క్యూర్ కాలేదు. క్రెచెస్ మీద కుంటు కుంటూ ఆఫీసుకు వెళ్లేవారు. ఆ తర్వాత ఆయనకు గుజరాత్ ట్రాన్స్‌ఫర్ అయ్యింది. కొంతకాలం సూరత్‌లో ఉన్నాం. ఇక అక్కడ ఉండలేక తిరిగి వచ్చేసాం. ఈయన ఇక్కడ ఒక బిజినెస్ స్కూల్లో లెక్చరర్‌గా చేరారు. నిజానికి ఆర్థికంగా మేము కంఫర్ట్‌గా ఉన్నాం. రెండు మూడిళ్లు కొనుకున్నాం. మంచి బాంక్ డిపాజిట్ ఉంది. కాని నా మనసు అలా సమాధాన పడలేదు. లక్షలమీద వచ్చే వారిజీతం ఇరవై వేలకు పడి పోయింది. ఆయన ఆరోగ్యం కూడా క్షీణించింది. అలాంటి సమయంలో పాతసంస్థ నుండి గల్ఫ్‌లో మంచి ఉద్యోగం వచ్చింది. నిన్ను, బాబును విడిచి అంతదూరం వెళ్లలేను అన్నారు. నేను మరీ బలవంతంచేస్తే సాయిగణపతిరెడ్డిని పిలిచి జ్యోతిష సలహా అడిగారు. "నీకు సమయం చాలా ప్రతికూలంగా వుంది. మోస్ట్ డేంజరస్ పీరియడ్. విదేశానికి అసలు వెళ్లొద్దు. పరిస్థితి దారుణంగా ఉంది. ఏమౌతుందో నా నోటితో చెప్పలేను." అనేసారు. అప్పుడు మొదటిసారి ఆయనమీద నాకెంతో కోపం వచ్చింది. మా ఇంటికి రాబోతున్న ధనలక్ష్మిని ఆయన అడ్డుకుంటున్నారని అనిపించింది. జ్యోతిషాన్ని మరీ అంతలా నమ్మకూడదని వితండవాదంచేసి మరీ వారిని 'మస్కట్' విమానం మీద పంపించాను. మస్కట్ చేరగానే వారి క్షేమవార్త కోసం ఎంతగానో ఎదురుచూసాను. బట్...గాడ్..జరిగింది వేరు...కన్నీటితో నేను కుప్పకూలిపోయాను. నా మనసు వేయి ముక్కలైంది. మస్కట్‌లో దిగి, ఆఫీసుకు వెళ్లి వెళ్లగానే జాయినింగ్ రిపోర్ట్ మీద సంతకం చేస్తునే, హార్ట్ ఎటాక్ వచ్చి మా ఆయన స్పాట్ డెడ్ ! ఆయన డెడ్ బాడీ విమానంలో రిటర్న్ వచ్చింది. కర్మకాండలన్నీ ముగిసాక ఆలోచిస్తే అప్పుడు గుర్తుకొచ్చింది. సాయిగణపతిరెడ్డి గారి జ్యోతిష వార్నింగ్! ఈ రోజు నాకన్నీ ఉన్నాయి. కాని నేను ప్రాణాధికంగా ప్రేమించే భర్తలేరు. బంగారంలాంటి భర్తను కోల్పోయాను. ముఖ్యంగా ఒకమంచి జ్యోతిష్కుడి ముందస్తు హెచ్చరిక పెడచెవిన పెట్టినందుకు జరిగిన పర్యవసానం ఇది. తిరిగి ఆయనకు క్షమాపణ చెప్పే ధైర్యం కూడా నాకు లేకపోయింది.

– శ్రీమతి కృష్ణవేణి, విశాఖప్నటం.

ఒకప్పుడు అద్దె ఇల్లు - ఇప్పుడు నాలుగు స్వంతిళ్లు !

నా పేరు వెంకటరమణ. నేనో రిఫ్రిజిరేటర్ మెకానిక్‌ని. ఒకప్పుడు ఏమీలేని వాడ్ని. చిన్న అద్దెంట్లో నా నివాసం. నిజానికి అది చాలా పెద్దిల్లు. అందులో చాలా పోర్షన్లు ఉన్నాయి. దాంట్లో నాదొకటి. ఆ ఇంటి ఓనర్ సాయిగణపతిరెడ్డి గారిని వాస్తుకోసం తీసు కొచ్చాడు.

మా ఇంట్లో ఆయన్ని అమితంగా ఆకర్షించింది మా బెడ్‌రూంలో మంచం. మంచం చాలా ఆర్టిస్టిక్‌గా ఉంది. నెమలి, పూల డిజైన్‌లు రోజ్‌వుడ్‌తో అద్భుతంగా చేసారు. అని మెచ్చుకున్నారు. మంచి మంచం, ఫర్నిచర్, ఉంది సార్, స్వంతిల్లే లేదు. డబ్బాలేదు అన్నాను. సరే ఒకసారి నన్ను కలవండి అన్నారు. ఆయన నా రిఫ్రిజిరేటర్ మెకానిక్‌షాప్ పేరులో, నాపేరులో, మా ఇద్దరి అబ్బాయిల పేరులో 'కరెక్షన్' ఇచ్చారు. దాంతో గాడ్రెజ్ రిఫ్రిజిరేటర్లు సర్వీస్ కంట్రాక్ట్ నాకొచ్చింది. సరి కొత్త ఫ్రిజ్‌ల సెకండ్స్ సేల్స్ ప్రారంభించాను. బాగా కలిసొచ్చింది. అబ్బాయిలకిద్దరికి మంచి ఉద్యోగాలొచ్చాయి. హెచ్‌బి. కాలనీ, కృష్ణాకాలేజ్, మధురవాడ ప్రాంతాల్లో మా ఆవిడ, మా ఇద్దరి అబ్బాయిలు, నా పేరుమీద సరికొత్త అపార్ట్‌మెంట్‌లు 4 కొన్నాం. సాయిగణపతిరెడ్డిగారు ఆ రోజు మా అద్దె ఇంటికొచ్చి పరిచయం కాకపోయి ఉంటే మాకింత అభివృద్ధి వచ్చి ఉండేది కాదు. మా పెద్దబ్బాయికి బంధువుల అమ్మాయికి ఇచ్చి పెళ్లి చేసాం. వారి డేటాఫ్‌బర్త్ మాచింగ్ సార్‌కి చూపేటంతటి వ్యవధి దొరకలేదు. ఒకసారి వారికి ఆ దంపతుల డేటాఫ్‌బర్త్‌లు చూపిస్తే పెదవి విరిచారు. వీరిద్దరూ విడిపోతారు. మీ వాడికి రెండోపెళ్లి అవుతుందన్నారు. అప్పటికే మా ఆవిడతో, పెద్దబ్బాయితో కోడలికి పడడంలేదు. రోజు అకారణంగా గొడవలే! ఇంటిలో మనశ్శాంతి లేదు. మా కోడలు వారి బంధువుల చెప్పుడు మాటలువిన్నది. అందుకు మరో కారణం ఉంది. ఏమైనా ఆ తర్వాత ఆమె మా అబ్బాయి నుండి విడాకులు తీసుకోగా, వాడికి రెండోపెళ్లి చేసాం. సాయిగణపతిరెడ్డి గారు ఖచ్చితంగా మా ఫేమిలీ అస్ట్రాలజర్.

– ఎ. వెంకటరమణ

అక్కయ్యపాలెం, విశాఖపట్నం.

ఇద్దరు ఛీప్ ఆఫ్ నేవల్ స్టాఫ్‌లు

'మెగాంబో బహుత్ ఖుష్‌హై'

భారతదేశంలో మనకు విస్తారమైన సముద్రాలున్నాయి. ఇతర దేశాలవారు, శత్రుసైన్యం సముద్రమార్గం గుండా మనదేశంలో చొరబడ్డం మనకు ప్రమాదకరం. అందుకు మనకు మన నౌకాసేన (Indian Navy) బలగం ఉంది. యుద్ధనౌకలు, సబ్‌మెరైన్‌లు ఉన్నాయి. నౌకాధికారులు ఉన్నారు. యుద్ధ విమానాలతో కూడిన

పెద్ద నౌకలూ ఉన్నాయి. గస్తీ నౌకలు ఉన్నాయి. తూర్పు నౌకాదళం హెడ్, ఈస్టర్న్ నేవల్ కమాండ్ అధిపతిగా వైస్ అడ్మిరల్ రాందాస్‌గారు ఉన్న రోజులవి. ఆయన అన్ని పనుల్లోనూ సహాయం చేయడానికి నేవల్ అసిస్టెంట్‌గా కమాండర్ రాబిన్ ధావన్ ఉన్నారు.

అప్పుడు సాయిగణపతిరెడ్డి మాతోపాటు అదే ఆఫీసులో పనిచేస్తుండేవారు. అయితే మాలో లేని ఒక ప్రత్యేక టాలెంట్ ఆయనకుంది. ఆయనో న్యూమరాలజిస్ట్ కూడా. పదోన్నతి అనేది ఎవరికైనా మంచి 'కిక్' ఇస్తుంది. అందులోనూ మొత్తం నౌకా సైన్యానికే పెద్ద అధిపతి పోస్టు అంటే ఇక చెప్పనక్కరలేదు. వైస్-అడ్మిరల్‌లు అందరూ ఆ పోస్టుకు అర్హులే! భారతదేశంలో అడ్మిరల్ పోస్ట్ ఒక్కటే. ఎల్. రామదాస్ గారు కూడా అడ్మిరల్ పదవీ రేసులో ఉన్నారు. ఆ పదవి ఖాళీగా ఉంది. ఆయన వెంటనే నేవీలో ఆఫీస్ సూపర్నింట్‌గా పనిచేస్తున్న సాయిగణపతిరెడ్డిని తన కేబిన్‌లోకి పిలిచి, మరో నాలుగురోజుల్లో ఛీఫ్ ఆఫ్ నేవల్‌స్టాఫ్ పదవికి ప్రమోషన్ రాబోతుంది. ముఖ్యంగా నాతోపాటు మరో సీనియర్ వైస్ అడ్మిరల్ ఈపదవికి కీలకంగా పోటీ పడుతున్నాడు. నీవు మా డేటాఫ్ బర్త్‌లను క్షుణ్ణంగా పరిశీలించి మాలో ఎవరు ఆ పదవికి ఎంపికవుతారో నిష్పక్షి పాతంగా, జ్యోతిషం చెప్పు అన్నారు.

సార్..మీరు పుట్టిన తేది 5 ఆగస్టు అంటే సింహరాశిలో బుధుడు. మీ ప్రత్యర్థి. 16 జూలై అంటే కర్కాటక రాశిలో కేతువు. గ్రహాలలో సూర్యుడే గ్రహరాజు. అందులో ఎలాంటి సందేహం లేదు. కర్కాటకరాశి అధిపతి చంద్రుడు, సూర్యుడిపై అన్నిటికీ ఆధారపడినవాడు.

5ఆగస్టులో పుట్టిన అమెరికా అస్ట్రోనట్ నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ తొలిసారి చంద్రుడిపై మానవపాదం మోపిన ఘనుడు. అదే డేట్‌లో మీరూ పుట్టారు. నిస్సందేహంగా మీరే మాక్కాబోయే ఛీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్. సాయిగణపతి రెడ్డి సంఖ్యా జ్యోతిషం ఫలితం చెప్పిన తీరుకు ముగ్ధులై కన్నీటి పర్యంతమయ్యారు రాందాస్‌గారు. "బిగ్ థాంక్స్ టు యు మిష్టర్ రెడ్డి." మెగాంబో బహుత్ ఖుష్‌హై అని మెచ్చుకున్నారు.మరో నాలుగు రోజుల్లో వచ్చిన నేవల్ హెడ్ క్వార్టర్స్ నియామకాల్లో రక్షణమంత్రి,రాష్ట్రపతి, చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్‌గా నియమించింది రాందాస్‌గారినే. అప్పుడు అడిగారు రాబిన్ ధావన్‌గారు, సాయిగణపతిరెడ్డిని..."మిష్టర్ రెడ్డి మరి నా సంగతేంటీ అని, ఆయన డేటాఫ్‌బర్త్ ఇచ్చి, మీరూ ఖచ్చితంగా భవిష్యత్తులో చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అయి తీరుతారు సార్" అన్నాడు వినమ్రంగా. కాలక్రమంలో ఆయన చెప్పిన ఆ జ్యోతిష ఫలితం కూడా నిజం అయింది. అప్పట్లో కమాండర్‌గా ఉన్న రాబిన్‌ధావన్ కెప్టెన్, కమెడోర్, రేర్ అడ్మిరల్, వైస్ అడ్మిరల్ పదవుల్ని పొంది, ఇప్పుడు ప్రస్తుత ఛీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అడ్మిరల్ రాబిన్ ధావన్ అయ్యారు. ఒకప్పటి మా నేవీ జ్యోతిష్కుడు సాయిగణపతిరెడ్డి నేడు న్యూమరాలజీపై ఇన్ని సూపర్ హిట్ పుస్తకాలు వ్రాయడం, ఇంతమంది ప్రజలకు చక్కని జ్యోతిష ఫలితాలు చెప్తుండడం నిజంగా హేట్సాఫ్! ఇ

ఈజ్ రియల్లీ ఏ జీనియస్. నాకన్నా సీనియర్ ఆఫీస్ సూపర్నెంట్ సాయిగణపతిరెడ్డి నేడీ ఉన్నత స్థితికి ఎదగడం మాకు గర్వకారణం. ఇండియన్ నేవీలో ఎందరికో సాయిగణపతిరెడ్డి నమ్మకమైన జ్యోతిషవేత్త.

అడపా రామకృష్ణ
మాజీ ఆఫీస్ సూపర్నెంట్ (నేవీ)
ప్రముఖ కథా, నవలా రచయిత
దొండపర్తి, విశాఖపట్నం.

వద్దన్నా వచ్చి వరించిన ఎమ్మెల్యే పదవి

ఇది నిజంగా విచిత్రం. వండర్‌ఫుల్. ఒక వ్యక్తిలో ఇంతరేర్ టాలెంట్ ఉండడం ఆశ్చర్యం, అమోఘం! ఇది జరిగి చాలాకాలం అయినా మేం మాత్రం దీన్ని మర్చి పోలేదు. ప్రాణమున్నంత వరకు మర్చిపోం కూడా.

ఆంధ్రా యూనివర్శిటీలో ఇంగ్లీషు ప్రొఫెసర్ ఉద్యోగంనాది. పిహెచ్‌డి. డాక్టరేట్ చేసాను. అధ్యాపక వృత్తే నా ప్రపంచం. శ్రీవారు ఇక్కడ భారత హెవీప్లేట్స్ అండ్ వెసల్స్ ప్రభుత్వరంగ సంస్థలో సీనియర్ ఇంజనీర్. ఒకరోజు ఒక ఎడ్యుకేషన్ కాలేజీ పెట్టాలనే సంకల్పం కలిగి, అసలు పెట్టగలనా లేదా అన్న విషయం తెల్సుకోవాలని పిస్తే, మా బంధువుల్లో కొందరు న్యూమరాలజిస్ట్ సాయిగణపతిరెడ్డి గారిని కలిసి కన్సల్ట్ చేయమన్నారు. నేను, మా వారు వారిని కలసి, నా డేటాఫ్‌బర్త్ ఇచ్చి కాలేజీ పెట్టగలమా సార్ అని అడిగితే, కాలేజి పెట్టలేరు. కాలేజి పెడితే, అసెంబ్లీకి ఎలా వెళతారు అని నవ్వుతూ చెప్పారు. "అసెంబ్లీకి నేను వెళ్లడమేమిటి...నాకు ఇంట్రెస్ట్ లేదంటే...యోగాన్ని ఎవరూ తప్పించలేరమ్మా...అన్నారు. ఆ ఫలితం అప్పటి కప్పుడు కాగితం మీద వ్రాసి, కవర్లో పెట్టి సీలుచేసి ఇచ్చి, ఎమ్మెల్యే అయ్యాక దీన్ని విప్పి చూడమ్మా... అన్నారు.

అయోమయంగా భార్యభర్తలం తిరిగి వచ్చాం. ఇది జరిగి వారం రోజులయ్యే సరికి, స్థానిక యాదవ కులసంఘం పెద్దలు మమ్మల్ని కలిసారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు బాగా చదువుకున్న స్త్రీలను పార్టీలోకి ఆహ్వానిస్తు న్నారు. మీ పేరు పరిశీలనలో వుంది. మేమే సజెస్ట్ చేసాం. మీకు ఎమ్మెల్యేగా పార్టీ టికెట్ వస్తే మిమ్మల్ని గెలిపించుకుంటాం. మీరు అంగీకరించండి అని బలవంతం చేసారు. ఆ తర్వాత నాకు పార్టీ టికెట్ రావడం నేను విశాఖ-2. మహిళా ఎమ్మెల్యేను కావడం చకచక జరిగిపోయాయి. ఇది రాజశేఖరరెడ్డిగారు కాంగ్రెస్ ముఖ్యమంత్రి కాకముందు జరిగిన ముచ్చట. అయిదేళ్లు ఎమ్మెల్యేగా చేసాను. ఇదంతా కేవలం నా డేటాఫ్‌బర్త్ చూడగానే ఆనాడు సాయిగణపతిరెడ్డి ఎలా చెప్పగలిగారన్న సందేహం నేటికీ పోలేదు. ఆయన జ్యోతిష టాలెంట్‌కి మంత్ర ముగ్ధులమయ్యాం.

డా॥ పిన్నింటి వరలక్ష్మి
రిటైర్డు ఇంగ్లీషు ప్రొఫెసర్, ఆంధ్రా యూనివర్శిటీ,
మాజీ ఎమ్మెల్యే.

టార్గెట్ - భక్తి టివి ఛానల్

ప్రతిదినం భక్తి టి.వి. ఛానల్ చూస్తుంటాను. అందులో న్యూమరాలజీ సబ్జెక్ట్ గురించి, నేమ్‌కరక్షన్ చేసుకోడంవల్ల వచ్చే గొప్ప అదృష్టం గురించి ఎంతోమంది న్యూమరాలజిస్ట్‌లు ఖచ్చితంగా చెప్తుండడంతో ఆ శాస్త్రంమీద ఆసక్తి ఏర్పడింది. ఎంతోమంది న్యూమరాలజీ నేర్పే గురువుల్ని కంటాక్ట్ చేసాను. పాతికవేలు, ఇరవై వేలు, పద్దెనిమిదివేలు ఫీజు చెప్తున్నారు. నేను ఎమ్.ఎస్సీ (సివిల్ ఇంజనీరింగ్) చదివాను. మా వారు ఎమ్.ఎ. చదివారు. ఇద్దరికీ ఉద్యోగాలులేవు. 'ఈనాడు'లో న్యూమరాలజీ నేర్పుతాను అన్న సాయిగణపతిరెడ్డిగారి ప్రకటన చూసాను. వారు చెప్పిన ఫీజు చాలా రీజనబుల్ అనిపించింది. 'భక్తి టివి ఛానెల్'లోన్యూమరాలజీ చెప్పడం నా జీవితాశయం అన్నాను. ముందు న్యూమరాలజీ శ్రద్ధగా నేర్చుకో అన్నారు. వెంటనే క్లాసులో జాయినయ్యాను. న్యూమరాలజీ నోట్స్ ఇచ్చారు. చాలామంది గురువుగారి వద్ద ప్రాక్టికల్‌గా న్యూమరాలజీ నేర్చుకుంటున్నారు. కరస్పాండెన్స్ పద్ధతిలో ఆంధ్ర రాష్ట్రంలో ఎంతోమంది శిష్యులు కూడా ఆయన వద్ద న్యూమరాలజీ నేర్చు కుంటున్నారు. వీరిలో కొందరు భక్తి టివిలోకి కూడా వస్తున్నారు. మరికొంతమంది వారి ఊర్లలో, వాళ్ల ఇంటిలో న్యూమరాలజీ కేంద్రాలు తెరిచారు. రోజుకు 4,5వేల ఆదాయం సంపాదించుకుంటున్నారు. ఆయన నేమ్‌కరెక్షన్ వల్ల మావారికి ఉద్యోగం వచ్చింది. నాకూ నేమ్ కరెక్షన్ ఇవ్వడంతో నాకూ ఉద్యోగం వచ్చింది. కాని నా టార్గెట్ భక్తి టివి ఛానెల్‌లో న్యూమరాలజీ చెప్పడం. అందుకు అవసరమైతే నా నగలు అమ్మేయదల్చుకున్నాను. గురువుగారి న్యూమరాలజీ కోచింగ్ సూపర్బ్! ఇటీవల ఆయన వ్రాసిన 3 న్యూమరాలజీ పుస్తకాలు చదివి ఆశ్చర్యపోయాను. అమేజింగ్ రిసెర్చ్ ఆన్ హ్యూమన్ డేట్‌ఆఫ్‌బర్త్స్. ఆయన ప్రకాష్ రాజ్ (సినీనటుడు) తో మా టివిలో చేసిన ఇట్స్‌మై షో సిడిలు ల్యాప్‌టాప్‌లో చూసాను. వారి శ్రీమతితో ఉదయభాను ఏంకర్‌గా చేసిన 'జాణవులే–నెరజాణవులే' సిడికూడా చూసాను. ఆ కార్యక్రమాల్లో గురువుగారు 'న్యూమరాలజీ'ని చొప్పించిన తీరు అద్భుతం. గురువుగారి భార్య ఆయనకు తగిన ఇల్లాలు. లయన్స్‌క్లబ్, రోటరీ క్లబ్, వాసవీ క్లబ్ లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ఆయన న్యూమరాలజీ మన అదృష్టాన్ని ఎలా పెంచుతుందో, నేమ్‌కరెక్షన్ ఎన్ని అద్భుతాలు చేస్తుందో నేటికీ వివరించే తీరు విని తీరాలి. ఆంధ్రరాష్ట్రం మంత్రి వర్యులు గంటా శ్రీనివాసరావుగారి చేతులమీదుగా గతంలో 'ఉత్తమ సంఖ్యావేత్త' అవార్డు, వుడా, విశాఖపట్నం వారు జరిపిన పౌరసన్మానంలో మాస్టర్ ఆఫ్ న్యూమ రాలజీ బిరుదు, ప్రపంచ శాంతి సంఘం,

హైద్రాబాద్ వారి నుండి సంఖ్యాశాస్త్రం ద్వారా సోషల్ వర్క్ చేస్తున్నందుకు 'వరల్డ్ పీస్ అవార్డు' అందుకున్నారు. We salute to this Numerology Legend! పుట్టిన తేదీలపై ఆయన రీసెర్చ్ టాలెంట్ మెచ్చుకోదగింది.

–శ్రీమతి వినీలాప్రకాష్, ఎం.ఎస్సీ.
సీతమ్మధార, విశాఖపట్నం.

ఖచ్చితంగా అంకుల్ వద్ద న్యూమరాలజీ నేర్చుకుంటాను

సాయిగణపతిరెడ్డి అంకుల్ న్యూమరాలజీ పుస్తకాలంటే మా ఇంట్లో అందరికీ ఎంతో ఇష్టం. మనిషి పుట్టిన తేదీల వెనుక ఇంత శాస్త్రం ఉందని ఈ పుస్తకాలవల్లే మాకు తెలిసింది. వారి మొదటి పుస్తకం న్యూమరాలజీ మేరేజ్ గైడ్ లో అంకుల్ ఏ అబ్బాయి, ఏ అమ్మాయిని, వారి పుట్టిన తేది బట్టి పెళ్లి చేసుకోవాలో చాలా వివరంగా అద్భుతంగా వ్రాసారు. మా బంధువుల్లో ఎన్నో జంటల పుట్టిన తేదీలు సేకరించి, ఈ పుస్తకంలోని వివరాలతో పోల్చి చూసి ఎంతో ఆశ్చర్యపోయాను. ఈ పుట్టినతేదీకి ఈ పుట్టినతేది మాచింగ్‌గా ఉంటుంది. వారి దాంపత్య జీవితం బాగుంటుంది. ఈ పుట్టిన తేదీలవారు గొడవలు పడుతూ ఉంటారనేది నిజనమేనని ప్రాక్టికల్‌గా చూసి, అంకుల్‌కి ఎన్నో థాంక్స్ చెప్పుకున్నాను. ఇక వారి రెండో పుస్తకం న్యూమరాలజీ లైఫ్ గైడ్! పుట్టిన తేదీబట్టి ఒక మనిషి జీవిత రహస్యాలు ఇలా ఉంటాయి అని ఎన్నో ఉదాహరణలతో చక్కగా, పరిశోధించి వ్రాసారు. ఈ పుస్తకంలోని మేటర్ రుచికరమైన మంచి పాయస మైతే, అందులో ఆయన వ్రాసిన ఎన్నో వ్యక్తుల వ్యక్తిగత ఉదాహరణలు కిస్‌మిస్, జీడిపప్పుల్లా ఎంతో రుచికరంగా, విజ్ఞానదాయకంగా అనిపించాయి. ఈ పుస్తకం అమ్మకం బ్రహ్మాండంగా ఉందని, నేనుకొనే పుస్తకాల షాపు ఓనర్ సంతోషంతో చెప్పాడు. ఇక వారి మూడోపుస్తకం న్యూమరాలజీ లక్‌గైడ్! భక్తి టివిలో న్యూమరాల జిస్ట్‌లు ఎంతోమంది నేమ్ కరక్షన్లుచేస్తుంటే ఏమిటి దీనిలోని అదృష్ట రహస్యం అని పించింది. అంకుల్ వ్రాసిన ఈ మూడోపుస్తకం చదివితే దాని గుట్టు తెలిసింది. దాంతో నాపేరులో నేనే కరక్షన్ ఇచ్చుకోగలిగాను. దాంతో ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో మంచి ఉద్యోగం వచ్చింది. 'నేమ్‌కరక్షన్' మహత్యానికి ఆశ్చర్యపోయాను. ఇదంతా ఫోన్‌చేసి అంకుల్‌కి చెప్తే, ఆయన చాలా సంతోషించి, ఆశీర్వదించారు. ఒక నెల రోజుల వైజాగ్‌వెళ్లి, మా బంధువుల ఇంటిలోవుండి అంకుల్ నుండి పూర్తిగా న్యూమ రాలజీ నేర్చుకొని భక్తిటివిలోకి రావాలని నా డ్రీమ్! నా డేటాఫ్‌బర్త్‌లో అంతస్టామినా ఉందని అంకుల్ చెప్పారు. అంకుల్ మరింత మంచి న్యూమరాలజీ పుస్తకాలు వ్రాయాలి. ఆయురారోగ్య ఐశ్వర్యాలతో కలకాలం జీవించాలని దేవుడ్ని ప్రార్థిస్తూ...

–కుమారి సుప్రియ,ఎం.టెక్.
బెంగుళూరు

భగవంతుడితో దివ్యానుభూతి

నా ఆధ్యాత్మిక అనుభవాలు

సద్గురు దత్తాత్రేయ జయజయ

శ్రీపాద నరసింహ సరస్వతి జయ జయ

భారతదేశం వేదభూమి. కర్మభూమి. ఎన్నో పుణ్యనదీమతల్లులకు పుణ్యక్షేత్రాలకు ఆలవాలం. పరమ ఆధ్యాత్మిక సద్గురువులకు నిలయం. ఈ భూమ్మీదే పరమశంకరులు సాక్షాత్తు ఆది శంకరాచార్యులుగా అవతరించి అద్వైత మతాన్ని, మనిషి జన్మ కేవలం మోక్షప్రాప్తినే ఉద్దేశింపబడినదని, వేదాల్లో చెప్పబడిన కర్మకాండల్ని మనిషి త్రికరణ శుద్ధిగా ఆచరించాలని ప్రబోధించారు. నిగూఢమైన బ్రహ్మసూత్రాలకు భాష్యం వ్రాసారు. ఎన్నో ఉపనిషత్తులు, ఎన్నో దేవతాస్తుతులు మనకు అందించారు. వారి మనీషా పంచకం, భజగోవిందం స్తోత్రాలు మనకు కనువిప్పు కలిగిస్తాయి. కేరళ రాష్ట్రం కాలాడి నుండి హిమాలయాల్లో కేదార జ్యోతిర్లింగందాకా ఆయన 32 ఏళ్ల ప్రస్తానం సాగింది. శృంగేరి, ద్వారక, పూరీ, బదరీనాథ్ లాంటి పరమ పావనమైన పుణ్య ప్రదేశాల్లో ఆయన శంకరమఠాల్ని స్థాపించారు, హిందూమత ధర్మసంస్థాపనకై.

ఇంతకన్నా గొప్ప గురుపరంపర సద్గురు దత్తాత్రేయ స్వామి వారి నుండి ప్రారంభమైంది. ఆయన సాక్షాత్తు బ్రహ్మ విష్ణు, రుద్రాంశ, నేటికీ వారు మానవ లోకంలో సజీవంగానే ఉన్నారు. వారి ఆవిర్భావం 170 కోట్ల సంవత్సరాల క్రితం. కృతయుగంలో దక్షిణామూర్తి, త్రేతాయుగంలో శ్రీ దత్తాత్రేయుడు, ద్వాపరయుగంలో వ్యాసభగవానుడు, కలియుగంలో శంకరాచార్యులు.మనం ఈ భూమ్మీద అర్చిస్తున్న శ్రీపాదవల్లభులు, నృసింహ సరస్వతి, అక్కలకోట మహరాజ్, మాణిక్యప్రభు, షిరిడీ సాయిబాబా, గాజనన మహరాజ్, వాసుదేవానంద సరస్వతి, హజరత్ తాజుద్దీన్ బాబా, సంత్ సిద్దేశ్వర్ గులాబ్ బాబా, ధునివాలే బాబాలాంటి వారంతా సద్గురు దత్తాత్రేయుల వారి అవతార అంశాలే! అయితే ఒక గొప్ప అవతార విశేషం ఆంధ్రప్రదేశ్‌లోనే జరిగిందని చాలామందికి తెలీదు. ఆ ప్రదేశం పేరు తూర్పు గోదావరిజిల్లా పిఠాపురం ఆ పిఠాపురంలో క్రీ.శ. 1320లో బ్రహ్మశ్రీ ఘుండికోట అప్పలరాజు శర్మగారికి వారి ధర్మపత్ని సుమతీ మహారాణికి తృతీయ పుత్రుడుగా సాక్షాత్తు దత్తాత్రేయస్వామి శ్రీపాదవల్లభులనే దివ్యనామంతోజన్మించారు. వీరి మాతామహులు బ్రహ్మశ్రీ బాపన్నావధానులు. వారి ధర్మపత్ని రాజమాంబ పుణ్య దంపతులు. ఈ గృహ క్షేత్రంలో వారు 16 ఏళ్ల బాలప్రాయంవరకు వుండి ఎన్నో దివ్యలీలలు ప్రదర్శించారు. ఈ ప్రదేశంలో సాక్షాత్తు దత్తాత్రేయులవారు అవతరించ డానికి కారణం ఆ ప్రదేశంలో భరద్వాజ మహర్షి గతంలో 'సవిత్ర కాఠక చయన'మనే గొప్ప యజ్ఞాన్ని నిర్వహించడమే. ఆ యజ్ఞానికి ప్రసన్నమైన దత్తాత్రేయ స్వామి భరద్వాజ మహర్షికి ప్రత్యక్ష దర్శన మివ్వగా, ఆ ప్రదేశంలోనే జన్మించమని భరద్వాజ

మహర్షి వరం కోరినందున స్వామి శ్రీపాదవల్లభులుగా అక్కడ అవతరించా రనేది ఇతిహాసం. ఆ ప్రదేశం అంత ప్రశస్తం కనుకనే అక్కడే శివుడి కుక్కుటేశ్వరస్వామి ఆలయం. పురుహూతికా దేవి శక్తి పీఠం, స్వయంభూ దత్తాత్రేయులు. మొ॥ దైవాలు వెలిసారు. మైసూర్ గణపతి సచ్చిదానంద స్వామి అక్కడే దత్తాత్రేయ స్వామికి (అనఘ లక్ష్మి సమేత అనఘ దేవుడికి) మరో గొప్ప ఆలయాన్ని నిర్మించారు. దత్తస్వామి ఆలయాలు భారత దేశమంతా ఉన్నాయి. కాని ఆంధ్రదేశంలో పిఠాపురంలో ఉన్న శ్రీపాదవల్లభుల ఆలయం అత్యంత మహిమాన్వితమైనది. ఆ శ్రీపాద వల్లభుల్ని చాలాసార్లు దర్శించాను. అనిర్వచనీయమైన ఆనందాన్ని పొందాను. దత్త చరిత్ర చదివాను. భక్తిపారవశ్యంతో పులకించిపోయాను. దిగంబరుడిగా, యాచకుడిగా, సాయంకోరే వ్యక్తిగా మూడుసార్లు దత్తదర్శనం పొందాను. 16 ఏళ్ల అనంతరం శ్రీపాదవల్లభులు పిఠాపురం విడిచి, ప్రస్తుత తెలంగాణా రాష్ట్రం కురువపురం (మక్తల్) వెళ్లారు. ప్రతీరోజు కురువపురం నుండి కృష్ణానదిపై నడచి స్వామి పంచదేవపహాడ్ వచ్చి దర్బారు నిర్వహించి భక్తుల సమస్యల్ని తీర్చేవారు. ప్రసిద్ధిపొందిన షిర్డీసాయి మరెవరో కాదు. దత్తాత్రేయుల అంశ అని తెలుసుకోవాలి. వారు 'అల్లామాలిక్' అని స్మరించేది సాక్షాత్తు దత్తాత్రేయుల వారినే. వారే బ్రహ్మ, విష్ణు, రుద్ర స్వరూపులు. దత్త అవధూత.

ఓం ద్రాం దత్తాత్రేయాయ నమః బ్రహ్మ గురు, విష్ణు గురు, రుద్రగురు పాహిమా సత్యగురు, నిత్యగురు, దక్షగురు, రక్షమాం, దిగంబరా దిగంబరా శ్రీపాదవల్ల దిగం బరా, ఔదుంబరా, ఔదుంబరా నృసింహ సరస్వతి ఔదుంబరా అని ఆ సంపూర్ణ గురు దైవాన్ని అనునిత్యం ప్రార్థిద్దాం. దత్తకృప సాక్షాత్కారం పొందుదాం! ఈ సంక్షిప్త కథ చదివిన ప్రతి ఒక్కరూ దత్తకృపకు పాత్రులయ్యేదరు గాక!

శిరోగయ, నాభి గయ, పాదగయ

గయాసురుడు అన్న భక్త శ్రేష్టుడి దివ్యకథ చిరస్మరణీయం. బ్రహ్మ, విష్ణు, శివులకు యజ్ఞం కోసం తన దేహాన్నే యజ్ఞవాటికగా సమర్పించిన భక్తాగ్రేశ్వరుడు. ఆయన శిరోగయ బీహార్ క్షేత్రంలోనూ, నాభిగయ ఒరిస్సా జాజిపూర్ క్షేత్రంలోనూ, పాదగయ పిఠాపురం క్షేత్రం లోనూ ఉండడం పుణ్యవిశేషం. ఈ మూడు దివ్య స్థలాలు పితృదేవతల శ్రాద్ధ విధులకు, పిండప్రదానాలకు చాలా ప్రశస్తం. ఈమూడు క్షేత్రాల్లోనూ మూడు శక్తి పీఠాలుండడం మరోగొప్ప విశేషం. బీహార్ గయలో మంగళ గౌరి,జాజిపూర్ క్షేత్రంలో గిరిజాదేవి, పిఠాపురంలో పురుహూతికాదేవి భక్తులచే పూజలందుకుంటూ భక్తులు కోరిన వరాలిస్తున్నారు. ఈ మూడు పుణ్యక్షేత్రాల్ని దర్శించే భాగ్యం నాకు దక్కింది. పూర్వం గయాసురుడనే రాక్షసుడు పేరుకు రాక్షసుడైనా సాత్విక లక్షణాలతో ప్రజల్ని ప్రజారంజకంగా పాలిస్తూ ఇంద్రపదవిని పొందాడు. ఆ కారణంగా ఇంద్రుడు పదవీచ్యుతుడై బ్రహ్మ విష్ణు మహేశ్వరులను ఆశ్రయించాడు. గయాసుర వధ జరగనిదే అది అసాధ్యమని గ్రహించిన త్రిమూర్తులు గయాసురుడి

వద్ద వెళ్లి తాము ఒక బృహత్తర యజ్ఞాన్ని తలపెట్టామని, ఏడురోజులు ఆ యజ్ఞం సాగుతుందని యజ్ఞవాటికకు స్థలం కావాలని కోరినపుడు, తన దేహాన్నే యజ్ఞ వాటికగా చేసుకోమని అర్ధించాడు గయాసురుడు. యజ్ఞం జరుగుతున్నన్ని రోజులు. తానునిద్రావస్థలో ఉంటానని, ఒకరోజు గడిచింది అని తెలియడానికి తగిన సాధనం కావాలని అతడు కోరికగా వేకువలో కూసే కోడికూతే అందుకు చిహ్నమని తెలిపారు త్రిమూర్తులు. ఏడురోజులు పూర్తికాకుండా వేస్తే వధిస్తాయని కూడా పెట్టిన షరతుకు గయుడంగీకరించాడు. అలా యజ్ఞం కొనసాగింది. ప్రతిరోజు వేకువన శివుడు కోడిరూపందాల్చి కొక్కొరొకో అని కూయడంతో దినం గడిచిందని గయాసురుడికి తెలిసేది. యజ్ఞం ఏడవరోజున ఇంకా తెల్లవారకుండానే కోడి కూయడంతో గయా సురుడు మేల్కొని లేవబోగా, అతడ్ని వధించారు త్రిమూర్తులు. అదే సమయంలో అతడి క్షేత్రాలలో చనిపోయిన పెద్దలకు పిండప్రదానాలుచేస్తే వారికి పుణ్యలోకాలు కలుగుతాయని కూడా వరమిచ్చారు. ఆ కుక్కుటేశ్వరుడే స్వయంభుగా పిఠాపురంలో వెలిసాడు. పిఠాపురంలో కుక్కుటేశ్వర ఆలయాన్ని సందర్శించాల్సిందే.

ఈ గయాసురుడి చరిత్ర చదివిన ప్రతి ఒక్కరూ మరణాంతరం పుణ్యలోకాలు పొందెదరుగాక! ఇలలో వారిపై ఇంద్ర, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల గొప్ప అనుగ్రహం ప్రసరించును గాక! వారి పితృదేవతలకు సద్గతులు కలుగుగాక!

బుద్ధగయ, గౌతమ బుద్ధుడు తపస్సిద్ధి పొందిన గొప్ప పుణ్య ప్రదేశం

మనిషికి వ్యాధి, వృద్ధాప్యం, మరణం ఎందుకు ఎలుగుతుందో తెల్సుకోవాలనే సత్యాన్వేషణలో అర్ధరాత్రి భార్య యశోధరను, కొడుకు రాహులుడిని, అశేష రాజ్య సంపదను వదిలి కర్తవ్య దీక్షతో తపస్సాధన చేస్తాడు గౌతముడు. ఆహారం మాని తపస్సు చేయడంవల్ల శరీరం కృశించి నిస్సత్తువతో క్రుంగిపోతాడు. సుజాత అనే స్త్రీ, భక్తితో అతడికి పరిచర్యలుచేసి పాయసం అందించగా అది స్వీకరించి, నిరాహా రంగా తపస్సాధనలో ముందుకు వెళ్లలేమని తెల్సుకుంటాడు. చివరకు బీహార్ చేరు కొని గయ అనే ప్రదేశంలో బోధివృక్షం క్రింద జ్ఞానసిద్ధి పొంది బుద్ధుడవుతాడు. ధ్యానం చేసుకుంటునే బుద్ధుడు నడిచిన పాదముద్రల్ని బుద్ధగయలో చూడొచ్చు. తథా గతుడి పుణ్యవిగ్రహాన్ని ఈ క్షేత్ర దేవాలయంలో దర్శించవచ్చు. ఈ దేవాలయం వెనుకే ప్రసిద్ధి చెందిన బోధి వృక్షాన్ని తనివితీరా చూసి నమస్కరించాను. అది నేటికి సజీవంగా చిగురిస్తునే ఉంది. ఎంత అద్భుతం! బుద్ధగయ ఇప్పుడు అంతర్జా తీయ బౌద్ధక్షేత్రం. దేశవిదేశాల నుండి బౌద్ధ సన్యాసులు నిత్యం ఈ క్షేత్రాన్ని దర్శించి తథాగతుడికి పూజలర్పిస్తారు. పరిసర ప్రాంతాల్లో వివిధ దేశాలవారు తమతమ వాస్తు రీతుల్లో ఎన్నో బౌద్ధారామాలు నిర్మించారు. బుద్ధుడు బోధించిన అష్టాంగ మార్గం, పంచశీల అందరికీ శిరోధార్యాలు. సిద్ధి పొందిన తరువాత వారణాసి

సారనాథ్‌లో ఆయన తన తొలి సందేశాన్ని ప్రజలకందించారు. శిష్యులకు హితోపదేశం చేసారు. 'ఆశే నిరాశకు మూలం' అన్న నగ్న సత్యాన్ని లోకానికి చాటారు.

బుద్ధం శరణం గచ్ఛామి – సంఘం శరణం గచ్ఛామి – ధర్మం శరణం గచ్ఛామి

గంగా, యమునా, సరస్వతి నదుల అపూర్వ సంగమం-అలహాబాద్

ఉత్తరప్రదేశ్, అలహాబాద్‌లో ప్రయాగక్షేత్రం చాలా పుణ్యప్రదేశం. ఇక్కడ గంగా యమునా, సరస్వతి నదుల అపూర్వ సంగమం జరగడం గొప్ప విశేషం. ఈ సంగమంలో స్నానం ఆచరిస్తే సకల పాపాలు పోతాయని ప్రతీతి. ఎప్పటినుండో ఈ పవిత్ర నదీ సంగమంలో స్నానం ఆచరించాలనేది నా చిరకాల కోరిక. రెండుసార్లు కాశీకి వెళ్లినా ఈ కోరిక నెరవేరలేదు. మూడోసారి కాశీకి వెళ్లి తొమ్మిదిరోజులు గడిపినపుడు ఈ కలను సాకారం చేసాడు కాశీ విశ్వనాథుడు. ఈ నదీ సంగమ ఒడ్డున ఎన్నో పడవలు సిద్ధంగా ఉంటాయి. బాడుగ మాట్లాడుకొని, నది మధ్యకు వెళ్లాలి. ఈ మూడు నదుల సంగమ ప్రాంతం చాలా లోతుగా ఉంటుంది. అక్కడో విచిత్రమైన విషయం మూడు పడవల నడుమ ఒక చెక్కబల్ల నదిలో ఉంటుంది. పడవ మీద నుంచి, ఆ చెక్కబల్ల మీదకుదిగి, అప్పుడు ఆ నదీ సంగమంలో మూడు సార్లు మునగాల్సి ఉంటుంది. మరోవైపు శీతాకాలంలో నదుల ఉధృతి. ఆ చెక్కబల్ల మీద దిగుతున్నప్పుడు ఏ మాత్రం కాలుజారినా నదిలో మునిగిపోవడం ఖాయమనిపించింది. ఈ రిస్క్ ఉంటుందని నాకెవరూ చెప్పలేదు. నేను ఊహించుకున్న దృశ్యం వేరు. అక్కడున్న వాస్తవం వేరు. ఆ కాశీవిశ్వనాథుడి దయవల్ల సురక్షితంగా స్నానం చేసి తిరిగి వచ్చిన పడవ ఎక్కాను. నా కుటుంబ సభ్యులకైనా అదే పరిస్థితి. ఈ నదీ ప్రయాణంలో తెల్లని ఎన్నో అందమైన నీటిపక్షులు మనల్ని పలకరిస్తాయి. వాటికి ఆహారం కొన్ని పడవలవారు అమ్ముతారు. జంతిక ముక్కల్లా వుండే ఆహారం మనం విసురు తుంటే, అవి ముక్కుతో ఒడిసిపట్టి తినే తీరు అద్భుతం. ఈ నదీ సంగమ తీరాన పెద్ద అక్బర్‌కోట వుంది. ప్రస్తుతం అది పోలీస్ కేంద్రంగా వుంది.

భారతప్రధాని నెహ్రూ, వారి తనయ ఇందిరాగాంధి, నెహ్రూ కుటుంబం ఈ అలహాబాద్‌లోనే పుట్టారు. అక్కడ వారి స్వగృహం మ్యూజియంగా మార్చి జాతికి అంకితమిచ్చారు ఇందిరాగాంధి. ఈ నదీ సంగమస్నానం ఎంతో పరిశుభ్రం. ఆనందదాయకం. శరీరం ఆత్మ పరిశుద్ధమైన అనుభూతి కలుగుతందనడంలో ఎలాంటి సందేహంలేదు. ప్రయాగే మాధవేశ్వరి! ఇది సతీదేవి హస్తాంగుళి పడిన చోటు. మహిమాన్విత శక్తిపీఠం. ఇక్కడ రామ, లక్ష్మణ సీతలు దర్శించిన భరద్వాజ ఋషి ఆశ్రమం ఉంది. కొంతదూరంలో లవకుశ జన్మ ఉదంతం బయటపడిన తరువాత సీతాదేవిని తిరిగి తనలో అయోధ్యకురమ్మని రామచంద్రుడు కోరగా భూదేవిలో ఐక్యమైన సీత ప్రదేశం వుంది. ఇవన్నీ ఈ ప్రాంతంలోనే ఉన్నాయి.

గంగేచ యమునాచైవ కృష్ణ,గోదావరి నర్మదే

సరస్వతి, సింధుకావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు

సకల పుణ్యనదీ స్నానం సమర్పయామి. అని ప్రాతకాలస్నాన సమయాన ప్రార్థనచేసి నీళ్లు భక్తితో శిరస్సుపై చల్లుకొని స్నానమాచరిద్దాం. ఇది అందరూ చేయాలి.

కలకత్తా, దక్షిణేశ్వర్ ఆలయం,

కాశీపుర్‌లో రామకృష్ణపరమహంస నిజనివాసం

పశ్చిమబెంగాల్ కలకత్తాలో ఎంతో ప్రశస్తి పొందిన కాళికాలయం ఉంది. అమ్మవారు ఎర్రని నాలుక చాచి భయంకరంగా ఉంటుంది. ఆ నాలుకమీద రక్తం. అక్కడ రక్తం వాసన వచ్చింది. ఆమె ఆలయం విశాఖపట్నం కనకమహలక్ష్మి అమ్మ వారిలా ఓపెన్‌గా (దేవాలయంపై కప్పు లేకుండా) ఉండడం గమనించవచ్చు. ఎర్రని మందార పుష్పాలతో అమ్మవారిని అర్చిస్తారు. అక్కడికి చెప్పుకోదగ్గ దూరంలో దక్షిణే శ్వర్ ఆలయం, అక్కడ చాలా శివలింగాలు, ముఖ్యంగా నల్లని రూపంలో కాళికా మాతా ఉన్నారు. రామకృష్ణ పరమహంస పూజారిగా కొలిచిన అమ్మవారు కావడంతో ఎంతో కుతూహలంతో, ఆర్తితో అమ్మవారిని ప్రార్థించాను. అమ్మవారిని తనకు సాక్షాత్కరించమని రామకృష్ణ ఎంతో దుఃఖంతో ఆర్తితో కోరినపుడు భక్తుడ్ని మన్నించి దర్శనమిచ్చి అతగాడిలో పుత్రవాత్సల్యంతో సంభాషించిన జగజ్జనని ఆ తల్లి! ఆమె దర్శన భాగ్యంతో నాజీవితం ధన్యమైంది. అక్కడికి కొంచెం సమీపంలో రామకృష్ణ పరమహంస స్వగృహం ఉంది. ప్రస్తుతం క్రింది పోర్షన్ పూజామందిరంగా ఉంది. అక్కడ పూజలు జరుగుతుంటాయి. మేడమీద గది రామకృష్ణుల వారి శయన మందిరం. నేలమీద తెల్లటి దుప్పటి పరచిన పరుపు, పూజాసామాగ్రితో ఆ గది చాలా నీట్‌గా ఉంది. వారి నివాసంలోకి ప్రవేశించే గేట్ వద్ద ఉన్న మామిడిచెట్టు క్రింద స్వామి వివేకనందులవారు తపస్సు చేసుకొనేవారట. ప్రస్తుతం ఆ చెట్టుచుట్టూ ఫెన్సింగ్‌వేసి ఉంది. నాకు 18 ఏళ్ల వయసులో విశాఖపట్నం ఆర్కేబీచ్ ప్రాంతంలో ఉన్న రామకృష్ణ మిషన్ ఆలయంలో ప్రతిరోజు సాయంత్రం రామకృష్ణ పరమహంస శారదామాత ఫోటోల ముందు కూర్చుని భజనగీతాలు పాడేవాడ్ని. వారి కృపే ఈ రోజు వారి గృహానికి నేను వెళ్లేట్టు చేసింది. వారికి జీవన్ముక్తిని ప్రసాదించిన అమ్మ వారిని కళ్లారా దక్షిణేశ్వర్ ఆలయంలో చూసే భాగ్యం దక్కింది. చాలా సంతోషం అన్పించింది.

సర్వమంగళ మాంగళ్యే – శివే సర్వార్థ సాధికే శరణ్యే త్రయంబికే దేవి నారాయణి నమోస్తుతే. అని ఆ దుర్గమాతను మనమూ ప్రార్థిద్దాం.

ఉజ్జయినిలో మహాకాళుడు

పూర్వం ఉజ్జయినీ నగరాన్ని 'అవంతికా నగరం' అని పిలిచేవారు. మధ్య ప్రదేశ్‌లో శిప్రానది ప్రాంతంలో మహాకాళుడి గొప్ప మహిమాన్వితమైన ఆలయం వుంది. సప్త మోక్షపురాల్లో ఉజ్జయినీ ఒకటి. ఇక్కడే, కృష్ణ, బలరామ, కుచేలుడు విద్య అభ్యసించిన సాందీపుని గురు ఆశ్రమం వుంది. ఇక్కడే భట్టి, విక్రమార్కుల కథ జరిగింది. విక్రమార్క మహారాజు శ్మశానానికెళ్లి భేతాళుని భుజాన నెత్తుకొని నడిచిన శ్మశానం ఇక్కడే ఉంది. ప్రస్తుతం అక్కడ పిండ ప్రదానాలు చేస్తున్నారు. భక్తి కాళిదాసుకు నాలుక మీద బీజాక్షరాలు వ్రాసి అతడ్ని మహాపండితుడ్ని చేసిన అమ్మవారు కాళికామాత శక్తిపీఠం ఇక్కడే ఉంది. నింగిలోని గ్రహాలు, నక్షత్రాల్ని పరిశీలించే పురాణ నక్షత్రశాల ఇక్కడ ఉంది. వరహమిహిరుడు, భాస్కరాచార్యుడు లాంటి ఉద్ధండ జ్యోతిషవేత్తల జన్మస్థలం. ప్రజాకంటకుడైన దూషణుడు అనే రాక్షసరాజును సంహరించడానికి సాక్షాత్తు శివుడే మహాకాళేశ్వరుడిగా వెలసిన క్షేత్రం ఇది. మహాకాళుడనే పేరుతో జ్యోతిర్లింగమై వెలసి భక్తుల కోర్కెలను తీరుస్తూ చిత్తశుద్ధిని, ముక్తిని ప్రసాదిస్తున్నాడు. వారం రోజులు ఈ క్షేత్రంలో ఉండి ప్రతిరోజు మహాకాళేశ్వరుడ్ని దర్శించుకున్నాం. ఎత్తైన నల్లని శివలింగం. మనం చేత్తో ముట్టుకోవచ్చు. నీటితోగాని పాలతోగాని అభిషేకం చేయవచ్చు. ఈ ఆలయంలో గొప్పది, చెప్పుకోదగ్గది, భస్మహారతి. తెల్లవారు ఝామున ఆ పూజ చేస్తారు. శ్మశానం నుండి తెచ్చిన చితి బూడిదతో శివుడికి అభిషేకం చేస్తారు. ఆ సన్నివేశం చూసి తరించాల్సిందే! ఆ దీక్షలో ప్రత్యక్షంగా పాల్గొనాలంటే ముందురోజే దేవస్థానం ఆఫీసులో రిజిష్టర్ చేసుకొని టోకెన్ పొందాలి. సంప్రదాయ దుస్తులు ధరించాలి. భస్మహారతి అనంతరం రుద్రాభిషేకం తర్వాత ఆ శివలింగానికి కళ్లు, ముక్కు, నోరు తీర్చిదిద్దడం ఇక్కడి ప్రత్యేకత. అప్పుడు ఆ శివుడు కళ్లుతెరచి మనవైపు చూస్తున్నట్టే ఉంటాడు. ఇదో దివ్యానుభూతి. శివుడ్ని ఆరాధించే ప్రతిఒక్కరూ ఈ క్షేత్రాన్ని తప్పక సందర్శించాలి. ఈ క్షేత్రంలో మరణించిన వారికి మోక్షం లభిస్తుంది. ఇది సప్తమోక్ష పురాల్లో ఒకటి.

కావేరీ, నర్మద నదీ సంగమానికి ఇటు అమరేశ్వరుడు అటు ఓంకారేశ్వరుడు

ఉజ్జయిని నుండి సుమారు వందమైళ్ల దూరంలో ఉన్నాయి. ఈ మహిమాన్విత శివలింగాలు. అమరేశ్వరలింగాన్ని సాక్షాత్తు దేవతలు ప్రతిష్టించారనేది ఇతిహాసం. వింధ్యపర్వతం, సూర్యవంశపురాజైన మంధాత నర్మదానదికి అవతలి ఒడ్డున ఉన్న పర్వతంపై శివుడికోసం తపస్సుచేస్తే వెలిసిన లింగంగా ఓంకారేశ్వరుడ్ని పేర్కొంటారు. ఇక్కడి ప్రకృతి సోయగం చూసి తీరాల్సిందే. కావేరీ నర్మద నదులు అందంగా ప్రవహిస్తుంటాయి. ఈ నదికి ఇటు అమరేశ్వరుడు, అటు ఓంకారేశ్వరుడు. అమరేశ్వరుడు ఉజ్జయిని నుండి రాగానే దర్శనమిస్తాడు. చేతితో తాకవచ్చు. ఓంకారేశ్వర పర్వతం

చేరాలంటే నది దాటాల్సిందే! మోటార్ బిగించిన బోట్‌మీద వెళ్లొచ్చు. లేదా నదిమీద ఒకపెద్ద వంతెన నిర్మించారు. కాలినడకన ఓంకారేశ్వర పర్వతంమీదకు వెళ్లి స్వామిని దర్శించుకోవచ్చు. స్వామి అక్కడ లింగాకారంలో ఉండడు. చిన్న కేదారలింగాన్ని పోలి ఉంటాడు. ఆ లింగంపై డైరెక్ట్‌గా అభిషేకం చేసే వీలులేదు. ఒక చిన్నపైప్ ద్వారా మాత్రమే నీరు విడిస్తే అది ఆ లింగాన్ని తాకుతుంది. అమరేశ్వరుడు, ఓంకారేశ్వరుడు 'ఓంకారమమలేశ్వరం, అని పిలవబడుతున్నారు. ఇది ఒక జ్యోతిర్లింగంగా విలసిల్లుతుంది. ఈ రెండు మహత్తర లింగాల్ని దర్శించడం ఒక దివ్యానుభూతి. ఓం నమఃశివాయ నమః పార్వతీ పతయే హరహర మహాదేవ....శంభో శంకర.... మాంధాత కట్టించిన ఆలయం కనుక మాంధాత పురి అన్నపేరు ఆ ఆలయాని కొచ్చింది. ఇక్కడున్న ఆలయాల్ని ఆకాశం నుండి చూస్తే ఓంకారరూపంలో కన్పిస్తాయి. కనుక ఓంకారేశ్వరుడని మలినాల్ని తొలగిస్తాడు కనుక అమరేశ్వరుడనే పేర్లువచ్చాయి.

ఎల్లోరా అజంతా గుహలు, ఘృశ్నేశ్వర మహాదేవుడు

మహారాష్ట్ర ఘృశ్నేశ్వర ఆలయానికి 1 1/2 కి.మీ. దూరంలో ఉన్న గొప్ప గుహలివి. ఆ ఎత్తయిన కొండల్ని ఎలా తొలిచారో, ఇన్ని కమనీయ శిల్పాలు ఎలా చెక్కారో ఊహకు అందదు. సుమారు 17 గుహల్లో హిందూ ఆలయాలున్నాయి. 12 గుహలలో బౌద్ధాలయాలు, 5 గుహల్లో జైన ఆలయాలు ఉన్నాయి. గుహల్లోని శిల్పకళ అత్యంత రమణీయం. గుహలకు నెంబర్లు వేసారు. పురావస్తుశాఖ అధీనంలో ఉన్నాయి. అజంతా గుహల్లో అద్భుతమైన పెయింటింగ్స్ చూడొచ్చు. బుద్ధుడి జాతక కథల్ని పెయింటింగ్‌గా వేసారు. ఇవి క్రీ.శ. 600–1000 మధ్య నాటివి కావడంతో చాలావరకు శిథిలావస్థలో ఉన్నా తప్పకుండా చూసితీరాల్సిన ప్రదేశాలు! కొన్ని గుహలు చాలా ఎత్తులో ఉండడంతో అక్కడకి వెళ్లడం కష్టమనిపించింది. అన్ని గుహలు చూడడానికి చాలా ఓపిక కావాలి. నేనైతే అన్ని చూడలేకపోయాను.

ఇక ఈ గుహలకు సమీపంలో ఘృశ్నేశ్వర జ్యోతిర్లింగం ఉంది. ఈ లింగాన్ని చేతులతో తాకవచ్చు. నీటితో, పాలతో అభిషేకించవచ్చు. పూర్వం ఇక్కడ సుదేహ, సుధర్మడనే దంపతులుండేవారు. వారికి ఎంతకీ సంతానం కలగకపోవడంతో ఆమె తన సోదరి అయిన ఘృశ్నను భర్తకిచ్చి పెళ్లి చేసింది. ఘృశ్న మహా శివభక్తు రాలు. ప్రతిదినం 111 ప్రార్థివ లింగాన్ని తయారుచేసి పూజించి దగ్గర్లో ఉన్న చెరు వులో నిమజ్జనం చేస్తుండేది. ఒక శుభముహూర్తాన గర్భంధరించి పుత్రుడ్ని కన్నది. అదిచూసి అక్క సుదేహ మనసు అసూయతో భగ్గుమంది. ఒకరోజు వేకువజామున ఆ పసిబిడ్డను కత్తితో నరికి దేహభాగాల్ని అదేచెరువులో వేసి ఏమీ ఎరుగనట్టు పడుకుంది. ఘృశ్న యధా ప్రకారం అన్ని పార్థివలింగాల్ని చేసి చెరువు నీటిలో నిమజ్జనం చేయడానికి నీటిలో అడుగుపెట్టగానే చిత్రంగా ఆమె కొడుకు ఆ నీటినుండి బ్రతికి బయటకు వచ్చాడు. ఆమె ఆశ్చర్యంతో అలా బిడ్డను చూస్తుండగా సాక్షాత్తు శివుడు ప్రత్యక్షమై సాధ్వీ. నీ అక్క అసూయతో వేకువజామున నీ బిడ్డను చంపి చెరువులో పారవేసింది.

నీ భక్తి పాతివ్రత్యాలు బిడ్డను తిరిగి బ్రతికించాయి అన్నాడు. ఆమె శివుడి కాళ్ళపై పడి మహాదేవ...నీవు పుత్రభిక్షపెట్టి నన్ను కాపాడావు. మావంశాన్ని నరకం నుండి తప్పించావు. మాఅక్క అమాయకురాలు. ఆమెయే కదా నాభర్తతో పోరాడి నన్ను వివాహమాడేట్టు చేసింది. అసూయ ఆమె కళ్లుకప్పింది. ఆమెను క్షమించండి స్వామీ అని వేడుకుంది.

పరమేశ్వరుడు ఆమె ఔదార్యానికి, సహనానికి సంతోషించి, ఈ రోజునుండి నీపేరు మీదుగా ఘృశ్నేశ్వరుడను పేరుతో నేనిక్కడ వెలుస్తాను. నీవు నీ భర్త, బిడ్డతో సుఖంగా జీవించి అంత్యకాలంలో నన్ను చేరుతావు అని వరమిచ్చి అంతర్ధాన మయ్యాడు. సుదేహ ఎంతో పశ్చాతాపపడి అక్కను క్షమాపణలు వేడింది. సుధర్ముడు, సుదేహ, గ్రామ ప్రజలు అక్కడ ఉన్న ఘృశ్నేశ్వర జ్యోతిర్లింగాన్ని చూసి సుదేహను వేయినోళ్ల పొగిడారు. దేవతలు పుష్పవర్షం కురిపించారు. శివుడికంతా ఆలయం నిర్మించారు. ఘృశ్నేశ్వరుని దర్శనం చేసేవారికి అకాలమరణం ఉండదు. సంతాన నష్టం, పుత్రశోకం ఉండదు.

ఓం త్ర్యయంబకం యజామహే – సుగంధం పుష్టివర్ధనం
ఉర్వారుక మివ బంధనాత్ మృత్యోర్ముక్షీయమామృతాత్॥

కారడవిలో భీమశంకరుడు

మహారాష్ట్రలో పూనా నగరానికి వందమైళ్ల దూరంలో సహ్య పర్వతంలో ఢాకినీ శిఖర ప్రాంతంలో కర్కటుడనే రాక్షసుడు, పుష్యసి అనే పేరుగల తన భార్యతో ఆ కారడవిలో జీవిస్తూ ఉండేవాడు. వారి కుమార్తెపేరు కర్కటి. భర్తపేరు విరాధుడు. శ్రీరాముడు వనవాసంలో విరాధుడ్ని చంపిన తరువాత కర్కటి తిరిగి తల్లిదండ్రుల్ని చేరింది.

ఢాకినీ శిఖరం నుండి పుట్టిన భీమానదిలో స్నానం చేయడానికి అగస్త్య మహర్షి శిష్యుడైన సుతీక్షణుడు అక్కడకురాగా ఈ రాక్షసదంపతులు ఆ మహర్షిని భక్షించ బోవగా, ఆయన తన తపోబలంతో వారిని భస్మం చేసాడు. దాంతో కర్కటి ఒంటరిదై అడవిలో తిరుగాడుతుండగా, ఒకనాడు రావణసోదరుడు కుంభకర్ణుడు ఆ ప్రాంతా నికివచ్చి ఆమెను బలత్కారముగా లోబర్చుకొని కొన్నాళ్లు ఆమెతో గడిపి లంకకు వెళ్ళిపోయాడు. వారి సంతానమే భీముడనే మరో రాక్షసుడు.

ఆ భీముడు పెరిగి పెద్దవాడై తల్లినడిగి తన జన్మవృత్తాంతం తెల్సుకున్నాడు. ఈలోగా రామరావణ యుద్ధం జరిగి తన తండ్రి కుంభకర్ణుడు కూడా చనిపోయాడని తెల్సుకొని, తన ఇద్దరు తండ్రులైన విరాధ, కుంభకర్ణుల్ని రాముడే చంపాడు కనక విష్ణుభక్తుల్ని, ఆశ్రమంలో ఉన్న మునుల్ని వెతికి వెతికి చంపేవాడు. బ్రహ్మకై తపస్సు చేసి గొప్పవరాల్ని కూడా పొందాడు. కామరూపదేశం (నేపాల్) మీద దండెత్తి గొప్ప శివభక్తుడైన ఆ దేశపురాజు సుదక్షిణుడ్ని ఓడించి, అతడ్ని భార్యతో సహ చెర

శాలలో బంధించాడు. భీమాసురుడి కారాగారంలో వున్నా కూడా ఆ రాజదంపతులు శివార్చన మాన లేదు. పార్థివలింగాన్ని ఉంచుకొని దీక్షగా పరమేశ్వరుడ్ని పూజించేవారు. అది భీమా సురుడికి కంటగింపుగా మారింది. శివపూజ మానమని వారిని హెచ్చరించాడు. కాని వారు అతడిమాట వినకపోడంతో ఒకరోజు కోపం పట్టలేక తన చేతిలో ఉన్న కత్తిని ఆ పార్థివలింగంపైకి విసిరాడు. అంతే! ఆ పార్థివ లింగం నుండి దివ్యతేజస్సుతో శివుడుద్భవించాడు. తన మూడవ కంటితో ఆ రాక్షసుడ్ని, అతడి సైన్యాన్ని భస్మం చేసాడు. సుదక్షిణ మహారాజు, ఇంద్రాది దేవతలు నారదాది మహర్షులు శివుడ్ని స్తుతించారు. అక్కడ భీమాసురుడు చంపబడడంతో భీమశంకరుడిగా తాను జ్యోతిర్లింగ మవుతానని, భక్తులను రక్షించి, సకల శుభాలనిస్తానని శివుడు వరమిచ్చాడు.

భీమశంకరుడి ఆలయం చేరుకోవాలంటే అరణ్యమార్గంలో రోడ్‌పాయింట్ నుండి 50కి.మీ. ఘాటీ ఎక్కాలి. దారిలో వన్యప్రాణులు కన్పిస్తాయి. మంచి వర్షంలో కారులో, కొండపైకి వెళ్లేటప్పటికి రాత్రి 7 గంలయింది. ఆలయంలో సరిగ్గా రాత్రి 8 గం॥లకి శివుడికి హారతి ఇచ్చి దేవాలయాన్ని మూసివేస్తారు. అందువల్ల ముందుకు నడిచి వెళ్లేసరికి ఆశ్చర్యం, దిగువకు ఎన్నో మెట్లున్నాయి. అవన్నీ దిగితే కాని కోవెల రాదు. అంటే కోవెలకు డైరెక్ట్ మార్గంలేదు. అంతా కంగారుగా ఆ దేవదేవుడ్ని దర్శించాలని మెట్లు దిగుతూన్నం. మధ్యలో నాకు లఘుశంకవచ్చింది. ఒకచోట ఆ చీకట్లో మెట్లమీద ఒకచోట ఆగి లఘుశంక తీర్చుకుంటుంటే ఎదురుగా రెండు పెద్దకళ్లు మెరుస్తూ కనిపించాయి. నేను వెంటనే ముగించి, మిగిలిన మెట్లుదిగి ఆలయంచేరి శివుడ్ని దర్శించుకున్నాను. తిరిగి వస్తున్నప్పుడు మా శ్రీమతి అడిగింది లఘుశంకకు మీరు ఆగినపుడు మీరుచూసిన మీ ముందున్న రెండుకళ్లు పులివి. అది మిమ్మల్ని చూసి భయంకరంగా గర్జించింది. మా గుండెలవిసిపోయాయి. అది పొదల నుండి ఒక గెంతు గెంతి ఉంటే మీరు దానికి ఆహారంగా చిక్కేవారు. ఆ అరుపు మీకు వినిపించలేదా? అని! నిజంగా నేను పులిని చూడలేదు. దాని అరుపు వినలేదు. అందరికంటే నేనే దానికి దగ్గరగా ఉన్నాను. మరి ఇదెలా జరిగింది? ఇది ఖచ్చితంగా ఆ భీమశంకరుడి మహిమ! తన భక్తుల్ని కాపాడేందుకు ఆయన ఏమైనా చేస్తాడని రుజవయింది. శివశివ శంకర...భక్తవశంకర శంభో హరహర నమో నమో!

లింగ స్వరూపంలో బ్రహ్మా విష్ణు మహేశ్వరులు వెలసిన దివ్యక్షేత్రం - త్రయంబకేశ్వరం

మహారాష్ట్ర నాసిక్‌కు 30 కి.మీ.దూరంలో ఉన్న గొప్ప మహిమగల పుణ్యక్షేత్రం త్ర్యంబకేశ్వర ఆలయం. సహ్యపర్వత శిఖరం క్రింద, గోదావరి తీర ప్రదేశంలో ఉందీ దివ్యాలయం. ఒకప్పుడు గౌతమ మహర్షి భార్య అహల్యతో కలసి సహ్యపర్వ

తము నందుగల బ్రహ్మగిరిపై తపస్సుచేసుకుంటుంటేవాడు. ఆ సమయంలో దేశంలో భయంకరమైన కరువు పరిస్థితి ఏర్పడింది. ప్రజలు, పశు పక్ష్యాదులు పంటలులేక, త్రాగడానికి నీరులేక నానా ఇక్కట్లకు గురయ్యారు. ఇక వారెలా యజ్ఞయాగాదులు చేస్తారు? యజ్ఞాహుతులు (హవిస్సులు) అందని దేవతలు సైతం ఇబ్బంది పాలయ్యారు. దయార్ద్ర హృదయుడైన గౌతముడు వర్షాలకోసం వరుణదేవుడ్ని ప్రార్థించాడు. వరుణ దేవుడు ప్రత్యక్షమై మహర్షీ.... ఈశ్వరాజ్ఞను మీరి వర్షాన్ని కురిపించలేను. కాని నీ తపస్సుకు మెచ్చి నీవు తవ్విన గోతిలో అక్షయంగా నీరుండేటట్టు వరమిస్తున్నాను అని అంతర్ధానమయ్యాడు. గౌతముడు మూరెడు లోతున ఒక కుండమును తవ్వగా అది నీటితో నిండింది. అది తెలిసిన ఋషిగణాలు సకుటుంబంగా అక్కడ పర్ణశాలలు నిర్మించుకొని, తపస్సు, యజ్ఞయాగాదులతో జీవించసాగారు. గౌతముడు గాయత్రి మంత్ర ప్రభావంతో విత్తనం వేసిన వెంటనే మొక్క మొలిచి, పంటలు పండిస్తూ అక్కడ చేరిన వారందరికీ కరువులేకుండా చేసాడు.

మనిషిని పాడుచేసేది అసూయ. గౌతముడి ఈ స్థితికి, అందర్నీ చేరదీసి ఆహారాన్ని ఇస్తున్న తీరు, కొందరు మహర్షులకు, బ్రాహ్మణులకు కంటగింపైంది. వారు తమ తపోబలంతో ఒక మాయ ఆవును సృష్టించి గౌతముడు వేసిన పంట పొలం మీదకు పంపారు. గౌతముడు దర్భగడ్డి పుల్లలతో దాన్ని అదలించాడు. అంతే! అది నిలువునా కూలి చనిపోయింది. ఆవిధంగా గౌతముడికి గోహత్యా పాపం చుట్టుకుందనీ, దాని నివారణకు గిరిప్రదక్షిణం చేస్తూ, ఈశ్వరుడికై తపస్సు చేసి ఒక నదిని ఆ ప్రాంతంలో ప్రవహింపచేస్తే పాప పరిహారం అవుతుందని వారు చెప్పడంతో శివుడికై ఘోరతపస్సు చేసాడు. శివుడుమెచ్చి ప్రత్యక్షమై అతడికి వారి మాయోపాయం గురించి తెలియపరచి, నీ తపస్సుతో నన్ను మెప్పించావు. నీ అభీష్టం మేరకు ఇక్కడ జ్యోతిర్లింగంగా వెలుస్తాను అని వరమిచ్చాడు. అక్కడ దివ్య గంగ గోదావరి నదిగా ప్రవహించింది. గౌతముడికి సప్తర్షులలో ఒకడిగా స్థానమియ్య బడింది. శివుడు ఆ క్షేత్రంలో త్రయంబకేశ్వరుడిగా వెలిసాడు.

గర్భాలయంలో పానపట్టంమీద ఒక చిన్న గొయ్యి ఉంటుంది. ఆ గొయ్యిలో లింగాకారంలో మూడు చిన్న బొడిపెలుంటాయి. వారే సాక్షాత్తు బ్రహ్మ విష్ణు మహేశ్వరులు. భారతదేశంలో మరే ఇతర ఆలయాల్లో కూడా ఇలా లేవు. ఆ లింగాలున్న చోట జలం అదేపనిగా ఊరుతుంది. ఇదో విచిత్రం. పూజారులు ఆ నీటిని తోడుతుంటారు. ఇలా రోజులో ఉదయం జరుగుతుంది. త్రయంబకేశ్వరం వెళ్లి ఆ లింగ త్రయం దర్శనం చేసుకున్నాను. అక్కడ నా పూర్వజన్మ పుణ్యంకొద్దీ శివుడ్ని చూసాను. నీలమేఘచ్ఛాయ, మంచి యవ్వనం, అందమైన రూపం. పదడుగుల పొడవుతో సమ్మోహనంగా, ముగ్ధ మనోహరంగా, గర్భాలయం ఉన్న విశాల ఆవరణలో ఆయన తిరుగుతున్నాడు. మనసు భక్తి పారవశ్యంతో నిండి ఓం నమఃశివాయ అని పదేపదే శివపంచాక్షరి మంత్రం జపించాను. నాగేంద్రహారాయ, త్రిలోచనాయ, భస్మాంగ

రాగాయ మహేశ్వరాయ...నిత్యాయ, శుద్ధాయ దిగంబరాయ తస్మై నకారాయ నమఃశివాయ.

గుజరాత్‌లో సోమనాథుడు, నాగేశ్వరుడు, బీహార్‌లో వైద్యనాథుడు, హిమాలయాల్లో కేదారనాథుడు, ఈ నాలుగు జ్యోతిర్లింగాల్ని ఇంకా దర్శించుకోవలసి ఉంది. మిగిలిన జ్యోతిర్లింగ దర్శనం శివుడి దయవల్ల జరిగింది. తిరుపతిలో కళ్యాణ వెంకటేశ్వరుడ్ని దర్శిస్తున్నప్పుడు ఒక అద్భుతం జరిగింది. నేను అవసాన దశలో చనిపోతున్న ప్పుడు నా ఆత్మ ఆయనలో లీనం అవుతున్న దృశ్యం కనిపించింది. రేపు ఏం జరుగుతుందో ఎవరికీ తెలీదు. ఎన్నిజన్మ పరంపరలెత్తి ఈ జన్మకొచ్చామో తెలీదు. ఒకటి మాత్రం తెలుసు. ఈమేడలు, మిద్దెలు, సిరిసంపదలు, వాహనాలు మనవెంట రావు. చేసిన మంచి పనులు, దానధర్మాలు పుణ్యకార్యాలు చెడ్డపనులు, పాపాలు మాత్రమే మనవెంట వస్తాయి. ప్రతిఒక్కరు మరణం తర్వాత మనకు సంభవించే స్థితికోసం 'గరుడపురాణం' చదవాలి. ఇది మనకుమంచి కనువిప్పును కలిగిస్తుంది.

కాశీ విశ్వనాథుడు

'కాశీ సమాన నహీ ద్వితీయాపురీ' అంటారు. అంటే కాశీలాంటి నగరం మరోటి ఎక్కడా లేదని. ఇది మానవజన్మ రాహిత్యమైన మోక్షాన్నిచ్చే దివ్యధామం. అందుకే కేవలం కాశీలో చనిపోవాలని ఎంతోమంది ఇక్కడ అన్నీవదులుకొని, నివాస ముంటున్నారంటే ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. అలాంటి స్త్రీ పురుషుల్ని నేనెంతో మందిని చూసాను. కాశీ ఇప్పటికి మూడుసార్లు దర్శించాను. మూడోసారి మాత్రం తొమ్మిది రాత్రుళ్లు ఇక్కడే ఉన్నాను. కాశీలో లింగప్రతిష్ట కేవలం పూర్వజన్మసుకృతం. విశ్వనాథ ఆలయంలో దానికో ప్రదేశం ఉంది. లేదా సువిశాల పవిత్ర గంగానది ఒడ్డున ఎక్కడైనా ప్రతిష్టించవచ్చు. ప్రాప్తం, సంకల్పం ఉండాలి తప్ప ఇది ఖరీదైన వ్యవహారం కూడా కాదు. అయితే శివుడి అనుగ్రహం ఉండాలి.

కాశీలో శవాల్ని కాల్చడానికి హరిశ్చంద్రఘాట్ ప్రత్యేకం. ఇక్కడ కట్టెలమ్మే షాపులుచాలా ఉంటాయి. 'రామ్‌నామ్‌సత్యహై' అని అంటూ చాలా శవాల్ని ఇక్కడకే తీసుకొస్తారు. నిజమే. రామనామమే ఈలోకంలో సత్యం, శాశ్వతం. 'కాశ్యాంతు మరణాన్ముక్తి' అన్నారు. కాశీలో మరణించిన వారు పునర్జన్మ లేకుండా ముక్తిని పొందుతారని అర్థం! ఇదిఖచ్చితం !

పూర్వం ఈ రోడ్లు, రహదారులు, బస్సులు, ట్రైన్లు, వాహనాలులేవు. కాశీ రావాలంటే కాలినడకన రావాల్సిందే. ఎన్నోవేల మైళ్ళు అరణ్యాలగుండా, పర్వతాల గుండా పయనించాల్సిందే. తగిన ఆహారం ఉండదు. విశ్రాంతి తీసుకోవడానికి మందిరాలుండవు. ఎండకు ఎండి, వానకు తడవాల్సిందే. దారిలో దొంగల క్రూర

జంతువుల భయం. ప్రాణాలకు తెగించి మరీ కాశీకి వచ్చేవారు. దారిలో అలసట మర్చిపోడానికి ఆనాడు వారు చెప్పుకున్న కథలే 'కాశీమజలీ' కథలయ్యాయి.

వ్యాసభగవానుడు, ఆదిశంకరాచార్యులు, దిండి గణపతి, లాంటివారు ఇక్కడే చాలాకాలం ఉండి, విశ్వనాథుడ్ని కొలిచి తమ జీవితాల్ని సార్థకం చేసుకున్నారు. పూర్వం విష్ణువు సృష్టి చేయ సంకల్పించి ఎన్నో ఏళ్లు తపస్సు చేసాడు. అతడి శరీరం నుంచి చెమట ధారాళంగా కారి ప్రవాహంలా మారింది. ఆ విచిత్ర దృశ్యం చూసి ఆశ్చర్యంతో శ్రీహరి తలూపాడు. అప్పుడాతడి చెవినుంచి మణులతో కూడిన కర్ణభరణం సరిగ్గా కాశీలో జారిపడి అది మణికర్ణికా తీర్థమైంది. విష్ణు శరీర స్వేద ధార అంతకంతకూ అధికమై చివరకు కాశీనగరం మునిగిపోయేటప్పుడు ఈశ్వరుడు కాశీనగరాన్ని తన త్రిశూలంతో ఎత్తి తన మహత్యాన్ని చూపించాడు. ఆ సందర్భంగా బ్రహ్మ, విష్ణువు, దేవతలు మున్నగువారు ఆ పరమేశ్వరుడి లీలావిశేషానికి ఎంతో ఆశ్చర్యపోయి ఆయన్ని పరిపరి విధాలా స్తుతించి కాశీలో ఉండాల్సిందిగా కోరడంతో నీలకంఠుడు కాశీలో విశ్వేశ్వర జ్యోతిర్లింగమై వెలిసాడు. ఆయన జటాజూటంలో ఉండే గంగ ఆయన క్షేత్రాన్ని ఆనుకొని ప్రవహిస్తూ మనుషుల పాపాల్ని ప్రక్షాళనం చేస్తోంది. కాశీ క్షేత్రంలోనే హరిశ్చంద్రుడు విశ్వామిత్రుడి పరీక్షల కోర్చి సత్యవాక్య పరిపాలకుడనిపించుకున్నాడు. గౌతమ బుద్ధుడు ఇక్కడే సారనాథ్‌లో సిద్ధి పొందిన తర్వాత తొలి ధర్మ సందేశాన్నిచ్చాడు. ఆదిశంకరాచార్యులు ఇక్కడే అద్వైతమత బోధ చేసారు.

'సతీదేవి' కళ్లు పడినచోటు కనుక ఇక్కడ విశాలాక్షి శక్తిపీఠం వెలసింది. యావత్ ప్రపంచానికి భిక్షపెట్టే శివుడి అర్ధాంగి అన్నపూర్ణ విశ్వనాథుడి ప్రక్కనే వెలసింది. ఇక్కడ కాశీ అన్నపూర్ణ అన్నక్షేత్ర ట్రస్ట్‌వారు కాశీలో నిరంతరంగా ఎన్నో ఏళ్ల బట్టి రుచికరమైన సౌత్ ఇండియన్ భోజనం భక్తులకు పెడుతున్నారు. అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న. అందులోనూ కాశీలో సాక్షాత్తు, అన్నపూర్ణమ్మ చెంత అన్న సంతర్పణ ! ఈ పుణ్యకార్యానికి ఎంతో సంతుష్టుడినై నా వంతు చిరుసహాయం పాతికవేల విరాళం ఇచ్చాను. ఆ ట్రస్ట్ జీవితకాల సభ్యుడ్ని అయ్యాను. ఎవరైనా, ఎంత చిన్న మొత్తమైనా ఈ ట్రస్ట్‌కు విరాళం ఇవ్వవచ్చు. దయచేసి 0542- 239 2619, 2402253, 6540439కి ఫోన్‌చేసి ట్రస్ట్ తెలుగు ఉద్యోగులతో మాట్లాడ వచ్చు. మనిషి పోయేటప్పుడు ఏదీ వెంటరాదు. చేసుకున్న దాన ధర్మాలు తప్ప. కాశీలో రోజూకొన్నివేలమంది యాత్రికులు ఈ ట్రస్ట్ పుణ్యమా అని, తృప్తిగా భోజనం చేస్తున్నారు. అందులో తెలుగువారే అధికం. ఇక కాశీ పుణ్యక్షేత్ర మహిమ గురించి చెప్పనక్కరలేదు. ఈ అన్న సమారాధనలో మీరూ పాలుపంచుకొండి. ఇందు నిమిత్తం మీ శక్త్యానుసారం కాశీ, అన్నపూర్ణ ట్రస్ట్‌కు డొనేట్ చేయాల్సిందిగా అందరికీ విజ్ఞప్తి, అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న అని గుర్తుంచుకోవాలి.

ముగింపు

ప్రపంచంలో జ్యోతిషశాస్త్ర అభ్యుదయం ఈ నాటిదికాదు. దానికి ఎంతో ఘన చరిత్ర ఉంది. ఈ విద్య గురించి సరైన అవగాహన లేనివారు ఈవిజ్ఞానం గురించి సమగ్రమైన అధ్యాయనం చేయలేదనే చెప్పాలి.

మన వేదాల్లో జ్యోతిషశాస్త్రం గురించి చెప్పబడి ఉంది. బైబిల్‌లో ఈ శాస్త్ర ప్రస్తావన ఉంది. తన సృష్టిలో ఉన్న గ్రహగతుల రహస్యాల్ని సాక్షాత్తు భగవంతుడే యూదు ప్రభువు కింగ్ సాల్మన్‌కు తెలియపరచాడని బైబిల్‌లో చెప్పబడింది.

భారత జ్యోతిష దిగ్గజాలు వరాహమిహిరుడు, భాస్కరాచార్య, ఆర్యభట వంటి మేధావులు, ఈ శాస్త్రంలో చేసిన కృషి ఎంతో గొప్పది.

అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీ హత్య గురించి ఎన్నో ఏళ్ల క్రితమే జేన్ డిక్సన్ అనే అమెరికా జ్యోతిష్కురాలు చెప్పింది. అమెరికా ట్విన్ టవర్స్ మీద విదేశీయుల విమానదాడి జరుగుతుందని, ఆ ఘోర విపత్తుకు ప్రజలు భయభ్రాంతులవుతారని ఎంతోమంది చనిపోతారని, అంతకు ముందు మానవాళిని వినాశం వైపుకు నడిపించే రెండు భయంకర ప్రపంచ యుద్ధాలు జరుగుతాయని, లక్షల మంది ప్రజలు చనిపోతారని, ఇరాక్ దేశం పతనమవుతుందని ఫ్రెంచి జ్యోతిష్కుడు నోస్ట్రాడామస్ ఎప్పుడో చెప్పాడు. ప్రపంచమంతా బ్రిటిష్ గుప్పెట్లో ఉన్నప్పుడు, 1925లోనే బ్రిటీష్ భారతదేశానికి స్వాతంత్రం ఇవ్వక తప్పదని 'కీరో' ఖచ్చితంగా చెప్పాడు.

క్రీస్తు పూర్వం నుండి ప్రపంచంలో జ్యోతిష శాస్త్రాలు ఎంతో ప్రాముఖ్యతను పొందాయి. అమెరికా, రష్యా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, చైనా, గ్రీస్, కల్దీయులు (ఛాల్డియన్స్) ఇండిషియన్లు (హెబ్రీయులు) భారతీయులు ఇండియన్, వెస్ట్రన్ అస్ట్రాలజీ, హస్త సాముద్రిక (రేఖా) శాస్త్రం, సంఖ్యాశాస్త్రం మొ॥ కనుగొని మానవాళికి మహోపకారం చేసారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైద్రాబాద్ వారు జ్యోతిషంలో పిజి కోర్స్‌లు ఎం.ఏ. (జ్యోతిషం) జ్యోతిర్వాస్తులో పిజి డిప్లామా, (వీటికి కనీస విద్యార్హత డిగ్రీ) డిప్లొమా ఇన్ జ్యోతిషం (ఇంటర్ విద్యార్హత) సర్టిఫికేట్ కోర్స్ ఇన్ జ్యోతిషం(పదోతరగతి విద్యార్హత) నిర్వహిస్తుండడం ఎంతో ముదావహం. ఇదే స్ఫూర్తితో వారు న్యూమరాలజీ (సంఖ్యాశాస్త్రం)పై కూడా పై కోర్సులు నిర్వహిస్తే ఈ శాస్త్రానికి ఎంతోమేలు చేసినవారవుతారు. ఎందుకంటే దేశవిదేశాల్లో భారతదేశంలో న్యూమరాలజీ కున్న ఆదరణ అంతా ఇంతా కాదని అందరికీ తెల్సిన విషయమే! ఆ దిశగా ఆలోచించమని జ్యోతిష మేధావులకునా ప్రత్యేక విజ్ఞప్తి.

రెమెడీస్

సూర్యుడు :

1. 1,10,19,28 సూర్యతేదీలో పుట్టినవారు సూర్య సంఖ్యా జాతకులవుతారు.
2. సూర్యుడితో రాహువు కలసి ఉన్న కారణంగా అశుభ స్థితిలో ఉన్నప్పుడు ధనలేమి, చెడు ప్రవర్తన, అధికారుల ఆగ్రహం, పిరికితనం, పోలీసు, న్యాయ వ్యవహారాల్లో సమస్యలు, తండ్రి అనారోగ్యం, తండ్రి ఆస్తి దిగ్భంధం, నేత్ర, గుండె సంబంధ వ్యాధులు, ఉద్యోగంలో క్రమశిక్షణా చర్యలు మొ॥ సమస్యల్ని ఎదుర్కొంటాడు.
3. వీటికి పరిహారంగా ఓం హ్రీం సూర్యాయ నమః (19సార్లు)
4. ఓం హ్రం హ్రీం హ్రూం సః సూర్యాయ నమః (19సార్లు)
   ఓం భాస్కరాయ విద్మహే, మహద్యుతి కరాయ ధీమహి, తన్నో ఆదిత్య ప్రచోదయాత్, అనే సూర్య గాయత్రి 19 సార్లు, ఉదయప్రార్థనలో భక్తితో జపించాలి.
5. మీ ప్రాంతంలో ఉన్న విష్ణు ఆలయంలో ఆదివారం 19 ప్రదక్షణలు సమర్పించాలి. సూర్యుడు సాక్షాత్తు విష్ణువే అన్న యదార్థం గ్రహించాలి. రామాలయంలో, కృష్ణాలయంలో కూడా ఈ ప్రదక్షిణలు మంచివే.
6. సూర్యుడికి గోధుమరవ్వ. పొంగలి, నైవేద్యంగా పెట్టాలి.
7. రథసప్తమి నాడు విశేష పూజలు చేయాలి. 'ఆదిత్యహృదయం' పఠించాలి.
8. గోసేవ, గోధుమలు, బెల్లం, రాగివస్తువుల దానం
9. రాగినాణేన్ని నదీ ప్రవాహంలో వేయడం
10. ఒక పని ప్రారంభించే ముందు చిన్న బెల్లంముక్కని తిని కొద్దిగా నీరు త్రాగాలి.

శ్రీకాకుళంలోని అరసవిల్లి సూర్యక్షేత్ర సందర్శనం మరింత గొప్ప ఫలితాల్ని ఇస్తుంది. తూ॥గో॥జిల్లా పెద్దాపురం మామిడాడలోని సూర్యదేవాలయాలు కూడా మహిమాన్వితమైనవే. ఈపరిహారాలు సింహరాశి జాతకులు కూడా చేస్తే మంచిది.

ప్రత్యేక గ్రహ పరిహారాలు

చంద్రుడు :

1. 2,11,20,29 చంద్ర తేదీల్లో పుట్టినవారు చంద్ర సంఖ్యా జాతకులవుతారు.
2. చంద్రుడితోపాటు కేతువు కలసి ఉన్న కారణంగా అశుభస్థితిలో ఉన్నప్పుడు ఎడమ కంటి వ్యాధి, తల్లి అనారోగ్యం. స్త్రీలతో సమస్యలు, ఇంట్లోసమస్యలు.
3. ఇంట్లో బావి ఎండిపోవడం, నదీ, తటాక, సముద్ర స్నానాల్లో ప్రమాదం.
4. పాలిచ్చే జంతువుగాని పెంపుడుజంతువు గాని చనిపోవడం
5. వినికిడి శక్తి, సువాసనగర్తించే శక్తి, చెవి,ముక్కుల్లో తగ్గడం మొ॥సమస్యలు
6. పరిహారంగా–ఓం సోం సోమాయనమః (20సార్లు)

7. ఓం శ్రాం శ్రీం శ్రౌం సః చంద్రాయ నమః (20సార్లు)
8. ఓం నిశికరాయ విద్మహే కాలనాథాయ ధీమహి, తన్నో చంద్ర ప్రచోదయాత్ అనే చంద్ర గాయత్రి (20సార్లు) ఉ॥ప్రార్థనచేయాలి.
9. సోమవారాలు శివుడికి పాలాభిషేకం,రుద్రాభిషేకం చేయాలి. శివాలయంలో 20 సార్లు ప్రదక్షిణలుచేయాలి.
10. చంద్రుడు స్వయంగా స్థాపించిన శివలింగాలు ఉన్న పవిత్ర ఆలయాలు కోటిపల్లి సోమేశ్వరాలయం, భీమవరం సోమేశ్వరాలయాల్లోపూజలుచేయాలి
11. దద్దోజనం, నేతిపాయసం, క్షీరాన్నం, చంద్రుడికి సమర్పించాలి.
12. వెండి ఉంగర ధారణ
13. తల్లి, పినతల్లి,అమ్మమ్మ, అత్త, ఆశీర్వాదాలు అందుకోవాలి.
14. శ్మశాన వాటికలో కొంచెం బియ్యం లేదా వెండి ఉంచి వెనుదిరగాలి.
15. ఇంట్లోని పెద్దలకు, వృద్ధులకు, సాష్టాంగ నమస్కారాలుచేసి దీవెనలుపొందాలి.
16. ఈ పరిహారాలు కర్కాటకరాశి జాతకులు చేసినా మంచి ఫలితాలు వస్తాయి.

గురు గ్రహ పరిహారాలు

గురువు :

1. 3,12,21,30 గురు తేదీల్లో పుట్టినవారు గురుగ్రహ జాతకులవుతారు.
2. గురుగ్రహం అశుభస్థితిలో ఉన్నప్పుడు బుద్ధిమాంద్యం
3. చదువు నిలిచిపోడం, పరీక్షలు తప్పడం, బంగారువస్తువుల్ని పోగొట్టుకోడం
4. గొంతులోవ్యాధి, జుట్టురాలడం, చర్మవ్యాధులు, శత్రువులు పెరగడం
5. ప్రయత్నాల్లో అపజయం, పేరు ప్రతిష్టలు కోల్పోయి అవమానాలపాలుకావడం
6. తప్పుడు ఆరోపణలకుగురై శిక్ష అనుభవించడంలాంటి దుష్ఫలితాలు
7. ఓం బృం బృహస్పతయే నమః (21 సార్లు)
8. ఓం హ్రాం హ్రీం హ్రోం బృహస్పతియే నమః (21 సార్లు)
9. సురాచార్యాయ విద్మహే–వాచస్పత్యాయ ధీమహి తన్నో గురు ప్రచోదయాత్ గురు గాయత్రి (21సార్లు) జపించాలి.
10. పిఠాపురం శ్రీపాదవల్లభ క్షేత్రం. లేదా తమ ప్రాంతాల్లో ఉన్న సాయి క్షేత్రాల్ని గురువారాలు సందర్శించి 21 ప్రదక్షిణలు చేయాలి.
11. నుదుటిపై పసుపు లేదా కుంకుమ తిలకం ధరించాలి.
12. ఉడికించిన శనగలు దానం ఇవ్వాలి.
13. రావిచెట్టుకు నీరుపోసి నేతి దీపం పెట్టాలి.
14. ముక్కును తరచు శుభ్రం చేసుకుంటే గ్రహశాంతి కలుగుతుంది.
15. ఈ పరిహారాలు ధనస్సు, మీన రాశుల జాతకులు చేసినా శుభఫలితాలు పొందుతారు.

రాహు గ్రహ పరిహారాలు

రాహువు

1. 4,13,22,31 రాహుతేదీల్లో పుట్టినవారు రాహు సంఖ్య జాతకులవుతారు.
2. రాహుగ్రహం జాతకంలో అశుభంగా ఉన్నప్పుడు సులువుగా జరిగే పనులు కూడా విపరీత ఆలస్యం కావడం.
3. కిటికీ, గుమ్మాలు, ఇల్లు చెదపట్టి శిధిలం కావడం
4. ఇంట్లో దొంగతనం జరగడం, నీచస్త్రీ సంపర్కం
5. శత్రువులు ఏర్పడ్డం, జుట్టురాలడం, మానసిక రోగి కావడం
6. ఇంట్లో పాలిచ్చే గోవు మరణించడంలాంటి దుష్ఫలితాలు ఏర్పడతాయి.
7. ఓం ఐం హ్రీం రాహవే నమః (22సార్లు)
8. ఓం బ్రాం బ్రీం బ్రౌం రాహవే నమః (22సార్లు)
9. నీలంబరాయ విద్మహే శూలధరాయ ధీమహి
   తన్నో రాహు ప్రచోదయాత్ అన్న రాహు గాయత్రి(22సార్లు) జపించాలి.
10. రాహుకాలంఓల దుర్గాదేవికి నిమ్మడొప్పలలో దీపారాధనచేయాలి.
11. ఇంట్లో శివుడికి మినపగారెలు నైవేద్యం పెట్టాలి.
12. కొద్దిపాటి బియ్యం, గోధుమలు, ఆవాలు, నల్లనువ్వులు దానం ఇవ్వాలి.
13. శ్రీకాళహస్తిలో లేదా రామేశ్వరం, త్రయంబకం దేవాలయాల్లో రాహుకేతు పూజ జరిపించుకోడం కాలసర్ప దోషాన్ని సైతం తొలగిస్తుంది.
14. పొగాకు సేవించరాదు.
15. ఈ పరిహారాలు ఎవరు చేసినా మంచిదే.

బుధగ్రహ పరిహారాలు

బుధుడు :

1. 5,14,23 బుధ తేదీల్లో పుట్టినవారు బుధ సంఖ్యా జాతకులవుతారు.
2. బుధగ్రహ జాతకంలో అశుభస్థితిలో ఉన్నప్పుడు గొంతు సంబంధ వ్యాధులొస్తాయి.
3. మాట తడబడుతుంది,దంతాల నొప్పి, దంతాలు విరగడం జరుగుతుంది.
4. సంతానోత్పత్తి శక్తి తగ్గుతుంది. వాసన అఘ్రాణించే శక్తి తక్కువ అవుతుంది.
5. ఒకరికి సాయంగా ష్యూటిరీ పెట్టిన డబ్బు హామీ. వీరు తిరిగి చెల్లించాల్సి వస్తుంది. వ్యాపారం మందగించి ఆర్థికనష్టం వస్తుంది. రావాల్సినడబ్బురాదు.
6. ఓం బుధాయ నమః (23సార్లు)
7. ఓం బ్రాం బ్రీం బ్రౌం సః బుధాయ నమః (23సార్లు)
8. సోమాత్మజాయ విద్మహే–సింహరూఢాయ ధీమహి
   తన్నో సౌమ్య ప్రచోదయాత్ (బుధగాయత్రి) 23సార్లు జపించాలి.

9. ఊర్లో ఉన్న విష్ణు, వెంకటేశ్వర ఆలయాల్లో బుధవారం 23సార్లు ప్రదక్షిణలు చేయాలి.
10. ఉడికించిన పెసలు, ఆకుపచ్చ ద్రాక్ష నైవేద్యం పెట్టి, కన్యలకు ఆకుపచ్చని గాజులు దానం చెయ్యాలి.
11. తిరుమల వెంకటేశ్వరుడ్ని ఆరాధించి దర్శించాలి.
12. మిథున, కన్యారాశి జాతకులు సైతం ఈ పరిహారాలు చేస్తే మరింత శుభ ఫలితాలు పొందుతారు.

శుక్ర గ్రహ పరిహారాలు

శుక్రుడు

1. 6,15,24 శుక్ర తేదీల్లో పుట్టినవారు శుక్రసంఖ్య జాతకులవుతారు.
2. జాతకంలో శుక్రగ్రహం అశుభస్థితిలో ఉన్నప్పుడు భార్యతో మనస్పర్థలు, భార్య తరపు బంధువులతో గొడవలొస్తాయి.
3. చేతివేళ్లు సరిగ్గా పనిచేయక ఇబ్బందులొస్తాయి. ముఖం కళావిహీనమవుతుంది.
4. మితిమీరిన ఖర్చులేర్పడి ఆర్థిక కష్టాలు వస్తాయి.
5. ఇంట్లోని అవివాహితులకు పెళ్లి సంబంధాలు తప్పిపోతాయి.
6. చక్కెర వ్యాధి పెరుగుతుంది.
7. పరాయి స్త్రీలతో అవాంఛనీయ సంబంధాలేర్పడతాయి.
8. జీవితంలో సుఖసంతోషాలకు అంతరాయం వస్తుంది.
   ఇటీవల విశాఖపట్టణానికి "హుదుద్" తుఫానుతాకిడి తగిలింది. రెండు మూడు వారాలు విశాఖ ప్రజలు ప్రత్యక్ష నరకం చూసారు. కరెంట్‌లేదు. త్రాగేనీరు లేదు. పసిపిల్లలకు సైతం పాలులేవు. సెల్‌ఫోన్లు పనిచెయ్యలేదు. కూరగాయలు దొరకలేదు. పచ్చనిచెట్లు కూకటివేళ్లతో పెళ్లగించబడ్డాయి. అందమైన విశాఖ పట్నం శ్మశానంలా మారింది. visakhapatnam పేరు '42' శుక్ర సంఖ్యలో ఉంది. పంచాంగంబట్టి శుక్రుడు 30-11-2014వరకు మూఢమిలో ఉన్నాడు. ఇవన్నీ ఈ ప్రత్యక్ష నరకానికి గ్రహపరమైన కారణాలు.
9. కనీస పరిహారంగా శుక్రగ్రహ మంత్రాలు 'ఓం ఘుం శుక్రాయనమఃు(24సార్లు)
10. ఓం ద్రాం ద్రీం ద్రౌం సః శుక్రాయ నమః (24సార్లు)
11. భార్గవాయి విద్మహే-దానవార్చితాయ ధీమహి
    తన్నో శుక్ర ప్రచోదయాత్ (శుక్రగాయత్రి) 24సార్లు ప్రతిరోజుఉ॥జపించాలి.
12. స్థానికంగా ఉన్న లక్ష్మీదేవి ఆలయంలో శుక్రవారం పూజలుచేసి కనీసం 24 ప్రదక్షిణలు చేయాలి.
13. బొబ్బర్లు ఉడికించి నైవేద్యం పెట్టాలి. తెల్లని వస్త్రం దానమివ్వాలి.
14. గోసేవ చేయాలి.

15. విశాఖ వాసులు కనకమహలక్ష్మి అమ్మవారిని, సింహాచలంలోని లక్ష్మీదేవిని వీలున్నవారు తిరుచానూరు పద్మావతీదేవి అమ్మవారిని దర్శించాలి.

కేతు గ్రహ పరిహారాలు

కేతువు :

1. 7,16,25 కేతు తేదీల్లో పుట్టినవారు కేతు సంఖ్యా జాతకులవుతారు.
2. కేతుగ్రహం జాతకంలో అశుభస్థితిలో ఉన్నప్పుడు సర్పదర్శనం
3. ఇంట్లో సర్ప సంచారం, ఇరుగుపొరుగు వారితో కలమాలు,జుట్టురాలిపోడం
4. మూత్రసంబంధ వ్యాధులు, కంటిలో, తలనొప్పి, స్త్రీలవల్ల సమస్యలు
5. సంతానప్రాప్తి విషయంలో అడ్డంకులు, ఏ పనితలపెట్టినా అది ముందుకు వెళ్ళకపోడం, కాలి,వ్రేళ్ల, గోర్లు రంగుమారడం లాంటి దుష్పరిణామాలు
6. ఓం ఐం హ్రీం కేతవే నమః (25సార్లు)
7. ఓం పాం హ్రీం హ్రౌం సః కేతవే నమః (25సార్లు)
8. చిత్రవర్ణాయ విద్మహే శరభ రూపాయ ధీమహి
   తన్నో కేతు ప్రచోదయాత్ అనే కేతుగాయత్రి 25సార్లు. జపంచేయాలి.
9. ఉడికించిన ఉలవలు, పులిహోర గణపతికి నైవేద్యంగా పెట్టాలి.
10. గణపతి ఆలయంలో బుధవారాలు 25సార్లు ప్రదక్షిణలు చేయాలి.
11. తెల్లని పట్టుదారం చేతికి కట్టుకోవాలి. బొగ్గుముక్కలు నీటిలో వెయ్యాలి. తెలుపు, నలుపురంగు కుక్కలకు ఆహారం పెట్టాలి.
12. కాణిపాకం, అయినవిల్లి, గణపతిని దర్శించాలి.
13. శ్రీకాళహస్తిలో రాహుకేతుపూజల జరిపించడం మరింత శ్రేష్టం.
    సాధారణంగా ఈ పరిహారాలు ఎవరుచేసినా మంచిదే.

శని గ్రహ పరిహారాలు

శని

1. 8,17,26 తేదీల్లో పుట్టినవారు శని సంఖ్యా జాతకులవుతారు.
2. శనిగ్రహం జాతకంలో అశుభస్థితిలో ఉన్నప్పుడు దీర్ఘ, మొండి, రోగాలు తిరగ బెడతాయి. మృత్యుభయం వెంటాడుతుంది.
3. పాదరక్షలు పోతాయి. ఇల్లు కూలిపోవడమో, అగ్నికి ఆహుతి కావడమో జరుగుతుంది.
4. ఉద్యోగంచేసే చోట అధికారులతో గొడవలొస్తాయి.
5. మద్యపానం అధికమవుతుంది. మాంసాహార సేవనం పెరుగుతుంది.
6. అన్నిపనుల్లో ఆలస్యం అధికమవుతుంది.
7. ఆక్సిడెంట్లు జరిగి హాస్పిటల్లోచేరాల్సి వస్తుంది.
8. కడుపునొప్పి, అజీర్తి, విరేచనాలు,దగ్గు, చెవి, కంటిలో వ్యాధులొస్తాయి.
9. ప్రతి పనికీ బద్దకిస్తారు.

10. ఓం శం శనయే నమః (26సార్లు)
11. ఓం ప్రాం ప్రీం ప్రౌం సః శనైశ్చరాయ నమః (26సార్లు)
12. ఓం నీలాంబర విద్మహే – సూర్య పుత్రాయ ధీమహి
తన్నో సౌరి ప్రచోదయాత్. (శనిగాయత్రి) 26సార్లు జపించాలి.
13. నల్లనువ్వులతో చేసిన ఉండలు నైవేద్యంగా పెట్టాలి. నల్లరంగు చెప్పులు, గొడుగు, వస్త్రాలు దానం చెయ్యాలి.
14. రొట్టెలపై నువ్వులనూనె తగుమాత్రం పూసి కాకులకు ఆహారం పెట్టాలి.
15. నల్లచీమలకు పంచదార, నల్ల ఆవుకు అరటిపళ్ళు, నల్లకుక్కకు ఆహారంపెట్టాలి.
16. పేదవాడికి నల్ల కంబళి దానమివ్వాలి.
17. శనివారం ఈశ్వర, వెంకటేశ్వర ఆలయాల్లో 26సార్లు ప్రదక్షిణలుచేయాలి. ఆ ఆలయాల్లో దైవాలను పూజచెయ్యాలి.
18. మందపల్లి, శని శింగణాపూర్ శనిక్షేత్రాల్ని సందర్శించాలి.
19. మకర,కుంభరాశి జాతకులకు సైతం ఈ ఫలితాలు అత్యంత శుభాల్ని కల్గిస్తాయి.

కుజ గ్రహ పరిహారాలు

కుజుడు

1. 9,18,27 తేదీల్లో పుట్టినవారు కుజసంఖ్యా జాతకులవుతారు.
2. కుజగ్రహం జాతకంలో అశుభస్థితిలో ఉన్నప్పుడు ఋణగ్రస్తులవుతారు.
3. నిష్కారణంగా పోలీసుకేసుల్లో ఇరుక్కుంటారు. సంతానప్రాప్తి ఉండదు
4. ఇంట్లో ఉన్న సంతానానికి ఆరోగ్య సమస్యలొసా&తయి.
5. సోదరులతో గొడవలొస్తాయి. ఆకస్మిక ఆక్సిడెంట్లు, ఆయుధాలు, అగ్నివల్ల ప్రమాదాల నెదుర్కొంటారు.
6. ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలే ప్రమాదముంది.
7. పరిహారంగా ఓం అంగారకాయ నమః (27సార్లు)
8. ఓం క్రాం క్రీం క్రౌం సః భౌమాయ నమః (27సార్లు) జపించాలి.
9. ఓం అంగారకాయ విద్మహే శక్తిరూపాయ ధీమహి
తన్నో భౌమ ప్రచోదయాత్ (కుజగాయత్రి) 27సార్లు జపించాలి.
10. సుబ్రహ్మణ్య ఆలయాల్లో మంగళవారాలు 27సార్లు ప్రదక్షణలుచేయాలి.
11. సుబ్రహ్మణ్యస్వామికి పాలాభిషేకం చేయాలి. ఉడికించిన కందులు లేదా వంటకాలు నైవేద్యంగా పెట్టాలి.
12. ఎర్రని వస్త్రం దానమివ్వాలి. ఎర్రని చీమలకు పంచదార వెయ్యాలి.
13. మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి క్షేత్రం, బిక్కవోలు సుబ్రమణ్యేశ్వర దేవాలయం తమిళనాడు తిరుచ్చి పళని, తిరుత్తణి షణ్ముగ దేవాలయాల్ని దర్శించి పూజిస్తే మరింత చక్కని ఫలితాలుంటాయి.
14. మేషరాశి, వృశ్చికరాశి జాతకులకు కూడా ఈ పరిహారాలు గొప్పమేలు చేస్తాయి.

సంఖ్యా శాస్త్రం నేర్చుకొనే సువర్ణావకాశం !
నెలకు ఉపాధిగా 50,000/- ఆదాయం మీ సొంతం !!
మీరు కూడా టి.వి. ఛానల్స్‌లో న్యూమరాలజీ చెప్పవచ్చు !

1. నేటిసంఖ్యాశాస్త్రం గురించి ఆంధ్రదేశమంతటా అవేర్‌నెస్ పెరిగింది. నేమ్‌కరక్షన్, న్యూమరాలజీ విద్య ద్వారా వ్యక్తిగత సమస్యల్ని పరిష్కరించుకోడం, పిల్లలను న్యూమరాలజీ పేర్లు పెట్టడం ఎక్కువయింది. న్యూమరాలజి నేర్చుకొనే వారి సంఖ్య పెరిగింది. సంఖ్యాశాస్త్రాన్ని నేర్పుతున్న వారు 18,000/- నుండి 24,000/- ఫీజు తీసుకుంటున్నారనేది అందరికీ తెలుసు.

2. మేం కూడా సంఖ్యాశాస్త్ర విద్య నేర్పుతున్నాం. పోస్టుద్వారా పాఠాల్ని పంపుతున్నాం. సందేహాలు ఫోన్ ద్వారా తీరుస్తున్నాం. వ్యక్తిగత కాంటాక్ట్ క్లాసులకు మా కేంద్రానికి రావాల్సిందిగా కోరుతున్నాం. ఇవన్నీ అతి తక్కువ ఫీజుకే చేస్తున్నాం. **మా శిష్యులు భక్తి టి.వి. లో కూడా న్యూమరాలజీ చెప్పడం విశేషం.**

3. మానుండి సంఖ్యాశాస్త్రం నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్నవారు, ముందుగా ఆ విషయం మాకు తెలియజెయ్యాలి. తమ విద్యార్హత, సంఖ్యాశాస్త్రం కోర్స్‌లో చేరేందుకు అప్లికేషన్ వ్రాసి పంపాలి. **నిర్ణీత ఫీజు బ్యాంక్‌లో చెల్లించాలి.** ఇంకా సందేహాలుంటే ఫోన్లో కాంటాక్ట్ చేసి తెల్సుకోవాలి. మాతో సహకరించాల్సిందిగా అందరికీ మనవి.

వివరాలకు :

బ్రహ్మ విష్ణు మహేశ్వర సంఖ్యా జ్యోతిష కేంద్రం

డోర్‌నెం. 4-154, అజంతా పార్కు, ఆర్.ఆర్.వి. పురం పోస్టు, విశాఖపట్నం-29

సెల్ : 9701703 61, 9705172341

నిర్ణీతఫీజు ఒక్కొక్కరికీ రూ.5,050/- సి.హెచ్. యశోద అనే పేరు మీద గోపాలపట్నం, విశాఖపట్నం ఎస్.బి.ఐ. ఎక్కౌంట్ నెం. 20010575693 ఆన్‌లైన్ డిపాజిట్ లేదా డి.డి. తీసి పంపాలి.

సంఖ్యా శాస్త్రంలో 'నామశాస్త్రం' ఆధారంగా
మీ పుట్టిన పిల్లలకు అదృష్టమైన పేర్లు పెట్టండి !
నామ 'కరణం' నామ 'కారణం' కావాలి !

మానవాళి సంక్షేమానికి, అదృష్టయోగాలకు మహర్షులు పెట్టిన పెన్నిధు లెన్నో! అందులో 'నామశాస్త్రం' ఒకటి ! కేవలం నామ 'కరణం' సరిపోదు. నామ 'కారణం' కూడా ఉండాలి. జీవితంలో అత్యంత విజయాలు, ధనాభివృద్ధి, పేరు ప్రఖ్యాతులు సాధించిన లబ్ధ ప్రతిష్టుల పుట్టినతేదీల్ని పరిశీలిస్తే ముఖ్యంగా వారి 'పేరు' వారి పుట్టిన తేదికి ట్యూనింగ్‌గా అదృష్టయోగంలో ఉన్నట్టు తేలింది! 90% శాతం సినీ ప్రముఖుల పుట్టిన తేదీల్ని విశ్లేషిస్తే వారంతా తమ పాత పేర్లను విసర్జించి, సంఖ్యా శాస్త్రానికి అనుగుణంగా కొత్తపేర్లు పెట్టుకున్న వారే అలా తమ అదృష్టాన్ని మార్చుకున్నవారే !

శివ శంకరవరప్రసాద్–చిరంజీవిగా, భక్తవతల్సంనాయుడు–మోహన్ బాబుగా, శివాజీరావ్ గైక్వాడ్–రజనీకాంత్‌గా, సుజాత–జయసుధగా, లలితా రాణి–జయప్రదగా, రత్నమాల–వాణిశ్రీగా, డయినా మరియం–నయనతారగా, రిషిబాల–సిమ్రాన్‌గా ఇలా ఎందరో తమపేర్లు మార్చుకొని, తమ తలరాత కూడా మార్చుకొని అదృష్టవంతులైనవారే !

ఇప్పుడు ఆ అవకాశం పుట్టుకతో మీ పిల్లల కివ్వండి !

పుట్టుకతో మీ పిల్లలకు 'అదృష్టనామాల్ని (Lucky Name) ను కానుకగా ఇవ్వండి! ఆలస్యం అమృతవిషం! ప్రముఖ న్యూమరాలజిస్ట్ సాయిగణపతిరెడ్డిని ఇప్పుడే సంప్రదించండి ! ఆయనే స్వయంగా మీ పిల్లలకు నేమ్(పేరు) పెడతారు !

వివరాలకు :

బ్రహ్మ విష్ణు మహేశ్వర సంఖ్యా జ్యోతిష కేంద్రం
D.No. 4-154, Ajantha Park, RRV Puram Post, VIZAG-29

నిర్ణీత ఫీజు ఒక్కొక్కరికి రూ. 1050/– Ch. YASODHA అనేపేరు మీద గోపాలపట్నం విశాఖపట్నం, SBI A/c 20010575693 కి ONLINE DEPOSIT లేదా DD తీసిపంపి, ఫోన్లో మీ అబ్బాయి–అమ్మాయి పుట్టిన తేది, పుట్టిన సమయం చెప్పండి! ఎన్నో అదృష్టమైనపేర్లు రెండు రోజుల్లో మీకు కొరియర్ సర్వీసులో పంపిస్తాం ! ఒకటి సెలక్ట్ చేసుకొండి. ఆ పేరు మీ పిల్లలకు పెట్టండి మేం ఆ లేఖల్లో చేసిన జ్యోతిష సూచనల్ని తప్పక పాటించండి!

Cell : 9705170361, 9705172341

సినీ నిర్మాతలకు, దర్శకులకు, సినీ నటినటులకు అదృష్టయోగం !

డియర్ సినీ నిర్మాతలు, దర్శకులు హీరో, హీరోయిన్లూ !

కోట్లాది రూపాయలు వెచ్చించి, మరిన్ని కోట్లు, లక్షలు, వేలాది రూపాయలు పారితోషికాలు ఇచ్చి, సినిమాలు తీస్తున్నారు సరే! మీ సినిమా పేరు ఏ గ్రహం వైబ్రేషన్‌లో ఉందో అసలెప్పుడైనా ఆలోచించారా? మీ హరో, హీరోయిన్, డైరెక్టర్ పుట్టిన తేదీలకు అనుగుణంగా మీ సినిమా టైటిల్ ఉంటే అదనపు ప్రయోజనం మిమ్మల్ని అదృష్టం వరిస్తుంది. కనకవర్షం కురిపిస్తుంది, అన్న Concept మీ నాలెడ్జ్‌లోఉందా ? 29.08.1959లో పుట్టిన హీరోనాగార్జున Most Successful Movies Siva, Mass, King, లాంటివి ఆయన డేట్‌ఆఫ్ బర్త్ వైబ్రేషన్‌కి మేచ్ అయ్యాయి. ఘన విజయం సాధించాయి. ఆ విషయం మీకు తెలుసా ? ఈ విషయం మీద మేం ప్రత్యేక పరిశోధనలు చేసాం !

A to Z అక్షరాలకు నవగ్రహ సంఖ్యా వైబ్రేషన్స్ ఉన్నాయి. వాటి ఆధారంగా మీ, మీ హీరో, హీరోయిన్ దర్శకుడి పుట్టిన తేదికి అనుగుణంగా మీ సినిమా టైటిల్‌కు అదృష్ట సంఖ్యలో ఉండాలి. పుట్టిన వారి తేదికి అనుగుణంగా మీ సినిమా టైటిల్ అదృష్ట స్పెల్లింగ్ మేం నిర్ణయించి పెడతాం ! ఇందువల్ల లాభమే కాని, నష్టం లేదు. పై పెచ్చు అధిక లాభాలొస్తాయి కూడా ! ప్రముఖ సంఖ్యా శాస్త్రవేత్త సాయిగణపతిరెడ్డి సేవలు పొందండి ! కాన్ఫిడెన్స్‌తో సంప్రదించండి!

వివరాలకు :

బ్రహ్మ విష్ణు మహేశ్వర సంఖ్యా జ్యోతిష కేంద్రం

D.No. 4-154, Ajantha Park, RRV Puram Post, VIZAG-29

నిర్ణీత ఫీజు ఒక్కొక్కరికి రూ. 5,050/– Ch. YASODHA అనేపేరు మీద గోపాలపట్నం విశాఖపట్నం, SBI A/c 20010575693 కి ONLINE DEPOSIT లేదా DD తీసిపంపి, ఫోన్లో మీ అడ్రస్, మీ వివరాలు తెలియజేయండి! అద్భుతమైన,అరుదైన ఈ అవకాశాన్ని జారవిడుచుకోకండి!

Cell : 9705170361, 9705172341

మావద్ద లభించు గ్రంథములు

1. వ్రతకథలు - పూజలు

1. శ్రీ వినాయక వ్రతం వెల రూ. 10-00
2. శ్రీ విఘ్నేశ్వరపూజా-పుణ్యాహవాచనం 25-00
3. శ్రీ విఘ్నేశ్వరపూజ (కాణిపాకక్షేత్రమాహాత్మ్యంతో) 10-00
4. సంకష్టహరచతుర్థి శ్రీమహాగణపతి వ్రతం 30-00
5. వరలక్ష్మీ వ్రతం 7-50
6. కేదారేశ్వర వ్రతం 7-50
7. త్రినాధ వ్రతం(కలర్) 7-50
8. త్రినాధవ్రతం(సాదా) 5-00
9. క్షీరాబ్ధి వ్రతం 10-00
10. మంగళ గౌరీవ్రతం 10-00
11. వైభవలక్ష్మీ వ్రతం ఫోటో యంత్రంతో 20-00
12. శ్రీలక్ష్మీ కుబేర వ్రతం (ఫోటో యంత్రంతో) 20-00
13. కనకమహాలక్ష్మీ వ్రతం (కామేశ్వరీపాటతో) 20-00
14. సంతోషీమాతా వ్రతం 20-00
15. ఏడు శనివారాల వ్రతం 20-00
16. సత్యనారాయణవ్రతం 20-00
17. శ్రీ సువర్చలాహనుమద్దీక్ష 20-00
18. శివదీక్ష 10-00
19. కాత్యాయనీ వ్రతం 20-00
20. సౌభాగ్య గౌరీవ్రతం 20-00
21. తిరుప్పావై (ధనుర్మాసవ్రతం) 36-00
22. స్త్రీల వ్రతకథలు 30-00
23. స్త్రీలవ్రతకథలుస్థూలాక్షరి (నేదునూరిగంగాధరరావుగారి) 54-00
24. స్త్రీలపాటలు (కామేశ్వరీపాటతో) 36-00
25. సర్వదేవతా పూజావిధానం 20-00
26. ఆరువ్రతాలు 30-00
27. ధన్వంతరీ వ్రతకల్పం 10-00
28. రాహుకాలంలోదుర్గాదేవీపూజా 10-00
29. తులసి నిత్యపూజ, తులసీఉపయోగాలు 10-00
30. శ్రీ చక్రపూజ 10-00
31. శ్రీ చక్ర రహస్య విజ్ఞానమ్ 36-00
32. శ్రీచక్ర పూజావిధానం(పెద్దది) 36-00
33. లక్ష్మీ - గౌరీ నిత్యపూజ వెల రూ. 10-00
34. శ్రీలలితానిత్యపూజ(లలితాసహస్రనామస్తోత్రంతో) 10-00
35. శ్రీ గాయత్రీ నిత్యపూజ 10-00
36. అన్నపూర్ణ నిత్యపూజ 10-00
37. శ్రీ సరస్వతీ నిత్యపూజ 10-00
38. మహిషాసుర మర్థనీపూజ 10-00
39. రాజరాజేశ్వరీ నిత్యపూజ 10-00
40. శ్రీ దుర్గానిత్యపూజ 10-00
41. కాలభైరవ నిత్యపూజ 10-00
42. శివపూజ 10-00
43. వీరభద్ర పూజ 10-00
44. ఆంజనేయ నిత్యపూజ 10-00
45. నాగేంద్ర స్వామి పూజ 10-00
46. సుబ్రహ్మణ్య నిత్యపూజ 10-00
47. రామదేవుని కథ 10-00
48. శివదేవుని కథ 10-00
49. లక్ష్మీనరసింహపూజ 10-00
50. వేంకటేశ్వరపూజ 10-00
51. బ్రహ్మంగారి నిత్యపూజ 10-00
52. సూర్య నిత్యపూజ 10-00
53. నవగ్రహ నిత్యపూజ 10-00
54. రుక్మిణీ కల్యాణం 20-00
55. ఉమామహేశ్వర వ్రతం 20-00
56. శ్రీ కామేశ్వరీ వ్రతం 20-00
57. 16 సోమవారముల వ్రతము 20-00
58. పార్వతీకల్యాణం 20-00
59. సహస్రకమలవర్తి వ్రతము 20-00
60. పంచముఖ ఆంజనేయనిత్యపూజ 20-00
61. అష్టనాగపూజ 36-00
62. పూజలు ఎందుకుచేయాలి ? 36-00
63. ఏ దేవునికి ఏపుష్పాలతో పూజించాలి? 36-00
64. ఏ దేవునికి ఏప్రసాదం నైవేద్యం పెట్టాలి? 36-00
65. ఏదేవునికి ఏవిధముగాదీపారాధనచెయ్యాలి? 36-00
66. ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణలుచేయాలి ? 36-00
67. హనుమద్ వ్రతం 36-00

68. పంచాయతన పూజ వెల రూ. 45-00
69. 28 వ్రతములు 108-00
70. కలశపూజలు (9ఒకేసారి) 150-00
71. కలశపూజలు (విడివిడిగా) (ప్రింటులో) 150-00
72. ప్రీంకార మహాయజ్ఞం (ప్రింటులో) 150-00
73. అర్చన 40-00
74. శ్రీరామ కర్ణామృతము 99-00
75. శ్రీ దేవీ భాగవతం 99-00
76. శ్రీ దేవీ భాగవతం (కేస్‌బైండ్) 360-00
77. క్షేత్రనామార్చన 63-00

2. స్తోత్రాలు-సుప్రభాతములు సహస్రనామములు

1. శ్రీ లలితా విష్ణు సహస్రనామస్తోత్రాలు 40-00
2. శ్రీ లలితా విష్ణు సహస్రనామస్తోత్రాలు(కేస్‌బైండ్) 63-00
3. స్థూలాక్షరిలలితావిష్ణుసహస్రనామస్తోత్రములు
   (పత్రికసైజ్ కేస్ బైండ్) 108-00
   పురాణపండ రాధాకృష్ణమూర్తిగారి సంకలనం
4. లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (హిందీ),,40-00
5. లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (ఇంగ్లీషు,,40-00
6. సర్వదేవతా స్తోత్రమంజరి 120-00
7. సకలదేవతా అష్టోత్తరశతనామావళిః (63) 20-00
8. లలితా సహస్రనామ స్తోత్రమ్(క్రౌన్) 36-00
9. లలితా సహస్రనామములు 20-00
10. లక్ష్మీ సహస్రనామములు 20-00
11. దుర్గా సహస్రనామములు 20-00
12. అంజనేయ సహస్రనామములు 20-00
13. శివ సహస్రనామములు 20-00
14. విష్ణు సహస్రనామములు 20-00
15. గణపతి సహస్రనామములు 20-00
16. సుబ్రహ్మణ్య సహస్రనామములు 20-00
18. లలితావిష్ణు సహస్రనామస్తోత్రాలు 20-00
19. శ్రీరామా సహస్రనామములు 20-00
20. లక్ష్మీనృసింహసహస్రనామములు 20-00
21. సూర్యసహస్రనామములు & ఆదిత్యహృదయం 20-00
22. శ్రీవేంకటేశ్వరసహస్రనామములు 20-00
23. మణిద్వీపవర్ణన (పెద్దది) 20-00
24. సంధ్యావందనం 20-00
25. మంత్రపుష్పమ్ 20-00
26. త్రిభాషా హనుమాన్‌చాలీసా 10-00
27. హనుమాన్ చాలీసా వెల రూ. 9-00
28. మణిద్వీపవర్ణన (పాకెట్) 10-00
29. ఆరు చాలీసాలు 10-00
30. శివారాధన (శివస్తోత్రాలు) 10-00
31. వేంకటేశ్వర సుప్రభాతం (పాకెట్) 10-00
32. ఆరుదండకాలు 6-00
33. వేంకటేశ్వర గోవిందనామములు 6-00
34. అష్టలక్ష్మీ స్తోత్రమ్ కనకధారాస్తోత్రమ్ 10-00
35. దేవీఖడ్గమాలాస్తోత్రమ్
   (మహిషాసురమర్దనీస్తోత్రంతో) 10-00
36. బాలాత్రిపుర సుందరీ నిత్యపూజ 10-00
37. సుందరకాండ (పాకెట్) 10-00
38. భగవద్గీత మూలం 20-00
39. రామరక్షాస్తోత్రమ్ 15-00
40. స్తోత్ర రత్నావళి 36-00
41. పురాణపండలలితా-
   విష్ణు సహస్రనామస్తోత్రమ్(మినీ) 10-00
42. పురాణపండ లలితాసహస్రనామస్తోత్రమ్(మినీ)10-00
43. పురాణపండ విష్ణు సహస్రనామస్తోత్రమ్ 10-00
44. పురాణపండ ఆదిత్య హృదయం 10-00
45. మంత్రపుష్పం (మినీ) 10-00
46. శివానందలహరి-సౌందర్యలహరి 36-00
47. కుజదోషం 10-00
48. కాలసర్ప దోషం 10-00
49. మీ అప్పులు తీరాలా? 10-00
50. దృష్టిదోషాలు నివారణ 10-00
51. సర్వదేవతా ధ్యానశ్లోకములు 10-00
52. పంచసూక్తములు 10-00
53. సంధ్యావందనం 10-00
54. రుద్రనమకమ్-చమకమ్ 10-00
55. గాయత్రీమంత్రాలు 10-00
56. జపమంత్రాలు 10-00
57. హయగ్రీవ స్తోత్రమాల 10-00
58. దక్షిణామూర్తి స్తోత్రమాల 10-00
59. ద్వాదశ జ్యోతిర్లింగాలు-పంచారామాలతో 10-00
60. శ్రీసూక్తం పురుష సూక్తం 10-00
61. నవదుర్గలు 10-00
62. నవగ్రహస్తోత్రమాల 36-00

63. మహాన్యాసమ్	వెల రూ.	36-00
64. సుందరకాండ గానామృతం		36-00
65. సంధ్యా వందనం (పెద్దది)		36-00
66. గోమాతపూజావిధానము		10-00
67. ఆనందసిద్ధి - 1 శ్రీదేవీ స్తోత్రమాల		108-00
68. ఆనందసిద్ధి - 2 ఏ సమస్యకు -ఏ స్తోత్రమ్ పారాయణచేయాలి		108-00
69. నిత్యదేవతార్చన		45-00
70. శ్రీలలితా సహస్రనామములు -విపులవివరణసహితం		144-00
71. శ్రీ దుర్గాసప్తశతి-(చండీ) హోమవిధానము		....
72. సర్వదేవతా స్తోత్రనిధి		99-00
73. మణిద్వీపము (విపుల వచన వ్యాఖ్యానము)		99-00
74. కాలభైరవ రక్షాకవచము		63-00

3. శ్రీ సాయి దత్త గ్రంథములు

1. శ్రీ సాయిబాబా సచ్చరిత్ర	99-00
2. సంపూర్ణ శ్రీ గురు చరిత్ర	99-00
3. శ్రీ సాయిఆరాధన-సిద్ధివైభవం	99-00
4. శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర (క్రౌన్)	54-00
5. శ్రీ గురుచరిత్ర (క్రౌన్)	54-00
6. దాసగణకృత శ్రీసాయి చరిత్ర	36-00
7. నవనాథ చరిత్ర	99-00
8. శ్రీసాయిచరిత్ర(బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	54-00
9. శ్రీగురుచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	54-00
10. సత్యదత్తవ్రతం -దత్తాత్రేయపూజాకల్పం, సహస్రంతో	20-00
11. అనఘాదేవీ వ్రతం	20-00
12. భక్తుల ప్రశ్నలకు బాబా జవాబులు	30-00
13. మనసులోనిప్రశ్నకుశ్రీసాయిబాబాజవాబులు	30-00
14. అక్షరక్రమములో శ్రీసాయిసూక్తులు	30-00
15. శ్రీ సాయిపూజాకల్పం (సహస్రంతో)	20-00
16. శ్రీ సాయిభజనమాల	20-00
17. శ్రీ సాయి భజన్స్	20-00
18. శ్రీ సాయిభక్తి గీతాలు	20-00
19. శిరిడిహారతులు (భావంతో)	20-00
20. "శ్రీసాయి"కోటి	25-00
21. "శ్రీసాయిరామ్"కోటి వెల రూ.	20-00
22. శ్రీ సాయినాథ స్తోత్రమంజరి	10-00
23. శ్రీ సాయివేయినామాలు	3-50
24. శ్రీ సాయి సహస్ర నామావళి	10-00
25. శ్రీ సాయి చాలీసా-సుప్రభాతం	10-00
26. శ్రీ సాయినాథ చాలీసా	10-00
27. శ్రీ సాయి హారతులు (పాకెట్)	10-00
28. శ్రీ సాయి నిత్యపూజ (పాకెట్)	10-00
29. శ్రీ సాయి సూక్తులు	10-00
30. శ్రీ సాయి స్తవనమంజరి-దత్తచాలీసా	10-00
31. శ్రీసాయి నక్షత్రమాలిక	10-00
32. హిందీ శ్రీ సాయి హారతులు	12-00
33. శని సింగణాపూర్ క్షేత్రమాహాత్మ్యం	45-00
34. ఇంగ్లీషు శ్రీ సాయిహారతులు	12-00
35. షిరిడి దర్శనం-శ్రీసాయి వైభవం	99-00
36. సాయిసత్యవ్రతం	20-00
37. సాయి అనుగ్రహమ్	108-00
38. నవగురువారాల వ్రతకల్పము	15-00
39. శ్రీదత్తలీలామృతము	99-00
40. హృదయంలో సాయి	12-00
41. శ్రీషిరిడీసాయి లీలామృతం(శ్రీసచ్చరిత్ర)	99-00
42. గజాననమహరాజ్ చరిత్ర	99-00

4. జ్యోతిషాలు

1. 'కాలచక్రం' గంటలపంచాంగం (గార్గేయ)	60-00
2. గ్రహభూమి పంచాంగము (గార్గేయ)	116-00
3. శ్రీచక్ర పంచాంగం (తొలి మహిళాపంచాంగం)	45-00
4. ఆనందసిద్ధి పంచాంగం (వై.వి.శాస్త్రి)	60-00
5. ములుగువారిరాశిఫలితాలు(12రాశులువారికి)	40-00
6. ములుగువారిరాశిఫలితాలు విడివిడిగాఒక్కొక్కటి	10-00
7. కాలచక్రంజ్యోతిషక్యాలండర్ -(శ్రీనివాసగార్గేయ-ప్రణతిటివి)	25-00
8. శుభమస్తు (పిడపర్తి) క్యాలండర్	25-00
9. సాదా క్యాలండర్	5-00
10. పాకెట్ క్యాలండర్	15-00
11. తాజక నీలకంఠీయమ్	100-00
12. కేరళ జ్యోతిష రహస్యాలు	150-00
13. జ్యోతిష బ్రహ్మ రహస్యాలు	150-00
14. మానసాగరి జాతకపద్ధతి	150-00

15. వరాహమిహిర జాతకపద్ధతి	వెల రూ.	150-00
16. వధూవర వివాహమైత్రిద్వాదశకూటములు		99-00
17. సింపుల్ రెమిడీస్		250-00
18. శంభు హోరప్రకాశిక		250-00
19. పూర్వ పరాశరి		100-00
20. పరాశర జ్యోతిషవిజ్ఞాన సర్వస్వం		200-00
21. ప్రశ్న సింధు		99-00
22. నక్షత్ర విశేష ఫలితాలు		45-00
23. సర్వార్థ ఫలచంద్రిక		99-00
24. సూర్యసిద్ధాంత పంచాంగగణితంచేయడంఎలా?		150-00
25. దృక్సిద్ధాంతపంచాంగగణితం చేయడంఎలా?		150-00
26. ఆయుర్దాయ నిర్ణయం		45-00
27. జాతక గణిత ప్రవేశిక		50-00
28. జ్యోతిషమర్మబోధిని		50-00
29. జ్యోతిష ప్రశ్నోత్తరమాల		50-00
30. ముహూర్తం నిర్ణయించడంఎలా?		50-00
31. జాతక మకరందం		36-00
32. జ్యోతిష సరస్వతి		36-00
33. మీజననకాల విశేషాలు		36-00
34. ముహూర్త విజ్ఞాన భాస్కరం		36-00
35. జ్యోతిష స్వయంబోధిని		36-00
36. శుభముహూర్త శిరోమణి		36-00
37. నక్షత్ర ఫలమంజరి		36-00
38. పంచాంగం చూసే విధానం		36-00
39. సర్వార్థ జ్యోతిషం		36-00
40. ప్రాథమిక జ్యోతిషం		36-00
41. నవరత్నములు శుభయోగములు		36-00
42. శుభశకునాలు		25-00
43. హస్తరేఖాఫలితాలు		36-00
44. సంఖ్యల్లో భవిష్యత్		36-00
45. ముహూర్త దీపిక		99-00
46. పుట్టుమచ్చలు ఫలితాలు		25-00
47. కలలు ఫలితాలు		25-00
48. జాతక చక్రం వేయడం ఎలా?		36-00
49. మానసాగరి (ప్రాచీనజ్యోతిషగ్రంథం) -పుచ్చాశ్రీనివాసరావు		250-00
50. జ్యోతిషశాస్త్ర చిట్కాలు		108-00
51. గుప్తా శతాబ్ధి పంచాంగం(1940-2050)		999-00
52. ప్రశ్నచండేశ్వరమ్	వెల రూ.	50-00
53. ద్వాదశభావ ఫలచంద్రిక		250-00
54. జాతకచక్రం మీరే వేసుకోవచ్చు		36-00
55. జ్యోతిష శతయోగరత్నావళి (నూరుయోగాలఫలితాలు)		108-00
56. అంగసాముద్రికం		36-00
57. హస్త సాముద్రికం		40-00
58. లాల్ కితాబ్		99-00
59. శకునశాస్త్రం		80-00
60. ఆధునికప్రశ్నశాస్త్రం		120-00
61. పరాశరజ్యోతిష ప్రశ్నజ్యోతిషం		150-00
62. అష్టకవర్గ		50-00
63. బృహత్‌జాతకం (ప్రాచీనప్రతికిపునర్ముద్రణ)		200-00
64. లగ్నరత్నాకరం		45-00
65. షట్పంచాశిక		120-00
66. 40 రోజుల్లో జ్యోతిషంనేర్చుకొనండి		270-00
67. 40 రోజుల్లో సాముద్రికంనేర్చుకొనండి		150-00
68. 40 రోజుల్లో సంఖ్యాశాస్త్రం		150-00
69. 40 రోజుల్లో నక్షత్ర (నాడీ) ఫలితములు		270-00
70. 40 రోజుల్లో వైద్యజ్యోతిషం నేర్చుకోండి		250-00
71. మీ పుట్టినతేదీ అద్భుతరహస్యాలు		270-00
న్యూమరాలాజీ సూపర్ గైడ్		200-00
72. కె.పి.జ్యోతిషం (పరిచయం)		50-00
73. ముహూర్తచింతామణి		99-00
74. సూర్యచంద్ర గ్రహణములు		50-00
75. ప్రసిద్ధవ్యక్తుల జాతకాలు (వేరేకొండప్ప)		150-00
76. అదృష్టరెమెడీస్		120-00
77. గ్రహసంచార ఫలనిర్ణయదీపిక		50-00
78. జ్యోతిష రెమిడీస్		300-00
79. జాతకమార్తాండం పాతప్రతికి యథాతథం(కొండపల్లి)		250-00
80. జ్యోతిషవిద్యాప్రకాశిక పాతప్రతికి యథాతథం(కొండపల్లి)		250-00
81. నాడీజ్యోతిషం		50-00
82. గార్గేయం మీ గ్రహబలం రెమిడీస్		250-00
83. నక్షత్రపారిజాతం (గోరసవీరభద్రాచార్య)		50-00
84. లగ్నపారిజాతం (గోరసవీరభద్రాచార్య)		50-00
85. గౌతమసంహిత		50-00

86. హోరరత్నమాల వెల రూ. 50-00
87. జాతకఫల మణిమంజరి 200-00
88. పుష్కర పంచాంగం 540-00
89. దశాభుక్తిఫల నిర్ణయం 250-00
90. వింత జోస్యములు 50-00
91. షోడశవర్గులు 200-00
92-105. రవి/చంద్ర/కుజ/బుధ/గురు/శుక్ర/శని/రాహుకేతు -నవగ్రహములకు ఒక్కొక్క పుస్తకం 99-00
93. ముహూర్తమార్తాండం 50-00
94. లఘుజాతకం 50-00
95. జాతకాలంకారము 50-00
99-107. మేషాది మీనం-12 లగ్నాలు ఒక్కొక్క లగ్నం గ్రంధం 99-00
108. నారద సంహిత 200-00
109. పంచాంగపీఠికలేఖికాగణితం 250-00
110. తారాబలం - చంద్రబలం (వేరే కొండప్ప) 99-00
111. సులభలగ్న సాధన (చిత్రాలగురుమూర్తిగుప్తా) 200-00
112. రమలశాస్త్రం 108-00
113. ముహూర్త రత్నావళి 250-00

బి.వి.రామన్ గారి గ్రంథములు

114. జ్యోతిష విద్యారంభం 50-00
115. గ్రహభావ బలములు 50-00
116. కాలచక్రదశ 50-00
117. అనుభవ ప్రశ్నాజ్యోతిషం 50-00
118. జ్యోతిషశాస్త్రంలో వాతావరణ భూకంపాలు 50-00
119. పురోగామి జాతకం 50-00
120. భావార్ధరత్నాకరం 75-00
121. భారతీయజ్యోతిష సర్వస్వం 75-00
122. అష్టకవర్గ పద్ధతిః 75-00
123. జ్యోతిషశాస్త్రంలో సందేహాలు,సమాధానాలు 75-00
124. ప్రశ్నతంత్ర 75-00
125. ముహూర్తం 75-00
126. విశిష్ట జాతకములు 125-00
127. భారతీయఫలితజ్యోతిషం 125-00
128. 300 ముఖ్యమైన యోగములు 125-00
129. జాతకంపరిశీలించడంఎలా ? 300-00

రాష్ట్రపతి అవార్డుగ్రహీత, మహామహోపాధ్యాయ, వాచస్పతి
శ్రీ మధురకృష్ణమూర్తిగారి గ్రంథములు వెల రూ.

130. బృహత్పరాశరహోరాశాస్త్రము-1 200-00
131. బృహత్పరాశరహోరాశాస్త్రము-2 200-00
132. బృహత్పరాశరహోరాశాస్త్రము-3 200-00
133. బృహత్పరాశరహోరాశాస్త్రము-4 200-00
134. భావార్థరత్నాకరము 100-00
135. ముహూర్త చింతామణి 100-00
136. ముహూర్త చింతామణి-పార్టు2 200-00
137. స్వప్న శాస్త్రము 50-00
138. శతయోగమంజరి 33-00
139. వ్రతనిర్ణయకల్పవల్లి 165-00
140. దైవజ్ఞవల్లభం 75-00
141. వసంతరాజశకునమ్ (ఎం.ఆర్.వి.శర్మ) 250-00
142. ఉపాసనా విధానము (ఎం.ఆర్.వి.శర్మ) 99-00
143. వాస్తుశాస్త్రవివేకము-1 50-00
144. వాస్తుశాస్త్రవివేకము-2 200-00
145. వాస్తుశాస్త్రవివేకము-3 50-00
146. వాస్తుశాస్త్రవివేకము-4 200-00
147. అనుభవసులభవాస్తు - 1 50-00
148. అనుభవసులభవాస్తు - 2 100-00

5. వాస్తులు

1. 40 రోజుల్లో "వాస్తువిద్య" నేర్చుకొనండి 180-00
2. వాస్తుశాస్త్ర రహస్యములు (బైండు) 108-00
3. వాస్తునుబట్టి మీ ఇల్లు 54-00
4. మీరూ మీ వాస్తు 54-00
5. గృహవాస్తు చిట్కాలు 54-00
6. వాస్తు పూజ 54-00
7. వాస్తు సూత్రములు 54-00
8. వాస్తుశాస్త్ర రహస్యాలు 54-00
9. గృహవాస్తు వర్గులు 99-00
10. విశ్వకర్మవాస్తు శాస్త్రరీత్యా మీ ఇంటి ప్లానులు 50-00
11. విశ్వకర్మ వాస్తుశాస్త్రరీత్యా మీఇండ్లఆయములు 99-00
12. విశ్వకర్మ వాస్తు శాస్త్రం(చిత్రాలగురుమూర్తిగుప్తా) 180-00
13. ఆధునిక గృహవాస్తు 99-00
14. శుభవాస్తు 270-00
15. వాస్తుయంత్ర రత్నావళి 108-00
16. వాస్తుశాస్త్రం 120-00

17. హౌస్ ప్లాన్లు	వెల రూ. 50-00
18. గృహవాస్తుసారం	50-00
19. గృహవాస్తు చంద్రిక	50-00
20. గృహవాస్తు దర్పణం	50-00
21. జ్యోతిష-గృహవాస్తుచంద్రిక	50-00
22. వాస్తురత్నాకరం (కొండపల్లి)	50-00
23. వాస్తుశిరోమణి ,,	50-00
24. శ్రీకృష్ణవాస్తు ,,	50-00
25. పంచవాస్తు పారిజాతం ,,	108-00
26. వాస్తుడిండిమమ్ ,,	50-00
27. వాస్తుదుందిభి ,,	108-00
28. విశ్వకర్మవాస్తుప్రకాశిక	99-00
29. కృష్ణవాస్తుశాస్త్రము	50-00
30. జలవాస్తు,శల్యవాస్తు(దంతూరిపండరీనాథ్)	75-00
31. మయవాస్తు (గోరసవీరభద్రాచార్య)	120-00
32. వాస్తుజ్యోతి	54-00
33. వాస్తవ వాస్తుపూజావిధానము	108-00

6. మంత్రశాస్త్రాలు

1. మంత్రసాధన	54-00
2. తంత్రజాలం	54-00
3. మంత్రశక్తి	54-00
4. దత్తాత్రేయ తంత్రవిద్య	54-00
5. దత్తాత్రేయ మూలికాతంత్రమ్	54-00
6. తాంత్రిక పంచాంగం	54-00
7. యక్షిణీ తంత్రం	54-00
8. మంత్రానుష్ఠాన చంద్రిక	54-00
9. సర్వదేవతా మంత్రకవచములు	54-00
10. మంత్రాక్షరాలరహస్యం(బీజాక్షరనిఘంటువు)	54-00
11. సర్వదేవతా మంత్రరత్నావళి	54-00
12. సదాచార దీపిక	54-00
13. యోగినీ-వామకేశ్వరతంత్రం	54-00
14. ప్రపంచసారతంత్రం	54-00
15. బదనిక తంత్రమ్	54-00
16. ఉచ్ఛిష్ట గణపతి తంత్రమ్	54-00
17. గుప్త సాధన తంత్రం	54-00
18. గంధర్వ తంత్రమ్	54-00
19. సౌందర్యలహరి (మంత్రయంత్రరత్నావళి)	54-00
20. యంత్ర మంత్ర తంత్ర	54-00
21. పాశుపత తంత్రం	వెల రూ. 99-00
22. పంచదశ మహాఖడ్గ తంత్రం	99-00
23. రుద్రాష్టాధ్యాయుః	99-00
24. మంత్రసిద్ధి	108-00
25. పరశురామతంత్రమ్	108-00
26. శ్రీలలితావిలోమ పంచదశీ	108-00
27. శ్రీ గురు తంత్రం	108-00
28. గాయత్రీ తంత్రమ్	108-00
29. శూలినీదుర్గాతంత్రం (చిన్నది)	100-00
30. మహాశక్తి మంత్ర తంత్ర రహస్యాలు	150-00
31. శ్రీ దుర్గ తంత్రమ్	200-00
32. మహామృత్యుంజయఅమృతపాశుపతమ్	200-00
33. సర్ప (నాగ)తంత్రం	250-00
34. హవన తంత్రం	250-00
35. షోడశనిత్యతంత్రం	250-00
36. శాక్తేయతంత్రం	250-00
37. రుద్రయామళతంత్రం	250-00
38. లక్ష్మీప్రత్యంగిరా తంత్రమ్	250-00
39. హిరణ్యశూలినీ తంత్రమ్	250-00
40. మాయాప్రత్యంగిరా తంత్రమ్	250-00
41. శ్రీ విశ్వరూప ప్రత్యంగిరా తంత్రమ్	250-00
42. స్వర్ణాకర్షణభైరవతంత్రం	250-00
43. కాశీవిశాలాక్షి తంత్రం	250-00
44. శాంతితంత్రమ్	250-00
45. యంత్రసిద్ధి	360-00
46. శ్రీ లక్ష్మీ తంత్రమ్	360-00
47. మంత్రమహోదధి (స్త్రీదేవతాఃకల్పమ్)	360-00
48. మంత్రమహోదధి (పురుషదేవతాఃకల్పమ్)	360-00
49. మంత్రశాస్త్రం (గ్రంథము)	360-00
50. ప్రత్యంగిరాకృత్యాతంత్రం	360-00
51. కామధేనువు తంత్రం	360-00
52. శూలినీదుర్గాతంత్రం	360-00

7. గ్రంథాలు - ఆరాధనలు

1. భగవద్గీత శ్లోక తాత్పర్య సహితం	54-00
2. గణేశ ఆరాధన 1	99-00
3. గణేశోపాసన 2	99-00
4. నవగ్రహవైభవం	99-00
5. నవగ్రహ రెమెడీస్	99-00

6. నవగ్రహ వేదం	వెల రూ. 99-00
7. శనిగ్రహారాధన	99-00
8. ఆదిత్యారాధన	99-00
9. సుబ్రహ్మణ్యారాధన	99-00
10. శ్రీ శివ ఆరాధన	99-00
11. లక్ష్మీ ఆరాధన	99-00
12. హనుమదారాధన	99-00
13. లలితారాధన	99-00
14. శ్రీ చక్రారాధన	99-00
15. గాయత్రీ ఆరాధన	99-00
16. వీరభద్రారాధన	99-00
17. కుజగ్రహారాధన	99-00
18. భైరవారాధన	99-00
19. దైవారాధన	99-00
20. గీతారాధన	99-00
21. శ్రీవేంకటేశ్వరారాధన	99-00
22. హయగ్రీవారాధన	99-00
23. లక్ష్మీనరసింహారాధన	99-00
24. శ్రీ బాలాత్రిపురసుందరీ స్తోత్ర కదంబం	99-00
25. దేవీ లీలామృతం	99-00
26. పురాణపండ సుందరకాండ వచనం	99-00
27. పురాణపండ రామాయణం	99-00
28. పురాణపండ భారతం	99-00
29. పురాణపండ భాగవతం	99-00
30. (సూరి) వాల్మీకి రామాయణం	99-00
31. కాలసర్ప యోగం	99-00
32. నిత్య జీవితములో రుద్రాక్షలు	99-00
33. నిత్య జీవితములో నవరత్నాలు	99-00
34. వేదసూక్తములు	99-00
35. వేమన పద్యసారామృతం	99-00
36. పండగలు పర్వదినాలు	99-00
37. సూక్తిరత్నాలు	99-00
38. శ్రీ ఆంజనేయం (చరిత్ర-మహిమ-స్తోత్రాలు)	216-00
39. నవగ్రహ దర్శనమ్	99-00
40. నిత్యజీవితంలో నవగ్రహాలు	99-00
41. సాలగ్రామములు	99-00
42. గురుశుక్ర ప్రభావము చంద్రకళానాడీ	99-00
43. శనిగ్రహరెమిడీస్	99-00
44. జాతకసుధాసారము-జాతకమోక్షప్రదాయిని	99-00
45. వివాహ జ్యోతిషమంజరి-	వెల రూ.
మ్యారేజ్‌మ్యాచింగ్‌గైడ్ (సాయిగణపతిరెడ్డి)	99-00
46. మీపుట్టినతేదీనిబట్టి మీజీవితరహస్యాలు	
(న్యూమరాలజీ లైఫ్‌గైడ్) ,,	99-00
47. మీఅదృష్టానికి (పేరు) నేమ్‌కరక్షన్	99-00
48. మూకపంచశతీ	99-00
49. పంచమవేదం మహాభారతం	99-00
50. దేవుళ్ళు డాట్ కామ్	99-00
51. గణపతిభాష్యం	99-00
52. యజుర్వేద ఉపనయనవివాహప్రయోగమంజరి	99-00
53. నవయోగులు	99-00
54. ఆంధ్రప్రదేశ్‌లోనిదర్శించవలసిన	
-ప్రముఖదర్గాలు	99-00
55. సకలదేవతాఅష్టోత్తరాలు(పెద్దది)-	
(180అష్టోత్తరశతనామావళులతో)	99-00
56. సకలదేవతా సహస్రనామములు	99-00
57. ఆధ్యాత్మిక సూక్తి నిధి	99-00
58. బ్రాహ్మణులు గోత్రాలు,ప్రవరలు	99-00
59. సర్వదేవతాస్వరూపుడు శ్రీ వేంకటేశ్వరుడు	99-00
60. శ్రీ లక్ష్మీసన్నిధి	99-00
61. శ్రీలక్ష్మీ గణపతి హోమకల్పం	99-00
62. మార్షల్‌ఆర్ట్స్ (కరాటే,కుంగ్‌ఫూనేర్చుకోండి)	99-00
63. మ్యాజిక్‌గైడ్	99-00
64. చదరంగం	99-00
65. పంచముఖ హనుమత్ వైభవం	54-00
66. గరుడపురాణం	40-00
67. మాఘపురాణం	30-00
68. శివపురాణం	30-00
69. వైశాఖపురాణం	30-00
70. స్థూలాక్షరి మాఘపురాణం	54-00
71. స్థూలాక్షరి శివపురాణం	54-00
72. స్థూలాక్షరి వైశాఖపురాణం	54-00
73. కార్తీక పురాణం	30-00
74. కార్తీక పురాణం (చిన్నది)	25-00
75. సర్వకార్యసిద్ధికి రామాయణపారాయణ	50-00
76. పెద్దబాలశిక్ష	40-00
77. గాయత్రీ మహిమ	36-00

78. మత్స్య యంత్ర మహిమ వెల రూ. 50-00
79. వృక్షదేవతలు 50-00
80. యాజుష స్మార్త సంస్కార చంద్రిక 150-00
81. సనాతనవైదిక బ్రాహ్మణస్మార్తాగమకల్పమ్ 150-00
82. చతుర్వేదములు 144-00
83. నవగ్రహారాధన 144-00
84. తాళపత్ర సమాహార గోపురం 144-00
85. మనుధర్మ శాస్త్రం (వచనంలో...) 144-00
86. వేదమంత్ర సంహిత 144-00
87. సహస్రలింగార్చన 144-00
88. శ్రీ శివగీత 144-00
89. ద్వాదశఉపనిషత్తులు 144-00
90. పురాణపండవారి సౌందర్యలహరి (శ్లోకతాత్పర్యసహిత విపులవ్యాఖ్యతో) 250-00
100. బృహత్ శివ స్తోత్ర రత్నాకరము 216-00
101. బృహత్ దేవీ స్తోత్రరత్నాకరము 216-00
102. బృహత్ విష్ణు స్తోత్రరత్నాకరము 216-00
103. కేదారనాథ్ బదరీనాథ్ యాత్రాగైడు 40-00
104. దక్షిణావృత శంఖములు 50-00
105. 108 దివ్యదేశాల విష్ణుక్షేత్రదర్శని 36-00
106. ధర్మసింధువు 270-00
107. భారతీయ శైవక్షేత్రయాత్రాదర్శిని 108-00
108. చిలుకూరి బాలాజీచరిత్ర 36-00
109. భగవత్స్తుతి ...
110. సూర్యోపాసన 36-00
111. సనాతన సంప్రదాయాలు-ఆచారవ్యవహారాలు ...
112. కాశీఖండం 250-00
113. అశ్వనీదేవతలు 216-00

8. వైద్య గ్రంథాలు

1. ఆహారం ఆరోగ్యం 36-00
2. మూలికావైద్య చిట్కాలు 36-00
3. ఆయుర్వేద వైద్య చిట్కాలు 25-00
4. ఆయుర్వేద వైద్యం 36-00
5. గృహవైద్య రహస్యాలు 36-00
6. గృహవైద్యసారం 36-00
7. హోమియోవైద్యం (ద్వాదశలవణచికిత్స) 54-00
8. ప్రకృతివైద్యం 36-00
9. ఆహారం-వైద్యం 99-00
10. సంపూర్ణ ఆయుర్వేద-చిట్కా వైద్యం వెల రూ. 99-00
11. ఆయుర్వేదమ్ 36-00
12. ఆయుర్వేద మూలికావైద్యదీపిక 99-00
13. దుంపకూరలు, ఆకుకూరలు, కాయగూరలు వాడకం - ఉపయోగాలు 99-00
14. నాటువైద్యం (కేస్ బైండింగ్) 360-00
15. ఏకమూలికావైద్యం 99-00
16. అష్టాంగ హృదయం(4భాగాలు) 1200-00
17. రహస్యసిద్ధయోగవైద్యసారమ్ 99-00
18. ప్రాథమిక హోమియోవైద్యం 99-00
19. ఒబెసిటి 99-00
20. హెల్త్‌గైడ్ 99-00
21. ఆయుర్వేదం-జీవనవేదం 99-00
22. ఫుడ్‌థెరపి 99-00
23. న్యాచురల్‌థెరపి 99-00
24. సంపూర్ణఆరోగ్యానికి 20ని॥ 99-00
25. కీళ్ళనొప్పులు మీ సమస్యలైతే... 99-00
26. యోగామంత్ర 99-00
27. యోగా సండే టు మండే 99-00
28. హెర్బల్ మెడిసిన్-హెల్త్‌టుడే 99-00
29. హెల్త్‌ఫైల్ 108-00
30. వస్తుగుణపాఠం 250-00
31. రసాయన వాజీకరణ తంత్రం 150-00
31. సిద్ధమూలికా రహస్యం 99-00
32. ప్రాణాయామము - యోగా-పతంజలిశ్రీనివాస్ 63-00

9. అయ్యప్ప - భవానీ రకాలు

1. శ్రీ అయ్యప్ప లీలామృతం 36-00
2. శ్రీ అయ్యప్ప ఆరాధన 54-00
3. శ్రీ అయ్యప్ప భజనపాటలు 54-00
4. శ్రీ అయ్యప్ప పూజాకల్పం 20-00
5. శ్రీ అయ్యప్ప భక్తి గీతాలు 20-00
6. శ్రీ అయ్యప్ప దీక్ష F 10-00
7. శ్రీ అయ్యప్ప భజనమాల F 10-00
8. శ్రీ అయ్యప్ప నిత్యపూజ P 10-00
9. శ్రీ అయ్యప్ప నిత్యనియమావళి P 8-00
10. శ్రీ భవానీ లీలామృతం(దుర్గాభవానీదీక్ష) 36-00
11. దేవీలీలామృతం 99-00
12. శ్రీ దేవీ పూజాకల్పం 20-00

13. దేవీ భక్తిగీతాలు	వెల రూ.	20-00
14. జై భవానీదీక్ష F		10-00
15. భవానీదీక్ష P		8-00
16. దేవీ భక్తిమాల		10-00
17. శ్రీ అయ్యప్ప భజనావళి		120-00
18. అయ్యప్పపూజావిధి (జేసుదాసుసాంగ్స్‌తో)		20-00

10. భజనలు - కీర్తనలు

1. అన్నమయ్య కీర్తనలు	25-00
2. శ్రీరామదాసు కీర్తనలు	25-00
3. సర్వదేవతా మంగళహారతులు	20-00
4. వసుంధర మంగళ హారతులు	25-00
5. సౌభాగ్య దేవతా మంగళహారతులు	36-00
6. సర్వదేవతా భజనలు	36-00
7. చిట్టి పొట్టి పాటలు	10-00
8. జాతీయ గీతాలు	10-00
9. దేశభక్తి గీతాలు	36-00
10. పండుగలు-పుణ్యక్షేత్రాలు భక్తిగీతాలు	36-00
11. గొబ్బిళ్ళపాటలు,లాలిపాటలు,కోలాటపాటలు	36-00
12. అన్నమయ్య సంకీర్తనలు	99-00
13. పెళ్ళిపాటలు-స్త్రీలపాటలు	36-00
14. భక్తానంద భజనకీర్తనలు(ఓల్డ్‌సిసీస్టైల్)	36-00
15. సర్వదేవతాభక్తిమణిమాల	36-00
16. బతుకమ్మ ఉయ్యాల పాటలు	36-00
17. అన్నమయ్య సంకీర్తనానిధి(1000కీర్తనలు)	270-00

11. హిట్స్ సాంగ్స్

1. ఘంటసాల భక్తిగీతాలు-భగవద్గీత	36-00
2. ఎస్.పి.బాలు భక్తిగీతాలు	36-00
3. ఘంటసాల సుమధురగీతాలు	99-00
4. పి. సుశీల సుమధురగీతాలు	99-00
5. ఎస్.పి. బాలు సుమధురగీతాలు	99-00
6. ఎస్.జానకి సుమధురగీతాలు	99-00
7. వేటూరి సుందరరామమూర్తిహిట్స్	99-00
8. సర్వదేవతా సినీభక్తిగీతాలు	99-00

12. స్త్రీలకు ఉపయుక్త పుస్తకములు

1. శ్రీకాంతామణి వంటలు (వెజ్)	54-00
2. శ్రీకాంతామణి వంటలు (నాన్‌వెజ్)	54-00
3. శాకాహార వంటలు	25-00
4. మాంసాహారవంటలు	వెల రూ. 25-00
5. చిట్టిచిట్కాలు	25-00
6. అందానికి చిట్కాలు	25-00
7. పిల్లల పేర్లు (పెద్దది)	25-00
8. పిల్లల పేర్లు (చిన్నది)	10-00
9. లేటెస్ట్ ఎంబ్రాయిడరీ శారీబోర్డర్స్	36-00
10. లేటెస్ట్ ఎంబ్రాయిడరీ డిజైన్స్	36-00
11. చిన్నారులకు చిరుతిళ్ళు	25-00
12. పసందైన ఫాస్ట్‌ఫుడ్ వంటలు	25-00
13. పలావ్‌లు, ఫ్రైడ్ రైస్‌లు, వెరైటీరైస్‌లు	25-00
14. వేపుళ్ళు-ఇగుర్లు	25-00
15. ఇంగ్లీషులోఆడపిల్లలపేర్లు	54-00
16. ఇంగ్లీషులో మగపిల్లలపేర్లు	54-00
17. బ్రేక్‌ఫాస్ట్ వంటలు	25-00
18. పండుగలలో చేసుకొనే పిండివంటలు	25-00
19. మైక్రోవోవెన్ వంటలు	99-00
20. సర్వదేవతాభక్తిమాల	36-00
21. పిల్లలపేర్లు (బాబు)	36-00
22. పిల్లలపేర్లు (పాప)	36-00
23. మోడ్రన్ మెహంది (గోరింటాకు డిజైన్స్)	36-00
24. మోడ్రన్ పిల్లలపేర్లు	99-00
25. నోరూరించే నాన్‌వెజ్‌వంటలు	99-00
26. మోడ్రన్ టైలరింగ్ (లేడీస్ & జంట్స్)	99-00

వివిధ రకాలు

రహస్య కుక్కుట శాస్త్రం	300-00
కుక్కుట శాస్త్రం	36-00
ఎందరోమహానుభావులు	200-00
యోగాసనాలు	36-00
ప్రాణాయామము-యోగా (పతంజలిశ్రీనివాస్)	63-00
సూర్యనమస్కారములు	36-00
పొడుపు కథలు (చిన్నవి)	7-50
కాలజ్ఞాన తత్వాలు	36-00
హిందీ-తెలుగు-స్వబోధిని	22-00
ఇంగ్లీషు-తెలుగు-స్వబోధిని	20-00
జనరల్ నాలెడ్జ్	20-00
నూరు ఎక్కాలు	10-00
1-100 టేబుల్ బుక్	10-00
బుల్లి బాలశిక్ష	20-00

1-100 టేబుల్‌బుక్ (క్రౌన్‌సైజు)	వెల రూ. 10-00
శ్రీరామకోటి	25-00
శ్రీశివకోటి	25-00
మేజిక్	25-00
అంకెలతో గారడీ	25-00
ప్రేమకథలు	25-00
యువతరంగాలు (యువతరంకోసం)	25-00
ప్రేమా నీకు జోహార్లు (లవ్‌డిక్షనరీ)	25-00
హృదయస్పందన (కవితలు)	25-00
వాత్స్యయన కామసూత్రాలు	36-00
ఎ.పి.టూరిస్ట్ గైడు	36-00
ఇంద్రజాల రహస్యాలు	25-00
మహేంద్రజాల రహస్యాలు	25-00
శరీరభాష (బాడీ లాంగ్వేజ్)	99-00
క్రియాయోగం	36-00
ఆనందంగా జీవిద్దాం	99-00
హరిశ్చంద్ర నాటకం	50-00
వాత్సాయనకామసూత్రాలు	99-00
పంచసాయకం	99-00
రతిరహస్యాలు	99-00
అనంగరంగం (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
శృంగారకేళి (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
అసతోమయ సద్గమయ	45-00
గాయత్రీవిజ్ఞాన్	99-00
చింతామణి (నాటకం)	50-00
బాలనాగమ్మ	50-00
పాండవ ఉద్యోగము	50-00
కాళహస్తి స్త్రీల వ్రతకథలు	36-00
కాళహస్తి గృహవాస్తు చింతామణి	99-00
కాళహస్తి గృహవాస్తు మర్మాలు (బైండు)	50-00
కులార్ణవ తంత్రమ్	150-00
ఆచార్య సిద్ధ నాగార్జునతంత్రం(ఒరిజనల్)	300-00
యోగాసనాలు (VG/TNL)	36-00
రామరాయవాస్తుశాస్త్రం(ముద్రగడరామారావు)	99-00
ఎం.ఎస్.ఆర్.హనుమాన్‌చాలీసా	10-00
ఎం.ఎస్.ఆర్.సుందరకాండ	70-00
అష్టముఖ గండభేరుండతంత్రం	75-00
బ్రహ్మంగారిజీవితచరిత్ర (జవంగుల)	వెల రూ. 99-00
శ్రీ ఆదిశంకరాచార్య దివ్యచరితామృతం	45-00
గీతాంజలి (రవీంద్రనాథ్‌ఠాగూర్)	50-00
కాశీరామేశ్వర మజిలీ కథలు	75-00
శ్రీలలితాసహస్రనామము(భాస్కరభాష్యం)	600-00
ప్రకృతిసిద్ధాంతములు-వేదవిజ్ఞానము-ఫలితజాతక సూత్రములు	595-00
వివాహదీపిక (వేదోక్త విధిః)	200-00

ముదుండి విశ్వనాథరాజుగారి గ్రంథములు

విశ్వకర్మ ప్రకాశము	80-00
ప్రాచీనవాస్తుశాస్త్రాలు-ఆధునికవాస్తుపరిశీలన	,,250-00
నారద సంహిత	,,150-00
వాస్తురాజవల్లభము-మూలానువాదము	,,60-00
మయమతము - వచనము	,,80-00
బృహత్సంహిత - వచనము	,,160-00
గుప్తవాస్తు వాస్తువిజ్ఞానజ్యోతి	....
రాహుకేతువులు సమస్త ప్రభావములు	150-00
అంగారకుడు (కుజుడు)	90-00
శుక్రుడు	75-00
పురోహిత దర్శని (గోరసవీరభద్రాచార్య)	....
విశ్వకర్మవాస్తువిద్యారహస్యములు ,,	....
వాస్తు విజ్ఞాన చంద్రిక ,,	....
మహాదశా పారిజాతం ,,	....
జాతక నారాయణీయం(వాడ్రేవువారివి)	150-00
వాస్తు నారాయణీయం ,,	120-00
యోగావళీఖండం ,,	120-00
సర్వార్థచంద్రిక (4భాగాలు)	1208-00
మీరే న్యూమరాలజిస్ట్ (దావూద్)	370-00
నిర్ణయసింధు (2భాగాలు)	590-00
జయహే...జయహే...(పురాణపండశ్రీనివాస్)	27-00
సాయి... ,,	27-00
శ్రీ దుర్గానందలహరి ,,	200-00
శ్రీమాలిక ,,	25-00
ఆరతిసాయిబాబా ,,	11-00
ప్రతిష్ఠకల్పః(సాగి నరసింహమూర్తి)	500-00
తాజుద్దీన్‌బాబా సచ్చరిత్ర	100-00

సుమారు 100 సం॥రాలునాటి ప్రాచీన ప్రతులు తిరిగి ఈ క్రింది గ్రంథములు ప్రచురించబడినవి.

శ్రాద్ధము ఎందుకు పెట్టాలి ? షోడశ సంస్కారములు
స్మార్త కాపర్ది కారికలు
నపుంసక సంజీవనము, వైద్య శిరోమణి
విషవైద్య చింతామణి
హేమాద్రి సూరిణా ప్రాయశ్చిత్తాధ్యాయః
సర్వమూలికా గుణరత్నాకరం
సీతారామ కధా సుధ అయోధ్యకాండ
సీతారామ కధా సుధ బాలకాండ
శ్రీరామనవరాత్రోత్సవకల్పః
ఆపస్థంబీయ ధర్మసూత్రాలు
అపర ప్రయోగ దర్పణం
సర్వశాంతి దర్పణం
గణకరంజని
సంతాన దీపిక
తిధినిర్ణయ కాణ్డః
ముహూర్త దర్పణం
జ్యోతిష శాస్త్ర రత్నము
లఘుతాచకము
శ్రీ వైఖనస పైత్రమేదిక ప్రయోగః
స్మృతి రత్నాకరము (ధర్మశాస్త్రం)
జాతకామృతసారం
జాతక బోధిని
సంగీత విద్యాదర్పణం
సంగీత సర్వార్థసారసంగ్రహం
ముహూర్త మార్తాండం
జాతకరహస్యం
రాజమార్తాండం
ఆయుర్దాయదీపిక
వైద్యామృతం
అనుపానమంజరీ
నవగ్రహశాంతి విధానం-ఉదకశాంతి విధిః
చికిత్సరత్నము
స్వరచింతామణి
ద్వాదశలోహ భస్మవిధానం
దైవజ్ఞయజో విభూషణం
అనుపాన రత్నకరము
కాలామృతము
దైవజ్ఞకర్ణామృతము
రసేంద్ర చింతామణి
రసరత్న సముచ్చయం
వస్తుగుణరత్నాకరము
హోరానుదర్పణము
విశ్వకర్మ ప్రకాశిక వాస్తుశాస్త్రము
స్త్రీజన కల్పవల్లి
సంగీత సర్వార్థ సంగ్రహం
సంగీత సుధాసంగ్రహము
అర్క ప్రకాశము
సంగీత మార్తాండము
సంగీత ప్రధమబోధిని
వైద్యకల్పతరువు
రసప్రదీపిక
గణకానందము
శ్రీ లలితాసహస్రనామావళిః-వివరణాత్మక భావంతో
నవచండీ వేదోక్త శ్రీ దేవీ పూజాకల్పం
శ్రీ గాయత్రీ అనుష్ఠాన తత్త్వప్రకాశిక
సంగీతమార్తాండము
సారావళి
భేషజకల్పము
గురుశిష్య వైద్యచింతామణి
జాతకమణి
సర్వశకున ప్రకాశిక
యాజుష ప్రయోగ చంద్రిక
శిక్షావల్లీ-ఆనందవల్లీ-భృగువల్లీ
వసంతరాజ శకునము
తొట్టి వైద్యం
జ్యోతిష సిద్ధాంత సంగ్రహము (పంచాంగ గణితం)
సహస్ర యోగప్రకాశిక

కాపీలు కావలసినవారు : **మోహన్ పబ్లికేషన్స్, ఆధ్యాత్మిక గ్రంథనిలయం**
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట, రాజమండ్రి.

అరుదైన పాత పంచాంగములు, వ్రతకథలు, పురాణములు,ఆరాధన గ్రంథములు, సుప్రభాతములు,మహాత్మ్యములు, సహస్రనామములు, పూజావిధానములు, స్తోత్రాలు, ప్రామాణిక గ్రంథములు, కథలు, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది ఆధ్యాత్మిక గ్రంథములకు

మోహన్ పబ్లికేషన్స్,

ఆధ్యాత్మిక గ్రంథనిలయం

కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట,

రాజమండ్రి. ఫోన్ : (0883) 246 25 65

Cell : 903 ,,, ,, ,,

PRINTED BOOK
BOOK-POST
Posted under Rule 121 of P.O. Guide

To
M/s. _____

_____

_____

From : ☎ : 0883-246 25 65
MOHAN PUBLICATIONS
Fort Gate, Opp : Ajanta Hotel
RAJAHMUNDRY-533 101 (A.P.)

WWW.MOHANPUBLICATIONS.COM
WWW.GRANTHANIDHI.COM
google play store / mohan publications
facebook Like us to follow /Mohanpublications

sale e-books - www.**kinige**.com
sale e-books - **daily Hunt** app

న్యూమరాలజీ పై వ్రాసిన ఈ అద్భుత పుస్తకం రచయిత 30 ఏళ్ల అనుభవ సారం. ఎంతో మంది పుట్టిన తేదీల్ని, వారి జీవితాల్ని ప్రాక్టికల్‌గా చూసి, పరిశోధించి మరీ వ్రాసిన ఉత్తమ గ్రంధం !

ఇంతవరకు మీరు మనిషి పుట్టిన తేదీలు, పుట్టిన రాశులు గురించి వ్రాసిన న్యూమరాలజీ పుస్తకాల్నే చదివారు. ఆ వివరాలతో పాటు జనవరి నుండి డిసెంబర్ వరకు ప్రతి నెలలోనూ విడివిడిగా, ప్రత్యేకంగా 1-31 పుట్టిన తేదీల ఫలితాల్ని మీరు ఇంతవరకు ఏ తెలుగు న్యూమరాలజీ పుస్తకంలోనూ చదివి ఉండరు. ఆ లోటు పూర్తి తీర్చిన అరుదైన తొలి స్పెషల్ పుస్తకంఇది!

ప్రతి ఒక్కరూ ఈ పుస్తకం చదివి తమ పుట్టిన తేదీలో దాగి ఉన్న ఎన్నో అద్భుత రహస్యాల్ని, అద్భుత యోగాల్ని తప్పక తెల్సుకుంటారు. తమ స్నేహితులకు, బంధువులకు, జీవిత భాగస్వామికి, పిల్లలకు కూడా వారి పుట్టిన తేదీ ఫలితాల్ని సులువుగా చెప్పగలరు. న్యూమరాలజీ నేర్చుకోడానికి, తమ పేరులో నేమ్ కరక్షన్ చేసుకోవడానికి తమ చదువు, వృత్తి, ఉద్యోగ వ్యాపారాల్ని నిర్ణయించుకోడానికి కూడా ఈ పుస్తకం మంచి గైడ్, దిక్సూచి ! A Numerology easy learning guide !

మంచి ఉత్కంఠతో ప్రారంభం నుంచి కడవరకు చదివించే శైలి, ఎంతోమంది లబ్ధ ప్రతిష్టుల, సెలబ్రిటీల పుట్టిన తేదీల్ని సందర్భోచితంగా ఉదాహరించడం ఈ పుస్తకం మరో ప్రత్యేకత. ఇప్పటికే ఈ రచయిత వ్రాసిన 03 న్యూమరాలజీ పుస్తకాలు మార్కెట్లో సంచలన విజయాలు సాధించాయి. వాటిని మించిన ఈ పుస్తకం ప్రతి ఇంట్లోను తప్పక ఉండాల్సిన అత్యుత్తమ గ్రంధం! 'ఉత్తమ సంఖ్యా శాస్త్రవేత్త' అవార్డు గ్రహీత, ప్రముఖ సినీనటుడు ప్రకాష్‌రాజ్‌చే 'సంఖ్యా శాస్త్రంలో జగదేక వీరుడు' అనిపించుకున్న ప్రముఖ న్యూమరాలజిస్ట్ సాయిగణపతి రెడ్డి కలం నుంచి వెలువడిన ఈ అరుదైన పుస్తకం చదవకపోతే న్యూమరాలజీ అభిమానులు చాలా మిస్సయ్యినట్టే !